ADUA103B 1FT


శ్రీరస్తు



బమ్మెర పోతరాజ

ప్రణీతంబైన

శ్రీమదాంధ్ర భాగవతము.



DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10104

NARLA MEMORIAL LIBRARY
W.R NARLA
D.P.R.I.
Acc. No.
10104

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

All Rights Reserved

Vavilla Press, Madras.

294.5925
POT



శ్రీకృష్ణుఁడు కారాగృహస్థులగు తనజననీజనకుల విడిపించుట.

Il—Page I.

		పుటసంఖ్య
శ్రీకృష్ణబలరాములబాల్యక్రీడాభివర్ణనము	...	184
గోపికలు శ్రీకృష్ణునిదుడుకుఁజేఁతల యశోదాదేవితోఁ జెప్పుట	...	186
మృద్భక్షణవిశ్వరూపప్రదర్శనాద్యభివర్ణనము	...	188
యశోదానందులపూర్వజన్మవృత్తాంతము	...	189
యశోద దధిభాండవికలనాదులుసేసినకృష్ణునిఁ బట్టుకొనుట	...	,,
...లూఖలబంధనయమళార్జునభంజనాద్యభివర్ణనము	...	191
...ందాదులు బృందావనంబునకు నరుగుదెంచుట	...	195
వత్సాసురబకాసురులవధ	...	196
శ్రీకృష్ణుఁడు గోపకులతో బంతిచల్దులు గుడువ వనముల కేఁగుట	...	198
గోపాలబాలుర కృష్ణునితోఁ గూడి చల్దు లారగించుట	...	201
బ్రహ్మ గోవత్సములను గోపబాలకులను నంతర్ధానంబు సేయుట	...	202
గార్దభాకారుం డైనధేనుకాసురుని బలభద్రుఁడు వధించుట	...	214
శ్రీకృష్ణుఁడు కాళియమర్దనము గావించుట	...	216
కాళియునిభార్య లైననాగాంగనలు శ్రీకృష్ణుని నుతించుట	...	220
కాళియునిపూర్వకథ	...	223
గోగోపగోపికాసంఘమును గార్చిచ్చు చుట్టుకొనుట	...	225
గ్రీష్మర్తువర్ణనము	...	,,
బలభద్రుండు ప్రలంబాసురుని వధించుట	...	226
శ్రీకృష్ణుండు దావాగ్నిని మ్రింగి గోపకగోసంఘమును గాపాడుట	...	228
వర్షర్తువర్ణనము	...	229
శరదృతువర్ణనము	...	231
హేమంతఋతువర్ణనము	...	235
గోపికావస్త్రాపహరణము	...	236
మునిభార్య లన్నము దీసికొని వచ్చి శ్రీకృష్ణు నారగింపఁజేయుట	...	239
నందాదు లింద్రయాగము సేయ శ్రీకృష్ణునితో నాలోచించుట	...	242
శ్రీకృష్ణుఁడు గోవర్ధనపర్వతము నెత్తుట	...	246
శ్రీకృష్ణమూర్తి నందుని వరుణనగరమునుండి కొని తెచ్చుట	...	250
శరద్రాత్రిం గాన మొనర్చుకృష్ణసన్నిధికి గోపికలు వచ్చుట	...	251
గోపికాగీతలు	...	259
రాసక్రీడాభివర్ణనము	...	263
జలక్రీడాభివర్ణనము	...	266
సర్పరూపి యగుసుదర్శనుం డనుగంధర్వునిశాపవిమోచనము	...	268
కుబేరభటుం డగుశంఖచూడుం డనుగుహ్యకుని సంహరించుట	...	269
వృషభాసురసంహారము	...	271
శ్రీకృష్ణుండు కేశివ్యోమాసురుల సంహరించుట	...	274
కంసునిపంపున నక్రూరుండు బృందావనంబునకుఁ జనుదెంచుట	...	276
అక్రూరుండు యమునలో రామకృష్ణుల దర్శించి నుతించుట	...	280
శ్రీకృష్ణమూర్తి మథురానగరప్రవేశము సేయుట	...	283
శ్రీకృష్ణుండు రజకునిఁ జంపి వాయకసుదాము లొసంగుపూజల నంగీకరించి మే లొసంగుట.		284
సూర్యాస్తమయచంద్రోదయములవర్ణనము	...	287
సూర్యోదయవర్ణనము	...	288
శ్రీకృష్ణుండు కువలయాపీడ మనుగజంబును వధించుట	...	289

అష్టమస్కంధము

విషయము.		పుటసంఖ్య.
గజేంద్ర మోక్షణకథాప్రారంభము	...	2
క్షీరసాగరమథనకథాప్రారంభము	...	16
కూర్మావతారకథాప్రారంభము	...	22
శివుండు దేవప్రార్థితుం డై హాలాహలమును బానము సేయుట	...	26
పాలకడలిం దరుచునెడ నైరావతాదులు జనించుట	...	27
శ్రీవిష్ణుమూర్తి మోహినీస్వరూపంబు నొందుట	...	31
దేవాసురయుద్ధము	...	33
హరి దన మోహినీరూపంబుచే నీశ్వరుని మోహింపఁ జేయుట	...	41
వామనచరిత్రకథాప్రారంభము	...	47
వామనమూర్త్యావిర్భావఘట్టము	...	55
బలిచక్రవర్తికడకు వామనమూర్తి యే తెంచుట	...	57
వామనమూర్తి విశ్వరూపము నొంది విజృంభించుట	...	65
మత్స్యావతారకథాప్రారంభము	...	73

నవమస్కంధము

వైవస్వతమనువంశకథనము	...	79
అంబరీషోపాఖ్యానము	...	87
ఇక్ష్వాకువంశానుక్రమము	...	94
సగరచక్రవర్తికథాప్రారంభము	...	100
శ్రీపరమేశ్వరజటానిర్గతగంగాప్రవాహమహిమాభివర్ణనము	...	103
శ్రీరామచరిత్రము	...	108
భవిష్యద్రాజేతిహాసము	...	118
చంద్రవంశ్యులగురాజులయితిహాసము	...	120
పరశురాముని చరిత్రము	...	125
యయాతిచరిత్రము	...	133
దేవయాని యయాతిని వరించుట	...	134
శుక్రాచార్యులు యయాతికి శాపం బొసంగుట	...	135
యయాతి దేవయానికి బస్తోపాఖ్యాన మనెడివ్యాజంబున స్వవృత్తాంతంబు దెలుపుట.		137
భరతునిచరిత్రము	....	142
రంతిదేవునిచరిత్రము	...	144
యదువంశచరిత్రము	...	152
వసుదేవునివంశక్రమానువర్ణనము	...	155

దశమస్కంధము, పూర్వభాగము

శ్రీకృష్ణకథాప్రారంభము	...	159
బ్రహ్మాదిదేవతలు దేవకీగర్భస్థుం డగు శ్రీకృష్ణుని స్తుతించుట	...	166
శ్రీకృష్ణావతారఘట్టము	...	168
దేవకీదేవి స్వామిని స్తుతించుట	...	169
దేవకీవసుదేవులపూర్వజన్మములవృత్తాంతము	...	170
కంసునిపంపునఁ బూతన యనురాక్షసి వ్రేపల్లెకుఁ జనుదెంచుట	...	177
బాలకృష్ణుండు శకటముం దనపాదమునఁ గూలఁ దన్నుట	...	181
తృణావర్తుఁ డనురాక్షసుఁడు సుడిగాలి యై కృష్ణ నెత్తుకొని పోవుట	...	182

శ్రీకృష్ణబలరాములు చాణూరముష్టికులను వధించుట ... 292
శ్రీకృష్ణుండు కంసుని వధించుట ... 296
శ్రీకృష్ణుండు దేవకీవసుదేవులచెఱ మాన్పి యుగ్రసేనునకిఁ బట్టంబు గట్టుట ... 297
శ్రీకృష్ణుండు గోపకాంతలచెంతకు నుద్ధవునిఁ బంపుట ... 301
భ్రమరగీతలు ... 303
కృష్ణుం డుద్ధవునితోఁ జేరుకొని కుబ్జాగృహంబునకు నరుగుట ... 306
కృష్ణుం డక్రూరుని హస్తినాపురంబునకుఁ బంపుట ... 309
జరాసంధుఁడు మధురమీఁద దండెత్తి వచ్చి కృష్ణునితో యుద్ధము సేయుట ... 311
శ్రీకృష్ణుండు నిరాయుధుఁడై కాలయవనుఁడు వెంట నంటఁ బరుగెత్తుట ... 321
ముచుకుందునిపూర్వకథాభివర్ణనము ... 324
ముచుకుందుఁడు శ్రీకృష్ణుని స్తోత్రము సేయుట ... 325
జరాసంధుండు ప్రవర్షణగిరిని దహించుట ... 327
రుక్మిణీకల్యాణకథాప్రారంభము ... 328
శ్రీకృష్ణుండు కుండిననగరంబునకు రథారూఢుండై చనుట ... 332
శ్రీకృష్ణుండు శత్రురాజులు సూచుచుండ రుక్మిణీదేవిని గొనిపోవుట ... 337
సహోదరునిభంగమునకు ఖిన్న యగురుక్మిణీదేవిని బలభద్రుం డూరార్చుట ... 341
శ్రీకృష్ణుండు రుక్మిణీదేవిని పెండ్లియాడుట ... 342

దశమస్కంధము, ఉత్తరభాగము

ప్రద్యుమ్నకుమారచరిత్ర ప్రారంభము ... 345
రతీదేవి ప్రద్యుమ్నసహితయై గగనమార్గంబున ద్వారకకుఁ బోవుట ... 347
శ్రీకృష్ణుండు లోకాపవాదనివృత్తికొఱకు స్యమంతకమణి దెచ్చుట ... 349
శతధన్వుఁడు సత్రాజితునిఁ జంపి మణి నపహరించుట ... 352
శ్రీకృష్ణుఁ డింద్రప్రస్థపురంబున కరుగుట ... 355
శ్రీకృష్ణుండు కాళింది మిత్రవింద నాగ్నజితి భద్ర లక్షణ యనువారలఁ బరిణయం బగుట. 357
శ్రీకృష్ణుండు సత్యభామతోఁగూడ నరిగి నరకాసురుని వధించుట ... 360
సత్యభామ నరకాసురునితో యుద్ధంబు సేయుట ... 362
భూదేవి శ్రీకృష్ణుని స్తుతించుట ... 365
శ్రీకృష్ణుండు పదాఱువేలకన్నియల వరించి దేవలోకంబునకుఁ బోయి పారిజాతము దెచ్చుట. 366
శ్రీకృష్ణుండు కేళీగృహమునందు రుక్మిణీదేవితో విరసోక్తులాడుట ... 368
రుక్మిణీదేవి శ్రీకృష్ణలాలితయై యతని స్తుతించుట ... 371
శ్రీకృష్ణుండు రుక్మిణీదేవి నూఱడించుట ... 373
బాణాసురుం డీశ్వరప్రసాదంబు నొందుట ... 378
బాణాసురుం డనిరుద్ధుని నాగపాశబద్ధునిఁ జేయుట ... 385
నారదునివలన ననిరుద్ధునివృత్తాంతమును విని కృష్ణుఁడు బాణాసురునిపై దండెత్తుట 386
బాణాసురునికి సహాయభూతుం డగుశివునకుఁ గృష్ణునకు యుద్ధ మగుట ... 388
బాణాసురుండు రెండవసారి యుద్ధమునకు వచ్చుట ... 392
శివుండు బాణుని రక్షింప శ్రీకృష్ణుని స్తుతించుట ... 393
ఉషానిరుద్ధసహితుండై కృష్ణుండు ద్వారకాపురంబున కరుగుట ... 395
నృగమహారాజు చరిత్రము ... ,,
బలరాముండు సుహృద్బంధుజనదర్శనార్థమై ప్రేపల్లెకుఁ బోవుట ... 399
శ్రీకృష్ణుఁడు పౌండ్రకవాసుదేవునిమీఁద దండెత్తి పోయి వానిఁ జంపుట ... 402

బలరాముండు ద్వివిదుఁ డనువానరుని సంహరించుట ... 405
బలరాముండు హస్తినాపురమును గంగలోఁ ద్రోయఁ బూనుట ... 407
షోడశసహస్ర స్త్రీసంగతుం డైన శ్రీకృష్ణునిమహిమ నారదుం డరయుట ... 412
నారదుండు శ్రీకృష్ణునితో ధర్మజురాజసూయము నెఱవేర్పు మని సెప్పుట ... 418
శ్రీకృష్ణుం డుద్ధవునియాలోచనచొప్పున ధర్మరాజుపాలికిఁ బోవుట ... 419
పాండవులు శ్రీకృష్ణు నెదుర్కొని తోడ్కొనిపోవుట ... 421
ధర్మరాజు శ్రీకృష్ణుననుమతంబున భీమాదుల దిగ్విజయంబునకుఁ బంపుట ... 423
శ్రీకృష్ణభీమార్జునులు జరాసంధుని వధింపఁబోవుట ... 424
శ్రీకృష్ణసహాయుం డగుభీముండు జరాసంధునితో యుద్ధముసేయుట ... 426
కారాగృహవిముక్తు లగురాజులు శ్రీకృష్ణుని స్తుతించుట ... 428
ధర్మరాజుచేసెడురాజసూయంబునందు శ్రీకృష్ణుండు శిశుపాలుని వధించుట ... 430
శ్రీకృష్ణుండు దంతవక్త్రుని సంహరించుట ... 446
బలరాముండు తీర్థయాత్రకుఁ జనుట ... 447
కుచేలోపాఖ్యానము ... 451
శ్రీకృష్ణుండు సకుటుంబముగా గ్రహణస్నానమునకుఁ బోవుట ... 459
లక్షణ యను శ్రీకృష్ణునియష్టమభార్య ద్రౌపదీదేవికిఁ దనవివాహవృత్తాంతంబు దెలుపుట. 464
నారదాదిమహర్షులు శ్రీకృష్ణదర్శనంబు సేసికొని వసుదేవునిచేఁ గ్రతువు సేయించుట. 467
శ్రీకృష్ణబలభద్రులు మృతు లైనతమసహోదరులఁ దెచ్చి దేవకీదేవికిఁ గనఁబఱచుట. 469
సుభద్రాపరిణయము ... 472
శ్రీకృష్ణుఁడు బుూషిసమేతుం డయి మిథిలానగరమునకుఁ బోవుట ... 474
శ్రుతిగీతము ... 477
పరీక్షిత్తునకు శుకయోగి విష్ణుసేవాప్రాశస్త్యంబు సెప్పుట ... 482
శివద్రోహంబు సేయం బూనినవృకాసురుండు విష్ణుమాయచే మడియుట ... 483
భృగుమహర్షి త్రిమూర్తులప్రాశస్త్యంబు శోధించుటకుఁ బోవుట ... 486
శ్రీకృష్ణుండు మృతు లయినవిప్రసుతులఁ దెచ్చుట ... 487

ఏకాదశస్కంధము

విశ్వామిత్రవసిష్ఠనారదాదిమహర్షులు శ్రీకృష్ణదర్శనంబునకు వచ్చుట ... 500
వసుదేవునకు నారదుండు పురాతనం బగువిదేహార్షభసంవాదంబుఁ దెలుపుట ... 502
బ్రహ్మాధిదేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకుఁ బిలువ వచ్చుట ... 512
కృష్ణుండు దుర్నిమిత్తంబులం గని యాదవుల నెల్ల ద్వారకకుండి ప్రభాసతీర్థమునకుఁ బంపుట. ,,
కృష్ణుఁ డుద్ధవునకుఁ బరమార్థోపదేశము సేయుట ... ,,
అవధూతయదుసంవాదము ... 514
శ్రీకృష్ణబలరాములు వైకుంఠమున కరుగుట ... 520

ద్వాదశస్కంధము

శుకయోగి పరీక్షిత్తునకు భావికాలగతులఁ జెప్పుట ... 523
యుగధర్మప్రాకృతాదిప్రళయచతుష్టయవివేచనము ... 528
పరీక్షిత్తు తక్షకునిచే దష్టుం డైమృతినొంద నతనిపుత్రుఁడు సర్పయాగము సేయుట. 530
శ్రీవేదవ్యాసుండు వేదములను పురాణములను లోకమందుఁ బ్రవర్తింపఁజేయుట... 531
మార్కండేయోపాఖ్యానము ... 533
వైశ్రాధిమాసంబుల సంచరించెడుద్వాదశాదిత్యులక్రమంబును దెలుపుట ... 535

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

అష్టమస్కంధము

మన్నామ పయోద
శ్యామ ధరాభృల్లలామ జగదభిరామా
రామాజనకామ మహో
ద్దామ గుణస్తోమధామ దశరథరామా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమే
తుం డైనసూతుం డిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డైనపరీక్షిన్నరేంద్రుండు
శుకయోగీంద్రుం గనుంగొని. 2

క. వినఁబడియెను స్వాయంభువ, మనువంశము వర్ణధర్మమర్యాదలతో
మనుజులదనుజులవేల్పుల, జననంబులు సృష్ట లెల్ల జనియించుటయున్. 3

ఉ. ఏమనుకాలమందు హరి యీశ్వరుఁ డేటికి సంభవించె నే
మేమి యొనర్చె నమ్మనువు లే రతఁ డేక్రియఁ జేయు చున్నవాఁ
డేమి నటించు మీఁద గత మెయ్యది సజ్జను లైనవారు ము 4
న్నే మని చెప్పుచుందురు మునీశ్వర నా కెఱిఁగింపవే దయన్. 5

వ. అనిన శుకుం డిట్లనియె.

క. ఈకల్పంబున మనువులు, ప్రాకటముగ నార్వు రైరి పదునలువురలో
లోకములజనులపుట్టువు, లాకథితము లయ్యె వరుస నఖిలములు నృపా. 6

వ. ప్రథమమను వైవస్వాయంభువునకు నాకూతిదేవహూతు లనునిరువురకూఁతులు
గలరు వారికిఁ గ్రమంబునఁ గపిలయజ్ఞనామంబుల లోకంబులకు ధర్మజ్ఞాన
బోధంబు సేయుటకును హరి పుత్రత్వంబు నొందె నందుఁ గపిలునిచరిత్రంబు
మున్న చెప్పంబడియె యజ్ఞునిచరిత్రంబు నెప్పెద వినుము. 7

మ. శతరూపాపతి కావభోగవిరతిన్ సంత్యక్తభూభారుఁ డై
సతియుం దానును గాన కేఁగి శతవర్షంబుల్ సునందానదిన్
వ్రతియై యేకపదస్థుఁ డై నియతుఁ డై వాచంయమస్ఫూర్తితో
గతదోషుండు తపంబు సేసె భువనఖ్యాతంబుగా భూవరా. 8

వ. ఇట్లు తపంబు సేయుచు స్వాయంభువమనువు దనమనంబులోన. 9

సీ. సృష్టిచే నెవ్వండు చేతనపడకుండు సృష్టి యెవ్వనిచేత జనించు
జగములు నిద్రింప జాగరూకత నొంది యెవ్వండు బ్రహ్మాండ మెఱుఁగు చుండు
నాత్మ కాధారంబు నఖిలంబు నెవ్వండే నెవ్వనినిజధనం బింతవట్టు
బొడగాన రాకుండఁ బొడగను నెవ్వండే నెవ్వనిదృష్టికి నెదురు లేదు

ఆ. జననవృద్ధివిలయసంగతిఁ జెందక, యెవ్వఁ డెడపకుండు నెల్లయెడలఁ
దనమహత్త్వసంజ్ఞఁ దత్త్వ మెవ్వండు దాన, విశ్వరూపుఁ డనఁగ విస్తరిల్లు. 10

వ. అని మఱియు నిరహంకృతుండును బుధుండును నిరాశియుఁ బరిపూర్ణుండును ననన్యప్రేరితుండును నృశిక్షాపరుండును నిజమూర్తిసంస్థితుండును నిఖిలధర్మభావ నుండును నైనపరమేశ్వరునకు నమస్కరించెద ననియుపనిషదర్థంబులు వలుకు చున్నమనువుం గనుంగొని. 11

క. రక్కసులు దినఁగఁ గడఁగిన, వెక్కసముగ యజ్ఞనామవిష్ణుఁడు వారిం
జక్కడిచెఁ జక్రధారల, మిక్కుటముగ వేల్పు లెల్ల మే లని పొగడన్. 12

వ. ఇది ప్రథమమన్వంతరం బింక ద్వితీయమన్వంతరంబు వినుము. 13

సీ. స్వారోచిషుం డన సప్తార్చిబిడ్డఁడు మనువు వానికి నాద్యుమత్సుషేణ
రోచిష్మదాదు లాయూథపుత్రులు ధాత్రి నేలిరి రోచనుఁ డింద్రుఁ డయ్యె
నధికులు తుషితాదు లమరు లూర్జస్తంబముఖ్యు లాధ్యులు సప్తముఁనులునాఁడు
వేదశిరుం డనువిప్రునిదయితకుఁ దుషితకుఁ బుత్రుఁ డై తోయజాక్షుఁ

ఆ. డవతరించెను విభుఁ డన నశీత్యష్టస,హస్రమునులు నధికు లయినవారు
ఖును లనుగ్రహింపఁ గౌమారకబ్రహ్మ,చారి యగుచు నతఁడు సలిపె వ్రతము.

వ. తదనంతరంబ. 15

సీ. మనువుమూఁడవవాఁడు మనుజేంద్రయుత్తముండనఁబ్రియవ్రతునకునాత్మజుండు
పాలించె నిల యెల్లఁ బవనస్ంజయయజ్ఞహోత్రాదు లాతని పుత్రు లధిక
గుణులు వసిష్ఠునికొడుకులు ప్రమథాదు లైరి సప్తర్షులు నమరవిభుఁడు
సత్యజిత్తనువాఁడు సత్యభద్రాద్యులు సురలు ధర్మునికిని సూనృతకును

ఆ. బుట్టి సత్యనియతిఁ బురుషోత్తముఁడు సత్య, సేనుఁ డనఁగ దుష్టశీలయుతుల
దనుజయక్షపతుల దండించె సత్యజి, న్మిత్రుఁ డగుచు జగము మే లనంగ. 16

గజేంద్రమోక్షణకథాప్రారంభము

వ. చతుర్థమనువుకాలప్రసంగంబు వివరించెద. 17

సీ. మానవాధీశ్వర మనువు నాలవవాఁడు తామసుం డనఁగ నుత్తమునిభ్రాత
పృథివీపతులు కేతువృషనరఖ్యాత్యాదు లతనిపుత్రులు పద్గు రధికబలులు
సత్యకహరివీరసంజ్ఞులు వేల్పులు త్రిశిఖనామమువాఁడు దేవవిభుఁడు
మునులు జ్యోతిర్ధామముఖ్యులు హరిపుట్టె హరిమేధునకుఁ బ్రీతి హరిణియందు

ఆ. గ్రాహబద్ధుఁ డయినగజరాజు విడిపించి, ప్రాణభయమువలనఁ బాపి కాచె
హరి దయాసముద్రుఁ డఖిలలోకేశ్వరుఁ, డనిన శుకునిఁ జూచి యవనివిభుఁడు.

క. నీరాటవనాటములకుఁ, బోరాటం బెట్లు గలిగెఁ బురుషోత్తముచే
నారాట మెట్లు మానెను, ఘోరాటవిలోనిభద్రకుంజరమునకున్. 19

క. మునినాథ యీకథాస్థితి, వినిపింపుము వినఁగ నాకు వేడుక పుట్టెన్
వినియెదఁ గర్ణేంద్రియముల, పెనుఁబండువు సేయు మనముఁ బ్రీతిం బొందన్. 20

క. ఏకకలయందుఁ బుణ్యశ్లోకుఁడు హరి సెప్పఁబడును సూరిజనముచే
నాకథలు పుణ్యకథ లని, యాకర్ణింపుదురు పెద్ద లతిహర్షమునన్. 21

వ. ఇవ్విధంబునఁ బ్రాయోపవిష్టుం డైనపరీక్షిన్నరేంద్రుండు బాదరాయణి నడిగె
నని చెప్పి సభాసదు లయినమునుల నవలోకించి సూతుండు పరమహర్షసమే
తుం డై చెప్పె నట్లు శుకుండు రాజున కిట్లనియె. 22

సీ. రాజేంద్ర విను సుధారాశిలో నొకపర్వతము త్రికూటం బనఁ దనరుచుండు
యోజనాయుత మగునన్నతత్వంబును నంతియ వెడలుపు నతిశయిల్లుఁ
గాంచనాయస్సారకలధౌతమయము లై మూఁడుశృంగంబులు మొససియుండుఁ
దటశృంగబహురత్నధాతుచిత్రితము లై దిశలు భూనభములుఁ దేజరిల్లు

తే. భూరిభూజలతాకుంజపుంజములును, మ్రోసి పఱతెంచుసెలయేటిమొత్తలును
మరగితిరిగెడుదివ్యవిమానములను, జలులఁ గ్రీడించుకిన్నరచయముఁ గలిగి. 23

వ. అది మఱియును మాతులుంగ లవంగ లుంగ చూత కేతకీ భల్లాత కామ్రాతక
సరళ పనస బదరీ వకుళ వంజుళ వట కుటజ కుంద కురవక కురంటక కోవిదార
ఖర్జూర నారికేళ సిందువార చందన పిచుమంద మందార జంబూ జంబీర
మాధవీ మధూక తాల తమాల హింతాల రసాల సాల ప్రియాళు
ల్యామక క్రముక కదంబ కరవీర కదళీ కపిత్థ కాంచన కందరాళ శిరీష
శు పాశోక పలాశ నాగ పున్నాగ చంపక శతపత్ర మరువక మల్లికా మతల్లి
ప్రముఖ నిరంతర వసంతసమయ సౌభాగ్య సంప దంకురిత పల్లవిత కోరకిత
సుమిత ఫలిత లలిత విటప విటపి వీరు న్నివహాలంకృతంబును మణివాలుకానేక
నులపులినతరంగిణీసంగతవిచిత్రవిద్రుమలతామహోద్యాన శుక పిక నికర
శిత సమంచిత చంచూపుట నిర్దళిత శాఖిశాఖాంతర పరిపక్వఫలరంధ్ర ప్రవర్తిత
సప్రవాహబహుళంబును గనకమయసలీలకాసారకాంచనకిముదకిల్లారకమల
రిమళ మిళిత కబళాహారసంతతాంగీకారభారపరిశ్రాంత కాంతాసమాలింగిత
సమార మత్తమధుకర విటసముదయ సమీపసంచార సముదంచిత శికుంత కల
హంస కారండవ జలకుక్కుట చక్రవాక బక బలాక కోయష్టిక ముఖర జల
విహంగవిసర వివిధకోలాహల బధిరీభూత భూనభోంతరాళంబును దుహినకర
కాంత మరకత కమలరాగ వజ్ర వైడూర్య నీల గోమేధిక పుష్యరాగ మహో

హార కనక కలధౌతమయానేక శిఖరతట దరీవిహరమాణ విద్యాధర విబుధ
సిద్ధ చారణ గరుడ గంధర్వ కిన్నర కింపురుష మిథున సంతత సరససల్లాప సంగీత
ప్రసంగమంగళాయతనంబును గంధగజ గవయ గండభేరుండ ఖడ్గ కంఠీరవ
శరభ శార్దూల శశి చమర శల్య భల్ల సారంగ సాలావృక వరాహ మహిష
మర్కట మహోరగ మార్జాలాదినిఖిలమృగనాథ సమూహసమరసన్నాహసం
రంభసంచకితశరణాగతశమనకింకరంబు నై యొప్పునప్పర్వతసమీపంబునందు. 24

క. భిల్లీ భిల్ల లులాయక, భల్లుక ఫణి ఖడ్గ గవయ వలిముఖ చమరీ
ఝిల్లీ హరి శరభక కిటి, మల్లాద్భుత కాక ఘూకమయ మగునడవిన్. 25

శా. అన్యాలోకనభీకరంబులు జితాశానేకపానీకముల్
వన్యేభంబులు గొన్ని మత్తతను లై వ్రజ్యానిహారాగతో
దన్యశ్వాంబున భూరిభూధరదరీద్వారంబులందుండి సొ
జన్యక్రీడల నీరుగాలి వడి కాసారావగాహార్థ మై. 26

ఆ. అంధకార మెల్ల నద్రిగుహాంతర, వీథులందుఁ బగలు వెలిచి డాఁగి
యొడరు వేచి సంధ్య నినుఁడు వృద్ధతనున్న, వెడలెనన్నఁగ గుహలువెడలెఁగరులు.

క. తలఁగవు కొండల కైనను, మలఁగవు సింగముల కైన మార్కొనుకడిమిం
గలఁగవు పిడుగుల కైనను, నిల బలసంపన్నవృత్తి నేనుఁగుగున్నల్.

సీ. పులుల మొత్తంబులు పొదరిండ్లలోఁదూఱు ఘోరభల్లూకముల్ గుహలుసొచ్చు
భూదారములు నేలబొటియలలో డాఁగు హరిదంతముల కేఁగు హరిణచయము
మదువులఁ జొరఁబాఱు మహిషసంఘంబులు గండశైలంబులఁ గపులు వ్రాఁకు
వల్మీకములు సొచ్చు వనభుజంగంబులు నీలకంఠంబులు నింగి కెగయు

తే. వెఱచి చమరీమృగంబులు విసరు వాల, చామరంబుల విహరణశ్రమమువాయ
భయదపరిహేల విహరించు భద్రకరుల, గాలివాఱినమాత్రన జాలిఁ బొంది.

క. మదగజదానామోదము, గదలనితమకములఁ ద్రాగి కడుపులు నిండం
బొదలునుఁ దుమ్మెదకొదమల, కదుపులు జుంజు మ్మటించు గానము సేసెన్.

క. తేటి యొకటి యొరు ప్రియకును, మాటికి మాటికిని నాగమదజలగంధం
బేటి కని తన్నుఁ బొందెడి, బోటికి నందిచ్చు నిండుబోటుఁదనమునకా.

క. అంగీకృతరంగన్మా, తంగీమదగంధ మగుచుఁ దద్దయు వేడ్కన్.
సంగీతవిశేషంబుల, భృంగీగణ మొప్పె వ్రాసుపెట్టిడిమాడ్కిన్.

క. వల్లభలు వాఱి మునుపడ, వల్లభ మని ముసరిరేని వారణదానం
బొల్లక మధుకరవల్లభు, లుల్లంబులఁ బొంది రెల్లయుల్లాసంబుల్.

వ. అప్పుడు.

మ. కలభంబుల్ సెకలాడుఁ బల్వలము లాఘ్రాణించి మట్టాడుచుఁ
ఫలభూజంబులు రాయుచుం జిపురుజొంపంబుల్ వడిఁ మేయుచుం

బులులం గాఁజెనుపోతులఁ మృగములం బోనీక శిక్షించుచుం
గొలఁకుల్ సొచ్చి కలంచుచుఁ గిరులపై గొబ్బిళ్లు గోరాడుచున్. 35

క. తొండంబుల మదజలవృత, గండంబులఁ గుంభములను ఘట్టన సేయుం
గొండలు దలక్రిందై పడు, చెండుపడఁ దళలు సూచి చెగడఁ జగముల్.

క. ఎక్కడఁ జూచిన లెక్కకు, నెక్కువయై యడవి నడచు నిభయూథములో
నొక్కకరినాథుఁ డెడఁ తెగి, చిక్కి నొకకరేణుకోటి సేవింపంగన్. 37

వ. ఇట్లు వెనుక ముందట నుభయపార్శ్వంబులఁ దృషార్దితంబు లై యరుగుదెంచు
నేనుంగుగములం గానక తెఱంగు దప్పి తొలంగుడుపడి యాశ్వరాయత్తం బైన
చిత్తంబు సంవిత్తంబు గా కుండుటంజేసి తానును దనకరేణుసముదయంబును
నొక్కతెరువై పోవుచు. 38

సీ. పల్వలంబుల లేఁతపచ్చిక మచ్చికఁ జెలుల కందిచ్చు నచ్చికము లేక
నివురుజొంపములఁ గ్రొవ్వేలయుఁపూఁగొమ్మలఁ బ్రాణవల్లభఁకుఁ బాలువెట్టు
ఘనదానశీతల కర్ణతాళంబుల దయితలచెమ టార్చుఁ దనువు లరసి
మృదువుగాఁ గొమ్మల మెల్లన గళములు నివురుచుఁ బ్రేమతో నెఱపు వలపు
తే. పిఱుఁదుచక్కట్ల డగ్గఱిప్రేమతోడ, డాసిమారొక్కని దిఁకఁ దొండంబు సాఁచు
వెద విఁకించుఁ గ్రీడించు విశ్రమించు,మత్తమాతంగమల్లంబు మహిమతోడ.

సీ. తనకుంభములపూర్ణతకు డిగ్గి యునతులకుచములు పయ్యెదకొంగు లీఁగఁ
దనయూనగంభీరతకుఁ జాల కబలలయానంబు లందెల నండగొనఁగఁ
దనకరశ్రీఁ గని తలఁగి బాలలచిఱుదొడలు మేఖలదీప్తిఁ దొడుపు పిలువఁ
దనదంతరుచికోటి తరుణులనగవులు ముఖచంద్రదీప్తుల ముసుఁగు దిగువఁ
తే. దనదులావణ్యరూపంబుఁ దలఁచి చూడ, నంజనాభ్రముకపిలాదిహరిదిభేంద్ర
దయితలందఱుఁదన వెంటఁదగిలినడవఁ, గుంభివిభుఁ డొప్పెనొప్పాలకుప్పవోలె.

వ. మఱియు నానాగహనవిహరణసహనతో మదగజేంద్రంబు మార్గంబుఁ దప్పి
పిపాసాపరాయత్తచిత్తంబున మత్తకరేణువుల మొత్తంబునుం దానునుం జనిచని.

ము. అటఁ గాంచెం గరిణీవిభుండు నవఫుల్లాంభోజకహ్లారముల్
నటదిందీవరహారముం గమతమీనగ్రాహదుర్వారముల్
వట హింతాల రసాల సాల సుమనోవల్లీకుటీరకముం
జటులోద్యూతమరాళచక్రబకసంచారంబుఁగాసారమున్ 42

వ. ఇట్లునన్యపురుషసంచారం బై నిష్కళంకం బైనయప్పంకజాకరంబుఁ బొడగని.

సీ. తోయజగంధంబు దోఁగినచల్లనిమెల్లనిగాడ్పుల మేను లలరఁ
గమలనాళాహారవిమలవాక్కలహంసరవములు సెవులపండువులు సేయ
ఫుల్ల దిందీవరాంభోరుహామోదంబు ఘ్రాణరంధ్రంబుల గారవింప
నిర్మలకల్లోలనిర్గతాసారంబు వదనగహ్వారములవాడు దేర్పఁ

తే. ద్రిజగదభినవసౌభాగ్యదీ ప్తమైన, విభవ మీక్షణములకును విందు సేయ
నరిగి పంచేం ద్రియవ్యవహారములను, శుచి మత్తేభయూథంబురుడుఁగుసొచ్చె.
క. తొండంబులఁ బూరించుచు, గండంబులఁ జల్లుకొనుచు గళగళరవముల్
మొదుకొన వలుఁదకడుపులు, నిండఁ వేదండకోటి నీటిం ద్రావెన్. 45
వ. అప్పుడు. 46
మ. ఇభలోకేం ద్రుఁడు హస్తరంధ్రముల నీ రెక్కించి పూరించి చం
డభమార్గంబున కెత్తి నిక్కి వడి నుడ్డాడించి పిఱిందిప నా
రభటిఁ నీరములోనఁ బెల్లెగసి నక్రగ్రాహపాఠీనముల్
నభమం దాడెడుమీనకర్కటముల న్బట్టిఁ సురల్ మ్రొన్నవడెన్. 47
వ. మఱియు నగ్గజేంద్రంబు నిరర్గళవిహారంబున. 48
సీ. కరిణీకరోద్ధృతకంకణచ్ఛటఁ దోఁగి సెలయేటినీలాద్రిచెలువుఁ దెగడు
హస్తినీహస్తవిన్యస్తపద్మంబుల వేయిగన్నులవాని వెరవు సూపుఁ
గలభసముత్కీర్ణకల్హారరజమునఁ గనకాచలేంద్రంబుఘనతఁ దాల్పుఁ
గుంజరీపరిచితకుముదకాండంబుల ఫణిరాజమండనప్రభ వహించు
ఆ. మదకరేణుముక్తమౌక్తికశుక్తుల, మెఱుఁగు మొగిలుతోడ మేలమాడు
నెమరు లేనిగరిమ నిభరాజమల్లంబు, వనజగేహకేళి వ్రాలునపుఁడు. 49
వ. మఱియు నాసరోవరలక్ష్మీ ముదగజేంద్రవివిధవిహారవ్యాకులితనూతనలక్ష్మీవిభవ
యై యసంగవిద్యానిరూఢ పల్లవప్రబంధపరికంపిత శరీరాలంకార యగుకుసుమ
కోమలయునుంబోలె వ్యాకీర్ణచికురమత్తమధుకరనికరయు విగతరసవదనకమల
యు నిజస్థానచలితకుచరథాంగయుగలయు లంపటితజఘనపులీనతలయు నై
యుండె నంత. 50
సీ. భుగభుగాయితనూరిబుద్బుదచ్ఛటలతోఁ గదలుచు దివికి భంగంబు లెగయ
భువనభయంకరఫూత్కారరవమున ఘోరనక్రగ్రాహకోటి బెగడ
వాలవిక్షేపదుర్వారఝంఝానిలవశమున ఘుమఘుమావర్త మడరఁ
గల్లోలజాలసంఘట్టనంబులఁ దటీతరు లమూలంబు లై ధరణిఁ గూల
తే. సరసిలోనుండి పొడగని సంభ్రమించి, యుదరి కుప్పించి లంఘించి హుంకరించి
భానుఁ గబళించి పట్టుస్వర్భానుపగిది, నొక్కమకరేంద్రుఁ డిభరాజు నొడిసిపట్టె.
క. వడిఁ దప్పించి కరీంద్రుఁడు, నిడుదకరం బెత్తివ్రేయ నీరాటంబుం
బొడ వడఁగినట్టు జలములఁ, బడి కడువడిఁ బట్టెఁ బూర్వపదయుగళంబున్. 52
చ. పదములఁ బట్టినం దలఁకుఁబా టొకయింతయు లేక శూరతన్
మదగజవల్లభుండు ధృతిమంతుఁడు దంతయుగాంతఘట్టనం
జెదరఁగఁ జిమ్మె నమ్మకరిచిప్పలు పాదులు దప్ప నొప్పఱన్
వదలి జలగ్రహంబు కరివాలముమూలముఁ జీరె గోరులన్. 53

క. కరిఁ దిగుచు మకరి సరసికిఁ, గరి దరికిని మకరిఁ దిగుచుఁ గరకరి బెరయ్
గరికి మకరి మకరికిఁ గరి, భర మనుచును నతలకుతలభటు లరుదుపడన్. 54

వ. ఇట్లు కరిమకరంబులు రెండును నొండొండ సముద్దండదండంబు లై తలపడి నిఖిలలోకాలోకనభీకరంబు లై యన్యోన్యవిజయశ్రీనశీకరంబు లై సంక్షోభిత కమలాకరంబు లై హరి హరియును గిరి గిరియునుం దాఁకి పిఱుతివియక పెనం గుతెఱంగున నీరాటంబయినపోరాటంబునం బట్టుచు వెలికి లోనికిం దిగుచుచుఁ గొలంకు గలంకం బొందఁ గడువడి నిట్టట్టుఁ బడి తడఁబడి బుడబుఁడానుకారంబు లై బుగులుఁబుగు ల్లనుచప్పళ్లతో నురువులు గట్టుచు జలంబు లుప్పరం బెగయం జప్పరించుచుఁ దప్పక వదనగహ్వారంబుల నప్పళించుచు నిశితనితాంతదురంతదం తకుంతంబుల నింతింతలు దునియ లయి నెప్పళంబునం బునుకచిప్పలు గుప్పళ్లు దప్పి రక్తంబులు గ్రమ్ముదేర హుమ్మని యొక్కుమ్మడిం జిమ్ముచు నితరేతరసమా కర్షణంబులం గదలక పదంబుల మొదలిపట్టు వదలక కదు లై వర్తించుచుఁ బరి భ్రమణవేగంబున జలంబులం దిరుగుచు మకరకమఠకర్కటగండకమండూకాపి సలలనిలయంబుల ప్రాణంబులు క్షీణంబులుగా నొండొంటిం దాఁకురభసంబున నిక్కలువడ మ్రక్కంద్రొక్కుచు మెండఁ చెడి బెండువడి నాఁచుగుల్లచిప్పతండం బులఁ బరస్పరతాడనంబులకు వడ్డంబుగా నొడ్డుచు నోలమాసగొనక గెలుపుఁ దలంపులు బెట్టిదంబు లై రెట్టింప నహోరాత్రంబులుంబోలెఁ గ్రమక్రమ విజృంభమాణంబు లై బహుకాలకలహావిహారంబు లై నిర్గతనిద్రాహారంబు లై యవక్రపరాక్రవఘోరంబు లై పోరు చున్నసమయంబున. 55

క. జనమును జలమును బలమును, వివిధములుగఁ బోరుకరటివీరతకు భువిఁ
దివి మకరమీనకర్కట, నివహము లొక్కటన మిత్రనిలయముఁ బొందెన్. 56

శా. ఆటోపంబునఁ జిమ్ము మొ మ్మగల వజ్రాభీలదంతంబులం
బాటించుక మెడ జుట్టిపట్టి హరిదోర్దండాభశుండాహతిన్
నీటన్ మాటికి మాటికిం దిగువఁగా నీరాటమున్ నీటిపో
రాట న్నోటమిపాటుఁ జూపుట కరణ్యాటంబు వాచాట మై. 57

58

వ. అప్పుడు.

ఆ. మకరితోడఁ బోరుమాతంగవిభుని నొ,క్కరుని డించి పోవఁ గాళ్లు రాక
కోరి చూచు చుండెఁ గుంజరీయూథంబు, మగలు దగులు గారె మగువలకును. 60

వ. అంత.

ఆ. జీవనంబు దనకు జీవనం బై యుంట, నలవుఁ జలము నంతకంత కెక్కి
మకర మొప్పె డస్సె మత్తేభమల్లంబు, బహుళపటు శీతభానుపగిది. 61

మ. ఉఱుకుం గుంభయుగంబుపై హరి క్రియ్య హుమ్మంచుఁ బాదంబులం
నెఱియం గంతము వెన్ను దన్ను నెగయ్య హేలాగతిన్ వాలముం

జఱచుక నుగ్గు గఁ దాఁకు ముంచు మునుఁగుక శల్యంబులుక దంతనుల్
విఱుగక వ్రేయుచుఁ బొంచి పొంచి కదియుక వేదండయూథోత్తమున్. 62

మ. పొడగానం బడ కుండ డాఁగు వేకిం బోనంగఁ దా నడ్డ మై
పొడచూపుం జరణంబులం బెనఁగొనుం బో రాక రా రాక బు
గ్గడిలం గూలఁగఁ దాఁచు లేచుతటి నుద్ఘాటించు లఁఘించు బ
ల్విడిఁ జీరుం దలఁగుక మలంగు నొడియుక వేధించుఁ గ్రోధించుచున్. 63

వ. ఇట్లు విస్తితనక్రచక్రం బయి నిర్వ్యక్రవిక్రమంబున నల్పహృదయజ్ఞానదీపంబు నతి
క్రమించుమహామాయాంధకారంబునుం బోలె నంతకంతకు నుత్సాహకలహా
సన్నాహబహువిధజలావగాహం బయినగ్రాహంబు మహాసాహసంబున. 64

శా. పాదద్వంద్వము నేల మోపి పవనుక బంధించి పంచేంద్రియో
న్మాదంబుం బరిమార్చి బుద్ధిలతకుక మాత్సాకు హత్తించి ని
ష్పేదబ్రహ్మపదావలంబనరతిం గ్రీడించుయోగీంద్రుమ
ర్యాదక నక్రము విక్రమించెఁ గరిపాదాక్రాంతినిర్వ్యక్ర మై. 65

ఆ. వనగజంబు నెగచువనచారిఁ బొడగని, వనగజంబ కాన వజ్రిగజము
వెల్ల నై సురేంద్రు వేచి సుధాంధులు, పట్టఁ బట్ట నీక బయలు ప్రాఁకె. 66

ఉ. ఊహ గలంగి జీవనపుటోలమునం బడి పోరుచుక వహా
మోహలతాసిబద్ధపదముక విడిపించుకొనంగ లేక సం
దేహముఁ బొందుదేహి క్రియ దీనదశక గజ ముండె భీషణ
గ్రాహదురంతదంతపరిఘట్టితపాదఖురాగ్రశల్య మై. 67

వ. ఇవ్విధంబున. 68

క. ఆలయక పొలయక వేసట, నొలయక కరి మకరితోడ నుద్దండత రా
త్రులు సంధ్యలు దివసంబులు, సలిపెం బో రొక్కవేయిసంవత్సరముల్. 69

మ. పృథుశక్తి గజ మాజలగ్రహముతోఁ బెక్కండ్లు పోరాడి సం
శిథిలం బై తనలావు వైరిబలముం జింతించి మిథ్యామనో
రథ మిం కేటికి దీని గెల్వ సరి పోరం జాల రా దంచు న
వ్యథ మై యిట్లనుఁ బూర్వపుణ్యఫలదివ్యజ్ఞానసంపత్తితోన్. 70

శా. ఏరూపంబున దీని గెల్తు నిట మీఁ డేవెంటఁ జింతింతు నె
వ్వారిం జీరుదు నెవ్వ రడ్డ మిఁక నివ్వారిప్రచారోత్తముక
వారంపం దగువార లెవ్వ రఖిలవ్యాపారపారాయణుల్
లేరే మ్రొక్కెద దిక్కుమాలిన మొ తాలింపం బ్రపుణ్యాత్మకుల్. 71

శా. నానాదేశపయూథముల్ వనములోనం బెద్దకాలంబు స
స్నానింపక దిగ్గలఁకొ ట్టికరిణీనాథుండ నై యుండి మ
ద్దానాంభఃపరిపుష్టచందనలతాంతచ్ఛాయలం దుండ లే

కీనీరాస ని చేల వచ్చితి భయం బెట్లో కదే యీశ్వరా. 72

ఉ. ఎవ్వనిచే జనించు జగ మెవ్వనిలోపల నుండు లీన మై
యెవ్వనియందు డింగుఁ బరమేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం
బెవ్వఁ డనాదిమధ్యలయుఁ డెవ్వ డు సర్వముఁ దాన యైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదన్. 73

క. ఒకపరి జగములు వెలి నిడి, యొకపరి లోపలికిఁ గొనుచు నుభయముఁ దానై
సకలాత్మసాక్షి యగున, య్యకలంకుని నాత్మమూలు నర్థిఁ దలంతున్. 74

క. లోకంబులు లోకేశులు, లోకస్థులుఁ దెగినఁ దుది నలోకం బగుపెం
జీకటి కవ్వల నెవ్వం, డేకాకృతి వెలుఁగు సతని నే సేవింతున్. 75

క. నర్తకునిభంగిఁ బెక్కగు, మూర్తులతో నెవ్వఁ డాడు మునులు దివిజులుం
గీర్తింప నేర రెవ్వని, వర్తన మెరు లెఱుఁగ రట్టివాని నుతింతున్. 76

ఆ. ముక్తసంగు లైనమునులు దివృక్షులు, సర్వభూతహితులు సాధుచిత్తు
లసదృశవ్రతాఢ్యులై కొల్తు రెవ్వని, దివ్యపదము వాఁడు దిక్కు నాకు 77

సీ. భవము దోషంబు రూపంబుఁ గర్మంబు నాహ్వయములు గుణము నెవ్వానికి లేక
జగములఁ గలిగించు సమయించుకొఱకునై నిజమాయ నెవ్వఁడిన్నియునుదాల్చు
నాపరేశునకు ననంతశక్తికి బ్రహ్మ కిద్ధరూపికి రూపహీనునకును
జిత్రచారునికి సాక్షికి నాత్మరుచికిని బరమాత్మకు బరబ్రహ్మమునకు

ఆ. మాటలను నెఱుకల మనములఁ జేరంగఁ, గానిశుచికి సత్యగమ్యుఁ డనుచు
నిపుణుఁ డైనవాని నిష్కర్మతకు మెచ్చు, వానికే నొనర్తు వందనములు. 78

సీ. శాంతున కపవర్గసౌఖ్యసంవేదికి నిర్వాణభర్తకు నిర్విశేషు
నకు ఘోరునకు గూఢునకు గుణధర్మికి సౌమ్యున కధికవిజ్ఞానమయున
కఖలేంద్రియద్రష్ట కధ్యక్షునకు బహుక్షేత్రజ్ఞునకు దయాసింధుమతికి
మూలప్రకృతి కాత్మమూలున కఖలేంద్రియజ్ఞాపకునకు దుఃఖాంతకృతికి

ఆ. నెఱి నసత్య మనెడినీడతో వెలుఁగుచు, నుండు నెక్కటికి మహోత్తరునకు
నిఖలకారణునకు నిష్కారణునకు న, మస్కరింతు నన్ను మనుచుకొఱకు. 79

క. యోగాగ్నిదగ్ధకర్మలు, యోగీశ్వరు లేమహత్తు నొం డెఱుఁగక స
ద్యోగవిభావితమనముల, బాగుగ వీక్షింతు రట్టిపరము భజింతున్. 80

సీ. సర్వాగమామ్నాయజలధికి నపవర్గమయునికి నుత్తమునుందిరునకు
సకలగుణారణిచ్ఛన్నబోధాగ్నికిఁ దనయంత రాజిల్లుధన్యమతికి
గుణలమోద్దీపితగురుమానసునకు సంవర్తితకర్మనిర్వర్తితునకు
దిశ లేనినాబోంటిపశువులపాపంబు లడఁచువానికి సమస్తాంతరాత్మఁ

ఆ. డై వెలుంగువాని కచ్ఛిన్ననకు భగవంతునకుఁ దనూజపశునివేశ
ధారసక్తు లయినవారి కందఁగ రాని, వాని కాచరింతు వందనములు. 81

వ. మఱియును. 82

సీ. పరధర్మకామార్థవర్జితకాము లై విబుధు లెవ్వానిఁ జేసించి యిష్ట
గతిఁ బొందుదురుచేరి కాంక్షించువారి కవ్యయదేహ మిచ్చు నెవ్వాఁడు కరుణ
ముక్తాత్ము లెవ్వని మునుఁగొని చింతింతు రానందవార్ధి మగ్నాంతరంగు
లేకాంతు లెవ్వని నేమియుఁ గోరక భద్రచరిత్రంబుఁ బాడు చుందు
ఆ. రామహేళు నాద్యు నవ్యక్తు నధ్యాత్మ, యోగగమ్యుఁ బూర్ణు నున్నతాత్ము
బ్రహ్మరుయినవానిఁ బరుసి నతీంద్రియు, నీశు దూరు సూత్రు నే భజింతు. 83

వ. అని మఱియు ని ట్లని వితర్కించె. 84

సీ. పావకుం డర్చుల భానుండు దీప్తుల నెబ్భంగి నిగిడింతు రె ట్లడంతు
రాక్రియ నాత్మకరావళిచేత బ్రహ్మాదుల వేల్పుల నఖిలజంతు
గణముల జగముల ఘననామరూపభేదములతో మెఱయించి తగ నడంచు
నెవ్వాఁడు మనము బుద్ధీంద్రియంబులుఁ దాన యై గుణసంప్రవాహంబు నెఱపు
తే. స్త్రీనపుంసకపురుషమూర్తియును గాక, తిర్యగమరనరాదిమూర్తియును గాక
కర్మగుణభేదసదసత్ప్రకాశి గాక, వెనుక నన్నియుఁ దా నగువిభుఁ దలంతు.
క. కలఁ డందురు దీనులయెడఁ, గలఁ డందురు పరమయోగిగణములపాలం
గలఁ డందు రన్నిదిశలను, గలఁడు కలం డనెడువాఁడు గలఁడో లేఁడో. 86

సీ. కలుగఁడే నాపాలికలిమి సందేహింపఁ గలిమి లేములులేక కలుగువాఁడు
నా కష్టపడ రాఁడె నలి నసాధువులచేఁ బడినసాధుల కష్టపడెడువాఁడు
చూడఁడే నాపాటుఁ జూపులఁ జూడక చూచువారలఁ గృపఁ జూచువాఁడు
లీలతోనా మొఱాలింపఁడే మొఱుఁగుల మొఱ లెఱుంగుచుఁ దన్ను మొఱఁగువాడు.
తే. అఖిలరూపముల్ దనరూప మైనవాఁడు
ఆదిమధ్యాంతములు లేక యడరువాఁడు
భక్తజనములదీనులపాలివాఁడు
వినఁడె చూడఁడె తలఁపడె వేగ రాఁడె. 87

క. విశ్వకరు విశ్వదూరుని, విశ్వాత్ముని విశ్వవేద్య విశ్వ నవిశ్వ
శాశ్వతు నజు బ్రహ్మప్రభు, నీశ్వరునిం బరమపురుషు నే భజియింతున్. 88

వ అని పలికి తనమనంబున నగ్గజేంద్రుం డీశ్వరసన్నిధానంబు కల్పించుకొని యి ట్లనియె. 89

శా. లావొక్కింతయు లేదు ధైర్యము విలోలం బయ్యెఁ బ్రాణంబులున్
తావుల్ దప్పెను మూర్ఛ వచ్చెఁ దనువున్ డస్సెన్ శ్రమం బయ్యెఁ
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మన్నింపం దగున్ దీనునిన్
రావే యీశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా. 90

క. వినుఁ డిట్టి జీవులమాటలు, చనుఁ దఁటు చనరానిచోట్ల శరణార్థుల కో

యను దఁట పిలిచిన సర్వముఁ, గను దఁట సందేహ మయ్యెఁ గరుణావార్ధి. 91

ఉ. ఓకమలా ప్త యోవరద యోప్రతిపక్షవిపక్షదూర కు
యోశ్యా కవియోగివంద్య సుగుణో త్తమ యోశరణాగతామరా
నోకహా యోమునీశ్వరమనోహర యోవిమలప్రభావ రా
వే కరుణింపవే తలఁపవే శరణార్థిని నన్నుఁ గావవే. 92

వ. అని పలికి మఱియు నరక్షితరక్షకుం డైనయాశ్వరుం డాపన్నుం డైననన్నుం
గాంచుఁ గాక యని నింగి నిక్కి చూచుచు నిట్టూర్పులు నిగిడించుచు బయ
లాలకించుచు నగ్గజేంద్రుండు మొఱ సేయు చున్న సమయంబున. 93

ఆ. విశ్వామయత లేమి వినియు నూరక యుండి, రంబుజాసనాదు లడ్డపడక
విశ్వామయుఁడు విభుఁడు విష్ణుండు జిష్ణుండు, భ క్తియుతున కడ్డపడఁ దలంచె. 94

మ. అలవైకుంఠపురంబులో నగరిలో నామూలసౌధంబుదా
పల మందారవనాంతరామృతసరఃప్రాం తేందుకాంతోపలో
త్పలపర్యంకరమావినోది యగునాపన్నప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము పాహి పాహి యనఁ గు య్యాలించి సంరంభి యై. 95

మ. సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగముం జేదోయి సంధింపఁ డే
పరివారంబును జీరఁ డభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికాం
తరథమ్మిల్లముఁ జక్క నొ త్తఁడు వివాదప్రోత్థితశ్రీకుచో
పరిచేలాంచల మైన వీడఁడు గజప్రాణావనోత్సాహి యై. 96

వ. ఇట్లు భక్తజనపాలనపరాయణుండును నిఖిలజంతుహృదయారవిందసదనసం
స్థితుండును నగునారాయణుండు కరికులేంద్రవిజ్ఞాపిత నానావిధదీనలాపంబు
లాకర్ణించి లక్ష్మీకాంతావినోదంబులం దగులు పాలించి సంభ్రమించి దిశలు
నిరీక్షించి గజేంద్రరక్షాపరత్వంబు నంగీకరించి నిజపరికరంబు మరల నవధరించి
గగనంబున కుద్గమించి వేంచేయునప్పుడు. 97

మ. తనవెంట సిరి లచ్చివెంట నవరోధవ్రాతముఁ దానివె
నకను బట్టేంద్రుఁడు వానిపాంతను ధనుగకౌమోదకీశంఖచ
క్రనికాయంబును నారదుండు ధ్వజినీకాంతుండు రా వచ్చి రొ
య్యన వైకుంఠపురంబునం గలుగువా రాబాలగోపాలమున్. 98

వ. తదనంతరంబ ముఖారవిందమకరందబిందుసందోహపరివ్యందనానందదిందిందిర
యగునయ్యిందిరాదేవి గోవిందకరారవిందసమాకృష్యమాణసంవ్యానచేలాంచల
యయి పోవుచు. 99

మ. తనవేంచేయుపదంబుఁ బేరొక్కనఁ డనాథస్త్రీజనాలాపముల్
వినెనో స్రుక్కులు స్రుక్చిలించికొ ఖలుల్ వేదప్రపంచంబులన్
దనుజానీకము దేవతానగరిపై దం డెత్తెనో భక్తులం

గని చక్రాయుధుఁ డేఁడి చూపుఁ డని ధిక్కారించిరో దుర్జనుల్. 100

వ. అని వితర్కించుచు. 101

శా తాటంకాచలనంబుతోఁ భుజనటద్ధమ్మిల్లబంధంబుతో
శాటీముక్తకుచంబుతోఁ నదృఢచంచత్కాంచితోఁ శీర్ణలా
లాటాలేపముతోఁ మనోహరకపోలాలగ్నోత్తరీయంబుతోఁ
గోటీందుప్రభతోఁ నురోజభరసంకోచవ్యాలగ్నంబుతోన్. 102

క. అడిగెద ననికడు వడిఁ జను, నడిగినఁ దను మగుడ నుడుగఁ డని నెడ నుడుగున్
వెడవెడ చిడిముడి తడఁబడ, నడుగిడు నడుగిడదు జడిమ నడుగిడునెడలన్.

సీ. నిటలాలకము లంట నివుర జుంజుమ్మని ముఖసరోజము నిండ ముసరుఁ దేంట్లు
నళులఁ జోఁపఁగఁ జిల్క లల్ల నల్లన చేరి యోష్ఠబింబద్యుతు లొడియ నుఱుకు
శుకములఁ దోలఁ జక్కుర్మనములను మందాకినీపులినలోక మెసఁగు
మానపంక్తుల దాఁట మెయిదీఁగతో రాయ శంపాలతలు మింట సరణి గట్టు

ఆ. శంపలను జుంపఁ జక్రవాకంబులు, కుచయుగంబుఁ దాఁకి క్రొవ్వు సూపు
మెలఁత మొగిలుపిఱుఁది మెఱుఁగుఁదీవయుఁబోలె, జలదవర్ణవేనుకఁజనెమనపుడు.

మ. వినుపీథిం జనుదేరఁ గాంచి రమరుల్ విష్ణూ సురారాతిజీ
వనసంపత్తినిరాకరిష్ణుఁ గరుణావర్ధిష్ణు యోగీంద్రహృ
ద్భవనవర్తిష్ణు సహిష్ణు భక్తజనబృందప్రాభవాలంకరి
ష్ణు నవోద్ధోల్లసదిందిరాపరిచరిష్ణూ జిష్ణు రోచిష్ణునిన్. 105

వ. ఇట్లు పొడగని. 106

మ. చనుదెంచెఁ ఘనుఁ డల్లవాఁడె హరిపజ్జం గంటిరే లక్ష్మీ శం
ఖనినాదం బడె చక్ర మల్లడె భుజంగధ్వంసియుఁ వాఁడె క్ర
న్ననఁ యేతెంచె నటంచు వేల్పులు నమోనారాయణాయేతని
స్వను లై మ్రొక్కిరి మింట హస్తిదురవస్థావక్రికిం జక్రికిన్. 107

వ. అయ్యవసరంబున గుంజరేంద్రపాలనపారవశ్యంబున దేవతానమస్కారంబు
లంగీకరింపక మనస్సమానసంచారుం డై పోయి పోయి కొంతదూరంబు శింశు
మారచక్రంబునుంబోలె గురుమకరకుళీరమీనమిథునం బై కిన్నరేంద్రునిభాండా
గారంబునుం బోలె స్వచ్ఛసరకచ్ఛపం బై భాగ్యవంతునిభాగధేయంబునుం
బోలె సరాగజీవనం బై వైకుంఠంబునుంబోలె శంఖచక్రకమలాలంకృతం
బై సంసారచక్రంబునుం బోలె ద్వంద్వసంకులపంకసంకీర్ణం బై యొప్పు
నప్పంకజాకరంబుఁ బొడగని. 108

మ. కరుణాసింధుఁడు శౌరి వారిచరముఁ ఖండింపఁగాఁ బంపె స
త్వరితాకంపితభూమిచక్రము మహోద్యద్విస్ఫులింగచ్ఛటా
పరిభూతాంబరశుక్రముఁ బహువిధబ్రహ్మాండభాండచ్ఛటాం

తరనిర్వక్రముఁ బాలితాఖిలసుధాంధశ్చక్రముం జక్రమున్. 109

వ. ఇట్లు పంచిన. 110

శా. అంభోజాకరమధ్యసూతననలిన్యాలింగనక్రీడనా
రంభుం డైనవెలుంగుతేనిచెలు వారక్ వచ్చి నీటక్ గుభుల్
గుంభధ్వానముతోఁ గొలంకువు గలంకం బొందఁగాఁ జొచ్చి దు
ష్టాంభోవర్తి వసించుచక్కటికి డాయం బోయి హృద్యోగ మై. 111

శా. భీమం బై తలఁ ద్రుంచి ప్రాణములఁ బాపెం జక్ర మాశుక్రియ
హేమస్తూధరదేహముం జకితవన్యేభేంద్రసందోహముం
గామక్రోధనగేహముక్ గరటిరక్తస్రావగాహంబు ని
స్సీమోత్సాహము వీతదాహము జయశ్రీమోహముక్ గ్రాహమున్. 112

వ. ఇట్లు నిమిషస్పర్శనంబున సుదర్శనంబు మకరితలఁ ద్రుంచునవసరంబున. 113

క. మకర మొకటి రవిఁజొచ్చెను, మకరము మఱియొకటి ధనదుమాటున డాఁగెన్
మకరాలయమునఁ దిరిగెను, మకరంబులు కూర్మరాజు మఱుఁగున కరిగెన్. 114

మ. తమముం బాసినరోహిణీవిభుక్రియ దర్పించి సంసారదుఃఖము వీడ్కొన్నవిరక్తచిత్తునిగతిన్ గ్రాహంబుపట్టూడ్చి పా
దము లల్లార్చి కరేణుకావిభుఁడు సౌందర్యంబుతోఁ నొప్పె సం
భ్రమదాశాకరిణీకరోజ్ఝితసుధాంభస్సాన్నవిశ్రాంతుఁ డై. 115

శా. పూరించెన్ హరి పాంచజన్యముఁ గృపాంభోరాశిసౌజన్యముక్
భూరిధ్వానచలాచలీకృతమహాభూతప్రచైతన్యముక్
సారోదారశితప్రభాచకితపర్జన్యాదిరాజన్యముక్
దూరీభూతవిపన్నదైన్యమును నిర్ధూతవ్యథాతైన్యమున్. 116

మ. మొరసెన్ నిర్జరదుందుభుల్ జలరుహామోదంబు లై వాయువుల్
దిరిగెం బువ్వులవానజల్లు గురిసెన్ దేవాంగనాలాస్యముల్
పరఁగెన్ దిక్కులయందు జీఁజయశబ్దధ్వానముల్ నిండె సా
గర ముప్పొంగెఁ దరంగచుంబితసభోగంగాముఖాంభోజ మై. 117

క. నిడుద యగుకేల గజమును, మడువున పెడలంగఁ దిగిచి మదజలరేఖల్
దుడుచుచు మెల్లన పుడుకుచు, నుడిపెన్ విష్ణుండు దుగిఖ ముర్వీనాథా. 118

క. శ్రీహరికరసంస్పర్శను, దేహము దా హంబు మాని ధృతిఁ గరిణీసం
దోహంబుఁ దాను గజపతి, మోహనఘుంకారశబ్దముతోఁ నొప్పెన్. 119

క. కరమున మెల్లన నివురుచుఁ, గర మనురాగమున మెఱసి కలయం బడుచుం
గరి హరికృతమున బ్రకుచుఁ, గరపీడన మాచరించెఁ గరిణుల మరలన్. 120

సీ. జననాథ దేవలశాపవిముక్తుఁ డై పటుతరగ్రాహరూపంబు మాని
ఘనుఁడు హూహూనామగంధర్వుఁ డప్పుడు దనతొంటినిర్మలతనువుఁ దాల్చి

హరికిఁ నవ్యయునకు నతిభక్తితో మ్రొక్కి తవిలి కీర్తించి గీతములు వాడి
యాదేవుకృప నొంది యందంద మతియును వినతశిరస్కుఁడై వేడ్కతోడ
ఆ. దళితపాపుఁ డగుచుఁ దనలోకమున కేఁగె, నపుడు శౌరి గేల నంటి నడవ
హస్తిలోకనాథుఁ డజ్ఞానరహితుఁడై, విష్ణురూపుఁ డగుచు వెలుఁగు చుండె.
మ. అవనీనాథ గజేంద్రుఁ డాకరితో నాలంబు గావించె ముద్
రవిభాధీశుఁ డతండు పూర్వతముఁ డింద్రద్యుమ్ననాముండు వై
ష్ణవముఖ్యుండు గృహీతమానసనియతిన్ సర్వాత్ము నారాయణున్
సవిశేషంబుగఁ బూజ సేసెను మహాశైలాగ్రభాగంబునన్. 122
మ. ఒకనాఁ డానృపుఁ డచ్యుతున్ మనములో నూహించుచున్ మౌని వై
యకలంకస్థితి నున్నచోఁ గలశజుం డచ్చోటికిన్ వచ్చి లే
వక పూజింపక యున్నమౌనిఁ గని నవ్యక్రోనుఁ డై మూఢ లు
బ్ధ కరింద్రోత్తమయోనిఁ బుట్టు మని శాపం బిచ్చె భూవల్లభా. 123
క. మునిపతి నవమానించిన, ఘనుఁ డింద్రద్యుమ్ను విభుఁడు గౌంజరయోనిం
జననం బందెను విపులఁ, గని యవమానింపఁ బగదు ఘనపుణ్యులకున్. 124
క. కరినాథుఁ డయ్యె నాతఁడు, కరు లైరి భటాళి లెల్ల గజముగ నయ్యెన్
హరిచరణసేవకతమునఁ, గరివరునకు నధికముక్తి గలిగె మహాత్మా. 125
ఆ. కర్మతంత్రుఁ డగుచుఁ గమలాక్షుఁ గొల్చుచు, నుభయనియతవృత్తి నుండెనేనిఁ
జెడును గర్మ మెల్ల శిథిల మై మెల్లన, ప్రబల మైనవిష్ణుభక్తి నెడదు. 126
క. చెడుఁ గరులు హరులుధనములుఁ, జెడుదురునిజసతులుసుతులుఁ జెడుచెనఁటులకుం
జెడక మనునట్టిగుణులకుఁ, జెడనిపదార్థములు విష్ణుసేవానిరతుల్. 127
వ. అప్పుడు జగజ్జనకుం డగునప్పరమేశ్వరుండు దరహసితముఖకమల యగున
క్కమల కిట్లనియె. 128
క. బాలా నావెనువెంటను, హేలన్ వినువీథినుండి యేతెంచుచు నీ
చేలాంచలంబుఁ బట్టుట, కాలో నేనంటి నన్ను నంభోజముఖీ. 129
క. ఎఱుఁగుమ తెఱవా యెప్పుడు, మఱవను సకలంబు నన్ను మఱచినయెడలన్
మఱుతు నని యొజ్జఁగి మొఱఁగక, మఱవక మొఱయిడిర యేని మఱియన్యాములన్.
వ. అని పలికిన నరవిందమందిర యగునయ్యింతి రాదేవి ముందస్మితచంద్రికాసుందర
వదనారవింద యగుచు ముకుందున కిట్లనియె. 131
క. దేవా దేవరయనుగులు, భావంబున నిలిపి కొలుచుపని నాపని గా
కోవల్లభ యే మనియెద, నీవెంటను వచ్చు చుంటి నిఖిలాధిపతీ. 132
క. దీనులకు యాశ్యలింపను, దీనుల రక్షింప మేలు దీనఁ బొందక
దీనావన నీ కొప్పును, దీపరాధీన దేవదేవ మహేశా. 133
వ. అని మఱియును సముచితసంభాషణంబుల నంకించు చున్నయప్పరమవైష్ణవీ

రత్నంబును సాదరసరససల్లాపమందహాసపూర్వకంబుగా నాలింగనంబు గావించి సపరివారుండై గరుడగంధర్వసిద్ధవిబుధగణజేగీయమానుండై గరుడారూఢుండగుచు నిజసదనంబునకుం జనియెనని చెప్పి శుకయోగీంద్రుండిట్లనియె. 134

సీ. నరనాథ నీకును నాచేత వివరింపఁబడినయీకృష్ణానుభావమైన
గజరాజమోక్షణకథ వినువారికి యశము లిచ్చును గల్మషాపహంబు
దుస్స్వప్ననాశంబు దుర్గతిసంహారంబుఁ బ్రొద్దున మేల్కాంచి పూతవృత్తి
నిత్యంబుఁ బఠియించునిర్మలాత్మకు లైన విప్రులకున్బహువిభవ మమరు
తే. సంపదలు గల్గుఁ బీడలు శాంతిఁ బొందు
సుఖము సిద్ధించు వర్ధిల్లు శోభనములు
మోక్షమబుచేతి దైయుండు ముదము సేరు
ననుచు విష్ణుండు ప్రీతుఁడై యాన తిచ్చె. 135

వ. అని మఱియు నప్పరమేశ్వరుం డిట్లని యాన తిచ్చె నెవ్వరేని నపరరాత్రం తంబున మేల్కాంచి సమాహితమనస్కులయి నన్నును నిన్నును నీసరోవరం బును శ్వేతద్వీపంబును నాకుం బ్రియం బైనసుధాసాగరంబును హేమనగంబు ను నిగ్గిరికందరకాననంబులను వేత్రకీచకవేణులతాగుల్మసురపాదపంబులను నే నును బ్రహ్మయు ఫాలలోచనుండును నివసించి యుండునకొండశిఖరంబులను గౌమోదకీ కౌస్తుభ సుదర్శన పాంచజన్యంబులను శ్రీదేవిని శేష గరుడ వా సుకి ప్రహ్లాద నారదులను మత్స్యకూర్మవరాహాద్యవతారంబులను దదవతార కృతకార్యంబులను సూర్య సోమ పావకులను బ్రణవంబును ధర్మతపస్సత్యంబు లను వేదంబును వేదాంగంబులను శాస్త్రంబులను గో భూసుర సాధు పతివ్రతా జనంబులను జంద్రకాశ్యపజాయాసముదయంబును గౌరీ గంగా సరస్వతీ కాళిం దీ సునందా ప్రముఖపుణ్యతరంగిణీనిచయంబును నమరులను నమరతరువులను నైరావతంబును నమృతంబును ధ్రువుని బ్రహ్మర్షినివహంబును బుణ్యశ్లోకు లయినమానవులను సమాహితచిత్తు లై తలంతురు వారలకుఁ బ్రాణావసానకా లంబున మదీయం బగువిమలగతి నిత్తు నని హృషీకేశుండు నిర్దేశించి శంఖంబు పూరించి సకలామరవందితచరణారవిందుం డై విహగపరివృఢవాహనుం డై వేంచేసె విబుధానీకంబు సంతోషించె నని చెప్పి శుకుండు రాజున కిట్లనియె.

క. గజరాజమోక్షణంబును, నిజముగఁ బఠియించునట్టినియతాత్ములకున్
గజరాజవరదుఁ డిచ్చును, గజతురగస్యందనములుఁ గైవల్యంబున్. 137

క. తామసుతస్ముండు రైవత, నామకుఁ డై వెలసె మనువు నలువురమోదన్
భూమికిఁ బ్రతవింథ్యాగ్జున, నామాదులు నృపులు మనువునందనులు నృపా.

సీ. మునులు హిరణ్యరోముండు నూర్ధ్వబాహుండు వేదశీర్షుం డనఁ వీరు మొదలు
నమరులు భూతరయాదులు శుభ్రనిషత్ను వికుంఠాఖ్య పరమసాధ్య

యాయిద్దఱకుఁ బుత్రుఁ డై తనకళలతో వైకుంఠుఁ డనఁ బుట్టి వారిజాక్షుఁ
డనఁగనై వైకుంఠ మనియెఁబిలోకంబుఁ గల్పించె నెల్లలోకములు మ్రొక్క
తే. రమయెదురోఁకలు సేఁగొనె రాజముఖ్య, తదనుభావంబుగుణములుఁదలఁపఁదర మె
యీధరారేణుపటలంబు నెఱుఁగవచ్చుఁ, గాని రాదయ్యహారిగుణగణముసంఖ్య.
వ. తదనంతరంబ. 140

సీ. చతుస్తనూజుండు చాక్షుషుం డనువీరుఁ డాఱవమను వయ్యె నవనినాథ
భూమీశ్వరులు పురుగిపురుషసుద్యుమ్నాదు లాతనినందను లమరవిభుఁడు
మంత్రద్యుమాఖ్యుఁ డమర్త్య లాప్యాదిను లాహవిష్మద్వీరకాదిఘనులు
మును లందు విభుఁడు సంభూతికి వై రాజనకుఁ బుట్టి యజితుండు నాఁగ నొప్పె
ఆ. నతఁడ కాఁడె కూర్మ మై మందరాద్రిని, నుదధిజలములోన నుండి మోచె
నతఁడ చువ్వె దివిజు లర్థింప నమృతాబ్ధి ద్రచ్చి యిచ్చె నాసుధారసంబు.

క్షీరసాగరమథనకథాప్రారంభము.

వ. అని పలికినఁ బరీక్షీన్నరేంద్రుండు ముసీంద్రున కి ట్లనియె. 142

మ. వినుము న్నేటికిఁ ద్రచ్చి పాలకడలిఁ విష్ణుండు కూర్మాకృతిఁ
వనధిం జొచ్చి య దెట్లు మోచె బలుకవ్వం బైనశై లంబు దే
వనికాయం బమృతంబు నెట్లు వడసెఁ వారాశి నేమేని సం
జనితం బయ్యె ముసీంద్ర చోద్యము గదా సర్వంబుఁ జెప్పంగదే. 143
క. అప్పటనుండి బుధో త్తమ, చెప్పెడుభగవత్క థావిశేషంబులు నా
కెప్పుడుఁ దనివి జనింపదు, నెప్పుఁ గదే చెవులు నిండ శ్రీహరికృతముల్. 144
వ. అని మఱియు నడుగంబడినవాఁ డై యతని నభినందించి హరిప్రసంగంబు సెప్ప
నుపక్రమించె నని సూతుండు ద్విజుల కి ట్లనియె నట్లు శుకుండు రాజుం జూచి.
క. కసిమసఁగి యసురవిసరము, లసిలతికలఁ సురల నెగవ నసువులు వెడలం
బసఁ జెడిరి పడిరి కెడసిరి, యసదుసమరవిలసనముల నను వెడలి నృపా. 146
క. సురపతివరుణాదులతో, సురముఖ్యులు గొంద ఱరిగి సురశై లముపై
సుకనుతుఁడగునజుఁ గనియా, సురదుష్కృతిఁ జెప్పి రఘుడు సొలయుచు నతులై.
క. దుర్వాసుశాపవశమున, నిర్వీర్యత జగము లెల్ల నిశ్శ్రీకము లై
పర్వతరిపుతోఁ గూడ న,పర్వము లయి యుండె హతసుపర్వావళు లై 148
ఆ. నెలవు వెడలి వచ్చి నిస్తేజు లై రట్టి, వేల్పుగములఁ జూచి వేల్పుఁబెద్ద
పరమపురుషుఁదలఁచి ప్రణతుఁడై సంఫుల్ల, పద్మవదనుఁ డగుచుఁ బలికెఁ దెలియ.
క. ఏనును మీరును గాలము, మానవతిర్యగ్గతాద్రురుస్థే జముల్
మానుగ నెవ్వానికళలము, వానికి మ్రొక్కుదము గాక వగఁగ నేలా. 150
క. వధ్యుండు రక్షణీయుఁడు, సాధ్యుఁడు మాన్యుఁ డని లేక సర్వత్రాణా
వధ్యాను లొనర్చునతం, డాధ్యంతవిధానమునకు నధ్యుఁడు మనకున్. 151

క. వరదుఁడు బరము జగద్గురుఁ, గరుణాపరతంత్రు మనము గనుఁగొన దగిఖ
జ్వరములు సెడు నా సురలకు, సరసిజజని చెప్పి యజితు సరనంబునకున్. 152

వ. తానును దేవతాసమూహంబును నతిరయంబునం జని వినయంబునఁ గానం
బడనియవ్విభు నుద్దేశించి వైదికంబు లగువచనంబుల నియతేంద్రియుఁడై యి
ట్లని స్తుతియించె. 153

సీ. ఎవ్వనిమాయకు నింతయు మోహింపుఁ దఱిమి యెవ్వనిమాయ దాఁటరాదు
తనమాయ నెవ్వఁ డింతయు గెల్పించట్టివాఁ డెవ్వనిఁ బొడగాన రెట్టిమునులు
సర్వభూతములకు సరుపృత్తి నెవ్వఁడు చరియించుఁ దనచేత జనిత మయిన
ధరణిపాదములు చిత్తము సోముఁ డగ్ని ముఖంబు గన్నులు సోమకమహితులు

తే. చెవులు దిక్కులు రేతంబు సిద్ధజలము
మూఁడు మూర్తులపుట్టిల్లు మొదలినెలవు
గర్భ మఖిలంబు మూర్ధంబు గగన మగుచు
మలయు నెవ్వఁడు వాని నమస్కరింతు.

వ. మఱియు నెవ్వనిబలంబున మహేంద్రుండును బ్రసాదంబున దేవతలును గోపం
బున రుద్రుండును బరుషంబున విరించియు నింద్రియంబులవలన వేదంబులును
మునులును మేధ్రంబునఁ బ్రజాపతియును వక్షంబున లక్ష్మియు ఛాయవలనఁ
బితృదేవతలును స్తనంబులవలన ధర్మంబును బృష్ఠంబులవలన నధర్మంబును శిరం
బువలన నాకంబును విహాసంబువలన నప్సరోజనంబులును ముఖంబువఁ న విపు్ర
లును గుహ్యంబున బ్రహ్మంబును భుజంబులవలన రాజులును బలంబును నూరు
వులవలన వైశ్యులును నైపుణ్యంబును బదంబులవలన శూద్రులును నవేదంబును
నధరంబున లోభంబును నుపరిరదచ్ఛదంబువలనఁ బ్రీతియు నాపాపుటంబు
వలన ద్యుతియు స్పర్శంబునఁ గాఠిన్యంబును భూర్భియుగళంబున యమంబును
బక్షుంబునఁ గాలంబును సంభవించె నెవ్వనియోగమాయావిహితంబులు ద్రవ్య
వయఃకర్మగుణవిశేషంబులు చతుర్విధసర్గం బెవ్వనియాత్మతంత్రం బెవ్వని
వలన సిద్ధించి లోకంబులును లోకపాలురుఁ బ్రదుకు చుందురు పెరుఁగుచుం
దురు దివిజులకు నాయువు నంధంబు బలంబు నై నగంబులకు నీశుం డై ప్రజ
లకుఁ బ్రజనం డై ప్రజావక్రియాకాండనిమిత్తసంభవుం డగుజాతవేదుం డై
యంతస్సముద్రంబున ధాతుసంఘాతంబులం బ్రపంచబ్రహ్మ యుం డై
ముక్తికి ద్వారం బై యమృతమృత్యుస్వరూపుం డై చరాచరప్రాణులకుఁ
బ్రాణం బై యోజస్సహోబలవాయురూపంబు లైనప్రాణేంద్రియాత్మశరీర
నికేతనుం డై పరమమహాభూతి యగునప్పరమేశ్వరుండు మాకుం బ్రసన్నుం
డగుం గాక యని మఱియును. 155

క. మొదల జల మిడినభూజము, దుది నడుమును జల్లఁదనము దొరఁగొనుమాడ్కిన్

మొదలను హారికిని మ్రొక్కిన, ముద మొందుదు మెల్ల వేల్పుమాఁకలు నేనున్.
క. ఆపన్ను లగుదివ్యఋషుల, కోపుణ్యా భరస్తుఖాబ్జ మొయ్యన తఱిత్కో
బ్రాపింపఁ జేయు సంపద, నోపరమద యూనివాస యుజ్జ్వలతేజా. 157
వ. అని యిట్లు దేవగణసమేతుం డై యనేకనిధంబులం గీర్తించుచు నున్నపరమేష్ఠి
యందుఁ గరుణించి దయాగరిష్ఠుం డగువిశ్వగర్భుం డావిర్భవించె. 158
మ. ఒకవేయర్కులు గూడి గట్టికరువై యుద్యత్ప్రభాభూతితో
నొకరూపై చనుదెంచుమాడ్కి హరి దా నొప్పారె నావేలుఫుల్
వికలాలోకను లై విషణ్ణమతు లై విభ్రాంతులై మ్రోలఁ గా
నక శంకించిరి కొంతప్రొద్దు విభుఁ గానం బోలునే వారికిన్. 159
వ. అప్పుడు. 160
సీ. హారకిరీటకేయూరకుండలపాదకటకకాంచీలతాంకణాది
కౌస్తుభో పేతంబుఁ గౌమోదకీశంఖచక్రశరాసనసంయుతంబు
మరకతశ్యామంబు సరసిజనేత్రంబుఁ గర్ణాభరణకాంతిగండయుగముఁ
గలితకాంచనవర్ణకౌశేయవస్త్రంబు శ్రీనసమాలికాసేవితంబు
ఆ. నై మనోహరంబు నై దివ్యశోభాగ్య, మైన యతనిరూపు హర్ష మెసఁగఁ
జూచి బ్రహ్మ హరుఁడు సురలునుదానును, బొంగినమ్రుడగుచుఁబొగడఁదొడఁగె.
క. జననస్థితిలయదూరుని, మునినుతు నిర్వాణసుఖసముద్రుని సుగుణుం
దనుతనునిఁ బృథులహృథులుని, ననఘాత్మ మహానుభావు నభినందింతున్ 162
కి. పురుషోత్తమ నీరూపము, పరమశ్రేయంబు భువనపంక్తుల కెల్లన్
స్థిరవైదికయోగంబున, వరుసను మాయంద కాననచ్చును మాకున్. 163
క. మొదలును నీలోఁ దోఁచెను, దుదియును నటఁ దోఁచె నడుము దోఁచెను నీవే
మొదలు నడుము దుది సృష్టికి, గదియఁగ ఘటమునకుమున్ను గతియగుమాడ్కిన్.
క. నీమాయచేత విశ్వము, వేమాఱు సృజింతు వనుచు విష్ణుఁడ వనుచున్
ధీమంతులు గుణపదవిని, నేమంబున సగుణుఁ డైననినుఁ గాంతు రొగిన్. 165
ఆ. అన్న మనలియందు నమృతంబు గోవుల, యందు వహ్ని సమిధలందు నమర
యోగవశతఁ బొందునోజను బుద్ధిచే, నగుణు నిన్నుఁ గాంతు రాత్మవిదులు.
మ. త్తకోకిలము .పట్టు లేక బహుప్రకారవిపన్నచిత్తుల మైతి మే
మెట్టకేలకు నిన్నుఁ గంటి మభీప్సితార్థము వచ్చుఁ బె
న్వెట్ట రైనదవానలంబున వేఁగునేనుఁగు మొ త్తములో
నిట్ట వేర్చినగంగలోపల నీరు గాంచినచాడ్పునన్.
167
మ. త్తకోకిలము. నీకు నే మని విన్నవింతుము నీవు సర్వమయుండ వై
లోకి మెల్లను నిండి యుండఁగ లోకలోచన నీసదా
లోకనంబు శుభంబు మాకును లోకపాలకు లేను నీ

నాకవాసులు నీవ పహ్నాఁదనర్చుకేతుతతిక్రియన్. 168

వ. అని కమలసంభవప్రముఖులు వినుతిసేసి రనిచెప్పి నరేంద్రునకు శుకుండిట్లనియె.

శా. ఈరీతిం జతురాననాదినుతుఁడై యే పార జీమూతగం
భీరం బైనరవంబునం బలికె సంప్రీతాత్ముఁడై యాశ్వరుం
డారోమాంచితకాయులన్ నవవిముక్తాపాయులం బ్రేయులం
బ్రారబ్ధోగ్రమహార్ణవోత్థితవాంఛానల్పులన్ వేల్పులన్. 170

క. ఓనలువ యోసురేశ్వర, యోనిటలతటాక్షి యోసురోత్తములారా
దానవులతోడ నిప్పుడు, మానుగఁ బోరామి గలిగి మనుటే యొప్పున్. 171

172

వ. అది యెట్లంటి రేని.

క. ఎప్పుడు దనకును సత్త్వము, సొప్పడు నందాఁక రిపులఁ జూచియుఁ దనమ్రిఁ
గప్పికొని యుండవలయును, నొప్పుగ సహి మూషకమున కొడిఁగినభంగిన్.

క. అమృతోత్పాదనయత్నము, విమలమతిం జేయు టొప్పు వేల్పులు వినుఁడీ
యమృతంబుఁ ద్రావి జంతువు, లమృతగతిఁ బ్రదుకు చుండు నాయుర్వృద్ధిన్.

సీ. పాలమున్నీటిలోపల సర్వతృణలతౌషధములు దెప్పించి చాల వైచి
మందరశైలంబు మంథానముగఁ జేసి తనర వాసుకిఁ దరిత్రాడు సేసి
నాసహాయతచేత నలి నందఱును మీరు తరువుఁడు వేగ ముదంద్రు లగుచు
ఫలము మీఁ దయ్యెడు బహుళదుఃఖంబులఁ బడుదురు దైత్యులు పాపమతులు

ఆ. అలస కేమి లేక యఖిలార్థములుఁ గల్గు, విషధిలోన నొక్క విషము పుట్టుఁ
గలఁగి వెలువ వలదు కామరోషంబులు, వస్తుచయమునందు వలదు చేయ. 175

176

వ. అని యాదేశించి.

క. అంతాదిరహితుఁడచ్యుతుఁ, డంతర్ధానంబు నొందె నజశాలాత్ముల్
సంతోషంబునఁ దమతమ, కాంతాలయములకుఁ జనిరి గౌరవ మొప్పన్. 177

క. కయ్యంబు సేయ నొల్లక, నెయ్యంబునఁ నతులు వెట్టి నిర్జరనికరం
బియ్యప్పనములు వెట్టుచుఁ, దియ్యంబునఁ గొల్చి బలిని దేవద్వేషిన్. 178

క. పసచెడి తనకును వశ మై, సురపుగతిఁ గొల్చుచున్నసురసంఘములన్
గసిమసఁగి చంపఁ బూనిన, నసురుల వారించె బలియు నతినయయుక్తిన్. 179

180

వ. ఆట్లు వారించి వైరోచని రాక్షససముదయంబున కిట్లనియె.

క. పగవారు శరణు చొచ్చిన, మగతనములు నెఱిపఁ దగదు మగవాకలకున్
దగుసమయ మెఱుఁగ వలదే, యిగఁటిమిఁ బాటింప వల దమర్త్యులతోడన్.

వ. అని పలికి కొలువుకూటంబున సురనికరపరివృతుం డై నిఖిలలోకరాజ్యలక్ష్మీ
సహితుం డై యఖిలవిబుధవీరవిజయాహంకారనిజాలంకారుం డై సుఖంబునం
గొలువున్న విరోచననందనుం గని శచీభర్తృదుత్తమసచివుండునుంబోలె సాంఖ్య
నవఘనంబుల శాంతిం బొందించి పురుషోత్తమశిక్షితం బైననీతిమార్గంబున

శంబరునికిం బ్రియ బు నెప్పి యగ్నిష్టనేమి నసుఁయించి త్రిపురవాసు లగుదాన
వుల నొడంబఱిచి జంభుని మస్తకంబు నేకొని హయగ్రీవునివిగ్రహంబు మాన్చి
నముచితారకబాణాదులతో సఖ్యంబు నెఱపి విప్రచిత్తికిం బొత్తు హత్తించి
శకుని విరోచన ప్రహేతులకుఁ బోరామి నూపి మయమాలిసుమాలిప్రముఖు
లకు మైత్రియొఱిఁగించి కుంభనికుంభులకు సౌజన్యంబు గైకొలిపి పాలమకాల
కేయనివాతకవచాదులయెడ బాంధవంబు ప్రకటించి వజ్రదంష్ట్రకి వశుం డై
యితరదానవదైత్యసమూహంబువలన నతిస్నేహంబు సంపాదించి మనకు నక్క
సెలియండ్ర బిడ్డలకు నొడ్డారంబు లేమిటికి నేకకార్యపరత్వంబున నడ్డంబు లేక
బ్రదుకుద మన్యోన్యవిరోధంబు లేల తొల్లి యన్యోన్యనిరోధంబున నలంగితి
మిది మొదలు దనుజదివిజసమూహయంబులకు రాజు విరోచననందనుండ మన
మందఱి మతనిపంపు సేయంగలవార ముభయకులంబును వర్ధిల్లునట్టియుపాయం
బెఱిఁగింతు నని యమృతజలధిమథనప్రారంభకథనంబు దెలియం జెప్పె నట్లు
సురాసురయూథంబులు బలారాతిబలిప్రముఖంబు లై పరమోద్యోగంబున
సుధాసంపాదనాయత్తచిత్తు లై యైకమత్యంబు నొంది యమందగమనంబున
మందరనగంబునకుం జని. 182

సీ. వాసవవర్ధకి వాఁడిగాఁ జఱచిన కుద్దాలముఖములఁ గొంత ద్రవ్వి
ముసలాగ్రములు చొన్పి మొదలిపాఁ తగలించి దీర్ఘపాశంబులఁ ద్రిండు సుట్టి
పెకలించి బాహులఁ బీడించి కదలించి పె ల్లార్చి తమతమపేరు వాడి
పెఱకి మీఁదికి నెత్తి పృథులహస్తంబులఁ దలల భుజంబులఁ దరల కుండ
తే. నాని మెల్లన కఱుతప్పుటడుగు లిడుచు, భారమధికంబు మఱవక పట్టుఁడనుచు
మందరనగంబుఁ దెచ్చి రమందగతిని, దేవదైత్యులు జలరాశితీరువు వట్టి. 183

క. మందరము మోప నోపమి, నందఱపైఁ బడియె నదియు నతిచోద్యముగాఁ
గొందఱు నేలం గలిసిరి, కొందఱు సు గ్గయిరి చనిరి కొందఱు భీతిన్. 184

క. ఏలా హరికడ కేగితి, మేలా దొరఁకొంటి మధిక హేలన శైలో
న్మూలనము సేసి తెచ్చితి, మేలా పెక్కండ్రు మడిసి రేలా నడుమన్. 185

క. ఏటికి శ్రమఁ బని పంచెను, నేటికి మనఁబోఁటివారి కితలు షను లిం
కేటికి రాఁడు రమేశ్వరుఁ, డేటి కుపేక్షించె మఱన నేటికి మనలన్. 186

వ. అని కులమధరపతనజన్యం బగుదైన్యంబు సహింప నోపక పలవించుచున్నదివిజ
దితిజులభయంబు మనంబున నెఱింగి సకలవ్యాపకుం డగుహరి తత్సమీపంబున.

శ్లో. గరుడారోహకుఁ డై గదాదిధరుఁ డై కారుణ్యసంయుక్తుఁ డై
హరికోటిప్రభతో నొహో వెలివకుం డంచుం బ్రదీపించి త
ద్ధరిఁ గేల్కొ నలు వొందఁ గందుకముమాడ్కిం బట్టి క్రీడించుచు
స్మరణాలోకసుధా సురాసురుల ప్రాణంబుల్ సమర్థించుచున్. 187

క. వారలు గొలువఁగ హరియును, వారాన్నిధి కరుగు మునఁగ నసుధాధగమ్మ
వారిజనయనుఁ గొంచు న, వారితగతిఁ జనియె విహగవల్లభుఁ డలుతన్ 189

క. చని జలరాశితటాంబున, వనజాక్షుని గిరిని డించి వందనములు స
ద్వినుతులు సేసి ఖగేంద్రుఁడు, పనివినియెను భక్తి నాత్మభవనంబునకున్. 190

191

వ. అప్పుడు.

సీ. భూనాథ వినవయ్య భోగీంద్ర వాసుకిఁ బిలిపించి యతనికిఁ బ్రియము సెప్పి
ఫలభాగ మీ నొడఁబడి సమ్మతునిఁ జేసి మెల్లన చేతుల మేను నివిరి
నీవ కా కెవ్వారు నేర్తు రీపని కియ్యకొమ్మని యతనిశ్రీకోలు వడసి
కవ్వంపుగొండ నిష్కంటకంబుగఁ జేసి ఘర్షించి యతనిభోగంబుఁ జుట్టి

ఆ. కడఁగి యమృతజలధిఁ గలశంబుఁ గావించి, త్రచ్చునవసరమునఁ దలఁపు లమర
బద్ధవస్త్రకేశభారు లై యారెంపు, గములవారు తువఁ గదిసి రచట. 192

193

వ. తదనంతరంబ.

క. హరియును దేవానీకము, సురగేంద్రునితలలు పట్టి నుద్యోగింపఁ
హరిమాయాపరవశు లై, సురవినతులు గూడి పలుకఁ జొచ్చిరి కడిమిన్. 194

మత్తకోకిలము. స్వచ్ఛ మైనఫణంబు మీరలు చక్కఁ బట్టి మథింపఁగాఁ
బుచ్ఛ మేటికి మాకుఁ బట్టఁగఁ బూరుషత్వము గల్గి మే
మచ్ఛమైనతపోబలాధ్యయనాన్వయంబులవార మై
యిచ్ఛయింతుమె తుచ్ఛవృత్తికి నిండు మాకు ఫణాగ్రములో. 195

196

వ. అని పలుకుదనుజులం జూచి.

క. విస్మయముఁ బొంది దానవ, ఘస్మరుఁ డహిఫణము విడువఁ గైకొని యసురుల్
విస్మితముఖు లై యూర్చి ర, విస్మితముగఁ గొనిరి సురల్లు వీఁకం దోఁకన్. 197

వ. ఇట్లు సమాకర్షణాస్థానభాగనిర్ణయంబు లేర్పఱచుకొని దేవతలు పుచ్ఛంబును
బూర్వదేవతలు ఫణంబులుం బట్టి పయోరాశిమధ్యంబునం బ్రవేశంబు వెట్టి పర
మాయత్తచిత్తు లై యమృతార్థంబు త్రచ్చు చున్నసమయంబున. 198

క. విడువిడుఁ డని ఫణి పలుకఁగఁ, గడుభరమున మొదలఁ గుమురు గలుగమి గెడవై
బుడబుడరవమున నఖిలము, వడవడ వడఁకఁగ మహాద్రి వనధి మునింగెన్.

ఉ. గౌరవ మైనభారమునఁ గర్వ్వముఁగొండ ధరింప లేక దో
స్సారవిహీను లై యుభయసైనికులుం గడుసిగ్గుతో నకూ
పారతటంబునం బడిరి పౌరుషముం జెడి పాండవేయు యొ
వ్వారకి నేఁ బోలు బలపంతపుదైవము నాక్రమింపఁగన్. 200

క. వననిధిజలములలోపల, మునిఁగెడిగిరిఁ జూచి దుఃఖమునఁ జింతార్ణి
మునిఁగెడివేల్పులఁ గనుఁగొని, వనజాక్షుఁడు వార్ధినడుము వారలు సూడన్.

కూర్మావతారకథాప్రారంభము.

సీ. సవరనై లక్షయోజనములవెడలుపై కడుంగఠోరమునైనకర్పరమును
నదనైన బ్రహ్మాండమైన నాహరించు ఘనతరం బగుముఖగహ్వారంబు
సకలచరాచరజంతురాసుల నెల్ల మ్రింగి లోఁగొనునట్టిమేటికడుపు
విశ్వంబుపై వేఱువిశ్వంబు పైఁబడ్డ నాఁగినఁ గదలనియట్టికాళ్లు
తే. వెల్ఁకి లోనికిఁ జనుదెంచువిపులతుండ, మంబుజంబులఁ బోలెడునట్టియుగము
సుందరంబుగ విష్ణుండు సురలతోడి, కూర్మి చెలువొందనొకమహాకూర్మకుయ్యి. 203

మ. కమఠం బై జలరాశిఁ జొచ్చి లఘుముక్తాశుక్తిచందంబునఁ
నమదద్రీంద్రము నెత్తె వాసుకిమహానాగంబుతోఁ లీలతో
నమరేంద్రాదులు మాలికంపములతో నా నాఁ గడే బాపురే
కమలాక్షా శరణంచు భూదిశలు నాకాశంబునుఁ మ్రోయఁగన్. 204

వ. ఇవ్విధంబున. 205

క. తరిగాండ్రలోన నొకఁ డఁట, తరిగడవకుఁ గుదురు నాఁకత్రాడట చేరుల్
దరిగవ్వంబును దా నఁట, హరివారి హరిచిత్రలీల హరియే యెఱుఁగున్. 206

ఆ. జలధిఁ గడవ సేయ శైలంబుఁ గవ్వంబు, సేయ భోగిఁ ద్రాడుసేయఁ దరువ
సిరియుసుధయుఁబడయ శ్రీవల్లభుఁడదక్క, నొరుఁడుశక్తిమంతుఁడొకఁడుగలఁడె.

ఆ. గొల్లవారిబ్రదుకు గొఱఁ తన వచ్చునె, గొల్లరీతిఁ బాలకుప్పఁ ద్రచ్చి
గొల్ల లైరి సురలు గొల్లయ్యె విష్ణుండు, చేటు లేనిమందు సిరియుఁ గనిరి. 207

వ. ఇట్లు సురాసురయూథంబులు హరిసనాథంబు లయి కవచంబులు నెట్టంబులు వెట్టికొని పుట్రాబులు పిరిచట్లు సుట్టికొని కరంబులు కరంబుల నప్పళించుచు భుజంబులు భుజంబుల నొరయుచు లెండు లెండు దరువఁ డొడంగుండు రం డని యమందగతిం బెరుఁగుఁ ద్రచ్చుచుందగొల్లచందంబున మహార్ణవమధ్యంబున మంథాయమానమందరమహీధర విలగ్నభోగిభోగాద్యంతంబులం గరంబులం దెమల్చుచుఁ బెనుబొబ్బలం బ్రహ్మాండకటాహంబు నిర్భరం బయి గుబ్బగు బ్బని యురలుకొండకవ్వంబుగుత్తి జిబుజిబుఁ దిరుగువేగంబున ఛటచ్ఛటాయమా నంబు లయి బుగులుబుగు ళ్లనుచప్పు ళ్లుప్పరం బెగసి లెక్కకు మిక్కిలి చుక్కల కొమ్మలచెక్కులనిక్కలువడుమిసిమిగలమీఁది మీఁగడపాలతేటనిగ్గుఁదుంపరల పరంపరలవలన నిజకరక్రమక్రమాకర్షణ పరిభ్రాంత ఫణిఫణాగగ్భ సముద్భూత నిర్భరవిషకీలకీలాలంబుల నప్పటప్పటికి నుప్పతిల్లినదప్పిం గొండొక మందగతిం జెందక యకూపారవేలాతటకుటజకుసుమగుచ్ఛ పిచ్ఛిలస్వచ్ఛమకరందసుగంధి గంధవహంబులం గ్రొంజెమటనీటిపెనుఁ బదగము లొడళ్లనిగుర నొం డొరులం బరిహసించుచుఁ జెరువాడి విలసించుచు మేలుమేలని యుగ్గడించుచుఁ గాతు కా ధని భంగించుచు నిచ్చ మెచ్చనిమచ్చరంబులవలన వసధివలమాన

వైశాఖసుంధరాధరపరివర్తనసముజ్జనితఘుమఘుమారావంబును మథనగుణాయమాన మహాహీంద్రముఖమివాహార్యహారుచ్చలితభూరి ఘోర ఫూత్కార ఘోషంబును గలకుధరపరిక్షేపణక్షోభితసముల్లంఘనసమాకులితంబు లై వెలి చటిచి గుబుగుగుబురు లై యొకలుకమఱకర్కటకాకోదరకుకరతిమితిమింగిలమ రాళచక్రవాకబలాకభేకసారసానీకంబుల మొఱలునుం గూడికొని ముప్పిరిగొని దనుజదివిజభటాట్టహాసతర్జనగర్జనధ్వనులు నలుపురి యై మొత్తినట్టిన దశదిగంత భిత్తులును బేఁ కెత్తి పెల్లగిలం ద్రుళ్లుచుఁ గిఱుర పొడుచుచు నొకఁ డొకని కంకె వడియును గడపును గలుగఁ ద్రచ్చుచుఁ బంతంబు లిచ్చుచు సుధా జననంబుఁ జింతించుచు నూతనపదార్థంబులకు నెగళ్లు సూచుచు నెంతదడవు ద్రత్త మని హరి నడుగుచు నెడపడనితమకంబుల నంతకంతకు మురువుడింపక త్రచ్చుసమయంబున. 208

క. అప్పాలవెల్లిలోపల, నప్పటి కప్పటికి మందరాగము దిరుగం
జప్పుడు నిండె నజాండము, నెప్పెడి దే మజునిచెవులు సిందఱిగొనియెన్. 209

వ. అంత నప్పయోరాశిమధ్యంబున. 210

క. ఎడమఁ గుడి ముసుపు దిరుగుచుఁ, గుడి నెడమను వెనుకఁ దిరుగుకులగిరి గడలిం
గడ లెడలసురలునసురలుఁ, దొడితొడిఫణిఫణము మొదలుఁదుదియునుదిగునన్.

క. వడిగొని కులగిరిఁ దరువఁగ, జడనిధి ఖగమకరకమఠఝష ఫణిగణముల్
సుడివడఁ దడఁబడుఁ గెలఁకులఁ, బడు భయపడి నెగసి బయలఁబడునురలిపడున్.

క. అమరాసురకరవిపరి, భ్రమణధరాధరవరేంద్ర భ్రమణంబును దాఁ
గమఠేంద్రవీఁపుతీటను, శమియింపఁగఁ జాలదయ్యె జగతీనాథా. 213

వ. తదనంతరంబ. 214

క. ఆలోలజలధిలోపల, నాలో నహి విడిచి సురలు నసురలుఁ బఱవం
గీలాకోలాహాల మై, హాలాహలవిషము పుట్టె నవనీనాథా. 215

వ. అదియునుం బ్రళయకాలాభీలఫాలలోచనలోచనానలశతంబుచందంబున సమం దం బై విలయసహనసహస్రంబుకైవడి వడియై కడపటిపట్టపగలింటివెలుంగుల లక్షితెఱంగున దుర్లక్షితం బై తుదరేయి వెలింగినమొగిలుగములవలనం బడు బలుపిడుగులవడువున బెడిదం బై పంచభూతంబులుం దేజోరూపంబు లైనచా డ్పున దుస్సహం బై భుగభుగాయమానంబు లైనపొగలును జిటజిటాయమా నంబు లైనవిస్ఫులింగంబులును ధగధగాయమానంబు లైననెఱిరుంటలునుగలిగి మహోర్ణవమధ్యంబున మందరనగం బనుంథరంబుగం దిరుగునెడ జనియించి పటపటాయమానం బై నింగికిం బొంగి దిశలకుం గేలుసాఁచి బయల్గుప్రబ్బికొని తరిగవ్వంపుఁగొండ నండగొనక నిగిడి కడల నలుగడలకుం బఱచి దరుల కుతికి సురాసురసముదయంబులక్ దరికొని గిరివరగుహాగహ్వారంబుల సుడివడక కుల

శిఖిశిఖరంబుల నెగసలివడి గహానంబుల దహించి కుంజమంజరీపుంజంబుల భస్మంబుసేసి జంపకంబు లేర్చి నవీనదంబు లెరియించి దిక్కుంభికుంభంబులు నిక్కలునడ నిక్కి తరణితాపాక్రాంతమండలంబులపై మిట్టించి మహర్లోకంబు దాకొని భయపరిలోకంబునకు మాఱుగొన లిడి సుడివడి ముసరుకొని బ్రహ్మాండగోళంబు చిటిలిపడక దాటి పాతాళాదిలోకంబులకు వేళ్లువాఱి సర్వలోకాధికంబై శక్తంబు గాక యొక్కడఁ జూచినం దానయ్యె కురంగంబుక్రియం గ్రేళ్లుఱుకుచు భుజంగంబువిధంబున నొడియుచు సింగంబుపగిది ఘీంచుచు విహంగంబుపగిది నెగయుచు మాతంగంబుపోలికి నిలువంబడుచునిట్లు హాలాహలదహనంబుజగంబులం గోలాహలంబు సేయుచున్నసమయంబున మెలకునెగల మిడుకం జాలక నీలైనదే తలుచు నేలం గూలినరక్కసులును డుల్లినతారకలును గీటడంగినకిన్నర మిథునంబులును గమరినగంధర్వవిమానంబులును జీకాకుపడినసిద్ధచయంబులును జిక్కువడినగ్రహంబులును జిందఱవందఱ లయినవర్ణాశ్రమంబులును నిగిరిపోయిననదులును నింకినసముద్రంబులును గాలినకాననంబులును బొగిలినపురంబులును బొనుఁగుపడినపురుషులును బొక్కపడినపుణ్యాంగనాజనంబులును బగిలిపడినపర్వతంబులును భస్మంబు లైనప్రాణిసంఘంబులును వేఁగినలోకంబులును వివశలైనదిశలును నొడ్డగెడవు లైనభూజవయంబులును నటనటి లైనభూములును నై యకాలవిలయకాలం బై తోఁచు చున్నసమయంబున. 216

క. ఒడ్డారించి విషంబున, కడ్డము చనుదెంచి కావ నధికులు లేమిం
గొడ్డేఁతీ మ్రుంది రా లన, బి డ్డన నెడ లేక జనులు పృథ్వీనాథా. 217

వ. అప్పుడు. 218

మ. చని కైలాసముఁ జొచ్చి శంకరునివాసద్వారముం జేరి యీ
శునిదౌవారికు లడ్డపడ్డఁ దల షంచుం జొచ్చి కుయ్యో మొఱ్ఱో
వినుమాలింపుము చిత్తగింపుము దయ వీక్షింపు మం చంబుజా
సనముఖ్యుల్ గని రార్తరక్షణకళాసంరంభునిం శంభునిన్. 219

క. వారలు దీనత వచ్చుటఁ, గూరిమితో నెఱిఁగి దక్షుకూఁతురు దానుం
బేరోలగమున నుండి ద, యారతుఁడై చంద్రచూడుఁ డనసర మిచ్చెన్. 220

వ. అప్పుడు భోగిభూషణునకు సాష్టాంగదండప్రణామంబులు గావించి ప్రజాపతిముఖ్యు లిట్లనిసి స్తుతియించిరి. 221

సీ. భూతాత్మ భూతేశ భూతభావనరూప దేవ మహాదేవ దేవవంద్య
యీలోకముల కెల్ల నీశ్వరుండవు నీవ బంధమోక్షములకుఁ బ్రభుఁడ వీవ
యార్తశరణ్యుండ వగుచుండవు నిన్నుఁ గోరి భజింతురు కుశలమతులు
సకలసృష్టిస్థితిసంహారకర్త వై బ్రహ్మవిష్ణుశివాఖ్యఁ బరఁగు దీవు

ఆ. పరమగుహ్యమయిన బ్రహ్మంబు సదసత్తు, మంబు నీవ శక్తిమయుఁడ వీవ

శబ్దయోని వీవ జగదంతరాత్మవు, నీవ ప్రాణురయ నిఖిలమునకు. 222

క. నీయంద సంభవించును, నీయంద వసించి యుండు నిఖిలజగములుఁ
నీయంద లయమునఁ బొందును, నీయుదరము సర్వభూతనిలయమురుద్రా. 223

సి. అగ్ని ముఖంబు పరాపరాత్మక మాత్మ కాలంబు గతి రత్నగర్భ పదము
శ్వాసనంబు నీయూర్పు రసన జలేశుండు దిశలు కర్ణంబులు దివము నాభి
సూక్ష్మండు గన్నులు శుక్లంబు సలిలంబు జరఠంబు జలధులు చదలు శిరము
సర్వౌషధులు రోమచయములు శల్యంబు లద్రులు మానస మమృతకరుఁడు

తే. ఛందములు ధాతువులు ధర్మసమితి హృదయ
మాస్యపంచక ముపనిషదాహ్వయంబు
నయిననీరూపు పరతత్త్వ మై శివాఖ్య
మై స్వయంజ్యోతి యై యొప్పు నాద్య మగుచు. 224

క. కొందలు గలఁ డందురు నినుఁ, గొంకలు లేఁడందు గతఁడు గుణిగాఁ డనుచుం
గొందలు గలఁ డని లేఁ డని, కొందల మందుదురు నిన్నుఁ గూర్చి మహేశా.

సి. తలఁపఁ బ్రాణేంద్రియద్రవ్యగుణస్వభావుఁడవు కాలక్రతువులును నీవ
సత్యంబు ధర్మ మక్షరము ఋతంబును నీవ ముఖ్యుండవు నిఖిలమునకు
ఛందోమయుండవు సత్త్వరజస్తమశ్ఛక్తుండ వై యుందు సర్వరూప
కామపురాధ్వరకాలగరాదిభూతద్రోహభయము చోద్యంబు గాదు

తే. లీల లోచనవహ్ని స్ఫులింగశిఖల, నంతకాదులఁ గాల్చినయట్టినీకు
రాజఖండావతంస పురాణపురుష, దీనరక్షక కరుణాత్మ దేవదేవ. 226

ఆ. మూఁడుమూర్తులకును మూఁడులోకములకు
మూఁడుకాలములకు మూల మగుచు
భేద మగుచుఁ దుది నభేద మై యొప్పారు
బ్రహ్మ మనఁగ నీవ ఫాలనయన. 227

క. సదసత్తత్త్వచరాచర, సదనం బగునిన్నుఁ బొగడ జలజభవాదుల్
పెదవులు గదలుప వెఱతురు, వదలక నినుఁ బొగడ నెంతవారము దేవా. 228

మత్తకోకిలము. బాహుళ్య శ్రీసురాసురుల్ చని పాలవెల్లి మథింప హా
లాహలంబు జనించె నేరి కలంఘ్య మై భువనంబు గో
లాహలంబుగఁ జేసి చిచ్ఛను లాగముం గొని ప్రాణిసం
దోహముక్ బ్రదికింపవే దయ దొంగలింపఁగ నీశ్వరా. 229

క. లంపటము నివారింపను, సంపదఁ గృప సేయ జయము సంపాదింపం
జంపెడివారి వధింపను, సొంపారఁగ నీక చెల్లు సోమార్ధధరా. 230

క. నీకంటె నొం డెఱుంగము, నీకంటెం బరులు గావ నేరరు జగముల్.
నీకంటె నొడయుఁ డెవ్వఁడు, లోకంబుల కెల్ల నిఖిలలోకస్తుత్యా 231

వ. అని మఱియు నభినందించు చున్న ప్రజాపతిముఖ్యులం గలి సకలభూతసముం
డగునద్దేవుండు దన ప్రియసతి కి ట్లనియె. 232

శివుండు దేవప్రార్థితుం డై హాలాహలమును బానము సేయుట

క. కంటే జగములదుఃఖము, వింటే జలజనితవిషము వేఁడిమి ప్రభు వై
యుంటకు నార్తులయాపద, గెంటింపఁగ ఫలము గాదె కీర్తి మృగాక్షీ. 233

క. ప్రాణేచ్ఛ వచ్చి చొచ్చిన, ప్రాణుల రక్షింప వలయుఁ బ్రభువుల కెల్లం
బ్రాణుల కిత్తురు సాధులు, ప్రాణంబులు నిమిషభంగురము లని మగువా. 234

క. పరహితము సేయ నెవ్వఁడు, పరమహితుం డగును భూతపంచకమునకుం
బరహితమె పరమధర్మము, పరహితునకు నెదురు లేదు పర్వేందుముఖీ. 235

క. హరి మది నానందించిన, హరిణాక్షీ జగంబు లెల్ల నానందించున్
హరియును జగములు మెచ్చఁగ, గరళము వారించు టొప్పుఁ గమలదళాక్షీ.

క. శిక్షింతు హాలహాలమును, భక్షింతును మధురసూక్ష్మఫలరసము క్రియన్
రక్షింతుఁ బ్రాణికోట్లను, వీక్షింపుము నీవు నేఁడు వికచాబ్జముఖీ. 237

వ. అని పలికినప్రాణవల్లభునకు వల్లభ దేవా దేవరచిత్తంబుకొలంది నవధరింతు
గాక యని పలికె నని చెప్పిన నరేంద్రుం డి ట్లనియె. 238

మ. అమరక లోకహితార్థ మంచు నభవుం డొఁగాక యం చాడెఁ బో
యమరుల్ భీతిని మ్రింగవే యనిరి వో యంభోజగర్భాదులుం
దముఁ గావఁ హర లెమ్ము లె మ్మనిరి వో తాఁ జూచి కన్గంట న
య్యమ ప్రాణేశ్వరు నెట్లు మ్రింగు మనె నయ్యగ్రానలజ్వాలలన్. 239

వ. అనిన శుకుం డి ట్లనియె. 240

క. మ్రింగెడువాఁడు విభుం డని, మ్రింగెడిదియు గరళ మనియు మే లని ప్రజకున్
మ్రింగు మనె సర్వమంగళ, మంగళసూత్రంబు నెంత మది నమ్మినదో. 241

మ. తనచుట్టున్ సురసంఘముల్ జయజయధ్వానంబులఁ బొబ్బిడఁ
ఘనగంభీరరవంబుతో శివుఁడు లోకద్రోహి హాలం బోకు ర
మ్మని కెంగేలఁ దెమల్చి కూర్చి కడిగా నంకించి జంబూఫలం
బని సర్వంకషమున్ మహావిషము నాహారించె హేలాగతిన్. 242

వ. అయ్యవిరళమహాగరళదహనపానసమయంబున. 243

మ. కదలం బాఱవు పాఁపపేరు లొడలన్ ఘుర్ణాంబుజాలంబు వ
ట్టదు నేత్రంబులు నెట్టి గావు నిజజూటాచంద్రుఁడుం గందఁడున్
వదనాంభోజము వాడ దావిషము నాహ్వానించుచో డాయుచోఁ
బదిలుం డై కడి సేయుచోఁ దిగుచుచో భక్షించుచో మ్రింగుచోన్. 244

క. ఉదరము లోకంబులకును, సదనం బగు నెట్టిఁగి శివుఁడు చటులవిషాగ్నిం
గుదురుకొనఁ గంఠబిలమునఁ, బదిలంబుగ నిలిపె సూక్ష్మఫలరసము క్రియన్. 245

క. మెచ్చిన మచ్చిగ గలిగిన, నిచ్చిన నీవచ్చుఁ గాక యిచ్చ నొరులకుం
బిచ్చు ఁగడిగొనఁగ వచ్చునె, చిచ్చుజుకూ పచ్చుపడినశివునకుఁ దక్కన్. 246

ఆ. హరుఁడు గళమునందు హాలాహలము వెట్టఁ, గప్పు గలిగి తొడవుకరణి నొప్పె
సాధురక్షణంబు సజ్జనులకు నెన్న, భూషణంబు గాదె భూవరేంద్ర. 247

వ. తదనంతరంబ. 248

క. గరళంబుఁ గంఠబిలమున,హరుఁడు ధరించుటకు మెచ్చి యాహా నొ ననుచుఁ
హరియు విరించియు నుఁ గాయుచు, సురనాథుఁడుఁబొగడి రంత సుస్థిరమతితోన్. 249

క. హాలాహలభక్షణాథ, హేలాగతి విన్న వ్రాయ నెలమిఁ బఠింపఁ
బ్యాళానలవృశ్చికముల, పాలై చెడ రెట్టిజనులు భయవిరహితు లై. 250

వ. మఱియు నారతాన్నకరంబు సురాసురులు ద్రచ్చునెడ. 251

పాలకడలిం దరుచునెడ నై రావతాదులు జనించుట

క. తెల్ల నిమేనును నమృతము, జిల్లున జల్లించుపాదుఁగు శితశృంగములుం
బెల్లుగ నర్థఁశోర్కులు, వెల్లి గొలుపు మొదవు పాలవెల్లిం బుట్టెన్. 252

ఆ. అగ్నిహోత్రి యనుచు నాసురభిని దేవ, మునులు పుచ్చికొనిరి మున్నెఱింగి
విబుధసంఘములకు వెరవుతో నధ్వర, హవులు పెట్టుమఱకు నవనినాథ. 253

వ. మఱియు నాజలరాశియందు. 254

క. సచ్చంద్రపాండురం బై, యుచ్చైశ్శ్రవ మనఁగఁ దురగ మొగి జనియించెం
బుచ్చికొనియె బలి ద్వైతశ్యం, డిచ్చగొనం డయ్యె నింద్రుఁ డీశ్వరశిక్షన్. 255

క. ఒఱి పగునురమునుబిఱుఁదును, నెఱిఁ దోకయుముఖముసిరియునిర్మలఖురముల్
కుఱుచచెవులుఁ దెలిగన్నులుఁ, దఱి చగుకంబంబుఁ జూడఁ దగు నాహారికిన్. 256

వ. అంత నప్సాలకుప్పయందు. 257

క. దంతచతుష్టాహతి నై, లాంతంబులు విఱిగి పడఁగ నవదాతకుభృ
త్కాంతం బగునై రావణ, దంతావళ ముద్భవించె ధరణీనాథా. 258

క. తడ లేనినడపువడి గల, యొడలును బెనునిడుదకరము నురుకుంభములుఁ
బెడఁ గై యువతులమురిపపు, నడకలకుఁ మూలగురు వనఁ గజ మొప్పెన్. 259

వ. మఱియు నత్తరంగిణీవల్లభు మథించుననయ్యెడ 260

ఆ ఎల్లబుతువులందు నెలరారి పరువ మై, యింద్రువిరులతోఁట కేపు దెచ్చి
కోరివచ్చువారికోర్కులనీనెడు, వేల్పుమ్రాను పాలవెల్లిఁ బుట్టె. 261

వ. మఱియును గొండకవ్వంబునం గడలి మథింప నప్సరోజనంబు జనించె నంత.

క. క్రొక్కారుమెఱుఁగుమేనులుఁ, గ్రిక్కిరిసినచన్నుఁగవలుఁ గ్రిస్సినడుములుఁ
బిక్కటిలి యున్నతురుములుఁ, జక్కనిచూపులును దివిజసతులకు నొప్పెన్. 262

వ. మఱియు నారతాన్నకరంబునందు సుధాకరుం డుద్భవించి విరించియనుమతం
బునఁ దనయథాస్థానంబునం బ్రవర్తించు చుండె నంత. 264

క. తొలుకారుమెఱుఁగుకైవడిఁ, దళతళ మని మేను మెఱిసి ధగధగ మనుచుఁ
గలుముల నీనెడుఁమాపులఁ, జెలువంబుల మొదలిఁకాఁకి సిరి పుట్టె నృపా. 265

సీ. పాలమున్నీటిలోపలిమీఁది మీఁగడ మిసిమిజిడ్డునఁ జేసి మేను వడసి
క్రొక్కారుమెఱుఁగులకొనలక్రొత్తళుకులమేనిచే గలనిగ్గు మెఱుఁగు సేసి
నాఁటినాఁటికిఁ బ్రోదినవకంపుఁదీవల నునుఁబోదనెయ్యంబు నూలుఁగొలిపి
క్రొవ్వారుకెందమ్మికొలఁకునఁ బ్రొద్దునఁ బొలసినవలపునఁ బ్రోది వెట్టి
తే. పసిఁడిచంపకదామంబుబాగుఁ గూర్చి, వాలుక్రొన్నెలచెలువున వాఁడి దీర్చి
జాణతనమునఁ జేతుల జడ్డు విడిచి, నలువ యీకొమ్మ నొగిఁ జేసినాఁడు నేఁడు.

క. కెం పారెడునధరంబును, జంపారెడినడుము సతికి శంపారుచులఁ
బొం పారుమోమునఁగన్నులుఁ, బెంపారుచు నొప్పు గొప్పపిఱుఁదును గుచముల్.

వ. అని జనులు పొగడు చుండ. 268

సీ. తరుణికి మంగళస్నానంబు సేయింత మని పెట్టె నింద్రుఁ డనర్ఘ్యమైన
మణిమయపీఠంబు మంగళవతు లైన వేలుపుగరితలు విమలతోయ
పూర్ణంబు లై యున్నపుణ్యాహకలశంబు లిడిరి పల్లవముల నిచ్చె భూమి
గడిమి గోవులు పంచగవ్యంబులను నిచ్చె మలసి వసంతుఁడు మధు వొసంగె
తే. మునులు కల్పంబుఁజెప్పిరి మొగిలుగములు, పణవగోముఖకాహళపటహమురజ
శంఖవల్లకీవేణునిస్వనము లిచ్చెఁ, బాడి రాడిరి గంధర్వపతులు సతులు. 269

క. పండితసూక్తులతోడుతఁ దుండంబులు సాఁచి తీర్థతోయము లెల్లం
దుండముల ముంచి దిగ్వో, దండంబులు జలక మార్చె ధరణీమణికిన్. 270

సీ. కట్టుంగఁ బచ్చనిపట్టుఁబుట్టపుదోయి ముకితకుఁ దెచ్చి సముద్రుఁ డిచ్చె
మత్తాళినికరంబు మధు వాన మూఁగినవై జయంతీమాల వరుణుఁ డిచ్చెఁ
గాంచనకేయూరకంకణకింకిణీకటకాదులను విశ్వకర్మ యిచ్చె
భారతి యొకమంచితారహారము నిచ్చెఁ బాణిపద్మము నిచ్చెఁ బద్మభవుఁడు
ఆ. కుండలివ్రజంబు గుండలముల నిచ్చె, శ్రుతులు భద్ర మైననుతులు సేసె
నెల్లలోకములకు నేలికసాని వై, బ్రదికె దనుచు దిశలు పలికె నధిప. 271

వ. మఱియును. 272

సీ. పలుకుల నమృతంబు చిలుక నెవ్వానితో భాషించె వాఁడెపో బ్రహ్మ యనఁగ
నెలయించి కెంగేల నెవ్వని వరియించె వాఁడె లోకములకు వల్లభుండు
మెయిదీఁగె నెవ్వనిమేనితోఁ గదియించె వాఁడెపో పరమసర్వజ్ఞమూర్తి
నెలఁతుక యొప్పుడు నివసించె నేయింట నాయిల్లు పర మగునమృతపదము
ఆ. నింతచూపు వాఁడె నెచ్చోటి కచ్చోటు, జిష్ణుధనదధర్మజీవితంబు
గొమ్మపిన్ననగవు గురుతరదుఃఖని, వారణంబు. 273

వ. మఱియు నక్కొమ్మ నెమ్మనంబున. 274

సీ. భావించి యొకమాటు బ్రహ్మాండ మంతయు నాటలబొమ్మరి ల్లని తలంచుఁ
బోలించి యొకమాటు భువనంబు లన్నియుఁ దనయింటిలో దొంతు లనితలంచుఁ
భాటించి యొకమాటు బ్రహ్మాదిసురులను దనయింటిలో బొమ్మ లని తలంచు
గొనకొని యొకమాటు కుంభినీచక్రంబు నలవడ బొమ్మపీఁ టని తలంచు
ఆ. పొలసి యొక్కమాటు సూర్యేందురోచుల, నచటిదీపశిఖ లని తలంచు
భామ యొక్కమాటు భారతీదుర్గల, నాత్మసఖు లటంచు నాదరించు. 275

276

వ. తదనంతరంబ.

ఆ. చంచరీకనికరఝుంకారనినదంబు, దనరునుత్పలములదండ వెట్టి
మేఘకోటినడిమి మెఱుఁగుఁ బుత్తడిమాడ్కి, సురలనడుమ నిల్చె సుందరాంగి.

క. ఆకన్నులు నాచన్నులు, నాకురు లాపిఱుఁదు నడుము నాముఖ మాన
వ్యాకారముఁ గని వేల్పులు, సీకాకునఁ బడిరి కలఁగి శ్రీహరి దక్కన్. 278

వ. అట్లు నిలిచి దశదిశలం బరివేష్టించి యున్నయక్షరక్షస్సిద్ధసాధ్య దివిజగరుడ
గంధర్వచారణప్రముఖనిఖిలయూథంబులం గనుంగొని యప్పురాణప్రౌఢకన్యకా
రత్నంబు దనమనంబున ని ట్లని వితర్కించి. 279

సీ. ఐదువ నై యుండ నలవడ దొకచోట నొకచోట సవతితో నోర్వ రాదు
తగ నొకచోట సంతతవైభవంబు గా దొకచోట వేఁడిమి నుండఁ బోల
దొకచోటఁ గరుణ లే దొక్కింత పెదకిన నొకచోట డగ్గతి యుండ బెట్ట
నెరయంగ నొకచోట నిలుకడ సాలదు చర్చింప నొకచోట జడత గలదు
ఆ. కొన్నిచోట్ల కామగుణగరిష్ఠంబులు, క్రోధసంయుతములు గొన్ని యెడలు
గొన్ని మోహలోభకుంఠితంబులు గొన్ని, ప్రమదమత్సరానుభావకములు. 280

281

వ. అని సకలసత్పురుషజననవర్తనంబులు మానసించి పరిహరించి.

సీ. అమర ముత్తెదువనై యుండ వచ్చును వరుసకు సవతు లెవ్వరును లేరు
వెలయంగ నశ్రాంతవిభవ మీతనియిల్లు శృంగారచందనశీతలుండు
గలఁగఁ డెన్నఁడు శుద్ధకారుణ్యమయమూర్తి విమలుండు గడిసి సేవింప వచ్చు
నెఱి నాడి తిరుగఁడు నిలుకడ గవాడు సకలకార్యములందు జడత లేదు
ఆ. సాధురక్షకుండు షడ్వర్గరహితుండు, నాథుఁ డయ్యె నేని నడప నోపు
నితఁడె భర్త యనుచు నింతి సరోజాక్షుఁ, బుష్పదామమునఁ బూజసేసె. 282

క. ఇందీవరదామమున ము,కుందునిఁ బూజించి తనకుఁ గూడి వసింపఁ
మందిరముగఁ దద్వ్రతము, నందంద సజ్జదృష్టి నాలోకించెన్. 283

ఆ. మోహరుచులవలన ముద్దియ దల యెత్తు, సిగ్గువలన బాల శిరము వంచు
నింతి వెఱపువలన నెత్తదు వంపదు, తనదుముఖము ప్రాణదయితుఁ జూచి. 284

క. హరి సూచిన సిరి సూడదు, సిరి సూచిన హరియుఁ జూడ సిగ్గును బొందుఁ
హరియును సిరియును దమలో, సరిచూపులఁ జూడ మరుఁడు సందడి పెట్టెన్.

చ. జగములతండ్రి యై తనరుశౌరి జగంబులతల్లి నిందిరం
దగ నురమందుఁ దాల్చె నటఁ దత్కరుణారసదృష్టిచేఁ బ్రజల్
మగుడఁగఁ దొంటిభంగి నతిమంగళసాధ్వీపతిత్వసంపదఁ
నెగడినలోకముల్ గని రనేకశుభంబులఁ బొంది రత్తటిన్. 286

వ. అట మున్న యబ్ధిరాజు దనయందు నున్న యమూల్యం బయినకౌస్తుభంబుపేరిటి యనర్ఘమణిరాజంబు నయ్యంబుజాక్షునకు సమర్పించిన దానిం దనవక్షస్థలంబున ధరియించె నప్పు డయ్యాదిలక్ష్మియు శ్రీవత్సకౌస్తుభవైజయంతీవనమాలికా హారహారాద్యలంకృతం బైనపుండరీకాక్షువక్షస్థలంబున వసియించె నయ్యవసరంబున. 287

శా. మ్రోసెన్ శంఖమృదంగవేణురవముల్ మున్నాడి పెంజీఁకటుల్
వాసెన్ నర్తనగానలీలల సురల్ భాసిల్లి రార్యుల్ జగ
ద్వాసుల్ విష్ణుని బ్రహ్మదేవముఖరుల్ దల్లింగమంత్రంబులం
బ్రాసన్కీ వినుతించి రుల్లసితపుష్పశ్రేణి వర్షించుచున్. 288

క. ఆపాలవెల్లికూఁతురు, దీపులచూపులను దోఁగి తిలకింపఁ బ్రజల్
చేపట్టిరి సంపదలను, బ్రాపించెను మేలు జగము బ్రదికె నరేంద్రా. 289

క. పాలేటిరాచకన్నియ, మే లారెమచూపులేక మిడుమిడు కంచుం
జాలిం బురపురఁ బొక్కుచు, దూలిరి రక్కసులు కీడు దోఁచిన నధిపా. 290

క. వారిధిఁ దరువఁగ నంతట, వారుణి యన నొక్కకన్య వచ్చిన నసురుల్
వారిజలోచనుఁమ్మతి, వారై కైకొనిరి దాని వారిజనేత్రన్. 291

వ. మఱియుం దరువం దరువ నప్పయోరాశియందు. 292

సీ. తరుణుండు దీర్ఘదోర్దండుండు గంబుకంధరుఁడు పీతాంబరధారి స్రగ్వి
లాసితభూషణాలంకృతుం డరుణాక్షుఁ డున్నతోరస్కుఁ డత్యున్నతుండు
నీలకుంచితకేశనివహుండు జలధరశ్యామముండు మృగరాజసత్త్వశాలి
మణికుండలుఁడు రత్నమంజీరుఁ డచ్యుతునంశాంశసంభవుం డమలమూర్తి
ఆ. భూరియాగభాగభోక్త ధన్వంతరి, యనఁగ నమృతకలశహస్తుఁ డగుచు
నిఖిలవైద్యశాస్త్రనిపుణుఁ డాయుర్వేది, వేల్పువెజ్జ గడలి వెడలి వచ్చె. 293

వ. తదనంతరంబ. 294

ఆ. అతనిచేతనున్న యమృతకుంభము సూచి, కెరలు వొడిచి సురలఁ గికురువెట్టి
పుచ్చికొనిరి యసురపుంగవు లెల్లను, మాఱు లేనిబలిమి మానవేంద్ర. 295

వ. వెండియు. 296

ఆ. చావు లేనిమందు చక్కగ, మన కబ్బె
ననుచుఁ గడవ నసురు లాఁచికొనిన
వెఱచి సురలు హరికి మొఱలువెట్టిరి సుధా
పూర్ణఘటము వోయెఁ బోయె ననుచు. 297

శ్రీవిష్ణుమూర్తి మోహినీస్వరూపంబు నొందుట

వ. ఇట్లుశరణాగతులైన వేల్పులదైన్యంబువొడగని భృత్యజనకామదుం డగునప్పర
మేశ్వరుండు మీరలు దుగిళింపనలవ దేసునామాయాబలంబునంజేసి మీయర్థం
బు మరల సాధించెద నని పలికెఁ దత్సమయంబున నయ్యమృతపూరంబునేమత్రా
వుదు మని తమకించుదైత్యదానవజనంబులలోపల నమంగళం బగుకలి సంభవిం
చినకతంబునఁ బ్రబలు లగురక్కసులు విలోకించి సత్రయాగంబునందు నడచు
చందంబునఁ దుల్యప్రయాసహేతువు లగుసురలును సుధాభాగంబున కర్హులగు
దురు గావునఁ బంచి కుడుచుట కర్తవ్యం బిది సనాతనం బగుధర్మం బగుటంజేసి
యియ్యమృతకుంభంబు విడువుం డని దుర్బలు లగునిశాచరుల జాతమత్సరు లై
ప్రబలు లైన తమవారల వారించు చున్నసమయంబున. 298

ఆ. ఒకనిచేత నుండ నొకఁడు బలిష్ఠుఁ డై, పుచ్చికొనిన వానిఁ బొదుగఁ బట్టి
యంతకంటె నధికుఁ డమృతకుంభమునెత్తి,కొంచుఁ బాఱెఁబరులు గుయ్యాడంగ.
299

వ. అంత. 300

సీ. మెత్తనియడుగుల మెఱుఁ గారుజానువు లరఁటికంబములదో యైనతొడలు
ఘన మగుజఘనంబుఁ గడులేతనడుమును బల్లవారుణకాంతిపాణియుగముఁ
గడుదొడ్డపాలిండ్లుఁ గంబుకంఠంబును బింబాధరముఁ జంద్రబింబముఖముఁ
దెలిగన్నుఁగవయును నలికుంతలంబును బాలేందుసన్నిభఫాలతలము

తే. నమరఁ గుండలకేయూరహారకంక,ణాది లేపార మంజీర నాద మొప్ప
నల్లనవ్వులఁ బద్మదళాతుఁ డసుర,పతుల నడఁగింప నాఁడురూపంబు దాల్చి. 301

వ. అయ్యవసరంబున జగన్మోహనాకారంబున. 302

సీ. పాలిండ్లపై నున్నపయ్యెద జాఱించు జాఱించి మెల్లన చక్కనొత్తుఁ
దళుకుదళుకునుగండఫలకంబు లొలయించు నొలయించి కెంగేల నుజ్జగించుఁ
గడుమేఱుంగులు వాఱుకడకన్ను లల్లార్చు నల్లార్చి తెప్పల నండగొలుపు
సవరనిదరహాసచంద్రికఁ జిలికించుఁ జిలికించి కెమ్మోవిఁ జిక్కువఱచు

తే. దళితధమ్మిల్లకుసుమగంధమ్ము నెఱపుఁ గంకణాదిఝణంకృతుల్ గడలుకొలుపు
నొడలికాంతులు పట్టులే కులుకఁబాఱు, సన్నవలిపంపుఁబయ్యెద సొకళించి. 303

వ. ఇవ్విధంబున నక్కపటయువతిరత్నంబు జగన్మోహనదేవతయునుంబోలె నెమ్మో
గంబుతావికి మత్తిల్లినతేఁటిమొత్తంబులక్ గెలిచి చిగురుజొంపంబుల నెడగలు
గ జడియుచు మురియు చుండ రాక్షసవరులు గనుంగొని. 304

సీ. అవుఁగదే లావణ్య మవుఁగదే మాధుర్య మవుఁగదే సతి నవయౌవనాంగి
యెటనుండి వచ్చితి వేమి యిచ్ఛించెదు నీనామ మెయ్యది నీరజాక్షి
యమరగంధర్వసిద్ధాసురచారణమనుజకన్యలకు నీయహిమ గలదె
ప్రాణచిత్తేంద్రియపరిణామదాయివై నిర్మించే బో విధి నిన్నుఁ గరుణ

తే. వనిత గశ్యపుసంతతివార మేము, భ్రాతలము సురలకు నిర్ధపౌరుషులము
జ్ఞాతులకు మాకు నేకార్థసంగతులకుఁ, బాలు దీరనియర్థంబు వంచి యిమ్ము. 305

క. సభ యై యుండెద మిందఱు, సుభయంబున వచ్చుకొలఁది నమృతంబును నీ
విభరాజగమన తప్పక, విభజింపు విపక్షపక్షవిరహిత మతి వై. 306

వ. అని మందలించినదైత్యులం గని మాయాయువతిరూపుం డగుహరి తనవాఁడి
వాలుచూపుటంపఱివలన వారలతాలుములు నగలించి చిఱునగవు లెగయ
మొగ మెత్తి యి ట్లనియె. 307

క. సుందరు లగుపురుషులఁ గని, పొందెడునాయందు నిజము వ్రట్టునె మీకుఁ
బృందారకరిపులారా, చెందరు కామినుల విశ్వసింపరు పెద్దల్. 303

క. పలుకులు మధురసధారలు, దలఁపులు నానాప్రకారదావానలముల్
నెలుములు సాలావృకములు, నెలువల నమ్ముటలు వేదసిద్ధాంతములే. 309

క. నా నేర్చుకొలఁది మీకును, మానుగ విభజించి యిత్తు మానుఁడు శంకం
గా నిం డనవుడు నిచ్చిరి, దానవు లమృతంపుఁ గడవఁ దరుణీమణికిన్. 310

క. ఆశాంతాలోకనములు, నాశీతలభాషణములు నాలాలితముల్
రాశిపరంపర లగుచుం, బాశము లై వారినోళ్లు బంధించె నృపా. 311

వ. ఇట్లు సుధాకలశంబు కేల నందికొని మందస్మితభాషణంబుల సుందరీరూపుం
డగుముకుందుండు మేలు గీ డనక నేను బంచి యిచ్చినతెఱంగున నంగీకరించుట
కర్తవ్యం బనవుడు నగుం గాక యని సురాసురదైత్యదానవసమూహం బుపవ
సించి కృతస్నాను లై హోమంబు లాచరించి విప్రులకు గోభూహిరణ్యాది
దానంబులు నేసి తదాశీర్ప్రవచనంబును గైకొని ధవళపరిధాను లై గంధ
మాల్యధూపదీపాలంకృతం బగుకనకరత్నశాలామధ్యంబునఁ బ్రాగ్గ్రకుశపీఠం
బులం బూర్వదిశాభిముఖు లై పంక్తులు గొని యున్నసమయంబున. 312

క. శ్రోణిభరకుచయుగభర, వేణీభరములను డస్సి వివిధాభరణ
శ్వాణ యయి యువిద వచ్చెను, బాణిసరోజమున నమృతభాండముఁ గొంచున్.

క. భాసురకుండలభాసిత, నాసాముఖకర్ణగండనయనాంచల యై
శ్రీసతి యగుసతిఁ గని దే, వాసురయూథంబు మోహ మొందె నరేంద్రా 314

వ. అప్పుడు. 315

క. అసురుల కమృతము వోయుట, వొసఁగదు పాములకు బాలు వోసినమాడ్కిఁ
దొసఁ గగు నంచును వేఱొక, దెసఁ గూర్చుండంగఁ బెట్టి దేవాహితులన్. 316

వ. ఇట్లు రెండుపంక్తులుగా నేర్పరించి. 317

సీ. వేగిరపడకుఁడీ వినుఁడు దానవులార తడవు నేయకవత్తు దైత్యులార
యటు సక్కఁ గూర్చుండుఁ డని కన్ను లఱార్చి చనుఁగవపయ్యెద జాఱఁ దిగిచి
వదినెమఱందలి వావులు కల్పించి మర్మంబు లెడలించి మఱుగు నేసి

మెల్లనినగవుల మేనులు మఱపించి కడుజాణమాటలఁ గాకుపఱిచి

ఆ. యసురవరులనెల్ల నడకించి సురలను, డవు సేయ వలదు ద్రావుఁ డనుచు
వచ్చుకొలఁది నమృతవారి విభాగించె, దరుణి దివిజు లెల్ల దనిసి పొగడ. 318

వ. అయ్యవసరంబున. 319

సీ. మనకు వేల్పులకును మందట లే కుండఁ బంచి పెట్టెద నని పడఁతి పూనెఁ
దా నేల తప్పును దప్పదు తరళాక్షి గాఁ కమ్మనుచును గడఁకఁ బల్కి
మఱుమాట లాడదో మఱి చూడ కుండునో చనుఁగవఁ గప్పునో చాలుననుచు
నొండాడఁగలఁగుచునొక్కింత సొలయునో మనయెడఁ గందునో మగువయనుచు

ఆ. నెలఁతచూడ్కిగముల నీరై కరంగుచుఁ
బ్రణయభంగభీతి బద్ధ లగుచు
నూర కుండ్రు గాని యువిద తే తెమ్మని
యడుగఁ జాల రప్పు డసురవరులు. 320

వ. అప్పుడు. 321

మ. అమరవ్రాతములోనఁ జొచ్చి దివిజుం డై రాహు పీయూషపా
నము సేయం గని చంద్రభాస్కరులు సన్నల్ సేయ నారాయణుం
డమరారాతిశిరంబు చక్రహతిఁ దున్నాడెఁ సుధాసిక్తమై
యమరత్వంబును జెందె మూర్ధము దదన్యాంగంబు నేలం బడెన్. 322

ఆ. అజుఁడు వానిశిరము నంబరవీథిని, గ్రహము సేసి పెట్టి గారవించె
వాఁడు పర్వములను వైరంబు దప్పక, భానుచంద్రములను బట్టుచుండు. 323

క. ఒకబొట్టుఁ జిక్క కుండఁగ, సకలసుధారసము నమరసంఘంబులకుం
బ్రకటించి పోసి హరి దన, సుకరాకృతిఁ దాల్చె నసురశూరులు బెగడన్. 324

మ. అమరుల్ రక్కసులుం బ్రయాసబలసత్త్వార్థాభిమానంబులఁ
సము లై లబ్ధవికల్పు లైరి యమరుల్ సంశ్రేయముం బొంది ర
య్యసురారుల్ బహుదుఃఖముల్ గనిరి తా మత్యంతదౌర్జన్య లై
కమలాక్షుఁ శరణంబు వేడనిజనుల్ గల్యాణసంయుక్తులే. 325

దేవాసురయుద్ధము

క. దానవు లమృతము ద్రావం, బూని పయోరాశిఁ ద్రచ్చి పొగిలిసమాడ్కిన్
శ్రీనాథపరాఙ్ముఖు లగు, హీనులు వొందంగఁ జాల రిష్టార్థంబుల్. 326

క. శోధించి జలధి నమృతము, సాధించి నిలింపవైరిచక్రుర్గతులన్
రోధించి సురల కిడి హరి, బోధించి ఖగేంద్రు నెక్కి పోయె నరేంద్రా. 327

క. శుద్ధముగ సురల కమృతము, సిద్ధించిన నసురవరులు సిడిముడిపడుచున్
గ్రుద్ధులు నానాయుధస, న్నద్ధులు నయి యుద్ధమునకు నడచిరి బలిమిన్. 328

క. ధన్యులు వైరోచనిశత, మన్యప్రముఖులు మదాభిమానులు చపలో

ననోన్యరణము బాహా, సిన్యాసంబులను బేర్చి చేసిరి కడిమిన్. 329

మ. అరుదై కామగమై మయూసురకృతం బై లోకితాలోక్యమై
వరశస్త్రాస్త్రసమేత మై తరళమై వైహాయసంబై మహా
సురయోధాన్విత మైనయానమున సంశోభిల్లెఁ బూర్ణేందుసు
స్థిరకాంతి బలి చామరధ్వజచమూదీప్తస్థితి ముందటన్. 330

వ. మఱియు నముచి శంబర బాణ ద్విమూర్ధ కాలనాభ శకుని జం భాయోముఖ
ప్రహేతి హేతి భూతసంత్రాస హయగ్రీవకపి లేల్వ లోత్కల మేఘుదుందుభి
మయత్రిపురాధిప విప్రచిత్తి విరోచన వజ్రదంష్ట్ర తార కారి ష్టారిష్టనేమి శుం
భ నిశుంభ శంకుశిరఃప్రముఖులును బౌలోమ కాలేయులును నివాతకవచప్ర
భృతులును దక్కినదండయోధులునుం గూడికొని యరదంబులం దురగంబుల
మాతంగంబుల హరిణంబుల హరి కిరి శరభ మహిష గవయ ఖడ్గ గండభేరుండ
చమరీ జంబుక శార్దూల గోవృషాదిమృగంబులను గంక గృధ్ర కాక కుక్కుట
బక శ్యేన హంసాదివిహంగంబులను దిమి తిమింగిలాదిజలచరంబులను నరులను
నసురసురనికరవికృతవిగ్రహరూపంబు లగుజంతువులను నారోహించి తమకు నడి
యాలంబు లగుగొడుగులు పడగలు జోడుగైదువులు పక్కారలు బొమికిడికం
బులు మొద లగుపోటుము ట్లాయితంబుగఁ గైకొని వేఱువేఱ మొనలై విరో
చననందనుం డగుబలిముందట నిలువంబడిరి దేవేంద్రుండును నై రావతారూఢుం
డై వైశ్వానరవరుణవాయుదండధరాద్యనేకనిర్జరవాహినీసందోహంబును దాను
నెదురుపడి పిఱుతివియక మోహరించె నట్లు సంరంభసన్నాహసముత్సాహంబు
ల రెండుదెఱంగులవారును బోరాడువేడుకల మీఁటగుమాటల సందడించు
చున్నసమయంబున. 331

సీ. వజ్రదంష్ట్రాంచితవ్యజనంబులును బర్హ్మచామరంబులు సితచ్ఛత్త్రములును
చిత్రవర్ణధ్వజచేలంబులును వాతచలితో త్తరోష్ణీషజాలములును
జప్పళ్ళ నెసఁగుభూషణకంకణంబులుఁ జండాంశురోచులశస్త్రములును
వివిధఖేటకములు వీరమాలికలును బాణపూర్ణము లై నతూణములును

ఆ. నిండి పెచ్చు రేఁగి నిర్జరాసురవీర, సైన్యయుగ్మకంబు సాల నొప్పె
గ్రాహతతులతోడఁ గలహాంబునకు వచ్చు, సాగరములభంగి జనవరేణ్య. 332

క. భేరీభాంకారంబులు, వారణఘింకారములును వరహరిహేషల్
భూరిరథనేమిరవములు, ఘోరము లై పెల్లగించుఁ గులశైలములన్. 333

వ. ఇవ్విధంబున నుభయబలంబులును మోహరించి బలితో నింద్రుండును దారకుని
తో గుహుండును హేతితో వరుణుండును ప్రహేతితో మిత్రుండును గాలనాభు
నితో యముండును మయునితో విశ్వకర్మయు శంబరునితోఁ ద్వష్టయు విరోచ
ననితో సవితయు నముచితోఁ బరాజితుండును వృషపర్వునితో నశ్వినీదేవతలును

బలిసుతబాణాదిపుత్రశతంబుతో సూర్యుండును రాహువుతో సోముండును బులోమునితో ననిలుండును శుంభనిశుంభులతో భద్రకాళీదేవియు జంభునితో వృషాకపియును మహిషునితో విభావసుండును నిల్వలవాతాపులతో బ్రహ్మపుత్రులును దుర్వాసునితోఁ గామదేవుండును నుత్కలునితో మాతృకాగణంబును శుక్రునితో బృహస్పతియు నరకునితోశనైశ్చరుండును నివాతకవచులతో మరుత్తులును గాలేయులతో వస్తువులు నమరులుఁను బౌలోములతో విశ్వేదేవఁగణంబును గ్రోధవశులతో రుద్రులును నివ్విధంబునం గలసి పెనంగి ద్వంద్వయుద్ధంబు సేయుచు మఱియు రథికులు రథికులను పదాతులు పదాతులను వాహనారూఢులు వాహనారూఢులనుం దాఁకి సింహనాదంబులు సేయుచు నట్టహాసంబు లిచ్చుచు నాహ్వానంబు లొసంగుచు ననోన్యతిరస్కారంబులు సేయుచు బాహునాదంబుల విజృంభించుచుఁ బెనుబొబ్బల నుబ్బి రేగుచు హుంకరించుచు నహంకరించుచు ధనుర్గుణంబులఁ డంకరించుచు శరంబుల నాఁటించుచు బరశువుల నటకుచుఁ జక్రంబులం జెక్కుచు శక్తులం దునుముచుఁ గశలం బెట్టుచుఁ గుఠారంబులఁ బొడుచుచు గదల నడచుచు గరంబులఁ బొడుచుచుఁగరవాలంబులఁ ద్రెయుచుఁ బట్టిసంబుల నొంచుచుఁ బ్రాసంబులం ద్రెంచుచుఁ బాశంబులం గట్టుచుఁ బరిఘంబుల మొత్తుచు ముసలంబుల మోఁదుచు ముద్గరంబులఁ జడియుచు ముష్టివలయంబుల ఘట్టించుచు దోమరంబుల నుఱుముచు శూలంబులఁ జిమ్ముచు నఖంబులం జీరుచుఁ దరుశైలంబుల నుప్పుచు నుల్లుకంబులం జూఁడుచు నిట్లు బహువిధంబులం గలహావిహారంబులు సలుపునవసరంబున భిన్నంబులైనశిరంబులును విచ్ఛిన్నంబులైనకపాలంబులును వికలంబులైనకపోలంబులును జిక్కువడినకేశబంధంబులును భగ్నంబులైనదంతంబులును గృత్తంబులైనభుజంబులును ఖండితంబులైనకరంబులును విదళితంబులైనమధ్యంబులును వికృతంబులైనవదనబింబంబులును వికలంబులైననయనంబులును విదీర్ణంబులయినకర్ణంబులును విశీర్ణంబులైననాసికలును విఱిగిపడినయూరుదేశంబులును విసంధులయినపదంబులును జిరిగినకంకటంబులును రాలినభూషణంబులును ప్రాలినకేతనంబులును గూలినఛత్త్రంబులును మ్రొగ్గినగజంబులును నుగ్గయినరథంబులును నుఱు మైనహయంబులును జిందఱిపందఱి లైనభటసమూహంబులును నొఱలెడు కొఱిప్రాణంబులును బొరలెడుమేనులును నుబ్బి యూడెడుభూతంబులును బాఱెడురక్తప్రవాహంబులును గట్టలు గొన్నమాంసంబులును నెగసితిరిగెడికళేబరంబులునుగలకలంబులు సేయుకంకగృధ్రాదివిహంగంబులు నయి యొప్పనప్పో రతిఘోరం బయ్యె నప్పుడు. 334

శా. నాకాధీశుఁ బదింట మూఁట గజముల్ నాల్గింట గుజ్జింబులన్
ఏకాస్త్రంబున సారథిం జొనిపె దైత్యేంద్రుండు దా నాకస

ల్లోకాధీశుఁడు ద్రుంచి యన్నిటిని దొట్రో నన్నిభల్లంబుల
రా కుండఁ రిపునర్గముం దునిమె గీర్వాణారి యగ్గింపఁగన్. 335

సీ. తనతూపు లన్నియుఁ దర మిడి శక్రుండు నతికిన జోదువిన్ననువు మెఱసి
బలి మహాశక్తిచే బట్టిన నదియును నతఁడు ఖండించె నత్యద్భుతముగ
మఱి ప్రాసశూలతోమరములు గైకొన్నఁ దొడ్రోడ నవియును దునిమి వైచె
నంతటఁ బోక యెయ్యది వాఁడు సాగించెఁ దొడరి తా నదియును దుమురుసేసె

ఆ. నసురభర్త విరథుఁ డై తనపగఱకుఁ, గానఁబడక వివిధకపటవృత్తి
నేర్పు మెఱసి మాయ నిర్మించె మింటను, వేల్పుగములు సూచి వెఱఁగుపడఁగ.

వ. ఇట్లు దానవేంద్రునిమాయావిశేషవిధానంబున సురానీకంబులపైఁ బర్వతంబులు వడియెడు దావాగ్నిదందహ్యమానతరువర్షంబులు గురిసె సటంకశిఖరనికరశిలాసారంబులు గప్పె మహోరగదందశూకంబులు గఱచె వృశ్చికంబులు మూకొ వరాహావ్యాఘ్రసింహంబులు గదిసి విదళింపఁ దొరఁగొనియెడు వనగజంబులు మట్టి మల్లాడం జొచ్చె శూలహస్తులు దిగంబరులు నై రండు రండని బలురక్కసులు శతసహస్రసంఖ్యలు భేదనచ్ఛేదనభాషణంబులు సేయం దొడంగిరి వికృతవదనులు గదాదండధారులు నాలంబితకేశభారులు నై యనేకరాక్షసవీరులు పోనీకు పోనీకుఁడు తునుము తునుముం డని వెసుతగిలిరి పరుషగంభీరనిర్ఘాతసమేతంబు లయినజీమూతసంఘాతంబులు వాతాహతంబు లై యుప్పతల్లి నిప్పులకుప్పలు మంటలప్రోవులుం గురిసె మహాపవనవిజృంభితం బైనకార్చిచ్చు ప్రళయానలంబుచందంబునం దరిగొనియెఁ బ్రచండరుండభూనిలప్రేరితసముత్తుంగతరంగావర్తభీషణం బయినమహార్ణవంబు సెలియలికట్ట దాఁటి వెల్లివిరిసిన ట్లమేయం బైయుండె నాసమయంబునం బ్రళయకాలంబునుంబోలె మిన్ను మన్నును రేయుం బగలు నెఱుంగ రా దయ్యె నయ్యసరంబున. 337

క. ఆయసురేంద్రునిబహుతర, మాయాజాలంబులకును మా యెఱుఁగక వ
జ్రాయుధముఖరాదిత్యు ల,పాయంబును బొంది చిక్కి వడిరి నరేంద్రా. 338

వ. అప్పుడు. 339

క. ఇయ్యసురులచేఁ జిక్కితి, మెయ్యది దెరు వెందుఁ జొత్తు మిటు వోలయఁ గదే
యయ్యా దేవ జనార్దన, కుయ్యో మొఱ్ఱో యటంచుఁ గూయిడి రమరుల్. 340

వ. అని మొఱ యిడునవసరంబున. 341

మ. విహగేంద్రాశ్వనిరూఢుఁ డై మణిరమావిభ్రాజితోరస్కుఁ డై
బహుళస్ఫూర్తిరథాంగసంకలితుఁ డై భాస్వత్కిరీటాదిదు
స్సహుఁ డై నవ్యపిశంగచేలధరుఁ డై సంఫుల్లసద్వక్త్రుఁ డై
విహితాలంకృతితోడ మాధవుఁడు దా వేంచేసె నచ్చోటికిన్. 342

చ. అసురులమాయ లన్నియును నబ్జదళాక్షుఁడు వచ్చినంతటన్

గసిబిసి యై నిరర్గ మయి గ్రక్కునఁ బోయెను నిద్ర నొంది సం
తసమున మేలుకొన్న గతిఁ దాల్చి చెలంగిరి వేల్పు లందఱుం
బస సెడ కేల యుండు హరిపాదపరిష్కృతినేయు నాపదల్. 343
344

వ. అయ్యెడ.

ఆ. కాలనేమి ఘోరకఠీరవము నెక్కి, తాక్ష్యశిరము శూలధారఁ బొడువ
నతనిపోటుమొట్టు హరి గేల నంకించి, దానఁ జావఁ బొడిచె దానవునిని 345

క. పదపడి మాలిసుమాలులు, బెదరించినఁ దలలు ద్రుంచెఁ బృథుచక్రహతిన్
గదఁగొని గరుడునిపైకొక్కలు, సెదరించినమాల్యవంతు శిరమున్ వ్రేసెన్. 346

వ. ఇట్లు పరమపురుషుం డగుహరి కరుణాపరత్వంబునం బ్రత్యుపలబ్ధమనస్కు
లైనవరుణవాయువాసనప్రముఖులు పూర్వంబున నెవ్వ రెవ్వరితోఁ గయ్యంబు
సేయుదురు వారు వారలం దలపడి నొప్పించి రయ్యసరంబున. 347

క. బాహుబలంబున నింద్రుఁడు, సాహసమున బలిని గెలువ సమకట్టి సము
త్సాహమున వజ్ర మెత్తిన, హాహానినదంబు సేసి రఖిలజనములున్. 348

వ. ఇట్లు సముద్యతభిదురహస్తుం డై యింద్రుండు దనపురోభాగంబునం బరాక్ర
మించు చున్నవిరోచననందను నుపలక్షించి యి ట్లనియె. 349

మ. జగతిన్ వైరి మొఱంగి గెల్చు టదియున్ శౌర్యంబె ధైర్యంబె తా
మగవాఁ డయ్యెను దన్నుఁ దా నెఱిఁగి సామర్థ్యంబునుం గల్గియున్
బగవానిం గని డాఁగెనేని మెయి సూపం జాలఁడేనిం గటా
నగరే బంధులు దిట్టరే బుధులు గన్యల్ గూర్తురే దానవా. 350

ఖా.మాయల్ సేయఁగ రాదు పో నగవులే మూతోడిపోరాటములో
దాయా చిక్కితి వ్రక్కలించెదఁ గనద్దంభోళిధారాహతిన్
నీయిష్టార్థము లెల్లఁ జూడుము వెసన్ నివారలం గూడుకో
నీయాటోపము నిర్జరేంద్రుఁ డడఁచున్ నేఁ డాజిలో దుర్మతీ. 351
352

వ. అని యుపాలంభించిన విని విరోచననందనుం డి ట్లనియె.

ఖా.నీవే పోటరివే సురేంద్ర తెగడన్ నీకేల గె ల్పోటములో
లేవే యెవ్వరిపాలఁ బోయినవి మే ల్దీడుల్ విరించాదులుం
ద్రోవం జాలుదు రెవ్వితానమున సంతోషింప శోకింప నా
దైవం బేమి కరస్థలామలకమే దరోక్షులుం బాడియే. 353

ఆ. జయము లపజయములు సంపద లాపద, లనిలచలితదీపికాంచలములు
చంద్రకళలు మేఘచయములు దరఁగలు, మెఱుఁగు లమరవర్య మిట్టిపడకు. 354
355

వ. అని యిట్లా క్షేపించి.

క. వీరుఁడు దానవనాథుఁడు, నారసముల నింద్రు మేన నాఁటించి మహా
ఘోరాయుధకల్పము లగు, శూరాలాపములు నెవులఁ జొనిపెఁ బరులన్.

వ. ఇట్లు తథ్యవాది యైనబలిచే నిరాకృతుం డై. 357

క. శత్రువు నాక్షేపంబునఁ, దోత్రాహతగజముభంగిఁ ద్రుళ్లుచు బలి నా
వృత్రారి వీచి వైచిన, గోత్రాకృతి నతఁడు నేలఁ గూలె నరేంద్రా. 358

క. చెలికానిపాటు గనుఁగొని, బలిసఖుఁ డగుజంభుఁ డతులబాహాశక్తిం
జెలితనము సాల నెఱిపుచు, నిలు నిలు మని వీఁకఁ దాఁకె నిర్జరనాథున్. 359

క. పంచాననవాహనుఁ డై, చంచద్గద జంభుఁ డెత్తి శైలారిని దాఁ
కించి సురేభంబును నొ,ప్పించి విజృంభించి యార్చి వేర్చెం గడిమిన్. 360

క. వీఁక నెడి ఘనగదాహతిఁ, దోఁకయుఁ గదలింప లేక దుస్సహపీడన్
మ్రోఁకరిలఁ బడియె నేలను, సోఁ కోర్వక దిగ్గజంబు సుడిసుడిగొంచున్. 361

వ. అయ్యెడ. 362

క. సారథి వేయుహయంబుల, తే రాయితపఱిచి తేర దేవేంద్రుఁడు దా
నారోహించెను దైత్యుఁడు, దారత మాతలిని శూలధారం బొడిచెన్. 363

ఆ. శూలనిహతి నొంది స్రుక్కక యార్చిన, సూతు వెఱుకు మంచు సురవిభుండు
వానిశిరముఁ దునిమె వజ్రఘాతంబున, దైత్యసేన లెల్లఁ దల్లడిల్ల. 364

చ. చని సురనాథుచేఁ గలన జంభుఁడు సచ్చుట నారదుండు సె
ప్పిన విని వానిభ్రాతలు గభీరబలాధికుఁ డాబలుండు పా
కనముచు లాపురందరునిఁ గాంచి ఖరోక్తులఁ దూల నాడుచుఁ
ఘనబలధారలఁ నగముఁ గప్పినచాడ్పునఁ గప్పి రమ్ములన్. 365

సీ. విబుధలోకేంద్రుని వేయుగుఱ్ఱంబుల నన్నికోలల బలుఁ డడర నేసె
నిన్నూట మాతలి నిన్నూట రథమును నారీతి నింద్రుప్రత్యంగకమును
వేధించెఁ బాకుండు వింట వాఁ డస్త్రంబు లేయుట దొడుగుట యెఱుఁగరాదు
కనకపుంఖంబులకాండంబు లొకపదియేనింట నముచియు నేసి యార్చె

ఆ. బలిమి నిట్లు మిగురు పగవాని రథసూత, సహితు ముంచి రస్త్రజాలములను
వనజలోకసఖుని వానకాలంబున, మొగిలుగములు మునుఁగ మూఁగినట్లు. 366

వ. అయ్యవసరంబున. 367

మ. అమరారాతులబాణజాలములపా లై పోయి తే చెల్లరే
యమరాధీశ్వర యంచు ఖిన్నతరు లై యంభోధిలోఁ జంచల
త్వమునం గ్రుంకునణిగ్జనంబులక్రియ దైత్యాధిపవ్యూహమ
ధ్యమునం జిక్కిరి వేల్పు లందఱు విపద్ధ్వానంబులం జేయుచున్. 368

శా. ఓహో దేవతలార కుయ్యిడకుఁ డే మున్నాఁడ నం చంబుభృ
ద్వాహుం డాశరబద్ధపంజరము నంతం జించి తేజంబునఁ
వాహోపేతరథంబుతోడ వెలికిఁ వచ్చెఁ నిశ్శాంతోల్లస
ద్దాహత్వంబునఁ దూర్పునం బొడుచునామార్తాండుచందంబునన్. 369

370

వ. ఇట్లు వెలువడి.

చ. విఱిగినసేనఁ గాంచి సురవీరుఁ డొహో యని బిట్టు చీరి క్ర
మ్మఱఁ బురికొల్పి పాకబలమస్తకముల్ నిశితాస్త్రధారల
నెఱసినతీక్ష్ణవజ్రమున నేలకు ద్రాల్చెను వానిచుట్టముల్
వెఱచిరి తచ్చమూపతులు విహ్వలు లై చెడి పాఱి రార్తితోన్. 371

372

వ. అప్పుడు నముచి నిలువంబడి.

మ. తనచుట్టంబులఁ జంపె: వీఁ డనుచు నుద్యత్కోపశోకాత్ముఁ డై
కనకాంతంబును నశ్మసారమయమున్ ఘుంటాసమేతంబు నై
జనదృగ్దుస్సహ మైనశూలము నొగిఁ జారించి వైచెఁ గురేం
ద్రునిపై దీన హతుండ వౌ దని మృగేంద్రుం బోలి గర్జించుచున్. 373

శా. ఆకాశంబున వచ్చుశూలమును జంభారాతి ఖండించి నా
నాకాండంబుల వానికంఠము దెగ న్దంభోళియున్ వైచె న
స్తోకేంద్రాయుధమున్ సురారిగళముం ద్రుంపంగ లే దయ్యో వాఁ
డాకంపింపక నిల్చె దేవవిభుఁ డత్యాశ్చర్యముం బొందఁగన్. 374

వ. ఇట్లు నిలిచి యున్ననముచిం గనుంగొని వజ్రంబు ప్రతిహతం బగుటకు శంకించి
బలభేది దనమనంబున. 375

సీ. కొండలరెక్కలు ఖండించి వైచుచో వజ్ర మెన్నఁడు నింత వాఁడి సెడదు
వృత్రాసురాదుల విదళించుచో నిడి దిరుగ దెన్నఁడు పనిఁ దీర్చికాని
యిం ద్రుండఁ గానొకో యేను దంభోళియుఁ గాదొకో యిది ప్రయోగంబు సెడెనో
దనుజాధముఁడు మొనతాఁకుఁ దప్పించెనో భిదురంబు నేఁ డేల బెండువడియె

ఆ. ననుచు వజ్రి వగవ నార్ద్రశుష్కంబులఁ, జావకుండఁ దపము సలిపె నీతఁ
డితర మెద్ది మైన నింద్ర ప్రయోగింపు, వైళ మనుచు దివ్యవాణి వలికె. 376

377

వ. ఇ ట్లాదేశించిన దివ్యవాణిపలుకు లాకర్ణించి పురందరుండు.

ఆ. ఆత్మబుద్ధిఁ దలఁచి యార్ద్రంబు శుష్కంబు, గానిసాధనంబు ఘేన మనుచు
నది యమర్చి దాన నమరులు మెచ్చంగ, నముచిశిరముఁ ద్రుంచె నాకవిభుఁడు. 379

వ. అయ్యవసరంబున.

సీ. పురుహూతు నగ్గించి పుష్పాంజలులు సేసి మునులు దీవించిరి ముదముతోడ
గంధర్వముఖ్యులు ఘనులు విశ్వావసుఁడును బరావసుఁడు నింపెనయఁ బాడి
రమరాంగనాజను లాడిరి దేవతాదుందుభులును మ్రోసె దురములోన
వాయువహ్నికృతాంతవరుణాదులను ప్రతిద్వంద్వుల గెల్చి రుద్ధండవృత్తి

తే. నల్పకృగముల సింహంబు లట్ల తోలి, రమరవర్యులు దనుజుల నదటు వాయ
నజుఁడు వుత్తేర నారదుఁ డరుగుదెంచె, దైత్యహరణంబు వారింప ధరణినాథ. 381

వ. వచ్చి సురలకు నారదుం డి ట్లనియె.

శా. సిద్ధించెన్ సురలార మీ కమృతమున్ శ్రీనాథసంప్రాప్తు లై
వృద్ధిం బొందితి రెల్లవారలును విద్వేషుల్ మృతిం బొంది రీ
యుద్ధం బేటికి నింక జాలుఁ బనిలే దోహో పురే యంచు సం
బద్ధాలాపము లాడి మాన్చె సురలం బాండవ్యవంశాగ్రణీ.

వ. ఇట్లు నారదవచననియుక్తు లై రాక్షసులతోడిసంగ్రామంబు సాలించి సకలదేవ
ముఖ్యులును ద్రివిష్టపంబునకుం జనిరి హతశేషు లైనదైత్యదానవులు విపన్నుం
డైనబలిం దోడ్కొని పశ్చిమశిఖరిశిఖరంబుఁ జేరిరి విధ్వంసమానకంధరు లై విన
ష్టదేహు లగుయామినీచరుల నెల్లను శుక్రుండు మృతసంజీవని యైనతనవిద్య
పెంపునం జేసి బ్రదికించె బలియును భార్గవానుగ్రహంబున విగతశరీరవేదనుం
డై పరాజితుం డయ్యెను లోకతత్త్వనిచక్షణుం డగుటంజేసి దుఃఖింపక
యుండె నని చెప్పి రాజునకు శుకుం డిట్లనియె. 383

సీ. కైలాసగిరిమీఁద ఖండేందుభూషణుం డొకనాఁడు గొలువున నున్నవేళ
నంగన యై విష్ణుఁ డసురుల వంచించి సురలకు నమృతంబు సూర లిడుట
విని దేవియును దానువృషభేంద్రగమనుఁడై కడువేడ్క భూతసంఘములుగొలువ
మధుసూదనుం డున్నమందిరంబున కేగి పురుషోత్తమునిచేతఁ బూజ వడసి
తే. తాను గూర్చుండిపూజించె దనుజవైరిఁ, గుశలమేమిరా కనుమాకునుగుశలమనుచు
మధురభాషలహరిమీఁదమైత్రి నెఱపి, హరుఁడుపర్వాతుఁజూచి యిట్లనియెఁ బ్రీతి.

సీ. దేవజగన్మయ దేవేశ జగదీశ కాలజగద్వ్యాపకస్వరూప
యఖిలభావములకు నాత్మయు హేతువు నైనయీశ్వరుఁడ వాద్యంతములకు
మధ్యంబు బయలును మఱి లోపలయు లేక పూర్ణమై యమృత మై భూరిసత్య
మానందచిన్మాత్ర మవికార మాద్య మనన్య మశోకంబు నగుణ మఖిల
తే. సంభవస్థితిలయములదంభకంబు, నైనబ్రహ్మంబు నీవ నీయంఘ్రియుగము
నుభయసంగవిసృష్టు లై యున్నమునులు, గోరి కైవల్యకాములై కొల్తు రెపుడు.

సీ. భావించి కొందఱు బ్రహ్మంబు నీ వని తలపోసి కొందఱు ధర్మ మనియుఁ
జర్చించి కొందఱు సదసదీశ్వరుఁ డని సరవిఁ గొందఱు శక్తిసహితుఁ డనియుఁ
జింతించి కొందఱు చిరతరుం డవ్యయుఁ డాత్మతంత్రుఁడు పరుం డధికుఁ డనియుఁ
దొడరి యూహింతురు తుది నవ్యయద్వ్యయసదసద్విశిష్టసంశ్రయుఁడ వీవు
తే. తలఁప నొక్కింత వస్తుభేదంబు గలదె, కంకణాదులు పసిఁడి యొక్కటియ కాదె
కడలు పెక్కైన వార్ధి యొక్కటియ కాదె, భేద మందును నిను వికల్పింపవలదు.

సీ. యద్వ్యాలాసము మరీచ్యాను లెఱుంగరు నిత్యుఁడ వై యున్న నేను నెఱుఁగ
యన్యాయాంధు లై యమరాసురాదులు వసరెద రంట యున్నవా రెంత
యేయూహమునఁ బొంద కేపారుదువు నీవు రూపి వై సకలంబు రూపు సేయ
రతీయగు నెఱుఁగ గారణ మైనసచరాచరాఖ్య మై విలసిల్లు చంబరమున

తే. ననిలుఁ డేరీతి విహరించు నట్లు నీవు, గలసి వర్తింతు సర్వాత్మకత్వ మొప్ప
జగములకు నెల్ల బంధమోక్షములు నీవ, నీవ సర్వంబుఁ దలపోయ నీరజాక్ష.

మ. ఘనతర్క నీమగపోఁడుముల్ పలుమఱుం గ న్నారఁ గన్నార మే
నిను విన్నారము చూడ మెన్నఁడును ముఁ నీయాఁడుజందంబు మో
హిని వై దైత్యులఁ గన్నుఁ బ్రామి యమృతం బింద్రాదిదేవాళి కి
చ్చిననీరూపముఁ జూపుమా కుతుకముం జిత్తంబునం బుట్టెడిన్. 388

క. మగవాఁడ వై జగంబులఁ, దగిలిచి చిక్కులను బెట్టువంటకు నీకుఁ
మగువతనంబున జగములఁ, దగులముఁ బొందింప నెంతదడవు ముకుందా. 389

వ. అని పలుకు చున్న శూలపాణిచే నపేక్షితుం డై విష్ణుండు భావగంభీరం బగు
నవ్వు నివ్వటిల్ల నవ్వానుదేవున కి ట్లనియె. 390

శా. శ్రీకంఠా నిను నీవ యేమఱుకుమీ చిత్తంబు రంజించెదఁ
నాకద్వేషుల డాఁగురించుటకు నై నాఁ డేను గైకొన్నకాం
తాకారంబు జగన్నిమజ్జనము నీకై చూచెదేఁ జూపెదం
గైకో నర్హ్యము లంద్రు కామురులు సంకల్పప్రభావంబులన్. 391

హరి దనమోహినీరూపంబుచే నీశ్వరుని మోహింపఁ జేయుట

వ. అని పలికి కమలలోచనుం డంతర్హితుం డయ్యె నయ్యుమాసహితుం డయిన
భవుండు విష్ణుం డెటు వోయెనో యెందుఁ జొచ్చెనో యని దశదిశలంగలయ
నవలోకించు చుండం దనపురోభాగంబున. 392

సీ. ఒకయెలదోఁటలో నొకవీథి నొకనీడఁ గుచకుంభములమీఁదికొంగు దలఁగఁ
గబరికాబంధంబు గంపింప నుదుటిపైఁ జికురజాలంబులు సిక్కువడఁగ
ననుమాన మై మధ్య మల్లాడఁ జెక్కులఁ గర్ణకుండలకాంతి గంతు లిడఁగ
నారోహభరమున నడుగులు దడఁబడ దృగ్ధ్వి ప్తిసంఘుంబు దిశలఁ గప్ప
తే. వామకరమున జాఱినవలువఁ బట్టి, కన నూపురయుగళంబు గ ల్లనంగఁ
గంకణంబులఝణఝణత్కార మెసఁగ,బంతిచే నాడు ప్రాయంపుటింతిఁ గనియె.

వ. కని మున్ను మగువ మురగి సగ మయినవఁగవాఁ డమ్మగువవ యోరూపగుణ
విలాసంబులు దన్ను నూరింపం గనుఁగొప్ప ప్రేయఁ తప్పక చూచి మెత్తనయిన
చిత్తంబున. 394

శా. ఈకాంతాజనరత్న మెవ్వరి దొకో యీయాఁడురూపంబు ము
న్నేకల్పంబులయందుఁ గాన మజుఁ డీయింతిఁ సృజింపంగఁ దా
లేకుం బెల్ల నిజంబు వల్లభ నీలీలావళం జేరఁ గా
నేకాంతుండు గలండొ క్రీడలకు నా కీయింతి సిద్ధించునే. 395

వ. అని మతి యుం జెఱకువిలుతునిమెఱవడిఁ దరపిననెఱబిరుదు వెఱంగుపడం
దెఱవ దుఱమినతుఱుమువిగిసుడివదలి కదలి భుజముల మెడల నదరి చెదరిన

కురులు నొసలిమృగమదతిలకంపుటసలు మసల విసవిస నగుమొగము మెఱుం
గులు దశదిశలం బసలుకొలుపఁ జిఱుగవుమెఱియ నునుఁజెమటం దడంబడి
పులకరములు గులకరములుగొన హృదయానందకందంబగుకందుకంబు గరారవిం
దంబునం దమర్చి యక్కునం జేర్చి చెక్కున హత్తించి చుబుకంబు మోపి
చూచుకంబులం గదియించి నఖంబుల మీటుచు మెల్లమెల్లన గెల్లాడుకరకమ
లంబులఁ గనకమణివలయంబులు ఝణఝణ యనం గుచకలశంబు లొండొం
టి నొరయ నెడమఁ గుడిం దడంబడ గ్రమ్మన నెగురఁ జిమ్ముచు నెగురఁ జిమ్మి తన
కుఁ దానె కొన్ని చిన్నపన్నిదంబులు సేసికొని బత్తగునడుము బెడఁకి వడవడ
వడంక నతితిసరులు గలయంబడఁ దిరుగుచు తిరుగునెడఁ బెనఁకుపలుగొనఁ జెవు
లతొడవులరుచులు గటముల నటనములు సలుపఁ బవిరితిరిగి యొడియుచు నొడి
సి కెలంకుల జడియుచు జడిసి జడనుపడక వలుపనెలవు వదలి దిగంబడం గటి
స్థలంబునఁ గాంచీకనకమణికింకిణులు మొరయఁ జరణకటకమ్ములు గల్లుగల్లుమనం
గరకంకణమణిగణములు మెఱయ వెనుకొని యుఱికి పట్టుచుఁ బట్టి పుడమింబడ
వైచి పాటువెంటన మింటి కెగసి గెంటక కరంబునం గరంబు దిరం బయి పలు
మఱు నెగయ నడుచుచు నెగయునెడం దిగంబడుతఱిని నీలంపుమెఱుంగునిగ్గు
సోగపగ్గంబులవలలు వైచి రాఁ దిగిచినపగిది వెనుకొనంగ విలోకనజాలంబులు
నిగిడించుచు మగిడించుచుఁ గరలాఘవంబున నొకటి పది నూఱు వేయి సేసి
నేర్పులు వాటించుచు నరుణచరణకమలరుచుల నుదయశిఖరిశిఖరతరణికరణి
సేయుచు ముఖచంద్రచంద్రికలఁ జంద్రమండలంబులు గావించుచు నెడనెడ ను
రోజదుర్గనిర్గతచేలాంచలంబుఁ జక్క నొత్తుచుఁ గపోలఫలకాలోలఘర్మజఁబిం
దుబృందంబుల నఖాంకురంబుల నోసరించుచు నధరబింబారుణసంభ్రాంతసమా
గతరాజకీరంబులం జోపుచు ముఖసరోజపరిమళాసక్తమత్తమధుపంబుల నివా
రించుచు మందగమనాభ్యాసకుతూహలాయత్తమరాళయుగ్మంబులకుం దలం
గుచు విలాసవీక్షణానందితమయూరమిథునంబులకు నెడ గలుగుచుఁ బొదరిండ్ల
యాఱుములకుంబోక మలంగుచుఁ గరకిసలయాస్వాదకాముకకలకంఠ దంపతులకు
దూర మగుచుఁ దీఁగెయుయ్యెలల నూఁగుచు మాధవీమండపంబు లెక్కుచుఁ
గుసుమరేణుపటలంబులగుబ్బళ్లు వ్రాకుచు మకరందస్యందబిందుబృందంబు ను
త్తరించుచుఁ గృతకశైలంబుల నారోహించుచుఁ బల్లవపీఠంబులం బధిశ్రమం
బు వుచ్చుచు లతాసౌధభాగంబులఁ బొడసూపుచు నున్నతకేతకీస్తంభంబుల
నొరగుచుఁ బుష్పదళరచితవాతాయనంబులం దొంగిచూచుచుఁ గమలకాండపా
లికల నాలంబించుచుఁ జంపకదేహళిమధ్యంబుల నిలువంబడుచుఁ గదళికాప
త్రకవాటంబుల నుద్ఘాటించుచుఁ బరాగనిర్మితసాలభంజికానివహంబుల నా
దరించుచు మణికుట్టిమంబుల మురియుచుఁ జంద్రకాంతవేదికల నొలయుచు

రత్నపంజరశారికానినహంబులకుం జనువులు సెప్పుచుఁ గోరినక్రియం జూచు
చుఁ జూచినక్రియ మెచ్చుచు మెచ్చినక్రియ వెఱఁగుపడుచు వెఱఁగుపడినక్రియ
మఱచుచు మఱువక యేకాంతం బగునవ్వనాంతంబున ననంతవిభ్రమంబుల జగ
న్మోహిని యై విహరించుచు సున్నసమయంబున. 396

ఆ. వాలుఁగంటివాఁడివాలారుఁజూపుల, శూలి ధైర్య మెల్లఁ గోలుపోయి
తఱలి యెఱుక లేక మఱచె గుణంబుల, నాలి మఱచె నిజగణాలి మఱచె. 397

వ. అప్పుడు. 398

ఆ. ఎగుర వైచి పట్టి నెడలేమిఁ జే దప్పి, వ్రాలుబంతిఁ గొనఁగ వచ్చునెడను
బడఁతివలువ వీడి పడియె మారుతహతిఁ, జంద్రధరునిమనము సంచలింప. 399

మ. రుచిరాపాంగిని వస్త్రబంధనపరఁ రోమాంచవిభ్రాజితం
గుచభారానమితం గరద్వయపుటీగూఢీకృతాంగిం జల
త్కచబంధం గని మన్మథాతురత నాకంపించి శంభుండు ల
జ్జ చలింపం దనకాంత సూడఁ గదిసెం జంద్రాస్యకేల్దమ్మికిన్. 400

ఆ. పదము సేర వచ్చుఫాలాక్షుఁ బొడగని, చీర వీడి పడిన సిగ్గుతోడ
మగువ నగుచుఁ దరులమాటున డాఁగెను, వేల్పుజేఁడు నబల వెంటఁ బడియె.

మ. ప్రబలోద్యత్కరిణిం గరీంద్రుఁడు రమింపఁ వచ్చులీల శివుం
డబలా పోకుము పోకుమీ యనుచు డాయం బాఱి కౌఁగేలఁ ద
త్కబరీబంధము వట్టి సంభ్రమముతోఁ గౌఁగిళ్ల నోలార్చె నం
త బహిర్గిప్రక్రియ నెట్టకేనిఁ గదియం దద్బాహునిర్ముక్త యై 402

సీ. వీడి వెన్నున నాడువేణీభరంబుతో జఘనభారాగతశ్రాంతితోడ
మాయావధూటి యై మరలి చూచుచుఁ బాఱువిష్ణు నద్భుతకర్ము వెంటఁ దగిలి
యీశాను మరల జయించె మరుం డనఁ గరిణివె న్ననుకరికరణిఁ దోల్చి
కొండలు నేఱులుఁ గొలఁకులు వనములు దాఁటి శంభుఁడు సనం దన్మహత్తు

తే. నిర్మలానోఘవీర్యంబు నేలమీఁదఁ, బడినచోఁ బెల్ల వెండియుఁ బ్రౌఁడియయ్యె
ధరణివీర్యంబువడఁదన్నుఁదా నెఱింగి, దేవమాయాజడత్వంబు దెలిసె హరుఁడు.

క. జగదాత్మకుఁ డగుశంభుఁడు, మగిడెను హరి నెఱిఁగి తనదుమాహాత్మ్యమునఁ
విగతత్రపుఁ డై నిలిచెను, మగువతనం బుడిగి హరియు మగవాఁ డయ్యెన్. 404

ఆ. కాము గెలువవచ్చుఁ గాలారి గావచ్చు, మృత్యుజయము గలిగి మెలయువచ్చు
నాఁడువారిచూపుటంపఱి గెలువంగ, వశము గాదు త్రిపురవైరి కైన. 405

వ. ఇట్లు పురుషాకారంబు వహించినహరి హరున కిట్లనియె. 406

సీ. నిఖిలదేవో త్తమ నీ వొక్కరుఁడు దక్క నెవ్వఁడు నామాయ నెఱుఁగనేర్చు
మానిని యైననామాయచే మునుఁగక ధృతిమోహితుండ వై తెలిసి తీవు
కాలరూపంబునఁ గాలంబుతోడ నాయందును నీమాయ యధివసించు

నీమాయ నన్ను జయింప నేరదు నిజ మక్కృతాత్తులకు నెల్ల ననుపలభ్య

తే. మిపుడు నీ నిష్ఠ పెంపున నెఱిఁగి తనుచు, సత్కరించిన సఖ్యంబు సాల నెఱపి
దక్షతనయగణంబులుఁ దన్నుఁ గొలువ, భవుఁడువిచ్చేసెఁదగనిజభవనమునకు.407

శా. పారావారముఁ ద్రచ్చుచో గిరిసముద్యద్ధార మై కచ్ఛపా
కారుం డై నరమేశువ క్త్రనము నాకర్ణింపఁ గీ ర్తింప సం
సారాంభోనిధిలో ముసుంగుపుజనుల్ సంశ్రేయముం బొంది వి
స్తారోదారసుఖంబుఁ జెందుదురు తథ్యం బెంతయున్ భూవరా. 403

ము. ఎలమిఁ దైత్యుల నాఁడురూపమున మోహింపించి పీయూషముం
జలితాపన్నులకున్ సురోత్తములకుం జక్కఁ విభాగించి ని
ర్మలకేఖల్ విలసిల్లు శ్రీసతినిఁ దన్మాయావధూరూపముం
దలఁతున్ మ్రొక్కుదు నాత్మలోన దురితధ్వాంతార్కరూపంబుగన్. 409

వ. అని చెప్పి శుకుం డిట్లనియె. 410

తే. నరవరాధీశ యిప్పుడు నడుచు చున్న,వాఁడు సప్తమమనువు వైవస్వతుండు
శ్రాద్ధదేవుం డనం దగు జనవరేణ్య, పదురు నందను లతనికిఁ బ్రకటబలులు. 411

వ. వార లిక్ష్వాకుండును నభగుండును ధృష్ణుండును శర్యాతియు నరిష్యంతుండును
నాభాగుండును దిష్టుండును గరూశకుండును బృషధ్రుండును వసుమంతుండును
ననువారు పదుగురు రాజులు పుగందరుం డనువాఁ డింద్రుం డాదిత్యమరుదశ్వి
వసురుద్రసంజ్ఞలు గలహారు దేవతలు గౌతమకశ్యపాత్రివిశ్వామిత్రజమదగ్నిభర
ద్వాజ వసిష్ఠు లనువారు సప్తర్షు లయి యున్నవా రందుఁ గశ్యపున కదితిగర్భం
బున విష్ణుండు వామనరూపుం డై జనియించి యింద్రావరజుం డయ్యె నిప్పు
డేడుమన్వంతరంబులు సెప్పంబడియె రాఁ గలమన్వంతరంబులును శ్రీహరిప రా
క్రమంబునుం జెప్పెద దత్తావధానుండ వై వినుమని శుకుం డిట్లనియె. 412

సీ. జననాథ సంజ్ఞయు ఛాయయు ననువారు గల రర్కునకు విశ్వకర్మతనయ
లిరువురు వల్లభ లిట మున్న చెప్పితిఁ బరఁగుఁ దృతీయయు బడబ యనఁగ
సంజ్ఞకు యముఁడును శ్రాద్ధదేవుండును యమునయుఁ బుట్టిరి హర్ష మెసఁగ
ఛాయకుఁ దపతియు సావర్ణి యును శనైశ్చరుఁడును గలిగిరి సంవరణుఁడు

తే. దపతి నాలిఁగఁ గైకొనెఁ దా వరించి, యశ్వియుగళంబు బడబకు నవతరించె
వచ్చు నష్టమవసువు సావర్ణి వాఁడు, తపము సేయుచు నున్నాఁడు ధరణినాథ.

క. ఒఁపరి సూచిన వెండియు, నొకపరి సూడంగ లేక యుండుసిరులకై
యొకనొకనిచేటు వేళకు, నొకఁ డొక్కఁడు మనుపుఁ గాచి యుండు నరేంద్రా.

వ. సూర్యసావర్ణిమన్వంతరంబున సతనితనయులు నిర్మోహవిరజస్కాదులు రాజు
లును సుతపోవిరజోమృతప్రభు లనువారు దేవతలును గాఁ గలరు గాలవుండును
దీప్తిమంతుండును బరశురాముండును ద్రోణపుత్రుం డగునశ్వత్థామయుఁ

గృపుండును మజ్జనకుం డగుబాదరాయణుండును ఋశ్యశృంగుండును సప్తర్షులయ్యెదరు వార లిప్పుడు దమతమయోగబలంబుల నిజాశ్రమమండలంబులం జరియించు చున్నవారు విరోచనానందనుం డగుబలి యింద్రుం డయ్యెడు నని చెప్పి శుకుం డిట్లనియె. 415

సీ. బలి ముప్పు నాకంబు బలిమిమ్మే జేకొన్నవానను డై హరి వచ్చి వేడఁ
బాదత్రయం బిచ్చి భగవన్ని బద్ధుఁ డై సురసుందిరముకంటె సుభగ మైన
సుతలలోకంబున సుస్థితి నున్నాఁడు వెత లేక యట మీఁద వేదగుహికి
నాసరస్వతికిఁ దా నట సార్వభౌముండు నాఁ బ్రభు వయి హరి నాకవిభునిఁ
ఆ. బదవిహీనుఁ జేసి బలిఁ దెచ్చి నిలుపును, బలియు నిర్జరేంద్రపదము నొందు
నింద్రపదము హరికి నిచ్చినకతమున, దానఫలము సెడదు ధరణినాథ. 416

వ. అట మీఁదటికాలంబున వరుణనందనుం డగుదక్షసావర్ణి తొమ్మిదవమను వయ్యెడు నతనికొడుకులు ధృతకేతుదీప్తకేతుప్రముఖులు రాజులును బరమరీచిగర్దాదులు నిర్జరులును నద్భుతుం డనువాఁ డింద్రుండును ద్యుతిమత్ప్రభృతు లగువారలు ఋషులును నయ్యెద రందు. 417

ఆ. దనుజహరణుఁ డంబుధార కాయుష్మంతు,నకు జనించి రక్షణంబు సేయ
మూఁడులోకములను మోదంబుతో నేలు, నద్భుతాఖ్య నొప్పు నమరవిభుఁడు.

వ. మఱియు నుపశ్లోకసుతుం డగుబ్రహ్మసావర్ణి దశమమను వయ్యెడిఁ దత్పుత్రులు భూరిషేణాదులు భూపతులును హవిష్మత్ప్రముఖులు మునులును శంభుం డనువాఁ డింద్రుండును విబుధాద్యులు నిర్జరులును నయ్యెద రందు. 419

ఆ. విశ్వసృజునియింట విభుఁడు వసూఁకి, సంభవించు నంశసహితుఁ డసుచుఁ
జెలిమి శంభుతోడఁ జేయు విష్వక్సేను, డనఁగ జగముఁ గాచు ననఘనాథ.

వ. మఱియుం దదాగమిష్యత్కాలంబున ధర్మసావర్ణి పదునొకండవమను వయ్యెడి మనుతనూజులు సత్యధర్మాదులు పదుండ్రు ధరణిపతులును వివాంగమకామగమన నిర్వాణరుచు లనువారు సురలును వైధృతుం డనువాఁ డింద్రుండును నరుణాదులు ఋషులును నయ్యెద రందు. 421

ఆ. అంబుజాతనేత్రుఁ డాసూర్యసూనుఁ డై, ధర్మసేతు వనఁగఁ దగ జనించి
వైభవాఢ్యుఁ డగుచు వైధృతుఁ డలరంగఁ,గరుణఁ ద్రిజగములను గావఁగలఁడు.

వ. మఱియుఁ దద్భవిష్యత్సుయంబున భద్రసావర్ణి పండ్రెండవమను వయ్యెడి నతనినందనులు దేవవదుపదేవదేవ జ్యేష్ఠాదులు వసుధాధిపతులును ఋతుధాముం డనువాఁ డింద్రుండును హరితాదులు వేల్పులును దపోమూర్తితపాగ్నిధ్రగాదులు ఋషులును నయ్యెద రందు. 423

ఆ. జలజలోచనుండు సత్యతపస్సూనృత,సకు సంభవించుఁ దనయుఁ డగుచు
ధరణిఁ గాచు నంచితస్వధామాఖ్యుఁ డై, మనువు సంతసింప మానవేంద్ర.

వ. మఱియుం దదేష్యత్కాలంబున నాత్మవంతుం డగుదేవసావర్ణి పదుమూఁడవ మను వయ్యెడి మనుకుమారకులు చిత్రసేనవిచిత్రాదులు జగతీనాయకులును సుకర్మసుత్రామసంజ్ఞలు గలవారు బృందారకులును దివస్పతి యనువాఁ డిం ద్రుండును నిర్మోహతత్త్వదర్శాదులు ఋషులును నయ్యెద రందు. 425

ఆ. ధరణి దేవహోత్ర దయితకు బృహతికి, యోగవిభుఁడు నాఁగ నుద్భవించి
వనజనేత్రుఁ డాదివస్పతి కెంతయు, సౌఖ్య మాచరించు జగతినాథ. 426

వ. మఱియు నట వచ్చుకాలంబున నింద్రసావర్ణి పదునాలవమను వయ్యెడి మనునం దనులు గంభీరవస్వాదులు రాజులును బవిత్రచాక్షుషు లనువారు దేవగణం బులును శుచి యనువాఁ డింద్రుండును నగ్ని బాహుశుచిశుక్రమాగధాదులు ఋషులును నయ్యెద రందు. 427

తే. తనర సత్రాయణునకు వితాసయందు, భవము నొందెడిహరిబృహద్భానుఁ డనఁగ
విస్తరించుఁ గ్రియాతంతువిసరములను, నాకవాసులు ముద మంద నరవరేణ్య.

క. జగతీశ త్రికాలములను, బొగ డొందుమనుప్రకారములు సెప్పఁబడెం
దగఁ బదునలువురుమనువులుఁ, దెగయుగములువేయు నడన దివ మజున కగున్.

వ. అనినఁ బరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 430

ఆ. ఈపదంబు లందు నీమనుప్రముఖుల, నెవ్వ రనుచు వార లేమికతన
నధికవిభవు లైరి హరి యేల జనియించె, నెఱుఁగఁ బలుకు నాకు నిద్ధచరిత. 431

వ. అనినం బాదరాశర్యకుమారుం డిట్లనియె. 432

సీ. మనువులు మునులును మనుసుతు లింద్రులు నమరులు హరియాజ్ఞ నడఁగువార
యజ్ఞాదు లందఱు హరిపౌరుషాకృతు లామనువులు దత్సహాయశక్తి
జగముల నడపుదు రొగి నాల్గుయుగములకడపటఁ గాలసంగ్రస్త మైన
నిగమచయంబును నిజతపోబలముల మగఁ గాంతురు ఋషినరులు దొంటి

తే. పగిది ధర్మంబు నాలుగుపాదములును, గలిగి వర్తిల్లు మనువులు గనులనేత్ర
నాజ్ఞఁ దిరుగుదు రేలుదు రవనిపతులు, జగతి భాసించి తమతెమసమయములను.

వ. మఱియుం బ్రాప్తు లయినవారల నింద్రపదంబులను బహుప్రకారంబుల దేవ పదంబులను హరి ప్రతిష్ఠించు చుండు వారలు విహితకర్మంబుల జగత్త్రయం బునుం బరిపాలింతురు లోకంబులు సుసృష్టు లై యుండు. 434

సీ. యోగీశరూపుఁడై యోగంబుఁ జూపుచు మాయిరూపమునఁ గర్మంబు దాల్చు
సర్గంబు నేయుఁ బ్రజాపతిరూపుఁ డై యింద్రుఁ డై దైత్యుల నేపడంచు
జ్ఞానంబు నెఱిఁగించుఁ జతురసిద్ధాకృతిఁ గాలరూపమునఁ బాకంబు నేయు
నానావిధము లైననామరూపంబులఁ గర్మలోచనులకుఁ గానఁబడఁడు

ఆ. చనినరూపములను జనురూపముల నింకఁ, జనఁగ నున్నరూపచయము నతఁడు
వివిధుఁ డై యనేకవృత్తుల వెలిఁగించు, విష్ణుఁ డవ్యయుండు విమలచరిత. 435

వామనచరిత్రకథాప్రారంభము.

వ. అనిన భూవరుం డిట్లనియె. 436

మ. బలి నంభోరుహనేత్రుఁ డేమిటికి నై పాదత్రయిఁ వేఁడె ని
శ్చలుఁడుం బూర్ణుఁడు లబ్ధకాముఁడు రమాసంపన్నుఁ డై తాఁ బర
స్థలికిఁ దీనునిమాడ్కి నేల చనియెం ద ప్పేమియుఁ లేక ని
ష్కలుషఁ బంధన మేల చేసెను వినం గౌతూహాలం బయ్యెడిన్. 437

వ. అనిన శుకుం డిట్లనియె. 438

సీ. పురుహూతుచే నొచ్చి పోయి భార్గవులచే బలి యెట్టకేలకు బ్రదికి వారి
చిత్తంబు రాఁ గొల్చి శిష్యుఁ డై వర్తింప వారు నాతనిభక్తినలన మెచ్చి
విశ్వజిద్యాగంబు విధితోడఁ జేయింప భవ్యకాంచనపట్టబద్ధరథము
వరుఁవాజులఁ బోలుహరులఁ గంఠీరవధ్వజము మహావిస్ఫూర్జనువుఁ బూర్ణ
తే. తూణయుగళంబుఁ గవచంబుఁదొలుతహోమ, పావకుండిచ్చెనమ్లానపద్మమాలఁ
గలుషహరుఁ డగుతనతాత కరుణ నొసఁగె, సోమసంకాశశంఖంబుశుక్రుఁడిచ్చె. 440

వ. ఇవ్విధంబున. 441

క. పాణియు రథియుఁ గృపాణీయుఁ, దూణియు ధన్వియును స్రగ్వితురగియు దేహ
త్రాణియు ధిక్కృతవిషత, ప్రాణియు మణికనకవలయపాణియు నగుచున్. 441

మ. బలుదానంబుల విప్రులం దనిపి తద్భద్రోక్తులం బొంది పె
ద్దలకుఁ మ్రొక్కి విశిష్టదేవతల నంతర్భక్తిఁ బూజించి ని
ర్మలుఁ బ్రహ్లాదునిఁ జేరి నమ్రశిరుఁడై రాజద్రథారూఢుఁ డై
వెలిఁగెఁ దానవభర్త శైలశిఖరోద్వేల్లద్దవాగ్ని ప్రభన్. 442

క. దండితమృత్యుకృతాంతులు, ఖండితసుసిద్ధసాధ్యగంధర్వాదుల్
పిండితదిశు లమరాహిత, దండాధీశ్వరులు సములు దన్నుం గొలువన్. 443

క. చూపులు గగనము మ్రింగుచు, నేపున దివి భువియు నాత లీతల సేయఁ
రూపించుచు దనుజేంద్రుఁడు, ప్రాపించెను దివిజనగరపథము నరేంద్రా. 444

వ. ఇట్లు బలవంతుం డగుబలి సురేంద్రుని సాధింప సమకట్టి దండగమనంబులు సేసి
నిడుదపయనంబులం జని చని. 445

మ. కనియెం బుణ్యజనౌకముఁ విగతరోగస్వప్నపీడాన్నళా
దనసంశోకముఁ బుష్పపల్లవఫలోద్దామద్రుమానీకముఁ
స్వనితోద్భూతపతాకముం బ్రవిచరద్వైమానికానీకముఁ
ఘనగంగాసలిలైకముఁ మఘువయుక్తశ్రీకముఁ నాకమున్. 446

వ. కని రక్కసులతోడు వెక్కసంబై చాల్పు గలవేల్పులనెలవు దటీయం జొచ్చి
చెచ్చెర ముందటికిం జని చని ముందట నెడపడక మొనమోసి యిగురుచు చిగురు
తలిరాకుజొంపంబు నన మొగుడు మొగ్గ యరవిరి నెఱిరి గుత్తి పిందె పూఁప

దోరగాయ పండు గెలకతంబుల వ్రేగులాగలేకమూగి వీగివ్రేక లగుమ్రాఁ
కులప్రోకలకుఁ బేఁట లగుపెందోఁటలును దోఁటలగాటంబులై నివ్వటిల్లుచువ్వం
పుగ్రొవ్వీరులకుఁ గవలు నివ్వక కసిమసలు గలిగి మునరి కొసరి పూని పోని
తేనియ లాని విసరు గలిగి మసరు కవిసి క్రొవ్వి రిమ్మగొని జుమ్మజుమ్మనుచు జం
జాటించు తేఁటిదాఁటులును దాఁటువడక నాఁటుకొని కూడి జోడువీడక కొమ్మా
పులకమ్మనికొమ్మల నిమ్ముల మునరి పసిమి గలకిసలయమ్ములువొసంగ మెసంగి కీరు
పడక కసరు సెడి బిట్టుట్టిడితనంబు లలమి మించికరాళించుకోయిలల మొత్తంబు
లును మొత్తంబులై చిత్తంబులు మత్తంబులుగఁ దత్తఱంబునం దియ్యనిపండ్లు
కుఁ గయ్యంబులు సేసి చయ్యన నేసరేఁగి బేసంబులు గాసంబులు గొని వాసి
కెక్కి పలుబాస లాడుచు బహుప్రకారంబు లగుకీరంబులును గీరంబులకు సరి
గడచి మింట నంట నెగసి పెట్టలం బట్టి చీకి యిట్టట్టుఁ జనక నెట్టుకొని సెలవుల
వ్రాలుచు నింపుగలరవమ్ములు గలుగుకలరవమ్ములును గలరవమ్ములలరం దొలంకుల
కొలంకులకెలంకులఁ గడంకలం బ్రియల నిడుకొని క్రమ్మి దొమ్మిసేసి యెలదమ్మి
తూఁడుల వాఁడు లగుచంచువులం జించి మెక్కి చొక్కి మిక్కిలి కలఁకలం బడుచు
నలబలంబులు సేయుకలహంసంబులును హంసరుచిజనితవికసనముల వికవిక
నగుచుం బస గలిగి మిసమిస మెఱచుపసిఁడికెందమ్ము లిందిరాసుందికమ్ములచంద
మ్ములుగ నందమ్ము లగుకొలంకులును కొలంకులకరళ్లఁ దడిసి వడవడ వడంకుచు
నల్లిబిల్లులు గొని సాఁగినతీఁగెయండ్లకండ్ల యాఁటములం దోరములు సెడి పలు
విరు కమ్మనలపుల్లవ్రేఁగునం దూఁగి శోక యాఁడిగిలఁ బడుగాడ్పులును గాడ్పుల
వలన నెగసి గగనమున విసి పలుఁన్నెలం జెన్నగు మేలుకట్టుబుట్టగబుల తెఱం
గున దట్టంబులయినకుసుమపరాగంబులు బరాగంబుల పరాగంబు లగువాఁగు
వ్రంతలచెంతల గుంపులుగొని గజీ జొంపంబులలంపులు దిని మంపులుగొని
పెల్లునెమ్మల వెట్టుచు నొదుఁగులపొదుగులు గదల వాడలవాడలజాడలంజరుగు
లిడుదూడలక్రీడలవేడుకలం గూడుకొని యిండ్లవాకిండ్లకుంజేరి పాములకోరికల
కనుసాకిక లగుచు నమృతంబు గురియుకామధేనువులును గామధేనువులకు
నిలువనీడ లగుచు నడిగినజనమ్ములకు ధనమ్ములు ఘనమ్ముగఁ బుడమికల్పతరు
లును గల్పతరువులపల్లవమంజరులఁ గుంజరులకు విఱిచియిచ్చుచు మచ్చికలకిలిమి
నిచ్చమెచ్చుచుఁ గృతకగిరులచటులసిరులనడరపడఁతులనడలకు గురవు లగుచు
మెఱయుమురువుల నొత్తరించుమత్తేభంబులును నిభంబులసరస నొరసికొని
వరుసఁ బరుసదము లెడలి సుకరము లగుమకరతోరణస్తంభంబులును తోర
ణస్తంభంబులచేరువ నిలిచి చెఱకువిలుతుం డొఱవెతికిన బెడిదము లగునవ
కంపు మెఱుఁగుంజిగురుటడిదముల తెఱంగున నిలుకడసంపదలు గలుగుశంపల
సొంపునం గరచరణాదిశాఖలు గలచంద్రరేఖలపోడిమిని వాహినిగలమోహినీ

విద్యల గ్రద్దనఁజూపులకుం దీపు లొదవించుచు మర్కటర్కబుసళంబు లరయు
యళంబులు గలిగి యనూనంబు లగువిమానంబు లెక్కి చచ్చినచ్చినసచ్చరిత్ర్ర
లకు జెచ్చెర నెదురుచని తూకొని తోకొనిపోపురంభాకుభికుంభకుచలకల
కలంబులును గలహంసకారండకోకసారసబృందసుందరసుందరియు నిందీవరా
రవిందసంద రిందిందిరయు నభంగయు సభంగయు నగంగ నింగికిం బొంగె
నో యని మిగుల దిగులుపడఁ బొగడ్తల కెక్కినయగడ్తలును నగడ్తలమిన్నేటి
తేటనీటనీటులీనుపాటిపూటిచల్లులాటల మేటికూటువలు గొనుచు నేచిఁ ఖేచర
కన్యకావారంబులును వారవనితాసుపూజితవిరాజిత దేహళీపాటనంబు లగుగో
పురకనకకవాటంబులును గవాటవేదికాఘటితమణిగణకిరణోదారంబు లగునిం
ద్రనీలస్తంభగంభీరతలును గంభీర వికచకమలరాగ పాలికామూలికావారంబు
లగు చతుర్ద్వారంబులును ద్వారదేశంబులచావిళ్లం గావళ్లండి ప్రోద్దు వోక
రక్కసుల వేల్పులు కయ్యంబులు నెయ్యంబులం జెప్పికొను చున్నయస్త్రశస్త్ర్ర
ధారులు శూరులు నయినమహాద్వారపాలకవీరులును వీరసజలధివేలోచా
రంబు లయి శుద్ధస్ఫటికబద్ధప్రహోత్తారంబు లగునోపానసుభగాకారంబులను
సుభగాకారప్రదీప్రంబు లగు ద్రనీలరజతప్రంబులును వప్రోపరివజ్రకుడ్య్ర
శిరోభాగచంద్రకాంతతరుణహిమకరకిరణముఖరంబులగుసాలశిఖరంబులును శిఖర
స్తోమధామనిక్రుత్తతారకంబులును దారతారమణిశిలాతోరంబు లగుచు మిగుల
గరత యగునగరిసిరి మీఁది నమరుమొగులు వొడగని నిలుకడలకు నలువ
నడిగికొని పడసినపసిఁడితెరలవలుఁగుల బెడంగునం దోరంబు లగుప్రాకారంబులును
బ్రాకారకాంచనాంచితయుద్ధసన్నద్ధమహాఖర్వగంధర్వవాహినీపాలకంబు లగుమ
రకతాట్టాలకంబులును నట్టూలకోత్తుంగవజ్రమయస్తంభోదంచనంబులును బర
భటప్రాణవంచనంబులు సనుదంచనంబులు నగుదంచనంబులును దంచనం
బులతుదలు రథంబులయిరుసులు నొరసికొనం గోటయీవలియీవలితివియని
దివియలకరణి రుచిరము లగుచుఁ బచరించునహిమకరహిమకరమండలంబు
లును హిమకరమండలంబు నిద్దంపుటద్దం బని మూఁగి తొంగిచూచుచు కళికఫల
కంబులఁ గులకములు గొనునలకములం దరపి తిలకములందెజిఁగుపజుచుకొను
సమయముల వెనుక నొడిఁగి కదిసి ముకురంబులం బ్రతిఫలితు లైనపతు లితర
సతులరతుల కసమతు లని కనుఁగి మరలి నీడ తలంగినం గలంగి చని కాం
తులు వొలయ నలయుముగుదలకు నేకాంతంబులై గగనసముత్సేధంబు లైన
రాజసౌధంబులును సౌధంబులసీమలమీఁది యింపుసరులతోడి నిబ్బరపుగుబ్బ
చన్నులచెన్నులం బ్రక్కలం జొక్కలపదుపు లుండ మండితసౌధశిఖరంబు
లకు శృంగారంబు లయినభృంగారంబులును భృంగారశయనజాలక డోలి
కానిశ్రేణికాదివిశేషరమ్యంబు లైనహర్మ్యంబులును హర్మ్యకనగవాతరంధ్ర

నిర్గతకర్పూరకుంకుమాగురుధూపధూమంబులను ధూమంబులు జీమూతస్తో
మంబు లని ప్రేక్షంబు లుబ్బ గొబ్బునం డబ్బాటు పబ్బంబు లబ్బె నని మరులు
గొని పురులవన్నియసిరులుసరులుగొనం గుటవిటపములఁ దటపెటనటించుచుఁ
బలుకులువిరిసి కికురువొడుచు వలతేనిమఱువు జదువులటీక లనుఁ గేక లిడునెమి
ళ్లును నెమిళ్లపురులనారలు నారు లగురతనఁపువిండ్లనినదము లనుతలంపులం
దోఁకలు జడిసి వీఁకలు మెఱసి మూఁకలు గొని దివి కెగరి రవికిం గవిసినరాహు
వుక్రియం దివిఁ దడంబడుపడగలును బడగలును గొడుగులును దమకు
నాలంబులకు నడియాలంబులుగఁ ధోరంబు లైనసారంబుల బీరంబులు మెఱసి
బెబ్బులుల గబ్బునం గరులసిరుల సింగంబులభంగుల శరభంబులరభసంబుల
ధూమకేతువులరీతుల వైరిం జీరికిం గొనక శంక లుడిగి అంకె లిడుచు లంకె లై
లెక్కకు మిక్కిలి యగుచు రక్కసులచక్కటి యెక్కటికయ్యముల దయ్యము
లెఱుంగం దిరుగువీరభటకదంబంబులును గదంబకరవాలశూలాదుల మెఱుం
గులు మెఱపులతెఱంగుల దిశలచెఱంగులం దుఱంగలింప నేమినినదంబులు
దరము లగునుఱుములుగ నడ మొగిళ్లు పెల్లుగం బ్రవర్షితరథికమనోరథంబు లగు
రథంబులగమనులును గములు గొని గమనవేగములవలన హరిహారుల నగి గాలిం
జాలిం బడం గేలికొని ఘనంబు లగుమనంబులం దెగడి నెగడుసురంగంబు లగు
తురంగంబులును రంగదుత్తుంగవిశదమదకలకరటికటతటజనిత మదసలిలకణగణవి
గళితదశశతనయనభుజసరళమిళితలలితనిఖలదిగధిపతి శుభకరకరకనకకటకఘటిత
మణిసముదయసముదిత రేణువర్దుర్గమంబు లయిననిర్వక్రమార్గంబులును మార్గ
స్థలోపరిగతాగతశతశతాయుతానేక గణనాతీతరోహణాచలతటవిరాజమానం
బు లగువిమానంబులును విమానవిహరమాణసుందరీసందోహసంవాదిత
భూరిభేరీవీణాపణవమృదంగకాహళశంఖాదివాదనానూనగానసాహిత్య నృత్యవి
శేషంబులును విశేషరత్నసంఘటితశృంగారశృంగాటక వాటికాదేహదేహళీప్ర
దీపంబులును దివాయమానమానితసభామండప ఖచిత రుచిరచింతారతంబులు
నుం గలిగి రత్నాకరంబునుం బోలె ననిమిషకౌశికవాహినీవిశ్రుతం బయి శ్రుతి
వాక్యంబునుం బోలె నల్పషసువర్ణప్రభూతం బయి భూతపతికంఠంబునుం
బోలె భోగిరాజకాంతం బయి కాంతాస్తనంబునుం బోలె సువృత్తం బయి
వృత్తజాతంబునుం బోలె సదాగురులఘునియమాభిరామం బయి రామచం
ద్రునితేజంబునుం బోలె ఖరదూషణాదిదోషావరానుపలబ్ధం బయి లబ్ధవర్ణచరి
త్రంబునుంబోలె నమలాంతరంగదీప్తమానంబయి మానధనునినడనడియునుం
బోలె సన్నార్గభాతి సుందరంబయి సుందరోద్యానంబునుం బోలె రంభాంచితో
రుపున్నాగం బయి పున్నాంగంబునుం బోలె సురభిసుమనోవిశేషం బయి
కేసాహిమస్తంభునుంబోలె సున్నతస్థిమావిశారదంబయి శారదసముదయరుచి

నుంబోలె ధవళజీమూతప్రకాశితం బయి సితేతరాజినదానంబునుంబోలె సరస
తిలోత్తమం బై యుత్తరుపురుషవచనంబునుంబోలె ననేకసుధారసప్రవ్షంబై
వర్షాదిమునుంబోలె నుల్లసదింద్రగోపం బయి గోపతిమూర్ధపురంబునుంబోలె
విచిత్రురార్ణాలంకృతం బయి కృతార్థం బయినయమురావ నామనగరంబు
సేకం జని కోటచుట్టునుం బట్టు గలుగ బలంబులఁ జలంబున విడియం బంచి
పాంచి మార్గంబు లెల్ల నరికట్టుకొని యేమఱక యుండె నంత. 447

క. మాయరు నగవులకును గను, మాయరు కాలంబుకతన ముదియరు ఖలులక్
డాయరు పుణ్యజనంబులఁ, బాయరు సురరాజువీటిప్రమదాఁడనముల్. 448

వ. అప్పుడు. 449

క. దుర్భరదానవశంఖా, విర్భూతధ్వనులు నిండి విబుధేంద్రవధూ
గర్భములు వగిలి లోఁగలి, యర్భకతతు లావు రసుచు నాక్రోశించెన్. 450

వ. అంత 451

సీ. బలి వచ్చి విడియుట బలభేది వీక్షించి గట్టిగాఁ గోటకుఁ గాపు వెట్టి
దేవవీరులుఁ దాను దేవతామంత్రిని రప్పించి సురవైరిరాకఁ జెప్పి
ప్రళయానలునిభంగి భాసిల్లు చున్నాఁడు ఘోరరాక్షసులను గూడినాఁడు
మన కోడి చని నేఁడు మరల వీఁ డేతెంచె నేతపంబున వీని కింత వచ్చె
ఆ. నీదురాత్మకునకు నెవ్వఁడు దోడయ్యె, నింక వీని గెల్వ నేది త్రోవ
యేమి సేయువార మెక్కడిమగఁటిమి, నెదురు మోహరింప నెవ్వఁ డోపు.

క. మ్రింగెడు నాకాశంబును, బొంగెడు నమరాద్రికంటెఁ బొడ వై వీఁడుం
మ్రింగెడుఁ గాలాంతకు క్రియ, భంగించును మరలఁ బడ్డఁ బంకజగర్భున్. 453

క. ఈ రాదు రాజ్య మెల్లను, బోరాదు రణంబు సేయఁ బోయితి మేనిన్
రా రాదు దనుజచేతను, జా రా దిట మీఁద నేమిజాడ మహాత్మా. 454

వ. అనిన సురరాజునకు నాచార్యుం డిట్లనియె. 455

సీ. వినవయ్య దేవేంద్ర వీనికిఁ జంద బ్రహ్మవాదులు భృగుప్రవరు లర్థి
నిచ్చిరి రాక్షసునెదురను నిలువంగ హరి యీశ్వరుఁడు దక్క నన్యజనులు
నీవును నీసముల్ నీకంటెనధికులుఁ జాలరు రాజ్యంబు సాలు నీకు
విడిచి పోవుట నీతి విబుధనివాసంబు విడుతులు నలఁగెడువేళ సూచి
తే. మరలి మఱునాఁడు వచ్చుట మానుతంబు, నిప్రబలమున వీనికిఁ బృద్ధి వచ్చె
వారిఁ గైకొన కిటమీఁద వాఁడి నెడును, దలఁగుమందాకరిపుపేఁ దడవవలదు.

క. పరు గెలున వలయు నొండెను,సరి పోరఁగ వలయు నొండెఁ జా వలె నొండెన్
సరిగెలుపు కృతియు దొరకమి, పరసంబుగ మున్న తోలఁగి చనవలె నొండెన్.

వ. అనినఁ గార్యకాలప్రదర్శి యగుబృహస్పతివచనంబులు విని కామరూపు లై దివి
జులు త్రివిష్టపంబు విడిచి తమతమ పొందుపట్లకుం జనరి బలియునుర బ్రతిభట

వినర్జిత యగుదేవథాని నధిష్ఠించి జగత్త్రయంబునుం దనవశంబు సేసికొని విశ్వ
విజయుం డై పెద్దకాలంబు రాజ్యంబు సేయు చుండె శిష్యసత్సలు లగుభృగ్వా
దు లతనిచేత శతాశ్వమేథంబులు నేయించిరి తత్కాలంబున 458

కా. అర్థుల్ వేడరు దాతలుం జెడరు సర్వారంభముల్ పండుఁ బ్ర
త్యర్థుల్ లేరు మహోత్సవంబులను దేవాగారముల్ వొల్చుఁ బూ
ర్ణార్థుల్ విపులు వర్షముల్ గురియఁ గాలార్ద్రంబు లై థాత్రిక
స్థార్థం బయ్యె వసుంధరాత్వ మసురేంద్రాధీశురాజ్యంబునన్. 459

వ. అంత. 460

సీ తనతనూజులప్రోలు దనుజులు గొనుటయు వేల్పులెల్లను డాఁగ వెడలుటయును
భావించి సురమాత పరితాపమునఁ బొంది వగ నసనాథాకృతి వనరు చుండ
నాయమ్మ కెఁ మిటి యగుశిష్యసబ్రహ్మ ణుతి యొనరాఁడు సమాధి మూని
తనకుటుంబిని యున్న థామంబునకు నేఁగి నాతిచే నిహితార్చనములు వడసి

ఆ. వంది వ్రాలి కుంది వాడినయిల్లాలి, వదనవారిజంబువడువుఁజూచి
చేరఁ దిగిచి మగువచిబుకంబు పుమకుచు, వారిజాక్షి యేల వగచె దనుచు. 461

వ. అమ్మహాత్ముం డిట్లనియె. 462

మ తెఱవా ప్రులు పూర్ణులే చెలఁగునే దేవార్చనాచారముల్
తఱితో వేలుతురే గృహస్థులు సుతుల్ ధర్మానుసంథానులే
నెఱి నభ్యాగతకోటి కన్న మిడుదే నీరంబునుం బోయుదే
మఱి లే కర్థుల దాసులక్ సుజనులక్ మన్నింపుదే పైదలీ. 463

ఆ. అన్న మైనఁ దక్ర మైనఁ దోయం బైన, శాక మైనఁ దనకు జగుకొలఁది
నతిథిజనుల కడ్డ మాడక యిడరేని, లేమ వారు గలిగి లేనివారు. 464

వ. మఱియు. 465

ఆ నెలఁత విష్ణునకును నిఖలదేవాత్మున, కాననంబు శిఖియు నమనిసురులు
వారు దనియఁ దనియు వనజాతలోచనుఁ, డతఁడు దనియ జగములన్ని దనియు.

క. బిడ్డలు వెఱతురె నీ కఱి, గొడ్డంబులు సేయ కెల్లకోడంబ్రసు మా
యొడ్డారింపక వడతురె, యెడ్డము గాకున్న దేమృగేక్షణ యింటన్. 467

వ. అని పలికినం బతికి సతి యిట్లనియె 468

ఉ. ప్రేరు యొకింత లేక దితిబిడ్డలు బిడ్డలబిడ్డలుఁ మవా
భీసుబలాఢ్యులై తనదుబిడ్డల నందఱిఁ దోలి సాహసా
క్రామితవైరు లయ్యు నమరావతి నేలుచు నున్నవారు నీ
కేమని విన్నవింతు హృదయేశ్వర మేలు దలంచి చూడవే. 469

క. అక్కా చెల్లెం డ్రయ్యను, దక్కరు నాతోడిపోరు దానుక దితియుక్
రక్కసులు సురల మొత్తఁగ, నక్కట వల దనదు చూచు నౌనౌ ననుచున్.

సీ. ఎండక న్నెఱుంగనియిం ద్రుగియిల్లాలు పలుపంచలను జాలిఁ బడియె నేఁడు
త్రిభువనసామ్రాజ్యవిభవంబుఁ గోలోవాయి దేవేంద్రుఁ డడవులఁ దిరిగె నేఁడు
గలిమి గారాబుబిడ్డలు జయంతాదులు శబరాగ్రసుఁ డెంట జనిరి నేఁడు
నమరుల కాథార మగుసమరావతి యసురులు కాటఁ ట్టగొన్క నేఁడు
ఆ బలి జగముల నెల్ల బలియుచు నున్నాఁడు, వాని గెలువ రాదు వాసవునకు
యాగభాగ మెల్ల నతఁ డాహరించుచుఁ, గడఁగి సురల కొక్కకడియు నీఁడు.

క. ప్రజలకు నెల్లను సముఁడన్ను, ప్రజలను గడు పారఁ గన్న బ్రహ్మవు నయ్యిం
ప్రజలందు దుష్టమతులను, నిజముగ శిక్షింప వలదె నీవు మహాత్మా. 472

మ. సురలక్ సభ్యుల నార్తులక్ విరథులక్ శోకంబు వారించి నిర్జరధానిక్ నిలుపంగ రాత్రిచరులక్ ఖాసింప సత్కార్య మే
వెర వేరీతి ఘటిల్లు నట్టిక్రమముక్ వేగంబ చింతింపవే
కరుణాలోకసుధారుఁడిం దనుపవే కల్యాణసంధాయకా. 473

వ. అనిన మనోవల్లభపలుకు లాకర్ణించి ముహూర్తమాత్రంబు చింతించి విజ్ఞాన దృష్టి నవలంబించి భావికాలకార్యంబు విచారించి కశ్యపబ్రహ్మ యిట్లనియె.

మ. జనకుం డెవ్వఁడు జాతుఁ డెవ్వఁడు జనిస్థానంబు లెచ్చోటు సం
జననం బెయ్యది మేను లేఁగొలఁది సంసారంబు లేరూపముల్
వినుమా యింతయు విష్ణుమూయ దలఁపక్ వే తేమిఁకుక్ లేదు మో
హనిబంధంబు నిదాన మింతటికి జాయా విన్నఁబో నేటకిన్. 475

వ. అగు నయిననుం గాలోచితకార్యంబు సెప్పెద. 476

మ. భగవంతుం బరముం జనార్దనుఁ గృపాపారీణు సర్వాత్మకుక్
జగదీశుక్ హరి సేవ సేయు మతఁడుక్ సాంగత్యముం బొంది నీ
కగునిష్టార్థము లెల్ల నిచ్చు నిఖిలార్థావాప్తి సేకూరెడిక్
భగవత్సేవలఁ బొంద రాదె బహుసౌభాగ్యంబులం బ్రేయసీ. 477

వ. అనిన గృహస్థునకు గృహిణి యిట్లనియె. 478

క. నారాయణుఁ బరమేశ్వరు, నేరీతిఁ దలంతు మంత్ర మెయ్యది విహితా
చారంబు లేప్రకారము, లారాధనకాల మెద్ది యానతి యీవే. 479

వ. అనిన గశ్యపప్రజాపతి సతికిఁ బయోభక్షణం బనువ్రతం బుపదేశించి తత్కాలంబును దన్మంత్రంబును దద్విధానంబును దదుపవాసదానభోజనప్రకారంబులును నెఱింగించిన నదితియును ఫాల్గునమాసంబున శుక్లపక్షంబునఁ బ్రథమదివసంబునఁ దొరఁగొని పండ్రెండుదినంబులు హరిసమర్పణంబుగా వ్రతంబు సేసి వ్రతాంతంబున నియత యై యున్నయెడఁ జతుర్బాహుండును బీతవాసుండును శంఖచక్రగదాధరుండును నై నేత్రంబుల కగోచరుం డైననారాయణదేవుండు ప్రత్యక్షుం డైనం గనుంగొని. 480

క. కన్నులసంతోషాశ్రులు, చన్నులపైఁ బఱవఁ బులకజాలము లెసఁగఁ
సన్నతులును సన్నుతులును, నున్నతరుచిఁ జేసి నిటలయుక్తాంజలి యై. 481

క. చూపుల శ్రీపతిరూపము, నాపోవక త్రావి త్రావి హర్షోన్నత యై
వాపుచ్చి మందమధురా, లాపంబులఁ బొగడె నదితి ఱిక్తనాథున్. 482

సీ. యజ్ఞేశ విశ్వంభ రాచ్యుత శ్రవణమంగళనామధేయ లోకస్వరూప
యాపన్నభక్తజనా ర్తివిఖండన దీనలోకాధార తీర్థపాద
విశ్వోద్భవస్థితివిలయ కారణభూత సంతతానంద శశ్వద్విలాప
యాయువు దేహంబు ననుపమలక్ష్మియు వసుధయు దివముఁ ద్రివర్గములును

తే. వైదికజ్ఞానయుక్తియు వైరిజయము, నిన్నుఁ గొలువనినరులకు నెఱియఁ గలదె
వినుతమందార గుణహార వేదసార, ప్రణతవత్సల పద్మాక్ష పరమపురుష. 483

ఆ. అసురవరులు సురల నదలించి బెదరించి, నాక మేలు చున్ననాఁటసుండి
కన్నఁడుపు గాన కంటఁ గూరుకు రాదు, కడుపుఁబొక్కు మాన్పి కావవయ్య.

వ. అనిన విని దరహసితవదనుం డయి యాశ్రితకామధేను వైనయపర మేశ్వరుం
డి ట్లనియె. 485

శా. నీకోడండ్రును నీకుమారవరులుఁ నీనాథుఁడుఁ నీవు సం
శ్లోకింపఁ సతులుం బతుల్ మిగుల సమ్మోదింప రాత్రించరుల్
శోకింపఁ భవదీయగర్భమునఁ దేజోమూర్తి జన్మించెదఁ
నాకుఁ వేడుక వుట్టు నీసుతుఁడ నై వర్తించి వర్తింపఁగాన్. 486

మ. బలిమిఁ దైత్యులఁ జంప రాదు వినయోపాయంబునం గాని సం
చలనం బొందకు నేను నీనియతికిఁ సద్భక్తికిఁ మెచ్చితిఁ
బలవిద్వేషియు నానిలింపగణముం బొల'మియఁ మెచ్చ దై
త్యులరాజ్యంబు హరింతు నింద్రునికి నిత్తుఁ దుగిఖ మిం కేటికిన్. 487

క. నీరమణుని సేవింపుము, నారూపము మానసించి నలినీగర్భా
గారంబు వచ్చి చొచ్చెద,గారామునఁ బెంప వమ్మ కరుణఁ నన్నున్. 488

క. ఏలింతు దివము సురలను, బాలింతు మహేంద్రయువతి భాగ్యశ్రీలం
జాలింతు దానవుల ని,ర్మూలింతు రిపుప్రియాంగములభూషణముల్. 489

వ. అని యిట్లు భక్తజనపరతంత్రుం డగుపురాణపురుషుం డాన తిచ్చి తిరోహితుం
డయ్యె నయ్యదితియుఁ గృతకృత్య యై సంతోషంబునఁ దనమనోవల్లభుం డగు
కశ్యపు నాశ్రయించిసేవించు చుండె నంత నొక్కదినంబున. 490

ఆ. ఘనసమాధినుండి కశ్యపుఁ డచ్యుతు, నంశ మాత్మ నొలయ నదితియందుఁ
దనదువీర్య మధికతరము సేర్చెను గాలి, శిఖని దారువందుఁ జేర్చినట్లు. 491

వ. ఇట్లు కశ్యపచిరతరతపస్సంభృతవీర్యప్రతిష్ఠితగర్భ యై సురలతల్లి యుల్లంబున
నుల్లసిల్లుచు నుండె నంత. 492

క. చలచల నై పిదపిద నై, గలలం బై కరుడు గట్టి గళనాళముతోఁ
దల యేర్పడి గర్భం బై, నెల మసలం జీరచిక్కి నెలఁతకు నధిపా. 493

క. నెలఁతకుఁ జూలై నెల రె,న్నెల లై మఱి మూఁడు నాల్గునెల లై వరుస
నెల లంత కంత కెక్కఁగ, నెలలును డగ్గతివ నసుఁనిర్వ్యాలతకున్. 494

క. మహితతర మేఘమాలా, పిహితాయుతచండభానుబింబప్రభతో
విహితాంగంబులఁ గశ్యపు, గృహిణీగర్భమున శిశువు గ్రీడించె నృపా. 495

క. తనకడుపున నొకయిరవున, వనరుహగర్భాండభాండవనధిచయంబుల్
గొనఁగొని జగములు నిమఁగొని, తనుగతిఁ గడు నడఁగి మడఁగి తనరెఁ బెడఁగై. 496

వ. అంత నక్కాంతాతిలకంబు క్రమక్రమంబున 497

మ. నిలిపెఁ జెప్పల బృందిమఁ విశదిమఁ నేత్రంబులం జూచుకం
బుల నాకాళిమ మేఖలం ద్రఢిమ నెమ్మో మారఁగాఁ బొండిమ
న్నలిమిం జన్నుల శ్రోణిపాళి గరిమ న్నధ్యంబునఁ బృంహిమ
న్నలితాత్మఁ లఘిమిఁ మహామహిమ మేఁక గర్భదుర్వార మై. 498

క. పెట్టుదురు సుదుట భూతిని, బొట్టిమదురు మేనఁ బట్టుఁబుట్టపుదోయిం
జెట్టుమురు వేల్పులమ్మకుఁ, గట్టుదురు సురక్షఁ బడఁతిగర్భంబునకున్. 499

వ. ఇవ్విధంబున 500

తే. విశ్వగర్భుఁడు దనగర్భవిరమందుఁ, బూఁటపూఁటకుఁ బూర్ణుఁడై పొటకరింప
వ్రేఁకఁ జూలాలితనమున వేల్పుఁ బెద్ద, పొలఁతి కంతట నీళ్లాడుప్రొద్దు లయ్యె. 502

వ. తదనంతరంబునఁ జతురాననుం డరుగుదెంచి యదితిగర్భపరిభ్రమవిభ్రముం
డగునప్పరమేశ్వరు నుద్దేశించి యిట్లని స్తుతియించె. 502

సీ త్రిభువనజయరూఢ దేవ త్రివిక్రమ పృథుశాత్మ శిపివిష్ట పృశ్నిగర్భ
ప్రీతత్రిణాభ త్రిపృష్ఠ జగంబుల కాద్యంతమధ్యంబు లరయ వీవ
జంగమస్థావరజఃనాది హేతువు నీవ కాలంబ వై నిఖిల మాత్మ
లోపల ధరియింతు లోనిజంతుల నెల్ల స్రోతంబులోఁ గొని సుందరతను
తే. బ్రహ్మలకు నెల్ల సంభవభవన మీవ, దివమునకుఁ బాసి దుర్దశ దిక్కులేక
శోకవార్ధి మునింగినసురల కెల్లఁ, దేల నాధార మగు చున్న తెప్ప వీవ. 503

క. విచ్చేయు మదితిగర్భము, చెచ్చెర వెలువడి మహాత్మ చిరకాలంబున్
విచ్చలవిడి లే కమరులు, ముచ్చటవడి యున్నవారు ముద మందింపన్. 504

వామనమూర్త్యవిర్భావఘట్టము.

వ. అని యిట్లు కమలసంభవుండు వినుతి సేయునయ్యవసరంబున. 505

మ. రవి మధ్యాహ్నమునం జరింప గ్రహతారాచంద్రభద్రస్థితిన్
శ్రవణద్వాదశినాఁడు శ్రోణ నభిజిత్సంజ్ఞాతలగ్నంబునన్
భువనాధీశుఁడు పుట్టె వామనగతిం బుణ్యవ్రతోపేతకున్

దివిజాధీశ్వరమాతకుం బరమపాతివ్రత్యవిఖ్యాతకున్. 506

వ. మఱియ ద్దేవుండు శంఖచక్రగదాకమలకలితచతుర్భుజుండును బిశంగవర్ణ
వస్త్రుడును మకరకుండలమండితగండభాగుండును శ్రీవత్సకౌస్తుభుండును నలిన
చక్షుండును నిరంత శ్రీవిరాజితరోలంబకదంబాలంబిత వనమాలికాపరిష్కృ
తుండును మణికనకాంచితకాంచీకలయాంగదకిరీటహారనూపురాలంకృతుండును
గమనీయకంఠకౌస్తుభాభరణుండును నిఖిలజనమనోహారణుండును నై యవతరిం
చిన సమయంబున. 507

శా. చింతం బాసిరి యజ్ఞతార్థ్యసుమనస్సిద్ధోరగాధీశ్వరుల్
సంతోషించిరి సాధ్యచారణమునీశబ్రహ్మాదిత్యాధరుల్
గాంతిం జెందిరి భానుచంద్రములు రంగద్దేవవాద్యంబులన్
గంతుల్ వైచిరి మింటఁ గింపురుషులున్ గంధర్వులుం గిన్నరుల్. 503

క. దిక్కులకావిరి వాసెను, నెక్కువనిర్మలత నొందె నేపుపయోధుల్
నిక్కమెయి నిలిచె ధరణియుఁ, జుక్కలత్రోవయును విప్రసురసేవ్యము లై. 509

క. ముంపుగొని విరులవానల, జొంపంబులు గురియు సురలు సుమనోమధువుల్
తుంపర లెగయుఁ బరాగపు, రొంపుల భూభాగ మతినిరూషిత మయ్యెన్. 510

వ. తదనంతరంబ. 511

ఆ. ఈమహానుభావుఁ డై ట్లింతకాలంబు, నుదరమందు నిలిచి యుండె ననుచు
నదితి వెలి గుపడియె నానందజయశబ్ద, ములను గశ్యపుండు మొగి నుతించె.512

వ. అంత నవ్విభుండు సాయుధసాలంకారం బగుతనదివ్యరూపంబు నుజ్జగించి రూపాం
తరం బంగీకరించి కపటవటునిచందంబున నుపనయనవయస్కుం డైనవామన
బాలకుం డై దల్లిముందటఁ గుమారసముచితాలాపంబు లాడుచుఁ గ్రీడించు
సమయంబున నదితియుం దనయవిలోకనపరిణామపారవశ్యంబున. 513

ఆ. సన్నుఁ గన్నతండ్రి నాపాలిదైవము, నాతపఃఫలంబ నాకుమార
నాదు చిన్నివడఁగ నాకులదీపక, రాఁ గదయ్య భాగ్యరాశి వగుచు. 514

క. అన్నా రమ్మని దగ్గఱఁ, జన్నులపాలేఱు వాఱ సంశ్లేషిణి యై
చిన్నారిమొగము నివురుచుఁ, గన్నారం జూచెఁ గన్నకడు పై యుంటన్. 515

క. పురు డీబోటికి నిందిర, పురు డంబిక గాక యొరులు పురుడే యనుచున్
బురుటాలికిఁ బనిదినము ల, పురుడు ప్రవర్తించి రెలమిఁ బుణ్యపురగితల్. 516

వ. అంత నబ్బాలునకు సంతసంబున మహర్షులు గశ్యపప్రజాపతిం బురస్కరించు
కొని సముచితోపనయనకర్మకలాపంబులు సేయించిరి సవిత నుపదే
శించె బృహస్పతి యజ్ఞోపవీతంబును గశ్యపుండు ముంజియుఁ గౌపీనం బది
తియు ధరణి కృష్ణాజినంబును దండంబు వనస్పతి యగ్నిసోముండును గగనా
ధిష్ఠానదేవత ఛత్రంబును గమండలువు బ్రహ్మయు సరస్వతి యక్షమాలికయు

సత్కృష్ణలు గుశపవిత్రంబులు నిచ్చిరి మఱియును. 517

క. భిక్షాపాత్రిక నిచ్చెను, యక్షేశుఁడు వామనునకు నక్షయ మనుచున్
సాక్షాత్కరించి పెట్టెను, భిక్షునకు భవాని పూర్ణభిక్ష నరేంద్రా. 518

క. శుద్ధబ్రహ్మర్షిసమా, రాద్ధుం డై విహితమంత్ర రాజి: జపువుచు
బ్రోక్షం బగుననలంబున, వృద్ధాచారమున వటుఁడు వేల్చెం గడఁకన్. 519

బలిచక్రవర్తికడకు వామనమూర్తి యేతెంచుట

వ. ఇట్లు కృతకృత్యుం డైనమాయామాణవకుండు దేశాంతరసమాగతు లగు బ్రా
హ్మణులం గొందఱ నవలోకించి యి ట్లనియె. 520

క. వత్తురె విప్రులు వేడఁగ, నిత్తురె దాతలును వేడ్క నిష్టార్థములం
దెత్తురె మీరును సంపద, లిత్తెఱఁగున వానవీయఁ డెవ్వఁడొ చెపుఁడా. 521

వ. అనిన నఖిలదేశీయు లగుభూసురు లి ట్లనిరి 522

మ. కలరుగ్ దాతలు నిత్తురుగ్ ధనములుం గామ్యార్థముల్ గొంచు వి
ప్రులు నేతెంతురు గాని యీవిని బలిం బోలఁ బదాన్యుండు లే
డలఘుం డై యొనరించె నధ్వరశతం బాభార్గవానుజ్ఞ చే
బలి వేఁడం బడయంగ వచ్చు బహుసంపల్లాభముల్ వామనా. 523

వ. అని తెలియం జెప్పిన బ్రాహ్మణులవచనంబు లాలకించి లోకంబులకుం బ్రీతి ను
ట్టింపఁ బయనం బై లాభవచనంబులు గైకొనుచుఁ దల్లిదండ్రుల వీడ్కొని శుభ
ముహూర్తంబున నం గదలి. 524

క. ప్రక్షీణవిజనల్లభ, రక్షోపరతంత్రుఁ డగుచు రాజీవాక్షుం
డాక్షణమున బలి యింటికి, భిక్షార్థనంబు సేసెఁ బేవతి ముతోన్. 525

క. హరిహరి సిరి యు మునఁ గల, హరిహాయుఁగోటికు ననుజా నడుగం జనియెం
బరహితరతిమతియుతు లగు, దొరలకు నడుగుటయు నొడలితొడవగుఁ బుడమిన్.

క. సర్వప్రపంచగురుభర, నిర్వాహకుఁ డంటఁజేసి నెఱిఁ జనుదేఁ
ఖర్వనిర్వ్రేగు సహింపక, నుర్వీస్థలి గ్రుంగె మ్రొగ్గె నురగేంద్రుండున్. 527

వ. ఇట్లు సని చని. 528

క. శర్మద యమదండఖ్యత, వర్మద నతికఠినము క్తివనితాచేతో
మర్మద నంబునివారిత, దుర్మద నస్మదఁ దరించెఁ ద్రోవఁ వటుఁడున్. 529

వ. దాఁటి తత్పథావాహంబున కుత్తరతటంబునందు. 530

శా. చండస్ఫూర్తి వటుండు గాంచె బహుధాజల్పన్నిశాటంబు ను
ద్దండాహూతమునీభ్యబిభ్యదమృతాంధస్సిద్ధకూటంబు వే.
దండాశ్వధ్వజినీకవాటము మహోద్యద్ధూమసంచన్నమా
ర్తండస్యందనఘోటనుక్ బలిమఖాంతర్వేదికావాటమున్. 531

వ. కని దానవేంద్రునిహాయమేధవాటి దటీయం జొచ్చునయ్యవసరంబున. 532

శా. శంభుండో హరియో పయోజభవుఁడో చండాంశుడో వహ్నియో
దంభాకారత వచ్చెఁ గాక ధరణిక్ ధాత్రీసురుం డెవ్వఁ డీ
శుంభద్యోతనుఁ డీమనోజ్ఞతనుఁ డంచుఁ విస్మయభ్రాంతు లై
సంభాషించిరి బ్రహ్మచారిఁ గని తత్సభ్యుల్ రహస్యంబు గన్. 533

క. గుజగుజలు వోవువారును, గజిబిజిఁ బడువారుఁ జాలఁ గలకలపడుచుఁ
గజిబిజి యైరి సభాస్థలిఁ, ప్రజ లెల్లను బొట్టినడుగుఁ బాపనిరాకన్. 534

వ. ఆసమయంబున బలిసభామండపంబుఁ బ్రవేశం జొచ్చి. 535

సీ. చవులుగాఁ జెవులకు సామగానంబులు సమ్మునుద్గాతఁ చదువు వినుచు
మంత్రతంత్రార్థసంబంధభావములు పేర్కొనెడిహోతలతోడఁ గూడికొనుచు
హోమకుండంబులం దున్నద్రే తాగ్నుల వెలిఁగించుయాజకవితతిఁ గనుచు
దక్షు లై బహువిధాధ్వరవిధానంబులు సెప్పెడుసభ్యులఁ జేరఁ జనుచు
తే. బెట్టు గోరెడువేడుక వట్టుపఱుచు, నదితిపుట్టువు లచ్చికి నాటపట్టు
గోరి చరియించె సభలోనఁ గొంతదడవు,పుట్టు వెన్నఁడు నెఱుఁగనిపొట్టివడుగు. 537

వ. మఱియును

క. వెఱచుచు వంగుచు వ్రాలుచు,నటీమఁతీగుబురులకుఁజనుచు హరిహరియనుచుఁ
బఱుఁగుచు నులుకుచు దిఱుదిఱిఁ, గుఱుకుట్టపుఁబొట్టివడుగు గొంత నటించెన్.

క. కొందఱితోఁ జర్చించును, గొందఱితో జటలు సెప్పు గోష్ఠిం జేయుం
గొందఱితోఁ దర్కించును, గొందఱితో ముచ్చటాడుఁ గొందఱ నవ్వున్. 539

వ మఱియు ననేకవిధంబుల నందఱకు నన్నిరూపు లై వినోదించుచు. 540

క. వెడవెడ నడకలు నడచుచు, నెడనెడ నడు గిడఁగ నడరి యిల దిగఁబడఁగా
బుడిబుడి నొడువులు నొడువుచుఁ,జిడిముడి తడఁబడఁగ వడుగు సేరెఁ రాజున్.

వ. ఇట్లు డగ్గఱి మాయాభిక్షుకుండు రక్షోవల్లభుం జూచి యిట్లనియె. 542

మ ఇతఁడే దానవచక్రవర్తి సురలోకేంద్రాగ్నికాలాదిది
క్పతిగర్వాపనయప్రవర్తి గతలోభస్ఫూర్తి నానామఖ
వ్రతదానప్రవణానువర్తి సుమనోరామామనోభేదనో
ద్ధతచంద్రాతిశకీర్తి సత్యకరుణాధర్మోల్లసన్మూర్తి దాన్. 543

వ. అని కుశపవిత్రాక్షతసంయుతం బగుదక్షిణహస్తంబు సాఁచి యిట్లనియె. 544

ఉ. స్వస్తి జగత్త్రయీభువనశాసనకర్తకు హోసమాత్రవి
ధ్వస్తనిలింపభర్తకు నుదారపదవ్యవహర్తకుఁ మునీం
ద్రస్తుతమంగళాధ్వరవిధానవిహర్తకు నిర్జరీగళ
న్యస్తసువర్ణసూత్రపరిహర్తకు దానవలోకభర్తకున్. 545

వ. అని దీవించి కరచరణాద్యవయవంబులు ధరించినవేదరాశియుంబోలె ముం
డట నకుటిలుండును జటిలుండును సదండచ్ఛత్త్రుండును గక్షలంబితభిక్షాపాత్రుం

డును గరకిసలయజలకమండలుండును మనోహరవదనచంద్రమండలుండును మా
యావామనవటుండును నగునటువ్రుంగని దినకరకిరణపిహితంబు లైనగ్రహంబుల
చందంబునఁ దిరోహితు లై భృగువులు మూర్ఛిల్లి యెడల లేచి సేమం బడిగి
తియ్యనిమాటల నాదరించిరి బలియును నమస్కరించి తనగద్దియ నునిచి
పాదంబులు దుడిచి తనప్రాణవల్లభ పసిండిగిండి నుదకంబులువోయ వడుగుంగొ
మరునిచరణంబులు గడిగి తడి యొత్తి తత్సమయంబున. 546

ఆ. వటునిపాదశౌచవారి శిరంబునఁ, బరమభద్ర మనుచు బలి వహించి
నేజలము గిరీశుఁ డిందుజూటుఁడు దేవ, దేవుఁ డుద్వహించె ధృతి శిరమున.

వ. మఱియు నయ్యజమానుం డభ్యాగతున కిట్లనియె. 548

మ. వడుగా యెవ్వరివాఁడ వెవ్వఁడవు సంవాసస్థలం బెయ్యె ది
య్యెడకున్ నీ వరుదెంచుటన్ సఫల మయ్యెన్ వంశమున్ జన్మముం
గడు ధన్యాత్ముఁడ నైతి నీముఖము యోగ్యం బయ్యె నాకోరికల్
గడతేఱెన్ సుహుతంబు లయ్యె శిఖులుం గల్యాణ మిక్కాలమునన్. 549

మ. వరచేలంబులొ మాడలో ఫలములో వన్యంబులో గోవులో
హారులో రత్నములో రథంబులొ విమృష్టాన్నంబులో కన్యలో
కరులో కాంచనమో నికేతనములో గ్రామంబులో భూములో
ధరణీఖండమొ కాక యే మడిగెదో ధాత్రీసురేంద్రోత్తమా. 550

వ. అని ధర్మయుక్తంబుగాఁ బలికిన వైరోచనివచనంబులు విని సంతోషించి యీ
శ్వరుం డిట్లనియె. 551

సీ. ఇది నాకు నెల వని యేరితిఁ బలుకదు నొజచొ టనక యెందు నుండ నేర్తు
నెవ్వనివాఁడ నం చే మని పలుకుమ నాయంతవాఁడనై నడవ నేర్తు
నీనడవడి యని యొట్లు నక్కాణింతుఁ బూని ముప్పొసలఁ బోవ నేర్తు
నదినేర్తు నిది నేర్తు నని యేల చెప్పంగ నేరుపు లన్నియు నేన నేర్తు

ఆ. నొరులు గారు నాకు నొరులకు నే నౌదు, నొంటివాఁడఁ జుట్ట మొకఁడు లేఁడు
సిరియుఁ దొల్లి గలదు చెప్పెద నాపెంకి, సుజనులందుఁ దగుచు సొచ్చియుండు.

వ. అది యటుండ నిమ్ము. 553

సీ. జననాథ నీమాట సత్యంబు సతీకర్తిదంబుఁ గులార్హంబు ధర్మయుతముఁ
గరుణానువర్తులు ఘనతత్త్వమూర్తులు గాని మీకులమందుఁ గలుఁగ రొరులు
రణభీరువులు వితరణభీరువులు లేరు ప్రత్యర్థు లర్థులు ప్రబ్బినొసల
దానశౌండిమునఁ దనుపుదు రధికు లై మీతాత లందఱు మేటిమగలు

ఆ. మీకులంబునందు మెఱయుఁ బ్రహ్లాదుండు, మింటిచంద్రమాడిఁ మేలిరుచులఁ
బ్రథితకీర్తితోడ భవదీయవంశంబు, నీరరాశిభంగి నెగడు చుండు. 554

వ. తొల్లిమీమూఁడవతాత హిరణ్యాక్షుండు విశ్వజయంబు సేసి గదాయుధుండై

భూతలంబునఁ బ్రతివీర్యులం గానక సంచరింప విష్ణుండు వరాహరూపంబున నతని సమయించెఁ దదాభీత యగుహిరణ్యకశిపుం డది విని హరిపరాక్రమంబునకు నాశ్చర్యంబు నొంది తనజయంబును బలంబునుం బరిహసించి గ్రద్దన నుద్దవిడి నగ్గనుజ మగ్గనుఁ గింకరంబునకుం జనియె నప్పుడు. 555

క. కూలాయుధహస్తుం డై, కాలాకృతి వచ్చుదనుజుఁ గని విష్ణుండుం
గాలజ్ఞత మాయాగుణ, శీలత నిట్లని తలంచెఁ జిత్తములోనన్. 556

మ ఎసురై పోర జయింపఁ రా దితనిఁ గా కెందేనినిం బోవ భీ
ప్రదుఁ డై ప్రాణులఁ దోలు మృత్యువుక్రియం బై వచ్చు సంచుం గ్రియా
విదుఁ డజ్జాతుఁడు సూక్ష్మరూపమున నావేశించి నిశ్శ్వాసరం
ధ్రదిశ దైత్యహృదంతరాళమునఁ బ్రత్యక్షక్రియాభీరుఁ డై. 557

వ. అంత నద్దైత్యవల్లభుండు వైష్ణవాలయంబు సొచ్చి వెదకి హరిం గానక కోపంబు మానక మిన్ను మున్ను నన్వేషించి త్రిదివంబున నరసి దిశలం బరికించి భూవివరంబులు వీక్షించి సముద్రంబులు వెదకి పురంబులు శోధించి వనంబులు విమర్శించి పాతాళంబు పరీక్షించి జగంబున నదృష్టశత్రుం డై మార్గణంబు సాలించి తనలో నిట్లనియె. 558

క. భగవాఁడు మడియ నోపును, దెగఁడేనిని నెదురుపడఁడె దేవాధరులకుం
దెగినయెడఁ బగఱమీఁదను, బగ గొనఁ దగదనుచు నుడిగెఁ బ్రాభవశక్తిన్. 559

వ. అతండు మీప్రపితామహుం డతనిగుణంబులనేకంబులు గల వియట్లుండనిమ్ము. 560

క. ఆతురభూసురగతి బురు,హూతాదులు దన్ను వేడ నొగిఁ గొండనుచున్
మీతండ్రియిచ్చె నాయువు, నేతన్మాత్రుండవె నీవు నీలోకమునన్. 561

క. ఏలితివి మూఁడుజగములుఁ, దోలితి విం‌ద్రాదిసురులఁ దొల్లిటివారిం
బోలితివి దానగుణముల, సోలితివి పిశాచరాక్షసుల రక్షింపన్. 562

వ. అదియునుంగాక. 563

క. రాజ్యంబు గలిగెనేనిం, బూజ్యులకును యాచకులకు భూమిసురులకున్
భోజ్యముగ బ్రదుకఁడేనిం, ద్యాజ్యంబులు వానిజన్మధనగేహంబుల్. 564

క. మున్నెన్నుదురు వదాన్యుల, నెన్నెఁడుచో నిన్నుఁ బ్రభువనేరుం డనుచున్
ఇన్నిదినంబులనుండియు, నెన్నఁడు నినుఁ బెట్టు మనుచు నీండ్రము సేయన్. 565

ఆ. ఒంటివాఁడ నాకు నొకటి రెండడుగుల, మేర యిమ్ము సొమ్ము మేర యొల్ల
గోర్కి దీర బ్రహ్మకూఁకటి ముట్టెద, దానకతుకసాంద్ర దానవేంద్ర. 566

వ. అనినఁ బరమయాచకునకుఁ బ్రదాత యిట్లనియె. 567

ఆ. ఉన్నమాట లెల్ల నొప్పును విప్రేంద్ర, సత్యగతులు వృద్ధసమ్మతంబు
లడుగఁ దలఁచి కొంచె మడిగితి వోచెల్ల, దాతపెంప సొంపుఁ దలఁపవలదె. 568

వ. అని మఱియు నిట్లనియె. 569

మ. వసుధాఖండము వేఁడితో జగములఁ వాంఛించితో వాజులఁ
వెస నూహించితో కోరితో యువతులఁ వీక్షించి కాంక్షించితో
పసిబాలుండవు నేర వీ వడుగ నీభాగ్యంబు లీపాటి గా
కసురేంద్రుండు పదత్రయం బడుగ నీయల్పంబు నీ నేర్చునే. 570

వ. అనిన మొగంబునం జిఱునగవు మొలక లొత్తగృహమేధికి మేధావి యిట్లనియె.

మ. గొడుగో జన్నిదమో కమండలువో నాకుఁ ముంజియో దండమో
వడు గే నెక్కడ భూము లెక్కడ కరుల్ వామాక్షు లశ్వంబు లె
క్కడ నిత్యోచితకర్మ మెక్కడ మదాకాంక్షామితం బైనమూఁ
డడుగుల్ మేరయ త్రోవ కిచ్చు టది బ్రహ్మాండంబు నాపాలికిన్. 572

573

వ. అదియునుం గాక.

క. వ్యాప్తిం బొందక వగవక, ప్రాప్తం బగులేశ మైనఁ బదివే లనుచుం
దృప్తిం జెందనిమనుజుఁడు, సప్తద్వీపముల నయినఁ జక్కంబడునే. 574

శా. ఆశాపాశము దాఁ గడుఁ నిడుపు లే దంతంబు రాజేంద్ర వా
రాశిప్రావృత మేదినీవలయసామ్రాజ్యంబు నేకూడియుం
గాసిం బొందిరి గాక వైన్యగయభూకాంతాదులు న్నర్థకా
మాశం బాయఁగ నేర్చిరే మును నిజాశాంతంబులం జూచిరే. 575

సీ. సంతుష్టుఁ డీమూఁడుజగములఁ బూజ్యుండు సంతోషి కెప్పుడు జరుగు సుఖము
సంతోషి గాకుంట సంసారహేతువు సంతసంబున ముక్తిసతియు దొరకుఁ
బూఁటపూఁటకు జగంబుల యదృచ్ఛాలాభతుష్టిని దేజంబు దోన పెరుఁగుఁ
బరితోషహీనతఁ బ్రభ సెడి పోవును జలధాన ననలంబు సమయునట్లు

ఆ. నీవు రాజ వనుచు నిఖిలంబు నడుగుట, దగవుగాదు నాకుఁ దగినకొలఁది
యేను వేఁడికొనినయీపదత్రయమును, జాల దనక యిమ్ము చాలుఁ జాలు. 576

వ. అని యిట్లు పలుకు చున్న ఖర్వునకు నుర్వీదానంబు సేయం దలంచి కర
కలితసలిలకలశుం డైనయవ్వితరణముఖరునిం గని నిజవిచారయుక్తదనుజరాజ్ఞ
చక్రం డగుశుక్రుం డి ట్లనియె. 577

సీ. దనుజేంద్ర యీతఁడు ధరణీసురుఁడు గాఁడు దేవకార్యంబు సాధించుకొఱకు
హరి విష్ణుఁ డవ్యయుం డతిగర్భంబునఁ గశ్యపసూనుఁ డై కలిగె నకట
యెఱుఁగ కీతనికోర్కి నిచ్చెద నఁటివి దైత్యసంతతి కుపద్రవము వచ్చు
నీలక్ష్మీ దేజంబు నెలవు నైశ్వర్యంబు వంచించి యిచ్చుఁ దా వాసవునకు

ఆ. మొనసి జగము లెల్ల మూఁడుపాదంబుల, నఖిలకాయుఁ డగుచు నాక్రమించు
సర్వధనము విష్ణు సంసర్జనము సేసి, బడుగుపగిది నెట్లు బ్రదికె దీవు. 578

క. ఒక్కపదంబున భూమియు, నొక్కటఁ ద్రిదివంబుఁ ద్రొక్కి యున్నతమూర్తి
దిక్కులు గగనముఁ దా నై, వెక్కసమై యున్న నెందు వెడలెదు చెపుమా.

సీ. ఇచ్చెద నని పల్కి యీఁకున్న నరకంబు ద్రోవ నీవును సమర్థుఁడవు గావ
యేదానమున నాశ మేతెంచు నదియును దానంబుగా దండ్రు తత్త్వవిదులు
దానంబు యజ్ఞంబుఁ దపము గర్మంబును దా విత్తవంతుఁ డై తలఁపవలయుఁ
దనయింటఁ గలసర్వధనమును నైదుభాగములుగా విభజించి కామునునకు
ఆ. నర్థమునకు ధర్మయశములకాశ్రిత, బృందములకు సమతఁ బెట్టునట్టి
పురుషుఁ డిందు నందుఁ బూర్ణుఁ డై మోదించుఁ,దన్ను మానిచేత దగవు గాదు.
వ. అదియునుం గాక యీ యర్థంబునందు బహుభంగి బహ్వృచగీతార్థంబు గల
దొక్కటి సావధానుండవై యాకర్ణింపుము.
సీ. అంగీకరించిన నఖిలంబుఁ బోవుచో ననృతంబు గాదు లే దనిన నధిప
యాత్మవృక్షమునూల మనృతంబు నిశ్చయ మనృతమూలమునగ్గ నాత్మ కెడదు
పుష్పఫలము లాత్మభూజంబునకు సత్య మాస్రాను బ్రదుకమి నదియుఁ జెడును
ఫలపుష్పములు లేక పస కెడి వృక్షంబు మూలంబుతో వృద్ధి బొందుఁ గాదె
తే. చేటుఁ గొఱఁతయు లఘినుయుఁ జెంద కుండ
నిచ్చుపురుషుండు కెడ కుండు నిర్ధచరిత
కాక యంచితసత్యసంగతి నటించు
నిజధనం బర్థి కిచ్చిన నీకు లేదు. 582
ఆ. సర్వమయినచోట సర్వధనంబులు, నడుగ లే దటంచు ననృత మాడు
చెనఁటిపంద నేమి నెప్పఁ బ్రాణముతోడి, శవము వాఁడు వానిజన్మ మేల. 583
వ. మఱియు నిం దొక్కవిశేషంబు గలదు వివరించెద. 584
ఆ. వారిజాక్షులందు వైవాహికములందుఁ, బ్రాణవిత్తమానభంగమందు
జకితగోకులాగ్రజన్మరక్షణమందు, బొంక వచ్చు నఘము వొందఁ డధిప. 585
మ. కులమఁ గా రాజ్యముఁ దేజమఁ గా నిలుపు మాకుబ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁ డై నిండు బ్రహ్మాండమున్
గఁదే మాన్ప నొకిండు నాపలుకు లాకర్ణింపు కర్ణంబులఁ
వల దీదానము గీనమున్ బనుపుమా వర్ణింప వదానోత్తమా. 586
వ. అని యిట్లు హితంబు వలుకు చున్నకులాచార్యునకు క్షణమాత్రనిమీలితలో
చనుం డయి యశస్వి యి ట్లనియె. 587
సీ. నిజ మాన తిచ్చితి నీవు మహత్తక మహిని గృహస్థధర్మంబు నిదియ
యర్థంబుఁ గామంబు యశమును వృత్తియు నెయ్యది ప్రార్థింప నిత్తు ననియు
నర్థలోభంబున నర్థిఁ బొమ్మను ఱెట్లు పలికి లే దనుకంఱెఁ బాప మెద్ది
యొట్టిదుష్కర్మని నే భరించెదఁ గాని సత్యహీనుని మోవఁ జాల ననుచుఁ
తే బలుక దే తొల్లి భూదేవి బ్రహ్మతోడ, సమరమున నుండి తిరుగక చచ్చుకంఱెఁ
బలికి బొంకక నిజమునఁ బరఁగుకంఱె,మానధనులకు భద్రంబు మఱియుఁ గలదె.

క. ధాత్రిని హలికునకును సు, క్షేత్రము బీజములు నొకటఁ జేకుఱుభంగిం
జిత్రముగ దాత కీవియుఁ, బాత్రము సమకూరునట్టిభాగ్యము గలదే. 589

శా. కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వా రేరీ సిరి మూట గట్టికొని పోవం జాలిరే భూమిపైఁ
జే రైనం గలదే శిబిప్రముఖులుం బ్రీతిఁ యశఃకాములై
యీరే కోర్కులు వారలఁ బ్రజచిరే యిక్కాలమునఁ భార్గవా. 590

క. ఉడుగనిక్రతువుల ప్రతములఁ, బొడగనఁ జననట్టిపాడవు పొడవునఁ గుటు లై
యడిగెడి నఁట ననుబోఁటికి, నిడ రాదె మహానుభావ యిష్టార్థంబుల్. 591

శా. ఆర్ద్ర శ్రీసతికొప్పులైఁ దనువులై నంసోత్తరీయంబులైఁ
బాదాబ్జంబులపైఁ గపోలతటివైఁ బాలిండ్లపై నూత్నమ
ర్మాదం జెందుకరంబు గ్రిం దగుట మీఁ దై నాకరం బుంట మేల్
గాదే రాజ్యము గీజ్యముఁ సతమే కాయంబు నాపాయమే. 592

మ. నిరయం బైన నిబంధ మైన ధరణీనిర్వాలనం బైన దు
ర్మరణం బైనఁ గులాంత మైన నిజముఁ రా నిమ్ము కానిమ్ము పో
హరుఁ డైనఁ హరి యైన నీరజభవుం డభ్యాగతుం డైన నౌఁ
దిరుగఁ నేరదు నాదుజిహ్వ వినుమా ధీవర్య వే యేటికిన్. 593

ఆ. నొడివినంతఁట్టు నుసలక యిచ్చుచో, నేల కట్టు విష్ణుఁ డేటిమాట
గట్టెనేనిఁ దాన కరుణించి విడుచును, విడువ కుండ నిమ్ము విమలచరిత. 594

క. మేరువు దలక్రిం దైనను, బారావారంబు లింకఁ బాతిన లోలో
ధారుణి రజ మై పోయినఁ, దారాధ్వము బద్ధ మైనఁ దప్పక యిత్తున్. 595

మత్తకోకిలము. ఎన్నఁడుం బరు వేఁడఁ బోఁ డఁట యేకలుం డఁట కన్నవా
రన్నదమ్ములు నైన లే రఁట యన్నివిద్యలమూలగో
ష్ఠి న్నెఱిఁగినప్రోడగు జ్ఞఁట చేతు లొగ్గి వసింప నీ
చిన్నిపాపనిఁ ద్రోసి పుచ్చుఁగఁ జిత్త మొల్లదు సత్తమా. 596

వ. అని యిట్లు సత్యపదవీప్రమాణతత్పరుండును వితరణకుతూహలసత్వరుండును
విమలయశస్కుండును దృఢమనస్కుండును నియతసత్యసంధుండును నర్థిజనక
మలబంధుండును నైనబలిం జూచి శుక్రుండు గోపించి మదీయశాసనం బతిక్రమిం
చితివి గావున శీఘ్రికాలంబునఁ బదభ్రష్టుండవు గమ్మని శాపం బిచ్చె బలియును
గురుశాపతప్తుం డయ్యు ననృతమార్గంబున కభిముఖుండు గాకుండె నప్పుడు.

ఆ. బ్రదుక వచ్చుఁ గాక బహుబంధనము లైన, వచ్చుఁ గాక లేమి వచ్చుఁ గాక
జీవధనము లైనఁ జెడుఁ గాక పడుఁ గాక, మాటఁ దిరుగలేరు మానధనులు. 599

వ. అయ్యవసరంబున.

ఆ. దనుజలోకనాథుదయిత వింధ్యావళి, రాజవదన మదమరాళగమన

వటునికాళ్లు గడుగ వరహేమఘటమున, జలము దెచ్చె భర్త సన్న యొయ్యారిగి.

వ. అయ్యనసంబునఁ గపటవటువుకు నద్ధానవేంద్రుం డిట్లనియె. 601

క. రమ్మా మాణవకోత్తమ, యెమ్మా నీవాంఛితంబు లే దన కిత్తుం
దెమ్మా యడుగుల నిటు రా, నిమ్మా కడుగంగ వలయు నేటికిఁ దడయన్. 602

వ. అనిన విని. 603

మ. బలిదై త్యేంద్రకరద్వయీకృతజలప్రక్షాళనవ్యాప్తికిం
జలజాతాక్షుఁడు సాఁచె యోగిసుమనస్సంప్రార్థితశ్రీదమున్
గలితానమ్రసురమాలలాటపదవీకస్తూరికాళాదమున్
నలినామోదము రత్ననూపురితనానావేదమున్ బాదమున్. 604

క. సురలోకసముద్ధరణము, నితరశ్రీకరణ మఖిలనిగమాంతాలం
కరణము భవసంహరణము, హరిచరణము నీటఁ గడిగె నసురోత్తముఁడున్.

వ. ఇట్లు ధరణీసురదక్షిణచరణప్రక్షాళనంబు సేసి వామపాదంబు గడిగి తత్సావన
జలంబు శిరంబునం జల్లుకొని వార్ధి దేశకాలాదిపరిగణంబు సేసి. 605

శా. విప్రాయ ప్రకటవ్రతాయ భవతే విష్ణుస్వరూపాయ వే
దప్రామాణ్యవిదే త్రిపాదధరణిం దాస్యామి యంచుం గ్రియా
దీపుల్మిం డై దనుజేశ్వరుండు వడుగుం జేసాఁచి పూజించి బ్ర
హ్మ ప్రీతమ్మని దార వోసె భువనం బాశ్చర్యముం బొందఁగన్. 607

వ. తత్కాలంబున. 608

ఆ. నీరథారఁ బడఁగనీక యడ్డంబుగాఁ, గలశరంధ్ర మాఁపఁగాను దెలిసి
హరియుఁ గావ్యనేత్ర మటఁ గుశాగ్రంబున, నడువనేక నేత్రుఁ డయ్యె నతఁడు. 610

వ. అంత.

మ. అమరారాతికరాటతోజ్జితపవిత్రాంభఃకరశ్రేణికిం
గమలాధీశ్వరుఁ డొడ్డె ఖండితదివౌకస్స్వామిజిన్నస్తముం
గమలాకర్షణసుప్రశస్తము రమాకాంతాకుచోపాస్తముం
విమలశ్రీకుచశాతమూచుకతటీవిన్యస్తముం హస్తమున్. 611

క. మునిజననియమాధారను, జనితాసురయువతినేత్రజలకణధారన్
దనుజేంద్రనిరాధారను, వనజాక్షుఁడు గొనియెఁ బలినివర్జితధారన్. 612

ఆ. కమలనాభు నెఱిఁగి కాలంబు దేశంబు, నెఱిఁగి శుక్రమూట లెఱిఁగి నాశ[గలఁడె.
మెఱిఁగి పాత్రమనుచు నిచ్చె దానము బలి,మహి వదాన్యుఁ డొరుఁడు మతియుఁ

క. బలి నేసినదానమునకు, నలినాక్షుఁడు నిఖిలభూతనాయకుఁ డగుటం
గలకిల మని దశదిక్కులు, బళిబళి యని పొగడె భూతపంచక మనఘా 614

క. ప్రీతిదాన మిచ్చునతఁడును, నతికాంక్షఁ బరిగ్రహించునతఁడును దురిత
చ్యుతు లై శతవత్సరములు, శతమఖలోకమునఁ గ్రీడ సలుపుదు రెలమిన్.

వ. అట్లు గావున నేదానంబును భూదానంబునకు సదృశంబు గానేరదు గావున
వసుధరాదానం బిచ్చితి వుభయలోకంబులం గీర్తిసుకృతంబులు గడయు వని
పలికి యమ్మాయావటుం డిట్లనియె. 616

క. ఇది యేమి వేడి తని నీ, మది వగ కథా వోయుమా సత్కీ పెం
పొదవఁగఁ గోరిన యర్థం, బిది యిచ్చుట ముజ్జగంబు లిచ్చుట మాకున్. 617

వ. అని పలికినవటునిపలుకులకు హర్షనిర్భరచేతస్కుండై వైరోచనుండు. 618

ఆ. పుట్టి నేర్చుకొనెనొ పుట్టక నేర్చెనో, చిట్టిబుద్ధి లిట్టిపొట్టివడుగు
బొట్ట నున్న వెల్ల బూమెలు నని నవ్వి, యెలమి ధరణిదాన మిచ్చె నపుడు.

వామనమూర్తి విశ్వరూపము నొంది విజృంభించుట.

ఆ. గ్రహమునీంద్రసిద్ధగంధర్వకిన్నర, యక్షదేవతాధిపతులు
వొగడి రతనిపెంపుఁ బుష్పవర్షంబులు, గురిసె దేవదూర్యకోటి మొరసె. 620

వ. ఇట్లు ధారాపరిగ్రహంబు సేసి. 621

శా. ఇంతింతై పటుఁడింతయై మఱియుఁ దానింతై నభోవీథిపై
నంతై తోయదమండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువునిపై నంతై మహార్ణాటిపై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై. 622

మ. రవిబింబం బుపమింపఁ బాత్ర మగు ఛత్త్రంబై శిరోరత్నమై
శ్రవణాలంకృతియై గళాభరణమై సౌవర్ణకేయూరమై
ఛవిమత్కంకణమైకటిస్థలి నుదంచద్ఘంటయై నూపుర
ప్రవరంబై పదపీఠమైవటుఁడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్. 623

వ. ఇట్లు విష్ణుండు గుణత్రయాత్మకం బగువిశ్వరూపంబు ధరియించి భువియును
నభంబును దివంబును దిశలును దిగ్ఛిద్రంబులును సముద్రంబులును జలద
ఖిలభూతనివహంబులుం దానయై యేకీభవించి క్రమక్రమంబున భూలోకంబు
నకుం బొడవై భువర్లోకంబు నతిక్రమించి సువర్లోకంబును దలకడచి మహా
ర్లోకంబు దాఁటి జనోలోకంబునకు మీఁదై తపంబునకు నుచ్ఛ్రితుండై సత్యలో
కంబుకంటె నొన్నత్యంబు వహించి యెడ లిఱిముఱి సందులు రంధ్రంబులు లే
కుండ నిండి మహాదేహమహితుం డై చరణతలంబున రసాతలంబును బాదంబుల
మహీయసు జంఘుల మహీధ్రంబులును జానువులఁ బతత్త్రిసముదయంబులును
నూరువుల నింద్రసేనమరుద్గణంబులును వాసస్థలంబున సంధ్యయు గుహ్యంబు
నఁ బ్రజాపతులును జఘనంబున ననుజులును నాభి నభంబును నుదరంబున సుద
ధిసప్తకంబును నురంబునఁ దారకానికరంబును హృదయంబున ధర్మంబును
నురోజంబుల ఋతసత్యంబులును మనంబునఁ జంద్రుండును వక్షంబునఁ గమల
హస్త యగురక్ష్మియుఁ గంఠంబున సామాదిసమస్తవేదంబులును భుజంబుల

బురందరాదిదేవతలును గర్ణంబుల దిశలును శిరంబున నాకంబును శిరోజంబుల మేఘుంబులును నాసాపుటంబున వాయువును నయనంబుల సూర్యుండును వదనంబున వహ్నియు వాణి నఖిలచ్ఛందస్సముదయంబును రసనను జలేశుండును భ్రూయుగళంబున విధినిషేధంబులును జెప్పల నహోరాత్రంబులును లలాటంబునఁ గోపంబును నధరంబున లోభంబును స్పర్శంబునఁ గామంబును రేతంబున జలంబును బృష్ఠంబున నధర్మంబును గ్రమణంబుల యజ్ఞంబులును ఛాయల మృత్యువును నగవున నానేకమాయావిశేషంబులును రోమంబుల నోషధులును నాడీప్రదేశంబుల నదులును నఖంబుల శిలలును బుద్ధి నజుండును బ్రాణంబుల దేవర్షిగణంబులును గాత్రంబున జంగమస్థావరజంతుసంఘంబులును గలవాఁడై జలధరనినదశంఖ శార్ఙ్గసుదర్శనగదాదండఖడ్గాక్షయబాణతూణీరవిభ్రాజితుండును మకరకుండల కిరీట కేయూరహార కటకకంకణ కౌస్తుభమణిమేఖలాంబరవనమాలికావిరాజితుండును సునందనందజయవిజయప్రముఖపరిచరవాహినీసందోహపరివృతుండును నమేయ తేజోవిరాజితుండును నై బ్రహ్మాండంబు దనమేనికప్పు తెఱంగున నుండ విజృంభించి. 624

మ. ఒకపాదంబున భూమిఁ గప్పి దివి వే ఱొంటఁ నిరోధించి యొం
డొకటఁ మీఁదిజగంబు లెల్లఁ దొడి యొం డొంటిఁ విలంఘించి ప
ట్టుక బ్రహ్మాండకటాహముం బగిలి వేండ్రం బై పరుల్ గాన రా
కొకఁ డై వాగ్దృగలభ్యుఁ డై హరి విభుం డొప్పారె విశ్వాకృతిన్. 625

ఆ. ఒకపదంబు క్రింద నుర్వి పద్మము నంటి, కొన్న పంకలవము కొమరుఁ దాల్చె
నొకటి మీఁదఁ దమ్మి కొదిఁగినతేటి నా, వెలసె మిన్ను నృప త్రివిక్రమమున.
వ. తత్సమయంబున. 627

ఆ. జగము లెల్ల దాఁటి చనినత్రివిక్రము, చరణనఖరచంద్రచంద్రికలను
బొనుఁగుపడియె సత్యమున బ్రహ్మతేజంబు, దివసకరునిరుచుల దివియవోలె. 628

సీ. భవబంధములఁ బాసి బ్రహ్మలోకంబునఁ గాఁపురంబులు సేయుమునులు రాజు
లామరీచ్యాదులు నాసనందాదులు నాదివ్యయోగీంద్ర లచట నెపుడు
మూర్తిమంతంబులై మ్రోయుపురాణతర్కామ్నాయనియమేతిహాసధర్మ
సంహితాదులు గురుజ్ఞానాగ్నినిర్దగ్ధకర్ములై మతీయును గలుగునట్టి
ఆ. వార లెల్లఁ జొచ్చి వచ్చి సర్వాధపు, నంఘ్రిఁ జూచి మ్రొక్కి రధికభక్తి
దమమనంబులందుఁ దలఁచునిధానంబు, గంటి మనుచు నేఁడు మంటి మనుచు.

మ. తనపుట్టి ల్లిదె పొ మ్మటంచు నజుఁడుం దన్నా భిపంకేరుహాం
బు నిరీక్షించి నటించి యున్నతపదంబుం జూచి తత్పాదసే
చనముం జేసెఁ గమండలూదకములం జల్లించి తత్తోయములో
వినువీథిం బ్రవహించె దేవనది నా విశ్వత్రికీర్తిప్రభన్. 630

వ. తత్సమయంబున. 631

సీ. యోగమార్గంబున నూహించి బహువిధపుష్పదామంబులఁ బూజ నేసి
దివ్యగంధంబులు దెచ్చి సమర్పించి ధూపదీపములఁ దోడ్తోడ నిచ్చి
భూరిలాజాక్షతంబులు సల్లి ఫలములు గానిక లిచ్చి రాగములఁ బొగడి
శంఖాదిరవములు జయ ఘోషములుఁజేసి కరుణాంబునిధి త్రివిక్రమ యటంచు

ఆ. బ్రహ్మ మొదలు లోకపాలురు గొనియాడి, రెల్లదిశల వనచరేశ్వరుండు
జాంబవంతుఁ డరిగి చాటె భేరిధ్వని, వెలయఁజేసి విష్ణువిజయ మనుచు. 632

క. అన్నిజగంబులఁ దా నై, యున్నజగన్నాథుఁ జూడ నొగి భావింపం
గ న్నందక మన మందక, సన్నుతులం జేసి రపుడు సభ్యులు బలియున్. 633

వ. అంత నొయ్యన పూర్వప్రకారంబున వామనాకారంబు వహించి యున్న వామనుని గని పదత్రయవ్యాజంబున నిత్తండు సకలమహీమండలంబు నాక్రమించెఁ గపటవటురూపతిరోహితుం డగువిష్ణుం డని యెఱుంగక మనదానవేంద్రుండు సత్యసంధుండు గావున మాట దిరుగక యిచ్చె నతనివలన నేరంబు లే దీకుబ్జుండ్రప్రతిహతతేజగిప్రభావంబున సజ్జకంబుగా నిజ్జగంబులం బరిగ్రహించి పర్జన్యాదులకు విసర్జనంబు సేయం దలంచి యున్నవాఁ డీపాఱునిం దూఱీ పాఱనీక నిర్జించుట కర్జం బని తర్జనంబులును గర్జనంబులును జేయుచు వజ్రాయుధాదిమరుజ్జేతలగు హేతిప్రహేతివిప్రచిత్తిముఖ్యులయినరక్కసులు పెక్కండ్రుక్కుమిగిలి యుద్ధంబునకు సన్నద్ధులై పరశుపట్టిసభల్లాదిసాధనంబులు ధరియించి కసిమసంగి ముసరికొని దశదిశలం బ్రసరించినంజూచి హరిపరిచరులు సునందనంద జయజయంత విజయ ప్రబలోద్బల కుముద కుముదాక్ష తార్క్ష్య పుష్పదంత విష్వక్సేనశ్రుతదేవ సాత్వతప్రముఖులగుదండనాథు లయుతవేదండసముద్దండబలులు దమతమయూథంబుల నాయుధంబులతోడం గూర్చుకొని దానవానీకంబులఁ బరలోకంబున కనుచువార లై వారల నెదుర్కొని కదనంబునకుఁ బరవసంబు సేయు చున్నం గనుంగొని శుక్రుఁడుపంబుఁ దలంచి దనుజవల్లభుం డిట్లనియె.634

సీ. రాక్షసోత్తములార రండు పోరాడక కాలంబు గా దిది కలహామునకు.
సర్వభూతములకు సంపదాపదలకుఁ బ్రభు వైనదైవంబుఁ బరిభవింప
మన మోపుదుమె తొల్లి మనకు రాజ్యంబును సురలకు నాశంబు సొరిది నిచ్చి
విపరీతముగఁ జేయువేల్పు నే మందము మనపాలిభాగ్యంబు మహిమ గాక
తే. వెఱచి పలుమాఱుఁ బాఱెడివిష్ణుభటులు, మిమ్ము నెగచుట దైవంబుమేరగాదె
మనకు నెప్పుడు దైవంబు మంచిదగును, నాఁడుగెలుతము పగవారి నేఁడువలదు. 635

వ. అదియునుం గాక, 636

క. బలుదుర్గంబులు సచివ్రులు, బలములు మంత్రౌషధములు బహుశేముషియుం
గలిగియు సామోపాయం, బులఁ గాల మెఱింగి నృపుఁడు మోరుట యొప్పున్.

వ. అట్లు గావున రణంబున కిప్పుడు శత్రుల మోహరించుట కార్యంబు గాదుమనకుం దగుకాలంబున జయింతము నలంగక తొలంగుం డనినఁ దలంగి భాగవతభట భీతు లై చిక్కి రక్కసులు రసాతలంబునకుం జని రంత హరిహృదయం బెఱింగి తార్క్ష్యనందనుండు యాగసుత్యాహంబున వారుణపాశంబుల నసుర వల్లభుని బంధించె నంత. 633

క. బాహులుఁ బదములుఁ గట్టిన, శ్రీహరికృప గాక యేమి సేయుదు నని సం
దేహింపక బలి నిలిచెను, హాహారవ మెసఁగె దశదిగంతములందున్. 639

క. సంపద నెడియును ధైర్యముఁ, గంపంబును లేక తొంటికంటెను బెంపుం
దెంపును నెఱుకయు ధైర్యము, సంపనిసురవైరిఁ జూచి వటుఁ డి ట్లనియెన్.

సీ. దానవ త్రిదశభూతల మిత్తు నంటిని ధరణిఁ జంద్రార్కు లెందాఁక నుందు
రంతభూమియు నొక్కయడుగయ్యెనాకును స్వర్లోకమును నొక్కచరణమయ్యె
నీసొమ్ము సకలంబు నేఁడు రెండడుగులు గడమసాదమునకుఁ గలదె భూమి
యిచ్చెద నన్నార్థ మీనిదురాత్ముండు నిరయంబుఁ బొందుట నిజము గాదె
తే. కాన దుర్గతికిని గొంతకాల మరుగు, కాక యిచ్చెదవేని వేగంబ నాకు
నిపుడు మూఁడవపదమున కిమ్ముఁ జూపు, బ్రాహ్మణాధీనములు ద్రోణ బ్రహ్మవళి మె.

వ. అని యిట్లు వామనుండు వలుక సత్యభంగసందేహవిషదిగ్ధశల్యోద్ధృత్తహృద
యుం డయ్యును విషణ్ణుండుగాక వైరోచనిప్రసన్నవదనంబుతోడఁ జిన్నిప్రోడ
వడుగున కి ట్లనియె. 642

ఆ. సూనృతంబు గాని సుడియదు నాజిహ్వ, బొంకఁ జాల నాకు బొంకు లేదు
నీతృతీయపదము నిజము నాశిరమున, నెలవు సేసి పెట్టు నిర్మలాత్మ. 643

ఆ. నిరయమునకుఁ బ్రాప్తనిగ్రహంబునకును, బదవిహీనతకును బంధనమున
కర్థభంగమునకు నఖిలదుఃఖమునకు, వెఱువదేవ బొంక వెఱిచినట్లు. 644

వ. అదియునుం గాక. 615

సీ. తల్లిదండ్రులు నన్నదమ్ములుఁ జెలికాండ్రు గురువులు శిక్షింపఁ గొఱఁతవడునె
పిదప మేలగుఁగాక పృథుమదాంధులకును దానవులకు మాకుఁ దఱి యెఱింగి
విభ్రంశచతుర్వు వెలయ నిచ్చుటఁ జేసి గురువులలో నాదిగురువ వీవ
నీవు బంధించిన నిగ్రహమో లజ్జయో నష్టియో బాధయో తలంప
తే నిన్ను నెవరించి పోరాడి నిర్జకారు, లాదియోగీంద్ర లందెడునట్టిచెంకి
నందరే తొల్లి పెక్కండ్రు హర్షమూర్తి, యీశ నీయెడ దుర్లభ మేమి గలదు.

మ. చెలియే మృత్యువు చుట్టమే యముఁడు సంసేవార్థులే కింకరుల్
శిలలం జేసెనె బ్రహ్మ దన్ను దృఢమే జీవంబు నోచెల్లరే
చలితంబొట యెఱుంగ కీకపటసంసారంబు నిక్కంబుగాఁ
దలఁచుఁ మూఢుఁడు సత్యదానకరుణాధర్మాదినిర్ముక్తుఁడై. 647

సీ. చుట్టాలు దొంగలు సుతులు ఋణస్థులు కాంతలు సంసారకారణములు
ధనము లస్థిరములు దను వతిచంచల గార్హ్యస్థ లన్యాలు గడచుఁ గాల
మాయువు సత్వర మైశ్వర్య మతిశీఘ్ర మని కాదె తనుతండ్రి నతకరించి
మాతాత సాధుసమ్మతుఁడు ప్రహ్లాదుండు నీపాదకమలంబు నియతిఁజేరె

తే. భద్రుఁడతనికి మృతి లేనిబ్రదుకు గలిగె, వైరు లై కాని తొల్లి మావారుగాన
రథ్ధి వై వచ్చి నీవు నన్నడుగు టెల్లఁ, బద్మలోచన మాపుణ్యఫలము గాదె. 648

649

వ. అని యిట్లు పలుకు చున్న యవసరంబున.

శా. ఆదై తేయేంద్రుఁడు పీనవక్షు నవపద్మాక్షుం బికంగాంబరా
చ్ఛాదుఁ నిర్మలసాధువాదు ఘనసంసారాదినిచ్ఛేదు సం
శ్రీదుఁ భక్తిలతాతిరోహితహరిశ్రీపాదు నిగ్గఖేదుఁ బ్ర
హ్లాదుఁ బోధకళావినోదుఁ గనియెఁ హర్షంబుతో ముందటన్. 650

వ. ఇట్లు సమాగతుండై నతమాతం గనుంగొని విరోచననందనుండు వారణపా
శబద్ధుండు గావునఁ దనకుం దగిననమస్కారంబు సేయ రామింజేసి సంకులాశ్రు
విలోలలోచనుం డై సిగ్గుపడి నతశిరస్కుం డై నమ్రభావంబున మ్రొక్కు
చెల్లించె నంతఁ బ్రహ్లాదుండు ముఖమండపంబున సునందాదిపరికరసమేతుం డై
కూర్చున్న వామనదేవునిం గని యానందబాష్పంబులుఁ బులకాంకురంబులుఁ
నెఱయ దండప్రణామం బాచరించి యి ట్లని విన్నవించె. 651

సీ. ఇతనికి మున్ను నీ వింద్రపదం బిచ్చి నేఁడు త్రిప్పుటయును నెఱయ మేలు
మోహనాహంకృతి మూలంబు గర్వాంధతమసవికారంబు దాని మాన్పి
కరుణ రక్షించుట గాక బంధించుటే తత్త్వజ్ఞానకు మహేంద్రత్వ మేల
నీపాదకమలంబు నియతిఁ గొల్చినదానిఁ బోలునే సురరాజ్యభోగపరత

తే. గర్వ మేపారఁ గన్నులుఁ గానరావు, చెవులు వినరావు చిత్తంబు సిక్కువడును
మఱచు నీసేవ లన్నియు మహిమ మాన్పి, మేలు సేసితి నీమేటి మేర సూపి. 653

వ. అని పలికి జగదీశ్వరుండు నిఖిలలోకసాక్షీయు నగునారాయణదేవునకు నమ
స్కరించి ప్రహ్లాదుండు వలుకు చున్న సమయంబున.

మ. తతమత్తద్విపయాన యై కుచనిరుంధచ్ఛోళసంవ్యాన యై
ధృతబాష్పాంబువితాన యై కరయుగాధీనాలికస్థాన యై
పతిభిక్షాం మమ దేహి కోమలమతే పద్మాపతే యంచుఁ ద
త్పతి వింధ్యావళి సేర వచ్చెఁ ద్రిజగద్రక్షామణిన్ వామనున్. 654

వ. వచ్చి యచ్చెడియ తచ్చరణసమీపంబునం బ్రణత యై నిలువంబడి యి ట్లనియె.

క. నీకుం గ్రీడార్థము లగు, లోకంబులఁ జూచి పరులు లోకులు కుమతుల్
లోకాధీశుల మందురు, లోకములకు రాజ వీవ లోకస్తుత్యా. 656

క. కాదనఁడు పొమ్ము లే దీ, రా దనఁడు జగత్త్రయైకరాజ్యము నిచ్చెన్

నాదయితుఁ గట్ట నేటికి, శ్రీగయితాచిత్తచోర శ్రితమందారా. 657

వ. అని యిట్లు వింధ్యావళియుం బ్రహ్లాదుండును విన్నవించునవసరంబున హిరణ్య
గర్భుండు సనుదెంచి యిట్లనియె. 658

సీ. భూతలోకేశ్వర భూతభావన దేవదేవ జగన్నాథ దేవవంద్య
తనసొమ్ము సకలంబుఁ దప్పక నీ కిచ్చె దండయోగ్యుఁడు గాఁడు దానపరుఁడు
గరుణింప నర్హుండు గమలలోచన నీకు విడిపింపు మాతని వెఱపు దీర్చి
తోయపూరము సల్లి దూర్వాంకురంబులఁ జేరి నీపదము లర్చించునట్టి

తే. భక్తియుక్తుఁడు లోకేశపదము నందు, నీవు ప్రత్యక్షముగ వచ్చి నేఁడు వేఁడ
నెఱిఁగి తనరాజ్యమంతయు నిచ్చినట్టి, బలికిఁ దగునయ్య దృఢపాశబంధనంబు. 659

వ. అని పలికిన బ్రహ్మవచనంబులు విని భగవంతుం డి ట్లనియె. 660

సీ. ఎవ్వనిఁ గరుణింప నిచ్ఛించితిని వాని యఖిలవిత్తంబు నే నపహరింతు
సంసారగురుమద స్తబ్ధుఁడై యెవ్వఁడు దెగఁడి లోకము నన్ను ధిక్కరించు
నతఁ డెల్లకాలంబు నఖిలయోనులయందుఁ బుట్టును దుర్గతి బొందుఁ బిదప
విత్తవయోరూపవిద్యాబలైశ్వర్యకర్మజన్మంబులగర్వ ముడిగి

తే. యేకవిధమునవినయుఁడై యెవ్వఁ డుండు, వాఁడునాకూర్చిరక్షింపవలయువాఁడు
స్తంభలోభాభిమానసంసారవిభవ, మత్తుఁడై చెడ నొల్లఁడు మత్పరుండు. 661

శా. బద్ధుండై గురుశాపతప్తుఁ డయి తా బంధుప్రజత్యక్తుఁ డై
సిద్ధైశ్వర్యముఁ గోలుపోయి విభవక్షీణుండు నై పేద యై
శుద్ధత్వంబును సత్యముం గరుణయుఁ సొంపేమియుం దప్పఁ డు
ద్బద్ధుం డై యజయాఖ్యమాయ గెలిచెం బుణ్యుం డితం డల్పుఁడే. 662

ఆ. అసురనాథుఁ డనుచు ననఘునిమర్యాద, యేను జూత మనుచు నింత వలుక
నిజము వలికె నితఁడు నిర్మలాచారుండు, మేలు మేలు నాకు మెచ్చువచ్చు. 663

క. సావర్ణిమనువువేళను, దేవేంద్రుం డగు నితండు దేవతలకు దు
ర్భావిత మగునాచోటికి, రావించెద నంతమీఁద రక్షింతు దయన్. 664

క. వ్యాధులుఁ దప్పులు నొప్పులు, బాధలుఁ జెడి విశ్వకర్మభావితదనుజా
రాధితసుతలాలయమున, నేఁ జెలువొందుండు నితఁ డడ్డాకన్. 665

వ. అని పలికి బలిం జూచి భగవంతుం డి ట్లనియె. 666

సీ. నేఁడుంబు నీకింద్రసేనమహారాజ వెఱవకు మేలు నీవితరణంబు
వేలుపు లం దుండి వేడుకపడుదురు దుఃఖంబు లిడుములు దుర్హరణము
లాతురతలు నొప్పు లం దుండువారికి నొందవు సుతలమం దుండు నీవు
నీపంపు నేయనినిర్జరారాతుల నాచక్ర మేతెంచి నజకు చుండు

ఆ. లోకపాలకులకు లోను గా వక్కడ, నన్యు లెంతవార లచట నిన్ను
నెల్లప్రొద్దు వచ్చి యేను రక్షించెదఁ, గరుణతోడ నీకుఁ గాన పత్తు. 667

క. దానవదైత్యులసంగతిఁ, బూనిననీయసుభావమును దోడ్తో మ
ద్ధ్యానమునఁ దలఁగి పోవును, మానుగ సుతలమున నుండుమా మాయాజ్ఞన్.

వ. అని యిట్లు పలుకు చున్న ముమ్మూర్తులముదుకవేల్పు దియ్యనినెయ్యంపుఁబలుకుఁ
జెఱుకురసంపుసోనలు వీనుల తెరువులం జొచ్చి లోను బయలు నిండి తెప్పలకప్ప
దప్పం ద్రోచికొని కనుఁగవకొలంకుల నలుఁగులు వెడలినచందంబున సంతసంబునం
గన్నీరు మున్నీ రై పఱవ నుపగిఫలకంబునం బులకంబులు కులకంబు లయి తిల
కంబు లొత్తఁ గేలు మొగిడ్చి నెకొన్న వేడుకం ద్రొక్కుడువడుచుఁ జిక్కని
చిత్తంబునఁ జక్కనిమాటల రక్కసులఱేఁ డిట్లనియెఁ. 669

ఉ. ఎన్నఁడు లోకపాలకుల నీకృపఁ జూడనినీవు నేఁడు న
న్నున్నతుఁ జేసి నాబ్రదుకు నోజయు నానతి యిచ్చి కాచి తీ
మన్నన లీదయారసము మాటలపెద్దతికంబుఁ జాలవే
పన్నగతల్ప ని న్నెఱిఁగి పట్టిన నాపద గల్గ నేర్చునే. 670

వ. అని పలికి హరికి నమస్కరించి బ్రహ్లాదుం బ్రణామంబు సేసి యిందుధరునకు వం
దనం బాచరించి బంధవిముక్తుం డై తనవారలతోఁ జేరికొని బలిసుతలంబునకు
జనియెఁ నంత హరికృపావశంబునం గృతార్థుం డై కులోద్ధారకుం డయినమను
మనిం గని సంతోషిని ప్రహ్లాదుండు భగవంతునఁ కిట్లనియెఁ. 671

సీ. చతురాననుఁడు నీప్రసాదంబు గానఁడు శర్వుఁ డీలక్ష్ములజాడఁ బొందఁ
డన్యుల కెక్కఁడి దసురులకును మాకు బ్రహ్మాదిపూజితపదుఁడ వయిన
దుర్లభుండవు నీవు దుర్గపాలుఁడ వైతి పద్మజాదులు భవత్పాదపద్మ
మకరందసేవనమహిమ నైశ్వర్యంబు లందిరి కాక మే మల్పమతుల

తే. మధికదురోధ్యులము కుత్సితాత్మకులము, నీకృపాదృష్టిమార్గంబు నెలవు సేర
నేమితప మాచరించితి మెన్నఁగలమె, మమ్ముఁ గాచుట చిత్రంబు మంగళాత్మ.

వ. అదియునుం గాక. 673

ఆ. సర్వగతుఁడ వయ్యు సమదర్శనుఁడ వయ్యు, నొకట విషమవృత్తి నుండు దరయ
నిచ్చలేనివారి కీవు భక్తులు గోరు, తలఁపు లిత్తు కల్పతరువుమాడ్కి. 674

వ. అని విన్నవించు చున్నప్రహ్లాదుం జూచి పరమపురుషుం డిట్లనియెఁ. 675

తే. వత్స ప్రహ్లాద మేలు నీవారు నీవు, సొరిది మనువునఁ దోడ్కొని సుతలమునకుఁ
బయన మై పొమ్ము నే గదాపాణి నగుచుఁ, జేరి రక్షింప దురితంబు సెందదచట.

వ. అని యిట్లు నియమించినం బరమేశ్వరునకు నమస్కరించి వలగొని కరకమలపుట
ఘటితనిటలతటుం డై వీడ్కొని బలిం దోడ్కొని సకలాసురయూథంబునుం
దాను నొక్కమహాబిలద్వారంబు సొచ్చి ప్రహ్లాదుండు సుతలలోకంబునకుం
జనియెఁ నంత బ్రహ్మవాదు లయినయాజకులసభామధ్యంబునం గూర్చున్న శుక్ర
నిం జూచి నారాయణుం డిట్లనియెఁ. 677

ఆ. ఏమి గొఱఁతవడియె నీబలిజన్నఁబు, విస్తరింపు కడమ విప్రవర్య
విషమ మయినకర్మవిసరంబు బ్రాహ్మణ, జనులు సూచినంత సమతఁ బొందు.
వ. అనిన శుక్రుం డిట్లనియె. 679

సి. అఖిలకర్మంబుల కధినాథుఁడవు నీవ యజ్ఞేశుఁడవు నీవ యజ్ఞపురుష
ప్రత్యక్షమున నీవు పరితుష్టి నొందినఁ గడ మేల కల్గు నేకర్మములకు
ధనదేశకాలార్హతంత్రమంత్రంబులఁ గొఱఁతలు నిన్నుఁ బేరొక్కనిన మాను
నయినఁ గావింతు నీయానతి భవదాజ్ఞ మెలఁగుట జనులకు మేలుగాదె
తే. యింతకంటెను శుభము నాకెచటఁగలుగు, ననుచుహరిపంపుశిరమునసావహించి
కావ్యుఁడసురేంద్రుజన్నంబుకడమదీర్చె, మునులువిప్రులుసాహాయ్యమునఁ జరింప
వ. ఇవ్విధంబున వామనుం డయి హరి బలి నడిగి మహిం బరిగ్రహించి తనకున గ్రజుం
డగునమరేంద్రునకుం ద్రిదివంబు సదయుం డయి యొసంగెనత్తఱి దక్షభృగు
ప్రముఖప్రజాపతులును భవుండును గుమారుండును దేవర్షిపితృగణంబులును
రాజులును దానును గూడికొని చతురాననుండు గశ్యపునకు నదితికి సంతో
షంబు గా లోకంబులకు లోకపాలురకు వామనుండు వల్లభుం డని నియమించి
యంత ధర్మంబునకు యశంబునకు లక్ష్మికి శుభంబులకు దేవతలకు వేదంబు
లకు స్వర్గాపవర్గంబులకు నుపేంద్రుఁడు ప్రథానుం డని సంకల్పించె నాసమ
యంబునఁ 681

క. కమలజుఁడు లోకపాలురు, నమరేంద్రునిఁ గూడి దేవయానంబున న
య్యమరావతికిని వామను, నమరం గొనిపోయి రంత నటమోఁద నృపా. 682

ఆ. బల్లిదంపుఁదోడు ప్రాపున నింద్రుని, కింద్రపదము సేరు టిట్లు గలిగెఁ
దనకు నాధ్యుఁ డైనతమ్ముఁడు గలిగినఁ, గోర్కి లన్న కేల కొఱఁత నొందు.
క. పా లడుగఁడు మే లడుగం, డేలఁడు భిక్షించి యన్న కిచ్చుఁ ద్రిజగముల్
వేలుపులతల్లికడపటి, చూలుం బోలంగఁ గలరె సొలయనితమ్ముల్. 684
ఆ. కడుపు బదర గాఁగ గొడుకులఁ గనుకంటెఁ, దల్లి కొకఁడె చాలు బల్లిదుండు
త్రిదశగణముఁ గన్నయదితి గానుపు దీఱఁ, జిన్ని మేటివడుగుఁ గన్నయట్లు.
వ. ఇట్లు దేవేంద్రుండు వామనభుజపాలితంబగు త్రిభువనసామ్రాజ్యవిభవంబునురల
నంగీకరించె నప్పుడు బ్రహ్మయు శర్వుండును గుమారుండును భృగుప్రముఖు
లయినమునులును బితృదేవతలును దక్షాదిప్రజాపతులును సిద్ధులును వైమాని
కులును మఱియుం దక్కినవారలును బరమాద్భుతం బైనవిష్ణునిసుమహత్కర్మం
బులకు నాశ్చర్యంబు నొందుచుఁ బ్రశంసించుచు నాడుచుం బాడుచుఁ దమతమ
నివాసంబులకుం జని రని చెప్పి శుకుం డిట్లనియె. 686
తే. మనుజనాథత్రివిక్రముమహిమకొలఁది, యెఱుఁగఁదర్కింపలెక్కింపనెవ్వఁడోపుఁ
గులధిసీరేణుకణములు గుఱుతు పెట్టు, వాఁడు నేరఁడు దక్కినవారిపలమె 687

క. అద్భుతవర్తనుఁ డగుహరి, సద్భావిత మైనవిమలచరితము వినువాఁ
డుద్భటవిక్రముఁ డై తుది, నుద్భాసితలీలఁ బొందు నుత్తమగతులన్. 688

తే. తగిలి మానుష మైత్యక దైవకర్మ, వేళలందుఁ ద్రివిక్రమవిక్రముఁబు
లెక్కడెక్కడఁ గీర్తింతు రెవ్వరేనిఁ. బొందుదురు నిత్యసౌఖ్యంబు భూవరేంద్ర.

మత్స్యావతారకథాప్రారంభము.

వ. అని యిట్లు శుకుండు రాజునకు వామనావతారచరితంబు సెప్పె నని సూతుండు
ముసులకుం జెప్పిన విని వార లతని కిట్లనిరి. 690

సీ. విమలాత్మ విన మాకు వేడ్క యయ్యెడు మున్ను హరిమత్స్యమైనవృత్తాంత మెల్ల
గర్భబద్ధునిభంగి ఘనుఁ డీశ్వరుఁడు లోకనిందితం బై తమోనిలయ మైన
మానరూపము నేల మే లని ధరియించె నెక్కడ వర్తించె నేమి నేసె
నాద్యమై వెలయునయ్యవతారమునకు నెయ్యది కారణంబు గార్యాంశ మెట్లు

ఆ. నీవు దగుదు మాకు నిఖిలంబు నెఱిఁగింపఁ, దెలియఁ జెప్ప వలయు దేవదేవు
చరిత మఖిలలోకసౌభాగ్యకరణంబు, గాదె విస్తరింపు క్రమముతోడ. 691

వ. అని మునిజనంబులు సూతు నడిగిన నతం డిట్లనియె మీర లడిగిన యీయర్థంబుఁ
బరీక్షీన్నరేంద్రుం డడిగిన భగవంతుం డగుబాదరాయణి యిట్లనియె. 692

సీ. విభుఁ డీశ్వరుఁడు వేదవిప్రగోసురసాధుధర్మార్థములఁ గావఁ దనువుఁ డాల్చి
గాల్చందంబున ఘనరూపములయందుఁ దనురూపములయందుఁ దగిలియుండు
నెక్కువ దక్కువ లెన్నఁడు నొందక నిర్గుణత్వంబున నెఱయు ఘనుఁడు
గురుతయు గొఱఁతయు గుణసంగతివహించు మనుజేశ చోద్యమే మత్స్యమగుట

తే. వినుము పోయినకల్పాంతవేళఁ దొల్లి, ద్రవిళదేశపురాజు సత్యవ్రతుండు
నీరుద్రావుచు హరిఁ గూర్చి నిష్ఠతోడఁ, దపముఁగావించెనొకయేటితటమునందు.

వ. మఱి యు నొక్కనాఁ డమ్మేదినీకాంతుండు గృతమాలిక యనునేటిపాంత హరి
సమర్పణంబుగా జలతర్పణంబు సేయు చున్నసమయంబున నారాజుదోసిట
నొక్కమీనుపిల్ల దవిలి వచ్చిన నులికిపడి మరలం దరంగిణీజలంబునందు శకుల
శాబకంబు విడిచె నట్లు విడివడి నీటిలో నుండి జలచరపోతంబు భూతలేశ్వరున
కిట్లనియె. 694

మత్తకోకిలము పాటు వచ్చినజ్ఞాతిభూతులు పాపజాతిరుషంబు లీ
యేటఁ గొండొకమీనుపిల్లల నేఁటి పట్టి వధింప న
చ్చోట నుండక నీదుదోసిలి సొచ్చి వచ్చిననన్ను న
ట్టేటఁ ద్రోవఁగఁ బాడియే కృప యింత లేక దయానిధీ. 695

ఆ. వలలు దారు నింక వచ్చి జాలరివేఁట కాఱు నేఱు గలఁచి కార వెట్టి
మిడిసి పోవ నీకు మెడఁ బట్టుకొనియెద, రప్పు డెందుఁ జొత్తు ననఘచరిత. 696

క. భక్షించు కొండె ఋషములు, శిక్షింతురు ధూర్తు లొండెఁ జెడ కుండ ననుఁ

రక్షింపు దీనవత్సల, ప్రక్షీణులఁ గాచుకంటె భాగ్యము గలదే. 697

వ. అనిన విని కరుణాకరుం డగునవ్విభుండు మెల్లన యయ్యంభశ్చరడింభకంబును గమండలు జలంబునం బెట్టి తననెలవునకుం గొనిపోయె నదియు నొక్కరాత్రం బునం గుండిక నిండి తనకు నుండ నిమ్ముసాలక రాజన్యున కిట్లనియె. 698

క. ఉండ నిది గొంచె మెంతయు, నొండొకటిం దెమ్ము భూవరోత్తమ యనుడున్
గండకముఁ దెచ్చి విడిచెను, మండలపతి సలిలకలశమధ్యమునందున్. 699

వ. అడియును ముహూర్తమాత్రంబునకు మూఁడుచేతులనిడుపై యుదంచనంబు నిండి పట్టు సాలక వేఱొండు దెమ్మనవుడు నారాచపట్టి కరుణాగుణంబునకు నాట పట్టు గావున గండకంబు నొండొక్కచిఱుతమడుఁగున నునిచె నదియు నాసరో వరజలంబునకు నగ్గలం బై తనకు సంచరింప నది గొంచెం బని పలికినం బుడమి తేఁడు మంచివాఁ డగుటంజేసి యాకంచరంబు నుదంచితజలాస్పదం బైన హ్రదంబునందు నిడియె నదియు నాసలిలాశయంబునకును నధికంబై పెరుఁగ నిమ్ము సాల దని చెప్పికొనిన నప్పూణ్యుం డొప్పెడినడవడిం దప్పనివాఁడై నతంబున నమ్మహామానంబును మహార్ణవంబున విడిచె నదియును మకరాకరంబునం బడి రాజున కిట్లనుఁ బెనుమొసళ్లు ముసరికొని కసిమసంగి మ్రింగెడి నింతకాలంబు నడపి కడపట దిగవిడువకు వెడలఁ దిగువు మని యెలింగింపం దెలిసి యన్నీటి తిరుగుడు ప్రొడకుం బుడమితేఁ డిట్లనియె. 700

సీ. ఒకదినంబున శతయోజనమాత్రము విస్తరించెదు నీవు వినము చూడ
మిటువంటిఋషముల నెన్నఁడు నెఱుఁగము మానజాతుల కిట్టిమేను గలదె
యేమిటి కెవ్వఁడ వీలీలఁ ద్రిప్పెదు కరుణ నాపన్నులఁ గావ వేఁడి
యంభశ్చరం బైనహరివి నే నెఱిఁగితి నవ్యయ నారాయణాభిధాన

తే. జననసంస్థితిసంహారచతురచిత్త, దీనులకు భక్తులకు మాకు దిక్కు నీవ
నీదులీలావతారముల్ నిఖిలభూత,భూతిహేతువుల్ మ్రొక్కెదఁ బురుషవర్య.

క. ఇతరులము గాము చిత్సం,గతులము మాపాల నీవు గలిగితిభక్త
స్థితుఁడ వగునిన్ను నెప్పుడు, నతి నేసినవాని కేల నాశము గలుగున్. 702

క. శ్రీలలనాకుచవేదికఁ, గేళీపరతంత్రబుద్ధిఁ గ్రీడించుసుఖా
లోలుఁడవు దామసాకృతి, నేలా మత్స్యంబ వైతి వెఱిఁగింపు హరీ. 703

వ. అని పలుకుసత్యవ్రతమహారాజునకు నయ్యుగంబుకడపటఁ బ్రళయవేళా సముద్రంబున నేకాంతజనప్రీతుం డయి విహరింప నిచ్చించి మీనరూపధరుం డైన హరి యిట్లనియె. 704

సీ. ఇట మీఁద నీరాత్రి కేడవదినమునఁ బద్మగర్భుని కొక్కపగలు నిండు
భూర్భువాదికజగంబులు మూఁడు విలయాబ్ధిలోన మునుంగు నాలోనఁ బెద్ద
నావ సేరఁగ వచ్చు నాపంపుపెంపున దానిపై నోషధితతులు బీజ

రాసులు నిడి పయోరాశిలో విహరింపఁ గలవు సప్తర్షులుఁ గలిసి తిరుగ

ఆ. మ్రోలఁ గాన రాక ముంచుపెంజీఁకటి, మిడుకుచుండు మునుల మేనివెలుఁగు
దొలఁకుచుండు జలధి దోధూయమాన మై, నావ దేలు చుండు నరవరేణ్య. 705

వ. మఱియు నన్నావ మున్నీటికరళ్లకు లోను గాకుండ నిరుగెలంకుల వెనుక ముం
దట నేనుఱ కుండఁ బెన్నెఱు లగునాగఱులఁ జడియుచుఁ బొడువ వచ్చిన
బలుగ్రాహంబుల నొడియుచు సంచరించెద నొక్కపెనుఁబాము చేరువ నాయ
నుమతిం బొడసూపెడు దానంజేసి సుడిగాడ్పులకతంబున నావ వడిం దిరుగం
బడకుండ నాకొమ్ముతుదిం బదిలముచేసి నీకును ముసులకును నలజడి సెందకుం
డ మున్నీట నిప్పాటం దమ్మిచూలిరేయి వేగునంతకు మెలంగెద నది కారణంబు
గా జలచరరూపంబుఁ గయికొంటి మఱియునుం బ్రయోజనంబు గలదు నామ
హిమ పరబ్రహ్మం బని తెలియుము నిన్ను ననుగ్రహింతు నని సత్యవ్రతుండు
సూడ హరి దిగోహితుం డయ్యె నయ్యవసరంబున. 706

ఆ. మత్స్యరూపి యైనమాధవునడుగులు, దలఁచికొనుచు రాచతపసి యొక్క
దర్భళయ్యఁ దూర్పు దలగడగాఁ బండి, కాచి యుండె నాఁటికాలమునకు. 707

వ. అంతఁ గల్పాంతంబు డాసిన. 708

క. ఉల్లసితమేఘపంక్తులు, జల్లించి మహోగ్రవృష్టి జడిగొని కురియ
వెల్లి విరిసి జలరాసులు, సెల్లెలికట్టలను దాఁటి సీమల ముంచెన్. 709

వ. తదనంతరంబ. 710

తే. మున్ను పోయినకల్పాంతమున నరేంద్ర, బ్రాహ్మ మనఁగ నైమిత్తిక ప్రళయవేళ
నింగిపై నిట్టతొలఁకుమున్నీటిలోనఁ, గూలె భూతాళి జగములకొలఁదు లెడలి. 712

వ. అంత నమ్మహారాత్రియందు.

మ. నెఱి నెల్లప్పుడు నిల్చి ప్రాణిచయముఁ నిర్మించి నిర్మించి వీ
పిఱియఁ నీల్గుచు నావులించుచు నజుం డేసృష్టియుఁ మాని మే
నొఱగఁ జెప్పలు మూసి కేల్ దలగ డై యుండంగ నిద్రించుచుఁ
గుఱువెట్టం దొడఁగెం గలల్ గనుచు నిర్ఘోషించుచుఁ భూవరా. 713

ఆ. అలసి సొలసి నిదుర నందినపరమేష్ఠి, ముఖమునందు వెడలె మొదలిశ్రుతులు
నపహరించె నొకహయగ్రీవు డనుదైత్యు,భటుఁడు దొంగఁ దొడర బరులవశమె. 714

క. చదువులు దనచేపడినం, జదువుచుఁ బెఁబయల నుండ శంకించి వడిం
జదువులముదుకఁడు గూరుకఁ, జదువులతస్కరుఁడు సొచ్చె జలనిధికడపున్. 715

వ. ఇట్లు వేదంబులు దొంగిలి దొంగరక్కసుండు మున్నీట మునింగిన వాని
జయింప వలసియు మ్రానుదీఁగల విత్తనంబులపొత్తరలు పెన్నీట నాని చెడ
కుండ ననుప వలసియు నెల్లకార్యంబులకుఁ గావలి యగునాపురుషోత్తముం
డప్పెనుఁ రేయిచొరుదలయందు. 716

క. కుఱుగఱులు వలుఁద మీసలు, చిఱుదోఁకయుఁ బసిఁడియొడలుసిరిగలపొడలుఁ
నెఱిమొగము నొక్కకొమ్మును, మిఱుచూపులుఁగలిగి విభుఁడు మీనంబయ్యెన్.

వ. అట్లు లక్షయోజనాయతం బయినపాశీనం బై విశ్వంభరుండు జలధి సొచ్చి.

సీ. ఒకమాటు జలజంతుయూథంబుతోఁ గూడు నొకమాటు దరులకు నుఱికివచ్చు
నొకమాటు మింటికి నుదరి యుల్లంఘించు నొకమాటు లోపల నొదిఁగి యుండు
నొకమాటువారాశినొడలుముంపఁగఁజూచు నొకమాటు బహుండ మెరయఁదలఁ
నొకమాటురుషణకోటినొడిసి యాహారించు నొకమాటుజలములనుమిసివైచు [చు

తే. గఱులు సారించు మీసలు గడలుకొలుపుఁ
బొడలు మెఱయించుఁ గన్నులపొలప మార్చు
నొడలు జలిపించుఁ దళతళ లొలయుమీన
వేషి వెన్నీట నిగమగవేషి యగుచు. 719

వ. అంతకు మున్న సత్యవ్రతుండు మహార్ణవంబులు మహీవలయంబు ముంచునవ
సరంబున భక్తపరాధీనుం డగుహరిం దలంచుచు నుండ నారాయణప్రేరితయై
యొక్కనావ వచ్చినం గనుంగొని. 720

మ. చని సత్యవ్రతమేది నీదయితుఁ డోజం బూని మ్రగ్గిఁగెవి
త్తనముల్ పెక్కులు నావపై నిడి హరిధ్యానంబుతో దానిపై
మునిసంఘంబులు దాను నెక్కి వెఱితో మున్నీటిపైఁ దేలుచుం
గనియెన్ ముందట భక్తలోకహృదలంకర్మణుఁ మీనమున్. 721

వ. కని జలచరేంద్రునికొమ్మున నొక్కపెనుఁబాఁపత్రాట నన్నావఁ గట్టి సంతసించి
డెందంబు నివురుకొని తపస్వులుం దాను నారాచపెద్దమీనాకారుం డగువేల్పు
వేని నిట్లని పొగడం దొడంగె. 722

మ. తమలోఁ బుట్టునవిద్య గప్పికొనుడుం దన్మూలసంసారవి
భ్రమ లై కొందలు దేలుచుం గలఁగుచుఁ బల్వెంటలఁ దైవయో
గమునం దేపరమేశుఁ గొల్చి ఘను లై కైవల్యసంప్రాప్తు లై
ప్రమదం బందుదు రట్టినీవు కరుణం బాలింపు మవ్విశ్వేశా. 723

ఉ. కన్నులు గల్గువాఁడు మఱి కాననివానికిఁ ద్రోవఁ జూపఁగాఁ
జన్నతెఱంగు మూఢునకు సన్నతి దా గురుఁ డౌట సూర్యుఁడే
కన్నులు గాఁగ భూతములఁ గాంచుచు నుండుర మేశ మాకు ను
దన్నయమూర్తివై గురువ వై యలసద్గతిజాడఁ జూపవే. 724

క. ఇంగలముతోడిసంగతి, బంగారము వన్నెగలుగుభంగిని ద్వత్సే
వాంగీకృతులయశుంబులు, భంగంబులఁ బొందు ముక్తి ప్రాపించు హరీ. 725

క హృదయేశ నీప్రసన్నత, పదివేలవపాలిలేశభాగముకతనం
ద్రిదశేంద్రత్వము గల దఁట, తుది నిను మెప్పింప నేది దొరకదు శ్రీశా. 726

Acc NO. 10104

క. పెఱివాఁడు గురుఁ డటంచును, గొఱగానిపదంబు సూపఁ గుజనుం డగు నీ
నెఱిత్రోవ నడవ నేర్చిన, నఱమఱ లేనట్టిపదమునందు దయాబ్ధీ. 727

మ. చెలి వై చుట్టము వై మనస్థ్సితుఁడ వై చిన్మూర్తి వై యాత్త వై
వల నై కోర్కులపంట వై విభుఁడ వై వర్తిల్లుని న్నొల్లకే
పలువెంటంబడి లోక మక్కట వృథాబద్ధాశ మై పోయెడిఁ
నిలువఁ నేర్చునె హేమరాశిఁ గనియుఁ నిర్భాగ్యుఁ డంభశ్శయా. 728

ఆ. నీరరాశిలోన నిజకర్మబద్ధ మై, యుచితనిద్రఁ బొంది యున్నలోక
మేమవాత్తుచేత నెప్పటి మేల్కాంచు, నట్టినీవు గురుఁడ వగుట మాకు. 729

క. ఆలింపుము విన్నప మిదె, వేలుపుగమితేని నిన్ను వేఁడికొనియెదఁ
నాలోనిచిక్కు మానిచి, నీలోనికిఁ గొంచుఁ బొమ్ము నిఖలాధీశా. 730

వ. అని యిట్లు సత్యవ్రతుండు వలికిన సంతసించి మత్స్యరూపంబున మహాసముద్రం
బున విహరించుహరి పురాణపురుషుం డగుటంజేసి సాంఖ్యయోగక్రియాసహిత
యగుపురాణసంహిత నుపదేశించె నమ్మహారాజు మునిసమేతుం డై భగవన్నిగ
దితం బై సనాతనం బగుబ్రహ్మస్వరూపంబు విని కృతార్థుం డయ్యె నతం డిమ్మహా
కల్పంబున వివస్వంతుం డనం బరఁగినసూర్యునకు శ్రాద్ధదేవుం డనజన్మించి శ్రీహరి
కృపావశంబున నేడవమను వయ్యె నంత నవ్విధంబునఁ బెనురేయి నిండునంతకు
సంచరించి జలచరాకారుం డగునారాయణుండు దన్నిశాంతసమయంబున. 731

మ. ఉఱు కంభోనిధి రోసి వేదములకుయ్యా ర్తి న్యముం జూచి వే
గఱు లల్లార్చి ముఖంబు సాఁచి బలువీఁకం దోఁక సారించి మే
న్నెఱయ ఁ దొడలు దీటి మీస లదర ఁ మీనాకృతిఁ విష్ణుఁ డ
క్కఱటిం దాఁకి వధించె ముష్టిదళిత గ్రావ్ణ హయగ్రీవునిన్. 732

వ. అంతం బ్రళయావసానసమయంబున. 733

సీ. ఎప్పుడు వేగునం చెదురుసూచుచు నుండు మునులఁ డెందంబులు ముదము నొందఁ
దెలివితోఁ బ్రక్కనిద్రించుభారతి లేచి యోరపయ్యెదఁ జక్క నొత్తికొనఁగ
మలిన మై పెనురేయి మ్రక్కిన తేజంబు దొంటిచందంబునఁ దొంగలింపఁ
బ్రాణులసంచితభాగధేయంబులు గన్నులకొలుకులఁ గానఁబడఁగ

తే. నవయవంబులు గదలించి యావులించి
నిదురఁ దెప్పిఱి మేల్కాంచి నీల్గి మలఁగి
యొడలు విఱుచుచుఁ గనుఁగవ లుసుముకొనుచు
ధాత గూర్చుండె సృష్టిసంధాత యగుచు. 734

వ. అయ్యవసరంబున. 735

ఆ. వాసవారిఁ జంపి వానిచే పడియున్న, వేదకోటిచిక్కు విచ్చి తెచ్చి
నిదుర మాని యున్న నీరజాసనునకు, నిచ్చెఁ గరుణతోడ నీశ్వరుండు. 736

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.

క. జలరుహనాభునికొఱ కై, జలతర్పణ మాచరించి సత్యవ్రతుఁ డా
జలధి బ్రదికి మను వయ్యెను, జలజాక్షునిఁ గొలువ కెందు సంపద గలదే. 737

ఆ. జనవిభుండు దపసి సత్యవ్రతుండును, మత్స్యరూపి యైనమాధవుండు
సంచరించినట్టిసదమలాఖ్యానంబు, వినినవాఁడు బంధవిరహితుండు. 738

క. హరిజలచరావతారము, బరువడిఁ బ్రతిదినము జదువఁ బరమపదంబున్
నరుఁ డొందు వాని కోర్కలు, ధరణీశ్వర సిద్ధిఁ బొందుఁ దథ్యము సుమ్మా. 739

ఉ. ప్రళయాంభోనిధిలోన మేన్న టంచి నిద్రం జెందువాణీశుమో
ములఁ వేదంబులు గొన్నదైత్యుని మృతిం బొందించి సత్యవ్రతుం
డలరఁ బ్రహ్మము మాటలం దెలిపి సర్వాధారుఁ డై మీన మై
జలధిం గ్రుంకుచుఁ దేలుచుఁ మెలఁగురాజన్మూర్తికిఁ మ్రొక్కెదన్. 740

వ. అని చెప్పి. 741

క. రాజేంద్రదైత్యదానవ, రాజమహాగహనదహన రాజస్తుత్యా
రాజావతంస మానిత, రాజధరార్చితగుణాఢ్య రాఘవ రామా. 742

మాలిని. దివిజరిపువిదారీ దేవలోకోపకారీ
భువనభరనివారీ పుణ్యరక్షానుసారీ
ప్రవిమలశుభమూర్తి బంధుపోషప్రవర్తి
ధవళబహుళకీర్తి ధర్మనిత్యానువర్తి. 743

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్యప్రణీతం బయిన శ్రీమహాభాగవతపురాణం బనుమహా ప్రబంధంబునందు స్వాయంభువస్వారోచిషోత్తమతామస మనువులచరిత్రంబును గరిమకరంబులయుద్ధంబును గజేంద్రరక్షణంబును వైవతచాక్షుషమును పులవర్తనంబును సముద్రమథనంబును గూర్మావతారంబును గరళభక్షణంబును నమృతాదిసంభవంబును దేవాసురకలహంబును హరి గపటకామినీ రూపంబున నసురుల వంచించి దేవతల కమృతంబు వోయుటయు రాక్షసవధంబును హరిహరసల్లాపంబును హరికటకామినీరూపవిభ్రమణంబును వైవస్వత సూర్యసావర్ణి దక్షసావర్ణి బ్రహ్మసావర్ణి భద్రసావర్ణి దేవసావర్ణింద్రసావర్ణి మనువులవృత్తాంతంబును బలియుద్ధయాత్రయును స్వర్గవర్ణనంబును దేవపలాయనంబును వామనావతారంబును శుక్రబలిసంవాదంబును త్రివిక్రమవిస్ఫురణంబును రాక్షసులసుతలగమనంబును సత్యవ్రతోపాఖ్యానంబును మీనావతారంబును ననుకథలు గలయష్టమస్కంధము.

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

నవమస్కంధము

రాజిత మునిపూజిత
వారిధిగర్వాతిరేకవారణబాణా
సూరిత్రాణమహోజ్జ్వల
సారయశస్సాంద్ర రామచంద్ర నరేంద్రా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమే
తుం డయిన సూతుం డిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డయిసపరీక్షిన్నరేంద్రుం 2
డు శుకయోగీంద్రుం గనుంగొని.

సీ. మనువులనడవళ్లు మర్యాదలును వింటి మన్వంతరంబున మాధవుండు
దిరిగినజాడలు చెలిసె సత్యవ్రతుం డనురాజు ద్రవిళదేశాధిపుండు
పోయినకల్పాంతమున విష్ణు నేనించి విజ్ఞానమునఁ బొంది వెలుఁగుతేని
కతఁడు వైవస్వతుం డై పుట్టి మను వయ్యె నతనికి నిక్ష్వాకుఁ డాది గాఁగఁ
తే. బదురు గొడుకులు గల రంద్రు పరఁగ వారి, వంశ మేరీతి వర్తించె వారిలోనఁ 3
జనినవారిని జనువారిఁ జనెడువారిఁ, జెప్పవే వ్యాసనందన చిత్తగించి.

క. చెప్పులార నేఁడు వినియెద, రవివంశమునందుఁ గలుగురాజులకీర్తుల్ 4
వివరింపు వరుసతోడను, భువిఁ బుణ్యులకీర్తి వినినఁ బుణ్యము గాదే. 5

వ. అనినం బరాశరమునిమనుమం డిట్లనియె.

వైవస్వతమనువంశకథనము.

ఆ. వినుము మనువుకుఁ బ్రమువేయనూఱ్వేండ్లను, బరఁగ విస్తరించి పలుక రాదు 6
నాకుఁ దోఁచినంత నరనాథ వేగంబ, యెఱుకపడఁగఁ బ్రీతి నేర్పరింతు.

క. ఎక్కువదక్కువపొడవుల, కెక్కటిమొద లయినపురుషుఁ డింతయుఁ జెడఁ దా 7
నొక్కఁడుఁ గల్పాంతంబున, నక్కజ మై నిల్చె విశ్వ మతఁ డై యుంటన్.

సీ భూమీశ యమ్మహాపురుషునినాభిమధ్యమున బంగారుఁ గెందమ్మి మొలచె
నాదమ్మిపూవులో నటమీఁదఁ దనయంత నాలుగుమోములనలువ పుట్టె

నాబ్రహ్మనమున నట మరీచి జనించెఁ గశ్యపుం డతనికిఁ గలిగె నంత
నాకశ్యపునికి దక్షాత్మజ యదితికిఁ గొమరుఁ డై చీఁకటిగొంగ వొడమె
తే. జలజబంధునిపెండ్లామ సంజ్ఞయందు
శ్రాద్ధదేవుండు మనువు సంజాతుఁ డయ్యె
మనువునకు శ్రద్ధ యనియెడి మగువయందుఁ
బదురు గొడుకులు గలిగిరి భద్రయశులు. 8

వ. వార లిక్ష్వాకుండును నృగుండును శర్యాతియు దిష్టుండును ధృష్టుండును
గరూశకుండును నరిష్యంతుండును బృషధ్ర్రుండును నభగుండును గవియు నన
నెగడి రట మున్ను మనుప్ర గొడుకులు లేనివాఁ డై మిత్రావరుణుల నుద్దేశించి.

సీ. మనువుబిడ్డలు చుట్ట మఖ మాచరించుచో నతనిభార్యయు హోత నాశ్రయించి
కూఁతురు పుట్ట నాకుం జేయు మని పల్కి వరభక్తితోఁ బయోవ్రతము సలిపె
నానతి నెప్పిన ట్లధ్వర్యుఁడును హోత నగుఁ గాక వేలుపు మనుచుఁ బలికె
హవి నందుకొని కూఁతు రయ్యెడు మని వషట్కారంబు నెప్పుచుఁ గదిసి వేల్వ
తే. హోతపెడచేత నిల యనునువిద పుట్టె
దానిఁ బొడగని మనువు సంతాప మంది
గొడుకు మేల్గాక యేటికిఁ గూఁతు రకట
చెప్పవే యని పోయె వసిష్ఠుకడకు. 10

వ. చని యి ట్లనియె. 11

క. అయ్యా కొడుకులకొఱ, యిమ్మా గము నీయనుజ్ఞ నేఁ జేయం గా
నియ్యాఁడు దేల పుట్టెను, మాయంతటివారి కొండుమేరయుఁ గలదే. 12

వ. అదియునుం గాక మీరు బ్రహ్మవాదులరు మంత్రవాదులరుఁ బాపంబు లంద
కుండం జేయించువా రిదియేమి యనవుడు మాతాత వసిష్ఠుండు హోతృవ్యభి
చారం బెఱిఁగి మనువున కి ట్లనియె. 13

తే. అధిప సంకల్పవైషమ్య మగుటఁ జేసి, హోతకల్లతనంబున నువిద గలిగె
నైనఁ గలిగింతు నీకుఁ బ్రియాత్మజునిని, నీవు మెచ్చంగఁ జూడు నానేర్పుబలిమి.

వ. అని పలికి భగవంతుం డగు వసిష్ఠుండు గీర్తితత్పరుండు గావున మనువుకూఁతు
మగతనంబుకొఱకు నేకచిత్తంబున నాదిపురుషుం డగుహరిం బొగడిన నప్పర
మేశ్వరుండు మెచ్చి తపసికోరినవరం బిచ్చె నది నిమిత్తంబుగా నిలాకన్యక
సుద్యుమ్నుం డనకుమారుం డయి రాజ్యంబు సేయుచు. 15

సీ. ప్రాద్ధు వో కొకనాఁడు వోయి వేరడవులవెంట వేఁటాడుచు వేడ్కతోడఁ
గొందఱుమంత్రులు గూడ రా సైంధవం బయినగుఱ్ఱము నెక్కి యంద మైన
బలుపిల్లు గ్రొవ్వాఁడిబాణంబులును దాల్చి పెనుమెఱంబులు వెంట బిఱుసుతోడ
నుత్తరదిశకు మహోగ్రుఁ డై చని చని మేరువుపాంతఁ గుమారవనముఁ

తే. జేరె నందు మహేశుండు శివయు నెపుడు
రతి సలుపు చుండు రందుఁ జొరంగఁ బోవ
నాఁడు దయ్యెను రాజు రాజానుచరులుఁ
బడఁతు లైరి తదశ్వంబు బడబ యయ్యె 16

వ. ఇట్లు మగతనంబు సెడి మగువలై యొండొరులమొగంబులు సూచి మఱుఁగు
చుండి రనిన విని శుకునకు రా జిట్లనియె. 17

ఆ. రాజుఁ దోడివారు రమణు లై రంటిని, కాంత లగుట యేమికారణమున
నిట్టిదేశ మెఱుఁగ మెన్నఁడు నాకథల్, వేడ్కదీర నాకు విస్తరింపు. 18

వ. అదియునుం గాక. 19

ఆ. మగువతనము మాని మగవాఁడు గావచ్చు గాక వేరుఁ బెపు గాసి గాఁగ
మగతనంబు మాని మగువ గా వచ్చునె, మానవంతుఁ డైనమానవునకు. 20

వ. అని యడిగిన నర్జునపౌత్రునకు వ్యాసపుత్రుం డి ట్లనియె. 21

సీ. పురవైరి కొకనాఁడు పొడసూపువేడుకఁ దద్దయు దిక్కులతమము లెల్లఁ
దమతమవెలుఁగులు దగిలి గొందులు సొరఁ గొందఱు మానులఁ గోరి రాఁగఁ
బ్రాణేశుతోడలపై భాసిల్లునంబిక వారలఁ జూచి మై వలువ లేమి
సిగ్గు వుట్టిన లేచి చీరఁ గట్టినఁ జూచి దేవియు దేవుండు దీర్ఘలీల

తే. నొంటి దమలోనఁ గ్రీడించు చున్న వారు
మనకు సమయంబు గా దని మరలి మునులు
నరుఁడు నారాయణుండు ననారతంబు
మెలఁగు చోటికి నడచిరి మేదినీశ. 22

వ. అది కారణంబుగా భగవంతుం డగుశివుండు దనప్రియురాలివేడుకలకొఱకు ని
ట్లని వక్కాణించె. 23

క. ఈనెల వెవ్వఁడు సొచ్చిన, మాని యగు ననినతోంటిమాటకతమునఁ
మానవుఁడు మగువపోఁడిమి, మానక వేఱడవులందు మతియుం దిరిగెన్. 24

వ. ఇట్లు చెలికత్తియలమొత్తంబులుం దానును నారాచపూఁబోడి వాఁడిచూపుల
నాఁడుపోఁడిమి నెఱిపుచు దైవయోగంబున సోమసుతుండును భగవంతుండును
నగుబుధునియాశ్రమంబు సేరి మెలఁగు చున్నయెడ. 25

ఆ. రాజుకొడుకుఁ జూచె రాజీవదళనేత్ర, రాజవదనఁ జూచె రాజుపట్టి
దొంగకాముఁ డంత డొందడిఁ జిగురాకు, వాలు వెతకి యుటకి వారి మొత్తె. 26

వ. ఇట్లలరువిల్తుని నెఱిబిరుదుచిగురుటడిదంబు మొనకు నోహటించి వార లిరువు
రుం బైపడి వేడుకలకుం జొచ్చిన వారలకుం బురూరవుం డసుకుమారుండు
వుట్టి నివ్విధంబున. 27

అ. మనుసుతుండు ఘనుఁడు మగనాలితనమునఁ, గొడుకుఁ గాంచి విసివి కుంకకుండి

చింతఁ బొంది గురు వసిష్ఠుని భావించె, నతనితలఁపుతోన యతఁడు వచ్చె. 28

వ. వచ్చి సుద్యుమ్నుండు మగవాఁ డగుటొఱకు నమ్మునిపుంగవుండు శంకరునారా
ధింప నీశ్వరుండును దపసిప్రయాసంబునకు సంతసిల్లి యిట్లనియె. 29

మ. తనము న్నాడినమాటయ్యఁ నిజముగాఁ దన్నోనికిం బ్రీతిగా
మనుజుండుఁ నెల వో నెలం బురుషుఁ డై మాసాంతరం బైనఁ గా
మినియై యీగతి వీడుపా టమర భూమిం దాన రక్షించుఁ బొ
మ్మనినఁ నచ్చె వసిష్ఠుఁ డామనుసుతుం డారీతి రాజ్యస్థుఁ డై. 30

ఆ. మగువ యగుచు మరల మగవాఁడు నగుచును, భూతధాత్రి యంత నాతఁడేలెఁ
బ్రజలు సంతసింప బాహాబలముతోడ, గురునికరుణఁ జేసి కువలయేశ. 31

వ. అతనికి నుత్కలుండును గయుండును విరులుండును ననుకొడుకులు మువ్వురు
గలిగి ధర్మపరు లై యుత్తరాపథంబునకు రాజు లయిరి సుద్యుమ్నుండు ముదు
సలి యై ప్రతిష్ఠానపురంబు విడిచి పురూరవునకు భూమి యిచ్చి వనంబునకుం
జనియె నివ్విధంబున. 32

సీ. కొడుకు సుద్యుమ్నుండు ఘోరాటవుల కేఁగ వందుచు మనువు వైవస్వతుండు
దనకు బిడ్డలు గల్గఁ దప మాచరించెను హరిఁ గూర్చి నూఱేండ్లు యమునలోన
హరి యంత నిక్ష్వాకుఁ డాదిగాఁ బదుగురు పుత్త్రుల నిచ్చెను బొసఁగ వారి
యందుఁ బృషధ్రాఖ్యుఁ డనువాఁడు గురునాజ్ఞ విమలధర్మంబులు వెలయఁబూని
తే. పసులకదుపులఁ గాచుచు బలుమొగిళ్లు, వచ్చి నడురేయి జోరున వాన గురియ
ముందవిడియించిచుట్టు నేమఱికయుండె, నడవి మెకములు సొరకుండ నడసికొనుచు. 33

వ. అంత. 34

క. ప్రబ్బికొనినపెండీఁకటి, నిబ్బరముగ నడిఁకి నడిఁకి నింగికి వడితో
గొబ్బున నెగసి తటాలున, బెబ్బులి మండావుఁ బట్టుఁ బెలుకుటే యఱివన్. 35

క. ఉల్లములు గలఁగి మొదవుల, వెల్లువ లన్నియును లేచి విచ్చలవిడితోఁ
జెల్లాచెద రై పాఱెను, బెల్లుగ నంబే యటంచు బెబ్బులిగాలిన్. 36

వ. అయ్యవసరంబున. 37

శా. ఆపెండీఁకటి మ్రోల గాన కడిదం బంకించి శార్దూల మం
చాపుల్లావుశిరంబుఁ ద్రుంచి తెగదో యంచుం బులిఁ వెండియుఁ
వాపోవం దెగ వ్రేసి భూవరుఁడు ద్రోవఁ ఖడ్గరక్తంబుచేఁ
బై పై గీయుచుఁ జేరి చూచెఁ దల ద్రెవ్వంబడ్డయద్దేనువున్. 38

ఖ. చూచి దుగ్ధకుం డై యున్న పృషధ్రునిం గని కులగురుం డగువసిష్ఠుండు
కోపించి నీవు రాజత్వంబునకుఁ బాసి యీయపరాధంబున శూద్రుండవు గమ్మని
శపియించె నతండును గృతాంజలి యై తనకులాచార్యునివలన మరలం గైకోలు
ఖడసి యతనియనుమతంబున. 39

సీ. అఖిలాత్ముఁడగు చున్న హరియందుఁ బరునందు భక్తితోఁ జాలఁ దత్పరత మెఱసి
యూర్ధ్వరేతస్కుఁడై యున్న ప్రాణులకెల్ల నాప్తుఁడై సర్వేంద్రియములు గెల్చి
సంగంబునకుఁ బాసి శాంతుండు నపరిగ్రహుండు నై కోరక యుండి తనకు
వచ్చినయదియ జీవనము గావించుచుఁ దనుఁ దాన నిలుపుచు ధన్యబుద్ధి

తే. జడుని తెఱఁగున నంధునిచందమునను
జెవిటిభంగిని మహి నెల్లఁ జెల్లఁ దిరిగి
యడవులకు నేఁగి కార్చిచ్చునందుఁ జొచ్చి
చిక్కి నియతుఁ డై బ్రహ్మంబుఁ జెందె నతఁడు. 40

క. కవి యనుకడపటికొమరుఁడు, భవనము రాజ్యంబు విడిచి బంధులతో నేఁ
గి వనమునఁ బరమపురుషునిఁ, బ్రవిమలమతిఁ దలఁచి తలఁచి పరముం బొందెన్.

వ. మఱియుఁ గరూశుం డనుమానవునివలనం గొందఱు కారూశులు క్షత్త్రియులు గలిగి ధర్మంబుతోడిప్రియంబున బ్రహ్మణ్యులై యుత్తరాపథంబునకు రక్షకు లైరి ధృష్టునివలన ధార్ష్టం బనువంశంబు గలిగి భూతలంబున బ్రహ్మభూయంబు నొంది నెగడె నృగునివంశంబున సుమతి వుట్టె నతనికి భూతజ్యోతి వుట్టె నతనికి వసువు జనించె వసువునకుం బ్రతీతుండు గలిగెఁ బ్రతీతునికి నోఘవంతుండుజనించె నతని కూఁతు నోఘవతి యనుకన్యకను సుదర్శనుండు వివాహం బయ్యె నరిష్యంతుం డనుపుత్రునికి జిత్రసేనుం డావిభునకు దక్షుం డాపుణ్యునకు మీఢ్వాంసుం డాసుజనునికి శర్వ్యం డమ్మహాత్మునికి నింద్రసేనుం డారాజునకు వీతిహోత్రుం డా సుమతికి సత్యశ్రవుం డాఘనునికి నురుశ్రవుం డావీరునకు దేవదత్తుం డాపండితు నకు నగ్ని వేశుండు సుతు లయి జనియించి రయ్యగ్ని వేశుండు గానీనుం డననెగడి జాతకర్ణుం డనుమహర్షి యై వెలసె నతనివలన నాగ్ని వేశ్యాయనం బనుబ్రహ్మకు లంబు గలిగె నివ్విధంబున. 42

క. తెలుపఁబడె నరిష్యంతుని, కుల మెల్లను నీకు దిష్టకులముం దెలియం
దెలిపెద రాజేంద్రోత్తమ, తెలియును సర్వంబు నీకుఁ దేటపడంగన్. 43

వ. దిష్టునికొడుకు నాభాగుం డనువాఁడు కర్మవశంబున వైశ్యత్వంబు నొంది నానాభాగునికి బాలంధనుండుకలిగె నతనికి వత్సప్రీతియు వత్సప్రీతికిఁ బ్రాంశువు నతనికిఁ బ్రమతియుఁ బ్రమతికి ఖనిత్రుండు ఖనిత్రునికిఁ జాక్షుషుండు నతనికి వివింశతియు వివింశతికి రంభుండు రంభునికి ధార్మ్యకుం డై నఖనినేత్రుండు నతనికిఁ గరంధనుండుఁ గరంధనున కవిక్షిత్తు నాయవిక్షిత్తునకు మరుత్తుండు జనియించి రామరుత్తుండు చక్రవర్తి యయ్యె నతనిచరిత్రంబు వినుము. 44

సీ. అంగిరస్సుతుఁడు మహాయోగి సంవర్తుఁ డతనియాగమునకు యాజకుండు
దిరిగి యుండెఁ బివారు మరుదాఖ్యగణము లొప్పారువిశ్వేదేవు లచటిసభ్యు
లధికదక్షిణల బ్రాహ్మణకోటిఁ దనిపెను సోమపానంబున సురవరుండు

మది నుబ్బి బంగారుమయము గావించెను యాగవస్తువు లెల్ల నధికనియతి

తే. నామరుత్తుఁడు సేసినయట్టిభంగి, ధీరభావంబుఁ జాగంబుఁ దెంపుఁ గలిగి
మఖముసేసినవారిని మఱియు నెఱుఁగ, మెల్లలోకములందు నరేంద్రముఖ్య. 45

వ. ఆమరుత్తునకు దముండును దమునకు రాజవర్ధనుండును రాజవర్ధనునకు సుధృతియు సుధృతికి సౌధృతేయుండును సౌధృతేయునకుఁ గేవలుండును కేవలునకు బంధుమంతుండును నతనికి వేదవంతుండును వేదవంతునికి బంధుండును బంధునకుఁ దృణబిందుండును సంభవించి రంత. 46

క. అచ్చరకన్య యలంబుస, గ్రచ్చఱఁ దృణబిందుఁ జూచి కామించి తుదిం
బచ్చవిలుకానియమ్ముల, ముచ్చిచ్చున వెచ్చి పొందె మోహాతుర యై. 47

వ. ఆదంపతులకు నిలబిల యనుఁగూఁతురు జన్మించె నాకొమ్మను విశ్రవసుండువొందిన నైలబిలుం డనం గుబేరుండు వుట్టు మఱియు నాతృణబిందునకు విశాలుండును శూన్యబంధుండును ధూమ్రకేతుండును ననువారు మువ్వురు గొడుకులు గలిగి రందు విశాలుండు వంశవర్ధనుండై వైశాలి యనునగరంబు నిర్మించె నారాజునకు హేమచంద్రుం డానరేంద్రునకు ధూమ్రాక్షుం డాపుడమిఱేనికి సహదేవుం డా బలిష్ఠునకుఁ గృశాశ్వుం డాతనికి సోమదత్తుండు జనించె నతండు. 48

ఆ. అమరవిభుఁడు మెచ్చ నశ్వమేధము సేసి, భూరిపుణ్యగతికిఁ బోయె నెలమి
సోమదత్తుకొడుకు సుమతికి జనమేజ,యుం డనంగఁ గొమరుఁ డప్పతిల్లె. 49

వ. వీరులు వైశాలు రనంబరఁగి తృణబిందునికీర్తివహించి రాజ్యంబుసేసిరిమఱియును.

సీ. శర్యాతి యనురాజు జనియించె బ్రహ్మహారుం డైనమనువుకు రూఢితోడ
నతఁ డంగిరునిసత్రమందు రెండవనాఁటి విహితకర్మము లెల్ల వెలయఁ జెప్పె
నతనికూఁతురు సుకన్యక యనువనజాక్షి దనతండ్రితోఁ దపోవనికి నరిగి
చ్యవనాశ్రమముఁ జేరి సఖులును దానును ఫలపుష్పకులు గోయఁ బాతి తిరిగి

ఆ. యొక్కపుట్టలోన నొప్పారుజ్యోతుల, రెంటిఁ గాంచి వాఁడిముంటఁ బొడిచెఁ
గన్య ముగుద మఱచి ఖద్యోతయుగ మంచు, దైవవశముకతనఁ దమకియగుచు.

క. జ్యోతుల ముంటం బొడిచిన, వాతుల నెత్తురులు గురిసె వసుధేశభట
వ్రాతములకెల్ల నచ్చట, నాతఱి మలమూత్రబంధ మయ్యె నరేంద్రా. 52

వ. వారలం జూచి రాజర్షి యగుశర్యాతి విస్మితుం డై మీర లియ్యాశ్రమదూషణంబు సేయ నోపుదు రది కారణంబుగా మీ కి నిరోధంబు సిద్ధించె నని పలుకు నవసరంబునఁ దండ్రికి సుకన్యక యి ట్లనియె. 53

తే. అయ్య యీపుట్టచేరువ నాడి యాడి, యిందులో రెండుజ్యోతుల వేను గాంచి
కంటకంబునఁ బొడువరక్తంబు గురిసె, నేవిధంబునఁ గురిసెనో యెఱుఁగుమీవు.

వ. అనిన శర్యాతి భీతుండై కూఁతుం దోడ్కొని వల్మీకంబుకడకుం జని యందుఁ దపంబు సేయు చున్నచ్యవనునిం గని తనసేయున నతనిబలనఁ బ్రసన్నత వడసి

తపసిచిత్తంబు నెఱింగి తనపుత్రిక నిచ్చి యొట్టకేలకుఁ బ్రదికినవాఁడై మునీ
శ్వరుని వీడ్కొని పురంబునకుం జనియె నంత. 55

ఆ. పరమకోపుఁ డయినభార్గవుఁ బతిఁ జేరి, మిగులఁ బనులయొడ మెచ్చఁ దిరిగి
యతనిపర్ణశాల నాసుకన్యక యను, మగువ గొన్ని యేండ్లు మనువు మనియె.

వ. అంత నొక్కనాఁ డయ్యాశ్రమంబునకు వేల్పువెజ్జ లైనయాశ్విను లిద్దఱు వచ్చిన
వారలం బూజించి తనముదిమి సూపి చ్యవనుం డిట్లనియె మీకు మున్నుయాగ
భాగంబుల లేనిసోమపానంబు నేను గల్పించి యిచ్చెద సోమపానసమయంబునఁ
బానపాత్రంబు మీకు నందిచ్చెద నాముదిమి మానుపుం డని యిట్లనియె. 57

క. నవకం బగుప్రాయంబున, జవరాండ్రఁ గరంచుమేనిచక్కఁదనంబుఁ
శివతరముగఁ గృప సేయుఁడు, దివిజాధిపవైద్యులార దీవింతు మిమున్. 53

వ. అనిన నశ్వినీదేవతలు సంతోషించి సిద్ధనిర్మితం బయినయీమడుఁగున మునుఁగు
మని పలికి. 59

సీ. ముసలితాపసుఁ బట్టి మొగి నెత్తుకొని పోయి ముగురునామడుఁగున మునిఁగిలేచి
వనితాజనము నెల్ల వలపించువార లై సుందరమూర్తు లై సుభగు లగుచుఁ
గమలమాలికలతోఁ గనకకుండలములతో మంచిచీరలతోడఁ దుల్యు
లై సూర్య తేజస్కు లై యున్నవారల మువ్వురఁ బొడగాంచి ముగుదబాల

తే. యిందుఁ బెనిమిటి వీఁ డని యెఱుఁగ లేక, గరిత గావున నిజనాథుఁ గానఁగోరి
సుభగమతులారనానాథుఁజూపుఁడనుచు,నశ్వి దేవతలకపు డయ్యబల మ్రొక్కె.

వ. వార లాపతివ్రతనిజమగితనంబునకు మెచ్చి వయోరూపసంపన్నుం డయిన
చ్యవనుం జూపి దంపతులవీడ్కొని విమానారూఢులై వేలుపుల ప్రోలికింజనిరంత.

సీ. యాగంబు సేయంగ నర్థించి శర్యాతి చ్యవనమునీంద్రు నాశ్రమముకడకుఁ
గూఁతు నల్లునిఁ దోడుకొని పోవువేడుక వచ్చి పుత్రికకుఁ బార్శ్వంబునందు
సూర్య తేజంబున సొంపారునరుఁ గని వీఁ డెవ్వఁడో దీనివిభుఁడు గాఁడు
చెల్లరే యనిపుత్రి సేసినప్రియములు మ్రొక్కులు నొల్లక మోము వాంచి

తే. మాటుమాటాడ దీవింప మనసు రోసి,చ్యవనుఁ డధికుండు మునిజనసత్తముండు
భువనసన్నుతుఁ డతఁడెందుఁబోయె నాతఁ, డెట్లు వంచింపఁబడియె వీఁడెవ్వఁ డబల.

వ. తగవే ధర్మమె శీలమే కులజ వైదర్భించి మోదింప నా
జగదారాధ్యుని బుణ్యశీలుఁ దపసిఁ సాధ్వీమనస్సమ్మతుఁ
మగనిఁ మాని భుజంగుఁ బొందఁ దగునే మానంబు వాటింపఁగాఁ
దగదే దుర్గతిఁ ద్రోచితే కఠినవై తండ్రిం బతిం గూఁతురా. 63

ఆ. పద్మనయన మగఁడు ప్రాయంపువాఁ డైనఁ, గాపువెట్టి కొంతఁ గావ నేర్చుఁ
గడఁగి ముసలితపసి గావంగ నేర్చునే, యువతి ముదుకఁ గూర్ప నొప్ప దెందు.

వ. అని పలికిన నప్పరమపతివ్రతాలలామంబు చిఱునగవు నెక్కొటద్దంబులఁజిడిముడి

పడఁ దండ్రి కి ట్లనియె. 65

క. నీయల్లుఁ డితఁడు భార్గవు, డయ్యా జారుండు గాఁడు హర్ష ముతోడన్
నెయ్యంబు నిల్పు మంచును, దొయ్యలి సర్వంబు దండ్రి తోఁ వినిపించెన్. 66

వ. అంత శర్యాతియు నప్రమత్తుం డై కూఁతుం గౌఁగిలించుకొని గారవంబున నయి దువవు గమ్మని దీవించె నంత భార్యాసహితుం డై చ్యవనుండు సని తనమా రుకు యాగంబు సేయించి యొక్కపాత్రంబున సోమభాగంబుఁ బట్టి నిజతపో బలంబున నశ్విదేవతల కిచ్చినం జూచి. 67

క. కోపముతోడను వాసవు, డేపున మునివైవ వజ్ర మెత్తిన మరలం
దాపసుఁడు వజ్రిభుజమున, నాపవి నిలిపెఁ జగంబు లాశ్చర్యపడన్. 68

వ. ఇవ్విధంబున నశ్విదేవత లిద్దఱు వైద్యులై సోమభాగంబు లేనివారయ్యుఁ జ్యవ నుసామర్థ్యంబునఁ బ్రాప్తభాగు లయి చనిరి శర్యాతికి నుత్తానబర్హి యు నానర్తుం డును భూరిషేణుండు ననుమువ్వురు కొడుకులు గలిగి రందు. 69

సీ. ఆనర్తునకు రైవతాహ్వాయుం డుదయించె నతఁడు కుశస్థలి యనుపురంబు
నీరధిలోపల నిర్మించి చెంపుతో నానర్తముఖవిషయంబు లేలెఁ
గనియెఁ గకుద్మిముఖ్యం బైననందనశతము రైవతుఁడు వికాలయశుఁడు
దనకూఁతు రేవతి ధాత మొందటఁ బెట్టి తగువరు నడిగెడితలఁపుతోడఁ

తే. గన్యఁ దోడ్కొని బ్రహ్మలోకమున కేఁగి, యచట గంధర్వకిన్నరు లజునిమ్రోల
నాటపాటలుసలుపఁగ నవసరంబు, గాక నిలు చుండె నతఁ డొక్కక్షణముతెడవు

వ. అంత నవసరం బయిన నజునికి నమస్కరించి రైవతుండు రేవతిం జూపియిట్లనియె.

ఆ. చాల ముద్దరాలు జవరాలుఁ గొమరాలు, నీశుభాత్తురాలి కెవ్వఁ డొక్కొ
మగఁడు సెప్పు మనిన మదిఁ జూచి పకపక, నవ్వి భూమిపతికి నలువ వలికె. 72

సీ. మనుజేశ దీనికై మఱిలోనఁ దలఁచినవార లెల్లను గాలవశతఁ జనిరి
వారలబిడ్డల వారలమనుమల వారలగోత్రంబువారి నైన
వినను మేదినిమీఁద వినుము నీవచ్చినయీలోన నిరువదియేడుమాఱు
లొండొండ నాలుగుయుగములుఁ జనియె నీ వటు గాన ధరణికి నరుగు మిపుడు

తే. దేవదేవుండు హరి బలదేవుఁ డనఁగ, భూమిభారంబు మాన్పంగఁ బుట్టినాఁడు
సకలభూతాత్మకుఁడు నిజాంశంబుతోడ, యువతిమణినిమ్ము జనమణి కున్న తాత్మ.

వ. అని యాన తిచ్చిన బ్రహ్మకు నమస్కరించి భూలోకంబునకుఁ జనుదెంచి సోదర స్వాజనహీనం బగుతననగరంబున కారాజు వచ్చి బలభద్రుం గాంచి రేవతీకన్య నతని కిచ్చి నారాయణాశ్రయం బగుబదరికావనంబునకు నియమంబునఁ దపంబు సేయం జనియె. 74

క నభగుఁ డనుమనుజపతికిని, శుభమతి నాభాగుఁ డనఁగ సుతుఁ డుదయించెం
బ్రభు లై కవి యనుతలఁపున, విభజించిరి భ్రాత నతనివిత్తము నధిపా. 75

నవమస్కంధము

వ. అంత నాభాగుండును బ్రహ్మచారి యై తనతోడంబుట్టువులను ధనంబులపా లడి
గిన వారలు *దండ్రి చెప్పినక్రమంబున నిచ్చెద మనిన నాభాగుండు తండ్రియగు
నభగు కడకుం జని విభాగంబుసేయు మని పలికిన నతం డిందు నంగిరసులు మేధ
గలవార లయ్యాను సత్త్రయాగంబు సేయుచు నాఅవసినంబున నగ్నికర్మంబులు
దోఁపక మూఢు లయ్యాదరు వారలకు నీవు వైశ్వదేవసూక్తంబులు రెం డెఱిం
గించినఁ గవి యనం బ్రసిద్ధి కెక్కెదవు దానంజేసి వారు కృతకృత్యులై స్వర్గంబు
నకుఁ బోవుచు సత్త్రపరిశేషితం బైనధనంబు నీ కిచ్చెద రని పలికినం దండ్రి
వీడ్కొని నాభాగుండు సని యట్లు సేసిన నంగిరసులు సత్త్రపరిశేషితధనంబు
లతని కిచ్చి నాకంబునకుం జని రంత. 76

క. అంగిరసు లిచ్చుపసిఁడికి, మంగళమతిఁ జేరునృపుని మానిచి యొకఁ డు
త్తుంగుఁడు గృష్ణాంగుఁడు దగ, ముంగల నిలు చుండి వి త్తముం జేకొనియెన్.

వ. వానిం జూచి నాభాగుండు దనకు మును లిచ్చుటంజేసి తనధనం బని పలికిన న
మ్మహాపురుషుండు మాతండ్రి సెప్పినక్రమంబ కర్తవ్యం బనిన నాభాగుండు నభగు
నడిగిన నతండు యజ్ఞమందిరగతం బై యుచ్ఛిష్టం బగుధనంబు దొల్లి మహా
మునులు రుద్రున కిచ్చి రది కారణంబుగా నాదేవుండు సర్వధనంబులకు నర్హుం
డనిన విని వచ్చి నాభాగుండు మహాదేవునకు నమస్కరించి దేవా యీధనంబు
నీయధీనం బని మాతండ్రి సెప్పె నేనపరాధంబు సేసితి సహింపు మనవుడు భక్త
వత్సలుం డగు నమ్మహాపురుషుండు నభగుసత్యవచనంబునకు నాభాగునినిజంబు
నకు మెచ్చి నీవు దప్పక పలికితివి కావున సత్త్రపరిశేషితం బగుధనంబు నీకు నిచ్చితి
నని పలికి యంతర్ధర్శిత్వంబును సనాతనం బగుబ్రహ్మజ్ఞానంబును నుపదేశించి తిరో
హితుం డయ్యె నివ్విధంబున. 78

క. భువిలో నాభాగునికథ, దవిలి మతిఁ జేపు మాపుఁ దలఁచినమాత్రం
గవి యగు మంత్రజ్ఞుం డగుఁ, బ్రవిమలగతిఁ బొందు నరుఁడు భద్రాత్మకుఁ డై.

వ. అంత నాభాగునకు నంబరీషుండు జనియించె నతనియందు జగదప్రతిహతం బైన
బ్రాహ్మణశాపంబు నిరర్థకం బయ్యె ననిన విని యేమికారణంబున దురంతంబైనబ్రహ్మ
దండంబునలన నతండు విడువంబడియె ననిన నప్పుడమిజేనికి శుకుం డిట్లనియె. 80

అంబరీషోపాఖ్యానము.

శా. సప్తద్వీపవిశాలభూభరము దోస్తంభంబునం బూని సం
ప్రాప్తశ్రీయుతుఁ డై మహావిభవసంపచ్ఛాతురిం గల్గి దు
ర్వారిష్ఠిం జెందక వైష్ణవార్చనలమేరం గాలముం బుచ్చుచుఁ
సుష్ఠిం బొందక యొప్పె సద్గుణగరిష్ఠుం డంబరీషుం డిలన్. 81

సీ చిత్తంబు మధురిపుశ్రీపాదములయంద పలుకులు హరిగుణపరనసుంద

---

* ఇచ్ఛా నిరబలివిషయమునకును సంస్కృతభాగవతవిషయమునకును భేదము గానంబడియెడు.

కరములు విష్ణుమందిరమార్జనములంద శ్రవములు హరికథాశ్రవణమంద
చూపులు గోవిందరూపవీక్షణమంద శిరము కేశవనమస్కృతులయంద
పదము లీశ్వరసేవాపరిసర్పణములంద కామంబు చక్రికైంకర్యమంద
తే. సంగ మచ్యుతజనతనుసంగమంద, ఘ్రాణ మసురారిభక్తాంఘ్రికమలమంద
రసన దులసీదళములంద రతులు పుణ్య,సంగతులయంద యారాజచంద్రమునకు.

వ. మఱియు నమ్మహీవిభుండు. 83

సీ. ఘనవైభవంబునఁ గల్మషదూరుఁ డై యజ్ఞేశు నీశు నబ్జాతుఁ గూర్చి
మొనసి వసిష్ఠాదిమునివల్లభులతోడఁ దగిలి సరస్వతీతటమునందు
మేధతో బహువాజిమేధంబు లొనరించె గణుతింప రానిదక్షిణలు వెట్టి
సమలోష్టహేముఁ డై సర్వకర్మంబులు హరిపరంబులు గాఁగ నవని యేలె
ఆ. విష్ణుభక్తులందు విష్ణువునందుఁ గ,లంక యొడల మనసు లంకె వెట్టి
విహితరాజ్యవృత్తి విడువనివాఁడు నై, యతఁడు రాచతపసి యనఁగ నొప్పె.

వ. వెండియు నమ్మహాభాగవతుండు. 85

క. హరి యని సంభావించును, హరి యని దర్శించు నంటు నాఘ్రాణించున్
హరి యని రుచిగొనఁ బలుఁచును, హరి హరి ఘను నంబరీషు నలవియె పొగడన్.

వ. ఇట్లు పుణ్యచిత్తుండు నీశ్వరాయత్తుండు నై యల్లనల్లన రాజ్యంబు సేయుచున్న సమయంబున. 87

ఆ. అతని కీహ మానె హరులందుఁ గరులందు, ధనములందుఁ గేళివనములందుఁ
బుత్త్రులందు బంధుమిత్త్రులయందును, బురమునందు నంతిపురమునందు. 88

వ. అంతఁ గొంతకాలంబున కమ్మేదినీకాంతుండు సంసారబంధనితగులంబు విడిచి నిర్మలుం డై యేకాంతంబున భక్తిపరవశుం డయి యుండ నారాచతపసికి భక్తలోకవత్సలుం డగుపురుషోత్తముండు ప్రతిభటశిక్షణంబును నిజజనరక్షణంబును నిఖిలజగదవక్రంబును నగుచక్రంబు నిచ్చి చనియె నంత. 89

క. తనతోడినీడకైవడి, ననురూపగుణాఢ్య యైనయాత్మమహిషితో
జనవిభుఁడు ద్వాదశీవ్రత, మొనరఁగ హరిఁగూర్చి చేసె నొకయేఁ డధిపా. 90

వ. ఇట్లు వ్రతంబు సేసి యావ్రతాంతంబునం గార్తికమాసంబున మూఁడురాత్రులుపవసించి కాళిందీజలంబుల స్నాతుం డయి మధుసూదనంబున మహాభిషేకవిధానంబున విహితపరికరసంపన్నుం డయి హరి నభిషేకంబు సేసి మనోహరంబులయినగంధంబులు సమర్పించి యభినవామోదంబు లైనపుష్పములం బూజించి తదనంతరంబ. 91

శా. పాలేపై ప్రవహింప నంగరుచులుం బ్రాయంబులుం రూపము
ల్లోలై ధూర్తలుగాక వెండిగొరిజల్వోమోరుశృంగంబులుం
గ్రాలం గ్రేపుల యట్లు నాఁకుచును రంగచ్చేల లై యున్నమం

బాలఁ న్యర్బుదషట్క మిచ్చె విభుఁ డుద్యద్వైదికశ్రేణికిన్. 92

క. పెక్కండ్రు విప్రవరులకు, గ్రక్కున నతిభక్తితోడఁ గడుపులు నిండం
జొక్కపుటన్నం బిడి విభుఁ, డొక్కెడఁ బారణము సేయ నుద్యోగింపన్. 93

94

వ. అయ్యవసరంబున.

క. భాసురనిగమపదోప, న్యాసుఁడు సుతపోవిలాసుఁ డనుపమయోగా
భ్యాసుఁడు రవిభాసుఁడు దు, ర్వాసుఁ డతిథి యయ్యెఁ దన్నివాసంబునకున్.

వ. అట్లతిథి యై వచ్చిన నమ్మునివల్లభునకుఁ బ్రత్యుత్థానంబు సేసి కూర్చుండ గద్దియ
యిడి పాదంబులు గడిగి పూజించి సేమం బడిగి తనయింట నన్నంబు గుడువుమని
నమస్కరించిన నమ్మహాత్ముండు సంతసించి భోజనంబునకు నంగీకరించి నిత్యలంబు
లగు కాళిందీజలంబునం బరమధ్యానంబు సేయుచు మునింగి లేచి రాక తడవు
సేసిన ముహూర్తార్ధావశిష్ట యగుద్వాదశియందెఁ బారణ సేయ వలయుటఁ
జింతించి బ్రాహ్మణాతిక్రమదోషంబునకు శంకించి విద్వజ్జనంబుల రావించి
వారల నుద్దేశించి. 96

క. మునినీరు సొచ్చి వెడలఁడు, చనియెడు ద్వాదశియు నింత సనియె న్నీలో
నన పారణయుఁ వలయును, వినిపింపుం డన్నధర్మవిధ మెట్టిదియో. 97

వ. అనిపలికిన నారాజునకు బ్రాహ్మణుఁడు లిట్లనిరి. 98

ఆ. అథితి వోయి రామి నధిప యీద్వాదశి, పారణంబు మానఁ బాడి గాదు
గుడువ కుంట గాదు కుడుచుటయును గాదు, సలిలభక్షణంబు సమ్మతంబు. 99

వ. అని ధర్మసందేహంబు వాపిన నారాజర్షిశ్రేష్ఠుండును మనంబున హరిం దలంచి
నీరు పారణంబు సేసి జలంబుల మునింగినతపసిరాక కెదురుచూచు చున్నసమ
యంబున. 100

సీ. యమునలోఁ గృతకృత్యుఁ డై వచ్చి రాజుచే సేవితుం డై రాజుచేష్టితంబు
బుద్ధిలో నూహించి బొమముడిమొగముతో నదరెడిమేనితో నాగ్రహించి
రెట్టించి యూఁకలి గొట్టు మి ట్టాడంగ నీసంపదున్మత్తు నీనృశంసు
నీదురహంకారు నిందఱుఁ గంటిరే విష్ణుభక్తుండు గాఁడు వీఁడు నన్నుఁ

తే. గుడువరమ్మని ముకుమ్ముట్టఁ గుడిచినాఁడు, ధర్మభంగంబు సేసి దుష్కర్ముఁ డయ్యె
నయిన నిప్పుడు సూపెద నన్నిదినల, నేను గోపింప మాన్పువాఁ డెవ్వఁడనుచు. 101

చ. పెటపెటఁ బండ్లు గీటుచును భీకరుఁ డై కనుఁగ్రేవ నిప్పుకల్
పొటపొట రాల గండములు పొంగ మునీంద్రుఁడు హుంకరించుచున్
జటమొద లంటఁగాఁ బెఱికి చక్కన దానన కృత్య నాయుధో
త్కటవరశూలహస్తయుతఁ గా నొనరించి కవించె రాజుపై. 102

103

వ. అంత.

క. కాలానలసన్నిభ యై, శూలాయుధహస్త యగుచు సుఱుసుఱు స్రుక్కన

నేలఁ బదంబులఁ ద్రొక్కుచు, వాలి మహాకృత్య మనుజవల్లభుఁ జేరెన్. 104

ఆ. ఆప్రకార మెఱిఁగి హరి విశ్వరూపుఁడు, వెఱ్ఱితపసి సేయువేడబంబుఁ
జక్కఁబెట్టు మనుచుఁ జక్రంబుఁ బంచిన, వచ్చె నదియుఁ బ్రళయవహ్నిపగిది.

వ. వచ్చి మునిపంచినకృత్యను దహించి తనివి సనక మునివెంటం బడిన మునియును
మేరుగుహ సొచ్చిన నదియు వ్యాళంబు వెనుకొనుదవానలంబుచందంబునఁ
దోన చొచ్చి మఱీయును. 106

మ. భువిఁ దూఱి భువిఁ దూఱు నబ్ధిఁ జొర నబ్ధుల్ సొచ్చు నుద్యోగి యై
దివిఁ బ్రాకి దివిఁ బ్రాకు దిక్కులకుఁ బో దిగ్వీథులం బోవుఁ జి
క్కి వెసం గ్రుంగినఁ గ్రుంగు నిల్వ నిలుచుం గ్రేడింపఁ గ్రేడించు నొ
క్కపడిఁ దాపసువెంట నంటి హరిచక్రం బవ్యదుర్వక్రమై. 107

శా. ఏలోకంబున కైన వెంటఁ బడి తో నేతెంచుచక్రానల
జ్వాలల్ మానుపువారు లేమిఁ జని దేవజ్యేష్ఠ లోకేశు వాఁ
డాలోకించి విధాత విశ్వజననవ్యాపారపారీణరే
ఖాలీలేఖ్ణ చూడవే కరుణఁ జక్రంబుఁ నివారింపవే. 108

వ. అనిన బ్రహ్మ యి ట్లనియె. 109

మ. కర మర్థి ద్విపరార్ధసంజ్ఞ గలయీ కాలంబుఁ గాలాత్ముఁ డై
సారిదిఁ నిండఁగఁ జేసి లోకము లనాచోటుఁ విభుం డెవ్వఁడో
పరిపూర్తిఁ గనుఁగ్రేవఁ గెంపు గదురఁ భస్మంబు గాఁ జేయు నా
హరిచక్రానలకీల కన్యఁ డొకరుం డడ్డంబు గా నేర్చునే. 110

ఆ. ఏనుభవుఁడు దక్షుఁ డింద్రాదులును బ్రజా,పతులు భృగుఁడు భూతపతులుశిరము
లందుఁ దాల్తు మతనియాజ్ఞ జగద్ధితం, బంచు భూరికార్య మతుల మనుచు.

వ. కావున సువర్ణానలనివారణంబులకు నోప సని విరించి పలికిన దుర్వాసుండు
నైలాసంబునకుఁ జనుదెంచి శర్వు నాలోకించి చక్రానలంబు తెఱం గెఱింగించిన
నమ్మహాదేవుం డి ట్లనియె. 112

సీ. వినవయ్య తండ్రి యావిశ్వేశ్వరునియందుఁ జతురాస్యజీవకోశములు పెక్కు
వేలసంఖ్యలు గూడి వేళతో నిబ్భంగి నగు చుండుఁ జనుచుండు నదియుఁగాక
యెవ్వానిచే భ్రాంతి నే మందు చున్నార మేరు దేవలుఁ డసురేంద్రసుతుఁడు
నారదుఁ డజుఁడు సనత్కుమారుఁడు ధర్ముఁ డాకపిలుఁడు మరీచ్యాదు లన్య

ఆ. పారవిదులు సిద్ధపతులు నెవ్వనిమాయ, నెఱుఁగ లేము దాన నింత వడుదు
మట్టినిఖిలనాథు నాయుధశ్రేష్ఠంబుఁ, దొలఁగఁజేయ మాకు దుర్లభంబు. 113

వ. ముసీంద్రా నీవు నమ్మహాత్మునిశరణంబు వేఁడు మతండు మేలు సేయుం గలవాఁ
డని పలికిన నీశ్వరునివలన నిరాశుండై దుర్వాసుండు వైకుంఠనగరంబునకుంజని.

శా. ఆవైకుంఠములోనిభర్మమణిసౌధాగ్రంబుపై లచ్చి దా

గ్రేవణ మెల్లన నర్మభాషణములు గ్రీడించుపుణ్యు హరి
దేవాధీశ్వరుఁ గాంచి యోవరద యోదేవేశ యోభక్తర
క్షావిద్యాపరతంత్ర మానుషఁ గదే చక్రానఁ జ్వాలలన్ 115

ఉ. నీయహిమార్ణవంబుతుది నిక్కముగా నెఱుఁగంగ లేక నీ
ప్రేమకు వచ్చుదాసులకుఁ గ్రించుతనంబున నెగ్గు సేసితిఁ
వామఅపుఁ సహింపు మట నారకుఁ డైన మనంబులోఁ భవ
న్నామము చిత సేసిన ననంతసుఖస్థితి నొంద కుండునే 116

వ. అని పలికి పాదకమలంబులకు మ్రొక్కి లేవక యున్న దుర్వాసునిం గని హరి
యిట్లనియె. 117

చ. చలమున బుద్ధిమంతు లగుసాధులు నాహృదయంబు లీల దొం
గిలి కొని పోవు చుండుదు రకిల్బిషభక్తిలతాచయంబులఁ
నిలువఁగఁ బట్టి కట్టుదురు నేరుపుతో మదకుంభికైవడిఁ
వలలకుఁ జిక్కి భక్తజనవత్సలతం జన కుందుఁ దాపసా. 118

ఆ. నాకు మేలు గోర నాభక్తులక కాని, భక్తజనుల కేన పరమగతియు
భక్తుఁ డెందు జనినఁ బఱతెంతు వెనువెంట, గోవువెంటఁ దగులుగోడెభంగి. 120

వ. అదియునుం గాక. 120

ఆ. తనువు మనువు విడిచి తనయులఁ జుట్టాల, నాలి విడిచి సంపదాలి విడిచి
నన్న కాని యన్య మెన్నఁడు నెఱుఁగని, వారి విడువ నెట్టివారి నైన. 121

క. పంచేంద్రియముల తెరువుల, వంచించి మనంబునందు వరమతులు ప్రతి
ష్ఠించి వహింతురు నన్నును, మంచివరుం బుణ్యసతులు మరగినభంగిన్. 122

క. సాధులహృదయము నాయది, సాధులహృదయంబు నేను జగముల నెల్లన్
సాధుల నేన యెఱుంగుదు, సాధు లెఱుంగుదురు నాదుచరితము విప్రా. 123

ఆ. ధారుణీసురులకుఁ దపము విక్యయు రెంకు, ముక్తి సేయుచుండుముకముతోడ
దుర్వినీతు లగుచు దుర్జను లగువారి, కివియోఁ గీడు సేయ కేల యుండు. 124

క. నాతేజము సాధులలో, నాతత మై యుండు వారి నలఁచుజనులకున్
హేతిక్రియ భీతి నిచ్చుం, జేతోమోదంబుఁ జెఱుచు సిద్ధము సుమ్మా. 125

క. అదె పోబ్రాహ్మణ నీకును, సదయుఁడు నాభాగసుతుఁడ జనవినుతగుణా
స్పదుఁ డిచ్చు సభయ మాతని, మది సంతసపఱచి వేఁడుమా శరణంబున్. 126

మ అని శ్రీవల్లభుఁ డానతిచ్చిన మహోద్యచ్చక్రకీలావళీ
జనితాయాసుఁడు నిర్వికాసుఁ డుదితశ్వాసుండు దుర్వాసుఁ డ
ల్లన యేతెంచి సుభక్తిఁ గాంచెఁ గరుణాలావణ్యవేషున్ విదో
షు నయోదారమనీషు మంజుమితభాషు న్నంబరీషున్ వెసన్. 127

వ. కని దుగ్ధితుం డయి యమ్మహీవల్లభుపాదంబులు వట్టి విడువ కున్న నానరేంద్ర

చంద్రుఁడు చరణస్పర్శనంబునకు నోడుచుఁ గరుణారసభరితహృదయుం డయి
హరిచక్రంబు నిట్లని స్తుతియించె. 128

సీ. నీవ పావకుఁడవు నీవ సూర్యుండవు నీవ చంద్రుండవు నీవ జలము
నీవ నేలయు నింగి నీవ సమీరంబు నీవ భూతేంద్రియనికర మీవ
నీవ బ్రహ్మంబును నీవ సత్యంబును నీవ యజ్ఞంబును నీవ ఫలము
నీవ లోకేశులు నీవ సర్వాత్మయు నీవ కాలంబును నీవ జగము

తే. నీవ బహుయజ్ఞభోజివి నీవ నిత్య, మూలతేజంబు నీకు నే మ్రొక్కువాఁడ
నీరజాక్షుండు చాల మన్నించునట్టి, శస్త్రముఖ్యమ కావవే చాలు మునిని. 129

మ. హరిచే నీవు విసృష్ట మై చనఁగ ము న్నాలించి నీధారలన్
ధరణిన్ వ్రాలుట నిక్క మంచు మునుపే ధై త్యేశ్వరవ్రాతముల్
శిరముల్ బాదములున్ భుజాయుగళముల్ ఛేదిల్లి యంగంబు ల
ప్దారగం బ్రాణసమీరముల్ వదలు నీ యుద్ధంబులం జక్రమా. 130

ఆ. కలఁగి నిద్ర వోవఁ గలలోన వచ్చిన, నిన్నుఁ జూచి దీర్ఘనిద్ర వోదు
రసురవరులు శయ్యలం దున్న సతులు ప్ర,భాతమందు లేచి పలవరింప. 131

ఉ. చీఁకటిఁ బాపుచున్ వెలుఁగు సేయుచు సజ్జనకోటి నెల్ల స
శ్రీకను జేయు నీరుచులు సెల్వొగ ధర్మసమేతలై నినున్
వాకున నిట్టి దట్టి దని వర్ణన సేయ విధాత నేరఁ డ
స్తోకము నీదురూపు గఁదుం దుది లేదు పరాత్పరాద్య మై. 132

ఆ. కమలలోచనుండు ఖలుల శిక్షింపంగఁ, బాలు నేయ నీవు పాలు పడితి
వైన నింకఁ జాలు నాపన్నుఁడై యున్న, తపసిఁ గావు మీవు ధర్మవృత్తి. 133

వ. అని వినుతించి కేలుఁదమ్మిదోయి నొసలం బొసంగించి యి ట్లనియె. 134

ఆ. ఏ నమస్కరింతు నింద్రశాత్రవధూమ, కేతువునకు ధర్మనేతువునకు
విమలరూపమునకు విశ్వదీపమునకుఁ, జక్రమునకు గుప్తశక్రమునకు. 135

వ. అని మఱియు ని ట్లనియె. 136

ఆ. విహితధర్మమందు విహరింతునేనిని, నిష్ట మైనద్రవ్య మిత్తునేని
ధరణీసురుఁడు మాకు దైవతం బగునేని, విప్రునకు శుభంబు వెలయుఁ గాక.

క. అఖిలగుణాశ్రయుఁ డగుహరి, సుఖ మై నాకొలువువలనఁ జొక్కెడినేనిన్
నిఖిలాత్మమయుం డగుటకు, సుఖ మందుం గాక భూమిసురుఁ డివ్వేళన్. 133

వ. అని యివ్విధంబునం బొగడుపుడమిజేనివలన మన్నించి తపసిని దాహంబు నొం
దింపక రక్కసులగొంగచక్రంబు తిరిగి చనియె నంత దుర్వాసుండు శాంతిం
బొంది మెల్లనిమాటల నారాజున్ దీవించి యి ట్లనియె. 139

మ. నరనాథోత్తమ మేలు సేసితి కదా నాతప్పు మన్నించి శ్రీ
హరిపాదాబ్జము లింత ముట్టఁ గొలుతే యాశ్చర్య మా నెన్నుచో

నరుదం డ్రై నినుబోఁటిసాధునకుఁ దా నై యిచ్చుటల్ గాచుటల్
సొరిదిఁ నైజగుణంబు లై సరస వచ్చుం గాదె మిత్రాకృతిన్. 140
141

వ. అదియునుంగాక.

ము. ఒకమా కైవ్వనివేరు కర్ణములలో నొయ్యార మై సోఁకినఁ
సకలాఘుంబులుఁ బల్లటిల్లి తొలఁగుఁ సంభ్రాంతితో నట్టిస
త్సుకరుఁ మంగళతీర్థపాదు హరి విష్ణుఁ దేవదేవేశునిఁ
ఆకలంకస్థితిఁ గొల్చుభక్తులకు లే దడ్డంబు రాజాగ్రణీ. 142

మత్తకోకిలము. తప్పు లోఁగొని చక్రపావకదాహముం బెడఁబాపి తో
నొప్పు నొప్పు భవద్దయారస మోనరేశ్వర ప్రాణముల్
సెప్ప మున్నును వోయి క్రమ్మఱఁ జేరె ధన్యుఁడ నైతి నీ
కెప్పుడుఁ శుభ మేను గోరెద నింకఁ బోయెద భూవరా. 143

క. అనిన విని రాజముఖ్యుఁడు, మునివల్లభుపాదములకు మ్రొక్కి కడుఁ మ
న్నన సేసి యిష్టభోజన, మనువుగఁ బెట్టించే దృప్తుఁ డయ్యె నతండున్. 144
145

వ. మఱియు నమ్మునీంద్రుం డిట్లనియె.

శా. కంటిఁ నేఁటికి నిన్ను నీవచనముల్ కర్ణద్వయిం బ్రీతిగా
వింటి న్నన్నముఁ గొంటి నీగృహమునఁ వేడ్కఁ ఫలం బబ్బె నే
మంటిం బోయెద నీచరిత్ర మమరుల్ మర్త్యుల్ సుఖాసీనులై
మింటఁ మేదిని సన్నుతింపఁ గల రీమ్నాఁదఁ నరేంద్రాగ్రణీ. 146

వ. అని చెప్పి దుర్వాసుం డంబరీషుని దీవించి కీర్తించి మింటికెరువున బ్రహ్మలో
కంబునకుం జనియె. మునీశ్వరుండు వచ్చి మగుడం జనువేళకు నొక్కవత్సరం
బు నిండి వ్రతంబు పరిపూర్ణం బైన. 147

ఆ. అవనిసురుఁడు గుడువ నతిపవిత్రం బైన, వంటకంబు భూమివరుఁడు గుడిచెఁ
దపసినెగులుమాన్పఁ దానెంతవాఁ డను, హరికృపామహత్త్వ మనుచుఁ దలఁచి. 149

వ. మఱియును.

క. హరిఁ గొల్చు చుండువారికిఁ, బరమేష్ఠిపదంబు మొదలు పదభోగంబుల్
నరకసమము లనుతలఁపున, ధరణీరాజ్యంబు తోడితగులము మానెన్. 150
151

వ. ఇట్లు విరక్తుం డై.

ఆ. తనకు సదృశు లైనతనయుల రావించి, ధరణిభరము వారిఁ దాల్పఁ బంచి
కాననంబు సొచ్చెఁ గామాదివిజయుఁ డై, నరవిభుండు హరిసనాథుఁ డగుచు.

క. ఈయంబరీషుచరితము, దీయంబున విన్నఁ జదువ ధీరసంపన్నుం
డై యుండును భోగపరుం, డై యుండును నరుఁడు పుణ్యుఁ డై యుండు నృపా.

వ. విను మయ్యంబరీషునకు విరూపుండును కేతుమంతుండును శంభుండును నను
వారు మువ్వురు గొడుకు లందుఁ కేతుమంతుండును శంభుండును హరింగూర్చి

తపంబు సేయువారై వనంబునకుఁ జనిరి. విరూపునికిఁ బృషదశ్వుండును బృష దశ్వునకు రథీతరుండును గలిగి రథ్మహాత్మునికి సంతతి లే కున్న నంగిరసుఁ డను మునీంద్రుం డతనిభార్యయందు బ్రహ్మతేజోనిధు లయినకొడుకులం గలిగించె వారలు రథీతరగోత్రులు నాంగిరసు లనుబ్రాహ్మణులు నై యితరులందు ముఖ్యు లయి ప్రవర్తిల్లి రని చెప్పి శుకుం డిట్లనియె. 154

ఇక్ష్వాకువంశానుక్రమము

క. ఒకనాఁడు మనువు దుమ్మిన, వికలుఁడు గా కతనిఘ్రాణవివరమువెంటం
బ్రకటయశుం డిక్ష్వాకుం, డకలంకుఁడు పుట్టె రవికులాధీశుం డై. 155

సీ. ఇక్ష్వాకునకుఁ బుత్త్రు లెలమిఁ బుట్టిరి నూర్వు రమర వికుక్షియు నిమియు దండ
కుండు నాతనిపెద్దకొడుకులు మువ్వు రార్యావర్తమందు హిమాచలంబు
వింధ్యాద్రిమధ్య మూర్వీమండలము గొంత యేలిరి యిరువదియేవు రొక్క
పొందున నాతూర్పుభూమి పాలించిరి యందఱు పడమటి కధిపు లైరి

తే. యున్ననలువదియేడ్వురు నుత్తరోర్వి, దక్షిణోర్వియుఁ గాచిరి తండ్రి యంత
నష్టకాశ్రాద్ధ మొనరింతు ననుచు నగ్ర, సుతు వికుక్షి నిరీక్షించి శుద్ధ మైన
మాంసఖండంబు దెమ్మనె మహితయశుఁడు. 156

మ. అగుఁ గా కంచు వికుక్షి వేఁట సని ఘోరారణ్యభూమిం దగఁ
మృగసంఘంబులఁ జంపి బి ట్టడవి తా మే నొల్లఁ బో నాఁకటఁ
సగ మై యొక్కశశంబుఁ బట్టి తిని శేషం బైనమాంసంబు శీ
ఘ్రగతిం దండ్రికిఁ దెచ్చి యిచ్చె నకలంకస్ఫూర్తి వర్ధిల్లగాన్. 157

తరళము. కులగురుండు వసిష్ఠుఁ డంత వికుక్షికుం దెలు దింట లో
పల నెఱింగి యనర్హా మెంగిలి పైతృకం బొనరింపఁగా
వలదు వీఁడు దురాత్మకుం డన వానితండ్రియు వానిఁ జెం
తలను జేరఁగ నీక దేశము దాఁటి పో నడిచెఁ వడిన్. 158

ఆ. కొడుకు వెడలఁగొట్టి గుణవంతుఁ డిక్ష్వాకుఁ, డావసిష్ఠుఁ డేమి యాన తిచ్చె
నదియుఁజేసి యోగి యై వనంబునఁ గళే,బరము విడిచి ముక్తిపదము నొందె.

చ. జనకుఁడు ముక్తి కేఁగ నయశాలి వికుక్షి శశాదుఁ డంచు భూ
జనులు నుతింప నీధరణిచక్ర మశేషము నేలి యాగముల్
గొనకొని చేసెఁ బ్రీతి హరిఁ గూర్చి పురంజయుఁ బుత్త్రుఁ గాంచెఁ బే
ర్కొనె నమరేంద్రవాహనుఁడుఁ గకుత్స్థుఁడు నంచును వాని లోకముల్. 160

సీ. కృతయుగాంతంబున దితిసుతామరులకు రణమయ్యె నందు నారాతిసులకు
నమరవల్లభుఁ డోడి హరితోడఁ జెప్పిన జలజనేత్రుఁడు పురంజయునియందు
వచ్చి నే నుండెద వాసవ వృషభంబ వై మోవు మని పల్క నమరవిభుఁడు
గోరాజమూర్తిఁ గకుత్స్థదేశంబున నాపురంజయు మోచె నంత నతఁడు

తే. విష్ణుతేజంబు దనయందు విస్తరిల్ల, దివ్యచాపంబు చేఁ బట్టి దీర్ఘనిశిత
బాణముఁ బూని వేల్పులు ప్రస్తుతింప, నంతఁ గాలాగ్ని చాఁపున ననికి నడచె.

చ. నడచి శరావళి దనుజనాథులమేనులు సించి కంతముల్
దొడిఁదొడిఁ ద్రుంచి కాలపురిత్రోవకుఁ గొందఱఁ బుచ్చి కొందఱన్
వడి నురగాలయంబున నివాసము సేయఁగ దోలి యంత నూ
అడక నిశాచరేంద్రులపురంబులు గూల్చెఁ బురంజయాఖ్యతన్. 162

వ. ఇవ్విధంబున శశాదపుత్రుండు రాక్షసులపురంబులు జయించినకతనం బురంజ
యుండును వృషభరూపుం డైనయింద్రుండు వాహనం బగుటంజేసి యింద్రవా
హనుండును నతనిమూఁపురం బెక్కి రణంబు సేసినకారణంబునఁ గకుత్స్థుండు
ను నన నీమూఁడునామంబులం బ్రసిద్ధి కెక్కి. దైత్యులథనంబుల నింద్రున కిచ్చె
నప్పురంజయునిపుత్రుం డనేనసుం డతనిపుత్రుండు పృథుండు పృథుకొడుకు విశ్వ
గంధుండు విశ్వగంధునకు నందనుండు చంద్రుండు చంద్రసుతుండు యువనా
శ్వుండు యవనాశ్వతనూభవుండు శవస్తుం డతండు శావస్తినామనగరంబు
నిర్మించె శవస్తతనయుండు బృహదశ్వుండు బృహదశ్వతనూజుండు గువలయా
శ్వుం డానరేంద్రచంద్రుండు 163

క. లావు మెఱసి యిరువదియొక, వేవురు నందనులుఁ దాను వీరుఁ డతఁడు భూ
దేవుఁ డుదంకుఁడు వనుప దు, రావహుఁ డై చంపె ధుంధు నమరాబంధున్.

వ. అదికారణంబుగా ధుంధుమారుం డన నెగడె నయ్యసురముఖానలంబునఁ గువ
లయాశ్వకుమారు లందఱు భస్మంబై రందు దృఢాశ్వుండును గపిలాశ్వుండును
భద్రాశ్వుండును ననువారలు ముగ్గురు సిక్కి రందు దృఢాశ్వునకు హర్యశ్వుం
డును హర్యశ్వునకు నికుంభుండును నికుంభునకు బర్హణాశ్వుండును బర్హణాశ్వు
నకుఁ గృతాశ్వుండును గృతాశ్వునకు సేనజిత్తును సేనజిత్తునకు యువనాశ్వుం
డును జనించి రయ్యువనాశ్వుండు గొడుకులు లేక నూర్వురు భార్యలుం దానును
నివ్వెఱపడి యుండ నారాజునకు మునులు గృప చేసి యింద్రునిఁగూర్చి సంతతి
గొఱకు నైంద్రయాగంబు సేయించి రందు. 165

సీ. భూమీశుభార్యకుఁ బుత్రలాభమునకై పోయుతలంపున భూమిసురులు
జలములు మంత్రించి జలకిలశము దాఁచి నియమంబుతోఁ గూడి నిద్ర వోవ
ధరణీశ్వరుఁడు వేరుదప్పితో నారాత్రి ధృతి లేక యజ్ఞమందిరముఁ జొచ్చి
యానీరు ద్రావిన నంత మేల్కొని వార లెవ్వఁడు ద్రావె నీ రెందుఁ బోయె

ఆ. ననుచు రాజు ద్రావు టంతయు భావించి, యొజ్జఁగి చోద్యమంది యీశ్వరాజ్ఞ
యెవ్వఁ డోపుఁ గడవ నీశ్వరునకు నమ, స్కార మనుచు నేదికార్య మనుచు.

వ. వారలు దుఃఖించు చుండు నంతఁ గొంతదడవునకు యువనాశ్వునికడుపు వ్రక్క
లించుకొని చక్రవర్తిచిహ్నంబులు గలకుమారుండు జన్మించి తల్లి లేనికతంబునఁ

గడుపునకు లేక యేడ్చు చుండ నింద్రుండు వచ్చి శిశువునకు నాఁకలి దీఱుకొఱకు వానినోటం దన దేశిని నిడినం ద్రావినకతంబున వానిపేరు మాంధాత యని నిర్దేశించి చనియె నివ్విధంబున. 167

ఆ. కడుపు పగుల ముద్దుకొడుకు జన్మించినఁ, దీఱఁ డయ్యెఁ దండ్రి దేవవిప్ర
కరుణ యట్లకాదె కడిఁది ధైవములాఁపు, గలుగువాఁడు బ్రదుకుఁ గాక చెడునె.

వ ఇట్లు బ్రదికి యున్న యువనాశ్వుండు గొంతకాలమునకుఁ దపంబు నేసి సిద్ధిం
బొందె నంత. 169

సీ. పడమటఁ బొడమెడు బాలచంద్రునిమాడ్కిఁ బూటపూటకు వృద్ధిఁబొందెబాలుఁ
డల్లన పరిపూర్ణయౌవనారూఢుఁ డై రావణాదిరిపుల రాజవరుల
దండించి తనుఁ ద్రసదస్యుఁ డంచు సురేంద్రుఁ డంకింప శూరుఁ డై యఖిలదేవ
మయు నతీంద్రియు విష్ణు మాధవు ధర్తాత్మ నజుని యజ్ఞాధీశు నాత్మఁ గూర్చి
తే. చేసెఁ గ్రతులు భూరిదక్షిణల నిచ్చి, ద్రవ్యయజమానవిధిమంత్రధర్మయజ్ఞ
కాలబుత్విక్ప్రదేశముఖ్యంబులెల్ల, విష్ణురూపంబు లనుచు భావించి యతఁడు.
క. బలిమి నడంచుచు నరులం, జలివెలుఁగుఁ వేఁడివెలుఁగుఁ జనుచో లెల్లఁ
జలరుహనయనునికరుణను, జెలువుగ మాంధాత యేలె సిరి నింధారన్. 171

వ. అంత నారాజునకు శతబిందునికూఁతు రగుబిందుమతియందుఁ బురుకుత్సుండు
నంబరీషుండును ముచుకుందుండును ననువారు ముగ్గురు గొడుకులు నేఁబండ్రు
గూఁతులును జనియించి పెరుఁగు చున్నయెడ. 172

సీ. యమునాజలములోన నధికుఁడు సౌభరి తపము నేయుచు జలస్థలమునందుఁ
బిల్లలుఁ దనప్రాణవల్లభయును గూడి మెలఁగ నానందించుమీనరాజుఁ
గనుగొని సంసారకాంక్షి యై మాంధాత నొకకన్య నడుగ నృపోత్తముండు
దరుణి నిత్తును స్వయంవరమునఁ జేకొను మనవుడు ననుఁజూచి యావనాంగి
ఆ. యేల ముసలిఁ గోరు నిట్టట్టు వడఁకెడి, వాఁడఁ జూల నరసినాఁడ నొడల
జిగియు బిగియు లేని శిథిలుండఁ గరఁగింప, బాలఁ దిగిచికొనునుపాయ మెట్లు.
వ. అదియునుం గాక. 174

ఆ. బాల పువ్వుఁబోడి ప్రాయంపువానిని, జెన్ను వాని ధనముఁ జేర్చువాని
మరగెనేనిఁ గొంత మరగుఁగా కెవిరిఁ ద, న్నెఱిఁగి ముసలితపసి నేల మరగు.

వ. అని విచారించి సౌభరి దనతపోబలంబునం జేసి ముసలితనంబు విడిచి యెలప్రా
యంపుఁగొమరుం డయి యలంకరించుకొని ముందట నిలువంబడిన మాంధాత
యుఁ గన్నియలనగరు గాచికొని యున్న వారికి సెలవు నేసిన వా రమ్మునీంద్రుని
నారాజపుత్రిక లున్నయెడకుం గొనిపోయి చూపిన. 176

ఉ. కోమలులార వీఁడు నలకూబరుఁడో మరుఁడో జయంతుఁడో
యేమఱి వచ్చె వీనిఁ దడ వేల వరింతుము నేమ యేమ యం

చామునినాథుఁ జూచి చలితాత్మిక లై సొరిదిఁ వరించి రా
భామిను లందఱుఁ గుసుమబాణుఁడు గీ యని ఘంట ప్రేయఁగన్. 177

వ. ఇట్లు రాజకన్యకల నందఱం జేకొని సౌభరి నిజతపఃప్రభావంబున ననేకలీలా
వినోదంబులఁ గల్పించి. 178

సీ. గృహరాజములయందుఁ గృతకాచలములందుఁ గలువలు విలసిల్లుకొలఁకులందుఁ
గలకంఠశుకమధుకరనినాదములచే వర్ణనీయము లైనవనములందు
మణివేదికలయందు మహనీయపర్యంకపీఠలీలాశైలబిలములందు
శృంగారవతు లగుచెలువలు పలువురు తనపంపు సేయ సుస్థఁములందు

తే. వస్త్రభూషాల్యానులేపసుపర్ణహార, భూరిసంపద నిష్టాన్నభోజి యగుచుఁ
బూఁటపూఁటకు నొకవింతపోలుపుఁ దాల్చి, రాజకన్యల నందఱి రతులఁ దేల్చె.

క. పెక్కండ్రు రాజముఖులకు, నొక్కఁడు మగఁ డయ్యెఁ దనియకుండెమునీంద్రుం
డెక్కుడుఘృతధారలచే, నక్కజమై తృప్తిలేని యనలునిభంగిన్. 180

వ. ఇవ్విధంబున. 181

క. ఆరామంబున మునివరుఁ, డారామలతోడ బహువిహారమయుం డై
పోరామునఁ దనకిట్టిటు, పోరాములు సేసి కొన్నిప్రొద్దులు వుచ్చెన్. 182

వ. అంత నొక్కనాఁడు మాంధాతృమేదినీవల్లభుండు మునీశ్వరుం డెందుఁ బోయెఁ
గూఁతు లెక్కడ నలజడి పడుచున్నవారలో యని తలంచి వెదక వచ్చి యొక్క
మహాగహనంబున మణిమయసౌధంబులం జక్రవర్తియుం బోలెఁ గ్రీడించుచున్న
తాపసరాజుం గని సంతసించి వెఱఁగుపడి మన్ననలం బొంది మెల్లన కూఁతు
లం బొడగని సత్కరించి యిట్లనియె. 183

క. నాతోడులార మీపతి, మీతోడే పనులయెడల మేలే యనుచున్
నాతోడిదె నాతోడిదె, తాతా మే లనుచు ననిరి తరుణులు వరుసన్. 184

వ. అంతఁ గొంతకాలంబునకు గృహగతచర్యం డగుసౌభరి యేకాంతంబునఁ
దన్నుఁ దాన చింతించుకొని మీనమిథునసంగదోషంబునం గాఁపురంబు దనకు
నగపడుట యెఱింగి పశ్చాత్తాపంబున ని ట్లనియె. 185

మ. ఉపవాసంబుల డయ్యెటో విషయసంయోగంబు వర్జించుటో
తపముం బూని చరించుటో హరిపదధ్యానంబునన్ నిల్చుటో
యపలాపంబున నేల పొందితి హతం బయ్యెం దపం బెల్ల నీ
కపటస్త్రీపరిరంభముల్ మునులకుం గైవల్యసంసిద్ధులే. 186

చ. ముని నఁట తత్త్వవేది నఁట మోక్షము కాని సుఖంబు లేవ్వియుం
జన వఁట కాంత లేఁబ దఁట సౌధచయం బఁట వాసదేశముం
దనయులు నైదువే లఁట నివానము మీనకుటుంబి సౌఖ్యముం
గను టఁట చెల్లరే నగపు గాక మహాత్ములు సూచి మెత్తురే. 187

ఆ. తపము సేయువాఁడుఁ దత్త్వజ్ఞుఁడగువాఁడు, నెలమిమోఁకు మిచ్చు నెంచువాఁడు
నేకతంబు విడిచి యేర్పడ నేరఁడు, కాపురంబు సేయుఁ గఱటితపసి. 188

వ. అని దుగిఖించి తన్నుం దాన నిందించుకొని తనవేడబంబు వివేకించుచు నిహపర సాధకుం డై కాఁపురంబు విడిచి సతులుం దానును వానప్రస్థధర్మంబున నడవికిం జని ఘోరతపంబు సేసి శరీరంబు గుదియించి యగ్నిసహితుం డై పరబ్రహ్మంబు సొచ్చె నంత. 189

క. మునిపతి వనమున కరిగిన, వనితలుఁ దో నరిగి ప్రాణవల్లభుగతికిం
జనిరి వెనుతపలి విడువక, యనలునితో శిఖలు నిలువ కరిగినభంగిన్. 190

వ. అంత మాంధాతపెద్దకొడు కగునంబరీషునిం దత్పితామహుం డగుటంజేసి యువనాశ్వుండు దనకుఁ బుత్రుండు గావలయు నని కోరి పుచ్చుకొనియె నయ్యంబరీషునకు యౌవనాశ్వుం డతనికి హారితుండు జనియించి రది కారణంబుగా నంబరీషయౌవనాశ్వహారితులు మాంధాతృగోత్రంబునకుఁ బ్రవరు లైరి మాంధాత రెండవకొడుకు పురుకుత్సుం డతని నురగలోకంబునకుఁ గొనిపోయి భుజంగకుమారులు దమచెల్లెలి నర్మద యనుకన్యకను వివాహంబు చేసిరి. పురుకుత్సుండు నక్కడ ననేకగంధర్వనాథుల వధించి తన నాగలోకసంచరణంబు దలంచువారికి నురగభయంబు లేకుండ వరంబు వడసి తిరిగి వచ్చె నాపురుకుత్సునకుఁ ద్రసదస్యుండుఁ ద్రసదస్యునకు ననరణ్యుండు నాయనరణ్యునకు హార్యశ్వుండు హార్యశ్వునకు నరుణుండు నరుణునకుఁ ద్రిబంధనుండుఁ ద్రిబంధనునకు సత్యవ్రతుండును జన్మించి రాసత్యవ్రతుండ త్రిశంకుఁ డనం బరఁగె నతండు. 191

సీ. గురుశాపవశమునఁ గూలి చండాలుఁ డై యనఘాత్ముఁ గౌశికు నాశ్రయించి
యతనిలావున దివిజాలయంబున కేఁగ మన్నింప కమరులు మరలఁ ద్రోయఁ
దలక్రిందుగాఁ బడి దైన్యంబుతోఁ గాఁగఁ గౌశికుఁ డెప్పటిఘనత మెఱసి
నిలిపె నాకసమున నేఁడు నున్నాఁడు త్రిశంకుఁ డాతఁడు హరిశ్చంద్రుఁ గనియె

తే. నాహరిశ్చంద్రుఁ గౌశికుఁ డర్థిఁ జేరి
యాగదక్షిణామిషమున నఖిలధనముఁ
గొల్లగొని మీఁదఁ గులహీనుఁ గొలువఁ బెట్టి
బొంక కలజడిఁ బొందె నాభూసరుండు. 192

వ. ఇట్లు విశ్వామిత్రుండు హరిశ్చంద్రు నెగులుపఱిచుట విని వసిష్ఠుండు విశ్వామిత్రుని గృధ్రమ్ముపు గమ్మని శపించి విశ్వామిత్రుండును వసిష్ఠుని బకంబవు గమ్మని శపించెఁ బక్షిరూపు లయ్యును వైరంబు మానక యయ్యిరువురును యుద్ధంబు సేసి రంత హరిశ్చంద్రుండు పుత్రులు లేక నారదు నుపదేశంబున వరుణోపాసనంబు నతిభక్తితోఁ జేయ నావరుణుండు ప్రత్యక్షుం బైన నతనికి మ్రొక్కియి ట్లనియె. 193

ఆ. వరుణదేవ నాకు వరవీరగుణముల, కొడుకు వుట్టినేవి గొడుకుఁ బట్టి
పశువుఁ జేసి నీవు పరిణమింపఁగ వేల్తుఁ, గొడుకు నీఁ గదయ్య కొసరు లేక.

వ. అని పలికినం గుమారుండు గలిగెడు మని వరం బిచ్చి వరుణుండు సనియె నంత
హరిశ్చంద్రునకు వరుణప్రసాదంబున రోహితుం డనుకుమారుండు జన్మించె 195
వరుణుండును హరిశ్చంద్రకుమారు నుద్దేశించి.

సీ. పురిటిలోపల వచ్చి పుత్రి వేలువు మన్నఁ బురుడువోయినఁగాని పాసఁగ దనియెఁ
బలురాకమును వచ్చి బాలు వేలువు మన్నఁ బండ్లు లేమంట నభావ్యఁ డనియెఁ
బండ్లు రాఁజూచి డింభకుని వేలువు మన్నఁ బడిపండ్లు రామి నభావ్యఁ డనియెఁ
బడిపండ్లు వొడమినఁ గొడుకు వేలువు మన్నఁ బోరుల కొదవక పోల దనియెఁ

ఆ. దొడరి యిట్లు గొడుకుతోడిమోహంబునఁ, బ్రొద్దు గడపు చుండె భూవరుండు
దండ్రితలఁపుకొలఁదిఁ దనలోనఁ జింతించి, యింట నుండ కడవి కేఁగెఁ గొడుకు.

వ. ఇట్లు వనంబునకుం జని శరశరాసనధరుం డయి రోహితుండు దిరుగు చుండి
వరుణగ్రస్తుండై హరిశ్చంద్రుండు మహోదరవ్యాధిచేఁబీడితుండుగా నుండుట
విని పురంబునకుం దిరిగి రా గమకింప నింద్రుండు ముసలితపసియై వచ్చి యి 197
టనియె.

ఆ. పుణ్యభూము లరుగు పుణ్యతీర్థంబులఁ, గ్రుంకు పుణ్యజనులఁ గోరి చూడు
పుణ్యకథలు వినుము భూపాలపుత్రక, మేలు గలుగునట్టిమేర గలదు. 198

వ. అని యిట్లు మగిడించినం దిరిగి చని రోహితుం డొక్కయేఁ డవ్వనంబునం
దిరిగి క్రమ్మఱిఁ జనుదేర నింద్రుండు వచ్చి తొంటియట్ల నివారించె నివ్విధంబున.

సీ. ఐ దేండ్లు మరలించె నమరేంద్రుఁ డాబాలు నాఱవయేటఁ దా నడవినుండి
యింటికి వచ్చుచు నెలమి నజీగర్తు మధ్యముపుత్రు సన్హాన్యచరితు
ఘను శునశ్శేపునిఁ గొని యాగపశువుగ నాహరిశ్చంద్రున కాతఁ డిచ్చెఁ
బురుషమేధము సేసి భూపాలవర్యుఁడు వరుణాదినిఖలదేవతలఁ దనిపె

తే. హోత కౌశికుఁ డధ్వర్యుఁ డొనర భృగువు
బ్రహ్మ జమదగ్ని సామంబు పాడువాఁడు
ముని వసిష్ఠుఁ డామఖమున ముదముఁ బొంది
కనకరథ మిచ్చె నింద్రుఁ డాయనుజపతికి. 200

వ. శునశ్శేపునిప్రభావంబు వెనుక వివరించెదఁ నంత భార్యాసహితుం డైనహరిశ్చం
ద్రువలన నత్యంతప్రీతుం డై విశ్వామిత్రుం డతనికి ముఖ్యజ్ఞానంబు గృపనేసిన
మనం బన్నమయంబు గావున మనంబున నన్నరూపి గైనపృథివి నెఱింగి పృథి
విని జలంబువలన నడంచి జలంబుఁ దేజంబువలన నింకించి తేజంబు వాయువున
లనం జేరిచి వాయువు నాకాశంబునం గలిపి యాకసంబు దామసాహంకారం
బునందు లయంబు సేసి యహంకారత్రయంబు మహత్తత్త్వంబునందు డిందించి

పరతత్త్వంబునకు లోకంబులు సృజించెద ననుతలం పైన మహత్తత్త్వంబునందు విషయాకారంబు నివర్తించి విషయనివర్జితుండై పరతత్త్వంబు నెఱుంగుచు నయ్యోఱుకవలన సంసారహేతు వైనప్రకృతిని భస్మంబు సేసి యయ్యోఱుకను నిర్వాణసుఖపారవశ్యంబునం బరిహరించి సకలబంధనిముక్తుం డై హరిశ్చంద్రుం డవాఙ్మనసగోచరం బయిననిజరూపంబుతో వెలుంగు చుండె నతనికుమారునకు హరితుండు వుట్టె హరితునకుం జంపనామధేయుండు జనియించె నతండు దన పేరఁ జంపానగరంబు నిర్మించె నాచంపునికి సుదేవుండు సుదేవునికి విజయుండు విజయునకు రురకుండు రురుకునకు వృకుండు వృకునకు బాహుకుండు జనియించి రందు బాహుకుండు. 201

సగరచక్రవర్తికథాప్రారంభము

సీ. దండించి పగవారు దనభూమిఁ జేకొన్న నంగనలును దాను నడవి కేఁగి
యడవిలో ముసలి యై యాతఁడు సచ్చిన నాతనిభార్య దా ననుగమింపఁ
గదియుచో నాస్త్రీకి గర్భంబు గలుగుట యౌర్వమునీశ్వరుఁ డాత్మ నెఱిఁగి
వారించె నంత సవ్వనజాక్షీ సవతులు సూలు నిం డారినఁ జూడఁజాల

తే. కర్థి సన్నంబు గుడుచుచోఁ నందుఁ గలిపి
విషము వెట్టిరి పెట్టిన విరిసి పడక
గరముతోఁ గూడ సగరుండు ఘనుఁడు పుట్టి
వరయశస్ఫూర్తితోఁ జక్రవర్తి యయ్యె. 202

ఖా. చండస్ఫూర్తి నతండు తండ్రిపగకై సంగ్రామరంగంబులం
జెండెక్ హైహయబర్బరాదుల వధించెం దాళజంఘాదులం
ముండీభూతులుగా నిరంబుకులు గా మూర్తుల్ సబీభత్స లై
యుండం జేసె నిజారులక్ సగరనామోర్వీవిభుం డల్వుఁడే. 203

క. ఖగరాజసుచులు గలయిల, పగరాజుల నడఁచి యేలె బాహోశ్క్తిక్
నగరాజధీరు శూరుక్, సగరుక్ హతవిమతనగరుఁ జను వినుతింపన్. 204

సీ. ఔర్వుండు సెప్పంగ నమర వేదాత్తకు హరి నీశు నమృతు ననంతుఁగూర్చి
వాజిమేధంబులు వసుధేశ్వరుఁడు సేసె నం దొక్కమఖమున హయము విడువ
నగభేదిగొనిపోయి నాగలోకంబునఁ గపిలునిచేరువఁ గట్టి తొలఁగె
నంత గుఱ్ఱముఁ గాన కారాజు దనపుత్రనివహంబు దిశలకు నెనుకఁ బంప

తే. వారు నిలయేమదీవుల వరుస వెదకి, ముఖతురంగంబు లేకున్న మగిడి రాక
ప్రాభవంబున దోర్దండబలము మెఱిసి, గ్రొచ్చి కోరాడి త్రవ్విరి కుతలమెల్ల.

వ. ఇట్లు సుమతికొడుకులు నేలంద్రవ్వి పాతాళంబునం దూర్పుముట్టియున్న యుత్తర భాగంబునం గపిలమునిపొంత నున్నతురంగంబుఁ గని. 206

చ. ఎఱిఁగితి మద్ధరయ్య తడ వేటికి గుఱ్ఱపుదొంగ వీఁడె యీ

జఱిభునిఁ బట్టి చంపఁ డతిసాధుమునీంద్రుఁడువోలె నేత్రము
లెఱివక బాకినోరు మెదలింపక బై సుకపట్టి నంచు న
య్యెఱువది వేవురున్ నిజకరాయుధముల్ జళిపించి డాయుచోన్. 207

చ. కపిలుఁడు నేత్రముల్ దెఱివఁ గాఁ దమమేనుల మంట వుట్టి తా
రపగతధైర్యు లై పడి యహంకరణంబున మూఢచిత్తు లై
నృపసుతు లందఱున్ ధరణి నీ అయి రాక్షణమంద సాధులం
దపసులఁ గాసిఁ బెట్టిడిమదస్ఫురితాత్ములు నిల్వ నేర్తురే. 208

సీ. కొందఱు కపిలునికోపానలంబున బ్రందిరి సగరకుమారు లనుచు
నందు రామని శాంతుఁ డానందమయమూర్తి తొడరి కోపించునే దువ్వనేలఁ
గాక జన్మించునే గగనస్థలంబున నేసాంఖ్యమతమున నిద్ధమతులు
భవసముద్రము మృత్యుభయమును లంఘింతు రాబుద్ధిఁ జేయుపరాత్మభూతుఁ

తే. డఖిలబోధకుఁ డతనికి నరసి చూడ, సఖు లమిత్రులు నెవ్వరు సగరసుతులు
దాము దరుచేయునేరమిఁ దనువులందు, ననలకీలలు వుట్టి నీ త్రెరిగాక. 209

వ. మఱియు సగరుండు కేశినియందుఁ గన్నపుత్రుం డసమంజసుం డనువాఁడు సమం
జసగుణంబులు లేక పూర్వజన్మంబున యోగీశ్వరుం డై యుండి సంగదోషంబు
వలన యోగభ్రష్టుం డయి సగరునకు జన్మించి జాతిస్మరజ్ఞానంబు గలిగి లోకం
బువారలకు ఁదమవారలకు నప్రియంబగువర్తనంబునం దిరుగుచు నొక్కనాఁడు.

చ. వరుస నయోధ్యలోనఁ గలవారల నాడెడుపిన్న వాండ్ర నా
సరయువులోన వైచి జనసంఘముఁ దండ్రియుఁ దిట్టి చుండ వాఁ
డురుమతిఁ గొన్ని ప్రాఁద్దులకు యోగబలంబునఁ జేసి బాలురం
దిరిగి పురంబులోపలికిఁ దెచ్చిన నివ్వెఱఁ గండి రందఱున్. 211

వ. అయ్యసమంజసునికొడు కంశుమంతుం డనువాఁడు వినీతుం డయి తనయొద్దఁ
బనులు సేయు చుండునంత సగరుం డమ్మనుమని నంశుమంతు నశ్వంబు వెదకి
తెమ్మని పంచిన నతండు దనతండ్రులచొప్పునం జని వారలు ద్రవ్వినమహాఖా
తంబు సొచ్చి యందు భస్మరాసులపోంత సున్నహయంబుఁ గని హాయసమా
పంబునం దున్నకపిలాఖ్యుం డయినవిష్ణునికి దండప్రణామంబు సేసి యి ట్లని
సుతియించె. 212

సీ. మతి సిక్కఁ బట్టి సమాధిగౌరవమున బ్రాలియుఁ దనకు నన్వల వెలుంగు
నినుఁ గానఁ డొకనాఁడు ని న్నెఱుంగునే బ్రహ్మ యజునిమనంబున నవయవముల
బుద్ధి జన్మించినభూరిజంతువులందు హీనుల మైనమా కెఱుఁగ వశమె
తమలోన నీ వుండఁ దా మెఱుంగరు నిన్ను గుణములఁ జూతురు గుణములైన

తే. గాన రొకవేళఁ జికటిఁ గందు రాత్మ
లందుఁ దెలియరు వెలుపల నమరుబొందు

లరయుదురు దేహాధారు లత్యంధు లగుచుఁ
గడిఁదినీమాయ నెన్నఁడుఁ గడవ లేక. 213

వ. అని వినుతి సేయుచు హయంబు విడువు మని చెప్పక తనతండ్రులు నీ అగుటం
దడవక మ్రొక్కి నిలుచున్న యంశుమంతునికిఁ గరుణావిపులుం డగుకపిలుం డి
ట్లనియె. 214

క. గుట్టముఁ గొనిపో బుద్ధుల, కుట్టుఁడ మీతాతయొద్దకుఁ నీతండ్రుల్
వెట్టులు నీత్రె రదె యీ, మిట్టున గంగాజలంబు మెలఁగ శుభ మగున్. 215

వ. అని పల్కిన నమస్కరించి తురంగంబుఁ గొని వచ్చి యాసగరుని కిచ్చిన సగ
రుం డాపశువువలన జన్నంబు కడమ నిండించి యంశుమంతునకు రాజ్యం బిచ్చి
ముక్తబంధనుం డై యూర్వుండు సెప్పినమార్గంబున నుత్తమగతికిం జనియె నంత.

క. జనకులు మ్రగ్గినచోటికి, ననిమిషనదిఁ దెత్తు ననుచు నటవీస్థలికిం
జని తపము సేయఁ జాలక, మనమున వగ లొలయ నంశుమంతుఁడు దీఱెన్.

క. ఆతనికొడుకు దిలీపుఁడు, భూతలమున గంగ దెచ్చి పొందించుట కై
ప్రీతిం దపంబు సేయుచు, భీతిగఁ దే లేక కాలపరవశుఁ డయ్యెన్. 218

క. అతనిసుతుండు భగీరథుఁ, డతితప మొనరించి కనియె నమృతాపాంగన్
సుతరంగన్ ముఖనరుహా, రతభృంగన్ శివజటాగ్రరంగన్ గంగన్. 219

వ. కని నమస్కరించిన గంగ గృప సేసి వరంబు వేఁడు మనిన నాఁ డాచపట్టి యి
ట్లనియె. 220

క. మావారిభస్మరాసుల, నీవారిం గలపికొనుము నెటి మావారల్
నీవారిఁ గలయ నాకము, మావారికిఁ గలుగు నిది ప్రమాణము దల్లీ. 221

ఇంద్ర. చెల్లన్ మదిన్ నిన్ను భజింతు గంగన్, ఫుల్లాంతరంగన్ బహుపుణ్యసంగం
గల్లోలలక్ష్మీజితకాశమల్లిం, దల్లిన్ సుధీకల్పలతామతల్లిన్. 222

వ. అని వినుతి సేయు చున్న రాజకుమారునకు లోకపావని యి ట్లనియె. 223


ము. వినువీథిం బఱతెంచి నేలఁ బడ నావేగంబునన్ నిల్ప నో
పినవాఁ డెవ్వఁడు మేదినీతలము నే భేదించి పాతాళమున్
జనుదన్ వచ్చితి నేని నాజలములన్ సంస్నాతు లై మానవుల్
ననుఁ బొందించునఘవ్రజం బెచట నే నాశంబుఁ బొందించెదన్. 224

వ. అది కారణంబుగా విచారించెద నని పలుకు చున్న లోకమాతకు రాజన్యవర్యుం
డగుభగీరథుం డి ట్లనియె. 225

ము. పరతత్త్వజ్ఞులు శాంతచిత్తులు తపఃపారీణు లార్యుల్ ఘనుల్
పురుషశ్రేష్ఠులు వచ్చి తల్లిభవదంభోగాహముల్ సేయఁ గా
నరసంఘాతము నిన్నుఁ బొందునె జగన్నాథుండు నానాఘసం
హరుఁ డావిష్ణుఁడు వారిచిత్తములఁ దా నై యుంట మిందాకినీ. 226

103 102A

1028



గంగావతరణము

మ. తనలో నిన్నిజగంబులుం గలుగుటం దా నిన్నిటం గల్గుటన్
జననీ తంతువులందుఁ జీర గలయాచందంబునన్ విశ్వభా
వనుఁ డై యెప్పుడు గాక మఱి నీవారిన్ నివారింప నే
ర్చినవా రెవ్వరు నిన్ ధరించుకొఱకై శ్రీకంఠునిం గొల్చెదన్. 227

వ. అని యెఱింగించి వీడ్కొని చని భగీరథుండు మహేశ్వరు నుద్దేశించి గ్రద్దనఁ
దపంబు సేసిన. 228

ఆ. భక్తవత్సలుండు ఫాలాక్షుఁ డాభగీ, రథుని మెచ్చి నిజశిరంబునందు
శౌరిపాదపూత సలిల యై దివి నుండి, ధరకు వచ్చుగంగఁ దాల్చె నపుడు. 229

శ్రీపరమేశ్వరజటానిర్గతగంగాప్రవాహమహిమాభివర్ణనము

వ. ఇట్లమ్మహానది పురారాతిజటాజూటపరంధ్రంబులవలన దిగంబడి నిరర్గళప్రవాహం
బై నేలకు జల్లించి నెఱసి నిండి పెల్లుపెల్లిగొని పెచ్చు పెరిఁగి విచ్చలవిడిం గ్రేఁ
పువెంబడి నుఱుక్రేళ్లుఱుకుమఱుకప్రాయంపుఁగామధేనువుచందంబున ముందఱికి
నిగుడుచు ముద్దుఁజందురుతోడి నెయ్యంబునఁ గ్రయ్య నడరి చొప్పదప్పకసాఁగి
చనుదెంచుసుధార్ణవంబుకైవడిఁ బెంపు గలిగి మహేశ్వరువదనగహ్వారంబువలన
నోంకారంబుపిఱుంద వెలువడుశబ్దబ్రహ్మంబుభంగి నదభ్రవిభ్రమం బై యమ్మ
హీపాలతిలకంబు తెరువువెంట నంటివచ్చు వెలియేనుఁగుతొండంబుల ననుకరిం
చి పఱచు వఱిదమొగంబులును వఱిదమొగంబులపిఱుంద నందంద క్రందుకొని
పొడచూపి తొలంగుబాలశారదాకుచకుంభంబులకు నగ్గలం బైన బుగ్గలును
బుగ్గలసంగడంబునం బారిజాతకుసుమస్తబకంబుల చెలువంబులం దెగడువెలి ను
రువులును వెలినురువులచెంగట నర్ధోన్మీలితకర్పూరతరుకిసలయంబులం గేలిగొను
సుల్లును సుల్లకెలంకుల ధవళజలధరరేఖాకారంబులభాగు మెచ్చనినిడుదయేఱు
లును నేఱులం గలసి వాయుసఖంబున నొండొంటిం దాఁకి బిట్టు మిట్టించి
మీఁది కెగయు దురితభంగంబు లైనభంగంబులును భంగంబులకొనల ఛిన్న
భిన్నంబు లై కుప్పించి యుప్పరం బెగసి ముత్తియంపుసరులవడువున మల్లికా
దామంబుల తెఱంగునఁ గర్పూరఖండకదంబంబుల చెలువంబున నిందుశకలం
బులతేజంబునఁ దారకానికరంబులపొలుపున మెఱయుచు ముక్తికన్యావశీక
రంబు లైనశీకరంబులునుం గలిగి మధ్యమలోకశ్రీకరం బై శ్రీకరంబు తెఱంగున
విష్ణుపదఁబు ముట్టి విష్ణుపదంబుభాతి నుల్లసితహంసరుచిరం బై రుచిరపఙ్కంబు
రీతి నతిశోభితకువలయం బై కువలయంబు చెన్నున బహుజీవనంబై జీవనంబులా
గున సుమనోవికాసప్రథానం బై ప్రథానపర్వంబుపొలుపున నేకచక్ర బకభీమ
మహాభంగసుభద్రార్జున చరిత్రాభిరామం బై రామచిత్తంబు మెలఁపునం దనవా
రిలోఁ జొచ్చినదోషాచరుల కభయప్రదానచరణంబై ప్రదానచణవర్తనంబుభాతి
సముపాసితమృత్యుంజయంబై మృత్యుంజయురూపంబుపోలిక విభూతిసుకుమారం

బై కుమారచరిత్రంబు లేవను గ్రొంచప్రముఖవిజయం బై విజయరథంబుభాతిహరి
హయామంథరం బై మంథరవిచారంబు గ్రద్దన మహారామగిరివనప్రవేశకామం
బై కామకేతనంబు పెల్లున నుద్దీపితమకరం బై మకరకేతనుబాణంబు కైవడి
విలీనపరవాహినీకలితశంబరం బై శంబరారాతివిగురు గొంతంబుసూటి నధ్వగ
వేదనాశమనం బై శమనదండంబుజాడ న్నిమ్మొన్నత సమవృత్తం బై వృత్త
శాస్త్రంబు విధంబున వడి గలిగి సదాగురులఘువాక్యచ్ఛటా పరిగణితం బై
గణితశాస్త్రంబుకొలఁదిని ఘనఘనమూల వర్గమూల సంకలితభిన్న మిశ్రప్ర
కీర్ణ ఖాతభీష్మం బై భీష్మపర్వంబు పెంపున నసేకభగవద్గీతం బై గీతశాస్త్రంబు
నిలుకడను మహోసుషిరతనుఘుననానాశబ్దం బై శబ్దశాస్త్రంబుమర్యాద నచ్చు
వడి హల్లు గలిగి మహాభాష్యరూపావతారవృత్తివృద్ధిగుణసమర్థం బై యర్థశా
స్త్రంబుమహిమను బహుప్రయోజనప్రమాణ దృష్టాంతం బై దృష్టాంతంబు తె
ఱంగున సర్వసామాన్యగుణవిశేషం బై శేషవ్యాపారంబుకరణిని సుస్థిరోద్ధర
ణతత్పరం బై పరబ్రహ్మంబుగరిమ నతిక్రాంతానేకనిగమం బై నిగమంబు నడవడి
ని బ్రహ్మవర్ణపదక్రమసంగ్రహం బై గ్రహశాస్త్రంబుపరిపాటిని గర్కట మీన
మిథున మకరరాశిసుందరం బై సుందరీముఖంబుపోఁడిమిని నిర్మలచంద్రకాంతం
బై కాంతాధరంబురుచిని శోణచ్ఛాయావిలాసం బై విలాసవతికొప్పు నొప్పు
నఁ గృష్ణనాగాధికం బై యధికమతిశాస్త్రసంవాదంబుసొంపున నపారసరస్వతీ
విజయవిభ్రమం బై విభ్రమవతిచనుదోయిపగిది నిరంతరపయోవ్యాప్తాఖిలలోక
జీవనప్రదతుంగభద్రాతిరేఖాసలలితం బై లలితపతినగవుమించున నపహసిత
చంద్రభాగధేయం బై భాగధేయవంతునివివాహంబులీల మహామేఖలకన్యకా
విస్తారం బై తారకెంగేలియొడికంబున నాక్రాంతసూర్యతనయం బై సూర్యతన
యుశరవర్షంబుపోలిక భీమరథ్యాటోపవారణం బై వారణంబుపరుసునంబుష్క
రోన్నతసంరంభం బై రంభనెమ్మోముడాలున సురసాతిశయదశం బై దశరథ
తనయుబొమముడి చాడ్పున సింధుగర్వప్రభంజనం బై ప్రభంజనతనయుగద
పెట్టిమాడ్కని సమీపగతదుశ్శాసనదుర్మదనివారకం బై వారకన్యకముంజేతి
గలని ముహుర్ముహురుచ్చలితకంకణాలంకృతం బై కృతయుగంబునోజ నపంకం
బై పంకజాసనముఖంబునొఁసపునఁ బ్రభూతముఖ్యవర్ణం బై వర్ణగుణితంబు తె
ఱంగువను బవరుదిద్ది బిందువిసర్గం బై సర్గబంధకావ్యంబువిన్నపుపున గంభీరభావ
మధురం బై మథురాపురంబుసొబగున మహానందనందనంబై నందనవనంబు పొం
దున విహారమాణకౌశికం బై కౌశికహయంబురీతి సుదశధ్రువం బై ధ్రువవ్రత
లంపు క్రియం గ్రియాబరిశీలితవిశ్వంభరం బై విశ్వంభరునిశంఖంబురూపున
దక్షిణావర్తోత్తరం బై యుత్తరావివాహంబుచందంబునఁ బ్రముదితనరం బై నర
సింహనఖరంబులభాతి నాశ్రితప్రహ్లాదగురువిభవప్రథనం బై దానకాండంబు

సిరిం గామధేనుకల్పలతాద్యభినవం బై నవసూతికాకుచంబుపేర్మిని నిరంతర
పయోవర్షనంబై ధనమనిలయంబు తూనికను సంభృతమకరపద్మమహాపద్మకచ్ఛపం
బై కచ్ఛపకర్పరంబుబలిమిని బతితశైలసముద్ధరణం బై ధరణీధరంబుసాటి నుత్తుం
గతటముఖ్యం బై ముఖ్యనగాహంబుగరిమ నున్నతిమంబై తిమాసుర
హస్తంబుగరగరికను సత్పవిత్రమనోభిరామం బై రామచంద్రబాణంబుగడింది
నభ్యాగతఖదూషణమదాపహరణముఖరం బై ముఖరరామకుఠారంబురీతిని
భూభృన్మూలచ్ఛేదనప్రబలం బై బలరామహలంబుభాతిని బ్రతికూలసన్నికర్షణ
ప్రబుద్ధం బై బుద్ధదేవునిమేనియొఱపున నభియాతి రక్షోదానవమనోహరం బై
హరతాండవంబుమేర నుల్లసితానిమిషం బై యనిమిషావతారంబుకీర్తిని శ్రుతి
మంగళప్రదంబై ప్రదాతయీగిసూటి నక్షపరంపరావామనం బై వామనచరణ
రేఖను బలివంశ్యపనయంబై నయశాస్త్రంబుమార్గంబున సామభేదమాయో
పాయచతురంబై చతురాననాండంబుభావంబున నపరిమితభువనజంతుజాలసేవ్య
మానంబై మానిని యన లోఁతు సూపక గరిత యన సడిచప్పుడు సేయక ముగుద
యన బయలుపడక ప్రమద యన గ్రయ్యంబాఱుచుఁ బతివ్రత యన నిట్టట్టుజనక
తల్లి యన నెవ్వాయైన లోఁగొనుచు దైవంబన భక్తమనోరథంబు లిచ్చుచు నంత
కంతకు గుణి గడచి యవాఙ్మనసగోచరం బై ప్రవహించి. 230

మ. జగతీనాథురథంబుపజ్జ బహుదేశంబుల్ వడిఁ దాఁటి త
త్పగరక్ష్మాపకుమారభస్తములమీఁదఁ ముంచి పాఱఁ మరు
త్పగరావాసము వారు వొందిరి నవీనశ్రీలతో గంగనీ
రుగతిం గాక మహోదరంతసుజనద్రోహానలం బాఱునే. 231

మ. హరు మెప్పించి మహాతపోనియతుఁ డై యాకాశగంగానదిఁ
ధరకుం దెచ్చి నితాంతకీర్తిలతికా స్తంభంబుగా నవ్యసు
స్థిరలీలం బిత్పకృత్య మంతయు నొనర్చెఁ వారితానేకదు
స్తరవంశవ్యథుఁ డాభగీరథుఁడు నిత్యశ్రీకరుం డల్పుఁడే. 232

క. హరిఁ దమమనములలో నిడి, హరిపాదాంభోజజనిత మైననదిఁ సు
స్థిరు లై క్రుంకి మునీంద్రులు, హరిఁ గలిసిరి త్రిగుణరహితు లై యవ్వేళన్.

వ. అంత నాభగీరథునకు శ్రుతుండును శ్రుతునకు నాభావరుండును నాభావరునకు
సింధుద్వీపుండును సింధుద్వీపునికి నయుతాయువును నయుతాయువునకు ఋతు
పర్ణుండును జనియించె నతండు. 234

ఆ. నయవిశాలబుద్ధి నలచక్రవర్తితో, సంగడీనితనము సాలఁ జేసి
యఖిలహృదయు మతని కవ్యసనముగ నిచ్చి, యశ్వవిద్య నేర్చె నతనివలన. 235

వ. ఆఋతుపర్ణునకు సర్వకాముండును సర్వకామునకు మదయంతీవల్లభుం డై నసుదా
సుండును బుట్టె నారాజశేఖరుని మిత్రసహుండును గల్మాషపాదుండు నని

చెప్పుదు రాభూపరుండు వసిష్ఠునిశాపంబున రాక్షసుం డయి తనకర్మంబున నన పత్యుం డయ్యె ననిన విని పరీక్షిన్నరేంద్రుం డేమికారణంబున సుదాసునకు గురు శాపంబు ప్రాప్తం బయ్యె ననిన యడిగిన శుకుం డిట్లనియె. 236

సీ. ఆసుదాసుఁడు వేట కై వనంబున కేగి గర్వించి యొక్కరక్కసునిఁ జంపి
వానితోఁ బుట్టినవానిఁ బోవిడిచిన వాఁడును దనతోడివానిచావు
వో నీక కపటియై భూపాలుగృహమున నడబాలతనమున నర్థిఁ గొలిచి
యుండ వసిష్ఠున కుర్వీశుఁ డొక్కనాఁ డన్నంబు సేయంగ నతనిఁ బనుప
తే. వాఁడు మానవమాంసంబు వండితెచ్చి, మునికి వడ్డింపఁ గోపించి మునినరేంద్రుఁ
బిలిచి మనుజామిషంబును బెట్టి తనుచు, నలుకతోఁ రాక్షసుఁడవు గమ్మని శపించె.

వ. ఇట్లు శపియించి పదంపడి రాక్షసుండు వండి తెచ్చుటయు సుదాసుం డెఱుంగ మియుఁ దనమనంబున నెఱింగి వసిష్ఠుండు పండ్రెండేండ్లు గక్కసుండ వయి యుండు మని నియమించె నయ్యవసరంబున. 238

వ. గురుప్ర మాటు శపింతు నంచు జలముల్ గోపంబుతో దోయిట్ట నరనాథుండు ధరింపఁ దన్సతి పతి న్వారింప మిన్నుం దిశల్ ధరయుఁ జీవమయంబ కా నిఖిలముం దాఁ జూచి చల్లెఁ ధరా వరుఁ డాత్మీయపదంబులం గరపుటీవాగిపూరముం బొక్కుచున్. 239

వ. ఇట్లు మిత్రసహుండు గావునఁ గళత్రానుకూలుండై శపియింప నొల్లక సుదా సుండు రాక్షసభావంబు నొంది కల్మాషవర్ణంబు లయినపాదంబులతో నడవు లం దిరుగుచు. 240

క. ఆఁకట మలమల మాడుచు, వీఁక నతం డడవి నున్న విప్రమిథునముం
దాఁకి తటాలున విప్రునిఁ, గూఁకటిచేఁ బట్టిమ్రింగఁ గొనిపోవుతఱిన్. 241

వ. అంత నాబ్రాహ్మణునిభార్య మోఁచికొనుచుం బెగ్గడిల్లి డగ్గుత్తికతోఁ బతికి నడ్డం బువచ్చి యేఁచ్చుచు రాచరక్కసున కిట్లనియె. 242

క. మానుషదేహము గలుగుట, భూనాయక దుర్లభంబు పుట్టినమోఁదఁ
దానముఁ బరోపకారము, భూనుతకీర్తియును వలదె పురుషున కెందున్. 243

మ. రవివంశాగ్రణివై సమస్తధరణీరాజ్యానుసంధాయి వై
భువనస్తుత్యుఁడ వై పరార్థరతివై పుణ్యానుకూలుండవై
వివరం బేమియు లేక నాపెనిమిటిఁ విప్రుం దపశ్శీలు స
త్కవరుఁ బ్రహ్మవిదుఁ జగన్నుతగుణుఁ భక్షింపఁగాఁ బాడియే. 244

శా. తండ్రీ మీకు దినేశవంశజులకుఁ దైవం బగుఁ బ్రాహ్మణుం
డండ్రామాటలు లేవె భూమిసురగోహత్యాభిలాషంబు గై
కొండ్రే మీయటువంటిసాధువులు రక్షోభావ మిట్లేల మీ
తండ్రిం దాతలఁ బూర్వులం దలఁపవే ధర్మంబునం బోఁగదే. 245

శా. అన్నా చెల్లెల నయ్యెదన్ విడువు నీ కన్నంబు వెట్టింతు నా
హృన్నాథున్ ద్విజు గంగికుట్టి నకటా హింసింప నే లయ్య నీ
వెన్నం డింతులతోడఁ బుట్టవె నిజం బిట్టిన ముఁముట్టి నా
పన్నన్ నన్ను శిరంబు ద్రుంచి మఱి మత్ప్రాణేశు భక్షింపవే. 246

క. అని కరుణ పుట్ట నాడుచు, వనితామణి పలవరింప వసుధాదేవుం
డినియె నతఁడు పులి పశువుం, దినుక్రియ శాపంబుకతన ధీరహితుం డై. 247

వ. అంత నాబ్రాహ్మణి గోపించి కామార్తనయిన నాదుపెనిమిటి భక్షించితివి గావున నీవు నెలంతలం బొందఁజేరినవేళ మరణంబుఁ బొందు మని కల్మాషపాదుని శపించి పతిశల్యంబులతో నగ్నిప్రవేశంబు సేసి సుగతికిం జనియె నంతఁ బండ్రెండేండ్లు సనిన నారాజు మునిశాపనిర్ముక్తుం డై. 248

ఆ. రతులకొఱకు నాలి రావింప నదియును, బెదరి విప్రసతి శపించు టెఱిఁగి
మగని నడ్డపెట్టి మైథునకర్మంబు, మాన్పె సతులగోష్ఠి మానె నతఁడు. 249

క. అది కారణము గఁ బుత్రా, భ్యుదయములే దాసుదాసభూపాలునకుం
దదనుమతి నవ్వసిష్ఠుఁడు, మదయంతికిఁ గడుపు నేసె మదనక్రీడన్. 250

వ. ఇట్లు సుదాసునిభార్య యగుమదయంతి వసిష్ఠువలన గర్భిణియై యేడేండ్లు గర్భంబు ధరించి నీల్గాడ సంకటపడుచున్న వసిష్ఠుండు వాఁడి యగునశ్మంబున నాగర్భంబుఁ జీరిన నశ్మకుం డనుకుమారుండు పుట్టె నతనికి మూలకుండు పుట్టె నతండు. 251

క. వీరుఁ డగుపరశురాముఁడు, ఘోరకుఠారమున నృపులఁ గూలుచువేళ
నారీజనములు దాఁచిన, నారీకవచుం డనంగ నలి నుతి కెక్కెన్. 252

వ. ఆనారీకవచుండు నిర్మూలం బయినరవినంశంబునకు మూలం బగుటంజేసి మూలకుం డనం బరఁగె నామూలకునకు విశ్వసహుండు పుట్టె విశ్వసహునకు ఖట్వాంగుండు పుట్టి చక్రవర్తి యయ్యె నతండు. 253

సీ. అమరులు వేఁడిన నసురనాథులఁ జంపి త్రిదశులతోఁ దనబ్రదుకుకాల
మెం తని యడిగిన నిదె నిండు చున్నది తడవు లే దేమైన నడుగు మనిన
వరములు గోరక వరవిమానం బెక్కి తనపురి కేతెంచి తత్త్వబుద్ధిఁ
బరమేశ్వరునియంద భావంబుఁ గీలించి కులదైవతస్త్రీజకులముకంటె

తే. నంగనాప్రాణరాజ్యపుత్రాదు లెల్లఁ
గావు ప్రియములు ధర్మంబు గడచినాదు
మతి ప్రవర్తింప దెన్నఁడు మది నెఱుంగ
నన్య మాయాశ్వరునిఁ దక్క ననుచు మఱియు. 254

మ. ఇలమీఁదన్ బ్రదుకేల వేల్పులవరం బేలా ధనం బేల చం
చలగంధర్వపురీవిడంబనము లైశ్వర్యంబు లేలా జగం
బులఁ బుట్టించుతలంపునం బ్రకృతితోఁ బొత్తై తుదిం బాసి ని

ర్మల మై వాఙ్మనసాగమితం బగుపరబ్రహ్మంబు నేఁ జెందెదన్. 255

వ. అని నిశ్చయంచి. 256

మ. కలనైఁ సంగము లెల్లఁ బాసి నియతిఁ ఖట్వాంగుఁ డశ్రాంత మై
కల దయ్యెఁ మఱి మీఁదలే దనెడిదై కల్యాణ మై యాత్మలోఁ
దలఁపం బ్కఁగ రానిదై పరమ మై తత్త్వజ్ఞు లూహించి హృ
జ్జలజాతంబుల వాసుదేవుఁ డని సంస్థాపించు నాబ్రహ్మమున్. 257

వ. అట్టిఖట్వాంగునకుఁ దీర్ఘు బాహుండు దీర్ఘు బాహునకు రఘువు రఘువునకుఁ బృథుశ్రవుండుఁ బృథుశ్రవునకు నజుండు నజునకు దశరథుండును బుట్టి రాదశరథునకు సురప్రార్థితుం డై పరబ్రహ్మమయుం డైనహరి నాల్గునిధంబులై శ్రీరామలక్ష్మణ భరత శత్రుఘ్ననామంబుల నిజాంశసంభూతుఁ డై జన్మించెఁ దచ్చరిత్రంబు వాల్మీకిప్రముఖు లైనమునులచేత వర్ణితం బైనది యైనను జెప్పెద సావధానమనస్కుండవై యాకర్ణింపుము. 258

శ్రీరామచరిత్రము

మ. అమరేంద్రాశకుఁ బూర్ణచంద్రుఁ డుదితుం డైనట్లు నారాయణాం
శమునం బుట్టె మదాంధరావణశిరస్సంఘాతసంచ్ఛేదన
క్రమణోద్దాముఁడు రాముఁ డాగరితకుం గౌసల్యకున్ సన్నుతా
సమనైర్మల్య కతుల్య కంచితజను స్సంసారసాఫల్యకున్. 259

మ. సవరశ్రీవర్థము దండ్రి వంపఁ జని విశ్వామిత్రుఁడుం దోడ రా
నవలీలం దునుమాడె రాముఁ డదయుం డై బాలుఁ డై కుంతల
చ్ఛవిసంపజ్జితహాటకం గపటభాషావిస్ఫురన్నాటక
జవభిన్నార్యమఘోటకం గరవిరాజత్ఖేటకం దాటకన్. 260

క. గారామునఁ గౌశికమఖ, మారాముఁడు గాచి దైత్య నధికు సుబాహున్
ఘోరాజిఁ ద్రుంచి తోలెను, మారీచున్ నీచుఁ గపటమంజులరోచున్. 261

మ. ఒకమున్నూఱు గదల్చి తెచ్చినలలాటోగ్రాక్షుచాపంబు బా
లకరీంద్రంబు సులీలమైఁ జెఱుకుఁగోరం ద్రుంచుచందంబునన్
సకలోర్వీశులుఁ జూడఁగా విజిచె దోశ్శక్తిన్ విదేహాత్మమా
పకగేహంబున సీతకై గుణమణిప్రస్ఫీతకై లీలతోన్. 262

క. భూతలనాథుఁడు రాముఁడు, ప్రీతుం డై పెండ్లి యాడెఁ బృథుగుణమణిసం
ఘాతన్ భాగ్యోపేతన్, సీతన్ ముఖకాంతివిజితసితఖద్యోతన్. 263

క. రాముఁడు నిజబాహుబల, స్తోమంబున భంగపఱిచె దీర్ఘకుతారో
ద్దామున్ విదళీకృతనృప, భీమున్ రణరంగభీము భార్గవరామున్. 264

క. దశరథుఁడు మున్ను గైకకు, వశుఁ డై తా నిచ్చినట్టివరముకతన వా
గ్దశ నెడక యడవి కనిచెను, దశనుఃఖముఖకమలతుహినథామున్ రామున్.

క. జనకుఁడు వనిచిన మే లని, జనకజయును లక్ష్మణుండు సంసేవింపఁ
జనపతి రాముఁడు విడిచెను, జనపాలారాధ్య ద్విషదసాధ్య నయోద్ధన్. 266

క. భరతుఁ నిజపదసేవా,నిరతుఁ రాజ్యమున నునిచి నృపమణి యొక్కెఁ
సురుచిరరుచిపరిభావిత, గురుగోత్రాచలముఁ జిత్రకూటాచలమున్. 267

ఉ. పుణ్యుఁడు రామచంద్రుఁ డట వోయి ముదంబునఁ గాంచె దండకా
రణ్యము దాపసోత్తమశరణ్యము నుద్ధతబర్హిబర్హిలా
వణ్యము గౌతమీవిమలవాగ్ఝరణపర్యటనప్రభూతసా
ద్రుణ్యము నుల్లసత్తరునికుంజవరేణ్యము నగ్రగణ్యమున్. 268

సీ. ఆవసంబున రాముఁ డనుజసమేతుఁ డై సతితోడ నొకపర్ణశాల నుండ
రావణుచెల్లెలు రతిఁ గోరి వచ్చిన మొగి లక్ష్మణుఁడు దానిముక్కు గోయ
నది విని ఖరదూషణాదులు పదునాల్గువేలు వచ్చిన రామవిభుఁడు గలన
బాణానలంబున భస్మంబు గావింప జనకనందనమేనిచక్కఁదనము

తే. విని దశగ్రీవుఁ డంగజవివశుఁ డగుచు
నర్థిఁ బంచినఁ బసిఁడిజ్జి యై నటించు
నీచు మారీచు రాముఁడు నెఱి వధించె
నంతలో సీతఁ గొనిపోయె నసురవిభుఁడు. 269

ఉ. ఆయసురేశ్వరుండు వడి నంబరవీథి నిలాతనూజ న
న్యాయము సేసి నిష్కరుణుఁ డై కొనిపోవఁగ నడ్డ మైన ఘో
రాయత హేతిఁ ద్రుంచె నసహాయత రామనరేంద్రకార్యద
త్రాయుఁ బక్షివేగపరిహాసితవాయువు నజ్జటాయువున్. 270

వ. అంత నారామచంద్రుండు లక్ష్మణసహితుం డై సీతవెదక నరుదెంచి నిజకార్యనిహ
తుం డైనజటాయువునకుఁ బరలోకక్రియలు గావించి ఋశ్యమూకంబునకుం జని.

క. నిగ్రహము నీకు వల దిఁక, నగ్రజు వాలి వధింతు ననినియమముతో
నగ్రేసరుఁ గానేలెను, సుగ్రీవుం జరణఘాతచూర్ణగ్రావున్. 272

క. లీల రామవిభుఁ డొక, కోలం గూలంగ నేసె గురునయశాలి
శీలి సేవితశూలి, మౌలి వాలి దశాస్యమానోన్మూలిన్. 273

క. ఇలమీఁద సీత వెదకఁగ, నలఘుఁడు రాఘవుఁడు వనిచె హనుమంతు నతి
చ్ఛలవంతుఁ మతిమంతుఁ, బలవంతుఁ శౌర్యవంతుఁ బ్రాభవవంతున్. 274

క. అలవాటుకలిమి మారుతి, లలితామితలాఘవమున లంఘించెను శై
వలినీగణసంబంధిఁ, జలపూరితధరణిగగనసంధిం గంధిన్. 275

వ. అట్లు సముద్రంబు దాఁటి సీతం గని హనుమంతుండు దిరిగి చనుదెంచుచు
నక్షకుమారాదుల వధియించి. 276

క. సముగ్రత ననిలసుతుం, డమరాహితదత్తవాలహస్తాగ్నుల భ

స్మము సేసె నిరాతంక, సమదాసురసుభటవిగతశంక లంకన్. 277

వ. ఇట్లు లంకాదహనంబు సేసి వచ్చి వాయుజుండు సీతాకథనంబు సెప్పిన విని రామచంద్రుండు వనచరనాథయూథంబులుం దానును జని చని. 278

శా. ఆరాజేంద్రుఁడు గాంచె భూరివిధరత్నాగారమున్ మానకుం
భీరగ్రాహకఠోరమున్ విపులగంభీరంబు నభ్రభ్రమ
ద్ఘోరానోన్యవిభిన్నభంగభవనిర్ఘోషచ్ఛటాంభఃకణ
ప్రారుద్ధాంబరపారమున్ లవణపారావారమున్ జేరువన్. 279

వ. కని తనకుఁ ద్రోవ యిమ్మని వేఁడిన నదియు మార్గంబు సూపక మిన్నుండిన నారాచపట్టి రెట్టించినకోపంబున. 230

క. మెల్లనినగవున నయనము, లల్లార్చి శరంబు విల్లు నండినమాత్ర
గుల్లలు నాఁచులుఁ జిప్పలుఁ బెల్లలు నై జలధి పెద్దబీ డై యుండెన్. 281

వ. ఇట్లు విసన్నుం డగుసముద్రుండు నదులతోఁ గూడి మూర్తిమంతుం డయి చను దెంచి రామచంద్రునిచరణంబులు శరణంబుఁ జొచ్చి యి ట్లని స్తుతియించె. 282

శా. ఓకాకుత్స్థకులేశ యోగుణనిధీ యోదీనమందార నే
నీకోపంబున కెంతవాఁడ జడధిన్ నీ వేమి భూగాజవే
లోకాధీశుఁడ వాదినాయకుఁడ వీలోకంబు లెల్లప్పుడున్
నీకుక్షిం బ్రభవించు నుండు నడఁగున్ నిక్కంబు సర్వాత్మకా. 283

క. ధాతల రజమున దేవ, వ్రాతము సత్త్వమున భూతరాశిఁ దమమునన్
జాతులఁగా నొనరించుగు, ణాతీతుఁడ వీవు గుణగణాలంకారా. 284

క. కట్టును సేతువు లంకం, జుట్టును నీబాణవహ్ని సురవైరితలల్
గొట్టును నేలం బడఁ జే, పట్టును నీయబల నధికభాగ్యప్రబలన్. 285

ఆ. హరికి మామ నగుదు నటమీఁద శ్రీదేవి, తండ్రి నూర కేల తా గడింపఁ
గట్టఁ గట్టి దాఁటు కమలాప్తకులనాథ, నీయశోలతలకు నెలవుగాఁగ. 236

వ. అని విన్నవించిన రామచంద్రుండు సముద్రునిం బూర్వప్రకారంబున నుండు పొమ్మని వీడుకొల్పె నంత. 287

క. ఘనశైలంబులుఁ దరువులు, ఘనజవమునఁ బెఱికి తెచ్చి కపికులనాథుల్
ఘనజలరాశిం గట్టిరి, ఘనవాహప్రముఖవివిజగణము నుతింపన్. 288

వ. ఇట్లు సముద్రంబు దాఁటి రామచంద్రుండు రావణుతమ్ముం డైనవిభీషణుండు శరణంబు వేడిన నభయం బిచ్చి కూడుకొని లంకకుఁ జని విడిసి వేడెవెట్టించి లగ్గలు పట్టించిన. 289

సీ. ప్రాకారములు ద్రవ్వి పరిఖలు పూడిచి కోటకొమ్మలు నేలఁ గూలఁ ద్రోచి
వప్రంబు లగలించి వాకిళ్లు వెకలించి తలుపులు విఱిచి యంత్రములు సెఱిచి
మనవిటంకంబులు ఖండించి పడ వైచి గోపురంబులు నేలఁ గూలఁ దన్ని,

110 A



సీతాకల్యాణమహోత్సవము.

110 B

మకరతోరణములు మహిఁ గూల్చి కేతనంబులు సించి సోపానములు గదల్చి

ఆ. గృహము లెల్ల వ్రచ్చి గృహరాజముల గ్రొచ్చి, భర్మకుంభచయము పాఱవైచి
కరులు కొలను సొచ్చి కలఁచినకైవడిఁ, గపులు లంకఁ జొచ్చి కలఁచి రపుడు. 290

వ. అంత నయ్యసురేంద్రుండు వంచినఁ గుంభ నికుంభ ధూమ్రాక్ష విరూపాక్ష సురాంతక నరాంతక దుర్ముఖ ప్రహస్త మహాకాయ ప్రముఖు లగుదనుజవీరులు శరశరాసనతోమరగదాఖడ్గశూలభిండిపాలపరశుపట్టిసప్రాసముసలాదిసాధనంబులు ధరియించి మాతంగతురంగస్యందనసందోహంబుతో బవరంబు సేయ సుగ్రీవ పవనతనయ పనస గజ గవయ గంధమాదన నీలాంగద కుముద జాంబవదాదు లారక్కసుల నెక్కటికయ్యంబులందుఁ దరుల గిరులఁ గరాఘాతంబుల నుక్కడంచి త్రుంచి రంత. 291

క. ఆయెడ లక్ష్మణుఁ డుజ్జ్వల,సాయకములఁ ద్రుంచె శైలసమకాయు సురా
జేయు ననర్గళమాయో,పాయజ్ఞ నయగుణవిధేయు నయ్యతికాయున్. 292

ఆ. రామచంద్రవిభుఁడు రణమున ఖండించె, మేటికడిమి నీలమేఘవర్ణు
బాహుశక్తిపూర్ణుఁ బటుసింహనాదసం,కుచితదిగిభకర్ణుఁ గుంభకర్ణు. 293

క. అలవున లక్ష్మణుఁ డాజి,స్థలిఁ గూల్చెఁ మేఘనాదుఁ జటులాస్ఫోదున్
బలభేదిజయవినోదున్, బలజనితసుపర్వసుభటభావవిషాదున్. 294

వ. అంత. 295

క. తనవా రందఱు భగ్నిన, ననిమిషపతివైరి పుష్పకారూఢుం డై
యనికి నడచి రామునితో, ఘనరౌద్రముతోడ నంపకయ్యము సేసెన్. 296

వ. అయ్యవసరంబున. 297

క. సురపతిసంపున మాతలి, గురుతర మగుదివ్యరథముఁ గొని వచ్చిన నా
ధరణీవల్లభుఁ డెక్కెను, ఖరకరుఁ డుదయాద్రి నెక్కుకైవడి దోఁపన్. 298

వ. ఇట్లు దివ్యరథారూఢుం డయి రామచంద్రుండు రావణున కిట్లనియె. 299

మ. చపలత్వంబున డాఁగి హేమమృగముఁ సంప్రీతిఁ బుత్తెంచుటో
కపటబ్రాహ్మణమూర్తివై యబల నాకాంతారమధ్యంబునం
దపలాపించుటయో మదీయశితదివ్యామోఘబాణాగ్నిసం
తపనం బేగతి నోర్చువాఁడవు దురంతం బెంతయున్ రావణా. 300

క. నీచేసినపాపములకు, నీచాత్మక యముఁడు వలదు నేఁ డిట నానా
రాచములఁ ద్రుంచి వైచెద, ఖేచరభూచరులు గూడి క్రీడం జూడన్. 301

వ. అని పలికి. 302

మ. బలువింటఁ గుణటంకృతంబు నిగుడఁ బ్రహ్మాండభీమంబుగాఁ
బ్రళయోగ్రానలసన్నిభం బగుమహాబాణంబు సంధించి రా
జలలాముం డగురాముఁ డేసె ఖరభాషాశ్రాణఁ దేవతా

బలవిద్రావణు వైరిదారజనగర్భస్రావణుఁ రావణున్. 303

క. దశరథసూనుం డేసిన, విశిఖము హృదయంబుఁ దూఱి విపక్షుం డగుచుఁ
దశకంధరుండు గూలెను, దశవదనంబులను రక్తధారలు దొరఁగన్. 304

వ. అంత నా రావణుండు దెగుట విని. 305

సీ. కొప్పులు బిగి వీడి కుసుమమాలికలతో నంసభాగంబుల నావరింప
సేసముత్త్యంబులు సెదరఁ గర్ణిక లూడఁ గంఠహారంబులు గ్రందుకొనఁగ
వదనపంకజములు వాజి వాతేఱి లెండఁ గన్నీళ్లవఱిద లంగములు దడుప
సన్నపునడుములు జవ్వాడఁ బాలిండ్లబరువులు నడుములఁ బ్రబ్బికొనఁగ

ఆ. నెత్తి మోఁదికొనుచు నెఱిఁ బయ్యెదలు జాఱి, నట్టు నిట్టుఁ దప్పుటడుగులిడుచు
నసురసతులు వచ్చి రట భూతవేతాళ, సదనమునకు ఘోరకదనమునకు. 306

వ. ఇట్లు వచ్చి తమతమనాథులం గని శోకించి రందు మందోదరి రావణుం జూచి
యి ట్లనియె. 307

ఉ. హా దనుజేంద్ర హా సురగణాంతక హా హృదయేశ నిర్జరేం
ద్రాదుల గెల్చి నీవు కుసుమాస్త్రునికోలల కోర్వలేక సో
న్మాదముగ రఘుప్రవరుమానిని నేటికిఁ దెచ్చి తప్పు జే
గా దని చెప్పినఁ వినక కాలవశంబునఁ బొంది తక్కటా. 308

ఆ. ఎండఁ గాయ వెఱచు నిసుఁడు వెన్నలఁగాయ, వెఱచు విధుఁడు గాలివీవ వెఱచు
లంకమీఁద నిట్టిలంకాపురికి మాకు, నధిప విధవభావ మడరె నేఁడు. 309

క. దురితముఁ దలఁపరు గానరు, జరుగుదు రెట కైన నిమిషసౌఖ్యంబులకై
పరవనితాసక్తులకును, బరధనరక్తులకు నిహముఁ బరముం గలదే. 310

వ. అని విలపింప నంత విభీషణుండు రామచంద్రునిపంపు వడసి రావణునకు దహ
నాదిక్రియలు గావించె నంత రాఘవేంద్రుండు నశోకవనంబున కేగి శింశుపా
తరుసమీపంబునందు. 311

శా. వైదేహీ ప్రమదాపరీత నతిభీతగ్రంథిబంధాలక
వ్రాతక నిశ్శ్వాసనానిలాశ్రుకణజీవంజీవదారామభూ
జాతక శుష్కకపోలకీలితకరాజ్ఞాతం బ్రభూతం గృశీ
భూతం బ్రాణసమేత సీత గనియెఁ భూమీశుఁ డామ్రుందటన్. 312

వ. కని రామచంద్రుండును దాపంబు నొంది భార్యనలన దోషంబు లే కుండుట
వహ్నిముఖంబునం బ్రకటంబు సేసి దేవతలపంపున దేవిం జేకొని. 313

ఉ. శోషితదానవుండు నృపసోముఁడు రాముఁడు రాక్షసేంద్రతా
శేషవిభూతిఁ గల్పసమజీవివి గ మ్మని నిల్పె నర్థిసం
తోషణుఁ బాపశోషణు నదూషణు శశ్వదరోషణుఁ మితా
భాషణు నార్యపోషణుఁ గృపాగుణభూషణు నవ్విభీషణున్. 314

వ. ఇట్లు విభీషణసంస్థాపనుండై రామచంద్రుండు సీతాలక్ష్మణసమేతుండై సుగ్రీవ హనుమదాదులం గూడికొని పుష్పకారూఢుండై వేల్పులు గురియుపుష్పాల సోనలం దడియుచుఁ దొల్లి వచ్చినతెరువుజాడలు సీతకు నెఱిఁగించుచు మరలి నందిగ్రామంబునకు వచ్చె నయ్యవసరంబున. 315

ఆ. రామచంద్రవిభునిరాక వీనుల విని, భరతుఁ డుత్సహించి పాదుకలను
మోచికొనుచు వచ్చి ముదముతోఁ బురజను, లెల్లఁ గొలువ నన్న కెదురువచ్చె.

వ. వచ్చి పాదుకల ముందట నిడికొని యెడ నెడ సాష్టాంగదండప్రణామంబులు సేయుచు మెల్లన డాసి రామచంద్రునిపాదంబులు దననొసలం గదియించి తచ్చరణ రేణువులు దుడిచి శిరంబునం జల్లికొని తనివి సనక మఱియు నప్పదకమలం బులక్కున మోపికొనుచు సంతసంపుఁ గన్నీటం గడిగి సేమంబు లరయు చుండె నంత సీతాలక్ష్మణసహితుండై విభుండును దన కెదురు వచ్చిన బ్రాహ్మణజనంబు లకు నమస్కరించి తక్కినవారలచేత మన్ననలు వొంది వారల మన్నించె నయ్యవసరంబున. 317

చ. నృపవర పెక్కునాళ్లఁగొలె నిఁక గన కుండినయట్టినేఁడు మా
తపములు పండె నిందఱము ధన్యుల మైతి మటంచుఁ బుట్టముల్
చపలతఁ ద్రిప్పి పువ్వులవసంతము లాడుచుఁ బాడుచున్ గత
త్రపు లయి యాడుచుం బ్రజలు దద్దయుఁ బండుగు సేసి రెల్లెడన్. 318

సీ. కవ గూడి యిరుదెసఁ గపిరాజు రాక్షసరాజు నొక్కటఁ జామరములు వీవ
హనుమంతుఁ డతిధవళాతపత్రముఁ బట్టఁ బాదుకల్ భరతుండు భక్తిఁ దేర
శత్రుఘ్నుఁ డమ్ములుఁ జాపంబుఁ గొని రాఁగ సౌమిత్రి భృత్యుఁడై చనవుసూప
జలపాత్రచేఁబట్టి జనకజ గూడిరాఁ గాంచనఖడ్గ మంగదుఁడు మోవఁ

ఆ. బసిఁడికేడె మర్థి భల్లూకపతి మోచి
కొలువఁ బుష్పకంబు వెలయ నెక్కి
గ్రహము లెల్లఁ గొలువఁ గడు నొప్పుసంపూర్ణ
చంద్రుపగిది రామచంద్రుఁ డొప్పె. 319

వ. ఇట్లు పుష్పకారూఢుం డై కపిబలంబులు నేరి కొలువ శ్రీరాముం డయోధ్యకుం జనియె నంతకు మున్న యప్పురంబునందు. 320

సీ. వీథులు సక్కఁ గావించి తోయంబులు సల్లి రంభాస్తంభచయము నిలిపి
పట్టుఁజీరలు సుట్టి బహుతోరణంబులుఁ గలువడంబులు మేలుకట్లుఁ గట్టి
వేదిక లలికించి వివిధరత్నంబులముగ్గులు పలుచందనములుగఁ బెట్టి
కలయ గోడల రామకథ లెల్ల వ్రాయించి ప్రాసాదముల దేవభవనములను

తే. గోపురంబుల బంగారుకుండ లెత్తి, యెల్లవాకిండ్లఁ గానిక లేర్పరించి
జనులు నై సేసిరార్యసూపములతోడ, నెదురునడ లేంచి రాఘవేంద్రుకడకు.

క. సమదగజదానధారల, దుమదుమ్మలై యున్న పెద్దత్రోవలతోడ
రమణీయ మయ్యె నప్పురి, రమణుఁడు వచ్చినఁ గరంగురమణియపోలెన్. 322

ఆ. రామభూవరేంద్రరాకఁ దూర్యములతో, రథగజాశ్వసుభటరాజితోడ
నమరెఁ బురము చంద్రుఁ డరుదేర ఘూర్ణిల్లు, జంతుభంగమిళితజలధిభంగి. 323

వ. ఇట్లొప్పుచున్న యప్పురంబు ప్రవేశించి రాజమార్గమున రామచంద్రుం డరుగు చున్న సమయంబున. 324

మ. ఇతఁడే రామనరేంద్రుఁ డీయబల కా యింద్రారి ఖండించె న
ల్లతఁడే లక్ష్మణుఁ డాతఁడే కపివరుం డాపాంతవాఁడే మరు
త్సుతుఁ డాచెంగట నావిభీషణుఁ డటంచుం జేతులం జూపుచుం
సతు లెల్లం బరికించి చూచిరి పురీసౌధాగ్రభాగంబులన్. 325

వ. ఇట్లు సమస్తజనంబుఁ జూచు చుండ రామచంద్రుండు రాజమార్గంబునం జనిచని. 326

సీ. పటికంపుగోడలుఁ బవడంపువాకిండ్లు నీలంపుటరుఁగులు నెఱయఁ గలిగి
కమనీయవైడూర్యకస్తంభచయముల మకరతోరణముల మహితమగుచుఁ
బడగల మాణిక్యబద్ధచేలంబులఁ జిగురుఁదోరణములఁ జెలువు మీఱి
పుష్పదామకముల భూరివాసనలను బహుతరధూపదీపముల మెఱసి

తే. మాఱువేల్పులభంగిని మలయు చున్న, సతులుఁ బురుషులు నెప్పుడు సందడింప
గుఱుతు లిడ రానిధనములకుప్పలున్న, రాజసదనంబునకు వచ్చె రామవిభుఁడు. 327

వ. ఇట్లు వచ్చి. 328

ఉ. తల్లుల కెల్ల మ్రొక్కి తమతల్లికి వందన మాచరించి య
ల్లల్లబుధాళికిఁ వినతుఁడై చెలికాండ్రను దమ్ములం బ్రసం
పుల్లతఁ గౌఁగిలించుకొని భూవరుఁ డోలిఁ గృపారసంబు రం
జిల్లఁగఁ జాల మన్ననలు సేసె నమాత్యులఁ బూర్వభృత్యులన్. 329

వ. తత్సమయంబునఁ దల్లులు. 330

చ. కొడుకులుఁ బెద్దకోడలును గొబ్బున మ్రొక్కిన నెత్తి చేతులం
బుడుకుచు మోములుం దలలు బోరన ముద్దులు గొంచు నవ్వుచుం
దొడలకు వారి రాఁ దిగిచి తోఁగఁగఁ జేసిరి నేత్రధారలఁ
దెడలినప్రాణముల్ దగఁ బ్రవిష్టము లయ్యె నటంచు నుబ్బుచున్. 331

వ. అంత వసిష్ఠుం డరుగుదెంచి శ్రీరామచంద్రునిజటాబంధంబు విడిపించి కులవృద్ధులుం దానును సమంత్రకంబుగ దేవేంద్రుని మంగళస్నానంబు సేయించుబృహస్పతి చందంబున సముద్రనదీజలంబుల నభిషేకంబు సేయించె రఘువరుండును సీతా సమేతుం డై జలకంబు లాడి మంచిపుట్టంబులు గట్టికొని కమ్మనిపువ్వులు దుఱిమి సుగంధంబు లలందికొని తొడవులు దొడిగికొని తనకు భరతుండు సమర్పించిన

రాజసింహాసనంబునం గూగ్చండి యతని మన్నించి కౌసల్యకుఁ బ్రియంబు
సేయుచు జగత్పూజ్యంబుగ రాజ్యంబు సేయు చుండె నప్పుడు. 332

సీ. కలఁగు పెల్లను మానెఁ గంధు లేడింటికిఁ జలనంబు మానె భూచక్రమునకు
జాగరూకత మానె జలజలోచనునకు దీనభావము మానె దిక్పతులకు
మాసి యుండుట మానె మార్తాండవిధులకుఁ గావిరి మానె దిగ్గగనములకు
నుడిగి పోవుట మానె నుర్వీరుహంబుల కడఁగుట మానెఁ బ్రేతాగ్నులకును

ఆ. గడిఁదిప్రేఁగు మానెఁ గరిగిరికిటినాగ, కమఠములకుఁ బ్రజలకలఁక మానె
రామచంద్రవిభుఁడు రాజేంద్రరత్నంబు, ధరణిభరణరేఖఁ చాల్చునపుడు. 333

వ. మఱియును. 334

సీ. పొలఁతులవాలుచూపులయంద చాంచల్య ముబలలనడుములయంద లేమి
కాంతాలకములంద కౌటిల్యసంచార మతివలనడపులయంద జడిమ
ముగుదలపరిరంభములయంద పీడన మంగనాకుచములయంద పోరు
పడఁతులరతులంద బంధసద్భావంబు సతులఁ బాయుటలంద సంజ్వరంబు

తే. ప్రియులు ప్రియురాండ్రమనముల బెరసి తార్పు
లంద చౌర్యంబు వల్లభు లాత్మసతుల
నాఁగి క్రొమ్మోళ్లు వట్టులం దక్రమంబు
రామచంద్రుఁడు పాలించు రాజ్యమందు. 335

క. తండ్రిక్రియ రామచంద్రుఁడు, దండ్రుల మఱపించి ప్రజలఁ దా రక్షింపం
దండ్రుల నందఱు మఱచిరి, దండ్రి గదా రామచంద్రధరణిపుఁ డనుచున్. 336

వ. మఱియు నా రామచంద్రుండు రాజర్షిచరితుండును నిజధర్మనిరతుండును నేక
పత్నీవ్రతుండును సర్వలోకసమ్మతుండును నగుచు ధర్మవిరోధంబు గా కుండఁ
గోరిక లనుభవించుచుఁ ద్రేతాయుగం బైనఁ గృతయుగధర్మంబుఁ గాఁంచుచు
బాలమరణంబు మొద లగునరిష్టంబులు ప్రజలకుఁ గలుగ కుండ రాజ్యంబు
సేయు చుండె నయ్యెడ. 337

ఆ. సిగ్గు వడుట గల్గి సింగారమును గల్గి, భక్తి గల్గి చాల భయముఁ గల్గి
నయముఁ బ్రియముఁ గల్గి నరనాథుచిత్తంబు, సీత దనకు వశము నేసికొనియెఁ. 338

వ. అనిన విని పరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 339

ఆ. భ్రాతృజనులయందు బంధువులందును, బ్రజలయందు రాజభావ మొంది
యెట్లు మెలఁగె రాఘవేశ్వరుం డెఱ్ఱనిఁ, గూర్చి క్రతువు లెట్లు గోరి చేసె. 340

వ. అనిన శుకుం డిట్లనియె. 341

సీ. భగవంతుఁ డగురామభద్రుండు ప్రీతితో దేవోత్తముని సర్వదేవమయునిఁ
దనుఁ దాన కూర్చి యధ్వరములు సేసెను హోతకుఁ దూరుపు సుత్తరంబు
సామగాయకునకి శఱనదిగ్భాగంబు బ్రహ్మకుఁ గ్రమమునఁ బడమ రెల్ల

నధ్వర్యునకు శేష మాచార్యునకు నిచ్చి సొమ్ములఁ బంచి భూసురుల కొసఁగి
తే. తనదు రెండుపుట్టంబులుఁ దనకు నయిన, మెలఁతకుంగళసూత్రంబుమినుకుఁదక్క
వినతుఁ డై యుండె నారామువితరణంబు, పాండవోత్తమ యే మని పలుకవచ్చు. 343
వ. అంత నారామచంద్రునిదానశీలత్వంబునకు మెచ్చి విప్రవరులు దమతమభూ
ములు మరల నిచ్చి యిట్లనిరి. 345
ఆ. ధరణి వలదు మాకుఁ దపసుల కేల నీ, వఖిలలోకగురుఁడ వైనహరివి
మామనంబులందు మలయుచీకటిఁ బాపు, భవదుదారకుచులఁ బార్థివేంద్ర. 344
వ. అని పలికి బ్రహ్మణ్యదేవుం డైనరామచంద్రుని వినయోక్తులం బూజించి ము
నులు సని రిట్లు పెద్దకాలంబు రాజ్యంబు సేసి రాఘవేంద్రుం డొక్కదినంబున.
సీ. వసుధపైఁ బుట్టెడువార్త లాకర్ణించుకొఱకు నై రాముండు గూఢవృత్తి
నడుఁ రేయి దిరుగుచో నాగరజనులలో నొక్కఁడు దనసతి యొప్పకున్న
నొరునింటఁ గాఁపురం బున్నచంచలురాలిఁ బాయంగ లేక చేపట్ట నేమి
తా వెట్టి యగురాజధరణీశ్వరుండనే బేల పొమ్మనుమాట బిట్టు వలుక
ఆ. నాలకించి మఱియు నామాట చారుల, వలన జగములోనఁ గలుగఁ దెలిసి
సీత నిద్రవోవఁ జెప్పక వాల్మీకి, పర్ణశాలఁ బెట్టఁ బనిచె రాత్రి. 346
వ. అంత సీతయు గర్భిణి గావునఁ గుశలవు లనియెడికొడుకులం గనియె. వారికి
వాల్మీకి జాతకర్మంబు లొనరించె లక్ష్మణునకు నంగదుండు జంద్రకేతుండును
భరతునకు దక్షుండును బుష్కలుండును శత్రుఘ్ననకు సుబాహుండును
శ్రుతసేనుండును సంభవించి రయ్యెడ. 347
క. బంధురబలుఁ డగుభరతుఁడు, గంధర్వచయంబుఁ ద్రుంచి కనకాదుల స
ద్బంధుఁ డగునన్న కిచ్చెను, బంధుపులును మాతృజనులుఁ బ్రజలుఁ మెచ్చన్.
ఆ. మధుననంబులోన మధునందనుం డగు, లవణుఁ జంపి భుజబలంబు మెఱసి
మధుపురంబు సేసె మధుభాషి శత్రుఘ్నుఁ, డన్నరాముచంద్రుఁ డొ ననంగ. 349
వ. అంతఁ గొంతకాలంబునకు రామచంద్రునికొమారు లయినకుశలవు లిద్దఱును
వాల్మీకివలన వేదాదివిద్యలయందు నేర్పరు లై పెక్కుసభల సతానంబుగా
రామకథాశ్లోకంబులు వాడుచు నొక్కనాఁడు రాఘవేంద్రునియజ్ఞశాలకుం
జని. 350
మత్తకోకిలము. వట్టిమ్రాకులు పల్లవింప నవారి యై మధుధార దా
నుట్టఁ బొడిన వారిపాటకు నుర్వరాధిపుఁడుం బ్రజల్
బెట్టు సంతస మంది రయ్యెడఁ బ్రీతిఁ గన్నులబాష్పముల్
దొట్ట నొదల లూఁచి వారలతోడిమక్కువ పుట్టఁగాన్. 351
వ. అంత నారామచంద్రుండు కుమారుల కిట్లనియె. 352
ఆ. చిన్నియన్నలార శీలాంకుముఖులార, నళినదళవిశాలనయనులార

మధురభాషులార మహిమీఁద నెవ్వరు, దల్లిదండ్రి మీకు ధన్యులార. 353

వ. అనిన వార లేము వాల్మీకిపుత్రులము రాఘువేశ్వరునియాగంబు సూడ వచ్చితి మనవుడు మెల్లన నగి యెల్లిప్రొద్దున మీతండ్రి నెఱింగెద రుండుండని యొక్క నివాసంబునకు సత్కరించి పనిచె మఱునాఁడు సీతం దోడ్కొని కుశలవుల ముందట నిడుకొని వాల్మీకి వచ్చి రఘుపుంగవునిం గని యనేకప్రకారంబుల వినుతించి యిట్లనియె. 354

ఆ. సీత శుద్ధరాలు చిత్తవాక్కర్మంబు, లందు సత్యమూర్తి యమలచరిత
పుణ్య సాధ్వి విడువఁబోలదు చేకొను, రవికులాబ్ధిచంద్ర రామచంద్ర. 355

వ. అని వాల్మీకి వలుక రామచంద్రుండు పుత్రార్థియై విచారింపఁ గుశలవులను వాల్మీకికి నొప్పగించి రామచంద్రచరణధ్యానంబు సేయుచు నిరాశ యై సీత భూవివరంబు సొచ్చె నయ్యెడ. 356

మ. ముదితా యేటికిఁ గ్రుంకి తీవు మనలో మోహంబు చింతింపవే
వదనాంభోజము సూపవే మృదువు నీవాక్యంబు విన్పింపవే
తుది సేయం దగ దంచు నీశ్వరుఁడు నై దుగిఖించె భూపాలుఁ డా
పద గాదే ప్రియురాలిఁ బాసినయెడఁ భావింప నెవ్వారికిన్. 357

వ. అని వగచి రామచంద్రుండు బ్రహ్మచర్యంబు ధరియించి పదుమూఁడువేల యేం డ్లేడతెగ కుండ నగ్నిహోత్రంబులు నెల్లించి తా నీశ్వరుండు గావునఁ దనమొదలినెలవునకుం జనియె నివ్విధంబున. 358

ఆ. ఆదిదేవుఁ డైనయారామచంద్రుని, కబ్ధి గట్టు కొంత యసురకోటిఁ
జంపు కొంత కపులసాహాయ్య మది యెంత, సురలకొఱకుఁ గ్రీడ సూపెఁగాక.

చ. వశుఁడుగ మ్రొక్కెదఁ లవణవార్ధివిజృంభణలానివర్తికిఁ
దశదిగధీశమౌళిమణిదర్పణమండితదివ్యకీర్తికిఁ
దశశతభానుమూర్తికి సుధారుచిభాషికి సాధుపోషికిఁ
దశరథరాజుపట్టికిని దైత్యపతిం బొరిగొన్న జెట్టికిన్. 360

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు మహాశుగంబులుఁ
బిల్లును దాల్చువాఁడు గడు వి ప్పగువఱ్ఱమువాఁడు మేలు నై
జల్లెడువాఁడు నిక్కినభుజంబులవాఁడు యశంబు దిక్కులం
జల్లెడువాఁడు నైనరఘుసత్తముఁ డిచ్చుత మా కభీష్టముల్. 361

ఆ. రామచంద్రుఁ గూడి రాకలఁ బోకలఁ, గదిసి తిరుగువారుఁ గన్నవారు
నంటికొన్నవారు నాకోసలప్రజ, లరిగి రాదియోగు లరుగుగతికి. 362

క. మంతనములు సద్గతులకుఁ, బొంతనములు ఘనము లైనపుణ్యముల కిదా
నీంతనపూర్వమహాఘని, కృంతనములు రామనామకృతచింతనముల్. 363

వ. ఆరామచంద్రునకుఁ గుశుండును గుశునకు నతిథియు నతిథికి నిషధుండును నిష

ధునకు నభుండును నభునికిఁ బుండరీకుండును బుండరీకునకు క్షేమధన్వుండును క్షేమధన్వునకు దేవానీకుండును దేవానీకునకు నహీనుండును నహీనునకుఁ బారియాత్రుండును బారియాత్రునకు బలుండును బలునకుఁ జలుండును జలునకు నర్కసంభవుం డగువజ్రనాభుండును వజ్రనాభునకు శంఖణుండును శంఖణునకు విధృతియు విధృతికి హిరణ్యనాభుండును జనియించి రతండు జైమినిశిష్యుం డైనయాజ్ఞవల్క్యమునివలన నధ్యాత్మయోగంబు నేర్చి హృదయకలుషంబులం బాసి యోగచర్యాం డయ్యె నాహిరణ్యనాభునకుఁ బుష్యుండును బుష్యునకు ధ్రువసంధియు ధ్రువసంధికి సుదర్శనుండును సుదర్శనునకు నగ్నివర్ణుండును నగ్నివర్ణునకు శీఘ్రుండును శీఘ్రునకు మరు వనురాజశ్రేష్ఠుండును బుట్టి రారాజయోగి సిద్ధుం డయి కలాపగ్రామంబున నున్నవాఁడు కలియుగాంతంబున నష్టం బయ్యెడుసూర్యవంశంబుఁ గ్రమ్మఱఁ బుట్టింపం గలవాఁ డామరువునకుఁ బ్రశుధ్రుకుండును నాప్రశుశ్రుకునకు సంధియు నతనికి నమర్షణుండును నాయమర్షణునికి మహాస్వంతుండును నామహాస్వంతునకు విశ్వసాహ్యుండును నావిశ్వసాహ్యునకు బృహద్బలుండును జనియించి రాబృహద్బలుఁడు భారతయుద్ధంబున మీతండ్రి యగునభిమన్యునిచేత హతుం డయ్యె వినుము. 364

భవిష్యద్రాజేతిహాసము

తే. పరఁగ నిక్ష్వాకుఁడును బృహద్బలుఁడు మొదలుఁ
దుదయుఁ గాఁ గలరాజులఁ దోడుతోడ
నెఱుఁగఁ జెప్పితి నీవారి నింక మీఁదఁ
బుట్టఁ గలవారిఁ జెప్పెద భూవరేంద్ర. 365

వ. ఆబృహద్బలునకు బృహద్రణుండును బృహద్రణునకు నురుక్షయుండును నాతనికి వత్సప్రీతుండును వత్సప్రీతునకు బ్రతివ్యోముండును బ్రతివ్యోమునకు భానుండును భానునకు సహదేవుండును సహదేవునకు బృహదశ్వుండును బృహదశ్వునకు భానుమంతుండును భానుమంతునకుఁ బ్రతీకాశ్వుండును బ్రతీకాశ్వునకు సుప్రతీకుండును సుప్రతీకునకు మేరుదేవుండును మేరుదేవునకు సుతక్షత్రుండును సుతక్షత్రునకు బుక్షకుండును బుక్షకునకు నంతరిక్షుండును నంతరిక్షునకు సుతపుండును సుతపునకు నమిత్రజిత్తును నతనికి బృహద్వ్యాజియు నతనికి బర్హ్యాయు బర్హ్యాకి ధనంజయుండును ధనంజయునకు రణంజయుండును నతనికి సృంజయుండును సృంజయునకు శాక్యుండును శాక్యునకు శుద్ధోదుండును శుద్ధోదునకు లాంగలుండును లాంగలునకుఁ బ్రసేనజిత్తును నతనికి క్షుద్రకుండును క్షుద్రకునకు బుణకుండును బుణకునకు సురథుండును సురథునకు సుమిత్రుండును బుట్టుదురు సుమిత్రునియనంతరకాలంబున సూర్యవంశంబు నశింపఁగలదు వీరలు బృహద్బలునినుండి క్రమంబునం బుట్టఁ గలవార లని చెప్పి శుకుం డిట్లనియె.

సీ. ధన్యుఁ డాయిక్ష్వాకుతనయుఁ డౌనిమి యాగ మాచరింపఁగఁ గోరి యావసిష్ఠు
నార్త్విజ్యమునకుఁ దా నర్థింపఁ గని యాతఁ డింద్రునిమఖము సేయింప నియ్య
కొని నాఁడ మఱి వత్తు: గొదవ లేదని వచ్చి సంసార మెంతయుఁ జంచలంబు
కాలయాపన మేల క్రతువు సేసెద నని యన్యఋత్విక్కుల నతఁడు గూర్చి

తే. చేయ నింద్రునియాగంబు సెల్లఁజేసి, గురుఁడు సనుదెంచి శిష్యునిపైఁ గోపమెత్తి
యోరి నావచ్చువందాఁక నుండ వనుచు, నతనిదేహంబు వడుఁగాత మనిశపించె.

వ. ఇట్లు వసిష్ఠుండు శపించిన నిమియును వసిష్ఠునిదేహంబు వడుఁగాక యని మ
రల శపియింప నవ్వసిష్ఠుండు మిత్రావరుణులవలనఁ గడపట నూర్వశికి జన్మించె
గురుశాపంబున బ్రహ్మజ్ఞాని యైననిమి విగతదేహుం డైన నతనిదేహంబు మునీ
శ్వరులు గంధవస్తువులం బొడిసి దాఁచి దొరఁకొన్నసత్రయాగంబు సెల్లిం
చి కడపట దేవగణంబులు మెచ్చి వచ్చిన వారలకు నిమిదేహంబు సూపి
బ్రదుకం జేయుం డనవుడు వారలు నిమిప్రాణంబు వచ్చుం గాక యని పలికిన నిమి
దనదేహంబు సొర నొల్లక యి ట్లనియె. 368

మ. అతిమోహాకులితంబు సాంద్ర మమతాహంకారమూలంబు సం
తతనానాసుఖదుఃఖపీడిత మనిత్యం బిట్టిదేహంబుసం
కృతి నా కేటికి మీనదేహమునభంగిఁ భీతిబాహుళ్య మం
చితరుల్ పెద్దలు దీనిఁ జేకొనరు సర్వేశుఁ హరిం గొల్చుచున్. 369

వ. అని పలికిన నిమిమాటలు క్రమ్మఱింప నేరక శరీరులు గన్నులు దెఱచినప్పుడును
మాసి నప్పుడును నిమి గాన వచ్చుం గాక యని పల్కి దేవతలు చని రంత.

ఆ. పెద్ద లైనమునులు పృథివీస్థలికి రాజు, లేమిఁ జూచి నిమిక శేబరంబు
దరువ నొకఁడు వుట్టుఁ దనయుండు వానిని, జనకుఁ డనుచుఁ బలికె జగము లెల్ల

వ. మఱియు నతండు విదేహుజుండు గావున వైదేహుం డనియు మథనజాతుండు
గావున మిథిలుం డనియు ననం బరఁగె నమ్మిథిలునిచేత నిర్మితం బయినది మిథిలా
నగరంబు నాఁ బరఁగె నాజనకునకు నుదావసుండును నుదావసునకు నందివర్ధనుం
డును నందివర్ధనునకు సుకేతుండును సుకేతునకు దేవరాతుండును దేవరాతు
నకు బృహద్రథుండును బుట్టిరాతనికి మహావీర్యుండును నతనికి సుధృతియు
నతనికి ధృష్టకేతుండును నతనికి హర్యశ్వుండును నతనికి మరువును నతనికిఁ బ్రతిం
ధకుండును నతనికిఁ గృతరయుండును నతనికిఁ దేవమీఢుండును నతనికి విధృతుం
డును నతనికిమహాధృతియు నతనికిఁ గీర్తిరాతుండును నతనికి మహారోముండును
నతనికి స్వర్ణరోముండును నతనికి హ్రస్వరోముండును నతనికి సీరధ్వజుండును
బుట్టిరి. 372

ఆ. అతఁడు మఖము సేయ నవని దున్నింపంగ, లాంగలంబుకొనను లక్షణాంగి
సీత జాత యయ్యె సీరధ్వజుం డన, దానఁ జెప్పఁబడియె ధన్యఁ డతడు. 373

వ. ఆశీరధ్వజునకుఁ గుశధ్వజుండును గుశధ్వజునకు ధర్మధ్వజుండును ధర్మధ్వజునకు కృతధ్వజ మితధ్వజు లనువా రిద్దఱుఁబుట్టి రందుఁ గృతధ్వజునకుఁ గేశిధ్వజుండుదయించె నతండు తన్నుఁ దా నెఱింగెడివిద్యయందు నేర్పరి యయ్యె మితధ్వజునకు ఖాండిక్యుం డనువాఁడు జన్మించి తండ్రివలన నెఱుక గలవాఁడై కర్మతంత్రంబు నేర్చి కేశిధ్వజునివలన భీతుం డై యేఁగె ఖాండిక్యునకు భానుమంతుండును భానుమంతునకు శతద్యుమ్నుండును శతద్యుమ్నునకి శుచియు శుచికి సనద్వాజుండు సనద్వాజునకు నూర్ధ్వకేతుండును నూర్ధ్వకేతునకు నజుండును నజునకుఁ గురుజిత్తును గురుజిత్తునకు నరిష్టనేమియు నరిష్టనేమికి శ్రుతాయువును శ్రుతాయువునకుఁ బార్శ్వకుండును బార్శ్వకునకుఁ జిత్రరథుండును జిత్రరథునకు క్షేమాపియు క్షేమాపికి హేమరథుండును హేమరథునకు సత్యరథుండును సత్యరథునకు నుపగురుండును నుపగురునకు నగ్నిదేవుప్రసాదంబున నుపగుర్వుండును నుపగుర్వునకు సావనుండును సాననునకు సునర్చసుండును గర్దిరతండై సుభూషణుం డని వినంబడు నాసుభూషణునకు జయుండును జయునకు విజయుండును విజయునకు ధృతుండును ధృతునకు ననఘుండును ననఘునకు వీతిహావ్యుండును వీతిహావ్యునకు ధృతియు ధృతికి బహులాశ్వుండును బహులాశ్వునకుఁ గృతియుఁ గృతికి మహావశియును జన్మించిరి వీరలు మైథిలు లగు రాజు లని చెప్పంబడుదురు యోగీశ్వరప్రసాదంబున గృహస్థు లై యుండియు బంధనిర్ముక్తులై యాత్మజ్ఞానంబు గలిగి నిరంతర బ్రహ్మానుసంధానంబు సేయుచు నుండుదు రని పలికి శుకయోగీంద్రుం డిట్లనియె. 374

చంద్రవంశ్యులగురాజులయితిహాసము.

ఆ. చంద్రగౌర మైనచంద్రవంశమునందుఁ, జంద్రకీర్తితోడ జనిత మైన
యట్టిపుణ్యమతుల నైళాదిరాజుల, నింక వినుము మానవేంద్ర. 375

సీ. ఒకవేయితలలతో నుండుజగన్నాథుబొడ్డుఁదమ్మిని బ్రహ్మవుట్టె మొదల
నతనికి గుణముల నతనిఁ బోలినదక్షుఁ డగునత్రి సంజాతుఁ డయ్యె నత్రి
కడగంటిచూడ్కులఁ గలువలసంగడీఁ దుదయించి విప్రుల కోషధులకు
నమరఁ దారాతతి కజునిపంపున నాథుఁ డై యుండి రాజసూయంబు చేసి

తే. మూఁడులోకములను గెల్చి మోటకమునఁ
జని బృహస్పతిపెండ్లామునఁ జారుమూర్తిఁ
దార నిలు సొచ్చికొనిపోయి తన్ను గురుఁడు
వేఁడునందాఁక నయ్యింతి విడువఁ డయ్యె. 376

వ. అంత వేల్పులతో రక్కసులకుఁ గయ్యం బయ్యె బృహస్పతితోడివైరంబునం జేసి రాక్షసులుం దానును శుక్రుండు చంద్రునిం జేపట్టి సురాచార్యునిం బోఁ ధోలిన వారుండు భూతగణసమేతుం డై తన గురుపుత్రుం డైన బృహస్పతిం

జేపట్టె దేవేంద్రుండు సురగణంబులుం దానును బృహస్పతికి నడ్డంబు వచ్చె నయ్యవసరంబున బృహస్పతిభార్యానిమిత్తంబున రణంబు సురాసురవినాశకరం బయ్యె నాలోన బృహస్పతితండ్రి యగునంగిరసుండు సెప్పిన విని బ్రహ్మదేవుండు వచ్చి చంద్రునిం గోపించి గర్భిణి యైనతారను మరల నిప్పించినం జూచి బృహస్పతి దాని కిట్లనియె. 377

ఉ. సిగ్గొకయింత లేక వెలచేడియకైవడి ధర్మకీర్తుల
బొగ్గులు సేసి జారు శశిఁ బొంది కటా కడు వేల తెచ్చుకొం
చెగ్గు దలంపఁగా వలదె యిప్పుడు గర్భము దించుకొమ్ము నీ
మ్రగ్గఁగఁ జేసెనం జెనఁటి మానవతుల్ నినుఁ జూచి మెత్తురే. 378

వ. అని కోపించు చుండ నాచెలువకుఁ బసిండిచాయమేను గలకుఱ్ఱుండు పుట్టె వానిం జూచి మోహంబు సేసి బృహస్పతి దనకొడు కనియునుం జంద్రుండు దనకన్నవాఁ డనియునుం జగడించి రప్పుడు. 379

ఆ. వారివాదు సూచి వారింపఁగా వచ్చి, యేర్పరింప లేక యొల్లమునులు
నమరవరుల నడుగ నావేడుకలకత్తె, యెఱుఁగుఁ గాని యితరు లెఱుఁగ రనిరి.

వ. ఆపలుకులు వినిసిగ్గుపడి యున్న తారకుఁ జిన్నికొమరుం డిట్లనియె. 381

క. ఇలువరుస చెడఁగ బంధులు, దల వంపఁగ మగఁడు రోయఁ దల్లీ కట్టా
వెలి నేల నన్నుఁ గంటివి, కలిగించినవాఁడు శీతకరుఁడో గురుఁడో

వ. అని పలుకు చున్నకొడుకునకు మఱుమాట లాడ నేరక యూరక యున్న తార నేకాంతంబునకుం జీరి మంతనంబున బ్రహ్మ యిట్లనియె. 383

మ. చెలువా నీయెలసిగ్గు వాసి గురుఁడో శీతాంశుఁడో యెవ్వఁ డీ
లలితాకారుఁ గుమారుఁ గన్నయతఁ డేలా దాఁప నీపాటు నీ
తలనే పుట్టెనె వెచ్చ నూర్పకుము కాంతల్ గాముకల్ గారె మా
టల నిం దేమియుఁ బోదు పోయెయులతోడం జెప్ప విన్నింపవే. 384

వ. అని పలికిన బ్రహ్మకు నెదురు మాటాడ వెఱచి మంతనంబున నయ్యింతి చంద్రునికిం గన్నదాన ననవుడు నాబాలకునకుం బుధుం డని పేరు వెట్టి చంద్రున కిచ్చి బ్రహ్మ సనియె నంత. 385

ఆ. బుద్ధిమంతుఁ డయినబుధుఁడు పుత్రుం డైన, మేను వెంచి రాజు మిన్ను ముట్టె
బుద్ధిగలసుతుండు పుట్టినచోఁ దండ్రి, ముట్ట కేల మిన్నకుండు. 386

వ. ఆబుధునకుఁ దొల్లి చెప్పినయిళాకన్యావలనఁ బురూరవుండు పుట్టెనాపురూరవు నకుం గలశౌర్యసౌందర్యగాంభీర్యాదిగుణంబులు నారదునివలన నింద్రసభ లోన నూర్వశి విని మిత్రావరుణశాపంబున మనుష్యస్త్రీరూపంబు దాల్చి భూలోకంబునకు వచ్చి ముందట నిలువంబడి. 387

తరలము. సరసిజాక్షు మృగేంద్రమధ్య విశాలవక్షు మహాభుజు

సురుచిరాననచంద్రమండలశోభితుఁ సుకుమారు నా
పురుషవర్యుఁ బురూరవుం గని పువ్వుటంపఁబజోదుచేఁ
దొరఁగుక్రొవ్వారితూపులఁ మది దూలి పోవఁగ భ్రాంత యై 388

వ. ఊర్వశి నిలిచి యున్నంత. 389

ఉ. భావజుదీమమో మొగులుఁ బాసి వెలుంగు మెఱుంగొ మోహినీ
దేవతయో నభోరమయొ దీనికరగ్రహణంబు లేనిచో
జీవన మేటి కంచు మరుచేఁ జిగురాకడిదమ్ముజిమ్ములం
దా వడఁకెం బురూరవుఁడు దామరపాకుజలంబుకైవడిన్. 390

వ. ఇట్లూరాచపట్టి చెఱకువింటివానిదాడికి నోడి యెట్టకేలకు సైరణ సేసి నిలుకడఁ
దెచ్చికొని యచ్చెలువ కిట్లనియె. 391

ఉ. ఎక్కడనుండి రాక మన కిద్దఱికుం దగు నీకు దక్కితిఁ
మ్రుక్కడి వచ్చెనే యలరుముల్కులవాఁ డడిదంబుఁ ద్రిప్పు చే
దిక్కు నెఱుంగఁ జూడు ననుఁ దేహము దేహము గేలుఁ గేల నీ
చెక్కునఁ జెక్కు మోపి తగుచెయ్వుల నన్ను విపన్నుఁ గావవే 392

వ. అనినఁ బ్రోడచేడియ యిట్లనియె. 393

మ. ఇవె నాకూర్చుతగళ్లు రెండు దగ నీ వెల్లప్పుడుం గాచె దే
ని వివస్త్రుండవు గాక నాకడఁ దగఁ నీ వుండుదేనిఁ విశే
షవిలాసాధిక నీకు నాఘృతము భక్ష్యం బయ్యెనేనిఁ మనో
జవినోదంబుల నిన్నుఁ దేల్తు నగునే చంద్రాన్వయగ్రామణీ. 394

వ. అని పలికిన వేల్పులవెలయాలిప్రతినమాటల కియ్యకొని తనమనంబున. 395

క. మంచి దఁట రూపు సంతతి, నంచిత యీదేవగణిక యఁట మరుచేతఁ
సంచలితచిత్త యై కా, మించిన దఁట యింతకంటె మేలుం గలదే. 396

వ. అని నిశ్చయించుకొని. 397

ఆ రాజు రాజమఖిని రతిఁ దేల్చె బంగారు, మేడలందు దరులనీడలందుఁ
దోఁటలందు రత్నకూటంబులందుఁను, గొలఁకులందు గిరులకెలఁకులందు. 398

వ. అంత నయ్యిద్దఱికుం దగులంబు నెలకొని. 399

క. ఒకదిక్కు కాని చనఁ బో, రొకచోటన కాని నిలిచియుండరు దమలో
నొకటియ కాని తలంపరు, నొకనిమిషముఁ బాయ లేరు నువిదయు జేడున్.

క. దయ్యపు మెఱుంగుఁ వారల, నెయ్యంబులు మక్కువలును నిజమరితనముల్
వియ్యములును నెడసందిని, బయ్యెదకొం గడ్డ మైనఁ బ్రాణము వెడలున్.

వ. ఇట్లూర్వశియుం బురూరవుండు నొండొరువులవలన మక్కువలు చెక్కులొత్తం
బగళ్లు రేలు నెల్లెడల విహరింప నొక్కనాఁడు దేవలోకంబున దేవేంద్రుండు
గొలువుండుతఱిఁ గొలువున నూర్వశి లేకుండుటం జూచి, 402

క. ఇన్నిదినంబులకును మున, మున్నసభామధ్యవేది యూర్వశి లేమిం
బిన్నఁదనంబున నున్నది, వన్నెఁ దఱిఁగి యున్నబసిఁడివడువున ననుచున్. 403

వ. ఇంద్రుండు గంధర్వులం బనిచిన వారు నడురేయిం జని చీఁకటి నూర్వశి వెంచు
చున్న యేడకంబులం బట్టిన నవి రెండును మొఱ వెట్టిన వానిమొఱ విని రతి
ఖిన్నుం డై మేను మఱచి కూరుకుచున్నపురూరవుకౌఁగిట నుండి యూర్వశి
యిట్లనియె 404

మ. అదె నాబిడ్డలఁ బట్టి దొంగలు మహాహంకారు లై కొంచు సు
న్నదు లై పోయెద రడ్డపాటునకు సామర్థ్యంబునఁ హీనుఁ డై
కదలం డీమగపంద కూరుకుగతిం గ న్మూసి గు ర్వెట్టుచున్
వదలంజాలఁడు నాదుకౌఁగిలియు దా వంధ్యోత్సుఁ డై చెల్లరే. 405

క. పగతురు దొంగల రేపఁగ, మగఁటిమి వాటింప లేక మగతన మెల్లన్
మగువలకౌఁగిటఁ జూపెడు, మగవాఁ డగుకంటె మగఁడు మగు వగు టొప్పున్. 406

ఆ. అధముఁ డైనవాని కాలగుకంటె న, త్యధికునింట దాసి యగుట మేలు
హీనుఁ బొంది యోని హింసింపఁగా నేల, యువతిజనుల కూర కుంట లెస్స. 407

క. ఏటికి నీరాచఱికం, బాఁటది మొఱవెట్టఁ బనువు లాతురపడ నో
యీఁట దని లేచి దొంగల, గీటువు వెడలంగ శవము క్రియ నుండె దిదే. 408

క. వినయ వినవ రణభీరువు, మనుజాధము నిదురపోతు మందుని నకటా
నినుఁ జక్రవర్తిఁ జేసిన, వనజాసనుకంటె వెఱ్ఱివాఁడును గలఁడే. 409

వ. అని పెక్కుభంగుల నయ్యింతి పరుసనిపలుకు లనుకఱకువాలమ్ములు సెవులఁ
జొనుప నాతాజశేఖరుం డంకుళంబుపోట్ల నడరుమదగజంబుచందంబునఁ జీర
మఱచి దిగంబరుం డై లేచి వాలు కేల నంకించి యూనడురేయి దొంగల నటకి
వైచి మేషంబుల విడిపించుకొని తిరిగి వచ్చునెడ. 410

ఆ. చీర లేనిమగనిఁ జెలువ దా నీక్షించి, కన్ను మొఱఁగి పోయెఁ గడఁక నతఁడు
వెఱ్ఱివానిభంగి వివశుఁ డై పడి లేచి, పొరల తెరలి స్రుక్కి పొక్కిపడియె. 411

వ. మఱియుఁ బురూరవుండును మదనాతురుం డై వెదకుచు సరస్వతీనదీతీరంబునం
జెలికత్తెలతోఁ గూడియున్న యూర్వశిం గని వికసితముఖకమలుం డై యిట్లనియె.

మ. తనుమధ్యా యిది యేల వచ్చి తకటా ధర్మంబె శర్మంబె ము
మనలో నుంకువ నాడికొన్నపలుకుల్ మర్యాదలుం దప్పెనే
నిను నేఁ బాసినయంతనుండి తనువు న్నేలం బడం బాఁతె న
ద్దిను నుగ్రంపుమృగాళి దీనుఁ గరుణాదృష్టిన్ విలోకింపవే. 413

వ. అనిన నూర్వశి యిట్లనియె. 414

క. మగువలకు నింత లొంగెదు, రుగవాఁడవె నీవు పశుపుమూడ్కిన్ వగవం
దగవే మానుషపశువును, మృగములుఁ గని రోయుఁ గాక మే లని తినునే.

వ. ఆదియునుంగాక. 416

మ. తలఁపుల్ చిచ్చులు మాట లుజ్జ్వలసుధాధారల్ విభుం డైనపు
డ్వలుఱుఁ మెచ్చర యస్యులఁ వలతు రేవిశ్వాసమ్ము లేదు క్రూ
రలు తోడుం బతి నైనఁ జంపుదు రధర్మల్ నిర్దయల్ చంచలల్
వెలయాం డ్రెక్కడ వారి వేడబము లావేదాంతసూక్తంబులే. 417

ఉ. ఇం కొకయేఁడు వోయిన నరేశ్వర యాతలిరేయి నీవు నా
లంకెకు వచ్చి యాత్మజుల లక్షణవంతులఁ గాంచె దేమియుం
గొంక పొమ్ము నీ వనుడుఁ గొమ్మను గర్భిణిఁ గాఁ దలంచుచుఁ
శంక యొకింత లేక నృపసత్తము ఁడల్లన పోయె వీటికిన్. 418

వ. ఇట్లు మరలి చని తనపురంబున నొక్కయేఁ డుండి పిదప నూర్వశికడ కేఁగి
యొక్కరేయి పురూరవుం డయ్యింతికడ నున్న నావెలందియు గంధర్వవరుల
వేఁడుకొనుము న న్నిచ్చెద రనవుడు నతండు గంధర్వవరులం బ్రార్థించిన వార
లతండు వొగడఁటకు మెచ్చి యగ్నిస్థాలి నిచ్చిన నయ్యగ్నిస్థాలి నూర్వశింగాఁ
దలంచుచు దానితో నడవిం దిరుగుచుండి యొక్కనాఁ డడది యూర్వశిగా దగ్ని
స్థాలి యని యొతేంగి వనంబునం దిగవిడిచి యింటికిఁజను దెంచి నిత్యంబు రాత్రిదా
నిన చింతించు చుండఁ ద్రేతాయుగంబు సొచ్చిన నారాజుచిత్తంబునఁ గర్మబో
ధంబు లయి వేదంబులు మూఁడుమార్గంబులం దోఁచిన నాభూవరుండు స్థాలి
కడకుం జని యందు శమీగర్భజాతం బైనయశ్వత్థంబుఁ జూచి యాయశ్వత్థంబు
చేత నరణులు రెండు గావించి ముందటియరణి దానును వెనుకటియరణి
యూర్వశియును రెంటినడుమ నున్నకాష్ఠంబు పుత్రుండు నని మంత్రంబు
సెప్పుచుం ద్రచ్చు చుండ జాతవేదుం డనునగ్ని సంభవించి విహితారాధన
సంస్కారంబునంజేసి యాహవనీయాదిరూపి యై నెగడి పురూరవునిపుత్రుం
డని కల్పింపంబడియె నాయగ్ని పురూరస్సునిఁ బుణ్యాలోకంబునకుఁ బనుపం
గారణం బగుటంజేసి. 419

క. ఆయగ్నిచేఁ బురూరవుఁ, డాయజ్ఞేశ్వరు ననంతు హరి వేదమయున్
శ్రీయుతుఁ గూర్చి యజించె గుణాయుతుఁ డూర్వశిఁ గనంగ నరిగెడుకొఱకై.

ఉ. ఒక్కఁడ వహ్ని వేల్పు పురుషోత్తముఁ డొక్కఁడ సర్వవాఙ్మయం
బొక్కఁడ వేద మాప్రణవ మొక్కఁడ వర్ణము దొల్లి త్రేతయం
దెక్కటి మాన్చి మూఁడుగసు నేర్పఱిచెం దనబుద్ధిపెంపుచేఁ
జక్కఁగ నాపురూరవుఁ డశక్తులకున్ సులభంబు లౌగతిన్. 421

వ. ఇట్లు వేదవిభాగంబు గల్పించి యాగంబుసేసి పురూరవుం డూర్వశి యున్నగం
ధర్వలోకంబునకుం జనియె నతనికి నూర్వశిగర్భంబున నాయువు శ్రుతాయువు
సత్యాయువు రయుండు జయుండు విజయుం డన నార్గురు పుత్రులుగలిగి రందు

శ్రుతాయువునకు వసుమంతుండును సత్యాయువునకు శ్రుతంజయుండును రయునకు శ్రుతుండు నేకుం డన నిరువురును జయునకు నమిత్తుండును విజయునకు భీముండును జనించి రాభీమునకుఁ గాంచనుండు కాంచనునకు హోత్రకుండు హోత్రకునకు గంగాప్రవాహంబు పుక్కిటం బెట్టినజహ్నుండు జహ్నునకుఁ బూరుండు పూరునకు బాలకుండు బాలకునకు నజకుం డజకునకుఁ గుశుండు గుశునకుఁ గుశాంబుండు ధూర్తయుండు వసువు కుశనాభుం డన నలువురును సంభవించి రందుఁ గుశాంబునకు గాధి యనువాఁడు గలిగె నాగాధి రాజ్యంబు 422
సేయు చుండ.

సీ. సత్యవతిని గాధిజాతను గన్యను విప్రుఁడు ఋచికుండు వేఁడికొనిన
గాధియు సుత కీడు గాఁ డని తెల్లనివకంపుమేనులు నల్ల చెవులు
గలగుఱ్ఱములు వేయి కన్యకు నీ వుంకు విచ్చినఁ గూఁతు నే నిత్తు ననిన
వసుధామరుండును వరుణునికడ కేఁగి హరులఁ దెచ్చినఁ గూఁతు నాతఁ డిచ్చె

ఆ. నామహాత్ముసతియు నత్తయుఁ గొడుకులఁ, గోరి యడుగ నియ్యకొని యతండు
విప్రరాజమంత్రవితతుల వేల్పించి, చరువు సేసి క్రుంకఁ జనియె నటికి 423

వ. అయ్యెడం దల్లి యడిగిన సత్యవతి బ్రహ్మమంత్రంబుల వేల్పించిన చరువు దల్లి కిచ్చి క్షత్రమంత్రంబులం దల్లికి వేల్పించినచరువు దా నందుకొని యుండ నా 424
మునిసనుదెంచి చరువు వీడ్వడుట యెఱింగి భార్య కిట్లనియె.

ఆ. తల్లి చరువు నీవు దాల్చి నీచరు వేల, తల్లిపాల నిడితి తరళనేత్ర
కొమ్మ యింక నీకుఁ గ్రూరుఁడు పుట్టు మీ, యమ్మ బ్రహ్మవిదుని ననఘుఁ గాంచు.

వ. అనిన నయ్యింతి వెఱచి మ్రొక్కి వినయంబు లాడినం బ్రసన్నుం డై నీకొడుకు సాధు వై నీమనుమండు క్రూరుం డగుం గాక యని ఋచికుం డనుగ్రహించిన నాసత్యవతికి జమదగ్ని సంభవించె సత్యవతియుం గౌశికీనదియై లోకపావని యై ప్రవహించె నాజమదగ్నియు రేణువుకూఁతు రయిన రేణుకను వివాహం బై 426
వసుమనాదికుమారులం గనియెఁ నందు.

క. పురుషోత్తమునంశంబున, ధర జమదగ్నికి జనించి ధన్యుఁడు రాముం
డిరువదియొకమరి నృపతుల, శిరములఁ జక్కడిచెఁ దనదుచేగొడ్డంటన్. 427

వ. అనిన విని భూవరుండు శకున కిట్లనియె. 428

పరశురాము నిచరిత్రము,

ఉ. ఏటికిఁ జంపె రాముఁ డవనీశులఁ బల్వార వారియందుఁ ద
ప్పేటికిఁ గల్గె విప్రుఁ డతఁ డేటికి రాజసతామసంబులన్
వాటముఁ బొందె భూభరము వారిత మౌ టది యేవిధంబు నా
మాటకు మౌనిచంద్ర మఱుమాట ప్రకాశము గాఁగఁ జెప్పవే. 429

వ. అనిన విని శుకుం డిట్లనియె. 430

సీ. హైహయాధీశ్వరుం డర్జునుం డనువాఁడు ధరణీశ్వరులలోనఁ దగినవాఁడు
పురుషోత్తమాంశాంశుఁ బుణ్యు దత్తాత్రేయు నారాధనముసేసి యతనివలనఁ
బరిపంథిజయమును బాహుసహస్రంబు ననిమాదిగుణములు యశము బలము
యోగీశ్వరత్వంబు నోజయుఁ దేజంబుఁ జెడనియింద్రియములు సిరియుఁ బడసి

తే. గాలికైవడి సకలలోకంబులందుఁ, దనకుఁ బోరాని రారాని తావు లేక
యొట్టిచోనైనఁదనయాజ్ఞ యేపుమిగుల,ధరణివెలుఁగొండెనినుదీఁదరణిమాడ్కి.

మ.ఒకనాఁ డామనుజేంద్రుఁ డంగనలతో నుద్దామఁ డై వీట నుం
డక రేవానది కేఁగి యందుఁ దెలినీటం జల్లుపోరాడి దీ
ర్ఘకరాబ్జంబుల నానదీజలములం గట్టిక వడిక నీరు మ్రో
లకుఁ బెల్లుబ్బి రణాగతుం డయినయాలంకేశుపైఁ నొట్టఁగన్. 432

వ. ఇట్లు దిగ్విజయార్థంబు వచ్చినరావణుం డారాజుచేకట్టు దొట్టినయేటినీటికి స
హింపక రోషంబునం బోటరియుంబోలె నమ్మేటిమగనితోడిపోరాటకుం దొడ
రినఁ బాటింపకఁ దనబాహుపాటవంబున. 433

క. వీఁకమెయి నతఁడు రావణుఁ, గూఁకటు లగలించి పట్టికొని మోఁకాళ్లం
దాఁకించి కోఁతికైవడి, నాఁకం బెట్టించెఁ గింకరావళిచేతన్. 434

వ. అంత నర్జునుండు మాహిష్మతీపురంబున కేతెంచి. 435

క. ఆరాజేంద్రుఁడు రావణు, నోరీ యిట మీఁద నూర కుండుము జగతీ
వీరుఁడ ననకుము కాచితిఁ, బోరా యని సిగ్గు పఱచి పుచ్చెఁ మరలన్. 436

వ. అంత. 437

సీ. ధరణీశుఁ డొకనాఁడు దైవయోగంబున వేఁట కై కాంతారవీథి కేఁగి
తిరిగియాఁకటశ్రాంతదేహుఁడై జమదగ్నిమునియాశ్రమముఁజేరి మ్రొక్కి నిలువ
నామునీంద్రుఁడు రాజు నర్థితోఁ బూజించి యారాజునకు రాజనుచరులకుఁ
దనహోమధేనువుఁ దడయక రప్పించి యిష్టాన్నములు గురియింప నతఁడు

తే. గుడిచి కూర్చుండి మొదవుపైఁ గోర్కిఁజేసి
సంపద య దేల యీయావు చాలుఁగాక
యిట్టిగోవుల నెన్నుండు నెఱుఁగ మనుచుఁ
బట్టి తెం డని తనయొద్దిభటులఁ బనిచె. 438

వ. పంచిన వారలు దర్పంబునం జని. 439

క. క్రోపుం బాపకుఁ డంచును, హా పీడం బడితి ననుచు నంబే యనుచుం
జూ పోపరు నృపు లంచును, వాపోవఁ మొదవుఁ గొనుచు వచ్చిరి పురికిన్.

వ. అంత నర్జునుండు మాహిష్మతీపురంబునకు వచ్చునెడ రాముం డాశ్రమంబున
కేతెంచి తద్వృత్తాంతం బంతయు విని. 441

ఆ. అద్దిరయ్య యింట నశనంబు గుడిచి మా, యయ్య వల దనంగ నాక్రమించి

కోరి మొదవు రాజు గొనిపోయినాఁడఁట, యేను రాముఁ డౌట యెఱుఁగఁడొ
[కొఁక

వ. అని పలికి.

మ. ప్రళయాగ్నిచ్ఛటభంగిఁ గుంభి విదళింపం బాఱుసింహాకృతిం
బెలుచన్ రాముఁ డిలేశుఁవెంట నడచెం బృథ్వీతలం బెల్ల నా
ఱుల మై క్రుంగఁ గుఠారి యై కవచి యై కోదండి యై కాండి యై
ఛలి యై సాహసి యై మృగాజినమనోజ్ఞశ్రోణి యై తూణి యై. 441

ఖ. చని మాహిష్మతీపురంబుఁ జేరి నిలు చున్న సమయంబున. 415

మ. కనియెన్ ముందటఁ గార్తవీర్యుఁడు సమిత్కాముం బ్రకాశ్మీర శో
సనతూణీరకుఠారభీము నతిరోషప్రోచ్ఛలద్భాగ్నియుగా
ననసేత్రాంచలసీము నైణపటనానామాలికోద్దాము నూ
తనపంరంభనరేంద్రదారశుభసూత్రక్షౌమునిన్ రామునిన్. 416
447

వ. అని కోపించి.

ఉ. బాలుఁడు వెట్టిబ్రాహ్మణుఁడు బ్రాహ్మణుఁకైవడి నుంట మాని భూ
పాలురతోడ భూరిబలభవ్యులతోడ భయంబు దక్కఁ క
య్యాలకు వచ్చినాఁడు మనయం దిఁకఁ బాపము లేదు లెండు లెం
డేల సహింప భూసురుని నేయుఁడు వ్రేయుఁడు గూల్పుఁ డిమ్మహిన్. 448

వ. అని కదలించి దండనాయకులం బురికొల్పిన వారు రథగజతురగపదాతిసమూ
హంబులతో లెక్కకుం బడియే డఱౌహిణులతోనెదురునడచి శరచక్రగదాఖడ్గ
భిందిపాలశూలప్రముఖసాధనంబుల నొప్పించిన నవ్విప్రుండు గన్నులకొలుకుల
నిప్పులు గుప్పలుగొన రెట్టించినకట్టల్క మిట్టపడి యజ్ఞోపవీతంబు సక్క నిడికొని
కరాళించి బిట్టు దట్టించి కఠోరం బగుకుఠారంబు సారించి మూఁకలపై కుఱికి
తొలకరిమొగంబునం గ్రొచ్చెలికపట్టునం జెట్టులు గొట్టుకృషీవలునిలెఱుంగునఁ
బదంబులు ద్రొంచుచు ననఁటికంబంబులఁ దెగనడుచునారామకారునిపగిది
మధ్యంబులఁ ద్రుంచుచుఁ దాళఫలంబులు రాల్చువృకోదరాకునిక్కైవడి శిరం
బులు ద్రుంచుచు మృగంబుల వండం దుండించుసూపకారునిభంగి నవయవంబులం
జెక్కుచు నంతటం దనివి సనక విలయకాలకీలికేలిని మంట లుమియుచు
విల్లంది యెల్లెడం బిడుగులసోనలు గురియుబలు మొగిళ్లవడువున నప్రమా
ణంబు లగుబాణంబులఁ బఱపి సుభటసైన్యంబుల ధైన్యంబు నొందించుచు
నడ్డంబు లేనియూర్భటంబులు గలబాణవర్షఘృతంబులతో రాహుతులం
గోపానలంబున కాహుతులు సేయుచు తురంగంబుల నిరంగంబులఁ గావించుచు
రథంబుల విశ్లథంబులఁగా నొనర్చుచు ద్విరదంబుల నరదంబులపైఁ బఱవం దో
లుచు నివ్విధంబున సేనల నంపవానల ముంచి రూపు మాపిన. 449

క. మత్తిల్లి భూతజాలమూ, చిత్తంబులఁ జొక్కి వేడ్కఁ జిందులు వాఱ్చ

జో త్తిల్లి సమి త్తలమున, నెత్తురుమేనంబు పలలనికరం బయ్యెన్. 450

వ. అయ్యవసరంబున. 451

క. మే లీబ్రాహ్మణుఁ డొక్కఁడు, నేలం బడఁ గూల్చె సైన్యనిచయము నెల్లన్
బాలార్భ నేల యీతనిఁ, దూలించెదఁ గాక నాదుదోర్బలమువడిన్. 452

వ. అని పలికి. 453

మ. ఒకయేనూటుకరంబులన్ ధనువు లత్యుల్లాసి యై తాల్చి వే
ఱొకయేనూట గుణధ్వనుల్ నిగుడ ఖాతోగ్రాస్త్రముల్ గూర్చి వి
ప్ర కుఠారంబును నిన్నుఁ గూల్తు ననుచున్ భర్జించి పుంఖానుపుం
ఖకఠోరంబుగ నేసి యార్చె రయరేఖాధామునిన్ రామునిన్. 454

క. వడిఁ దూపు లెగయ గుడుసులు, పడి కార్తుకపంచశతము పరఁగ విభుఁడు సొం
పడరెఁ బరివేషమండలి, నడుమఁ గరద్యుతుల వెలయునలినాప్తక్రియన్.. 455

వ. ఇట్లున్నయనంతరంబు సూపిన. 456

మ. ధరణీదేవుఁడు రాముఁ డాధ్యుఁడు జగద్ధానుష్కరత్నంబు దు
ష్కరచాపం బొక చెక్కు వెట్టి శరముల్ సంధించి పెల్లేసి భూ
వరుకోదండము లొక్కచూడ్కిఁ దునిమెన్ వాఁ డంతటం బోక వే
తరువుల్ మున్వోలె గుఠారధార నఱికెన్ దద్బాహుసందోహమున్. 457

క. కరములు దునిసిన నతనికి, శిర మొక్కటి చిక్కఁ శైలశిఖరముభంగిం
బరశువున నదియుఁ ద్రుంచెను, బరసూదనుఁ డైనఘనుఁడు భార్గవుఁడు వడిన్.

ఆ. తండ్రి వడిన నతనితనయులు పదివేలు, దలఁగి పోయి రతని దాఁక లేక
పరభయంకరుండు భార్గవుం డంత నా, గోవుఁ గ్రేపుతోడఁ గొనుచుఁ జనియె.

వ. ఇట్లు హోమధేనువు మరలం దెచ్చి యిచ్చి తనపరాక్రమంబు దండ్రికిం దోఁ
బుట్టువులకుం దెలియం జెప్పిన జమదగ్ని రామున కిట్లనియె. 460

క. కలవేల్పు లెల్లఁ దమతమ, చెలువంబులు దెచ్చి రాజుఁ జేయుదు రకటా
బలువేల్పు రాజు వానిం, జలమున ని ట్లేల పోయి చంపితి పుత్రా. 461

క. తాలిమి మనకును ధర్మము, తాలిమి మూలంబు మనకు ధన్యత్వమునం
దాలిమి గల దని యీశుం, డేలించును బ్రహ్మపదము నెల్లన్ మనలన్. 462

క. ఓమ గలిగిన సిరి గలుగును, ఓమ గలిగిన వాణి గలుగు సౌరప్రభయున్
ఓమ గలుగఁ దోన గలుగును, ఓమ గలిగిన మెచ్చు శౌరి సదయుఁడు దండ్రీ.

క. పట్టపురాజును జంపుట, గట్టలుకన్ విప్రుఁ జంపుకంటెను బాపం
బట్టి ట్టనకుము నీ వీ, చెట్ట నెడం దీర్థసేవ సేయుము దనయా. 464

క. అని తన్నుఁ దండ్రి పనిచినఁ, బని పూని ప్రసాద మనుచు భార్గవుఁడు రయం
బున నొకయేఁడు ప్రయాణము, సని తీర్థము లెల్ల నాడి చనుదెంచె నృపా. 465

ఉ. ఆయెడ నొక్కనాఁడు సలిలార్థము రేణుక గంగలోనికిం

బోయి ప్రవాహమధ్యమునఁ బొల్పుగ నచ్చెర లేమపిండుతోఁ
దోయవిహారముల్ సలుపుదుర్లభుఁ జిత్రరథుక సరోజమా
లాయుతుఁ జూచు చుండెఁ బతియాజ్ఞ దలంపక కొంతప్రేమతోన్. 466
467

వ. ఇట్లు గంధర్వనల్లభునిం జూచుకారణంబునం దడసి.

ఉ. అక్కట వచ్చి పెద్దతడ వయ్యెను హోమము వేళ దప్పె నే
నిక్కడ నేల యుంటి ముని యేమనునో యని భీతచిత్తయై
గ్రక్కునఁ దోయకుంభము శిరస్థలమం దిడి తెచ్చి యిచ్చి వే
మ్రొక్కి కరంబు మోడ్చి పతిముందట నల్లన నిల్చి నల్కచున్. 468
469

వ. అప్పుడు.

క. చిత్తమున భార్య దడసిని, వృత్తాంతం బెఱిఁగి తపసి వే కని సుతులఁ
మత్తం దీనిం జావఁగ, మొత్తుం డన మొత్తరెరి మునుకుచు వారల్. 470

క. కొడుకులు పెండ్లముఁజంపమిఁ, గొడుకులఁ బెండ్లామునఁ జంప గురుఁ డానతి యీ
నడుగులకు నెఱుఁగి రాముం, డడు గిడ కుండంగఁ ద్రుంచె నన్నలఁ దల్లిన్. 471

శా. తల్లిన్ భ్రాతల నెల్లఁ జంపు మనుచోఁ దాఁ జంపి రా కున్నఁ బెం
పెల్లం బోవ శపించుఁ దండ్రి తనపం వేఁ జేయుడన్ మెచ్చి నా
తల్లిన్ భ్రాతల నిచ్చు నిక్కము తపోధనాత్మకుం డంచు వే
తల్లిన్ భ్రాతలఁ జంపె భార్గవుఁడు లేదా చంపఁ జేయాడునే. 472
473

వ. ఇవ్విధంబున.

క. అడ్డము సెప్పక కడపటి, బిడ్డఁడు రాముండు సుతులఁ బెండ్లము నచటన్
గొడ్డంటం దెగ నడిచిన, జడ్డనఁ దల యూఁచి మెచ్చె జమదగ్ని మదిన్. 474

క. మెచ్చినతండ్రిని గనుఁగొని, చెచ్చెర నీపడినవారిజీవంబులు నీ
విచ్చితి ననుఁ మని మ్రొక్కిన, నిచ్చె వారలను లేచి రెప్పటిభంగిన్. 475

ఆ. పడినవారి మరల బ్రదికింప నోపును, జనకుఁ డనుచుఁ జంపె జామదగ్న్యుఁ
డతఁడు సంపె ననుచు నన్నలఁ దల్లిని, జనకునాజ్ఞ యైనఁ జంపఁ దగదు. 476

సీ. పరశురాముని కోడి పరుగులు పెట్టిన యర్జునుపుత్రకు లాత్మయందు
దండ్రి మ్రగ్గుటకు సంతప్తు లై పొగులుచు నింతట నంతట నెడరు వేచి
తిరిగి యాడుచు నొక్కచివసమం దారామఁ డడవి కన్నలతోడ నరుగఁ బిదప
బగఁదీర్పఁ దఱి యని పటుతెంచి హోమాలయంబున సర్వేశు నాత్మ నిలిపి

తే. నిరుపమధ్యానసుఖవృత్తి నిలిచియున్న, పుణ్యు జమదగ్ని నందఱుఁ బొదివిపట్టి
కుదలకుండంగఁ దలఁ ద్రెంచికొనుచుఁ జనిరి, యడ్డమే తెంచి రేణుక యడిచికొనఁగ. 478

వ. మఱియును.

మ. జనకుం జంపినవైరముం దలఁచి రాజన్యాత్మజుల్ నేఁడు మీ
జనకుం జంపిరి రామ రామ రిపుఁ డా శాసింతు రమ్మంచు న

మ్మునిపై వ్రాలి లతాంగి మోఁదికొనినిమ్ము మయ్యేడుమాఱుల్ రయం
బున రాముం డరుదెంచి యెన్నికొన నాపూర్ణాపదాక్రాంత యై. 479

వ. అప్పుడు దల్లిమొఱి విని జమదగ్నికుమారులు వచ్చి యి ట్లని విలపించిరి. 480

క. వాకిలి వెడలవు కొడుకులు, రాకుండఁగ నట్టినీవు రాజసుతులచేఁ
జీకాకు నొంది పోవఁగ, నీకా ళ్లెట్లాడెఁ దండ్రి నిర్జరపురికిన్. 481

వ. అని విలపించు చున్నయన్నలం జూచి రాముం డిట్లనియె. 482

ఉ. ఏడువ నేల తండ్రితను వేమఱి కుండుఁడు తోడులార నే
సూడిదె తీర్తునంచుఁ బరశుద్యుతిభీముఁడు రాముఁ డుగ్రుఁ డై
యోడక యర్జునాత్మభవు లున్నపురంబున కేఁగి చొచ్చి గో
డాడఁగఁ బట్టి చంపె వడి నర్జునజాతుల బ్రహ్మభూతులన్. 483

క. ఖండించి రిపులశిరములు, గొండలు గాఁ బ్రోఁగు లిడియె గురురక్తనదుల్
నిండికొని పాఱి నుబ్బుచు, భండనమున విప్రరిపులు భయ మంద నృపా. 484

వ. మఱియు నంతటఁ బోక. 485

ఆ. అయ్యుపగకు రాముఁ డలయక రాజుల, నిరువదొక్కమాఱు నరసి చంపె
జగతినిండ రాజశబ్దంబు లేకుండ, సూడు దీర్ప లేసిసుతుఁడు సుతుఁడె. 486

వ. మఱియు నారాముండు శమంతపంచకంబున రాజరక్తంబులం దొమ్మిదిమడుఁ
గులు గావించి తండ్రిశిరంబు దెచ్చి శరీరంబుతోఁ సంధించి సర్వదేవమయుం
డగుదేవుండు దాన కావునఁ దన్ను నుద్దేశించి యాగంబు సేసి హోతకుం
దూర్పును బ్రహ్మకు దక్షిణభాగంబును నధ్వర్యునకుఁ బడమటిదిక్కును నుద్గా
తకు నుత్తరదిశయు నున్న వారల కవాంతరదిశలును గశ్యపునకు మధ్యదేశంబును
నుపద్రష్టకు నార్యావర్తంబును సదస్యులకుం దక్కినయెడలును గలయ నిచ్చి
బ్రహ్మనదియైనసరస్వతియం దవభృథస్నానంబు సేసి కల్మషంబులం బాసి మేఘ
విముక్తుం డయినసూర్యుండునుంబోలె నొప్పు చుండె నంత. 487

క. ఆప్తుఁ డగుపుత్రువలనను, బ్రాప్తతనుం డగుచుఁ దపముబలిమిని మింటన్
సప్తర్షిమండలంబున, సప్తముఁ డై వెలుఁగు చుండె జమదగ్ని నృపా. 488

క. ఆజమదగ్నితనూజుఁడు, రాజీవాక్షుండు ఘనుఁడు రాముఁ డధికుఁ డై
యోజను సప్తర్షులలో, రాజిల్లెడు మీఁదిమనువు రా నవ్వేళన్. 489

ఆ. కొంతచిత్తుఁ డగుచు సంగవిముక్తుఁ డై, భవ్యుఁ డై మహేంద్రపర్వతమున
నున్న వాఁడు రాముఁ డోజతో గంధర్వ, సిద్ధవరులు నుతులు సేయుచుండ.

క. భగవంతుఁడు హరి యాక్రియ, భృగుకులమునఁ బుట్టి యెల్లపృథివీపతులన్
జగతీభారము వాయఁగఁ, బగ గొని పలుమాఱుఁ జంపె బవరమున నృపా.

వ. అంత గాధికి నగ్నితేజుం డగువిశ్వామిత్రుండు జన్మించి తపోబలంబున రాజ
ధర్మంబును మాని బ్రహ్మర్షియై యేకశతసంఖ్యాగణితు లగుకొడుకులం గనియె

నయ్యెడ భృగుకులజాతుం డయినయజీగర్తునికొడుకు శునశ్శేఫుండు దల్లిదండ్రుం లచేత హరిశ్చంద్రునియాగపశుత్వంబునకు నమ్ముడువడి బ్రహ్మాదుల వినుతి సేయుచు మెప్పించి దేవతలచేత బంధవిముక్తుం డయిన వానియందుఁ గృప గలిగి విశ్వామిత్రుండు పుత్రులకిట్లనియె. 492

క. కన్నులఁ గంటిని వీనిని, మున్ననకొమరుండు నాకు మక్కువ మీ రో
యన్నన్న యనుచు నీతని, మన్నింపుం డనినఁ జూచి మదసంయుతు లై. 493

క. ఇతఁ డన్నఁట వో మాకును, గృతకృత్యుల మయితి మనుచు గేలి యొనర్పన్
సుతులన్ మ్లేచ్ఛులు గం డని, ధృతి లేక శపించెఁ దపసి తిరుగుడుపడఁగన్.

వ. అయ్యెడ నతనిశాపంబునకు వెఱచి యానూర్వ్వరయందు మధ్యముం డయిన మధుచ్ఛందుం డేఁబండ్రు దమ్ములుం దానును నమస్కరించి తండ్రి నీచెప్పిన క్రమంబున శునశ్శేఫుండు మా కన్న యని మన్నింపంగలవార మనవుడు సంతసించి మంత్రదర్శి యైనశునశ్శేఫుని వారలయందుఁ బెద్దఁజేసి మధుచ్ఛందున కిట్లనియె. 495

ఆ. పాడి నెడక వీఁడు నేఁడు మీకతమునఁ, గొడుకు గలిగె నాకుఁ గొడుకులార
కడుపు లార మీరు గొడుకులఁ గనుఁ డింకఁ, బ్రీతితోడ దేవరాతుఁ గూడి.

వ. అని పలికి నట్లు శునశ్శేఫుండు దేవతలచేత విడిపడుటఁజేసి దేవరాతుం డయ్యె మధుచ్ఛందుండు మొద లయిన యేఁబండ్రు నాదేవరాతునకుఁ దమ్ములైరి పెద్ద లయినయష్టకహారీతజయంతసుమదాదు లేబండ్రును వేఱై చని రీక్రమంబున విశ్వామిత్రకొడుకులు రెండువిధంబు లయినం బ్రవరాంతరంబు గలిగె నని చెప్పి శుకుం డిట్లనియె నాపురూరవుకొడు కగునాయువునకు నహుషుండును క్షత్రవృద్ధుండు రజియును రంభుండును ననేనసుండును ననువారు పుట్టి రందు క్షత్రవృద్ధునకుఁ గుమారుం డగుసుహోత్రునకుఁ గాశ్యుండుఁ గుశుఁడు గృత్సమదుండు నన ముగ్గురు గలిగి రాగృత్సమదునకు శునకుండును శునకునకు శౌనకుండును నమ్మహాత్మునికి బహ్వృచప్రవరుండు జన్మించి రాబహ్వృచప్రవరుండు దపోనియతుం డై చనియెఁ గాశ్యునకుఁ గాశియుఁ గాశికి రాష్ట్రుండును రాష్ట్రునకు దీర్ఘతపుండును జనియించిరి. 497

క. ఆదీర్ఘతపుని కధికుఁడు, శ్రీదయితాంశమునఁ బుట్టె సేవ్యుం డాయు
ర్వేదజ్ఞుఁడు ధన్వంతరి, ఖేదంబులు వాయు నతనిఁ గీర్తన సేయన్. 498

వ. వాసుదేవాంశసంభూతుం డగునాధన్వంతరి యజ్ఞభాగంబున కర్హుం డతనికిఁ గేతుమంతుండుఁ గేతుమంతునకు భీరురథుండు నతనికి దివోదాసుం డనంబరఁగు ద్యుమంతుండు నుదయించి రాద్యుమంతునకుఁ బ్రతర్దనుండు జన్మించె నాప్రతర్దనుండు శత్రుజిత్తనియు ఋతధ్వజుం డనియుం జెప్పంబడె నాతనికిఁ గువలయాశ్వుండు సరభవించె. 499

ఆ. వసుమతీశ వినుఁ గువలయాశ్వభూభర్త, లలితపుణ్యఘును నలర్కుఁ గనియె
నాతఁ డేలె నేల నఱువదియాఱువే, లేండ్లు వానిభంగి నేల రెవరు. 500

వ. అయ్యలర్కునకు సన్నతియును నతనికి సునీతుండును నతనికి సుకేతనుండును నతనికి ధర్మకేతువును నతనికి సత్యకేతువును నాతనికి ధృష్టకేతువును నాధృష్టకేతువునకు సుకుమారుండును సుకుమారునకు వీతిహోత్రుండును వీతిహోత్రునకు భర్గుండును భర్గునకు భార్గభూమియు జనియించిరి. 501

ఆ. వాఁడు తుదయుఁ గాఁగ వరుస నాకాశ్యాది, యైనవారు కాశు లనఁగ నెగడి
రవనిమీఁదఁ వార లాక్షత్రవృద్ధుని, వంశజాతు లగుచు వంశవర్ధ్య. 502

వ. మఱియు క్షత్రవృద్ధునికి రెండవకొడు కగుసుహోత్రునికిఁ బ్రీతియును వానికి సంజయుండును సంజయునికి జయుండును జయునికిఁ గృతుండును గృతునికి హర్యధ్వనుండును హర్యధ్వనునకు సహదేవుండును సహదేవునికి భీముండును భీమునకు జయత్సేనుండును జయత్సేనునకు సంకృతియు సంకృతికి జయుండును జయునికి క్షత్రధర్ముండును బుట్టిరి వీరలు క్షత్రవృద్ధునివంశంబునం గలరాజులు రంభునికి రభసుండును రభసునికి గంభీరుండును గంభీరునికిఁ గృతుండును గల్గి రాకృతునికి బ్రహ్మకులంబు పుట్టె నయ్యనేనునకు శుద్ధుండును శుద్ధునకు శుచియు శుచికి బ్రహ్మసారథి యైనత్రికకుత్తును జనించి రతనికి శాంతరజుండు పుట్టె నతండు విజ్ఞానవంతుండుఁ గృతకృత్యుండు విరక్తుండు నయ్యె. 503

సీ. రజి యనువానికి రాజేంద్ర యేనూఱుకొడుకులు గలిగిరి ఘోరబలులు
వేల్పు లెల్లను వచ్చి వేఁడిన నారజి దైత్యులఁ బెకలించ్రి ధరణిఁ గూల్చి
నాకంబు దేవేంద్రునకు నిచ్చె నిచ్చిన రజికాళ్ల కెఱఁగి సురప్రభుండు
వెండియు నతనికి విబుధగేహము నిచ్చి సంతోషబుద్ధి నర్చన మొనర్చె

ఆ. నంత నారజి మృతుఁ డైన నతనిపుత్రు, లమరవిభుఁడు తమ్ము నడిగికొనిన
నీక యింద్రలోక మేలికి యాగభా,గములు పుచ్చికొనిరి గర్వ మండి. 504

క. వేలుపులఁ జేఁడు గురుచే, వేలిమి వేల్పించి బలిమి వెలయఁగ నిజదం
భోళిని రజిసుతులను ని, ర్మూలము గావించి నాకముం గైకొనియెన్. 505

వ. అది యట్లుండె నహుషునకు యతియు యయాతియు సంయాతియు నాయతియు వియతియుఁ గృతియు నన నార్గురు గొడుకులు దేహికి నింద్రియంబుల చందంబున సంభవించి రందుఁ బెద్దకొడు కగుయతికి రాజ్యం బిచ్చిన నతండు విరక్తుండై. 506

క. రాజ్యంబు పాపమూలము, రాజ్యముతో నొడ లెఱుంగ రాదు సుమతియుఁ
రాజ్యమునఁ బూజ్యు నెఱుఁగఁడు, రాజ్యము గీజ్యమ్ము ముక్తిరతునకు నేలా. 507

వ. అని పలికి వాఁడు రాజ్యంబునకుం బాసి చనియె. 508

క. ఆనహుషుఁడు మఖశతమును, మానుగఁ గావించి యింద్రమానినిఁ గవయం

బూని ముసీంద్రులు మోచిన, యానముపై నుండి కూలె నహిమ్మై నేలన్. 509

ఉ.అన్నయుఁ దండ్రియుం జన యయాతి మహీపతి యై చతుర్దిశల్
పన్నుగఁ గావఁ దమ్ములకుఁ బా లిడి శుక్రునికూఁతురుక సుసం
పన్నగుణాభిరామ వృషపర్వునికూఁతురు నోలి నాంద్రు గా
సన్నయశాలి యాధరణిచక్రధురంధరుఁ డయ్యెఁ జేర్తిమోన్. 510

వ. అనిన విని పరీక్షిన్న రేం ద్రుం డి ట్లనియె. 511

యయాతిచరిత్రము.

ఆ. పార్థివుఁడు యయాతి బ్రహ్మర్షి భార్గవుఁ డల్లుఁ డగుట మామ యగుట యెట్లు
రాజు రాచకూఁతు రతి నేయఁ దగుఁ గాక, విప్రకన్య నొంద విహిత మగునె. 513

వ. అనిన శుకుం డి ట్లనియె.

సీ. దనుజేంద్రకూఁతురు తరళాక్షి శర్మిష్ఠ పురములో నొకనాఁడు ప్రొద్దు వోక
వేవురు బోటులు వెంట రా గురుసుత యగుదేవయానితో నాట మరగి
పూచినయెలదోఁటపొంత జొంపము గొన్నకొమ్మావిచేరువకొలఁకుఁ జేరి
యందుఁదమ్ములతేనె లానిచొక్కుచుమ్రోయు నళులఝుంకృతులకు నదరిపడుచు
ఆ. వలువ లూడ్చి కొలఁకు వడిఁ జొచ్చి తమలోనఁ, బెల్లు రేఁగి నీటఁ జల్లులాడ
నంది నెక్కి- మాళి నిందురోచులు పర్వ, శూలి వచ్చెఁ గొండచూలితోడ.

చ. మలహరుఁ జూచి సిగ్గుపడి మానిను లందఱు సంభ్రమంబునన్
వలువలు గట్టుచో దనుజవల్లభుకూఁతురు దేవయానిదు
వ్వలువ ధరించి వేగమున వచ్చినఁ జూచి యెఱిం గెఱింగి నా
వలు విది యెట్లు కట్టికొని వచ్చును దాసికి నంచుఁ దిట్టుచున్. 515

వ. దేవమాని యి ట్లనియె. 516

శా.ఆలోకేశముఖంబునం గలిగె బ్రాహ్మణ్యంబు బ్రహ్మంబు నా
మేలై వైదికమార్గముల్ దెలుపుచుక మి న్నంది యందుక మహా
శీలుర్ భార్గవు లందు శుక్రుఁడు సుధీసేవ్యుండు నే వానికిం
జాలక నావలు వెట్లు గట్టితివి రహో జాత వై చేటికా. 517

క. మహిమవతు లైనభూసుర, మహిళలవి త్తములు పెజిమగువల కగునే
మహిఁ బసిఁడిగొలుసు లిడినక, విహితములే కుక్కలకు హవిర్భాగంబుల్. 518

క. మీతండ్రి మాకు శిష్యుఁడు, మాతండ్రి గురుండు గొంతమాత్రం బైనం
బ్రీతిం గావింపక పరి, భూతం జేయుదువె తులునపోఁడిమిఁ జెనఁటీ. 519

వ. అని భర్జించు చున్న దేవయానిపలుకులు విని కరాళించి మ్రోఁగుచున్నభుజంగి
చందంబున నిట్టూర్పులు నిగిడించి పెదవులు గొఱికుచు శర్మిష్ఠ యి ట్లనియె. 520

శా.భిక్షుం డైతమతండ్రి మాజనకునిక భిక్షించినం దన్ను సం
రక్షింపం దువి నింత యై మఱిపుతో రాజప్రసూనాకృతి

స్రక్ధరో రాజతనూజతో సుగుణతో నాతో సమం బాడెడిం
గుక్షిస్థోటము గాగ దీనిఁ జెలు లీకూపంబునం ద్రోనరే. 521

వ. అని పలికి. 522

ఆ. బోటిపిండుచేతఁ బొదువంగఁ బట్టించి, రాజసమున దైత్యరాజతనయ
దొడరి దేవయానిఁ ద్రోపించె వలు వీక, క్రుంకి నూతిలోనఁ గుతిలకొనఁగ. 523

వ. ఇట్లు సేసి శర్మిష్ఠ వోయిన వెనుక యయాతిభూపాలుండు వేటమార్గంబు
నడవిం దిరుగుచు దైవయోగంబున నాదేవయాని యున్ననూయి సేరం జను
దెంచి యందు. 524

క. బంధువుల నెల్లఁ జీరుచు, నంధుజలామగ్నమధ్యయై వగచుచు ని
ర్బంధమునఁ జిక్కి పీడా, సింధువున మునింగి యున్న చేడియఁ గనియెన్. 525

వ. కనుంగొని. 526

◆ దేవయాని యయాతిని వరించుట ◆

శా. సప్తాంభోనిధిమేఖలావృతమహాసర్వంసహాకన్యకా
ప్రాప్తోద్యద్వరదక్షిణకరప్రాలంబముం జేసి ప్రీ
తిప్తం జేసె యయాతి గట్టుకొనఁ బై చేలంబు మున్ని చ్చి ప
ర్యాప్తస్వేదజలాంగి నాళిసముదాయస్వర్గవిఖ్ భార్గవిన్. 527

వ. ఇట్లు నూయి వెడలించిన రాజునకు రాజవదన యిట్లనియె. 528

మ. ననుఁ బాణిగ్రహణం బొనర్చితి కదా నాభర్తవ్ర నీవ దై
వనియోగం బిది తప్ప దప్పురుషతావాక్యంబు సిద్ధంబు సౌ
ఖ్యనివాసుఁ నిను మాని యొండువరునిం గాంక్షింప నే నేర్తునే
వనజం బానెడితేఁటి యన్యకుసుమావాసం బపేక్షించునే. 529

వ. అదియునుం గాక. 530

సీ. సుగుణాఢ్య వినుఁ నేను శుక్రునికూఁతురు దేవయానిని దొల్లి దేవమంత్రి
తనయుండు కచుఁడు మాతండ్రిచేత మృతసంజీవనిఁ దా నభ్యసించువేళ
నతనిఁ గామించిన నతఁ డొల్ల ననవుడు నతఁడు నేర్చినవిద్య యడఁగి పోవ
నతని శపించిన నతఁడు నాభర్త బ్రాహ్మణుఁడు గా కుండెడు మని శపించె
తే. నది నిమిత్తంబు నాకు బ్రాహ్మణుఁడు గాఁడు
ప్రాణనాథుఁడ వీ వని పడఁతి వలుకఁ
దనదుహృదయంబు నెలఁతపైఁ దగులువడినఁ
దమక మొకయింతయును లేక తలఁచి చూచి 531

మత్తకోకిలము. దైవయోగము గాక విప్రసుతన్ వరించునె నామనం
బేవిధంబున నీశ్వరాజ్ఞయు నిట్టి దంచు వరించె థా
త్రీవరుండును దేవయానిని ధీరబుద్ధులకున్ మనో

భావ మొక్కటియే ప్రమాణ మభావ్యభావపరీక్షకున్. 532

వ. ఇట్లు వరిచి యయాతి సనినవెనుక దేవయాని శుక్రునికడకుం జని శర్మిష్ఠ
సేసినవృత్తాంతం బంతయుం జెప్పి కన్నీరుమున్నీరు గా వగచిన. 533

క. క్రూరాత్ముఁ మందిరములఁ, బౌరోహిత్యంబుకంటె పాపం బీసం
సారముకంటె శిలల్ దిని, యూరక కాపోతవృత్తి నుండుట యొప్పున్. 534

వ. అని వృషపర్వుకడ నుండుట నిందించుచు శుక్రుం డాకూఁతుం దోడ్కొని
పురంబు వెడలి చన నయ్యసురవల్లభుం డెఱింగి శుక్రునివలన దేవతల గెలువఁ
దలంచి తెరువున కడ్డంబు వచ్చి పాదంబులపైఁ బడి ప్రార్థించి ప్రసన్నుం జేసిన
నాకోపంబు మాని శుక్రుండు శిష్యున కిట్లనియె. 535

తరలము. చెలులు వేఱుకఁ దాను నీసుత చేటికైవడి నాసుతం
గొలుచు చుండినఁ దీఱుఁ గోపము గొల్వఁ బెట్టెద వేని నీ
వెలఁదిఁ దోడ్కొని వత్తు నావుడు వేగ రమ్మని భార్గవిం
గొలువఁ బెట్టె సురారివర్యుఁడు గూఁతు నెచ్చెలిపిండుతోన్. 536

మ. చల మిం కే లని తన్నుఁ దండ్రి వనుపఁ శర్మిష్ఠ సన్నిష్ఠతో
జలజాతాస్యలు సద్వయస్యలు సహస్రంబు న్నజస్రంబుఁ ద
న్నలరఁ దాసిసుదాసి యయ్యుఁ బగ వాయఁ భూరిభోపానలా
కలితశ్లానికి దేవయానికి మహాగర్వోద్యమస్థానికిన్. 537

వ. అంత. 538

ఉ. ఆతత మైనవేడ్క దనుజాధిపమంత్రి సురారినందనో
పేతఁ దనూభవం బిలిచి పెండ్లి యొనర్చె మహావిభూతికిం
బ్రీతిమహోగ్ర జాతికి నభీతికి సాధువినీతికిఁ సిత
ఖ్యాతికి భిన్నదుగిఖబహుకార్యభియాతికి నయ్యయాతికిన్. 539

వ. ఇట్లు యయాతికి దేవయాని నిచ్చి శుక్రుండు శర్మిష్ఠాసంగమంబు సేయకు మవి
యతని నియమించి పనిచె పిదప దేవయానియు నయ్యయాతివలన యదు తు
ర్వసు లనుకుమారులం గనియె నొక్కరేయి సెబింగు మాసి దేవయాని వెలు
పలనున్న యెడ శర్మిష్ఠ యెడరు వేచి యేకాంతంబున యయాతికడకుం జని
చెఱకువింటిజోదుపువ్వుటంపఱి కోహటించి తనతలంపు సెప్పిన. 540

శుక్రాచార్యులు యయాతికి శాపం బొసంగుట.

ఉ. ఆజవరాలిఁ జూచి మన మాఁపఁగ లేక మనోభవార్తుఁ డై
యాజనభర్త మున్ను కవి యాడినమాట దలంచి యైనఁ జే
తోజసుఖంబులం దనిపెఁ ద్రోవఁగ వచ్చునె దైవయోగములో
రా జఁట సద్రవాస్య మఁట రాజకుమారుని మాన నేర్చునే. 541

వ. ఇట్లు యయాతిపలన శర్మిష్ఠ గర్భం బైక్రమంబున ద్రుహ్యుండు ననుపుఁ

బూరువు ననముప్పురు తనయులం గాంచె నంత దేవయాని తద్వృత్తాంతం బంతయు నెఱింగి కోపించి శుక్రుకడకుం జని క్రోధమూర్ఛిత యై యున్న సమ యంబున యయాతి వెంటం జని యిట్లనియె. 542

ఆ. మామ కేల చెప్ప మాను సరోజాక్షీ, దనుజతనయఁ బొంది తప్పు వడితిఁ
గామి నయిననన్నుఁ గరుణింపు పతిమాట, తండ్రిమాటకంటెఁ దగును సతికి.

వ. అని పలికి పాదంబుల కెఱఁగిన నయ్యింతి యొడంబడక యుండె నంత నది యె ఱింగి శుక్రుం డిట్లనియె. 544

క. నామాట ద్రోచి దానవ, భామను బొందితివి ధరణిపాలక తగవే
యేమాట యేది రూపము, కామునకులకు లోలుపులకుఁ గలవే నిజముల్. 545

వ. అని పలికి నిన్ను వనితాజన హేయం బయినముడిమి వొందెదు మని శపియించిన యయాతి యిట్లనియె. 556

క. మామా నాపైఁ గోపము, మామా నీపుత్రియందు మానవు నాకుం
గామోపభోగవాంఛలు, ప్రేమ రమియించి ముదిమిఁ బిదపం దాల్తున్. 547

వ. అని పలికి యనుజ్ఞగొని దేవయానిం దోడ్కొని పురంబునకుం జని పెద్దకొడు కగుయదువుం బిలిచి యయాతి యిట్లనియె. 548

ఖా. నీతల్లిం గనినట్టిశుక్రవలన నేఁ డీజరం బొందితిన్
నాతండ్రి యదునామధేయ తనయా నావృద్ధతం దాల్పవే
నీతారుణ్యము నాకు నీవె తనివో నిం డారఁ గొన్నాళ్లు నేఁ
జేతోజాతసుఖంబులం దిరిగెదన్ శృంగారినై పుత్రకా. 549

వ. అనిన విని తండ్రికి యదుం డిట్లనియె. 550

ఖా. కాంతాహేయము దుర్వికారము దురాకండూతిమిశ్రంబు హృ
చ్చింతామూలము ఫీనసాన్వితము ప్రస్వేదవ్రణాకంపన
శ్రాంతిస్ఫోటకయుక్త మిమ్ముదిమి వాంఛం దాల్చి నానాసుఖో
పాంతం బైనవయోనిధాన మిది యయ్యా తేర యీ వచ్చునే 551

వ. అని యదుం డొడం బడ కున్న యయాతి దుర్వసుద్రుహ్యాదుల నడిగిన వారును యదువు వలికినట్ల పలికినఁ గడగొట్టుకొమారుం డైనపూరువున కిట్లనియె. 552

ఉ. పిన్నవు గాని నీవు కడుఁ బెద్దవు బుద్ధులయందు రమ్ము నా
యన్న మదాజ్ఞ దాఁటువుగ దన్న వినీతుఁడ వన్న నీవు నీ
యన్నలు సెప్పినట్లు పరిహారము సెప్పకు మన్న నాజరన్
మన్ననఁ దాల్చి నీతరుణిమం బొనఁగూర్పుము నాకుఁ బుత్రకా. 553

వ. అనిన విని గురుభక్తిగుణాధారుం డయిన పూరుం డిట్లనియె. 554

ఖా. అయ్యా నన్నిటు వేఁడ నేల భవదీయాజ్ఞాసముల్లంఘనం
బయ్యుండం బరిహారముఁ గొడువ నే నన్యాయినేనీజరన్

నెయ్యం బొప్పఁగఁ దాల్చి నాతరుణిరూ నీ కిచ్చెదం బంపినం
గయ్యం బాడెడిపుత్రకుండు క్రిమిసంకాశుండు గా కుండునే. 555
556
వ. అదియునుం గాక.
క. మునివృత్తి డయ్యే నేటికి, జనపాలక సుగతిఁ గోరుసత్పురుషులకుం
దనుఁ గన్నతండ్రి నెప్పిన, పని సేసిన సుగతి గొంగుపసిఁడియ కాదే. 557
క. పనుపక చేయుదు రధికులు, పనిచిన మధ్యములు వొందఁపఱుతురు తండ్రుల్
పని చెప్పి కోరి పనిచిన, ననిశము మాతాదుపుత్రు లధములు దండ్రి. 558
వ. అని పలికి పూరుండు ముదిమి నేకొని తనలేతప్రాయంబు యయాతి కిచ్చి
నయ్యయాతియుం దరుణుండై. 559
శా. ఏ డౌద్వీపము లేదువాడలు గ సర్వేలాతలం బెల్లఁ బె
న్నీడై పోఁడి గ నేలుచుం బ్రజల నన్వేషించి రక్షించుచుం
దోడఁ భార్గవి రా మనోజసుఖసంతోషంబులం దేలుచుం
గ్రీడించెఁ నియతేంద్రియుం డగుచు నాక్రీడాతిరేకంబులన్. 560
క. మర్త్యంబుల నతిసాధ్వీ, ధర్త్యంబుల దేవయాని దనప్రాణేశుఁ
నర్త్యముల మనోవాక్తను, కర్త్యంబుల నొండు లేక కడు మెప్పించెన్. 561
శా. ఆకాశంబున మేఘబృందము ఘనం బై సన్న మై దీర్ఘ మై
యేకం బై బహురూప మై యడఁగున ట్లేదేవుగర్భంబులో
లోకశ్రేణి జనించుచుఁ మెలఁగుచుఁ లోపించు నాదేవు సు
శ్రీకాంతుఁ హరిఁ గూర్చి యాగములు నేసెఁ నాహుషుం డిమ్ములన్. 562
563
వ. మఱియు.
మ. చెలికాండ్రం గరులఁ రథమ్ముల భటశ్రేణిం దురంగంబులం
గలలోఁ గన్నధనావళిఁ సమముల్ం గాఁ జూచుచుఁ భార్యతోఁ
బలువే లేండ్లు మనోజభోగలహరీపర్యాప్తుఁ డై తేలియుఁ
బలుతృష్ణం గడఁ గాన కెంతయు మహాబంధంబులఁ స్రుక్కుచున్. 564
వ. ఒక్కదినంబున నాత్మజ్ఞానంబునం జేసి కాంతానిమిత్తంబున మోసపోవుట
యెఱింగి యయాతి యతివిషాదంబు నొంది దేవయాని కిట్లనియె. 565

యయాతి దేవయానికి బస్తోపాఖ్యాన మనెడివ్యాజంబున స్వవృత్తాంతంబు దెలుపుట

క. మనచారిత్రమువంటిది, వినుమితిహాసంబు గలదు వృద్ధజనములుఁ
మునులును మెత్తురు నీవును, మనమున నంగీకరింపు మంజులవాణీ. 566
567
వ. అది యెట్టి దనిన.
సీ. అజ మొకం డడవిలో నరుగుచుఁ దాఁ గర్త్మఫలమున నూతిలోపలికి జాఱి
లోఁగెడిచాగి నాలోకించి కామి యై కొమ్మున దరిఁ గొంత గూలఁ ద్రోచి
వెడలింప నచ్చాగి విభునిఁ గాఁ గోరిన నగుఁ గాక యని తాను నదియుఁ దిరుగ

నెన్ని యేనిని దన్ను నెంత కామించిన నన్నిటికిని భర్త గ్రై తనర్చి
తే. వాని నేప్రొద్దు రతులకు వశలఁ జేసి, సొరిది గ్రీడించి క్రీడించి చొక్కి చొక్కి
కాముఁ డనియెడుదుస్సహగ్రహాముకతనఁ, జిత్త మేమఱి మత్తిల్లి చెల్లఁ జిక్కి
క. వెడవిలుతుకేళిఁ జిగురా, కడిదపుప్రేటునకు లోఁగి యతిమోహితుఁ డై
విడువక సతులం దగిలెడు, జడునకు నెక్కఁడివి బుద్ధిచాతుర్యంబుల్. 569
వ. అంత నచ్ఛాగంబు దనపిదపం దగిలినచ్ఛాగీనివహంబులోపలం జూడ నొప్పెడి
ఛాగియందుఁ దగిలి క్రీడింపం గని మూతిలోపలం బడి వెలువడినచ్ఛాగి తనపతి
వలనినెయ్యంబు లే కుండుటకు విన్న నై తనమనంబున. 570
క. పలికినపలుకులు వలుకఁడు, కలయుక నవకాంతఁ జూచి కడుసంచలుఁ డై
నిలిచినచోటఁ నిలువఁడు, నిలు వెల్లను గల్ల కామి నిజమరి గలఁడే. 571
వ. అని పలికి విడిచి చనిన నయ్యజవల్లభుండు సురతపరతంత్రుం డై మిసి మిసి యను
శబ్దంబుసేయుచుఁ దచ్ఛాగివెంటం జని యెడంబఱుపం జాల కుండె నంత దానికిఁ
గర్త యైనబ్రాహ్మణుండు రోషంబున రతిసమర్థంబు గా కుండ నల్లాడు చుండ
ఛాగవృషణంబులు ద్రెంచివేసిన నచ్ఛాగంబు గ్రిందఁబడి వేడుకొనినఁ బ్రయో
జనంబు వొడగని యోగవిదుండుగావున బ్రాహ్మణోత్తముండు గ్రమ్మఱి నయ్యజ
వృషణంబులు సంధించిన. 572
క. వృషణములు మరలఁ గలిగిన, సుషముండై ఛాగవిభుఁడు సుందరితోడన్
విషయసుఖంబులఁ బొందుచుఁ, దృషతుదిఁగనఁడయ్యెఁ బెక్కుదివసములయ్యున్.
వ. అని యివ్విధంబున యయాతి దేవయానికి నిజవృత్తాంతంబు గథారూపంబున
నెఱిఁగించి యి ట్లనియె. 574
మ. అబలా నీనిబిడాతిదుర్జయసలజ్జాపాంగభల్లంబులం
బ్రబలం బైనమనంబు భగ్నముగ నాప్రావీణ్యముం గోలుపో
యి బలిష్ఠుం డగుకాముబారిఁ బడి నే నెట్లోర్తునే బండిక
త్తెబడిం బాపపుఁదృష్ణ యిప్పు డకటా దీర్ఘాకృతిన్ రొప్పెడిన్. 575
క. అదలదు ప్రాణము లదలినఁ, గదలదు సర్వాంగకములుఁ గదలుచు నుండన్
వదలదు బిగువులు వదలినఁ, దుదిలే దీతృష్ణ దీనిఁ ద్రుంపఁగ వలయున్. 576
క. వె యేయ్యం డ్లయ్యెను నీతోఁ, గ్రయ్యంబడి యున్నవాఁడ గామసుఖములం
గ్రయ్య న్ దొకయించు కైన, న్డయ్యన కొన లిడియెఁ దృష్ణ నవపద్మముఖీ. 577
క. ముదిసెను దంతావళియును, ముదిసెను గేశములు దనువు ముదిసెం దనకున్
ముదియ నివి రెండు సిక్కెను, బ్రదికెడితీపియును విషయపిపాస్పృహయున్.
క. కడ లే దాశాలతకుం, గడఁ జూడఁగఁ గాన రాదు కడఁ గని రేనిన్
గడుముదమున సంసారము, గడఁ గందురు తత్త్వవిదులు గమలదళాక్షీ. 579
క. మండనహాటకపశువే, దండాశ్వవధూదుకూలథాన్యాదులు పె

క్కండియు నాశాపాశము, ఖండింపఁగ లేవు మఱియుఁ గడమయ చుమ్మీ. 580

క. కామోపభోగసుఖములు, వేమాఱును బురుషుఁ డనుభవించుచు నున్నం
గామంబు శాంతిఁ బొందదు, భూమధ్వజుఁ డాజ్యవృష్టిఁ ద్రుంగుడువడునే. 581

ఆ. అక్క తల్లి చెల్లె లాత్మజ యొక్కిన, పాను పెక్కుఁ జనదు పద్మనయన
పరమయోగి కైన బలిమిని నింద్రియ, గ్రామ మధికపీడఁ గలుగఁ జేయు. 582

క. వెంగలివి త్తయి తిరుగుచుఁ, గంగారై చెడక ముక్తిఁ గాంక్షించునతం
డంగనలతోడ విహువని, సంగడములు వదల వలయు జలజాతముఖీ 583

వ. ఆది గావున నేఁడు మొదలు తృష్ణాఖండనంబు సేసి నిర్విషయుండ నయి యహంకారంబు విడిచి మృగంబులం గలసి వనంబున సంచరించెదఁ బరబ్రహ్మం బునందుఁ జిత్తంబు సేర్చెద బ్రహ్మిష్ఠ మనుష్యులకు నాశానివారిణి యగు టంజేసి యే నందుఁ దత్పరుండ నై యాహారనిద్రాదియోగంబులం బరిహరించెద నాత్మవిదుండై సంసారనాశంబులఁ దలంచినవాఁడె విద్వాంసుం డని పలికి పూరునియాయువనం బతని కిచ్చి ముదివి దాను గైకొని విగతలోభుం డై నిజభుజశక్తిపాలితంబగుభూమండలంబు విభాగించి బ్రహ్మ్యునకుఁ బూర్వభాగంబును యదువునకు దక్షిణభాగంబును దుర్వసువసకుఁ బశ్చిమదిగ్భాగంబును ననువునకు నుత్తరదిగ్భాగంబును సంరక్షింపుం డని యిచ్చి వారలసమక్షంబున. 584

క. నాలుగుచెఱఁగులనేలయుఁ, బాలింపుం డనుచు నగ్రభవులను బంచెన్
భూలోక మేలు మనుచును, బాలారోకదారుఁ బూరుఁ బట్టము గట్టెన్. 585

వ. ఇట్లు పూరునిఁ రాజ్యం బిచ్చి పెక్కువర్షంబులందు ననుభూతంబు లయిన యింద్రియసుఖంబులు విసర్జించి. 586

క. మిక్కిలిసుజ్ఞానంబునఁ, జక్కగఁ దెగ నడిచి వైరిషడ్వర్గంబుల్
పెక్కులు వచ్చినవిహగము, గ్రక్కున నీడంబు విడుచుకరణి నుదితుఁ డై. 587

క. కరుణికోత్తముఁ డగుహరి, కారుణ్యముకతన నతఁడు ఘనుఁడై గెలిచెం
గ్రూరము లగువిషయంబుల, నూరక గెలువంగ శక్తుఁ డొక్కఁడు గలఁడే. 588

వ. మఱియు నిర్మూలితసంగుం డై సత్త్వరజస్తమోగుణంబుల దిగనాడి నిర్మలం బయి పరమం బయినవాసుదేవాభిధానబ్రహ్మంబునందు యయాతిభూపాలుండు స్వతస్సిద్ధ యయినభాగవతగతిం జెందె నంత. 589

సీ. ప్రాణేశుఁ డాడినపలుకులు నగవులు గాఁ జూడ కంతరంగమున నిలిపి
పథికు లై పోవుచుఁ బానీయశాలలఁ జల్లగా సుండెడిజనులయట్ల
సంసారమునఁ గర్మసంబంధులై వచ్చి యాలుబిడ్డలు మగం డనుచుఁ గూడి
యుండుట గాని సంయోగంబు నిత్యంబు గా దీశమాయాప్రకల్పితంబు

తే. దీని విడుచుట దగ వని తెగువ మెజసి, నిద్ర సాలించి మేలొక్కన్న నేర్పుసాలఁ
గలిగి భార్గవి సర్వసంగముల విడిచి, హరిపరాధీన యై ముక్తి కరిగె నధిప. 590

వ. అని యిట్లు యయాతిచరితంబు సెప్పి భగవంతుండును సర్వభూతనివాసుం డును శాంతుండును వేదమయుండును నైనవాసుదేవునికి నమస్కరించెద నని శుకుం డిట్లనియె. 591

క. భారత నీవు జనించిన, పూరునివంశంబునంకుఁ బుట్టినవారిం
జారుయశోలంకారులఁ, ధీరుల వినిపింతు నధికతేజోధనులన్. 592

వ. పూరునకు జనమేజయుండు జనమేజయునకుఁ బ్రాచిన్వాంసుండు నాప్రాచిన్వాం సునకుఁ బ్రవిరోధనమన్యువు నతనికిఁ జారువుఁ బుట్టి రాచారువునకు సుద్యువు సుద్యువునకు బహుగతుండును బహుగతునకు శర్యాతియు శర్యాతికి సం యాతియు సంయాతికి రౌద్రాశ్వుండును రౌద్రాశ్వునకు ఘృతాచి యను నచ్చరలేమయందు ఋతేపుఁ గక్షేపుఁ స్థలేపుఁ గృతేపు జలేపు సన్న తేపు ధర్తేపు సత్యేపు వ్రతేపు వనేపు ననువారు జగదాత్మభూతుం డైనప్రాణునకు నింద్రియంబులచందంబునఁ బదుగురు గొడుకులు జన్మించి రందు ఋతేపువునకు నంతిసారుండును నంతిసారునకు సుమతియు ధ్రువుండు నప్రతి రథుండు నన మువ్వురు పుట్టి రందు నప్రతిరథునికిఁ గణ్వుండును గణ్వునికి మే ధాతిథియు నతనికిఁ బ్రస్కాండుండు మొద లగుబ్రాహ్మణులును జన్మించి రా సుమతికి భైభ్యుండు పుట్టె భైభ్యునకు దుష్యంతుండు పుట్టె 593

క. పారావారపరీతో, దారధరాభారదక్షదక్షిణహస్త
శ్రీ రాజిల్లఁగ నొకనాఁ, డారాజేంద్రుఁడు వేటయం దభిరతుఁ డై. 594

క. గండకకంఠీరవభే, రుండశశవ్యాళకోలరోహిషరురువే
దండవ్యాఘ్రిమృగాదన, చండశరభశల్యభల్లచమరాటవులన్. 595

క. చప్పుడు సేయుచు మృగముల, రొప్పుచు నీరములయందు రోయుచు వలలం
ద్రిప్పుకొని పడఁగఁ బోవుచుఁ, దప్పక ప్రేయుచును వేటతమకిం బొప్పన్. 596

క. మృగయూథంబులవెంటను, మృగలాంఛనసన్నిభుండు మృగయాతురుఁ డై
మృగయులుగొందఱుగొలువఁగ, మృగరాజపరాక్రమంబు మెఱయఁగవచ్చెన్.

వ. ఇట్లు వచ్చివచ్చి భైవయోగంబునఁ గణ్వమహామునితపోవనంబు సేరం జని.

సీ. ఉరుతరశ్రాంతాహియుగళంబులకుఁ బింఛముల విసరెడికేకి ముఖ్యములను
గరుణతోమదయుక్తకలభంబులకు మేత లిడుచు ముద్దాడుమృగేంద్రములను
ఘనమృగాదనములు గాపు గా లేళ్లతో రతులు సాగించుసారంగములను
ననుపుగా హోమధేనువులకంఠంబులు దువ్వుచు నాడుశార్ఙ్గాలములను

తే. దార కలహించు నందురుదంపతులకు, మైత్రి నంకించుమార్జాలమల్లములను
మతిని జాతివైరంబులు మాని యిట్లు, గలసిక్రీడించు మృగములఁగాంచెనతఁడు.

క. ఇత్తెఱఁగున మృగజాతుల, పొత్తులు మే మెఱుఁగ మనుచు భూవల్లభుఁడుం
జిత్తములోపల నాముని, సత్తము సద్వృత్తమునకు సంతసపడుచున్. 600

క. హల్లకబిసరుహసరసీ, కల్లోలోత్పల్లయూథికాగిరిమల్లీ
మల్లీమరువకకురువక, సల్లలితానిలమువలన సంతుష్టుం డై. 601

వ. దుష్యంతుండు వచ్చునవసరంబున. 602

క. ఇందింది రాతిసుందరి, యిందిందిరచికుర యున్న దిందింద శుభం
బిం దిందువంశ యనుక్రియ, నిందీవరపీథి మోసె నిందిందిరముల్. 603

క. మాకందర్పునిశరములు, మాకందము లగుటఁజేసి మాకందంబుల్
మాకందము లనుకైవడి, మాకందాగ్రములఁ బికసమాజము లులిసెన్. 604

వ. అంత. 605

క. ఇం దున్న కణ్వమునికిని, వందన మొనరించి తిరిగి వచ్చెద ననుచుం
బొందుగ ననుచరులను దా, నందఱి నందంద నిలిపి యటఁ జని మ్రొలన్. 606

శా. ఆకణ్వాశ్రమమందు నీరజనివాసాంతప్రదేశంబులఁ
మాకందంబులనీడఁ గల్పలతికామధ్యంబులఁ మంజురం
భాకాండాంచితశాలలోఁ గుసుమసంపన్నస్థలిం జూచె నా
భూకాంతుండు శకుంతలఁ నవనటద్భూపర్యటత్కుంతలన్. 607

క. దట్టపుఁదుమ్మును మీఁదికి, మిట్టించినచన్నుఁగవయు మిఱుమిఱుచూడ్కుల్
నట్టాడునడుముఁ దేనియ, లుట్టెడుమోవియును మనము నూరింపంగన్. 608

వ. అంత నారాజకుమారుం డలరుటమ్ములవిలుకానివెడవింట ఘుణఘుణాయమాన
లయి మ్రోయుఘుంటలకుం బంటించి తనమనంబున. 609

శా. వన్యాహారములఁ జితేంద్రియత నావాసించునాకణ్వుఁ డీ
కన్యారత్నము నేగతిం గనియెడిం గా దీకురంగాక్షి రా
జన్యాపత్యము గాఁగ నోపు నభిలాషం బయ్యెఁ గా దేని నే
యన్యాయక్రియలందుఁ బౌరవుల కెం దాశించునే చిత్తముల్. 610

క. అడిగిన నృపసుతఁ గా నని, నొడివెడినో యిది మనంబు నొవ్వ నని విభుం
డుడురాజవదన నడుగక, తడుఁబడ యొకకొంత ప్రొద్దు దడఁబడఁ జొచ్చెన్. 611

వ. మఱియు నెట్టకేలకుఁ దనచిత్తసంచారంబు సత్యంబు గాఁదలంచి యిట్లనియె.

మ: అనివార్యప్రభ మున్న మేనకయు విశ్వామిత్రభూభర్తయుం
గని రామేనక డించి పోయె నడవిం గణ్వుండు న న్నింత గా
మనిచెఁ సర్వము నామునీంద్రుఁ డెఱుఁగుఁ మద్భాగధేయంబునఁ
నినుఁ గంటిం బిదపం గృతార్థ నగుచుఁ నేఁ డీవనాంతంబునన్. 617

క. నీవారము ప్రజ లేమును, నీవారము పూజగొనుము నిలువుము నీవుఁ
నీవారును మాయిటను, నీవారాన్నంబు గొనుఁడు నేఁడు సరేంద్రా. 618

వ. అని పలికిన దుష్యంతుండు మెచ్చి మచ్చికంటియిచ్చ యెఱింగి యిట్లనియె. 619

ఆ. రాజతనయ వగుదు రాజీవదళనేత్ర, మాట నిజము లోని మాట లేదు
తనకు సదృశుఁ డయినతరుణునిఁ గైకొంట, రాజసుతకుఁ దగవు రాజవదన. 620

వ. అని మఱియు: దియ్యనినెయ్యంపుంబలుకులవలన నయ్యువిద నియ్యకొలిపి. 621

క. బంధురయశుఁడు జగన్నుత, సంధుఁడు దుష్యంతుఁ డుచితసమయజ్ఞుం డై
గంధగజగమన నప్పుడు, గాంధర్వవిధిఁ వరించె గహనాంతమునన్. 622

భరతునిచరిత్రము.

వ. ఇవ్విధంబున నమోఘవీర్యుం డగునారాచపట్టి దపసిరాచూలికిఁ జూలు నిలిపి
మఱునాఁడు తనవీటికిం జనియె నయ్యంతియుం గొంతకాలంబునకుఁ గొడుకుం
గనినఁ గణ్వమునీంద్రుం డారాచపట్టికి జాతకర్మాదిమంగళాచారంబు లొనర్చె
నాడింభకుండును దినదినంబునకు బాలచంద్రుండునుం బోలె నెదుగుచు. 623

క. కుంఠితుఁడు గాక వాఁ డు,త్కంఠం దనపిన్న నాఁడె కణ్వవనచర
త్కఠోరవముఖ్యంబుల, కంఠములం బట్టి యడుచుఁ గట్టుక విడుచున్. 624

వ. అంత నాకణ్వమునీంద్రుండు బాలకుం జూచి శకుంతల కిట్లనియె. 625

ఉ. పట్టపురాజు నీమగఁడు పాఁపడు నన్నిట నెక్కఁ డంతకుం
బట్టపుదేవి వై గఱువబాగున నుండక పాఱువారితో
గట్టువనంబులో నవయఁ గాఁ బని లేదిటఁ దగ్గి పోఁ గదే
పుట్టినయిండ్ల మానినులు పోరచి గా ననిశంబు నుందురే. 626

వ. అనిన నియ్యకొని. 627

క. ఆపిన్నవాని నతుల, వ్యాపారు నుదారు వైష్ణవాంశోద్భవుసిం
జూపెద నంచు శకుంతల, భూపాలునికడకు వచ్చెఁ బుత్రునిఁ గొనుచున్. 628

వ. వచ్చి దుష్యంతుం డున్నసభామండపంబునకుం జని నిలిచి యున్నయెడ. 629

మ. వలకేలఁ గురుచక్రరేఖయుఁ బఱపద్వంద్వంబునం బద్మరే
ఖలు నొ ప్పారఁగ నందు వచ్చినరమాకాంతుండు నాఁ గాంతి న
గ్గల మై యున్నకుమారు మారసదృశాకారుఁ విలోకించి తాఁ
బలుకం డయ్యె విభుం డెఱింగి సతి విభ్రాంతాత్మ యై వందురన్. 630

వ. ఆసరుయంబున. 631

మ. అదె నీవల్లభ వాఁడు నీసుతుఁడు భార్యాపుత్రులం బౌత్రులఁ
బదలం గా దలనాటికిఁ గ్నావనికావై వాహికారంభముల్
మది నూహింపు శకుంతలావచనముల్ మాన్యంబుగా భూవరేం
ద్ర దయం జేకొను మంచు మ్రొ్రాసెను వియద్వాణీవధూవాక్యముల్. 632

వ. ఇ ట్లశరీరవాణి సర్వభూతంబులకుఁ దేటపడ భరింపు మని పలికిన నాకుమారుండు భరతుం డయ్యె నంత నా రాజు రాజవదన నంగీకరించి తనూభవుం జేకొని కొంత కాలంబు రాజ్యంబు సేసి పరలోకంబునకుం జనియెఁ దదనంతరంబ. 633

క. రెండవహారిక్రియ ధరణీ, మండలభారంబు నిజసమంచితబాహా
దండమున నిలిపి తనకును, భండనమున నెదురు లేక భరతుం డొప్పెన్. 634

వ. మఱియు నాదౌష్యంతి యమునాతటంబున దీర్ఘతపుండు పురోహితుండు నా డెబ్బదియొనిమిదియును గంగాతీరంబున నేబదియయిదును నిట్లు నూటమఁప్పది మూఁడశ్వమేధయాగంబులు సదక్షిణంబులుగా నొనర్చి దేవేంద్రవిభవంబున నతిశయించి పదుమూఁడువేలు నెనుబదినాలుగుకదుపుధేనువులు గలయది ద్వంద్వం బనం బరఁగు నట్టివేయిద్వంద్వంబులపాఁడిమొదవులఁ గ్రేపులతోడ నలంకారసహితలం జేసి వేవురు బ్రాహ్మణుల కిచ్చి మష్కారతీర్థకూలంబున విప్రముఖ్యులకుఁ గనకభూషణశోభితంబు లయి భవళదంతంబులు గలనల్లని యేనుంగులం బదునాలుగులక్షల నొసంగె దిగ్విజయకాలంబున శకశబర బర్బరకషకిరాతకహూణమ్లేచ్ఛదేశంబులరాజులఁ బీచం బడంచి రసాతలంబున రాక్షసకారాగృహంబులం దున్న వేల్పులగరితలం బెక్కండ్ర విడిపించి తెచ్చి వారలవల్లభులం గూర్చుఁ ద్రిపురదానవుల జయించి నిర్జరుల నిజమందిరంబుల నునిచె నతనిరాజ్యంబున గగనధరణీతలంబులు ప్రజలు గోరినకోరిక లిచ్చుచుండె నివ్విధంబున. 635

ఆ. సత్యచరితమందుఁ జలమందు బలమందు, భాగ్యమందు లోకపతులకంటె
నెక్కు డైనపేర్మి నిరువదియేడువే, లేండ్లు ధరణి భరతుఁ డేలె నధిప. 636

క. అర్థపతికంటెఁ గలిమిఁ గృతార్థుం డై యతులశౌర్య మలవడియు నతం
డర్థములను బ్రాణములను, వ్యర్థము లని తలఁచి శాంతుఁ డయ్యె నరేంద్రా. 637

క. భరతునిభార్యలు నువ్వురు, వరుసం బుత్రకులఁ గాంచి వల్లభుతోడ
సరి గా రని తోడ్తోడను, శిరములు దును మాడి రాత్మశిశువుల నధిపా. 638

వ. ఇట్లు విదర్భరాజపుత్రికలు శిశువులం జంపిన భరతుం డపుత్రకుం డై మరుత్స్తోమం బనుయాగంబు పుత్రార్థి యై చేసి దేవతల మెప్పించె నయ్యవసరంబున.

సీ. అన్న యిల్లాలిఁ జూలాలిని మమతాఖ్యఁ జూచి బృహస్పతి సురతమునకుఁ
దొరఁగొని పైపడ్డఁ దొల్లి గర్భంబున నున్న బాలుఁడు భయం బొదవి వలదు
తగ దని మొఱసేయఁ దమకంబుతో వాని సంధుండ వగు మన్న నలిగి వాఁడు

యోనిలోపలివీర్య మూడఁ దన్నిన నేలఁ బడి బిడ్డఁ డై యున్నఁ బాయలేక
ఆ. నితని పెంపు కొడుకు లిరువురుజన్మించి, రనుచు వెలయఁజేయు మనిన మమతఁ
బెంపఁ జాల నీవ పెంపు భరింపు మీ, ద్వాజు ననుచుఁ జనియె దాని విడిచి. 640
వ. ఇ ట్లుచథ్యునిభార్య యగుమమతయు బృహస్పతియు శిశువుం గని ద్వాజుండైన వీని నీవ నీవ భరింపు మని వదినెమఱందులు దమలో నొండొరువులం బలికినకార ణంబున వాఁడు భరద్వాజుం డయ్యె గర్భస్థుం డైనవాఁడు బృహస్పతిశాపంబున దీర్ఘతముం డయ్యె నంత నాబృహస్పతియు మమతయు నుదయించినవాని విడిచి నిజేచ్ఛం జనిన మరుత్తులు వానిం బోషించి పుత్రార్థి యయినభరతున కిచ్చిరి భరతుండు వానిం జేకొనియె వితథం బైనభరతవంశంబునకు నాభరద్వాజుండు వంశకర్త యగుటం జేసి వితథుం డనంబరఁగె నావితథునికి మన్యువు మన్యువునకు బృహత్క్షత్ర జయ మహావీర్య నర గర్గు లనువారేవురు సంభవించి రందు నరు నికి సంకృతి సంకృతికి గురుండు రంతిదేవుం డన నిరువురు జన్మించి రందు. 641

రంతిదేవుని చరిత్రము

సీ. రాజవంశోత్తము రంతిదేవునికీర్తి యేల చెప్పఁగ వినుమిందు నందు
నారాజు దనసంచితార్థంబు లన్నియు నెడపక దీనుల కిచ్చి యిచ్చి
సకుటుంబుఁ డై ధైర్యసంయుతుం డై వేద యై కూడు నీరు లే కథమవృత్తి
నెండేని నలువదియైనిమిదివసముల్ చరియింప నొకదివసంబు రేపు
ఆ. నెయ్యి పాయసంబు నీరును గలిగిన, బహుకుటుంబభారభయముతోడ
నలసి నీరువట్టు నాఁకలియును మిక్క, లొదవఁ జూచి కుడువ నుత్సహించె. 642
వ. అయ్యవసరంబున. 643
సీ. అతిథిభూసురుఁ డొక్కఁ డాహార మడిగినఁ గడపక ప్రియముతో గారవించి
హరిసమర్పణ మంచు నన్నంబులో సగ మిచ్చిన భుజియించి యేఁగె నాతఁ
డంతలో నొకశూద్రుఁ డశనార్థి యై వచ్చి పొడసూప లే దనఁ బోక తనకు
నున్నయన్నములోన నొకభాగ మిచ్చిన సంతుష్టుఁ డై వాఁడు సనిన వెనుక
ఆ. కుక్కగమియుఁ దాను నొక్కఁ డేతేర నా, యన్న శేష మిచ్చి సన్నయంబు
లాడి మ్రొక్కి పంప నోడక చండాలుఁ, డొక్కఁ డరుగుదెంచి చక్క నిలిచి.
క. హీనుఁడఁ జండాలుండను, మానవకులనాథ దప్పి మానదు నవలం
బో నేర నీకుఁ జిక్కిన, పానీయము నాకుఁ బోసి బ్రదికింపఁగ దే. 645
వ. అనిన వానిదీనాలాపంబులకుఁ గరుణించి రా జి ట్లనియె. 646
ఉ. అన్నము లేదు కొన్నిమధురాంబువు లున్నవి త్రావుమన్న రా
వన్న శరీరధారులకు నాపద వచ్చిన వారియాపదల్
గ్రన్నన మాన్పి వారికి సుఖంబులు సేయుటకన్న నొండుమే
లున్నదె నాకు దిక్కు పురుషోత్తముఁ డొక్కఁడ చుమ్ము పుల్కసా. 647

వ. అని పలికి. 648

మ. బలవంతం బగునీరువట్టున నిజప్రాణాంత మై యున్న చో
నలయం డేమియు వీనిహృజ్జ్వరము నాయాసంబు ఖేదంబు నా
జలదానంబున నేఁడు మాను ననుచున్ సర్వేశ్వరాధీనుఁడై
జలముం బోసెను రంతిదేవుఁడు దయం జండాలపాత్రంబునన్. 649

వ. తదనంతరంబ బ్రహ్మాదిదేవతలు సంతోషించి రంతిదేవునికి మేలు సేయం దలంచి నిజాకారంబులతో ముందట నిలువంబడి యారాజధైర్యపరీక్షార్థంబు దమ చేసినవృషలాదిరూపంబు లగువిష్ణుమాయ నెఱింగించిన నానరేంద్రుం డంద 650
ఱకు నమస్కరించి.

క. వారల నేమియు నడుగక, నారాయణభక్తి దనమనంబున వెలుఁగన్
ధీరుం డాతఁడు మాయా, పారజ్ఞుం డగుచుఁ బరమపదముం బొందెన్. 651

క. ఆరాజర్షిని గొలిచిన, వారెల్లఁ దదీయయోగవైభవమున శ్రీ
నారాయణచింతను లై, చేరిరి యోగీశు లగుచు సిద్ధపదంబున్. 652

వ. ఇట్లు రంతిదేవుండు విజ్ఞానగర్భిణి యగుభక్తివలనఁ బరమపదంబునకుం జనియె నంత గర్గునకు శిని జన్మించె శినికి గార్గ్యుండు గలిగె నాతనినుండి బ్రాహ్మణకులం బయ్యె మహావీర్యునికి నురుక్షయుండును నురుక్షయునకుఁ ద్ర్యారుణియుఁ గవియుఁ బుష్కరారుణియు ననుమువ్వురు సంభవించిరి వారును బ్రాహ్మణు లయి చనిరి బ్రహ్మక్షత్రునికి సుహోత్రుండు సుహోత్రునకు హస్తియు జన్మించి రాహస్తి దనపేర హస్తినాపురంబు నిర్మించె నాహస్తికి నజమీఢుండును ద్విమీఢుండును బురుమీఢుండును నన మువ్వురు జనియించి రందజమీఢునివంశంబునం బ్రియమేధాదులు గొందఱు వుట్టి బ్రాహ్మణు లయి చని రయ్యజమీఢునికి బృహదిషుఁడు నతనిపుత్రుండు బృహద్ధనువు నతనికి బృహత్కాయుండు నతనికి జయద్రథుండు నతనికి విశ్వజిత్తు విశ్వజిత్తునకు సేనజిత్తు సేనజిత్తునకు రుచిరాశ్వుండు దృఢహానుండుఁ గాశ్యుండు వత్సుండు నన నలుగురు జనించి రందు రుచిరాశ్వునకుఁ బ్రాజ్ఞుండును నతనికిఁ బృథుసేనుండును బృథుసేనునికిఁ బారుండును వానికి నీపుండును నీపునికి నూర్వురుగొడుకులును బుట్టిరి మఱియును. 653

ఆ. శుకునికూఁతు రై నసుందరి సత్కృతిఁ, బొంది వేడ్క నీపభూవిభుండు
విమలయోగవిత్తు విజ్ఞానదీపితో, దారచిత్తు బ్రహ్మదత్తుఁ గనియె. 654

వ. ఆబ్రహ్మదత్తుండు జైగిషవ్యోపదేశంబున యోగతంత్రంబునం జేసి గోదేవి యను భార్యవలన విష్వక్సేనుం డనుకుమారునిం గనియె విష్వక్సేనునకు నుదక్సేనుండు నుదక్సేనునకు భల్లాదుండు వీరలు బార్హదిషవు లనురాజు లై రి ద్విమీఢునకు యమీనరుండు యమీనరునికిఁ గృతిమంతుండు గృతిమంతునికి సత్యధృతి

సత్యధృతికి ధృష్ణనేమి దృష్ణనేమికి సుపార్శ్వకృత్తు సుపార్శ్వకృత్తునకు సుపార్శ్వుండు సుపార్శ్వునకు సుమతి సుమతికి సన్నతిమంతుండు సన్నతిమంతునకు కృతి యనువాఁడు హిరణ్యనాభునివలన యోగమార్గం బెఱింగి శోకమోహంబులు విడిచి తూర్పుదేశంబున సామసంహిత పఠియించె నతనికి నుగ్రాయుధుండు నుగ్రాయుధునకు క్షేమ్యుండు క్షేమ్యునకు సువీరుండు సువీరునకుఁ బురంజయుండుఁ బురంజయునకు బహురథుండును జన్మించిరి హస్తికొడుకు పురుమీఢునికి సంతతి లే దయ్యె నయ్యజమీఢునికి నళిని యనుభార్యయందు నీలుండు నీలునికి శాంతియు శాంతికి సుశాంతియు సుశాంతికిఁ బురుజుండుఁ బురుజునికి నర్కుండు నర్కునికి భర్మ్యాశ్వుండు భర్మ్యాశ్వునకు ముద్గల యవీనర బృహదిషు కాంపిల్య సృంజయు లనువా రేవురుం బుట్టిరి. 655

క. మించినభర్మ్యాశ్వుఁడు సుత, పంచకమును జూచి విషయపంచకమును వ
ర్జించితిఁ దల మని పల్కినఁ, బొంచాలురు నాఁగ సుతులు పరఁగిరి ధరణిన్. 656

వ. అంత ముద్గలునినుండి బ్రాహ్మణకులం బై ముద్గలగోత్రంబు నా నెగడె భర్మ్యాశ్వపుత్త్రుం డైనయామముద్గలునికి దివోదాసుండు నహల్య యనుకన్యకయునుం బుట్టి రాయహల్యయందు గౌతమునికి శతానందుండు వుట్టె శతానందునికి ధనుర్వేదవిశారదుం డయినసత్యధృతి వుట్టె నతం డొకనాఁడు వనంబున నూర్వశిం గనిన నతనికి రేతఃపాతం బై తద్వీర్యంబు శరస్తంబంబునం బడి మిథునంబయ్యె నాసమయంబున. 657

క. చపలరతి శంతనుం డను, నృపవరుఁ డడవికిని వేఁటనేపమునఁ జనుచుం
గృపతోశిశుయుగమున్ గని,కృపియుఁగృపుండనుచుఁ దెచ్చిగృహమునఁ బెంచెన్.

వ. ఆకృపి ద్రోణునకు భార్య యయ్యె దివోదాసునకు మిత్రాయువు మిత్రాయువునకుఁ జ్యవనుండుఁ జ్యవనునకు సుదాసుండు సుదాసునకు సహాదేవుండు సహాదేవునకు సోమకుండు సోమకునకు సుజన్మకృత్తు సుజన్మకృత్తునకు నూర్వురుగొడుకులుం గలిగిరి వారిలో జంతు వనువాఁడు జ్యేష్ఠుఁడు కడచూలు పృషతుండు పృషతునకు ద్రుపదుండు ద్రుపదునకు ధృష్టద్యుమ్నుఁడు లయినకొడుకులును ద్రౌపది యనుకూఁతురుం గలిగిరి ధృష్టద్యుమ్నునకు ధృష్టకేతువు వుట్టె వీరలు పాంచాలరాజు లని యెఱుఁగుము. మఱియు నయ్యజమీఢునికొడుకు బృహదిషుండు బృహదిషునకు సంవరణుం డాసంవరణుండు తపతి యనియెడిసూర్యకన్యయందుఁ గురువుం గనియె నాకురువుపేరం గురుక్షేత్రం బయ్యె నాకురువునకుఁ బరీక్షిత్తు సుధనువు జహ్నువు నిషధుండు ననువారు నలువురు వుట్టి రందుఁ బరీక్షిత్తు కొడుకులు లేక చనియె సుధనువునకు సుహోత్రుం డతనికిఁ జ్యవనుండు చ్యవనునకుఁ గృతి కృతికి వసువు వసువునకు బృహద్రథకుసుంభమత్స్యప్రత్యగ్రచేదిషాదులు వుట్టి రందు బృహద్రథునకుఁ గుశాగ్రుండు గుశాగ్రు

నికి ఋషభుండు ఋషభునికి సత్యహితుండు సత్యహితునకుఁ బుష్పవంతుండు
పుష్పవంతునకు జహ్ను వనువాఁడు మఱియును. 659

సీ. ఆబృహద్రథునకు నన్యభార్యాగర్భమున రెండు తనుఖండములు జనించె
దునుకలు గని తల్లి తొలఁగంగ వైచిన సంధించె నొకటి గా జర యనంగ
నొకదైత్యకాంత వాఁ డొప్పె జరాసంధుఁ డన గిరివ్రజపుర మాతఁ డేలె
నతనికి సహదేవుఁ డతనికి సోమాపి తనయుఁ డాతనికి శ్రుతశ్రవుండు

తే. జహ్నుపుత్రుండు సురథుండు జనవరేణ్య, యతనికొడుకు విదూరథుఁ డతనిపట్టి
సార్వభౌముండు వానికి సంభవుండు, విను జయత్సేనుఁ డనువాఁడు విమలకీర్తి. 660

వ. ఆజయత్సేనునికి రథికుండు రథికునకు నయుతాయువు నయుతాయువునకుఁ గ్రోధ
నుండుఁ గ్రోధనునకు దేవాతిథియు దేవాతిథికి ఋక్షుండు ఋక్షునికి భీమసే
నుండు వానికిఁ బ్రతీపుండుఁ బ్రతీపునకు దేవాపి శంతను బాహ్లీకు లన ముప్వ్వురు
గొడుకులు పుట్టి రందు. 661

సీ. దేవాపి రాజ్యంబు దీర్ప నొల్లక వనంబున కేఁగె దమ్ముండు పూర్వజన్మ
మందు మహాభిషుఁ డనియెడువాఁడు శంతనుఁ డయ్యె వాఁడె యీధాత్రినెల్ల
నేలుచుఁ గరముల నేవృద్ధు ముట్టిన వాఁ డెల్ల నిండుజవ్వనము నొందు
నతఁడు శాంతిప్రాప్తుఁడై యున్నదానఁ బండ్రెండేండ్లు వర్షింప కున్న

ఆ. వృష్టి లేనిచొప్పు విప్రుల నడిగిన, నన్న యుండఁ దమ్ముఁ డగ్నిహోత్ర
దారసంగ్రహంబు దాల్చినఁ బరివేత్త, యండ్రు గాన నీవ యతఁడ వైతి. 662

వ. అది కారణంబు గా నన్న యుండ దమ్ముండు రాజ్యార్హుండు గాఁడు నీవు పరి
వేత్తవు మాయన్నకు రాజ్యం బిచ్చిన ననావృష్టిదోషంబు సెఱు నని బ్రాహ్మ
ణులు వల్కిన శంతనుండు వనంబునకుం జని దేవాపికిఁ బ్రియంబు సెప్పి రా
జ్యంబు సేకొమ్మని పలికి నంతకుమున్న వానితండ్రి దేవాపిని రాజ్యంబున కర్హుం
జేయం దలంచి విప్రులం బిలిచిన 'నావిప్రులు పాషండమతవాక్యంబులు దేవా
పికి నుపదేశించిన దేవాపి వేదంబుల నిందించిన పాషండుండు'ను దేవదూషకుం
డును నయ్యెం గావున దేవాపికి రాజ్యంబు లేదని బ్రాహ్మణులు సెప్పిన శంత
నుండు మగిడి వచ్చి రాజ్యంబుఁ జేకొనియె సంతవర్షంబును గురిసె నివ్విధంబున

క. దేవాపి కలాపపురం, బావాసము గాఁగ యోగి యై యున్నాఁ డు
ర్వీవర కలి నష్టం బగు, జైవాతృకకులము మీఁద సంస్థాపించున్. 664

వ. బాహ్లీకుం డనువానికి సోమదత్తుండు పుట్టె సోమదత్తునకు భూరియు భూరిశ్ర
వసుఁడును శలుండు ననువారు ముప్వ్వురు పుట్టిరి. 665

క. ఖ్యాతి గ శంతనునకు గం, గాతటినికి వైష్ణవాగ్రగణ్యుఁడు ఘోరా
రాతినయననీలోత్పల, భీతికర శ్మశ్రుఁ డైనభీష్ముఁడు పుట్టెన్ 666

ఆ. పరశురాముతోడఁ బ్రతిఘటించి జయింప, నన్యు నొకనిఁ గాన మతనిఁ దక్క

వీరయూథపతి వివేకధర్మజ్ఞుండు, దివిజనదిసుతుండు దేవవ్రతుండు. 667

వ. ఆశంతనునకు దాశకన్యక యైనసత్యవతియందుఁ జిత్రాంగదవిచిత్రవీర్యులు పుట్టి రందుఁ జిత్రాంగదుండు గంధర్వులచే నిహతుం డయ్యె మఱియును. 668

ఉ. సత్యవతీవధూటి మును శంతనుపెండ్లము గానినాఁడు సాం
గత్యమునం బరాశరుఁడు గర్భము సేసినబాద రాయణుం
డత్యధికుండు శ్రీహరికళాంశజుఁ డై ప్రభవించె నిత్యముల్
సత్యము లైనవేదముల సాంగములఁ విభజింపఁ దక్కుఁ డై. 669

ఆ. బాదరాయణుండు భగవంతుఁ డనఘుఁడు, పరమగుహ్య మైనభాగవతము
నందనుండ నయిననాకుఁ జెప్పెను శిష్య, జనుల మొఱఁగి యేను జదువుకొంటి.

వ. ఆవిచిత్రవీర్యునికిఁ గాశిరాజుకూఁతుల నంబికాంబాలికల భీష్ముండు బలాత్కా
రంబునఁ దెచ్చి వివాహంబు సేసిన విచిత్రవీర్యుండు వారలం దగిలి మనోజ
రాగవశ్యుఁ డై చిరకాలంబు నానావిధక్రీడల విహరించుచు రాజయక్ష్మపీడితుం
డై మృతుం డయ్యె నంత. 671

క. అతనిసతులవలన సుతుల, సుత కను మని తల్లి వనుప సొరికిం గనియెన్
ధృతరాష్ట్రపాండువిదురుల, సుతచరితుఁడు బాదరాయణుండు నరేంద్రా. 672

వ. అందు ధృతరాష్ట్రునికి గాంధారియండు దుర్యోధనాదు లగుకొడుకులు నూ
ర్వ్వురును దుశ్శల యనుకన్యకయును జన్మించిరి. మృగశాపభయంబునఁ జేసి
భార్యం బొంద వెఱచినపాండునకుఁ గుంతీదేవియందు ధర్మానిలేంద్రుల ప్రసా
దంబున యుధిష్ఠిరభీమార్జును లనుమువ్వురును మాద్రిదేవివలన నాసత్యప్రసా
దంబున నకులసహదేవు లనువా రిద్దఱునుగా నేవురు పుట్టి రయ్యేవురకును ద్రుప
దరాజపుత్రి యైనద్రౌపదియందుఁ గ్రమంబునం బ్రతివింధ్యుండును శ్రుతసేనుం
డును శ్రుతకీర్తియు శతానీకుండును శ్రుతకర్ముండును ననఁగా నేవురు పుట్టిరి మఱియు
యుధిష్ఠిరునకుఁ బౌరవతియందు దేవకుండును భీమసేనునకి హిడింబయందు
ఘటోత్కచుండును గాళియందు సర్వగతుండును సహదేవునకి విజయయందు
సుహోత్రుండును నకులునకు రేణుమతియందు నిరమిత్రుండును నర్జునునకు
నులూపి యనునాగకన్యకయందు నిలావంతుండును మణలూరుపతిపుత్రి యయిన
చిత్రాంగదయందు బభ్రువాహనుండు సుభద్రయందు శౌర్యధైర్యతేజోవిభ
వంబుల నఖిలరాజనికరంబునం బ్రఖ్యాతుం డైనయభిమన్యుండును జన్మించి రందు
బభ్రువాహనుం డర్జునునియోగంబున మాతామహనిగోత్రంబునకు వంశ
కర్త యయ్యె. 673

ఉ. అన్యసుపూజ్య నీజనకుఁ డై యభిమన్యుఁడు భూవరేంద్రమూ
ర్ధన్యుఁడు ధన్యమార్గణకదంబవిదారితవైరివీరరా
జన్యుఁడు జన్యభీతగురుసైన్యుఁడు సైన్యసమూహనాథధృ

జ్ఞానుఁడు మాన్యకీర్తిమహిమం దనరెం గురువంశకర్త యై. 674

వ. ఆయభిమన్యునకు నుత్తరయందు నీవు జన్మించితివి. 675

క. ద్రోణసుతుతూపువేఁడిమిఁ, బ్రాణంబులఁ బాసి హరికృపాదర్శనసం
త్రాణంబున బ్రదికితె కా, క్షోణీశ్వర మున్ను నీశిశుత్వమువేళన్. 676

వ. నీకుమారులు జనమేజయశ్రుతసేనభీమసేనోగ్రసేను లనునల్వురు వీరలయందు.

ఆ. నీవు తక్షకాహినిహతుండ వని విని, సకలసర్పలోకసంహృతము గ
సర్పయాగ మింక జనమేజయుఁడు సేయఁ,గలఁడు పూర్వరోషకలితుఁ డగుచు.

వ. మఱియు నతండు సర్వధరణీమండలంబును జయించి కావషేయుండు పురో
హితుండు గా నశ్వమేధంబు సేయం గలవాఁడు వానికి శతానీకుండు జనియించి
యాజ్ఞవల్క్యునితోడ వేదంబులు పఠించి కృపాచార్యునివలన విలువిద్య నేర్చి
శౌనకునివలన నాత్మజ్ఞానంబుఁ బడయం గలవాఁ డాశతానీకుని సహస్రానీ
కుండు వానికి నశ్వమేధజుం డశ్వమేధజునికి నాసీమకృష్ణుం డాసీమకృష్ణునకు
నిచకుం డానిచకుండు గజాహ్వయంబు నదిచే హృతంబు గాఁ గౌశాంబి
యందు వసియించు నాతనికి నుష్ణుం డుష్ణునికిఁ జిత్రరథుండు చిత్రరథునకు
శుచిరథుండు శుచిరథునికి వృష్టిమంతుండు వృష్టిమంతునికి సుషేణుండు
సుషేణునికి సుపీతుండు సుపీతునికి నృచక్షువు నృచక్షువునకు సుఖాని
లుండు సుఖానిలునికిఁ బరిప్లవుండు పరిప్లవునకు మేధావి మేధావికి సునయుం
డు సునయునికి నృపంజయుండు నృపంజయునికి దూర్వుండు దూర్వునికి నిమి
నిమికి బృహద్రథుండు బృహద్రథునకు సుదాసుండు సుదాసునికి శతా
నీకుండు శతానీకునకు దుర్దమనుండు దుర్దమనునికి విహీనరుండు విహీనరునికి
దండపాణి దండపాణికి మితుండు మితునకు క్షేమకుండు క్షేమకునకు బ్రహ్మ
క్షత్త్రుండు వాఁడు నిర్వంశుండై దేవర్షిసత్కృతుండై కలియుగంబునందుఁ
జనం గలవాఁడు. 679

క. జగతి నిటమీఁదఁ బుట్టెడు, మగధాధీశ్వరుల నిఖిలమనుజేశ్వరులన్
నిగమాంతవిదులఁ జెప్పెద, సుగుణాలంకార ధీర సుభగవిచారా. 680

వ. జరాసంధపుత్త్రుం డైనసహదేవునికి మార్జాలి మార్జాలికి శ్రుతశ్రవుండు శ్రుత
శ్రవునకు నయుతాయువు నయుతాయువునకు నిరమిత్త్రుండు నిరమిత్త్రునకు
సునక్షత్త్రుఁడు సునక్షత్త్రునికి బృహత్సేనుండు బృహత్సేనునికిఁ గర్మజిత్తు గర్మ
జిత్తునకు శ్రుతంజయుండు శ్రుతంజయునకు విప్రుండు విప్రునకు శుచి శుచికి
క్షేముండు క్షేమునికి సువ్రతుండు సువ్రతునకు ధర్మనేత్రుఁడు ధర్మనేత్రునకు
శ్రుతుండు శ్రుతునకు దృఢసేనుండు దృఢసేనునికి సుమతి సుమతికి సుబలుండు
సుబలునకు సునీతుండు సునీతునకు సత్యజిత్తు సత్యజిత్తునకు విశ్వజిత్తు విశ్వ
జిత్తునకుఁ బురంజయుండును జన్మించెద రని చెప్పి మఱియు ని ట్లనియె. 684

ఆ. వినుము మగధదేశవిభులు జరాసంధ
ప్రముఖధరణిపతులు ప్రబలయశులు
వీరు కలియుగమున వేయేండ్లలోపలఁ
బుట్టి గిట్టఁ గలరు భూవరేంద్ర. 682

వ. యయాతికొడు కనువునకు సభానరుండుఁ జతుర్వుఁ బరోక్షుండు ననువారు ముగ్గురు పుట్టి రందు సభానరునికిఁ గాలనాథుండు గాలనాథునకు సృంజయుండు సృంజయునకుఁ బురంజయుండు పురంజయునకు జనమేజయుండు జనమేజయునకు మహాశాలుండు మహాశాలునికి మహామనసుండు మహామనసునకు నుశీనరుండు తితిక్షు వన నిరువురు జన్మించి రందు నుశీనరునకు శిబి వన క్రిమి దర్వు లన నలువురు జన్మించి రందు శిబికి వృషదర్భ సువీర మద్ర కేకయులు నలువురు పుట్టిరి తితిక్షునకు రుశద్రథుండు రుశద్రథునకు హేముండు హేమునకు సుతపుండు సుతపునకు బలియుఁ బుట్టి రాబలివలన నంగవంగకళింగసింహపుండ్రాంధ్రు లను పేళ్లు గలవా రార్వురు కుమారులు పుట్టిరి వారలు దూర్పుదేశంబునకు రాజులయి దేశంబులకుఁ దమతమనామధేయంబు లిడి యేలిరి. సువీరునకు సత్యరథుండు సత్యరథునికి దివిరథుండు దివిరథునికి ధర్మరథుండు ధర్మరథునకుఁ జిత్రరథుండుఁ బుట్టి రాచిత్రరథుండు రోమపాదుండు నాఁ బరఁగె. 683

క. సంతతి లేనికతంబునఁ, జింతించుచు నుండ నతనిచెలికాఁ డగుధీ
మంతుఁడు దశరథుఁ డతనికి, సంతతి గా నిచ్చె నాత్మజను శాంతాఖ్యన్. 684

వ. అంత రోమపాదుండు దనకూఁతురు శాంత యని గైకొని మెలంగు చుండు నారాజు రాజ్యంబునఁ గొంతకాలంబు వర్షంబు లేమికిం జింతించి విభాండక సుతుం డైనఋశ్యశృంగుండు వచ్చిన వర్షంబు గురియు నని పెద్దలవలన నెఱింగి. 685

క. ఆరాజు ఋష్యశృంగుని, ఘోరతపోనియమముఁ దెచ్చుకొఱకై పనిచెన్
వారసతుల నేర్పరుల ను,దార స్తనభారభీరుతరమధ్యగలన్. 686

వ. వారలుఁ జని. 687

ఆ. కాంతలార మెకము గన్నదిమొదలుగా, నాఁడుహారి నెఱుఁగఁ డడవిలోన
గోఁచి బిగియఁగట్టుకొనినయావడుగని, మత్తికాని రతికి మరపవలయు. 688

వ. అని పలుకుచు. 689

క. ఆడుచుఁ జెవులకు నింపుగఁ, బాడుచు నాలోకనిశితబాణౌఘములక్
వీడుచు డగ్గఱి నోడుచుఁ, జేడియ లాతపసికడకుఁ జేరిరి కలఁపన్. 690

వ. ఆయృషిసరంబున వారలం జూచి. 691

సీ. మిళితాళినీలధమ్మిల్లభారంబులు చారుజటావిశేషంబు లనియు
భస్మాంచలోజ్జ్వలప్రభయుకూలంబులు తతచర్మవస్త్రభేదంబు లనియు

బహురత్నకీలితభాసురహారబు లధికరుద్రాక్షమాలాదు లనియు
మలయజమృగనాభిసహితలేపంబులు బహువిధభూతిలేపంబు లనియు

తే. మధురగానంబు శ్రుతియుక్తమంత్రజాతు, లనియు వీణెలుదండంబులనియుసతుల
మార్తులెన్నఁడుసెఱుఁగనిముగుదతపసి, వారిఁదాపసులని డాయనచ్చి మ్రొక్కె. 693

వ. ఇట్లు వచ్చి మ్రొక్కినబుశ్యశృంగుం జూచి నగుచు డగ్గఱి.

సీ. నేమమే యని సతుల్ నేతులగ్రుచ్చి కర్కశకుచంబులు మోవఁ గౌఁగిలించి
చిగతపోనియతి డస్సితి గదా యని మోముఁ గఁరంబు నాభియుఁ గలయఁ బుడికి
క్రొత్తదీవన లివి గొను మని వీనుల పొంత నాలుకలఁ జప్పుళ్లు చేసి
మావనంబులపండ్లు మంచివి తిను మని పెక్కు- భక్ష్యంబులు ప్రీతి నొసఁగి

ఆ. నూతనాజినంబు నును పిది మే లని, గోఁచి విడిచి మృదుదుకూల మిచ్చి
మాని మరగఁ జేసి మాపర్ణశాలకు, బోద మనుచుఁ గొంచుఁ బోయి రతని.

వ. ఇట్లు హరిణీసుతుండు కాంతాకటాక్షపాశబద్ధుం డై వారలవెంటం జని రోమ
పాదుకడకుం బోయిన నతండు దనప్రియనందనయైన శాంత నిచ్చి పురంబున
నునిచికొనియె నమ్మునీశ్వరుండు వచ్చిన వర్షప్రతిబంధదోషంబు సెడి వర్షంబు
గురిసె నంత. 695

ఆ. ఆనృపాలచంద్రుఁ డనపత్యుఁ డై యుండ
నెఱిఁగి మునికులేంద్రుఁ డింద్రుఁగూర్చి
యిష్టి సేసి సుతుల నిచ్చె నాతనికృపఁ
బంక్తిరథుఁడు పిదపఁ బడసె సుతుల. 696

వ. ఆరోమపాదునకుఁ జతురంగుండును జతురంగునకుఁ బృథులాక్షుండును బృథు
లాక్షునికి బృహద్రథుండు బృహత్కర్ముండు బృహద్భానుఁడు ననువారు
మువ్వురు పుట్టి రందు బృహద్రథునకు బృహన్మనసుఁడు బృహన్మనసునకు జయ
ద్రథుండు జయద్రథునకు విజయుండు విజయునకు సంభూతి యనుభార్యయందు
ధృతియు నాధృతికి ధృతవ్రతుండు ధృతవ్రతునకు సత్యకర్ముండు సత్యకర్మునకు
నతిరథుండును జన్మించిరి. 697

ఆ. కుంతి పిన్న నాఁడు గోరి సూర్యునిఁ బొంద, బిడ్డఁ డుదితుఁ డైనఁ బెట్టుఁ బెట్టి
గంగనీట విడువఁ గని యతిరథుఁ డంతఁ, గర్ణుఁ డనుచుఁ గొడుకు గారవించె.

వ. ఇట్లతిరథునకుఁ గానీనుం డైనకర్ణుఁడు కొడకయ్యెఁ గర్ణునకు వృషసేనుండు పుట్టె
నయ్యయాతికొడు కైనద్రుహ్యునకు బభ్రుసేతువు బభ్రుసేతువునకు నారబ్ధుం
డు నారబ్ధునకు గాంధారుండు గాంధారునకు ఘర్ముండు ఘర్మునకు ధృతుండు
ధృతునకు దుర్మదుండు దుర్మదునకుఁ బ్రచేతసుండుఁ బ్రచేతసునకు నూర్గురుపుట్టి
మ్లేచ్ఛాధిపతు లయి యుదగ్దిశ నాశ్రయించిరి తుర్వసునకు వహ్ని వహ్నికి
భర్గుండు భర్గునకు భానుమంతుండు భానుమంతునకుఁ ద్రిసానువుఁ ద్రిసానువు

నకుఁ గరంధముండును గరంధమునకు మరుత్తుండు నతనికి యయాతిశాపంబున సంతతి లే దయ్యె విను. 699

యదువంశచరిత్రము.

చ. అనఘ యయాతిపెద్దకొడు కైనయదుచ్యుతిపాలువంశముఁ
వినిఁ బఠించినఁ నరుఁడు వెండియ్యుఁ బుట్టుఁడు ముక్తిబొందున
య్యనుపమమూర్తి విష్ణుఁడు నరాకృతిఁ బొంది జనించెఁ గావునఁ
వినుము నరేంద్ర నాపలుకు వీనులపండువు గాఁగఁ జెప్పెదన్. 700

వ. యదుపునకు సహస్రజిత్తుఁ గ్రోష్టువు నలుండు రిపుండు ననువారు నలువురు సంభవించి రందుఁ జెద్దకొడు కైనసహస్రజిత్తునకు శతజిత్తు గలిగె నాశతజిత్తునకు మహాహయ వేణుహయ హైహాయులనువారు మువ్వురు జనించి రందు హైహాయునకు ధర్తుండు ధర్తునకు నేత్రుండు నేత్రునకుఁ గుంతి గుంతికి మహిష్మంతుండు మహిష్మంతునికి భద్రసేనుండు భద్రసేనునకు దుర్దుండు దుర్దునికి ధనికుండు ధనికునికిఁ గృతవీర్య కృతాగ్ని కృతకర్మ కృతౌజు లనునలుగురు సంభవించి రందుఁ గృతవీర్యునికి నర్జునుండు జనియించె నతండు. 701

సీ. హరికళాసంజాతుఁ డైనదత్తాత్రేయు సేవించి సద్యోగసిద్ధిఁ బొంది
బహుయజ్ఞదానతపంబులు గావించి సకలదిక్కులు గెల్చి జయముతోడ
సతతంబు హరినామసంకీర్తనము సేసి ధనముల నొంది యుదారవృత్తి
నెనుబదియైదువేలేండ్లు భూచక్రంబు ఘనకీర్తిఁ దనపేరు గాఁగ నేలె

ఆ. ముదిమి లేక తరుణమూర్తియై యురుకీర్తి
నమరెఁ గార్తవీర్యుఁ డనఁగ విభుఁడు
నిజము వానిభంగి నేల యేలినయట్టి
రాజు నెఱుఁగ మొదు రాజముఖ్యుఁ. 702

వ. అయ్యర్జునునకుం గలపుత్రసహస్రంబునం బరశురాముని బారికిం దప్పి జయధ్వజుండు శూరసేనుండు వృషణుండు మధువు నూర్జితుండు ననువా రేవురు బ్రదికిరి జయధ్వజునకుఁ దాళజంఘుండును దాళజంఘునకు నౌర్వాముని తేజంబున నూర్వురు గొడుకులును గలిగి రందుఁ బ్రథముండు వీతిహోత్రుండు మధువునకు వృష్ణుండు వృష్ణునకుఁ బుత్రశతంబు పుట్టి నందుఁ బ్రథముండు వృష్ణి మతీయు మధు వృష్ణి యదుకులయాదవంశంబులవారు మాధవులు వృష్ణులు యాదవులు ననం బరఁగిరి యదుపుత్రుం డైనక్రోష్టువునకు వృజినవంతుండు వృజినవంతునకు శ్వాహితుఁడు శ్వాహితునకు భేరుశేకుండు భేరుశేకునకు జిత్రరథుండు చిత్రరథునకు శశిబిందుండుఁ బుట్టిరి. 703

మ. కృశమధ్యల్ పదివేవు రంగనలతోఁ గ్రీడం బ్రమోదింప స
త్పుత్రులుం డై పదివేలలక్షలు సుపుత్రుల్ భక్తి సేయం జతు

ర్ద్ధశీరత్నుండును మోగి నాఁ బరఁగి సప్తద్వీపరాజేంద్రుఁ డై
శశిబిందుం డురునీతికుంతుఁ డమరేఁ సల్కాంతిపూర్ణేందుఁ డై. 704

వ. అతనికొడుకులమొత్తంబునకు ముఖ్యు లయినయార్వ్వరలోఁ బృథుశ్రవుం డను వానికి ధర్ముండు పుట్టె ధర్మునకు నుశనుండు పుట్టి నూ అశ్వమేధంబులు సేసె నయుశ్యశనునకు రుచకుండు పుట్టె నారుచకునకుఁ బురుజిత్తు రుక్ముండు రుక్మే షువు బృథువు జ్యామఖుండు ననువా రేవురు పుట్టి రందు జ్యామఖుండు. 705

సీ. తొట్రుకొల్పెడుశైబ్యతోడిప్రేమఁబున ననపత్యుఁ డయ్యును నన్యభార్యఁ
గైకొన కొకకొంతకాలంబునకుఁ బోయి పగవారియింటను బలిమిఁ బట్టి
యొకకన్యఁ దేరిపై నునిచి తోడ్తెరంగ జననాథుఁ గన్యను శైబ్య నూచి
కోపించి మానవకుహక యీపడుచును దెచ్చియిచ్చినే నుండఁ దేరిమోఁదఁ
ఆ. బెట్టినాఁడ వనుచు బిఱుసులు వలుకంగ, నతఁడు వలికె నంత నతివతోడ
నాకుఁ గోడ లింత నమ్ము మీలలితాంగి, సవతి గాదు నీకు సత్య మనుచు. 706

వ. అయ్యవసరంబున శైబ్య కొడుకుం గాంచు నని యొతేంగి విశ్వేదేవతలును బిత్ర దేవతలును సంతసించిరి వారలప్రసాదంబున. 707

క. తనసవతి మొఱఁగి పెనిమిటి, తనుఁ బొందిన శైబ్య మఱి విదర్భునిఁ గనియెం
దనయుఁ గని జ్యామఖుండును, దనతెచ్చినకన్యఁ దెచ్చి తనయున కిచ్చెన్. 708.

వ. ఆకన్యకయందు విదర్భునకుఁ గుశుండును క్రథుండును రోమపాదుండును బుట్టి రారోమపాదునకు బభ్రువు బభ్రువునకు విభువు విభువునకుఁ గృతి గృతికి నుశికుం డుశికునకుం జేది చేదికిఁ జైద్యాదులు పుట్టిరి క్రథునకుఁ గుంతి కుంతికి ధృష్టి ధృష్టికి నిర్వృతి నిర్వృతికి దశార్హుండు దశార్హునకు వ్యోముండు వ్యోము నకు జీమూతుండు జీమూతునకు వికృతి వికృతికి భీమరథుండు భీమరథునకు నవరథుండు నవరథునకు దశరథుండు దశరథునకు శకుని శకునికిఁ గుంతి కుంతికి దేవరాతుండు దేవరాతునకు దేవక్షత్రుండు దేవక్షత్రునకు మధువు మధువు నకుఁ గురువశుండు గురువశునకు ననువసునకుఁ బురుహోత్రుఁ డతనికి నంశు వతనికి సాత్వతుండు సాత్వతునకు భజమానుండును భజియును దివ్యుం డును వృష్ణియు దేవావృథుండును నందకుండు మహాభోజుండును నన నేడ్గురు వుట్టి రందు భజమానునకుఁ బ్రథమభార్యయందు నిమ్రోచికంకణవృష్ణులు మువ్వురును రెండవభార్యయందు శతజిత్తు సహస్రజిత్తు నయుతజిత్తు నన మువ్వు రును బుట్టి రందు దేవావృథునికి బభ్రువు వీర లిరువురప్రభావంబులఁ బెద్దలు శ్లోకరూపంబునఁ బఠియింతు రట్టిశ్లోకార్థం బెట్టి దనిన. 709

తే. వినుము దూరంబునం దేమి వినుచు నుందు
మడియ చూతుము డగ్గఱ నరుగు దేర
నరులలో బభ్రుకంటె నున్నతుఁడు లేఁడు

యోజ దేవాపృథున కెన యొరుఁడు గలఁడె. 710

క. పథునాలుగువేవురు నటు,నదియేవురు నరులు ముక్తి వడసిరి బభ్రుం
డుదితుఁడు దేవాపృథుఁడును, బరపడి యోగంబుఁ దెలియఁ బలికినకతనన్.

వ. మహాభోజుం డతిథార్హకుండు వానివంశంబువాఁ భోజా లని పలుకం బడిరి వృష్ణికి సుమిత్రుండు యుధాజిత్తును జన్మించి రందు యుధాజిత్తునకు శినియు ననమిత్రుండును జనించి రనమిత్రునికి నిమ్నుండు నిమ్ననికి సత్రాజితుండుఁ బ్రసే నుండు నన నిరువురు వుట్టిరి మఱియు ననమిత్రునికి శిని యనువాఁడు వే ఱొ కండు గలఁ డతనిపుత్రుండు సత్యకుండును నతనికి యుయుధానుం డనం బరఁగిన సాత్యకియు నాసాత్యకికి జయుండును జయునకుఁ గుణియు నాగుణికి యుగంధరుం డును బుట్టిరి మఱియు ననమిత్రునకుఁ బృశ్ని యను వేఱొకకొడుకు గలఁడువా నికి శ్వఫల్కచిత్రకులు గలిగి రందు శ్వఫల్కునకు గాందినియం దక్రూరుండును సంగుండును సారమేయుండును మృదుకుండును మృదుపచ్చివుండును వర్మ దృక్కును ధృష్టవర్మండును నిత్రో పేక్షుండు నరిమర్దనుండును శత్రుఘ్నుండును గంధమాదనుండును బ్రతిబాహువును ననువారు పన్నిద్దఱు గొడుకులును సు చారు వనుకన్యకయు జనించిరి వారియం దక్రూరునికి దేవలుండును ననుపదేవుం డును బుట్టిరి మఱియుఁ జిత్రునకుఁ బృథుండును విదూరథుండును మొదలుగాఁ గలవారు పెక్కం డ్రు వృష్ణివంశజాతు లైరి భజమానుండు కుకురుఁడు శుచి కంబళబర్హిషుండు ననఁ నలువు రంధకునకుఁ బుట్టిరి కుకురునికి వృష్ణి వృష్ణికివిలోమ తనయుండు విలోమతనయునికిఁ గపోతరోముండు గపోతరోమునికిఁ దుంబురుస ఖుం డైనయనువును ననువునకు దుందుభి దుందుభికి దవిద్యోతుండు దవిద్యోత నకుఁ బునర్వసువు నతనికినాహుకుం డనుకుమారుండు నాహునకి యనుకన్యయుం గలిగి రాయాహుకునికి దేవకుం డుగ్రసేనుండు నన నిరువురు జనించి రందు దేవ కునికి దేవలుం డనుపదేవుండు సుదేవుండు దేవవర్ధనుం డన నలుగురు గలిగిరి వారలకు ధృతదేవయు శాంతిదేవయు నుపదేవయు శ్రీదేవయు దేవరక్షితయు సహదేవయు దేవకియు ననఁ దోఁబుట్టువు లేడ్వురు గలిగిరి వినుము. 712

క. అసమశలలితాకారలఁ, గిసలయకరతలల దేవకీముఖ్యల నా
బిసరుహనయనల నందఱు, వసుదేవుఁడు పెండ్లియాడె వసుధాధీశా. 713

వ. ఉగ్రసేనునకు: గంసుండును న్యగ్రోధుండును సునామకుండును గహ్వ్యండును శంకుండును సుభువును రాష్ట్రపాలుండును విస్ఫుర్జుండును దుష్టిమంతుండును ననుకొడుకులును గంసయుఁ గంసవతియు సురాభువును రాష్ట్రపాలికయు ననుకూతులుం బుట్టిరి వారు వసుదేవానుజభార్యలైరి భజమానునికి విదూర థుండును విదూరథునికి శినియు నతనికి భోజుండు భోజునికి హృదికుండునుం గలిగి రందు హృదికునికి దేవమీఢుండు సతధనువు కృతవర్మయు ననుకొడు

కులు గలిగి రాదేవమీఢుండు శూరుండు ననంబడు శూరునికి మారిష యను భార్యయందు వసుదేవుండును దేవభాగుండును దేవశ్రవుండును నానకుండును సృంజయుండును శ్యామకుండును గంకుండును నసీకుండును వత్సకుండును వృకుండును ననువారు పదుగురు గొడుకులును బృథయు శ్రుతదేవయు శ్రుతకీర్తియు శ్రుతశ్రవసయు రాజాధిదేవియు ననుకూఁతు లేవురును బుట్టి రందు. 714

వసుదేవునివంశక్రమానువర్ణనము

ఉ. ధీనయశాలి యైనవసుదేవుఁడు వుట్టినవెంట మింటిపై
నానకదుందుభుల్ మొరసె నచ్యుతుఁ డీతనికిం దనూజుఁ డై
మానుగఁ బుట్టు నంచు గరిమఁబున దేవత లుబ్బ రాజసం
చానన తన్నిమిత్తమున నానకదుందుభి యయ్యె వాఁ డిలన్. 715

క. తనచెలికాఁ డగుకుంతికిఁ, దనయులు లే కున్నఁ జూచి తనతనయఁ బృథం
దనయఁగ నిమ్మన శూరుఁడు, దనయందలిమైత్రి నిచ్చె ధరణీనాథా. 716

వ. అయ్యింతి కుంతిభోజునింటం బెరుఁగు చుండ నొకనాఁడు దుర్వాసుఁ డరుగుదెం
చిన నమ్మహాత్మునకుఁ గొన్నిదినంబులు పరిచర్యలు సేసి వేల్పులం జేరం జీరు
విద్యం బడసి యావిద్యలా వెఱుంగ నొకనాఁ డేకాంతంబున వెలుంగుతేని
నాకర్షించిన నాదేవుండు వచ్చినం జూచి వెఱఁగుపడి యిట్లనియె. 717

క. మంత్రపరీక్షార్థం బభి,మంత్రించితిఁ గాని దేవ మదనక్రీడా
తంత్రంబుఁ గోరి చీఁగను, మంత్రించినతప్పు సైఁచి మరలు దినేశా. 718

వ. అనిన నయ్యవిదకుఁ బద్మినీవల్లభుం డిట్లనియె. 719

మ. తెఱవా నీపలు కట్ల యా నసదులే దేవోత్తమాహ్వానముల్
మొఱఁగం బోలునె వేల్పులం బడయుటల్ మోఘుంబులే నీకు నీ
తఱి గర్భం బగుఁ బుత్రుఁడుం గలుగు నీతారుణ్యముం బూజ్య మౌ
వెఱవం గార్యము లేదు సిగ్గు దగునే వ్రీతావినమ్రాననా. 720

చ, అని తగ నియ్యకొల్పి లలితాంగికి గర్భము సేసి మింటికిం
జనియె దినేశ్వరుం డపుడు సక్కనిరెండవసూర్యుఁడో యనం
దనరెడుపుత్రుఁ గాంచి కృప దప్పి జగజ్జనవాదభీత యై
తనయుని నీటఁ బో విడిచి తా నరిగెం బృథ దండ్రియింటికిన్. 721

వ. అయ్యవిదను నీప్రసితాహ్వయుం డైనపాండురాజు వివాహం బయ్యె నయ్యంగ
నకుఁ బాండురాజువలన ధర్మజభీమార్జునులు పుట్టి రమ్మగువచెల్లె లగుశ్రుతదేవ
ను గాయూషకుం డైనవృద్ధశర్మ పెండ్లి యాడె నయ్యిద్దఱకు మునిశాపంబున దంత
వక్రుఁ డనుదానవుండు జన్మించె దానితోడంబుట్టు వగుశ్రుతకీర్తిని గేకయరా
జయినధృష్టకేతుండు పెండ్లి యాడె నాదంపతులకుఁ బ్రతర్దనాదు లేవురు
వుట్టిరి దానిభగిని యైనరాజాధిదేవిని జయత్సేనుండు పరిణయం బయ్యె నామిథు

నంబునకు విందానువిందులు సంభవించిరి చేదిదేశాధిపతి యైనదమఘోషుండు శ్రుతశ్రవసను బరిగ్రహించె వారలకు శిశుపాలుం డుదయించె వసుదేవునితమ్ముఁ డైనదేవభాగునికిఁ గంసయందుఁ జిత్రకేతు బృహద్బలు లిరువురు జనించిరి వాని భార్యత యగుదేవశ్రవుం డనువానికిఁ గంసవతియందు వీరుండును నిషుమంతుం డును నుప్పతిల్లిరి వానిసోదరుం డయినకంకునికిఁ గంక యనుదానికి బకుండు సత్యజిత్తుఁ బురుజిత్తు ననువా రుద్భనిల్లిరి వానిసహాజుం డయినసృంజయునికి రా ష్ట్రపాలియందు వృషదుర్హర్షణాదు లావిర్భవించిరి వానియనుజాతుం డయిన శ్యామకునకు సురభూమియందు హరికేశహిరణ్యాక్షులు ప్రభవించిరి వాని తమ్ముం డైనవత్సుండు మిశ్రకేశి యనునప్సరసయందు వృకాదిసుతులం గనియె వానియనుజుం డైనవృకుండు దూర్వాక్షియందుఁ దక్షపుష్కరసాల్వాదుల నుత్పాదించె వానిజఘన్యజుం డయినయనీకుండు సుదామని యనుదానియందు సుమిత్రానీకబాణాదు లయినకొడుకులం బడసె వానియనుజుం డైనయానకుండు గర్ణికయందు ఋతధామజయులంగాంచె వసుదేవునినలన రోహిణియందు బలుం డును గదుండును సారణుండును దుర్మదుండును విపులుండును ధ్రువుండును గృతాదులును బౌరవియందు సుభద్రుండును భద్రబాహుండును దుర్మదుం డును భద్రుండును భూతాదులుం గూడఁ బన్నిద్దఱును మదిరయందు నందో పనందకృతకశ్రుతశూరాదులును గౌసల్యయందుఁ గేశియు రోచనయందు హస్త హేమాంగాదులును నిళయందు యదుముఖ్యు లయినయురువల్కలాదులును ధృతదేవయందుఁ ద్రిపృష్ఠుండును శాంతిదేవయందుఁ బ్రశ్రమప్రశ్రితాదులును నుపదేవయందుఁ గల్పవృష్ణ్యాదులు పదుండ్రును శ్రీదేవయందు వసుహంస సుధ న్వాదు లార్వురును దేవరక్షితయందు గదాదులు దొమ్మండ్రును సహదేవ యందుఁ బురూధశ్రుతముఖ్యు లెనమండ్రును దేవకియందుఁ గీర్తిమంతుండును సుషేణుండును భద్రసేనుండును ఋజువును సమదనుండును భద్రుండును సం కర్షణుండును ననువా రేడ్వురును బుట్టిరి మఱియును. 722

క. దుష్టజననిగ్రహంబును, శిష్టజనానుగ్రహంబు సేయుటకొఱ కై
యష్టమగర్భమున గుణో,త్కృష్టుఁడు దేవకికి విష్ణుదేవుఁడు పుట్టెన్. 723

ఆ. విష్ణుఁ డుదితుఁ డైనవెనుక నాదేవకి, భద్రమూర్తి యగునుభద్రఁ గనియె
నాగుణాఢ్య ముత్త వగు నీకు నర్జును, దయిత యగుటఁజేసి ధరణినాథ. 724

క. ఎప్పుడు ధర్మక్షయ మగు, నెప్పుడు పాపంబు వొడము నీలోకములో
నప్పుడు విశ్వేశుఁడు హరి, దప్పక విభుఁ డయ్యి దన్నుఁ దా సృజియించున్.

క. తనమాయ లేక వరునకు, ఘనునకు నీశ్వరున కాత్మకర్తకు హరికిన్
జనములకుఁ గర్మములకును, మనుజేశ్వర కారణంబు మఱియును గలదే 726

క. తలఁపఁగ నెవ్వనిమాయా, విలసనములు జననవృద్ధివిలయంబులకుం

గలిమి కనుగ్రహామోక్షం, బులకును జీవునికి మూలములు నా నెగడున్. 727

సీ. అట్టిసర్వేశుని కరయంగ జన్మాదిపరతంత్రభావ మెప్పాటఁ గలదు
రాజలాఁఛనముల రాక్షసవల్లభు లక్షౌహిణీశు లై యవనిఁ బుట్టి
జనులను బాధింప శాసించుకొఱకు నై సంకర్షణునితోడ జనన మంది
యమరులమనముల కైన లెక్కింపంగ రా కుండునట్టికర్మములఁ జేసి

తే. కలియుగంబున జన్మింపఁ గలుగునరుల
దుగ్గిఖశోకతమంబులఁ దొలఁగ జడిసి
నేలవ్రేఁ గెల్ల వారించి నిఖిలదిశల
విమలకీర్తులు వెదచల్లి వెలసె శౌరి. 728

క. మంగళహరికీర్తిమహా, గంగామృత మించు కైనఁ గర్ణాంజలులన్
సంగతము సేసి ద్రావఁ దొ,లంగును గర్మంబు లావిలం బగుచు నృపా. 729

క. వనజాతునిమందస్మిత, ఘనకుండలదీప్తిగండకలితాననమున్
వనితలుఁ బురుషులుఁ జూచుచు, ననిమిషభావంబు లేమి కలయుదు రధిపా. 730

సీ. జనకునిగృహామున జన్మించి మందలోఁ బెరిఁగి శత్రుల నెల్లఁ బీఁచ మడఁచి
పెక్కుండ్రు భార్యలఁ బెండ్లియై సుతశతంబులఁ గాంచి తను నాదిపురుషుఁగూర్చి
క్రతువులు పెక్కులు గావించి పాండవకౌరవులకు నంతఁ గలహా మయిన
నందఱి సమయించి యర్జును గెలిపించి యుద్ధవునకుఁ దత్త్వ మొప్పఁ జెప్పి

తే. మగధపాండవసృంజయమధుదశార్హ, భోజవృష్ణ్యంధకాదిసంపూజ్యఁ డగుచు
నుర్వీభరము నివారించియుండనొల్ల, కామహామూర్తినిజమూర్తియందుఁబొందె.

చ. నగుమొగమున్ సుమధ్యమును నల్లనిదేహము లచ్చి కాటప
ట్టగునురమ్ మహాభుజము లంచితకుండలకర్ణముల్ మదే
భగతియు నీల వేణియుఁ గృపారసదృష్టియుఁ గల్గువెన్నుఁ డి
మ్ముగఁ బొడసూపుఁ గాతఁ గనుమూసినయప్పుడు విచ్చునప్పుడున్. 732

733

వ. అని చెప్పి.

క. జనకసుతాహృచ్ఛోరా, జనకవచోలబ్ధవిపినశై లవిహారా
జనకామితమందారా, జనకాదిమహీశ్వరాతిశయసంచారా. 734

మాలిని. జగదవనవిహారీ శత్రులోకప్రహారీ
సుగుణవననిహారీ సుందరీమానహారీ
విగతకలుషపోషీ వీరవిద్యాభిలాషీ
స్వగురుహృదయతోషీ సర్వదాసత్యభాషీ. 735

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాం
డిత్య పోతనామాత్యప్రణీతం బయిన శ్రీమహాభాగవతం బనుమహాపురాణంబు
నందు సూర్య వంశారంభంబును వైవస్వతమనువుజన్మంబును సోమచంద్ర

కథనంబును సుద్యుమ్నాదిమనుసూనులచరిత్రంబును మరుత్త తృణబిందు శర్యాతి కకుద్ధి సగర నాభాగ ప్రముఖులచరిత్రంబులును నంబరీషునియందుఁ బ్రయోగింపఁ బడినదుర్వాసునికృత్య నిరర్థక యగుటయు నిక్ష్వాకువికుక్షీమాంధాతృ పురుకుత్సహరిశ్చంద్ర సగర భగీరథ ప్రముఖులచరిత్రంబులును భాగీరథీ ప్రవాహవర్ణనంబును గల్మాషపాదఖట్వాంగ ప్రముఖులవృత్తాంతంబును శ్రీరామచంద్రకథనంబును దదీయవంశపరంపరాగణనంబును నిమికథయును జంద్రవంశారంభంబును బుధపురూరవులకథయును జమదగ్ని పరశురాముపృత్తాంతంబును విశ్వామిత్ర నహుష యయాతి పూరు దుష్యంత భరత రంతిదేవ పాంచాలబృహద్రథ శంతను భీష్మ పాండవకౌరవప్రముఖులవృత్తాంతంబును ఋశ్యశృంగ వ్రతభంగంబును ద్రుహ్యానుతుర్వసులవంశంబును యదు కార్తవీర్యశశిబిందు జామదగ్న్యదులచరిత్రంబును శ్రీకృష్ణావతారకథాసూచనంబును ననుకథలు గలనవమస్కంధము.

159



శ్రీమదాంధ్ర భాగవతము.

దశమస్కంధము, పూర్వభాగము



కంతచాపఖండన

పాకారిప్రముఖవినుతభండన విలస

త్కాకుత్థ్సవంశమండన

రాకేందుయశోవిశాల రామనృపాలా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమే
తుం డయినసూతుం డి ట్లనియె నట్లు పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రుం
గనుంగొని. 2

శ్రీకృష్ణకథాప్రారంభము

క. తెలిపితివి సోమసూర్యుల, కులవిస్తారంబు వారికులము ధరిత్రీ
శులనడవళ్లును వింటిమి, కలరూపము లెల్ల మాకుఁ గడు వెఱఁగులు గన్. 3

క. శీలము గలయదుకులమున, నేలా పుట్టెను మహత్తుఁ డీశుఁడు విష్ణుం
డేలీల మెలఁగె నేయే, వేళల నేమేమి సేసె వివరింపు తగన్. 4

క. భవములకు మందు చిత్త, శ్రవణానందము ముముక్షుజనపదము హరి
స్తవము పశుఘ్నుఁడుదక్కను, జెవులకుఁ దని వయ్యె ననెడి చెనఁటియుఁ గలఁడే. 5

క. మాపెద్దలు మును వేల్పులు, నోపనిభీష్మాదికురుకులోత్తమసేనా
కూపారము నేకోలము, ప్రాపున లంఘించి రొక్కబాలపదముగాన్. 6

క. మాయమకుఁ గురుసుత, సాయకపీడితుఁడ నైనజడు నన్నును గౌం
తేయకుఁ గులము నిలుపఁగ, నాయుత్తముఁ డాత్తచక్రుఁ డై రక్షించెన్. 7

ఆ. కలసి పురుషమూర్తి కాలరూపములను, లోకజనులవెలిని లోన నుండి
జన్మమృత్యువులను సంసారముక్తుల, నిచ్చు నతనిచరిత మెల్లఁ జెపుమ. 8

సీ. ఊహించి రాముఁడు రోహిణికొడు కంచు నప్పుడు యోగీంద్ర చెప్పి తీవు
దేవకికడుపున నేవెరవున నాతఁ డుండెను దేహంబు నొండు లేక
తనతండ్రియిలు వాసి వసజాక్షుఁ డేరీతి మందకుఁ బోయె నేమందిరమున
నుండి యెయ్యది సేయుచుండెను దనమేనమామ కంసుని నేల నామ మడఁచె

ఆ. నెన్ని యేండ్లు మనియె నిలమీఁద మనుజుఁడై, యొందఱైరి భార్య లెట్లు మెలఁగె
మఱియు నేమి సేసె మాధవుచారిత్ర, మెంత గలదు నాకు నేర్పరింపు. 9

వ. అని మఱియు ని ట్లనియె. 10

ఆ. నీముఖాంబుజాతనిర్ముక్తహరికథా, మృతముఁ ద్రావఁ ద్రావ మేను వొదలె
వంత మానె నీకువట్టు నాఁకలియును, దూర మయ్యె మనము దొంగలించె. 11

వ. అని పలుకు చున్న రాజుమాటలు విని వైయాసి యి ట్లనియె. 12

క. విష్ణుకథారతుఁ డగునరు, విష్ణుకథల్ సెప్పునరుని విను చుండునరున్
విష్ణుకథాసంప్రశ్నము, విష్ణుపదీజలముభంగి విమలులఁ జేయున్. 13

సీ. రాజేంద్ర విను తొల్లి రాజలాంఛనముల వేలసంఖ్యలదైత్యవిభులు దన్ను
నాక్రమించిన భార మూఁగఁ జాలక భూమి గోరూప యై బ్రహ్మఁ జేరఁ బోయి
కన్నీరు మున్నీరు గా రోదనము సేయఁ గరుణతో భావించి కమలభవుఁడు
ధరణి నూఱడఁ బల్కి ధాత్రియు వేల్పులుఁ గదలి రా విష్ణునిఁ గాన నేగి

తే. పురుషసూక్తంబుఁ జదివి యద్భుతసమాధి
నుండి యొకమాట విని వారిజోద్భవుండు
వినుఁడు వేల్పులు ధరయు నే విన్నయట్టి
పలుకు వివరింతు ననిప్రీతిఁ బలికెఁ దెలియ. 14

క. యాదవకులమున నమరులు, మేదినిపైఁ బుట్టి జనుఁడు మాయంశముల్
శ్రీదయితుఁడు వసుదేవున, కాదరమునఁ బుట్టి భార మంతయుఁ బాపున్. 15

క. హరిపూజార్థము పుట్టుఁడు, సురకన్యలు భూమియందు సుందరతను లై
హరి కగ్రజుఁ డై శేషుఁడు, హరికళతోఁ బుట్టు దత్ప్రియారంభుం డై. 16

ఆ. ఈప్రపంచ మెల్ల నేమాయచే మోహి, తాత్మ మగుచు నుండు నట్టిమాయ
కమలనాభునాజ్ఞఁ గార్యార్థ మై నిజాం, శంబుతోడఁ బుట్టు జగతియందు. 17

వ. అని యిట్లు వేల్పుల నియ్యకొలిపి పుడమిముద్దియ నొడంబఱిచి తమ్మిచూలి దన
మొదలినెలవునకుం జనియె నంత యదువిభుం డయినశూరసేనుం డనువాఁడు
మథురాపురంబు దనకు రాజధానిగా మాథురంబులు శూరసేనంబు లనియెడు
దేశంబు లేలెం బూర్వకాలంబున. 18

క. ఏమథురయందు నిత్యము, శ్రీమన్నా రాయణుండు సెలఁగుఁ బ్రియముమై
నామథుర సకలయాదవ, భూమీశుల కెల్ల మొదలిపురి యయ్యె నృపా. 19

సీ. ఆశూరసేనున కాత్మజుం డగువసుదేవుఁ డాపురి నొక్కదినమునందు
దేవకిఁ బెండ్లియై దేవకియును దానుఁ గడువేడ్క రథ మెక్కి కదలువేళ
నుగ్రసేనునిపుత్రుఁ డుల్లాసి కంసుండు చెల్లెలు మఱఁదియు నుల్లసిల్లి
హరులపగ్గములఁ జే నంది రొప్పఁదొడంగె ముందట భేరులు మురజములును

ఆ. శంఖపటహములును జడిగొని మ్రోయంగఁ, గూఁతుతోడివేడ్క కొనలుసాఁగ

దేవకుండు సుతకు దేవకీదేవికి, నరణ మిాఁ దలంచి యాదరించి. 20

వ. సార్థంబు లయినరథంబుల వేయునేనమన్నాటికి గనకదామసముత్తుంగంబు లయినమాతంగంబుల నన్నాటిని బదివేలతురంగంబులను విలాసనతు లయిన దాసీజనంబుల నిన్నాటికి నిచ్చి యనిచినం గదలి వరవధూయుగళంబు దెరువు నం జనుసమయంబున. 21

క. పగ్గములు వదలి వేగిర, మగ్గలముల రథముఁ గడపునాకంసుఁడు లో
బెగ్గిలి యె గ్గని తలఁపఁగ, దిగ్గన నశరీరవాణి దివి నిట్లనియెన్. 22

క. తుష్ట యగుభగిని మెచ్చుఁగ, నిష్టుఁడ వై రథము గడపె దెఱుఁగవు మిాఁదక్
శిష్ట యగునీతలోదరి, యష్టమగర్భంబు నిన్ను హరియించుఁ జుమీ. 23

వ. అని యి ట్లాకాశవాణి వలికిన నులికి పడి భోజకులపాంసనుం డైనకంసుండు సంచలదంసుండై యడిదంబు బెడిదంబు గాఁ బెఱికి జళిపించి దెప్పరంబుగ ననుజకొప్పుఁ బట్టి కప్పరపాటున నొప్పఱం దిగిచి యెడిసిపట్టి తోఁబుట్టు నని తలంపక తెంపుసేసి తెగవ్రేయ గమకించుసమయంబున వసుదేవుండు డగ్గఱి. 24

క. ఆపాపచిత్తు మత్తుం, గోపాగ్నిశిఖానువృత్తు గొనకొని తనస
ల్లాపామృతధారావి, క్షేపంబునఁ గొంతళాంతుఁ జేయుచుఁ బలికెన్. 25

ఉ: అన్నపు నీవు చెల్లెలికి నక్కట మాడలు సీర లిచ్చుటో
మన్నన సేయుటో మధురమంజులభాషల నాదరించుటో
మిన్నులమ్రోఁతలే నిజము మే లని చంపకుమన్న మాని రా
వన్న సహింపుమన్న తగదన్న వధింపకుమన్న వేఁడెదన్. 26

వ. అదియుం గాక. 27

మ. చెలియల్ గన్నియ ముద్దరా లబల నీసేమంబ చింతించు ని
ర్మల దీనిఁ బయ లాడుమాటలకు నై మర్యాదఁ బోఁదట్టి స
త్కులజాతుండవు పుణ్యమూర్తి వకటా గోపంబు పాపంబు నె
చ్చెలి నోహో తెగవ్రేయఁ బాడి యగునే చింతింపు భోజేశ్వరా. 28

సీ. మేనితోడన పుట్టు మృత్యువు జనులకు నెల్లి నేఁడైన నూఱేండ్ల కైనఁ
దొల్లంబు మృత్యువు దేహంబు పంచత నందఁ గర్తానుగుఁ డై శరీరి
మాఱు దేహము నూఁది మఱితొంటిదేహంబుఁ బాయును దనపూర్వభాగ మెత్తి
వేఱొంటిపైఁ బెట్టి వెనుకభాగం బెత్తి గమనించుతృణజలూకయును బోలె

ఆ. వెంటవచ్చుకర్మవిసరంబు మును మేలు, గన్నవేళ నరుఁడు గన్నవిన్న
తలఁపఁబడినకార్యతంత్రంబు కలలోనఁ, బాడితోడఁ గానఁబడినయట్లు. 29

క. తనతోంటికర్మరాశికి, ననుచర మై బహువికార మై మనసు వడిం
జను నింద్రియముల తెరువులఁ; దనువులు పెక్కైనఁ జెడవు తనకర్మంబుల్. 30

ఆ. జలఘటాదులందుఁ జంద్రసూర్యాదులు, గానఁబడుచు గాలిఁ గదలుభంగి

నాత్మకర్మనిర్మితాంగంబులను బ్రాణి, గదలు చుండు రాగకలితుఁ డగుచు. 31

క. కర్మములు మేలు నిచ్చును, గర్మంబులు గీడు నిచ్చుఁ గర్తలు దనకుం
గర్మములు బ్రహ్మ కైనను, గర్మగుఁ డై పరులఁ దడవఁ గా నేమిటికిన్. 32

క. కావునఁ బరులకు హింసలు, గావింపఁగ వలదు తనకుఁ గల్యాణముగా
భావించి పరుల నొంచినఁ, బోవునె తత్ఫలము పిదపఁ బొందక యున్నే. 33

మత్తకోకిలము. వావిఁ జెల్లెలు గాని పుత్రికవంటి దుత్తమురాలు సం
భావనీయచరిత్ర భీరువు బాల నూత్న వివాహ సు
శ్రీవిలాసిని దీనకంపితచిత్త నీ కిదె మ్రొక్కెదం
గావవే కరుణామయాత్మక కంస మానవవల్లభా. 34

వ. అని మఱియు సామరూపంబు లగుపలుకులు పలికిన విని యమ్ము వాఁడు వేఁడిచూ
పుల రాలునిప్పులు గుప్పలుగొన ననుకంప లేక తెంపుసేసి చంపకగంధిం జంపఁ
జూచుట యెఱింగి మొఱంగెడితెఱంగు విచారించి తనలో ని ట్లనియె. 35

క. ఎందును గాలము నిజ మని, పందతనంబునను బుద్ధిఁ బాయక ఘను లై
యెందాఁక బుద్ధి నెగడెడి, నందాఁకఁ జరింప వలయు నాత్మబలమునన్. 36

వ. అని నిశ్చయించి. 37

సీ. ఆపన్నురా లైనయంగన రక్షించి సుతుల నిచ్చెద నంట శుభము నేఁడు
మీఁ దెవ్వఁ డెఱుఁగును మెలఁత ప్రాణంబుతో నిలిచిన మఱునాఁడు నేరరాదె
సుతులు పుట్టిరయేని సుతులకు మృత్యువు వాలాయ మై వెంట వచ్చెనేని
బ్రహ్మచేతను వీఁడుపా టేమియును లేక యుండునే సదుపాయ మొకటి లేదె

తే. పొంతమ్రాఁకులఁ గాల్పక పోయి వహ్ని, యెగసి దవ్వులవాని దహించుభంగిఁ
గర్మవశమున భవమృతికారణములు,దూరగతిఁ బొందు నిక యేల తొట్రుపడఁగ.

క. కొడుకుల నిచ్చెద నని సతి, విడిపించుట నీతి వీఁడు విడిచినమీఁదం
గొడుకులు పుట్టినఁ గార్యము, దడఁబడఁ దే నాఁటి కొక్కదైవము లేదే. 39

క. ఎనిమిదవచూలు వీనిం, దునుమాడెడి నంచు మింటఁ దోరపుఁబలుకుల్
వినఁబడియె నేల తప్పును, వనితను విడిపించు టొప్పు వైళం బనుచున్. 40

క. తిన్ననిపలుకులు వలుకుచుఁ, గ్రన్నన తగఁ బూజ చేసి కంసు నృశంసుఁ
మన్నించి చిత్త మెరియఁ బ్ర,సన్నాననుఁ డగుచు బలికె శౌరి నయమునన్. 41

క. లలనకుఁ బుట్టినకొమరుని, వలనం దెగె దనుచు గగనవాణి వలికె నం
చలిగెదవేని మృగాక్షికిఁ, గలకొడుకులఁ జంప నిత్తు: గ్రమమున నీకున్. 42

వ. అని యిట్లు పలికిన విని కంసుండు కంపితాపతాసుం డై సంతసించి గుణగ్రహీ
త్వంబు నైకొని కొందల మందుచెలియలి ముందల విడిని చనియె వసుదేవుం
డును బ్రదుకుముందలఁ గంటి ననుచు సుందరియుం దానును మండితంబునకుం

బోయి డెందంబున సానందంబు నొంది యుండె నంతఁ గొంత కాలంబు సనిన
సమయంబున. 43

క. విడువక కంసునియొగ్గులఁ, బడి దేవకి నిఖిలదేవభావము దనకే
ర్పడ నేఁట నొకనిలెక్కను, గొడుకుల నెనమండ్ర నొక్కకూఁతుం గనియెన్. 45

వ. అందు.

ఆ. సుదతి ముమ్ము గన్నసుతుఁ గీర్తిమంతునిఁ, బుట్టుతడవ కంసభూవరునకుఁ
దెచ్చి యిచ్చుఁ జాల ధృతి గల్గి వసుదేవుఁ, డాసపడక సత్యమందు నిలిచి. 46

క. పలికినపలుకులు దిరుగక, సొలయక వంచనము లేక సుతుల రిపునకుం
గలఁగక యిచ్చినధీరుం, డిల వసుదేవుండు దక్క నితరుఁడు గలఁడే. 47

ఆ. మానవేంద్ర సత్యమతికి దుష్కర మెయ్య, దెఱుక గలుగువాని కిష్ట మెయ్య
దీనభక్తరతుని కీ రాని దెయ్యది, యెఱుక లేనివాని కేది కీడు. 48

వ. ఇట్లు సత్యంబు దప్పక కొడుకు నొప్పించిన వసుదేవునిపలుకు నిలుకడకు మెచ్చి
కంసుం డిట్లనియె. 49

ఆ. కొడుకు నీవు మరలఁ గొనిపొమ్ము వసుదేవ, వెఱపు లేదు నాకు వీనివలన
నల్ల వీనికి భవదష్టమపుత్రుండు, మృత్యు వఁట వధింతు మోఁద నతని. 50

వ. అనిన నానకదుందుభి నందనుం గొని చనియు నానందంబు నొందక దుష్టస్వ
భావుం డగుబావపలుకులు విని కును లుకు చుండె నంత. 51

సీ. ఒకనాఁడు నారదుం డొయ్యన కంసునియింటికిఁ జనుదెంచి యేకతమున
మందలోపల నున్ననందాదులును వారిభార్యలుఁ బుత్రులు బాంధవులును
దేవకి మొదలగుతెఱువలు వసుదేవుఁ డాదిగాఁ గలసర్వయాదవులును
సుఁలు గాని నిజంబు సరులు గా రని చెప్పి కంసుండ వీవు రక్కసుఁడ వనియు

ఆ. దేవమయుఁడు చక్రి దేవకీదేవకిఁ, బుత్రుఁ డై జనించి భూతలంబు
నెఱుపఁ బుట్టినట్టిచెనఁటిదైత్యుల నెల్లఁ, జంపు ననుచుఁ జెప్పి చనియె దివికి. 52

క. నారదుమాటలు విని పె,ల్లారాటముఁ బొంది యదువు లనిమిషు లనియుక్
నారాయణకరఖడ్గవి,దారితుఁ డగుకాలసేమి దా ననియు మదిన్. 53

మ. కలఁగం బాఱి మఱందిఁ జెల్లెలి నుదగ్రక్రోధుఁ డై పట్టి బ
ద్ధులఁ గావించి హరిం దలంచి వెసఁ దోడ్తో వారు గన్నట్టిపు
త్రులఁ జంపెఁ గురు నుగ్రసేను యదుఁ దద్భోజాంధకాధీశు ని
ర్మలుఁ బట్టెం గడు వాలి యేలెఁ జల మార్ణ శూరసేనంబులన్. 54

ఆ. తల్లిఁ దండ్రి నైనఁ దమ్ముల నన్నల, సఖుల నైన బంధుజనుల నైన
రాజ్యకాంక్షఁ జేసి రాజులు సంపుదు, రఘనిఁ దఱిచు జీవితార్థ మగుచు. 55

వ. మఱియు బాణ భౌమ మాగధ మహాశన కేళి ధేనుక బక ప్రలంబ తృణావర్త
చాణూర ముష్టి కారిష్ట ద్వివిద పూతనాదిసహాయసమేతుం డై కంసుండు గతనం

బున మదంబు లడంచిన వదనంబులు వంచికొని సదనంబులు విడిచి యదవ లై
యదువులు పదవులు వదలి నిషధకురుకోసలవిదేహావిదర్భ కేకయపాంచాలపాల్వ
దేశంబులు సొచ్చిరి మచ్చరంబులు విడిచి కొందఱు కంసునిం కొలిచి నిలిచి రంత.

క. తొడిఁ నొడిఁ గంసుఁడు దేవకి, కొడుకుల నార్వ్వార వధింప గురుశేషాఖ్యం
దొడ వగుహరిరుచి యాసతి, కడుపున నేడవది యైనగర్భం బయ్యెన్. 57

వ. అయ్యవసరంబున విశ్వరూపుం డగుహరి దన్ను నమ్మినయదువులకుఁ గంసుని
వలన భయంబు గలుగు నని యెఱింగి యోగమాయాదేవి కి ట్లనియె. 58

సీ. గోపికాజనములు గోపాలకులు నున్నపసులమందకు: బొమ్ము భద్ర నీవు
వసుదేవుభార్యలు వరుసఁ గంసునిచేత నాఁకలఁ బడి యుండ నందుఁ జొరక
తలఁగి రోహిణి యసుతరళాక్షి నందగోకులమందు నున్నది గుణగణాఢ్య
దేవకికడుపున దీపించు శేషాఖ్య మైననాతేజ మీ వమరఁ బుచ్చి

ఆ. నేర్పు మెరసి రోహిణీదేవికడుపునఁ, జొనుపు దేవకికిని సుతుఁడ నగుదు
నంశభాగయుతుఁడ నై యశోదకు నందు, పొలఁతి కంత మీఁదఁ బుట్టి దీవు.

క. నానావిధసంపదలకుఁ, దానక మై సర్వకామదాయిని వగునిఁ
మానవులు భక్తిఁ గొలుతురు, కానికలును బలులు నిచ్చి కల్యాణమయీ. 60

వ. మఱియు నిన్ను మానవులు దుర్గ భద్ర కాళి విజయ వైష్ణవి కుముద చండిక
కృష్ణ మాధవి కన్యక మాయ నారాయణి యీశాన శారద యంబిక యను
పదునాలుగునామంబులం గొనియాడుదు రయ్యోస్థానంబులయం దని యెఱింగించి
సర్వేశ్వరుం డగుహరి పొ మ్మని యాన తిచ్చిన మహాప్రసాదం బని యయ్యోగ
నిద్ర యియ్యకొని మ్రొక్కి చయ్యన నియ్యల కయ్యెడ వాసి వచ్చి. 61

తే. దేవకీదేవికడుపులోఁ దేజరిల్లు, దీప్తగర్భంబు మెల్లన తిగిచి యోగ
నిద్రరోహిణికడుపున నిలిపిచనియెఁ, గడుపు దిగె నంచుఁబౌరులుగలఁగఁబడఁగ. 63

వ. అంత.

ఆ. బలము మిగులఁ గలుగ బలభద్రుఁ డన లోక,రమణుఁడగుటఁ జేసి రాముఁడనఁగ
సతికిఁ బుట్టె గర్భసంకర్షణమున సం,కర్షణుం డనంగ ఘనుఁడు సుతుఁడు. 64

వ. తదనంతరంబ. 65

క. ఆనకదుందుభి మనమున, శ్రీనాథుం డంశభాగశిష్టతఁ జొరఁగఁ
భానురుచి నతఁడు వెలిఁగినఁ, గానఁగఁ బట్టయ్యె భూతగణములకు నృపా. 66

ఉ. ఆవసుదేవుఁ డంతఁ దనయం దఖిలాత్మక మాత్మభూతమున్
భావనరేఖమున్ భువనభద్రము నై వెలుఁ గొందు చున్నల
క్ష్మీవిభుతేజ మచ్చుపడఁ జేర్చినఁ దాల్చి నవీనకాంతితో
దేవకి యొప్పెఁ బూర్వ యగుదిక్పతి చంద్రునిఁ దాల్చుకైవడిన్. 67

వ. అనిన విని తరువాతివృత్తాంతం బె ట్లయ్యె నని రా జడిగిన శుకుం డి ట్లనియె. 68

క. గురుతరముగఁ దనకడుపున, సరసిజగర్భాండభాండచయములు గలయా
వారి దేవకికడుపున భూ, భరణార్థము వృద్ధిఁ బొందె బాలార్కక్రియన్. 69

వ. అంత. 70

సి. విమతులమోములు వెలవెలఁ బాఱంగ విమలాస్యమోము వెల్వోలుకఁ బాఱె
మలయువైరులకీర్తి మాసి నల్లన గాఁగ నాఁతిచూచుకములు నల్ల నయ్యె
దుష్టాలయంబుల ధూమరేఖలు వుట్ట లేమయారున రోమలేఖ మెఱసె
నరిమానసముల కాహారవాంఛలు దప్ప వనజాక్షి కాహారవాంఛ దప్పె

తే. శ్రమము సంధిల్లె రిపులకు శ్రమము గదుర
జడత వాటిల్లె శత్రులు జడనుపడఁగ
మన్ను రుచి యయ్యెఁ బగతురు మన్ను సొరఁగ
వెలఁదియుదరంబులోఁ హరి వృద్ధిఁ బొంద. 71

వ. మఱియును. 72

సి. సలిల మాయెలనాఁగ జఠరార్భకునిఁ గానఁ జనినకైవడి ఘర్మసలిల మొప్పె
నొగిఁ దేజమాయింతియుదరడింభకుఁ గొల్వఁ గదిసినక్రియదేహకాంతి మెఱసె:
బవనుఁ డాకొమ్మ గర్భస్థుని సేవింప నొలసె నా మిక్కిలియూర్పు లమరెఁ
గుంభిని యాలేమ కుఱుగు నర్చింపఁ జొచ్చుభంగిని మంటిచొరవ దనరె

ఆ. గగన మిందువదనకడుపులో బాలు స్నేహలకు రూపు మెఱసి వచ్చినట్లు
బయలువంటినడుము బహుళమయ్యెను బంచ, భూతమయుఁడులోనఁబొదలసతికి. 74

వ. తదనంతరంబ.

సి. అతివకాంచీగుణం బల్లన బిగియంగ వైరిపథూగుణవ్రజము వదలె
మెల్లన తన్వంగి మెయిదీవ మెఱుఁ గెక్క దుష్టాంగనాతనుద్యుతు లడంగె
నాతి కల్లన భూషణములు పల్వలన గాఁ బరసతీభూషణపంక్తు లెడలెఁ
గలకంఠి కొయ్యన గర్భంబు దొడ్డు గాఁ బరిపంథిదారగర్భములు వగిలెఁ

తే. బొలఁతి కల్లన నీళ్లాడుప్రొద్దు లెదుగ, నహితవల్లభ లైదువ లై తనర్చు
ప్రొద్దులన్నియుఁగ్రమమునఁబోవఁదొడగె,నువిదకడుపున నసురారి యుంటఁజేసి. 76

వ. ఇవ్విధంబున.

ఆ. జ్ఞానఖలునిలోనికారదయునుబోలె, ఘటములోనిదీపకళికవోలె
భ్రాంతయింట నాఁకఁ బడి యుండె దేవకీ, కాంత విశ్వగర్భగర్భ యగుచు. 77

వ. అంత నక్కాంతాతిలకంబునెమ్మొగంబు తెలివియును మేనిమెఱుంగును మెలంగెడి
సొబగునుం జూచి వెఱఁగుపడి తఱచు వెఱచుచుఁ గంసుండు దనలోని ట్లనియె.

క. కన్నులకుఁ జూడ బరువై, యున్నది యెలనాఁగగర్భ ముల్లము గలఁగన్
మున్నెన్నఁడు ని ట్లుండదు, వెన్నుఁడు సొరఁ బోలు గర్భవిపరములోనన్, 79

ఉ. ఏమి దలంచువాఁడ నిఁక నెయ్యది కార్యము నాఁటినాఁటికిం

గామినిచూలు పెం పెసఁగె గర్భిణీ జెల్లెలి నాఁడుపేద నే
నే మని చంపువాఁడఁ దగ వే లని చంపితి నేని శ్రీయు ను
ద్దామయశంబు నాయువును ధర్మమునుం జెడి పోవ కుండునే. 80

క. వావి యొఱుంగసిక్రూరుని, జీవన్మృతుఁ డనుచు నింద సేయుదు రతఁడుం
బోవును నరకమునకు దు, ర్భావముతో బ్రదుకు టొక్క-బ్రదుకే తలఁపన్. 81

వ. అని నిశ్చయించి క్రౌర్యంబు విడిచి ధైర్యంబు నొంది గాంభీర్యంబు వాటించి శౌర్యంబు ప్రకటించికొనుచు దిగ్గనం జెలియలిం జంపునగ్గలిక యొ గ్గని యుగ్గడించి మాని మౌనియుంబోలె నూర కుండియు. 82

ఆ. పాప రానిదొడ్డపగ వుట్టె నిఁక నెట్లు, లిందుముఖికిఁ జక్రి యొపుడు వుట్టుఁ
బుట్టినపుడె పట్టి పురిటింటిలోఁ దెగఁ, జూతు ననుచు నెదురు సూచుచుండె. 83

వ. మఱియు వై రానుబంధంబున నన్యానుసంధానంబు మఱచి యతండు. 84

క. తిరుగుచుఁ గుడుచుచుఁ ద్రాగుచు, నరుగుచుఁ గూర్చుండి లేచు చనవరతంబున్
హరిఁ దలఁచి తలఁచి జగమా,హరిమయ మని చూచెఁ గంసుఁ డాజినియలుకన్. 85

వ. వెండియు. 86

సి. శ్రవణరంధ్రముల నేశబ్దంబు వినఁబడు నది హరిరవ మని యాలకించు
నతిమార్గమున నెయ్యది సూడఁబడు నది హరిమూర్తి గానోపు నంచుఁ జూచుఁ
దిరుగుచో దేనిఁంబు తృణ మైన సోఁకిన హరికరాఘాతమో యనుచు నులుకు
గంధంబు లేమైన ఘ్రాణంబు సోఁకిన హరిమాలికాగంధ మనుచు నదరుఁ

ఆ. బలుకు లెవ్వియైనఁ బలుకుచో హరిపేరు, వలుకఁబడియొ ననుచు భ్రమసి పలుకుఁ
దలఁపు లెట్టి వైనఁ దలఁచి యాతలఁపులు, హరితలంపు లనుచు నలుగఁదలఁచు. 87

వ. అయ్యవసరంబున ననుచరసమేతు లైనదేవతలును నారదాదిమునులునుం గూడి నడవ నలువయును ముక్కంటియు నక్కడకు వచ్చి దేవకీదేవిగర్భంబున నర్భకుం డై యున్నపురుషో త్తము ని ట్లని స్తుతియించిరి. 88

బ్రహ్మాదిదేవతలు దేవకీగర్భస్థుం డగుశ్రీకృష్ణుని స్తుతించుట

పృ. సత్యవ్రతుని నిత్యసంప్రాప్తిసాధనుఁ గాలత్రయమునందుఁ గలుగువాని
భూతంబు లైదును బుట్టుచో టగువాని నైదుభూతంబులం దమరువాని
నైదుభూతంబులు నడఁగినపిమ్మటఁ బరఁగువానిని సత్యభాషణంబు
సముదర్శనంబును జరపెడువానిని నిన్నాశ్రయింతుము నీయధీన

తే. మాయచేత నెఱుకమాలినవారలు, పెక్కుగతుల నిన్నుఁ బేరుకొందు
రెఱుఁగ నేర్చువిబుధు లేకచిత్తంబున, నిఖిలమూర్త లెల్ల నీవ యండ్రు. 89

వ. అదియునుం గాక. 90

సీ. ప్రకృతియొక్కటిపాదుఫలములుసుఖదుఃఖములు రెండుగుణములు మూఁడువేళ్లు
తగురసంబులు నాల్గు ధర్మార్థముఖరంబు లెఱుఁగెడివిధము లై దింద్రియంబు

లాఁటి స్వభావంబు లాశోకమోహాదు లూర్తులు ధాతువు లొక్కయేడు
పైపోర లెనిమిది ప్రంగలు భూతంబు లైదు బుద్ధియు మనోహంకృతులును
తే. రంధ్రములుదొమ్మిదియుఁ గోటరములు ప్రాణ,పత్త్రిదశకంబు జీవేశపక్షియుగముఁ
గలుగు సంసారవృక్షంబుగలుగఁజేయఁ, గావ నడఁగింప రాజ వొక్కరుఁడ వీవ.

క. నీదెసఁ దమచిత్తము లిడి, యేదెసలకుఁ బోక కడతు రెఱుక గలుగువా
రా దూడయడుగుక్రియ నీ, పాదం బనునావకతన భవసాగరమున్. 92

ఆ. మంచివారి కెల్ల మంగళప్రద లయ్యిఁ, గల్లరులకు మేలు గానియట్టి
తనువు లెన్ని యైనఁ దాల్చి లోకములకు, నేమ మెల్లప్రొద్దుఁ జేయు దీవు. 93

క. ఎఱిఁగినవారల మనుచును, గొఱగూలినయెఱుక లెఱిఁగి కొందఱు నీపే
రెఱిఁగియుఁ దలఁపఁగ నొల్లరు, పఱితు రధోగతులజాడఁ బద్మదళాక్షా. 94

క. నీవా రై నీదెసఁ దమ, భావంబులు నిలిపి ఘనులు భయనిరహితు లై
యేపిష్ణుంబులఁ జెందక, నీవఱ లెడిమేటిచోట నెగడుదు రీశా. 95

క. నిను నాలుగాశ్రమంబుల, జనములు సేవింప నఖిలజగముల సత్త్వం
బును శుద్ధంబును శ్రేయం,బును ననుగాత్రంబు నీవు వొందుదువు హరీ. 96

సీ. నలినాక్ష సత్త్వగుణంబు నీగాత్రంబు గా దేని విజ్ఞానకలిత మగుచు
నజ్ఞానభేదకం బగు నెట్లు గుణములయందును వెలుఁగ నీ వనుమతింపఁ
బడుదువు సత్త్వరూపంబు సేవింపంగ సాక్షాత్కరింతువు సాక్షి వగుచు
వాజ్ఞానసముల కవ్వలి దైనమార్గంబు గలుగునీగుణజన్మకర్మరహిత

తే. మైనరూపును బేరు నత్యనఘబుద్ధు
లెఱుఁగుదురు నిన్నుఁ గొల్వ నూహించుకొనుచు
వినుచుఁ దలఁచుచుఁ బొగడుచు వెలయువాఁడు
భవము నొందఁడు నీపాదభక్తుఁ డగును. 97

క. ధరణీభారము వాసెను, పురుషోత్తమ యీశ నీదుపుట్టువున భవ
చ్చరణాంబుజముల ప్రాపున, ధరణియు నాకసముఁ గాంచెదము నీకరుణన్. 98

ఉ. పుట్టువు లేనినీ కభవ పుట్టుట క్రీడయ కాక పుట్టుటే
యెట్టనుడుక భవాదిదశ లెల్లను జీవులయం దవిద్య దాఁ
జుట్టుచు నుండుఁ గాని నినుఁ జుట్టినదిం బలెఁ బొంత నుండియుం
జుట్టుఁగ లేమిఁ దత్క్రియలఁ జొక్కనియొక్కటి వాదు వీశ్వరా. 99

మ. గురుపాతీనమ వై జలగ్రహమ వై కోలంబ వై శ్రీనృకే
సరి వై భిక్షుఁడ వై హయాననుఁడ వై త్రైదేవతాభర్త వై
ధరణీనాథుఁడ వై దయాగుణగణోదారుండ వై లోకముల్
పరిరక్షించిన నీకు మ్రొక్కెద మిలాభారంబు వారింపవే. 100

క. ముచ్చిరి యున్నది లోకము, నిచ్చలుఁ గంసాదిఖలులు నిర్దయు లేఁచఁ

మచ్చిగఁ గావఁగ వలయును, విచ్చేయుము తల్లికడుపు వెడలి ముకుందా. 101

వ. అని మఱియు దేవకీదేవిం గనుంగొని. 102

మత్తకోకిలము. తల్లి నీయుదరంబులోనఁ బ్రథానపూరుషుఁ డున్నవాఁ
డెల్లి పుట్టిఁ గంసుచే భయ మింత లేదు నిజంబు మా
కెల్లవారికి భద్ర మయ్యెడు నింక నీకడు పెప్పుడుం
జల్లగా వలె యాదవావళి సంతసంబునఁ బొందఁగన్. 103

వ. అని యివ్విధంబున హరిం బొగడి దేవకీదేవిని దీవించి దేవత లీశానబ్రహ్మల
మున్నిడుకొని చని రంత. 104

శ్రీకృష్ణావతారఘట్టము

క. పంకజముఖ నీ ళ్లాడను, సంకటపడ ఖలులమానసంబుల నెల్లన్
సంకటము దోఁచె మెల్లన, సంకటములు లేమి దోఁచె సత్పురుషు లకున్. 105

సీ. స్వచ్ఛంబు లై పొంగె జలరాసు లేడును గలఘోషణముల మేఘ బు లుఱిమె
గ్రహతారకలతోడ గగనంబు రాజిల్లె దిక్కులు మిక్కిలి తెలివిఁ దాల్చెఁ
గమ్మనిచల్లనిగాలి మెల్లన వీచె హోమానలంబు చె న్నొంది వెలిఁగెఁ
గొలఁకులు కమలాళికులములై సిరి నొప్పెఁ బ్రవిమలతోయ లై పాఱె నదులు
తే. వరపురగ్రావఘోషలై వసుధయొప్పె, విహగరవపుష్పఫలముల వెలసె వనము
లలరుసోనలు గురిసి రయ్యమరవరులు, దేవదేవుని దేవకీదేవి గనఁగ. 106

క. పాడిరి గంధర్వోత్తము, లాడిరి రంభాదికాంత లానందమునం
గూడిరి సిద్ధులు భయముల, వీడిరి చారణులు మొరసె వేల్పులభేరుల్. 107

వ. అయ్యవసరంబున. 108

క. సుతుఁ గనె దేవకి నడురే, యతిశుభగతిఁ దారలును గ్రహంబులు నుండఁ
దితిసుతనిరాకరిష్ణుఁ, శ్రితవదనాలంకరిష్ణు జిష్ణుఁ విష్ణున్. 109

క. వెన్నుని నతిప్రసన్ననిఁ, గ్రన్నన గని మెఱుఁగుఁబోఁడి గడు నొప్పారెం
బున్నమనాఁడు కళానిధిఁ, గన్నమహేంద్రాశ చెలువు గలిగి నరేంద్రా. 110

వ. అప్పుడు. 111

సీ. జలధరదేహు నాజానుచతుర్బాహు సరసీరుహాక్షు విశాలవక్షు
జారుగదాశంఖచక్రపద్మవిలాసుఁ గంఠకౌస్తుభమణికాంతిభాసుఁ
గమనీయకటిసూత్రకంకణకేయూరు శ్రీవత్సలాంఛనాంచితవిహారు
నురుకుండలప్రభాయుతకుంతలలలాటు వైదూర్యమునిగణవరకిరీటు
తే. బాలుఁ బూర్ణేందురుచిజాలు భక్తలోక, పాలు సుగుణాలవాలుఁ గృపావిశాలుఁ
జూచి తిలకించి పులకించి చోద్యమంది, యుబ్బి చెలరేఁగి వసుదేవుఁడుత్సహించె.

క. స్నానము సేయఁగ రామని, నానందరసాబ్ధిమగ్నుఁ డై విప్రులకున్
ధేనువులం బదివేలను, మానసమున దారవోసె మతి యిచ్చటకున్. 113

114

వ. మఱియు వసుదేవుండు.

క. ఈపురిటియింటి కుద్యద్దీపంబునుబోలెఁ జాల దీపించె నిజం
బీపాపఁడు నలుమొగముల, యాపాపనిఁ గనినమేటి యగు నని భక్తిన్. 115

ఆ. చాఁగి మ్రొక్కి లేచి సరగున నొసలిపైఁ, గేలుఁదమ్మిదోయిఁ గీలుకొలిపి
పాపఁ డనక వెఱిక పాపని మొదలింటి, పోక లెల్లఁ దలఁచి పొగడఁ దొడఁగె.

క. ఏ నిన్ను నఖిలదర్శను, జ్ఞానానందస్వరూపు సంతతు నపరా
ధీసుని మాయాదూరుని, సూనునిఁ గాఁ గంటి నిట్టిచోద్యము గలదే. 117

క. అచ్చుగ నీమాయను మును, చెచ్చెరఁ ద్రిగుణాత్మకముగఁ జేసిన జగముం
జొచ్చినక్రియఁ జొరకుందువు, చొచ్చుటయును లేదు లేదు చొరకుండుటయున్.

సీ. అడియు నెట్లన మహదాదులఁ బోలెడి దై వేఱువేఱి గ్రై యన్నివిధము
లగుసూక్ష్మభూతంబు లమర షోడశవికారములతోఁ గూడి విరా ట్టనంగఁ
బరమాత్మునకు నీశుఁ బఱి పైనమేను సంపాదించి యందులోఁ బడియుఁ బడక
యుండు సృష్టికి మున్న యున్నకారణమున వానికి లోనిభవంబు గలుగ

ఆ. దట్లు బుద్ధి నెఱుఁగ ననువైనలాగునఁ, గలుగునింద్రియములకడల నుండి
వాని పట్టు లేక వరుస జగంబులఁ, గలసి యుండి యైనఁ గలయ వెపుడు. 119

క. సర్వము నీలోనిది గా, సర్వాత్ముఁడ వాత్మవస్తుసంపన్నుఁడ వై
సర్వమయుఁడ వగునీకును, సర్వేశ్వర లేవు లోను సంధులు వెలియున్. 120

ఆ. ఆత్మవలనఁ గలిగి యమరుదేహాదుల, నాత్మకంటె వేఱు లని యటంచుఁ
దలఁచువాఁడు మూఢతముఁడు గావున నీశ, విశ్వమెల్ల నీవ వేఱు లేదు. 121

122

వ. అదియునుం గాక.

సీ. గుణము వికారంబుఁ గోరికయును లేనినీవలన జగంబు నెఱి జనించుఁ
బ్రబ్బ లే దగు నంచుఁ బలుకుట దప్పుగా దీశుండ వై బ్రహ్మ మీవ యైన
నినుఁ గొల్చుగుణములు నీయానతులు సేయ భటులశౌర్యంబులు పతికి వచ్చు
పగిది నీగుణములబాగులు నీ వని తోఁచును నీమాయతొడఁ గూడి

ఆ. నీవు రక్తధవళనీలవర్ణంబుల, జగము సేయఁ గావ సమయఁ జూడ
దనరు దట్లు నేఁడు దైత్యుల దండింపఁ, బృథివిఁ గావ నవతరించి తీశ. 123

శా. మింటన్ మ్రోసినమ్రోత దాలిమిని లో మేఁ డ్రింప ముఁ నీవు నా
యింటం బుట్టిన వంచుఁ గంసుఁడు దొడిఁ హింసించె నీ యన్నలం
గంటం గూరుకుఁ దేఁడు నీయుదయ మాకారాజనుల్ సెప్పఁ గా
బంటింపం డెదురేఁగుదెంచు వడి నీపై నేఁడు సన్నద్ధుఁ డై. 124

దేవకీదేవి స్వామిని స్తుతించుట

వ. అను చుండ దేవకీదేవి మహాపురుషలక్షణుండును విచక్షణుండును సుకుమా
రుండును నైనకుమారునిం గని కంసునివలనివెఱపున శుచిస్మిత యై యిట్లనియె.

సీ. అట్టిట్టి దనరాని దై మొద లై నిండుకొన్న దై వెలుఁగుచు గుణము లేని
దై యొక్కచందంబు దై కల దై నిర్విశేష మై క్రియ లేక చెప్ప రాని
దేరూప మని శ్రుతు లెప్పుడు నొడివెడి నారూప మగుచు నథ్యాత్మదీప
మై బ్రహ్మ రెండవయర్థంబుతుది జగంబులు నశింపఁగఁ బెద్దభూతగణము

ఆ. సూక్ష్మభూతమందుఁ జొరఁగ నాభూతంబు
ప్రకృతిలోనఁ జొరఁగ ప్రకృతి వోయి
వ్యక్తమందుఁ జొరఁగ వ్యక్త మడంగను
శేషసంజ్ఞ నీవు సెలువ మగుదు. 126

ఉ. విశ్వము లీలఁ ద్రిప్పుచు నవిద్యకుఁ జుట్టమ వైననీకుఁ దా
శాశ్వత మైనకాల మిది సర్వము వేడబ మందు రట్టివి
శ్వేశ్వర మేలుకుప్ప నిను నెవ్వఁడు గోరి భజించు వాఁడ పో
శాశ్వతలక్ష్మిమృత్యుజయసౌఖ్యయుతుం డభయుండు మాధవా. 127

మత్తకోకిలము. ఒంటినిల్చి పురాణయోగులు యోగమార్గనిరూఢు లై
కంటి మందురు కాని నిక్కమ కాన రీభవదాకృతిం
గంటి భద్రముఁ గంటి మాంసపుఁగన్నులం గనఁ బోల దీ
తొంటిరూపుఁ దొలంగఁ బెట్టుము తోయజేక్షణ మ్రొక్కెదన్. 128

ఆ. విలయకాలమందు విశ్వంబు నీపెద్ద, కడుపులోన దాఁచుకడిమిమేటి
నటుఁడ వీవు నేఁడు నాగర్భజుఁడ వౌట, పరమపురుష వేడబంబు గాదె. 129

తరలము. నలినలోచన నీవు నిక్కము నాకుఁ బుట్టెద వంచు నీ
ఖలుఁడు గంసుఁడు పెద్దకాలము కారయింట నడంచె దు
ర్మలినచిత్తుని నాజ్ఞ సేయుము మమ్ముఁ గావుము భీతులఁ
నులుసు లేక ఫలించె నోఁచిననోము లెల్లను నీవ యై. 130

దేవకీదేవులపూర్వజన్మముల వృత్తాంతము

వ. అని యిట్లు దేవకీదేవి విన్నవించిన నీశ్వరుం డిట్లనియె నవ్వా నీవు దొల్లి
స్వాయంభువమన్వంతరంబునఁ బృశ్ని యనుపరమపతివ్రతవు వసుదేవుండును
సుతపుం డనుప్రజాపతి మీ రిరువురును సృష్టికాలంబున బ్రహ్మాపంపునం బెంపున
నింద్రియంబుల జయించి తెంపున వానగాలియొండమంచులకు సైరించి యేక
ఱము లయి యాకలములు దిని యేకలంకంబును లేక వేండ్రంబుగఁ బండ్రెం
డు వేలదివ్యవర్షంబులు దపంబులు సేసిననెపంబున మీరూపంబులు మెఱయ
నోజ నాజపంబులు సేసి డాసి పేర్చి యర్చింప మీకు నాకుం గలరూపుఁ జూపి
యేను దిరంబు లగువరంబులు వేఁడఁ డనిన మీరు నామాయం బాయనిమో
హంబున బిడ్డలు లేనిదొడ్డయడ్డంబున దుర్దమం బగునపవర్గంబు గోరక నాయీ
డుకొడుకు నడిగిన మెచ్చి యట్ల వరం బిచ్చి మీ కేను బృశ్నిగర్భం డన నర్భ

కుండ నయితి మఱియును. 131

క. అదితియుఁ గశ్యపుఁడును నన, విదితుల రగుమీకుఁ గుఱుచవేషంబున నే
నుదయించితి వామనుఁ డనఁ, ద్రిదశేంద్రానుజుఁడ నై ద్వితీయభవమునన్. 132

క. ఖిప్పుడు మూఁడవబామునఁ, దప్పక మీకీరువురకును దనయుఁడ నైతిం
జెప్పితిఁ బూర్వము మీయం, దెప్పటికిని లేదు జన్మ మిటపై నాకున్. 133

క. నందనుఁ డనియుం బరమా, నందం బగుబ్రహ్మ మనియు ననుఁ దలఁచుచు నా
పెం దెరువు నొందెదరు నా, యందలి ప్రేమమున భవము నందరు మీరల్. 134

135

ప. అని యిట్లు పలికి యీశ్వరుం డారూపంబు విడిచి.

క. జెప్ప లిడక తలిదండ్రులు, దప్పక తనుఁ జూడ మాయఁ దనరి లలితుఁ డై
యప్పు డటు గన్నపాపని, యొప్పున వేడుకలు సేసె నొకకొన్ని నృపా. 136

ప. అంత వసుదేవుండు దనకుం జేయవలసినపను లీశ్వరుం డైనహరివలన నెఱింగిన
వాఁడు గావున. 137

క. ఆపురిటియిల్లు వెలువడి, పాపనిఁ దరలించుకొనుచుఁ బఱచెద ననుచున్
రూపింప నంబభార్యకుఁ, బాప యగుచు యోగమాయ ప్రభవించె నృపా. 138

139

ప. అయ్యవసరంబున.

క. బిడ్డనిఁ గరముల మోమ్మున, నడ్డంబుగఁ బట్టి పదము లల్లన యిడుచున్
జడ్డన గావలివారల, యొడ్డు గడచి పురిటిసాల యొయ్యన వెడలెన్. 140

141

వ. అంత నట.

క. నందునిసతికి యశోదకుఁ, బొందుగ హరియోగమాయ పుట్టిన మాయా
స్పందమున నొక్కయెఱుఁగమి, క్రందుకొనియె నూరివారిఁ గావలివారిన్. 142

వ. అప్పుడు సప్పుడు గా కుండఁ దప్పుటడుగు లిడుచు నినుపగొలుసుల మెలుసుల
వీడినఁ దాలంబులు మహోత్తాలుం డయిన బిడ్డనికి నడ్డంబు గాక కీలూడి వీడి
పడ నరళంబులు విరళంబు లయిన సరళంబు లగు మొగసాలలం గడచి పాప
తేఁడు వాకిండ్లు మరల మూయుచుఁ బడగ లెడ గలుగ విప్పి కప్పి యేచి కాచి
కొని వెంట నంటి రాఁగఁ దూఁగి నడచునెడ. 143

క. ఆశౌరికిఁ దెరు వొసఁగెఁ బ్ర, కాశోద్ధతతుంగభంగకలితధరాశా
కాశ యగుయమున మును సీ, తేశునకుఁ బయోధి త్రోవ యిచ్చినభంగిన్. 144

వ. ఇట్లు యమున దాఁటి దూఁటి చని నందునిమందం జేరి యం దమందనిద్రం
బొంది యొడ లెఱుంగనిగొల్లలం దెలుప నొల్లక నిత్యప్రసాద యగుయశోద
శయ్య నొయ్యన చిన్ని నల్లనయ్య నునిచి చయ్యన నయ్యశ్వకూఁతు నెత్తుకొని
మరల నింటికిఁ బంటింపక వచ్చి యచ్చిఱుతపాపను దేవకీప్రక్కం జక్కఁ నిడి.

క. పదముల సంకెల లిడుకొని, మదిఁ దలఁకుచు శూరసుతుఁడు మందుఁడుఁబోలెఁ
బెదరు గలరీతి దేహము, గదలించుచు నొదిఁగి యుండె గఱువతనమునన్. 146

క. వనజాతునిఁ జెచ్చుటయును, దనసుతఁ గొనిపోవుటయును దా నెఱుఁగక మూఁ
గిననిద్రఁ జొక్కి యుండెను, వనజాక్షీ యశోద రేయి వసుధాధీశా. 147

సీ. అంత బాలిక యావు రని యేడ్చుచిఱుచప్పు డాలించి వే కన నాఁకయింటి
కావలివారు మేల్కొని చూచి తెలుపులతాళములో తొంటివిధమున నుండఁ
జెలిసి చక్కన వచ్చి దేవకీ నీ ళ్లాడె రమ్మని భోజరాజుతోడఁ
జెప్పిన నాతఁడు సిడిముడిపాటుతోఁ దల్పంబుపై లేచి తత్తఱమున

తే. వెండ్రుకలు వీడఁ బై చీర వ్రేలి యాడఁ
దాల్మి కీ లూడ రోషాగ్ని దర్పమూడ
భూరివైరంబుతోఁ గూడఁ బురిటియింటి
జాడఁ జనుదెంచి యాపాపఁ జంపఁ గదియ. 148

వ. అంత దేవకీదేవి యడ్డంబు వచ్చి యిట్లనియె. 149

ఉ. అన్న శమింపుమన్న తగ దల్లుఁడు గాఁ డిది మేనగోడ లా
మన్నన సేయుమన్న విను మానినిఁ జంపుట రాచపాడి గా
దన్న సుకీర్తి వై మనఁ గదన్న మహాత్ములు వోవుత్రోవఁ బో
వన్న భవత్సహోనరిఁ గదన్న నిన్ను శరణంబు వేఁడెదన్. 150

క. కట్టా యార్యురుగొడుకులఁ, బట్టి వధించితివి యాఁడుబడు చిది గోడల్
నెట్టన చంపఁగ వలెనే, కట్టిఁడివి గదన్న యన్న కరుణింపఁ గదే. 151

క. పుత్రుఁడు నీబ్రతుకునకును, శత్రుం డని వింటి గాన సమయింపఁ దగుం
బుత్రులకు నోఁచ నైతిని, బుత్రీదానంబు సేసి పుణ్యముఁ గనవే. 152

వ. అని పయ్యెదఁ జక్కఁ సవరించుకొనుచుఁ బలవరించుచు భ్రాంతిపడి కూఁతు
గ్రక్కున నక్కునం జక్కఁ హత్తించుకొని చెక్కుచెక్కున మోపి చయ్యన ను
త్తరీయాంచలంబున సంచలతం గప్పి చప్పుడు గాఁ గుయ్యిడ నయ్యెడం గ్రయ్యం
బడి వాఁడు బోఁడిమి నెడఁ దోఁబుట్టువుం దిట్టి చిట్టిపట్టి నావు రని వాపోఁ గావ
రంబున నడుగు లొడిసి తిగిచి వడిం బెడిసిపడం బుడమిపయిం బడవైచిన నబ్బా
లయు నేలం బడక యవలీల నెగసి నవ్యదివ్యమాలికాగంధబంధురమణిహారాం
బరాద్యలంకారమనోహారిణియు గదా శంఖచక్రచర్మశరచాపాసిశూలధారిణి
యు నై యెనిమిదికరంబులం గరం బొప్పుచు సిద్ధచారణకిన్నరగరుడగంధర్వాది
వైమానికనికాయంబు గానిక లిచ్చి పొగడ నెగడుచు . నచ్చరలయాటపాట
లకు మెచ్చుచు మింట నుండి కంటఁబడి కంటువడఁ గంసున కిట్లనియె. 153

ఉ. తెంపరి వై పొరిం బొరిని దేవకిబిడ్డలఁ జిన్నికుఱ్ఱలం
జంపితి వంత నైన నుపశాంతి వహింపక బాలమీఁద నొ
ప్పింపఁగ నిస్సిరో యిదియు బీరమె నాసరస జనించి నిఁ
జంపెడివీరుఁ డొక్కఁ డెస సత్కృతి నొందెడువాఁడు దుర్మతీ. 154

వ. అని పలికి. 155

క. మహనీయగుణాస్పద యై, మహిలో నాదేవి జనము మన్నింపం గా
బహునామనివాసంబుల, బహునామములం జరించె భద్రాత్మికయై. 156

వ. అంత నాబోటి వలికినకలికిపలుకులు ములుకులై చెవులఁ జిలికిన నులికిపడి
జళుకు గదిరినమనంబున ఘనంబుగ వెఱఁగంది కంది కుందెమ దేవకీవసుదేవుల
రావించి యాదరంబున సంభావించి చేరి వారితో ని ట్లనియె. 157

ఉ. పాపుఁడ బాలఘాతకుఁడ బంధువిరక్తుఁడ దుష్టచిత్తుఁడం
గోపనుఁడం జరన్మృతుఁడ గ్రూరుఁడ బ్రాహ్మణహంతభంగి మీ
పాపలఁ జంపితిం బయలిపల్కుల నమ్మితి సాధులార నా
పాపము లుగ్గడింపక కృపాపరు లై కనరే శమింపరే. 158

ఉ. ఒక్కొకఁ డ్రాణు లందఱు నిజోచితకర్మము లోలిఁ ద్రిప్పఁగా
నొక్కొకమేనితోఁ బొడమి యొక్కొకత్రోసను రాకవోకలం
జిక్కులఁ బొందు చుండుదురు చెల్మిని సంసృతితోడఁ బాయ రే
నెక్కడిహంత మీశిశువు లెక్కడి హన్యలు దూఱ నేటికిన్. 159

క. పగతురఁ జెఱచితి ననియును, బగతురచేఁ జెడితి ననియు బాలుఁడు దలఁచుం
బగ చెలుములు లే వాత్మకుఁ, బగ చెలుములకీలు కర్మబంధము సుండీ. 160

వ. అని పలికి కన్నీరు నించి వగచి వెఱచుచు దేవకీవసుదేవులపాదంబులఁ బట్టు
కొని సంకెలలు విప్పించి మిక్కిలి యక్కఱ గలవాక్యంబుల నైక్యంబులు నెఱి
పిన వారును బరితప్తుం డైనకంసునిం జూచి రోషంబును బాసి రంత నావసు
దేవుండు బోవ కి ట్లనియె. 161

శా. బావా నీవచనంబు నిక్కము సుమీ ప్రాణుల్ గతజ్ఞాను లై
నీవే నంచును లోభమోహమదభీనిర్మిత్రతామోదశో
కావేశంబుల నొండొరుం బొడుతు రేకాకారుఁ డై సర్వరూ
పావిష్టుం డగునీశ్వరుం దెలియ లే రన్యోన్యవిభ్రాంతులై. 162

వ. అని యిట్లు ప్రసన్న లైన దేవకీవసుదేవులయనుజ్ఞ వడసి కంసుం డింటికిం జని
యా రేయి గడపి మఱునాఁడు ప్రొద్దున గ్రద్దనం దనకుఁ బరతంత్ర లగుమంత్రి
లరావించి యోగనిద్రవలనం దా వినినవృత్తాంతం బంతయు మంతనంబుననెఱిం
గించిన నపుడు వార లతని కి ట్లనిరి. 163

క. ఇట్టయినఁ దడయ నేటికిఁ, బట్టణముల మందలందుఁ బల్లెల నెల్లం
బుట్టిడి పెరిగెడి శిశువులఁ, బట్టి వధించెదము మ్ముఁ బంపు మధీశా. 164

మ. భవదీయోజ్జ్వలబాహుచాపవిలసద్బాణావళీభగ్న లై
దివిజాధీశ్వరు లేక్రియం జనిరో యే దేశంబులఁ డాఁగిరో
శివునిం జొచ్చిరో బ్రహ్మఁ జెంబిరో హరిఁ సేవించిరో మాయావృ
త్తి వనాంతంబుల నిల్చిరో మనకు శోధింపం దగున్ వల్లభా. 165

క. నొచ్చిరి శాత్రవు లనుచును, విచ్చలవిడిఁ దిరుగ వలదు వివిధాకృతులన్
మ్రుచ్చిలి వత్తురు వారలు, సచ్చినయందాఁక మఱవఁ జన దధిపునకున్. 166

క. ఒత్తికొనుచు రానీఁ జన, దెత్తినరోగముల రిపుల నింద్రియముల ను
త్పత్తిసమయములఁ జెఱుపక, మెత్తన గారాదు రాదు మీఁద జయింపన్. 167

మ. అమరశ్రేణికి నెల్లఁ జక్రి ముఖరుం డాచక్రియే ధర్మమం
దమరున్ గోవులు భూమిదేవులు దితిక్రౌమ్నాయకారుణ్యస
త్యములున్ యాగతపోదమంబులును శ్రద్ధాశాంతులున్ విష్ణుదే
హము లిన్నింటిని సంహరించిన నతం డంతంబునుం బొందెడిన్. 168

వ. కావున. 169

ఉ. చంపుదుమే నిలింపులను జంకెల బొంకెలఁ దాపసావలిం
బంపుదుమే కృతాంతకునిపాలికిఁ గ్రేపులతోడ గోవులం
ద్రుంపుదుమే ధరామరులఁ దోలుదుమే నిగమంబులన్ విదా
రింపుదుమే వసుంధర హరింపుదుమే జననాథ పంపుమా. 170

వ. అని పలుకుచుం త్రులమంత్రంబుల నిమంత్రితుం డై బ్రాహ్మణనిరోధంబు నిషి
ద్ధం బని తలంపక కాలపాశబద్ధుండై విప్రాదిసాధుమానవులఁ జంప దానవులం
బంపి యంతిపురంబునకు జనియె ననంతరంబ యారక్కసులు వెక్కసంబు లగు
మొక్కలంబుల సజ్జనులపజ్జలం బడి తర్జనగర్జనభర్జనాదిదౌర్జన్యంబులం జేసి
నిర్జించి పాపంబు లార్జించిరి. 171

ఆ. వెదకి వెదకి దైత్యవీరులు సాధుల, నడఁప వారిబలము లడఁగి పోయె
యశము సిరియు ధర్మ మాయువు భద్రంబు, నార్యహింససేయ నడఁగుఁ గాదె.

వ. అంత మందలో నందుండు నందనుండు వుట్టుట యెఱింగి మహానందంబున నెఱి
వాయ లగువేదవిదులం బిలిపించి జలకంబు లాడి శుచి యై శృంగారించుకొని
స్వస్తిపుణ్యాహవాచనంబులు సదివించి జాతకర్మంబులు సేయించి పితృదేవతల
నర్చించి క్రేపులతోడం గూడఁ గై సేసినపాఁడిమొదవుల రెండులక్షలను గనక
కలశమణివసనవిశాలంబు లై నతిలశైలంబు లేడింటిని భూదేవతల కిచ్చిన. 173

క. ఈయాభీరకుమారుఁడు, శ్రీయుతుఁ డై వీరవైరిజేతయు నై దీ
ర్ఘాయుష్మంతుం డగు నని, పాయక దీవించి రపుడు బ్రాహ్మణజనముల్. 174

క. దుందుభులు మొరసె గాయక, సందోహము వాడె సూతసముదాయముతో
వందిజనులు గీర్తించిరి, క్రందుగ వీతెంచె భద్రకాహళరవముల్. 175

క. పల్లవతోరణసురుచిర, వల్లీధ్వజరాజధూపవాసనములతో
సల్లలితము లై యొప్పెను, పల్లవవల్లభులయిండ్ల వాకిం డెల్లన్. 176

క. పసుపులు నూనెలు నలఁదిన, బసఁ దనరి సువర్ణబర్హిబర్హప్రభతోఁ
బసిమి గలిగి వెలుఁ గొందుచుఁ, బసు లన్నియు మందలందుఁ బ్రసరించె నృపా.

క. క్రేళ్లుటకి మసలె లేఁగలు, మల్లడిగొని అంకె లిడియె మదవృషభంబుల్
పెల్లుగ మొదవులపాముఁగుల, జల్లించెం బాలు బాలుసంభవవేళన్. 178

క. ఆరఁగఁ జవివెడిపొగడెడి. వారికి విద్యలను బ్రదుకువారికి లేమిం
జేరినవారికి నెల్లను, గోరక మును నందుఁ డిచ్చె గోధనచయముల్. 179

వ. ఆసమయంబున. 180

క. కంచుకములుఁ దలచుట్లును, గాంచనభూషాంబరములుఁ గడు మెఱయఁగ నే
తెంచిరి గోపకు లందఱు, మంచిపదార్థములు గొనుచు మాధవుఁ జూడన్. 181

క. ఏతెంచి చూచి చెలఁగుచు, నేతులఁ బెరుఁగులను బాల నీళ్లను వెన్నం
బ్రీతి వసంతము లాడిరి, యేతరు లై సరసభాష లెసఁగఁ గొల్లల్. 182

వ. తదనంతరంబ. 183

ఆ. ఏమినోముఫలమొ యింతప్రొద్దొకవార్త, వింటి మబలలార వీను లలర
మనయశోద చిన్నిమగవానిఁ గనె నఁట, చూచి వత్త మమ్మ సుదతులార. 184

వ. అని యొండొరుల లేపికొని గోపిక లోపికలు లేనిచిత్తంబుల నెత్తినతత్తఱంబు
లొత్తుకొన నుదారంబు లగుశృంగారంబులతో నిండ్లు వెలువడి. 185

క. జడగతులును బలుపిఱుఁదులుఁ, బిడికెడునడుములును వలుఁదబిగిచనుఁగవలుఁ
దెడఁదనయనములు సిరి దడఁ, జడుమోములు భ్రమరచికురభరములు నమరన్. 186

ఉ. వేడుకతోడఁ గ్రొమ్ముడులు వీడఁ గుచోపరిహారరేఖ ల
ల్లాడఁ గపోలపాలికలహాటకపత్త్రరుచుల్ వినోదనం
బాడఁ బటాంచలంబు లసియాడఁగఁ జేరి యశోదయింటికిం
జేడియ లేఁగి చూచి రొగి జిష్ణుని విష్ణునిఁ జిన్నికృష్ణునిన్. 187

వ. చూచి సంతసించి తెచ్చినకానిక లిచ్చి. 188

తే. పాపనికి నూనెఁ దల యంటి పసుపుఁ బూసి
బోరుకాడించి హరిరక్షఁ బాఁ మ్మటించు
జలము లొకకొన్ని చుట్టి రాఁ జల్లి తొట్ల
సునిచి దీవించి పాడి రయ్యువిద లెల్ల. 189

క. జోజో కమలదళేక్షణ, జోజో మృగరాజమధ్య జోజో కృష్ణా
జోజో పల్లవకరపద, జోజో పూర్ణేందువదన జోజో యనుచున్. 190

వ. ఇవ్విధంబున. 191

క. పలుతోయంబుల జగముల, బలుతోయములందు ముంచి భాసిల్లెడియా
పలుతోయగాఁడు వల్లవ, లలనాకరతోయములఁ జెలంగుచుఁ దడియున్. 192

క. లోకములు నిదుర వోవఁగ, జోకొట్టుచు నిదుర వోనిసుభగుఁడు రమణుల్
జోకొట్టి పాడ నిదురం, గైకొనుక్రియ నూర కుండెఁ గను దెఱవకయున్. 193

సీ. ఏబాము లెఱుఁగక యే పారుమేటికిఁ బసులకాపరియింట భాము గలిగె

నేకర్మములులేక యొనయునెక్కటికిని జాతకర్మంబులు సంభవించె
నేతల్లి చనుఁబాలు నెఱుఁగనిప్రోడ యశోదచన్నులపాలచొరవ నెఱిఁగె
నేహానివృద్ధులు నెఱుఁగనిబ్రహ్మంబు పొదిఁగిటిలో వృద్ధిఁ బొందఁ జూచె
ఆ. నేతపములనైన నెలమిఁ బండనిపంట, వల్లవీజనములవాడఁ బండె
నేచదువుల నైన నిట్టిట్టి దనరాని, యర్థ మవయవముల నంత మొందె. 194
మ. చెయువుల్ సేయుతఱిఁ విధాతకరణిం జెన్నొందు సంతోషదృ
ష్టియుతుం డై నగుచుఁ జనార్దనునిమాడ్కిం బొల్చు రోషించి యు
న్నయొడఁ రుద్రునిభంగి నొప్పును సుఖానందంబునం బొంది త
న్మయుఁ డై బ్రహ్మముభాతి బాలుఁ డమరు న్బావనుళ్య బాల్యంబునన్. 195
వ. అయ్యవసరంబున. 196
ఆ. కొడుకుఁ గన్న వేడ్కఁ గొనసాగ రోహిణి, జీరఁ బంచి చిత్రచేలములను
మండనముల నిచ్చి మన్నించె నందుఁ డా, యంబుజాక్షి ప్రీత యై చరింప. 197
వ. అదిమొదలు మొదవులకదుపులు బొదువులు గలిగి యుండె నంత నందుండు
గోపకుల ననేకుల గోకులరక్షకు దక్షు లైనవారిని నియమించి మథురకుం జని
కంసునికి నేఁటేఁటం బెట్టెడియరిం బెట్టి వీడ్కొని వసుదేవునికడకుం జని యథో
చితంబుగ దర్శించిన. 198
క. నందునిఁ గనుఁగొని ప్రాణము, పొందినబొందిఁయును బోలెఁ బొలు పారుచు నా
నందాశ్రులు గడకన్నులఁ, గ్రందుకొనం గేలు సాఁచి కౌఁగిటఁ జేర్చెన్. 199
వ. మఱియుఁ గౌఁగిలించుకొని సుఖాసీనునిం జేసి వసుదేవుండు దనకొడుకువలని
మోహంబు దీపింప నందున కి ట్లనియె. 200
క. సంతతి లే దని మును ఘన, చింతనముల మునిఁగి ముదిసి చిక్కినసీకున్
సంతతి గలిగెను భాగ్యము, సంతతిహీనునికి సౌఖ్యసంతతి గలదే. 201
క. పొడగంటి నిన్ను బ్రదికితిఁ, గడచితి నాపదల నింకఁ గార్యంబుల నే
యెడమడుగు లేనినెచ్చెలిఁ, బొడగాంచుట చచ్చి మరలఁ బుట్టుట గాదే. 202
క. పలుపాటులఁ బడుజనులకు, నిట నొకచో నుండఁ గలదె యేఱుల వెంటం
గలిసి చనుమ్రాఁకు లన్నియుఁ, బలువెంటలఁ బోవుఁ గాక పాయక యున్నే. 203
మ. పలురోగంబుల నొంద కున్న వె పసుల్ పాలిచ్చునే ధేనువుల్
గొలఁకుల్ వాఁగులు వారిపూరితములే గోష్ఠప్రదేశంబులం
బులులఁ దువ్వులు సంచరింపవు గదా పొ ల్వారునే ఘోషముల్
కలవే పచ్చనిపూరిజొంపములు తత్కాంతారభాగంబులన్. 204
క. తనపుత్రమిత్రముఖరులఁ, దనుపక చూడకయు వారు దఱిఁగి నశింపఁ
బనుచు గృహమేధియాశ్రమ, మున నుండెడివాని కొక్క మోదముఁ గలదే.
క. నీకాంతయొద్ద నీవును, నీకాంతయు గారవింప నినుఁ దండ్రిఁ గ నా

లోకించుచు నీమందను, నాకొడు కున్నాఁడు నంద నందాన్వితుఁ డై. 206

వ. అనిన నందుం డి ట్లనియె. 207

శా. నీకుఁ దేవకికిఁ జనించినసుతానీకంబుఁ దోడ్తోడ ము
న్నీకంసుఁడు వధించె మీసుతఁ దుది న్హింసింపఁ జేఁ దప్పి తా
నాకాశంబున కేఁగె బాల యది దైవాధీన మాపద్దశ
శోకం బందునె తజ్జఁ డూఱడుము నాసూనుండు నీసూనుఁడే. 208

వ. అనిన వసుదేవుండు నందునికి మఱియు ని ట్లనియె. 209

క. జనపతి కరి యిడితివి మముఁ, గనుఁగొంటివి మేము నిన్నుఁ గంటిమి మేల
యొ్యను బొమ్మింకను గోకుల,మున నుత్పాతములు దోఁచె మునుకొనవలయున్.

కంసునిపంపునఁ బూతన యనురాక్షసి వ్రేపల్లెకుఁ జనుదెంచుట

వ. అని పలికి వసుదేవుండునందాదు లయినవల్లవుల వీడ్కొలిపిన వారలు గొబ్బున
వడి గలగిబ్బలం బూనినశకటంబులు ప్రకటంబులుగ నెక్కి తమతమపల్లెలత్రో
వలు నట్టి చని రానందుండు ప్రతీతంబు లైనయుత్పాతంబులు ముందటఁ బొడ
గని శౌరి దనతోఁ బలికినపలుకులు దప్ప వనుచుఁ దలంచుచుం జనియె నంత.

సీ. కంసుపంపున బాలఘాతిని పూతన పల్లెల మందలఁ బట్టణముల
నిల నెల్లచో బాలహింసఁ గావించుచుఁ జనుచు నెవ్వనివేరు శ్రవణవీథిఁ
బడినయంతన సర్వభయనివారణ మగు నట్టి దైత్యాంతకుం డవతరించి
యున్న నందునిపల్లెకొకనాఁడు ఖేచరి యై వచ్చి యందు మాయాప్రయుక్తిఁ
తే. గామరూపిణి యై చొచ్చి కాన కుండ, నరిగి యిల్లిల్లుఁ దప్పక యరసికొనుచు
నందగృహమున బాలునినాద మొకటి, విని ప్రమోదించి సుందరీవేష యగుచు.

మత్తకోకిలము. క్రాలుకన్నులు గుబ్బచన్నులుఁ గందు వొందనిచందురుం
బోలుమోమును గల్గు లే దన బుద్ధిఁ దూఱసికొను నే
రాళ మైనపిఱుందుఁ బల్లనరాగపాదకరంబులుం
జాల దొడ్డగుకొప్పు నొప్పుగ సర్వమోహనమూర్తితోన్. 213

మానిని కాంచనకుండల కాంతులు గండయుగంబునఁ గ్రేళ్లుఱుక జడపై
మించిన మల్లెలమేలిమితావులు మెచ్చి మదాళులు మింటను రా
సంచితకంకణహారరుచుల్ సెలు వారఁగఁ బైపలు వంచల నిం
చించుక జాఱఁగ నిందునిభానన యేఁగెఁ గుమారునియింటికి నై. 214

వ. ఆసమయంబున. 215

మ. సిరి మన్ముక బ్రదుకంగఁ జూచుకొఱకై శృంగారవేషంబుతో
నరుదే నోపు నటించు గోపికలు జిహ్వల్ రాక మోహించి త
త్పర లై చూడ లతాంగి వోయి కనియెం బర్యంకమధ్యంబున
బరు భస్తానలతేజు దుర్జనవధప్రారంభకుఁ డింభకున్. 216

వ. కని కడియ వచ్చుసమయంబున. 217

శా. ఆలోకేశ్వరుఁ డాచరాచరవిభుం డాబాలగోపాలుఁ డా
బాలధ్వంసిని గొంటు గం టిడి వెస బా లెంతచందంబునం
బాలిండ్లక్ విస మూని వచ్చుట మదిక్ భావించి లో నవ్వుచుక్
కాలుం గేలు నెఱుంగ కున్న కరణిం గన్గోడ్చి గుర్వెట్టఁగన్. 218

క. ఆపాపజాతి సుందరి, యాపాపనిపాస్పుఁ జేర నరిగి కరములక్
లేపి చనుంగవ శిశువుక్, మోపుచు ముద్దాడి శిరము మూర్కొని పలికెన్. 219

క. చను సీకుఁ గుడుపఁ జాలెడి, చనువారలు లేరు సీపు చన వలె ననుచుం
జను గుడిపి మీఁద నిలుకడఁ, జనుదాన నసంగ వేడ్కఁజనుఁ జను గుడుపన్.

క. నాచనుఁబా లొకగ్రుక్కెఁం, డోచిన్నికుమార త్రావు మొయ్యన పిదపక్
నీచెలువ మెఱుఁగ వచ్చును, నాచెలువము సఫల మగును నలినదళాక్షా. 221

వ. అని బాలు నుద్దేశించి ము ద్దాడెడిభంగి మాట లాడెడిచేడియం జూచి. 222

మ. వనితా ముట్టకు మమ్మ చన్నుగుడుపక్ వల్దమ్మ నీచన్ను మా
తనయుం డొల్లఁడు వాసి పో మ్మని యశోదారోహిణుల్ సీరఁ గై
కొన శీఘ్రించుచు మాయఁ బన్ని పెలుచం గోశంబులోవాలుమె
ల్పున రాజిల్లుచు మాటమెత్తఁదనమున్ లోవాఁడియు న్నేర్పడన్. 223

వ. కదిసి కలికిపలుకులు వలుకుచు నులుకు నెడి జళుకు సారక యెదుర నిదుర
గదిరిన ఫణిని ఫణి యని యెఱుంగక గుణమతిందిగుచుజడమతి బెడంగునఁ గఱటి
జఱిభి తెఱివ వెరవునం జనుదెంచి పఱిపునడుమ నొఱపు గలిగి మెఱియుచుఁ
గన్ను దెఱవక వెఱిపు మఱిపు నెఱుంగక కొమరు మిగులు చిఱుతకొమరునిం
దిగిచి తొడలనడుమ నిడుకొని యొడలు నివురుచు నెడనెడ నమతం గడలు
కొలుపుచు నాఁకొన్న చిన్నియన్న చన్నుగుడువు మని చ న్నిచ్చుసము
యంబున. 224

సీ. మేలొక్కాన్న తెఱఁగున మెల్లన కను విచ్చి క్రేఁగంటఁ జూచుచుఁ గిదికి నీల్గి
యావులించుచుఁ జేతు లాదరంబునఁ జూచి యొదిఁగిలియాఁకొన్న మోజసూఁది
బిగిచన్నుఁగవఁ గేలఁ బీడించి కబళించి గ్రుక్కగ్రుక్కకు గుటుగుటుకు మనుచు
నొక రెండుగ్రుక్కల నువిదప్రాణంబులు సైతము మేనిలో సత్త్వ మెల్లఁ

తే. ద్రావె నదియును గుండెలు దల్లడిల్లఁ, జిమ్మఁ దిరుగుచు నిలువక శిరము వ్రాల
నితరబాలురక్రియవాఁడ వీవు గావు, చన్నువిడుపుమువిడుపుమువాలుననుచు.

క. నిబ్బరపు దప్పి మంటలు, ప్రబ్బిన ధృతి లేక నేత్రపదహస్తంబుల్
గొబ్బున వివృతములు గ వా, గు బ్బగు చున్నట్టికూఁతఁ గూలెఁ నేలన్. 226

మ. అదరెం గొండలతోడ భూమి గ్రహతారానీకముల్ మింటిపై
బెదరెక్ దిక్కులమాఱుమ్రోఁత లెసఁగెక్ భీతల్లి లోకంబులుం
. . .

గదలం బాఁతెను వజ్రభిన్నగిరిరేఖం బూర్వదేహాంబుతోఁ
ద్రిదశధ్వంసిని గూలి కుయ్యిడినతద్దిర్ఘోరుఘూపంబునన్. 227

క. అప్పుడు దెప్పర మగునా, చప్పుడు హృదయములఁ జొచ్చి సందడి వెట్టన్
ముప్పిరిగొని పడి రెఱుకలు, దప్పి ధరన్ గొల్ల లెల్ల దల్లడపడుచున్. 228

క. ఆజఱిభిరండ రక్కసి, నైజశరీరంబు నేల నలియం బడినన్
యోజనమున్న రమేర ధ, రాజంబులు నుగ్గు లయ్యె రాజవరేణ్యా. 229

సీ. దారుణలాంగలదండదంతంబులు నగగహ్వారముఁ బోలునాసికయును
గండశైలాకృతి గలకుచయుగమును విరిసి తూలెడిపల్లవెండ్రుకలును
జీఁకటినూతులఁ జెనయునేత్రంబులుఁ జెనుదిబ్బఁ బోలెడి పెద్దపిఱుఁదుఁ
జాఁగుకట్టలఁ బోలుచరణోరుహస్తంబు లింకినమడుపుతో నెనయుకడుపుఁ

తే. గలిగి షట్కోశదీర్ఘమై కదిసి చూడ
భయద మగుదానిఘునకశేబరముఁ జూచి
గోపగోపీజనంబులు గుంపు గూడి
బెగడు చుండిరి మనముల బెదరు గదిరి. 230

231

వ. ఇవ్విధంబున.

క. ఆతఱిఁ గుడువఁగ నడచెన్, నూతనఫుల్లాబ్జలోచనుఁడు హరి మృత్యు
ద్యోతనఁ గృతమునిసముదయ, యాతనఁ బూతన నెఱిఁగి యాతనలీలన్. 232

క. విషధరరిపుగమనునికిని, విషగళసఖునికిని విమలవిషశయనునికిన్
విషభవభవజనకునికిని, విషకుచచనువిషముఁ గొనుట విష మే తలఁపన్. 233

వ. అంత నాగోపగోపీజనంబులు తెలిసి రోహిణీయశోదలం గూడుకొని బెగ్గడిలక
234
డగ్గఱి.

శా. నేలం గూలినదాని పెన్నురముపై నిర్భీతిఁ గ్రీడింప నో
బాలా రమ్మని మాపుఁ జేర్చుకొని సంస్పర్శించి యూరార్చుచున్
గోలాంగూలముఁ ద్రిప్పి గోపురజమున్ గోమూత్రముం జల్లి త
ద్బాలాంగంబుల గోమయం బలఁది రాపండ్రెండునామంబులన్. 235

వ. మఱియు నంతటం దనియక గోపిక లాచమనంబు సేసి దక్షి లయి మును
పుగాఁ దమకు రక్షాకరం బగుబీజన్యాసంబు సేసికొని చిన్నియన్న నీయడుగు
లజుండును జానుపు లనిలుండును దొడలు యజ్ఞుండును గటితలం బచ్యుతుం
డును గడుపు హయాస్యుండును హృదయంబు గేశవుండును సురమీశుండును
గంఠం బినుండును భుజంబులు చతుర్భుజుండును ముఖంబు త్రివిక్రముండును
శిరం బీశ్వరుండును రక్షింతురు ముందు చక్రియు వెనుక గదాధరుం డైనహా
రియుఁ బార్శ్వంబుల ధనుర్ధరుం డైనమధువైరియు నసిధరుం డగునజనుండును
గోణంబుల శంఖచక్రగదాధరుం డైనయురుగాయుండును మీఁదు వేంద్రుండును

గ్రిందు తార్క్ష్యుండును నంతటను హలధరుం డగుపురుషుండును కాతురు నీ
యింద్రియంబుల హృషీకేశుండును బ్రాణంబుల నారాయణుండును జిత్తం
బును శ్వేతద్వీపపతియును మనంబును యోగీశ్వరుం డైనకపిలుండును బుద్ధిని
పృశ్నిగర్భుండును నహంకారంబును భగవంతుం డైనపరుండును బాల
నంబు సేయుదురు నీవు క్రీడించునెడ గోవిందుండును శయనించుతఱిమాధవుం
డును నడచువేళ వైకుంఠుండును గూర్చున్నసమయంబున శ్రీపతియును గుడుచు
కాలంబున సర్వభక్షకుం డైనయజ్ఞభుజుండును నేమఱి కుండుదురు నిన్నుఁ బో
ల్కొనినదుస్స్వప్నవృద్ధబాలగ్రహంబులును గూష్మాండడాకినీయాతుధానులును
భూత ప్రేత యక్ష రాక్షస పిశాచ వినాయకులును గోటరారేవతులును జ్యేష్ఠా
పూతనలును మాతృకాదిగణంబులు నశియింతురు నీయందుఁ బ్రాణేంద్రియశరీ
రనిరోధంబు లయినయున్మాదంబులును నపస్మారంబులును మహోత్పాతం
బులును బొంద కుండుం గావుత మని రక్ష సేసి దీవించి రంత. 236

క. ఆపెద్దవేడబంబుల, పాపనికిని జన్ను గుడిపి పానుపుపైసం
స్థాపించి కప్పి కూరుచు, మోపాపఁడ యని యశోద యొయ్యన పాడెన్. 237

వ. అంత నందుండు మొద లయినగోపకులు మథురకుండి వచ్చి రక్కసిమేను గని
వెఱఁగుపడి మున్ను వసుదేవుం డుత్పాతంబు లెఱింగి చెప్పె నతండు మహా
యోగి యని పొగడి కఠోరం బగుపూతనయొడలు కుఠారంబుల నఱికి తము
కుటీరంబులకుం దవ్వగుప్రదేశంబునఁ బటీరంబుల దహనంబు సంగ్రహించి
దహించి రంత. 238

ఆ. పొగిలి పొగిలి కాలు వగువదేహంబున, నగురుపరిమళములపొగలు వెడలె
దేహకల్మషములు శ్రీహరిముఖమునఁ, ద్రావఁబడుటఁజేసి భూవరేణ్య. 239

క. హరి దనమీఁదం బదములుఁ, గరములు నిడి చన్ను గుడిచి కడసినమాత్రన్
హరిజననిపగిదిఁ బరగతి, కరిగెను దురితములఁ బాసి యసురాంగనయున్. 240

క. వెన్నుని కొకమఱి విష మగు, చన్నిచ్చినబాలహంత్రి చనె నఁట దివికిన్
వెన్నునిఁ గని పెంచుచుఁ దన, చన్నిచ్చినసతికి మతియు జన్మము గలదే. 241

క. హరిఁ గని చన్నులు గుడిపెడి, తరుణులు ప్రాప్తించుపదము దలఁపఁగ వశమే
హరిఁ యారగించుటకుఁ బౌ, ల్లురిసినధేనువులు ముక్తికొనలఁ జరించున్. 242

క. ఆపూతన మెయిగంధము, గోపాలు రెఱింగి యిట్టికువనితయొడలం
దీపాటిస్వాదుగంధము, ప్రాపించునె యనుచుఁ జనిరి పల్లెల కధిపా. 243

వ. అంత నందుండు పరమానందంబున నింటికిం జని వ్రేతలచేత రక్కసిచేఁత లన్ని
యు నెఱింగి వెఱఁగుపడి పాపని లేపి శిరంబు మూర్కొని ముద్దాడి ముదంబున
నుండె నని చెప్పిన విని పరీక్షిన్న రేంద్రుం డి ట్లనియె. 244

క. ఏయేయవతారంబుల, నేయేకర్మములు సేసె నీశుఁడు హరి భ

ద్రాయతనము లన్ని యు వినఁ, బాయదు చి త్తంబు సెవులపండువు లయ్యెన్.

క. ఉరుసంసారపయోనిధి, తరణంబులుఁ బాపపుంజదరణంబులు శ్రీ
కరణంబులు ముక్తిసమా, చరణంబులు బాలకృష్ణుసంస్మరణంబుల్. 246

వ. అని తరువాత బాలకృష్ణుం డేమి నేసె నాయందుఁ గృప గల దేనిం జెప్పవే యని యడిగిన రాజునకు శుకుం డి ట్లనియె. 247

బాలకృష్ణుండు శకటముం ధనపాదమునఁ గూలఁ దన్నుట

సీ. బాలకుం డొదిఁగిలఁ బడ నేర్చె నని జన్మనక్షత్రమం దొకనాఁడు నందు
పాలఁతి వేడుక బోరుఁగాఁ బోయ వ్రేతలఁ జేరి వాత్రగీతారవంబు సెలఁగ
విప్రులతోఁ గూడ వేదమంత్రంబుల నభిషేచనాదిక మాచరించి
వారిదీవన లొంది వారికి మొదవుల నన్నంబుఁ జీరల నడిగినట్టు

ఆ. లిచ్చి బాలుఁ దియ్య మెసఁగఁ బానుపు సేర్చి, నిదురపుచ్చి గోపనివహమునకు
గోపికలకుఁ బూజఁ గొమరారఁ జేయుచు, జనని కొడుకు మఱచి సంభ్రమమున. 249

వ. ఆసమయంబున.

క. నిదురించినశిశు వాఁకొని, కిమకుచుఁ జను గోరి కెరలి కిసలయవిలస
న్మృదుచక్రచాపరేఖా, స్పదపదమునఁ దన్నె నొక్కబండిక్ దండిన్. 250

క. శకటము హరి దన్నిన దివిఁ, బ్రకటం బై యెగసి యిరుసు భరమునఁ గండ్లున్
వికటంబుగ నేలంబడె, నకటా యని గోపబృంద మాశ్చర్యపడన్. 251

వ. అప్పు డం దున్నసనసపదార్థంబులు వ్యర్థంబులై నేలం గూలుటం జూచి యశో దానందముఖ్యు లైనగోపగోపికాజనంబులు పనులు మఱచి పబ్భంబులు మాని యుబ్బు నెడి వెఱపులు ఘనంబులు గ మనంబులందు. 252

క. మిన్నున కూరక యెగయదు, తన్న సమర్థుండు గాఁడు తల్పగతుం డీ
చిన్నికుమారుఁడు దేరే, విన్ననువున నెగసె దీనివిధ మెట్టిదియో. 253

వ. అని వితర్కిం చుచుమయంబున. 254

క. బాలకుఁ డాఁకొని యేడ్చుచుఁ, గా లెత్తినఁ దాఁకి యెగసెఁ గాని శకట మే
మూలమున నెగయ దని య, బ్బాలునికడఁ నాడు చుండి పలికిరి శిశువుల్. 255

వ. ఇట్లు శిశువులు పలికినపలుకులు విని. 256

శా. బాలుం డెక్కడ బండి యెక్కడ నభోభాగంబుపైఁ జేడ్పడుం
గాలం దన్నుట యెక్క డేల పడుచుల్ గల్లాడి రీజడ్డుఁబ
ల్కేలోకంబున నైనఁ జెప్పఁబడునే యేచంద మో కాక యం
చాలాపించుచు వ్రేలు వ్రేతలుఁ బ్రభూతాశ్చర్య లై రందఱున్. 257

వ. అప్పు డాబాలునిరోదనంబు విని యశోద పఱతెంచి. 258

ఆ. అలసితివి గదన్న యాఁకొంటివి గదన్న, మంచియన్న యేడ్పు మాను మన్న
చన్ను గుడువు మన్న సంతసపడు మన్న, యనుచుఁ జన్ను గుడిపె నర్భకునకు.

వ. అంత నబ్బాలునిమేన బాలగ్రహంబు సోఁకునుగదా యని శంకించి గోపకు లనే
కు లనేకబలివిధానంబులు సేసిరి బ్రాహ్మణులు దధికుశాక్షతంబుల హోమంబు
లాచరించిరి ఋగ్యజుస్సామమంత్రంబుల నభిషేచనంబులు సేయించి స్వస్తిపు
ణ్యాహవాచనంబులు సదివించి కొడుకున కభ్యుదయార్థంబు నందుం డలంక
రించిన పాఁడిమొదవుల విద్వద్విజనంబుల కిచ్చి వారలయాశీర్వాదంబులు గై
కొని ప్రమోదించె నని చెప్పి శుకుం డిట్లనియె. 260

క. కొడుకు నొకనాఁడు దొడపై, నిడుకొని ముద్దాడి తల్లి యెలమి నివురుచో
గడుదొడ్డకొండశిఖరము, వడువున వ్రేఁగయ్యె నతఁడు వసుధాధీశా. 261

తృణావర్తుఁ డను రాక్షసుఁడు సుడిగాలి యై కృష్ణు నెత్తికొని పోవుట

క. బరు వైనకొడుకు మోవను, వెకవిఁడి యిలమీఁదఁ బెట్టి వెఱచి జనని దా
ధరఁ గావఁ బుట్టినమహా, పురుషుఁడు గాఁ బోలు ననుచు బుద్ధిఁ దలంచెన్. 262

వ. అప్పుడు. 263

క. ఖరుఁ డగుకంసునిపంపున, నరిగి తృణావర్తుఁ డవని కపచాటము గా
సురకరువలి యై బిసబిస, నరు దరు దన నుసరి విసరి హరిఁ గొనిపోయెన్. 264

క. సుడి యెఱుఁగనిహరి సుడివడ, సుడిగాలితెఱిఁగురక్కసుఁడు విసరెడియా
సుడిగాలి ధూళి గన్నుల, సుడిసిన గోపకులు బెగడి సుడివడి రధిపా. 265

వ. మఱియు నవ్వాలయపవనదనుజుండు విలయపవనునితెఱఁగునం గసిమసంగి ముసరి
మసరు గవిసి విసరెడిసురకరువలిం బొడమినపుడమిరజంబు వడి నెగసి గగనమున
మెఱసి తరణికిరణములకు మఱుఁగువడిన నిబిడ మగుబెడిదంపుఁదిమిరమున దశ
దిశ లెఱుంగఁ బడక గోకులం బాకులత నొంద నొండొరుల నెఱుంగక బెండు
పడు చున్నజనంబులమనంబుల ఘనం బగుభయంబు రయంబునం జెంద నదభ్ర
పరిభ్రమణశబ్దంబున దిగంతంబులు సెవుడుపడి పరిభ్రాంతంబులుగ నొక్క
ముహూర్తమాత్రంబున భువనభయంకరత్వంబు దోఁచె నాసమయంబున. 266

ఉ. పాపనిఁ జూడఁ గానక విపద్దశ నొంది కలంగి తల్లి యో
పాపఁడ బాలసూర్యనిభ బాలశిరోమణి నేఁడుగాలికిం
జేపడి పోయితే యనుచుఁ జీరుచుఁ దైవముఁ జాల దూఱుచుం
దాపము నొంది నెవ్వగల దయ్యెచుఁ గ్రుయ్యెచు బిట్టు గూయుచున్. 267

క. సుడిగాలి వచ్చి నిన్నుఁ, సుడిగొని కొనిపోవ మింట సుడిసుడి గొనుచున్
బెడఁ గడరెడినాముద్దుల, కొడుకా యే మంటి వనుచు ఘోరం బనుచున్. 268

ఉ. ఇక్కడఁ బెట్టితిం దనయుఁ డిక్కడ నాడుచు నుండె గాలి దా
నెక్కడ నుండి వచ్చె శిశు వెక్కడిమార్గము వట్టి పోయె నే
నెక్కడఁ జొత్తు వంచుఁ గమలేక్షణ గ్రేపుఁ దొఱంగి ఖిన్న యై.

పొక్కుచు వ్రాలుగోవుక్రియ భూస్థలి వ్రాలె దురంతచింత యై. 269

క. పాపనికై యిటు వోగిలెడి, యాపాపనితల్లిఁ జూచి యారటపడుచున్
గోపాలసతులు బాష్పజ, లాపూరితనయన లైరి యార్తిం బడుచున్. 270

ఖా. ఆలోఁ జక్రసమారదైత్యుఁడు మహాహంకారుఁ డై మింటికిఁ
బాలుం దాఁ గొనిపోయి పోయి తుదిఁ దద్భారంబు మోవఁ బల
శ్రీ లేమిం బరిశ్రాంతవేగుఁ డగుచుం జేష్టింపఁగా లేక ము
న్నీలా గర్భకుఁ జూడ నంచు నిటమీఁ దె ట్లుంచుఁ జింతించుచున్. 271

వ. అట్లు దనుజుండు చింతించు చున్నసమయంబున. 272

క. బాలద్వారదకరంబులఁ, బో లెడికరములను దనుజ బొండుగ బిగియం
గీలింప వ్రేలఁ బడియెను, బాలకుఁ డొకకొండభంగి బరు వై యధిపా. 273

క. మెడబిగియఁ బట్టుకొని డిగఁ, బడియెడిబాలకునిచేతఁ బగ్వతనిభుచే
విడివడఁ జాలక వాఁ డురిఁ, బడి బెగడెడుఖగముభంగి భయముం బొందెన్. 274

క. హరికరతలపీడనమునఁ, బరవశుఁ డై బాలమీఁద భగ్నాంగకుఁ డై
సురవైరిభటుఁడు గూలెను, బురభంజనుకోలఁ గూలు పురమునుంబోలెన్. 275

వ. అంత గోపకాంత లంతయు గని రోదనంబులు మాని సమ్మోదంబున విక్ర
విసి రక్కసునియురంబున నురువు గలిగి బరువు లేక వ్రేలుబాలుం గొనివచ్చి
ముచ్చిరు చున్నతల్లి కిచ్చి రప్పుడు గోపగోపికాజనంబు లందఱుఁ దమలో
నిట్లనిరి. 276

క. ఋణము లేక సాధుఁడు, ఋణితుఁ డగు సమతఁ జేసి రాయిడులందున్
ఋణములు వెయి గలిగిన, ఋణితుఁ డగు ఖలుఁడు పాపచిత్తుం డగుటన్. 277

మ. గతజన్మంబుల నేమి నోఁచితిమో యాగశ్రేణు లే మేమి నే
సితిమో యెవ్వరి కేమి వెట్టితిమో యేచింతారతిం బ్రొద్దు వు
చ్చితిమో సత్యము లేమి వల్కితిమో యేసిద్ధప్రదేశంబుఁ ద్రొ
క్కితిమో యిప్పుడు సూడఁ గంటి మిచటం గృష్ణార్భకున్ నిర్భయున్. 278

వ. అని పలికి రంత నందుండు మున్ను దనకు వసుదేవుండు సెప్పినమాటలకు
వెఱంగుపడు చుండె మఱియును. 279

సీ. జననాథ యొకనాఁడు చన్ను సేఁపినఁ దల్లి చిన్నిముద్దులకృష్ణుఁ జేరఁ దిగిచి
యొత్తి పెందొడలపై నిడికొని ముద్దాడి చన్నిచ్చి నెమ్మోము సక్కఁ నివిరి
యల్లనినగవుతో నావులించిన బాలువదనగహ్వరమున వారినిధులు
దిశలు భూమియు వనద్వీపశైలంబులు నేఱులు గాలియు నినుఁడు శశియు

ఆ. దహనుఁ డాకసంబుఁ దారలు గ్రహములు, నఖిలలోకములుఁ జరాచరంబు
లైనభూతగణము లన్నియు నుండుటఁ, జూచి కన్ను మోఁడ్చి చోద్యపడియె.

వ. అంత నొక్కనాఁడు వసుదేవుపంపున యాదవపురోహితుం డైనగర్గుండు మఱి

దకుం జనుదెంచిన నందుం డతనిఁ గనుంగొని లేచి నిలిచి కృతాంజలి యై. 281

క. కోరి భజించెను నందుఁడు, సారగుణాచారమార్గ సత్సంసర్గ
న్నారాధితభర్గ మతి, దూరితషడ్వర్గుఁ గుజనదుర్గ గర్గున్. 282

వ. మఱియుఁ దగినసత్కారంబులు సేసి యి ట్లనియె. 283

క. డూరక రారు మహత్తులు, వా రధములయిండ్లకడకు వచ్చుట లెల్లం
గారణము మంగళములకు, నీరాక శుభంబు మాకు నిజము మహాత్మా. 284

శా. జ్యోతిశ్శాస్త్రుల కెల్ల మేటరివి తేజోమూర్తి వాశాంతవి
ఖ్యాతస్ఫూర్తివి బ్రహ్మబోధనుఁడ వాకర్ణింపు నాపల్కు ని
ర్ణీతుం డైనగురుండు మానవులకు న్వీప్రోత్తముం డంద్రు నీ
చాతుర్యంబున నీకుమారులకు సంస్కారంబు గావింపవే. 285

వ. అని రామకృష్ణులం జూపి గర్గుండు మున్ను కంసునిచేత వేగ్రటువడి దివి కెగసి పోయినతెఱువ సెప్పినతెఱంగు దేటపడిచి దేవకీదేవికొడు కని కృష్ణునిఁ గంసుండు దలంచుం గావున రహస్యంబున సంస్కారంబు సేయుట కార్యం బని నందానుమతంబున రోహిణీసుకుమారు నుద్దేశించి. 286

క. జనులు రమియింపఁ దిరిగెడి, యనువుకలిమి రాముఁ డనియు యదుసంకర్షం
బున సంకర్షణుఁ డనియును, ఘనబలమున బలుఁడు ననియు గణుతించె నృపా. 287

వ. మఱియుం గృష్ణు నుద్దేశించి తొల్లి యీశిశువు ధవళారుణపీతవర్ణుండై యిప్పుడు నల్లనై నకతంబునఁ గృష్ణుం డయ్యె వసుదేవునకు నొక్కెడ జన్మించినకారణం బున వాసుదేవుం డయ్యె నీపాపనికి గుణరూపకర్మంబు లనేకంబులు గలుగుటం జేసి నామంబు లనేకంబులు గలవు నీశాబకునివలన మీరు దుఃఖంబులఁ దరియింతు రీయర్భకునిచేత దుర్జనశిక్షణంబును సజ్జనరక్షణంబును సగు నీకుమారుండు నారాయణసమానుం డని చెప్పి తనగృహమ్మున కమ్మునీశ్వరుండు సనియె నందుండును బరమానందంబున నుండె నంత. 288

శ్రీకృష్ణబలరాములబాలక్రీడాభివర్ణనము

సీ. జానుభాగముల హస్తమ్ములు వీడ్వడ నిడుచు దిగ్గన బోదు రింత నంత
నవ్వలపయ్యెద లంది జవ్వాడుదు రాలక్రేపులతోఁక లలమి పట్టి
విడువ నేరక వానివెనువెంట జరగుదు రప్పంకముల దుడు కడరఁజొత్తు
రెత్తి చన్నిచ్చుచో నిరుదెసఁ బాలిండ్లు చేతులఁ బుడుకుచుఁ జేఁపు గలుగ

తే. దూఁటుదురు గ్రుక్కగ్రుక్కకుఁ దోర ముగుచు
నాడుదురు ముద్దుపలుకు లవ్యక్తములు గఁ
గరము లంఘ్రులు నల్లార్చి కదలుపుదురు
రామకృష్ణులు శైశవరతులఁ దగిలి. 289

క. తడ వాడిరి బలకృష్ణులు, దడ వాడిరి వారిఁ జూచి తగ రంభాదుల్

దడవాడి రరులు భయమునఁ, దడ వాడిరి మంతనములఁ దపసులు వేడ్కన్.

సీ. తల లెత్తి మెల్లన తడవి యాడెమువేళఁ బన్న గాధీశులపగిదిఁ దాల్తు
రంగసమ్మృష్టపంకాంగరాగంబుల నేనుఁగుగున్నలయెత్తు వత్తు
రసమంబు లైనజవాతిరేకమ్ముల సింగపుఁగొదమలసిరి వహింతు
రాననంబులఁ గాంతు లంత కంతకు నెక్కు బాలార్క చంద్రులపగిదిఁ దోఁతు

తే. రెలమిఁ దల్లులచన్నుఁబా లెల్లఁద్రాని, పరమయోగోద్భవామృతపానలీల
సోలి యెఱుఁగనియోగులసొంపు గందు, రాకుమారులు జనమనోహారు లగుచు.

క. చూడనివారల నెప్పుడుఁ, జూడక లోకములు మూఁడు చూపులఁ దిరుగం
జూడఁగ నేర్చినబాలక, చూడామణి జనుల నెఱిఁగి చూడఁగ నేర్చెన్. 292

క. నగపుల నవిద్యపోఁడిమి, నగుబాటుగఁ జేయ నేర్చునగవరి యంతక్
నగు మొగముతోడ మెల్లన, నగు మొగములసతులఁ జూచి నగ నేర్చె నృపా.

క. అవ్వల నెఱుఁగక ముప్పురి, కవ్వల వెలుఁ గొందుపరముఁ డర్భకుఁ డై యా
యవ్వలకు సంతసంబుగ, నవ్వా యవ్వా యనంగ నల్లన నేర్చెన్. 294

క. అడుగులు వే గలిగియు రెం, డడుగులనే మన్ను మిన్ను నలమినబాలుం
డడుగిడఁ దొడఁగెను శాత్రవు, లడుగులు సడుగులును వదలి యడుగవనిఁబడన్.
296

వ. మఱియును.

సీ. తనువున నంటినధరణీపరాగంబు పూసిన నెఱిభూతిపూఁత గాఁగ
ముందఱి వెలుఁ గొందుముక్తాలలామంబు తొగలసంగడికానితునుక గాఁగ
ఫాలభాగంబుపైఁ బరఁగు కావిరిబొట్టు కాముని గెల్చినకన్ను గాఁగఁ
గంఠమాలికలోనిఘుసనీలరత్నంబు గమనీయ మగుమెడకప్పు గాఁగ

ఆ హారవల్లు లురగహారవల్లులు గాఁగ, బాలలీలఁ బ్రౌఢబాలకుండు
శివునిపగిది నొప్పె శివునికిఁ దనకును, వేఱు లేమిఁ దెల్ప వెలయునట్లు. 297

క. ఆపాపలవిహరణములు, దీపులు వుట్టింప మరగి తేఁకువ లేకా
గోపాలసతులు మక్కువ, నేపనులును మఱచి యుండి రీక్షణపర లై. 293

వ. ఆసమయంబున బాలకులతల్లులు గోరుగోఱిగొమ్ములు గలజంతువులవలన నేరు
ఱికజలదహానకంట కాదులయెడ మోసపోక బాలసంరక్షణంబుసేయుచు నుల్లం
బుల మొల్లంబు లైనప్రేమంబు లభిరామంబులు గా విహరించు చుండి రంత.

క. తనయాడుగోపబాలురు, దనుఁ గొలుచఁగ రాముఁ గూడి తనువు గలుగుచుఁ
దనుగమనంబులఁ గృష్ణుఁడు, తనుమధ్యలు మెచ్చ నీలతనురుచి మెఱసెన్. 300

వ. మఱియు నాకుమారుండు దినదినంబునకు సంచారసంభాషణదక్షుం డై.
301

ఉ. చప్పుడు సేయ కుండు మని జంకె యొనర్చిన నల్గి పోవఁగా
నప్పుడు బార సాఁచి తనయర్తలివిందులు వచ్చి రంచు న
వ్వొప్పఁగఁ జీరుతల్లిదెస కొత్తిలి కృష్ణుఁడు రంతు సేయుచు

న్నెప్పటి వచ్చి చ న్గుడుచు నిం పొలయ్క మొలగంట మ్రొయఁగన్. 302

క. వల్లవగృహానవనీతము, లెల్లను భక్షించి వచ్చి యొయ్యఁగనిభంగిం
దల్లిఁ గదిసి చి ట్లాడుచు, నల్లన చను బువ్వఁ బెట్టు మవ్వా యనుచున్. 303

వ. మఱియు గోపకుమారులం గూడికొని కృష్ణుండు 304

సీ. గోవల్లభుఁడ నేను గోవులు మీ రని వడి అంకె వైచుచు వంగి యాడు
రాజ నేభటులు మీరలు రండు రం డని ప్రాభవంబునఁ బెక్కుపనులు వన్నుచు
నేఁ దస్కరుండ మీరింటివా రని నిద్ర వుచ్చి సొమ్ములు గొనిపోయి డాఁగు
నేసూత్రధారి మీ రిందఱు బహురూపు లని చెలంగుచు నాట లాడఁ బెట్టు

తే. మూలలుఱుకును డాఁగిలిమూఁతలాడు,నుయ్యెలలనూగుఁ జేబంతులొనరవైచు
జారచోరులజాడలఁ జాల నిగుడు, శౌరి బాలురతో నాడుసమయమందు. 305

వ. మఱియు నాకుమారశేఖరుండు గపటశైశవంబున దొంగజాడలం గ్రీడింప గో
పిక లోపికలు లేక యశోదకడకు వచ్చి యి ట్లనిరి 306

గోపికలు శ్రీ కృష్ణునిదుడుకుఁ జేతల యశోదాదేవితోఁ జెప్పుట.

క. బాలురకుఁ బాలు లే వని, బాలెంతలు మొఱలు వెట్టఁ బకపక నగి యీ
బాలుం డాలము సేయుచు, నాలకుఁ గ్రేపులను విడిచె నంభోజాక్షీ. 307

క. పడఁతీ నీబిడ్డఁడు మా, కడవలలో నున్నమంచికాఁగినపాలా
పదుచులకుఁ బోసి చిక్కఁన, కడవలఁ బోనడిచె నాజ్ఞ గలదో లేదో. 308

క. మీపాపఁడు మాగృహముల, నాపోవఁగఁ బాలు ద్రావ నగపడ కున్నం
గోపించి పిన్నపడుచుల, వాపోవఁగఁ జిమ్ముకొనుచువచ్చెం దల్లీ. 309

మత్తకోకిలము. పుట్టి పుట్టఁడు నేఁడు దొంగిలఁ బోయి మాయిలు సొచ్చి తా
నట్టి యందక ఱోళ్లుఁ బీఁటలు నొక్కఁ ప్రోవిడి యొక్కఁ చే
వెట్టఁ జాలక కుండక్రిం దొకపెద్దతూఁ టొసరించి మీ
పట్టి మీఁగడ పాలుఁ జేరలఁ బట్టి త్రావెఁ దలోదరీ 310

క. ఆడం జని వీరలపెరుఁ, గోడక నీసుతుఁడు ద్రావి యొకయించుక తాఁ
గోడలిమూఁతిం జరిమినఁ, గోడలు మ్రుచ్చనుచు నత్త గొట్టెలతాంగీ. 311

క. వారిల్లు సొచ్చి కడవలఁ, దోరం బగునెయ్యి ద్రావి తుది నాకడవల్
వీరింట నీసుతుం డిడ, వారికి వీరికిని దొడ్డవా దయ్యె సతీ. 312

క. వేలుపు లటె నాకంటెను, వేలుపు మఱి యొవ్వఁ డనుచు వికవిక నగి మా
వేలుపులగోడపై నో, హేలావతి నీతనూజుఁ డెంగిలిఁ జేసెన్. 313

క. వెన్నఁ దినఁగఁ బొడగని మా, పిన్నది యడ్డంబు వచ్చి పిఱిఁదికిఁ దివియం
జన్నొసిసి పట్టి చీరెను, జిన్నికుమారుండె యితఁడు శీతాంశుముఖీ. 314

క. ఇమ్మగువ దన్ను వాకిటఁ, గ్రుమ్మరుచోఁ జీరి నిలిపికొని పే రడుగం
గెమ్మోవిఁ గఱచి వడిఁ జనె, నమ్మా యీముద్దుఁగుఱ్ఱఁ డల్వుఁడె చెపుమా. 315

క. చేబంతి దప్పి పడె నని, ప్రాబల్యముతోడ వచ్చి భవనమువెనుకఁ
మాబిడ్డ జలక మాడఁగ, నీబిడ్డఁడు వలువ దెచ్చె నెలఁతుక తగునే. 316

క. ఇచ్చెలువఁ జూచి మ్రుచ్చిలి, యచ్చుగ నుతికించుకొనుచు నరిగెద నాతో
నచ్చెదవా యని యన్నాఁ, డిచ్చినుతఁడు సుదతి చిత్ర మిట్టిది గలదే. 317

క. కొడుకులు లే రని యొకసతి, గడు వగవఁగఁ దన్ను మగనిఁ గాఁ గైకొనినం
గొడుకులు గలిగెద రని పై, వడినాఁ డిది వినుము శిశువుపనులే తల్లీ. 318

క. తలఁగినదానం దల మనఁ, దలఁగక యాచెలికి నాన తల యొత్తఁగ నీ
తలఁగిన-చో కెయ్యది యని, తల యూచెఁ నీసుతుండు దగవె మృగాక్షీ. 319

క. వ్రాలఁగ వచ్చిన నీసతి, చూలాలం దలఁగు మునుడుఁ జూ లగుటకు నే
మూలంబు సెప్పు మనె నీ, బాలుఁడు సెప్పుదురె సతులు పర్వేందుముఖీ 320

క. మగువా నీకొమరుఁడు మా, మగవా రటు వోవఁ జూచి మంతనమునకుం
దగఁ జీరి పొంద నడిగెను, జగముల మున్నిట్టిశిశువు సదువంబడెనే. 321

ఆ. నమ్మి నిదురవోవ నాపట్టిచుంచు మా, లేఁగతోఁకతోడ లీలఁ గట్టి
వీథులందుఁ దోలె వెలఁది నీకొమరుండు, రాచబిడ్డఁ డైన అవ్వ మేలె. 322

క. నాపట్టిపొట్ట నిండఁగఁ, బైపడ నీపట్టి వెన్న బానెం డిడినాఁ
డూపిరి వెడలదు వానిం, జూపెద నే మైన నీవ చుమ్ము లత్తాంగీ. 323

క. తెఱవ యొకతె నిద్రింపఁగ, నెఱిఁ గట్టినవలువ వీడ్చి నే టగు తేలుం
గఱపించి నీకుమారుఁడు, వెఱచుచు నది పఱవ నగియె విహితమె సాధ్వీ. 324

క. నాకొడుకును నాకోడలు, నేకతమునఁ బెనఁగఁ బాము నీతఁడు వైవం
గోక లెఱుంగక పాఱినఁ, గూఁక లిడెఁ నీసుతుండు గుణమె గుణాఢ్యా. 325

ఆ. తరుణియొకతె పెరుఁగు ద్రచ్చుచోఁ దుదివంగి, వెన్నదీయ నొదిఁగి వెనుకఁ గదిసి
మగువ నీసుతుండు మగపోఁడుములు సేయ, సాగినాఁడు తగవె చక్కఁజేయ.

సీ. కలకంఠి మావాడ గరితల మెల్ల నీపట్టి రాఁ గలఁ డని పాలుపెరుఁగు
లిండ్లలోపల నిడి యే మెల్లఁ దనత్రోవఁ జూచుచో నెప్పుడు సొచ్చినాఁడో
తలుపులముద్రలుఁ దాళంబులును బెట్టి యున్నచందంబున నున్న వరయ
నొకయింటిలో నాడునొకయింటిలోఁ బాఁడు నొకయింటిలో నవ్వునొకటఁ దిట్టు

ఆ. నొకట వెక్కిరించు నొకొకచో మృగ, పక్షిభూషణములు పరఁగఁ జేయు
నిట్లు సేసి వెనుక నెక్కడఁ బోవునో, కాన రాఁడు రిత్తకడవ లుండు. 327

క. కడు లచ్చి గలిగె నేనిం, గుడుతురు గట్టుదురు గాక కొడుకుల నగుచుఁ
బడుగులవాడలపైఁ బడ, విడుతురె రాకాంత లెందు విమలేందుముఖీ. 328

క. ఓయమ్మ నీకుమారుఁడు, మాయిండ్లను బాలుఁ బెరుఁగు మన నీఁ డమ్మా
పోయెద మెక్కడి కైనను, మాయన్నల సురభులాన మంజులవాణీ. 329

వ. అని మఱియు ననేకవిధంబుల బాలకృష్ణుండు సేయువినోదంబులు దమయందుఁ

జేయుమహాప్రసాదంబు లని యొయ్యంగక దూఱు చున్నగోపికలకు యశోద యి
ట్లనియె. 330

క. చన్ను విడిచి చనఁ డిట్టటు, నెన్నఁడు బొరుగిండ్లత్రోవ లెఱుఁగఁడు నేఁడుం
గన్నులు దెఱవనిమాయా, చిన్నికుమారకుని అవ్వ సేయం దగునే. 331

తే. అన్న మెఱుఁగఁడుతనయంత నాడుచుండు, మంచివాఁ డీతఁ డెగ్గులు మానరమ్మ
రామలార త్రిలోకాభిరామలార, తల్లులార గుణవతీమతల్లులార. 332

వ. అని యశోద వారల నొడంబఱిచి పంపి గొడుకుం గోపింపం జాలక యుండె నిట్లు.

మృదుకృష్ణవిశ్వరూపప్రదర్శనాద్యభివర్ణనము

ఉ. కాంతలుదల్లితోఁ దనవికారము లెల్ల గణింప భీతుఁ డై
శాంతునిసొంపునం బరమసాధునిపెంపున గోలమాడ్కి వి
భ్రాంతునికైవడిఁ జడునిభంగిఁ గుమారకుఁ డూర కుండె నే
వింతయు లేక తల్లికుచవేదికపై దల మోపి యాడుచున్. 334

వ. అంత నొకనాఁడు బలభద్రప్రముఖు లైనగోపకుమారులు వెన్నుండు మన్ను
దినె నని చెప్పిన యశోద బాలునికేలు వట్టికొని యి ట్లనియె. 335

క. మన్నేటికి భక్షించెదు, మన్నియమము లేల నీవు మన్నింపవు మా
యన్నయు సఖులును జెప్పెద, రన్నా మన్నేల మఱి పదార్థము లేదే. 336

వ. అని పలికిన ముగుదతల్లికి నెఱిదంట యైనకొడు కి ట్లనియె. 337

శా. అమ్మా మన్ను దినంగ నే శిశువనో యాఁకొంటినో వెట్టినో
నమ్మం జూడకు వీరిమాటలు మదిఁ న న్నీవు గొట్టంగ వీ
రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు కాదేనిఁ మదీయాస్యగం
ధ మ్మాఘ్రాణము సేసి నావచనముల్ దప్పైన దండింపవే. 338

వ అని పలికి నెయ్యంబున నయ్యవ్వ నియ్యకొలిపి క్రీడానుజబాలకుం డైన
యాశ్వారుండు తననోరు దెఱచి ముఖంబుఁ జూపిన. 339

క. ఆలలితాంగి గనుంగొనె, బాలునిముఖమందు జలధిపర్వతవనభూ
గోళశిఖితరణిశశిది, క్పాలాదికరండ మైన బ్రహ్మాండంబున్. 340

వ. కనుంగొని. 341

మ. కలయో వైష్ణవమాయయో యితరసంకల్పార్థమో సత్యమో
తలఁపఁ నేరక యున్నదాననో యశోదాదేవిఁ గానో పర
స్థలమో బాలకుఁ డెంత యీతనిముఖస్థం బై యజాండంబు ప్ర
జ్వల మై యుండుట కేమి హేతువో మహాశ్చర్యంబు చింతింపఁగన్. 342

ఆ. బాలమాత్రుఁ డగుసలీలునిముఖమందు, విశ్వ మెల్ల నెట్లు వెలసి యుండు
బాలుభంగి నితఁడు భాసిల్లుఁ గాని స,ర్వాత్ముఁ డాదివిష్ణుఁ డగుట నిజము. 343

వ. అని నిశ్చయించి. 344

ఆ. ఏమహాత్మువలన నీవిశ్వరూపంబు, గానఁబడిన బుద్ధికంపమయ్యె
నామహాత్ము విష్ణు నఖిలలోకాధారు, నార్తు లెల్లఁ బాయ నాశ్రయింతు. 315
క. నామగఁడు నేను గోవులు, నీవందయు గోపజనుల నిబ్బాలునినె
మ్మోమున నున్నవిధముఁ గని, యేమఱితిమి గాని యీశుఁ డీతఁడు మాకున్.
వ. అని తన్నుఁ బరమేశ్వరుం డని తలంచు చున్నయశోదయందు నాకృష్ణుండు
వైష్ణవమాయం బొందించిన. 347
క. జడనుపడి యెఱుక సెడి యా, పడఁతుక సర్వాత్ముఁ డనుచుఁ బలుకక యతనిం
గొడు కని తొడపై నిడుకొని, కడువేడుకతోడ మమత గావించె నృపా. 348
వ. అనిన విని రా జి ట్లనియె. 349
ఆ. జగదధీశ్వరునకుఁ జ న్నిచ్చుతల్లిగా, నేమి నోము నోఁచె నీయశోద
పుత్రుఁ డనుచు నపనిఁ బోషించుతండ్రిగా, నందుఁ డేమి సేసె నందితాత్మ. 350
క. ప్రబ్బినభ క్తిని హరిపై, గబ్బంబులు సెప్పి కవులు కైవల్యశ్రీ
కబ్బుదు రఁట హరిపోషణ, మబ్బినతలిదండ్రు లెచటి కబ్బుదురో తుదిన్. 351
వ. అనిన విని రాజయోగికి శుకయోగి యి ట్లనియె. 352

యశోదానందులపూర్వజన్మవృత్తాంతము

సీ. అవనీశ వినుఁ ద్రోణుఁ డనువాఁడు వసువులయందు ముఖ్యుఁడు ధర యతనిభార్య
వారి నిద్దఱు బ్రహ్మ వసుధపై జన్మింపుఁ డంచుఁ బంచిన వార లతనిఁ జూచి
విశ్వేశ్వరుం డైనవిష్ణుసేవారతి మ్మా కిచ్చి తేనిని మహి జనింతు
మనవుడు నట్ల కా కనియె వేల్పులపెద్ద యాద్రోణుఁ డీనందుఁ డై జనించె
ఆ. ధర, యశోద యయ్యె దనుజేంద్రవైరియుఁ, గమలగర్భమాట గారవించి
తల్లిదండ్రు లనుచుఁ దగ వారి మన్నించె, నధికభ క్తితోడ నలరి రిట్లు. 353
వ. అంత నొక్కనాఁడు దనయింటికడపాప లంచఱు నయ్యింపనులవెంటఁ బంపువడి
పోయిన నందసుందరి సంరంభంబునం దరికంబంబుకడఁ గుదురున నొక్కదధి
కుంభంబు వెట్టి మిసిమి గలమ్మోఁగడఁ బెరుఁగు గూడం బోసి వీఁక నాఁకర్రాడు క
వ్వంబున నలవరించి. 354

యశోద దధిభాండవికలనాదులు సేసినకృష్ణునిఁ బట్టుకొనుట

సీ. కరకమలారుణకాంతిఁ గవ్వపుఁ ద్రాడు పవడంపునునుఁదీవపగిది మెఱయఁ
గ్రమముతో రజ్జు వాకర్షింపఁ బాలిండ్లు వీడ్వడి యొండొంటి వీఁక నొత్తఁ
గుచకుంభములమ్మోఁదికొంగుజాఱఁగఁ జిక్కువడుచు హారావళుల్బయలుపడఁగఁ
బొడమినచెమటతోఁ బొల్వారునెమ్మోము మంచుఁ పై పడినపద్మంబుఁ దెగడఁ
తే. గౌను నులియంగఁ గంగణక్వణన మెసఁగఁ
దుఱుము బిగి వీడఁ గర్ణకాద్యుతులు మెఱయ
బాలు నంకించి పాడెడిపాటవలనఁ

దరువు లిగు రొత్తఁ బెరుఁ గింతి దరువఁ జొచ్చె. 355

వ. ఆసమయంబున. 356

క. సుడియుచు వ్రాలుచుఁ గిదుకుచు, సడి గొట్టుచు నమ్మ రమ్ము చన్నిమ్మనుచున్
వెడవెడగంతులు వైచుచుఁ, గడవఁ గదిసి బాలకుండు గవ్వముఁ బట్టెన్. 357

క. కవ్వముఁ బట్టిన ప్రియసుతు, నవ్వనరుహనేత్ర దిగిచి యంకతలమునన్
నవ్వుచు నిడుకొనికూఁకటి, దువ్వుచుఁ జన్నిచ్చె నతఁడు దూఁటుచుఁ గుడిచెన్. 358

ఉ. కడుపారం జనుఁబాలు ద్రావనిసుతుం గంజాతు పీఠంబుపై
నిడి పొంగారెడిపాలు డించుటకు నై యేఁగంగఁ దద్బాలుఁ డె
క్కడుకోపంబున వాఁడిపాత దధిమత్కుంభంబు వోఁ గొట్టి తెం
పడరం గుంభములోనివెన్నఁ దినె మిథ్యాసంకులద్బాష్పుఁ డై. 359

వ. అంత నాలోలలోచన పాలు డించి వచ్చి వికలంబు లయినదధికుంభశకలంబులఁ
బొడగని తుంటకొడుకు వెన్నదింట యెఱింగి నగుచు నాకలభగామిని యతనిం
గానక చనిచని. 360

ఆ. వికచకమలనయన వే ఱొకయింటిలో, వెలయ ఓలు దిరుగ వేసి యొక్కి
యుట్టిమీఁదివెన్న నులుకుచు నొకకోఁతి, పాలు సేయు చున్న బాలుఁ గనియె. 361

ఉ. కని చేత సెబగోల వట్టికొనుచుం గానిమ్ము గానిమ్ము రా
తనయా యెవ్వరియందుఁ జిక్కువడ నేదండంబునుం గాన నే
వినివారంబును బొంద నేవెఱపు నేవిభ్రాంతియుం జెంద ము
న్ననినో నీ విటు నన్నుఁ గైకొనవి నే డారీతి సిద్ధించునే. 362

వ. అని యదలించుచుఁ గొడుకునడవడిం దలంచి తనుమధ్య దనమనంబున. 363

సీ. బాలుఁ డీతం డని భావింతు నందునా యేపెద్దలును నేర రీక్రమంబు
వెఱ పెఱుంగుటకు నై వెఱపింతు నందునా కలిగి లే కొక్కఁడు గాని లేఁడు
వెఱపుతో నాబుద్ధి వినిపింతు నందునా తనుఁ దాన యై బుద్ధిఁ దప్పకుండు
నొం డెఱుంగక యింట నుండెడి నందునా చొచ్చి చూడని దొకచోటు లేదు

ఆ. తన్ను నెవ్వ రైనఁ దలపోయఁ బాఱెడి, యోజ లేదు భీతి యొకటి యొఱుఁగఁ
డెలమి నూర కుండఁ డెక్కసక్కెము లాడుఁ, బట్టి శాస్తి సేయుభంగి యెట్లు. 364

వ. అని వితర్కించి. 365

క. లాలనమున బహుదోషము, లోలిం బ్రాపించుఁ దాడనోపాయములం
జాల గుణంబులు గలుగును, బాలురకును దాడనంబ పథ్యం బరయన్. 366

వ. అని నిశ్చయించి కేల నున్నకోల జళిపించి బాలా నిలు నిలు మని బగ్గుబగ్గున
నదల్చుచుఁ దల్లి డగ్గఱిన బెగ్గడిలినచందంబున నగ్గలిక నెడి ఓలు డిగ్గ నుఱికి. 367

క. గజ్జెలు గల్లని మ్రోయఁగ, నజ్జలు ద్రొక్కుటలు మాని యతిజవమున యో
షిజ్జనములు నగఁ దల్లియుఁ, బజ్జ జనుదేర నతఁడు పరు విడె నధిపా. 368

వ. అప్పుడు. 369

మ. స్తనభారంబున డస్సి కృస్సి యస సై జవ్వాడుమధ్యంబుతో
జనితస్వేదముతోఁ జలత్కబరితో స్రస్తోత్తరీయంబుతో
వనజాతేక్షణ గూడఁబాఱి తిరిగెఁ వారించుచుఁ వాకిట
ఘనయోగింద్రమనంబులుఁ వెనుఁదొనంగా లేనిలీలారతున్. 370

వ. ఇట్లు గూడఁ జని. 371

సీ. స్తంభాదికంబులు దనకు నడ్డం బైన నిట్టట్టు సని పట్టి నీనివాని
నీతప్పు సైరింపు మింక దొంగిలఁ బోవనే నని మునుముట్టి నేడ్చువానిఁ
గాటుక నెఱియంగఁ గన్నులు నులుముచు వెడలుకన్నీటితో వెగచువాని
నేడెస వచ్చునో యిది యని పలుమాఱు సురుఁగుచుఁ గ్రేగంటఁ జూచువానిఁ
ఆ. గూడఁ బాఱి పట్టుకొని వెఱపించుచుఁ, జిన్ని వెన్నదొంగ సిక్కె ననుచు
నలిగి కొట్టఁ జేతు లాడక పూఁబోఁడి, కరుణతోడ బాలుఁ గట్టఁ దలఁచి. 372

వ. ఇట్లనియె. 373

క. వీ రెవ్వరు శ్రీకృష్ణులు, గారా యొన్నఁడును వెన్నఁ గాన రఁట కదా
చోరత్వం బించుకయును, నేర రఁట ధరిత్రి నిట్టినియతులు గలరే. 374

క. పట్టినఁ బట్టువడనినినుఁ, బట్టెద నని చలముగొనినఁ బట్టుట బెట్టే
పట్టువడ వంద్రు పట్టీ, పట్టుకొనఁ నాకుఁ గాక పరులకు వశమే. 375

క. ఎక్కడ నైనను దిరిగెద, వొక్కయెడఁ గుణము కలిగి యుండవు నియమం
బెక్కడిది నీకు మఱచినఁ, జక్కఁగఁ బోయెదవు పెక్కుజాడలఁ బుత్రా. 376

సీ. తోయంబు లివి యని తొలఁగక చొచ్చెదు తలఁచెదు గట్టైనఁ దరుల నెత్త
మంటితో నాటలు మానవు కోరాడె దున్నత స్తంభంబు లూఁపఁ బోయె
దన్యుల వల్వంబు లడుగఁ గ బాఱెదు రాచవేఁటలఁ జాలఱవ్వ దెచ్చె
దలయవు నీళ్లకు నడ్డంబు గట్టెదు ముసలిపై హరివృత్తి మొనయఁ జూచె
ఆ. దంబరంబు మొలకు నడుగవు తిరిగెద, వింకఁ గల్కిచేత లేల పుత్ర
నిన్ను వంపవ్రాల్వ నే నేర నటయె నీ, కిట్టు క్రిందు మీఁదు నెఱుఁగ కునికి.

ఉలూఖలబంధనయమళార్జునభంజనాద్యభినర్ణనము

వ. అని మర్మంబు లెత్తి పలికి. 378

క. ఆలలన గట్టి యోర్వక లీలన నవనీతచౌర్యలీలుం బ్రియవా
గ్జాలుం బరివిస్మితగో, పాలక ముక్తాలలాపఫాలక బాలున్. 379

క. తోలను గట్టుటడియు న, బ్బాలుఁడు విలసిల్లె భక్తపరతంత్రుం డై
యాలానసన్నిబద్ధ వి, శాలయి దేభేంద్రకలభసమరుచి నధిపా. 380

క. వెలలోను మొదలు దుది నడు, ములు లేక జగంబుతుదియు మొదలుక్ నడుమున్

వెలియును లో నగునీశ్వరు, నలవడు నే కట్టఁ బ్రణతురాల్ గా కున్నన్. 381

ఆ. పట్టి యొల్లబోఁటి పట్టి యీతం డని, గట్టితలఁపుతోడఁ గట్టఁ గాక
పట్టికడుపు పెక్కు బ్రహ్మాండములు వట్టు, టెఱఁగె నేనిఁ దల్లి యేల కట్టు. 382

క. చిక్కఁడు సిరికౌఁగిటిలోఁ, జిక్కఁడు సనకాదియోగిచిత్తాబ్జములం
జిక్కఁడు శ్రుతిలతికావలిఁ, జిక్కి నతఁడు లీలఁ దల్లిచేతఁ బోలన్. 383

వ. ఇట్లు గ్రద్దన నాముద్దియ ముద్దులపట్టియుదరంబు గట్ట నడరుచుఁ జతురంబుగఁ
జక్క నొక్కత్రాడు సుట్టిన నది రెం డంగుళంబులు గడమపడియె మఱియు
నొక్కబంధనంబు సంధించి వలగొనిన నంతియ కొఱంత యయ్యె వెండియు
నొక్కపాశంబు గూర్చి పరివేష్టించిన వెల్తి సూపె నిట్లు. 384

క. తజ్జనని లోఁగిటఁ గల, రజ్జుపరంపరలఁ గ్రమ్మఱఁ సుతుఁ గట్టఁ
బొజ్జ దిరిగి రా దయ్యె జ,గజ్జాలము లున్న బొజ్జ గట్టఁ వశమే. 385

వ. అప్పు డాయవ్వయు గోపికలును వెఱంగుపడిరి తదనంతరంబ. 386

ఆ. ఒడలఁ జెమట లెగయ నుత్తరీయము జాఱి, వీడి యున్నతుఱుమువిరులు రాలఁ
గట్టరానితన్నుఁ గట్టెద నని చింతఁ, గట్టుకొనినతల్లిఁ గరుణఁ జూచి. 387

క. బంధవిమోచనుఁ డీశుఁడు, బంధింపఁ బెనంగుజననిపా టోర్చి సుహృ
ద్బంధుఁడు గావున జననీ, బంధంబునఁ గట్టువడియెఁ బాటించి నృపా. 388

క. సంగడిఁ దిరిగెడుశంభుఁడు, నంగాశ్రయ యైనసిరియు నాత్మజుఁ డై యు
ప్పొంగెడిపద్మజుఁడును గో,పాంగనక్రియఁ గరుణ వడయ రఖిలేశ్వరుచేన్.

క. జ్ఞానులచే మానులచే, దానులచే యోగసంవిధానులచేతం
బూని నిబద్ధుం డగునే, శ్రీనాథుఁడు భక్తియుతులచేతం బోలెన్. 390

వ. అంత నయ్యశోద యింటికడం బనులవెంటం దిరుగఁ గృష్ణుఁడు దొల్లి నారదు
శాపంబున నిరుమద్దు లై యున్ననలకూబరమణిగ్రీవు లనుగుహ్యకుల నిద్దఱం గని
యో లీడ్చుకొని చనియె నని చెప్పిన శుకయోగివరునకు భూవరుం డి ట్లనియె.

క. నారదుఁ డేల శపించెను, వా రాపృథుత్వమునకు వచ్చినపనికిం
గారణ మెయ్యది యోగికు, లారాధ్య యొఱుంగఁ జెప్పుమయ్య వినియెదన్.

వ. అనిన శుకుం డి ట్లనియె మున్ను కుబేరునికొడుకు లిరువురు శంకరకింకరు లై
యహంకరించి వెండికొండమీఁద విరులతోఁటలం బాడెడిచేడియలం గూడికొని
కరేణుసంగతంబు లై నయేనుంగులభంగి సురంగంబు లై నమదాంకినీతరంగం
బులం గ్రీడింప నారదుండు వచ్చిన నచ్చెలువలు నెచ్చెర వలువలు ధరియించిరి
మదిరాపానపరవశులు గావున వార లిరువురు వివస్త్రులై మెలంగు చున్న నా
మునీశ్వరుండు సూచి శపిఁయించువాఁ డై ప్రతీతం బగుగీతంబు వాడె వినుము.

శా. సంపన్నుం డొరుఁ గాన లేఁడు తనువుక్ సంసారమున్ నమ్మి హిం
సింపంజూచు దరిద్రు డెత్తువడి శుష్కభూతుఁ డై చిక్కి హిం

సింపం డన్యుల నాత్మకున్ సములుగాఁ జింతించు నట్టైౌటఁ ద
త్సంపన్నాంధున కంజనంబు వినుమీ దారిద్ర్య మూహింపఁగన్. 394

వ. అని గీతంబు వాడి తనమనంబున. 395

క. కలవానిసుతుల మనుచును, గలకంఠులతోడఁ గూడి కానరు పరులం
గలలో నైనను వీరికిఁ, గలగ్రొ వ్వడఁగించి బుధులఁ గలుపుట యొప్పున్. 396

వ. అని చింతించి విజ్ఞానవిహారదుం డగునారదుండు నలకూబరమణిగ్రీవులం జూచి
మీరలు స్త్రీమదాంధులరు గావున భూలోకంబున నర్జునతరువు లై నూఱుదివ్య
వరంబు లుండుం డట మీఁద గోవిందచరణారవిందపరిస్పందంబున. 397

క. ముక్తుల లై నారాయణ, భక్తుల లై పరమసాధుబావశ్రీసం
సక్తుల లై సురలోక, వ్యక్తుల రయ్యెదరు నాదువాక్యముకతనన్. 398

వ. అని యిట్లు వలికి నారదుండు నారాయణాశ్రమంబునకుం జనియె వారిరువురును
సంగడిమద్ది లైరి పరమభాగవతుం డైననారదుమాటలు వీటింబుచ్చక పాటించి.

క. ముద్దులతక్కరిబిడ్డఁడు, మద్దులఁ గూల్పంగఁ దలఁచి మసలక తా నా
మద్దికవ యున్నచోటికి, గ్రద్దన యోలీడ్చుకొనుచుఁ గడఁకం జనియెన్. 400

వ. చని యాయార్జితమహాబలుండు నిజోదరదామసమాకృష్యమాణతిర్యగ్భవ
దులూఖలుం డై యారెండు మ్రాఁకులనడుమ జొచ్చి ముందటికి నిగుడుచు.

క. బాలుఁడు ఓలడ్డము చివ, మూలంబులు వెకలి విటపములు విఱిగి మహా
భీలధ్వనిఁ గూలెను శౌ, పాలస్యవివర్జనములు యమళార్జునముల్. 402

వ. ఇట్లు నిర్హ్రాలంబు లయి పడినసాలంబులలోనుండి కీలికీలలు వెల్వాడుపోలిక
నెక్కుడు తేజంబున దిక్కులు పిక్కటిల్లం బ్రసిద్ధు లైనసిద్ధు లిద్దఱు వెడలి
వచ్చి ప్రబుద్ధు లై భక్తలోకపాలకుం డైనబాలకునకు మ్రొక్కి లేచి కరకమ
లంబులు మొగిచి యి ట్లనిరి. 403

క. బాలుఁడవె నీవు పరుఁడ వ,నాలంబుఁడ వధికయోగి వాద్యుఁడవు తను
స్థూలాకృతి యగువిశ్వము, నీలీలారూప మంద్ర నిపుణులు కృష్ణా. 404

సీ. ఎల్లభూతంబుల కింద్రియాహంకృతి ప్రాణంబులకు నధిపతివి నీవ
ప్రకృతియుఁ బ్రకృతిసంభవమహత్తును నీవ వీని కన్నిటికిని విభుఁడ వీవ
ప్రాకృతగుణవికారములఁ బొందక పూర్వసిద్ధుండ వగునిన్నుఁ జింత సేయ
గుణవృత్తుం డోపునే గుణహీన నీయంద కలగుణంబుల నీవ కప్పఁబడుదు

తే. మొదల నెవ్వనియవతారములు శరీరు, లందు సరినొడ్డు లేనివీర్యములఁ దనుపు
లడర జన్మించి వారలయందుఁ జిక్క, వట్టి పరమేశ మ్రొక్కెద మయ్య నీకు.

క. భువనములు సేయఁ గావఁగ, నవతీర్ణుఁడ వైతి కాదె యఖిలేశ్వర మో
గివరేణ్య విశ్వమంగళ కవిసన్నుత వాసుదేవ కల్యాణనిధీ. 406

ఉపేంద్రవజ్రము. తపస్విశాక్యంబులు దప్ప వయ్యెన్

నెపంబునం గంటిమి నిన్నుఁ జూడం
దపంబు లొప్పెఁ మముఁ దావకీయ
ప్రపన్నులం జేయుము భక్తమిత్రా. 407

శా. నీపద్మాక్షులు లాలకించుచెవులున్ ని న్నాడువాక్యంబులున్
నీపేరం బనిసేయుహస్తయుగముల్ నీమూర్తిపైఁ జూపులున్
నీపాదంబులపొంత మ్రొక్కుశిరముల్ నీసేవపై జిత్తముల్
నీపై బుద్ధులు మాకు నిమ్ము కరుణన్ నీరేజపత్రేక్షణా. 408

వ. అనియిట్లుకీర్తించినగంధ్యాకులంజూచినగుచు సులూఖలబద్ధుండైనహరి యిట్లనియె.

క. తమతమధర్మము దప్పక, సము లైనను నమ్మి తిరుగుసభ్యులనును బం
ధము నస్నుఁజూడ విరియును, గమలాప్తుఁడు వొడమనిరి ఘనతమము క్రియన్.

క. కారుణ్యమానసుం డగు, నారదువచనమునఁజేసి ననుఁ బొడగనుటన్
మీరు ప్రబుద్ధుల రైతిరి, చేరెన్ నామీఁదితలపు సిద్ధము మీకున్. 411

వ. అని యాశ్వరుండు మీరు మీనెఱవుఁకుం బొండని యానతిచ్చిన మహాప్రసా
దం బని వలగొని పెక్కు మ్రొక్కు లిడి వీడుకొని నలకూబరమణిగ్రీవులుత్తర
భాగంబున కరిగి రంత నందాదు లయినగోపాలకులు నిర్హ్రాలంబు లయి పడినసా
లంబులచప్పుడు పిడుగుచప్పు డని శంకించి వచ్చి చూచి 412

క. ఈపాదపములు నూలఁగ, నీపాపఁ డులూఖలమున నిటు బద్ధుం డై
యేపగిది బ్రదికెఁ గంటిరె, వాపోవఁడు వెఱవఁ డెట్టివాఁడో యితఁడున్. 413

ఆ. పిడుగు వడదు గాక పెనుగాలి విసరదు, ఖండితంబు లగుట గాన రాదు
బాలుఁ డితఁడు వట్టి పడఁద్రోయఁ జాలఁడు, తరువు లేల కూలె ధరణిమీఁద.

వ. అని పెక్కండ్రు పెక్కువిధంబుల నుత్పాతంబులు గావలయు నని శంకింప నక్కడ
నున్న బాలకు లిట్లనిరి 415

క. నందునికొమరుఁడు వినుఁ డీ సందున మును దూఱి త్రోలు సరి యడ్డముగా
ముందటి కీడ్చినయద్దులు, గ్రందుకొనం గూలె జనులఁ గంటి మిరువురన్. 416

వ. అని యిట్లు వలికిన బాలకాలాపంబులు విని కొందఱు మిథ్యారూపంబు లనిరి
కొందఱు నానావిధంబుల సందేహించి రంత నందుండు వికసితవదనారవిందుం
డగుచుఁ బట్టి కట్టు విడిచె నట్టియొడఁ దనతెఱం గెవ్వరు నెఱుంగ కుండ వలెనని
కపటమానుషుండు. 417

శా. పాడుక మందునిభంగి గోపవనితల్ పాణిధ్వనుల్ సేయఁగా
నాడుక జంత్రముకైవడిం బరవశుం డై హస్తముల్ ద్రిప్పుచుం
జూడ న్నేరనివానిభంగి జనులం జూచుక నగుక బాలురం
గూడుం బెద్దలపంపు సేయఁ జను డాఁగుక వట్టిఁ జిట్టాడుచున్. 418

క. చుం బెడుగుఁ బాలు ద్రావు ముదంచితముగ నసుడు బాలుఁడ్రావి జననితోఁ

జుం చెదుగ దనుచు లీలా, చుంచుం డై యతఁడు చుంచుఁ జూపునరేంద్రా.

క. సెలగోల వట్టుకొని జల, కలశములో నీడఁ జూచి కలశయుతుం డై
సెలగోలఁ బాపఁ డొకఁ డిదె, తలఁచెఁ ననుఁగొట్ట ననుచుఁ దల్లికిఁ జెప్పెన్.

క. భిక్షులు వచ్చెద రేడ్చిన, భిక్షాపాత్రమున వైచి బెగడించి నిన్ను
శిక్షించెద రని చెప్పిన, భిక్షులఁ గని తల్లిఁ గనియు భీతిల్లు నృపా. 421

నందాదులు బృందావనంబునకు నరుగుదెంచుట

వ. ఇట్లు కృష్ణుండు బహువిధంబులఁ గపటబాలలీలల వినోదింప బృహద్వనం
బున నందాదు లైనగోపవృద్ధులు మహోత్పాతంబు లగుటయు వానివలన బా
లుం డుత్తరించుటయుఁ జూచి యేకాంతంబున నొక్కనాఁడు విచారింప నుపనం
దుం డనువృద్ధగోపకుండు దనయెఱుక మెఱసి యి ట్లనియె. 422

ఉ. ఇక్కడ నుండురే మనుజు లీమనకృష్ణున కెగ్గు సేయఁ గా
రక్కసురాలు చ న్నొసఁగె బాలపయిఁ గుడిగాలి వీచెఁ బై
గ్రిక్కిలియం దరుల్ వడియెఁ గేశవుసత్కృపఁ దప్పి జాలు నేఁ
డెక్కడ కైనఁ బోవలయు నిం కిట గోపకులార వింటిరే. 423

క. కసవు గల దిరవు పసులకు, లసద్రినదీమహీజలతికావలి పెం
పెసఁగును గాఁపురమునకును, బొసఁగును బృందావనంబు వొదఁ డచ్చటికిన్.

వ. అని పలుకునుపనందునిపలుకుల కార్యు లైనగోపకు లిదియ కార్యంబుమందల
యని కొందల మందక యాలమందల నమందగమనంబున ముందరనడవం బనిచి
పిఱుందం గ్రందుకొన కుండ బాలవృద్ధనారు లెక్కినతేరులు సాగించి తారు
తనుత్రాణతూణీరబాణధరు లై విడ్లఁ బట్టుకొని నడన బండ్లవెనుకం గొమ్ము
లిమ్ములం బూరించుచు నవార్యంబు లగుతూర్యరవంబులు సెలంగ నార్యపురోహి
తసమేతు లై వేడుకలు కొనలు నిగుడ మొన లేర్పఱిచుకొని పావనం బగుబృం
దావనంబునకుం జని రప్పుడు.

తరలము. పసుపు లాడి యురోజకుంకుమపంకశోభిత లై లస
ద్వ్యసన లై కచభారచంపకదామ లై సులలామ లై
పసిఁడిమాడలకాంతు లజ్జులఁ బర్వఁ దేరులమీఁదఁ బెం
పెసఁగఁ బాడిరి వేత లాహరిహేల లింపగునేలలన్. 426

వ. అప్పుడు రోహిణీయశోద లేకరథంబునఁ బరిపూర్ణమనోరథ లై రామకృష్ణుల
ముందట నిడుకొని వారలవినోదంబులకుఁ బ్రమోదంబు నొందుచుం జని
రిట్లు గోపకులు బృందావనంబు సొచ్చి యం దర్ధచంద్రాకారంబుగ శకటసందో
హంబు నిలిపి మందల విడియించి వసియించిరి. 427

క. చెందిరి బలమాధవు లభి, నందించుచుఁ బరమపావనము నంచితకా
ళిందీసంజీవనముక, బృందావనముక మునీంద్రబృందావనమున్. 428

వ. ఇట్లు బృందావనంబుఁ జెంది యందుఁ గొంతకాలంబునకు రామకృష్ణులు సమానవయస్కులై నగోపబాలకులంగూడికొని వేడుకలూడుకొన దూడలఁగాచుచు.

సీ. వేణువు లూఁదుచు వివిధరూపములతో గంతులు వైతురు కౌతుకమున
గురుకంబళాదుల గోవృషంబులఁ బన్ని పరవృషభము లని ప్రతిఘటింతు
రల్లులు పట్టించి యంఘ్రిలగజ్జెలు మొరయఁ దన్నుదు రోలి ముమ్మరముగఁ
బన్నిదంబులు వైచి ఫలమంజరులు గూర్చి వ్రేటు లాడుదురు ప్రావీణ్య మొప్ప

తే. వన్యజంతుచయంబుల వానివాని, పదురు పదురుచు వంచించి పట్టఁబోదు
రంఘ్రిజాకరములఁ జల్లులాడఁ జనుదు, రాకుమారులు బాల్యవిహారు లగుచు.

క. పోరుదురు గికురు వొడుచుచుఁ, దూఱుదురు భయంబు లేక తోరపుటిరువుల్
జాఱుదురు ఘనశిలాతటి, మీఱుదు రెన్నంగ రానిమెలఁకువల నృపా. 431

వ. అంత నొక్కనాఁడు యమునాతీరంబున నాకుమారులు గోపకుమారులుం దారు నుగ్రేపుల మేప నొక్కరక్కసుండు క్రేపురూపునవచ్చి వారల హింసింపందలంచి.

వత్సాసుర బకాసురులవధ

క. క్రేపులయట్లులు నాకుచుఁ, గ్రేపులలో నిదియొ మంచిక్రే పనఁగఁ గడుం 433
జూపట్టి భక్తసంగతిఁ, గ్రేపై చనువానిమ్రోలఁ గ్రేపై తిరిగెన్.

వ. వాని నెఱిఁగి కృష్ణుండు రామునకుం జెప్పి. 434

చ. ఇది యొకమంచిలేఁగ వినుఁ డెంతయు నొప్పెడి నంచు డాసి త
త్పదములుఁ దోఁకయుఁ బిగియఁ బట్టి చెలంగి వెలంగ్రమ్మానితోఁ
జదియఁగ నొక్కపెట్టుగొని చంపెఁ గుమారుఁడు లేఁగరక్కసుం
గుదులుకొనంగ బాలకులు గో యని యార్వ నఖర్వలీలతోన్. 435

వ. ఇట్లు రక్కసుండు వ్రేటునడి విశాలం బగుసాలంబుతో నేలం గూలె నప్పుడు.

క. గొంగడు లెగురఁగ వైచుచుఁ, జంగున దాఁటుచును జెలఁగి చప్పట లిడుచుం
బొంగుచుఁ గృష్ణునిఁ బొగడుచు, ద్రుంగినరక్కసునిఁ జూచి త్రుళ్లిరి గొమరుల్.

వ. ఆసమయంబున వేలుపులు విరులవానలు గురియించి రివ్విధంబున. 438

క. వత్సములసగిది జగముల, వత్సలతన్ మనుపఁ జూచువాఁడై యుంటన్
వత్సముల మేపు చుండియు, వత్సాసురుఁ జంపె భక్తవత్సలుఁ డధిపా. 439

వ. మఱియు నొక్కనాఁడు రేపకడ గోపకుమారులు క్రేపులం గొంచు నడవికిం జని యొండం బడి మెండుకొనినదప్పిని బెండుపడినతమతమ లేఁగకదుపుల నేర్పరించి నిలువరించుకొని కలంకంబు లేనియొక్కకొలంకున నీరు ద్రావించి తారును జలపానంబు సేసి వచ్చు నెడ నందు. 440

క. అకలంకులు బొలురు గని, రకుటిలదంభోళిహతసితాద్రిశిఖరరూ
పకమున్ హరిహింసారం, భకమున్ బకమున్ విశాలభయదాంబకమున్. 441

వ. కని దానియొడలిపొడువునకు వెఱఁగుపడి చూచు చుండ. 442

ఆ ఎల్లపనులు మాని యేకాగ్రచిత్తుఁ డై, మానివృత్తి నితరమమత విడిచి
వనములోన నిలిచి వనజాతుపై దృష్టిఁ, జేర్చి బకుఁడు దపసి చెలువుఁ డాల్చె. 414

వ. ఇవ్విధంబున నొదుఁగువెట్టుకొనియుండి.

ఉ. చంచువు దీటి పక్షములు జల్లున విచ్చి పదంబు లెత్తి కు
ప్పించి నభంబుపై కెగసి భీషణఘోషణవక్త్రుఁ డై విజృం
భించి గరుత్సమీరమున భిన్నము లై తరు లోలిఁ గూలఁ గా
మించి బకాసురుం డొడిసి మ్రింగె సహిష్ణునిఁ జిన్నికృష్ణునిన్. 445

క. సంగడి లోకము లన్నియు, మ్రింగుచుఁ గ్రక్కుచును బయల మెలఁగింపుచును
ప్పొంగెడి వేడుకకాఁ డటు, మ్రింగుడు వడె బకునిచేత మాఁ దెఱఁగి నృపా.

క. దనుజుఁడు మ్రింగినఁ గృష్ణునిఁ, గన లేక బలాఁబాలకప్రముఖులచే
తను లై వెఱఁ గందిరి చ,య్యనఁ బ్రాణము లేనియింద్రియంబులభంగిన్. 447

వ. ఇట్లు మ్రింగుడు వడి లోనికిం జనక. 448

శా. కంఠోపాంతము దొడలుఁ మెఱుముచుం గాలాగ్నిచందంబునం
గుంఠీభూతుఁడు గాక వేంద్ర మగునాగోపాలబాలుఁ జయో
త్కంఠుఁ బ్రహ్మగురుఁ మహోగ్రహిముఁ జక్కఁ మ్రింగ రా దంచు ను
ల్లుంఠం బొడుచు వాఁడు గ్రక్కె వెడలఁ లోకం బశోకంబు గన్. 449

క. క్రక్కి మహాఘోషముతోఁ, జక్కఁగఁ దనుఁ బొడువరాఁగఁ జంచులు రెండున్
స్రుక్కఁగబట్టి తృణముక్రియ, గ్రక్కున హరి సీరె బకునిఁ గలహోత్సుకునిన్.

వ. అప్పు డానందనందనునిమీఁద వేలుపులుసాలుపులుగా నందనమల్లికాదికుసుమ
వర్షంబులు హర్షంబునం గురియించిరి. దేవవాద్యంబులు మొరసె రామాది
గోపకుమారులు ప్రాణంబులతోఁ గూడినయింద్రియంబులునుంబోలెఁ గ్రమ్మఱఁ
గృష్ణునిం గని రమ్మని కాఁగిలించుకొని కృష్ణసహితు లయి లేఁగదాఁటుల మరల
దాఁటించుకొని మందగమనంబున మంద కరిగిరి వారలచేత నావృత్తాంతం బం
తయు విని వెఱంగుపడి గోపగోపికాజనంబులు. 451

క. ఆపదలమీఁద నాపద, లీపాపనిఁ జెంది తొలఁగె నీయర్భకుపై
వేపడినఖలులు దహనుని, వైపున శలభములపగిదిఁ బడిరి ధరిత్రిన్. 452

వ. అని పలికిరి మఱియు నారామకృష్ణులు క్రేపులం గాచుతఱి. 453

సీ. కపులమై జలరాశిఁ గట్టుదమా యని కట్టుదు రడ్డంబు గాలువలకు
మునుల మై తపములు మొనయుదమా యని మౌను లై యుందురుమాటలేక
గంధర్వవరుల మై గానవిద్యలు మీఱిఁ బాడుదమా యని పాడఁ జొత్తు
రప్సరోజనుల మై యాడుదమా యని యాఁడురూపులఁ చాల్చి యాఁడఁజనుచు

ఆ. రమరదైత్యవరుల మై యబ్ధిఁ ద్రచ్చుమా, యని సరోవరములయందు హాస్త.
దండచయముఁ ద్రిప్పి తరుతురు తమయీడు, కొమరు లనుచరింపఁగొమరుమిగులఁ.

శ్రీకృష్ణుఁడు గోపకులతో బంతిచల్దులు గుడువ వనమున కేఁగుట

వ. అంత నొక్కనాఁడు రామకృష్ణులు గాంతారంబున బంతిచలుదులు గుడువ నుద్యోగించి ప్రొద్దునలేచి గ్రద్దనం దమయింటి లేఁకదుపులఁ గదలించి సురం గంబు లగుశృంగంబులు పూరించిన విని మేలుకని సంరంభంబున గోపడింభకులు చలివికావడులు మూపుల వహించి సజ్జంబు లగుకజ్జంబులు గట్టికొని పదత్రాణ వేత్రదండధరు లై లెక్కలకు పెక్కసు బైనతమతమక్రేపుకదుపులం జప్పుడించి రొప్పుకొనుచుఁ గాననంబు సొచ్చి కాంచనమణిపుంజగుంజాదిభూషణభూషితు లయ్యును ఫలకుసుమకోరకపల్లవవల్లరులు దొడవులుగా నిడికొని కొమ్ము లిమ్ము గఁ బూరించుచు వేణువులూఁదుచుఁ దుమ్మెదలం గూడి పాడుచు మయూరంబుల తోడం గూడి యాడుచుఁ బికంబులంగలసి కూయుచు శుకంబులం జేరి రొదలు సేయుచుఁ బులుఁగులనీడలం బాఱుచుఁ బొదరిండ్లం దూఱుచు సరాళంబు లగువాఁగులు గడచుచు మరాళంబులచెంత నడచుచు బకమ్ములం గని నిలు చుచు సారసంబులం జోపి యలంచుచు నదీజలంబులం దోఁగుచుఁ దీవయు య్యెలల నూఁగుచుఁ బల్లంబులక డాఁగుచు దూరంబుల కేఁగుచు గపులసం గడిఁ దరువు లెక్కుచు ఫలంబుల మెక్కుచు రసంబులకుం బొక్కుచు నింగికి నిక్కుచు నీడలు సూచి నవ్వుచుఁ గయ్యంబులకుం గాలు ద్రవ్వుచుఁ జెలం గుచు మెలంగుచు వ్రాలుచు సోలుచు బహుప్రకారంబుల శరీరవికారంబులు సేయుచు మఱియును.

455

క. ఒకనొకనిచల్దికావడి, నొకఁడొకఁ డడకించి దాఁచు నొకఁ డొకఁ డది వే
ఱొకఁ డొకని మొఱఁగికొని చన, నొకఁ డొకఁ డది దెచ్చి యిచ్చునుర్వీనాథా.

క. ఒక్కఁడు ము న్నేమఱి చన, నొక్కఁడు బలుబొబ్బ వెట్టు నులికిపడఁ వే
ఱొక్కఁడు మిట్టి తటాలున, నొక్కనికనుదోయిమూయు నొక్కఁడు నగఁగన్.

క. తీపు గలకజ్జ మన్యఁడు, గోపింపఁగ నొడిసి వుచ్చుకొని త్రోపాడం
బై పడి యది గొని యొక్కఁడు, క్రేపులలో నిట్టు నట్టుఁ గికురించు నృపా. 458

క. వనజాతుఁడు ము న్నరిగిన, మునుపడఁగా నతని నేనె ముట్టెద ననుచుం
జని మును ముట్టనివానిన్, మును ముట్టినవాఁడు నవ్వు మొనసి నరేంద్రా. 459

ప. ఇవ్విధంబున. 460

ఉ. ఎన్నఁడునైన యోగివిభు లెవ్వనిపాదపరాగ మింతయుం
గన్నులఁ గాన రట్టివారిఁ గొఁగిటఁ జేర్చుచుఁ జెట్టఁ బట్టుచుం
దన్నుచుఁ గ్రుద్ధుచున్ నగుచుఁ దద్దయు బైపడి కూడి యాడుచున్
మన్నన సేయువల్లవకుమారులభాగ్యము లింత యెప్పునే. 461

క. విందులకును బ్రహ్మసుఖా, నందం బై భక్తగణమునకు దైవత మై
ముందులకు బొలుఁ డగుహరి, పొందుఁ గనిరి గొల్ల లిట్టిపుణ్యులు గలరే. 462

వ. అని పలికి శుకయోగీంద్రుండు మఱియు నిట్లనియె. 463

క. అమరు లమృతపానంబున, నమరినవా రయ్యు నేనిశాటునిపంచ
త్వమునకు నెదుళ్లు సూతురు, తము నమ్మక యట్టియఘుఁడు దరోద్ధతుఁ డై. 464

క. బకునికిఁ దమ్ముఁడఁ గావున, బకమరణము దెలిసి కంసుపంపున గోపా
లకబాలురతోఁ గూడను, బకవైరిని ద్రుంతు ననుచుఁ బటురోషమునన్. 465

క. బాలుర ప్రాణంబులు గో, పాలురకు మదగ్రజాతుప్రాణముమా ఱీ
బాలురఁ జంపిన నంతియ, చాలును గోపాలు రెల్ల సరుసినవారల్. 466

వ. అని నిశ్చయించి యోజనఁబునిడుపును మహాపర్వతంబుపాడువును గొండ
తుదల మీఁదికోఱలును మిన్ను దన్ని పన్నినవల్ల మొగిళ్లపెల్లు గలపెదవులును
బిలంబులకు నగ్గలం బైనయిగుళ్లసందులును నంధకారబంధురం బైనవదనాంత
రాళంబును దావానలజ్వాలాభీలం బైనదృష్టిజాలంబును వేఁడిమికి నివాసంబు
లైనయుచ్ఛ్వాసనిశ్శ్వాసంబులును మెఱయు నేల నాలుకలు పఱచుకొని
ఘోరం బగునజగరాకారంబున. 467

క. జాపిరము లేక యిప్పుడు, గ్రేపుల గోపాలసుతులఁ గృష్ణునితోడ
గీపెట్టఁగ మ్రింగెద ననని, పాపపురక్కసుఁడుత్రోనఁ బడి యుండె నృపా. 468

వ. ఆసమయంబున. 469

మ. ఒకవన్యాజగరేంద్ర మల్లదె గిరీంద్రోత్సేధ మై దావపా
వకలీలాపరుషప్రచండతరనిశ్శ్వాసంబుతో ఘోరవ
హ్నికరాళాతతజిహ్వతోడ మనలఁ హింసింప నీక్షించుచుఁ
వికటం బై పడి సాఁగి యున్నది పురోవీథిం గనుంగొంటిరే. 470

వ అని యొండొరులకుం జూపుచు. 471

ఉ. బకునిం జంపినకృష్ణుఁ డుండ మనకుం బా మంచుఁ జింతింప నే
టికి రా పోదము దాఁటి కాక యది కౌటిల్యంబుతో మ్రింగుడుఁ
బకువెంటం జనుఁ గృష్ణుచేత ననుచుం బద్దాఱు నీక్షించి యు
త్సుకు లై చేతులు వేసికొంచు నగుచుఁ దుర్వారు లై పోవఁగన్. 472

వ. వారలం జూచి హరి దనమనంబున. 473

ఉ. అర్భకు లెల్లఁ బాము దివిజాంతకుఁ డౌట యెఱుంగ రక్కటా
నిర్భయులై యెదురొక్కనిరి నే గల నంచు విమూఢు లంచు నా
విర్భవదాగ్రహత్వమున వెన్నగులం దమలేఁగపిండుతో
దుర్భరఘోరసర్పఘనతుండబిలాంతముఁ జొచ్చి రందఱున్. 474

వ. అయ్యవసరంబున. 475

శా. వేల్పుల్ సూచి భయంబు నొంద గ్రసనావేశంబుతో నుజ్జ్వల
త్కల్పాంతోజ్జ్వలమానజిహ్వాదహనాకారంబుతో మ్రింగె న

స్వల్పాహీంద్రము మాధవార్పితమనోవ్యాపారసంచారుల
స్వల్పాకారుల శిక్యభారులఁ గుమారాభీరులఁ ధీరులన్. 476

వ. ఇట్లు పెనుఁబాముచేత మ్రింగుడుపడుసంగడికాఅగమిం జూచి కృష్ణుండు. 477

చ. పడుచులు లేఁగలుం గలసి పైకొని వత్తురు తొల్లి కృష్ణ మా
కొడుకు ల దేల రా రనుచు గోపిక లెల్లను బల్క నేర్కియఁ
నొడివెద నేఁడు పన్నగమునోరికి వీరికి నొక్కలంకె గా
నొడఁబడ నేల చేసె విధి యోడక సేయుఁ గ దయ్య క్రౌర్యముల్. 478

వ. అని తలపోసి నఖిలలోచనుండును నిజాశ్రితనిగ్రహమోచనుండును నైనతమ్ముకంటి మింటితెరువరులు మొఱ లిడ రక్కసు లక్కు మిగుల వెక్కసం బగునజగరం బయి యున్న యన్నరభోజనుకత్తుకకుఁ బొత్తుగొని మొత్తంబువెంట నంటంజని తమ్ము నఁదఱఁ జిందఱనందఱి సేసి మ్రింగ నగ్గలించునజగరంబుకంతద్వారంబున సమీరంబు వెడల కుండఁ దనశరీరంబు వెంచి గ్రద్దన మిడ్డె సఱచినట్లుండ.

క. డూపిరి వెడలక కడుపున, వా పొదవినఁ బాముప్రాణవాతంబులు సం
తాపించి శిరము ప్రక్కలు, వాపికొనుచువెడలి చనియెఁ బటుఘోషముతోన్.

శా. క్రూరవ్యాళవిశాలకుక్షిగతులఁ గోవత్ససంఘంబుతోఁ
గారుణ్యామృతవృష్టిచేత బ్రదుకం గాఁ జూచి వత్సంబులుఁ
వారుం దాను దదాస్యవీథి మగుడఁ వచ్చెఁ ఘనోత్సుక్తుఁడై
తా రానీకముతోడ నొ ప్పెసఁగునాతా రేశుచందంబునన్. 481

ఆ. అమరవరులకొఱకుఁ గమలజాండం బెల్ల, బలి దిరస్కరించి బలియువడుగు
గోపసుతులకొఱకుఁ బాపపుఁబెనుఁబాము, గళము దూఁటుగట్ట బలియకున్నె.

ఉ. ఆపెనుఁబాము మేన నొకయద్భుత మైనవెలుంగు దిక్తటో
ద్దీపక మై వడిఁ బెడలి దేవపథంబునఁ దేజరిల్లుచుం
గ్రేపులు బాలురుఁ బెదరఁ గృష్ణుని దేహము వచ్చి చొచ్చె నా
పాపఁడు సొచ్చి ప్రాణములఁ బాపినయంతన శుద్ధసత్త్వ మై. 483

క. తనరూ పొకమా త్రైనను, మనమున నిడికొనినఁ బాపమయు నైనను లోఁ
గొను చనుహరి దను మ్రింగిన, దనుజునిఁ గొనిపోవకున్నె తనలోపలికిన్. 484

వ. తదవసరంబున సురలు గుసుమవర్షంబులు గురియించిరి రంభాదు లాడిరి గంధర్వాదులు పాడిరి మేఘుంబులు మృదంగంబులభంగి ఘోషించె సిద్ధగణంబులు జయజయభాషణంబులు భాషించి రంత. 485

శా. ఆవాద్యంబులు నామహాజయరవం బాపాట లాయాటలుం
దేవజ్యేష్ఠుఁడు పద్మజుండు విని ప్రీతిఁ భూమి కేతెంచి నే
డీవత్సార్భకులఁ భుజంగపతి హింసింపంగ నీబాలకుం
డేవెంటఁ బ్రదికించె మే లనుచు నూహించెం గడుఁ నివ్వెఱన్. 486

వ. అంత నయ్యజగరచర్మంబు గొన్నిదివసంబుల కెండి పెద్దకాలంబు గోపాలబా
లురకుం గేళిబిలంబైయుండె నిట్లు కౌమారవిహారంబున నైదవయేఁటఁ గృష్ణుం
డఘాసురునిం దెగఁజూచుటయుఁ దమ్ముం గాచుటయు నాతనియేఁటి వైనపా
గండవృత్తాతం బని చిత్తంబుల గోపకుమారులు దలఁచు చుండు రని చెప్పిన
నప్పుడమిఱేఁ డప్పరమయోగీంద్రున కిట్లనియె. 487

సీ. అయిదేండ్లు కౌమార మటమీఁద నైదేండ్లు పొగండ మనియెడుప్రాయమందు
నయిదేండ్లవాఁ డైనయబ్జాక్షుచరితంబు పొగండ మని గోపబాలు రెల్లఁ
దలఁతు రంటివె యెట్లు దలఁతురు వారలు నిరుడు సేసినపని నేఁటి దనఁగ
వచ్చునే యిది నాకు వరుసతో నెఱిఁగింపు మనవుడు యతిచంద్రుఁ డైనశుకుఁడు

ఆ. యోగదృష్టిఁ జూచి యొక్కింత భావించి, వినుము రాజవర్య వినయధుర్య
పరమగుహ్య మనుచుఁ బలుకుఁడు రార్యులు, శిష్యజనుల కీవు సేయుతలఁపు. 488

క. ప్రియురాలివలనివార్తలు, ప్రియజనులకు నెల్లప్రొద్దుఁ బ్రియ మగుభంగిం
బ్రియుఁ డగుహరిచరితంబులు, ప్రియభక్తుల కెల్లయెడలఁ బ్రియములు గావే. 489

వ. అని పలికి యోగీంద్రుండు రాజేంద్రున కిట్లనియె నట్లఘాసురు మొగంబువలనం
గడచిననేఁగల గోపకుమారులఁ బ్రకటించి వారును దానునుం జని చని

మ. కనియెం గృష్ణుఁడు సాధునీరము మహాగంభీరముం బద్మకో
కనదాస్వాదవినోదమోదమదభృంగద్వంద్వఝుంకారమున్
ఘనకల్లోలలతావితానవిహారత్కాదంబకోలాహల
స్వనవిస్ఫారము మంచవాయుజకణాసారంబుఁ గాసారమున్. 491

గోపాలబాలురు కృష్ణునితోఁగూడ చల్ది లారగించుట

వ. కని తమ్మికంటి తమ్ములయింటిసొబగునకు నివ్వ మెచ్చుచుఁ జెచ్చెర గాలి నోలిం
గదలెడుకరళ్లతుంపురులజల్లు పెల్లున నొడళ్లుగగురుపొడువఁ గొలంకుఁగెలంకులఁ
గాయవండఁలగొలలవ్రేఁగున వీఁగి పట్టు గల చెట్టుఁదుటుమునీడల నొప్పు చున్న
యిసుకతిప్పలవిప్పు సూచి వేడుక పిచ్చలింప నెచ్చెలుల కిట్లనియె. 492

శా. ఎండఁ బ్రగ్గితి రాఁకటం బడితి రిం కేలా విలంబింపఁగా
రం డో బాలకులార చల్ది గుడువఁ రమ్యస్థలం బిక్కఁ డీ
దండఁ లేఁగలు నీరు ద్రాగి యిర వందం బచ్చికల్ మేయుచుం
దండం బై విహరించు చుండఁగ నమందప్రీతి భక్షింతమే. 493

వ. అనిన నగుఁ గాక యని వత్సంబుల నుత్సాహంబున నిర్మలంబు లగుజలంబులు
ద్రావించి పచ్చికలమొల్లంబులు గలపల్లంబుల నిలిపి చొక్కంబు లగుచల్దుల
చిక్కంబులు సక్కఁ డించి. 494

మ. జలజాంతస్థితకర్ణికం దిరిగి రా సంఘంబు లై యున్నతే
కులచందంబునఁ గృష్ణునిం దిరిగి రాఁ గూర్చుండి పీఠించుచుఁ

శిలలుం బల్లవముల్ దృణంబులు లతల్ చిక్కంబులుం బువ్వు లా
కులు కంచంబులు గా భుజించి రచట గోపార్భకుల్ భూవరా. 495

సీ. మాటిమాటికివ్రేలు మడిచి యూరించుచు
నూరుంగాయలు దిను చుండు నొకఁ
డొకనికంచములోని దొడిసి చయ్యన మ్రింగి
చూడు లే దని నోరు సూపు నొకఁ
డేగు రార్దురచల్దు లెలమిఁబన్నిద మాడి
కూర్మొకని కూర్మొకని కుడుచు నొకఁ
డిన్ని యుండఁగఁ బంచి యిడుట నెచ్చెలితన
మనుచు బంతెనగుండు లాడు నొకఁడు

ఆ. కృష్ణుఁ జూడు మనుచుఁ గికురించి పరుమ్రోల
మీలిభక్ష్యరాశి మెసఁగు నొకఁడు
నవ్వు నొకఁడు సఖుల నవ్వించు నొకఁడు
ముచ్చటాడు నొకఁడు మురియు నొకఁడు. 496

వ. అయ్యవసరంబున. 497

సీ. కడుపున దిండుగాఁ గట్టినవలువలో లాలితవంశనాళంబుఁ జొనిపి
విమలశృంగంబును వేత్రదండంబును జాజి రానీక డాచంక నిఱికి
మీఁగడపెరుఁగుతో మేళవించినచల్ది డాపనిచేత మొనయ నునిచి
చెల రేఁగి కొసరి తెచ్చినయూరుఁగాయలు వ్రేళ్ళసందులయందు వెలయ నిఱికి

ఆ. సంగడీలనడుమఁ జక్కఁగఁ గూర్చుండి నర్మభాషణముల నగవు నెఱపి
యాగభోక్త కృష్ణుఁ డమరులు వెఱఁ గంద, శైశవంబు మెఱసి చల్ది గుడిచె.

వ. ఇట్లు కృష్ణసహితులయినగోపకుమారులు చల్దులు గుడుచునెడఁగ్రేపులు మేపు
లకుంజొచ్చిపచ్చనిగడికిజొంపంబులగుంపుల కుడికి లంపులు మేయుచుఘోరం
బగునరణ్యంబునడుమఁ తోరం బగుదూరంబు సనిన వానిం గానక వెఱచు చు
న్నగోపడింభకులకు నంభోజనయనుం డిట్లనియె. 499

మ. వినుఁ డోబాలకులార క్రేపు లటవీవీథిఁ మహాదూరమున్
జనియెం గోమఘసాదనరతోత్సాహంబుతో నెందుఁ బో
యెనొ యేమయ్యెనొ క్రూరజంతువులచే నేయాపదం బొందెనో
కని తెత్తుం గుడువుండు చల్దిఁ గొఱంతల్ గాకుఁడ మీ రందఱున్. 500

వ. అని చెప్పి.

బ్రహ్మ గోవత్సములను గోపబాలకులను నంతర్ధానంబు సేయుట

శా. కర్ణాలంబితకాకపక్షములతో నై గీవేయహారాళితో
స్వర్ణాభాసితవేత్రదండకముతో సత్పించదామంబుతో

బూర్ణోత్సాహముతో ధృతాన్నకబళోత్ఫుల్లాబ్జహస్తంబుతోఁ
దూర్ణత్వంబున వేఁగ లేఁగలకు నై దూరాటవీవీథికిన్. 502

వ. ఇ ట్లేఁగుచు. 503

క. ఇచ్చోఁ బచ్చిక మేసిన, విచ్చోఁ ద్రావినవి తోయ మేఁగిన విచ్చో
నిచ్చోట మంద గొన్నవి, యిచ్చోఁ బాసినవి జాడ యిదెయిదె యనుచున్.

క. కంజదళాతుఁడు వెదకెను, గొంజక లేఁగల నపారగురుతృణవనికా
పుంజంబుల భీకరమృగ,కుంజంబులఁ దరుల గిరులఁ గొలఁకుల నదులన్. 505

వ. అంత. 506

శా. బాలుం డయ్యు నితం డఘాసురుఁడు క్రుంకన్ బాలురం గ్రేపులన్
ఏలీలన్ బ్రదికించె నొక్కొ భువి నూహింపం గడుం జోద్య మం
చాలో నంబుజసంభవుండు సని మాయాబాలుశుంభద్బలం
బాలోకింపఁ దలంచి డాఁచె నొకచో నాలేఁగలన్ బాలురన్. 507

వ. ఆసమయంబున దూడలువోయినజాడయెఱుంగక తప్పి యప్పద్మలోచనుం డెప్పటి
కొలంకుకడకు వచ్చి యచ్చోట నెచ్చెలులం గానక వారిం జేరి లే కుండుట
నిశ్చయించి గోవిందుండు విశ్వవిదుండు గావున నిది విరించిమొఱంగని యెఱింగి
తిరిగి పోవుచు. 508

శా. వంచింపం బని లేదు బ్రహ్మ కిచటన్ వత్సంబులన్ బాలురన్
వంచించెం గనుఁ బ్రామి తన్ను మరలన్ వంచించు టాశ్చర్యమే
వంచింపన్ మన కేల యెచ్చటకు నై వ ల్దంచు బ్రహ్మాండము
ల్వంచింపన్ మరలింప నేర్చుహరి లీలన్ మందహాసాస్యుఁ డై. 509

క. గోపాలసుతులు లే రని, గోపికలకుఁ జెప్ప నేల గోపాలకులున్
గోపికలు నలర బాలుర, క్రేపులరూపముల నేఁ జరించెద ననుచున్. 510

మ. కరముల్ పాదములున్ శిరంబు లవలగ్నంబుల్ ముఖంబుల్ భుజాం
తరముల్ ముక్కులుఁ గన్నులున్ శ్రవణముల్ దంతాదులున్ దండకా
బర స్రగ్వేణువిషాణభూషణపయోభాషాగుణాఖ్యానత
త్పరతల్ వీడ్వడ కుండఁ దాల్చె విభుఁ డావత్సాభ్రకాకారముల్. 511

క. రూపంబు లెల్ల నగు బహు,రూపకుఁ డిటు బాలవత్సరూపంబులతో
నే పారు చేమి చోద్యము, రూపింపఁగ నతని కితరరూపము గలదే. 512

క. మరలుపు మనియెడుకర్తయు, మరలించుకుమారకులును మఱలెడిక్రేపుల్
పరికింప దాన యై హరి, మరలం జనె లీలతోడ మందకు నధిపా. 513

వ. ఇట్లు బాలవత్సరూపంబులతో విహరించుచు మందకు వచ్చి వారివారిదొడ్లన యాయా
వత్సంబుల ముందటికందువల నిలిపి తత్తద్బాలరూపంబుల నందటిగృహంబులం
బ్రవేశించి వేణునాదంబులు సేసిన. 514

చ. కొడుకులవేణునాదములు గొబ్బున వీనులకుం బ్రియంబు లై
ముడివడ లేచి యెత్తికొని మూర్కొని తల్లులు గోఁగిలించుచుం
జడిగొనఁ జేఁపలిచ్చి తమచన్నులయుంచు సుధాసమంబు లై
వెడలెడిపాలు నిండుకొనువేడుక నిచ్చిరి తత్సుతాళికిన్. 515

వ. మఱియుఁ దల్లులుల్లంబులఁ బెల్లుగ వెల్లిగొనువేడుకలం దమనందనులకు
నలుంగు లిడి మజ్జనంబులు గావించి గంధంబు లలంది తొడవులు దొడిగి నిటల
తటంబుల రక్షాతిలకంబులు వెట్టి సకలపదార్థసంపన్నంబు లయినయన్నంబు
లొసంగి సన్నములు గానిమున్ననలు సేసిరి. 516

క. ఏతల్లుల కేబాలకు, లేలెఱఁగునఁ దిరిగి ప్రీతి నెసఁగింతురు ము
న్నాతల్లుల కాబాలకు, లాలెఱఁగునఁ బ్రీతిఁ జేసి రవనీనాథా. 517

వ. ఆసమయంబున. 513

ఉ. పాయనివేడ్కతో నునికిపట్టులకుం జని గోవు లెల్ల నం
బే యని చీరి హుమ్మనుచుఁ బేరిచి మూర్కొని పంచితిల్లి పె
ల్లై యతిరేక మై పొదుగులం దెడలేక స్రవించు చున్న పా
లాయెడ నాకుచుఁ సుముఖ లై యొసఁగెఁ నిజవత్సకోటికిన్. 519

క. ప్రేతలకును గోవులకును, మాతృత్వము సాలఁ గలిగె మఱి మాధవు పై
మాత లని హరియు నిర్మల, కౌతూహల మొప్పఁ దిరిగెఁ గడుబాల్యమునన్.

ఆ. ఘోషజనుల కెల్లఁ గుట్టలపై వేడ్క, పూఁటపూఁట కెలమిఁ బొటకరించె
నిచ్చ క్రొత్త యగుచు నీరజాక్షునిమీఁద, వేడ్కఁ దమకుఁ దొల్లి వెలసినట్లు.

వ. ఇట్లు కృష్ణుండు బాలవత్సరూపంబులు దాల్చి తన్నుఁ దాన రక్షించుకొనుచు
మందను వనంబువ నమందమహిమంబున నొక్కయేఁడు క్రీడించె నాఁయేటికి నై
దాఱుదినంబులు కడమపడి యుండ నం బొక్కనాఁడు బలభద్రుండును దానును
వనంబునకుం జని మంచచేరువ లేఁగల మేప నతిదూరంబునం గోవర్ధనశై లశిఖరం
బున ఘసంబులు గ్రాసంబులు గొను చున్న గోపు లాలేఁగలం గని. 522

చ. ముదమున హుంకరించుచును మూపులపై మెడ లెత్తి చాఁచుచుం
బదములు నాల్గు రెం డయిన బాగునఁ గూడఁగఁ బెట్టి దాఁటుచుఁ
వదనములఁ విశాలతరవాలములఁ వడి నెత్తి పాఱే యా
మొదవులు సన్నులం గుడిపె మూఁతుల మ్రింగెడి భంగి నాకుచున్. 523

వ. అంత గోపకులు గోవుల వారింప నలవి గాక దిగ్గన నలుకతోడిసిగ్గు లగ్గలం
బుగ దుర్గమమార్గంబున వానివెంట నంటి వచ్చి లేఁగల మేపు చున్నకొడు
కులం గని. 524

ఉ. అయ్యలఁ గంటి మంచుఁ బులకాంకురముల్ వెలయంగఁ గుట్టలం
జయ్యన డాసి యెత్తుకొని సంతస మందుచుఁ గౌఁగిలించి తా

రయ్యోడ నౌదలలో మనము భారంగ మూర్కొని ముద్దు సేయుచుఁ
దయ్యా మెఱుంగు గోపకులు దద్దయు నుబ్బిరి నిబ్బరంబుగన్. 525

వ. ఇట్లు బాలకాలింగనంబుల నానందబాష్పపూరితనయను లై గోపకులు గోవుల మరలించుకొని తలంగి చన వారలం జూచి బలభద్రుండు దనలో ని ట్లని తలంచె.

సీ. చన్ను మానినయట్టిబాలకశ్రేణిపై గోగణంబులకును గోపకులకు
నిబ్బంగి వాత్సల్య మెబ్బంగి నుదయించె హరిఁ దొల్లి మన్నించునట్లు వీరు
మన్నించు చున్నారు మతఁ జేయుచుఁ బ్రీతి నంబుజాక్షునిఁ గన్నయట్లు నాకు
బ్రేమమయ్యెడిడింభబృందంబుఁగనుఁగొన్న నిదిమహాద్భుత మెందు నెఱుఁగరాదు

తే. మనుజదైవతదానవమాయ యొకొ
కాక నాభర్త యగు చున్న కమలనయను
మాయయో కాక యితరులమాయ నన్నుఁ
గలప నోపదు విభుమాయ గాఁగ నోపు. 527

క. అని మున్ను ముగ్ధుఁ డయ్యెను, దనయందులవివ్యదృష్టి దప్పక బుద్ధిం
దనచెలికాండ్రను గ్రేపుల, వనజాక్షుం డనుచుఁ జూచె వసుధా ధీశా. 528

వ. ఇట్లు విజ్ఞానదృష్టిం జూచి యెఱింగియు నమ్మక బలదేవుండు గొందలంపడుచుఁ గృష్ణుం జూచి మహాత్మా తొల్లి యెల్లగ్రేపులును ఋషులయంశం బనియును గోపాలకులు వేల్పులయంశం బనియును దోఁచుచుండు నిపుడు వత్సబాలకసం దోహంబు సందేహంబు లేక నీవ యని తోఁచుచున్న దిదియేమి యని యడి గిన నన్నకు నున్న రూపు వెన్నుండు మన్నన సేసి క్రన్నన యెఱింగించె నతండు నెఱింగె నివ్విధంబున హరి బాలవత్సంబులు దానయై సంచరించినయేఁడు విరిం చికిఁ దనమానంబున నొక్కత్రుటిమాత్రం బయిన విరించి చనుదెంచి వత్స బాలకాకారుం డైనకృష్ణబాలకుం జూచి వెఱంగుపడి యి ట్లని వితర్కించె. 529

శా. మందం గల్గినవత్సబాలకులు నా మాయాగుహాసుప్తులై
యెందుం బోవరు లేవ రిప్పుడును వేఱే చేయ నాకన్య లొం
డెందుఁ లేరు విధాతలుం బరులు వీ రెవ్వార లెట్లొ రొకో
యెం దేరెంచిరొ కృష్ణుతో మెలఁగువా రేఁ డయ్యెఁ నేఁటికిన్.

మత్తకోకిలము. బ్రహ్మపంపునఁ గాని పుట్టదు ప్రాణిసంతతి యెప్పుడుఁ
బ్రహ్మ నొక్కఁడఁగాని వేఱొక బ్రహ్మ లేఁడు సృజింపఁగా
బ్రహ్మ నేను సృజింప నొండొక బాలవత్సకదంబ మే
బ్రహ్మమందు జనించె నొక్కట బ్రహ్మ మౌనది చూడఁగాన్. 531

వ. అని యిట్లు సకలంబును సుకరంబున నెఱింగెడినెఱవాడివముదుక యెఱుక గలప్రోడ వెఱంగుపడి గ్రద్దనఁ బెద్దప్రొద్దు దద్దయుం దలపోసి కర్జంబుమందల యెఱుంగక కొందలంపడుచు నాందోళనంబున. 532

క. మోహము లేక జగంబుల, మోహింపఁగఁజేయ నేర్చి మొనసినవిష్ణున్
మోహింపించెద ననియెడు, మోహమున విధాత దాన మోహితుఁ డయ్యెన్.
తే. పగలు ఖద్యోతరుచి చెడుపగిది రాత్రి, మంచు చీఁకటి లీనమై మాయుమాడ్కి
విష్ణుపై నన్యమాయలు విశద మగునె, చెడి నిజేశులగరిమంబుఁ జెఱుచుఁగాక. 535
వ. మఱియును.

క. పుట్టితి బుద్ధి యెఱింగితిఁ, బుట్టించితి జగము సగము వోయెను బ్రాయం
బిట్టిని నూతనసృష్టులు, పుట్టుట లే దౌర యిట్టిబూమేలు భూమిన్. 536
వ. అని యిట్లు దలవాకిట వాణి గలపోఁడిమిచే వాఁడిమి కెక్కిన నలుమొగంబు
లతక్కరిగొంటు వెనుదంట పలువెంటలం దనపనంబున వితర్కించి విచారిం
చునెడ నతండు గనుంగొను చుండ నబ్బాలకులు మేఘశ్యాములును హారకుండల
కిరీటవనమాలికాభిరాములును శ్రీవత్స మంగళాంగద నూపుర కనకకటక కంకణ
కటిసూత్రకాంచీగుణోద్దామములును నాపాదమస్తకతులసీదళదామములును విలస
దంగుళీయకస్తోములును శంఖచక్రగదాకమలహస్తులును జతుర్భుజప్రశస్తు
లును బీతకౌశేయవాసులును జంద్రికాధవళహాసులును గరుణాకటాక్షవీక్షణ
విలాసులును రవికోటిభాసులును ననంతసచ్చిదానందసుఖమహితులును నణి
మాదిగుణోపేతులును విజాతీయభేదరహితులును శ్రీమన్నారాయణప్రతిమాన
విగ్రహస్వరూపులును నయి తమకుఁ బరతంత్రు లగుచు నృత్తగీతాదిసేవా
విశేషంబులకుం జొచ్చి మెలంగుచు మూర్తిమంతంబు లయిన బ్రహ్మాదిచరా
చరంబులు నణిమాదిసిద్ధులును మాయాప్రముఖంబు లైనశక్తులును మహదాది
చతుర్వింశతితత్త్వంబులును గుణక్షోభకాలపరిణామ హేతుసంస్కారకామకర్మ
గుణంబులు సేవింప వేదాంతవిదుల కైననెఱుంగ రానితెఱంగున మెఱయుచు
గానంబడిన వారలం గనుంగొని. 537

ఉ. బాలురఁ గంటి నాచెయిఁ బాసినవారిని మున్ను వారి నేఁ
బోలఁగఁ జూచునంతటన భూరినిరర్గళదుర్గమప్రభా
జాలముతోడఁ జూపులకుఁ జాలమిఁ దెచ్చుచు నున్నవారలే
మూలమొ మార్గ మెయ్యదియొ మోసము వచ్చెఁ గదే విధాతకున్. 538
వ. అని సకలేంద్రియంబులకు వెక్కసం బయిన స్రుక్కి. 539

ఉ. ఏసరమేశు తేజమున నీసచరాచర మైనలోక ము
ద్దీపిత మయ్యె నట్టివిభు తేజముఁ గన్నులఁ జక్కఁ జూడఁగా
నోపక పారవశ్యమును నొందుచు సంస్తిమితాఖిలేంద్రియుం
డై పరమేష్ఠి మై మఱచె నప్పుడు చిత్రపురూపుకైవడిన్. 540
వ. ఇట్లు మాయాతీతుండును వేదాంతవిజ్ఞానదుర్లభుండును స్వప్రకాశానందుండును
నైనతనబాహుళ్యంబుఁ జూచి నివ్వెఱ పడినబ్రహ్మం గని యీశ్వరుండు. 541

ళా. బాలుం డై చతుఃాననుండు తనయీ బ్రహ్మాభిమానంబునఁ
లోలుం డై మతి దప్పి నామహిమ యాలోకింప నేతెంచె దా
నాలోకింపఁగ నెంతవాఁ డనుచు మాయాజాలముఁ విప్పి త
ల్లీలారూపము లెల్ల దాఁచె నటఁ గేళీచాతురీధుర్యుఁ డై. 542

వ. అంతలోన నజీవుండు సజీవుం డైనతెఱంగున నెనిమిదికన్నులు గలవేలుపుగమి
కాఁడు తేఱి తెప్పిరి కాలుఁ గేలుఁ గదలించి చెచ్చెరం గన్నులు విచ్చి చూడ
సమర్థుం డై ముందటఁ గని వెనుకఁ జూచి దిసి విలోకించి దిక్కులు వీక్షించి
యెల్లయెడలం గలయ దర్శించి తనపురోభాగంబున హరి సంచరించుటంజేసి జాతి
వైరంబులు లేనిసరపక్షిమృగాదులకు నాటప ట్టయి సిరి గలిగి కామక్రోధాది
రహితులకు జీవనం బై నబృందావనంబు బొడగాంచి యందె. 543

సి. తన కన్యములు లేక తనరారి ముప్మూలవిభుఁ డయ్యుఁ గ్రేపుల వెదకువాని
నఖిలజ్ఞుఁ డై యొక్కఁ డయ్యు నజ్ఞాకృతిఁ జెలికాండ్రఁ బెక్కండ్ర జీరువాని
బహిరంతరాద్యంతభావశూన్యుం డయ్యు నంతంత నడుగుచొ ప్పరయువాని
గురుగభీరుం డయ్యు గురువులు వాఱుచు నట్టట్టుఁ బాతరలాడువాని

ఆ. జాతిరహితుఁ డయ్యు జక్కురగోపార్భక, భావ మెల్ల నచ్చు వడిన మేని
చెలువువాని హస్తశీతాన్నకబళంబు, వానిఁ గాంచె నపుడు వాణిమగఁడు. 544

వ. కని సంభ్రమించి విరించి రాయంచ డిగ్గ నుఱికి కనకదండసుకుమారం బైనశరీ
రంబుతోడ నేలం జాఁగిలంబడి మణిగణసుప్రకాశంబు లైనతనకిరీటశిఖరప్రదే
శంబు లాకుమారునిపాదపద్మంబులు మోవ మ్రొక్కి తోరంబు లగునానంద
బాష్పజలపూరంబుల నతనియడుగులు గడిగి మఱియును. 545

క. అడుగులపైఁ బడు లేచు, బడుఁ గ్రమ్మఱి లేచి నిట్లు భక్తిఁ బొగడుచు తాఁ
బొడగనినపెంపుఁ దలఁచుచు, దుడుకనిమహిమాబ్ధి నజుఁడు దుడు కడిచె నృపా. 546

వ. అంత నల్లనల్లన లేచి నిలుచుండి నయనారవిందంబులు దెఱచి గోవిందుని సంద
ర్శించి చతుర్ముఖుండు ముఖంబులు వంచి కృతాంజలి యై డిగ్గన డగ్గుత్తిక యి
డుచు నేకచిత్తంబునఁ జతుర్ముఖంబుల ని ట్లని స్తుతియించె. 547

సి. శంపాలతికతోడిజలదంబుకైవడి మెఱుఁగుటొల్లియతోడిమేనివానిఁ
గమనీయమృదులాన్నకబళవేత్రవిషాణవేణుచిహ్నంబులు వెలయువానిఁ
గుంజావినిర్మితకుండలంబులవాని శిఖిపించవేష్టితశిరమువాని
వనపుష్పమాలికావ్రాతకంఠమువాని నలినకోమలచరణములవానిఁ

ఆ. గరుణ గడలుకొనినకడగంటివాని గో,పాలబాలుభంగిఁ బరఁగువానిఁ
నగుమొగంబువాని ననుఁ గన్నతండ్రిని, నిను భజింతు మ్రొక్కి నీరజాక్ష.

మ. ననుఁ మున్నించి భవజ్జనంబులకు నానందంబు నించుఁనీ
తనుకూపం బిదె నామనంబున కచింత్యం బయ్యె నీయుల్లస

ధ్వస్తవిశ్వాకృతి నెన్నఁ డోపు నెఱుఁగం గైవల్య మై యొప్పునా
త్మనివేద్యం బగునీదువైభవముచందం బెట్టిదో యీశ్వరా. 549

క. విజ్ఞానవిధము లెఱుఁగక, తజ్జులు నీవార్తఁ జెప్పఁ దనువాఙ్మనముల్
యజ్ఞేశ నీకు నిచ్చిన, యజ్ఞులు నినుఁ బట్టి గెలుతు రజితుఁడ వైనన్. 550

క. శ్రేయములు గురియుభక్తిని, జేయక కేవలము బోధసిద్ధికిఁ దపముం
జేయుట విఫలము పొల్లున, నాయము సేకుఱునె తలఁప నధికం బైనన్. 551

క. నిజముగ ని న్నెఱుఁగఁగ మును, నిజవాంఛలు నిన్నుఁ జేర్చి నీకథ వినుచున్
నిజకర్మలబ్ధభక్తి, సుజనులు నీ మొదలిచెంకిఁ జొచ్చి రధీశా. 552

సీ. విక్రియాశూన్యమై విషయత్వమును లేని దగుచు నాత్మాకార మై తనర్చు
నంతఃకరణ మొక్కఁ యధికసాక్షాత్కారవిజ్ఞానమునఁబట్టి వే ఱొరులకు
నెఱుఁగంగ రాని వై యే పారి యుండుటఁ జేరి నీనిర్గుణశ్రీవిభూతి
బహిరంగవీథులఁ బాఱక దిరము లై యమలంబు లగునింద్రియములచేత

ఆ. నెట్టకేలకైన నెఱుఁగంగ నగుఁ గాని, గుణనిలాసి వగుచుఁ గొమరు మిగులు
నీగుణవ్రజంబు నేర రా దెఱుఁగంగ, నొక్కమితము లేక యుంట నీశ. 553

క. తారాతుషారశీకర, భూరజముల కైన లెక్క బుధు లిడుదురు భూ
భారావతీర్ణకుఁ డగు, నీరవ్యగుణాలి నెన్న నేర రగణ్యా. 554

శా. ఏవేళం గృపఁ జూచు నెన్నఁడు హరీ వీక్షింతు నం చాధ్యఁ డై
నీవెంటం బడి తొంటికర్మచయముఁ నిర్మూలముం జేయుచున్
నీవాఁడై తనువాఙ్మనోగతుల ని న్నేనింపుచున్నాఁ డిదో
కైవల్యాధిపఁ డిట్టి నుద్భవుఁడు దా నైకొన్నవాఁ డీశ్వరా. 555

ఉ. మాయల గల్గువారలను మాయలఁ బెట్టెడిప్రోడ నిన్నునా
మాయఁ గలంచి నీమహిమ మానముఁ జూచెద నంచు నేమిం
జేయఁగఁ బూనితిం గరుణ సేయుము కావుము యోగిరాజవా
గ్నేయ దవాగ్నిఁ దజ్జనితకీలము గెల్చి వెలుంగ నేర్చునే. 556

సీ. సర్వేశ నే రజోజనితుండ మూఢుండఁ బ్రభుఁడ నేనని వెఱ్ఱిప్రల్లదమున
గర్వించినాఁడను గర్వాంధకారాంధనయనుండఁ గృపఁ జూచు ననుఁ బ్రధాన
మహదహంకృతినభోమరుదగ్ని జలభూమిపరివేష్టితాండకుంభంబులోన
నేడుజేనలమేన నెనయునే నెక్కడ నీవృగ్విథాండంబు లేరి కైన

తే. సంఖ్య సేయంగ రానివి సంతతంబు, నోలిఁ బరమాణువులభంగి నొడలిలోమ
వివరములయందె వర్తించు విపులభాతి, నెనయు చున్ననీ వెక్కడ నెంత కెంత.

తరలము. కడుపులోపల నున్న పాపఁడు గాలఁ దన్నినఁ గిన్కతో
నడువఁ బోలునె క్రాఁగి తల్లికి నాద్య సన్నము దొడ్డ నై

యడఁగి కారణకార్యరూపము నైనయీసకలంబు నీ
కడుపులోనిది గాదె పాపఁడఁ గాక నే మఱి యెవ్వఁడన్. 558

క. భూరిలయజలధినిద్రిత, నారాయణనాభికమలనాళమున నజుం
డారయఁ బుట్టె ననుట నిజ, మోరాజీవాక్షి పుట్టె నోటు తలంపన్. 559

సీ. నళినాక్షి నీ వాదినారాయణుండవు జలము నారము జీవచయము నార
మందు నీ వుంట నీయం దవి యుంటను నారాయణుం డనునామ మయ్యె
సకలభూతములకు సాక్షి వధీశుండ వబ్ధి నిద్రించునారాయణుండ
నీమూర్తియది నీకు నిజమూర్తి యనరాదు నలిననాళముత్రోవ నడచి మున్ను

తే. కడఁగి సూతేండ్లు వెదకి నే గాన నయితి, నేకదేశస్థుఁడవు గా వనేకరుచివి
జగములో నుందు నీలోన జగనులుండు, నరుదునీమాయ నెట్టైన నగుచునుందు.

మ. విను మోయీశ్వర వెల్వలఁ వెలుఁగునీవిశ్వంబు నీమాయ గా
క నిజం బైన యశోద యెట్లు గనియెం గ న్నార నీకుక్షిలోఁ
గనఁ బో క్రమ్మఱఁ గాంచెనే భవదపాంగశ్రీ బ్రపంచంబు చ
క్కన లో నౌ వెలి యౌను లోను వెలియుం గా దే దదన్యం బగున్. 561

మ. ఒకఁడై యుంటివి బాలవత్సములలో నొప్పారి తీ వంతటఁ
సకలోపాసితు లౌచతుర్భుజులు నై సంప్రీతి నేఁ గొల్వఁగాఁ
బ్రకటశ్రీగలవాఁడ వైతి వటపై బ్రహ్మాండముల్ సూపి యొ
ల్లక యి ట్లొక్కఁడ వైతి నీవివిధలీలత్వంబుఁ గంటిం గదే. 562

క. ఎఱిఁగినవారికిఁ దోతువు, నెఱిఁ బ్రకృతిం జేరి జగము నిర్మింపఁగ నా
తెఱఁగున రక్షింపఁగ నీ వెఱఁగున బ్రహరింప రుద్రు తెఱఁగున నీశా. 563

క. జలచరమృగసురమునినా, కులనుల జన్మించి తీవు కుజనులఁ జెఱుపం
జెలిమిని సుజనుల మనుపను, దలపోయఁగ రాదు నీవిధంబు లనంతా. 564

ఆ. బ్రహ్మగొలిపి యోగమాయ నిద్రించిన, యోపరాత్మభూమ యోగిరాజ
యే తెఱంగు లెన్ని యొప్పు డెచోట్ల నీ, హేల లెవ్వఁ డెఱుఁగు నీశ్వరేశ. 565

సీ. అది గాన నిజరూప మనరాదు కలవంటి వై బహువిధదుఃఖ మై విహీన
సంజ్ఞాన మై యున్న జగము సత్సుఖబోధతనుఁడ వై తుది లేక తనరునీవు
మాయచేఁ బుట్టుచు మనుచు లే కుండుచు నున్నచందంబున నుండు చుండు
నొకఁడ వాత్మఁడ వితరోపాధిశూన్యుండ వాద్యుండ వమృతుండ వక్షరుండ

ఆ. వవ్యయుండవును స్వయంజ్యోతి వాపూర్ణుఁ
డవు పురాణపురుషుఁడవు నితాంత
సౌఖ్యనిధివి నిత్యసత్యమూర్తివి నిరం
జనుఁడ వీవు దలఁపఁజనునె నిన్ను. 566

వ. దేవా యిట్టినీవు జీవాత్మస్వరూపుండవును సకలాత్మకు నాత్మయైన పరమాత్మ

స్వరూపకుఁడవు సని యొవ్వ రెఱుంగుదురు వారు గదాగురు వనిరొడుదినకరుని వలనఁ బ్రాప్తు బైనయుపనిషద్వాక్యజ్ఞానం బనుసునేత్రంబునంజేసి సంసారమిథ్యాసాగరంబు: దరించినచందంబున నుండుదురు రజ్జువందు రజ్జు వని యొఱింగెడియొఱుక లేకుండ నయ్యొఱుంగమి నది సర్పరూపం బయి తోఁచినపిదప నెఱింగిన వారివలన రజ్జువు రజ్జు వని యెఱుంగుచుండ సర్పరూపంబు లే కుండుగైవడినాత్మయప్పరమాత్మ యని యొవ్వ రెఱుంగరు. వారి కయ్యొఱుంగమివలన సకలప్రపంచంబుఁ గలిగి తోఁచు నాత్మయప్పరమాత్మ యని యెవ్వరెఱుంగుదురు వారి కయ్యొఱుకవలనఁ బ్రపంచంబు లే కుండు నజ్ఞానసంభావితనామకంబు లైనసంసారబంధమోక్షంబులు జ్ఞానవిజ్ఞానంబులలోనివిగావు కావునఁ గమలమిత్రున కహోరాత్రంబు లేనితెఱంగునఁ బరిపూర్ణజ్ఞానమూర్తి యగునాత్మయందు నజ్ఞానంబులేమిని బంధంబును సుజ్ఞానంబు లేమిని మోక్షంబును లేవాత్మకైననిన్ను దేహాదికం బని తలంచియు దేహాదికంబు నిన్నుఁగాఁ దలంచియు నాత్మ వెలి నుండు నంచు మూఢులు మూఢత్వంబున వెదకు చుందురు. వారిమూఢత్వంబు జెప్పనేల బుద్ధిమంతు లైపరతత్త్వంబుగానిజడంబును నిషేధించుచున్నసత్పురుషులు తమశరీరంబులయంద ని న్నరయు చుందు రది గావున. 567

కా. దేవా నీచరణప్రసాదకణలబ్ధిం గాక లే కున్న నొం
డే వెంటం జను నీసుహృమహిమ నూహింపంగ నెవ్వారికిఁ
నీవా రై చనువారిలో నొకఁడ నై నిఁ గొల్చుభాగ్యంబు నా
కీవే యిప్పటిజన్మమం దయిన నొం డెం దైన నో యీశ్వరా. 568

తరలము. క్రతుశతంబులఁ బూర్ణకుత్సుని గాని నీసిటు క్రేపులుఁ
సుతులు నై చనుఁబాలు ద్రావుచుఁ జొక్కియాడుచుఁ గౌతుక
స్థితిఁ జరింపఁగఁ దల్లు లై విలసిల్లుగోవుల గోపికా
సతులధన్యత లెట్లు సెప్పఁగఁ జాలువాఁడ గృపానిధీ. 569

క. పరిపూర్ణంబుఁ బురాణము, బరమానందంబు నైన బ్రహ్మమె చెలికాఁ
డరు దరుదు నందఘోష, స్థిరజనములభాగ్యరేఖ చింతింపంగన్. 570

సీ. ఏకాదశేంద్రియాధీశులు చంద్రాదు లేసు ఫాలాక్షుండు నిట్లు సూడఁ
బదుమువ్వురము నెడపడక నింద్రియపాత్రముల నీపదాంభోజముల మరంద
మమృతంబుగాఁ ద్రావి యమర నేకైకేంద్రియాభిమానులమయ్యి నతికృతార్థ
భావుల మైతిమి పరఁగ సర్వేంద్రియవ్యాప్తులు నీమీఁద వ్రాల్చి తిరుగు

తే. గోపగోపికాజనముల గురునిశిష్ట, భాగ్యసంపదఁ దలపోసి ప్రస్తుతింప
నలవి గా దెవ్వరికి నైన నంబుజాక్ష, భక్తవత్సల సర్వేశ పరమపురుష. 571

కా. వీలా బ్రహ్మపదంబు వేదములకుఁ వీక్షింపఁగా రానిని
న్నీలోకంబున నీవనారతరమునం దీమధదలోఁ గృష్ణయం

చాలఁ బాడిసమస్తభావములు నీయందే సమర్పించునీ
వ్రేలం దొక్కనిపాదరేణువులు పై వేష్టించినం జాలదే. 572

మ. నిను హింసించినపూతనాదులకు మ్రొక్ నీమేటిసంకేత మి
చ్చిన నీకుం బురదారపుత్రగృహగో స్త్రీప్రాణదేహాదు లె
ల్లను వంచింపక యిచ్చుగోపకులకున్ లక్ష్మింప నే మిచ్చెదో
యని సందేహము దోఁచు చున్నది ప్రపన్నానీకరక్షామణీ. 573

క. దేహము కారాగేహము, మోహము నిగళంబు రాగముఖరములు రిపు
వ్యూహములు భక్తితో ని, న్నూహింపనియంతదడవు నోకమలాక్షా. 574

ఆ. ఆశ్రయించుజనుల కానందసందోహ, మిగ్గఁ దలంచి వివిధహేలతోడ.
నప్రచండకుండ వయ్యఁ బ్రపంచంబు, వెలయఁజేయు దీవు విశ్వమూర్తి. 575

క. ఎఱిఁగినవారియెఱుంగమి, యెఱుఁగమె బహుభాష లేల యీశ్వర నీపెం
పెఱుఁగ మనోవాక్కులకున్, గుతీ సేయం గొలఁది గాదు గుణరత్ననిధీ. 576

క. సర్వము నీవ యెఱుంగుదు, సర్వవిలోకనుఁడ వీవ జగదధిపతివిన్
సర్వాపరాధు ననుఁ గో, సర్వేశ యనుగ్రహింపు చనియెద నింకన్. 577

క. జిష్ణు నిళాటవిపాటన, వృష్ణికులాంభోజసూర్య విశ్రామరగో
వైష్ణవసాగరహిమకర, కృష్ణా పాషండధర్మగృహదావాగ్ని. 578

వ. దేవా నీకు గల్పపర్యంతంబు నమస్కరించెద నని యివ్విధంబున సంస్తుతించి
ముమ్మాఱు వలగొని పాదంబులపైఁ బడి వీడ్కొని బ్రహ్మదనరెలవునకుం జనియె
నతని మన్నించి భగవంతుం డైనహరి తొల్లి చెడి తిరిగి వచ్చినవత్సబాలకులం
గ్రమ్మఱం గైకొని పులినంబుకడఁ జేర్చి నిట్లు. 579

క. క్రించుతనంబున విధి దము, పంచించినయేఁడు గోపవరనందను లొ
క్కించుక కాలంబుగ నీ, క్షించిరి రాజేంద్ర బాలకృష్ణునిమాయన్. 580

ఆ. ఏమహాత్ముమాయ నీవిశ్వ మంతయు, మోహితాత్మక మయి మునిఁగి యుండు
గట్టివిఘ్నమాయ నర్భకు లొక్కయేఁ, డెఱుఁగ కుండి రనుట యేమివెఱఁగు. 582

వ. అప్పుడు.

మ. చెలికాఁడా యరుదెంచితే యిచటికిన్ సేమంబునం గ్రేపులున్
నెలవుల్ సేరె నరణ్యభూమివలనన్ సీవచ్చునందాఁకఁ జ
ల్దులు వీ రించుక యెవ్వరుం గుడువ రాలోకింపు రమ్మంచు నా
జలజాక్షుండు నగన్ భుజించి రచటన్ సంభాషలన్ డింభకుల్. 583

వ. ఇట్లు బాలకులతోడఁ జల్ది గుడిచి వారలకు నజగరచర్మంబు సూపుచు వనంబున
నుండి తిరిగి.

పంచచామరము. ప్రసూనపింఛమాలికాప్రభావిచిత్రితాంగుఁడుం
బ్రశస్తవేణునాదపాకబుద్ధులోకుఁడుం

బ్రసన్న గోపబాలగీతబాహువీర్య్ం డయ్య్ ను
ల్లసించి యేఁగె గోపకుల్ సెలంగి చూడ మందకున్. 585

వ. ఆసమయంబున. 586

క. పెనుఁబాము బట్టు మ్రింగిన, మననందసుతుండు పాము మర్దించి మమ్ము
మనిచె నరణ్యములోపల, నని ఘోషించిరి కుమారు లాఘోషములోన్. 587

వ. అనిన విని నరేంద్రుం డిట్లనియె. 588

క. కని మనిచి యెత్తి పెంచిన, తనుజన్ములకంటె నందతనయుం డాఘో
షనివాసులకు మనోరం,జనుఁ డెట్లయ్యెను బుధేంద్ర చను నెఱిఁగింపన్. 589

వ. అనిన శుకుం డిట్లనియె. 590

సీ. అఖిలజంతువులకు నాత్మ వల్లభుఁ డైనభంగి బిడ్డలు నిండ్లుఁ బసిఁడి మొదలు
వస్తువు లెవ్వియు వల్లభంబులు గావు సకలాత్మకుం డైనజలజనేత్రుఁ
డఖిలజంతువులకు నాత్మ గావున ఘోషవాసుల కెల్లను వల్లభత్వ
మునను మిక్కిలియొప్పె మూఁడులోకములకు హితముసేయఁగజలజేక్షణుండు
ఆ. నాయతోడ మూర్తిమంతుఁ డై యొప్పారుఁ, గలఁడతండు నిఖిలగణములందు
భవతిభాతు వెట్లు భావార్థమై సర్వ, థాతుగణమునందుఁ దనరు నట్లు. 591

క. శ్రీపతిపద మనునావను, బ్రాపించి భవాబ్ధి వత్సపదముగ ధీరుల్
రూపించి దాఁటి చేరుదు, రాపత్పదసహితు లగుచు నమృతపదంబున్. 592

ఆ. అఘునిఁ జంపి కృష్ణుఁ డాప్తులుఁ దానును, జల్ది గుడిచి జలజసంభవునకుఁ
బిచ్చిలాస మైనచెలువు సూపినకథఁ, జనువ వినినఁ గోర్కి సంభవించు. 593

వ. అని చెప్పి మఱియు వ్యాసనందనుం డిట్లనియె. 594

క. రాగంబున బలకృష్ణులు, పొగండవయస్కి లగుచుఁ బశుపాలకతా
యోగంబున బృందావన, భాగంబునఁ గాంచి రంతఁ బశువుల నధిపా. 595

వ. అయ్యెడఁ గృష్ణుఁ డొక్కనాఁడు రేపకడ లేచి వేణువు పూరించి బలభద్రస
హితుం డై గోపకుమారులు దన్ను బహువారంబులు గైవారంబులు సేయ
మ్రోల నాలకదుపుల నిడికొని నిరంతరఫలకిసలయకుసుమంబులును గుసుమమ
కరందనిష్యందపానానంద దిందిందిరకదంబంబును గదంబాదినానాతరులతాగుల్మ
సంకులంబును గులవిరోధరహితమృగపక్షిభరితంబును భరితసరస్సరోరుహాపరి
మిళితపవనంబును నయినవనంబుఁ గని యందు వేడుకం గ్రీడింప నిశ్చయించి
వెన్నుం డన్న కిట్లనియె. 596

శా. శాఖాపుష్పఫలప్రభారనత లై చర్చించి యో దేవ మా
శాఖిత్వంబు వారింపు మంచు శుకభాషఁ నీ కెఱిఁగించుచుఁ
శాఖాహస్తములం బ్రసూనఫలముల్ సక్కఁ సమర్పించుచుఁ
శాఖిశ్రేణులు నీపదాబ్జముల కోజఁ బ్రొక్కెఁడిం జూచితే. 597

సీ. నిఖలపావన మైననీకీర్తి బాడుచు నీతుమ్మెదలు వెంట నేగుదెంచె
నడవిలో గూఢుండ వైనయీశుఁడ వని ముసి కొల్వఁగ వచ్చె మునిగణంబు
నీలాంబరముతోడ నీవు జీమూతమ వని నీలకంఠంబు లాడఁ దొడఁగెఁ
బ్రియముతోఁ జూచుగోపికలచందంబున నినుఁ జూచె నది హరిణీచయంబు
ఆ. నీవు విందవనుచు నిర్మలసూక్తులు, వలుకు చున్న విచటఁ బరభృతములు
నేఁడు విపినచరులు నీవు విచ్చేసిన, ధన్యు లైరి గాదె తలఁచి చూడ. 598

సీ. నీపాదములు సోఁకి నేఁడు వీరుత్తృణపుంజంబుతో భూమిపుణ్యు లయ్యె
నీనఖంబులు దాఁకి నేఁడు నానాలతాతరుసంఘములు కృతార్థంబు లయ్యె
నీకృపాదృష్టిచే నేఁడు నదీశైలఖగమృగంబులు దివ్యకాంతిఁ జెందె
నీపెన్నురము మోవ నేఁడు గోపాంగనాజనములపుట్టువు సఫల మయ్యె
ఆ. నని యరణ్యభూమి నంకించి పసులను, మిత్రజనులు దాను మేపు చుండి
నలినలోచనుండు నదులందు గిరులందు, సుతసంబు మెఱయ సంచరించె. 599

వ. మఱియు నయ్యాశ్వరుండు. 600

సీ. ఒకచోట మత్తాళియూథంబు జుమ్మని మ్రోయంగ జుమ్మని మ్రోయు చుండు
నొకచోటఁ గలహంసయూథంబుగూడి కేంకృతులుసేయంగఁ గేంకృతులుసేయు
నొకచోట మదకేకియూథంబు లాడంగ హాస్తాబ్జములు ద్రిప్పి యాడఁదొడఁగు
నొకచోట వనగజంయూథంబు నడవంగ నయముతో మెల్లన నడవఁ జొచ్చు
ఆ. గ్రౌంచచక్రముఖరఖగము లొక్కొకచోటఁ, బలుక వానియట్ల పలుకుఁ గదిసి
పులులసింహాములనుబొడగనియొకచోటఁ,బఱచుమృగములందుఁదఱచు గూడి. 602

వ. మఱియును.

సీ. రా పూర్ణచంద్రిక రా గౌతమీ గంగ రమ్ము భగీరథరాజతనయ
రా సుధాజలరాశి రా మేఘబాలిక రమ్ము చింతామణి రమ్ము సురభి
రా మనోహరిణి రా సర్వమంగళ రా భారతీదేవి రా ధరిత్రి
రా శ్రీమహాలక్ష్మి రా మంత్రమారుతి రమ్ము మందాకిని రా శుభాంగి
ఆ. యనుచు మఱియుఁ గలుగునాఖ్యలు గలగోవు, లడవిలోన దూరమందు మేయ
ఘనగభీరభాషఁ గడునొప్పఁ జీరు నా, భీరజనులు వొగడఁ బెంపు నెగడ. 603

క. కాంతారవిహారమ్ముల, శ్రాంతుం డై గోపకాంకశయుఁ డగున్నన్న
సంతుష్టిఁ బొందఁజేయు ని,రంతరకరచరణమర్మనాదుల నధిపా. 604

క. పాడుచు నాడుచు ముందట, లాడుచు నొండొరులఁ దాఁకు నాప్తులఁ గని బి
ట్టాడుచు జేతులవ్రేయుచుఁ, గ్రీడింతురు నగుచు బలుఁడుఁగృష్ణుఁడునొకచోన్. 605

వ. ఇవ్విధంబున. 606

సీ. వేదాంతవీథుల విహరించువిన్నాణి విహరించుఁ గాంతారవీథులందు
ఫణిరాజశయ్యపైఁ బవళించుసుఖభోగి పల్లవశయ్యలఁ బవ్వళించు

గురుయోగిమానసగుహలఁ గ్రుమ్మరుమేటి గ్రుమ్మరు నద్రీంద్రగుహలలోనఁ
గమలతోడఁ బెనంగి కడు డయ్యిచతురుఁ డాభీరజనులతోడఁ బెనఁగి డయ్యి
ఆ. నఖిలలోకములకు నాశ్రయుం డగుధీరుఁ, డలసి తరులనీడ నాశ్రయించు
యాగభాగచయము లాచరించుమహాత్ముఁ, డడవిలోనిఫలము లాహరించు. 607
వ. ఆసమయంబున. 608
సీ. అలసినచోఁ గొంద అతిమోదమున వీఁపు లెక్కించుకొని పోదు రేపు మెఱసి
సొలసి నిద్రించినచో నూరుతల్పంబు లిడుదురు కొందఱు హితవు గలిగి
చెమరించి యున్నచోఁ జిరుగుటాకులఁ గొంద ఱొయ్యన విసరుదు రుత్సహించి
ద వ్వేఁగి నిలుచుచోఁ దడయక కొందఱు పదము లొత్తుదు రతిబాంధవమున
ఆ. గోపవరులు మఱియుఁ గొందఱు ప్రియమున, మాధవునకుఁ బెక్కుమార్గములను
బనులు సేసి రెల్లభవములఁ జేసిన, పాపసంచయములు భస్మములుగ. 609
వ. అయ్యనసరంబున శ్రీరామనామధేయుఁ డైనగోపాలకుండు రామకేశవులం
జూచి యి ట్లనియె. 610

గార్దభాకారుం డైనధేనుకాసురుని బలభద్రుఁడు వధించుట

క. దూరంబునఁ దాలతరు,స్ఫారం బగువనము గలదు పతితానుపత
ద్భూరిఫలసహిత మది యే, ధీరులు సొర వెఱతు రందు ధేనుకుఁ డుంటన్. 611
వ. ఆధేనుకాసురుండు మహాక్రూరుండును ఖరాకారుండును నై సమానసత్త్వసమేతు
లైనజ్ఞాతులుం దానును మనుష్యులం బట్టి భక్షించు చుండు నయ్యెడఁ బరిమ
ళో పేతంబు లైననూతనఫలవ్రాతంబు లసంఖ్యాతంబులు గలవు వినుఁడు. 612
క. ఫలగంధము నాసాపుట,ములఁ జొచ్చి కలంచి చిత్తముల గొనిపోయెఁ
ఫలముల నమిలింపుడు మము, బలియురకును మీకు దైత్యభటు లడ్డంబే. 613
వ. అనిపలికినచెలికానిపలుకు లాదరించి విని నగి వారునుం దారును నుత్తాలం
బగుతాలవనంబునకుం జని యందు. 614
క. తత్తఱమున బలభద్రుఁడు, తత్తాలానోకహాములఁ దనభుజబలసం
పత్తిఁ గదల్చుచు గ్రక్కున, మత్తేభముభంగిఁ బండ్లు మహిపై రాల్చెన్. 615
వ. అప్పుడు పండ్లు రాల్చినచప్పుడు సెవులకు దెప్పరం బయిన నదిరిపడి రిపుమర్దన
కుతుకంబున గార్దభాసురుండు. 616
మ. పదవిక్షేపములన్ సవృక్షధరణీభాగంబు గంపింపఁ గా
రదముల్ దీటుచుఁ గత్తిరించినచెవుల్ రాజిల్ల వాలంబు భీ
తిద మై తూలఁగఁ గావరంబున సముద్దీపించి గోపాలకుల్
బెదరన్ రామునిమీఁదు దన్నె వెసు కై బీరంబు దోరంబు గన్. 617
క. మఱియును దనుజుఁడు రామునిఁ, గఱవఁగ గమకించి తెఱపి గానక యతనిం
జుఱచుఱఁ జూచుచు శౌర్యము, పఱివోవఁగ నింత నంత పదములఁ దన్నెన్.

వ. అంత బలభద్రుండు రౌద్రాకారంబున గర్దభాసురుపదంబులు నాలుగు నొక్క
కేల నంటం బట్టి చెట్టు దట్టించి త్రిప్పి విగతజీవునిం జేసి. 619

మ. ఒకతాలాగ్రముఁ దాఁక వైవ సది కంపోద్రిక్తమై త్రుల్లి చే
యొకతాలాగ్రముపైఁబడ న్నదియు నయ్యగ్రాహతిక్ నివ్వ కొం
డొకతాలాగ్రముపైఁ బడ్డ విజృంభి యి ట్లొండొంటిపైఁ దాలవృ
క్షకముల్ గూలెఁ బ్రచండమారుతము దాఁకం గూలుచందంబునన్. 620

ఉ. తంతువులంపుఁ జేలమువిధంబున నేపరమేశుమూర్తియం
దింతయుఁ బుట్టు నట్టిజగదీశుఁ డనంతుఁడు దైత్యసూత్రు ని
ట్లంతము సేయఁ జొంతపని యద్భుతమే విను మంతలోన వాఁ
డంతముఁ బొందు చెల్లఁ గని యాతనిబంధులు గార్దభంబు లై. 621

క. బలకృష్ణులపైఁ గవిసిన, బలియుర ఖరదైత్యభటులఁ బచ్చినుపాదం
బులు వట్టి తాలశిఖరం,బుల కెగురఁగ వైచి వారు పోరిగొని రధిపా. 622

623

వ. అప్పుడు.

క. ఆలమున నోలిఁ గూలిన, తాలద్రుఖండదైత్యతనుఖండములన్
గీలిత మై ధర జలధర,మాలావృత మైనమింటిమాడ్కిన్ వెలిఁగెన్. 624

క. ధేనుకవనమున నమలిరి, మానవు లావేళఁ దాటిమ్రాఁకులఫలముల్
ధేనువులు మెసఁగెఁ గసవులు, ధేనుకహారభక్తకామధేనువు గలుగన్. 625

వ. ఆసమయంబున సురలు విరులవానలు గురియించి దుందుభులు మొరయించి రంతఁ
గమలలోచనుండు గోపజనజేగీయమానవర్తనుం డై యన్నయుం దానును గో
గణంబులం దోలుకొని మందకుం జనియె నయ్యెడ. 626

ఉ. గోపదరేణుసంకలితకుంతలబద్ధమయూరపించ ను
ద్దీపితమందహాసశుభదృష్టులసన్ముఖు నవ్యపుష్పమా
లాపరిపూర్ణు గోపజనలాలితవేణురవాభిరాము నా
గోపకుమారునిం గనిరి గోపసతుల్ నయనోత్సవంబు గన్. 627

ఆ. కమలనయనువదనకమలమరందంబు, దవిలి నయనషట్పదములవలనఁ
ద్రావి దినవియోగతాపంబు మానిరి, గోపకాంత లెల్ల గోర్కి లలర. 628

వ. ఇట్లు గోపికలు సాదరంబుగం జూడ క్రీడాహాసవినయంబులం జూచుచు క్రీడా
గరిష్ఠుం డయినబ్రోడ గోషంబు ప్రవేశించెనంత రోహిణీయశోదలు గుట్టులవలని
మచ్చికలు పిచ్చలింప నిచ్చకు వచ్చిన ట్లయ్యెఁ వేళల దీవించిరి వారును వజ్రనో
ర్దినాదు లంగీకరించి సురభికుసుమగంధంబులు గైకొని రుచిరచేలంబులు గట్టికొని
రసోపపన్నంబు లయినయన్నంబులు గుడిచి తృప్తులై మంజులశయ్యల సుప్తు
లయి యుండి రందు. 629

శ్రీకృష్ణుఁడు కాళియమర్దనము గావించుట.

సీ. ఒకనాఁడు బలభద్రుఁడొక్కఁడు రాకుండ గోపాలకులు దానుఁ గూడి కృష్ణుఁ
డడవికిఁ జని యొండ నాగోవులును గోపకులు నీరువట్టునఁ గుంది డస్సి
కాళిందిలో విషకలితతోయముఁ ద్రావి ప్రాణానిలంబులు వాసి పడిన
యోగీశ్వరేశుండు యోగివంద్యుఁడు కృష్ణుఁ డీక్షణామృతధార లెలమి గురిసి
ఆ. పసుల గోపకులను బ్రదికించె మరలఁగ, వారు దమకుఁ గృష్ణువలన మరల
బ్రదుకు గలిగె నంచు భావించి సంతుష్ట,మానసములఁ జనిరి మానవేంద్ర. 630

క. కాళియఫణిదూషిత యగు, గాళిందిఁ బవిత్రఁ జేయుఁ గా నుత్సుకుఁ డై
కాళిందీజలవర్ణుఁడు, కాళియు వెడలంగ నడిచె గౌరవముఖ్యా. 631

వ. అనిన నయ్యగాధజలంబునలన మాధవుం డెట్టినేర్పున సర్పంబుదర్పంబు మాపి
వెడలించె నందుఁ బెద్దకాలం బావ్యాళం జేల యుండె నెఱింగింపుము. 632

క. తొట్టులఁ గాచిననందుని, కుట్టునిచరితామృతంబు గొనకొని చెవుల
జొట్టింగఁ దనివి గల్గునె, వెట్టుల కయినను దలంప విప్రవరేణ్యా 633

వ. అనిన శుకుం డిట్లనియె. 634

సీ. మానవేశ్వర యొక్కమడుఁగు కాళిందిలోఁ గల దది యెప్పుడుఁ గాళియాహి
విషవహ్నిశిఖలచే వేఁచు చుండును మీఁదఁ బఱతెంచినంతన పక్షు లైన
బడి మ్రగ్గు నందుఁ దద్భంగశీకరయుక్త పవనంబు సోఁకినఁ బ్రాణు లెవ్వి
యైన నప్పుడ చచ్చు నట్టియామడుఁగులో నుదకంబు వొంగుచు నుడుకుచుండఁ
తే జూచి వెఱఁగంది కుజనుల స్రుక్కఁ జేయ
నవతరించినబలువీరుఁ డాగ్రహించి
భుజగవిషవహ్నిదోషంబు వొలియఁ జేసి
సుజలఁ గావించి యీనదిఁ జూతు ననుచు. 635

వ. కృతనిశ్చయుం డై పూర్వజన్మభాగ్యంబులం దనచరణసంస్పర్శంబునకు యోగ్యం
బై తత్సమీపంబున విశాలవిటపశాఖాకదంబంబుతోనున్నకదంబభూజంబునెక్కి.

మ. కటిచేలంబు బిగించి పించమునఁ జక్కం గొప్పఁ బంధించి దో
స్తటసంస్ఫాలన మాచరించి చరణద్వంద్వంబుఁ గీలించి త
త్తటశాఖాగ్రముమీఁద నుండి యుఱికెఁ గోపాలసింహంబు వి
క్తటముల్ మ్రోయ హ్రదంబులో గుభగుభధ్వానం బనూనంబు గన్. 637

ఉ. భూరిమహాప్రతాపపరిపూర్ణభయంకరగోపబాలకం
ఠీరవపాతవేగవికటీకృతదుర్విషభీషణోర్మిసం
పూరిత మై వడిం గలఁగి పొంగి ధనుశ్శతమాత్ర భాగవి
స్తారము వొంగె నమ్మడుఁగు తప్తపయఃకణబుద్బుదోగ్ర మై. 638

ఖా: పాతీనాకృతిఁ బోయరాశినడుమఁ భాసిల్లి ము న్నాధ్యుఁ డై

కాఁకిన్ వ్యక్తియ నీఁదునేర్పు దనకుం గల్గి భుజంగేంద్రహ్మా
త్పీఠాగ్రంబున రోషవహ్ని లెగయ్ భీమంబుగా నీఁదెను
ల్లోలోత్తుంగతరంగ మై మడుఁగు దుర్లోక్యంబుగా బాహులన్. 639

640

వ. ఆసమయంబున.

శా. బాలుం డొక్కఁడు వీఁడు నామడుఁగు విభ్రాంతోచ్చలత్కర్ణక
ల్లోలం బై కలఁగం జరించె నిట నే లో నుంటఁ జూడండు మ
త్కాలాభీలవిశాలదుస్సహవిషాగ్నిజ్వాలల్ భస్మ మై
కూలం జేసెద నేఁడు లోకులకు నాకోపంబు దీపింపఁగన్. 641

642

వ. అని తలంచి విజృంభించి.

ఉ. ఘోరవిషానలప్రభలు గొబ్బునఁ గ్రమ్మఁగ సర్పసైన్యని
స్ఫారుఁడు గాళియోరగుఁడు వాతీ వడిం గఱచెం బయోధరా
కారుఁ బయోనిహారు భయకంపవిదూరు మహాగభీరు నా
భీరకుమారు వీరు నవపీతశుభాంబరధారు ధీరునిన్. 643

క. కఱచి పిఱుతివక మఱియును, వెఱవక నిజకదనజనితవిషదహనశిఖల్
మెఱయఁ దననిడుద యొడలిని, నెఱి హరిఁ బెనఁగొనియె భుజగనివహపతివడిన్.

వ. ఇట్లు భోగిభోగపరివేష్టితుండై చేష్టలు లేనివాని తెఱఁగునఁ గానంబడుచున్న ప్రాణ
సఖునిం గనుంగొని తత్ప్రభావంబు లెఱుంగక తత్సమర్పితధనదారమనోరథ
మానసులు గావున. 645

చ. అదె మనకృష్ణునిం గఱచె నంతటఁ బోక భుజంగమంబు దు
ర్మదమున మేనఁ జుట్టికొని మానక యున్నది యింక నేమి సే
యుద మెటఁ జొత్త మేపురుషు లోపుదు రీయహి నడ్డపెట్టి నె
య్యది సదుపాయ మంచుఁ బడి రార్తరవంబులఁ దూలి గోపకుల్. 646

క. గోపకుమారకశేఖరు, నేపున సర్పంబు గఱచు టీక్షించి వగన్
మేపులకుఁ దొలఁగి గోవులు, వాపోవుచు నుండె వృషభవత్సంబులతోన్. 647

క. భూతలము వడఁకె నులార్కపాతంబులు మింటఁ గానఁ బడె ఘోషములో
వేతలకును గోపకసం, ఘాతముల కదరె వలకడకన్ను లిలేశా. 613

వ. అంత నాదుర్నిమిత్తంబులు వొడగని బెగడు గదిరినచిత్తంబుల నుత్తలపడుచు
మంద నున్న నందయశోదాదు లైనగోపగోపికాజనంబులు హరిదళసరి యెఱుం
గక గోపాలగోగణపరివృతుం డైనకృష్ణుం డెక్కడ నైనం జిక్కనోపు నని పొ
క్కుచుం బెక్కువ లయినమక్కువలు చెక్కలొత్త నొక్కపెట్టి బాలవృద్ధసమే
తు లై మహాఘోరంబున నాఘోషంబు వెలువడి. 649

క. వా రిబ్భంగి నెఱుంగని, వా రై హరిఁ జూడఁ బోవ వడిగొని నగుచున్
వారింపఁ డయ్యె రాముఁడు, వారిని హరిలా వెఱుంగువాఁ డయ్యా నృపా. 650

వ. అంతలోన వారునుం దానును గాంతారమార్గంబు వట్టి పోవుచు నెడనెడగోప
గోప్పదంబులసందుల నింత నంత నక్క డక్కడ యవాంకుశహలకమలకులిశ
చక్రచాపకేతనాదిరేఖాలంకృతంబు లై మార్గాభరణంబు లైన హరిచరణంబుల
జాడఁ గని చొప్పు దప్పక చని దుర్ఘటం బయినయమునాతటంబుసేరి వారిమధ్యం
బున నితరుల కసాధ్యం బైనసర్పంబుచేతఁ గాటువడి దర్పంబుసూపక భోగిభోగ
పరివృతుం డైనకృష్ణుని గృష్ణకృష్ణేతివిలాపంబులఁ దాపంబులం బొందుచుఁ
దత్కాలంబునం బ్రతికూలం బయ్యె ననుచు భైరవంబు దిట్టుగోపకులను
గోపకులం గలసి మేఁత లుడిగి తెప్ప లిడక కృష్ణునిం దప్పక చూచుచు
నొరలు చున్నగోవులం గని రందు గోపికలు యశోదం బట్టుకొని విలపించు
చుఁ గృష్ణు నుద్దేశించి యి ట్లనిరి. 651

సీ. ఎరువచ్చినఁ జాల నెరుగగాఁ జనుదెంతు వెరవుచ్చిన నేఁ డడేల రావు
చూచినఁ గృపతోడఁ జూచు చుందువు నీవు సూచినఁ గను విచ్చి చూడ వేల
డాసిన నజలేక డాయంగ వత్తువు డాసిన నేటికి డాయ విచటఁ
జీరిన నో యని చెలరేఁగి పలుకుదు విదియేమి సీరిన నెఱుఁగ కుంట
ఆ తలఁపు సేయునంతఁ దలపోయు చుందువు, తలఁపు సేయ నేఁడు దలఁప వకట
యనుచు భక్తివినశ లాడెడికైవడి, వ్రేత లెల్ల నాడి వివశ లైరి. 652

వ. ఆసమయంబున నందయశోదాదులు హరిం జూచి యధికం బైనశోకంబున
నిట్లనిరి. 653

క. విషకుచయుగ యగుఁగక్కసి, విషకుచదుగ్ధంబు ద్రావి విషవిజయుఁడ వై
విషరుహలోచన యద్భుత, విషయుం డగునీకు సర్పవిష మెక్కొఁ గదా. 654

క. కట్టా క్రూరభుజంగము, గట్టలుకక నిన్నుఁ గఱవఁ గంపించితివో
తిట్టితివో పాపపువిధిఁ, బట్టి మముం దలఁచి కాఁకఁ బలవించితివో. 655

క. పన్నగము మమ్ముఁ గఱవక, ని న్నేటికిఁ గఱచె గట్టి నెమ్మి గలిగి నీ
పున్నను మము రక్షింతువు, నిన్నుఁ రక్షింప నేము నేరము తండ్రీ. 656

ఉ. చూడ వ దేమి గారవపుఁజూపుల మమ్ము సఖాలితోడ మా
టాడ వదేమి నర్మముగ నందెలు పాదములంము మ్రోయ నేఁ
డాడ వ దేమి నర్తనము లవ్వలమ్రోలను గోపికావళిం
గూడ వ దేమి నవ్వులకు గోపకుమారవరేణ్య చెప్పుమా. 657

సీ. శ్రవణగంధ్రంబులు సఫలతఁ బొందంగ నెలమి భాషించువా రెవ్వ రింకఁ
గరచరణాదులకలిమి ధన్యత నొంద నెగిరి పైఁ బ్రాకువా రెవ్వ రంక
నయనయుగ్మంబు లున్నతి గృతార్థములు గా నవ్వులు సూపువా రెవ్వ రింక
జిహ్వలు గౌరవశ్రీఁ జేరఁ బాటల యెడఁ బలికించువా రెవ్వ రింకఁ
ఆ. దండ్రి నీవు సర్పదష్టుఁడ వై యున్న, నిచట మాకుఁ బ్రభువు లెవ్వ రింక

మరగి పాయ లేము మాకు నీతోడిద, లోక మీవు లేనిలోక మేల. 658

వ. అని యొండొరులంబట్టుకొని విలపించుచుం గృష్ణునితోడన మదుఁగుజొ త్తము చత్తమనుచుఁ గృష్ణవిరహవేదనానలభారతప్తులై మదుఁగుఁజొరఁబోవు చున్న వారలఁ గనుంగొని భగవంతుం డైనబలభద్రుండు మీరు మీఁ దెఱుంగరు ధైర్యంబువిడుచుట కార్యంబు గాదు సహించి చూచుం డనుచు వారిని వారించె.

క. తనుఁ గూర్చి యివ్విధంబున, వనితలు బిడ్డలును దారు వాపోయెడిఘో షనివాసులఁ గని కృష్ణుఁడు, మనుజునిక్రియనొకముహూర్తమాత్రము జగపెన్.

శా. అంతం గృష్ణుడు మేను వెంప భుజగుం డావృత్తులం బాసి తా సంతప్తాయతభోగుఁ డై కఱిచుటల్ సాలించి నిట్టూర్పుతో శ్రాంతుం డై తల లెత్తి దుర్విషము నాసావీథులం గ్రమ్మ దు శ్చింతక దిక్కులు సూచుచుం దలఁగి నిల్చెఁ ధూమకాష్ఠాకృతిన్. 661

చ. వెఱ మెఱ లేనియట్టిబలువీరుఁడు కృష్ణకుమారుఁ డొక్కచేఁ జఱచి ఖగేంద్రచందమునఁ జక్కన దౌడలు వట్టి కన్నులం జొఱచొఱ దుర్విషానలము జొబ్బిలు చుండఁగ నెత్తి లీలతో జిఱజిఱఁ ద్రిప్పి వైచెఁ బరిశేషితసర్పముఁ గ్రూరసర్పమున్. 662

వ. ఇట్లు వేగంబుగ నాగంబు వీచి వైచి జగజెట్టి యైననందునిపట్టి రెట్టించిన సంభ్ర మంబున. 663

సీ ఘనయమునానదీకల్లోలఘోషంబు నరసమృదంగఘోషంబు గాఁగ
సాధుబృందావనచరచంచరీకగానంబు గాయకసుగానంబు గాఁగఁ
గలహంససారసకమనీయమంజుశబ్దంబులు దాళశబ్దములు గాఁగ
దివి నుండి వీక్షించు దివిజగంధర్వాదిజనులు సభాసీనజనులు గాఁగఁ

తే. బద్మరాగాదిరత్నప్రభాసమాన, మహితకాళియఫణిఫణామండపమున
నలినలోచనవిఖ్యాతనర్తకుండు, నిత్యనైపుణమునఁ జేర్చి నృత్య మాడె. 664

శా. కుక్షిక్ లోకము లన్న గౌరవముతో గోపాకృతి న్నున్న యా రక్షోహంత వడిక్ వహాఫణిఫణారంగప్రదేశంబుపై నక్షీణోద్ధతి నాడుఁ బాడుఁ జెలఁగుక్ హాసంబుతోడం బర ప్రక్షేపంబులు సేయుఁ గేళిగతులం బ్రాణైకశేషంబు గన్. 665

క. ఘనతరసుషిరానంద,స్వనములతో సిద్ధసాధ్యచారణగంధ
ర్వనిలింపమునిసతులు చ,య్యనఁ గురిసిరి విరులవాన లాడెఁ హరిపై. 666

వ. ఇట్లు దుష్టజనదండధరావతారుం డైనహరి వడి గలిగినపడగల మీఁదఁదాండ వంబు సలుప బెండువడి యొండొండ ముఖంబుల రక్తమాంసంబు లుమియుచుఁ గన్నుల విషంబు గ్రక్కుచు నుక్కుసెడి చిక్కి దిక్కులు సూచుచుం గంత గతప్రాణుం డై ఫణీంద్రుండు తనమనంబున. 667

ఉ. వేలుపులైన లావు సెడి వేదనఁ బొందుచు నావిషానల
జ్వాలలు సోఁకినంతటన చత్తురు నేఁ డిది యేమిచోద్య మా
భీలవిషాగ్ని హేతిచయపీడకు నోర్చియు గ్రమ్మఱింగ నీ
బాలుఁడు మత్ఫణాశతము భగ్నము గా వెసఁ ద్రొక్కి యాడెడిన్. 668

క. ఈతఁడు సర్వచరాచర, భూతేశుం డైనపరమపురుషుఁడు సేవా
ప్రీతుఁడు శ్రీహరి యగు నని, భీతిఁ శరణంబు నొంది బిట్టలసి నృపా. 669

కాళియనిభార్య లైననాగాంగనలు శ్రీకృష్ణుని నుతించుట

వ. ఇట్లు క్రూరంబు లైనహరిచరణప్రహారంబులం బడగ లెడసి నొచ్చి చచ్చిన
క్రియం బడి యున్నపతిం జూచి నాగకాంతలు దురంతం బైనచింతాభరంబున
నివ్వటిల్లెడు నివ్వగల నొల్లం బోయి పల్లటిల్లినయుల్లంబుల. 670

మ. కచబంధంబులు వీడ భూషణము లాకంపింప గౌఁదీనియల్
కుచయుగ్మంబులవ్రేఁగునం జడియఁ బైకొంగుల్ వడిఁ జేరఁగాఁ
బ్రచురభ్రాంతిఁ గలంగి ముందట రుదద్బాలానలిం గొంచు స్రు
క్కుచు భక్తిం జని కాంచి రాగుణమణిఁ గోపాలచూడామణిన్. 671

వ. కని దండప్రణామంబు లాచరించి నిటలతటఘటితకరకమల లై యిట్లనిరి. 672

క. క్రూరాత్ముల దండింపఁగ, ధారుణిపై నవతరించి తనరెడినీకుం
క్రూరాత్ముని దండించుట, క్రూరత్వము గాదు సాధుగుణము గుణాఢ్యా. 673

క. పగవారిసుతులయంచను, బగ యించుక లేక సమతఁ బరఁగెడినీకుం
బగ గలదె ఖలుల నడఁచుట, జగదవనముకొఱకుఁ గాక జగదాధారా. 674

క. నిగ్రహమె మము విషాస్యుల, నుగ్రుల శిక్షించు మెల్ల నూహింప మహా
నుగ్రహము గాక మాకీ, నిగ్రహను విషాస్యభావనిర్ణతిఁ జేసెన్. 675

ఉ. ఎట్టితపంబు సేసె నొకొ యెట్టిసుకర్మము లాచరించునో
యెట్టినిజంబు వల్కి నొకొ యీఫణి పూర్వభవంబునందు ము
న్నెట్టిమహానుభావులకు నెన్నఁడుఁ జేకువ గానినీవు నేఁ
డిట్టివినోదలీలఁ దల లెక్కి నటించెద వీషణేంద్ర వై. 676

మ. బహుకాలంబు దపంబు సేసి వ్రతముల్ వాటించి కామించి నీ
మహనీయోజ్జ్వలపాదరేణుకణసంస్పర్శాధికారంబు శ్రీ
మహిళారత్నము దొల్లి కాంచె నిదె నేమం బేమియుఁ లేక యీ
యహి నీపాదయుగాహతిం బడసె నేఁ డత్యద్భుతం బీశ్వరా. 677

ఉ ఒల్లరు నిర్జరేంద్రపద మొల్లరు బ్రహ్మపదంబు నొందఁగా
నొల్లరు చక్రవర్తిపద మొల్లరు సర్వరసాధిపత్యము
నొల్లరు యోగసిద్ధి మఱి యొండుభవంబుల నొంచనీనినీ
సల్లలితాంఘ్రిరేణువులసంగతి నొందినధన్యు లెప్పుడున్. 678

క. ఘనసంసారాహతు లగు, జను లాకొంకింపఁ గడు నశక్యం బగుశో
భనము సముఖంబున నహి, గనియెం దామసుఁడు రోషకలితుం డయ్యున్.

వ. దేవా సకలపురుషాంతర్యామిరూపత్వంబువలనఁ బరమపురుషుండ వయ్యును నపరిచ్ఛిన్నత్వంబువలన మహత్తుండ వయ్యును నాకాశాదిభూతసమాశ్రయత్వంబువలన భూతవాసుండ వయ్యును భూతమయత్వంబువలన భూతశబ్దవాచ్యుండ వయ్యును గారణాతీతత్వంబులవలనఁ బరమాత్ముండవయ్యును జ్ఞానవిజ్ఞానపరిపూర్ణత్వంబు గలిగి నిర్గుణత్వనిర్వికారత్వంబులవలన బ్రహ్మంబవయ్యును బ్రకృతిప్రవర్తకంబువలన ననంతశక్తివై యప్రాకృతుండవయ్యునుగాలచక్రప్రవర్తకత్వంబువలనఁ గాలుండ వయ్యును గాలశక్తి సమాశ్రయత్వంబువలన గాలనాభుండ వయ్యును సృష్టిజీవనపంహారాదికర్మిత్వంబువలనం గాలావయవసాక్షీ వయ్యును నొప్పు నీకు నమస్కరించెదము మఱియును. 680

సీ. విశ్వంబు నీవ యై విశ్వంబుఁ జూచుచు విశ్వంబు సేయుచు విశ్వమునకు
హేతువ వై పంచభూతమాత్రేంద్రియములకు మఱి ప్రాణబుద్ధి చిత్త
ములకెల్ల నాత్మ వై మొనసి గుణంబుల నావృత మగుచు నిజాంశభూత
మగునాత్మచయమున ననుభూతిసేయుచు మూఁడహంకృతులచే ముసుఁగువడక

తే. నెఱి ననంతుండవై దర్శనీయరుచివి, గాక సూక్ష్ముండ వై నిర్వికారమహిమఁ
దనరి కూటస్థుఁ డన సమస్తంబు నెఱుఁగు,నీకు మ్రొక్కెదమాలింపు నిర్మలాత్మ.

వ. మఱియుఁ గలండు లేఁడు సర్వంబు నెఱుంగు నించుక యెఱుంగు బద్ధుండు విముక్తుం డొకం డనేకుండు ననునివిమొదలుగాఁ గలవాదంబులు మాయవలన ననురోధింపుదురు గావున నానావాచానురోధకుండ వయ్యునునభిధానాభిధేయ శక్తిభేదంబులవలన బహుప్రభావప్రతీతుండ వయ్యును జతుర్ముఖాదిరూపంబుల వలనఁ బ్రమాణరూపకుండ వయ్యును నిరపేక్షజ్ఞానంబు కలిమిం గవి వయ్యును వేదమయనిశ్వాసత్వంబువలనఁ శాస్త్రయోని వయ్యును సంకర్షణవాసుదేవ ప్రద్యుమ్నానిరుద్ధరూపంబులవలనఁ జతుర్మూర్తి వయ్యును భక్తజనపాలకుండ వయ్యును నంతఃకరణప్రకాశకత్వంబు గలిగి సేవకజనఫలప్రదానంబుకొఱకు గుణాచ్ఛాదకుండ వయ్యును జిత్తాదినర్తనంబులఁ గానం దగినగుణంబులకు సాక్షివై యెరుల కెఱుంగరాని నగోచరుండ వయ్యును దర్కింప రానిపెంపు వలన నవ్యాహతవిహారుండ వయ్యును సకలకార్య హేతు వయ్య నంతఃకరణ ప్రవర్తకత్వంబువలన హృషీకేశుండ వయ్యును సాధనవశంబు గానియాత్మారామత్వంబువలన మునివయ్యును స్థూలసూక్ష్మగతుల నెఱుంగుచు నెందుం జెందక నీవు విశ్వంబు గాకయు విశ్వంబు నీవ యయ్యును విశ్వభావాభావసందర్శనంబుసేయుచు విద్యావిద్యలకు హేతు వయిననీకుం బ్రణామంబు లాచరించెద మవధరింపుము. 682

క. లోకజనిస్థితిలయములు, నైకొని చేయుదువు త్రిగుణకలితుఁడవై కా
లాకారమున నమోఘు, శ్రీకలితుడ వగుచు నిచ్చ సెందక యీశా. 683

క. నీశాంతలు గానితనువు, లీశా యీమూఢజాతులీసజ్జాతుల్
నీశాంతతనువులందుఁ బ్రకాశింతువు ధర్మహితముగా సుజనులలోన్. 684

ఉ. నేరము లెన్న నెక్కడివి నేము దలంచుతలంపులోపల
నేరుపు లున్న వే సుతుల నేరమి, దండ్రులు త్రోచి పుచ్చరే
నేరము సేయువారి ధరణీపతు లొక్కొకమాటు గావరే
నేరము గల్గుమద్విభుని నేఁడిటుఁ గావఁ గదే కృపానిధీ. 685

శా. బాలుం డీతఁడు మంచివాఁ డనుచుఁ జెప్పఁ రాము క్రూరుండు దు
ష్టులుం డౌ నవు నైన నేము సుభగశ్రీఁ బాసి వైధవ్యదు
ష్టాలంకారముఁ బొంద నోడెద మనాథాలాప ఘూలింపవే
చాలున్ నీపదకాండనంబు పతిభిక్షుం బెట్టి రక్షింపవే 686

ఉ. ఆసల మయ్యె భోగ మిదె యాఁదల లన్నియు వ్రస్సెఁ బ్రాణముల్
రాకలఁ బోకలం బొలిసె రాయిడి వెట్టకమానిజోరుపై
నీకరుణాకటాక్షములు నిల్పఁగదే తగ నోసమస్తలో
కైకశరణ్య యోయభయకారణ యోకమలామనోహరా. 687

ఆ. మమ్ముఁ బెండ్లిసేయు మాప్రాణవల్లభు, ప్రాణ మిచ్చి కావు భక్తవరద
నీవు సేయుపెండ్లి నిత్యంబు భద్రంబుఁ, బిన్ననాఁటిపెండ్లి పెండ్లి గాదు. 688

ఇంద్ర. నీయాన యొవ్వారిని నిగ్రహింపం, డాయుగ్రపాపాకృతి నందఁ డింక
నీయాజ్ఞలో నుండెడు నేఁటఁగోలెఁ, మాయాశుప్రాణంబులు మాకు నీవే.

వ. అని యిట్లు తమపెనిమిటిబ్రదుకుఁ గోరెడిభుజగసతులయందు శరణాగతరక్షకుం
డైనపుండరీకాక్షుండు గరుణించి చరణఘట్టనంబు సాలించి తలంగిన నెట్టకేలకుఁ
బ్రాణేంద్రియంబుల మరలం బడసి చిదిసి నలఁగినతలలు సవరించుకొని వగర్చుచు
భుజగపతి జలజనయసునికి నంజలి సేసి మెల్లన యిట్లనియె. 690

చ. మలఁకలు మాప్రచారములు మాముఖముల్ విషవహ్నిఘోరముల్
ఖలులము రోషజాతులము గర్వ్వుల మే మొకమంచివారమే
నళినదళాక్ష ప్రాణులకు నైజగుణంబులు మాన నేర్చునే
వెలయవె మావికారములు వింతలె మే లొనరించి తీశ్వరా. 691

సీ. వివిధభావాకారవీర్యగజాశయజవయోనియుతముగా జగము లెల్ల
నీవ చేసితి మున్ను నే మాజగజంబులో సహజకోపనులము సర్పములము
దుర్వార మైననీతోరంపుమాయ నే మెఱిఁగి దాఁటెడుపని కెంతవార
మంతకుఁ గారణ మఖిలేశ్వరుండవు సర్వజ్ఞుఁడవు నీవు జలజనయన
తే. మనిచె దేనిని మన్నించి మనుపు నన్ను, నిగ్రహించెద వేనిని నిగ్రహింపు

మింకసర్వేశమాయిమ్ము లెందుఁగలవు,చిత్తమందున్న క్రమమునఁ జేయఁదగును.

క. నాపుణ్య మేమి సెప్పుదు, నీపాదరజంబుఁ గంటి నే సనకాదుల్
నీపాదరజము గోరుదు, రేపదముం దున్న నైన నిఁక మేలు హరీ. 693

వ. అని విన్నవించినఁ గాళియఫణులకులు విన నవధరించి కారుణ్యమానసుం డఁయిన సర్వేశ్వరుం డతని కిట్లనియె. 694

క. గోవర్గముతో మనుజులు, ద్రావుదు రీమడుఁగునీరు దగ దిం దుండఁ
నీవును నీబాంధవులును, నీవనితలుఁ సుతులుఁ జనుఁడు నేఁ డంబుధికిన్. 695

క. నిను నేశాసించినకథ, మనమునఁ జింతించి రేపు మాపును గీర్తిం
చినమనుజులు నీభయమును, వినుమెన్నఁడుఁ బొంద రెందువిషవిజయముతోన్. 696

చ. ఇది మొద లెవ్వరైన నరు లీయమునాతటినీహ్రదంబులో
వదలక తోఁగి నన్ను నుపవాసముతోడఁ దలంచి కొల్చుచుం
గదలక దేవతాదులకుఁ గా జలతర్పణ మాచరించినఁ
సదమలచిత్తు లై దురితసంఘముఁ బాయుదు రాక్షణంబునన్. 697

ఆ. గరుడభీతి రమణకద్వీప మొల్ల కీ, మడువుఁ జొచ్చి తీవు మత్పదాబ్జ
లాంఛనములు నీతలను నుంటఁజూచి యా, పక్షిరాజు నిన్నుఁ బట్టఁ డింక. 698

వ. అని యిట్లు విచిత్రవిహారుం డైనగోపాలకృష్ణకుమారుం డాన తిచ్చిన నియ్యకొని వయ్యన నయ్యహీంద్రుండు దొయ్యలులుం దానును నెయ్యంబున నయ్యాశ్వరునకు నవ్యదివ్యాంబరాభరణరత్నమాలికానులేపనంబులు సవఁర్పించి తేఁటితండంబులకు దండ యగునీలోత్పలంబులదండ యిచ్చిపుత్రమిత్రకళత్రసమేతుం డై బహుమానాదరంబులు గైవారంబుసేసి వలగొని మ్రొక్కి లేచి పీడొఁకని రత్నాకరద్వీపంబునకుం జనియె నిట్లు. 699

క. వారిజలోచనుఁ డెవ్వరు, వారింపఁగ లేనిఫణినివాసత్వంబున్
వారించిన యమున సుధా, వారిం బొలుపారె నెల్లవారికిఁ బ్రియమై. 700

కాళియుని పూర్వకథ

వ. అనిన విని మునీంద్రా యేమికారణంబునఁ గాళియుండు భుజగనివాసం బయిన రమణకద్వీపంబు విడిచె నతం డొక్కరుండును గరుడున కేమి తప్పు దలంచె నని నరవరుం డడిగిన మునివరుం డిట్లనియె. 701

సీ. సర్పభీరువు లైనజను లెల్ల నెలనెల సరసభక్ష్యములు వృక్షముల మొదల
సర్పంబులకుఁ బెట్ట సర్పంబులును మును సర్పాంతకుఁడు దమ్ముఁ జూప కుండఁ
బ్రతినూసమును దమభాగభక్ష్యంబు లాపక్షిరాజున కిచ్చి బ్రదుకు చుండ
విషవీర్యదుర్మదావిష్టుఁడై కాళియుఁ డహికులాంతకునిపా లపహరించి
తే. యాఁ తనపాలిబలిభాగ మెల్లఁ దినిన, విని ఖగేంద్రుఁడు కోపించి వీనితలలు
సీరి చెండాడి భోగంబు చించివైచి, ప్రాణములబాపి వచ్చెదఁ బట్టి యనుచుఁ

క. అతీణకనకసన్నిభ, పటీయుగోద్భాతఘోరపవమానమహా
విటోపకంపితానే, కక్షోణిధరేంద్రుఁడగుచు గరుడుఁడు వచ్చెన్. 703

ఉ. వచ్చినసర్పవైరిఁ గని వ్రాలక లేచి మహాఫణావళుల్
విచ్చి దృగంచలంబుల నవీనవిషాగ్నికణంబు లొల్కఁగా
నుచ్చలదుగ్రజిహ్వాలు మహోద్ధతిఁ ద్రిప్పుచు నూర్పులందుఁ గా
ర్చి చ్చెగయంగఁ బాఱి కఱచెఁ విహగేంద్రు నహీంద్రుఁడుగ్రతన్. 704

క. కఱచినభుజగముఁదములు, విఱుగఁగ వదనములు విషముఁవెడలఁగ శిరముల్
పటీయలు గ నడిచె గరుడుఁడు, తటీమి కనకరుచులు గలుగుతనడాతెక్కన్.

వ. ఇ ట్లహికులారాతిచేత. వేగ్రటువడివెఱచి పఱతెంచి కాళియుం డీగభీరం బయిన మడుఁగుఁ జొచ్చె మఱియు నొక్క విశేషంబు గలదు.

సీ. మున్ను సౌభరి యనుమని యీహ్రదంబునఁ దపముసేయుచుండ ధరణిలోన
నాఁకలిగొని పన్న గాంతకుఁ డొకనాఁడు సనుచెంచి యిందుజలచరేంద్రు
నొడిసి భక్షించిన నున్న మీనము లెల్ల ఖిన్నంబు లైవగఁ గ్రిస్ని యున్నఁ
జూచి యామునిరాజు శోకించి కోపించి గరుడుఁడు నేఁడాది గాఁగ నిందుఁ
తే. జొచ్చి మీనంబులను మ్రింగఁ జూచెనేనిఁ
జచ్చుఁ గావుత మని యుగ్రశాప మిచ్చెఁ
గాళియుం డొక్కఁ డాశాపకథ యెఱుంగు
నితరభుజగంబు లెవ్వియు నెఱుఁగ వధిప. 707

వ. అది కారణంబుగాఁ గాళియుం డీమడుఁగుఁజొచ్చియున్న గోమనుజరక్షణార్థంబు కృష్ణుం డతని వెడలించె నిట్లు దివ్యగంధాంబరసువర్ణమణిగణమాలికాలంకృతుం డై మడుగు వెడలి వచ్చినమాధవుంగని ప్రాణలాభంబులం బొందినయింద్రియం బులంబోలె యశోదారోహిణీసమేత లయినగోపికలును నందసునందాదు లైనగోపకులును మార్చలం బాసి తేఱి తెప్పిఱి లేచి పరమానందంబునం బొంపిరి బలభద్రుండు తమ్ముని నాలింగనంబు సేసె నప్పుడు. 708

క. అంకెలు వై చె వృషభము ల,హంకారముతోడ లేఁగ లట్టి ట్టుఱికెం
బొంకముల నొప్పె ధేనువు, లంకురితము లయ్యెఁ దరువు లాహారాకన్. 709

క. నీసుతుఁ డహిచే విడివడె, నీసురచిరభాగ్యమహిమ నిశ్చల మనుచున్
భూసురులు సతులు దారును, భాసురవచనముల నందుఁ బలికి రిలేశా. 710

శా. ని న్నాయుగ్రభుజంగమంబు గఱవ్ర నీవాపదం బొందుచున్
న న్నేమంటి తనూజ యోడవు గదా నాకూన నాతండ్రి రా
వన్నా యంచు శిరంబు మూర్కొని నిజాంకాగ్రంబుపై నిల్పుచుం
గన్నీ రొల్కఁగఁ గౌఁగిలించెఁ దనయున్ గారామతోఁ దల్లి దాన్. 711

వ. ఇట్లు పరమసంతోషులై ఘోషజను లారేయి కాళిందీతటంబున నాఁకలి నీరు

వట్టుల డస్సిక్రుస్సి గోవులుం దారు నుండ నగణ్యం బగునయ్యరణ్యంబున నొక్క దవానలంబు పుట్టి చుట్టు ముట్టికొని నడురేయినిద్రితం బైన వ్రజంబుమీఁద గదిసిన నవిరిపడి లేచి దందహ్యమాన దేహు లయి సకలజనులును మాయామనుజ బాలకుం డైనహరికి శరణాగతు లై యి ట్లనిరి. 712

గోగోపగోపికాసంఘము గార్చిచ్చు చుట్టుకొనుట

మ. అదె వచ్చెన్ దవవహ్ని ధూమకణకీలాభీలదుర్వార మై
యిదె కవ్వెన్ మము నెల్లవారి నిట మీఁ దేలాగు రక్షింపు నీ
పదపద్మంబుల కాని యెం డెఱుఁగ మోపద్మాక్ష యోకృష్ణ మ్రొ
క్కెద మోరామ మహాపరాక్రమ దవాగ్నిన్ వేగ వారింపవే. 713

క. నీపాదంబులు నమ్మిన, నాపద లెక్కడివి జనుల కత్యుగ్రమహా
దీపితదావజ్వలనము, పైపడ కుండెడివిధంబు భావింపఁ గదే. 714

వ. అని ఘోషించు ఘోషజనులం గరుణించి జగదీశ్వరుం డగుననంతుం డనంతశక్తి యుతుం డై గహనంబు నిండినదావదహనంబు పానంబు సేసిన విజయగానంబు దళదిళల నిగిడె నంతం గృష్ణుండు గోగణజ్ఞాతిసహితుం డై మందయానంబున మందకుం జనియె నిట్లు రామకేశవులు గోపాలబాలవేషంబులం గ్రీడించు సమయంబున. 715

గ్రీష్మర్తువర్ణనము

సీ. దినము లఁతంతకు దీర్ఘంబు లైయుండ దిననాథుఁ డుత్తరదిశఁ జరించె
నాఁటినాఁటికి నెండ నవ్యమై ఖర మయ్యె వెచ్చనిగాడ్పులు విసరఁ జొచ్చె
మేదినీ రేణువుల్ మింట సంకుల మయ్యె నేఱులుఁ గొలఁకులు నిగిరి పోయెఁ
బానీయశాలలఁ బథికసంఘము నిల్చెఁ జప్పరంబుల భోగిచయము డాఁగెఁ

ఆ. దరులఁ గుసుమచయము దళములతోవాడె, మిథునకోటికి రతి మెండు దోఁచె
నఖిలజంతుభీష్మ మైనగ్రీష్మముఁ రాకఁ, గీలి యడవులందుఁ గేలి సలిపె. 716

ఆ. వాఁడిరుచులు గలుగువానివేఁడిమి గ్రీష్మ, కాలమందు జగము గలయఁబడియె
బ్రహ్మ జనులకొఱకు బ్రహ్మాండఘటమున, నుష్ణరసముఁ దెచ్చి యునిచె ననఁగ.

వ. ఇట్లాభీలం బయిననిదాఘకాలంబు వర్తింప బృందావనంబు రామగోవింద మందిరంబైనకతంబున నిదాఘకాలలక్షణంబులు బాసి నిరంతరగిరినిపతితనిర్ఝరశీకరపరంపరాభాసితపల్లవిత కుసుమితతరులతం బయ్యెను దరులతాకుసుమపరిమళమిళితమృదులపవనం బయ్యెను బవనచలితకమలకహ్లారసరోవరమహాగభీరనదీహ్రదం బయ్యెను నదీహ్రదకల్లోలకంకణప్రభూతపంకం బయ్యెను బంకసంజనితహరితాయమానతృణనికుంజం బయ్యెను జనవనోరంజనం బై వసంతకాలలక్షణంబులుగలిగి లలితమృగపక్షిశోభితరమ్యమయ్యుచుండె మఱియు నందు.

క. పికములకోలాహలమును, శుకసంఘముకలకలంబు సుభగమయూర
ప్రకరముకేకారవ మళి, నికరమురోదయును జెలంగె నెఱి నయ్యడవిన్. 719

క. ఆతతయమునాసరసీ, జాతతరంగాభిషిక్తజలరుహగంధో
పేతానిల మడచె నిదా, ఘాతతవాగ్ని పీడనవ్వనమందున్. 720

వ. ఇట్లామనికందువతెఱంగు గల్గి సుందరం బైబృందావనంబునకు బలకృష్ణులు గోవుల రొప్పికొని చని గోపకులుం దారును గొండొరులతోనగుచుఁ దెగడుచుఁ జెలంగుచుఁ దలంగుచు జిఱుజిఱుం దిరుగుచుఁ దరులసందుల కరుగుచు దాఁగిలిమూఁత లాడుచు గీతంబులు వాడుచు వేణునాదంబులు ఘటియించుచు నటియించుచు గతులు దప్పినక్రియ నొఱఁగుచుఁ గుప్పలు కుఱుకుచుఁ జప్పటలు గొట్టుచుఁ గందుకంబులఁ దట్టుచు నుప్పరం బెగసి దర్దురంబులచందంబున దాఁటుచు, నామలకబిల్వాదిఫలంబుల మీటుచుఁ గుటవిటపంబులఁ గదల్చుచు మృగంబుల నదల్చుచుఁ బెరల రేఁపుచు మధుమక్షికలఁ జోపుచుఁ దేనియలు త్రావుచు సొమ్ములు వోవుచు గురుశిష్యకల్పనంబులం బనులు సేయుచుఁ గాక పతిధరు లైమఱియుద్ధంబులకు డాయుచుఁ బన్నిదంబులు సఱచుచుఁ బులుఁగులభంగి నఱచుచు బహురూపంబులు వన్నుచు నెగిరి తన్నుచు సేవ్యసేవక మిత్రామిత్రభావంబులు వహించుచు నుత్సహించుచు మఱియు ననేకవిధంబులఁ గ్రీడించి రందు. 721

క. మాపాలికి బలకృష్ణులు, భూపాలకు లంచు నెఱిగి బొబ్బ లిడుచు న
గ్గోపాలురు మోతురు ప్రమ, దాపదకు లగుచు వల్లికాందోళికలన్. 722

క. గోపకు లందఱు నాడుచు, దీపింపఁగ రామవాసుదేవులవెనుకం
బైపడి పాతక గాయక, రూపంబులఁ బొగడుదురు నిరూఢాత్మకులై. 723

క. ప్రీతిక గోపకు లందఱు, గీతంబులు వాడఁ దరుల క్రిందను నగుచుం
జేతులు ద్రిప్పుచు వెడవెడ, పాతర లాడును యశోదపాపం డడవిన్. 724

మ. జలజాక్షుండును రాముఁడుఁ నటనముల్ సల్పంగ గోపాలమూ
ర్తులతో వారలఁ గొల్చునిర్జరులు సంతోషించి వేణుస్వనం
బులు గావించుచు గొమ్ము లూఁదుచు శిరంబుల్ ద్రిప్పుచుం బొడుచుఁ
వల నొప్పఁ విసుతించి రప్పుడు నటుల్ వర్ణించుచందంబునన్. 725

బలభద్రుండు ప్రలంబాసురుని వధించుట

వ. ఇట్లు రామకృష్ణులు నదనదీతీరంబులఁ గొలంకులసమీపంబుల గిరులచఱుల సెలయేఱులపొంతల మడుఁగులచెంతలఁ బొదలక్రేవలఁ బసిమి గలకసవుజొంపంబులఁ బసుల మేపు చుండఁ బ్రలంబుం డనురక్కసుం డుక్కుమిగిలి గోపాలరూపంబున వచ్చి వారల హింస సేయం దలంచు చుండ నయ్యఖిలదర్శనుం డగుసుదర్శనధరుం డెఱింగియు నెఱుంగనివి తెఱంగున. 726

క. ఆరామునిసహాజస్తుఁడు, రా రమ్మని వానిఁ జేరి రాకం బోకన్
గారాము సేసి మెల్లన, పోరామి యొనర్చుఁ బివపఁ బొరిగొనుకొఱకున్. 727

వ. ఇట్లు ప్రలంబునితోఁ జెలిమి సేయుచుఁ గృష్ణుండు గోపాలకులకు ని ట్లనియె.

ఆ. మనకుఁబ్రొద్దువోదుమనమిందఱము రెండు, గములవార మగుచుఁ గందుకముల
శిలలు గుఱులు సేసి చేరి క్రీడింతము, రండు వలయు జయపరాజయములు.

వ. అని యిట్లు వలికి తానును బలభద్రుండును బెన్నిద్దు లై యితరవల్లవులెల్ల నుద్దించుకొని చిట్టుద్దు లై వచ్చినసమయంబున విభజించికొని రెండుగములవా రై మార్గంబులందుఁ దృణదారుశిలాకల్పితంబు లగుగుఱు లొడ్డి కందుకశిలాది ప్రక్షేపణంబుల లక్ష్యంబులఁ దాఁకవైచి జయపరాజయనిర్ణయంబులు గైకొని వాహ్యవాహకలక్షణంబుల నిర్జితులు జేతల వహించ క్రీడించుచు బలరాముని కి వానిచందంబు రహస్యంబున నెఱింగించి పసుల వెల్చుచు భాండీరకం బను వటంబు సేరి రాసమయంబునఁ గ్రీడయందు శ్రీదామనామధేయుం డైనగోప కుండు శ్రీకృష్ణుని వహించె భద్రసేనుండు వృషభు నెక్కించుకొనియె బల భద్రుండు ప్రలంబు నారోహించె నప్పుడు. 730

మ. వనజాక్ష బలిమి బలాఢ్యుఁడు దృణావర్తుండు మ్రు మింటికిం
గొని పోఁజాలక చిక్కినాఁ డితని నాక్ష మోవ రా దంచు నా
దనుజారిక గొనిపోఁ దలంపక వడిఁ జై త్యోఁ డయ్యాటలోఁ
గొని పోయెఁ గిఱీ దాఁటి రాము నఖలక్రూరక్షయోద్దామునిన్. 731

వ. ఇట్లు క్రీడాకల్పితవాహనుం డైనప్రలంబుండు బలభద్రునిం గొనిపోవుచు.

మ. గురుశై లేంద్రసమానభారుఁ డగునాగోపాలకుఁ మోవ లే
కరయోద్రేకము మాని దైత్యుఁడు నరాకారంబు సాలించి భీ
కరదైత్యాకృతి నేఁగె హేమకటకాకల్పంబుతో రాముతో
మురు వొప్పంగఁ దటిల్లతేందుయుతజీమూతంబు చందంబునన్. 733

ఉ. మోసము లేక వానిపెనుమూపున నుండుచు నాహలాయుధుం
డాసమయంబునం గనియె హాటకరత్నకిరీటకుండలో
ద్భాసితమస్తకుఁ భ్రుకుటిభాసురదారుణనేత్రు నుగ్రదం
ష్ట్రాసహితుం బ్రలంబు నురుశౌర్యవిలంబు మదావలంబునిన్. 734

వ. కని నక్తంచరుం డని యించుక శంకించి వెఱవక. 735

క. కదువడిఁ దను దివికిం గొని, వడిఁ జనియెడు దనుజశిరము వ్రయ్య హలధరుం
డడరి పటుచటులతర మగు, పిడికిట వెస విసరి పొడిచె బిఱుసున నలుకన్. 736

క. హలధరుబలుపిడికిటిహతిఁ, దల వగిలినరుధిరజలము దనువివరములం
బొలఁక మొఱి యిడుచు దనుఁజుఁడు, బలరిపుపవినిహతనగముపగిదిం బడియెన్.

తుత్తకోకిలము. మేలు మేలు గ దయ్య రాముఁడు మేటిరక్కసు నొక్కఁడుఁ

నేలఁ గూలిచె ఱొక్కఁబోటున నేఁడు విస్మయ మంచు గో
పాలకుల్ గని చచ్చి వచ్చినభ్రాతఁ గన్నవిధంబునం
జాల దీవన లిచ్చి రాముని సత్కరించిరి వేడుకన్. 733

క. బలవంతుఁ డగుప్రలంబుఁడు, బలుముష్టి నిహతుఁ డైన బ్రదికితి మనుచున్
బలసూదనాదిదివిజులు, బలుపైఁ గుసుమములవానఁ బరఁగించి రొగిన్. 739

శ్రీకృష్ణుఁడు దావాగ్నిని మ్రింగిగోపకగోసంఘమును గాపాడుట

వ. ఇట్లు గోపకులు క్రీడింప గోవు లంతంతఁ గాంతారంబున వింతకసవులు మెప
వుచు మేఁతనడి నొం డడవికి దూరంబు సని యందు దవదహనపవనసంస్పర్శం
బు సైరింపక కంపించి దప్పి నొప్పు నెడి ఘోషించిన. 740

శా. ఆగోపాలకు లందఱుం బసులకు య్యాలించి కామాకకే
లీగాఢత్వము మాని గోఖురదాళిచ్ఛిన్నఘాసంబుతో
బాగై యున్నపథంబునం జని దవాపన్నంబు గాకుండ వే
వేగ గోగణముఁ మరల్చి రటవీవీథిఁ జవం బొప్పఁగన్. 741

క. జలధరగభీరరవమున, నలినదళాక్షుండు దమ్ము నామాంకములం
బిలిచిన విని ప్రతిఘోషణ, ములు సేయుచుఁ బసులు దిరిగె ముదమున నధిపా.

వ. అంత నవ్వనంబున వైవస్వతాగంబునఁ బుట్టిశకార్చిచ్చు బిట్టు విసరెడికరునలి
వలన మిన్నుముట్ట మిట్టిపడి గట్టు చెట్టునఁ దరికొని యట్టె క్రాలుచుఁ జుట్టుకొని
పరవం గని పల్లటిల్లినయుల్లంబులతో వల్లవు లెల్లఁ దల్లడిల్లి సబలుం డైనహరికి
మృత్యుభీకులరీతిం జక్కఁ మ్రొక్కి యిట్లనిరి. 743

క. అభ్రంకషధూమాయిత, విభ్రాంతమహోల్ముకలింగవిసరో గ్రశిఖా
విభ్రష్టదగ్ధలోకా, దభ్రం బై వచ్చెఁ జూడు దవశిఖి కృష్ణా. 744

శా. నీచుట్టాలకు నాపదల్ గలుగునే నే మెల్ల నీవార మ
న్యాచారంబు లెఱుంగ మీశుఁడవు మా కాభీలదావాగ్ని నే
డేచందంబున నింక డాఁటుదుము మమ్మీక్షించి రక్షింప వ
న్నా చంద్రాభ విపన్నులఁ శిఖివితానచ్ఛన్నులఁ ఖిన్నులన్. 745

వ. అని విన్నవించి రంత. 746

ఉ. బాంధుజనంబు చేత నిటు ప్రార్థితుఁ డై హరి విశ్వరూపుఁ డో
బాంధువులార మీనయనపంకజముల్ ముకుళింపుఁ డగ్ని నీ
గుంధి నడంతు నే ననినఁ జక్కన వారలు నట్ల చేయుడున్
బంధురదావపావకముఁ బట్టి ముఖంబునఁ ద్రావె లీలతోన్. 747

వ. ఇట్లు నిజయోగవైభవంబున దావదహనంబు పానంబు సేసి నిమిషమాత్రంబున
గోపకుల నందఱి భాండీరకవటసమీపంబునకుం దెచ్చి విడిచిన వారు వికసిత
నయనకమలు లయి కృష్ణునియోగమాయాప్రభావంబున నెరగలిచిచ్చు మ్రగ్గ

వని యగ్గించుచుఁ దమమనంబులందు. 748

క. కార్చి చ్చార్చుపటుత్వము, నేర్చునె నరుఁ డొకఁడు శౌరి నేఁ డిదె కార్చి
చ్చార్చి మకల రక్షింపఁగ, నేర్చె నితం డజుఁడొ హరియొ నిటలాక్షుండో.

వ. అని వితర్కించి రంతఁ గృష్ణుండు పాయాహ్నసమయంబున రామసహితుండై
వంశనాళంబు పూరించుచు గోపగణజేగీయమానుం డై గోష్ఠంబు ప్రవేశించె 750
నప్పుడు.

క. కమలాక్షుఁ డొద్ద నుండని, నిమిషము యు గశతము గాఁగ నెగడినగోప
ప్రమదలు సంభ్రమమున నా, కమలాక్షునిఁ జూచి ముదము గనిరి మహీశా.

వ. ఆసమయంబున గోపకు లిండ్లకడ నున్నవృద్ధకాంతాజనంబులకు రామకృష్ణుల
చిత్రచరిత్రంబులు సెప్పిన విని వారు వారిని గార్యార్థులై వచ్చినవియచ్చర 752
వరు లని తలంచి రంత.

వర్షర్తువర్ణనము

సి. పూర్వవాయువులు ప్రభూతంబు లై వీచెఁ బడమట నింద్రచాపంబు దోఁచెఁ
బరివేషయుక్తమై భానుమండల మొప్పె మెఱుపు లుత్తరదిశ మెఱసఁదొడఁగె
దక్షిణగామి లై తనరె మేఘుంబులు జలచరానీకంబు సంతసించెఁ
జాతకంబులపిపాసలు కడపలఁ జేరెఁ గాంతారవహ్నులగర్వ మడఁగె

ఆ. నిజకరాళివలన నీరజబంధుండు, దొల్లి పుచ్చుకొన్నతోయ మెల్ల
మరల నిచ్చుచుండె మహికర్ష కానంద, కంద మైనవానకందువ నొగి. 753

క. వర్షాకాలభుజంగుఁడు, హర్షముతో నిడినసవనహాంకము లని యు
త్కర్షింప భూమిసతిపైఁ, గర్షకహలరేఖ లమరె గహనాంతమునన్. 754

క. చెలువుఁడు ప్రావృట్కాలుఁడు, పొలసినఁ బులకించుభూమిపులకము లనఁగా
మొలచి తల లెత్తి నిక్కుచు, సలలితగతి జాలు వాఱె సస్యము లధిపా. 755

వ. మఱియుఁ జటులపవనచలితంబు లై పన్ని మిన్ను దన్ని లెక్కకు మిక్కిలి గ్రొ
త్తెక్కలు గలనీలగిరులసిరుల మాఱి కాఱుకొని తెఱపిపడక నిబిడంబు లై శిశిర
కిరణతరణిమండలంబులచొప్పు దప్పించి విప్పు గలిగి చదలు గప్పుకొనినలీలం
గ్రాలునీలమేఘుంబులును మేఘవిముక్తంబు లయి జలదసమయసిటుండు సరస
గతి ధరణిసతియురమ్మున దర్పించి నేర్పున సమర్పించుకర్పూరఖండంబులవడు
వునఁ బుడమిం బడుకరకలును గరకానుగతంబు లై 'యుసితభోగిభోగంబులచా
యను నీలమణిమాలికావిశేషంబులవిధంబున నెడపడక పడుసలిలధారలును థా
రాధరవిగళితవిమలసలిలంబులం దోఁగుచు మదజలాభిషిక్తమత్తమాతంగంబుల
సొబగున నుండుకొండలును గొండలతుదలనుండి గండశైలంబులపైఁబడి వికీర్య
మాణంబు లగుగిరినిర్ఝరంబులశీకరంబులును శీకరపరంపరలఁ జొదుగులు మదు
గులుగొనినఁ బివపివ నగుచుఁ జిదుకుచిమకు మునురొంపులును రొంపులుగ్రొ

చ్చి క్రచ్చఱ నుచ్చలితంబు లయి పఱచువఱదలును వఱదలవలన మెదలి కదలి పాఱెడియేఱులును నేఱులవెంట గఱులు త్రిప్పుచు గములు గొని క్రొన్నీటి కెదురునడచుమీనంబులును మీననయనల మెఱుంగుసొంపు పెంపు సైరింపక కంపించి తిరిగి సురిఁగి చనియెడికరణి మేఘుఁడుధ్యంబులం బొలసి మలసి నిలువక మగలి చనుక్రొమ్మెఱుంగులును మెఱుంగులతెఱంగున మగువలు పురుషులం దగిలి నిలువ రని జనుల కెఱుంగ నలువ మొఱ యిడినతెఱంగున మొర యుఁ బుములును నుబుముల కులికిపడక కికురుపొడుచుచుఁ బించెంబులు గొంచెంబులు సేయక విప్పి దెప్పరంబుగ రొప్పుచు నర్తనంబులు సేయుమయూరంబులును మయూరఘోషంబులు భీషణంబు లై చెవులు సోక ననూనంబు లైనమానంబుల నాసలుసెడి యొఁడొరులకుఁ గ్రందుపడి క్రందుకొనువిరహిజనులును జనులకు రేపు మా పని నిరూపింప రాక మాలతీకుసుమకిసరవికసనవితావసానంబు లగుదర్దినంబులును దినావసానసమయంబున మినుకు మినుకు మని మెఱయుచుం దిరుగుఖద్యోతంబులును ఖద్యోతసందర్శనంబు గోరుచు నుడుగక విడువక కురియుజడిం బడి వలిగొని వడఁకుచు నశనయత్నంబులు వర్జించి ఖర్జూరజంబూఫలభక్షణంబుల దేహసంరక్షణంబు లాచరించువనచరులును వనచరానందకారిణు లయి వారరమణులరుచి ననవరతభుజగసమేత లగుకేతకులును గేతకికదంబయూథికాకుటజ కుసుమ పరిమళమిళితంబు లగువిపినమార్గంబులును మార్గనిరోధంబు లగుచుం బెరిగి రసికంబు లై పసరుదొలంకుచు హరిన్మణికిరణపుంజంబులభంగి రంజిల్లి తొంగలించుచు జొంపంబులు గొనినకసవులును గసవులు మెసవి మిసమిసం దనువులు మెఱివ వలుఁదపొదుఁగులబరువునం గదలక నిలిచి నెమ్మరమర నిడుఛేనువులును గలిగి ధేనువ్రజంబు నైవడిఁ బయగికణమనోహరంబై హారకిరంబుభంగిఁ బరిపూర్ణసారంగభాసురంబై సురగిరిచెలువున హరిశరాసనవిభీషణంబై విభీషణహృదయంబుపోలికం బ్రకటితహరిశబ్దవైభవం బై భవపూజనంబుచందంబున నింద్రగోపాదివిభవ జనకం బై జనకయాగంబుభాతి సీతాప్రకరణాలంకృతం బై కృతయుగంబుసొంపున బహువర్షంబు నై వర్షాగమంబు చెలు వొందె నప్పుడు. 756

క. వాడక వ్రాలక తెవుళులఁ గూడకి తగ నల్ల గెఱలుగొని నవకము లై
చూడఁగ భద్రము లగుచును, వీడెఁ సస్యంబు లిడుమ వీడెం బ్రజకున్. 757

క. జీవనము సాలఁ గలిగియుఁ, గావరమున మిట్టిపడనిభునుని క్రియ నదీ
జీవనములు సొర జలనిధి, ప్రావృట్కాలమున డిందుపడి యుండె నృపా. 758

శా. ఆవర్షాగమమందు గోపుల నరణ్యాంతంబుబఱ మేపుచుఁ
గోవిందుండు ప్రలంబవైరియుతుఁ డై గోపాలవర్గంబుతోఁ
బ్రావీణ్యంబునఁ గందమూలఫలముల్ భక్షించుచుఁ మంజుల

గ్రావాగ్రంబులఁ బ్రీతిఁ జల్లి గుడిచెం గాసారతీరంబులన్. 759

వ. ఆసమయంబున. 760

పీ. విశ్వమోహన మైనవేణునినాదంబు సరసగంభీరగర్జనము గాఁగ
ఋహనీయనిర్మలచుందహాసద్యుతి లలితసౌదామనీలతిక గాఁగఁ
దలచుట్టు బాగుగఁ దనరుపించపుఁదండ శైలభేదనశరాసనము గాఁగఁ
గరుణాకటాక్షవీక్షణసుధావర్షంబు సలిలధారాప్రవర్షంబు గాఁగఁ

తే. జాడ నేతెంచుగోపాలజనమునీంద్ర, చాతకంబులదురవస్థ సక్కఁజేసి
కృష్ణమేఘుంబు బహుతరకీర్తినొప్పె, విమలబృందావనాకాశవీథియందు. 761

క. గోవులవృషవత్సంబుల, వావిరిఁ బూజించి పిదప వర్షాకాల
శ్రీనివసితను బూజించెను, శ్రీవల్లభుఁ డయ్యు గోపశేఖరుఁ డధిపా. 762

వ. ఇట్లు కృష్ణుండు విహితవిహారంబుల వర్షాకాలంబు వుచ్చె నంత 763

శరదృతువర్ణనము

క. జొంపములు గొనియెడు వనములు, రొంపు లిగిరె నెమిలిగములరొదలుడిగె నదుల్
పెంపులకుఁ బొసె నుజ్జుముల, శంపలసంపదలు మానె శాదవేళన్. 764

వ. మఱియు జీవనంబులు విడిచి విమలజ్ఞానవశంబున ముక్తు లగుపురుషరత్నంబుల చెన్నున నన్ను వదలి మిన్ను విడిచి వాయువశంబులై వెల్లివిరిసి చనుమేఘుంబులును మేఘపటలరహితంబును గలశరభవమునిసహితంబును నై విజ్ఞానదీపవిలసితంబగు యోగిహృదయంబుచందంబున శుభ్రం బయినయభ్రంబును నభ్రంబున నీలదుకూలవితాన సంయుక్తముక్తాఫలంబులవడువున నెగడునుడుగణంబులును నుడుగణమయూఖంబు క్రొవ్వు లువ్వెత్తుగొని నివ్వటిల్లుచు బ్రహ్మాండకరండ కర్పూరఖండాయమానంబు లగుచంద్రకిరణంబులును జంద్రకిరణసంస్పర్శవంబున సగర్భంబులై భూమికి దుర్భరంబు లగుచు నిండి పండి హాలికకరనిశితలవిత్ర ధారాసంరంభంబుఁ దలంచి తల్లడిల్లి వెలువెలుకం బొయిచుఁ దల్లి యగువిశ్వంభరకు మునుకొని ప్రణతంబులై వడంకుచు నెయ్యుఁగ మొఱ యిడుచున్న పెంపున సంపన్నంబు లయినయొన్నులవ్రేగున వ్రాలి గాలిం దూలుచు మర్మరధ్వనులసారస్యంబు లగుకలమాదిసస్యంబులును నస్యకమంజరీపుంజంబులఁ గొంచక చంచువులఁ ద్రుంచి కబళించి పిల్లపెంటితండంబులం బూడి కడుపులు నిండ మెక్కి విక్కవిరిసి చొక్కుచుఁ ద్రిక్కలు గొని మహోత్తుంగ సమంచితమంచ ప్రదేశంబు లెక్కి సంచరించుచు వెన్నులకాపలి యున్నయన్నులకెమ్మోవులు బింబఫలంబు లని కఱచి తత్కరాస్ఫాలనంబుల నులికిపడి యొగసి చనుశుకనికరంబులకలకలంబులును గలహంసకోకసారసకోలాహలమండితంబులై నిండిన నిర్మలజలంబులు గలజలాశయంబులును జలాశయంబులజలంబు లనుదినంబు నిగుర గృహాంబుల బ్రదుకుదినంబులు సనుట యొయ్యొగని మనుజాలగమనీకం దిగుగుజల

చరంబులును జలచరహృదయంబుల బెదరు గదుర డొంకి యింకిననదులును నదులందుఁ గర్పూరమండపంబుల తెఱంగునమణికట్టినుంబులమాడ్కినిపాధసో పానమార్గంబులజాడను విలోకితంబు లగునూతనసైకతంబులును సైకతప్రదేశం బుల నుదయవేళల నిత్యకర్మానుష్ఠాననిరతు లగుమునులును మునికన్యకాకరకలశ సలిలాభిషిక్తమూలంబు లగుతపోవనబాలరసాలసాలంబులును సాలవిటపివా సంతికాకుంజపుంజంబులతఱచున నిముడుకొని దినకరకిరణంబులకుం గరువలికిం జొర వెరవుపడనివనమ్ములును వనమ్ములం దరులకొనల నాకలములు నేకలము లై మెసంగి మసరుకవిసి క్రొవ్వి కొమ్ముకొనల సూటి నేటిదరులు త్రవ్వి చిమ్మి కుమ్మి కోరాడెడివనగజంబులును గజకుంభకనకకుంభరుచిరకుచభారభీరుమధ్య సమంచిత లగుచెంచితలును జెంచితలక్రూరమ్ము లగువాలమ్ములసారమ్ములు సెడి ఖేదమ్మునఁ బాదమ్ములు దొర్లుపడఁ బెనుగాతమ్ముఁ బడువరాహపుండరీకం బులును బుండరీకకుముదకురంటకాదికుసుమమకరందంబులు గ్రోలి తేలి సోలి వాలి మహాహంకృతుల ఝుంకృతులు సేయు తేటికదుపులును గదుపులం గల యక యెడ గలిగి మదమున నదనుపద నెఱింగి వదనమార్గణప్రేరితఁబు లై పెంటితుటుముల వెంటంజని యొండొంటి గెంటించుచుఁ దగుల నెక్కి గర్భం బులు నెఱ్ఱలుపుమృగవృషభరాజంబులును గలిగి రాజరాజగృహంబుపగిది విలసితకుందపద్మసౌభాగ్యం బై భాగ్యహీనుకర్ణరేఖ గతి నశ్రుతనీలకంఠ శబ్దం బై శబ్దశాస్త్రవేదిహృదయంబుబాగున విశ్వప్రకాశాభిరామం బై రామసంగ్రామంబుకైవడి బాణాసనాలంకృతం బై కృతాంతహృదయంబు కరణి నపంకం బై పంకజాసను గేహంబుసొంపున రాజహంసనిరాజమానం బై మానధనునిచరిత్రంబుసొబగున నకల్మషజీవనంబై వననిధిపొలుపున సమ్మిళిత భూభృద్వాహినీసంకులం బై కులవధూరత్నంబుచెలువున నదృష్టపయోధరం బై ధరణికిం దొడ వగుచు శరత్కాలంబు వచ్చె నంత. 765

శ. వాజులనీరాజనములు, రాజులజయగమనములును రాజితఛత్ర
పూజలు దేవోత్సవములు, రాజిల్లెను జగతియందు రాజకులేంద్రా. 766

క. చేగ గలచెఱకువింటను, బాగుగ నీలోత్పలంబు బాణంబుగ సం
యోగంబు సేసి మదనుఁడు, వేగంబున విరహిజనుల వేఁటాడె నొగిన్. 767

వ. ఇట్లు భాసురంబు లయినశరదాగమంబుల గోవిందుఁడు గోబృందసమేతుం డై
బృందావనంబునఁ బసులఁ బోషింప మేపుచు. 768

సీ. కర్ణావతంసితకర్ణికారప్రభ గండభాగద్యుతిఁ గడలుకొలుపఁ
భువనమోహన మైనభ్రూవిలాసంబుతో వామభాగానతవదన మొప్ప
నవసవ్యకరమృదులాంగుళిచాతురి షడ్జధ్వనికి మర్మసరణిఁ జూప
డాకాలిమీఁద నడ్డము సాఁచి నిల్పిన పదనఖద్యుతి భూమిఁ బ్రబ్బిపొనఁగ

తే. మాలికాపింఛముఁగంఠదామమును మెఱయ, విలసిత గ్రామముఁగ నొక్కవేణువందు
బ్రహ్మగాంధర్వగీతంబు పరఁగజేసెఁ, జతురనటమూర్తి గోపాలచక్రవర్తి 769

వ. ఇట్లు హరి వేణునాదంబు పూరించిన మూరవికారహేతువగుతద్ధితం బాలించి సిగ్గులు సాలింప మక్కువలు సెక్కులొత్త గోపిక లోపికలు లేక తమతమ పొత్తుకత్తెలుం దారును దత్తఱంబునఁ బదుగురు నేగురుఁ దుటుములు గట్టి జిలిబిలిమచ్చటలకుం జొచ్చి తమలోన. 770

మ. శ్రవణోదంచితకర్ణికారకముతో స్వర్ణాభచేలంబుతో
నవతంసాయితకేకిపింఛకముతో నంభోజదామంబుతో
స్వవశుం డై మధురాధరామృతముచే పంశంబుఁ బూరించుచు
న్నువిదా మాధవుఁ డాలవెంట వనమం దొప్పారెడిం జూచితే. 771

శా. రావే సుందరి యేమె బోటి వినవే రాజీవనేత్రుండు బృం
దావీథిం దగ వేణు ఫూఁదుచు లసత్సవ్యానతాస్యంబుతో
భ్రూవిన్యాసము లంగుళీక్రమములుం బొల్పార షడ్జంబు గాఁ
గాంవించెఁ నటుభంగి బ్రహ్మ మగుతద్గాంధర్వసంగీతమున్. 772

క. తలఁకెను గొబ్బునఁ జిత్తము, నలినాక్షునిమధురవేణునాదము నావీ
నులు సోఁకినంతమాత్రన, చెలియా యిఁక నేటివెఱపు చింతింపఁగదే 773

క. నాతోడ వెఱవ వలదే, నాతోడనె కొనుచుఁ బోయి నలినదళాక్షున్
నీతోడుతఁ బలికించెద, నీతోడిజనంబు మెచ్చ నీతోడు సుమీ. 774

వ. అని పెక్కుభంగుల నోర్తోర్తు నుద్దేశించి పలుకుచు గోపసుందరులు బృందావనంబునకు గోవిందుని కెదురు చని పరమానందంబున నతనిం దదుపనంబులఁ బ్రతిపదంబును నాలింగనంబు సేసినవార లగుచు రామకృష్ణుల నుద్దేశించి. 775

మ. నవగోష్ఠానకరంగమండుఁ బరమానందంబుతోఁ జూతప
ల్లవనీలోత్పలపింఛపద్మదళమాలావస్త్రసంపన్ను లై
కవ యై వేణువు లూఁదుచుఁ బహునటాకారంబులం గేళితాం
డవముల్ సేసెద రీకుమారకులు వేడ్కం గామినుల్ గంటిరే. 776

క. ఓచెలువలార వినుఁడీ, వాచాశతకంబు లేలవర్ణింపంగా
లోచనములకలిమికి ఫల, మీ చెలువురఁ జూడఁ గలుగు టింతియ సుఁడీ. 777

వ. అని పలికి రందుఁ గొందఱు గోవిందు నుద్దేశించి. 778

మ. ఒనరఁ బ్రేతల కించుకేని నట లే కుండంగ గోపాలకృ
ష్ణునికెమ్మోవిసుధారసంబు గొనుచుం జోద్యంబుగా మ్రోయుచుం
దనపర్వంబులు నేత్రపర్వములుగా దర్పించెఁ బూర్వంబునఁ
వనితా యెట్టితపంబు సేసెనొకొ యీవంశంబు వంశంబులోన్. 779

మ. ముదితా యేతటినీపయఃకణములఁ ముఁ వేణు విం తయ్యె నా

నది సత్పుత్రునిఁ గన్నతల్లిపగిదిఁ నందంబుతోఁ నేఁడు స
మ్మన హంసధ్వనిపాటగా వికచపద్మశ్రేణిరోమాంచ మై
యొదవం దుంగతరంగహస్తనటనోద్యోగంబు గావింపదే. 780

క. నలినోదరుభక్తునిఁ గని, కులజుఁను నందాశ్రుజలము గురియుపగిది మ్రాఁ
కులు పూఁదేనియ లొలికెడు, నలినాతునిచేతివంశనాళముమ్రోఁతన్. 781

శా. నామోసంబున కెద్ది మేర వినవే నాపూర్వజన్మంబుల
లేమా నోములు నోఁచుచో నకట కాళిందీతటిన్ వేణు వై
భూమిం బుట్టెద నంచుఁ గోరఁ దగదే బోధిల్లి య ట్లైన నీ
చామం దిప్పుడు మాధవాధరసుధాపానంబు గల్గుం గదే. 782

క. కాళిందీకూలంబున, నాళీ యీనందతనయునధరామృతమున్
గ్రోలెడివేణువ నగునో, మేలాగున నోఁచవచ్చు నెఱిఁగింపఁ గదే. 783

క. వనితా కృష్ణుఁడు నల్లని, ఘన మనియున్ వేణురవము గర్జన మనియున్
మనమునఁ దలంచి రొప్పుచు, ననవరతము నెమిలితుటుము లాడెడిఁ గంటే. 784

క. గిరిచరమిథునము లోలిం, బరికింపఁగఁ గృష్ణపాదపద్మాంకిత మై
సురరాజునగరికంటెను, ధరణీ బృందావనంబు ధన్యము నొప్పెన్. 785

మ. అరుణేంద్రాంగన లాకసంబున విమానారూఢ లై పోవుచుం
గమలాక్షుఁ శుభమూర్తిఁ గాంచి మురళీగానంబు లం దంద క
ర్ణములఁ నిల్పుచు మేఖలల్ వదలఁగా నాథాంకమధ్యంబులం
భ్రమదా భ్రాలిఁ చూచితే వివశ లై పంచాశుగభ్రాంత లై. 786

ఉ. కానల నుండుచుఁ సరసగానవివేకవిహీనజాతు లై
వీనుల నేఁడు కృష్ణముఖవేణురవామృతధార సోఁకినఁ
మేనులు మేఁతలఁ మఱచి మెత్తనిమూఁడిఁ మృగీమృగావళుల్
మానిని చూడ వమ్మ బహుమానము నేఁ గృతార్థచిత్తలై. 787

ఉ. తల్లులచన్నుఁబాలు మును ద్రావుతఱిఁ దమకర్ణవీథులఁ
వల్లభ మైనమాధవునివంశరవామృతధారసొచ్చినం
ద్రుళ్లక పాలు రాఁ దిఁక దూఁటక మానక కృష్ణుమీఁద దృ
గ్వల్లులు సేర్చి నిల్చె నదె వత్సము లంగనలార కంటిరే. 788

మ. మమతఁ మోములు మీఁది కెత్తుకొని, గోమంథంబు సాలించి హృ
త్కమలాగ్రంబులఁ గృష్ణు నిల్పి మురళీగానామృతశ్రేణిక
ర్ణములం గ్రోలుచు మేఁతమాని గళితానందాశ్రు లై చిత్రితో
పము లై గోవులు సూచు చున్న వడిగోఁ బద్మాక్షీ వీక్షించితే. 789

మ. జగతీజంబులశాఖ లెక్కి మురళీశబ్దామృతస్యందముఁ

మిగుల్ఁ బీనులఁ ద్రావి వ్రేఁగువడి నెమ్మిం గృష్ణుఁ డాపంబు చి
త్తగ మై యుండఁగ నడ్డపెట్టు క్రియ నేత్రంబుల్ దగ్ఁ మూసి యా
ఖగముల్ సొక్కెడిఁ జూచితే మునిజనాకారంబులం గామినీ.

మ. క్రమ మొప్పఁ నదు లెల్ల వంశరవ మాకర్ణించి సంజాతమో
హములఁ మన్మథసాయకక్షతవిశాలావర్తలై హంసవా
క్యములం జీరి తరంగహస్తముల నాకర్షించి పద్మోపహా
రములం గృష్ణపదార్చనంబు సలిపెఁ రామా విలోకించి తే. 791

ఆ. వనిత నేఁడు కృష్ణువంశనినాదంబు, విని పయోధరంబు విరులు గురిసి
తనశరీర మెల్ల ధవళాతపత్రంబుఁ, జేసి మింట నీడఁ జేసెఁ గంటె. 792

క. మంచిఫలంబులు హరిచే, నించిక రాలంబనముల నెగడుచు నిదె స్త్రీ
డించెద రంగన చూతము, చెంచితలం బించపత్ర చేలాంచితలన్. 793

క. ఉల్లసితకుచభరంబుల, నల్లాడెడినడుముతోడ నలరులదండల్
భిల్లి యొకతె హరి కిచ్చెను, హల్లోహలకలిత యగుచు నంగన కంటే. 794

క. గిరు లెల్ల జగము లయ్యెం, దరు లెల్లను బల్లవించె ధరణిగగనభూ
చరు లెల్లను జొక్కిరి హరి, మురళీరవామృతము సోఁక ముద్దియ కంటే. 795

మ. బలకృష్ణాంఘ్రిసరోజసంగమముచే భాసిల్లుచుఁ ధన్య మై
ఫలపుష్పంబులఁ గానికల్ గురిసి సంభావించి మి న్నందుచుఁ
జలఘూసంబుల గోవులం దనిపి చంచదూర్ధ్వజరోమాంచ మై
వెలసెం జూడఁ గ దమ్మ యీగిరి పురోవీథిఁ సరోజాననా. 796

వ. అని యిట్లు బృందావనవిహారి యైనగోవిందుని సందర్శించి పంచబాణభల్లభగ్న
హృదయ లయి వల్లనకాంత లేకాంతంబులఁ జింతించుచుఁ దత్పరతంత్ర లయి
యుండి రంత. 797

➖ హేమంతఋతువర్ణనము ➖

క. శ్యామంతికాస్రగంచిత, సీమంతవతీకుచోష్ణజితశీతభయ
శ్రీమంతం బయి గొబ్బున, హేమంతము చోఁచె మదనుఁ డేఁచె విరహులన్.

క. ఉత్తరపుగాలి విసరె వి, యత్తలమునఁ దుహినకిరణుఁ డహితుం డయ్యెం
బొత్తు జరిగె మిథునములకు, నెత్తమ్ములు దఱిఁగె హిమము నెలకొనియెన్ నృపా.

క. అహములు సన్నము లయ్యెను, దహనము హిత మయ్యె దీర్ఘదశ లయ్యెనిశల్
బహుశీతోపేతం బయి, యహహా యని వడఁకె లోక మూర్వీనాథా. 800

క. అన్నులచన్నులవండ వి, పన్నులు గా కెల్లవారు బ్రతికిరి గాకీ
చన్నులు మీఱిన వలి నా, పన్నులు గా కుండఁ దరమె బ్రహ్మాదులకున్. 801

ఆ. పొడుపుఁగొండమీఁదఁ బొడుచుట మొదలుగాఁ, బడమటిపెట్టియనుఁడుపశ్చిమాద్రి
మఱుఁగుఁజొచ్చెఁగాక నుసలినఁ జలిచేతఁ, జిక్కెఁజిక్కె ననఁగ జిక్కకున్నె.

క. చెంగల్వావిరులగంధము, మంగళముగఁ గ్రోలు చున్నమధుపము లొప్పె
న్నంగజవహ్నులపై ను,ప్పొంగి విజృంభించుపొగలపోలిక నధిపా. 803

ఆ. శంభుకంట నొకటి జలరాశి నొక్కటి, మఱియు నొకటి మనుజమందిరముల
నొదిఁగెఁ గాక మెఱసి యున్నమూఁడగ్నులు, చలికి నులికి భక్తి సలుప కున్నె.

శా. ఈ హేమంతము రాకఁ జూచి రమణీ హేలాపరీరంభస
త్సాహాయ్యంబునఁ గాని దీని గెలువ శక్యంబు గా దంచుఁ దా
రూహాపోహవిధిం ద్రిమూర్తులు సతీయుక్తాంగు లైనారు గా
కోహో వార ఱదేమి సంతతవధూయోగంబు రాఁ గందురే. 805

క. ఈ హేమంతము రాకకు, శ్రీహరి యొక్కింత వడఁకి చింతింపంగా
నోహో వెఱవకు మని తా, మాహారికిని శ్రీకుచంబు లభయం బిచ్చెన్. 806

వ. ఇట్లు నితాంతం బగు హేమంతంబున మొదలినెలతొలిదినంబునందు నందుని
మందం గలగోపకుమారికలు రేపకడ లేచి చని కాళిందీజలంబులం దోఁగి జలతీ
రంబున నిసుమునం గాత్యాయనీరూపంబుఁ జేసి సురభీకుసుమగంధంబు లిడి
ధూపదీపంబు లిచ్చి బహువిధోపహారంబులు సమర్పించి. 807

క. ఓకాత్యాయని భగవతి, నీకున్ మ్రొక్కెదము నేము నే డనుకంపన్
మా కిందఱికును వైళమ, శ్రీకృష్ణుఁడు మగఁడు గాఁగఁ జేయుము తల్లీ. 808

క. ఓతల్లి మాకుఁ గృష్ణుఁడు, చేతోవిభుఁ డైననాఁడు చెలువల మెల్లన్
నేతివసంతము లాడుచు, జాతర సేసెదము భక్తిచాతురితోడన్. 809

వ. అని సమ్మఱించి హవిష్యంబులు గుడుచుచు నివ్విధంబున మాసవ్రతంబు సలి
పి రం దొక్కనాఁడు. 810

గోపికావస్త్రాపహరణము

మ. రమణుల్ ప్రొద్దున మేలుకాంచి సఖులఁ రం డంచు నాత్మీయనా
మములం జీర కుచద్వయాభరములఁ మధ్యంబు లల్లాడఁగాఁ
బ్రసుదోద్దామగజేంద్రయాన లగుచుం బద్మాక్షునిం బాడుచున్
యమునాతీరముఁ జేరఁ బోయిరి గృహీతాన్యోన్యహస్తాబ్జ లై. 811

వ. ఇట్లానదీతీరంబు సేరం జని గజగమనలు విజనస్థలంబున వలువలు విడిచి యిడి
మది శంక లేక యకలంకలై క్రుంకు లిడఁ జలంబుల జలంబులు సొచ్చి. 812

క. వారిజలోచనుఁ బాడుచు, వారిజలోచనలు వారివారికి వేడ్కన్
వారివిహారము సలిపిరి,వారివిహారములు జగతివారికిఁ గలవే 813

వ. ఆసమయంబున. 814

క. తోయజనయనలు యమునా, తోయములం దుండు నెక్కిఁగి దూరగుఁడయ్యెం
దోయజనయనుఁడు హరి తన, తోయముగోపకులు దానుఁ దోఁతెంచె నృపా.

తరలము. కదలకుం డని తోడివారలఁ గన్నుసన్నల నిల్పుచుం

బదము లొయ్యన నేలఁ బెట్టుచుఁ బద్మనేత్రుఁడు మాని యై
పొదలమాటున నల్లనల్లన పొంచి పొంచి నతాంగుఁ డై
యదసు గోరుచు డాసి ప్రేతలయంబరంబులు దొంగిలెన్. 816

వ. ఇట్లు దొంగిలి. 817

శా. ఉద్యద్దంధగజేంద్రగౌరవముతో మోహాంబరంబుల్ విభుం
డాద్యం డర్భకుభంగి నర్భకులతో హాసార్థి యై కొంచుఁ ద
న్నద్యంభఃకణశీతవాతజనితానందంబుతో నెక్కెఁ దా
సద్యోముక్తదురంతపాదపజసుస్సంతాపముం నీపమున్. 818

వ. అప్పు డయ్యింతు లిట్లనిరి. 819

క. మామానలువలు ముట్టకు, మామా కొనిపోకు పోకు మున్నింపు తగఁ
మామాన మేల కొనియెదు, మామానసహారణ మేల మానుము కృష్ణా. 820

సీ. బహుజీవనముతోడ భాసిల్లి యుండుటో గోత్రంబు నిల్పుటో కూర్మితోడ
మహి నుద్ధరించుటో మనుజసింహంబ వై ప్రజలఁ గాచుటో కాక బలిఁ దెరల్చి
పిన్న వై యుండియుఁ బెంపు వహించుటో రాజుల గెల్చుటో రణములందు
గురునాజ్ఞ సేయుటో గుణనిధి వై బలప్రఖ్యాతిఁ జూపుటో భద్రలీల

ఆ. బుధులు మెచ్చభువిఁ బ్రబుద్ధత మెఱియుటో, కల్మితనముసేయ ఘనత గలదె
వావి లేదు వారువారు నావా రను, నెఱుక వలదె వలువ లిమ్ము కృష్ణ. 821

క. కొంటివి మాహృదయంబులు, గొంటివి యానంబు లజ్జఁ గొంటివి వలువల్
గొంటి వికఁ నెట్లు నేసెదొ, కొంటెపు గద నిన్ను నెఱిఁగికొంటిమి కృష్ణా. 822

సీ. రాజసంబున నీవు రంజిల్లు నెఱుఁగమే చెలరేఁగి వింతలు నేయు చుండ
సత్త్వసంపద గల్గి జరగుటఁ దలఁపమే సిరి గల్గి యన్యులఁ జెనకు చుండ
గురుతరశక్తియుక్తుఁడ వౌట యెఱుఁగమే తామసంబున నెగ్గు దలఁచు చుండ
నొకభంగితో నుండకుంటఁ జింతింపమే మాయావి యై మాఱుమలయు చుండ

ఆ. నేమిజాడవాఁడ వేపాటి గలవాఁడ, వేగుణంబు నెఱుఁగ వెల్లయెడల
నొడిగి యుండ నేర వోరంతప్రొద్దును, బటము లీఁగదయ్య పద్మనయన. 823

క. రాజుల నెఱుఁగవు బలిమిని, రాజిల్లెడుచీక లీవు రమణుల మింకన్
రాజున నెఱిఁగించెద మో, రాజీవదళాక్ష నీవు రాజవె ధరకున్. 824

వ. అని పలికినకన్నియలపలుకు లాలించి మందహాససుందరవదనారవిందుఁ డై గో
పాలబాలకులకరంబులం గరంబులు వ్రేసి యమ్ముద్దియల నుద్దేశించి నెఱివాది
చతురుం డిట్లనియె. 825

శా. రామల్ రాజులతోడ నీపనికి నారంభింతురే మీ క్రియన్
మోమో టేమియు లేక దూలెదరు మీమోసంబు చింతింప రం
భోమధ్యంబున నుండి వెల్వడి వెసం బూర్ణేందుబింబాననల్

మీమీచీరలు వచ్చి పుచ్చుకొనుఁడా మీ కిచ్చెదం జెచ్చెరన్. 826

వ. అనిన నమ్మానవతు లొండొరుల మొగంబులు సూచి నగుచు మర్మంబులు నాఁటు నమ్మాటలకు మగుడం బలుకి సిగ్గు వడుచు నగ్గలం బయినచలిని వలిగొని కంత ప్రమాణజలంబులం దుండి డోలాయమానమానస లై యిట్లనిరి. 827

క. మావలున లాగడంబున, నీ వేటికిఁ బుచ్చుకొంటి నీ వల్వుఁడవే
నీవెఱుఁగని దే మున్నది, నీ విందఱిలోన ధర్మనిరతుఁడవు గదే. 828

శా. ఇంతుల్ తోయము లాడు చుండ మగవా రేతెంతురే వచ్చిరా
యింతల్ సేయుదురే కృపారహితు లై యేలోకమం దైన నీ
వింతల్ నీతలఁ బుట్టఁ గాక మఱి యేవీ కృష్ణ యోచెల్ల నీ
చెంతఁ దాసుల మై చరించెదము మాచేలంబు లిప్పింపవే. 829

క. వచ్చెదను నీవు పిలిచిన, నిచ్చెద మే మైనఁగాని యొటఁ జొరు మనినం
జొచ్చెదము నేఁడు వస్త్రము, లిచ్చి మముం గరుణతోడ నేలుము కృష్ణా. 830

వ. అనిన దరహసితవదనుం డై హరి యి ట్లనియె. 831

క. ఏతరుణుఁడు మగఁ డౌటకు, మీతపములు సెప్పుఁ డింక మీయానలు సుం
డీ తప్పిన నీకూరిమి, మీతలలనె పుట్టి నోటు మేదిని లేదే! 832

క. ఎవ్వానిఁ గని మోహించితి, రెవ్వఁడు మీమానధనము లెల్ల హరించెఁ
నివ్వటిలె మీకుఁ గూరిమి, యెవ్వానిపైఁ బలుక రాదె యే నన్యుఁడనే. 833

వ. అనిన విని సుందరు లనోన్యసందర్శనంబులు నేయుచు హృదయారవిందంబు లంకుఁ గందర్పుండు సుదడింప నగుచు నిరు త్తర లయి యున్న లోకో త్తరుం డి ట్లనియె. 834

క. నాయింటికి దాసుల రై, నాయాజ్ఞ వహించి మీరు నడచెద రేనిఁ
మీయంబరంబు లిచ్చెదఁ, దోయంబులు వెడలి రండు తొయ్యలులారా. 835

వ. అనిన విని హరిమధ్యలు చలికి వెఱచి సలిలమధ్యంబున నిలువ నోపక. 836

క. కొందఱు వెడలుద మందురు, కొందఱు వెడలుటయు సిగ్గుఁ గొను గోవిందుం
డందురు కొందఱు దమలోఁ, గొందలమందుదురు వడఁకు గొని మనుజేంద్రా.

వ. మఱియు నెట్టకేలకుఁ జి త్తంబులు గట్టిపఱచుకొని తనుమధ్యలు తోయమధ్యం బు వెలువడి. 838

క. చంచత్పల్లవకోమల, కాంచననవరత్న ఘటితకంకణరుచిరో
దంచితకరసంఛాదిత, పంచాయుధగేహ లగుచుఁ బడఁతులు వరుసన్. 839

వ. చని ప్రౌఢ లై నసుందరుల ముందట నిడుకొని మందగమనలు మందహాసంబు తోడ నెదుర నిలిచిన నరవిందనయనుం డి ట్లనియె. 840

సీ. శృంగారవతులార సి గ్గేల మిముఁ గూడి పిన్ననాఁటను గోలెఁ బెరిఁగినాఁడ
నెఱుఁగనే మీలోన నెప్పుడు నున్నాఁడ నేను జూడనిమర్మ మెద్ది గలదు

వ్రతనిష్ఠ లై యుండి వలువలు గట్టక నీరు సొత్తురె మీరు నియతి దప్పి
కాత్యాయనీదేవిఁ గల్ల సేయుట గాక యీరీతి నోఁచువా రెందుఁ గలరు
ఆ. వ్రతఫలంబు మీరు వలచినఁ జక్కగ, నింతు లెల్లఁ జేతు లెత్తి మ్రొక్కి
చేరి పుచ్చుకొనుఁడు చీరలు సిగ్గు వో, నాడ నేల యొగ్గు లాడనేల. 841
వ. అనిన విని మానవతులు దమలోన. 842
మ. వ్రతముల్ సేయుచు నొక్క మా టయిన నెవ్వానిన్ విచారించినన్
వ్రతభంగంబులు మాను నట్టిపరదున్ వామాక్షు లీక్షించియున్
గతచేలాప్లవనంబు నేఁడు వ్రతభంగం బుచు శంకించి ఫా
లతటన్యస్తకరాబ్జు లై సరసలీలన్ మ్రొక్కి రట్లందఱున్. 843
క. బాలలకు హస్తకలిత, ఫాలలకు నితాంతశీతపవనాగమనా
లోలలకు నంబరములు గృ,పాలుఁడు హరి యిచ్చె భక్తపాలకుఁ డగుటన్. 844
ఆ. చీర లపహరించి సిగ్గులు విడిపించి, పరిహసించి యైనఁ బరఁగ మనకు
ఘనుఁడు నోములొసఁగఁ గాకుండ మ్రొక్కించె, ననుచుహరినుతించి రబలలెల్ల.
క. ఉల్లములు నొవ్వ నాడినఁ, గల్లలు సేసినను నగినఁ గలఁచిన నైనన్
వల్లభులు సేయుకృత్యము, వల్లభలకు నెగ్గు గాదు వల్లభ మధిపా. 846
వ. ఇట్లు హరి వలువ లిచ్చినం గట్టుకొని సతు లతనియందు బద్ధానురాగ లయ్యుఁ
జలింపక తెప్ప లిడక తప్పక చూడ నాప్రోడ యెఱింగి చేరి వారి కిట్లనియె.
సీ. లక్షణవతులార లజ్జించి చెప్పరు గాని మీమర్మముల్ గానఁ బడియె
ననుగొల్వఁ జింతించినారు నాచేతను సత్యంబు మీనోము సఫల మగును
గామితార్థంబులకలిమిఁ జెప్పఁగ నేల ననుఁ గొల్వ ముక్తికి నడవ వచ్చుఁ
గడమ కూడఁగ నంబికాదేవి నోఁచంగ నటమీఁద రాత్రులయందు మీకు
ఆ. నన్నుఁ బొందఁ గల్గు నమ్మి పొం డని హరి, వల్క- నింతు లెల్లభ్రాంతిఁ జనిరి
తపముపండెననుచుఁ దత్ప దాంభోజముల్, మానసించుకొనుచు మందకడకు.

మునిభార్య లన్నముఁ దీసికొని వచ్చి శ్రీకృష్ణుని నారగింపఁ జేయుట

వ. ఇట్లు గోపకన్యకలందుఁ బ్రసన్నుం డై గోవిందుండు బృదావనంబు దాఁటి దూ
రంబున ధేనువుల మేపు చుండఁ జండకిరణునియెండఁ బడి దండిచెడి తరులదండ
నండగొనుచు నాతపత్రాకారంబులై నీడలు సేయు చున్నవృక్షంబుల నీక్షించి
కృష్ణబలశ్రీదామదేవప్రశిష్టవిశాలార్జునప్రముఖులకుం డక్కినగోపకు లి ట్లనిరి.
మ. అపకారంబులు సేయ మెవ్వరికి నేకాంతంబులం దుండు నా
తపశీతానిలవర్ష వారణము లై త్వగ్గంధనిర్యాసభ
స్మపలాశాగ్రమరందమూలకుసుమచ్ఛాయాఫలశ్రేణిచే
నుపకారంబులు సేయు నర్థులకు నీయుర్వీజముల్ గంటిరే. 850
వ. అని చిగురాకు పువ్వు గాయ వండు తండంబులవేఁగున వీఁగినతరువులనడిమి

తెరువునం బసుల దాఁటుల దాటించి యమునకుం జని వెడఁదమడుఁగుల మె
ల్లనచల్లనినీరు ద్రావించి తత్సమీపంబున మేపుచు వల్లవులెల్ల మూఁకలుగొని
యాఁకలిగొంటి మని విన్నవించినఁ దనకు భక్తురాం డ్రగువిప్రభార్యలవలనం
బ్రసన్నుఁడై వారలం జూచి రామసహితుం డైనహరి యిట్లనియె. 851

సీ. వల్లవులార యీవనమునవిప్రులు బ్రహ్మవాదులు దేవభవనమునకు
నరుగుట కాంగిరిసాహ్వాయసత్రంబు సలుపుచు నున్నారు సనుఁడు మీరు
మీనామములు సెప్పి మైత్రితో నడిగిన నన్నంబు వెట్టెద రనుచుఁ బలుక
వారలు చని విప్రవరుల కెల్లను మ్రొక్కి పసుల మేపుచు బలభద్రకృష్ణు
తే. లలసి పుత్తెంచి రిట మమ్ము నన్న మడుగ, ధర్మవిదులార యర్థిప్రదాతలార
పెట్టుఁ డన్నంబు శ్రాంతులఁ బిలిచి తెచ్చి, పెట్టుదురుగాదె మిముబోఁటిపెద్దలెల్ల.

క. ఘనదీక్షితునకు నైనం, జనుఁ గుడువఁగఁ బశువధంబు సౌత్రామణియుం
జనినవెనుక దోషములే, దనఘాత్మకులార పెట్టుఁ డన్నము మాకున్. 853

వ. అని గోపకులు పలికిన. 854

మ. క్రతువుల్ మంత్రముఁ దంత్రముల్ ధనములుం గాలంబు దేశంబు దే
వతయుల్ ధర్మము నన్యముల్ దలఁప నెవ్వాఁ డట్టిసర్వేశ్వరుల్
మతి మోహింపక గోపబాలుఁ డనుచుల్ మందసితిం జూచి దు
ర్మతు లై యన్నము లేదు లే దనిరి సమ్మానక్రియాశూన్యులై. 855

వ. అంత గోపకులు నిరాశు లై వచ్చి యెఱిఁగించిన హరి లౌకికానుసారి యగుచు
మీ రయ్యార్యల నడుగక వారిభార్యలకు మారాకఁ జెప్పుం డన్నంబు వెట్టెద
రని పంచిన వారలు సని బ్రాహ్మణసతుల దర్శించి నమస్కరించి సంపూజితులై
యిట్లనిరి. 856

క. గోవుల మేపుచు నాఁకొని, గోవిందుం డన్న మడిగికొని రం డని మ
మ్మీవేళం బుత్తెంచెను, ధీవిలసితలార రండు లెం డన్నంబుల్. 857

వ. అనిన విని గోవిందదర్శనకుతూహలలై ధరణీసురసుందరులు సంభ్రమానం
దంబులు డెందంబుల సందడింప భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానీయభేదంబు
లుం గలిగి సంస్కారసంపన్నంబు లైనయన్నంబులు కుంభంబుల నిడికొని సం
రంభంబుల సముద్రంబునకు నడచునదుల తెఱంగున. 858

క. బిడ్డలు మగలును భ్రాతలు, నడ్డము చని వల దనంగ నటు దలఁ డని మా
యొడ్డుచు జగదీశ్వరునకు, జడ్డన నన్నంబు గొనుచుఁ జని రాసుదతుల్. 859

వ. చని యమునాసమీపంబున నవపల్లవాతిరేకంబును విగతవనచరశోకంబును
నైనయశోకంబు క్రింద నిర్మలస్థలంబున. 860

సీ. ఒకచెలికానిపై నొకచేయి సాఁచి వే ఱొకచేత లీలాబ్జ మూఁచువానిఁ
గొప్పున కందనికొన్నికుంతలములు నెక్కొల నృత్యంబు సేయువానిఁ

గుఱిచచుంగులు వుచ్చి కొమ రారఁ గట్టిన పసిఁడివన్నియ గలపటమువాని
నౌఁదలఁ దిరిగి రా నలవడఁ జుట్టిన దట్టంపుఁబించెపుదండవాని
తే. రాజితోత్పలకర్ణపూరములవాని, మహితపల్లవపుష్పదామములనాని
భువనమోహాననట వేషభూతివానిఁ, గనిరి కాంతలు కన్నులకఱివు దీఱ. 861
క. కని లోచనరంధ్రంబుల, మును మిడి హరిలలితరూపమును లోఁగొని నె
మ్మనములఁ బరిరంభించిరి, తనుమధ్యలు హృదయజనితతాపము వాయన్. 862
వ. ఇవ్విధంబున. 863
క. వారితసర్వస్పృహ లై, వా రందఱుఁ దన్నుఁ జూడ వచ్చుట మదిలో
వారిజనయనుఁడు వొడగని, వారికి ని ట్లనియె నగి యవారితదృష్టిన్. 864
శా. కాంతారత్నములార మీగృహములం గల్యాణమే యేమి గా
వింతుఁ మీకిటు రండు మమ్ము నిచటఁ వీక్షింప నేతెంచినా
రెంతేవేడుకతో నెఱుంగుదును నిర్హేతుస్థితిఁ నన్ను ధీ
మంతుల్ మీక్రియఁ జేరి కందురు గదా మత్సేవలఁ సర్వమున్. 865
వ. కావున గృహస్థు లైనమీపతులు మిమ్ముం గూడి క్రతువు నిర్విఘ్నంబుగాసమా
ప్తి సేసెదరు మీరు యాగవాటంబునకుం జనుం డనిన విప్రభార్య లిట్లనిరి.
మ. తగునే మాధవ యిట్టివాఁడిపలుకుల్ ధర్మంబులే మాయెడఁ
మగలుఁ బిడ్డలు సోదరుల్ జనకులుఁ మమ్ముఁ నివారింప మ
చ్చిగ నీయంఘ్రులు సేరినార మటఁ బోఁ జేకొందురే వార లా
పగి దే మొల్లము కింకరీజనులఁ గా భావించి రక్షింపవే. 867
వ. అనిన జగదీశ్వరుండు. 868
సీ. నాసమీపమున సున్నా రంచు నలుగరు బంధులు భ్రాతలు పతులు సుతులు
మిమ్ము దేవత లైన మెత్తు రంగనలార నాదేహసంగంబు నరుల కెల్ల
సౌఖ్యానురాగసంజనకంబు గాదు ముక్తిప్రదాయకము నాకీర్తనమున
దర్శనాకర్ణనధ్యానంబునను గర్భబంధదేహంబునఁ బాసి మీరు
తే. మానసంబులు నాయందు మరగఁజేసి,నన్నుఁజేరెద రటమీఁద నమ్ముఁ డనుచుఁ
బలికి వారలు దెచ్చినభక్షణాదు, లాప్తవర్గంబుతో హరి యారగించె. 869
క. పరమేశ్వరార్పణంబు గఁ, బరజనులకు భిక్ష యిడినఁ బరమపదమునం
బరఁగెద రఁట తుది సాక్షా, త్పరమేశుఁడు భిక్ష గొన్న ఫల మెట్టిదియో. 870
వ. ఇట్లు సర్వేశ్వరుం డయినహరికి భిక్ష యిడి తమభార్య లతనినలనం గృతార్థ
లగుట యొఱింగి భూసురవరులు తమలో ని ట్లనిరి. 871
చ. కటకట మోస పోయితిమి కాంతలపాటియు బుద్ధి లేదు నే
డిట హరిఁ గానఁ బో నెఱుఁగ మేము దురాత్ముల మేము కల్మషో
ద్భటులము విష్ణుదూరగులప్రాజ్ఞత లేల తపంబు లేల య

ర్యటనము లేల శీలములు యాగములుఁ మఱి యేల కాల్పనే. 872

క. జపహోమాధ్యయనంబులుఁ, దపములు వ్రతములును లేనితరుణులు హరిస
త్కృపఁ బడసి రన్ని గలిగియుఁ, జపలతఁ బొందితిమి భక్తిసలుపమి నకటా.

క. సురగురులగు యోగీంద్రుల, నరుదుగ మోహితులఁ జేయు హరిమాయ మముఁ
నరగురుల మూఢవిప్రుల, నురవడి మోహితులఁ జేయ నోపక యున్నే. 874

మ. క్రతువుల్ ధర్మము మంత్రతంత్రధనముల్ గాలంబు దేశంబు చే
వతయుఁ వహ్నులు మేదినీసురులు నెవ్వాఁ డట్టిపర్వేశుఁ డీ
క్షితి రక్షింప జనించినాఁ డెఱుఁగ మాశ్రీభర్తకుం గర్తకుం
గుతలోద్ధర్తకు మేము మ్రొక్కెదము రక్షోనాథసంహర్తకున్. 875

నందాదు లింద్రయాగముసేయ శ్రీకృష్ణునితో నాలోచించుట.

వ. అని మఱియు ననేకవిధంబులఁ బశ్చాత్తాపంబులం బొంది హరిం దలంచి శమింపు మని మ్రొక్కి బ్రాహ్మణులు కంసభీతు లయి బలకృష్ణసందర్శనంబు సేయంజన రై రంత నక్కడ నఖిలదర్శనుం డైనహరి యింద్రయాగంబు సేయం దలంచి తన కడకు వచ్చిననందాదిగోపవృద్ధులం గని నందున కిట్లనియె. 876

సీ. యాగంబు సేయంగ నర్థించి వచ్చితి రీయాగమున ఫల మేమి గలుగు
నెవ్వాఁడు దీనికి నీశ్వరుం డధికారి యెవ్వాఁడు సాధన మెంత వలయు
శాస్త్రీయమో జనాచారమో కార్యంబు వైరుల కెఱిఁగింప వలదు గాని
యెఱిఁగెడిమిత్రుల కెఱిఁగింపఁదగుఁ జేరి యెఱిఁగిచేసినఁ గోర్కి లెల్లఁ గలుగుఁ

ఆ. బగయుఁ జెలిమి లేక పరఁగినమిముబోఁటి, మంచివారి కేల మంతనంబు
తలఁపు లెల్ల మాకుఁ దగ నెఱిఁగింపవే, తాత వాక్సహాప్రదాత వగుచు. 877

వ. అని వలికిన బ్రాహ్మకుమారునికిఁ దండ్రి యిట్లనియె. 878

సీ. పర్జన్యుఁ డధికుండు భగవంతుఁ డమరేంద్రుఁడతనికిఁ బ్రియమూర్తులగుచునున్న
మేఘబృందంబులు మేదినీతలముపై నతనిపంపున భూతహర్షణము గ
జలములు గురియుఁదజ్జలపూరములఁ దోఁగి పండు సస్యంబు లాపంట దమకు
ధర్మార్థకామప్రదాయకంబుగ లోకు లెల్లను బ్రదుకుదు రింత యెఱిఁగి

తే. మేఘవిభుఁ డైనయింద్రుండు మెచ్చుకొఱకు
నింద్రయాగము సేయుదు రెల్లనృపులు
కామలోభభయద్వేషకలితు లగుచుఁ
జేయ కుండిన నశుభంబు సెందుఁ బుత్ర. 879

వ. అదియునుం గాక. 880

ఆ. మఖము సేయ వర్ష మది సంతసించును, వర్ష సంతసింప వాన గురియు
వాన గురియఁ గసవు వసుమతిఁ బెరుఁగును, గసవు మేసి ధేనుగణము బ్రదుకు.

క. ధేనువులు బ్రదికెనేనిఁ, మానదు ఘన మైపాఁడి మందలఁ గలుగుఁ

మానుగను బాఁడిగలిగిన, మానవులును సురలుఁ దనిసి మనుదురు పుత్రా.

వ. అని యిట్లు నొడివిన నందునివచనంబులు విని యింద్రునికిఁ గోపంబు దీపింప దనుజదమనుండు తండ్రి కిట్లనియె. 883

క. కర్మమునఁ బుట్టు జంతువు, కర్మమునన వృద్ధిఁ బొందుఁ గర్మమునఁ జెడుఁ
గర్మమె జనులకు దేవత, కర్మమె సుఖదుఃఖములకుఁ గారణ మధిపా. 881

క. కర్మములకుఁ దగుఫలములు, కర్ములకు నిడంగ రాజు గాని సదా ని
ష్కర్మఁ డగునీశ్వరుండును, గర్మవిహీనునికి రాజు గాఁడు మహాత్మా. 885

వ. కావునఁ గర్మానుయాతంబు లయినభూతంబులకుఁ బురుహూతునివలనిభీతియేటికి పురాతనజన్మసంస్కారంబులు గుప్పలు గొని కప్పినఁ గర్మంబులఁ దప్పించి పెంపు వడయ నప్పరమేశ్వరుండును నేరఁ డితరులం జెప్ప నేల సురాసురనరానీకం బులతోడిలోకంబు నిజసంస్కారవశంబై యంద డింది యున్నది సందేహంబు లేదు దేహి కర్మవశంబున గురుతను దేహంబులం జొచ్చి వెడలు నొజ్జ వేలుపు నెచ్చెలి పగటు చుట్టంబులు కర్మంబునం జీవుండు కర్మంబుతోడన వర్తించు నత నికిఁ గర్మంబు దైవతంబు కర్మంబునం బ్రతుకుచు నితరసేవ సేయుట సతి పతి విడచి జారుం జేరిన చందం బగు విప్రుండు వైదికకర్మంబున మెలంగు నృ పతి ధరణీపాలనంబున సంచరించు వైశ్యుండు వాణిజ్యకృషిసీదగోరక్షణా దులవర్తించు శూద్రుం డగ్రజన్మ్ముల సేవించి బ్రదుకు సత్త్వరజస్తమోగుణం బు లుత్పత్తిస్థితిలయకారణంబు లందు రజంబున జగంబు జన్మించు రజోగుణ ప్రేరితంబు లయి మేఘుంబులు వర్షించు వర్షంబునం బ్రజావృద్ధి యగు నింద్రుం డేమి సేయం గలవాఁ డదియునుం గాక. 886

శా. కోపింపం బని లేదు శక్రునికిఁ దాఁ గోపించుఁ గా కేమి సం
క్షేపం బయ్యెడి దేమి పట్టణములుం గేహంబులుం దేశముల్
వ్యాపారంబులు మీకుఁ బోయెడినె శైలారణ్యభాగంబులక్
గోపత్వంబున నుండుచుఁ మనకు సంకోచింపఁగా నేటికిన్. 887

సీ. పసులకుఁ గొండకు బ్రాహ్మణోత్తములకు మఖము గావించుట మంచిబుద్ధి
యింద్రయాగంబున కేమేమి దెప్పింతు రవి యొల్లఁ దెప్పింపుఁ డరసి మీరు
పాయసంబులు నపూపములు సైఁదవు బిండి వంటలుఁ బప్పును వలయునట్టి
ఫలశాకములు వండఁ బంపుఁడు హోమంబు సేయుఁడు ధేనుదక్షిణల నిచ్చి

తే. బహుళసాన్నంబు వెట్టుండు బ్రాహ్మణులకు
నచలు లై పూజ లొనరింపుఁ డచలమునకు
నధమచండాలశునకసంఘాతికిఁ దగిన
భక్ష్యముల నిండు కసవులు పసుల కిండు 888

శా. గంధాలంకరణాంబరావళులచేఁ గైసేసి యిష్టాన్నములీ

బంధుశ్రేణియు మీరలుం గుడిచి నాభాషారతిం వేడుకల్
సంధిల్లం గిరిగోద్విజానలనమస్కారంబు గావింపుఁ డో
జం ధర్మం బని తోఁచెనేని జనకా జన్మంబు ధన్యం బగున్. 889

వ. అని నుడియు నిలింపపతిసొంపు డింపుతలంపున నిమ్ముఖంబు దనకు సమ్మతం బని గోవిందుండు వలికిన నందాదులు మేలు మేలని తద్వచనప్రకారంబునం బుణ్యాహవాచనంబులు సదివించి ధరణిసురులకు భోజనంబు లిడి పసులకుం గసవు లొసంగి రప్పుడు. 890

మ. సకలాభీరులు వీఁడె కృష్ణుఁ డన నైజం బైనరూపంబుతో
నకలంకస్థితి నుండి శైల మిదె మీ రర్చింప రం డంచుఁ దా
నొకశైలాకృతిఁ దాల్చి గోపకులతో నొండొండ పూజించి గో
పకదత్తాన్నము లాహరించె విభుఁ డాప్రత్యక్షశైలాకృతిన్. 891

మ. వినుఁడీ శైలము కామరూపి ఖలులఁ వేధించు నాజ్ఞాన్నముల్
మన మొప్పించిన నాహరించె మనలఁ మన్నించెఁ జిత్తంబులో
ననుకంపాతిశయంబు సేసె మనపై నంచున్ సగోపాలుఁడై
వనజాక్షుండు నమస్కరించె గిరికిఁ వందారుమందారుఁ డై. 892

వ. ఇట్లు గోపకులు హరిసమేతులై గిరికిం బూజనోపహారంబులు సమర్పించి గోధనంబులం బురస్కరించుకొని భూసురాశీర్వాదవచనంబులతో గిరికిం బ్రదక్షిణంబు సేసి రాసమయంబున. 893

క. గుజ్జుములపరువు మెచ్చని, నజ్జులఁ గట్టినరథంబు నందప్రముఖుల్
గుజ్జులయూర్పులు సెలఁగఁగఁ, దొజ్జులగమివెంట నింటఁ దోలి రిలేశా. 894

క. పాటించి గానవిద్యా, పాటవమునఁ దేరు లెక్కి బహుతానములం
బాటలగంధులు కృష్ణునిఁ, బాటలఁ బాడిరి విరోధిపాటనుఁ డనుచున్. 895

క. కుండనిభాపీనంబులు, మండితవర్ణములు వివిధమహితాకృతులుఁ
నిండినకడుపులుఁ గన్నుల, పండువులుగఁ బాఁడికుజ్జెపదువులు నడచెన్. 896

క. పొగ రెక్కినమూఁపురములుఁ, దెగ గలవాలములుఁ శైలదేహంబులు భూ
గగనములు నిండుఱింకెలు, మిగుల మెఱియువృషభగణము మెల్లన నడచెన్. 897

వ. ఇట్లు పర్వతప్రదక్షిణంబు సేసి గోపకులు మాధవసమేతులై మందకుం జని రంత మహేంద్రుం డంతయు నెఱింగి మహాకోపంబునఁ బ్రళయప్రవర్తకంబులగుసంవర్తకమేఘుంబులం జీరి యిట్లనియె. 898

ఉ. పెరుగుల్ నేతులు ద్రావి క్రొవ్వి భువి నాభీరుల్ మదాభీరు లై
గిరిసంఘాతకఠోరపత్రదళనక్రీడాసమారంభదు
ర్భరదంభోళిధరుం బురందరు ననుం బాటించి పూజింప క
ద్గిరిఁ బూజలు సేసి పోయి రిదె పో కృష్ణుండ ప్రేరేపఁగన్. 899

క. గురుదేవహీను బొలుని, గిరిభూజప్రముఖవాసుఁ గృష్ణు ననీశుం
బరిణామశీలుఁ గులగుణ,విరహితుఁ జేపట్టి యింద్రు విడిచిరి గొల్లల్. 900

ఆ. విమలఘనతరాత్మవిజ్ఞానవిద్యచే, నిగుడ లేక యుడుపనిభము లగుచుఁ
గర్మమయము లైనక్రతువుల భవమహా,ర్ణవము గడవఁ గోరినారు వీరు. 901

శా. ఉద్యత్సంపద నమ్మి నందతనయోద్యోగంబునఁ బెట్టు లై
మద్యాగంబు విసర్జనీయ మని రీమర్త్యుల్ వడిఁ మీరు మీ
విద్యుద్వల్లులఁ గప్పి గర్జనములఁ వేధించి గోపుల్ జనుల్
సద్యోమృత్యువుఁ బొంద జాల్ గురియుఁడీ శౌర్యం బవార్యంబుగన్. 902

క. మీవెంట వత్తు నే నై, రావణనాగంబు నెక్కి రయ మొప్పంగా
దేవగణంబులతోడను, గోవిందునిమంద లెల్లఁ గొందలపెట్టన్. 903

వ. అని యిట్లు వలికి జంభవైరి సంరంభంబున దంభోళి జళిపించి బింకంబున శంకిం
పక కింకతోడ సంకలియ లూడ్చిన మహానిలప్రేరితంబు లయి చని నందుని
మందమీఁద నమోఘంబు లైనమేఘంబులు మహౌఘంబు లై పన్ని ప్రచండ
గతిం జండమరీచిమండలంబుఁ గప్పి దివి నిండి దిశ లావరించి రోదోంతరాళంబు
నిరంతరనీరంధ్రనిబిడాంధకారబంధురంబుగ నిరోధించి బలిభంజనద్వితీయపాద
పల్లవభగ్నం బైనబ్రహ్మాండభాండంబుచిల్లుల జల్లించి తోరంగుబహిస్సముద్ర
సలిలనిర్ఝరంబులవడువున నెడతెగక తోరంబు లైననీరధారలం గురియుచు శిలల
వర్షించుచుఁ బిడుగుల ఱువ్వుచు నుండ మిట్టిపల్లంబులు సమతలంబు లయి యే
కార్ణవంబు రూపుసూపిన నందు దుడుకడుచుచు నీఁదుచు విలయశిఖిశిఖాసంరంభ
విజృంభమాణవిద్యల్లతావిలోకంబున రిమ్మలుగొని సొమ్మలు వోవు చున్న లేఁగలు
ను లేఁగలకుమూతు లడ్డంబు లిడి ప్రళయభైరవభేరీభాంకారభీషణంబు లగుగర్జన
ఘోషణంబులఁ జెవుడువడి చిందఱవందఱ లైనడెందంబులం గంది కుందిద్రాలు
ధేనువులును ధేనువుల వెనుక నిడుకొని దురంతకల్పాంతకాలకీలికరాళకాలకంఠ
కరవిశాలగదాఘాతప్రభూతంబు లైననిర్ఘాతపాతంబులకు భీతంబు లై హరికి
మ్రొక్కి రక్షరక్షేతిశబ్దంబులు సేయుచైవడి విడువనిజడిం బడి సైరింపక శిరం
బులు వంచుకొని గద్గదకంఠంబున నంభారవంబులు సేయువృషభంబులును
వృషభాదిగోరక్షణంబు సేయుచు దుర్వారఘోరశిలాసారంబుల సారంబులు
నెడి శరీరంబులు భారంబు లైన ప్రాణుపడుగోపకులును గోపకులం బట్టుకొని
దట్టం బయినవానకొట్టునం బెట్టువడి బడుగునడుములు నుసులువడ వడవడ వడం
కుచు గోవిందునిం జీరుగోపికలును గోపికాజనకఠినకుచకలశయుగళంబుల మఱుం
గునం దలలు వెట్టుకొని పగపశు లైనశిశువులునుం గలిగి మహాఘోషంబుతోడ
నట్టం బైనఘోషంబుఁ జూచి ప్రబుద్ధు లైనగోపవృద్ధులు గొందఱు దుర్జనశిక్ష
కుండును సజ్జనరక్షకుండును నైనపుండరీకాక్షునకు మ్రొక్కి యిట్లనిరి. 904

ఉ. అక్కట వానఁ దోగి వ్రజ మాకుల మయ్యె గదయ్య కృష్ణనీ
వెక్కడ నుంటి వింతదడ వేలసహించితి నీపదాబ్జముల్
దిక్కుగ నున్న గోపకులు దీనత నొంద భయాపహారి వై
గ్రక్కునఁ గావ కిట్లునికి కారుణికోత్తమ నీకుఁ బాడియే. 905

క. ఈయుఱుములు నీమెఱుములు, నీయుశనులఘోషములు నీజలధారల్
నీయాన దొల్లి యెఱుఁగము, కూ యాలింపం గ దయ్య గుణరత్ననిధీ. 906

క. వారి బరు వయ్యె మందల, వారికి నిదె పరులు లేరు వారింపం గా
వారిదపటలభయంబును, వారిరుహదళాక్ష నేఁడు వారింపఁ గదే. 907

వ. అనిన విని సర్వజ్ఞుం డైనకృష్ణుం డంతయు నెఱింగి. 908

ఉ. త న్నొకయింత నైకొనరు తప్పిరి యాగము సేసి రంచుఁ దా
మిన్నున నుండి గోపకులమీఁద శిలల్ గురియించు చున్నవాఁ
డున్నతనిర్జరేంద్రవిభవోత్థితగర్వనగాధిరూఢుఁ డై
కన్నులఁ గాన డింద్రుఁ డిటు గర్వపరుం డొరుఁ గాన నేర్చునే. 909

క. దేవత లందఱు నన్నును, సేవింతురు రాజ్యమదముఁ జెందరు చెఱుపం
గా వలదు మానభంగము, గావింపఁగ వలయు శాంతి గలిగెడు కొఱకై. 910

వ. అని చింతించి శిలావర్షహతు లై శరణాగతు లైనగోపజనుల రక్షించుట
తగ వని సకలలోకరక్షకుం డయినవిచక్షణుండు. 911

చ. కలఁగకుఁడీ వధూజనులు కంపము నొందకుఁడీ వ్రజేశ్వరుల్
తలఁగకుఁడీ కుమారకులు తక్కినవారలు భీతవానచే
నలఁగకుఁడీ పశువ్రజము నక్కడ నక్కడ నిల్వ నీకుఁడీ
మెలఁపున మీకు నీశ్వరుఁడు మే లొసఁగుం గరుణార్ద్రచిత్తుఁ డై. 912

వ. అని పలికి. 913

శ్రీకృష్ణుఁడు గోవర్ధనపర్వతము నెత్తుట

క. కిరియై ధర యెత్తినహరి, కరిసరసిజముకుళ మెత్తుగతిఁ ద్రిభువనశం
కరకరుఁ డై గోవర్ధన,గిరి యెత్తెం జక్క నొక్కకేలన్ లీలన్. 914

క. దండిని బ్రహ్మాండంబులు, చెండులక్రియఁ బట్టి యెగురఁ జిమ్మెడుహరికిం
గొండఁ బెకలించి యెత్తుట, కొండొకపని గాక యొక్కకొండా తలఁపన్. 915

వ. ఇట్లు గిరి యెత్తి. 916

శా. బాలుండాడుచు నాతపత్ర మని సంభావించి పూగుత్తి కేం
గేలం దాల్చినలీల లేనగపుతోఁ గృష్ణుండు దా నమ్మహా
శైలంబుక వలకేలఁ దాల్చి విపులచ్ఛత్రంబుగాఁ బట్టి నా
భీలాభ్రచ్యుతదుశ్శిలాచకితగోపీగోపగోపం బొకిన్. 917

వ. ఇట్లు గోత్రంబు ఛత్రంబుగాఁ బట్టి గోపజనులకు గోపాలశేఖరుం డిట్లనియె.

క. రాతల్లి రమ్ము తండ్రీ, వ్రేతలు గోపకులు రండు వినుఁడీ గర్త
ష్టాతలమున నుండుఁడు గో, వ్రాతముతో మీరు మీకు వలసినయొడలన్. 919

శా. బాలుం డీతఁడు కొండ దొడ్డది మహాభారంబు సైరింపఁగాఁ
జాలండో యని దీనిక్రింద నిలువ శంకింపఁగాఁ బోల దీ
శైలాంభోనిధి జంతుసంయుతధరాచక్రంబు పైపడ్డి నా
కేల్లాడదు బంధులార నిలుఁడీక్రిందం బ్రమోదంబునన్. 920

వ. అని పలుకు చున్న హరిపలుకులు విని నెమ్మనమ్ముల నమ్మి కొండయడుగునం దమ
తమయిమ్ములం బుత్రమిత్రకళత్రాదిసమేతు లై గోవులుం దారును గోపజనులు
జనార్దనకరుణావిలోకనామృతవర్షంబున నాఁకలినీరువట్టులచో ప్పెఱుంగక కృష్ణ
కథావినోదంబుల నుండి రివ్విధంబున. 921

మ. హరిదోర్దండము గామ గుబ్బ శిఖరం బాలంబిముక్తావళుల్
పరఁగ జాఱెడుతోయబిందువులు గోపాలాంగనాపాంగహా
సరుచుల్ రత్నచయంబు గాఁగ నచలచ్ఛత్రంబు శోభిల్లెఁ ద
ద్గిరిభిద్దుర్గదభంజి యై జలధరాక్లిన్నప్రజారంజి యై. 922

క. రాజీవాక్షునిచే నొక, రాజీవముభంగి శైలరాజము మెఱసెన్
రాజేంద్ర మీఁద మధుకర, రాజిక్రియ మేఘరాజి రాజిల్లెఁ గడున్. 923

క. వడిగొని బలరిపుపనుపున, నుడుగక జడి గురిసె నేడహోరాత్రము ల
య్యొడ గోపజనులు బ్రదికిరి, జడిఁ దడియక కొండగొడుగుచాటున నధిపా.

వ. ఇట్లు హరి యేడహోరాత్రంబులు గిరి ధరించిన గిరిభేది విసిగి వేసరి కృష్ణు
చరితంబులు విని వెఱఁగుపడి విఫలమనోరథుం డై మేఘుంబుల మరలించుకొని
చనియె నంత నభోమండలంబు విద్యోతమానఖద్యోతమండలం బగుచు విని
గోవర్ధనధరుండు గోపాలకుల కిట్లనియె. 925

క. ఉడిగెను వానయు గాలియు, వడి సెడి నదు లెల్లఁ బొలిచె వఱద లిగిరెఁ గొం
డడుగున నుండక పొడలుఁడు, కొడుకులుఁ గోడండ్రుసతులు గోవులు మీరున్.

వ. అనిన విని సకలగోపజనులు శకటాద్యుపకరణసమేతు లయి గోవులుం దారును
గొండయడుగు విడిచి వచ్చి రచ్యుతుండును జెచ్చెరఁ దొల్లింటియట్ల నిజస్థానం
బున గిరి నిలిపె నంత వల్లవులెల్లం గృష్ణుం గొఁగిలించుకొని సముచితప్రకా
రంబుల సంభావించి దీవించిరి గోపికలు సేస లిడి దధ్యన్నకబళంబు లొసంగుచు
నాశీర్వదించిరి నందబలభద్రరోహిణీయశోద లాలింగనంబు సేసి భద్రవాక్యం
బులు వలికిరి సిద్ధసాధ్యగంధర్వవరులు విరులు గురియించిరి సురలు శంఖదుందు
భులు మ్రోయించిరి తుంబురుప్రముఖు లయినగంధర్వులుపాడి రప్పుడు. 927

క. వల్లవకాంతలు దనకథ, లెల్లను బాడంగ నీరజేక్షుఁడు డంతన్
వల్లవబలసంయుతుఁ డై, యొల్లన గోష్ఠంబు సేరె సుర్వీనాథా. 928

వ. అయ్యవసరంబునఁ గృష్ణుచరిత్రంబులు దలంచి వెఱఁగుపడి గోపజనులు నందుస
కిట్లనిరి. 929

సీ. కన్నులు దెఱువనికడుఁ జిన్నిపాఁప డై దానవిచనుఁబాలు ద్రాగి చంపె
మూఁడవనెలనాఁడు ముద్దులబాలుఁ డై కోపించి శకటంబుఁ గూలఁ దన్నె
నేఁడాదికుట్టుఁ డై యెగసి తృణావర్తు మెడఁ బట్టుకొని కూల్చి మృతునిఁజేసెఁ
దల్లి వెన్నలకు నై తను బోలఁ గట్టినఁ గొమరుఁ డై మద్దులు గూల నీడ్చెఁ

తే. బసులఁ గ్రేపులఁ గాచుచు బకునిఁ జీరె, వెలఁగతో వత్సదైత్యునిఁ ద్రెసి గెడపె
సబలుఁ డై ఖరదైత్యుని సంహరించె, నితఁడు కేవలమనుజుఁడే యెంచి చూడ.

క. తెంపరి యై రామునిచేఁ, జంపించెఁ బ్రలంబు మ్రింగెఁ జటులదవాగ్నిన్
సొంపు సెడఁ ద్రొక్కి కాళియుఁ, ద్రుంపక కాళింది వెడలఁ దోలెఁ లీలన్.

క. ఏడేండ్లబాలుఁ డెక్కడ, క్రీడం గరి తమ్మియెత్తుక్రియ నందఱముం
జూడ గిరియెత్తు నెక్కడ, వేడుక నొకచేత నేఁడు వెఱఁ గొఁగాదే. 932

క. ఓనంద గోపవల్లభ, నీనందనుఁ డాచరించు నేర్పరితనముల్
మానవులకు శక్యంబులె, మానవమాత్రుండె నీకుమారుఁడు దండ్రీ. 933

వ. అనిన విని నందుండు వారలం జూచి మున్ను తనకు గర్గమహాముని చెప్పినసంకే
తంబు దెలిసి శంక లేదు కృష్ణుండు లోకరక్షకుం డయినపుండరీకాక్షుని నిజాం
శంబ యనుచు నంతరంగంబునం జింతించు నని పలికిన వెఱఁగుపడి గోపకులు
గృష్ణుం డనంతుం డని పూజించి రంత. 934

మ. హరి గేలఁ గిరి యెత్తి వర్ష జలఘన్నాభీరగోరాజకీ
శరణం బైనఁ ద్రిలోకరాజ్యమదమున్ జాలించి నిర్గర్వుఁడై
సురభిం గూడి బలారి వచ్చి కనియెఁ సొం పేది దుష్ట ప్రజే
శ్వరదుర్మానసనిరాకరిష్ణుఁ గరుణావర్ధిష్ణు శ్రీకృష్ణునిన్. 935

క. కని యింద్రుఁడు పూజించెను, దినకరనిభనిజకిరీటదీధితిచేతఁ
మునిహృదలంకరణంబులు, సునతోద్ధరణములు నందసుతుచరణంబుల్. 936

వ. ఇట్లు నమస్కరించి కరకమలంబులు ముకుళించి హరికి హరిహయుం డిట్లనియె.

సీ. పరమ నీధామంబు భాసుకసత్త్వంబు శాంతంబు హతరజస్తమము నిత్య
మధికతపోమయ మట్లు గావున మాయ నెగడెడిగుణములు నీకు లేవు
గుణహీనుఁడవు గాన గుణముల సయ్యెడిలోభాదికములు నీలోనఁ జేర
వైన దుర్జననిగ్రహము శిష్టరక్షయుఁ దగిలి చేయఁగ దండధారి వగుచు

తే. జగముభర్తవు గురుఁడవు జనకుఁడవును, జగదధీశుల మనుమూఢజనులు దలఁక
నిచ్చవుట్టినరూపంబు లీవు దాల్చి, హితము సేయుదు గాదె లోకేశ్వరేశ. 938

క. నావంటి వెట్టివారిని, శివల్లభ నీవు శాస్తి సేసితి వేనిం
గావరము మాని పెద్దల, త్రోవఁ జరుగుదురు బుద్ధితోడుత నీశా. 939

క. ఒకొక్కకలోకముఁ గాచుచు, నెక్కుడుగర్వమున నేమె యీశుల మనుచుం
జొక్కి ననుబోఁటివెల్లులు, నిక్కము నీమహిమఁ దెలియ నేర రనంతా. 940

ఆ. వాసుదేవ కృష్ణ వరద స్వతంత్ర వి,జ్ఞానమయ మహత్త సర్వపూర్ణ
పురుష నిఖలబీజభూతాత్మక బ్రహ్మ, నీకు వందనంబు నిష్కలంక. 941

శా. నీసామర్థ్య మెఱుంగ మేఘములచే నీఘోషమున్ భీషణో
గ్రాసారంబున ముంచితిఁ బశువు నాకై వల్లవుల్ సేయ రం
చోసర్వేశ భవన్మహత్త్వమున నాయుద్యోగ మిట్లయ్యె నీ
దాసున్ ననున్నఁ గృతాపరాధుఁ గరుణన్ దర్శింపవే మాధవా. 942

మ. నినుఁ బ్రహ్మాదు లెఱుంగలేరు జడతాసిష్ణుండ లోకత్రయా
వనదుర్వానగరిష్ణుఁడం విపులదుర్వాదుష్ణభూయిష్ణుఁడన్
వినయత్యాగవరిష్ణుఁడం గుజనగర్వశ్రేష్ణుఁడన్ దేవ నీ
ఘనలీలావిభవంబు పెంపుఁ దెలియం గా నెవ్వఁడన్ సర్వగా. 943

వ. అనిన విని నగుచు జలధరగంభీరరవంబుల శిక్రసనుం జక్రి యిట్లనియె. 944

మ. అమరాధీశ్వర లక్ష్మితోఁ దగిలి యిట్లుండుండ వై యున్ననీ
సమదోద్రేకము ద్రుంచి వైచుటకు నీజన్మంబు దప్పించితిం
భ్రమదశ్రీకులు దండధారి నగునన్ భావింప రెవ్వాని ని
క్కము రక్షింపఁ దలంతు వాని నధనుం గావింతు జంభాంతకా. 945

శ. నాయాజ్ఞ సేయుచుండుము, నీయధికారంబునందు నిలువు సురేంద్ర
శ్రీయుతుఁడ వై మదింపకు, శ్రేయంబులు గల్గుఁ బొమ్ము సితకరిగమనా. 946

వ. అని యిట్లు జిష్ణునిం బలుకు చున్నకృష్ణునికి మ్రొక్కి గోగణసమేత యయిన
కామధేనువు భక్తజనకామధేను వయినయీశ్వరున కిట్లనియె. 947

క. విశ్వేశ విశ్వభావన, విశ్వాకృతి యోగివంద్య వినుము నీచేతన్
శాశ్వతుల మైతి మిప్పుడు, శాశ్వతముగఁ గంటి మధికసౌఖ్యంబు హరీ. 948

వ. దేవా మాకుం బరమదైవతంబ వింద్రుండవు భూసురగోసురసాధుసౌఖ్యంబుల
కొఱకు ని న్నింద్రునిం జేసి పట్టంబు గట్టు మని విరించి నియమించి పుత్తెంచె
నీవు భూతలభూరిభారనివారణంబు సేయ నవతరించిన హరి వని పలికి యంత.

మ. సురభిక్షీరముల సురద్విపమహాశుండాలతానీతని
ర్ఝరగంగాంబువుల నిలింపజననీ సన్మానిసంఘుంబుతో
సురనాథుం డభిషిక్తుఁ జేసి పలికెన్ సొంపార గోవిందుఁ డం
చు రణాక్రాంతవిపక్షు దోయజదళాక్షున్ సాధుసంరక్షణున్. 950

సీ. తుంబురునారదాదులు సిద్ధచారణగంధర్వులును హరికథలు వాడి
రమరకాంతలు మింట నాడిరి వేల్పులు గురియించి రంచితకుసుమవృష్టి
జగములుమూఁడును సంతోషమును బొందెఁ గుజ్జులచన్నులఁ గురిసెఁ బాలు

నవజలంబులతోడ నదు లెల్లఁ బ్రనహించె నిఖిలసృష్టములుఁ దేనియలువడిసె

తే. సర్వలతికల ఫలపుష్పచయము లమరెఁ, బర్వతంబులు మణిగణప్రభల నొప్పెఁ
బ్రాణులకు నెల్లఁ దమలోనిపగలు మానె, వాసుదేవునియభిషేకవాసరమున.

వ. ఇట్లు గోపగోగణపతిత్వంబునను గోవిందు నభిషిక్తుం జేసి వీడ్కొని పురంద
రుండు దేవగణంబులతో దివంబున కరిగె నంత. 952

శ్రీకృష్ణమూర్తి నందుని వరుణనగరమునుండి గొని తెచ్చుట

సీ. నందుఁ డేకాదశినాఁ డుపవాసంబు నేసి శ్రీహరిపూజ నేసి దనుజ
వేళ యొనరించుంగక వేగకముందర ద్వాదశీస్నానంబు దగ నొనర్ప
యమునాజలము సొర నప్పు వరుణుదూత నందుని వరుణునినగరమునకుఁ
గొనిపోవఁ దక్కినగోపకులందఱు నందగోపునిఁ గానక కలంగి

తే. రామకృష్ణులఁ బేరొక్కని రవము నేయఁ
గృష్ణుఁ డీశుండు తమతండ్రిఁ గికురు వెట్టి
వరుణభృత్యుండు గొనిపోయి వరుణుఁ జేర్చు
టెఱిఁగి రయమున నచ్చోటి కేఁగె నధిప. 953

వ. అప్పుడు. 954

క. వచ్చినమాధవుఁ గనుఁగొని, చెచ్చెర వరుణుండు పూజ నేసి వినతుఁ డై
యచ్చుగ ని ట్లని పలికెను, విచ్చేసితి దేవ నానివేశంబునకున్. 955

ఉ. ఏవిభుపాదపద్మరతు లెన్నఁడు నెవ్వరుఁ బొంద లేనిపెం
ద్రోనఁ జరింతు రట్టిబుధతోషక నీ వరుదెంచుటం బ్రమో
దావృత మయ్యెఁ జిత్తము గృతార్థత నొందె మనోరథంబు నీ
సేవఁ బవిత్రభావమును జెందె శరీరము నేఁడు మాధవా. 956

ఉ. ఏపరమేశ్వరుఁ జగము లిన్నిటిఁ గప్పినమాయగప్పుఁ గా
నోపక పారతంత్ర్యమున నుండు మహాత్మక యట్టినీకు ను
ద్దీపితభద్రమూర్తికి సుధీజనరక్షణవర్తికిం దనూ
తాపము వాయ మ్రొక్కెద సుదారతపోధనచక్రవర్తికిన్. 957

చ. ఎఱుఁగఁడు వీఁడు నాభటుఁ డొకించుక యైన మనంబులోపలం
దెఱుకువ లేక నీజనకుఁ దెచ్చె దయం గొని పొమ్ము ద్రోహమున్
మఱవుము నన్ను నీభటుని మన్నన సేయుము నీదు సైరణన్
వఱియుదుఁ గాదె యోజనకవత్సల నిర్మల భక్తవత్సలా. 958

వ. అని యిట్లు వలుకు చున్నవరుణునిం గరుణించి తండ్రిం దోడ్కొని హరి దిరిగి
వచ్చె నంత నందుండు దన్ను వెన్నుండు వరుణనగరంబుననుండి విడిపించి తెచ్చిన
వృత్తాంతం బంతయు బంధువుల కెఱిఁగించిన వారలు కృష్ణుం డీశ్వరుం డని
తలంచి రఖిలదర్శనుం డయిన యీశ్వరుండును వారలతలం పెఱిఁగి వారికోరిక

సఫలంబు సేయుదు నని వారి నందఱి బ్రహ్మహ్రదంబున ముంచి యెత్తి. 959

ఆ. ప్రకృతి కామకర్మ పరవశ మై యుచ్చ
నీచగతులఁ బొంది నెఱియ బ్రమసి
తిరుగుచున్న జనము తెలియ నేరదు నిజ
గతివిశేష మీజగంబునందు. 960

మ. అని చింతించి దయాళు డైనహరి మాయామాదూర మై జ్యోతి యై
యనిరూప్యం బయి సత్య మై యెఱుక యై యానంద మై బ్రహ్మ మై
యనఘాత్మల్ గుణనాశమందుఁ గనుని తాత్మీయలోకంబు గ్ర
క్కునఁ జూపెం గరుణార్ద్రచిత్తుఁ డగుచున్ గోపాలకశ్రేణికిన్. 961

వ. ఇట్లు హరిము న్నక్రూరుండు వొంచినలోక మంతయుం జూపి బ్రహ్మలోకంబు
సూపినం జూచి నందాదులు పరమానందంబునం బొంది వెఱఁగుపడి హంసస్వ
రూపకుం డైనకృష్ణునిం బొడగని పొగడి పూజించి రంత. 962

చ. కలువలమేలికందువలు కామిని కయ్యపుఁ బాళెముల్ వియో
గులఁ దలఁకించువేళలు చకోరకపంక్తులభోగకాలముల్
సెలువలు సైరణల్ విడిచి చిక్కుతఱుల్ ఘనచంద్రచంద్రికా
జ్వలితదిశల్ శరన్నిశలు జారకదుర్గశ లయ్యె నయ్యెడన్. 963

ఆ. కామతంత్రటీక కలువలజోక కం,దర్పుడాక విటులతాల్మి పోక
చకితచక్రవాక సంప్రీతజనలోక, రాక వచ్చె మేలురాక యగుచు. 964

క. పతి దనకరములఁ గుంకుమ, సతి మొగమున నలఁదుభంగి సముదయవేళాం
చితకరరాగమున నిశా,పతి రంజిల్లెఁ నరేంద్ర ప్రాక్పతి మొగమున్. 965

సీ. విటసేనపై దండు వెడలెడువలపేనిగొల్లెనపై హేమకుంభ మనఁగఁ
గాముకధృతివల్లికలు ద్రెంప నెత్తినశంబరాంతకుచేతి చక్రమనఁగ
మారుండు పాంథులమానాటవులు గాల్పఁ గూర్చిననిప్పులకుప్ప యనఁగ
విరహిమృగవ్రజుల వేఁటాడ మదనుండు దెచ్చినమోహనదీప మనఁగ

ఆ. వింతనునుపు గల్గి వృత్తమై యరుణ మై, కాంతితోఁ జకోరగణము లుబ్బఁ
బొడుపుఁగొండచక్కిఁబొడిచె రాకాచంద్ర, మండలంబు గగనమండలమున. 966

శరద్రాత్రిం గాన మొనర్చు కృష్ణసన్నిధికి గోపికలు వచ్చుట

వ. ఇట్లు వొడిచి నపకుంకుమాంకితరమాముఖమండలంబునుంబోలె నఖండం బైన
చంద్రమండలంబుఁ బొడగని పుండరీకనయనుండు యమునాతటవనంబున జగ
న్మోహనంబు గా నొక్కగీతంబుఁబాడినవినిపరాయత్తచిత్తలై తత్తలైతత్తఅంబున
ప్రేత లేపనులకుం జేతు లాడకయు గోవులకుం గ్రేపుల విడువకయు విడిచి
విడిచియు నీకడయు నీడి యీడియు నీడినపాలు కాఁపకయు గాఁచి కాఁచియుఁ
గాఁగినపాలు డింపకయు డించి డించియు డించినపాలు బాలురకుం బోయకయుఁ

బోసి పోసియుఁ బతులకుఁ బరిచర్యలు సేయకయుఁ జేసి చేసియు నశనంబులు గుడువకయుఁ గుడిచి కుడిచియుఁ గుసుమంబులు ముడువకయు ముడిచి ముడిచియుఁ దొడవులు దొడుగకయుఁ దొడిగి తొడిగియు గోష్ఠంబులపట్టుల నుండకయుఁ బాయసంబు నెఱియ వండకయు నయ్యెయొడల నిలువం బడకయుఁ గాటుకలు సూటి నిడకయుఁ గురులు సక్క నొత్తకయుఁ గుచంబుల గంధంబులు గలయ మెత్తకయుఁ బయ్యెదలు విప్పి కప్పకయు సఖులకుం జెప్పకయు సహోదరులు మగలు మామలు ఋషులు బిడ్డలు నడ్డంబు చని నివారింపం దలారింపకయు సంచలించి పంచభల్లునిభల్లంబుల మొల్లంపుజల్లుల పెల్లునం దల్లడిల్లి డిల్లపడి మొగిళ్ళగమి వెలువడి యుల్లసిల్లుతటిల్లతలపొందున మంద గమన లమందగమనంబుల మంద వెలువడి గోవిందసందర్శనంబునకుం జనిరప్పుడు. 967

మ. తరుణుల్ గొందఱు మూలగేహముల నుద్దండించి రారాక త
ద్విరహాగ్నిం బరితాప మొందుచు మనోవీథిఁ విభుఁ మాధవుం
బరిరంభంబులు సేసి జారుఁడనుచుఁ భావించియుం జొక్కఁ పాం
దిరి ముక్తిఁ గుణదేహముఁ విడిచి ప్రీతిఁ బంధనిర్ముక్తలై. 968

వ. అనిన నరేంద్రుండిట్లనియె. 969

క. జారుఁడని కాని కృష్ణుఁడు, భూరిపరబ్రహ్మ మనియు బుద్ధిఁ దలంపఁ
నేరరు గుణమయ దేహము, లేరీతిఁ విడిచి రింతు లెఱిఁగింపు శుకా. 970

వ. అనిన శుకుం డిట్లనియె. 971

మ. మును నేఁ జెప్పితిఁ జక్రికిం బగతుఁడై మూఢుండు చైద్యుండు పెం
పునఁ గైవల్యపదంబు నొందెఁ బ్రియలై పొందంగ రాకున్న దే
యనఘుం డవ్యయుఁ డప్రమేయుఁ డగుణుం డైనట్టిగోవిందుఁ మూ
ర్తి నరశ్రేణికి ముక్తిదాయిని సుమీ తెల్లంబు భూవల్లభా. 972

ఆ. బాంధవమున నైనఁ బగనైన వగ నైనఁ, బ్రీతి నైనఁ బ్రాణభీతి నయిన
భక్తి నైన హరికిఁ బరతంత్రులైయుండు, జనులు మోక్షమునకుఁ జనుదు రధిప. 973

వ. అటు గావునఁ బరమపురుషుండును నజుండును యోగీశ్వరుండును నైన హరిని సోకిన స్థావరం బయిన ముక్తం బగు వెఱఁగుపడ వలవ దివ్విధంబున 974

క. ఘనమధురగీతనినదము, విని, వచ్చినగోపికలను వీక్షించి నయం
బున మేటి సుగుణి నేర్పరి, తనవాగ్వైభవము మెఱయఁ దగ నిట్లనియెన్. 975

శా. మేలా మీకుభయంబు వుట్టెను గదా మీమందకున్ సింహశా
ర్దూలానేకపముఖ్యముల్ దిరిగెడిఁ దూరంబు లేతెంతురే
యేలా వచ్చితి రీనిశాసమయమం దిచ్చోట వర్తింతురే
చాలుం జాలు లతాంగులార చనుఁడీ సంప్రీతితో మందకున్. 976

ఓ. మీరేతెంచినజాడఁ గానక వగఁ మీతల్లులుం దండ్రులుఁ
మీరామముల్ మఱఁదుల్ తనూజులు గురుల్ మీసోదరుల్ బంధువుల్
మేకల్ మీఱీరి లేరు పోయి రనుచుఁ మీఘోషభూభాగమం
దేరీతిం బరికించిరో తగవులే యీసాహసోద్యోగముల్. 976

చ. ఖలువడి సున్న సేసి హృదయేశుల సిగ్గులు వుచ్చి యత్తమా
మల సౌరియించి సోదరులమానము సూఱలు వుచ్చి తల్లిదం
డ్రులరుచి మాన్చి బంధులకు రోఁత యొనర్చుచు జారవాంఛలఁ
వలనఱి సత్కులాంగనలు వత్తురె లోకులు సూచి మెత్తురే. 977

సీ. ప్రాణేశుఁ డెఱిఁగినఁ బ్రాణంబునకుఁ దెగు దండించు నెఱిఁగిన ధరణివిభుఁడు
మామ యెఱిఁంగిన మనువెల్లఁ జెడిపోవుఁ దలవరి యెఱిఁగినఁ దగులు సేయుఁ
దలిదండ్రు లెఱిఁగినఁ దల వెత్త కుండుదు రేరా లెఱిఁంగిన నెత్తి పొడుచు
నాత్మజు లెఱిఁగిన నాదరింపరు చూచి బంధువు లెఱిఁగిన బహి యొనర్తు

ఆ. రితరు లెఱిఁగిరేని నెంతయుఁ జుల్కఁగా, జూతు రిందు నందు సుఖము లేదు
యశము లేదు నిర్భయానందమును లేదు, జారుఁ జేరఁ జనదు చారుముఖికి.

క. నడవడి గొఱ గాకున్నను, బడుగైన గురూపి యైనఁ బాముఱుఁ డైనఁ
జడుఁ డైన రోగి యైనను, విడుచుట మరియాద గాదు విభు నంగనకున్. 979

చ. ఇది యమునానదీజలసమేధితపాదపపల్లవప్రసూ
నదళవిరాజితం బగువనంబు మనంబుల మేర దప్పెనో
పొదిఁగిటి నేడ్చుబిడ్డలకుఁ బోయుఁడు పాలు విడుండు లేఁగలఁ
మొదవులకుఁ నిజేశ్వరుల ముద్దియలార భజింపుఁ డొప్పుగన్. 980

చ. వనితలు నన్నుఁ గోరి యిట వచ్చితి రింతఁ గొఱంత లేదు మే
లొనరె సమస్తజంతువులు నోలిఁ బ్రియంబులు గావె నాకు నై
నను నిలువంగఁ బోలదు సనాతనధర్మము లాఁడువారికిం
బెనిమిటులఁ భజించుటలు పెద్దలు సెప్పుచు నుందు రెల్లెడన్. 981

క. థ్యానాకర్ణనదర్శన, గానంబుల నాతలంపు గలిగినఁ జాలుం
బూనెదరు కృతార్థత్వము, మానవతుల్ చనుఁడు మరలి మందిరములకున్.

వ. అని పలికిన విని. 983

సీ. విరహాగ్ని శిఖలతో వెడలునిట్టూర్పుల ముమ్మరంబులఁ దాఁకి మోము లెండ
గన్నుల వెడలెడికజ్జలధారలు కుచకుంకుమంబుల గ్రొచ్చి పాఱఁ
జెక్కులఁ జేర్చినచేతులవేఁడిమి మోముఁదమ్ముల మేలిమురువు డిందఁ
బొరిఁబొరిఁ బుంఖానుపుంఖంబు లై తాఁకుమదనుకోలలధైర్యమహిమ సెదర

తే. దుఃఖభరమున మాటలు దొట్రుపడఁగఁ, బ్రియము లాడనిప్రియుఁజూచి బెగ్గడిల్లి
చరణముల నేలవ్రాయుచు సంభ్రమమునఁ, గాంత లెల్లను వగల నాక్రాంతలగుచు.

వ. ఇ ట్లనిరి. 935

మ. ఆకటా నమ్మితి మేము క్రూరుఁ డని నిన్నర్హాంబె మాయిండ్లలో
సలవ్యాప్తుల డించి నీపదసరో జాతంబు లర్చింపఁ జొ
క్కక యేతెంచితి మీశుఁ డాధ్యుఁడవు మోక్షాసక్తులం గాచుపో
లికఁ గావం దగుఁ గావవే విడువ మేలే కాంతలఁ భ్రాంతలన్. 986

మ. పతుల బిడ్డల బంధుల సతులకుం బాటించు ధర్మ
స్థితి యీ నంటివి దేహధారిణులకుఁ ధర్మజ్ఞ చింతింపుమా
పతిపుత్రాదికనామమూర్తి వగుచుఁ భాసిల్లునీయందుఁ ద
త్పతిపుత్రాదికవాంఛఁ సలిపి సంభావించు టన్యాయమే. 987

మత్తకోకిలము. నీపయిఁ రతి సేయుచుందురు నేర్పరుల్ సతతప్రియో
ద్దీపకుండవు గాన నెవ్వఁగఁ దెచ్చు నాథసుతాదులం
జూప నేటికి మన్మహాళలు నుట్టి నీకడ నుండఁగాఁ
బాప నేల మదీయతాపముఁ బాపఁ బోలుఁ గృపానిధీ. 988

సీ. నీపాదకమలంబు నెమ్మి డగ్గఱఁ గాని తరలి పోవంగఁ బాదములు రావు
నీకథాబ్జంబులు నెఱి నంటి తివఁ గాని తక్కినపనికి హస్తములు సొరవు
నీవాగమృతధార నిండఁ గ్రోలఁగఁ గాని చెవు లన్యభాషలు నేరి వినవు
నీసుందరాకృతి నియతిఁ జూడఁగఁ గాని చూడ వన్యంబులఁ జూడ్కికవలు

ఆ. నిన్నకాని పలుక నేరవు మాజిహ్వ, లొల్ల ననుచుఁ బలుకనోడ వీవు
మామనంబు లెల్ల మరపించి దొంగిలి, తేమి సేయువార మింకఁ గృష్ణ. 989

చ. సిరికి నుదారచిహ్నములు సేయుభవచ్చరణారవిందముల్
సరసిజనేత్ర మాతపముసంపదఁ జేరితి మెట్టకేలకుఁ
మరలఁగ లేము మామగలమాటల నొల్లము పద్మగంధముల్
మరగినతేఁటు లన్యకుసుమంబులచెంతను జేర నేర్చునే. 990

ఆ. సనతులేక నీవిశాలవక్షస్థలిఁ, దొలసితోడఁ గూడఁ దోయజాక్ష
మనుపు మనుచు నెప్పుడు మాకాంత నీపాద,కమలరజముఁ గోరుఁగాదె కృష్ణ.

ఉ. అత్తలు మామలుఁ వగవ నాఁటిడి కోడక నాథులఁ శుగా
యత్తులఁ జేసి యిల్వారుస లాఁటిడి వోవఁగ నీదునవ్వులఁ
మెత్తనిమాటలఁ మరుఁడు మేకొని యేఁచిన వచ్చినార మే
పొత్తుల నొల్లమోపురుషభూషణ దాస్యము లిచ్చి కావవే. 992

మ. మగువల్ సిక్కరె తొల్లివల్లభులకుఁ మన్నించి తద్వల్లభుల్
మగపంతంబు దలంపరే తగులములో మాపాలనే పుట్టినే
మగవా రాడెడుమాటలే తగవు నీమాటల్ మనోజాగ్నిచే
బొగులం జాలము కొఁగిలింపుము మముం బుణ్యంబు పుణ్యాత్మకా. 993

ఉ. కుండలదీప్తగండమును గుంచితకుంతలఫాలమున్ సుధా
మండితపల్లవాధరము మంజులహాసవిలోకనంబు నై
యుండెడునీముఖంబుఁ గని యుండఁగ వచ్చునె మన్మథేక్షుకో
దండవిముక్తబాణముల దాసుల మయ్యెద మాదరింపవే. 994

సీ. నీయధరామృతనిర్ఝరంబుల నేఁడు నేరి వాతెఱిలపైఁ జిలుక కున్న
నీవిశాలాంచితనిర్మలవక్షంబుఁ గుచకుట్మలంబులఁ గూర్ప కున్న
నీరమ్యతరహస్తనీరజాతంబులు చికురబంధంబులఁ జేర్ప కున్న
నీకృపాలోకననివహంబు మెల్లన నెమ్మొగంబులమీఁద నెఱిప కున్న
ఆ. నీనవీనమాననీయసల్లాపంబు, కర్ణరంధ్రదిశలఁ గప్ప కున్న
నెట్లు బ్రదుకువార మెందుఁ జేరెదువార,మధిపవినఁగఁదగదె యాఁడుకుయులు.

మ. భవదాలోకనహాసగీతజము లై భాసిల్లుకామాగ్నులఁ
భవదీయాధరపల్లవామృతముచేఁ బాపం దగుం బాపవే
ని వియోగానలహేతిసంహతులచే నీ లై భవచ్చింతలఁ
భవదంఘ్రిద్వయవీథిఁ బొంచెదము నీపాదంబులానం బ్రియా. 996

క. తరుమృగఖగగోగణములు, కర మొప్పెడునిన్నుఁ గన్నఁ గానము విన్నం
గరఁగి పులకించు నబలలు, గరఁగరె నినుఁ గన్న నీదుగానము విన్నన్. 997

సీ. ఈపంచబాణాగ్ని నేమిట నార్తుము నీమంజువాగ్వృష్టి నెగడదేని
నీమన్మంథాంభోధి నేర్తోవఁ గడతుము నీదృష్టి నావ లై నిలువదేని
నీచిత్తజధ్వాంత మేజాడఁ జెఱుతుము నీహాసచంద్రిక నిగుడదేని
నీదర్పకజ్వర మేభంగి నడఁతుము నీనవాధరసుధ నింపవేని
ఆ. నెట్లు నిర్వహింతు మేలాగు మాలాగు, కరుణ సేయ వేనిఁ గదియ వేని
మరుఁడు నిర్దయుండు మన నిచ్చునే యశో, దాకుమార యువతిధైర్యహార.

క. అమరులఁ గాచినహార్క్రియఁ, గమలేక్షణ నీవు నేఁడు కరుణ నభయహ
స్తము మాయురమఁల శిరములఁ బ్రమదంబున నిడుము మార్కొపాల్పడకుండన్.

క. కట్టా తలమునుకలునై, దట్టపునిరవాబ్ధితెరలు తరుణుల నేఁచ
నెట్టుక దరిఁజేర్ప వయో, కట్టిఁడివి గదా కుమార కరుణోదారా. 100

వ. అని యిట్లు కుసుమశరునిశరపరంపరాపరవ లై మోపికలు లేక పలికిన గోపి
కలదీనాలాపంబులు విని నవ్వి యోగేశ్వరేశ్వరుం డయినకృష్ణుం డాత్మా
ముండై వారలతో రమించె నప్పుడు. 101

మ. కరుణాలోకములం బటాంచలకచాకర్షంబులన్ మేఖలా
కరబాహుస్తనమర్మనంబుల నఖాంకవ్యాప్తులన్ నర్మవా
క్పరిరంభంబుల మంజులాధరసుధాపానంబులం గాంతలం
గరఁగించెన్ రతికేళిఁ గృష్ణుఁడు గృపం గందర్పుఁ బాలార్చుచున్. 102

క. మక్కువ వికసితవదనలు, సక్కఁగఁ దనుఁ గొల్వ హాసచంద్రికతోడ
మిక్కిలి మెఱసెను గృష్ణుఁడు, చుక్కలగమినడిమిపూర్ణసోమునిభంగిన్. 1003

ఆ. సతులు దన్నుఁ బాడ సంప్రీతి నాడుచు, నటుత నున్న వైజయంతితోడ
వనజలోచనుండు వనభూషణుం డయ్యె, యువతిజనశతంబు లోలిఁ గొలువ

ఉ. చిక్కక యాళుఁ డై యొదిరిఁ జిక్కుల బెట్టెడిమాయలానికిం
జిక్కి కృతార్థ లై మరునిచిక్కులఁ జొక్కి లతాంగు లుండఁగా
మక్కువ శాంతి సేయుటకు మన్నన సేసి ప్రసన్నుఁ డౌటకుం
జక్కన నావిభుండు గుణశాలి దిరోహితుఁ డయ్యె నయ్యెడన్. 1005

వ. ఇట్లు హరి గనుమొఱుఁగి చనినతఱిం గానక కరిం బాసి తిరుగుకరేణులపెల్లున
నుల్లంబు దల్లడిల్ల వల్లవకాంతలు తదీయగమనహాసలీలావిలాసవీక్షణవిహార
వచనరచనానురాగంబులం జిత్తంబులు గోల్పడి వివిధచేష్టలకుం బాల్పడి తదాత్త
కత్వంబున నేన నేన కృష్ణుండ నని కృష్ణగుణావేశంబులం జరియించుచు. 1006

క. భూతములలోనఁ వెలిఁ బ్ర,ఖ్యాతుం డగునట్టివానిఁ గాంతలు కాళిం
దీతీరవనాంతరముల, భ్రాంతిఁ వెదకంగఁ జనిరి పాదుచు నధిపా. 1007

సీ. పున్నాగ కానవే పున్నాగవందితుఁ దిలకంబ కానవే తిలకనిటలు
ఘనసార కానవే ఘనసారశోభితు బంధూక కానవే బంధుమిత్రు
మన్మథ కానవే మన్మథాకారుని వంశంబ కానవే వంశధరునిఁ
జందన కానవే చందనశీతలుఁ గుందంబ కానవే కుందరదను

తే. నింద్రభూజమ కానవే యింద్రవిభవుఁ
గువలవృక్షమ కానవే కువలయేశుఁ
బ్రియకపాదప కానవే ప్రియవిహారు
ననుచుఁ గృష్ణుని వెదకిరయ్యబ్జముఖులు. 1003

వ. మఱియును. 1009

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు కృపారసంబు పై
జల్లెడువాఁడు మౌళిపరిసర్పితపింఛమువాఁడు నవ్వు రా
జిల్లెడుమోమువాఁ డొకఁడు చెల్వలమానధనంబుఁ దెచ్చె నో
మల్లియలార మీపొదలమాటున లేఁడు గ దమ్మ చెప్పరే. 1010

ఉ. అంగజు నైనఁ జూడ హృదయంగముఁ డై కరఁగించువాఁడు శ్రీ
రంగదురంబువాఁడు మధురం బగువేణురవంబుహాఁడు మ
న్మంగజుపువ్వుఁదూపులకు నగ్గము సేసి లవంగలుంగనా
రంగములార మీకడకు రాఁడు గదా కృప నున్నఁ జూపరే. 1011

సీ. మానినీమన్మథు మాధవుఁ గానరే సలలితోదారవత్సకములార
సలలితోదారవత్సకవైరిఁ గానరే సుందరోన్నతలతార్జునములార

సుందరోన్నతలతార్జునభంజుఁ గానరే ఘనతరలసదశోకంబుహార
ఘనతరలసదశోకసూ ర్తిఁ గానరే నవ్యరుచిరకాంచనంబులార
ఆ. నవ్యరుచిరకాంచనకిరీటుఁ గానరే, గహనపదవికురవకంబులార
గహనపదవికురవకనివాసిఁ గానరే, గణికలార చారుగణికలార. 1012
సీ. అడె నందనందనుం డంతర్హి తుం డయ్యెఁ బాటలీతరులార పట్టి రమ్మ
హేలావతులఁ గృష్ణ యేల పాసితివని యై లేయలతలార యడుగ రమ్మ
వనజాక్షుఁ డిచటికి వచ్చి డాఁగఁడు గదా చూతమంజరులార చూడ రమ్మ
మానినీమదనుతో మా రాక యేఁగించి మాధవీలతలార మనుప రమ్మ
ఆ. జాతిసతుల బాయ నీతియే హరి కని, జాతులార దిశలఁ జాట రమ్మ
కదళులార పోయ కదలించి శిఖిఁంచ, జూటుఁ దెచ్చి కరుణఁ జూప రమ్మ.
క. హరిచరణములకుఁ బ్రియవై, హరి నిను మన్నింప భద్ర మందెడుతులసీ
హరి నీదెస రాఁడు గదా, హరిచొ ప్పెఱిఁగించి శుభము లందింపఁ గదే.
తే. పొగడఁ దగువానిఁ గానరె పొగడలార,యీడెఱుంగనివిభుఁ జూపుఁ డీడలార
మొల్ల మగుకీ ర్తివాఁడేడి మొల్లలార, శుకనిగడితునిఁ జెపుఁడు కింశుకములార.
క. తరుణీకుచకుంకుమయుత, హరికంధరదామగంధ మడరెడుఁ జూడ్కుల్
హరిఁ గనినపగిదిఁ దనరెడి, హరిణీ హరిజాడఁ బుణ్య మయ్యెఁడిఁ జెపుమా.
క. కిటి యై కొఁగిటఁ జేర్చెను, వటుఁ డై వర్ధిల్లి కొలిచె వడిఁ గృష్ణుం డై
యిటఁ బద చిహ్నము లిడెఁ గ్రిం,దటిబామున నేమి నోఁచి తమ్మ ధరిత్రీ. 1017
వ. అనుచు మదనోన్మాదచి త్తలై తదాత్మకత్వంబునఁ గృష్ణులీలల ననుకరించుచు.
సీ. పూతన యై యొక్కపొలఁతి చరింపంగ శౌరి యై యొకకాంత చన్నుగుడుచు
బాలుఁ డై యొకభామ పాలకు నేడ్చుచో బండినే ననులేమఁ బాఱఁ దన్ను
సుడిగాలి నని యొక్కసుందరి గొనిపోవ హరి నని వర్తించు నబ్జముఖియు
బకుఁడ నేనని యొక్కపడఁతి సంరంభింపఁ బద్మాక్షుఁ డనుకొమ్మ పరిభవించు
ఆ. నెలమి రామకృష్ణు లింతు లిద్దఱు గాఁగ, గోపవత్సగణము గొంద ఱగుదు
రసురవైరి ననుచు నబల యొక్కతె చీరఁ, బసుల మనెడిసతుల భరతముఖ్య.
ఆ. లోక మెల్ల గుఱిలోపల నున్నది, మాధవుండ నేను మాత వీవు
చూడు మనుచు నొక్కసుందరియొకతెకు, ముఖముఁ దెఱచిచూపు ముఖ్యచరిత.
క. వెన్నలు దొంగిలి తినియెడి, వెన్నుఁడ నని యొకతె నుడువ వేఱొక్కతె చే
సన్నల యశోద నంచును, గ్రన్నన కుసుమములదండఁ గట్టు నిలేళా. 1021
క. కాళియఫణి యిది వీరలు, కాళియఫణిసతులు మ్రొక్కఁ గడఁగిరి నే గో
పాలకుమారుఁడ ననుచును, లీలాగతి నాడు నొక్కలేమ నరేంద్రా. 1022
క. తరుణులు గోపకు లంచలు, హరిహాయుఁ డిదె వాన గురిసె హరి నే నని భా
సురచేలాంచల మొక్కతె, గిరి నెత్తెద ననుచు నేత్తుఁ గొంగేల నృపా. 1023

క. మీరలు గోపకులే నసు, వారిని దావాగ్ని వచ్చె నటు సూడకుఁడీ
వారించెద నని యొక్కఁ తె, సేరి బయల్ కబళనంబు సేయు నరేంద్రా. 1024

వ. ఇట్లు తన్మయత్వంబున గోపసుందరులు బృందావనంబునం గలతరులతాదుల హరి నడుగుచు దుర్గమంబు లయినవిపినమార్గంబులసరోజాతకేతనహలకులిశకల శాంకుశాదిశుభలక్షణలక్షితంబు లయి మనోహరంబు లయినహరిచరణంబుల చొప్పుఁ గని తప్పక చెప్పికొనుచుఁ దమలో ని ట్లనిరి. 1025

సీ. కొమ్మకుఁ బువ్వులు గోసినాఁ డిక్కడ మొనసి పాదాగ్రంబు మోపినాఁడు
సతి నెత్తుకొని వేడ్క జరిగినాఁ డిక్కడఁ దృణములోఁ దోఁపదు తెఱవజాడ
ప్రియకు ధమ్మిల్లంబు వెట్టినాఁ డిక్కడఁగూర్చున్న చోటిదె కొమరుమిగులు
నింతికిఁ గెమ్మోవి యిచ్చినాఁ డిక్కడ వెలఁది నిక్కినగతి విశద మయ్యె

ఆ. సుదతితోడ నీరు పొచ్చినాఁ డిక్కడఁ, జూచి తా వెడలిన చోటు లమ్మరెఁ
దరుణిఁ గాముకేళిఁ దనిపినాఁ డిక్కడ, ననఁగి పెనఁగి యున్న యంద మొప్పె.

వ. మఱియును. 1027

సీ. ఒకయెలనాఁగచే యూఁదినాఁ డిక్కడ సరస మున్నవి నాల్గుచరణములును
నొకనీలవేణితో నొదిఁగినాఁ డిక్కడ మగజాడలో నిదె మగువజాడ
యొకలేమ మ్రొక్కిన నురివినాఁ డిక్కడ రమణి మ్రొక్కినచొప్పురమ్యమయ్యె
నొకయింతి కెదురుగా నొలసినా, డిక్కడ ననోన్యముఖములై యంఘ్రిలొప్పె

ఆ. నొకతె వెంటఁ దగుల నుండక యేఁగినాఁ, డడుగుమీఁదఁదరుణియడుగులమరె
నబల లిరుగెలంకులందు రాఁ దిరిగినాఁ, డాఁటుపదము లున్నవమ్మ యిచట.

సీ. ఈచరణంబులే యిందునిభానన సనకాదిమునియోగసరణి నొప్పు
నీపాదతలములే యొలనాఁగ శ్రుతినధూసీమంతవీథులఁ జెన్ను మిగులు
నీపదాబ్జంబులే యిభకులోత్తమయాన పాలేటిరాచూలిపట్టుఁ గొమ్మ
లీసుందరాంఘ్రిలే యిందీవరేక్షణ ముక్తికాంతాస్తనోమోహనంబు

ఆ. లీయడుగులరజమె యింతి బ్రహ్మేశాది, దివిజవరులు మౌళిదశలఁ దాల్తు
రనుచుఁ గొంద అబల లబ్జాక్షుఁ డేఁగిన, క్రమముఁ గనియు నతనిఁ గానరైరి.

వ. అప్పుడు. 1030

సీ. పతులదైన్యంబును భామలక్రౌర్యంబుఁ జూపుచు విభుఁ డొక్కసుదతితోడ
విహరింప నది యెల్ల వెలఁదుల వర్జించి నాయొద్ద నున్నాఁడు నాథుఁ డనుచు
గర్వించి రాఁ జాలఁ గమలాక్షి మాపున నిడుకొనుమనుఁడు నయ్యాశ్వరుండు
మొఱఁగిపోయినఁ దాపమును బొంది యోకృష్ణ యొక్కఁడఁ జనితి ప్రాఁతశరమణ

తే. నీకు వరవుడ నయ్యోద నిలువు మనుచు, వగవఁ గొందఱుకాంత లావనితఁ జూచి
ఏఁటఁడు మన్నింప గర్వించి పసజనేత్ర, చిక్కఁ జేఁ డని వెఱఁగుసు జెంది రపుడు.

వ. మఱియును. 1032

సీ. ఈపాదరింటిలో నిందాఁకఁ గృష్ణుండు నాతోడ మన్మథనటన మాడె
నియోష్ఠుల మగుచోట నిందాఁకఁ జెలువుండు గాఢంబుగా నన్నుఁ గౌఁగిలించె
నీయహిజమునీడ నిందాఁక సుభగుండు చిట్టంబుచేతల సిగ్గు గొనియె
నీపుష్పలతపొంత నిందాఁక దయితుండు ననుఁ డాసి యధరపానంబు సేసె
ఆ. నీప్రసూనవేది నిందాఁక రమణుండు, గుసుమదామములను గొప్పుఁ దీర్చె
ననుచుఁ గొంద ఱతివ లంభోజనయనుని, పూర్వలీలఁ దలఁచి పొగడి రధిప.

మ. అని యిబ్భంగి లతాంగు లందఱును బృందారణ్యమం దీశ్వరున్
వనజాక్షుం బరికించి కానక విభున్ వర్ణించుచుం బాడుచున్
ఘనముల్ మాటలుఁ జేష్టలుం గ్రియలు నమ్మానాథుపైఁ జేర్చి వే
చని రయ్యామునసైకతాగ్రమునకున్ సంత్యక్తగేహాచ్ఛలై. 1034
వ. చని గోపికలు హరి నుద్దేశించి యి ట్లనిరి. 1035

గోపికాగీతలు

క. నీవు జనించినకతమున, నోవల్లభ లక్ష్మి మంద నొప్పె నధిక మై
నీవెంటనె ప్రాణము లిడి, నీవా రరసెదరు చూపు నీరూపంబున్. 1036
క. శారదకమలోదరరుచి, చోరక మగుచూపులలన సుందర మిమ్ముం
గోరి వెల యీనిదాసుల, ధీరత నొప్పించు టిది వధించుట గాదే. 1037
ఆ. విషజలంబువలన విషధరదానవు, వలన బాలవానవలన వహ్ని
వలన నున్నవానివలనను రక్షించి, కుసుమశరునిబారిఁ గూల్పఁదగునె. 1038
ఉ. నీవు యశోదబిడ్డఁడవె నీరజనేత్ర సమస్తజంతుచే
తోవిదితాత్మ వీశుఁడవు తొల్లి విరించి దలంచి లోకర
క్షావిధ మాచరింపు మని సన్నుతి సేయఁగ సత్కులంబునఁ
భూవలయంబుఁ గావ నిటు పుట్టితి గాదె మనోహరాకృతిన్. 1039
ఆ. చరణసేవకులకు సంసారభయమును, బాపి శ్రీకరంబు పట్టు గలిగి
కామదాయి యైనకరసరోజంబు మా మస్తకముల నునిచి మనుపు మీశ.
ఉ. గోవులపెంటఁ ద్రిమ్మరుచుఁ గొల్చినవారలపాపసంఘముల్
ద్రోవఁగఁ జాలి శ్రీఁ దనరి దుష్టభుజంగఫణాలతాగ్రసం
భావిత మైననీచరణపద్మము చన్నులమీఁద మోపి త
ద్భావనజపుష్పభల్లభవబాధ హరింపు పరింపు మాధవా. 1041
క. బుధరంజనియును సూక్తయు, మధురయు నగునీదువాణి మరగించెను నీ
యధరామృతసంసేవన,విధి నంగజతాప మెల్ల విడిపింపఁగదే. 1042
క. మగువలయెడ నీక్రౌర్యము, దగునే నిజభక్తభీతిదమనుఁడ వకటా
తగదు భవద్దాసులకును, నగుమొగమున్ జూపి కావు నళినదళాక్షా. 1043
మ. ఘనలక్ష్మీయుత మై వినఁ శుభద మై కామాదివిధ్వంసి యై

సనకాదిస్తుత మై నిరంతరతపస్సంతప్తపున్నాగజీ
వన మై యొప్పెడునీకథామృతము ద్రావం గల్గునే భూరిదా
ననిరూఢత్వము లేనివారలకు మానారీమనోహారకా.

క. నీనగవులు నీచూడ్కులు, నీనానావిహరణములు నీధ్యానంబుల్
నీనర్తాలాపంబులు, మానసముల నాఁటి నేఁడు మగుడవు కృష్ణా. 1045

ఆ. ఘోషభూమి వెడలి గోవుల మేపంగ, నీరజాభ మైననీపదములు
గసవు శిలలుఁ దాఁకి కడునొచ్చునో యని, కలఁగుమానసములు కమలనయన.

ఉ. మావటివేళ నీవు వనమధ్యము వెల్వడి వచ్చి గోష్పద
ప్రాపితధూళిధూసరితభాసితకుంతల మై సకోరుహో
ద్దీపిత మైననీమొగము ధీరజనోత్తమ మాకు వేడ్కతోఁ
జూపి మనంబులక్ మరునిఁ జూపుదు గాదె క్రమక్రమంబునన్. 1047

ఆ. భక్తకామదంబు బ్రహ్మసేవిత మిలా, మండనంబు దుగిఖమర్దనంబు
భద్రకరమునై నభవదంఘ్రియుగముమా, యురములందురమణ యునుపఁదగదె.

ఆ. సురతవర్ధనంబు శోకాపహరణంబు, స్వరితవంశనాళసంగతంబు
నన్యరాగజయము నైననీమధురాధ, రామృతమునఁ దాప మార్పు మీశ.

ఉ. నీ వడవిం బగల్ దిరుగ నీకుటిలాలకలాలితాస్య మి
చ్ఛావిధిఁ జూడ కున్న నిమిషంబులు మాకు యుగంబు లై చనుం
గావున రాత్రు లైన నినుఁ గన్నుల నెప్పుడుఁ జూడ కుండ ల
క్ష్మీనర తెప్ప లడ్డముగఁ జేసె నిదేల విధాత కూరుఁ డై. 1050

ఉ. అక్కట బంధులుక్ మగలు నన్నలుఁ దమ్ములుఁ బుత్రకాదులుక్
నెక్కొని రాత్రిఁ బోకుఁ డన నీమృదుగీతరవంబు వీనులక్
వెక్కస మైన వచ్చితిమి వేగమె మోహము నొంది నాథ నీ
వెక్కడఁ బోయితో యెఱుఁగ మీక్రియ నిర్దయుఁ డెందుఁ గల్గునే. 1051

తే. మదనుఁ డార్వంగ నీ వాడుమంతనములు, నవరసాలోకనం బగునగు మొగంబు
కమల కిరవైనమహితవక్షస్థలంబు, మామనంబుల లోఁగొని మరపె కృష్ణ.

మ. అరవిందంబులకంటెఁ గోమలము లై యందంబు లైయున్న నీ
చరణంబుల్ కఠినంబు లై మొనయు మాచన్నుంగవల్ మోపఁగా
నెరియం బోలు న టంచుఁ బొక్కుదుము నీ యాకర్కశారణ్యభూ
పరిసంచారము కృష్ణ నీప్రియులకుం బ్రాణవ్యథం జేయదే. 1053

క. కట్టా మున్నథుకోలలు, నెట్టన నోఁ నాట బెగడి నీపాదంబుల్
పట్టికొనఁగ వచ్చినమము, నట్టడవిని డించి పోవ నాయమె కృష్ణా. 1054

క. హృదయేశ్వర మాహృదయము, మృదుతరమఁగ జేసి తొల్లి మిక్కిలి కడ నీ
హృదయము కఠినము చేసెను, విదియసౌభాగ్య మిట్టిసుంవము గలదే. 1055

ఉ. క్రమ్మి నిశాచరుల్ సురనికాయములక్ వడిఁ దాఁకి వీఁక వా
లమ్ములతెట్టెముల్ వఱపఁ నడ్డము వచ్చి జయింతు వండ్రు ని
న్నమ్మినముగ్ధలక్ రహితనాథల నక్కట నేఁడు రెండుమూఁ
డమ్ములయేటుకాఁ డెగవ నడ్డము రాఁ దగదే కృపానిధీ. 1056

క. తియ్యవిలుకాఁడు డీకొని, ప్రయ్యలుగాఁ దూఱనేసె వనితలమనముల్
వియ్యాన నింక నయినం, గు య్యాలింపం గ దయ్య గోవింద హరీ. 1057

మ. అని యి ట్లంగన లంచితస్వరముతో నంకించుచుం బాడుచుం
దను రావే యని చేరి యేడున జగత్త్రాణుండు త్రిలోక్యమో
హనుఁ డై మన్మథమన్మథుం డయి మనోజ్ఞాకారి యై హరి యై
ఘనపీతాంబరధారియై పొడమెఁ దత్కాంతాసమీపంబునన్. 1058

క. వచ్చినవల్లభుఁ గనుఁగొని, విచ్చేసె నటంచు సతులు వికసితముఖు లై
యచ్చుగ ప్రాణము లొడలికి, వచ్చిన నిలు చుండునవయవంబులభంగిన్. 1059

సీ. అబల యొక్కతె భక్తి నంజలి గావించి ప్రాణేశుకెంగేలు వట్టికొనియె
నింతి యొక్కతె జీవితేశ్వరుబాహువు మూఁపున నిడికొని ముదము నొందె
వనిత యొక్కతె తనవల్లభుతాంబూలచర్విత మాత్మహస్తమునఁ దాల్చెఁ
బడఁతి యొక్కతె ప్రియుపదములు విరహాగ్నితప్తకుచంబులఁ దాపుకొనియె

ఆ. భామయొకతె భ్రుకుటిబంధంబు గావించి, ప్రణయభంగరోషభాషణమున
దష్టదశన యగుచు దండించుకైవడి, వాఁడిచూడ్కిగముల వరునిఁ జూచె.

క. హరిముఖకమలముఁ జూచుచుఁ, దరుణి యొకతె తెప్పలిడక తనియకయుండెన్
హరిపదకమలముఁ జూచుచు, మురగి తనివి లేనిసుజనుమాడ్కి నరేంద్రా.

ఉ. ఒక్కలతాంగి మాధవునియుజ్జ్వలరూపము సూడ్కిలీవలం
జిక్కఁగఁ బట్టి హృద్గతముఁ జేసి వెలిం జన కుండ నేత్రముల్
గ్రక్కున మూసి మేనఁ బులకంబులు గ్రమ్మఁగఁ గౌఁగిలించుచుం
జొక్కము లైనలోచవులఁ జొక్కుచు నుండెను యోగికైవడిన్. 1062

సీ. ఎలయించి ప్రాణేశ యెందుఁ బోయితి వని తోరంపుటలుకతో దూఱె నొకతె
జలజాక్ష ననుఁ బాసి చనఁగ నీపాదంబు లెట్లాడె ననివగ నెయిదె నొకతె
నాథ నీ వరిగిన నాప్రాణ మున్నది కూర్మి యే యిది యని కుందె నొకతె
యీశ్వర నను నిన్ను నిందాఁకఁ బాపెనే పాపపునిధి యని పలికె నొకతె

ఆ. తలఁగి పోవునట్టిత ప్పేమి సేసితి, నధిప పలుకు ధర్మ మనియె నొకతె
యేమినోముఫలమొ హృదయేశనీమోము, మరలఁగంటిమనుచుమసలె నొకతె.

క. పలికినఁ బ్రతిజ్ఞఁ దప్పెడిఁ, బలికించినఁ గాని రమణుఁ బలుక న టంచుం
గలకంఠి యొకతె చెలితోఁ, బలుకుల నవ్యతములు గురియుపగిదిం బలికెన్.

క. పట్టినఁ గాని పనోవిభుఁ, బట్టఁ గదా యంచు నొక్కబాలిక సఖచే

పట్టుకొని చెప్పె ధైర్యము, పట్టెల్లను మరునిచెంకిపట్టు గ నధిపా. 1065

క. చెలువుఁడు చెప్పక పోయిన, సొలపున నొకముగ్ధ మున్నుచూడ ననుచు నోఁ
దల వంచి యుండఁ జాలక, దల యెత్తును లోన మగఁడు దల యెత్త నృపా.

వ. ఇవ్విధంబున. 1067

క. హరిసురుచిరలలితాకృతిఁ, దరుణులు గని ముక్తవిరహతాపజ్వర లై
పరమోత్సవంబు సలిపిరి, పరమేశ్వరుఁ గనినముక్తబంధుల భంగిన్. 1068

వ. అంత నక్కాంతుండు గాంతాజనపరిక్రాంతుం డై వనాంతరంబున శక్తినికరసం
యుక్తుం డైనపరమపురుషుండునుం బోలె వారలం దోడ్కొని మందారకుందకు
సుమపరిమళమిళిత పవమానమానితమధుకరనికరఝుంకారసుకుమారంబును శర
త్కాల చంద్రకిరణసందోహసందళితాంధకారంబును యమునాతరంగసంగత
కోమలవాలుకాస్థారంబును నై యమలినం బైనపులినంబు ప్రవేశించె వారును
జ్ఞానకాండంబున నీశ్వరుం గని శ్రుతులు ప్రమోదంబునం గామానుబంధంబులు
విడిచినవిధంబున హరిం గని విరహవేదనలు విడిచి పరిపూర్ణమనోరథ లై.

క. పాతీననయన లెల్ల న, కాతిన్యపటాంచలములఁ గౌతుకములు హృ
త్పీతముల సందడింపఁగఁ, బీతముఁ గల్పించి రంతఁ బ్రియునకు నధిపా. 1070

ఆ. పరమయోగిహృదయభద్రపీఠంబుల, నుండుమేటి వ్రజవధూత్తరీయ
పీఠమున వసించి పెంపారెఁ ద్రిభువన, దేశలక్ష్మి మేనఁ దేజరిల్ల. 1071

మ. మదనోద్దీపకుఁ డైననాథునికి సమ్మానంబు గావించుచుఁ
ముదితల్ హాసవిలోకవిభ్రమములఁ మోదించుచుం జేరి త
త్పదముల్ హస్తతలంబులం బిసుకుచుం బై ముట్టుచుఁ దూఁచుచుం
జదురుల్ వల్కుచుఁ గూర్మి ని ట్లనిరి యీషత్కోపదీప్తాస్య లై. 1072

క. కొలిచినఁగొలుతురుకొందఱు, గొలుతురు దముఁ గొలువకున్నఁగొందఱుపతులం
గొలిచినను గొలువ కున్నను, గొలువరు మఱి కొంద రెలమి గోపకుమారా.

వ. అని తన్నుద్దేశించి రహస్యంబుగాఁ బలికినసుందరులపలుకులు విని గోపాలసుం
దరుం డి ట్లనియె. 1074

సీ. కొలిచినఁ గొలుతురు కొందఱు పశువులభజనముభంగిని ఫలముకొఱకు
నై సఖ్యధర్మములందు సిద్ధింపవు కొందఱు తండ్రులగుణముఁ దాల్చి
దయ గలవారలు తగినసుహృత్తులు గొలువనివారలఁ గొల్తు రెపుడు
ధర్మకామంబులు దనరంగఁ గొందఱు కొలువనివారిని గొలుచువారిఁ

ఆ. గొలుచుతలఁపులేమిఁ గొలువ రాత్మారాము, లాప్తకాము లజ్ఞు లతికఠినులు
వారియందుఁ బిదప వానిఁగాఁ జింతించి, యే లతాంగులార యిట్టు లనుట.

క. ఏనిం దెవ్వఁడ నయినం, గా నంగనలార పరమకారుణికుండఁ
గా నసబంధుఁడ నిత్యా, ర్థానము మీ కొసఁగ వలసి తలఁగితిఁ జుండీ. 1076

మ. నను సేవించుచు నున్న వారలకు నే నారూపముం జూపఁ జూ
చినఁ జాలించి మదించి వారు మఱి నన్ సేవింపగో యంచు ని
ర్ధనికుం డాత్మధనంబు సెడ్డ నెపుడుం దత్పారవశ్యంబుఁ దా
ల్చినభంగిన్ ననుఁ బాపి మత్ప్రియుఁడు దాఁ జింతించు నారూపమున్. 1077

తరలము. తగవు ధర్మముఁ జూడ నొల్లక తల్లిదండ్రుల బంధులన్
మగల బిడ్డలఁ బాసి వచ్చినమన్నిషక్తుల మిమ్ము నేఁ
దగదు పాసితిఁ దప్పు సైఁపుడు తద్వియోగభరంబునన్
వగలఁ బొందుచు మీర లాడినవాక్యముల్ వినుఁ చుండితిన్. 1078

శా. పాయనిగేహశృంఖలలఁ బాసి నిరంతరమత్వరత్వముం
జేయుచు నున్న మీకుఁ బ్రతి సేయ యుగంబుల నైన నేర నన్
బాయక కొల్చుచూనసము ప్రత్యుపకారము గాఁ దలంచి నా
పాయుటఁ దప్పుగాఁ గొనక భామినులార కృపన్ శమింపరే. 1079

క. చక్కగ హరి యిటు పలికిన, చక్కనివాక్యముల నతనిసంగమమున లో
నిక్కినవియోగతాపము, లొక్కట విడిచిరి లతాంగు లుర్వీనాథా. 1080

రాసక్రీడాభివర్ణనము

ఉ. ఆసమయంబునన్ విభుఁ డనంతుఁడు గృష్ణుఁడు చిత్రమూర్తి యై
చేసెను మండలభ్రమణశీలపరస్పరబద్ధబాహుకాం
తాసువిలాసముఁ బహువిధస్ఫురితాననహస్తపాదవి
న్యాసము రాసముం గృతవియచ్చరనేత్రమనోవికాసమున్, 1081

వ. ఇట్లు బహుగతులం దిరుగ నేర్పరి యగుహరి దర్పించి తనయిరుగెలంకుల నలం
కృత లయి కళంకరహితచంద్రవదన లిద్దఱుముద్దియ లుద్దిగొని వీణ లందుకొని
వీణలం బ్రవీణలై సొంపుమెఱసి యింపుగ వాయించుచు నానందలహరీనిధానం
బగుగానంబు సేయ నవిరళం బై తరళంబు గానివేడుక సరళం బగుమురళంబు
లీలం గేల నందుకొని మధురం బగునధరంబునం గదియించి మించి కామినీ
జనకబరికాసౌగంధికగంధబంధురకరాంగుళీకిసలయంబులు యతిలయంబులం
గూడి వివరంబుగ మురళీవివరంబుల సారించి పూరించుచు సరి లేనిభంగిం
ద్రిభంగి యై కమలకర్ణికాకారంబున నడుమ నిలిచి మఱియు గోపసుందరు
లెందఱందఱకు నంద అయి సుందరులకవలియెడలం దానును దన కవలియెడల
సుందరులును దేజరిల్ల సృత్తవిద్యామహార్ణవవేలావలయవలయితం బై విస్తృతా
ఖండలం బైనరాసమండలంబు గల్పించి వేల్పులు హర్షంబునం గుసుమవర్ష
బులు గురియ నందుఁ బ్రసూనమంజరీసహచరంబులైన చంచరీకంబులమించుప్రక
టించుచు సువర్ణమణిమధ్యగంబులై నమహేంద్రనీలంబులతెఱంగు నెఱిపుచుఁ
గరిణీవిహారబంధురంబులై నసింధురంబులచెలువు గైకొనుచుఁ బల్లవితకుసుమిత

లతానుకూలంబులై నతమాలంబులసొబగునెగడించుచు మెఱపుఁదీవల నెడనెడం
బెడం గడరునల్ల మొగిళ్ల పెల్లు సూపుచు తరంగిణీసంగతంబు లయినరోహణాచల
శృంగంబులబాగు లాగించుచు జగన్మోహనుండై యుండిరక్తకమలారుణంబులును
జంద్రసకలనిర్మల నఖరసంస్ఫురణంబులును సనకసనందనాదియోగీంద్రమానసా
భరణంబులును నయినబరణంబులు గడియ నిడి సమస్థితి నంజలిపుటంబులం
బుప్పంబు లుల్లసిల్లఁ జల్లి సల్లలితకమలప్రశస్తంబు లయినహస్తంబులు వల్ల
వీజనులకంఠంబులపై నిడి తాను గీతానుసారంబుగ విచిత్రపాదసంచారం
బులు సలుపుచు వర్తులాకారరాసబంధంబుల నర్తనంబునం బ్రవర్తించి వెండి
యు వ్రేతలుం దానును శంఖ పద్మ వజ్ర కందుక చతుర్ముఖ చక్రవాళ చతు
ర్భద్ర సౌభద్ర నాగ సంద్యావర్త కుండలీకరణ ఖురరీబంధ ప్రముఖంబు లయిన
విశేష రాసబంధంబులకుం జొచ్చి యేకపాద సమపాద వినివర్తిత గతాగత
వలిత వైశాఖమండలత్రిభంగిప్రముఖంబు లైనతానకంబుల నిలుచుచుఁ గనక
కింకిణీమంజులమంజీరశింజనంబులు జగజ్జనకర్ణరజనంబు లై చేరంగ ఘటిత
మర్దితపార్శ్వాగ్రప్రముఖంబు లైనపాదకర్మ భేదంబులు సేయుచు సమపాదశకట
వదనమతల్లీసుప్తిప్రముఖంబు లైనపార్థివచారివిశేషంబులును నపక్రాంతడోలా
పాదసూచీప్రముఖంబు లైనవోర్ధ్వచారివిశేషంబులనుం జూపుచు సురేంద్ర
శాఖిశాఖామనోహరంబులును నపహసితదిక్కరీంద్రకరంబులును ద్రిలోకక్షే
మంకరంబులును నగుకరంబులం దిరంబు లగురత్నకటకంబుల మెఱుంగులు నింగి
చెఱింగులందఱచుకొన నర్ధచంద్ర కర్తరీముఖ కపిత్థ కటకాముఖ శుకతుండ
లాంగూల పద్మకోశ పతాకప్రముఖంబు లైనస్వస్వభావసూచక నానావిధకర
భావంబు లాచరించుచుఁ గటినిబద్ధసువర్ణవర్ణ చేలాంచలప్రభానికరంబులు సుక
రంబు లై దిశాంగనాముఖంబులకు హరిద్రాలేపనముద్రాలంకారంబు లొసం
గుచు నాస్కందితభ్రమరశకటాసనప్రముఖంబు లైనజానుమండలభేదంబులును
నలాత దండలాత లలిత విచిత్రప్రముఖంబు లైనవైష్ణవమండలంబులు నొనర్చు
చుఁగమనీయకంబుకంఠాభిరామంబులునుద్దామతేజస్తోమంబులు నైననీలమా ణిక్య
వజ్రవైదూర్యదామంబులరుచు లిందిరాసుందరీమందిరంబు లయి సుందరంబు
లైనయురంబులం దిరుగుడువడి కలయఁబడ నంగాంతరవాహ్యాకులకు ఛత్రప్ర
ముఖంబు లైనభ్రమరవిశేషంబుల విలసించుచు నిద్దంబు లగుచెక్కుటద్దంబుల
నుద్దవిడిం దద్దయుం బ్రభాసితచంద్రమండలంబు లగుకుండలంబు మెఱుంగు
మొత్తంబులు నృత్యంబు లొనరింపఁ గటిభ్రాంతదండరచితలలాటతిలకమయూర
లలితచక్రమండలనికుంచితగంగావతరణ ప్రముఖంబు లైనకరణంబు లెఱింగించు
చు వెలిగమ్మివిరులసిరులఁ జెన్నుమిగులుకస్నులవలన దీనజనవైన్యకర్కశంబు లై

తనరుకటాక్షదర్శన జాలంబులుజాలంబులై కామినీజననయనమీనంబులనావరింప
లలితకుంచితవికాసముకుళప్రముఖంబు లయినచూడ్కులం దేజరిల్లుచు ననేకపరి
పూర్ణచంద్రసౌభాగ్యసదనంబు లగువదనంబులఁ బ్రసన్నరాగంబులు ప్రకటిం
చుచు నుదంచితపింఛమాలికామయయూఖంబు లకాలశక్రచాపంబులసొంపు సం
పాదింప నికుంచితాకుంచిత కంపితాకంపిత పరివాహిత పరావృత్తప్రముఖంబు
లైనశిరోభావంబులు నెఱిపుచు మృగనాభితిలకంబులు గలనిటలఫలకంబులఁ
జికురంబులనికరంబులు గప్ప నపరాజితసూచికావిద్ధరిచ్ఛిన్న విష్కంభ రేచిత
ప్రముఖంబు లగునంగహారంబుల విలసిల్లుచుఁ జరణకటికరకంఠరేచకంబు లాచ
రించుచు నొప్పె నప్పు డారాసంబు సంజనితసకలజనమానసోల్లాసకరం బై సుధా
ర్ణవంబునుం బోలె నుజ్జ్వలరసాభిరామం బై రామరాజ్యంబునుంబోలె రాగపరి
పూర్ణం బై పూర్ణచంద్రమండలంబునుంబోలెఁ గువలయానందంబై నందనవనం
బునుంబోలె భ్రమరవిరాజమానం బై మానధనుచిత్తంబునుం బోలెఁ బ్రథాన
వృత్తిసమగ్రం బై సమర్థకకవివిలసనంబునుంబోలెబహుప్రబంధభాసురం బై సుర
లోకంబునుంబోలె వసుదేవనందనవిశిష్టంబై శిష్టచరితంబునుం బోలె ధరణి
గగనమండలసుందరం బై సుందరీరత్నంబునుంబోలె నంగహారమనోహారం బై
హారవధూనిలయంబునుంబోలె ననేకచ్ఛారిసుకుమారంబై సుకుమారవృత్తం
బునుం బోలె నుద్దీపితవంశం బై యుండె నందు. 1082

చ. నడుములు వీఁగి యూడఁ జిఱునవ్వులు నివ్వటిలంగ హారముల్
సుడివడ మేఖలల్ వదలఁ జూడ్కి మెఱుంగులు వర్వ ఘర్మముల్
వొడమఁ గురుల్ చలింప శ్రుతిభూషణముల్ మెఱయఁ సకృష్ణ లై
పడఁతుక లాడుచుం జెలఁగి పాడిరి మేఘతటిల్లతాప్రభన్. 1083

క. అంకరహితేందువదనలు, పంకజలోచనునిఁ గూడి పరఁగ నటింపం
గింకిణుల నూపురంబుల, కంకణములమ్రోత లెసఁగెఁ గర్ణోత్సవ మై.

క. హరిణీనయనలతోడను, హరి రాసక్రీడ సేయ నంబరవీథిఁ
సురనాథులు భార్యలతో, సొరిది విమానంబు లెక్కి చూచి రిలేశా. 1085

క. కురిసెం బువ్వులవానలు, మొరసెఁ దుందుభులు మింట ముదితలు దారఁ
సరసఁ గంధర్వపతుల్, వరుసఁ హరిఁ బాడి రపుడు వసుధాధీశా. 1086

క. రామలతోడను రాసము, రామానుజుఁడాడఁ జూచి రాగిల్లి మనో
రాములమీఁద వియచ్చర, రాములు మూర్ఛిల్లి పడిరి రాజకులేంద్రా. 1087

క. తారాధిపనిభవదనలు, తారాధిపవంశ్యుఁ గూడి తారు నటింపం
దారలతోడ సుధాంశుఁడు, దారున వీక్షింప రేయి దడవుగ జరగెఁ.

మ. యమునాకంకణచారి యై వనజపుష్పామోదసంచారియై
రమణీఘర్మనివారి యై మదవతీరాస్రశ్రమోత్తారి యై

ప్రమదామానసనవ్యభవ్యసుఖసంపత్కారి యై చేరి యా
కమలాక్షుం డలరంగ గాలి విసరెం గల్యాణభావంబునన్. 1089

వ. అప్పుడు. 1090

చ. ప్రమద యొక్కర్తు మాధవుఁడు పాడ విపంచి ధరించి కేల సం
భ్రమమునఁ దంత్రిమీటుచుఁ దిరంబుగ తాయము నేసి యొక్కరా
గము దగ నాలపించి సుభగస్వరజాతులు వేఱువేఱ కా
నమరఁగఁ బాడెఁ దత్ రమణుఁ డౌ నన దారుపు లంకురింపఁగన్. 1091

క. ఆడుచుఁ బాడుచు నందొక, చేడియ మంజీరమంజుశింజిత మమరం
గూడి హరికరము సనుఁగవ, పైడాయఁగ దిగిచె జఘనభారాలసయై.

క. చందన లిప్తం బైయర, విందామోదమున నొప్పువిపులభుజము గో
విందుఁ డొకతరుణిమూపునఁ, బొందించిన నది దెమల్చి పులకించె నృపా.

సీ. చెలువయొక్క తెచెక్కుఁ జెక్కుతోమోపిన విభుఁడు దాంబూలచర్వితముపెట్టె
నాడుచు నొకలేమ యలసినఁ బ్రాణేశుఁడున్నతదో స్తంభ మూఁత సేసెఁ
జెమరించి యొకబాల సేరినఁ గొనగోరఁ జతురుఁడు కుచఘుస్మజలము వాపె
నలకింబు లొకయింతి కళిక చిత్రకరేఖ నంటినఁ బ్రియుఁడు వాయంగ దువ్వెఁ

ఆ. బడఁతి యొకతె పాట వాడి డస్సిన నధ, రామృతమున నాథుఁ డాదరించె
హార మొక్కసతికి నంసావృతం బైనఁ, గాంతుఁ డురము జేర్చి కౌఁగిలించె.

క. హాసంబులఁ గరతలవి,న్యాసంబుల దర్శనముల నాలాపములన్
రాసశ్రాంతల నాహరి, నేసెన్ మన్ననలు కరుణ నేసి నరేంద్రా. 1095

క. హరి తనుసంగసుఖంబునఁ బరవశ లై వ్రేత లెల్లఁ బయ్యెదలు నిజాం
బరములు నెఱుఁగమి చోద్యమె, సురసతు లీక్షించి కరఁగి చొక్కిరి మింటన్.

వ. ఇట్లు భగవంతుం డైనకృష్ణుం డాత్మారాముం డయ్యును గోపసతు లెంద ఱిందఱు
కు నందతానిజప్రతిబింబంబులతోడం గ్రీడించుబాలుపోలిక రాసకేలి సలిపిన.

క. తగఁ గూడి యాడి మనముల, నగఁ జూచెం బలికెనందనందనుఁ డనుచున్
మగువలు పెద్దతికమతోఁ, బొగడిరి తమపూర్వజన్మపుణ్యశ్రేణిన్. 1098

జలక్రీడాభివర్ణనము

వ. ఇట్లు హరి రాసకేళి సాలించి కరకాంచిత లగుతటిల్లతల చెలువునఘర్మసలిలకణా
క్రాంత లగుకాంతలం గూడి జలక్రీడాకుతూహలుం డై యమునాజలంబులు
సొర నందు ముందర సుందరులు సొచ్చి పదప్రమాణంబు జానుదఘ్నంబు కటి
ద్వ్యసంబు మధ్యమాత్రంబు కుచంబులబంటి యని పలుకుచుం గుచనయన
నాభివివరకుంతలంబులు చక్రవాకజలచరావర్తశైవాలంబులచందంబున నందం
బుగ నీడు వొందినయేఱు లని కళిందనందన గరంబులు సాఁచి పరిరంభంబులకు
నారంభించుకైవడి నెదురు చనుదెంచి తాఁకుతరంగంబులకు నులుకుచు

సారసంబులకుం గరంబులు సాఁచుచు మరాళంబులం జోపుచుఁ జెన్నుమిగిలిన
యన్నులచన్నులయెత్తునత్తు మనునెపంబులం దపంబుల నీటఁ గావించుమాడ్కిని
సంచరించుచక్రవాకంబులం దోలుచు నితాంతకాంతిసదనంబు లగువదనంబు
లకు నోడి వ్రీడం జెంది కంపి చందురుండు సలం బుడిగి జలంబునం బడి కంపించు
కరణి నిజకరచలితజలప్రతిబింబితుండై కదలుచంద్రునిం గని మెచ్చి సోలుచు సలి
లావగాహసమయసముచ్చలితవారికీకరపరంపరలవలన మకరందపానమత్తమధు
కరపటివిక్షేపణసంజాతవాతసముద్భూతకుముదాదిపరాగపటలంబులం జేరుచు
మోమునదమ్ములకమ్మదనంబునకు మూఁగి జుమ్ము రనుతుమ్మెదలకు వెఱచుచుఁ
గరంబులనీరెగయంజఱచుచు నీలనీరదనిపతితపయోబిందుసందోహంబులం దడి
యుపువ్వుఁదీవియలబాగునఁ గృష్ణుకరద్వయతోయంబులం బెక్కుతోయంబులం
దడియుచుఁ గ్రందుకొని సుడియుచు నసమబాణునిపులుగడిగినకుసుమబాణంబుల
పగిది మేనులు మెఱయ సలిలావగాహనపరాయత్తచిత్త లగుచు మొత్తంబు
లై సరసభాషణంబులం ద్రుళ్లుచుఁ గరంబుల నీరు నించి హరివిఁాదం జల్లుచుఁ
జల్లునెడం దడఁబడఁ దాఁచుచు దాఁటి చనక నిలువరించుచు వినోదింప
హరియుం గరేణుకరవికీర్ణనీరధారాభిషిక్తం బగుశుండాలంబులీలనాభీరకామినీ
కరసముజ్ఝితజలాసారంబులం దోఁగుచు వజ్రవధూజనహస్తప్రయుక్తకల్హార
కైరవపరాగపటలంబువలన భూతిభూషణుసిరివహించుచుగోపికాజనపాణికిసలయ
సమున్నక్తకమలదళంబులవలన సహస్రనయనునిరూపుఁ జూపుచు గోపాల
బాలికాకుచకలశకుంకుమపంకంబువలనఁ బ్రభాతబాలభానునిభంగి భాసిల్లుచు
ఘోషయోషాకటాక్షవిక్షేపణంబువలన మధుపపరివృతహరిచందనసౌందర్యంబు
నొందుచు వల్లవీహారుచులవలనఁ జంద్రికాప్రభాభాసితనీలశైలంబుక్రియ
నమరె నంత. 1099

మ. సతులుం దానును నీటిలో వెడలి భూషాగంధచేలాద్యలం
కృతుఁ డై కుంభికరేణుయూథములతోఁ గ్రీడించుచందంబునఁ
లతలందుం దరులందుఁ బుష్పమయలీలాశయ్యలందుఁ సుఖో
న్నతుఁ డై కృష్ణుఁడు క్రీడలం దనిపె నా నారీలలామంబులన్. 1100

వ. ఇట్లు శరత్కాలంబున వెన్నుం డింద్రియస్ఖలనంబు సేయక గోపికలతోడ రమించె
ననిచెప్పిన మునివరునకు భూవరుం డిట్లనియె. 1101

మత్తకోకిలము. ధర్మకర్తయు ధర్మభర్తయు ధర్మమూర్తియు నైనస
త్కర్మఁ డీశుఁడు ధర్మశిక్షయు ధర్మరక్షయుఁ జేయఁ గా
నర్మిలిఁ ధరవిూఁదఁ బుట్టి పరాంగనాజనసంగ మే
ధర్మమంచుఁ దలంచి చేసె సుదాత్తమానస చెప్పుమా. 1102

వ. అనిన శుకుం డిట్లనియె. 1103

ఆ. సర్వభక్షుఁ డగ్ని సర్వంబు భక్షించి, దోషి గానిపగిది దోష మైనఁ
జేసి దోషపదముఁ జెందరు తేజస్వి, లగుటఁ జంద్ర వాసవాదు లధిప. 1104

క. ఈశ్వరుఁడు గానివాఁడు న, రేశ్వర పరకాంతఁ దలఁచి యెట్లు బ్రదుకు గా
రీశ్వరుఁడు దక్క ననుజ్ఞుఁడు, విశ్వభయదవిషము మ్రింగి వెలయం గలఁడే.1105

క. సత్యము ప్రభువులవచనము, నిత్యముఁ దద్వచనవీథి నిలుతురు పెద్దల్
సత్యాసత్యము గావున, సత్య మనుచుఁ జనరు వారిచరితమున నృపా. 1106

మ. ఘను లై యెవ్వనిపాదపంకజపరాగధ్యానసంప్రాప్తయో
గనిరూఢత్వముచే మునీంద్రులు మహాకర్మంబులం బాసి బం
ధనిరోధంబులు లేక విచ్చలవిడిఁ దర్పింతు రాదివ్యశో
భనుఁ డెట్లుండిన నుండెఁ గాక కలవే బంధంబు లుర్వీశ్వరా. 1107

ఆ. గోపజనములందు గోపికలందును, సకలజంతులందు సంచరించు
నామహాత్మునకుఁ బరాంగన లెవ్వరు, సర్వమయుఁడు లీల.సలిపెఁ గాక. 1108

వ. అని చెప్పి శుకుం డి ట్లనియె నంత బ్రాహ్మీముహూర్తంబునం గృష్ణు వీడ్కొని
గోపిక లిచ్చ లేకయు నిండ్లకడ కేఁగినం గృష్ణమాయామోహితులై గోపకులు
వాకలం గోపింప నేర లై రివ్విధంబున. 1109

ఇంద్ర. గోపాలకృష్ణుండును గోపకాంతల్, ప్రాపించి క్రీడించినభంగు లెల్ల
రూపించి వర్ణించి నరుండు హృత్సం, తాపంబులఁ బాయును దత్ప్రసక్తిన్.1110

సర్పరూపి యగుసుదర్శనుం డనుగంధర్వునిశాపవిమోచనము.

వ. అంత నొక్కనాఁడు నందాదు లైనగోపకు లంబికావనంబునకు శకటంబు లెక్కి
జాతరకుం జని సరస్వతీనదీజలంబుల స్నానంబులు నేసి యుమామహేశ్వరుల
నర్చించి కానిక లిచ్చి బ్రాహ్మణులకు గోహిరణ్యవస్త్రాన్నదానంబు లొసంగి
జలప్రాశనంబు నేసి నియమంబున నుండ దైవయోగంబున నాఁకొని యొక్క
మహోరగంబు నిదుర వోయిననందునిం గఱచి మ్రింగ నగ్గలింప నతండు కృష్ణ
కృష్ణేతివచనంబులం దన్ను విడిపింపు మని మొఱ యిడిన విని. 1111

క. గోపకు లందఱు మేలొక్కని, కోపముతోఁ బెద్దగుదెలఁ గొఱవుల మొత్తం
దాపము నొందియు వదలక, పాపపుఁబెనుబాము నందుఁ బట్టి నృపాలా. 1112

వ. అయ్యవసరంబునఁ గృష్ణుఁడు దర్పించి పాదతాడనంబు నేసి త్రొక్కినసర్పంబు
సర్పరూపంబు విడిచి విద్యాధరేంద్రరూపంబుఁ దాల్చి హరికి మ్రొక్కిన నతనికి
హరి యి ట్లనియె. 1113

ఉ. మండితమూర్తితోఁ గనకమాలికతో శుభలక్షణుండ వై
యుండెడునీకుఁ గష్టపుమహోరగదేహ మి దేల వచ్చె నె
వ్వండవు నామ మెయ్యది భవంబున కెద్ది నిమిత్తంబు నాకు నొం
డొండ యొఱుంగఁ జెప్పుము బుధోత్తమ నీపని చోద్య మయ్యెడిన్. 1114

వ. అనిన వాఁడి ట్లనియె దేవా యేను సుదర్శనుం డనువిద్యాధరుండ విమానా
రూఢుండ నై రూపసంపద్గర్వంబులం జొక్కి దిక్కులం జరించుచు నొక్కయెడ
నాంగిరసు లైనబుషులం గురూపు లైనవారలం గని నగిన వారును నీవు రూప
దర్పంబున మమ్ము నగితివి గావున మహాసర్పంబ వైయుండు మని శపించి పిదప
నే వేఁడుకొనిన ని ట్లనిరి. 1115

చ. యదుకులమందు భక్తులభయంబు హరించుటకుఁ జనార్దనుం
డుదయము నొంది యీయడవి కొక్కదినంబున రాఁ గలండు త
త్పదమున నీవు దన్నఁబడి పన్నగదేహము తోడఁ బాసి నీ
మొదలిటిమేను గాంచెదవు మూఢుఁడ పొ మ్మని రాదయానిధుల్. 1116

మ. నినుఁ జింతించిన విన్నఁ బేరుకొనినఁ నిర్మూల మై క్రుస్సి పా
పనికాయంబు వినష్ట మౌ నఁట భవత్పాదంబు నామోఁదఁ బె
ట్టినఁ దద్బ్రహ్మణశాపసంజనితకౌటిల్యంబు దా నిల్చునే
వనజాతేక్షణ నేఁడు వాసె నురగత్వం బెల్ల నేఁ బోయెదన్. 1117

వ. అని విన్నవించి హరికిఁ బ్రదక్షిణంబు వచ్చి మ్రొక్కి సుదర్శనుండు దివంబు
నకుం జనియె సర్పంబుఫలన నందుండు విముక్తుం డయ్యెఁ దత్పరికారంబు విని
వెఱఁగుపడి గోపకులు దేవతామహోత్సవంబు సమాప్తి నొందించి కృష్ణకీర్త
నంబు సేయుచు మగల మందకుం జని రంత. 1118

కుబేరభటుం డగుశంఖచూడుం డనుగుహ్యకుని సంహరించుట

చ. మఱి యొకనాఁటిరాత్రి బలమాధవు లుజ్జ్వలవస్త్రమాలికా
ధరులును లేపనాభరణధారులు నై చని మల్లికాదిపు
ష్పరసనిమగ్నమత్తమధుపంబులగీతము వించుఁ దద్వనాం
తరమున వెన్నెలఁ ప్రజనితంబిను లుడఁగఁ బాడి రింపుగన్. 1119

క. ఆపాట నెవుల సోఁకిన, నేపాటియు దేహలతల నెఱుఁగక దృగ్వా
చాపాటవములు నెడి పడి, రాపాటలగంధు లెల్ల నటవీవీథిన్. 1120

వ. ఇట్లు సకలభూతసమ్మోహనం బగుగానంబు సేయుచు నిచ్ఛానర్తనంబులం బ్రమ
త్తులచందంబున రామకృష్ణులు క్రీడింపఁ గుబేరభటుండు శంఖచూడుం డను
వాఁడు రామకృష్ణరక్షిత లగుగోపికలం దనయోగబలంబున నుత్తరపుదిక్కు
నకుం గొనిపోవ నయ్యోషిజ్జనంబులు రామకృష్ణేతిభాషణంబులం జీరి పులికి
నగపడిన మొదవులక్రియ మొఱ లిడిన విని. 1121

ఉ. గ్రద్దన సాలవృక్షములు గైకొని బల్లిదు లన్నదమ్ము లా
యిద్దఱుఁ గాలమృత్యువులయేపున వే చని యోడ కుండుఁ డో
ముద్దియలార యంచుఁ దను ముట్టినఁ జూచి కలంగి గుహ్యకుం
డుద్దవడిం దగం బఱచె నుత్తర మింతుల డించి భీతుఁ డై. 1122

వ. ఇట్లు గుహ్యకునిచేత విడివడినగోపికల రక్షించుకొని యుండు మని బలభద్రుని బలికి. 1123

శా. ఓరీ గుహ్యక పోకు పోకు మని రోషో ద్రిక్త బకారాతి వాఁ
డేరూపంబున నెందుఁ జొచ్చె నెటఁ బోయెం దోడఁ దా నేఁగి దు
ర్వారోదంచితముష్టి వానితలఁ ద్రెవ్వం బట్టి తద్వీరుకో
టీరభ్రాజితరత్నముం గొనియె దండిక్ గోపికల్ సూడఁగన్. 1124

వ. ఇట్లు శంఖచూడునిం జంపి వానిశిరోరత్నంబు దెచ్చి బలభద్రునికిచ్చి మెప్పించె మఱియు నొక్కదినంబునం గృష్ణుండు వనంబులకుం జనిన నతనిలీలలు వాడుచు నిండ్లకడఁ దద్విరహవేదనానలభరంబు సహింపక గోపికలు దమలో ని ట్లనిరి.

శా. భూవిక్షేపముతోడ దాపలిభుజాబుం జెక్కుఁ గీలించి కే
ల్మోవిఁ వేణువుఁ గూర్చి సుస్వరముగా మ్రోయించుచు న్నంగుళీ
ప్రావీణ్యంబు విభుండు సూపఁ గని సప్రాణేశ లై యుండియుఁ
నీవీబంధము లూడఁ బొక్కుదురు వో నింగిఁ నిలింపాంగనల్. 1126

మ. నవమాధుర్యము గల్గుకృష్ణుమురళీనాదామృతస్యందముల్
సెవులం జొచ్చి హృదంతరాళముల భాసిల్లఁ సవత్నంబు లై
యువిదా మేపులకుం దొఱంగి మృగగోయూథంబు లుత్కంఠతో
దినికిం గంఠము లెత్తి లో వదలుఁ బో దే హేంద్రియవ్యాప్తులన్. 1127

శా. ఓకంజేక్షణ కృష్ణుఁ డుజ్జ్వలితహారోద్దాముఁ డై గానవి
ద్యాకౌతూహలితఁ మునోజ్ఞముఁరళీ ధ్వానంబు గావింపఁగా
నాకర్ణించి సశంప మై మెరయునీలాభ్రంబుగాఁ జూచుచుం
గేకారావము లిచ్చుచుఁ ముయియుఁ బో కేకీంద్రసంఘాతముల్. 1128

మ. లలనా యేటికిఁ దెల్లవాఱె రవి యేలా తోఁచెఁ బూర్వాద్రిపైఁ
గలకాలంబు నహంబు గాక నిసి గాఁ గల్పింపఁ డాబ్రహ్మ దా
వలఱేఁడుం గృప లేఁడు కీరములు దుర్వారంబు లెట్లో కదే
కలదే మాపటివేళయుం గలుగునే కంజాక్షసంభోగముల్. 1129

ఉ. ఎప్పుడు ప్రొద్దు గ్రుంకు హరి యెప్పుడు గోవుల మేపి వచ్చు నా
కెప్పుడు తన్ముఖాంబుజసమీక్షణ మబ్బు నతండు వచ్చి న
న్నెప్పుడు గారవించుఁ దుది యెప్పుడు మద్విరహాగ్నిరాశికిం
జెప్పఁ గదమ్మ బోటి మరుచేతల నుల్లము దల్లడిల్లెడిన్. 1130

మ. చెలియా కృష్ణుఁడు నన్నుఁ బాసి పనముం జేసంగ నయ్యాక్షణం
బులు నా కన్నియు నుండ నుండఁ గడు నాపూర్ణంబు లై సాఁగి లో
పలఁ దోఁచుం బ్రహరంబు లై దినము లై పక్షస్వరూపంబు లై
నెల లై యబ్దము లై మహాయుగము లై నిండారుకల్పంబు లై. 1131

వ. అని మఱియుఁ గృష్ణవిరహదుఃఖంబున బహువిధంబులఁ బశ్చాత్తాపంబు నొం
దుచు గోపిక లోపికలు లేక యొట్టకేలకు దినంబు గడపి దినాంతసమయంబు
నందు. 1132

మ. అదె భానుం డపరాద్రిఁ జేరె నిదె సాయంకాల మేతెంచె న
ల్లదె గోపాదపరాగ మొ ప్పెసఁగె బృందారణ్యమార్గంబునం
దిదె వీతెంచె వృషేంద్రఘోషము ప్రియుం డేతెంచె రం డంచుఁ దా
మెదు రేతెంతురు మాపు కృష్ణునికి నయ్యింతుల్ పరిభ్రాంత లై. 1133

వ. ఇట్లు దన కెదురు వచ్చిన మచ్చిక నచ్చెలువల నచ్యుతుం డిచ్ఛానువర్తనంబుల
గారవించె నంత నొక్కనాఁడు. 1134

వృషభాసురసంహారము.

సీ. ఎవ్వానిమూఁపుక మీఱుంచి మేఘుంబు లద్రిశృంగం బని యాశ్రయించు
నెవ్వానిఱంకె కర్ణేంద్రియంబులు సోక గర్భపాతం బగు గర్భిణులకు
నెవ్వానిపదహతి నెగయుపరాగంబు లంధకారారాతి నావరించు
నెవ్వాఁడు గొమ్ముల నెవిరించి చిమ్మినఁ బృథ్వీధరంబులు వెల్లగిల్లు
తే. నట్టివృషభాసురేంద్రుఁ డహంకరించి, వాలలత యొత్తి పెనుఱంకె వైచి నేలఁ
గాలు ద్రవ్వుచు నిశితశృంగములుసాఁచి, మంద బెగడంగఁ గవిసె నమందగతిని.
వ. ఇట్లు వృషభాకారంబున నరిష్టుఁడు హరికి నరిష్టంబు సేయం దలంచి పైకురికిన.
ఉ. క్రేపులు వాతె గోవులకుఁ గ్రేపులు గోవులు గోవృషంబులం
బైపడె వత్సధేనువృషభంబులు గోపకులందుఁ జొచ్చె నా
గోపకు లావృషేంద్రములు గోవులు లేఁగలు విచ్చి పాఱఁ గా
గోపచమూవిభుండు గనె గోవృషదైత్యుఁడు వెంట నంటఁగన్. 1137

వ. ఇట్లు భయభ్రాంతులై కాంతలుం దారును గృష్ణకృష్ణ రక్షింపు రక్షింపు మని
యెడుగోపకులకు నడ్డంబువచ్చి దీనజనరక్షకుం డైనపుండరీకాక్షుం డిట్లనియె.
ఉ. బాలుర నింతులం బసులఁ బాఱఁగఁ దోలుట బంటుపంతమే
చాలు వృషాసురేంద్ర బలసంపదఁ జూపఁగ నెల్లబోఁటిగో
పాలురమంద గాదు చనఁ బైపడితేనిఁ బ్రచండకృష్ణశా
ర్దూలము నేఁడు నీగళముఁ ద్రుంపక చంపక పోవ నిచ్చునే. 1139

ఆ. అనుచు ధిక్కరించి హస్తతలంబులఁ, జప్పుడించి నగుచుఁ జలము మీఱఁ
బన్న గేంద్రభయదబాహుదండము సాఁచి, దండి మెఱసి దనుజదండ నిలిచె.
1141

వ. అప్పుడు.
చ. ఖురముల నేలఁ ద్రవ్వుచు నకుంఠితవాలసమీరణాంబులఁ
విరవిరఁ బోయి మేఘములు విస్ఫ విషాణము లొడ్డికొంచు దు
స్తరతరమూర్తియై వృషభదైత్యుఁడు గన్నుల నిప్పు లొల్కఁగా

దురదుర వచ్చి తాఁకె రిపుదుర్మదమోచనుఁ బద్మలోచనున్. 1142

ఉ. యాదవకుంజరుండు వృషభాసురుకొమ్ములు రెండుఁ బట్టి య
ష్టాదశపాదమాత్రము గజంబు గజంబును ద్రొబ్బుచేవడిఁ
భేదిల ద్రొబ్బ నయ్యసుర బిమ్మిటి నొంది చెమర్చి మ్రొగ్గి దు
ర్వాదముతోడ డీకొనెఁ బ్రమత్తవినర్దను నాజనార్దనున్. 1143

ఆ. అంత గోపసింహుఁ డసురకొమ్ములు వట్టి, ధరణి ద్రొబ్బి త్రొక్కి దైత్యభటుల
కొమ్ము వీఁగ సురలకొమ్ము వర్ధిల వాని, కొమ్ము వెతికి మొత్తి కూల్చె నధిప.

క. ఉక్కు సెడి రోఁజి నెత్తుకు, ముక్కున వాతను స్రవింప మూత్రశకృత్తుల్
మిక్కిలి విడుచుచుఁ బసరపు, రక్కసుఁ డని సమసెఁ బ్రజకు రాగం బమరన్.

వ. ఇట్లు వృషభాసురుం జంపిన నిలింపులు గుంపులు గొని విరులు వర్షింప గోపకులు హర్షింప గోపసతు లుత్కర్షింప బలభద్రుండును దానును గోవిందుండు పరమానందంబున మందకుం జనియె నంత. 1146

చ. ఘనుఁ డొకనాఁడు నారదుఁడు గంసునితోడ యశోద గూఁతుఁ దాఁ
గనుటయుఁ జక్రి దేవకికి గర్భజుఁ డౌటయు మున్ను రోహిణీ
తనయుఁడు రాముఁ డౌటయును దద్విభు లిద్దఱు మంద నున్న వా
రని యెఱుఁగంగఁ జెప్పిన మహాద్భుత మంచుఁ జలించి కిన్కతోన్. 1147

చ. కొడుకుల మందలోన నిడి గొంటుతనంబున మోసపుచ్చె నీ
బడుగును బట్టి చంపు టిది భావ్య మటంచుఁ గృపాణపాణి యై
వడి వసుదేవునిం దునుమ వచ్చినకంసునిఁ జూచి నారదుం
డడుగుము చంపఁ బోల దని యోడక మానిచి పోయె మింటికిన్. 1148

వ. మఱియు నలుక దీఱక కంసుండు దేవకీవసుదేవుల లోహపాశబద్ధులం జేసి కేశి యనువానిం బిలిచి రామకేశవులం జంపు మని పంపి మంత్రిభటగజారోహక చాణూరముష్టిక సాల్వకోసలప్రముఖుల రావించి యి ట్లనియె. 1149

శా. ఎందున్ న న్నెదిరించి పోవుటకు దేవేంద్రాదులుం జాల రీ
బృందారణ్యమునంద నిప్పుడు మదాభీరార్భకుల్ రామగో
విందుల్ వర్ధిలు చున్నవా రఁట రణోర్వీం గంసునిం ద్రుంతు మం
చున్ దర్పంబులు వల్కు చుండు రఁట యీచోద్యంబులన్ వింటిరే. 1150

కి. పట్టణజనములు సూతురు, దట్టంబుగ మల్లరంగతలపార్శ్వములం
బెట్టింపుఁడు తమకంబులు, పెట్టింపుఁడు వీట మల్లుపోరనుమాటన్. 1151

శా. విన్నాణంబులఁ బోర నేర్తురు మహావీర్యప్రతాపాదిసం
పన్నుల్ మీరలు మేటిమల్లుగములం బ్రఖ్యాతు లై పెంపుతో
మన్నా రాబలకృష్ణులం బెనఁకువన్ మర్దించి మత్ప్రీతి కా
సన్నుల్ గండు పురీజనుల్ వొగడ నోచాణూర యోముష్టికా. 1152

శా. రారా హస్తిపకేంద్ర గండమదధారాగంధలోభాంధగం
భీరాళివ్రజ మైనమత్కవలయాపీడద్విపేంద్రంబు మ
ద్ద్వారోదంచితదేహళీపరిసరస్తంభంబు డాయంగ నా
భీరుల్ రా నదలించి డీకొలుపు నీబీరంబు తోరంబు గన్. 1153

క. పశువిశసనములు సేయుఁడు, పశుపతికిం బ్రియము గాఁగ భావించి చతు
ర్దశినాఁడు ధనుర్యాగము, విశదంబుగఁ జేయ వలయు విజయముఁగొఱికున్.

వ. అని తనవారి నందఱి నయ్యాపనులకు నియమించి యదుశ్రేష్ఠుం డగునక్రూ
రునిం బిలిపించి చెట్ట వట్టికొని యిట్లనియె. 1155

శా. అక్రూరత్వముతోడ నీవు మనఁగా నక్రూరనామంబు ని
ర్వక్రత్వంబునఁ జెల్లె మైత్రి సలుపఁ వచ్చుఁ నినుం జేరి నీ
వక్రోధుండవు మందలోన బలకృష్ణాభీరు లస్మద్వినా
శక్రీడారతు లై చరింతు రఁట యోజం దెచ్చి యొప్పింపవే. 1156

ఆ. నాకు వెఱచి సురలు నారాయణుని వేఁడి,కొనిన నతఁడు వచ్చి గోపకులము
నందుఁ గృష్ణమూర్తి నానకదుందుభి, కుదితుఁ డయ్యె ననఁగ నొకటి వింటి.

వ. కావున నీవు గోపకులచేత నరులు గొని ధనుర్యాగంబుఁ జూడ రం డని వారలం
దోడ్కొని రమ్ము వచ్చిన. 1158

శా. కొండల్ గూలఁగఁ ద్రొబ్బుకొమ్ములతుదిం గోపించి కోరాడుచో
దండిక దండి నధఃకరించు నొకవేదండంబు నాయింట బ్ర
హ్మాండం బైనఁ గదల్వ నోపు బలకృష్ణాభీరులం బోరిలో
ఖండింపం దడ వెంత దాని కదియం గాదేని నక్రూరకా. 1159

శా. చాణూరుండును ముష్టికుండును సభాసంఖ్యాతమల్లుల్ జగ
త్ప్రాణిక మెచ్చురు సత్త్వసంపదల బాహాబాహిసంగ్రామపా
రీణుల్ వారలు రామకృష్ణులబలోద్రేకంబు సైరింతురే
క్షీణప్రాణులఁ జేసి చంపుదురుసూ సిద్ధంబు యుద్ధంబునన్. 1160

సీ. ఆరామకేశవు లంతరించిన వసుదేవముఖ్యులఁ జంపి తెగువ మెఱసి
వృష్టిభోజదశార్హవీరులఁ దెగటార్చి ముదుకఁడు రాజ్యకాముకుఁడు ఖలుఁడు
నగునుగ్రసేను మాయయ్య గీటడఁగించి పినతండ్రి దేవకుఁ బిలుకుమార్చి
మఱియు వైరుల నెల్ల మర్దించి నే జరాసంధ నరక బాణ శంబరాది
ఆ. సఖులతోడి భూమిచక్ర మేలెదఁ బొమ్ము, తెమ్ము వేగమ వసుదేవసుతుల
ముఖముఁ జేరు సెప్పి మంత్రభేదము సేయ, వలయు బెంపఁ జనదు వైరిజనుల.

వ. అనిన నక్రూరుం డిట్లనియె. 1162

ఉ. పంపినఁ బోనివాఁడనె నృపాలక మానవు లెన్నఁ దమ్ము నూ
హింపరు దైవయోగముల నించుక గానరు తోఁచినట్లు ని

ష్కంపగతిం జరింతు రది గా దన వచ్చునె యీశ్వరేచ్ఛఁ ద
ప్పింపఁగ రాదు నీపగతుబిడ్డలఁ దెచ్చెదఁ బోయి వచ్చెదన్. 1163

శ్రీకృష్ణుడు కేశివ్యోమాసురుల సంహరించుట

వ. అని పలికి రథం బెక్కి యక్రూరుండు సనిన సకలజనులను పీడుకొలిపి కంసు
డంతిపురంబునకుం జనియె నంతఁ గంసప్రేరితుం డై. 1164

సీ. ఖురపుటాహతిఁ దూలి కుంభినీచక్రంబు ఫణిరాజఫణులకు బరువు సేయ
భీషణహేషావిభీషితు లై మింట నమృతాంధు లొండొరు నండ గొనఁగఁ
జటులచంచలసటాచ్ఛటలగాడ్పుల మేఘములువిమానములపై మునుఁగుపడఁగ
వివృతాస్యగహ్వరవిపులదంతంబులు ప్రళయాగ్నికీలల పగిది మెఱయ
ఆ. గాలపాశలీల గా హాల మే పార, వాహ మగుచు గంధవాహగతుల
విజితశక్రపాశి వీర్యపయోరాశి, కేశి వచ్చె ముంద క్లేశ ముంద. 1165

క. భీషణఘోటకదానవ, హేషానిర్ఘోషభిన్నహృదయనిఖలగో
యోషాపురుషార్భక మై, ఘోషము హరి సూడ దైన్యఘోషం బయ్యెన్. 1167

వ. అయ్యవసరంబున.

ఉ. వేదల ఘోషగోపకుల బి ట్టదలించుట వీరధర్మమా
కాదు వ్రజంబులో దనుజఘుస్మరుఁ డేఁ డని తన్ను రోయుక్ర
వ్యాదునిఁ జూచి గోపకుల కడ్డము వచ్చి నిఖాట యింకఁ బో
రా దని శౌరి సీరె మృగరాజక్రియ న్నెదిరించె దైత్యుఁడున్. 1168

ఆ. నిష్ఠురోగ్రసింహనినదంబుతో నింగి, మ్రింగుభంగి నోరు మిగులఁ దెఱచి
కఱవ రాఁగ నతఁడు గాటు దప్పించినఁ, దన్నె నెగసి తురగదానవుండు.

ఉ. తన్నినతన్ను నం బడక దానవహంత సమీకరంత యై
కన్నులఁ గెంపుపెం పెనయ గ్రక్కున ఘోటనిఖాటుపాదముల్
వన్నె సెడంగఁ బట్టి వడి వైచె ధనుశ్శతమాత్రదూరముం
బన్నగడింభమున్ విసరి పాఱఁగ వైచుఖగేంద్రుకైవడిన్. 1170

ఉ. వైచిన మ్రొగ్గి లేచి వెస వాజినిఖాటుఁడు హుంకరించి సం
కోచము లేక పైపడిన గోపకులేంద్రుఁడు దిగ్గజేంద్రశుం
డాచటులప్రభాబలవిడంబక మైనభుజార్గళంబు దో
షాచరునోటిలో నిడియెఁ జండఫణిక్ గుహ నుంచుకైవడిన్. 3171

శా. దంభోళిప్రతిమానకర్కశమహోదగ్రద్వమదో స్తంభమున్
శుంభల్లీల నఘూరి వానిరదముల్ చూర్ణంబు లై రాలఁగా
గంభీరంబు గఁ గుఱ్ఱులోఁ జొనిపి వీఁక వృద్ధిఁ బొందించుడుం
గుంభించెం బవనంబు పిక్కటిలఁ దత్కుఱ్ఱీక నరేంద్రోత్తమా. 1172

క. వాయువు వెడలక నిలిచినఁ, గాయంబు సెమర్పఁ గన్నుఁగవ వెలి కుఱుక్క
మాయసెడి తన్నుఁ గొనుచును, గూయుచు నశ్వాసురుండు గూలెఁ నేలన్.

ఆ. ఘోటకాసురేంద్రకుక్షిలోఁ గృష్ణుని, బాహు వధిక మైనఁ బట్టలేమిఁ
బగిలి దోసపండుపగిదిఁ దద్దేహంబు, వసుధతీశ రెండువ్రయ్య లయ్యె. 1174

క. నలినాక్షుఁడు లీలాగతి, విలయముఁ బొందించె నిట్లు వీరావేశిం
బలలాశి జగదభినవ, బలరాశి విజితశక్రపాశిం గేశిన్. 1175

వ. ఆసమయంబునం బుష్పవర్షంబులు గురియించి సురలు వినుతించి రంత హరి భక్తివిశారదుం డైననారదుండు వచ్చి గోవిందుని సందర్శించి రహస్యంబున నిట్లనియె. 1176

సీ. జగదీశ యోగీశ సర్వభూతాధార సకలసంపూర్ణ యీశ్వర మహత్త
కాష్ఠగతజ్యోతికైవడి నిఖలభూతములందు నొకఁడ వై తనరు దీవు
సద్గూఢుఁడవు గుహాశయుఁడవు సాక్షివి నీయంతవాఁడ వై నీవు మాయఁ
గూడి కల్పింతువు గుణముల వానిచేఁ బుట్టించి రక్షించి పాలియఁజేయు

ఆ. దీప్రపంచ మెల్ల నిట్టినీ విప్పుడు, రాజమార్గు లయినరాక్షసులను
సంహరించి భూమిచక్రంబు రక్షింప, నవతరించినాఁడ వయ్య కృష్ణ. 1177

వ. దేవా నీచేత నింకఁ జాణూర ముష్టిక గజ కంస శంఖ యవన ముర నరక పౌం
డ్రక శిశుపాల దంతవక్ర సాల్వప్రముఖులు మడిసెదరు పారిజాతం బపహృతం
బయ్యెడిని నృగుండు శాపవిముక్తుం డగు శ్యమంతకమణిసంగ్రహం బగుమృత
బ్రాహ్మణపుత్రప్రదానంబు సిద్ధించు నర్జునసారథి వై యనేకాక్షౌహిణీబలంబుల
వధియించెదవు మఱియును. 1178

శా. కృష్ణా నీ వొనరించుకార్యములు లెక్కింప సమర్థుండె వ
ర్ణింపం జాలిన విధాత మూఁడుగుణముల్ దీపించు లోపించు రో
చిష్ణుత్వంబున నుండు నీవలన నిష్ణిమంబు నీరూపు నిఁ
విష్ణు జిష్ణు సహిష్ణు నీశు నమితు విశ్వేశ్వరు మ్రొక్కెదన్. 1179

వ. అని వినుతించి వీడుకొని నారదుం డరిగె నంత నొక్కనాఁడు కృష్ణసహితు లయి
గోపకుమారు లడవికిం జని పసుల మేపుచు నొక్కకొండదండ నిలాయనక్రీడ
సేసి రందు. 1180

క. కొందఱు గొఱియల మంచును, గొందఱు పాలకుల మంచుఁ గుటిలత్వమునం
గొందఱు దొంగల మనుచును,, జెంది కుమారకులు క్రీడ సేసిరి తమలోన్. 1181

శా. ఆలో దొంగలలో మయాసురసుతుం డాద్యుండు వ్యోముండు గో
పాలుం డై చని మేషకల్పనలతో భాసిల్లి క్రీడించుత
ద్బాలవ్రాతము నెల్ల మెల్లన చతుఃపంచావశిష్టంబుగా
శైలాంతర్గుహలోనికిం గొని చనెం జౌర్యం బవార్యంబు గన్. 1182

వ. ఇట్లు కొండగుహలోనఁ గ్రమక్రమంబున గోపకుమారుల నిడి యొక్కపెను
తాతఁ దద్ద్వారంబు గప్పి యొప్పటియట్ల వచ్చిన. 1183

ఉ. వీరుఁడు మాధవుం డఖలవేది నిశాచరభేది నవ్వుతో
నౌర నిశాట దొంగతన మచ్చుపడెఁ నెఱిదొంగ వౌదు వా
భీరుల నెల్ల శైలగుహఁ బెట్టితి చిక్కినవారిఁ బెట్ట రా
రా రయ టంచుఁ బట్టె మృగరాజు వృకాఖ్యముఁ బట్టుశైవడిన్. 1184

ఉ. పంకజలోచనుం డొడిసి పట్టిన శైలనిభాసురాకృతిఁ
బింకముతోడఁ బొంగి విడిపించుకొనంగ బలంబు లేమి లో
శంకిలి బిట్టు తన్నుకొనఁ జక్కన యారణభీము వ్యోమునిం
గొంకక గూల్చె నవ్విభుఁడు గో యని మింట సుపర్వ లార్వఁగన్. 1185

ఆ. ఘోరదనుజు నేలఁ గూల్చి పర్వతగుహ, వాత నున్న తాయి వ్రయ్యఁ దన్ని
గుహఁ జరించు చున్నగోపాలకులఁ గొంచు, బల్లిదుండు గొల్లపల్లె కరిగె. 1186

వ. అంత నారాత్రి మథురానగరంబున నక్రూరుండు వసియించి మఱునాఁడు రేప
కడ లేచి నిత్యకృత్యంబు లాచరించి రథం బెక్కి కదలి నందగోపకులంబునకుం
బోవుచుం దెరువునఁ దనలో ని ట్లనియె. 1187

కంసునిపంపున నక్రూరుండు బృందావనంబునకుఁ జనుదెంచుట

ఉ. ఎట్టితపంబు సేయఁబడె నెట్టిచరిత్రము లబ్ధ మయ్యెనో
యెట్టిధనంబు లర్థులకు నీఁ బడెనో తొలిబామునందు నా
యట్టివివేకహీనునకు నాదిమునీంద్రులు యోగదృష్టులం
బట్టఁగ లేనియీశ్వరుని బ్రహ్మమయూ హరిఁ జూడఁ గల్గెడిన్. 1188

ఉ. సూరులు దొల్లి యేవిభునిశోభితపాదనఖప్రభావళిం
జేరి భవాంధకారములఁ జిక్కక దాఁటుదు రట్టిదేవునిఁ
వైరముతోడ నైనఁ బిలువఁ ననుఁ బంచి శుభంబు సేసె ని
ష్కారణ మైనప్రేమ నిదె కంసునిఁ బోలుసఖుండు గల్గునే. 1189

మ. ఇతఁ డాకంసునిచేతఁ బంపునడి నఁ హింసింప నేతెంచినాఁ
డతిదుష్టుం డని చూచునో సకలభూతాంతర్బహిర్ధ్వంసం
గతుఁ డౌటం దలపోసి నన్ను సుజనుం గాఁ జూచునో యెట్టియు
న్నతి గావించునో యేక్రియుం బలుకునో నాభాగ్య మె ట్లున్నదో. 1190

వ. అని మఱియును. 1191

మ. అలకభ్రాజిత మై సుధాంశునిభ మై హాసప్రభోద్దామ మై
జలజాక్షిం బయి కర్ణకుండలవిరాజద్గండమై యున్న యా
జలజాతాక్షిముఖంబు సూడఁ గలుగుఁ సత్యంబు వో నాకు నా
బల దిక్కౌఁగుచు నున్న వీవనమృగవ్రాతంబు లీత్రోవలన్. 1192

ఉ. మాపటివేళ నేను జని మాధవుపాదసమీపమందు దం
డాపతితుండ నైన నతఁ డాశుగకాలభుజంగవేగ సం
తాపితభక్తలోలభయదారణ మైనకరాబ్జ మాఁదలఁ
బోపి హసించి నాకభయముం గృపతోడుత నీయ కుండునే. 1193

వ. అని మఱియు నక్రూరుం డనేకవిధంబుల గోవిందసందర్శనంబు గోరుచు నమంద
గమనంబున సుందరస్యందనారూఢుఁ డై చని చని. 1194

క. ముందటఁ గనె ఘనచందన, కుంద కుటజ తాలసాల కురవక వట మా
కంద్ర నందితబలగో,విందర్ విచారణారవిందర్ బృందన్. 1195

వ. కని బృందావనంబు దటీయం జొచ్చి యందు సాయంకాలంబున నడవికి నెఱిగల
మేఁతలవెంబడిం దిగంబడి రాక చిక్కిన కుట్టిగోడె పడ్డతండంబులం గానక పొద
యిఱుము మిట్టు పల్లం బనక తూఱి పాఱి వెదకి కానక చీరెమగోపకుల
యాహ్వానశబ్దంబు లాకర్ణించుచుఁ గోమలఘాసఖాదనకుతూహలంబులం జిక్కి
మక్కువం గ్రేపులం దలఁచి తలారింపం తమకంబులం దమతమయంత సంభార
వంబులు సేయుచు నూధంబులు స్రవింపఁ బరువు లిడుధేనువులును ధేనువులకు
నోసరించుచు సద్యోజాతంబు లగుతర్ణకంబుల వహించి నవసూతికలు వెను
తగులుటవలన దామహస్తులై చనువల్లవుల మెల్లన విలోకించుచు మందయిరు
గెలంకులం గలంకరహితులై పులి చివంగి వేగిలోనగువాలుమెకంబుల మొత్తం
బులవలన నప్రమత్తులయి కుఠారకుంతశరాసనప్రముఖాయుధంబులు ధరియించి
కావలి తిరుగువ్రేలం గడచి నానావిధసరసతృణకబళఖాదన గరిష్ఠలై గోష్ఠంబులు
ప్రవేశించి రోమంథలీలాలసలై యున్న ధేనువులును జన్నులు గుడిచి తల్లుల
మ్రోలఁ బెల్లు రేఁగి క్రేళ్ళుఱుకులేఁగలును వెదలైన మొదవులం బైకొని
పరస్పరవిరుద్ధంబు లై డీకొని కొమ్ముల యుద్ధంబులు సలుపుపృషభంబులును
నకుంఠితబలంబులం గంఠరజ్జువులం ద్రెంచుకొని పొద లుఱికి దాఁటి తల్లులం
దూఁటి కుడుచుతఱిపిదూడల దట్టించి పట్టనోపక గ్రద్దనఁ బెద్దలం జీరుగోప
కుమారులును గొడుకుల మగల మామలమఱందుల వంచించి పంచాయుధభల్ల
భగ్నహృదయ లై గృహకృత్యంబులు మఱచి శంకిలక సంకేతస్థలంబులఁ గృష్ణా
గమతత్పర లై యున్నగోపకామినులను గోష్ఠప్రదేశంబుల గోవులకుఁ గ్రేపుల
విడిచి యొడ్డుచు మరలం గట్టుచు నీడ్చుచుం గ్రీడించుగోపకులును గోఖురసము
ద్ధూతకరీషపరాగపటలంబులవలన నుల్లారి దులదుల నైన ధేనుదోహనవేళా
వికీర్ణపయో బిందుసందోహ పంకపరాసంపాదిత పంకంబులును దోహనసమయ
గోపకరాకృష్ణగో స్తననిర్గతంబు లయి కలశంబులందుఁ బడియెడుక్షీరధారలచ
ప్పుళ్లును ముహోక్షకంఠసమ్మర్శనస్నిగ్ధంబు లై నమందిరద్వారదారు స్తంభంబుల
పాఁతల నుండి యులికిపడి నలుదిక్కులు గనుంగొని మాతన జనవిలోకన కుపి

తంబులై కరాళించుసారమేయంబునుం గలిగి బలకృష్ణబాహుదండప్రాకార
రక్షావిశేషభూషం బైనఘోషంబుఁ బ్రవేశించి యందు. 1196

క. జలజాంకుశాదిరేఖలు, గలహరిపాదములచొప్పుఁ గని మోదముతోఁ
బులకించి రథము డిగి యు,త్కలికఁ సంతోషబాష్పకలితాక్షుం డై. 1197

మ. కనె నక్రూరుఁడు పద్మనేత్రులను రంగద్ధాత్రులఁ ధేనుదో
హనవాటీగతుల న్నలంకృతుల నుద్యద్ధాసులం బీతనీ
లనవీనోజ్జ్వలవాసులం గుసుమమాలాధారులఁ ధీరులఁ
వనితాకామములఁ గృష్ణరామముల జగద్వంద్యక్రమోద్దామములన్. 1198

క. కని వారలపాదములకు, వినయంబున మ్రొక్కి భక్తివివశుం డగుచుం
దనువునఁ బులకాంకురములు, మొనయఁగ నానందబాష్పములు జడిగురియన్.

వ. తదనంతరంబ. 1200

క. అక్రూరు లైనజనుల న,వక్రగతిం గాచుభక్తవత్సలుఁ డంత
న్నక్రూరుఁ గౌఁగిలించెను, జక్రాంకితహస్తతలముఁ జూఁచి నరేంద్రా. 1201

వ. మఱియు నక్రూరుండు బలభద్రునికిం బ్రణతుండైన నతండు గౌఁగిలించిచెట్టపట్టు
కొని కృష్ణసహితుండై గృహంబునకుం గొనిపోయి మే లడిగి గద్దియయిడి పాద
ప్రక్షాళనంబు సేసి మధుపర్కంబు సమర్పించి గోవు నిచ్చి యాదరంబున రసన
దన్నంబు వెట్టించి తాంబూలగంధమాల్యంబు లొసంగె నయ్యవసరంబున
నందుం డుపవిష్టుం డైనయక్రూరుని సత్కరించి యిట్లనియె. 1202

క. చెలియలు మొఱి యిడ నల్లుర, ఖలుఁ డై పొరిగొనినయట్టికంసుఁడు బ్రదుకం
గలదే మనికి దశార్హుల, కిలపై మీసేమ మింక నే మని యడుగన్. 1203

వ. అని పలికె నంత నక్రూరం డొకపర్యంకంబున సుఖోపవిష్టుం డై యుండ
హరి యిట్లనియె. 1204

మ. శుభమే నీకుఁ బ్రమోదమే సఖులకుం జుట్టాలకుఁ జేమమే
యభయంబే ప్రజ కెల్ల గోత్రజుల కాత్మానందమే మామ ము
క్తభయుండే వసుదేవదేవకులు తత్కారాగృహంబందు మ
త్ప్రభవవ్యాజనిబద్ధు లై బ్రదికిరే ప్రాణానిలోపేతు లై. 1205

ఉ. నెఱి నేఁ డిక్కడ నీవు రాఁగ వగతో నీతోడ నే మైన నా
కెఱుఁగం జెప్పు మటంచుఁ జెప్పరు గదా యే మందు రావార్త యే
తెఱుఁగున్ లే దని డస్సిరో వలచిరో దీనత్వముం జెందిరో
వెఱితో నాతలిదండ్రు లెట్లు వడిరో విన్పింపు మక్రూరకా. 1205

వ. మఱియు నీ వేమికారణంబున వచ్చి తని హరి యడిగిన నతండు కంసునికి నార
దుండు వచ్చి చెప్పినవైరానుబంధప్రకారంబును గంసుండు దేవకీవసుదేవుల
వధియింపఁ గమకించి మానినతెఱుంగును ధనుర్యాగంబుపేరు సెప్పి పుత్తెంచిన

ప్రకారంబును నెఱింగించిన రామకృష్ణులు నగి తమ్ముం బరివేష్టించిన నందాది
గోపకులం జూచి కృష్ణుం డిట్లనియె. 1207

శా. భూనాథుండు మఖంబుఁ జూడఁ బిలుపం బుత్తెంచినాఁ డవ్విభుం
గానం బోవలెఁ బాలునెయ్యి పెరుఁగుల్ గట్నంబులుం గానికల్
మీనే ర్పొప్పఁగ నూడఁ బెట్టుఁడు తగన్ మీమీనివాసంబులన్
యానంబుల్ గొని రండు పొండు మథురాయాత్రాభిముఖ్యంబు గన్. 1208

వ. అని నియమించె నంత నక్రూరుండు మథురకు హరిం గొనిపోయెడినని యెఱింగి
వేతలు గలంగి. 1209

మ. హరినవ్వుల్ హరిమాటలున్ హరిమనోజ్ఞాలాపముల్ లీలలున్
హరివేడ్కల్ హరిమన్ననల్ హరికరాబ్జాలఁబనాహ్వానముల్
హరిణీలోచన లందఱున్ మఱి యుపాయం బెట్లొకో యంచు లో
నెరియన్ ముచ్చట లాడి రంత గము లై యేకాంత గేహంబులన్. 1210

వ. మఱియుఁ దమలో ని ట్లనిరి. 1211

ఉ. మేటిగృహస్థు బ్రహ్మ యని మిక్కిలి నమ్మితి మమ్ము చూడ నే
పాటియు లేదు మాకుఁ బరిపాలకుఁ డైనసరోజనేత్రు ని
చ్చోటు వసింప నీక యొకచోటికిఁ బో విధియించి పిన్నబి
డ్డాటలు చేసె నీదుడుకు లక్కట భారతి కైనఁ జెప్పరే. 1212

వ. అని విధిం దూఱుచు మదనతాపాయత్తచిత్త లై. 1213

ఉ. రమ్మని చీరినంతన పురంబున కేఁగెడుఁ గాని నన్ను నీ
కొమ్మలు నమ్మినారు మరుకోలల కగ్గము సేసి పోవఁ గా
ముమ్మర మైనతాపమున మ్రొగ్గుదురో యనఁ డంబుజాక్షుఁ డా
యమ్మలు గోపవృద్ధులుఁ బ్రయాణము వల్దన వారి చెల్లరే. 1214

శా. అక్రూరుం డని పేరు వెట్టుకొని నేఁ డస్మన్మనోవల్లభుం
జక్రిఁ మాకడఁ బాపికొంచు నరుగం జర్చించి యేతెంచినాఁ
డక్రూరుం డఁట క్రూరుఁ డీతఁడు నిజం బక్రూరుఁ డౌనేని ని
ర్వక్రత్వంబునఁ గృష్ణుఁ బెట్టి తనత్రోవం బో విచారింపఁడే. 1215

ఉ. ఫుల్ల సరోజలోచనలు పూర్ణసుధాంశుముఖుల్ పురాంగనల్
మెల్లనె యొల్లి పట్టణము మేడలనుండి సువర్ణలాజముల్
సల్లగ వారిఁ జూచి హరి సంగతి సేయఁ దలంచుఁ గాక వ్రే
పల్లె వసించుముద్దియలపైఁ బడ నేల తలంచు నక్కటా. 1216

క. పురసతులవిలోకనములు, సరసాలాపములు నర్మసంభోగములున్
మరగి హరి మనల నొల్లఁడు, నరవర్తు లోయమ్మ నూతనప్రియులు గదే. 12.7

క. పుట్టెన్నఁడు హరి నెఱుఁగని, పట్టణసుందరుల కితనిఁ బతిఁ జేసి కడున్

దట్టపునిరహగ్నులకును, గట్టిడిదైవంబు ఘోషకాంతల వెదకెన్. 1218

మ. హరి నేలా కొనిపోయె దంచు మన మాయక్రూరుఁ బ్రార్థింతమా
హరిఁ బో నీకుఁడు నిల్వ రే యనుచు నేఁ డర్చింతమా వేల్పులన్
హరిపాదంబులకడ్డముల్ వడుదమా హా దైవమా యంచు నా
తరుణుల్ మేనులుఁ జీరలన్ మఱచి కందర్పజ్వరభ్రాంతలై. 1219

మ. ఉవిదల్ సిగ్గులు మాని కన్నవల నీ రొండొండ వర్షింపఁగా
వివశత్వంబులతోఁ గపోలతటసంవిన్యస్తహస్తాబ్జ లై
పవనోద్ధూతలతాభ లై మముఁ గృపం బాలింపు గోవింద మా
ధవ దామోదర యంచు నేడ్చిరి సుజాతం బైనగీతంబులన్. 1220

వ. అంత మఱునాఁడు సూర్యోదయకాలంబునం గృష్ణుండు దనతోడఁ బయనం
బునకు గమకించి నడుచుగోపికలను మరలి పత్తు నని దూతికాముఖంబున నివ
ర్తించి శకటంబులందుఁ గానికలు గోరసంబు నిడికొని నందాదు లయినగోప
కులు వెనుతగుల నక్రూరచోదితం బయినరథం బెక్కి మథురాభిముఖుం డై
చనుసమయంబున. 1221

చ. అదె చను చున్నవాఁడు ప్రియుఁ డల్లదె తేరదె వైజయంతి య
ల్లదె రథఘోటకాంఘ్రి రజ మాదెస మార్గము చూడుఁ డంచు లో
నొదవెడి మక్కువ హరిరథోన్ముఖ లై గము లై వ్రజాంగనల్
గదలక నిల్చి చూచి రటు గన్నుల కబ్బినయంతదూరమున్. 1222

వ. ఇట్లు బలభద్రాక్రూరసహితుండై చని. 1223

క. అవలోకించెను గృష్ణుఁడు, ప్రవిమలకల్లోలపవనభాసితజన్య
న్నవసన్నపాపసైన్యం, గవిజసమాన్యం గళిందకన్యక ధన్యన్. 1224

వ. కని తత్కాళిందియందుఁ బరితూర్ణమునిగణసముజ్జ్వలంబు లగుజలంబులు ద్రావి
తరుసమూహసమీపంబున రామసహితుం డై కృష్ణుండు రథంబు ప్రవేశించె
నంతనక్రూరుండు వారలకు మ్రొక్కి వీడ్కొని కాళిందీహృదయంబు సొచ్చి విధి
పూర్వకంబుగ వేదమంత్రంబుల జపించుచు. 1225

అక్రూరుండు యమునక రామకృష్ణుల దర్శించి నుతించుట

ఉ. స్నానము సేసి చేసి నదిచల్లనినీరను రామకృష్ణులక
మానుగఁ జూచి వీరు రథమధ్యమునక వసియించి యున్నవా
రీనదినీరిలోపలికి నెప్పుడు వచ్చిరటంచు లేచి మే
ధానిధి సూచె వారిని రథస్థుల భక్తమనోరథస్థులన్. 1226

వ. చూచి వెఱఁగుపడి. 1227

శా. కంటిక మున్ను రథంబుపై జలములోఁ గంటిక దుదిం గ్రమ్మటిం
గంటిం దొంటిరథంబుమీఁద నిదె యీకల్యాణచారిత్రు లే

వెంటం బోఁచిరి రెండుదిక్కుల మనోవిభ్రాంతియో నీరిలో
నుం టాశ్చర్యము చూతు నంచు మఱియు న్మోహించి మగ్నాంగుఁ డై.

ఉ. పోషితబాంధవుండు యదుపుంగవుఁ డాజలమందుఁ గాంచె స
ద్వేషు సహస్రమస్తకవిభాసితభూషు నహీశు భూమిభృ
ద్వేషుఁ గృపాభిలాషుఁ బ్రతివీరచమూవిజిగీషు నిత్యసం
తోషు నరోషు నిర్దళితదోషు ననేకవిశేషు శేషునిన్. 1229

వ. మఱియు నీలాంబరసంయుతుండును సిద్ధోరగాదిసన్నుతుండును నై యొప్పు
నప్పాఁపఁజేనిం దప్పక కనుంగొని. 1230

సీ. ఆభోగిభోగపర్యంకమధ్యంబున వల నొప్పుపచ్చనివలువవాని
మేఘుంబుపైనున్న మెఱుఁగుచందంబున నురమున శ్రీదేవి యొప్పువాని
ముసరు తేఁటులు విస్ఫు ఱుఖచతుష్కము గలతనయుఁ డాడెడిబొడ్డుఁదమ్మివానిఁ
గదలినబహుపదక్రమవిశేషంబుల రవము సూపెడినూపురములవాని

ఆ. జలజగర్భరుద్రసనకసనందన, సద్ద్విజామరప్రశస్యమాన
చరితుఁ డైనవాని సౌందర్యఖని యైన, వాని నొక్కపురుషవర్యుఁ గాంచె.

వ. మఱియును జారులక్షణలక్షితనఖపాదగుల్ఫజానుజంఘోరు కటినాభిమధ్యోదరుం
డును సాదరుండును శ్రీవత్సకౌస్తుభవనమాలికావిరాజితవిశాలవక్షుండును
బుండరీకాక్షుండును శంఖచక్రగదాపద్మహస్తుండును సత్త్వగుణప్రశస్తుండును
బ్రహ్మసూత్రకటిసూత్రహారకేయూరకటకకంకణకుండల కిరీటాదివిభూషణుండు
ను భక్తజనపోషణుండును సుందరకపోలఫాలనాసాధరవదనకర్ణుండును నీలనీ
రదవర్ణుండును గంబుకంధరుండును గరుణాగుణబంధురుండును బ్రహ్లాదనా
రదసునందనందప్రముఖసంభావితుండును శ్రీపుష్టితుష్టికీర్తికాంతీలోలావిద్యా
విద్యేశక్తిమాయాదిసేవితుండును నై యొప్పునప్పరమేశ్వరునకు మ్రొక్కి భక్తి
సంభ్రమంబు లగ్గలంబులుగ గద్గదకంఠం డై దిగ్గనం గరంబులు ముకుళించి
యిట్లని వినుతించె. 1232

దండ. శ్రీమానినీమానచోరా శుభాకార వీరాజగద్ధేతుహేతుప్రకారా సమస్తంబు
నస్తంగతంబై మహాలోలకల్లోలమాలాకులాభీలపాథోనిధింగూలఁగా బాలకేళీగ
తిందేలి నారాయణాఖ్యం బటుఖ్యాతిశోభిల్లునీనాభికంజంబులోలోకపుంజంబులం
బన్ను విన్నాణియై మన్నయాబమ్మ యుత్పన్నుఁ డయ్యింగదా పావకాకాశవా
తావనీవార్యహంకారమాయామహామానసాదుల్హృషీకాదులుఁ లోకముల్
లోకబీజంబులుఁ నిత్యసందోహమై నీమహాదేహనుం దుల్లసించుఁ వసించుఁ
నశించుఁ జడత్వంబు లే కాత్మయై యొప్పు నీయొప్పిదం బెల్ల నోచెల్ల చెల్లఁ
విచారింపఁ డా రెంతవా రెంతవా రైన మాయాదు లామాయతోఁ గూడు క్రీ
డించులోకానుసంధాత యాథాత నిర్ణేతయే నీకళారాశికిం గొంద ఱింభోజ

గర్భదు లథ్యాత్మలందు న్న శేషాధిభూతంబులందు న్న నేకాధిదైవంబులందుఁ
సదా సాక్షి వైయుందు వంచుం దదంతర్గతజ్యోతి వీశుండ వంచుం ద్రయీపద్ధ
తిం గొంద ఱింద్రాదిదేవాభిధానంబులఁ నెక్కుచొక్కుండవంచుఁ మఱిం గొంద
ఱారూఢకర్మంబులం ద్రుంచి సంసారముం ద్రెంచి సన్న స్తులై మించి విజ్ఞాన
చక్షుండ వంచుఁ మఱిం బొంచరా త్రానుసారంబుగాఁ ద్వన్మయత్వంబుతోఁ
గొంద ఱీ వాత్మ వంచుఁ మఱిం గొంద ఱావాసుదేవాదిభేదంబులఁ నల్వురై
చెల్వా వాటింతు వంచుఁ నుడిఁ నీవు నారాయణాఖ్యుండ వంచుఁ శివాఖ్యుం
డ వంచుఁ మఱిం బెక్కుమార్గంబులఁ నిన్ను నగ్గింతు రె గ్గేమి యేఱుల్
పయోరాశినే రాసు లై కూడు క్రీడావిశేషంబు లెల్ల న్నశేషంబు లై డింది
నీయందమానంబు లీనంబులౌ నేకరాకేందుబింబంబు కుంభాంతరంభంబులం బింబి
తంబైన వేఱున్న దే యెన్న నేలా ఘటాంతర్గతాకాశముల్ దద్ఘటాంతంబులం
దేక మారేఖ లోకావధిఁ వీఁక నేపోకలం బోక యేకాకి వై యుండు దీశా
కృశానుండు నెమ్మోము సోముండు భానుండుఁ గన్నుల్ దిశల్ గర్ణముల్ భూమి
పాదంబు లంభోనిధుల్ గుక్షిశల్యంబు లద్రుల్ లతాసాలముల్ రోమముల్
గాలిప్రాణంబు బాహుల్ సురేంద్రుల్ ఘనంబుల్ గచంబుల్ నభోవీథి నాభి
ప్రదేశంబు రేలుం బగల్లుఁ నిమేషంబు లంభోజగర్భుండు గుహ్యంబు వర్షంబు
వీర్యంబు నాకంబు మూర్ధంబు గా నేక మై యున్న నీమేనిదండం బయో
జాతగర్భాండముల్ మండితోదుంబరానోకహానేకశాఖాఫలాపూరితానంత
జంతుప్రకాండంబులీలం బ్రసిద్ధోదరాశేస్థజంతుప్రకారంబుగా నిండి యుండుఁ
మహారూప నీరూపముల్ వెగ్గలం బుగ్గడింపఁ లయాంభోధిలోమిానుమేనఁ
విరోధిఁ నిరోధించి సాధించి ముఁ వేధకుఁ వేదరాశిం బ్రసాదింపవే త్రుంపవే
కైటభశ్రీమధుం జక్రి వై మొత్తవే యెత్తవే మందరాగంబు రాగంబుతోఁ
గూర్మలీలాపరిష్వంది వై పంది వై మేదినిఁ మోఁదికిం ద్రోచి దోషాచరుం
గొమ్ములఁ నెమ్ములం జిమ్ముచుఁ గ్రువ్వవే త్రవ్వవే ఘోరవైరిఁ నృసింహుండ
వై దండి వై దండి వైరోచనిం జూచి యాచింపవే పెంపవే మేను బ్రహ్మాండము
న్నిండఁ బొఱుండ వై రాజకోటిఁ విపాటింపవే రాజవై రాజబింబాస్యకై
దుర్మదారిఁ విదారింపవే నొంపవే క్రూరులఁ వాసుదేవాదిరూపంబులఁ శుద్ధ
బుద్ధుండ వై వైరిదారాంతరంగంబుల న్నంతరంగంబులుంగా గరంగింపవే
పెంపు దీపింపవే కల్కిమూర్తిం బ్రవర్తించి నిన్నెన్న నే నెవ్వఁడఁ నన్ను మా
యావిపన్నుఁ విషణ్ణుం బ్రపన్నుం బ్రసన్నుండ వై ఖిన్నతం బాపి మన్నిం
పవే పన్నగాధీశతల్పా కృపాకల్ప వందారుకల్పా నమస్తే నమస్తే నము
స్తే నమః. 1233

ష. కలలం బోలెడిపుత్రమిత్రవనితాగారాదిసంయోగముల్

జలవాంఛారతి నెండమావులకు నాసల్ సేయుచందంబునం
దలఁతున్ సత్యము లంచు మూఢుఁడ వృథాతత్త్వజ్ఞుఁడన్ నాకు నీ
విలసత్పాదయుగంబు సూపి కరుణన్ వీక్షింపు లక్ష్మీపతీ. 1234

వ. అని మఱియును వినుతింప నక్రూరునికి యమునాజలంబులలోనన తనమొదలి
మేను సూపి చాలించి నటునికైవడిం దిరోహితుం డైన నక్రూరుండు నీరు వెడలి
వెఱంగుపడుచు వచ్చి రథారోహణంబు సేసిన హరి యి ట్లనియె. 1235

క. జలములు చేరువ నున్నవి, తలపోయఁగ నీవు పోయి తడ వయ్యె నదీ
జలముల నభమున ధరణిం, గలుగనిచోద్యములు నీకుఁ గానంబడెనే. 1236

వ. అనిన నతం డి ట్లనియె 1237

క. నీలోన లేనిచోద్యను, లేలోకములందుఁ జెప్ప రీశ్వర నీటన్
నేలన్ నింగిని నున్నవె, నీలోఁ జోద్యంబు లెల్ల నెగడె మహాత్మా. 1238

వ. అని పలికి సాయంకాలంబునకు నక్రూరుండు మథురానగరంబు నేర రథంబు
గడపె నంత నటమున్న చని నందాదులు పురోపవనంబున విడిసి యుండ వారలం
గూడికొని కృష్ణుం డక్రూరునిం జూచి నీవు రథంబు గొనుచు నగరంబునకుం
జనుము మేము వెనుకి వచ్చెద మనిన నతం డి ట్లనియె. 1239

క. నాయింటికి విచ్చేయుము, నీయంఘ్రిసరోజరేణునికరము సోకన్
నాయిల్లు పవిత్రం బగు, శ్రీయుత నీభటునిఁ బెద్ద సేయం దగదే. 1240

వ. అని మఱియుఁ బ్రార్థించిన హరి యి ట్లనియె. 1241

శ్రీకృష్ణమూర్తి మథురానగరప్రవేశము సేయుట.

క. యదుకులవిద్వేషణుఁ డై, మదమున వర్తించుకంసు మర్దించి భవ
త్పదనంబుఁ జూడ వచ్చెదఁ, బొద యీస్యందనము గొనుచుఁ బురమున కనఘా.

వ. అని పలికిన నక్రూరుండు పురంబునకుం జని రామకృష్ణులు వచ్చి రని కంసున
కెఱింగించి తనగృహంబునకుం జనియె నంత నపరాహ్ణంబున బలభద్రగోపాల
సహితుం డై కృష్ణుండు. 1243

మ. పరిఖల్ గోటలుఁ గొమ్మలుం బడగలుం ప్రాసాదముల్ వీథులున్
హరులుం దేరులు వీరులున్ గజములున్ హర్మ్యంబులున్ వాద్యముల్
తరుణుల్ ధాన్యములున్ ధనంబులు మహోదార్యనంబులున్ దీర్ఘికల్
గర మాశ్చర్యరుచిం దనర్చుమథుర గాంచెన్ విభున్ డంతటన్. 1244

వ. కని యప్పురంబు ప్రవేశించి వచ్చుసమయంబున. 1245

ఉ. నందతపఃఫలంబు సుగుణంబులపుంజము గోపకామినీ
బృందమునోముపంట సిరివిందు దయాంబుధి యోగిబృందముల్
డెందములందుఁ గోరెడుకడింది నిధానము నేరవచ్చె నో
సుందరులార రండు చని చూతము కన్నులలోర్కి దీఱఁగన్. 1246

వ. అని మఱియు గోవిందసందర్శనకుతూహలంబులఁ బౌరసుందరులు పరస్పరాహ్వానమానలై భుంజానలై భోజనభాజనంబులు దలంగఁ ద్రోచియు శయాన లై లేచియు నభ్యజ్యమాన లై జలంబు లాడకయు గురుజనశిక్ష్యమాణ లై యోడకయు గృహకార్యప్రవర్తమాన లై పరిభ్రమింపకయు రమణరమమాణ లై రమింపకయు శిశుజనబిభ్రాణ లై డించికయు నలంకుర్వాణ లై యన్యోన్య వస్త్రాభరణమాల్యానులేపనంబులు వీడ్వడ ధరించియు నరిగి. 1247

క. వీటఁ గలచేడె లెల్లను, హాటకమణిఘటితతుంగహర్మ్యాగ్రములం
గూటువలు గొనుచుఁ జూచిరి, పాటించి విశాలవక్షుఁ బద్మదళాక్షున్. 1248

సి. వీఁడఁటే రక్కసి విగతజీవఁగఁ జన్నుఁబాలు ద్రావినమేటిబాలకుండు
వీఁడఁటే నందునివెలఁదికి జగమెల్ల ముఖమందుఁ జూపినముద్దులాఁడు
వీఁడఁటే మందలో వెన్నలు దొంగిలి దర్పించి మెక్కినదాఁపరీడు
వీఁడఁటే యలయించి ప్రేతలమానంబు సూఱి లాడినలోకసుందరుండు

తే. వీఁడు లే కున్నపుర మటవీస్థలంబు, వీనిఁ బొందనిజన్మంబు విగతఫలము
వీనిఁ బలుకనివచనంబు విహగరుతము, వీనిఁ జూడనిచూడ్కులు వృథలువృథలు.

మ. చెలియా గోపిక లీకుమారతిలకుం జింతించుచుం బాడుచుం
గలయం బల్కుచు నంటుచుక నగుచు నాకర్షించుచుక హస్తగా
మలకక్రీడకుఁ దెచ్చి నిచ్చలును సమ్మానంబులం బొందఁగాఁ
దొలిజన్మంబుల నేమి నోఁచిరొ కదే దుర్గప్రదేశంబునన్. 1250

క. అని మఱియుఁ బౌరకాంతలు, మునుకొని హరిరూపు నేత్రములవెంటను లో
గొని తాల్చిరి హృదయములను, జనితప్రమదమున విరులు సల్లుచు నధిపా. 1252

వ. మఱియును. 1252

క. నానావిధగంధములు బ్ర,సూనఫలాదులును హరితశుభలాజములుం
గానిక లిచ్చుచు విప్రులు, మానుగఁ బూజించి రాకుమారోత్తములన్. 1253

వ. ఆసమయంబున నగరద్వారంబున నుండి వచ్చు రాగకాముం డగునొక్కరజకుం
గని హరి యి ట్లనియె. 1254

శ్రీకృష్ణుండు రజకునిఁజంపి వాయకసుదాము లొసంగుపూజల నంగీకరించి మేలొసంగుట.

ఉ. విందుల మై నరేశ్వరునివీటికి వచ్చితి మేము మాకు మా
మందలలోనఁ గట్టికొన మంచిపటంబులు లేవు నీముడిక
సుందరధౌతచేలములు శోభిలు చున్నవి తెమ్ము నిమ్ము మే
లందెదు నిమ్ము రాజుదెస నల్లక మోరజకాన్వయాగ్రణీ. 1255

వ. అనిన రోషించి వాఁ డి ట్లనియె. 1256

శా. ఎట్టెట్రా మనుజేంద్రచేలములు మీకీఁ బాడియే మీరలుం
గట్టం బోలుదురే పయోఘృతదధిగ్రాసంబులక మత్తు లై

యిట్టాడం జనేఁ గాక గొల్లలకు మీ కెబ్బంగి నోరాడెడిక్
గట్టాప్రాణముఁ గోలుపోయెదు సుమీ కంసోద్ధతిక్ బాలకా. 1257

క. మారాజుసొమ్ముఁ గైకొన, నేరాజులు వెఱితు రింతయెల్లిదమే నీ
కీరాజరాజగృహమున, నీరాజస మేల గొల్ల యేఁగుము తలఁగన్. 1258

1259

వ. అనిన విని రోషించి.

క. ఘోరకరాగ్రతలంబున, ధీరుఁడు కృష్ణుండు శిరము దెగిపడఁ గొట్టెం
బోరులగుండెలు వగులఁగ, వీరోద్రేకిక్ మదావివేకిక్ జాకిన్. 1260

వ. ఇట్లు భగ్నుం డైన రజకునిం జూచి వానివారలు పటంబులు డించి వెఱచి పఱి
చిన రామకృష్ణులు వలసినవస్త్రంబులు ధరియించి కొన్ని గోపకుల కొసంగి
చను చుండ. 1261

క. అంతట నొకవాయకుఁ డా, క్రంతక్ వసుదేవసుతులఁ గని బహువర్ణా
త్యంతమృదుపటాభరణము, లెంతయు సంతసముతోడ నిచ్చెక్ మెచ్చున్. 1262

శా. కారుణ్యంబున వానిఁ గైకొని యలంకారంబు గావించి శ్యా
గారోదంచితదిగ్గజేంద్రకలభాకారంబులం బొల్చి రా
శూరుల్ మాధవుఁ డంత వాయకునిశుశ్రూషక్ మహాప్రీతుఁ డై
సారూప్యంబును లక్ష్మియు న్నొసఁగె నైశ్వర్యాదిసంధాయి యై. 1263

వ. అంత నారామకృష్ణులు సుదాముం డనుమాలాకారు గృహంబునకు జనిన
నతండు గని లేచి గ్రక్కున మ్రొక్కి చక్కన యర్ఘ్యపాద్యాదికంబు లాచరించి
సానుచరు లయినవారలకుఁ దాంబూలకుసుమగంధంబు లొసంగి యిట్లనియె.

ఉ. పావన మయ్యె నాకులము పండెఁ దపంబు గృహంబు లక్ష్మికిక్
సేవిత మయ్యె నిష్టములు సేకుఱె విశ్వనిదానమూర్తు లై
భూవలయంబు గావ నిటు వుట్టినమీరలు రాకఁజేసి నే
నేవిధ మాచరింతుఁ బను లెయ్యవి బంట నెఱుంగఁ జెప్పరే. 1265

1266

వ. అని పలికి.

క. దామోదరరాముల కు, ద్దామయశోహసితతుహినధాములకు వధూ
కాములకుఁ దెచ్చియిచ్చె సు, దాముఁడు ఘనసురభికుసుమదామము లధిపా.

క. వారును మాలికుఁ డిచ్చిన, భూరికుసుమదామములను భూషితు లై నీ
కోరినవర మిచ్చెన మని, కారుణ్యము సేయ నతఁడు గని యిట్లనియెన్. 1268

క. నీపాదకమలసేవయు, నీపాదార్చకులతోడినెయ్యమును నితాం
తాపారభూతదయయును, దాపసమందార నాకు దయసేయఁ గదే. 1269

వ. అని వేఁడికొనిన నిచ్చి మఱియు మాధవుం డమ్మాలికునకు బలాయుర్గతకాంతికీర్తి
సంపద లొసంగి వానిగృహంబు వెడలి రాజవీథిం జని చని. 1270

క. ఆనలినాతుఁడు గాంచెను, నానాలేపములభాజనము నేకొనుచుం

బూని చనుదెంచుదానిని, నాననరుచిసిచయవినమితాబ్జం గుబ్జన్. 1271

వ. కని యిట్లనియె. 1272

క. ఎవ్వారిదానవు లేపము, లెవ్వారికిం గోరి కొనుచు నేఁగెదు నీపే
రెవ్వాతె మా కిమ్మిన్నియు, నివ్వటిలెదు చక్క నగుచు నీరజనేత్రా. 1273

వ. అనిన నయ్యబల యిట్లనియె. 1274

ఉ. చక్కనివాఁడ వౌదు సరసంబుల కొంపకు మెల్లవారికిఁ
జక్కఁదనంబు లెక్కఁడివి చారుశరీర త్రివక్ర యండ్రు నే
నిక్కము కంసుదాసిని వినిర్మలలేపనవిద్యదాన నఁ
మిక్కిలి రాజు మెచ్చుఁ దగ మీరు విలేపనముల్ ధరింపరే. 1275

క. అని పలికి యాకుమారుల, తనువులు నగవులును వీక్షితస్ములు మాటల్
దనచిత్తముఁ గరఁగించిన, ననులేపము లిచ్చె వారి కబల ప్రియముతోన్.

సీ. ఇవ్విధంబునఁ గుబ్జ యిచ్చినలేపంబు లన్నియుఁ దానుదేహమున నలఁది
కొని ప్రసన్నతనొంది కుబ్జనువ్వంకల యొడలు సక్కఁగ నొత్తి యునుపఁదలఁచి
తత్పదంబులమీఁదఁ దనపదంబులు ద్రొక్కి హస్తాంగుళద్వయ మబలగౌద
క్రింద విప్పగ నిడి కృష్ణుఁడు మీఁదికి నెత్తిన వక్రత లెల్ల మాని

ఆ. చక్క నైనచిత్తజస్మబాణము క్రియఁ, గొమరు మిగిలి పిఱుఁదుఁ గుచయుగంబు
సొంపు సేయఁ దరుణి సుందరమూర్తి యై, కమలనయనుఁ జూచి కాంక్షతోడ. 1278

క. వేంచేయుము నాయింటికిఁ, బంచశరాకార యనుచుఁ బైకొం గాక
ర్షించి హరిఁ దిగిచెఁ గామిని, పంచాశుగబాణజాలభగ్నహృదయ యై. 1279

క. కామిని తిగిచినఁ గృష్ణుఁడు, రాముని వీక్షించి నగుచు రాజానన మ
త్కామితమునుఁ దీర్చి పిదప, నీముందిరమునకు వత్తు నేఁ డలుగకుమా. 1280

వ. అని వీడుకొలిపి కృష్ణుండు విపణిమార్గంబునం జని చని తాంబూలమాలికా
గంధంబులును బహువిధంబు లయినకానికలును బౌరు లిచ్చినఁ బరిగ్రహిం
చుచు ధనుశ్శాల కరిగి యందు. 1281

క. సురరాజువింటికైవడి, గురుతర మై భూరివీరగుప్తం బయి దు
స్తర మైనవిల్లు పొగడని, నరులు వల దనంగ బిట్టు నగి వికసితుఁ డై. 1282

శా. బంధుల్ మే లన వామహస్తమునఁ జాపం బెత్తి మౌర్వీలతా
సంధానం బొనరించి కొంచెపుఁదెగ శబ్దించుచున్ దీరతా
సింధుం డాహరి దాని ఖండితముగాఁ జేసెన్ జనుల్ చూడఁగా
గంధేభంబు రసాలదండము నొగిన్ ఖండించుచందంబునన్. 1283

క. కోదండభంగనిర్గత, నాదము వీనులకు భీషణం బయి యాశా
రోదోంతరములు నిండుచు, భేదించెన్ భోజవిభుని బింకము నధిపా. 1284

వ. అప్పుడు. 1285

ఉ. అద్దిర రాచవిల్ విఱిచె నర్భకుఁ డొంతయు శంక లేక నేఁ
డుద్దవిడిఁ సహింపఁ దగ దుగ్రతఁ బట్టుద మంచుఁ గ్రుద్ధ లై
గ్రద్దన లేచి తద్ధనువు కావలివా రరుదేర వారి న
య్యిద్దఱుఁ గూడి పట్టి మడియించిరి కార్ముకఖండహస్తులై. 1285

వ. ఇట్లు రామకృష్ణులు మధురాపురంబున విహరించి వెడలి విడిదలకుం జని రంత.

సూర్యాస్తమయ చంద్రోదయములవర్ణనము.

మ. గగనారణ్యచరాంధకారగజముం గాలాహ్వయవ్యాధుఁ డ
చ్చుగఁ బట్టఁ గమకించి మ చ్చిడుట కై చూతాంకురశ్రేణిచే
నొగిఁ గల్పించినకందుకం బనఁగ సూర్యుం డంత వీక్షింపఁగాఁ
దగె మందప్రభతోడఁ బశ్చిమమహాధాత్రీధరేంద్రంబునఁ. 1287

క. తరుణుఁ డగుశీతకరునిఁ, మరగి వియల్లక్ష్మి దన్ను మాని ముదుకఁడుఁ
ఖరకరుఁడు ననుచు ద్రొబ్బిన, కరణిఁ రవి పశ్చిమాద్రికడఁ గ్రుంకె నృపా.

ఆ. కళలు గలుగుఁ గాక కమల తో డగుఁ గాక, శివునిమౌళిమీఁదఁ జేరుఁ గాక
నన్య నొల్లఁ దపసుఁ డైన మత్పతి యని, సాధ్వి భంగిఁ గమలజాతి మొగిడె.

క. సుందరసాయంసంధ్యా, వందనవిప్రార్ఘ్యతోయవజ్రహతోద్య
న్మందేహాసురరక్త, స్యందముక్రియఁ గెంపుసొం పెసఁగె నపరదిశన్. 1290

ఆ. భూమి నిండి మింటఁ బూర్ణ మై కరకుట, మకర మీనరాశి మహిత మైన
హరియశస్సుధాబ్ధియందలితుంపురు, లనఁగఁ జుక్క- లొప్పె నాకసమున. 1291

క. ఎల్లదిశలు నిండినశ్రీ, వల్లభగుణమహిమ బ్రహ్మ వాసించుటకై
చల్లినమృగమద మనఁగా, వెల్లివిరిసెఁ దనుము గగనవీథుల నెల్లన్. 1292

క. ఆచీకటి వెనుతగిలినఁ, బ్రాచీవిశనుండి గంతుఁబరువున రవి భ
ద్రాచలముమలఁకత్రోవను, వే చనియెం గాక నిలిచి విఱుగక యున్నే. 1293

ఉ. మీకును వైరి యెప్పుఁడును మిక్కిలి మాకును వైరి రాజు దో
షాకరుఁ డింక వచ్చు జలజాతములార మదీయబాలురం
జేకొనుఁ డంచు బాలకుల జీకటి దాఁచినభంగిఁ జిక్కి రా
రాక వసించె దుష్తమలు రాత్రి సరోరుహాకుట్మలంబులన్. 1294

సి. ప్రాచీవిశాంగనాఫాలతలంబున దీపించుసిందూరతిలక మనఁగ
దర్పించి విరహులహృదయల్లులు బ్రేంప దర్పకుం డెత్తినదాత్ర మనఁగ
నలిగి కాలకిరాతు: డంధకారమృగంబు ఖండింప మెఱయించు ఖడ్గ మనఁగ
గగనతమాలవృక్షమధూన్ముకొమ్మను లలిత మై మెఱయుపల్లవ మనంగఁ
ఆ. దొగలు సంతసిల్ల టొంగలు భీతిల్లఁ, గడలి మిన్ను ముట్టి కడలుకొనఁగఁ
బొడిచె శీతకరుఁడు భూరిచకోరక, ప్రీతికరుఁడు జారభీతికరుఁడు. 1295

క. దర్పితతారాధిపపరి, సర్పితకిరణౌఘమిళితసకలదివం బై

యేర్పడి కమలభవాండము, గర్భారపుఁగ్రోవిభంగిఁ గనుపట్టె నృపా. 1296

క. ఆరేయి గోపయుతు లై, క్షీరాన్నము గుడిచి రామకృష్ణులు మదిఁ గం
సారంభ మెఱిఁగి యిష్టవి,హారంబుల నప్రమత్తు లై యుండి రిటన్. 1297

క. తనపురికి రామకృష్ణులు, సనుదుంచి నిజానుచరులఁ జంపుటయు మహా
ధనువుఁ గదిసి విఱుచుటయును, విని కంసుఁడు నిద్ర లేక విహ్వలమతియై.

సీ. కర్ణరంధ్రములు చేఁ గప్పిన లోపలి ప్రాణఘూోషము వినఁబడక డిందెఁ
దోయాదికములందుఁ దొంగిచూచినయంతఁ దలగానరాదయ్యెఁదనువుమీఁదఁ
గరశాఖ నాసికాగ్రంబుపై నిడిచూడ గ్రహతారకలు రెండుగా నగపడె
వెలుఁగున నిలు చుండి వీక్షింపఁగా మేని నీడ సరంధ్రమై నేలఁ దోఁచె

ఆ. నడుగుజాడ దృష్ట మాట లే దయ్యెను
దరువు లెల్ల హేమతరువు లగుచు
మెఱయు చుండెఁ గాలమృత్యువు డగ్గఱి
బుద్ధి యెల్లఁ గలఁగె భోజపతికి. 1299

క. గరళముఁ దినుటయుఁ బ్రేతముఁ, బరిరంభించుటయు నగ్నభావుఁ డవుటయుఁ
శిరమునఁ బైలము వడుటయు, ఖరపతి నెక్కుటయు నతఁడు కలలోఁగనియెన్.

వ. మఱియు రక్తకుసుమమాలికాధరుం డై యొక్కరుండ నెక్కుడనేనియుం జను
చున్నవాఁడ నని కల గాంచి మరణ హేతుకభ్రాంతిఁ జింతాక్రాంతుండై నిద్రఁ
జెంపక వేగించు చున్నసమయంబున. 1301

సూర్యోదయవర్ణనము.

క. అరుణహరినఖరవిదళిత, గురుతిమిరేభేంద్రకుంభకూటనినిర్గ
క్తరుధిరమౌక్తికములక్రియ, సురపతిదిశఁ గెంపుతోడఁ జుక్కలు మెఱిసెన్.

సీ. పౌలోమి దనబాలుపాన్పుపైఁ గనుపట్టఁ బన్నినపవడంపుబంతి యనఁగ
నాయురర్థములవ్యయంబు లొత్తలి చాటుకాలజాంఘికుచేతిఘంట యనఁగ
ఘనజంతుజీవితకాలరాసుల విధి కొలువ నెత్తిన హేమకుంభ మనఁగ
బచ్చిమదిక్కాంత పరఁగఁ గైసేయుచో ముందట నిడుకొన్న ముకుర మనఁగఁ

తే. గోకతాపోపశమదివ్యఘుటిక యనఁగఁ
బద్మినీకాంతనోములఫల మనంగ
మూఁడుమూర్తులసారంపుముద్ద యనఁగ
మిహిరమండల ముదయాద్రిమీఁద నొప్పె. 1303

క. వచ్చెం జల్లనిగాడ్పులు, విచ్చెం గమలములు దమము విరిసి బిలంబుల్
చొచ్చెం బద్మమరందము, మెచ్చెం దుమ్మెదలు గ్రోలి మిహిరుఁడు వొడమన్.

క. సంకాశితోదయాచల, పంకజసఖికిరణరాగపరిపూర్ణం బై
పంకేరుహగర్భాండము, కుంకుమసలిలంపుఁగ్రోవికొమరున నొప్పెన్. 1305

1306

వ. తదనంతరంబున.

సీ. పాషాణవల్మీకపంకాదిరహితంబు మృదులకాంచననిభమృణ్మయంబు
గమనీయకస్తూరి కాజలసిక్తంబు బద్ధచంచనదారుపరివృతంబు
మహనీయకుసుమదామధ్వజతోరణమండితోన్నతమంచమధ్యమంబు
బ్రాహ్మణక్షత్రాదిపౌరకోలాహలం బభ్రాంతతూర్యత్రయాంచితంబు

ఆ నిర్మలంబు సమము నిష్కంటకంబు నై, పుణ్యపురుషమనముఁ బోలి కంస 1307
సైన్యతుంగ మగుచు సంతుష్టలోకాంత,రంగ మైనమల్లరంగ మొప్పె.

క. ఆమల్లరంగపరిసర, భూమిస్థితమంచమందు భోజేంద్రుండు మా
న్యామాత్యసంయుతుం డై, భూమీశులు గొలువ నుండెఁ బొక్కుచు నధిపా.

మ. సకలాంభోనిధిమేఖలావవహనముం జాలించి యేతెంచునా
గకులాగంబులభంగి నొప్పుచుఁ దగం గైసేసి చాణూరము
ష్టికకూటుల్ శలతోసలుల్ గురుపుల్ సేవించుచుఁ రంగథా
త్రికి నేతెంచిరి తూర్యఘోషముల నుద్రేకం బనేకంబుగన్. 1309

క. నందాదు లైనగోపకు, లందఱుఁ జని కానుకలు సమర్పించి నృపున్
సందర్శించి తదనుమతిఁ, జెంది మహామంచముల వసించిరి వరుసన్. 1310

వ. అంత రామకృష్ణులు నలంకృతు లై మల్లదుందుభినినదంబు విని సందర్శనకుతూ 1311
హలంబున.

క. ఓడక రంగద్వారము, జూడం జని వారు కనిరి సమదకువలయా
పీడంబున్ భిన్నపరా, క్రీడంబుం బ్రమదకంటకితచూడంబున్. 1312

వ. క్షని తత్కరిపాలకశ్రేష్ఠుం డైన యంబష్ఠునికి మేఘనాదగంభీరభాషణంబుల 1313
రిపుభీషణుం డగుహరి యి ట్లనియె.

శ్రీకృష్ణుండు కువలయాపీడ మనుగజంబును వధించుట

శా. ఓరీ కుంజరపాల మాదెసకు నీయుద్యన్మదేభేంద్రముం
బ్రేరేపం బనిలేదు త్రిప్పు మరలం బ్రేరేచినన్ నిన్ను గం
భీరోగ్రాశనితుల్యముష్టిహతులన్ భేదించి నేఁ డంతకుం
జేరం బుత్తు మహత్తరద్వీపముతో సిద్ధంబు యుద్ధంబునన్. 1314

వ. అని పలికి. 1315

ఉ. మించినకొప్పుఁ జక్కనిడి మేలనఁ బచ్చనిచీర కాసె బం
ధించి లలాటకుంతలతతిన్ మరలించుచు సంగరక్రియా
చుంచుతఁ బేర్చి బాలకుఁడు చూచుజనంబులు దన్ను బొగడ్తే
యంచు నుతింప డగ్గఱియె హస్తిజితాగము గంధనాగమున్. 1316

క. అంజక బాలకుఁ డనియును, గొంజక దయ మాలి రాజకుంజర యంతం
గుంజరమును డీకొలిపెను, గుంజరపాలకుఁడు గోపకుంజరుఁ డొగిన్. 1317

వ. మఱియు నయ్యనేకపం బనేకపపాలకప్రేరితం బయి మహావాతసంఘాత సముద్ధూతం బగునిలయకాలకీలికేళిని బిట్టుమిట్టిపడి మృత్యుదేవతయొత్తునంగాలు పోలిక శమనునిగమనిక నెదిరి మదసలిలపరిమళలుబ్ధపరిభ్రమద్భ్రమరగాయక ఝంకృతు లహాంకృతి సంపాదింపం గులకుంభినీధరగుహాకుంభగుంభనంబుగా ఘీంకరించి రోషభీషణశేషభోగిభోగభయంకరం బగుకరంబున శౌరిం జీరి చీరికిం గొనక పట్టిన నట్టిట్టు గెంటి విధుంతుదవదనగహ్వారంబునలన విడివడి యు ఱుకుతరణికిరణి దర్పించి కుప్పించి పాదమధ్యంబునకు నసాధ్యుండై దూఁటి దాఁటి మాటుపడినం గ్రోధబంధురంబై సింధురంబు మహార్ణనమధ్యమంథాయ మానమంథరమహీధరంబుకైవడి జిఱుజిఱుం దిరిగి కానక భయానకంబై గాలి వెరవునం గని పొంగి చెంగటం బ్రళయదండిదండప్రశస్తం బగుహస్తంబు వంచి వంచించి చుట్టిపట్టి పడవ్రేయం గమకించినం జలింపక తెంపున హరి కరిపిఱింది కుఱికి మహారావవాలవల్లికాకర్షణోదీర్ణం డగుసుపర్ణు తెఱంగున నెగిరి శుం డాలంబువాలంబు లీలం గేల నొడిసిపట్టి జళిపించి పంచవింశతిబాణాసనప్రమాణ దూరంబు బీరంబునం ద్రిప్పి వైవ నవ్వారణంబు దుర్నివారణం బై రణంబున కోహాటింపక సవ్యాపసవ్యపరిక్రమణంబుల నవక్రం బై కవిసిన నపసవ్యసవ్యక్ర మంబులం దప్పించి రొప్పి కుప్పించి యెదురొక్కినఁ గర్కశుం డయి మేచకా చలతుంగశృంగనిభం బగుకుంభికుంభంబుచక్కటి వ్రక్క లై చెక్క లెగయ దురంతకల్పాంతజీమూతప్రభూతనిర్ఘాతనిష్ఠురం బగుముష్టి సారించి యూఁచి పొడిచినం దద్వికీర్ణపూర్ణరక్తసిక్తమౌక్తికంబులు వసుంధరకు సంధ్యారాగరక్త తారకాచ్ఛన్నంబగు మిన్ను చెన్నలవరింప నిలువరింపక మ్రొగ్గిమోఁకరిలి మ్రొ గ్గక దిగ్గన నగ్గజంబు లేచి చూచి త్రోచి నడచి సంహారసమయసముద్రసంఘాత సంభూతసముత్తుంగభంగసంఘటితం బగుకులాచలంబుక్రియఁ గ్రమ్మర నమ్మహా భుజునిభుజాదండంబులవలన ఘట్టితంబై కట్టలుక ముట్టి నెట్టుకొనుమున్మరంబు గం గొమ్ములం జిమ్మిన నమ్మేటి చేసూటి మెటసి హస్తాహస్తిసంగరంబునఁ గరం బొప్పి దప్పింబడక నొప్పించిన నకుంఠితకాలకంఠకఠోరభల్లభగ్నం బగుపురంబు పగిది జలధిం జటుఁ ఝుంఝూనిలవికలం బగుకలంబుకైవడి నమ్మదకలంబు బలంబు దక్కి చిక్కి స్రుక్కిపడి లోభికరంబునుంబోలె దానసలిలధారావిరహితం బై విరహితలంపునుం బోలె నిరంతరచిత్తజాతవిగ్రహం బై గ్రహణకాలంబునుం బోలెఁ బరాధీన ఖరకరం బై ఖరకరోదయంబునుం బోలె భిన్నపుష్కరం బై పుష్కరవైరివిలసనంబునుం బోలె నభాసితపద్మకంబై యున్నసమయంబున.

కా. కాలం ద్రొక్కి సలీలుఁ డై నగవుతోఁ గంఠీరవేంద్రాకృతిం
గేల భీషణకంఠముల్ వెజకి సంక్షీణంబుగా మొత్తి గో
పాలగ్రామణి వీరమాళియుణి యై ప్రాణంబులం బాపె నా

శైలేంద్రాభముఁ బ్రాణలోభము నుదంచత్సారగంధేభమున్. 1319

వ. మఱియు దంతిదంతతాడనంబుల దంతావళపాలకులం గాలుప్రోలి కనిపి తత్పి
దేశంబు వాసి. 1320

మ. కరిదంతంబులు మూఁపులందు మెఱయ ఘుర్ఘాంబున్వుల్ మోమునల
నెరయం గోపకు లంత నంత మలయ నిత్యాహవక్షేము లా
హరిరామల్ సనుదెంచి కాంచిరి మహాగ్రాడంబరాపూరితా
మరమర్త్యాదిజనాంతరంగము లసన్మల్లాహనీరంగమున్. 1321

సి. మహితరౌద్రంబున మల్లుర కళని యై నరుల కద్భుతముగ నాథుఁ డగుచు
శృంగారమునఁ బురస్త్రీలకుఁ గాముఁ డై నిజమృత్యు వై కంసునికి భయముగ
మూఢులు బీభత్సమును బొంద వికటుఁడై తండ్రికిదయరాఁగఁ దనయుఁడగుచు
ఖలులకు విరసంబుగా దండి యై గోపకులకు హాస్యంబుగాఁ గులజుఁ డగుచు

ఆ. బాంధవులకుఁ బ్రేమ భాసిల్ల వేలుపై, శాంత మొనర యోగిజనుల కెల్లఁ
బరమతత్త్వ మగుచు భాసిల్లె బలునితో, మాధవుండు రంగమధ్యమందు.

వ. అప్పుడు. 1323

క. చచ్చినకుంభీంద్రంబును, వచ్చినబలమాధవులను వరుసం గని తా
నొచ్చినచిత్తముతోడుతఁ, జెచ్చెరఁ గడు వెఱచె భోజసింహుం డధిపా. 1324

ఉ. ధీరుల వస్త్రమాల్యమణిదీప్తవిభూషణధారుల మహా
కారుల సర్వలోకశుభకారుల మానవమానినీమనో
హారుల రంగభూతలవిహారుల గోపకుమారుల మహా
వీరులఁ జూచి చూచి తనివిం దుడిముట్టక లోకు లందఱున్. 1325

ఉ. సన్నుతరామకృష్ణముఖచంద్రమయూఖసుధారసంబులం
గన్నులఁ ద్రావుచందమునఁ గాంచుచు జిహ్వల నంటి చూచులీ
లన్నుతి సేయుచుం గరములం బరిరంభము సేయుభంగి న
త్యున్నతిఁ జూపుచుం దగిలి యొండొరుతోడ రహస్యభాషలన్. 1326

క. వసుదేవునివాసంబున, వసుధ రక్షింప వీరు వైష్ణవతేజో
ల్లసనమునఁ బుట్టినా రఁట, పసిబిడ్డ లనంగఁ జనదు పరదేవతలన్. 1327

సి. చంపె రక్కసిఁ బట్టి చక్రవాకునిఁ గూల్చెఁ బడ ద్రొబ్బె ముద్దుల బకుని జీరె
నఘుదైత్యుఁబొరిగొనె నడరివత్సకుఁ ద్రుంచె గిరియొత్తిదేవేంద్రుఁ గ్రిందుపఱిచెఁ
గాళియు మర్దించె గహనానలముఁ ద్రావెఁ గేశి నంతకుపురిక్రేవ కనిచె
మయుపుత్రుఁ బరిమార్చె మఱియును దానవభటుల మర్దించి గోపకులఁ గాచె

తే. గోపకాంతలమనములగోర్కిఁదీర్చె, నీసరోరుహలోచనుం డీశుభాంగుఁ
డీమహామహుఁ డీనిగ్గజేంద్రనిభుఁడు, మనుజమాత్రుఁడె తలపోయ మాధవుండు.

శ్రీకృష్ణబలరాములు చాణూరముష్టికులను వధించుట

వ. అని పలుకుచుఁ బౌరజనులుసూచుచుండ రామకృష్ణులకుఁ జాణూరుం డిట్లనియె.

మ. వనమార్గంబున గోపబాలకులతో వత్సంబులఁ మేపుచుం
బెనఁగఁ మిక్కిలి నేర్చినా రనుచు నీపృథ్వీజనుల్ సెప్ప మా
మనుజేంద్రుం డిట మిమ్ముఁ జీరఁ బనిచెఁ మల్లాహవక్రీడకుం
జనదే కొంతపరాక్రమింప మనకుఁ సభ్యుల్ విలోకింపఁగన్. 1330

మ. జవసత్త్వంబులు మేలె సాము గలదే సత్రాణమే మేను భూ
ప్రవరుం బోనన మి మ్మనంగ వలెనే పాలీ లభీష్టంబు లే
పవిలో కాక కృతాంతదండకమవో ఫాలాక్షునేత్రాగ్నివో
నవనీతంబులముద్ద గాదు మెసఁగఁ నామష్టి గోపార్భకా. 1331

క. జనములు నేర్చినవిద్యలు, జననాథునికొఱకుఁ గాదె జననాథుఁడు నీ
జనములు మెచ్చుఁగఁ యుద్ధం,బున మనముం గొంత ప్రొద్దు వుత్తమె కృష్ణా.

వ. అనిన విని హరి యి ట్లనియె. 1333

ఉ. సాములు లేవు పిన్నలము సత్త్వము గల్గున రాదు మల్లసం
గ్రామవిశారదుల్ గులిశకర్కశదేహులు మీరు మీకడ
న్నేము చరించు టెట్లు ధరణీపతివేడ్కలు సేయువారమున్
గాము వినోదముల్ సలుపఁ గా దన వచ్చునె యొక్కమాటికిన్. 1334

క. నీతోడుత నేఁ బెనఁగెదఁ, బ్రీతిఁ ముష్టికునితోడఁ బెనఁగెడి బలుఁ డు
గ్రాతతమల్లాహవమున, భూతలనాథునికి మెచ్చుఁ బుట్టింతు సభన్. 1335

వ. అనిన విని చాణూరుం డి ట్లనియె. 1336

శా. నాతోఁ బోరఁగ నెంతవాఁడ వసిరో నాపాటియే నీవు పి
ఖ్యాతుండం గులజుండ సద్గుణుఁడ సత్కర్మస్వభావుండ నీ
కేతాదృగ్విభవంబు లెల్లఁ గలవే యీవీటఁ బోరాడుటల్
ప్రేతల్ సూడఁగఁ గుప్పిగంతు లిడుటే వీక్షింపు గోపార్భకా. 1337

శా. స్థాణుఁ మెచ్చుఁడు బ్రహ్మఁ గైకొనఁడు విష్వక్సేను సవ్వుఁ జగ
త్ప్రాణిఁ రమ్మనఁ డీడు గాఁడని మహాబాహాబలప్రౌఢి న
క్షీణుం డాజికి నెల్లి నేఁ డనఁడు వైచిత్రిఁ వినోదించున
చ్చాణూరుం డొకగోపబాలుపనికిఁ శక్తుండు గాకుండునే. 1338

క. ప్రల్లద మేటికి గోపక, బల్లిదుఁడను లోకమందు బ్రఖ్యాతుఁడ నా
చల్లడముక్రిందఁ దూఱిని, మల్లురు లేరెందు ధరణిమండలమందున్. 1339

సీ. చలమున ననుఁ డాసి జలరాశిఁ జొరరాదు నిగిడి గోత్రముదండ నిలువరాదు
కేడించి కుంభినిక్రిందికిఁ బోరాదు మనుజసింహుఁడ నని మలయ రాదు
చేరినఁ బడవైతుఁ జెయి సాఁపగా రాదు బెరసి నామముండటఁ బెరుఁగరాదు

భూనాథహింసకుఁ బోరాదు నను మీఱి శోధింతుఁ గానలఁ జొరఁగ రాదు

ఆ. ప్రబలమూర్తి ననుచు భాసిల్లఁగా రాదు, ధరఁ బ్రబుద్ధుఁడ నని తలఁపరాదు
కల్కితనము చూపి గర్వింపఁగా రాదు, తరము గాదు కృష్ణ తలఁగు తలఁగు. 1341

వ. అది గాక నీవు శ్రీహరి నంటేని.

సీ. మహిమతో నుండంగ మధురాపురము గాని పొలుపార వైకుంఠపురముగాదు
గర్వంబుతో నుండఁ గంసునిసభ గాని సంసారరహితులసభయుఁ గాదు
ప్రకటించి వినఁగ నాబాహునాదము గాని నారదువీణాస్వనంబు గాదు
చదురు లాడఁగ మల్లజనవిగ్రహము గాని రమతోడిప్రణయవిగ్రహము గాదు

తే. వెలసి తిరుగంగ వేదాంతవీథి గాదు, మొఱఁగి పో మునిమనములపూల గాదు
సాఁగి నడువంగ భక్తులజాడ గాదు, శౌరి నామ్రోల నీవెందుఁ జనియెదు దింక.

వ. అని పలికి.

సీ. రోషాగ్నిధూమప్రరోహంబుకైవడి శిరమున సన్నపుశిఖ వెలుంగ
నాశామదేభేంద్రహస్తసన్నిభము లై బాహుదండంబులు భయదములుగ
లయసమయాంతకోల్లసితదంష్ట్రలభంగిఁ జాఁగినకోఱమీసములు మెఱయ
నల్లనితెగ గలనడగొండచాడ్పున నాభీలనీలదేహంబు మెఱయఁ

ఆ. జరణహతుల ధరణి సంచలింపఁగ నభో,మండలంబు నిండ మల్ల సఱచి
శౌరిదెసకు నడచెఁ జారూరమల్లుండు, పౌరలోకహృదయభల్లుఁ డగుచు.

వ. ఇట్లగ్గలం బగునగ్గలిక డగ్గఱిన మల్లునిం గని మెల్లన మొల్లం బగుబీరంబు వెల్లిగొన వల్లవవల్లభుం డుల్లసిల్లి బాహూనాదంబున రోదోంతరాళంబు పూరించి మించి కవిసె ని ట్లిద్దఱు నుద్ధవిడి నున్నతవిషమంబు లగుశాణ లిడి కరికరియును హరి హరియును గిరి గిరియునుం దాఁకువీఁకం దలపడి యితరేతర హేతిహింసితంబు లగుదవానలంబుల తెఱంగునఁ బరస్పరదీర్ఘనిశ్శ్వాసఘట్టితంబు లగుమహాభ్రంబులవిభ్రమంబున ననోన్యతుంగతరంగతాడితంబు లగుకల్పాంతకాలసముద్రంబులరౌద్రంబున నొండొరుల ముష్టిఘట్టనంబుల ఘట్టితశరీరు లై దద్దరిలక డగ్గఱి గ్రద్దన నయ్యిద్దఱుం దిరుగునెడ హరి సొచ్చి వేర్చి యార్చి జెట్టిం బట్టి పడం దిగిచి పాదంబుల జాడించి సమున్లాసంబున నెసకంబునకు వచ్చిన మెచ్చి నొచ్చి యచ్చపలుండు మీఱి మోర సారించి తెరలక పౌరలం ద్రొబ్బిన నబ్బలానుజుం డుబ్బి గొబ్బున మేను వర్ష్మల్ల నర్ధాంగకంబున నుండి జానువుల నొత్తుచు నురవడిం గరవడంబున నున్న నాదుర్మదయుండును బాల మేలుమే లని లీలం గాలు సార నిచ్చి త్రోచినం జూచి యేచి ఖేచరులగ్గించి యుగ్గడింప నగ్గోపకుమారుండు పాటవంబునను రాటవంబునకుం జని వెన్నెక్కి నిక్కినకక్కంసభటుండు మదజలరేఖాబంధురం బగుగంధసింధురంబు చుందంబునఁ బదంబును బదంబునం గరంబును, గరంబునం గ్రహించి సహించి

వహించి నైపుణంబున లోపలం దిరిగి యట్టిట్టు దప్పించిన దిట్టతనంబునం దిటవు దప్పక యప్పద్మలోచనుండు కేడించి యేచి సమతలంబున వైచి ప్రచండం బగువాని పిచండంబు వాఁగించి కాలంగాలు గీలించి డొక్కరంబు గొనిననయ్య భ్యాసి సభ్యులు సన్నుతింపం గ్రమ్మఱించి జడ్డనం గా లడ్డగించి రక్షించు కొనిన నారక్షోవైరి వానికటిచేలంబు వట్టి యొత్తి యొత్తి నడుమురా గెయ్యడి సందువెట్టి నవ్వినవ్వి రోధి కాలు కాలిలో నిడి వేధించిన నిరోధించిన నిరోధంబుఁ బాసి తిరిగి వసుదేవుపట్టి పట్టిసంబు గొని దట్టించిన నుబ్బరికఁ జేసి చాణూరుండు హారికరంబు పట్టి హుమ్మని నెమ్మొగంబునం గాలిడి మీఁదైనం గేళిబాలకుండు కాలిం గాల నివారించి మీఁ దై నెగడి యుండసీక దుర్వారబలంబున విదలించి లేచి గృహీతపరిపంథిచరణుం డై విపక్షునివక్షంబు వజ్రివజ్రసన్నిభం బగు పిడికిటం బొడిచిన వాఁడు వాఁడిచెడక విజృంభించి యంభోరాశిమధ్యంబునం దిరుగుశైలంబుపోలిక నేల జిఱజిఱిం దిరిగి తన్నిన వెన్నుండు కుప్పించి యుప్పరం బెగసి మీఁద నుఱికిన నతండు కృష్ణపాదసంధిపరిష్వక్తపాదుం డై యెగసి రేచి సముద్ధతుం డయ్యె నయ్యెడ. 1345

క. బలభద్రుఁడు ముష్టికుఁడును, బలములు మెఱయంగఁజేసి బాహాబాహిం
బ్రళయాగ్నులక్రియఁ బోరిరి, వెలయఁగ బహువిధము లై నవిన్నాణములన్. 1347

వ. ఇవ్విధంబున. 1347

క. వల్లవులు పెనఁగి రున్నత, గల్లులతో భిన్న దిగిభకరవల్లులతో
మల్లులతో రిపుమానస, భల్లులతో భీతగోపవల్లులతోడన్. 1348

వ. ఆసమయంబునఁ బౌరకాంతలు మూఁకలు గట్టి వెచ్చ నూర్చుచు ముచ్చటలకుం జొచ్చి తమలో ని ట్లనిరి. 1349

ఉ. మంచికొమారులం గుసుమమంజుశరీరులఁ దెచ్చి చెల్లరే
యంచితవజ్రసారులు మహాద్రికఠోరులు నైనమల్లురం
గ్రించులఁ బెట్టి రాజు పెనఁగించుచుఁ జూచుచు నున్న వాఁడు మే
లించుక లేదు మాను మనఁ డిట్టిదురాత్ముని మున్ను వింటిమే. 1350

క. చూచెదరు గాని సభికులు, నీచిన్నికుమారకులకు నీమల్లురకున్
ఓచెల్ల యీడు గా దని, సూచింపరు పతికిఁ దమకు శోకము గాదే. 1351

సీ. వేణునాళముల మై వెలసిన మాధవుం డధరామృతము లిచ్చి యాదరించుఁ
బించదామముల మై పెరిఁగిన వెన్నుఁడు మస్తకంబునఁ దాల్చి మైత్రి నెఱపుఁ
బీతాంబరముల మై బెరసిన గోవిందుఁ డంసభాగమునఁ బాయక ధరించు
వైజయంతికలమై వాలినఁ గమలాక్షుఁ డతికుతూహలమున నటుతఁ దాల్చుఁ
తే. దనరుబృందావనంబునఁ దరులమైనఁ, గృష్ణుఁ డానందమునఁ జేరి క్రీడ సల్పు
నెట్టినోముల సయిరము న్నిట్టిదనము, లేల కామైతి మోయమ్మ యింక నెట్లు,

ఉ. పాపపుబ్రహ్మ గోపికలపల్లెలలోన సృజింప రాదె ము
న్నీ పురిలోపల మనల నేల సృజించె నటైన నిచ్చలుం
జేపడుఁ గాదె యీసుభగుఁ జెంచెడిభాగ్యను సంతతంబు నీ
గోపకుమారుఁ బొంద మును గోపకుమారిక లేమి నోఁచిరో. 1353

క. గోపాలకృష్ణుతోడను, గోపాలనవేళలందుఁ గూడి తిరుగునా
గోపాలు రెంతధన్యులో, గోపాలుర కైన నిట్టిగురురుచి గలదే. 1354

క. శ్రమజలకణసిక్తం బై, కమలద ళేక్షణునివదనకమలము మెఱసెఁ
హిమజలకణసిక్తం బై, కమనీయం బగుచు నున్నకమలముభంగిన్. 1355

ఆ. సభకుఁ బోవరాదు సభవారిదోవంబు, నెఱిఁగి యూర కున్న నెఱుఁగ కున్న
నెఱిఁగి యుండి యైన నిట్టట్టు వలికినఁ, బ్రాజ్ఞుఁ డైనఁ బొందుఁ బాపచయము.

వ. అని పెక్కండ్రు పెక్కువిధంబులం బలుకు చుండఁ దద్భావాయుద్ధంబున.

క. ధృతి సెడి లోఁబడె మల్లుం, డతులితభవజలధితరికి హితరిపుపురికిం
హితకరికిఁ ధృతగిరికిం, దతహారిరవభరితశిఖరిదరికిఁ హరికిన్. 1358

క. హరికిని లోఁబడి చెగడక, హరియురము మహోగ్రముష్టి సహితుఁడు పొడువఁ
హరి కుసుమమాలికాహత, కరిభంగిఁ బరాక్రమించెఁ గలహోద్ధతుఁ డై.

క. శౌరి నెఱిఁ జొచ్చి కరములు, క్రూరగతిఁ బట్టి త్రిప్పి కుంభిని వైచెఁ
శూరుం గలహగభీరుఁ, వీరుం జాణూరు ఘోరు వితతాకారున్. 1360

క. శోణితము నోర నొలుకఁగఁ, జాణూరుం డట్లు కృష్ణుసంభ్రామణసం
క్షీణుం డై శ్రోణిం బడి, ప్రాణంబులు విడిచెఁ గంసుప్రాణము గలఁగన్. 1361

క. బలభద్రుండును లోకులు, బలభద్రుం డనఁగఁ బెనఁగి పటుబాహుగతిఁ
బలభేది మెచ్చుఁ ద్రిప్పెను, బలవన్ముష్టికునిఁ గంసుబలములు బెగడన్. 1362

ఆ. త్రిప్పి నేల వైవ దిగ్గన రక్తంబు, వదనగహ్వారమున వఱిద వాఱి
ముష్టికుండు ఘోరముష్టి సత్త్వము సెడి, కూలె గాలిఁ దరువు గూలినట్లు.

వ. మఱియును. 1364

క. పాటవమునఁ బలుపిడికిట, మీటిం బడఁ బొడిచె బలుఁడు శోషితఘునబా
హూటోపన్యపతికీటుం, గూటుఁ వాచాటు నధికఘోరలలాటున్. 1365

వ. అంత నద్దనుజాంతకుండు చరణప్రహరణంబుల భిన్నమస్తకులం జేసి వానిచెలు
లం గూటతోసలశలుల నంతకాంతికంబున కనిచిన. 1366

క. వల్లవబాలకు లని మన, మల్లవరులు పెనఁగి నేఁడు మడిసిరి వీరల్
బల్లిదులు తలఁడు తలఁ డని, చెల్లాచెద రైరి పాఱి చిక్కినమల్లుర్. 1367

ఉ. మల్లురఁ జంపి గోపకసమాజములో మృగరాజురేఖ శో
భిల్లఁగఁ బాదపద్మములఁ బెల్లుగ నందెలు మ్రోయ వచ్చునా
వల్లవరాజనందనుల వారక చూచి మహీసురాదు ల

ల్లన సంస్తుతించిరి ప్రియంబుగఁ గంసుఁడు దక్క నందఱున్. 1368

శ్రీకృష్ణుఁడు కంసుని వధించుట

వ. అంత సభాజనంబులకలకలంబు నివారించి మంత్రులం జూచి కంసుం డిట్లనియె.

ఉ. వల్లవబాలురక్ నగరివాకిటికిక్ వెడలంగ ద్రోబ్బఁ డీ
గొల్లల ముట్టికోల్ గొనుఁడు కూరిరుని నందునిఁ గట్టుఁ డుగ్రకం
దెల్లము గాఁగ నేఁడు వసుదేవునిఁ జంపుఁడు తండ్రి గాఁడు వీఁ
డెల్లవిధంబులం బరుల కిష్టుఁడు కావకుఁ డుగ్రసేనునిన్. 1370

వ. అని పలుకుసమయంబున. 1371

శా. జంఘాలత్వముతో నగోపరిచరత్సారంగహింసేచ్ఛ ను
ల్లంఘింపక గమకించుసింహము క్రియ్ లఘీంచి పౌరప్రజా
సంఘాతంబులు తల్లడిల్ల హరి కంసప్రాణహింసారి యై
లంఘించెం దమగంబుమీఁదికి రణోల్లాసంబు భాసిల్లఁగన్. 1372

క. తమగమున కెగురుయదుస, త్తమగణ్యునిఁ జూచి ఖడ్గధరుఁడై యెదిరెం
దమగమివారలు వీరో, త్తమగణవిభుఁ డనఁగఁ గంసధరణీపతియున్. 1373

శా. పక్షీంద్రుం డురగంబుఁ బట్టువిధ మొప్పం గేశబంధంబు లో
కక్షోభంబుగఁ బట్టి మాళిమణు లాకల్పాంతవేళాపత
న్నక్షత్రంబులభంగి రాల రణసంరంభంబు డింపించెఁ రం
గక్షోణిం బడద్రోబ్బఁ గృష్ణుఁడు వెసం గంస్ నృపోత్తంసునిన్. 1374

శా. మంచాగ్రంబున నుండి రంగధరణీమధ్యంబునం గూలి యే
సంచారంబును లేక చిక్కి జను లాశ్చర్యంబునుం బొందఁగాఁ
బంచత్వంబును బొంది యున్న విమతుం బద్మాక్షుఁ డీడ్చెక్ వడిక్
బంచాస్యంబు గజంబు నీడ్చుపగిదిక్ బాహాబలోల్లాసి యై. 1375

క. రోషప్రమోదనిద్రా, భాషాశనపానగతులఁ బాయక చక్రిక్
దోషరతిఁ జూచి యైన వి, శేషరుచిం గంసుఁ డతనిఁ జెందె నరేంద్రా. 1376

వ. అసమయంబున. 1377

క. గోపాలుఁ డొక్కఁ డద్దిర, భూపాలకుఁ జంపె వీనిఁ బొదువుం డేత
ద్రూపాలస్యము లే లని, కోపాలఘురోషు లగుచు దరోద్ధతు లై. 1378

శా. న్యగ్రోధుండును గహ్వ్యాఁడుక్ మొదలుగా నానాయుధానీకసా
మగ్రిం గంసునిసోదరుల్ గవియుఁడుక్ మాద్యద్గజేంద్రాభుఁ డై
యుగ్రుం డై పరిఘాయుధోల్లసితుఁ డై యొండొండ చెండాడి కా
లాగ్రక్షోణికిఁ బుచ్చె రాముఁడు గరీయస్సేనముఁ డై వారలన్. 1379

వ. అయ్యవసరంబున. 1380

క. చేతులఁ దాళము లొత్తుచుఁ, జేతోమోదంబుతోడ సిగముడి వీడం

బాతర లాడుచు మింటను, గీతము నారదుఁడు వాడెఁ గృష్ణా యనుచున్.

క. వారిజభవపు త్రాదులు, భూరికుసుమవృష్టిఁ గురిసి పొగడిరి కృష్ణున్
భేరులు మ్రోసెను నిర్జర, నారులు దివి నాడి రధికనటనముల నృపా. 1382

వ. అంతం గంసాదులకాంతలు భర్తృమరణదుఃఖాక్రాంతలై కరంబుల శిరంబులు మోఁదుకొనుచు నశ్రుసలిలధారాపరిష్కృవదన లై సదనంబులు వెలువడి వచ్చి వీరశయ్యానిద్రితు లైనవిభులం గౌఁగిలించుకొని సుస్వరంబుల విలపించి రందుఁ గంసభార్య లి ట్లనిరి. 1383

సీ. గోపాలసింహంబు గోపించి వెల్వడి నిను గజేంద్రముభంగి నేఁడు గూల్చె
యాదవేంద్రానిల మాభీలజవమున నిను మహీజముమాడ్కి నేల ద్రాల్చె
వాసుదేవాంభోధివారి యుద్వేల మై నిను దీవికైనడి నేఁడు ముంచె
దేవకీసుతవజ్రి దేవత లలరంగ నినుఁ గొండక్రియ నేఁడు నిహతుఁ జేసె

తే. హా మనోనాథ హా వీర హా మహత్త
హా మహారాజ నీ విట్లు హతుఁడ వైన
మనుచు నున్నార మక్కట మమ్ముఁ బోలు
కఠినహృదయలు జగతిపైఁ గలరె యొందు. 1384

క. భూతముల కెగ్గు సేసిన, భూతంబులు నీకు నెగ్గు పుట్టించె వృథా
భూత మగుమనికి యొల్లను, భూతద్రోహికిని శుభము పొంద దధీశా. 1385

క. గోపాలకృష్ణుతోడను, భూపాలక మున్ను తొడరి పొలిసినవారిఁ
నీపాల బుధులు సెప్పరె, కోపాలస్యములు విడిచి కొలువం దగదే. 1386

వ. అని విలపించు చున్న రాజవల్లభల నూరార్చి జగద్వల్లభుం డైనహరి కంసాదులకుం బరలోకసంస్కారంబులు నేయం బనిచి దేవకీవసుదేవుల బంధనంబు విడిపించి బలభద్రసహితుం డై వారలకుం బ్రణామంబులు సేసిన. 1387

మ. కని లోకేశులు గాని వీరు కొడుకుల్ గా రంచుఁ జిత్తంబులఁ
జనయిత్రీజనకుల్ విచారపరు లై శంకింపఁ గృష్ణుండు చా
జనసమ్మోహినిఁ గైసమాయఁ దదభిజ్ఞానంబు వారించి యి
ట్లనియెఁ సాగ్రజుఁ డై మహావినతుఁ డై యానందసంధాయి యై. 1388

శ్రీకృష్ణుఁడు దేవకీవసుదేవులచెఱ మాన్పి యుగ్రసేనునికిఁ బట్టాభి షేకము గట్టుట

సీ. మమ్ముఁ గంటిరి గాని మాబాల్యపౌగండకైశోరవయసులఁ గదిసి మీర
లెత్తుచు దించుచు నెలమి మన్నించుచు నుండుసౌభాగ్యంబు నొంద లైతి
రాకాంక్ష గలిగియు నది దైవయోగంబు తల్లిదండ్రులయొద్దఁ దనయు లుండి
యేయుసరమున నెబ్బంగి లాలితు లగుచు వర్ధిల్లుదు రట్టిమహిమ

తే. మాకు నిన్నాళ్లు లే దయ్యె మఱియు వినుఁడు
నిఖిలపురుషార్థహేతు వై నెగడు చున్న

మేని కెవ్వార లాధ్యులు మీర కారె
యాబుణము దీర్ప నూఱేండ్లు కైనఁ జనదు. 1389

క. చెల్లుబడి గలిగి యెవ్వఁడు, తల్లికిఁ దండ్రికిని దేహధనముల వృత్తుల్
చెల్లింపఁ డట్టికష్టుఁడు, ప్రల్లదుఁ డామీఁద నాత్మ పలలాశి యగున్. 1390

క. జననీజనకుల వృద్ధులఁ, దనయుల గురువిప్రసాధుదారాదుల నే
జనుఁడు ఘనుఁ డయ్యఁ బ్రోవక, వనరును జీవన్మృతుండు వాఁడు ధరిత్రిన్.

వ. అదియునుం గాక. 1392

శా. కారాశాలల మానిమిత్తము మిముం గంసుండు గారింపఁగా
వారింపంగ సమర్థతల్ గలిగియున్ వారింపఁగా రాక ని
ష్కారుణ్యాత్ముల మైనకూరిరుల మహాకౌటిల్యసంచారులన్
సారాతిక్షుములార మమ్ముఁ గొఱఁతల్ సైరించి రక్షింపరే. 1393

వ. అని యిట్లు మాయామానుష్యం డైనహరి పలికినపలుకులకు మోహితు లై
వారల నంకపీఠంబుల నిడుకొని కౌఁగిలించుకొని వారివదనంబులు కన్నీటం దడు
పుచుఁ బ్రేమపాశబద్ధు లై దేవకీవసుదేవు లూర కుండి రంత వాసుదేవుండు
మాతామహుం డైనయుగ్రసేనుం జూచి. 1394

చ. అనఘ యయాతిశాపమున యాదవవీరులకున్ నరేశ్వరా
సనమున నుండ రాదు నృపసత్తమ రాజవు గమ్ము భూమి కే
నినుఁ గొలువంగ నిర్జరులు నీ కరిఁ బెట్టుదు రన్యరాజులం
బనిగొను చెంత రమ్ము జనపాలనశీలివి గమ్ము వేడ్కతోన్. 1395

వ. అని పలికి. 1396

క. మన్నించి రాజుఁజేసెను, వెన్నుఁడు సత్యావధాను విశ్రుతదానున్
సన్నుతమానున్ గదన, చ్ఛిన్నాహితసేను నుగ్రసేనున్ దీనున్. 1397

వ. తదనంతరంబ తొల్లి కంసభీతు లై విదేశంబులం గృశియించు చున్నయదువృష్ణి
భోజమధుదశార్హాకుకురాంధకప్రముఖు లగుసకలజ్ఞాతిసంబంధులను రావించి
చిత్తంబు లలర విత్తంబు లిచ్చి వారివారినివాసంబుల నుండ నియోగించె నివ్వి
ధంబున. 1398

క. మధుసూదనసత్కరుణా, మధురాలోకనవిముక్తమానసభయు లై
మధురవచనములఁ దారును, మథురానగరంబుప్రజలు మనిరి నరేంద్రా. 1399

వ. అంత నొక్కనాఁడు సంకర్షణసహితుం డై నందునిం జీరి గోవిందుం డి ట్లనియె.

శా. తండ్రిం జూడము తల్లిఁ జూడము యశోదాదేవియున్ నీవు మా
తండ్రిం దల్లియు నంచు నుండుదుము సద్ధర్మంబులం దొల్లి యే
తండ్రుల్ బిడ్డల నిట్లు వెంచిరి భవత్సౌజన్యభావంబులన్
దండ్రీ యింతటివార మైతిమి గదా తత్తద్వయోలీలలన్. 1401

ఉ. ఇక్కడ నున్న బాంధవుల కెల్లను సౌఖ్యము సేసి వత్తు మే
మక్కడికిన్ మదీయులకు నందఱకున్ వినిపింపు మయ్య నే
మెక్కడ నున్న మాకు మది నెన్నఁడుఁ బాయవు మీ వ్రజంబులో
మక్కువతోడ మీరు కృప మా కొనరించు క్రియావిశేషముల్. 1402

వ. అని పలికి వస్త్రభూషణాదు లొసంగి సాదరంబుగం గౌఁగిలించుకొని గోవిం
దుం డనిచిన నందుండు ప్రణయవిహ్వలుండై బాష్పజలపూరితలోచనుం
డగుచు వల్లవులుం దానును ప్రేపల్లెకుఁ జనియె నంత. 1403

క. గర్గాదిభూసురోత్తము, వర్గముచే నుపనయనము వసుదేవుఁడు స
త్కార్గంబునఁ జేయించెను, నిర్గర్వచరిత్రులకును నిజపుత్రులకున్. 1404

క. ద్విజరాజవంశవర్యులు, ద్విజరాజముఖాంబుజోపదిష్టవ్రతు లై
ద్విజరాజత్వము నొందిరి, ద్విజరాజాధికజనంబు దీవింపంగన్. 1405

వ. ఉపనయనానంతరంబున వసుదేవుండు బ్రాహ్మణులకు సదక్షిణంబులు గా ననేక
గోహిరణ్యాదిదానంబు లొసంగి తొల్లి రామకృష్ణులజన్మసమయంబులందు నిజ
మనోదత్త లైనగోవుల నుచ్చరించి యిచ్చి కామితార్థంబుల నర్థులకుం బెట్టి
నిట్లు బ్రహ్మచారు లై. 1406

శా. ఊర్వీ మానవు లెవ్వ రైన గురువాక్యోద్యుక్తు లై కాని త
త్పూర్వారంభము సేయఁ బోల దనుచున్ బోధించుచందంబునన్
సర్వజ్ఞత్వముతో జగద్గురువులై సంపూర్ణులై యుండియుం
గుర్వంగీకరణంబు సేయఁ జని రాగోవిందుఁడున్ రాముఁడున్. 1407

వ. చని మహావైభవరాశి యైనకాశిం జేరి తత్తీరంబున నవంతీపురనివాసియు సకల
విద్యావిలాసియునైనసాందీపని యనుబుధవర్యునిం గని యథోచితంబుగ దర్శించి
శుద్ధభావవర్తనంబుల భక్తి సేయు చుండ వానిలనల సంతుష్టుం డై. 1408

శా. వేదశ్రేణియు నంగకంబులు ధనుర్వేదంబుఁ దంత్రంబు మ
న్వాదివ్యాహృతధర్మశాస్త్రములు సద్యన్నాట్యయమున్ దర్కవి
ద్యాదక్షత్వము రాజనీతియును శుద్ధప్రక్రియం జెప్పె నా
భూదేవాగ్రణి రామకృష్ణులకు సంభూతప్రమోదంబునన్. 1409

క. అఱువదినాలుగువిద్యలు, నఱువదినాలుగుదినంబు లంతన వారల్
నెఱివాడు లైనకతమున, నెఱి నొక్కొకనాఁటివినికి నేర్చిరిలేశా. 1410

క. గురువులకు నెల్ల గురులై, గురులఘుభావములు లేక కొమరొందుజగ
ద్గురులు త్రిలోకహితార్థము, గురుశిష్యన్యాయలీలఁ గొలిచిరి వేడ్కన్.

వ. ఇట్లు కృతకృత్యు లైనశిష్యులం జూచి వారలమాహాత్మ్యంబునకు వెఱఁగుపడి
సభార్యుం డైనసాందీపని యి ట్లనియె. 1412

శా. అంభోరాశిఁ బ్రభాసతీర్థమున మున్నస్మత్తనూసంభవుం

డంభోగాహము సేయుచుఁ మునిఁగి లేఁ డయ్యెం గృపాంభోనిధుల్
శుంభద్వీర్యులు మీరు మీగురునికిం జోద్యంబుగా శిష్యతఁ
గాంభీర్యంబునఁ బుత్రదక్షిణ యిడం గర్తవ్య మూహింపరే. 1413

క. శిష్యులు బలాఢ్యు లైన వి, శేష్యస్థితి నొంది గురువు జీవించును ని
ర్దూష్యగుణబలగరిష్ములు, శిష్యుల లై గురునికోర్కి సేయం దగదే. 1414

వ. అనిన విని రామకృష్ణులు గుర్వర్థంబుగా దుర్వారరథారూఢు లై రయంబునం
జని రౌద్రంబున సముద్రంబుఁ జేరి యిట్లనిరి. 1415

క. సాగర సుబుద్ధితోడను, మాగురుపుత్రకునిఁ దెమ్ము మా వాడిన నీ
వాగడ మవుదువు దుస్సహ, వేగరణాభీలనిశితవిశిఖాగ్నులకున్. 1416

వ. అనిన వారలకు జలరాశి యిట్లనియె. 1417

ఉ. వంచన యింత లేదు యదువల్లభులార ప్రభాసతీర్థమం
దంచితమూర్తి విప్రసుతుఁ డార్యుఁడు తోయము లాడు చుండ ను
త్సంచలితోర్మియొక్కటి ప్రచండగతిం గొనిపోయెఁ బోవఁగాఁ
బంచజనుండు మ్రింగె నతిభాసురశీలుని విప్రబాలునిన్. 1418

వ. అని వానివసియించుచో నెఱింగించిన. 1419

శా. శంఖారావముతోడఁ బంచజనుఁడుఁ శంకించి చిత్తంబులో
సంఖిన్నుండుగ వార్ధిఁ జొచ్చి దహనజ్వాలాభ హేమోజ్జ్వల
త్సంఖాస్త్రంబునఁ గూల్చి వానిజఠరంబుఁ ప్రచ్చి గోవిందుఁ డ
ప్రేంఖచ్చిత్తుఁడు బాలుఁ గానక గురుప్రేమోదతోద్యోగుఁ డై. 1420

క. దానవుని దేహజం బగు, మానితశంఖంబు గొనుచు మసలక బలుఁడుం
దో నే తేరఁగ రథి యై, దానవరిపుఁ డరిగె దండధరపురికి నృపా. 1421

వ. చని సంయమనీనామనగరంబుఁ జేరి తద్ద్వారంబునఁ బ్రళయకాలమేఘగంభీర
నినదభీషణం బగుశంఖంబు పూరించిన విని వెఱఁగుపడి. 1422

శా. అస్తద్బాహుబలంబుఁ గైకొనక శంఖారావముఁ మానసా
పస్తారంబుగ నెవ్వఁ డొక్కొ నగరప్రాంతంబునం జేసె మ
ద్విస్తారావహరోషపావకునిచే విధ్వస్తుఁ డై వాఁడు దా
భస్తం బై చెడు నంచు నంతకుఁడు కోపప్రజ్వలన్మూర్తి యై. 1423

వ. వచ్చి రామకృష్ణులం గని వారు లీలామనుష్యు లయినవిష్ణుమూర్తు లని యెఱింగి
భక్తితోడ బూజ చేసి సర్వభూతమయుం డగుకృష్ణునకు నమస్కరించి యేమి
సేయుదు నాన తి మ్మనిన నమ్మహాత్ముం డి ట్లనియె. 1424

క. చెప్పెద మాగురునందనుఁ, దప్పు గలుగఁ జూచి నీవు దండనమునకుఁ
దెప్పించినాఁడ వాతని, నొప్పింపుము మాకు వలయు ను త్తమచరితా. 1425

క. అనిన విని వీఁడె వీనిం, గొనిపోం డని భక్తితోడ గురునందను ని

చ్చినఁ గృష్ణుఁడు వీడ్కొనియెను, ఘనదుర్జనదమను మహిషగమనుఁ శమునున్.

వ. ఇట్లు జము నడిగి తెచ్చి బామకృష్ణులు సాందీపనికిం బుత్రుని సమర్పించి యింక నేమి నేయ వలయు నానతిం డనిన నతం డిట్లనియె. 1427

క. గురునకుఁ గోరినదక్షిణఁ, గరుణఁ ము న్నెవ్వఁ డిచ్చె ఘనులార భవ
ద్గురునకుఁ గోరినదక్షిణఁ, దిరముగ నిచ్చితిరి మీరు దీపితయశు లై. 1428

క. కాలునివీటికిఁ జని మృత, బాలకుఁ దే నొరులవశ మె భవదీయకృపఁ
మేలు దొరకొనియె మాకు వి,శాల మగుం గాత మీయశము లోకములన్.

వ. మహాత్ములారా యేను గృతార్థుండ నైతి నని దీవించిన సాందీపని వీడ్కొని కృతకృత్యు లై రామకృష్ణులు రథారోహణంబు చేసి మథురకుం జనుదెంచి పాంచజన్యంబు పూరించినఁ గని నష్టధనంబులు గనినవారిభంగిం బ్రజలు ప్రమోదించి రంత నొక్కనాఁ డేకాంతంబున. 1430

శ్రీకృష్ణుండు గోపకాంతలచెంతకు నుద్ధవునిఁ బంపుట

శా. నాపైఁ జిత్తము లెప్పుడుఁ నిలుపుచుఁ నారాకఁ గాంక్షించుచుఁ
నాపే రాత్మల నావహించుచు వగఁ నానాప్రకారంబులఁ
గోపాలాంగన లెంతజాలిఁ బడిరో కోపించిరో దూఱిరో
వ్రేపల్లెఁ నిజధర్మగేహములలో విభ్రాంతచైతన్య లై. 1431

వ. అని చింతించి. 1432

క. సిద్ధవిచారు గభీరుఁ, వృద్ధవచోవర్ణనీయు వృష్ణిప్రవరుఁ
బుద్ధినిధి నమగురుసము, నుద్ధవునిం జూచి కృష్ణుఁ డొయ్యన పలికెన్. 1433

శా. రమ్మా యుద్ధవ గోపకామినులు నారాకల్ నిరీక్షించుచుఁ
సమ్మోహంబున నన్నియుఁ మఱచి యేచందంబునం గుందిరో
తమ్ముఁ నమ్మినవారి డిగ్గవిడువఁ ధర్మంబు గా దంద్రు వే
పొమ్మా ప్రాణము లేక్రియఁ నిలిపిరో ప్రోద్యద్వియోగాగ్నులన్. 1434

క. లౌకిక మొల్లక న న్నా,లోకించు ప్రపన్నులకును లోఁబడి కరుణా
లోకనములఁ బోషింతును, నా కాశ్రితరక్షణములు నైసర్గికముల్. 1435

క. సందేహము మానుం డర,విందాననలార మిమ్ము విడువను వత్తున్
బృందావనమున కని హరి, సందేశము వంపె ననుము సంకేతమునన్. 1436

వ. అని మందహాససుందరవదనారవిందుం డై కరంబు కరంబున నవలంబించి సరస వచనంబు లాడుచు వీడుకొలిపిన నుద్ధవుండును రథారూఢుం డై సూర్యాస్తమయసమయంబునకు నందవ్రజంబు సేరి వసంబులనుండి వచ్చుగోవులచరణరేణువులం బ్రచ్ఛన్నరథుం డై మెల్లి నందునందిరంబు ప్రవేశించిన. 1437

శా. ఆపుణ్యాత్మునిఁ గౌఁగిలించుకొని నందాభీరుఁ డానంది యై
మాపాలింటికిఁ గృష్ణుఁ డీతఁ డనుచున్ మన్నించి పూజించి వాం

ఛావూర్ణంబుగ మంజులాన్న మిడి మార్గాయాసముం బాపి స
ల్లాపోత్సాహముతోడ నిట్లనియె సంలక్షించి మోదంబునన్. 1438

క. నామిత్రుఁడు వసుదేవుఁడు, నేమంబున నున్నవాఁడె చెలువుగఁ బుత్రుల్
నేమంబున సేవింప మ,హామత్తుం డైనకంసుఁ డడఁగినపిదపన్. 1439

శా. అన్నా భద్ర మె తల్లిదండ్రుల మముఁ హర్షించి చింతించునే
తన్నుం బాసిన గోపగోపికల మిత్రవ్రాతముఁ గోగణం
బు న్నిత్యంబుఁ దలంచునే వననదీభూముల్ ప్రసంగించునే
వెన్నుం డెన్నఁడు వచ్చునయ్య యిటు మాప్రేపల్లెకు న్నుద్ధవా. 1440

క. అంకిలి కలుగక మా కక, లంకేందునిపగిది గాంతిలలితం బగుత
త్పంకజనయనునినెమ్మొగ, మింక విలోకింపఁ గలదె యీజన్మమునన్. 1441

క. అని హరి ము న్నొనరించిన, పను లెల్లను జెప్పి చెప్పి బాష్పాకులలో
చనుఁ డై డగ్గుత్తికతో, వినయంబున నుండె గోపవీరుం డంతన్. 1442

క. పెనిమిటి బిడ్డనిగుణములు, వినుతింప యశోద ప్రేమవిహ్వలమతి యై
చనుమొనలఁబాలు గురియఁగఁ, గనుఁగొనలనుజలము లొలుకఁగా బెగ్గలియెన్.

వ. ఇట్లు గోవిందసందర్శనాభావవిహ్వల లైనయశోదానందులకు నుద్ధవుం డి
ట్లనియె. 1444

క. జననీజనకుల మిమ్ముం, గనుఁగొన శీఘ్రింబె వచ్చుఁ గని భద్రంబుల్
వనజాతుం డొనరించును, మనమున వగవకుఁడు ధైర్యమండనులారా. 1445

మ. బలుఁడుం గృష్ణుఁడు మర్త్యలే వసుమతీభారంబు వారింప వా
రలరూపంబులఁ బుట్టినాఁడు హరి నిర్వాణప్రభుం డెవ్వఁ డు
జ్జ్వలుఁ డై ప్రాణవియోగకాలమునఁ దత్సర్వేశుఁ జింతించు వాఁ
డలఘుశ్రేయముఁ బొందు బ్రహ్మమయుఁ డై యర్కాభుఁ డై నిత్యుఁ డై. 1446

సీ. అట్టినారాయణుం డఖలాత్మభూతుండు కారణమానవాకారుఁ డైనఁ
జిత్తంబు లతనిపైఁ జేర్చి సేవించితి రతికృతార్థుల నైతి రనవరతము
శోభిల్లు నింధనజ్యోతిచందంబున నఖలభూతములందు నతఁ డతనికి
జననీజనకదారసఖిపుత్రబాంధవశత్రుప్రియాప్రియజనులు లేరు

ఆ. జన్మకర్మములును జన్మంబులును లేవు, శిష్టరక్షణంబు సేయుకొఱకు
గుణవిరహితుఁ డయ్య గుణి యయి సర్వర,క్షణవినాశకేళి సలుపు చుండు.

వ. అని మఱియుఁ బెక్కువిధంబుల హరిప్రభావంబు లుపన్యసించుచు నారేయి
గడపి మఱునాఁడు దధిమథనశబ్దంబు లాకర్ణించుచు లేచి కృతానుష్ఠానుం డై
యుద్ధవుం డొక్కరహస్యప్రదేశంబున నున్న సమయంబున. 1448

శా. రాజీవాక్షుఁడు సుందరాస్యుఁడు మహోరస్కుండు పీతాంబరుం
డాజానుస్థితబాహుఁ డంబురుహమాలాలంకృతుం డుల్లస

ద్రాజత్కుండలుఁ డొక్కవీరుఁ డిచటఁ రాజిల్లు చున్నాఁడు మా
రాజీవాక్షునిభంగి నంచుఁ గని రారాజాన్వయుల్ గోపికల్. 1449

వ. అని లజ్జాసహితహాసవిలోకనంబులు ముఖంబులకుం జెలు వొసంగ ని ట్లనిరి.

భ్రమరగీతము

చ. ఎఱుఁగుదు మేము నిన్ను వనజేక్షణమిత్రుఁడ వీవు కూరిమిం
మెఱయుచుఁ దల్లిదండ్రులకు మే లెఱిఁగింపఁ బ్రియుండు వంపఁగా
వఱలెడుభక్తి వచ్చితివి వారల నైన మనంబులోపలఁ
బఱవఁడు శౌరి మేలు మఱవమాన్యులు రాజున కెవ్వ రిచ్చటన్. 1451

క. మునివరు లైనను బంధుల, ఘనసఖ్యము విడువ లేరు గాక విడువరే
సనిమిత్తసఖ్య మూఁకటి, పని దీఱిన నళులు విరులఁ బాయునొ లేదో. 1452

చ. అని యిటు గోపికల్ పలుక నం దొకగోపిక కృష్ణపాదచిం
తనమునఁ జొక్కి చేరువను దైవవశంబునఁ గాంచె నుజ్జ్వల
త్తునిశితసద్వివేకముఁ బ్రసూనశరందమదాతిరేకమున్
ఘనమృదునాదసంచలితకామకలోకముఁ జంచరీకమున్. 1453

వ. కని హరి తన్నుం బ్రార్థింపఁ బుత్తెంచినదూత యని కల్పించుకొని యుద్ధవునికి
నన్యాపదేశం బై యెఱుకపడ నయ్యళికిం దొయ్యలి యి ట్లనియె. 1454

మ. భ్రమరా దుర్జనమిత్ర ముట్టకుము మాపాదాబ్జముల్ నాగర
ప్రమదాళీకుచకుంకుమాంకితలసత్ఫ్రాణేశదామప్రసూ
నమరందారుణితాననుండ వగుట నాథుండు మున్నించుఁ గా
క మము న్నేఁపుచుఁ బౌరకాంతలశుభాగారంబుల నిత్యమున్. 1455

మ. ఒకపువ్వందలితేనె ద్రావి మధుపా యుత్సాహి వై నీవు వే
ఱొకటిం బొందెడుభంగి మమ్మధరపీయూషంబునం దేల్చి మా
యకలంకోజ్జ్వలయౌవనంబు గొని యన్యాసక్తుఁ డయ్యె విభుం
డకటా యాతని కెట్లు దక్కి సిరి మిథ్యోక్తి నమ్మెం జుమీ. 1456

శా. భృంగా కృష్ణుఁడు మంచివాఁ డనుచు సంప్రీతిం బ్రశంసించె దీ
సంగీతంబున నేము సొక్కుదుమె తచ్చారిత్రముల్ వింతలే
యంగీకారము గావు మాకుఁ బురకాంతాగ్రప్రదేశంబుల
సంగీతం బొనరింపు వా రిడుదు రోజ న్నీకు నిష్టార్థముల్. 1457

మ. సమదాళీశ్వర చూడు ముజ్జ్వలితహాసభ్రూవిజృంభంబుల
రమణీయుం డగుశౌరిచేఁ గరఁగరే రామల్ త్రిలోకంబులం
బ్రమదారత్నము లక్ష్మి యాతనిపదాబ్జాతంబు సేవింప ని
క్కము నే మెవ్వర మాకృపాజలధికిం గారుణ్యముం జేయఁగన్. 1458

శా. రోలంబేశ్వర నీకు దాత్మ్యము మహారూఢంబు నీనేరుపుల్

చాలుఁ మచ్చరణాబ్జముల్ విడువు మస్మన్నాథపుత్రాదులఁ
లీలం బాసి పరంబు డించి తనకుఁ లీనత్వముం బొందుము
మ్మేలా పాసె విభుండు భార్మికులు ము న్నీచందముల్ మెత్తురే. 1459

శా. హాలిం జంపెను వేఁటకానిపగిదిఁ వంచించి వైత్యానుజఁ
లోలం బట్టి విరూపఁ జేసెను బతిఁ లోభంబుతోఁ గట్టి యీ
త్రైలోక్యంబు మొఱంగి పుచ్చుకొనియెఁ ధర్మజ్ఞుఁడే మాధవుం
డేలా షట్పద యొగ్గు మావలన నీ కెగ్గింపఁగా నేటికిన్. 1460

ఉ. పన్నగ మింటిపై కెగసి పాఱువిహంగము లైన వీనులం
ద న్నొకమాటు విన్న గృహదారసుతాదులఁ బాపి విత్తసం
పన్నత డించి సంసరణపద్ధతిఁ బాపెడువాఁడు నిత్యకాం
ఓ న్నెఱి నున్నమాబ్రదుకు సైఁచునె యేల మధువ్రతోత్తమా. 1461

మ. కమనీయం బగువేఁటకానిపలు కాకర్ణించి నిక్కంబుగాఁ
దమచిత్తంబులఁ జేర్చి చేరి హరిణుల్ తద్బాణనిర్భిన్న లై
యమితోగ్రవ్యథ నొందుభంగి హరిమాయాలాపముల్ నమ్మి దుగి
ఖములం జెందితి మంగజాస్త్రజనితోగ్రశ్రాంతి నిందిందిరా. 1462

ఉ. బంధుల బిడ్డలఁ మగల భ్రాతలఁ దల్లులఁ దండ్రులఁ మనో
జాంధతఁజేసి డించి శర ణందినమమ్ము వియోగదుర్దశా
సింధువులోనఁ ద్రోచి యిటు నేరక పోవుట పాడి గాదు పు
ష్పంధయ మీయధీశునకుఁ బాదములం బడి యొత్తి చెప్పవే. 1463

సీ. కాంచనరత్నసంఘటితసౌధంబులే మాకుటీరంబులు మాధవునకు
వివిధనరేంద్రసేవితరాజధానియే మాపల్లె యదువంశమండనునకు
సురభిపాదపలతాశోభితారామమే మాయరణ్యము సింహమధ్యమునకుఁ
గమనీయలఘుణగజతురంగంబులే మాధేనువులు కంసమర్దనునకు

తే. రూపవిభ్రమనైపుణరూఢ లైన
మగువలమె మేము మన్మథమన్మథునకు
నేల చింతించు మముఁ గృష్ణుఁ డేల తలఁచుఁ
బృథిని నధిపులు నూతనప్రియులు గారె. 1464

వ. అని మఱియు ని ట్లనేకవిధంబులఁ గృష్ణసందర్శనలాలస లయి పలుకు చున్నగోపి
కలవచనంబులు విని యుద్ధవుండు మధురాలాపంబుల నూరార్చు ని ట్లనియె.

మ. జపదానవ్రతహోమసంయమతపస్స్వాధ్యాయముఖ్యంబుల
నిపుణుల్ గోరియు నేవిభుఁ మనముల న్నిల్పంగలే రట్టిస
ద్విపులాకారునిపై మహామహిమపై విశ్వేశుపై మీ కజ
స్రపటుధ్యానము లిట్లు నిల్చునె భవచ్చారిత్రముల్ చిత్రముల్. 1466

క. నను మీకడకుం గృష్ణుఁడు, పని పంపెడువేళఁ బిలిచి పలికినపలుకుల్
వినుఁ డన్నియు వివరించెద, వనజేక్షణలార మీరు వగవకుఁ డింకన్. 1467

వ. అని హరివచనంబులు గా ని ట్లనియె. 1468

సీ. ఎల్లకార్యములకు నేను బ్రధానకారణము గావున మీకు రమణులార
కలుగదు మద్వియోగము చరాచరరూపములలో మహాభూతములు వసించు
కరణి నుండుదు సర్వగతుఁడ నై నే మనఁగ ప్రాణబుద్ధిగుణేంద్రియాశ్రయుండ
నాత్మయం దాత్మ చే నాత్మఁ బుట్టింతు రక్షింతును ద్రుంతు హృషీకభూత

తే. గుణగణాకార మాత్మకుఁ గొమరుమిగులు
నిబిడమాయానుభవమున నిత్యశుద్ధ
మాత్మ విజ్ఞానమయము నై యమరుగుణముఁ
బ్రకృతికార్యమనోవృత్తిఁ బట్టి పొందు. 1469

చ. కలఁ గని లేచి మున్ను గలఁ గన్నసకుస్తనిధంబుఁ గల్లగాఁ
దలఁచినభంగి మానసపదార్థముచే నిఖలేంద్రియార్థముల్
బలమునఁ గట్టి తజ్జుఁడు ప్రపంచము లే దనుఁ దన్మనంబుఁ దా
రలయక కట్టుడుఁ బుధుల కవ్వల నొండొకభేద మున్నదే. 1470

ఆ. సాంఖ్యయోగనిగమసత్యతపోదమ,ములు మనోనిరోధమును గడపల
గాఁగ నుండు జలధికడపలగాఁ గల, నదులభంగి నళిననయనలార. 1471

మ. చెలువల్ దవ్వుల నున్నవల్లభులపైఁ జిత్తంబులం గూర్తు రు
త్కలకం జేరువవారికంటె నదియుం గా కెప్పుడు న్నన్ను మీ
రలు చింతించుచు నుండఁగోరి యిటు దూరస్థత్వముం బొందితిం
దలఁకం బోలదు నన్నుఁ గూడెదరు నిత్యధ్యానపారీణ లై. 1472

వ. అని మీకుం జెప్పు మని కృష్ణుండు నెప్పె ననవుడు నుద్ధవునికిం గోపికలు సం
తసించి యి ట్లనిరి. 1473

ఉ. ఇమ్ముల నున్నవాఁడె హరి యిక్కడి కెన్నఁడు వచ్చు వచ్చి మా
యిమ్మలికంబు వాపునె ప్రియుం డిట వచ్చెద నన్న నైఁతిరే
యమ్మథురాపురీరమణు లడ్డము వత్తురు గాక చెల్లరే
మమ్ము విధాత నిర్దయుఁడు మన్మథవేదనపాలు నేసెనే. 1474

చ. మఱిచు నొకో మదిం దలఁచి మాధవుఁ డాయము నాతటంబునం
దఱిచుగ దివ్యసౌరభలతాగృహసీమల నేము డాఁగఁగా
మఱుఁగులనుండి నీడలకు మ మ్మెలయించి కలంచి దేహముల్
మఱిచిసఁ జేర్చి నూల్కొలిపి మన్మథలీలలఁ దేల్చుచందముల్. 1475

శా. సీతో నర్మగృహంబులం బలుకునే నే మెల్ల వంశోల్లస
ద్ధితభాగింతల మై కలిందతనయాతీరంబునం జేసిన

జేతోజాతసుఖంబులం దనిపి మాచిత్తస్థితుల్ చూడ లీ
లాతంత్రజ్ఞత దాఁగి మెల్లన ముదాలాపంబు లాలించుటల్. 1476

క. ముచ్చటవేళలఁ జెప్పనె, యచ్చుగ మును నేము నోమునప్పుడు జలముల్
సొచ్చినమాచేలంబులు, మ్రుచ్చిలి యిచ్చినవిధంబు మూలం బెల్లన్. 1477

శా. ఏకాంతంబున నీదుపై నొరగి తా నే మేని భాషించుచో
మాకాంతుండు వచించునే రవిసుతామధ్యప్రదేశంబునఁ
రాకాచంద్రమయూఖముల్ మెఱయఁగా రాసంబు మాతోడ నం
గీకారం బొనరించి బంధనియతిం గ్రీడించువిన్నాణముల్. 1478

సీ. తనుఁ బాసి యొక్కింతతడవైన నిటమీఁద నేలపై మేనులు నిలువ వనుము
నేలపై మేనులు నిలువక యటమున్న ధైర్యంబు లొక్కటఁ దలఁగు ననుము
ధైర్యంబు లొక్కటఁ దలఁగినపిమ్మటఁ జిత్తంబు లిక్కడఁ జిక్క వనుము
చిత్తంబు లిక్కడఁ జిక్కక వచ్చినఁ బ్రాణంబు లుండక పాయు ననుము

తే. ప్రాణములువోప మఱివచ్చి ప్రాణవిభుఁడు, ప్రాణిరక్షకుఁడగు తన్నుఁబ్రాణు లెల్లఁ
జేరి దూఱంగ మఱి యేమి సేయువాఁడు, వేగ విన్నప మొనరింపవే మహాత్మ.

క. తగులరె మగలను మగువలు, దగులదె తను మున్ను కమల దగవు విడిచియుం
దగిలినమగువల విడుచుట, దగుఁ దగ దని తగవు వలుకఁ దగుదువు హరికిన్. 1480

సీ. విభుఁడు మావ్రేపల్లెవీథుల నేతేరఁ జూతుమే యొకనాఁడు చూడ్కి లలరఁ
బ్రభుఁడు మాతో నర్మభాషలు భాషింప విందుమే యొకనాఁడు వీను లలరఁ
దనువులు పులకింప దయితుండు డాసినఁ గలుగునే యొకనాఁడు కౌఁగిలింపఁ
బ్రాణేశ మమ్మేల పాసితి వని దూఱ దొరకునే యొకనాఁడు తొట్రుపడఁగ

తే. వచ్చునేహరి మేమున్నవనముఁజూడఁ, దలఁచునేభర్త మాతోడితగులు తెఱఁగుఁ
దెచ్చునేవిధి మన్నాథుఁ దిట్టువడక, యెట్టుఁగఁబలుకు మహాత్మ నీకెట్టుఁగవచ్చు.

వ. అని దుఃఖార్ణవమగ్నం బైనగోకులంబు నుద్ధరింపుము రమానాథ యని గోపి
కలు వగచి తదనంతరంబ మఱియు నుద్ధవనిగదితం బయినకృష్ణసందేశంబునలన
విరహవేదనలు విడిచి యుద్ధవునిం బూజించి రిట్లు కృష్ణలీలావర్ణనలు సేయుచు
వ్రేపల్లె నుద్ధవుండు గొన్ని నెల లుండి నందాదుల వీడ్కొని మరలి రథా
రూఢుం డై చనిచని. 1482

క. సారమతిఁ బ్రణుతి సేయుచు, నారయ నుద్ధవుఁడు గాంచె సఘసంహారిన్
హరిన్ మధుగానగరవి, హరిన్ రిపుజనమదాపహారిన్ శౌరిన్. 1483

వ. కని యథోచితంబుగా సంభాషించుచుఁ దనచేత నందాదులు పుత్తెంచినకాని
కలు బలకృష్ణులకు నుగ్రసేనునికి వేఱువేఱ యిచ్చె నని చెప్పి శుకుండు పరీక్షి
న్నరేంద్రున కిట్లనియె. 1484

కృష్ణుం డుద్ధవునితోఁ జేరుకొని కుబ్జాగృహంబునకు నరుగుట

మ. తను మున్నంగజకేళిఁ గోరినలతాతన్వి రతిక్రీడలం

దనుపం గోరి జనార్దనుం డరిగె రత్నస్వర్ణమాల్యానులే
పనభూషాంబరధూపదీపపరిదీప్తం బై మనోజప్రదీ
పన మై యున్నతదీయగేహమునకుం బంచేషుపంచేషుఁ డై. 1485

వ. ఇట్లరిగి తద్దేహమధ్యంబున. 1486

ఆ. కామునశరమువోలెఁ గమలారికళవోలె, మెలఁగి యూడ నేర్పు మెఱపుఁబోలె
నిఖిలభువనమోహినీదేవతయుఁబోలెఁ, జెలువు మెఱసి యున్న చెలువఁ గనియె.

మ. హరి యే తెంచిన లేచి సంభ్రమముతో నాళీసమూహంబుచే
సిరియొప్పఁ విహితోపచారములు తాఁ జేయించి సౌవర్ణసుం
దరతల్పస్థితుఁ జేసి యుద్ధవుని నుద్యత్ప్రీతిఁ బూజించి భా
సురపీఠంబున నుండు మంచు మది నౌత్సుక్యంబు శోభిల్లఁగన్. 1488

క. ఆళీనివహానివేదిత, మాలామృగనాభిపంకమణిమయభూషా
చేలాలంకృత యగుచును, హేలావతి గోరె వనరుహేక్షణుఁ గవయన్. 1489

క. లీలావతీకృతోల్లస, దేలాకర్పూరమిళితహితమధురమహా
హాలారసపానమద, శ్రీలాలిత యగుచు నబల చేరెం గృష్ణున్. 1490

మ. సరసాలోకనవృష్టి పైఁ గురియుచుఁ సమ్యగ్వచోవైఖరిం
గరఁగంజేసి సువర్ణకంకణసమగ్రం బైనసైరంధ్రికేల్
కరపద్మంబునఁ బట్టి తల్పమున కాకర్షించి గంభీరతం
బరిరంభాదుల నాన పుచ్చి మరు సంభావించుచుఁ వేడుకన్ 1491

ఉ. జాతియుఁ గాలముం గళయు సత్త్వము దేశము భావచేష్టలుఁ
ధాతువుఁ బ్రాయముం గుణముఁ దద్దశయుఁ హృదయంబుఁ జూడ్కియుం
బ్రీతివిశేషముం దెలిసి పెక్కువిధంబులఁ దొయ్యలి మనో
జాతసుఖంబులం దనిపె శౌరి వధూహృదయాపహారి యై. 1492

క. కరపద్మంబుల మాధవుఁ, గరమొప్పం గౌఁగిలించి కామానలముం
గరభోరువు వర్జించెను, గర మరు దని తొడిశీతకరముఖు లలరన్. 1493

మ. సనకాదుల్ తలపోసి కాననివిభుఁ సర్వప్రభుఁ దుర్లభుఁ
మును దా నిచ్చినయంగరాగసుకృతామోదంబునం గూడియుఁ
ఘననిర్వాణవిభూతి యి మ్మనక యాకంజాక్షి యేఁ బాయఁ జా
ల ననుం గొన్నిదినంబు లంగభవలీలం దేల్పవే నావుడున్. 1494

ఆ. వనిత గోరుకొనినవర మిచ్చి శౌరి యా, యుద్ధవుండుఁ దాను నువిదయిల్లు
వెడలె నపుడు తియ్యవిలుకాఁడు సురభితోఁ,దీగయిల్లు వెడలు తెఱఁగు మెఱయ.

క. ఏ వేదంబులఁ గానని, దేవోత్తముఁ గాంచి ముక్తితెరు వడుగక రా
జీవేక్షణ రతి యడిగెను, భావింపఁ దదీయకర్మఫల మెట్టిదియో. 1496

క. కారుణ్యంబునఁ గృష్ణుఁడు, తారుణ్యము మెఱసి మదనతంత్రంబుల లీ

లారణ్యవీథిఁ దేర్చెను, సైరంధ్రిక విభవవిజితశక్రపురంధ్రిన్. 1497

వ. తదనంతరంబ కృష్ణుం డుద్ధవరామసహితుం డై హస్తినాపురంబునకు నకూ్రరు నిం బనుపం దలంచి తద్గృహంబునకుం జనిన నతండు వారలం గని లేచి రామ కృష్ణులకు నమస్కరించి యుద్ధవుం గౌగిలించుకొని వారి నందఱ యథావిధిం బూజించి హరిపాదంబులు దనతొడలమీఁద నిడుకొని యిట్లనియె. 1498

క. అనుచరులుఁ దానుఁ గంసుఁడు, సనియెఁ నీచేత జనునిసదసంబునకున్
ఘనులార మీబలంబున, నొనరఁగ యాదవులవంశ ముద్ధృతమయ్యెన్. 1499

వ. మహాత్ములారా మీరు విశ్వాదిపురుషులరు విశ్వకారణులరు విశ్వమయుల రగు మీకుం గార్యకారణంబులు లే వవధరింపుము పరమేశ్వరా నీవు రజోగుణం బున నఖిలంబు సృజియించి కారణరూపంబునఁ దదనుప్రవిష్టుండ వై శ్రుతదృ ష్టకార్యరూపప్రపంచాకారంబున దీపించుచుందువు కార్యరూపచరాచరదే హంబులు నై ప్రకాశించువందంబున నొక్కండవు కారణహితుండవు నాత్మ తంత్రుండవు నై యుండియు విశ్వాకారంబునఁ బెక్కగుదువు సృష్టిస్థితిలయం బులం జేయు చుండియు విజ్ఞానమూర్తి వగుటం బరిభ్రాంతుం డైనజీవునిభంగి గుణకర్మబద్ధుండవు కావు కావున సిద్ధంబు తన్మిత్తంబు బంధహేతువును సిదింపదు 1500

సీ. పరఁగ జీవునినైన బంధమోక్షము లంట వంటునే పరతత్త్వ మైననిన్ను
నంటునే యీశ దేహాద్యుపాధులు ననిర్వచనీయములు గాన వరుస నీకు
జన్మంబు జన్మసంశ్రయభేదమును లేవు కావున బంధమోక్షములు లేవు
గణుతింప ని న్నులూఖలబద్ధుఁ డనుటయు నహిముక్తుఁ డనుటయు నస్మదీయ

ఆ. బొలబుద్ధి గాదె పాషండముఖరమా,ర్గములచేత నీజగద్ధితార్థ
మైనవేదమార్గ మడఁగి పో వచ్చిన, నవతరించి నిలుపు దంబుజాక్ష. 1501

క. ఆనీవు ధరణిభారము, మానిచి రక్కసుల నెల్ల మర్దించుటకై
యానకదుందుభియింటను, మానుగ జన్మించితివి సమంచితకీర్తిన్. 1502

మ. త్రిజగత్పావనపాదతోయములచే దీపించి వేదాగమ
ద్విజముఖ్యాకృతి వైననీవు కరుణ విచ్చేయుటంజేసి మా
నిజగేహంబులు ధన్యతం దనరెఁ బో నిన్నార్తి లర్చింపఁగా
సజితత్వంబులు వారి కిత్తు వనుకంపాయత్తచిత్తుండ వై.

శా. పీపుణ్యాతిశయప్రభావముననో యీజన్మముం దిక్కడక
నీపాదంబులు గంటి నిన్నెఱిఁగితిఁనివుం గృపాళుండ వై
నాపై నర్మిలిఁ జేసి మాన్పఁ గదవే నానాధనాగారకాం
తాపుత్రాదులతోఁ డిబంధనము భక్తవ్రాతచింతామణీ. 1504

వ. అని పలికిన నగుచు నక్రూరునికి మాటలవలన సంసారబంధం బగుమోహంబుఁ
గీలుకొలుపుచు హరి యిట్లనియె 1505

కృష్ణుఁడక్రూరుని హస్తినాపురంబునకుఁ బంపుట

క. బంధుండవు సద్భక్తిత, సంధుండవు వావిఁ జూడ జనకుండవు కృపా
సింధుండ వెల్లగుణముల, నంధుండవు గావు ప్రోవ నర్హుఁడ వెందున్. 1506

చ. కొలుతురు మర్త్యలిష్టములు గోరి శిలామయదేవసంఘముల్
జలరుయతీర్థసంఘమును సంతతము న్నటు వారు గొల్వఁగా
వల దన రాదు గాక భగవత్పదభక్తుల కైనమిక్రియల్
సొలయక దేవతీర్థములు చూచినయంతనె కోరుకలిచ్చునే. 1507

వ. మహాత్మా పరమభాగవతుండ వైననీవు మా కభీష్టంబు లొనరింప నర్హుండవు
వినుము పాండురాజు పరలోకగతుం డైనఁ గుంతీసహితు లైనపాండవులు ధృత
రాష్ట్రశాసనంబునఁ గరిపురంబున నున్నవా రఁట నిజపుత్రమోహితుం డగు
ప్రవ్రయ్యంధనృపతి వారియందు సమత్వంబునం జరింపం డటుగావున. 1508

క. వారలు బంధులు గావున, వారలకును మే లొనర్చి వా రలవంగా
వారింప వలయు దుస్థితి, వారిజరిపువంశ పొమ్ము వారిం జూడన్. 1509

వ. అని పలికి సంకర్షణోద్ధవసహితుం డై హరి నిజగృహంబునకుం జనుటయు
నక్రూరుండు కౌరవరాజధాని యగుకరిపురి కరిగి యందు ధృతరాష్ట్రభీష్మ
విదురబాహ్లికభారద్వాజగౌతసుదురోధనకర్ణాశ్వత్థామాదులం గుంతీసహితు
లైనపాండవులం దక్కినబంధువులనుం గని యథోచితసత్కారంబుల నంది
తద్వర్తనంబు లెఱింగికొనుచుఁ గొన్నిదినంబు లుండ నొక్కనాఁడు విదురుండు
విన నేకతంబున నక్రూరునికిం గుంతి యిట్లనియె. 1510

శా. అన్నా తల్లులుఁ దండ్రులుఁ భగినులు న్నల్లుండ్రు మద్భ్రాతలున్
నిన్నుం బొమ్మనువేళ నే మనిరి మానెవ్వల్ విచారింతురే
యున్నారా సుఖయుక్తు లై మృగి వృకవ్యూహంబులో నున్నరే
ఖన్నే నిక్కడ నున్నదానఁ గుమనఃకౌరవ్యమధ్యంబునన్. 1511

మ. కఱిపించెఁ ఫణికోటిచే లతికలం గట్టించి గంగానదిన్
నెఱిఁ ద్రోపించె విషాన్వితాన్న మొసఁగెఁ నిద్రారతిం జేసి యే
మఱి యుండం బొడిపించె నాయుధములఁ బుత్రులం దేమియుం
గొఱగాఁ డీధృతరాష్ట్రసూనుఁడు మహాక్రూరుండు గార్యంబులన్. 1512

మ. బలుఁడుం గృష్ణుఁడు నెన్నఁ డైన దమలో భాషించి మేనత్తబి
డ్డలకుఁ మేలు దలంతురే వగపులఁ డయ్యంగఁ బా లై రయో
జలజాతాక్షుఁడు భక్తవత్సలుఁ డిలాచక్రంబు భాగించి యి
మ్ముల నిప్పించునె నాకుమాకులకుఁ ముఖ్యప్రకారంబునన్. 1513

వ. అని పలికి కృష్ణునిఁ జిత్తంబున నిల్పి నమస్కరించి సంకీర్తనంబు చేసి సర్వాత్మక సర్వపాలక పుండరీకాక్ష శరణాగత నైననన్ను రక్షింపు మని వగచు చున్న కుంతికి నక్రూరుండు విదురసమేతుం డై ప్రియవచనంబుల దుగిఖోపశమనంబు నేసి వీడ్కొని బంధుమిత్రమధ్యంబున సుఖోపవిష్టుం డై యున్న ధృతరాష్ట్రున కిట్లనియె. 1514

ఉ. నీయనుజుండు పాండుధరణీవిభుఁ డీల్గిన నీవు భూమి ధ
ర్మాయతబుద్ధి నేలుచుఁ బ్రజావళిఁ గాచుచు గౌరవంబుతోఁ
బాయక లోకులందు సమభావన చేసితివేనిఁ గీర్తియుఁ
శ్రేయము గల్గు వే ఱొకటి సేసిన దుర్గతి గల్గు భూవరా. 1515

సీ. అవనీశ పాండవులందు నీనందనులందు సమానుండ వగుట బుద్ధి
యెవ్వనితో యోగ మిం దెవ్వనికి నిత్య మంగనాగారపుత్రాదికముల
వలన నయ్యెడి దేమి వసుమతి నొకజంతు వుదయింప నొకజంతు వుక్కడంగు
నొకఁడు పుణ్యముఁ జెంద నొకఁడుపాపమునొందు మీనజీవనభూతమిళితజలము

ఆ. తత్తనూజు లెట్లు ద్రావుదు రట్లు మూఢాత్ముచిత్త మెల్ల నపహరింతు
రహితు లైనకొడుకు లటమీఁద మనియైనఁ, జచ్చియైనఁ దండ్రిజాడఁ జనరు.

క. కావున మూఢాత్ముఁడ వై, నీ వార్జించినధనంబు నీపుత్రులు దు
ర్భావులు పుచ్చుకొనంగా, భూవర నిందితుఁడ వగుదు భూనాకములన్. 1517

శా. నిందం బొందకు మయ్య యీతనువు దా నిద్రాకళాదృష్ట మౌ
సందోహంబువిధంబు నిల్వదు సుమీ జాత్యంధతం బొందియున్
మందప్రజ్ఞత లేల చేసెదవు సమ్యగ్జ్ఞానచక్షుండ వై
సందేహింపక యిమ్ము పాండవులకున్ సర్వంసహాభాగమున్. 1518

వ. అనిన ధృతరాష్ట్రుం డిట్లనియె. 1519

సీ. నీమాట మంచిది నిశ్చయ మగు నైన నస్థిరం బైన నాయంతరంగ
మందు నిల్వదు సుదామాచలస్ఫటికశిలాతలోద్యతతటిల్లతికభంగి
నమృతంబు నొందియు నానందితుఁడు గాని నరుమాడ్కి నేను నానంద మొంద
నీశ్వరాజ్ఞావిధ మెవ్వఁడు దప్పింపనోపు విజ్ఞానివై యుండి యైన

ఆ. విశ్వ మెల్లఁ జేసి విభజించి గుణముల, నెవ్వఁ డనుసరించె నెవ్వఁ డవని
భార మెల్లఁ బాయఁ బ్రభవించె దేనికి, కెవ్వఁ డాత్మతంత్రుఁ డీశ్వరుండు.

వ. అట్టికృష్ణునకు నమస్కరించెద నానందనందనునిదివ్యచిత్తంబునం గలతెఱం
గున బ్రదుకం గలవార మని వీడ్కొలిపిన నక్రూరుం డతనితలం పెఱింగి
యిట్లనియె నీతలంపుఁ గనుంగొంటి నీ కిష్టం బగునట్లు వర్తింపు మని పలికి
మరలి మథురకుం జనుదెంచి తదీయవృత్తాంతంబు రామకృష్ణుల కెఱిఁగించె
నంతఁ గంసభార్యలగు నస్తియుఁ బ్రాస్తియు విధవలై దుగిఖించుచుం దమతండ్రి

యైనజరాసంధుకడకుం జని. 1521

శా. వాండ్రు వీండ్రును రాజులే యనుచు గర్వప్రౌఢితో యాదవుల్
వేండ్రం బైనబలంబుతో మథురకున్ వే వచ్చి నిష్కారణం
బాండ్రు బిడ్డలు బంధులున్ వగవఁ గంసాదిక్షమానాథులం
దండ్రి చంపిరి కృష్ణుచేత నిటు వైధవ్యంబు వచ్చెం జుమీ. 1522

వ. అనిన విని ప్రళయకాలానలంబు తెఱంగున మండిపడి శోకరోషంబులు బంధు
రంబులుగా జరాసంధుం డిట్లనియె. 1523

శా. ఏమీ కృష్ణుఁడు కంసునిన్ రణములో హింసించె నోచెల్ల నా
సామర్థ్యంబు దలంపఁ డించుకయు మచ్చండప్రతాపానలో
ద్దామార్చుల్ వడి నేఁడు గాల్చు యదుసంతానాటవీవాటికన్
భూమిం గ్రుంగిన నింగిఁ బ్రాకిన మహాంభోరాశిలోఁ జొచ్చినన్ 1524

క. యాదవవిరహిత యగుఁ బో, మేదిని నాచేత నేఁడు మోదుమిగిలి సం
పాదితబలు లై హరిరు, ద్రాదులు నింద్రాదు లెవ్వ రడ్డం బైనన్. 1525

జరాసంధుఁడు మథురమీఁద దండెత్తి వచ్చి కృష్ణునితో యుద్ధముసేయుట

వ. అని పలికి సమరసన్నాహసంకులం బగుచిత్తంబునఁ గోపంబు దీపింప సంగరభేరి
వేయించి కదలి. 1526

క. దక్షుం డై యిరువదిమూఁ, డక్షౌహిణు లైనబలము లనుగతములుగా
నాక్షణమ జరాసంధుఁడు, ప్రక్షోభముతోడ మథురపైఁ జనియెన్ నృపా. 1527

క. గంధేభతురగరథభట, బంధురచరణోత్థితో గ్రపాంసుపటలయో
గాంధీభూతము లై దివి, మంథరగతి నడచె నపుడు మార్తాండహరుల్. 1528

వ. ఇట్లు చని నిరంతరకిసలయపత్రకోరకకుసుమఫలభారవినమితవృక్షవిలసితమహో
ద్యానంబును సుద్యానవనభాగవలమానజలోన్నయనదారుయంత్రలతానిబద్ధ
కలశవిముక్తసలిలధారాశీకర పరంపరాసంపాదిత వర్షాకాలంబును గాలకింకర
సదృశవీరభటరథతురగసామజానీకసంకులంబును గులాచారధర్మప్రవీరపౌరజన
భాసురంబును సురాభేద్యమానమహోన్నతాట్టాలకయంత్రభయంకర ప్రాకార
చక్రంబును జక్రసారసహంసాదికలకలారావకలితసరోవరంబును సరోవరసం
ఫుల్లహల్లకకమలపరిమళమిళితపవనవిరాజితంబును జితానేకమండలేశ్వరభూషణ
మణిగణరజోనివారితమదగజేంద్రదానజలప్రభూతపంకంబును బంకరహిత
యాదవేంద్రదత్తసువర్ణాచల కల్పతరు కామధేను సమ్మర్దితవిద్వజ్జననికేతనంబును
కేతనసన్నిబద్ధచామరమయూరచాపశింజినీనినదపరిపూరితాభ్రంబును నభ్రంలి
హమహాప్రాసాదసౌధగవాక్షరంధ్రనిర్గత ఘనసారధూపధూమపటలవిలోకనసం
జనిత జలధర భ్రాంతివిభ్రాంతశిఖండితాండవరుచిరంబును జిరతరానేకదేవాలయ
ఘోషుష్యమాణతూర్యనినద పరిభావిత పారావారకల్లోలఘోషంబును ఘోష

కామినీప్రాణవల్లభబాహుదండపరిరక్షితంబు నై పరులకు నలక్షితం బై నమథు
రానగరంబు సేరి వేలాలంఘనంబు సేసి వెల్లివిరిసినమహార్ణవంబు తెఱంగునఁ బట్ట
ణంబునకు ముట్టణంబు చేసి చుట్టును విడిసిన జరాసంధునివేలంబుఁ గనుంగొని
బలానుజుం డగుహరి దనమనంబున. 1529

శా. ఐదున్నాలుగునాఱు రెండునిరుమూఁడష్టౌ హిణుల్ సుట్టి సం
ఛాదించెం బుర మెల్ల మాగధునెడ సామంబు దానంబు సం
భేదంబుం బని లేదు దండవిధి శోభిల్లం బ్రయోగించి యా
భూదేవీవరభార మెల్ల నుడుపం బోలున్ జయోద్యాసి నై. 1530

క. ఏ సవతరించు టెల్లను, మానుగఁ జతురంతధరణిమండలభరమున్
మానుపుకొఱకుం గాదే, పూనెద నిడి మొదలు దగిలి భూభర ముడుపన్.

ఆ. మగధనాథుఁ బోర ముడియింపఁ బోలదు
ముడియ కున్న వీఁడు మరలి మరలి
బలముఁ గూర్చుకొనుచుఁ బటి తెంచుఁ బటి తేరఁ
ద్రుంప వచ్చు నేలదొసఁగు దొఱఁగ. 1532

వ. అని యిట్లు తలపోయు చున్నసమయంబున నభోభాగంబున నుండి మహాప్రభాస
మేతంబులును సపరిచ్ఛద సూతంబులును ననేకబాణబాణాసనచక్రాదివివిధా
యుధోపేతంబులు నైనరథంబులు రెండు మనోరథంబులు పల్లవింప దైవయో
గంబునఁ జేర వచ్చినం జూచి హరి సంకర్షణున కిట్లనియె. 1533

శా. కంటే రామ రథంబు లాయుధములుఁ గాఢప్రకాశంబు లై
మింటఁ వచ్చెను వీనిఁ గైకొని సురల్ మెచ్చఁ నృపశ్రేణులఁ
బంటింపం బని లేదు చంపును ధరాభారంబు వారింపు మా
వెంటఁ నీయవతారముఁ సఫల మా వేపేగ లె మ్మాజికిన్. 1534

వ. అని పలికి. 1535

క. ఖరు లై దృఢకవచధను, శ్శరు లై యధిగతరథానుచరు లై మదవ
త్కరు లై ఘనహరు లై బల, హరు లయ్యిడ నాజి కేఁగి రతిభీకరు లై. 1536

వ. ఇట్లు సమరసన్నాహంబునం బురంబు వెడలి. 1537

ఉ. అన్యులు దల్లడిల్ల దనుజాంతకుఁ డొత్తె గభీరఘోషకా
ర్శన్యమహాప్రభావవికటీకృతపద్మభవాండజంతుఁ డై
తన్యము ధన్యముఁ దివిజతాపసమాన్యముఁ బ్రీతభక్తరా
జన్యము భీతదుశ్చరితశాత్రవసైన్యముఁ బాంచజన్యమున్. 1538

క. సింధురభంజనపూరిత, బంధురతరశంఖనినదభారమున జరా
సంధునికిం గలసైన్యము, లంధము లై సంచలించె నాహవభూమిన్. 1539

వ. అయ్యవసరంబున మాగధుండు మాధవున కిట్లనియె. 1540

సీ. అదలించి రొప్పంగ నాలమందలు గావు గంధగజేంద్రసంఘములు గాని
పరికించి వినఁగ నంభారవంబులు గావు వాజీంద్ర హేషారవములు గాని
పదఘాతిఁ గూల్పంగఁ బ్రాఁతబం డ్లివి గావు నగసమానస్యందనములు గాని
ప్రియము లాడంగ నాభీరలోకము గాదు కాలాభవైరివర్గంబు గాని
తే. యార్వ వనవహ్నిగాదు బాణాగ్ని గాని
మురియ బృందావనము గాదు మొనలు గాని
యమున గాదు నటింప ఘోరాజి గాని
పోరు నీ కేల గోపాల పొమ్ము పొమ్ము. 1541

మ. తరుణిం జంపుటయో బకుం గెడపుటో ధాత్రీజముల్ గూల్చుటో
ఖరముం ద్రుంచుటయో ఫణిం బఱిపుటో గాల్ నిబంధించుటో
గిరి హస్తంబునఁ బాల్చుటో లయమహాగ్నిస్ఫారదుర్వారదు
ర్భరబాణాహతి నెట్లు నిల్చెదవు సప్రాణుండ వై గోపకా. 1542

1543

వ. అదియునుం గాక.

సీ. గోపికావల్లకీఘోషణంబులు గావు శింజినీరవములు చెవుదుపఱుచు
వల్లవీకరముక్తవారిధారలు గావు శరవృష్టిధారలు చక్కఁ జేయు
ఘోషాంగనాపాంగకుటిలాహతులు గావు నిశితాసినిహతులు నిగ్రహించు
నాభీరకామినీహస్తాబ్జములు గావు ముష్టిఘాతంబులు మురువు డించు
తే. నల్లవ్రేపల్లెగాదు ఘోరావనీశ, మకరసంఘాతసంపూర్ణమగధరాజు
వాహినీసాగరం బిది వనజనేత్ర, నెఱసి నిను దీవిగైవడినేఁడు ముంచు. 1544

1545

వ. అనిన శ్రీహరి యి ట్లనియె.

ఉ. పంతము లేల తొల్లి జనపాలురఁ బోరుల గెల్చినాఁడ వం
ద్రంతియ చాలదే బిరుదు లాడుట బంటుతనంబుత్రోవయే
యింతటఁ దీఱెనే మగధ యేటికిఁ బ్రేలెదు నీవ యేల క
ల్పాంతమహోగ్రపావకుని నైన హరింతు వరింతు సంపదన్. 1546

క. గోపాలుఁడ వని పలికితి, భూపాలక దీన నేమి పోరాడంగా
గోపాలమహీపాల, వ్యాపారాంతరము దెలియ వచ్చుం బిదపన్. 1547

1548

వ. అనిన రోషబంధురుం డై జరాసంధుం డి ట్లనియె.

ఉ. బాలుఁడ వీవు కృష్ణ బలభద్రునిఁ బంపు రణంబు సేయ గో
పాలకబాలుతోడ జనపాలశిఖామణి యైనమాగధుం
డాలము సేసె నంచు జను లాడెడిమాటకు సిగ్గు వుట్టెడిం
జాలుఁ దొలంగు దివ్యశరజాలుర మమ్ము జయింప వచ్చునే. 1549

1550

వ. అనిన నగధరుం డి ట్లనియె.

క. పొగడుకొనుదురే శూరులు, మగఁటిమిఁ జూపుదురు గాక మాగధ నీకున్

మగతనము గలిగెనేనిం, దగు మెఱయ వికత్థనములు దగ వీపోరన్. 1551

వ. అనిన రోషించి. 1552

చ. పవనుఁడు మేఘరేణువుల భానుక్రియానులఁ గప్పుకైవడిఁ
వివిధబలౌఘముం బనిచి వేగమ మాగధుఁ డావరించె భూ
మ్యవనచరిష్ణులం గువిమతావనినాథనిరాకరిష్ణులన్
దివిషదలంకరిష్ణుల నతిస్థిరజిష్ణుల రామకృష్ణులన్. 1553

మ. హయ హేషల్ గజబృంహితంబులు రథాంగారావముల్ శింజినీ
చయటంకారములున్ విదర్థితగదాచక్రాస్త్రనాదంబులున్
జయశబ్దంబులు భేరిభాంకృతులు నిస్సాణాదిఘోషంబులున్
భయదప్రక్రియ నొక్కవీఁక నెగసెన్ బ్రహ్మాండభేదంబుగన్. 1554

వ. మఱియు నయ్యెడ మాగధమాధవవాహినులు రెండు నొండొంటిం దాఁకి రౌ
ద్రంబున సంవర్తసమయసముద్రంబులభంగి నింగికిం బొంగి చెలంగి చలంబునం
దలపడి పోరునెడ మసరు కవిసి మహారణ్యంబులు వెలువడి మార్కొనుమద
గజంబులమాడ్కిని మహోత్కంఠంబు లగుకంఠీరవంబుల తెఱంగున దుర్ల
భంబు లగుశరభంబులచాడ్పునం బ్రచండంబు లగుగండభేరుండంబులగమనికం
దమతమ మొనలకుం దలకడచి వీరరసంబు వివిధరూపంబు లై నవిధంబునం బదు
గురు నూర్వురు వేవురు గమ్మై కులకుధరగుహాంతరాళంబులు నిండ సింహ
నాదంబు లొనర్చుచు నార్చుచు నట్టహాసంబులు నేయుచు నరివీరుల రోయుచుఁ
బటహకాహళభేరిశంఖశబ్దంబులకు నుబ్బుచు గర్వంబునం బ్రబ్బుచు గదల వ్రే
యుచుఁ గాండంబులనేయుచు ముద్గరంబుల నొత్తుచు ముసలంబుల మొత్తుచుఁ
గుంతంబుల గ్రుచ్చి రొత్తుచుఁ గరవాలంబులం ద్రెంచుచుఁ జక్రంబులం ద్రుం
చుచు శస్త్రంబులం దఱుఁగుచుఁ జిత్రంబుగఁ దిరుగుచుఁ బరిఘుంబులఁ ద్రిప్పికొ
ట్టుచుఁ బ్రాసంబులం బెట్టుచు శూలంబులఁ జిమ్ముచు సురియలఁ గ్రుమ్ముచు బహు
భంగులఁ బరాక్రమించువీరభటులును నిబిడనీరంధ్రనేమినిర్ఘోషంబుల నాకా
శంబు నిరవకాశంబుగ ననర్గళచక్రమార్గంబులం బడుపదాతులు చదియ నరదం
బులు దోలి వివిధాయుధప్రయోగంబులవైరులవ్రచ్చి చిందఱవందఱలాడు రథి
కులును రథికశరపరంపరలఁగంపింపక మహామేఘుమేఘుధారలకుఁ జలింపనిధరణీ
ధరంబులచాడ్పున రథంబులకుం గవిసి కల్పాంతకాలదండిదండప్రచండంబు లగు
శుండాదండంబులు సాఁచి వ్రూఁచి కడనొగ లొడిసి తిగిచి కుదిచి విఱిచి కూబ
రములు నుఱుములుగ జిఱిజిఱిం ద్రిప్పివైచియు భటులఁ జటులగతిం బంతుల క్రి
య నెగుర వైచి దంతంబుల గ్రుచ్చియు ఘోటకంబుల వ్రచ్చియు విచ్చలవిడిం
దిరుగుకరులును వజ్రివజ్రధారలకుం దప్పి కకుప్పులకు నెగయుతెక్కలు గల
గిరులసిరులం బక్కరలతోడ హేషారవభీషణంబు లై మనోజవంబు లగుతురం

గంబులం బఱపి తురంగపదపాంసుపటలప్రభూతబహుళాంధకారంబులు గరకలి
తకఠోరఖడ్గమరీచిజాలంబు నివారించుచు నానాప్రకారంబులం బ్రతిపూర్ణాహం
బులం జించి చెండాడురాహుత్తులు గలిగి సంగ్రామంబు భీమం బయ్యె నందు.

క. చెడురథములుఁదెగుహారులును, బడుకరులునుమడియుభటులుఁబఱచురుధిరమ్ము
మడియుతల లొఱిగుతనువులు, పొడియగుతోడవులునుమధురిపునిదెసఁగలిగెన్.

క. భీతం బై హతసుభట, వ్రాతం బై భగ్నతురగవారణరథసం
ఘాతం బై విజయశ్రీ, వీతం బై యదుబలంబు విఱిగె నరేంద్రా. 1557

శా. యోధాగ్రేసరుఁ డీహలాయుధుఁడు లోకోత్కృష్టబాహాబల
శ్రీధారేయుఁడు కృష్ణుఁ డిట్టిఘనులం జిత్రంబు నేఁ డిట్లు సం
రోధించెఁ బలముం దెరలెచ్చి మగధేంద్రుం డంచు నీక్షించుచున్
సోధాగ్రంబులఁ బౌరకాంతలు మహాసంతప్తలై రెంతయున్. 1558

వ. ఇట్లు దనమొనలు విఱిగి పాఱినం గనుంగొని సమరసంరంభంబున హరి విశ్వం
భరాభరణవేదండశుండాభంబు లగుబాహుదండంబులు వెంచి విజృంభించి
బ్రహ్మాండకుహరకుంభపరిస్ఫోటనం బగుపాంచజన్యనినదంబు నిబిడనిర్ఘాతశబ్దం
బుగా నుదంచితపించదామంబు సంక్రందనచాపంబుగాఁ బ్రశస్తహస్తలాఘవం
బున శరాకర్షణసంధానమోక్షణంబు లేర్పడక నిర్వక్రచక్రాకారంబుతోడ
మార్తాండమండలప్రభాప్రచండం బగుశార్ఙ్గకోదండంబులు క్రొమ్మెఱుంగుగా
దిగ్గజేంద్రకర్ణభీషణంబు లగుగుణఘోషణంబులు ఘుమఘుమారావదుస్స
హంబు లయినగర్జనంబులుగా రథతురంగమరింఖాసముద్ధూతపరాగపటల
పరంపరాసంపాదితపుంజీభూతం బగుపెంజీకటి యిరులు గా నసమసమరస
న్నాహచాతురీవిశేషంబులకుం జొక్కి నిక్కి కరంబు లెత్తి నర్తనంబులం బ్రవ
ర్తించునారదహస్తవిన్యాసంబులు లీలాతాండవమండితమహోత్కంఠంబు లగు
నీలకంఠంబులు గా సుందరస్యందన నేమినిర్ఘోషభీతు లయి కుంభికుంభం
బులపై వ్రాలువీరులు మత్తమయూరకేకారవచకితు లై యువతికుచకుంభ
ములమీఁద వ్రాలెడుకామికులు గా నానానరేంద్రరక్తపిపాసాపరవశంబు లై
వాచఱిచు చున్నభూతవ్రాతంబులు వర్షవ్షేతినిస్వనంబు లొసంగుచాతకం
బులుగా నభంగసంగరప్రేరకుండగుహాలాయుధుండు వృష్టికారణం బగుమంద
సమీరణంబుగా ననల్పకల్పాంతకాలనీలవలాహకంబుభాతిం బరఁగుమేనిచాయ
తోడం దోయజనాభుం డరాతిచతురంగదేహక్షేత్రంబులం బుంఖానుపుం
ఖంబులుగ నసంఖ్యాతబహువిధదివ్యబాణవర్షబులు గురియునెడ శస్త్రాస్త్ర
పరంపరాసంఘట్టనజనితంబు లగుమిడుఁగుఱులు వర్షాకాలవిశీతవిద్యోతమాన
ఖద్యోతంబులును విశిఖవికీర్ణవీరకోటీరఘటితపద్మరాగశకలంబు లింద్రగోపం
బులును మహితమార్గణవిదళితమత్తమాతంగకుంభమౌక్తికంబులు వడగండ్లను

జటులార్ధచంద్ర శరచ్ఛిన్న చరణంబు లయి కృష్ణ కృష్ణ నిలు నీలు మని పలుకుచుం గూలెడు మేనులు కృషీవలకదపరశుధారావిదళితమూలవిశాలసాలంబులును భాసురభల్లభగ్నంబు లయినవదనగహ్వారంబులవలన డుల్లెడుదంతపుంజంబులు మాలతీకుసుమమంజరులును నవ్యనారాచభిన్న దేహంబు లయి దిగ్గనఁ గ్రొగ్గండ్ల వలన వెడలుర క్తస్యందసందోహాంబులతో సంచరింపక ప్రాణంబులు విడుచు శుండాలంబులు సెలయేఱులతోడికొండలును గఠోరకాండఖండితంబు లయిన భుజాదండంబులతోడఁ గలసి పడినవజ్రమయకంఠికాభరణంబులు భోగిభోగ సమేతకేతకీసుమంబులును బ్రళయార్ణవకల్లోలశబ్దసన్నిభంబు లయినభేరీరవం బులు భీకరభేకనికరారవంబులును దారుణేషువిలూనవాహావారణ మనుజమస్తి మ్మకంబు రొంపియు నైసొంపుమెఱయ నాభీలకీలాలప్రవాహంబులు ప్రవహించె నందు భుజంబులు భుజంగంబులుగఁ గపాలంబులు కమఠంబులుగ శిరోజంబులు శైవాలంబులుగఁ గరంబులు మీనంబులుగ హయంబులు నక్రంబులుగ గజంబు లు దివ్యులుగ ధవళచ్ఛత్రంబులు నురువులుగఁ జామరంబులు గలహంసంబులుగ భూషణరత్న రేణురాసులు పులినంబులుగ నొప్పె నప్పుడు. 1559

లయవిభాతి. హసితహరినీలనిభవసనము విశాలకటి
నసమనయనాద్రిపరిలసిత మగుమేఘూ
ల్లసనము వహింపఁ గరకిసలయము హేమమణి
విసరవలయద్యుతులు దెసలతుదలందుం
బసలు గురియంగ సభసమున బలుండు దర
హసితము ముఖాబ్జమున నెసఁగ ఘనకాలా
యసమయమహోగ్రతరముసలము వడిఁ విసరి
కసిమసఁగి శత్రువుల నసువులకుఁ బాపెన్. 1560

లయవిభాతి. ప్రలయసమయాంతకుని చెలువునఁ గటాక్షముల
నలఘుచటులాగ్నికణములు సెదరఁ గోలా
హలముగ సువర్ణ మణివలయనిచయోజ్జ్వలిత
హలము వడిఁ జాఁచి శిరములు సురములు న్ని
ర్దలితములుగఁ శకలములుగ నొనరింపఁ గని
బెలుకుతఁ జరాసుతునిబలము రణవీథిం
జలితదనుజావలికి బలికి భయభీతసుర
ఫలికిఁ ద్రిజగచ్ఛలికి హలికిఁ దలడించెన్. 1561

శారోషోద్రేకకళాభయంకరమహారూపంబుతో నొక్కచే
నీషాదండము సాఁచి లాంగలము భూమీశోత్తమగ్రీవలఁ
భూషల్ రాలఁ దగిల్చి రాఁ దిగిచి సంపూర్ణోద్ధతిఁ రోఁకటఁ

వేషంబుల్ సెడ మొత్తె రాముఁడు రణోర్వి నెత్తురుల్ జొత్తిలన్. 1562

క. హలిహలహ్మాతకరికుంభ, స్థలముక్తాఫలము లోలిఁ దనరెఁ గృషికలాం
గలమార్గకీర్ణ బీజా, వలికై వడి నద్భ్రతాహవక్షేత్రమునన్. 1663

క. తతిమి హలి హాలము విసరుచు
నెఱిఁ గదిసిన బెగడి విమతనికరము లెడ లై
వెఱఁగుపడు నొదుఁగు నడఁగును
మఱుపడుఁ జెడు మడియుఁ బొరలు మరలుం దెరలున్. 1564

క. హరి తిగ్మగోశతంబుల, హరిదంతర మెల్లఁ గప్పునాకృతిఁ గడిమిన్
హరి తిగ్మగోశతంబుల, హరిదంతర మెల్లఁ గప్పె నతిభీకరుఁ డై. 1565

సీ. పదుగు రేగురు దీర్ఘ బాణముల్ గాఁడిన గుదులు గ్రుచ్చినభంగిఁ గూలువారుఁ
దలలు ద్రెవ్విన మున్ను దారు వీతీంచిన వారల నొప్పించి వ్రాలువారుఁ
బదములు దెగి పడ్డ బాహులఁ బోరి నిర్మూలితబాహు లై మ్రొగ్గువారు
క్షతముల రుధిరంబు జల్లింప నిర్ఝరయుతశైలములభంగి నుండువారు
ఆ. భ్రాతృపుత్రమిత్రబంధువుల్ వీఁగిన, నడ్డ మరుగుదెంచి యడఁగువారు
వాహనములు దెగిన వడి నన్యవాహనా, ధిష్ఠు లగుచు నెదిరి తెల్గువారు. 1567

వ. మఱియును.

శా. ఈకాయంబులఁ బాసినంతటనె మా కెగ్గేమి జేతృత్వముఁ
నీకుం జెల్లదు కృష్ణ నిర్జరుల మై ని న్నోర్తు మా మీఁదటఁ
వైకుంఠంబున నంచుఁ బల్కు క్రియ దుర్వారాస్త్రభిన్నాంగు లై
యాకంపింపక కొంద బాడుదురు గర్వాలాపముల్ కృష్ణునిన్. 1568

1569

వ. ఇవ్విధంబున.

క. జగతీశ యేమి సెప్పుదు, నగణితలయవార్ధిభయద మై మూఁగినయ
మ్మగధేశుబలము నెల్లను, దెగఁ జూచిరి హరియు హలియుఁ దీవ్రక్రీడన్.

క. భువనభవస్థితివిలయము, లవలీఁ జేయుహరికి నరినాశన మెం
తవిషయ మైన మనుజుఁ డై, భ మొందుటఁ జేసి పొగడఁబడియెం గృతులన్.

1572

వ. ఆసమయంబున.

శా. అంహఃకర్తలు దల్లడిల్ల భయదాహంకారుఁ డై సీరి దో
రంహం బొప్ప హలాహతిన్ రథధనూరథ్యంబులం గూల్చి త
త్సంహారస్పృహఁ జొచ్చి పట్టెను జరాసంధున్ మదాంధున్ మహా
సింహంబుం బ్రతిసింహముఖ్యము బలశ్రీ బట్టునే ర్చేర్పడన్. 1573

1574

వ. ఇట్లు పట్టుకొని.

ఉ. కుంఠితు లై పరుల్ బెగడ ఘోరబలుండు బలుండు వాని సో
ల్లుంఠము లాడుచున్ దిగిచి లోకభయంకర మైనముష్టిచేఁ

గంతగతాసుఁ జేసి తమకంబున మొత్తఁగ భూభరక్షమో
త్కంఠుఁడు చక్రిమాఁ దెఱఁగి కార్యము గ ల్గని మాన్పి యి ట్లనున్. 1575

శా. దుగ్ధంపం బనిలేదు పొమ్ము బలసందోహంబులం దెమ్ము చే
తగ్గఖేదం బెడలంగ రమ్ము రిపులం దండింపు కాదేని భూ
స్వర్గఖేలజ్జన మెల్ల మెచ్చ నృప నీశౌర్యోన్నతుల్ సూపి మే
దగ్గఖండంబులు భూతముల్ దినఁ దనుత్యాగంబు సేయం దగున్. 1576

వ. అని నగుచు విడిపించిన చిడిముడికి నగ్గలం బయినసిగ్గున మ్రగ్గి నెమ్మో
గంబు సూపక కోపకపటభావంబులు మనంబునం బెనంగొనఁ దపంబు చేసియైన
వీరలం జయించెద నని పలాయితు లైనరాజులం గూడికొనుచు జరాసంధుండు
దిరిగి చనియెఁ సురలు గుసుమవర్షంబులు గురియ హలియు హరియును మధురాన
గరజనవందిమాగధజేగీయమానుఁ లై వీణావేణుమృందగశంఖదుందుభినినదంబు
లాకర్ణించుచు మృగమదజలసిక్తవిమలవీథికాశతంబును వివిధచిత్రకేతనాద్య
లంకృతంబును సువర్ణమణిమయజయస్తంభనిబద్ధతోరణసంయుతంబును వేదనాద
నినాదితంబును సంతుష్టజనసంకులగోపురంబు నైనపురంబుఁ బ్రవేశించి రందు.

ఉ. వెల్లువ లైనవైరినృపవీరుల నెల్ల జయించి వీటికిఁ
బల్లిదు లైనకృష్ణబలభద్రులు వచ్చుచు నున్న వారు రం
దుల్లము లారఁ జూత మని యున్నతసౌధము లెక్కి వారిపైఁ
బల్లవపుష్పలాజములు పౌరపురంధ్రులు సల్లి రెల్లెడన్. 1578

వ. ఇట్లు పురంబు ప్రవేశించి యుద్ధప్రకారం బెల్ల నుగ్రసేనున కెఱిఁగించి కృష్ణుం
డిచ్ఛానిహారంబుల నుండె మఱియు నెక్కువమత్సరంబున నమ్మాగధుండు
మహీమండలంబునం గలదుష్టమహీపతులనెల్లం గూడికొని సప్తదశవారంబులు
సప్తదశాక్షౌహిణీబలసమేతుండై మధురానగరంబుపై విడిసి మాధవభుజాప్ర
కారరక్షితు లగుయాదవులతోడ నాలంబు చేసి నిర్మూలితబలుం డై పోయి
క్రమ్మఱి నష్టాదశయుద్ధంబునకు వచ్చునెడం గలహవిద్యావిశారదుం డగునార
దుండు కాలయవనుకడకుం జని యి ట్లనియె. 1579

మ. యవనా నీవు సమస్తభూపతులబాహాఖర్వగర్వోన్నతిం
బవనుం డభ్రములఁ హరించుపగిదిఁ భంజించియు న్నేల యా
దవులఁ గెల్వవు వారలఁ మఱిచియో దర్పంబు లే కుండియో
యవివేకస్థితి నొందియో వెఱిచియో హైన్యంబునుం జెందియో. 1580

క. యాదవులలోన నొక్కఁడు, మేదినిపై సత్త్వరేఖ మెఱసి జరాసం
ధాదులఁ దూలం దోలెను, దాదృశుఁ డిల లేఁడు వినవె తత్కర్మంబుల్. 1581

వ. అనిన విని కాలయవనుం డి ట్లనియె. 1582

శా. ఏమీ నారద నీవు చెప్పిననరుం డేరూపువాఁ డెంతవాఁ

డేమేరఁ విహరించు నెవ్వఁడు సఖుం డెం దుండు నేపాటిదో
స్వామర్థ్యంబునఁ గయ్యముల్ సలుపు నస్మద్బాహుశౌర్యంబుసం
గ్రామశ్రేణి భరించి నిల్వఁ గలఁడే గర్వాఢ్యుఁడే చెప్పుమా. 1583

వ. అనిన విని దేవముని యి ట్లనియె. 1584

సీ. నీలజీమూతసన్నిభశరీరమువాఁడు తామరసాభనేత్రములవాఁడు
పూర్ణేందుబింబంబుఁ బోలెడిమోమువాఁ డున్నతదీర్ఘ బాహువులవాఁడు
శ్రీవత్సలాంఛనాంచితమహోరమువాఁడు కౌస్తుభమణిపదకంబువాఁడు
శ్రీకరపీతకౌశేయచేలమువాఁడు మకరకుండలదీప్తి మలయువాఁడు

తే. రాజ యింతంతవాఁ డన రానివాఁడు, మెఱసి దిక్కుల నెల్లను మెఱయువాఁడు
దెలిసి యేవేళలం దైనఁ దిరుగువాఁడు, పట్టనేర్చినఁ గాని లోఁబడనివాఁడు.

వ. అని మఱియు నతనిలక్షణంబులు చెప్పిన విని సరకు సేయక. 1586

ఉ. యాదవుఁ డెంతవాఁడు ప్రళయాంతకుఁ డైన నెదిర్చెనేనియుం
గా దనఁ బోర మత్కులహాకర్కశబాహుధనుర్విముక్తనా
నాదృఢహేమపుంఖకఠినజ్వలదస్త్రపరంపరాసము
త్పాదితవహ్నికీలముల భస్మము సేసెదఁ దాపసోత్తమా. 1587

వ. అని పలికి కాలయవనుండు మూఁడుకోట్లమ్లేచ్ఛవీరులం గూడుకొని శీఘ్రగమ
నంబున దాడివెడలి మథురాపురంబుమీఁద విడిసినం జూచి బలభద్రసహితుం
డై కృష్ణుం డిట్లని వితర్కించె. 1688

సీ. యవనుండు పుర మెల్ల నావరించెను నేఁటియెల్లింటిలోపల నీనడుమను
మాగధుండును వచ్చి మనమీఁద విడియును యవనమాగధులు మహాప్రబలులు
పురి రెండువంకల బోరుదు రట్టిచో నోపినభంగి నొక్కొక్కచోట
మనము యుద్ధము సేయ మఱి యొక్కఁ డెడసొచ్చి బంధులనందఱఁ బట్టిచంపు

తే. నొండెఁ గొనిపోయి చెఱఁ బెట్టు నుగ్రకర్మ
డైనమాగధుఁ డది గాన నరివరులకు
విడియ బోరాడఁగా రానివిషమభూమి
నొక్కదుర్గంబు సేసి యం దునుప వలయు. 1589

వ. అని వితర్కించి సముద్ర నడిగి సముద్రమధ్యంబునఁ బండ్రెండు యోజనంబుల
నిడుపు నంతియవెడల్పుం గలదుర్గప్రదేశంబు సంపాదించి తన్మధ్యంబునం గృ
ష్ణుండు సర్వాశ్చర్యకరంబుగ నొక్కనగరంబు నిర్మింపు మని విశ్వకర్మం బంచిన

ఆ. వరుణుపురముకంటె వాసవుపురికంటె, ధనదువీటికంటె దండధరుని
నగరికంటె బ్రహ్మనగరంబుకంటెఁ బ్రశస్తము గాఁగ నొక్కపురముఁజేసె. 1592

వ. అందు

క. ఆకసము తోడిచూ లనఁ, బ్రాకారము పొడవు గలదు పాతాళమహా

లోకముకంచెను లోఁ తెం,తో కల దాపరిఖ యొయ్యుఁగ దొరక దొకరికిన్.

క. కోటయు మిన్నును దమలోఁ, బాటికి జగడింప నడ్డపడి నిల్చినవా
చాటులరుచిఁ దారకములు, కూటువ లై కోటతుదలఁ గొమరారుఁ బురిన్.

శా.సాధుద్వారకవాటకుడ్యవలభి స్తంభార్గళాగేహళీ
వీథీవేదిగవాక్షచత్వరసభావేశ్మప్రఘూణప్రపా
సౌధాట్టాలకసాలహర్మ్యవిశిఖాసోపానసంస్థానముల్
శ్రీధుర్యస్థితి నొప్పుఁ గాంచనమణిస్నిగ్ధంబు లై యప్పురిన్. 1595

క. కూడి గ్రహంబులు దిరుగఁగ, మేడలకుదినిలువులందు మెలఁగెడిబాలల్
క్రీడింపరు పురుషులతో, వ్రీడం దద్వేళలందు విను మావీటన్. 1596

ఉ. ఆయతవజ్రనీలమణిహాటకనిర్మితహర్మ్యసౌధవా
తాయనరంధ్రనిర్గతసితాభ్రమహాగరుధూపధూమముల్
తోయదపంక్తులో యనుచుఁ దుంగమహీరుహరమ్యశాఖలం
జేయుచు నుండుఁ దాండవనికేషము లప్పురిఁ గేకిసంఘముల్. 1597

ఆ. సరస నడచు చుండి సౌధాగ్ర హేమకుం, భములలోన నినుఁడు ప్రతిఫలింప
నేర్వరింప లేక నినులు పెక్కుఁ డ్రంచుఁ, బ్రజలు సూచి చోద్యపడుదు రందు.

ఉ. శ్రీరమణీయగంధములఁ జెన్ను వహించుఁ బురీనవనంబులం
గోరకజాలక స్తబకకుట్మలపుష్పమరందపూరవి
స్ఫారలతా ప్రకాండవిటపచ్ఛదపల్లవవల్లరీశిఫా
సారపరాగమూలఫలసంభృతవృక్షలతావిశేషముల్. 1599

క. శ్రీకరములు జనహృదయవ,శీకరములు మందపవనశీర్ణమహాంభ
శ్శీకరములు హంసవిహాం, గాకరములు నగరికువలయాబ్జాకరముల్. 1600

క. నవకుసుమామోదభరా, జననము రతిఖిన్న దేహజస్వేదాంభో
లవనము సమధిగతవనము, పవనము విహరించుఁ బౌరభవనములందున్. 1601

క. బ్రహ్మత్వము లఘు వగు నని, బ్రహ్మయు బిరుదులకు వచ్చి పట్టఁడు గాకా
బ్రహ్మాదికళలఁ దత్పురి, బ్రహ్మజనుల్ బ్రహ్మఁ జిక్కఁ బఱుపరె చర్చన్. 1602

క. నగరీభూసురకృతలస, దగణితమఖధూమపిహిత మై కాక మహా
గగనము నీలం బగునే, మిగులఁగ బెడఁ గగునె గ్రహసమృద్ధం బయ్యున్.

క. తిరుగరు పలు కర్థులకును, సురుఁగరు ధన మిత్తు రితరసుదతీమణులక్
మరుగరు రణమునఁ బిఱిఁదికి, నరుగరు రాజన్యతనయు లానగరమునన్. 1604

క. రత్నాకరమై జలనిధి, రత్నము లీ నేర డేటిరత్నాకరమో
రత్నములఁ గొనుదు రిత్తురు, రత్నాకరజయులు వైశ్యరత్నములు పురిన్. 1605

క. తుంగంబులు కరహతగిరి, శృంగంబులు దానజలవశీకృతభృంగీ
భృంగంబులు పటుశైలస,మాంగంబులు నగరిమత్తమాతంగంబుల్. 1606

క. ప్రియములు జితపవనమనో
రయములు కృతజయము లధికరమణీయగుణా
న్వయములు సవినయములు ని
ర్భయములు హతరిపుచయనులు పట్టణహాయముల్. 1607

క. పులులపగిదిఁ గంఠీరవ, ములక్రియ శరభములమాడ్కి ముదితమదేభం
బుల తెఱఁగున నానావిధ, కలహామహోద్భటులు భటులు గల రావీటన్. 1608

క. ఆవీట నుండువారికి, భావింపఁగ లేవు క్షుత్పిపాసాదులు త
ద్గోవిందకృపావశమున, దేవప్రతిమాను లగుచు దీపింతు రిలన్. 1609

సీ. ఆసక్తి కృష్ణముఖావలోకనమంద హరిపాదసేవనమంద చింత
వెఱపు నారాయణవిముఖకార్యములంద పారవశ్యము విష్ణుభక్తియంద
బాష్పనిర్గతి చక్రిపద్యసంస్తుతులంద పక్షపాతము శార్ఙ్గిభక్తులంద
లేమి గోవిందాన్యలీలాచరణమంద శ్రమము గోవిందపూజనములంద
తే. బంధ మచ్యుతేతరదుష్టపదములంద, జ్వరము మాధవవిరహితక్షణములంద
మచ్చరము లేశకైంకర్యమతములంద, నరవరోత్తమ వినుము తన్నాగరులకు. 1610

వ. మఱియు నప్సరవరంబున హరికిం బారిజాతమహీజంబును సుధర్మ యనియొడి
దేవసభయును దేవేంద్రుం డిచ్చె కర్ణికడేశంబుల నలుపు గలిగి మనోజవం
బులును శుక్లవర్ణంబులు నైనతురంగంబుల వరుణుం డొసంగె మత్స్యకూర్మ
పద్మమహాపద్మశంఖముకుందకచ్ఛపనీలంబు లనునెనిమిదినిధులఁ గుబేరుండు
సమర్పించె నిజాధికారసిద్ధికొఱకుఁ దక్కినలోకపాలకులును దొల్లి తమకు భగవ
త్కరుణాకటాక్షవీక్షణంబుల సంభవించినసర్వసంపదల మరల నతిభక్తితో
సమర్పించి రివ్విధంబున. 1611

క. దర్పించి చేసి పురము స,మర్పించెను విశ్వకర్మ మంగళగుణసం
తర్పితగవ్యారికిని గురు, దర్పితదుగిఖప్రవాహతరికిఁ హరికిన్. 1612

వ. ఇట్లు విశ్వకర్మనిర్మితం బైనద్వారకానగరంబునకు నిజయోగప్రభావంబున మధు
రాపురజనుల నందఱం జేర్చి బలభద్రున కెఱింగించి తదనుమతంబున నందన
వనంబు నిర్గమించుపూర్వదిగ్భాగంబు పెంపున మేరుగిరిగవ్యారంబు వెలువడుకంఠీ
రవంబు తెఱంగున హరిహయదిగంతరాళంబున నుదయించునంధకారపరిపంథికై
వడి మధురానగరంబు వెలువడి నిరాయుధుం డై యెదురువచ్చుచున్నహరిం గని.

శ్రీకృష్ణుఁడు నిరాయుధుం డై కాలయవనుఁడు వెంట నంటఁ బరుగెత్తుట

మ. కరిసంఘంబులు లేవు రావు తురగౌఘంబుల్ రథవ్రాతముల్
పరిసర్పింపవు రాసు శూరులు ధనుర్బాణాసిముఖ్యాయుధో
త్కరముం బట్టఁడు శక్రచాపయుతమేఘస్ఫూర్తితో మాలికా

ధరుఁ డొక్కం డడె నిర్గమించె నగరద్వారంబునం గంటిరే. 1614

శా. ఎన్నే నయ్యె దినంబు లీనగిరిపై నేతెంచి పోరాటకున్
ము న్వెవ్వండును రాఁడు వీఁ డొకఁడు నిర్ముక్తాయుధుం డేఁగుదెం
చె న్న న్నోర్వఁగనో ప్రియోక్తులకునో శ్రీఁ గోరియో చూడుఁ డం
చు న్నాత్మీయజనంబుతోడ యవనేశుం డిట్లు తర్కింపఁగన్. 1615

క. విభు లగు బ్రహ్మప్రముఖుల, కభిముఖుఁ డై నడవ కుండు నట్టిగుణాఢ్యుం
డిభరాజగమన మెప్పఁగ, నభిముఖుఁ డై నడచెఁ గాలయవనుఁ డధిప. 1616

వ. ఆసమయంబున నయ్యాదవేంద్రు నేర్పడం జూచి. 1617

మ. వనజాతాక్షుఁడు సింహవిభ్యుఁడు రమావక్షుండు శ్రీవత్సలాం
ఛనుఁ డంభోధరదేహుఁ డిందుముఖుఁ డంచద్దీర్ఘబాహుండు స
ద్వినమాలాంగదహారకంకణసమిద్యత్కుండలుం డీతఁ డా
ముని సూచించినవీరుఁ డౌ ననుచు నమ్మూఢుండు గాఢోద్ధతిన్. 1618

సీ. చటులవాలాభీలసైంహికేయునిభంగి లాలితేతరజటాలతిక దూలఁ
బ్రళయావసరబృహద్భానుహేతిద్యుతిఁ బరుషారుణశ్మశ్రుపటలి వ్రేలఁ
గాదంబినీచ్ఛన్న కాంచనగిరిభాతిఁ గవచసంవృతదీర్ఘకాయ మమర
వల్మీకసుప్తదుర్వారాహికైవడిఁ గోశంబులో వాలు కొమరు మిగుల
ఆ. నార్చి పేర్చి మించి యశ్వంబు గదలించి, కమలసంభవాదిఘనుల కైనఁ
బట్ట రానిప్రౌఢఁ బట్టెద ననె జగ, దవనుఁ బట్టఁ గదిసె యవనుఁ డధిప. 1619

క. ఇటు దన్నుఁ బట్ట వచ్చినఁ, బటుతరజనరేఖ మెఱసి పట్టువడక వి
క్తటము లదుర హరి వాఁడెం, జటులగతిఁ వాఁడుఁ దోడఁ జనుదేరంగన్.

వ. అప్పుడు కాలయవనుం డిట్లనియె. 1621

మ. యదువంశోత్తమ షోకు పోకు రణ మీ నర్హాంబు గంసాదులఁ
గదనక్షోణి జయించి తీ వని సమిత్కామంబునఁ వచ్చితిఁ
విదితఖ్యాతులు వీటిఁబోవ నరికిఁ వె న్నిచ్చి యిబ్భంగి నేఁ
గుదురే రాజులు రాజమాత్రుఁడవె వైగుణ్యంబు వచ్చుం జుమీ. 1622

మ. బలిమిఁ మాధవ నేఁడు నిన్ను భువనప్రఖ్యాతిగాఁ బట్టుదుఁ
జలముల్ సొచ్చిన భూమిక్రిందఁ జనినఁ శైలంబుపై నెక్కినఁ,
బలిదండఁ విలసించినఁ వికృతరూపంబుం బ్రవేశించినఁ
జలధిఁ దాఁటిన నగ్రజన్మహలికాఖ్యాటాకృతుల్ దాల్చినన్. 1623

వ. అదియునుం గాక. 1624

మ. శరముల్ దూఱువు మద్ధనుర్గుణలతాశబ్దంబు లేతేర వా
హరిరింఖోద్ధతధూళి గప్ప దకటా హాస్యుండ వై పాఱె దు
ర్వ్వరపై నేక్రియఁ బోరితో కదిసి ముఁ వాతాశితోఁ గేశితోఁ

గరితో మల్లురతో జరాతనయుతోఁ గంసావనీనాథుతోన్. 1625

వ. అని పలుకుచుఁ గాలయవనుండు వెంట నరుగుదేర సరకుసేయక మందహాసంబు ముఖారవిందంబులకు సౌందర్యంబు నొసంగ వేగిరపడకు రమ్ము ర మ్మనుచు హరియును. 1626

సీ. అదె యిదె లోఁబడె నని పట్టి వచ్చినఁ గుప్పించి లంఘించుఁ గొంతదడవు
పట్టి రా దీతని పరు వగ్గలం బని భావింపఁగా సమీపమున నిలుచు
నడరి పార్శ్వంబుల కడ్డంబు వచ్చినఁ గేడించి యిట్టట్టుఁ గికురు వెట్టు
వల్మీకతరుసరోవరము లడ్డం బైన సవ్యాపసవ్యసంచరతఁ జూపుఁ
తే. బల్లముల డాఁగు దిబ్బల బయలుపడును, నీడలకుఁ బోవు నిజముల నిగిడితాఁటు
నన్నుఁబట్టిననీవుమానవుఁడవనుచు, యవనుఁ డెగవంగ బహుజగదవనుఁ డపుడు. 1627

వ. మఱియును.

సీ. సకలభూతవ్రాతసంవాసుఁ డయ్యును వనములు నగములు వరుస దాఁటు
లోకోన్నతుండును లోకచక్షుఁడు నయ్య మాటిమాటికి నిక్కి మగిడిచూచుఁ
బక్షివిపక్షసంబంధశూన్యుం డయ్యుఁ దను విపక్షుఁడు వెంటఁ దగుల నిగుడు
విజయాపజయభావవిరహితుం డయ్యుఁ దా నపజయంబును జెందినట్ల తోఁచు
ఆ. నభయభయవిహీనుఁ డయ్య భీతునిమాడ్కిఁ, గానఁబడును సర్వకాలరూపుఁ
డయ్యుఁ గాలచకితుఁ డైనకైవడి వన,మాలి పఱచువెఱపు మాలి యధిప. 1630

వ. ఇవ్విధంబున.

క. దారితశాత్రవభవను న,పారమహావేగవిజితపవనుఁ యవనుఁ
దూరము గొని చని కృష్ణుఁడు, ఘోరంబగునొక్కశైలగుహ వడిఁ జొచ్చెన్. 1631

క. అదె లోఁబడె నిదె లోఁబడె, నదె యిదె పట్టెద నటంచు నాశాపశుఁ డై
యదుసింహునిపదపద్ధతి, వదలక గిరిగహ్వారంబు వాఁడుం జొచ్చెన్. 1632

వ. ఇట్లు సొచ్చి మూఢహృదయంబునుంబోలెఁ దమగిపూర్ణం బయినగుహాంత
రాళంబున దీర్ఘతల్పనిద్రితుం డై గుఱువెట్టు చున్నయొక్కమహాపురుషునిం
గని శ్రీహరిగాఁ దలంచి. 1633

ఉ. ఆలము సేయ లేక పురుషాధమ దుర్లభకంటకద్రుమా
భీలమహాశిలాసహితభీకరకుంజరఖడ్గసింహశా
ర్దూలతరక్షుసంకలితదుర్గపథంబునఁ బాఱుతెంచి యీ
శైలగుహన్ సనిద్రక్రియఁ జూఁగి నటించినఁ బోవ నిత్తునే. 1634

క. ఎక్కడ నెవ్వారలకును, జిక్కవనుచు నారదుండు సెప్పెను నాకుం
జిక్కితి వెక్కడఁ బోయెదు, నిక్కముగా నిద్రవుత్తు ని న్నీక్షింపన్. 1635

ఆ. అనుచు యవనుఁ డట్టహాసంబు గావించి, చటులకఠినకులిశసదృశ మైన
పాద మెత్తి తన్నెఁ బాఱి తద్దేహంబు, నగగుహాం బ్రతిస్వనంబు నిగుడ. 1636

ఉ. తన్నిన లేచి నీల్గి కనుఁదమ్ములు మెల్లన విచ్చి లోపలఁ
సన్నపుఁగిన్క వర్ధిల దిశల్ గని దృష్టిసమిద్ధవిగ్రహో
త్పన్నమహాగ్నికీలముల భస్మము సేసె నతండు సాయక
చ్ఛిన్నవిరోధికంధరను శ్రీభవనున్ యవనున్ లఘుక్రియన్. 1637

వ. ఇ ట్లేకక్షణమాత్రంబున యవనుండు నీ ఱయ్యె ననిన విని రా జి ట్లనియె.1638

ముచుకుందునిపూర్వకథాభివర్ణనము

ఆ. ఎవ్వఁ డాతఁ డతని కెవ్వండు దండ్రి భూ, రాత్రిగుహకు నేటి కతఁడు వచ్చి
నిద్రవోయె యవను నిటు గాల్ప నెట్లోపెఁ, దెలియఁబలుకు నాకు ధీవరేణ్య.

వ. అనినం బరీక్షీన్నరేంద్రునకు నతికుతూహలంబుతో శుకయోగివర్యుం డి ట్లనియె
నిక్ష్వాకుకులసంభవుండు మాంధాతకొడుకు ముచుకుందుం డనురాజు రాక్షస
భీతు లైనవేల్పులం బెద్దకాలంబు సంరక్షించిన మెచ్చి వా రమరలోకరక్షకుం
డైనయారాజుకుమారునికడఁ జేరి యి ట్లనిరి. 1640

మ. జగతి నిర్గతకంటకం బయినరాజ్యంబుఁ విసర్జించి భూ
రగణాగ్రేసర పెద్దకాలము మముఁ రక్షించి తీలోన నీ
మగువల్ మిత్రులు బంధులుఁ సుతులు సంబంధుల్ భువిఁ లేరు కా
లగతిం జెందిరి కాల మెవ్వరికి దుర్లంఘ్యంబె దా నారయన్. 1641

క. కాలము ప్రబలులకును బలి, కాలాత్ముం డీశ్వరుం డగణ్యుఁడు జనులం
గాలవశులఁ గాఁ జేయును, గాలము గడవంగ లేరు ఘను లెవ్వారున్. 1642

క. వర మిచ్చెద మర్థింపుము, ధరణీశ్వర మోక్షపదవి దక్కను మే మె
వ్వారమును విభులము గా మీ,శ్వరుఁ డగుహరి దక్క మోక్షసంగతిఁ జేయన్.

వ. అని పలికిన దేవలకు నమస్కరించి ముచుకుందుండు నిద్రం గోరి దేవదత్తనిద్రా
వశుం డై పర్వతగుహాంతరాళంబున శయనించి యుండె యవనుండు నీతైన
పిమ్మట హరిం ముచుకుందుని ముందఱ నిల్చిన. 1644

సీ. వనరుహాలోచను వైజయంతీదామశోభితు రాకేందుసుందరాస్యు
మకరకుండలకాంతిమహితగండస్థలుఁ గౌస్తుభాలంకృతు ఘనశరీరు
శ్రీనత్సలాంఛనాంచితవక్షు మృగరాజమధ్యుఁ జతుర్బాహు మందహాసుఁ
గాంచనసన్నిభకౌశేయవాసు గాంభీర్యసౌందర్యశోభితుఁ బ్రసన్ను

ఆ. నమ్మహాత్ముఁ జూచి యాశ్చర్యమును బొంది, తన్నోజ్జ దీప్తి దనకుఁ జూడ
నలవి గాక చకితుఁ డై యెట్టకేలకుఁ, బలికెఁ బ్రీతి నవనిపాలకుండు. 1645

మ. శశివో యింద్రుఁడవో విభావసుఁడవో చండప్రభారాశివో
శశిచూడామణివో పితామహుఁడవో చక్రాంకహస్తుండవో
దిశలుఁ భూమియు మిన్ను నిండె నిదె నీతేజంబుఁ జూడంగ దు
ర్వ్యశ మై యెయ్యెడ వేల వచ్చి తిచటఁ బ్రవర్తించె దేకా వై.

క. ఈయడవి విషమకంటక, భూయిష్ఠము ఘోరసత్త్వపుంజాలభ్యం
బో యయ్య యెట్లు వచ్చితి, నీయడుగులు కమలపత్రనిభములు సూడన్. 1647

వ. మహాత్మా యేను నీశుశ్రూషణంబు సేయం గోరెద నీజన్మగోత్రంబు లే నె
ఱుంగ నర్హుండ నేని నెఱింగింపుము నే నిక్ష్వాకువంశసంభవుండ మాంధాతృ
నందనుండ ముచుకుందుం డనువాఁడ దేవహితార్థంబు చిరకాలజాగరశ్రాం
తుండ నయి నిద్ర నొంది యింద్రియసంచారంబులు మఱచి. 1648

శా. ఏ నిద్రించుచు నుండ నొక్కమనుజుం డేతెంచి దుష్కర్ముఁ డై
తా నీపై చెడె నాత్మకిల్బిషమునఁ దరోవ్యగ్రుఁ డై యంతటఁ
శ్రీనాథాకృతి వైననిన్నుఁ గని వీక్షింప న్నశక్తుండ నై
దీనత్వంబును జెంపితిఁ ననుఁ గృపాదృష్టిఁ విలోకింపవే 1649

వ. అనిన విని మేఘగంభీరభాషణంబుల హరి యి ట్లనియె. 1650

సీ. భూరజంబుల నైన భూనాథ యెన్నంగఁ జనుఁ గాని నాగుణజన్మకర్మ
నామంబు లెల్ల నెన్నంగ నెవ్వరుఁ జాల రది యేల నాకును నలవి గాదు
నేలకు వ్రేఁ గైననిఖలరాక్షసులను నిర్జించి ధర్మంబు నిలువఁ బెట్ట
బ్రహ్మచే మున్ను నేఁ బ్రార్థింపఁ బడి వసుదేవునింటను వాసుదేవుఁ డనఁగఁ
ఆ. గరుణ నివతరించి కంసాఖ్యతో నున్న, కాలనేమిఁ జంపి ఖలుల మఱియుఁ
ద్రుంచు చున్న వాఁడఁ దొడరి నీచూడ్కి నీ,వైన వాఁడు కాలయవనుఁ డవఘు.

వ. వినుము తొల్లియు నీవు నన్ను సేవించినకతంబున ని న్ననుగ్రహింప నీశ్వరులగు
హరు నేతెంచితి నభీష్టంబు లయినవరంబు లడుగు మిచ్చెద మద్భక్తు లగు
జనులు గ్రమ్మఱి శోకంబున కర్హులు గా రనిన హరికి ముచుకుందుండు నమస్క
రించి నారాయణదేవుం డగుట యెఱింగి యిట్లనియె "నివిదవమహాయుగంబు
నందు నారాయణుం డవతరించు నని మున్ను గర్గుండు చెప్పుటఁ దలంచి. 1652

ముచుకుందుఁడు శ్రీకృష్ణుని స్తోత్రము చేయుట

క. నీమాయఁ జిక్కి పురుష, స్త్రీమూర్తికజనము నిన్ను సేవింపదు వి
త్తామయగృహగత మై సుఖ, తామస మై కామవంచితం బయి యీళా. 1653

ఉ. పూని యనేకజన్మములఁ బొంది తుషిం దనపుణ్యకర్మసం
తానముపేర్మిఁ గర్మవసుధాస్థలిఁ బుట్టి ప్రపూర్ణదేహుఁ డై
మానవుఁ డై గృహేచ్ఛఁ బడు మందుఁ డజంబు తృణాభిలాషి యై
కానక పోయి నూతఁ బడుకైవడి నీపదభక్తిహీనుఁ డై. 1654

క. తరుణీపుత్రధనాదుల, మరగి మహారాజ్యవిభవమదమత్తుఁడ నై
నరతనులుబ్ధుఁడ నగునా, కరయఁగ బహుకాల మీళ యూఱడివోయెన్.

క. ఘటకుడ్యసన్నిభం బగు, చటులకళేబరముఁ జొచ్చి జనపతి నంచుం
బటుపతురంగంబులతో, నిటు నటుఁ దిరుగుదును నిన్ను నెఱుఁగక యీళా.

ఆ. వివిధకామభోగవిషయలాలసు మత్తు, నప్రమత్తవృత్తి నంతకుండ
వైననీవు వేళ యరసి త్రుంతువు సర్వ, మొదిఁగి మూషికంబు నొడియునట్లు.

క. నరవరసంజ్ఞిత మై రథ, కరిసేవిత మైనయొడలు కాలగతిఁ భీ
కరమృగభక్షిత మై దు, స్తరవిట్కృమిభస్మసంజ్ఞితం బగు నీశా. 1658

ఆ. సకలదిశలు గెలిచి సములు వర్ణింపంగఁ, జారుపీఠ మెక్కి సార్వభౌముఁ
డైన సతులగృహములందుఁ గ్రీడాభోగ, వృత్తి నుండునిన్ను వెదకలేఁడు.

ఆ. మానసంబుఁ గట్టి మహితభోగంబులు, మాని యింద్రియములమదము లడఁచి
తపము సేసి యింద్రతయ కోరుఁగాని నీ, యమృతపదము గోరఁ డజ్ఞుఁ డీశ.

సీ. సంసారియై యున్న జనునకు నీశ్వర నీకృప యెప్పుడు నెఱయఁ గల్గు
నప్పుడు బంధంబు లన్నియుఁ దెగిపోవు బంధమోక్షుం డైనఁ బ్రాప్త మగును
సత్సంగమంబు సత్సంగమంబున నీదుభక్తి సిద్ధించు నీభక్తివలన
సన్ముక్తి యగు నాకు సత్సంగమముకంటె మును రాజ్యబంధనిర్మూలనంబు

తే. గలిగినది దేవనీయనుగ్రహము గాదె
కృష్ణ నీసేవ గాని దక్కినవి వలదు
ముక్తిసంధాయి వగునిన్ను ముట్టగొలిచి
యాత్మబంధంబు గోరునే యార్యుఁ డెందు. 1661

వ. కావునరజస్తమస్సత్త్వగుణంబుల యనుబంధరంబు లగునైశ్వర్యశత్రుమరణభర్మాది విశేషంబులు విడిచి యీశ్వరుండును విజ్ఞానఘనుండును నిరంజనుండును నిర్గుణుండును నద్వయుండును నైనపరమపురుషుని నిన్నాశ్రయించెద జిరకాలంబు గర్మఫలంబులచేత నార్తుండ నై క్రమ్మఱిం దదాసనల సంతప్తుండ నై తృష్ణం బాయక శత్రువు లైనయింద్రియంబు లాటంటిని గెలువ లేనినాకు శాంతి యొక్కడిది విపన్నుండ నైననన్ను నిర్భయుం జేసి రక్షింపు మనిన ముచుకుందునికి హరి యిట్లనియె. 1662

ఉ. మంచిది నీదుబుద్ధి నృపమండన నీవు పరార్థ మెట్లు వ
ర్తించిన నైనఁ గోరికల దిక్కునఁ జిక్కవు మేలు నిర్మలో
దంచితవృత్తి నక్ గొలుచుధన్యుల బుద్ధులు నిట్లు నీకు ని
శ్చంచలభక్తి గల్గెడిని సర్వము నేలుము మాన నేటికిన్. 1663

వ. నరేంద్రా నీవు తొల్లి క్షత్రధర్మంబున నిలిచి మృగయావినోదంబుల జంతువుల వధియించినాఁడవు తపంబునఁ దత్కర్మవిముక్తుండ వై తర్వాతిజన్మంబున సర్వభూతసఖత్వంబు గలిగి బ్రాహ్మణశ్రేష్ఠుండ వై నన్నుం జేరెద వని వీడ్కొలిపిన హరికిఁ బ్రదక్షిణంబు వచ్చి నమస్కరించి గుహ వెడలి సూక్ష్మప్రమాణదేహంబులతో నున్నమనుష్యపశువృక్షలతాదులం గని కలియుగంబు ప్రాప్తం బగు నని తలంచి యుత్తరాభిముఖుం డై తపోనిష్ఠుం డగుచు సంశయంబులు విడిచి

సంగంబులు పరిహరించి విష్ణునియందుఁ జిత్తంబుఁ జేర్చి గంధమాదనంబు ప్రవే
శించి మఱియు నరనారాయణనివాసం బైనబదరికాశ్రమంబు చేరి శాంతుం
డై హరి నారాధించు చుండె నిట్లు ముచుకుందుని వీడ్కొని. 1664

శా. అచ్ఛిద్రప్రకటప్రతాపరవిచే నాశాంతరాళంబులం
బ్రచ్ఛాదించుచుఁ గ్రమ్మఱ మథురకుం బద్మాక్షుఁ డేతెంచి వీ
డాచ్ఛాదించి మహానిరోధముగఁ జక్రాకారమై యున్న యా
మ్లేచ్ఛవ్రాతము నెల్లఁ ద్రుంచె రణభూమిం బెంపు సొం పారఁగన్. 1665

జరాసంధుండు ప్రవర్షణగిరిని దహించుట

వ. ఇట్లు మ్లేచ్ఛులం బొరిగొని మఱియు నమ్మథురానగరంబునం గలధనంబు ద్వార
కానగరంబునకుం బంచిన మనుష్యులు గొనిపోవునెడ. 1666

సీ. ఘోటకసంఘాతఖురసమున్నిర్గతధూళి జీమూతసందోహముగను
మహనీయమదకలమాతంగకటదానధారలు కీలాలధారలుగను
నిరుపమస్యందననేమినిర్ఘోషంబు దారుణగర్జితధ్వానముగను
నిశితశస్త్రాస్త్రమానితదీర్ఘరోచులు లలితసౌదామినీలతికలుగను
తే. శత్రురాజప్రతాపాగ్ని శాంతముగను
సృష్టికాలము వచ్చునవ్విధము దోఁప
నేఁగుదెంచె జరాసంధుఁ డిరువదియును
మూఁడునక్షౌహిణులు దన్ను మొనసి కొలువ. 1667

చ. ఇటు చనుదెంచి యున్నమగధేశ్వరవాహినిఁ జూచి యుద్ధసం
ఘటనము మాని మానవులకైవడి భీరులభంగి నోడి ముం
దటిధన మెల్ల డించి మృదుతామరసాభపదద్వయుల్ క్రియా
పటువులు రామకేశవులు వాఱిరి ఘోరవనాంతరంబులన్. 1668

వ. ఇట్లు పఱచు చున్నకృష్ణబలభద్రులం జూచి వారలప్రభావంబు లెఱుంగక పరి
హసించి. 1669

ఉ. ఓయదువీరులార రభసోద్ధతిఁ బాఱకుఁ డిట్లు పాఱినం
బోయెడువాఁడఁ గాను మిము భూమి నడంగిన మిన్ను వ్రాఁకినం
దోయధిఁ జొచ్చినం దగిలి త్రుంచెద నంచు సమస్తసేనతోఁ
బాయక వచ్చె వెంటఁ బడి బాహుబలాఢ్యుఁడు మాగధేశుఁడున్. 1670

వ. మఱియుం బలాయమానుఁ లై బహుయోజనంబులదూరంబు సని విశ్రాంతు
లై తమకు డాఁగ నెల వగు నని యింద్రుండు మిక్కిలి వర్షింపఁ బ్రవర్షణా
ఖ్యం బై పదునొకండుయోజనంబులపొడవును నంతియ వెడలుపును గలగిరి
యెక్కి రంత. 1671

శా. ఆశైలేంద్రముఁ జుట్టి రా విడిసి రోషావిష్టుఁ డై మాగధో

ర్వీశుం డావసుదేవనందనులఁ దా వీక్షింపఁగా లేక త
న్నా శేచ్ఛ బిలసానుశృంగములఁ బూర్ణక్రోధుఁ డై కాష్ఠముల్
రాసుల్ గా నిడి చిచ్చు వెట్టఁ బనిచెఁ రౌద్రంబుతో భృత్యులన్. 1672

వ. ఇట్లు జరాసంధపరిజనప్రదీపితం బైనమహానలంబు దరికొనినియె నందు. 1673

క. పొగలెగసెఁ బొగలతుదలను, మిగులుచుమిడుఁగుఱులునిగిడెమిడుఁగుఱుగమిము
న్నుగ బ్రహ్మాండము నిండెను, భగభగమని మంటలొదవె భయదము లగుచున్.

వ. మఱియు నమ్మహానలంబు బిలసానుశృంగవృక్షలతాకుంజపుంజంబుల దరికొని శిఖలు కిసలయంబులుగ విస్ఫులింగంబులు విరులుగ సముద్ధూతధూమపటలంబులు బంధురస్కంధశాఖావిసరంబులుగ ననోహకంబుఁ గైవడి నభ్రంకషంబై ప్రబ్బి కఠోరసమీరణసమున్నత మహోల్కాజాలతిరోహిత వియచ్చరవిమానంబును వివిధ విధూమవిస్ఫులింగవిలోకనప్రభూతనూతనతారకాభ్రాంతివిభ్రాంత గగన చరంబును సంతప్యమానసరోవరసలిలంబును విశాలజ్వాలాజాలజాజ్వల్యమాన తత్కోలచందనాగరుకర్పూరధూమవాసనావాసిత గగనకుహరంబును గరాళ కీలాజాలదందహ్యమానకీచకనికుంజపుంజసంజనితచిటచిటారావపరివ్యూరితదిగం తరాళంబును భయంకరబహుళతరశిఖాభిద్యమానపాషాణఘోషణపరిమూర్ఛిత ప్రాణిలోకంబును సంతప్యమానశాఖిశాఖాంతరనిబిడ నీడనిహితశాబకవియోగ దుఃఖడోలాయమానవిహంగకులంబును మహాహేతిసందీప్యమాన కటిసూత్ర సంఘటితమయూరపింఛకుచకలశయుగళ భారాసశబరకామినీసమాశ్రిత నిర్ఘృ
ణంబును దగ్ధానేకమృగమిథునంబు నై యేర్పు నెడ. 1675

క. ఇల నేకాదశయోజన,ములపొడ వగుశైలశిఖరముననుండి వడిన్
బలకృష్ణులు రిపుబలముల, వెలి కుఱికిరి కానఁబడక విలసితలీలన్. 1676

వ. ఇట్లు శత్రువుల వంచించి యాదవేంద్రులు సముద్రపరిఖం బైనద్వారకానగరం బునకుం జనిరి జరాసంధుండు వారలు దగ్ధు లై రని తలంచుచు బలంబులుం దానును మగధదేశంబునకు మరలి చనియె నంత. 1677

రుక్మిణీకల్యాణకథాప్రారంభము

క. ఆవనజగర్భపంపున, రైవతుఁ డనురాజు దెచ్చి రామున కిచ్చెన్
రేవతి యనియెడుకన్యను, భూవర మును వింటి కాదె బుద్ధిం దెలియన్. 1678

వ. తదనంతరంబ. 1679

మ. ఖగనాథుం డమరేంద్రు గెల్చి సుధ ముఁ గైకొన్నచందంబునఁ
జగతీనాథులఁ జైద్యపక్షచరులఁ సాళ్వాదులం గెల్చి భ
ద్రగుఁ డై చక్రి వరించె భీష్మసుత రాజీవగంధి రమా
భగవత్యంశభవ మహాగుణమణి బాలామణి రుక్మిణిన్. 1680

వ. అనిన రా జిట్లనియె మున్ను రాక్షసవివాహంబున స్వయంవరంబునకు వచ్చిన

హరి రుక్మిణిం గొనిపోయె నని పలికితివి కృష్ణుం డొక్కరుం డెవ్విధంబున
సాళ్వాదులం జయించి తనపురంబునకుం జనియె నదియునుం గాక. 1631

శా. కల్యాణాత్మక మైనవిష్ణుకథ లాకర్ణించుచుం ముక్తమై
కల్యం డెవ్వఁడు తృప్తుఁ డౌ నవి వినంగాఁ గ్రొత్తలౌ చుండు సా
కల్యం బెవ్వడ భూసురోత్తమ యెఱుంగం బల్కవే రుక్మిణీ
కల్యాణంబు వినంగ నాకు మదిలోఁ గౌతూహలం బయ్యెడిన్. 1632

క. భూషణములు సెవులకు బుధ, తోషణము లనేకజన్మదురితౌఘవిని
శ్శోషణములు మంగళతర, ఘోషణములు గరుడగమనుగుణభాషణముల్. 1684

వ. అని రాజసిగిన శుకుం డిట్లనియె.

చ. వినుము విదర్భదేశమున వీరుఁడు కుండినభర్త భీష్మకుం
డనునొకదొడ్డరాజు గలఁ డాతని కేవురు పుత్రులగ్రజుం
డనఘుఁడు రుక్మినాఁ బరఁగు నందఱికుం గడగొట్టుచెల్లి లై
మనుజవరేణ్య పుట్టె నొకమానిని రుక్మిణి నాఁ బ్రసిద్ధ యై. 1685

క. బాలేందురేఖ దోఁచిన, లాలిత యగునపరదిక్కులాగున ధరణీ
పాలునిగేహము మెఱసెను, బాలిక జన్మించి యెదుగ భాసుర మగుచున్. 1686

వ. మఱియు దినదినప్రవర్ధమాన యై.

సీ. పేర్వేర బొమ్మలపెండ్లిండ్లు సేయుచు నబలలతోడ వియ్యంబు లందు
గుజ్జెనగూళ్ళను గొమ రొప్ప వండించి చెలులకుఁ బెట్టించుఁ జెలువు మెఱసి
రమణీయమందిరారామదేశంబులఁ బువ్వుఁదీఁగెలకును బ్రోది వెట్టు
సదమలమణిమయసౌధభాగంబుల లీలతో భర్మడోలికల నూఁగు

తే. బాలికలతోడఁ జెలరేఁగి బంతు లాడు, శారికాకీరపంక్తికిఁ జదువు సెప్పు
బర్హిసంఘములకు మురిపములు గఱపు,మదమరాళంబులకుఁ జూపురుంచగతులు. 1689

వ. అంత.

సీ. దేవకీసుతుకోర్కితీఁగెలు వీడంగ వెలఁదికి మైదీఁగె వీడఁ దొడఁగెఁ
గమలనాభునిచిత్తకమలంబు విసింపఁ గాంతి నింతికి ముఖకమల మొప్పె
మధువిరోధికిలోన మదనాగ్ని పొడచూపఁ బొలఁతికిఁ జనుదోయి పొడవుసూపె
శౌరికి ధైర్యంబు సన్నమై డయ్యంగ జలజాక్షిమధ్యంబు సన్న మయ్యె

ఆ. హరికిఁ బ్రేమబంధ మధికంబు గాఁ గేశ, బంధ మధిక మగుచు బాల కమరెఁ
బద్మనయనువలనఁ బ్రమదంబు నిండార, నెలఁతయాననంబు నిండి యుండె. 1690

వ. ఇట్లు రుక్మి రుక్మరథ రుక్మబాహు రుక్మకేశ రుక్మనేత్ర లనునేవురకుం జెలియ
లై నరుక్మిణీదేవి దనయొద్ద ప్రాయంబున. 1691

క. తనతండ్రిగేహమునకుం, జనుదెంచుచు నున్నయతిథిజనులవలనఁ గృ
ష్ణునిరూపబలగుణాదులు, విని కృష్ణుఁడు దనకుఁ దగినవిభుఁ డని తలఁచెన్.

క. ఆలలనరూపు బుద్ధియు, శీలము లక్షణము గుణముఁ జింతించి తగన్
బాలారత్నముఁ దన కిల్లాలుగఁ జేకొందు ననుచు హరియుం దలఁచెన్. 1693

వ. అంత. 169

ఉ. బంధువు లెల్లఁ గృష్ణునకు బాలిక నిచ్చెద మంచు శేముషీ
సింధువు లై విచారములు సేయఁగ వారల నడ్డపెట్టి దు
స్సంధుఁడు రుక్మి కృష్ణునెడఁ జాల విరోధముఁ జేసి మత్తపు
ష్పంధయవేణి నిత్తు శిశుపాలున కంచుఁ దలంచె నంధుఁడై. 1695

ఉ. అన్నతలంపు దా నెఱిఁగి యన్నవనీరజగంధి లోన నా
పన్నత నొంది యాప్తుఁ డగుబ్రాహ్మణు నొక్కనిఁ జీరి గర్వసం
పన్నుఁడు రుక్మి నేఁడు ననుఁ జైద్యున కిచ్చెద నంచు నున్నవాఁ
డెన్నివిధంబులం జని బుధేశ్వర చక్రికి విన్నవింపవే. 1696

క. అయ్యా కొడుకువిచారము, లయ్యయు వారింపఁ జాలఁ డటు గా కుండన్
నెయ్యమెఱిఁగించి చీరుము, చయ్యన నిజసేవకానుసారిఁ శౌరిన్. 1697

వ. అని కొన్నిరహస్యవచనంబులు సెప్పిన విని బ్రాహ్మణుండు ద్వారకానగరంబు
నకుం జని ప్రతిహారులవలనఁ దనరాక యెఱిఁగించి యన్నగధరుం డున్ననగరు
ప్రవేశించి యందుఁ గనకాసనాసీనుండయి యున్నపురుషోత్తముం గాంచి పెండ్లి
కొడుకవు గమ్మని దీవించిన ముసిముసినగవులు నగుచు బ్రహ్మణ్యదేవుం డైన
హరి దనగద్దియ దిగ్గన డిగ్గి బ్రాహ్మణుం గూర్చుండ నియోగించి తనకు దేవతలు
సేయుచందంబునం బూజలుసేసి సరసపదార్థసంపన్నం బైనయన్నంబుఁ బెట్టించి
రెట్టించినప్రియంబున నయంబున భాసురుం డైనభూసురుం జేరి లోకరక్షణ
ప్రశస్తం బయినహస్తంబున నతనియడుగులుపుడుకుచు మెల్లన యిట్లనియె.1698

సీ. జగతీసురేశ్వర సంతోషచిత్తుండ వై యున్న నీధర్మ మతిసులభము
వృద్ధసమ్మత మిది విత్త మెయ్యది యైనఁ బ్రాపింప హర్షించు బ్రాహ్మణుండు
దనధర్మమున నుండుఁ దరలఁ డాధర్మంబు గోరిక లతనికిఁ గురియు చుండు
సంతోషి గాఁ డేని శక్రుఁ డైన నశించు నిర్ధనుండైనను నిద్రవోవు
ఆ. సంతసించె నేని సర్వభూతసుహృత్తు, ములకుఁ బ్రాప్తలాభ ముదితమాన
సులకు శాంతులకును సుజనులకును గర్వ, హీనులకును వినతు లే నొనర్తు.

ఉ. ఎవ్వనిదేశము దునికి యెవ్వనిచేఁ గుశలంబు గల్గు మీ
కెవ్వనిరాజ్యమందుఁ బ్రజ లెల్ల సుఖింతురు వాఁడు మత్ప్రియుం
డివ్వనరాశిదుర్గమున కెట్లరుచెంచితి వయ్య నీవు లే
నవ్వలు గావు నీతలఁపునం గలమే లొసరింతు ధీమణీ. 1700

వ. అని యిట్లు లీలాగృహీతశరీరుం డైనయప్పరమేశ్వరుం డడిగిన ధరణీసురవరుం
డతనికి సవినయంబుగా ని ట్లనియె దేవా విదర్భదేశాధీశ్వరుం డైనభీష్మకుం డను

రాజు గలం డారాజుకూఁతురు రుక్మిణి యనుకన్యకామణి గల దయ్యిందువదన
నీకుం గైంకర్యంబు సేయంగోరి వివాహమంగళప్రశస్తం బయినయొక్క-సందే
శంబు విన్నవింపు మని పుత్తెంచె నవధరింపుము. 1701

సీ. ఏనీగుణములు కర్ణేంద్రియంబులు సోఁక దేహతాపంబులు దీఱి పోవు
నేనీశుభాకార మీక్షింపఁ గన్నుల కఖిలార్థలాభంబు గలుగు చుండు
నేనీచరణసేవ లేప్రొద్దుఁ జేసిన భువనోన్నతత్వంబుఁ బొందఁ గలుగు
నేనీలసన్నామ మేప్రొద్దు భక్తితోఁ దడవిన బంధసంతతులు వాయు
తే. నట్టి నీయందు నాచిత్త మనవరతము, నచ్చి యున్నది నీయాన నాన లేదు
కరుణఁ జూడుము కంసారి ఖలవిదారి, శ్రీయుతాకార మానినీచిత్తచోర.

శా. ధన్యశ్లోకమనోభిరామఁ గులవిద్యారూపతారుణ్యసౌ
జన్యశ్రీబలదానశౌర్యకరుణాసంశోభితున్ నిన్ను నే
కన్యల్ గోరరు కోరదే మును రమాకాంతాలలామంబు రా
జన్యానేకపసింహ నావలననే జన్మించెనే మోహముల్. 1703

ఉ. శ్రీయుతమూర్తి యోపురుషసింహ సింహముపాలిసొమ్ము గో
మాయువు గోరుచందమున మత్తుఁడు చైద్యుఁడు నీపదాంబుజ
ధ్యాయిని యైననన్ను వడిఁ దాఁ గొనిపోయెద నంచు నున్నవాఁ
డాయధమాధముం డెఱుఁగఁ డద్భుత మైనభవత్ప్రతాపమున్. 1704

మ. వ్రతముల్ దేవగురుద్విజన్మబుధసేవల్ దానధర్మాదుల్
గతజన్మంబుల నీశ్వరు హరి జగత్కల్యాణుఁ గాంక్షించి చే
సితినేనిన్ వసుదేవనందనుఁడు నాచిత్తేశుఁ డౌఁ గాక ని
ర్జితు లై పోదురు గాక సంగరములోఁ జేదీశముఖ్యాధముల్. 1705

ఉ. అంకిలి సెప్ప లేదు చతురంగబలంబులతోడ నెల్లి యో
పంకజనాభ నీవు శిశుపాలజరాసుతులన్ జయించి నా
వంకకు వచ్చి రాక్షసవివాహమునన్ భవదీయశౌర్యమే
యుంకువ నేసి కృష్ణ పురుషోత్తమ చేకొని పొమ్ము వచ్చెదన్. 1706

సీ. లోపలిసౌధంబులోన వర్తింపంగఁ దే వచ్చునే నిన్నుఁ దెత్తు నేనిఁ
గావలివారలఁ గలబంధువులఁ జంపి కాని తే రా దని కమలనయన
భావించితేని నుపాయంబు సెప్పెద నాలింపు కులదేవయాత్రఁ జేసి
నగరంబు వెలువడి నగజాతకును మ్రొక్కఁ బెండ్లికి మునుపడఁ బెండ్లికూఁతు
తే. నెలమి మావారుఁ బంపుదు రేను నట్ల పురము వెలువడి యే తెంచిభూతనాథు
సతికి మ్రొక్కంగ నీవు నాసమయమందు, వచ్చి కొనిపొమ్ము నన్ను నవార్యచరిత.

మ. ఘనులాత్మీయతమోనివృత్తికొఱకై గౌరీశుమర్యాద నె
వ్వనిపాదాంబుజతోయమందు మునుఁగన్ వాంఛింతు రే నట్టినీ

యనుకంపఁ బిలపింప నేని వ్రతచర్య నూఁబుజన్మంబులఁ
నినుఁ జింతించుచుఁ బ్రాణములు విడిచెదఁ నిక్కంబు ప్రాణేశ్వరా. 1708

సీ. ప్రాణేశ నీమంజుభాషలు విన లేనికర్ణరంధ్రంబులకలిమి యేల
పురుషరత్నమ నీవు భోగింపఁగా లేనితనులతవలనిసౌందర్య మేల
భువనమోహన నిన్నుఁ బొడగానఁగా లేనిచక్షురింద్రియములసత్త్వ మేల
దయిత నీయధరామృతం బానఁగా లేనిజిహ్వాకు ఫలరససిద్ధి యేల

ఆ. నీరజాతనయన నీవనమాలికా, గంధ మబ్బ లేనిఘ్రాణ మేల
ధన్యచరిత నీకు దాస్యంబు సేయని, జన్మ మేల యొన్నిజన్మములకు. 1769

వ. అని యిట్లు రుక్మిణీదేవి పుత్తెంచినసందేశంబును రూపసౌందర్యాదివిశేషంబులును బ్రాహ్మణుండు హరికి విన్నవించి కర్తవ్యం బెఱ్ఱి సేయ నవధరింపు మని సవర్ణనంబుగా మఱియు నిట్లనియె. 1710

సీ. పల్లవవైభవాస్పదములు పదములు గనకరంభాతిరస్కారు లూరు
లరుణప్రభామనోహరములు గరములు గంబుసౌందర్యహరంగళము గళము
మహితభావాభావమధ్యంబు మధ్యంబు చక్రురత్నవదాయి చన్నుదోయి
పరిహసితార్ధేందుపటలంబు నిటలంబు జితమత్తమధుకరశ్రేణి వేణి

ఆ. భావజాశుగముల ప్రాపులు చూపులు, కుసుమశరునివింటికోమలు బొమలు
చిత్తతోషణములు చెలువభాషణములు, జలజనయనముఖము చంద్రసఖము.

ఉ. ఆయెలనాగ నీకుఁ దగు నంగనయుం దగు దీపు మాయుపా
ర్థ్యాయులయాన పెండ్లియగుఁ దప్పదు జాడ్యము లేల నీవు నీ
తోయమువారిఁ గూడుకొని తోయరుహాసనఁ దెత్తు గాని వి
చ్ఛేయము శత్రులఁ నుఱుము సేయుము సేయుము శోభనం బిలన్. 1712

శ్రీకృష్ణుఁడు కుండినపురంబునకు రథారూఢుఁ డై చనుట.

వ. అని యిట్లు పలికినబ్రాహ్మణునివలన విదర్భరాజతనయ పుత్తెంచినసందేశంబును రూపసౌందర్యాదివిశేషంబులును విన ధరించి నిజకరంబున నతనికరంబు పట్టి నగుచు నయ్యాదవేంద్రుం డిట్లనియె. 1713

ఉ. కన్నియమీఁద నాతలఁపు గాఢము కూరకు రాదు రేయి నా
కెన్నఁడు నావివాహము సహింపక రుక్మి దలంచుకీడు నే
మున్నె యొఱుంగుదుం బరులమూఁక వధించి కుమారిఁ దెత్తు వి
ద్వేష్ణుత ప్రాను ద్రచ్చి నవపాన్నశిఖ వడిఁ దెచ్చుకైవడిన్. 1714

క. వచ్చెద విదర్భభూమికిఁ, జొచ్చెద భీష్మకునిపురము సురుచికలీలం
దెచ్చెద బాల వ్రేల్మిడి, వ్రచ్చెద నడ్డంబు రిపులు వచ్చినఁ బోరన్. 1715

వ. అని పలికి రుక్మిణీదేవి పెండ్లినక్షత్రంబు దెలిసి తనపంపున రథసారథి యైనదారు కుండు శైబ్యసుగ్రీవమేఘపుష్పవలాహకంబు లనుతురంగంబులం బూన్చి రథ

మాయత్తంబు చేసి తెచ్చిన నమోఘమనోరథుండై హరి దాను బ్రాహ్మణుం
డును రథారోహణంబుఁజేసి యేకరాత్రంబున నానర్తకదేశంబులు గడచి విదర్భ
దేశంబునకుం జనియె నందుఁ గుండినపురీశ్వరుం డైనభీష్మకుండు కొడుకునకు
వశుండై కూఁతు శిశుపాలున కిత్తు నని శోభనోద్యోగంబులు సేయించె నప్పుడు.

సీ. రచ్చలు క్రంతలు రాజమార్గంబులు విపణిదేశంబులు విశదములు గఁ
జేసిరి చందనసిక్తతోయంబులు గలయంగఁ జల్లిరి కలువడములు
రమణీయవివిధతోరణములు గట్టిరి సకలగృహంబులుఁ జక్కఁ జేసి
కర్పూరకుంకుమాగరుధూపములఁ బెట్టి రతివలుఁ బురుషులు నన్నియొడల

ఆ. వివిధవస్త్రములను వివిధమాల్యాంబరా,భరణలేపనముల నమరి యుండి
రఖిలవాద్యములు మహాప్రీతి మ్రోయించి,రుత్సవమున నగర మొప్పి యుండె.

వ. అంత నాభీష్మకుండు విహితప్రకారంబునం బితృ దేవతల నర్చించి బ్రాహ్మణులకు
భోజనంబులు వెట్టించి మంగళాశీర్వచనంబులు సదివించి రుక్మిణీదేవి నభిషిక్తం
జేసి వస్త్రయుగళభూషితం గావించి రత్నభూషణంబులిడంజేసె బుగ్యజుస్సా
మాథర్వణమంత్రంబుల మంగళాచారంబు లొనరించి భూసురులు రక్షాకరణంబు
లాచరించిరి పురోహితుండు గ్రహశాంతికొఱకు నిగమనిగదితన్యాయంబున
హోమంబుఁ గావించె మఱియు నారాజు దంపతులమేలుకొఱకుఁ దిలధేను కల
ధౌతకనకచేలావితానంబులు ధరణిదేవతల కొసంగె నయ్యవసరంబున. 1718

మ. భటసంఘంబులతోఁ రథావళులతోఁ భద్రేభయూథంబుతోఁ
బటువేగాన్వితఘోటకవ్రజముతోఁ బంధుప్రియశ్రేణితోఁ
గటుసంరంభముతోఁ విదర్భతనయం గైకొందు నంచున్ విశం
కటవృత్తిం జనుదెంచెఁ జైద్యుఁడు గడున్ గర్వించి యవ్వీటికిన్. 1719

ఉ. బంధులఁ గూడి కృష్ణబలభద్రులు వచ్చినఁ బాఱఁ దోలి ని
ర్మంథరవృత్తిఁ జైద్యునికి మానినిఁ గూర్చెద మంచు నుల్లస
త్సింధురవీరరథ్యరథసేనలతోఁ జనుదెంచి రాజరా
సంధుఁడు దంతవక్త్రుఁడును సాల్వవిదూరకపౌండ్రకాదులున్. 1720

వ. మఱియు నానాదేశంబులరాజు లనేకు లేతెంచి రందు శిశుపాలు నెదుర్కొని
పూజించి భీష్మకుం డొక్కనివేకంబున నతని విడియించె నంత నావృత్తాం
తంబు విని. 1721

చ. హరి యొకఁ డేఁగినాఁడు మగధాదులు చైద్యహితానుసారు లై
నరపతు లెంద ఱేనిఁ జనినారు కుమారికఁ దెచ్చుచోట సం
గర మగుఁ దోడు గావలయుఁ గంసవిరోధికి నంచు వేగ దా
నరిగె హలాయుధుండు గమలాక్షునిజాడ ననేకసేనతోన్. 1722

క. ఆలోపల నేకతమున, నాలోలవిశాలనయన యగురుక్మిణి త

న్నాలోకలోచనుఁడు హరి, యాలోకము చేసి కదియఁ డని శంకిత యై.

శా. లగ్నం బెల్లివివాహముం గదిసె నేలా రాఁడు గోవిందుఁ డు
ద్విగ్నం బయ్యెడి మానసంబు వినెనో వృత్తాంతమున్ బ్రాహ్మణుం
డగ్నిద్యోతనుఁ డేటికిం దడసె నాయత్నంబు సిద్ధించునో
భగ్నం బై చనునో విరించికృత మెబ్భంగిన్ బ్రవర్తించునో. 1721

మ. ఘనుఁ డాభూసురుఁ డేఁగెనో నడుమ మార్గశ్రాంతుఁ డై చిక్కెనో
విని కృష్ణుం డిది దప్పుగాఁ దలఁచెనో విచ్చేసెనో యీశ్వరుం
డనుకూలింపఁ దలంచునో తలఁపఁడో యార్యామహాదేవియున్
నను రక్షింప నెఱుంగునో యెఱుఁగదో నాభాగ్య మెట్లున్నదో. 1725

వ. అని వితర్కించుచు. 1726

ఉ. పోఁ డను బ్రాహ్మణుండు యదుపుంగవువీటికి వాసుదేవుఁడున్
రాఁ డను నింకఁ బోయి హరి రమ్మని చీరెడియిట్టబంధుఁడున్
లేఁ డను రుక్మికిం దగవు లే దిటఁ జైద్యున కిత్తు నంచు ను
న్నాఁ డను గౌరి కీశ్వరికి నావలనం గృప లేదు నే డనున్. 1727

ఉ. చెప్పదు తల్లికిం దలఁపుఁ జిక్కు దిశల్ దరహాసచంద్రికం
గప్పదు వక్త్రతామరసగంధసమాగతభృంగసంగమున్
రొప్పదు నిద్ర గైకొన దురోజపరస్పరసక్తహారముల్
విప్పదు కృష్ణమార్గగతవీక్షణపంక్తులు ద్రిప్ప దెప్పుడున్. 1723

చ. తుడువదు కన్నుల వెడలుతోయకణంబులు కొప్పుఁ జక్కఁగా
ముడువదు నెచ్చెలిం గదిసి ముచ్చటకుం జన దన్న మేమియుం
గుడువదు నీరముం గొనదు కూరిమిఁ గీరముఁ జేరి పద్మముల్
నొడువదు వల్లకీగుణవినోదము సేయదు డాయ దన్యులన్. 1729

సీ. మృగనాభి యలఁదదు మృగరాజమధ్యమ జలముల నాడదు జలజగంధి
ముకురంబు సూడదు ముకురసన్నిభముఖి పువ్వులు దుఱుమదు పువ్వుఁబోఁడి
వనకేళిఁ గోరదు వనజాతలోచన హంసంబుఁ బెంపదు హంసగమన
లతలఁ బోషింపదు లతికాలలితదేహ తొడవులు దొడవదు తొడవుతొడవు

ఆ. తిలక మిడదు నుదుటఁ దిలకినీతిలకంబు, కమలగృహముఁ జొరదు కమలహస్త
గారవించి తన్నుఁ గరుణఁ గైకొన వన,మాలి రాఁడు తగవు మాలి యనుచు.

వ. మఱియును.

మ. మలఁగున్ మెల్లనిగాలికిం బటురట న్మత్తద్విరేఫాలికిం
దలఁగుం గోయిలమ్రోఁతకై యలఁగు నుద్యత్కీరసంభాషలం
గలఁగున్ వెన్నెలవేఁడిమి న్నలఁగు మాకందాంకురచ్ఛాయకుం
దొలఁగుం గొమ్మ మనోభవానలశిఖాదోదూయమానాంగియై. 1732

వ. ఇట్లు హరిరాక కెదురుచూచుచు సకలప్రయోజనంబులయందును విరక్తయై మనోజానలంబునం బొగిలెడిమగువకు శుభంబుఁ జెప్పువిధంబున వామలోచనభుజంబు లదరునంతఁ గృష్ణునియోగంబున వేగంబున బ్రాహ్మణుండు సనుదెంచిన నతినిముఖలక్షణం బుపలక్షించి యాకలకంఠి మహోత్కంఠతోడ నకుంఠిత యై మొగంబునం జిఱునగవు నిగుడ నెదురు సని నిలువంబడిన బ్రాహ్మణుం డిట్లనియె. 1733

ఉ. మెచ్చె భవద్గుణోన్నతి కమేయధనావళు లిచ్చె నాకుఁ దా
వచ్చె సుదర్శనాయుధుఁడు వాఁడె సురాసుర లెల్ల నడ్డ మై
వచ్చిన నైన రాక్షసవివాహమునం గొనిపోవు నిన్ను నీ
సచ్చరితంబు భాగ్యమును సర్వము నేఁడు ఫలించెఁ గన్యకా. 1734

వ. అనిన వైదర్భి యిట్లనియె. 1735

మ. జలజాతేక్షణుఁ దోడితెచ్చితిని నాసందేశమున్ జెప్పి న
నిలువం బెట్టితి నీకృపన్ బ్రదికితిన్ నీయంతపుణ్యాత్మకుల్
గలరే దీనికి నీకుఁ బ్రత్యుపకృతిం గావింప నే నేర నం
జలిఁ గావించెద భూసురాన్వయమణీ సద్బంధుచింతామణీ. 1736

వ. అని నమస్కరించె నంత రామకృష్ణులు దనకూఁతువివాహంబునకు వచ్చుట విని తూర్యఘోషంబులతో నెదురొక్కని విధ్యుక్తప్రకారంబునం బూజించి మధుపర్కంబు లిచ్చి వివిధాంబరాభరణంబులు మొద లైనకానిక లొసంగి భీష్మకుండు బంధుజనసేనాసమేతుఁ లైనవారలకుఁ దూర్ణంబున సకలసంపత్పరిపూర్ణంబు లైననివేశంబులు కల్పించి విడియించె నిట్లు గూడిన రాజుల కెల్లను వయోవీర్యబలవిత్తంబు లెట్లట్ల కోరినపదార్థంబు లెల్ల నిప్పించి పూజించె నంత విదర్భపురంబుప్రజలు హరిరాక విని వచ్చిచూచి నేత్రాంజలులం దదీయవదనకమలపానంబు సేయుచు. 1737

మ. తగు నీచక్రివిదర్భరాజసుతకుం దథ్యంబు వైదర్భియుం
దగు నీచక్రికి నింతమంచి దగునే దాంపత్య మీయిద్దఱిం
దగులం గట్టిన బ్రహ్మ నేర్పరి గదా దర్పాహతారాతియై
మగఁ డౌఁ గావుతఁ జక్రి యీరమణికిఁ మాపుణ్యమూలంబునన్. 1738

వ. అని పలికి రాసమయంబున. 1739

సీ. సన్నద్ధ లై బహుశస్త్రసమేతులై బలసి చుట్టును వీరభటులు గొలువ
ముందట సుపహారములుఁ గానికలుఁ గొంచు వర్గంబు లై వారవనిత లేఁగఁ
బుష్పగంధాంబరభూషణకలిత లై పాడుచు భూసురభార్య లరుగఁ
బణవమర్దళశంఖపటహకాహళవేణుభేరీధ్వనుల మిన్ను పిక్కటిలఁగఁ

ఆ. దగిలి సఖులు గొలువఁ దల్లులు బాంధవ, సతులుఁ దోడ రాఁగ సవినయముగ

నగరు వెడలి నడచె నగజాతకును మ్రొక్క, బాల చికురపిహితఫాలయగుచు.

వ. మఱియు సూతమాగధవందిగాయకపాఠకజను లథతంత నభినందించుచుం జను దేర మందగమనంబున ముకుందచరణారవిందంబులు డెందంబునఁ దలంచుచు నిందుధరసుందరీమందిరంబు సేరి సలిలధారాధౌతకరచరణారవింద యై వార్చి శుచియై గౌరీసమీపంబునకుం జనియె నంత ముత్తైదువ లగుభూసురో త్తములభా ర్యలు భవసహితయైనభవానికి మజ్జనంబు గావించి గంధాక్షతంబు లిడి వస్త్ర మాల్యభూషణాదుల నలంకరించి ధూపదీపంబు లొసంగి నానావిధోపహార బులు సమర్పించి కానిక లిచ్చి దీపమాలికల నివాళించి రుక్మిణీదేవిని మ్రొ క్కించి రప్పుడు. 1742

ఉ. నమ్మితి నామనంబున సనాతను లైనయుమామహేశులఁ
మిమ్మునఁ బురాణదంపతుల మేలు భజింతుఁ గ దమ్మ మేటిపె
ద్దమ్మ దయాంబురాశివి గదమ్మ హరిం బతిఁ జేయు మమ్మ నిఁ
నమ్మినవారి కెన్నఁడును నాశము లేదు గదమ్మ యీశ్వరీ. 1742

వ. అని గౌరీదేవిక మ్రొక్కి పతులతోడం గూడినబ్రాహ్మణభార్యలకు లవణాపూ పంబులును దాంబూలకంఠసూత్రంబులును నిక్షుదండంబులు నిచ్చి రుక్మిణీదేవి వారలం బూజించిన. 1743

ఆ. వార లుత్సహించి వల నొప్ప దీవించి, నేస లిడిరి యువతిశిరమునందు
నేస లెల్లఁ దాల్చి శివవల్లభకు మ్రొక్కి, మానవనియతి మాని మగువ వెడలె.

వ. ఇట్లు మేఘమధ్యంబు వెలువడి విలసించుక్రొక్కారుమెఱుంగుతెఱంగున మృగ ధరమండలంబు నిర్గమించి చరించుమృగంబుచందంబునఁ గమలభవనర్తకుం డెత్తి నజవనికమఱుఁగు దెరలి పొడసూపినమోహినీదేవతకైవడి, దేవదానవసంఘాత కరతలసవ్యాపసవ్యసమాకృష్యమాణ పన్నగేంద్రపాశపరివలయితపర్యాయపరి భ్రాంతమందరాచల మంథానమథ్యమానఘూర్ణిత ఘుమఘుమాయితమహార్ణవ మధ్యంబున నుండి చనుదెంచునిందిరాసుందరీవైభవంబున బహువిధప్రభా భాసమానయై యిందుధర గేహినీసుందిరంబువెలువడి మానసకాసారహేమకమ లకాననవిహారమాణమదమరాళంబుభంగి మందగమనంబునఁ గనకకలశయుగళ సంకాశకర్కశపయోధరభారపరికంప్యమానమధ్య యై రత్నముద్రికాలంకృ తం బైనకెంగేల నొక్కసఖీలలామంబు కైదండ గొని రత్ననివహాసమంచిత కాంచనకర్ణపత్రమయూఖంబులు గండభాగంబుల నర్తనంబులు సలుప నర విందపరిమళకుతూహలావతీర్ణ మత్తమధుకరంబులమూఁక నరాళంబు లైనకుంతల జాలంబులు ముఖమండలంబునం గ్రందుకొన సుందరమందహాసరోచులు దిశలందు బాలచంద్రికాసౌందర్యంబు నావహింప నధరబింబఫలారుణమరీచి మాలికలు రదనకుందకుట్మలంబుల కనురాగంబు సంపాదింప మనోజాతకేతన

సన్నిభం బైన పయ్యోదకొంగు దూఁగ సువర్ణ మేఖలాఘటితమణికిరణపటలంబుల
కాలశక్రచాపజనకంబు లై మెఱయఁ జెఱకువిలుతుం డొర వెఱకి వాఁడి యిడి
జళిపించిన దగద్ధగాయమానఁబు లగుబాణంబులపగిది సురుచిరవిలోకననికరం
బులు రాజవీరులహృదయంబులు భేదింప శింజానమంజుమంజీరనినదంబులు
సెవులపండువులు సేయఁ బాదసంచారంబున హరిరాక కెదురుచూచుచు వీర
మోహిని యై చనుదెంచుసమయంబున. 1745

మ. అళినీలాలకఁ బూర్ణచంద్రముఖ నేణాక్షిం బ్రవాళాధరం
గలకంఠిఁ నవపల్లవాంఘ్రియుగళఁ గంధేభకుంభ స్తనిం
బులినశ్రోణి నిభేంద్రయాన నరుణాంభోజాతహస్తఁ మహా
త్పలగంధిఁ మృగరాజమధ్యఁ గని విభ్రాంతాత్ము లై రందఱున్. 1746

వ. మఱియు నయ్యింతిదరహాసలజ్జావలోకనంబులం జిత్తంబు లేమఱి ధైర్యంబులు
దిగనాడి గాంభీర్యంబులు విడిచి గౌరవంబులు మఱచి చేష్టలు మాని యొ
యొక లుడిగి యాయుధంబులు దిగవై చి గజతురగరథారోహణంబులు నేయనే
రక రాజు లెల్ల నేలకు వ్రాలి రాయేణీలోచన తనవాయికరనఖంబుల నలకంబులు
దలంగం ద్రోయుచు నుత్తరీయంబు సక్కఁ నొత్తుచుఁ గడగంటిచూపులం
గ్రమంబున నారాజలోకంబు నాలోకింపుచు. 1747

మ. కనియెఁ రుక్మిణి చంద్రమండలముఖుం గంఠీరవేంద్రావల
గ్గు నవాంభోజదళాక్షుఁ జారుతరవక్షుఁ మేఘసంకాశదే
హు నగారాతిగజేంద్రహస్తనిభబాహుం జక్రిఁ బీతాంబరుఁ
ఘనభూషాన్వితుఁ గంబుకంఠు విజయోత్కంఠుఁ జగన్మోహనున్. 1748

కృష్ణుండు శత్రురాజులు సూచుచుండ రుక్మిణీదేవిని గొనిపోవుట

వ. కని తదీయరూపవయోలావణ్యవైభవగాంభీర్యచాతుర్యతేజోవిశేషంబులకు సం
తసించి మనోభవశరాక్రాంత యై రథారోహణంబు గోరు చున్నవరారోహాం
జూచి పరిపంథిరాజలోకంబు సూచు చుండ మందగమనంబున గంధసింధు
రంబులీలం జనుదెంచి ఫేరవంబులనడిమిభాగంబు గొని చనుకంఠీరవంబు వైవడి
నిఖిలభూపాలగణంబుల గణింపక తృణీకరించి రాజకన్యకం దెచ్చి హరి దన
రథంబుమీఁద నిడికొని భూనభోంతరాళంబులు నిండ శంఖంబు పూరించుచు
బలభద్రుండు తోడ నడప యాదవవాహినీపరివృతుం డై ద్వారకానగరమా
ర్గంబు వట్టి చనియె నంత జరాసంధవశు లయినరాజు లందఱు హరిపరాక్ర
మంబు విని సహింప నోపక. 1749

ఉ. ఘనసింహంబులకీర్తి నీచమృగముల్ గైకొన్నచందంబునఁ
మనకీర్తుల్ గొని బాలఁ దోడ్కొనుచు నున్మాదంబుతో గోపకుల్
గనుచున్నా రదె శౌర్య మెన్నఁటికి మీశస్త్రాస్త్రముల్ గాల్వనే

తనుమధ్యఁ విడీపింప మేని నగఁ రే థాత్రీజనుల్ క్రంతలన్. 1750

వ. అని యొండొరులం దెలుపుకొని రోషంబులు హృదయంబుల నిలుపుకొని సం
రంభించి తనుత్రాణంబులు వహించి ధనురాదిసాధనంబులు ధరియించి పంతంబు
లాడి తమతమచతురంగబలంబులం గూడికొని జరాసంధాదులు యదువీరుల
వెంటనంటి తాఁకి నిలునిలుం డని ధిక్కరించి పలికి యుక్కు మిగిలి మహీ
ధరంబులమీఁద సలిలధారలు గురియు ధారాధరంబులచందంబున బాణవర్ష
బులు గురిసిన యాదవసేనలం గలదండనాయకులు కోదండంబు లెక్కిడి గుణం
బులు మ్రోయించి నిలువంబడి రప్పుడు. 1751

క. అరిబలభటసాయకముల, హరిబలములు గప్పఁబడిన నడరెడుభీతిన్
హరిమధ్యఁ సిగ్గుతోడను, హరిపదనముఁ జూచెఁ జకితహరిణేక్షణ యై. 1752

వ. ఇట్లు చూచిన. 1753

క. చొచ్చెద రడె యదువీరులు, వ్రచ్చెద రరిసేన నెల్ల వైరులు పెలుచన్
నొచ్చెదరును విచ్చెదరును, జచ్చెదరును నేఁడు చూడు జలజాతాక్షీ. 1754

వ. అని రుక్మిణీదేవిని హరి యూఱడించె నంత బలభద్రప్రముఖు లైనయదువీరులు
ప్రళయవేళల మిన్నునం బన్ని బలుపిడుగు లడరించు పెనుమొగిళులవడు
వున జరాసంధాదిపరిపంథిరాజచక్రంబుమీఁద నవక్రపరాక్రమంబున శిఖిశిఖా
సంకాశనిశితశిలీముఖనారాచభల్లప్రముఖంబు లైన బహువిధబాణపరంపరలు
గురియ నదియును విదళితమత్తమాతంగంబును విచ్ఛిన్నతురంగంబును విభిన్న
రథవరూథంబును వినిహతపదాతియూథంబును విఖండితవాహవారణరథారో
హణముస్తకంబును విశకలితపక్షోమధ్యకర్ణకంఠకపోలహస్తంబును విస్ఫోటిత
కపాలంబును వికీర్ణకేశజాలంబును విపాటితచరణజానుజంఘంబును విదళిత
దంతసంఘంబును విఘటితవీరమంజీరకేయూరంబును విభ్రష్టకుండలకిరీటహా
రంబును విస్మృతవీరాలాపంబును విదార్యమాణగదాకుంతతోమరపరశుపట్టిస
ప్రాసకరవాలశూలచక్రచాపంబును వినిపాతితకేతనచ్ఛత్రచామరంబును విలూ
న తనుత్రాణంబును విలీయమానఘోటకసంఘురింఖాసముద్ధూతధరణీపరాగం
బును వినష్టరథవేగంబును వినివారితసూతమాగధవందివాదంబును వికుంఠిత
హయహేషాపటహభాంకార కరటిఘటాఘీంకార రథనేమిపటపటాత్కార
తురగనాభిఘుంటాఘుణఘుణాత్కార వీరహుంకార భూషణఝుణఝుణాత్కార
నిస్సాణధణధణాత్కారమణి నూపురక్రేంకారకింకిణీకిణకిణాత్కారశింజినీటంకార
భటపరస్పరధిక్కారనాదంబును వినిర్భిద్యమానరాజసమూహంబును విద్యమాన
రక్తప్రవాహంబును విగ్రాయమాణభూతవేతాళకలకలంబును విజృంభమాణ
ఘేరవకాకగృధ్రకంకాదిసంకులంబును బ్రచలితకబంధంబును బ్రభూతపలల
గంధంబును బ్రదీపితమేదోమాంసరుధిరఖాదంబును బ్రవర్తితడాకినీప్రమోదం

బును నై యుండె నప్పుడు. 1755

చ. మగిడి చలించి పాఱుచును మాగధముఖ్యులు గూడి యొక్కచో
వగచుచు నాలిఁ గోల్పడినవానిక్రియం గడు వెచ్చ నూర్చుచున్
మొగమున దప్పి దేరఁ దమముండటఁ బొక్కుచు నున్న చైద్యతోఁ
బగతురచేతిలోఁ బడక ప్రాణముతోడుత నున్నవాఁడవే. 1756

వ. అని మఱియును. 1757

ఆ. బ్రదుకవచ్చు నొడలఁ బ్రాణంబు లుండిన, బ్రదుకు గలిగె నేని భార్య గలదు
బ్రదికి తీపు భార్యపట్టు దయ్యె మెఱుంగు, వగవ వలదు చైద్య వలదు వలదు.

వ. వినుము దేహధారి స్వతంత్రుండు గాఁడు జంత్రగానిచేతిజంత్రపుబొమ్మచైవడి నీశ్వరతంత్రపరాధీనుండై సుఖదుఃఖంబులందు నర్తనంబులు సలుపు తొల్లి నేను మథురాపురంబుమీఁదఁ బడియేడుమాఱులు పరాక్రమంబున విడిసి చక్రి చేతం బరాజితబలచక్రుండ నై కామపాలుచేతం బట్టువడి కృష్ణుండు కరుణసేసి విడిపించిన వచ్చి క్రమ్మఱి నిరువదిమూఁడక్షౌహిణులం గూడికొని పదునెనిమి దవమాఱు దాడిచేసి శత్రులం దోలి విజయంబు చేకొంటి నిట్టిజయాపజయం బులందు హర్షశోకంబుల నెన్నండునుం జెంద దైవయుక్తం బయినకాలంబునం జేసి లోకంబులు పరిభ్రమించు చుండు నదియునుం గాక. 1759

మ. తమకుం గాలము మించి దైన మనలం ద్రైలోక్యవిఖ్యాతవి
క్రములక్ గెల్చిరి యాదవుల్ హరిభుజాగర్వంబునక్ నేఁడు కా
లము మేలై చనుదెంచెనేని మనముక్ లఱిఁచి విద్వేషులక్
సమరక్షోణి జయింత మింతపనికై శంకింప నీ కేటికిన్. 1760

వ. అని యిట్లు జరాసంధుండు నతనియొద్దిరాజులును శిశుపాలునిపరితాపంబు నివారించి తమతమభూములకుఁ జనిరి శిశుపాలుండు ననుచరసేనాసమేతుం డై తననగరంబునకుం జనియె నంత రుక్మి యనువాఁడు కృష్ణుండు రాక్షసవివాహం బునం దనచెలియలం గొనిపోవుటకు సహింపక నేకాక్షౌహిణీబలంబుతోడ స మరసన్నాహంబునం గృష్ణుని వెనుతవిలి పోవుచుఁ దనసారథితో ని ట్లనియె.

ఉ. బల్లిదు నన్ను భీష్మజనపాలకుమారకుఁ బిన్నఁ జేసి నా
చెల్లెలి రుక్మిణిం గొనుచుఁ జిక్కనినిక్కపుబంటుపోలె నీ
గొల్లఁడు వోయెడిక్ రథముఁ గూడఁగఁ దోలుము తేజితోల్లస
ద్బల్లపరంపరక్ మదముఁ బాపెదఁ జూపెద నాప్రతాపమున్. 1762

వ. అని యిట్లు రుక్మి యనువాఁడు హరికొలంది యొఱుంగక సారథినదలించి రథంబు గూడం దోలించి గోపాలక వెన్నమ్రుచ్చు నిమిషమాత్రంబు నిలునిలు మని తిరస్కరించి బలువింట నారి యొక్కించి మూఁడువాఁడితూపుల హరి నొప్పించి ని ట్లనియె. 1763

సీ. మాసరివాఁడవా మాపాపఁ గొనిపోవ నేపాటిగలవాఁడ వేది వంశ
మెందు జన్మించితి వెక్కడఁ బెరిఁగితి వెయ్యది నడవడి యెవ్వఁ డెఱుఁగు
మానహీనుఁడ వీవు మర్యాదలును లేవు మాయ గైకొని కాని మలయ రావు
నిజరూపమున శత్రునివహంబుపైఁ బోవు పసుధేశుఁడవు గావు వావి లేదు

ఆ. కొమ్మ నిమ్ము నీవు గుణరహితుండవు, విడువు విడువ వేని విలయకాల
శిఖిశిఖాసమానశితశిలీముఖముల, గర్వ మెల్లఁ గొందుఁ గలహమందు. 1764

వ. అని పలికిన నగధరుండు నగి యొక్కబాణంబున వానికోదండంబు ఖండించి యాఱుశరంబుల శరీరంబు దూఱి నేసి యొనిమిదివిశిఖంబుల రథ్యంబులం గూల్చి రెండమ్ముల సారథిం జంపి మూఁడు వాఁడితూపులఁ గేతనంబుఁ ద్రుంచి మఱియు నొక్కవి ల్లండినం దునిమి వెండియు నొక్కధనువు పట్టిన విదళించి క్రమంబునం బరిఘపట్టిసశూలచర్మాసిశక్తితోమరంబులు ధరియించిన దునుకలు చేసి క్రమ్మఱి నాయుధంబు లెన్ని యెత్తిన నన్నియు శకలంబులు గావించె నంతటఁ దనివి సనక వాఁడు రథంబు డిగ్గి ఖడ్గహస్తుం డై దవానలంబుపయిం బడుమిడుత చందనంబునం గదిసిన ఖడ్గకవచంబులు చూర్ణంబులు చేసి మెఱుంగులు చెదర నడిదంబు వెఱకి జళిపించి వానిశిరంబు తెగ వ్రేయ గమకించి నడుచు చున్న నడ్డంబు వచ్చి రుక్మిణీదేవి హరిచరణారవిందంబులు పట్టుకొని యిట్లనియె.

మత్తకోకిలము. నిన్ను నీశ్వర దేవ దేవుని నిర్ణయింపఁగ లేక యో
సన్ను తాఖిలకీర్తిశోభిత సర్వలోకశరణ్య మా
యన్న యీతఁడు నేఁడు చేసె మహాపరాధము నీయెడ
నన్ను మన్నసనేసి కావు మనాథనాథ దయానిధీ. 1766

మత్తకోకిలము. కల్ల లే దని విన్నవించుట గాదు వల్లభ యీతనిఁ
బ్రల్లదుం దెగఁ జూచితేనిని భాగ్యవంతుల మైతి మే
మల్లుఁ డయ్యె ముకుందుఁ డీశ్వరుఁ డంచు మోదితు లైనమా
తల్లిదండ్రులు పుత్రశోకముఁ దాల్చి చిక్కుదు రీశ్వరా. 1767

మ. అని డగ్గుత్తికతో మహాభయముతో నాకంపితాంగంబుతో
వినతశ్రాంతముఖంబుతో శ్రుతిచలద్వేణీకలాపంబుతోఁ
గనుదోయిం జడిగొన్న బాష్పములతోఁ గన్యాలలామంబు మ్రొ
క్కిన రుక్మిం దెగ వ్రేయఁ బోకుమగిడెం గృష్ణుండు రోచిష్ణుఁ డై. 1768

వ. ఇట్లు చంపక బావా రమ్మని చిఱునగవు నగుచు వానిం బట్టి బంధించి గడ్డం బును మీసంబును దలయును రేవులు వాఱఁ గొఱిగి విరూపిం జేసె నంత యదు వీరులు పరసైన్యంబులం బాఱఁ దోలి తత్సమీపంబునకు వచ్చి రప్పుడు హత ప్రాణుం; డై కట్టువడి యున్నరుక్మింజూచి కరుణనేసి బలభద్రుండు బంధంబులు విడిచి హరి డగ్గఱి యిట్లనియె. 1769

క. తల మనక భీష్మనందను, తలయును మూతియును గొఱుగఁ దగవే బంధుం
దలయును మూతియుగొఱుగుట,తలఁ దఱుగుటకంటెఁ దుచ్ఛతరము మహాత్మా.
క. కొందఱు రిపు లని కీడును, గొందఱు హితు లనుచు మేలుఁ గూర్పవు నిజమీ
వందఱియందును సముఁడవు, పొందఁగ నే లయ్య విషమబుద్ధి ననంతా. 1771

సహోదరుసిభంగమునకు ఖిన్నయగురుక్మిణీదేవిని బలభద్రుం డూరార్చుట

వ. అని తర్జించి పలికి రుక్మిణీదేవి నుపలక్షించి యి ట్లనియె. 1772
శా. తోడంబుట్టినవానిభంగమునకుఁ దుగిఖించి మాకృష్ణు నె
గ్గాడం జూడకు మమ్మ పూర్వభవకర్మాధీన మై ప్రాణులం
గీడుఁ మేలును జెందు లేఁ డొకఁడు శిక్షింపంగ రక్షింప నీ
తోడంబుట్టువు కర్మశేషపరిభూతుం డయ్యె నేఁ డియ్యెడన్. 1773
క. చంపెడిదోషము గలిగినఁ, జంపఁ జనదు బంధుజనులఁ జను విడువంగాఁ
జంపిన దోషము సిద్ధము, చంపను మఱి యేల మున్న చచ్చినవానిఁ. 1774
ఆ. బ్రహ్మచేత భూమిపతుల కీధర్మంబు
కల్పితంబు రాజ్యకాంక్షఁజేసి
తోడిచూలు నయినఁ దోడఁ బుట్టినవాఁడు
చంపు చుండుఁ గ్రూరచరితుఁ డగుచు. 1775
క. భూమికి ధనధాన్యములకు, భామలకును మానములకుఁ బ్రాభవములకుం
గామించి మీఁదు గానక, శ్రీమదమున మానధనులు చెనకుదు రొరులన్. 1776
వ. వినుము దేవమాయం జేసి దేహాభిమాను లైనమానవులకుఁ బగవాఁడు బంధుం
డుదాసీనుం డనుమోహంబు సిద్ధం బయి యుండు జలాదులయందుఁ బంద్రసూ
ర్యాదులు ఘటాదులందు గగనంబును బెక్కయి కానంబడుభంగి దేహధా
రుల కందఱికి నాత్మయొక్కఁ డయ్యును బెక్కండ్రితోఁచు నాద్యంతంబులు
గలయాదేహంబు ద్రవ్యప్రాణగుణాత్మకం బయి యాత్మయందు నవిద్యచేతఁ
గల్పితం బై దేహిని సంసారంబునం ద్రిప్పు సూర్యుండు తటస్థుం డై యుండఁ
బ్రకాశమానంబు లయినదృష్టిరూపంబులుబోలె నాత్మతటస్థుం డై యుండు
దేహేంద్రియంబులు ప్రకాశమానంబు లగునాత్మకు వేఱొక్కటితోడ సం
యోగవియోగంబులు లేవు వృద్ధిక్షయంబులు చంద్రకళలకుం గాని చంద్రునికి
లేనికైవడి జన్మనాశంబులు దేహంబునకుం గాని యాత్మకుఁ గలుగ నేరవు
నిద్రవోయినవాఁ డాత్మను విషయఫలానుభోగంబు నేయించు తెఱంగున నెఱుక
లేనివాఁడు నిజము గానియర్థంబునందును భవంబు నొందుచుండుఁ గావున.
క. అజ్ఞానజ మగుశోకము, విజ్ఞానవిలోకనమున విడువుము నీకుం
బ్రజ్ఞావతికిం దగునే, యజ్ఞానులభంగి వగవ నంభోజముఖీ. 1778
వ. ఇట్లు బలభద్రుచేతఁ దెలుపంబడి రుక్మిణీదేవి దుగిఖంబు మాని యుండె నట

రుక్మి యనువాఁడును బ్రాణావశిష్టుం డై విడువంబడి తనవిరూపభావంబునకు నెరియుచు హరిం గెలిచికాని కుండినపురంబు చొర నని ప్రతిజ్ఞ చేసి తత్పుర సమీపంబున నుండె నివ్విధంబున. 1779

శ్రీకృష్ణుండు రుక్మిణీదేవిని బెండ్లియాడుట

క. రాజీవలోచనుఁడు హరి, రాజసమూహాముల గెలిచి రాజస మొప్పఁ
రాజిత యగుతనపురికిని, రాజాననఁ దెచ్చె బంధురాజి నుతింపన్. 1780

వ. అంత నయ్యాదవేంద్రునినగరంబున సమారబ్ధవివాహకృత్యంబును బ్రవర్తమాన గీతవాద్యనృత్యంబును బ్రతిగ్రహాలంకృతవిలసితాశేషనరనారీవర్గంబును బరిణ య మహోత్సవసమాహారాయమానమహీపాలగజఘటాగండమండలదాన సలిల ధారాసిక్తమార్గంబును బ్రతిద్వారమంగళాచారసంఘటిత క్రముక కదళికా కర్పూరకుంకుమాగరుధూపపరిపూర్ణకుంభంబును విభూషితసకలగృహవేదికాక వాటగేహళీ స్తంభంబును విచిత్రకుసుమాంబరరత్నతోరణవిరాజితంబును సము ద్ధూతకేతనవిభ్రాజితంబును నై యుండె నయ్యవసరంబున. 1780

మ. ధ్రువకీర్తిం హరి పెండ్లి యాడె నిజచేతోహారిణిం మానవై
భవగాంభీర్యనిహారిణిం నిఖిలసంపత్కారిణిం సాధుబాం
ధవసత్కారిణిఁ బుణ్యచారిణి మహాదారిద్ర్యసంహారిణిం
సువిభాషాంబరధారిణిం గుణవతీచూడామణిం రుక్మిణిన్. 1782

క. సతులుం దారును బౌరులు, హితమతిఁ గానికలు దెచ్చి యిచ్చిరికరుణో
న్నతవర్ధిష్ణులకును మా,నితరోచిష్ణులకు రుక్మిణీకృష్ణులకున్. 1783

క. హరిపెండ్లికిఁ గైకేయక, కురుసృంజయయదువిదర్భకుంతినరేంద్రుల్
పరమానందముఁ బొందిరి, ధరణీశులలోన గాఢతాత్పర్యములన్. 1784

క. హరి యాతెఱఁగున రుక్మిణి, నరుదుగఁ గొనివచ్చి పెండ్లియాడుట విని దు
ష్కరకృత్య మనుచు వెఱఁగం,దిరి రాజులు రాజసతులు దిక్కుల నెల్లన్. 1785

ఆ. అనఘ యాదిలక్ష్మి యైనరుక్మిణితోడఁ, గ్రీడ సలుపు చున్న కృష్ణుఁ జూచి
పట్టణంబులోనిప్రజ లుల్లసిల్లిరి, ప్రీతు లగుచు ముక్తభీతు లగుచు. 1786

వ. అనిచెప్పి 1787

క. కువలయరక్షాతత్పర, కువలయదళనీలవర్ణ కోమలదేహా
కువలయనాథశిరోమణి, కువలయజనవినుతవిమలగుణసంఘాతా. 1778

మాలిని. సరసిజనిభహస్తా సర్వలోకప్రశస్తా
నిరుపమశుభమూర్తి నిర్మలారూఢకీర్తి
పరహృదయవిదారీ భక్తలోకోపకారీ
గురుబుధజనతోషీ ఘోరదైతేయశోషీ. 1789

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతం బయినశ్రీమహాభాగవతం బనుపురాణంబు నందు దేవకీదేవివివాహంబును గగనవాణీశ్రవణంబును గంసోద్రేకంబును వసు దేవప్రార్థనంబును యోగమాయాప్రభావంబును బలభద్రజన్మంబును బ్రహ్మాది సురస్తోత్రంబును కృష్ణావతారంబును ఘోషప్రవేశంబును యోగనిద్రాచరి తంబును నందపుత్రోత్సవంబును బూతనాసంహారంబును శకటభంజనంబును తృణావర్తమరణంబును గర్గాగమనంబును నారాయణాదినామనిర్దేశంబును బాలక్రీడయును మృద్భక్షణంబును వాసుదేవవదనగహ్వరవిలోక్యమాన చరాచరసమస్తలోకపిలోకనంబును నవనీతచౌర్యంబును యశోదారోషం బును నులూఖలబంధనంబును నర్జునతరుయుగళనిపాతనంబును నలకూబరమణి గ్రీవులశాపమోక్షణంబును బృందావనగమనంబును వత్సపాలనంబును వత్సా సురవధయును బకదనుజవిదారణంబును నఘాసురమరణంబును వత్సాపహార ణంబును నూతనవత్సబాలకల్పనంబును బ్రహ్మావినుతియు గోపాలనంబును గార్దభాసురహింసనంబును గాళియఫణిమర్దనంబును గరుడకాళియనాగవిరోధ కథనంబును ప్రలంబాసురహింసనంబును దవానలపానంబును వర్షర్తువర్ణనంబును శరత్కాలలక్షణంబును వేణువిలాసంబును హేమంతసమయసమాగమంబును గోపకన్యాచరితహావిష్యవ్రతంబును గాత్యాయనీసేవనంబును వల్లవీవస్త్రాపహార ణంబును విప్రవనితాదత్తాన్నభోజనంబు నింద్రయాగనివారణంబును నంద ముకుందసంవాదంబును బర్వతభజనంబును బాషాణసలిలవర్షంబును గోవర్ధ నోద్ధరణంబును వరుణకింకరుండు నందునిం గొనిపోయిన హరి దెచ్చుటయును వేణుపూరణంబును గోపికాజనఘోషనిర్గమనంబును యమునాతీరవనవిహరణం బును గృష్ణాంతర్ధానంబును ఘోషకామినీగణపరిదేవనంబును గోపికాన్వేష ణంబును గోపికాగీతలును హరిప్రసన్నతయును రాసక్రీడనంబును జలకేళియును సర్పరూపకుం డయినసుదర్శనవిద్యాధరుండు హరిచరణతాడనంబున నిజరూ పంబు వడయుటయును శంఖచూడుం డనుగుహ్యకుని వధించుటయు వృష భాసురవిదళనంబును నారదవచనంబున హరిజన్మకథ యెఱింగి కంసుండు దేవకీ వసుదేవుల బద్ధులం జేయుటయును ఘోటకాసురుం డయినకేశి యనుదనుజుని వధియించుటయును నారదస్తుతియును వ్యోమదానవమరణంబును నక్రూరగమ నంబును నక్రూరరామకృష్ణులసల్లాపంబును ఘోషనిర్గమనంబును యమునా జలాంతరాళంబున నక్రూరుండు హరివిశ్వరూపంబు గావించుటయు నక్రూరస్తవం బును మథురానగరప్రవేశంబును రజకివధయును వాయకిమాలాకారసమ్మానం బును గుబ్జాప్రసాదకరణంబును ధనుర్భంగంబును గంసుదున్న్వప్నంబును గువ లయాపీడపీడనంబును రంగస్థలప్రవేశంబును చాణూరముష్టికులవధయును గంస

వధయును వసుదేవదేవకీ బంధమోక్షణంబును నుగ్రసేనురాజ్యస్థాపనంబును రామకృష్ణులు సాందీపనివలన విద్య లభ్యసించుటయును సంయమనీనగరగమనంబును గురుపుత్రదానంబును నుద్ధవునిఘోషయాత్రయును భ్రమరగీతలును గుబ్జావాసగమనంబును గరినగరంబునకు నక్రూరుండు సని కుంతీదేవి నూరార్చుటయు కంసభార్య లగునస్తిప్రాస్తులు జరాసంధునకుం గంసుమరణం బెఱిం గించుటయును జరాసంధునిదండయాత్రయును మథురానగరనిరోధనంబును యుద్ధంబున జరాసంధుండు సప్తదశవారంబులు పలాయితుం డగుటయును నారదప్రేరితుండై కాలయవనుండు మథురపై దాడివెడలుటయును ద్వారకా నగరనిర్మాణంబును మథురాపురనివాసులం దనయోగబలంబున హరి ద్వారకా నగరంబునకుం దెచ్చుటయును గాలయవనుండు హరివెంటంజని గిరిగుహాయందు నిద్రితుం డైనముచుకుందునిశోపదృష్టివలన నీఱగుటయును ముచుకుందుండు హరిని సంస్తుతి చేసి తపంబునకుం జనుటయును జరాసంధుండు క్రమ్మఱి రామ కృష్ణులపై నేతెంచుటయును ప్రవర్షణపర్వతారోహణంబును గిరిదహనంబును గిరి డిగ్గ నుఱికి రామకృష్ణులు ద్వారకానగరంబునకుం జనుటయును రుక్మిణీ జననంబును రుక్మిణీసందేశంబును వాసుదేవాగమనంబును రుక్మిణీగ్రహణం బును రాజలోకపలాయనంబును రుక్మి యనువానిభంగంబును రుక్మిణీకల్యాణం బును ననుకథలు గల దశమస్కంధంబునందుఁ బూర్వభాగము. 1790

శ్రీ ర క్షు

శ్రీకృష్ణాయనమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

దశమస్కంధము, ఉత్తరభాగము

కర పరిశోషితర

త్నాకర కమనీయగుణగణాకర కారు

ణ్యాకర భీకరశరథా

రాకంపితదానవేంద్ర రామనరేంద్రా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖలపురాణవ్యాఖ్యాన వైఖరీసమే
తుం డైనసూతుం డిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డైనపరీక్షిన్న రేంద్రుండు
రుక్మిణీపరిణయానంతరంబున నైనకథావృత్తాంతం బంతయు వినిపింపు మనిన
శుకయోగీంద్రుం డి ట్లనియె. 2

ప్రద్యుమ్నకుమారచరిత్రప్రారంభము

ఉ. తా మరసాతునంశమున దర్పకుఁ డీశ్వరుకంటిమంటలం
దా మును దగ్ధుఁ డై పిదపఁ దత్పరమేశుని దేహలబ్ధికై
వేమఱు నిష్ఠఁ జేసి హరివీర్యమునం బ్రభవించె రుక్మిణీ
కామినిగర్భమం దసురఖండనుమూఁటమూ ర్తియో యనన్. 3

వ. అంత నాడింభకుండు ప్రద్యుమ్నుం డనుపేర విఖ్యాతుం డయ్యె నాశిశువు
సూతికాగృహంబునం దల్లిపాదిఁగిట నుండం దనకు శత్రుం డని యెఱింగి శంబ
రుం డనురాక్షసుండు దనమాయాబలంబునం గాకురూపియై వచ్చి కొనిపోయి
సముద్రంబులో వైచి తనగృహంబునకుం జనియె నంత నాశాబకుండు జలధి
జలంబునం దిగంబడ నొడిసి యొకమహామీనంబు మ్రింగె నందు. 4

క. జాలిఁ బడి పాఱుజలచర, జాలంబులఁ బోవ నీక చని రోషాగ్ని
జ్వాలలు నిగుడఁగ నూరక, జాలంబులు వైచిపట్టుజాలరు లంతన్. 5

వ. సముద్రంబులోన నామీనంబును దత్సహచరంబులైనమీనంబులనుం బట్టికొని
తెచ్చి శంబరునకుం గానికఁగా నిచ్చిన నతండు వండి తెం డని మహానసగృ
హంబునకుం బంచిన. 6

క. రాజునగరియడబాలలు, రాజీవముకడుపు వ్రచ్చి రాజనిభాస్యు్క
రాజశిశువుఁ గని చెప్పిరి, రాజీవదళాక్షి యైనకతికి నరేంద్రా. 7

వ. అంత నారదుండు వచ్చి బాలకునిజన్మంబును శంబరోద్యోగంబును మీనోదర ప్రవేశంబునుం జెప్పిన విని యారతి మాయావతి యనుపేర శంబరునియింటఁ బాతివ్రత్యంబు సలుపుచు దహనదగ్ధుం డయినతన కెనిమిటి శరీరధారణంబు సేయుట కెదురుచూచుచున్నయది గావున నయ్యర్భకుండు దర్పకుం డని తెలిసి మెల్లన పుత్రార్థిని యైనతెఱంగున శంబరునియనుమతి వడసి సూపకారుల యొద్ద నున్నపాపనిం దెచ్చి పోషించు చుండె నాకుమారుండును శీఘ్రికా లంబున నారూఢయౌవనుం డై. 8

క. సుందర మగుతనరూపము, సుందరు లొకమాఱు దేఱి చూచినఁ జాలున్
సౌందర్య మేమి చెప్పను, బొందెద మని డాయుబుద్ధిఁ బుట్టించు నృపా. 9

సీ. చక్కని వారలచక్కఁదనంబున కుపమింప నెవ్వఁడు యోగ్యుఁ డయ్యె
మిక్కిలితపమున మెఱియునంబికకు నై శంకరు నెవ్వఁడు సగము సేసె
బ్రహ్మత్వమును బొంది పరఁగువిధాతను వాణికై యెవ్వఁడు వాఁడి సెఱిచె
వేయిడాఁగులతోడివిబుధలోకేశుని మూర్తికి నెవ్వఁడు మూల మయ్యె

తే. మునులతాలిమి కెవ్వఁడు ముల్లుసూపు,భుగలమగువలనెవ్వండు మరులుకొలుపుఁ
గుసుమధనువున నెవ్వండు కొనువిజయము,చిగురుఁబాలున నెవ్వండుసిక్కుపఱుచు. 10

వ. అని తన్ను లోకులు వినుతించుప్రభావంబులు గలిగి పద్మదళలోచనుండును బ్రలంబబాహుండును జగన్మోహనా కారుండు నైనపంచబాణునిం గని లజ్జాహాస గర్భితంబు లైనచూపులం జూచుచు మాయావతి సురతభ్రాంతిఁ జేసినం జూచి ప్రద్యుమ్నుం డిట్లనియె. 11

మత్తకోకిలము. నాతనూభవుఁ డీతఁ డంచును నాన యించుక లేక యో
మాత నీ విదియేమి నేఁ డిటు మాతృభావము మాని సం
ప్రీతిఁ గామినిభంగిఁ జేసెదు పెక్కువిభ్రమముల్ మహా
ఖ్యాతవృత్తికి నీకు ధర్మము గాదు మోహము సేయఁగాన్. 12

వ. అనిన రతి యిట్లనియె నీవు నారాయణనందనుండ వైనకందర్పుండవు పూర్వ కాలంబున నేను నీకు భార్య నైనరతిని నీవు శిశు వై యుండునెడ నిర్దయుం డై దొంగిలి తల్లిం దొఱఁగఁ జేసి శంబరుండు కొనిపచ్చి నిన్ను నీరధిలో వైచిన నొక్కమీనంబు మ్రింగె మీనోదరంబు వెడలితీవు మీఁదటికార్య మాకర్ణింపుము.

క. మాయావి వీఁడు దుర్మతి, మాయఁడు సంగరములం దమర్త్యుల గెలుచున్
మాయికరణమున వీనిన్, మాయింపుము మోహనాది మాయలచేతన్. 14

మత్తకోకిలము. పాపకర్ముఁడు వీఁడు ని న్నిటఁ బట్టి తెచ్చిన లేచి నా
పాపఁ డెక్కడఁ బోయెనో సుతుఁ బాపితే విధి యంచుఁ దా

గ్రేపుఁ బాసినగోవుభంగిని ఖిన్న యై వడి గాఢసం
తాప యై నిను నోఁచి కాంచినతల్లి కు య్యిడ కుండునే. 15

వ. అని పలికి మాయావతి మహానుభావుం డైన ప్రద్యుమ్ననికి సర్వశత్రుమాయా
వినాశి యయినమహామాయావిద్య నుపదేశించె నివ్విధంబున. 16

మ. గురుమాయాహరణవేది యై కవచియై కోదండి యై బాణి యై
హరిజుం డోరినికాట వైచితివి నాఁ డంభోనిధిఁ బన్ను భూ
రరణాంభోనిధి వైతు నిన్ను నిదె వే రమ్మంచుఁ జీరెఁ మనో
హరదివ్యాంబరు నుల్ల సద్ధనుజసేనాడంబరుఁ శంబరున్.

చ. అదలిచి యిట్లు కృష్ణసుతుఁ డాడిననిష్ఠురభాషణంబులం
బదహత యై వడిం గవియుపన్నగ రాజముఁ బోలి శంబరుం
డదరుచు లేచి వచ్చి గద నచ్యుతనందను వ్రేసె నుజ్జ్వల
ద్భిదురకఠోరఘోషసమభీషణనాదము చేసి యార్చుచున్. 18

క. దనుజేంద్రుఁడు వ్రేసినగదఁ, దనగదచేఁ బాయ నడిచి దనుజులు చెదరఁ
దనుజాంతకునికుమారుఁడు, దనుజేశునిమీఁద నార్చి తనగద వైచెన్. 19

వ. అంత నారకృష్ణసుండు వెక్కసం బగురోసంబునఁ దనకుఁ దోల్లి మయుం డెఱిం
గించిన దైతేయమాయ నాశ్రయించి మింటికి నెగసి పంచబాణునిపై బాణ
వర్షంబు గురిసిన నమ్మహారథుండు నొచ్చియు సంచలింపక మచ్చరంబున సర్వ
మాయావినాశిని యైనసాత్త్వికమాయం బ్రయోగించి దనుజుని బాణవృష్టి
నివారించె మఱియు వాఁడు భుజగగుహ్యకపిశాచనూయలు పన్ని నొప్పించిన
నన్నియుం దప్పించి. 20

క. దండధరమూర్తిఁగైకొని, యొం డాడక చక్రిసూనుఁ డుగ్రతరాసిఁ
ఖండించె శంబరునితలఁ, గుండలకోటీరమణులు గుంభిని రాలన్. 21

క. చిగురాకడిదపుధారను, జగముల బరవశము సేయుచలపాదికి దొ
డ్డగునుక్కడిబంబునఁ దన, పగతుం దెగ వ్రేయు నెంతపని చింతింపన్. 22

క. చెగడుచు నుండఁగ శంబరుఁ దెగడుచుఁ బూవింటిజోదుధీరగుణంబుల్
వొగడుచుఁ గురిసిరి ముదమున, నెగడుచుఁగుసుమములమునురు నిర్జరు లధిపా

రతీదేవి ప్రద్యుమ్ననహిత యై గగనమార్గంబున ద్వారకకుఁబోవుట.

వ. ఇట్లు శంబరుని వధియించి విలసిల్లు చున్నయించువిలుకానిం గొంచు నాకాశ
చారిణియైనయారతీదేవి గగనపథంబుఁ బట్టి ద్వారకానగరోపరిభాగంబునకుం
జనుదెంచిన. 24

ఆ. మెఱుఁగుఁదీఁగెతోడి మేఘుంబుకైవడి, యువిదతోడ మింట నుండి కదలి
యరుగుదెంచె మదనుఁ డంగనాజనములు, మెలఁగు చున్నలోనిమేడకడకు. 25

మ. జలదశ్యాముఁ బ్రలంబబాహుయుగళుం జంద్రాననుఁ నీలసం

కులవక్రాలకుఁ బీతవాసు ఘనవక్షు సింహమధ్యు మహో
త్పలపత్రేక్షణు మందహాసలలితుం బంచాయుధు నీరజా
క్షులు దా రేపటిపాటు చూచి హరి యంచుం డాఁగి రయ్యె యొడన్. 26

క. కొందలు హరి యగు నందురు, కొందలు చిహ్నములు కొన్నికొన్ని హరికి లే
వందురు మెల్లనె తెలియుద, మందురు మరుఁ జూచి కొంద అబలలుగుమ్ములై.

క. హరి యని వెనుచని పిలవక, హరిఁ బోలెడువాఁడు గాని హరి గాఁ డనుచుక్
హరిమధ్య లల్లనల్లన, హరినందను డాయ వచ్చి ధాశ్చర్యమునన్ 28

ఉ. అన్నులు నేర వచ్చి మరు నందలిఁ జూడఁగఁ దాను వచ్చి సం
పన్న గుణాభిరామ హరిపట్టపుదేవి విదర్భపుత్రిక్రేఁ
గన్నుల నాకుమారకునికైవడి నేర్పడఁ జూచి బోటితోఁ
జన్నులు నేఁప నిట్లయె సంభ్రమదైన్యము లుల్లసిల్లఁగన్. 29

శా. ఈకంజేక్షణుఁ డీకుమారతిలకుం డీయిందుబింబాననుం
డీకంఠీరవమధ్యుఁ డిచ్చటికి నేఁ డెందుండి యేతెంచెనో
యీకల్యాణునిఁ గన్న భాగ్యవతి ము న్నేనోములఁ నోఁచెనో
యేకాంతామణియందు వీఁగి కనెనో యేకాంతుఁ డీకాంతునిన్. 30

శా. ఆలీ నాతొలుచూలిపాపనికి బోర్కాడించి నే సూతికా
శాలామధ్యవిశాలతల్పగత నై చన్నిచ్చి నిర్భింప నా
బాలుఁ నాచనుఁబాలకుం జెఱచి యేపాపాత్తు లేత్రోవ ము
న్నే లీలం గొనిపోయిరో శిశువుఁ దా నేతల్లి రక్షించెనో. 31

క. కొడుకఁడు నాపొదిగిటిలోఁ, జెడి పోయిననాఁటనుండి చెలియా తెలియం
బడ దేవార్తయు నతఁడే, వడుపున నెచ్చోట నిలిచి వర్తించెడినో. 32

క. ఇందాఁక వాఁడు బ్రదికిన, సందేహము లేదు దేహచాతుర్యవయ
స్సౌందర్యంబుల లోకులు, వందింపఁగ నితనియంతవాఁ డగుఁ జుమ్మీ. 33

మ. అతివా సిద్ధము నాఁటిబాలకున కీయాకార మీవర్ణ మీ
గతి యీహాసవిలోకనస్వరము లీగాంభీర్య మీకాంతి వీఁ
డతఁడే కాఁ దగు సున్నవారలకు నాయాత్తేశుసారూప్యసం
గతి సిద్ధింపదు వీనియందు మిగులం గౌతూహలం బయ్యెడిన్. 34

క. పొదలెడి ముదమునఁ జిత్తము, గదలెడి నాయెడమమాఁపు గన్నులవెంటం
బొదలెడి నానందాశ్రులు, మెఱలెడిఁ బాలిండ్లఁ బాలు మే నయ్యెడినో. 35

వ. అని డోలాయమానమానస యై వితర్కించుచు. 36

క. తనయుఁ డనినొడువఁ దలఁచును, దనయుండుగామున్న మిగులఁ దతిగొనిసవతుల్
దను నగిరొద రని తలఁచు న,తనుసంశయ ములమికొనఁగఁ దనుమధ్య మదిన్.

వ. ఇట్లు రుక్మిణీదేవి విచారించు చుండ లోపలినగరికావలివారివలన విని కృష్ణుండు

దేవకీవసుదేవులం దోడ్కొని చనుదెంచి సర్వజ్ఞుం డయ్యు నేమియు వివరింపక
యూర కుండె నంత నారదుండు సనుదెంచి శంబరుండు గుమారునిం గొనిపో
వుట మొదలైనవార్త లెఱిఁగించిన. 38

క. చచ్చినబాలుఁడు గ్రమ్మఱి, వచ్చినక్రియ వచ్చెఁ బెక్కువర్షములకు నీ
సచ్చరితు నేఁడు గంటిమి, చెచ్చెర ము న్నెట్టితపము సేయంబడెనో. 39

వ. అని యంతఁగపురకాంతలును దేవకీవసుదేవరామకృష్ణులును యథోచితక్రమం
బున నాదంపతుల దివ్యాంబరాభరణాలంకృతుల సత్కరించి సంతోషించిరి
రుక్మిణీదేవియు నందనుం గౌఁగిలించుకొని. 40

శా. అన్నా నాచనుఁ బాపి నిన్ను దనుజుం డంభోనిధిఁ వైచెనే
యిన్నేవర్షము లయ్యెఁ బాసి సుత నీ వేరీతి జీవించి యే
సన్నాహంబున శత్రు గెల్చితివో యాశ్చర్యంబు సంధిల్లెడిఁ
నిన్నుం గాంచితి నింతకాలమునకుఁ నే ధన్యతం జెందితిన్. 41

వ. అని కొమకుం జూచి సంతోషించి కోడలిగుణంబులు వైవారంబు సేసి వినో
దించు చుండె నంత ద్వారకానగరంబుప్రజలు విని హర్షించి రందు. 42

క. సిరిపెనిమిటిపుత్రకుఁ డగు, మరుఁ గని హరిఁ జూచినట్లు మాతలు దమలోఁ
గరఁగుదు రఁట పరకాంతలు, మరుఁ గని మోహాంధకారమగ్నులు గారే. 43

వ. అని చెప్పి శుకుం డి ట్లనియె. 44

శ్రీకృష్ణుండు లోకాపవాదనివృత్తికొఱకు స్యమంతకమణి దెచ్చుట

క. సత్రాజిత్తు నిశాచర, శత్రునకుం గీడు సేసి సద్వినయముతోఁ
బుత్రి స్యమంతకమణియును, మైత్రిం గొని తెచ్చి యిచ్చె మనుజాధీశా. 45

వ. అనిన విన రా జిట్లనియె. 46

ఆ. శౌరి కేమితప్పు సత్రాజితుఁడు సేసెఁ, గూఁతు మణిని నేల కోరి యిచ్చె
నతని కెట్లు గలిగె నాస్యమంతకమణి, విప్రముఖ్యనాకు విస్తరింపు. 47

వ. అనిన విని శుకయోగివర్యుం డి ట్లనియె సత్రాజిత్తనువాఁడు సూర్యునకు భక్తుం
డై చెలిమి సేయ నతనివలన సంతసించి సూర్యుండు స్యమంతకమణి నిచ్చె నా
మణి కంఠంబున ధరియించి సత్రాజిత్తు భాస్కరునిభంగి భాసమానుండై ద్వార
కానగరంబునకు వచ్చిన దూరంబున నతనిం జూచి జనులు మణిప్రభాపటలతేజో
హృతదృష్టు లయి సూర్యుం డని శంకించి వచ్చి హరి కిట్లనిరి. 48

క. నారాయణ దామోదర, నీరజదళనేత్ర చక్రి నిఖిలేశ గదా
ధారణ గోవింద నఘు,స్కారము యదుపుత్ర నిత్యకల్యాణనిధీ. 49

మ. దివిజాధీశ్వరు లిచ్చగింతురు గదా దేవేశ నిఁ జూడ యా
దవవంశంబున గూఢమూర్తివి జగత్త్రాణుండ వై యుండఁగా
భవదీయాకృతిఁ జూడ నేఁ డిదె రుచిప్రచ్ఛన్నదిగ్భాగుఁ డై

రవియో నీరజగర్భుడో యొకఁడు నేరఁ వచ్చె మార్గంబునన్. 50

వ. అని యిట్లు పలికిన మూఢజనులం జూచి గోవిందుండు నగి మణిసమేతుం డైన సత్రాజితుండు గాని సూర్యుండు గాఁ డని పలికె నంత సత్రాజితుండు శ్రీయుతం బయి మంగళాచారసంచారం బైనతనగృహంబునకుం జని మహీసురులచేత నిజదేవతామందిరంబున నమ్మణిశ్రేష్ఠంబు ప్రవేశంబు సేయించె నదియును బ్రతిదినంబు నెనిమిదిబారువులసువర్ణంబు గలిగించు చుండు. 51

క. ఏరా జేలెడువసుమతి, నారత్నము పూజ్యమాన మగు నక్కడ రో
గారిష్టసర్వమాయిక, మారీదుర్భిక్షభయము మాను నరేంద్రా. 52

క. అమ్మణి యాదవవిభునకు, నిమ్మని హరి యడుగ నాతఁ డీక ధనేచ్ఛం
బొమ్మని పలికెను జక్రికి, నిమ్మణి యీ కున్న మీఁద నే మా ననుచున్. 53

వ. అంత. 54

చ. అడరెడువేడ్కఁ గంఠమున నమ్మణిఁ దాల్చి ప్రసేనుఁ డొక్కనాఁ
డడవికి ఘోరవన్యమృగయారతి నేఁగిన వాని జంపి పై
బడి మణిఁ గొంచు నొక్కహరి పాఱఁగ దాని వధించి డాసి యే
ర్పడఁ గనె జాంబవంతుఁడు ప్రభాత్తదిగంతము నాస్యమంతమున్. 55

క. కని జాంబవంతుఁ డామణిఁ, గొనిపోయి సమీపశైలగుహాఁ జొచ్చి ముదం
బునఁ దనకూరిమిసుతకును, ఘనకేళీకందుకంబుగాఁ జేసె నృపా. 56

వ. అంత సత్రాజితుండు తనసహోదరుం డైనప్రసేనునిం గానక దుగిఖించుచు. 57

మ. మణికంఠంబునఁ దాల్చి నేఁ డడవిలో మాధవుఁడు వర్తింపఁగా
మణికై పట్టి వధించినాఁడు హరికిఁ మర్యాద లే దంచు దూ
షణముం జేయఁగ వానిదూషణముఁ గంసధ్వంసి యాలించి యే
వ్రణముఁ నాయెడ లేదు నింద గలిగెఁ వారించు టేరీతియో. 58

వ. అని వితర్కించి. 59

మ. తనవా రెల్లఁ బ్రసేనుజాడఁ దెలుపం దర్కించుచుఁ వచ్చి త
ద్వనవీథిం గనె నేలఁ గూలినమహాశ్వంబుం బ్రసేనుం బ్రసే
నుని హింసించినసింహముఁ మృగపతిఁ నొప్పించి ఖండించి యేఁ
గినభల్లూకము సొచ్చి యున్నగుహయుం గృష్ణుండు రోచిష్ణుఁ డై. 60

వ. కని తన వెంట వచ్చినప్రజల నెల్ల గుహాముఖంబున విడిచి సాహసంబున మహానుభావుం డైనహరి నిరంతరనిబిడాంధకారబంధురం బయి భయంకరం బై విశాలం బయినగుహాంతరాళంబు సొచ్చి చని యక్కడ నొక్కబాలిక కెదుర దర్శనీయకేళికందుకంబుగా వ్రేలం గట్టఁబడినయమ్మణిశ్రేష్ఠంబుఁ గని హరింప నిశ్చయించి. 61

క. మెల్లనె పదము లిడుచు యదు, వల్లభుఁ డాశిశువుకడకు వచ్చిన గుండెల్

జ ల్లనఁగఁ జూచి కంపము, మొల్లంబుగ దానిదాది మొఱి వెట్టె నృపా. 62

వ. అంత నాధ్వని విని బలవంతుం డైనజాంబవంతుండు వచ్చి తనస్వామి యని కృ
ష్ణు నెఱుంగక ప్రాకృతపురుషుం డని తలంచి కృష్ణునితో రణంబుచేసె నందు.

క. పలలమునకుఁ బోరెడుడే, గలక్రియ శస్త్రములఁ దరులఁ గరముల విజయే
చ్ఛల నిరువదియొనిమిదిన, ములు వోరిరి నగచరేంద్రముఖ్యుఁడు హరియున్.

క. అడిదములుఁ దరులుఁ విఱిగిన, బెడిదము లగుమగతనములఁ బిఱుతివక వడిం
బిడుగులవడువునఁ బడియొడి, పిడికిటిపోటులను గలన బెరసి రిరువురున్. 65

శా. స్పష్టాహంకృతు లుల్లసిల్ల హరియుఁ భల్లూకలోకేశుఁడుఁ
ముష్టిముష్టి నహార్నిశంబు జయసమ్మోహంబునం బోరుచోఁ
బుష్టిం బాసి ముకుందముష్టిహతులం బూర్ణశ్రమోపేతుఁ డై
పిష్టాంగోరుశరీరుఁ డై యతఁడు దా భీతాత్ముఁ డై యిట్లనున్. 66

వ. దేవా నిన్నుఁ బురాణపురుషు నధీశ్వరు విష్ణుం బ్రభవిష్ణు నెఱుంగుదు సర్వ
భూతంబులకుం బ్రాణప్రతాపధైర్యబలంబులు నీవ విశ్వంబునకు సర్గస్థితిల
యంబు లెవ్వ రాచరింతురు వారికి సర్గస్థితిలయంబులఁ జేయునీశ్వరుండవు నీవ
యాత్మవు నీవ యని మతియును. 67

సీ. బాణాగ్ని నెవ్వఁడు పఱిపి పయోరాశి నింకించి బంధించి యేపు మాపెఁ
బరఁగ నెవ్వఁడు ప్రతాప ప్రభారాశిచే దానవగర్వాంధతమస మడఁచెఁ
గంజాతములు ద్రెంచుకరిభంగి నెవ్వఁడు దశకంధుకంఠ బృందములు ద్రుంచె
నాచంద్రసూర్య మై యమరులంకారాజ్యమునకు నెవ్వఁడు విభీషణుని నిలిపె
తే. నన్ను నేలినలోకాధినాథుఁ డెవ్వఁ, డంచితో దారకరుణారసాబ్ధి యెవ్వఁ
డాతఁడవు నీవ కావె మహాత్మ నేఁడు, మాఱుపడి యొగ్గు సేసితి మఱువ వలయు. 68

వ. అని యిట్లు పరమభక్తుం డైనజాంబవంతుండు వినుతించిన సతనిశరీరనిగ్రహ
నివారణంబుగా భక్తవత్సలుం డైనహరి దనకరంబున నతనిమేను నిమిరి మేఘ
గంభీరభాషణంబుల నిట్లనియె. 69

క. ఈమణి మాచేఁ బడె నని, తామసు లొనరించునింద దప్పెడుకొఱకై
నీమందిర మగుబిలమున, కే మరుదెంచితిమి భల్లుకేశ్వర వింటే. 70

వ. అనిన విని సంతసించి జాంబవంతుఁడు మణియునుం దనకూఁతు జాంబవతి యను
కన్యకామణియునుం దెచ్చి హరికిఁ గానికఁగా సమర్పించె నటమున్న హరి
వెంట వచ్చినవారలు బిలంబువాకిటం బండ్రెండుదినంబులు హరిరాక కెదురు
చూచి వేసరి వగచి పురంబునకుం జని రంత దేవకీవసుదేవులును రుక్మిణియును
మిత్రబంధుజ్ఞాతిజనులును గుహ సొచ్చి కృష్ణుఁడు రాక చిక్కె నని శోకించి. 71

క. దుర్గమ మగుబిలమున హరి, నిర్గతుఁ డై చేరవలయు నేఁ డని పౌరుల్
వర్గము లై సేవించిరి, దుర్గం గృతకుశలమార్గఁ దోషితభర్గున్. 72

క. డోలాయితమానసు లై, జాలింబడి జనులు గొలువఁ జండిక పలికెఁ
బాలామణితో మణితో, హేలాగతి వచ్చు నంబుజేక్షణుఁ డనుచున్. 73

క. యత్నము సఫలం బయిన స, పత్నసమూహాములు బెగడఁ బద్మాక్షుండా
రత్నముతోఁ గన్యాజన, రత్నముతోఁ బురికి వచ్చె రయమున నంతన్. 74

క. మృతుఁ డైనవాఁడు పునరా, గతుఁ డైన క్రియం దలంచి కన్యామణిసం
యుతుఁడై వచ్చినహరిఁ గని, వితతోత్సవకౌతుకముల వెలసిరి పౌరుల్. 75

వ. ఇట్లు హరి దనపరాక్రమంబున జాంబవతీదేవిం బరిగ్రహించి రాజసభకు సత్రా
జిత్తుం బిలిపించి తద్వృత్తాంతం బంతయు నెఱింగించి సత్రాజిత్తునకు మణి నిచ్చె
నతండును సిగ్గువడి మణిం బుచ్చుకొని పశ్చాత్తాపంబు నొందుచు బలవద్వి రో
ధంబునకు వెఱచుచు నింటికిం జని. 76

క. పాపాత్ములపాపములం, బాపంగా నోపునట్టిపద్మాక్షునిపైఁ
బాపము గల దని నొడివిన, పాపాత్మునిపాపమునకుఁ బారము గలదే. 77

మ. మితభాషిత్వము మాని యేల హరిపై మిథ్యాభియోగంబునే
సితిఁ బాపాత్ముఁడ నర్థలోభుఁడను దుశ్చిత్తుండ మత్తుండ దు
ర్మతి నీదేహముఁ గాల్పనే దురిత మేమార్గంబునం బాయు నే
గతిఁ గంపారి ప్రసన్నుఁడై మనుచు నక్రూరుం గారుణ్యభావంబునన్. 78

ఆ. మణిని గూఁతు నిచ్చి మాధవుపదములు, పట్టుకొంటి నేని బ్రదుకు గలదు
సంతసించు నతఁడు సదుపాయ మగు నిది, సత్య మితరవృత్తిఁ జక్కఁబడదు. 79

మ. అని యిబ్భంగి బహుప్రకారముల నేకాంతస్థుఁడై యింటిలోఁ
దనబుద్ధిం బరికించి నీతి గని సత్రాజిత్తు సంప్రాప్తశో
భనుఁడై యిచ్చె విపత్పయోధితరికిఁ భామామనోహారికిఁ
దనుజాధీశవిదారికిఁ హరికిఁ గాంతారత్నముఁ రత్నమున్. 80

ఉ. తామరసాక్షుఁ డచ్యుతుఁ డుదారయశోనిధి పెండ్లియాడె నా
నామనుజేంద్రనందితగుణస్థితిలక్షణసత్యభామ సు
ద్దామపతివ్రతాత్వనయధర్మవిచక్షణతాదయాయశో
కామను సత్యభామను ముఖద్యుతినిర్జితసోమ నయోడన్. 81

క. మణి యిచ్చినాఁడు వాసర, మణి నీకును మీకుఁ గలవు మణులు కుమారీ
మణి చాలు నంచుఁ గృష్ణుఁడు, మణి సత్రాజిత్తునకును మరలఁగ నిచ్చెన్. 82

వ. అంత నక్కడఁ గుంతీసహితులు లయినపాండవులు లాక్షాగారంబున దగ్ధులై రని
విని నిఖిలార్థదర్శనుం డయ్యాను గృష్ణుండు బలభద్రసహితుం డై కరినగరం
బునకుం జని కృపవిదురగాంధారీభీష్మద్రోణులం గని దుఃఖోపశమనాలాపంబు
లాడుచుండె నయోడ. 83

శతధన్వుఁడు సత్రాజితునిఁ జంపి మణి నపహరించుట

సీ. జగతీశ వినవయ్య శతధన్వుఁ బొడగని యక్రూరకృతవర్మ లాప్తవృత్తి

మన కిత్తు ననుచు సమ్మతిఁ జేసి తనకూఁతుఁ బద్మాతునకు నిచ్చి పాడి దప్పె
ఖలుఁడు సత్రాజితుఁ డలయ కేక్రియనైన మణిపుచ్చుకొనుము నీమతము మెఱసి
యని తన్నుఁ బ్రేరేప నాశతధన్వుండు పశువుఁ గటికివాఁడు పట్టిచంపు

ఆ. కరణి నిమిర వోవఁ గడఁగి సత్రాజిత్తుఁ, బట్టి చంపి వానిభామ లెల్ల
మొఱలువెట్ట లోభమునఁ జేసి మణి గొంచుఁ,జనియె నొక్కనాఁడు జనవరేణ్య. 84

వ. ఇట్లు హతుం డైనతండ్రిం గని శోకించి సత్యభామ యతనిం ధైలద్రోణియం
దుఁ బెట్టించి హస్తిపురంబునకుం జని సర్వజ్ఞుం డైనహరికి సత్రాజిత్తుమరణంబు
విన్నవించిన హరియును బలభద్రుండు నీశ్వరు లయ్యును మనుష్యభావంబుల
విలపించి రంత బలభద్రసత్యభామాసమేతుం డై హరి ద్వారకానగరంబునకు
మరలి వచ్చి శతధన్వుం జంపెద నని తలంచిన నెఱింగి శతధన్వుండు ప్రాణభ
యంబునఁ గృతవర్మనింటికిఁ జని తనకు సహాయుండవు గమ్మని పలికినం గృత
వర్మ యిట్లనియె. 85

ఉ. అక్కట రామకృష్ణులు మహాత్ములు వారల కెగ్గు సేయఁగా
నిక్కడ నెవ్వఁ డోపు విను మేర్పడఁ గంసుఁడు బంధుయుక్తుఁ డై
చిక్కఁడె మున్ను మాగధుఁడు సేనలతోఁ బదియేడుతోయముల్
దిక్కులఁ బాఱఁడే మునకు దృష్టము వారలలావు వింతయే. 86

వ. అని యుత్తరంబు సెప్పిన విని శతధన్వుం డక్రూరునియింటికిం జని హరితోడి
పగకుం దోడు రమ్మని చీరిన నక్రూరుండు హరిబలపరాక్రమధైర్యస్థైర్యంబు లుగ్గ
డించి మఱియు ని ట్లనియె. 87

సీ. ఎవ్వఁడు విశ్వంబు నెల్ల సలీలుఁ డై పుట్టించు రక్షించుఁ బొలియఁజేయు
నెవ్వనిచేష్టల నెఱుఁగరు బ్రహ్మాదు లెవ్వనిమాయ మోహించు భువన
మేడేండ్లపాపఁ డై యేవిభుఁ డొకచేత గోవర్ధనమునకై కొండ నెత్తె
నెవ్వఁడు కూటస్థుఁ డీశ్వరుఁ డద్భుతకర్తుఁ డనంతుండు కర్మసాక్షి

తే. యట్టిఘనునకు శౌరికి ననవరతము, మ్రొక్కెదము గాక విద్వేషమునకు నేము
వెఱతు మెల్లము నీ వొండువెంటఁబొమ్ము,చాలుఁబదివేలువచ్చె నీసఖ్యమునను. 88

వ. అని యిట్లక్రూరుం డుత్తరంబు వలికిన నమ్మహామణి యక్రూరునియొద్ద నునిచి
వెఱచి శతధన్వుండు తురగారూఢుం డై శతయోజనదూరంబు సనియె గరుడ
కేతనాలంకృతం బైన తే రెక్కి రామకృష్ణులు వెనుచని రంత నతండును మిథి
లానగరంబుఁ జేరి తత్సమీపంబునందు. 89

చ. తురగము డిగ్గి తల్లడముతో శతధన్వుఁడు పాదచారి యై
పరువిడఁ బోకు పోకు మని పద్మదళాక్షుఁడు గూడఁ బాఱఁ భీ
కరగతి వానిమస్తకము ఖండిత మై పడ వ్రేసెఁ జక్రముం
బరిహతదైత్యచక్రముఁ బ్రభాచయమోదిత దేవచక్రమున్. 90

వ. ఇట్లు హరి శతధన్వుని వధియించి వానివస్త్రంబులందు మణి వెదకి లే కుండుటఁ దెలిసి బలభద్రునికడకు వచ్చి శతధన్వుం డూరక హతుం డయ్యె మణి లే దనిన బలభద్రుఁ డిట్లనియె. 91

సీ. ఆమణి శతధన్వుఁ డపహరించుట నిక్క మెవ్వరిచే దాఁప నిచ్చినాఁడొ
వేగమె నీ వేఁగి వెదకుము పురిలోన వై దేహు దర్శింప వాంఛ గలదు
పోయి వచ్చెద నీవు పొ మ్మని వీడ్కొని మెల్లన రాముండు మిథిలఁ జొచ్చి
పోయిన జనకుండు పొడగని హర్షించి యెంతయుఁ బ్రియముతో నెదురువచ్చి

తే. యర్ఘ్యపాద్యాదికృత్యంబు లాచరించి, యిచ్చగించినవస్తువు లెల్ల నిచ్చి
యుండుమని భక్తిచేసిన నుండె ముసలి,కువలయేశ్వర మిథిలలోఁ గొన్ని యేండ్లు. 92

వ. అంత దుర్యోధనుండు మిథిలానగరంబునకుం జనుదెంచి జనకరాజుచేత సమ్మా నితుం డై. 93

క. చలమున గాంధారేయుఁడు, లలితగదాయుద్ధకౌశలము నేర్చెఁ దగ్గ
హలిచే నాశ్రితనిర్జర, ఫలిచేఁ ద్రైలోక్యవీరభటగణబలిచేన్. 94

ఆ. అటఁ గృష్ణుండును ద్వారకానగరంబునకుం జని శతధన్వనిమరణంబును మణి లే కుండుటయును సత్యభామకుం జెప్పి సత్యభామాప్రియకరుండు గావున సత్రా జిత్తునకుఁ బరలోకక్రియలు సేయించె నక్రూరకృతవర్త్మలు శతధన్వామరణంబు విని వెఱచి ద్వారకానగరంబు వెడలి బహుయోజనదూరభూమికిం జని రక్షా రుండు లేమిఁజేసి వానలు లేక మహోత్పాతంబులును శరీరమానసతాపంబు లును ద్వారకానగరవాసులకు సంభవించిన నందులవృద్ధజనులు వెగడి హరి కిట్లనిరి. 95

సీ. కమలాక్షు వినవయ్య కాశీశుఁ డేలెడికుంభిని వానలు గురియ కున్నఁ
గోరి శ్వఫల్కునిఁ గొనిపోయి యతనికిఁ గాందిని యనియెడు కన్య నిచ్చి
కాశీవిభుండు సత్కారంబు సేసిన వానలు గురిసె నావసుధమీఁద
నాతనిపుత్రకుఁ డైనయక్రూరుండు నంతటివాఁడు మహాతపస్వి

ఆ. మరలి వచ్చె నేని మాను నుత్పాతంబు, లెల్ల వాన గురియు నీస్థలమున
దేవ యతనిఁ దోడి తెప్పింపు మన్నింపు, మాన వలయుఁ బీడ మానవులకు. 96

వ. అని పలుకు పెద్దలపలుకు లాకర్ణించి దూతలం బంపి కృష్ణుం డక్రూరుని రావించి పూజించి ప్రియకథలు కొన్ని సెప్పి సకలలోకజ్ఞుండు గావున మృదుమధుర భాషణంబుల నతని కిట్లనియె. 97

సీ. తా నేఁగుచో శతధన్వుండు మణిఁ దెచ్చి నీయింటఁ బెట్టుట నిజము దెలిసి
నాఁడ సత్రాజిత్తునకుఁ బుత్రకులు లేమి నతనికిఁ గార్యంబు లాచరించి
విత్తంబు ఋణమును విభజించుకొనియెడ రతనిపుత్రిక లెల్ల నతఁడు పరుల
చేత దుర్మరణంబుఁ జెందినాఁ డతనికై సత్కర్మములు మాఁడ జరప వలయు

ఆ. మణి గ్రహింపు మీవ మాయన్న నను నమ్మఁ, డెలమి బంధుజనుల కెల్లఁజూపు
మయ్య నీగృహమున హాటకవేదికా, సహితమఖము లమరు సంతతమును. 98

వ. అని యిట్లు సామవచనంబులు హరి వలికిన నక్రూరుండు వస్త్రచ్ఛన్నం బైన
మణిం దెచ్చి హరి కిచ్చిన. 99

ఉ. సంతస మంది బంధుజనసన్నిధికిఁ హరి దెచ్చి చూపె న
భ్రాంతవిభాసమానఘృణిజాలపలాయితభూనభోంతర
ధ్వాంతము హేమభారచయవర్ణవిస్ఫితదేవమానవ
స్వాంతముఁ గీర్తిపూరితదిశావలయాంతము నాస్యమంతమున్. 100

క. చక్రాయుధుఁ డీక్రియఁ దన, యక్రూరత్వంబు జనుల కందఱకును ని
ర్వక్రముగఁ దెలిపి క్రమ్మఱి, నక్రూరుని కిచ్చె మణిఁ గృపాకలితుం డై. 101

క. ఘనుఁడు భగవంతుఁ డీశ్వరుఁ, డనఘుఁడు మణి దెచ్చి యిచ్చినట్టికథనముఁ
వినినఁ బఠించినఁ దలఁచిన, జనులకు దుర్యశముఁ బాపసంఘముఁ దలఁగున్.

శ్రీకృష్ణుం డింద్రప్రస్థపురంబున కరుగుట

వ. అంత నొక్కనాఁడు పాండవులం జూడ నిశ్చయించి సాత్యకిప్రముఖయాదవులు
గొలువఁ బురుషోత్తముం డింద్రప్రస్థపురంబునకుం జనినం బ్రాణంబుం గనిన
యింద్రియంబులభంగి వా రఖిలేశ్వరుం డైనహరిం గని కౌఁగిలించుకొని కృష్ణుని
దివ్యదేహసంగమంబున నిర్ధూతకల్మషు లై యనురాగహాసవిభాసితం బైనము
కుందముఖారవిందంబు దర్శించి యానందంబు నొందిరి గోవిందుండును యుధి
ష్ఠిరభీమసేనులచరణంబులకు నభివందనంబులు సేసి యర్జును నాలింగంబున స
త్కరించి, నకులసహదేవులు మ్రొక్కిన గ్రుచ్చి యెత్తి యుత్తమపీఠంబున నాసీ
నుండై యుండె నప్పుడు. 103

క. చంచద్భుజకుచభారా, కుంచిత యై క్రొత్తపెండ్లికూఁతు రగుట నిం
చించుక సిగ్గు జనింపఁగఁ, బాంచాలతనూజ మ్రొక్కెఁ బద్మాక్షునకున్. 104

వ. అంత సాత్యకి పాండవులచేతం బూజితుండై యొక్కపీఠంబున నాసీనుం డై
యుండెఁ దక్కినయనుచరులును వారిచేతఁ బూజితు లై కొలిచి యుండిరి హరి
యుం గుంతీదేవికడకుం జని నమస్కరించి యిట్లనియె. 105

క. అత్తా కొడుకులుఁ గోడలుఁ, జిత్తానందముగఁ బనులు సేయఁ గనాత్తా
యత్తానుగవై యాజ్ఞా, సత్తాదులు గలిగి మనుదె సమ్మోదమునన్. 106

చ. అనవుఁడు ప్రేమవిహ్వలత నందుచు గద్గదభాషణంబులం
గనుఁగవ నశ్రుతోయములు గ్రమ్మఁగ గుంతి సుయోధనుండు సే
సినయపకారముం దలఁచి చెందినదుఃఖము లెల్లఁ జెప్పి యా
దనుజవిరోధి కిట్లనియె దద్దయుఁ బెద్దతీకంబు సేయుచున్. 107

సీ. అన్న నీచుట్టాల నరయుదు మటివవు నీవు ప్రత్తెంచిన నెమ్మితోడ

మాయన్న యేలెంచి మముఁ జూచి పోయెను నిల్చి యున్నారము నీబలమున
నాపిన్నవాండ్రకు నాకు ది క్కెవ్వరు నేఁ డాదిగా నింక నీవె కాక
యఖిలజంతువుల కీ వాత్మవు గావునఁ బరులు నావా రని భ్రాంతి సేయ

తే. వయ్య నాభాగ్యమెట్టిదో యనవరతముఁ, జిత్తముననుండి కరుణ మాచిక్కలెల్లఁ
బాపు చుందువుగాదె యోపరమపుణ్య, యదుకుమారవరేణ్య బుధాగ్రగణ్య.

వ. అనిన యుధిష్ఠిరుం డిట్లనియె. 109

ఉ. పట్టఁగ లేరు నిన్నుఁ దమభావములందు సనంతనాదు లే
పట్టున నైన నట్టిగుణభద్రచరిత్రుఁడ వీవు నేఁడు మా
చుట్టమ వంచు వచ్చెదవు చూచెద వల్పుల మైనమమ్ము నే
మెట్టితపంబు చేసితి మధీశ్వర పూర్వశరీరవేళలన్. 110

వ. అని ధర్మజుండు దన్నుఁ బ్రార్థించిన నింద్రప్రస్థపురంబు వారలకు నయనానందం
బు సేయుచు హరి గొన్ని నెలలు వసియించి యుండె నం దొక్కనాఁడు. 111

మ. తురగశ్రేష్ఠము నెక్కి కంకటధనుస్త్రాణీకరోపేతుఁ డై
హరితోడ్త వనభూమి కేఁగి విజయుం డాసక్తుఁ డై చంపె శం
బరశార్దూలతరక్షుశల్యచమరీభల్లూకగంధర్వకా
సరకంఠీరవఖడ్గకోలహరిణీసారంగముఖ్యంబులన్. 112

క. అచ్చోటఁ బవిత్రము లై, చచ్చినమృగరాజి నెల్ల జననాథునకుం
దెచ్చి యొసంగిరి మెచ్చుగఁ, జెచ్చెర నరుఁ గొల్చి యున్న సేవకు లధిపా. 113

వ. అంత నర్జునుండు నీరువట్టున డస్సిన యమునకుం జని యమ్మహారథు లై ననరనా
రాయణు లందు వార్చి జలంబులు ద్రావి యొకపులినప్రదేశంబున నుండి. 114

చ. ఉపగతు లై నయట్టిపురుషోత్తమపార్థులు గాంచి రాపగా
విపులవిలోలనీలతరవీచికలందు శిరోజభారరు
చ్యపహసితాళిమాలిక నుదంచితబాలశశిప్రభాతికం
ధపనునిబాలికఁ బదనదర్పణతుల్యకపోలపాలికన్. 115

వ. కని యచ్యుతుండు వంచిన విప్పచ్చుండు సని యాకన్య కిట్లనియె. 116

మ. సుభతీ యెవ్వరిదాన వేమికొఱ కిచ్చోటం బ్రవర్తించె దె
య్యది నీనామము గోర్కి యెట్టిది వివాహాకాంక్షతోఁ గూడి యా
నదికిఁ వచ్చినజాడ గానఁబడె ధన్యం బయ్యె నీరాక నీ
యుదయాదిస్థితి నెల్లఁ జెప్పు మబలా యుద్యత్కరంగేఁణా. 117

వ. అనిన నర్జునునకుఁ గాళింది యి ట్లనియె. 118

మ. నరవీరోత్తమ యేను సూర్యునిసుతఁ నాపేరు కాళింది భా
స్కరసంకల్పితగేహమందు నదిలోఁ గంజాక్షు విష్ణుం బ్రభుఁ
వరుఁ గాఁ గోరి తపంబు సేయుదు నొరఁ వాంఛింపఁ గృష్ణుండు వ

న్యరతిఁ వచ్చి వరించు నంచుఁ బలికెఁ నాతండ్రి నాతోడుతన్. 119

వ. అనిన విని ధనంజయుం డానీలవేణిపలుకులు హరికిం జెప్పిన విని సర్వజ్ఞుం డైన హరియు హరిమధ్యను రథంబుమీఁద నిడుకొని ధర్మరాజుకడకుం జని వారలు గోరిన విశ్వకర్మను రావించి వారిపురం బతివిచిత్రంబు సేయించె. 120

క. దేవేంద్రు నిఖాండవ మ, ప్పావకునకు నీఁ దలంచి పార్థుని రథికుం
గావించి సూతుఁ డయ్యెను, గోవిందుఁడు మఱఁదితోడికూరిమి వెలయన్. 121

వ. ఇట్లు నరనారాయణులు సహాయులుగా దహనుండు ఖాండవవనంబు దహించి సంతసించి విజయునకు నక్షయతూణీరంబులు నభేద్యకవచంబును గాండీవ మనియెడిబాణాసనంబును దివ్యరథంబును ధవళరథ్యంబులు నిచ్చె నందు. 122

ఉ. వాసవసూనుచేఁ దనకు వహ్నిశిఖాజనితోగ్రవేదనల్
వాసినఁ జేసి యొక్కసభ పార్థున కిచ్చె మయుండు ప్రీతుఁ డై
యాసభలోనఁ గాదె గమనాగమనంబులఁ గౌరవేంద్రుఁ డు
ల్లాసముఁ బాసి యుండుట జలస్థలనిర్ణయబుద్ధిహీనుఁ డై. 123

శ్రీకృష్ణుండు కాళింది మిత్రవింద నాగ్నజితి భద్రలక్షణ యనువారలఁ బరిణయం బగుట

వ. అంతం గృష్ణుండు ధర్మరాజప్రముఖుల వీడుకొని సాత్యకిప్రముఖసహచరులు గొలువ మరలి తనపురంబునకుం జనుదెంచి బంధుజనంబులకుఁ బరమానందం బు సేయుచు నొక్కపుణ్యదివసంబున శుభలగ్నంబునం గాళిందిం బెండ్లి యయ్యె మఱియు నవంతిదేశాధీశ్వరు లైనవిందానువిందులు దుర్యోధనునకు వశ్యులై హరికి మేనత్త యైనరాజాధిదేవికూఁతు లైనతమచెలియలివివాహంబు నేయ నుద్యోగించి స్వయంవరంబుఁ జాటించిన. 124

క. భూరమణులు సూడఁగ హరి, వీరతఁ జేకొనియెఁ మిత్రవిందను నిత్యా
పూరితసుజనానందం, జారుచికురకాంతివిజితషట్పదబృందన్. 125

సీ. జననాథ వినుము కోసలదేశ మేలెడి నగ్నజిత్తనునరనాథుఁ డొకఁడు
సుమతి ధార్మికుఁడు దత్సుత నాగ్నజితి యనుకన్యక గుణవతి గలదు దానిఁ
బెండ్లియాడుటకు నై పృథివీశు లేతెంచి వాఁడికొమ్ములు గలవాని వీర
గంధంబు సోఁకినఁ గాలుత్రవ్వెడివాని నతిమదమత్తంబు లైనవాని

తే. గోవృషంబుల నేడింటిఁ గూర్చి తిగిచి, బాహుబలమున నెవ్వఁడు పట్టి కట్టు
నతఁడు కన్యకుఁ దగువరుం డనిన వానిఁ. బట్టఁ జాలక పోదురు ప్రజలు బెగడి.

వ. ఇట్లు గోవృషంబుల జయించినవాఁ డక్కన్యకు వరుం డనిన భగవంతుం డైన హరి విని సేనాపరివృతుం డై కోసలపురంబునకుం జనినఁ గోసలాధీశ్వరుండు హరి నెదుర్కొని యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి పీఠంబు సమర్పించి ప్రతివందితుం డై యున్న యెడ. 127

క. ఆరాజకన్య ప్రియమున, నారాజీవాక్షు మోహనాకారుఁ డ్రిలో

కారాధితు మాధవుఁ దన, కారాధ్యుం డైననాథుఁ డని కోరె నృపా. 128

వ. మఱియు నక్కన్యకారత్నంబు తనమనంబున. 129

ఆ విష్ణుఁ డవ్యయుండు విభుఁడు గావలె నని, నోఁచినట్టితొంటినోముఫలము
సిద్ధ మయ్యె నేనిఁ జేకొనుఁ బో నన్నుఁ, జక్రధరుఁడు వైరిచక్రహరుఁడు. 130

మ. సిరియుం బద్మభవేశదిక్పతులు ముక్త సేవించి యొవ్వానిశ్రీ
చరణాంభోజపరాగముక్త శిరములక్త సమ్యగ్గతిం దాల్తు రీ
ధరణీచక్రభరంబు వాపుటకు నుద్యత్కేళిమూర్తుల్ దయా
పరుఁ డై యెవ్వఁడు దాల్చునట్టిహరి యెబ్భంగిం బ్రవర్తించునో. 131

వ. అని యిట్లు నాగ్నజితి విచారించునెడఁ గృష్ణుం డారాజుం జూచి మేఘగంభీర
నినదంబున ని ట్లనియె. 132

క. అన్యుల యాచింపరు రా,జన్యులు సౌజన్యకాంక్షఁ జనుదెంచితి మీ
కన్యక వేఁడెద నిమ్మా, కన్యాశుల్కదుల మేము గాము నరేంద్రా. 133

వ. అనిన విని రా జి ట్లనియె. 134

శా. కన్యం జేకొన నిన్నిలోకముల నీకన్నఁ ఘనుం డైనరా
జన్యుం డెవ్వఁడు నీగుణంబులకు నాశ్చర్యంబునుం బొంది తా
ననన్యారంభము మాని లక్ష్మి భవదీయాంగంబునఁ నిత్య యై
ధన్యత్వంబునఁ జెంది యున్నది గదా తాత్పర్యసంయుక్తయై. 135

శా. చంచద్గోవృషసప్తకంబుఁ గడిమిఁ కైరించి యెవ్వాఁడు భం
జించుఁ వానికిఁ గూఁతు నిత్తు నని యేఁ జీరించినఁ వైభవో
దంచద్గర్వులు వచ్చి రాజతనయుల్ తత్పాదశృంగాహతిం
గించిత్కాలము నోర్వ కేగుదు రనిం గేడించి భిన్నాంగులై. 136

శా. ఉష్ణాంశుండు తమంబుఁ దోలుక్రియ నీ వుగ్రాహవక్షోణిలోఁ
గృష్ణా వైరులఁ దోలినాఁడవు రణక్రీడావిశేషంబులఁ
నిష్ణాతుండవు సప్తగోవృషములఁ నేఁ డాజి భంజించి రో
చిష్ణుత్వంబున నేఁడు సేకొనుము మాశీతాంశుబింబాననన్. 137

వ. అని నగ్నజిత్తు దనకూఁతువివాహంబునకుం జేసినసమయంబు సెప్పిన విని. 138

చ. కనియె నఘారి వత్సబకకంసవిదారి ఖలప్రహారి దా
ఘనతరకిల్బిషంబుల నగణ్యభయంకరపౌరుషంబులఁ
సునిశితశృంగనిర్ధళితశూరసమూహముఖామిషంబులఁ
హాననగుణోన్నిషంబుల మహాపరుషంబుల గోవృషంబులన్. 139

ఉ. చేలము సక్కఁ గట్టుకొని చిత్రగతిఁ వడి నేడుమూర్తులై
బాలుఁడు దారురూపములఁ బెట్టెడుకైవడిఁ బట్టి వీరశా
ర్దూలుఁడు గ్రుద్ది నేలఁ బడఁ ద్రోచి మహోద్ధతిఁ గట్టి యాఁబ్బె భూ

పాలకు లెల్ల మెచ్చ వృషభంబులఁ బర్వతసన్నిభంబులన్. 140

వ. ఇట్లు వృషభంబుల నన్నిటినిం గట్టి యీడ్చినం జూచి హరికి నగ్నజిత్తు నాగ్న
జితి నిచ్చిన విధివత్ప్రకారంబునం బెండ్లియయ్యె నారాజసుందరు లానందంబు
నం బొంది రాసమయంబున బ్రాహ్మణాశీర్వాదంబులును గీతపటహశంఖకాహళ
భేరిమృదంగనినదంబులును జెలంగె నంత నాగోసలేంద్రుండు దంపతుల రథా
రోహణంబు సేయించి పదివేలధేనువులును విచిత్రాంబరాభరణభూషిత లైన
యువతులు మూఁడువేలును దొమ్మిదివేలగజంబులును గజంబులకు శతగుణము
లై నరథంబులును రథంబులకు శతగుణంబు లైనహయంబులును హయంబులకు
శతగుణాధికం బై నభటసమూహంబును నిచ్చి పుత్తెంచిన వచ్చునప్పుడు. 141

ఉ. భూతి యొలర్పఁ గోసలునిపుత్రిక కై చనుదెంచి తొల్లి యాఁ
బోతులచేత నోటువడి పోయినభూపతు లెల్ల మాధవుం
డాతరుణిక వరించుట చరావలిచే విని త్రోవ సైన్యసం
ఘాతముతోడఁ దాఁకి రరిగర్వవిమోచనుఁ బద్మలోచనున్. 142

ఉ. దండి నరాతు లెల్ల హరిఁ దాఁకిన నడ్డము వచ్చి వీఁకతో
భండనభూమియందుఁ దనబాంధవు లెల్లను సంతసింపఁగా
గాండివచాపముక్తవిశిఖంబుల వైరుల నెల్లఁ జంపె నా
ఖండలనందనుండు శశకంబుల సింహము చంపుకైవడిన్. 143

వ. ఇట్లు హరి నాగ్నజితిం బెండ్లి యై యరణంబు వచ్చుకొని ద్వారకానగరంబు
నకు వచ్చి సత్యభామతోడం గ్రీడించు చుండె మతీయును. 144

మ. జనవంద్యశ్రుతకీర్తి నంద్యఁ దరుణిక సందర్శనశ్రోణిపా
ద్యనుజక మేనమఱందలిక విమలలోలాపాంగఁగైకేయి ని
ద్ధనయోన్నిద్రఁ బ్రపూర్ణ సద్గుణసముద్రక భద్ర నముద్ర నా
వసజాతాక్షుఁడు పెండ్లియాడె నహితవ్రాతంబు భీతంబుగన్. 145

వ. మతీయును. 146

చ. అమరులఁ బాఱఁదోలి భుజగాంతకుఁ డైనఖగేశ్వరుండు ము
న్నమృతముఁ దెచ్చుకైవడి మదాంధుల రాజుల నుక్కడంచి యా
కమలదళాయతేక్షణుఁడు గైకొని తెచ్చెను మద్రకన్యక
సముదమ్యగేక్షణ నయవిచక్షణలక్షణఁ బుణ్యలక్షణన్. 147

వ. ఇట్లు హరికి రుక్మిణియు జాంబవతియు సత్యభామయుఁ గాళిందియు మిత్రవిం
దయు నాగ్నజితియు భద్రయు మద్రరాజనందన యైనలక్షణయు ననంగా నెన
మండ్రుభార్య లై రి మతీయు నరకాసురుని వధియించి తన్నిరుద్ధకన్యల పోడశ
సహస్రసంఖ్యల రోహిణి మొదలైనవారిం బరిగ్రహించె ననిన విని. 148

క. ధరకుం బ్రియనందనుఁ డగు, నరకుని హరి యేల చంపె నరకాసురుఁ డా

వరకుంతల లగుచామీ, కరకుంభస్తనుల నేల కారలఁ బెట్టెన్. 149

వ. అనిన నరేంద్రునకు మునీంద్రుం డిట్లనియె నరకాసురునిచేత నదితికర్ణకుండలంబు లును వరుణచ్ఛత్త్రంబును మణిపర్వత మనియెడునమరాద్రిస్థానంబును గోలు పడుటయు నింద్రుండు వచ్చి హరికి విన్నవించిన హరి నరకాసురవధార్థంబు గరు డవాహనారూఢుం డై చనుసమయంబున హరికి సత్యభామ యిట్లనియె. 150

శ్రీకృష్ణుండు సత్యభామతోఁగూడ నరిగి నరకాసురుని వధించుట.

శా. దేవా నీవు నిశాటసంఘముల నుద్దీపించి చెండాడ నీ
ప్రావీణ్యంబులు సూడఁ గోరుదుఁ గదా ప్రాణేశ మన్నించి న
న్నీ వెంటం గొనిపొమ్ము నేఁడు కరుణ నేఁ జూచి యేతెంచి నీ
దేవీసంహతికెల్లఁ జెప్పుదు భవద్దివ్యప్రతాపోన్నతుల్. 151

వ. అనినఁ బ్రాణవల్లభకు వల్లభుం డిట్లనియె.

సీ. సమదపుష్పంధయఝంకారములు గావు భీషణకుంభీంద్రబృంహితములు
వాయునిర్ధూతపద్మవనరేణువులుగావు తురగరింఖాముఖోద్ధూతరజము
లాకీర్ణజలతరంగాసారములు గావు శత్రుధనుర్ముక్తసాయకములు
గలహంససారసకాసారములు గావు దనుజేంద్రసైన్యకదంబకములు

తే. గమలకహ్లారకుసుమసంఘములు గావు, చములరిపుశూలఖడ్గాదిసాధనములు
కన్య నీ వేడ రణరంగగమన మేడ, పత్తు వేగమ నిలుపుము వలదు వలదు. 153

వ. అనినఁ బ్రియునకుం బ్రియంబు జనియింప డగ్గతి. 154

ఉ. దానవు లైన నేమి మఱి దైత్యసమూహము లైన నేమి నీ
మానితబాహుదుర్గములమాటున నుండఁగ నేమిశంక నీ
తో నరుదెంతు నంచుఁ గరతోయజముల్ ముకుళించి మ్రొక్కినన్
మ్లానిని దన్ను భర్త బహుమానపురస్సరదృష్టిఁ జూడఁగన్. 155

వ. ఇట్లు తనకు మ్రొక్కినసత్యభామను గరకమలంబుల గ్రుచ్చి యెత్తి తోడ్కొని గరుడారూఢుం డై హరి గగనమార్గంబునం జని గిరిశస్త్రసలిలదహనపవన దుర్గమం బై మురాసురపాశపరివృతం బయినప్రాగ్జ్యోతిషపురంబు డగ్గతి. 156

మ. గదచేఁ బర్వతదుర్గముల్ శకలముల్ గావించి సత్తేజిత
ప్రదరశ్రేణుల శస్త్రదుర్గచయముల్ భంజించి చక్రాహతిం
జెదరక్ వాయుజలాగ్నిదుర్గముల నిశ్శేషంబులం జేసి భీ
ప్రదుఁడై వాలునఁ ద్రుంచెఁ గృష్ణుఁడు మురప్రచ్ఛన్నపాశంబులన్. 157

వ. మఱియును. 158

శా. ప్రాకారంబు గదాప్రహారముల నుత్పాటించి యంత్రంబులుఁ
నాకారాతులమానసంబులును భిన్నత్వంబు సెందంగ న
స్తోకారుఁడు శారియుక్తి విలయోద్ధూతాభ్రనిర్ఘాతకే

ళాకాశన్యముఁ బాంచజన్యము విముక్తప్రాణిచైతన్యమున్. 159

వ. అంత లయకాలకాలాభ్రగర్జనంబుపగిది నొప్పునమ్మహాధ్వని విని పంచశిరుం డైనమురాసురుండు నిదుర సాలించి యావులించి నీల్గి లేచి జలంబులు వెడలి వచ్చి హరిం గని ప్రళయకాలకీలికైవడి మండుచు దుర్నిరీక్ష్యుం డై కరాళించుచుం దనపంచముఖంబులం బంచభూతమయం బయినలోకంబుల మ్రింగ నప్పళించుచందంబునం గదిసి యాభీలకీలాపటాలం బగుశూలంబున గరుడుని వైచి భూనభోంతరంబులు నిండ నార్చుచు. 160

క. దురదురఁ బరు విడి బిరుసున, హరిహరి నిలునిలువు మనుచు నసురయుఁ గదిసెన్
మురమురదివిజులహృదయము, మెరమెరయి డెయడఁగునసుచు మెఱసెన్ హరియున్. 162

వ. అప్పుడు.

క. గరుడునిపైఁ బడ వచ్చిన, మురశూలము నడుమ నొడిసి ముత్తునియలుగాఁ
గరములవిఱిచి ముకుందుఁడు, మురముఖములనిశితవిశిఖములునడిఁ జొనిపెన్.

మ. గద వ్రేసెన్ మురదానవుండు హరిపైఁ గంసారియుం దద్గద
గదచేఁ ద్రుంచి సహస్రభాగములుగాఁ గల్పించె నాలోన వాఁ
డెదు రై హస్తము లెత్తికొంచు వడి రా నీక్షించి లీలాసము
గ్రదళన్ వానిశిరంబు లైదును వడిన్ ఖండించెఁ బక్రాహతిన్. 161

వ. ఇట్లు శిరంబులు చక్రిచక్రధారాచ్ఛిన్నంబు లయిన వజ్రివజ్రధారాహతశిఖరం బై కూలెడిశిఖరిచందంబున మురాసురుండు జలంబులందుఁ గూలిన వానిసూనులు జనకవధజనితశోకాతురు లై జనార్దను మర్దింతు మని రణకుర్దనంబునం దామ్రుండు నంతరిక్షుండు శ్రవణుండు విభావసుండు నసుండు నభస్వంతుండు నరుణుండు నన నేడ్వురయోధులు సక్రోధు లై కాలాంతకచోదితం బైనప్రళయపవనసప్తకంబుభంగి నరకాసురప్రేరితు లై రయంబునఁ బీతం డసియొడువుదండనాథుం బురస్కరించికొని పఱతెంచి హరిం దాఁకి శరశక్తిగదాఖడ్గకరవాలశూలాదిసాధనంబులు ప్రయోగించిన. 165

ఉ. ఆదనుజేంద్రయోధవివిధాయుధసంఘము నెల్ల నుగ్రత
మేదినిఁ గూల నేయుచు సమిద్ధనిరర్గళమార్గణాళిఁ గ్ర
వ్యాదకులాంతకుం డసురహస్తభుజాననకంధజానుజం
ఘాదులఁ ద్రుంచి వైచెఁ దిలలంతలఖండము లై యిలం బడన్. 166

వ. మఱియు హరిశరజాలచక్రనిహతు లయి తనవారలు మడియుటకు వెఱంగుపడి రోషించి గరుడగమనుని దూషించి తన్ను భూషించుకొని సరకు సేయక నరకుండు వరకుండలప్రముఖాభరణభూషితుం డయి దానసలిలధారాసిక్తగండంబులును మహోద్దండశుండంబులు నైనవేదండదండంబులు నడవ వెడలి భండనంబునకుం జని.

మ. బలవంతుండు ధరాసుతుండు గనె శుంభద్రాజబింబోపరి
స్థలశంపాన్వితమేఘమో యన ఖగేంద్రస్కంధపీఠంబుపై
లలనారత్నముఁ గూడి సంగరకథాలాపంబులం జేయును
జ్జ్వలనీలాంగుఁ గనన్నిషంగుఁ గుహనాచంగుఁ రణాభంగునిన్. 168

వ. కని కలహాంబునకు నరకాసురుండు గమకింపం దలుకింపక విలోకించి సంభ్ర
మంబున. 169

శా. వేణిం జొల్లెము వెట్టి సంఘటితనీవీబంధ యై భూషణ
శ్రేణిం దాల్చి ముఖేందుమండలమరీచీజాలముల్ పర్వఁగాఁ
బాణిం బద్మోదఁ జక్కగాఁ దుటిమి శుంభద్వీరసంరంభ యై
యేణిలోచన లేచి నిల్చెఁ దనప్రాణేశాగ్రభాగంబునన్. 170

సత్యభామ నరకాసురునితో యుద్ధంబు సేయుట

క. జన్యంబున దనుజులదా, రణ్యము లుడుపంగఁ గోరి చనుదెంచినపో
జన్యపతిఁ జూచి యదురా, జన్యశ్రేష్ఠుండు సరససల్లాపములన్. 171

క. లేమా దనుజుల గెలువఁగ, లేమా నీవేల కడఁగి లేచితి విటు రా
లే మాను మాన వేనిఁ, లే మా విల్లంటికొనుము లీలం గేలన్. 172

వ. అని పలికి. 173

క. హరిణాక్షికి హరి యిచ్చెను, సురనికరోల్లాసనమును శూరకఠోరా
సురసైన్యత్రాసనమును, బరగర్వనిరాసనమును బాణాసనమున్. 174

శా. ఆవి ల్లంది బలంబు నొంది తదగణ్యానంతతేజోవిశే
షావిర్భూతమహాప్రతాపమున వీరాలోకదుర్లోక యై
తా వేగఁ సగుణంబుఁ జేసె ధనువుం దన్వంగి యై తాఁగనా
గ్రీవాసంఘము నిర్గుణంబుగ రణక్రీడామహోత్కంఠతోన్. 175

క. నారి మొరయించె రిపుసే, నారింఖణ హేతు వైననాదము నిగుడ్చ
నారీమణి బలసంప, న్నారీభాదికము మూర్ఛ నంద నరేంద్రా. 176

సీ. సౌవర్ణకంకణఝణఝణనినదంబు శింజినీరవముతోఁ జెలిమి సేయఁ
దాటంకమణిగణధగధగదీప్తులు గండమండలరుచిఁ గప్పికొనఁగ
ధవళతరాపాంగధళధళరోచులు బాణజాలప్రభాపటలి నడఁప
శరపాతఘుమఘుమశబ్దంబు పరిపంథిసైనికకలకలస్వనము నుడుప

తే. వీరశృంగారభయరౌద్రవిస్మయములు
గలసి భామిని యద్భుతానో కాక యనఁగ
నిషున్నఁ దొడుగుట దివుచుట యేయు చెల్ల
నెఱుఁగ రాకుండ నని సేసె నిందువదన. 177

మ. పరుఁ జూచుఁ వరుఁ జూచు నొంప నలరింపఁ రోషరాగోదయా

విరతభ్రూకుటిమందహాసములతో వీరంబు శృంగారముఁ
జరగఁ గన్నులఁ గెంపు సొంపుఁ బరఁగం జండాస్త్రసందోహముఁ
సరసాలోకసమూహముఁ నెఱిపుచుం జంద్రాస్య హేలాగతిన్. 178

మ. అలినీలాలక చూడ నొ ప్పెసఁగెఁ బ్రత్యాలీఢపాదంబుతో
నలికస్వేదవికీర్ణకాలకలతో నాకర్ణికానీతస
ల్లలితజ్యానఖపుంఖదీధితులతో లక్ష్యావలోకంబుతో
వలయాకారధనుర్విముక్తవిశిఖవ్రాతాహతారాతి యై. 179

సి. బొమ్మపెండ్లిండ్లకుఁ బో నొల్ల ననుబాల రణరంగమున కెట్లు రాఁ దలంచె
మగవారిఁ గనినఁ దా మఱుఁగుఁ జేరెడునింతి పగవారి గెల్వ నేపగిదిఁ జూచెఁ
బసిఁడియుయ్యెల లెక్క భయ మందుభీరువు ఖగపతిస్కంధ మేఁ డిఁది నెక్కె-
సఖులకోలాహలస్వనము లోర్వనికన్య పటహభాంకృతుల కెబ్బంగి నోర్చె
ఆ. నీలకంఠములకు నృత్యంబుఁ గఱపుచు, నలసి తలఁగి పోవునలరుఁబోఁడి
యేవిధమున నుండె నెలమి నాలీఢాది, మానములను రిపులమాన మడఁప. 180

సి. వీణెఁ జక్కఁగఁ బట్ట వెర వెఱుంగనికొమ్మ బాణాసనం బెట్లు పట్ట నేర్చె
వ్రాఁకునఁ దీఁగెఁ గూర్పంగ నేరనిలేమ గుణము నేర్చి య ధనుఃకోటిఁ గూర్చె
సరవి ముత్యము గ్రువ్వఁ జాలనియబల యేనిపుణత సంధించె నిశితశరముఁ
జిలుకకుఁ బద్యంబు నెప్ప నేరనితన్వి యస్త్రకుంత్రము లెన్నఁ డభ్యసించెఁ
ఆ. బలుకు మనినఁ బెక్కుపలుకనిముగుద యే, గతి నొనర్చె సింహగర్జనములు
ననఁగ మెఱిసెఁ ద్రిజగదభిరామగుణధామ, చారుసత్యభామ సత్యభామ. 181

శా. జ్యావల్లీధ్వని గర్జనంబుగ సురల్ సారంగయూథంబుగా
నావి ల్లింద్రశరాసనంబుగ సరోజాతుండు మేఘుంబుగాఁ
దా విద్యుల్లతభంగి నింతి సురజిద్దావాగ్ని మగ్నంబుగాఁ
బ్రావృట్కాలము నేసె బాణచయ మంభశ్శీకరశ్రేణి గాన్. 182

సి. రాకేందుబింబ మై రవిబింబ మై యొప్పు నీరజాతేక్షణనెమ్మొగంబు
కందర్పకేతు వై ఘనధూమకేతు వై యలరుఁ బూఁబోఁడిచేలాంచలంబు
భావజుపరిధి యై ప్రళయార్కపరిధి యై మెఱయు నాకృష్ణమై మెలఁతచాప
మమృతప్రవాహ మై యనలసందోహ మై తనరారు నింతిసంధర్శనంబు
ఆ. హర్షదాయి యై మహారోషదాయి యై, పరఁగు ముద్దరాలిబాణవృష్టి
హరికి నరికిఁ జూడ నందంద శృంగార, వీరరసము లోలి విస్తరిల్ల. 183

వ. ఇవ్విధంబున. 184

క. శంపాలతాభ బెడిదపు, టంపఱిచే ఘోరదానవానీకంబుల్
పెం పఱి సన్నాహంబుల, సొం పఱి భూసుతునివెనుకఁ జొచ్చొక విచ్చెన్. 185

వ. అయ్యవసరంబునం గంససంహారి మనోహారిణిం జూచి సంతోషకారియుం గరు

ణారసావలోకనప్రసారియు మధురవచనసుధారసవిసారియుం దదీయసమరస
న్నాహనివారియు నై యిట్లనియె. 186

క. ఓమ్మా దానవనాథుని, ఓమ్మాహవమునకుఁ దొలఁగె గురువిజయముఁ గై-
ఓమ్మా మెచ్చితి నిచ్చెదఁ, గొమ్మాభరణములు నీవు గోరిన వెల్లన్. 187

వ. అని పలికి సమ్మానరూపంబులును మోహనదీపంబులును దూరీకృతచిత్తవి
క్షేపంబులు నైనసల్లాపంబులం గళావతిం దద్దయుఁ బెద్దతీఱంబు సేసి తత్కర
కిసలయోల్లసితబాణాసనంబు మరల నందుకొనియె నప్పుడు సురవైరి ముర
వైరి కిట్లనియె. 188

క. మగువ మగవారిముందఱి, మగతనములు సూప రణము మానుట నీకున్
మగతనము గాదు దనుజులు, మగునలచెసఁ జనరు మగలమగ లగుట హరీ. 189

వ. అనిన హరి యిట్లనియె. 190

క. నరకా ఖండించెద మ, త్కరకాండాసనవిముక్తఘనశరముల భీ
కరకాయు నిన్ను సురకి,న్నరకాంతలు సూచి నేఁడు నందం బొందన్. 191

వ. అని పలికి హరి నరకాసురయోధులమీఁద శతఘ్నియనుదివ్యాస్త్రంబు ప్రయో
గించిన నొక్కవరుసను వార లందఱు మహావ్యథం జెందిరి మఱియును. 192

మ. శరవిచ్ఛిన్నతురంగ మై పటుగదాసంభిన్నమాతంగ మై
యురుచక్రాహతవీరమధ్యపదబాహాస్కంధముఖ్యాంగ మై
సురభిత్రైన్యము ధైన్యముం బొరయుచుక్ శోషించి హైన్యంబుతో
హరిత్రోలక్ నిలువంగ లేక పఱిచెక్ హాహానినాదంబులన్. 193

వ. అప్పుడు. 194

ఆ. మొనసి దనుజయోధముఖ్యులు నిగిడించు, శస్త్రసముదయముల జనపరేణ్య
మురహరుండు వరుస మూఁడేసికోలల, ఖండితంబు సేసెఁ గదనమందు. 195

క. వెన్నుని సత్యను మోచుచుఁ, బన్నుగఁ బదనఖరచంచుపటోహాతులక్
భిన్నములు సేసె గరుడుఁడు, పన్నినగజసముదయములఁ బౌరవముఖ్యా. 196

వ. మఱియు విహగరాజపక్షివిక్షేపణసంజాతవాతంబు సైరింపం జాలక హతశేషం
బైనసైన్యంబు పురంబు సొచ్చుటం జూచి నరకాసురుండు మున్ను వజ్రాయు
ధంబుం దిగస్కరించినఁ దనచేతిశక్తిం గొని గరుడుని వైచె నతండును విరుల
దండవ్రేటునఁ జలింపనిమదోద్దండవేదండంబునుంబోలె విలసిల్లె నయ్యవస
రంబున గజారూఢుం డై కలహరంగంబున.

మ. సమదేభేంద్రము నెక్కి భూమిసుతుఁ డాచక్రాయుధుక్ వైవ శూ
లము చేఁ బట్టినయంతలోన రుచిమాలాభిన్న ఘోరాసురో
త్తమచక్రం బగుచేతి చక్రమున ధైత్యధ్వంసి ఖండించె గ
త్నమయోదగ్రవినూత్నకుండలసమేతం బై నతస్మూర్ధమున్.

శా. ఇల్లాలం గిటి యైనకాలమున ము న్నే నంచు ఘోషింతు వో
తల్లీ నిన్నుఁ దలంచి యైన నిచటం దన్నుం గృపం గావఁడే
చెల్లం బో తలఁ ద్రెంచె నంచు నిల నా క్షేపించుచందంబునఁ
ద్రెల్లెం జప్పుడుగాఁగ భూమిసుతుఁ డుద్దీప్తాహవక్షోణిపై. 199

క. కంటిమి నరకుఁడు వడఁగా, మంటిమి నేఁ డనుచు వెస నమర్త్యులు మునులున్
మింటం బువ్వులు గురియుచుఁ, బంటింపక పొగడి రోలిఁ బద్మదళాక్షున్. 200

వ. అంత భూదేవి వాసుదేవుని డగ్గఱి నేతెంచి జాంబూనదరత్నమండితం బైన కుండలంబులును వైజయంతి యనువనమాలయును వరుణదత్తం బైనసితచ్ఛత్రంబు నొక్కయమహారత్నంబును సమర్పించి మ్రొక్కి భక్తితాత్పర్యంబులతోడం గరకమలంబులు మొకుళించి విబుధవందితుండును విశ్వేశ్వరుండును నైన దేవదేవుని నిట్లని వినుతించె.

భూదేవి శ్రీకృష్ణుని స్తుతించుట.

సీ. అంభోజనాభున కంభోజనేత్రున కంభోజమాలాసమన్వితునకు
నంభోజపదున కనంతశక్తికి వాసుదేవునకును దేవదేవునకును
భక్తులు గోరినభంగి నేరూపైనఁ బొందువానికి నాదిపురుషునకును
నఖిలనిదాన మై యావూర్ణవిజ్ఞానుఁ డైనవానికి బరమాత్మునకును

ఆ. ధాతఁ గన్న మేటితండ్రికి నజునికి, నీకు వందనంబు నే నొనర్తు
నిఖిలభూతరూప నిరుపమ యీశ ప, రాపరాత్మ మహిత యమితచరిత. 202

వ. దేవా నీవు లోకంబుల సృజియించుటకు రజోగుణంబును రక్షించుటకు సత్త్వగుణంబును సంహరించుటకుఁ దమోగుణంబును ధరియింతువు కాలమూర్తివి ప్రధానపూరుషుండవు పరుండవు నీవ నేనును వారియు వహ్నియు ననిలుండు నాకాశంబుఁ దన్మాత్రలు నింద్రియంబులును దేవతలును మనంబును గర్తయును మహత్తత్త్వంబును జరాచరం బైనవిశ్వంబు నద్వితీయుండ వైననీయందు సంభవింతుము. 203

చ. దయ నిటు సూడుమా నరకదైత్యునిబిడ్డఁడు వీఁడు నీదెసఁ
భయమున నున్నవాఁడు గడుబాలుఁ డనన్యశరణ్యుఁ డార్తుఁ డా
శ్రయరహితుండు దండ్రికృయశౌర్యము నేరఁడు నీపదాంబుజ
ద్వయిఁ బొడగాంచె భక్తపరతంత్రసువీక్షణ దీనరక్షణా. 204

వ. అని యిట్లు భూదేవి భక్తితోడ హరికిం బ్రణమిల్లి వాక్కుసుమంబులం బూజించిన నర్చితుం డై భక్తవత్సలుం డయినపరమేశ్వరుండు నరకపుత్రుం డయిన భగదత్తున కభయం బిచ్చి సర్వసంపద లొసంగి నరకాసురగృహంబు ప్రవేశించి యందు. 205

శ్రీకృష్ణుఁడు పదాఱువేలకన్నియల పరించిజేవలోకమునకుఁబోయి పారిజాతము దెచ్చుట

ఉ. రాజకులావతంసుఁడు పరాజితకంసుఁడు సొచ్చి కాంచె భూ
రాజుల రాజులం బటుశరాహతి నొంచి ధరాతనూజుఁ డు
త్తేజితశక్తిఁ దొల్లి చెఱి దెచ్చినవారిఁ బదాఱువేలధా
త్రీజనమాన్యలఁ గుణవతీవ్రతధన్యల రాజకన్యలన్.

మ. కని రారాజకుమారికల్ పరిమళత్కౌతూహలాక్రాంత లై
దనుజాధీశచమూవిదారు నతమందారు శుభాకారు నూ
తనశృంగారు వికారదూరు సుగుణోదారు మృగీలోచనా
జనచేతోధనచోరు రత్నమకుటస్ఫారు మనోహారునిన్. 207

వ. కని యతనిసౌందర్యగాంభీర్యచాతుర్యాదిగుణంబులకు మోహించి తమకంబులు జనియింప ధైర్యంబులు సాలించి సిగ్గులు వర్జించి పంచశరసంచలితహృదయ లై దైవయోగంబునం బరాయత్తంబు లైనచిత్తంబుల నమ్మత్తకాశినులు దత్తఱంబున మనోజుం డుత్తలపెట్టినతండు దమకుఁ బ్రాణవల్లభుం డని వరియించి.

ఉ. పాపపురక్కసుండు సెఱి పట్టి నటించుఁ దలంతు మెప్పుమం
బాపుఁడె వానిధర్మపునఁ బద్మదళాక్షునిఁ గంటి మమ్ము ము
న్నీ పురుషోత్తముం గదియ నేమివ్రతంబులు సేసినారమో
యీపరమేష్ఠి పుణ్యుఁడు గదమ్మ హరిఁ బ్రమువుఁ గూర్చె నిచ్చటన్. 209

క. ఉన్నతి నీతఁడు గౌఁగిట, మన్నింపఁగ నింక బ్రదుకు మానిని మనలో
ము న్నేమినోము నోఁచెనొ, సన్నుతమార్గముల విపినజలదుర్గములన్. 210

క. విన్నారమె యీచెలువముఁ, గన్నారమె యిట్టిశౌర్యగాంభీర్యంబుల్
మన్నార మింతకాలముఁ గొన్నారమె యిన్నఁ డయినఁ గూరిమి చిక్కన్.

సీ. వనజాక్షి నేఁ గన్క వైజయంతిక నైనఁ గదిసి వ్రేలుదుఁ గదా కంఠమందు
బింబోష్ఠి నేఁ గన్కఁ బీతాంబరము నైన మెఱసి యుండుదుఁగదా యురమునందు
గన్నియ నేఁ గన్కఁ గౌస్తుభమణి నైన నొప్పుసూపుదుఁ గదా మేనునిండఁ
బాలిక నేఁ గన్కఁ బాంచజన్యము నైన మొనసి చొక్కుదుఁ గదా మోవిఁగ్రోలి

ఆ. పద్మగంధి నేను బర్హ్మదామము నైనఁ, జిత్రరుచుల నుందు శిరమునందు
ననుచుఁ బెక్కుగతుల నాడిరి కన్యలు, గములు గట్టి గరుడగమనుఁ జూచి.

శా. భూనాథోత్తమకన్యకల్ వరుస నంభోజాతనేత్రుండు న
న్నే నవ్వోం దగఁ జూచె డగ్గఱియొ వర్ణించెఁ వివేకించె స
మ్మానించెం గరుణించెఁ బే రడిగె సన్మార్గంబుతోఁ బెండ్లి యా
నేనే చక్రికి దేవి నంచుఁ దమలో నిర్ణీత లై రందఱున్. 213

వ. ఇట్లు బహువిధంబులం దమతమమన్ననలకు నువ్విళ్లూరుకన్నియలం బదాఱు వేల ధవళాంబరాభరణమాల్యానులేపనంబు లొసంగి యందలంబుల నిడి వార

లను నరకాసురభాండాగారంబునం గలనానావిధంబు లయినమహాధనంబులను రథంబులను దురంగంబులను ధవళంబు లై వేగవంతంబు లై యైరావతకుల సంభవంబు లై చతుర్దంతదంతావళంబులను ద్వారకానగరంబునకుం బనిచి దేవేంద్రునిపురంబునకుం జని యదితిదేవిమందిరంబు సొచ్చి యాపెద్దమ్మకు ముద్దు సూపి మణికిరణపటలపరిభావితభానుమండలంబు లైనకుండలంబు లొసఁగి శచీసమేతుం డైనమహేంద్రునిచేత సత్యభామతోడం బూజితుం డై పిదప సత్యభామ కోరిననందనవనంబు సొచ్చి. 214

మ. హరి కేలం బెకలించి తెచ్చి భుజగేంద్రారాతిపైఁ బెట్టె సుం
దరగంధానుగతభ్రమద్భ్రమరనాదవ్రాతముం బల్లవాం
కురశాఖాఫలపర్ణపుష్పకలికాగుచ్ఛాదికోపేతముఁ
గిరిభిత్త్రాతముఁ బారిజాతముఁ ద్రిలోకీయాచకాఖ్యాతమున్. 215

వ. ఇట్లు పారిజాతంబును హరించి యదువల్లభుండు వల్లభయుం దానును విహగ
వల్లభారూఢుం డయి చనుచున్నసమయంబున. 216

సీ. నరకాసురునిబాధ నలఁగి గోవిందునికడ కేఁగి తత్పాదకమలములకుఁ
దనకిరీటము సోఁక దండప్రణామముల్ గావింప నాచక్రి కరుణ సేసి
చనుదెంచి భూసుతు సమయించి తనవారిఁ దన్ను రక్షించుటఁ దలఁప మఱచి
యింద్రుండు బృందారకేంద్రత్వమదమునఁ బద్మలోచన పోకు పారిజాత
తరువు విడువు మనుచుఁ దాఁకెనడ్డము వచ్చి, తఱిమి సురలు నట్లు దాఁకి రకట
యెఱుక వలదె నిర్జరేంద్రత గాల్పనే, సురలతామసమును జూడ నరిసి. 217

వ. ఇట్లు దనకు నొడ్డారించి యడ్డంబువచ్చిన నరేంద్రాదుల నిర్జించి తనపురంబున
కుం జని నిరంతరసురభికుసుమమకరందమాధురీవిశేషంబులకుఁ జొక్కి చిక్కక
నాకలోకంబుననుండి వెండి నరుగు దెంచుతుమ్మెదలకు నెమ్మి దలంచు చున్న
పారిజాతమ్ము నాశ్రితపారిజాతుం డయినహరి మహాప్రేమాభిరామ యగుసత్య
భామతోఁ గ్రీడించుమహోద్యానంబున సంస్థాపించి నరకాసురునియింటం దెచ్చిన
రాజకన్యక లెంద ఱందఱికు ననన్నివాసంబులు కల్పించి గృహోపకరణంబులు
సమర్పించి. 218

చ. అమితవిహారుఁ డీశ్వరుఁ డనంతుఁడు దా నొకనాఁడు మంచిల
గ్నమునఁ బదాఱువేలభవనంబులలోనఁ బదాఱువేలరూ
పములఁ బదాఱువేలనృపబాలలఁ బ్రీతిఁ బదాఱువేలచం
దముల విభూతి నొందుచు యథావిధితో వరియించె భూవరా. 219

ఉ. దానములందు సమ్మదవిధానములం దవలోకభాషణా
హ్వానములందు నొక్కక్రియ నాలలితాంగుల కన్నిమూర్తు లై
తా ననిశంబుఁ గానఁబడి తక్కువ యొక్కువ లేక యుత్తమ

జ్ఞానగృహస్థధర్మమునఁ జక్రి రమించెఁ బ్రపూర్ణకాముఁ డై. 220

క. తరుణులు పెక్కుం డ్రయినను, బురుషుఁడు మన లేఁడు సవతిపోరాటమునన్
హరి దాఁ బదారువేవురు, తరుణులతో సుమత మనియె దక్షత్వమునన్. 221

శా. ఎన్నేభంగులయోగమార్గముల బ్రహ్మేంద్రాదు లీక్షించుచున్
మున్నే దేవునిఁ జూడఁ గానక తుదిన్ మోహింతు రామేటి కే
విన్నాణంబుననో సతుల్ గృహిణు లై విఖ్యాతి నేవించి ర
చ్ఛిన్నాలోకనహాసభాషణరతిశ్లేషానురాగంబులన్. 222

సీ. ఇంటికి వచ్చిన నెదు రేఁగుదెంచుచు నానీతవస్తువు లందుకొనుచు
సౌవర్ణమణిమయాసనములు వెట్టుచుఁ బదములు గడుగుచు భక్తితోడ
సంవాసితస్నానజలము లం దిచ్చుచు సద్గంధవస్త్రభూషణము లొసఁగి
యిష్టపదార్థంబు లిడుచుఁ దాంబూలాదు లొసఁగుచు విసరుచు నోజ మెఱసి
తే. శిరము దువ్వుచు శయ్యపైఁ జెలువుమిగుల,నడుగు లొత్తుచు దాసీసహస్రయుక్త
లయ్యుఁ గొలిచిరి దాసు లై హరి నుదారుఁ, దారకాధిపవదనలు దారు దగిలి.

శా. నన్నే పాయఁడు రాత్రులఁ దినములఁ నన్నే కృపం జెందెడిఁ
నన్నే దొడ్డుగఁ జూచు వల్లభలలో నాథుండు నాయింటనే
యున్నాఁ డంచుఁ బదాఱువేలు దమలో నూహించి సేవించి రా
యన్నుల్ గాఢపతివ్రతాత్వపరిచర్యాభక్తియోగంబులన్. 224

క. ఆరామములతో నెప్పుడుఁ, బోరాములు సాల నెఱపి పురుషోత్తముఁడున్
గారామునఁ దిరిగెను సౌ,ధారామలతాసరోవిహారముల నృపా. 225

క. ఏదేవుఁడు జగముల ను,త్పాదించును మనుచుఁ జెఱుచుఁ బ్రాభవమున మ
ర్యాదారక్షణమున కై, యాదేవుం డట్లు మెఱసె యాదవులందున్. 226

శ్రీకృష్ణుండు కేళీగృహమునందు రుక్మిణీదేవితో విరసోక్తు లాడుట

వ. అంత నొక్కనాఁడు రుక్మిణీదేవి లోఁగిట మహేంద్రనీలమరకతాదిమణిస్తంభవ
లభివిటంకపటలదేహళీకవాటవిరాజమానంబును శాతకుంభకుడ్యగవాక్షవేదికా
సోపానంబును విలంబమానముక్తాఫలదామవిచిత్రకాశేయవితానంబును వివిధ
మణిదీపికావిసరవిభ్రాజమానంబును మధుకరకులకలితమల్లికాకుసుమమాలికాభి
రామంబును జాలకరంధ్రవినిర్గతకర్పూరాగరుధూపధూమంబును వాతాయన
విప్రకీర్ణశిశిరకరకిరణస్తోమంబును బారిజాతవనామోదపరిమిళితపవనసుందరంబు
నయినలోపలిమందిరంబున శరచ్చంద్రచంద్రికాధవళపర్యంకమధ్యంబున జగ
దీశ్వరుం డయినహరి సుఖాసీనుం డైయుండ సఖీజనంబులుం దానును డగ్గఱి
కొలిచి యుండి. 227

సీ. కుచకుంభములమీఁదికుంకుమతోరాయుహారంబు లరుణంబు లగుచు మెఱయఁ
గరపల్లవము సాఁచి కదలింప నంగుళీయకకంకణప్రభ లావరింపఁ

గదలినబహురత్నకలితనూపురముల గంభీరనినదంబు గడలుకొనఁగఁ
గాంచనమణికర్ణికాకమయూఖంబులు గండపాలికలపై గంతు లిడఁగఁ
తే. గురులు నర్తింపఁ బయ్యెదకొంగు దూఁగ, బోటిచే నున్న చామర పుచ్చుకొనుచు
జీవితేశ్వరు రుక్మిణి సేర నరిగి, వేడ్క లిగురొత్త మెల్లన వీవఁ దొడఁగె. 228
229

వ. అప్పుడు.

మ. పతి యేరూపము దాల్చినం దదనురూపం బై నరూపంబుతో
సతి దా నుండెడునట్టిరూపవతి నాచంద్రాస్య నాలక్ష్మి నా
సుతనున్ రుక్మిణి నాయనన్యమతి నాశుద్ధాంతరంగం గళా
చతురత్వంబున శౌరి యి ట్లనియెఁ జంచన్మందహాసంబుతోన్. 230

మ. బలశౌర్యంబుల భోగమూర్తి కులరూపత్యాగసంపద్గుణం
బుల దిక్పాలురకంటెఁ జైద్యముఖరుల్ పూర్ణుల్ ఘనుల్ వారిక్
నెలఁతా తల్లియుఁ దండ్రియున్ సహజుఁడున్ ని న్నిచ్చినం బోక యీ
బలవద్వైరుల వార్ధిలీనుల మముం బాటింప నీ కేటికిన్. 231

సీ. లోకులనడవడిలోనివారము గాము పరులకు మాజాడ బయలు పడదు
బలమదోపేతులు పగగొండ్రు మాతోడ రాజపీఠములకు రాము తఱచు
శరణంబు మాకు నీజలరాశి సతతంబు నిష్కించనుల మేము నిధులు లేవు
కలవారు చుట్టాలు గారు నిష్కించనజనబంధులము ముక్తసంగ్రహులము
ఆ. గూఢవర్తనులము గుణహీనులము భిక్షు, లైనవారిఁ గాని నాశ్రయింప
మిందుముఖులు దగుల రిటువంటిమముబోఁటి, వారి నేల దగుల వారిజాక్షీ.

క. సిరియును వంశము రూపును, సరియైన వివాహసఖ్యసంబంధంబుల్
జరగును సరి గా కున్నను, జరగవు లోలాక్షి యొట్టిసంసారులకున్. 233

క. తగ దని యెఱుఁగవు మమ్ముం, దగిలితివి మృగాక్షి దీనఁ ద ప్పగు నీకుం
దగినమనుజేంద్ర నొక్కనిఁ' దగులుము గుణహీనజనులఁ దగునే తగులన్.

సీ. సాల్వజరాసంధచైద్యాదిరాజులు చెలఁగి నన్ వీక్షించి మలయుచుండ
నది గాక రుక్మి నీయన్నయు గర్వించి వీర్యమదాంధుఁ డై వెలయు చున్న
వారిగర్వంబులు వారింపఁగాఁ గోరి చెలువ ని న్నొడిచి తెచ్చితిమి గాని
కాంతాతనూజార్థకామికులము గాము కామమోహాదులఁ గ్రందుకొనము
తే. విను ముదాసీనులము క్రియావిరహితులము
పూర్ణులము మేము నిత్యాత్మబుద్ధితోడ
వెలుఁగు చుందుము గృహదీపవిధము మెఱసి
నవలతాతన్వి మాతోడ నవయ వలదు. 235

వ. అని యిట్లు భగవంతుం డైనహరి దన్నుఁ బొయిక సేవించుటం బ్రియురాలను
బట్టంపుదేవి ననియుఁ బిరుక్మిణీదర్పంబు నేర్పున నుపసంహరించి యూర కుండిన

నమ్మానవతి యప్రియంబులు నపూర్వంబులు నైనమనోవల్లభుమాటలు విని దు
రంతం బైనచింతాభరంబున సంతాపంబు నొందుచు. 236

సీ. కాటుక నెఱయంగఁ గన్నీరు వఱద లై కుచకుంభయుగళకుంకుమము దడియ
విడువక వెడ లెడువేఁడినిట్టూర్పుల లాలితాధరకిసలయము గందఁ
జెలువంబు నెఱిదప్పి చిన్న వోవుచు నున్నవదనారవిందంబు వాడు దోఁప
మారుతాహతిఁ దూలుమహితకల్పకవల్లివడువున మేన వడ వడ వడంకఁ

తే. జిత్త మెఱియంగఁ జెక్కిటఁ జెయ్యి నేర్చి
కౌతుకం బేది పదతలాగ్రమున నేల
వ్రాసి పెంపుచు మో మరవాంచి వగలఁ
బొందె మవ్వంబు గందినపువ్వుఁబోలె. 237

చ. అలికులవేణి తన్నుఁ బ్రియుఁ డాడినయప్రియభాష లిమ్మెయిన్
సొలవక కర్ణరంధ్రముల సూదులు చొన్పినరీతి గాఁగ బె
బ్బులిరొద విన్న లేడిక్రియఁ బొ ల్పతి చేష్టలు దక్కి నేలపై
వల నటి వ్రాలెఁ గీ లెడలి వ్రాలినపుత్తడిబొమ్మకై వడిన్. 238

వ. ఇట్లు వ్రాలిన. 239

మ. ప్రణతామ్నాయుఁడు కృష్ణుఁ డంతఁ గదిసెఁ బాష్పావరుద్ధారుణే
క్షణ విస్రస్తవినూత్నభూషణ దురుక్తక్రూరనారాచశో
షణ నాలింగితధారుణిఁ నిజకులాచారైకసద్ధర్మచా
రిణి విశ్లేషిణి వీతతోషణిఁ బుకం ద్రిగ్రామణిఁ రుక్మిణిన్. 240

సీ. కని సంభ్రమంబునఁ దనువునం దనువుగా ననువునఁ జందనం బల్ల నలఁది
కన్నీరు పన్నీటఁ గడిగి కర్పూరంపుఁబలుకులు సెవులలోఁ బాఱ నూఁది
కరమొప్ప ముత్యాలసరులచి క్కెడలించి యురమునఁ బొందుగా నిరువుగొలిపి
తిలకంబు ననుఫాలఫలకంబుపైఁ దీర్చి వదలినభూషణావలులు దొడిగి

తే. కమలదళచారుతాలవృంతముల విసరి
పాలుచుపయ్యెదఁ గుచములఁ బొందుపఱచి
చిత్త మిగురొత్త నొయ్యన సేదఁ దేర్చి
బిగియఁ గౌఁగిటఁ జేర్చి నెమ్మొగము నిమిరి. 241

తే. నెరులుగలమరునీలంపుటురులసిరుల, నరులుగొనఁ జాలి నర్తులను మరులుగొలిపి
యిరులుగెలిచినతుమ్మెద గఱులఁ దెగడు, కురుల నులిదీర్చి విరు లిడి కొప్పువెట్టి.

క. మురసంహరుఁ డిందిందిర, గరుదనిలచలత్ప్రసూనకలికాంచితసుం
దరశయ్యఁ జేర్చె భీష్మక, వరపుత్రిక నుతచరిత్ర వారిజనేత్రన్. 243

వ. ఇట్లు పానుపునం జేర్చి మృదుమధురభాషణంబుల ననునయించిన 244

రుక్మిణీదేవి శ్రీకృష్ణలాలిత యై యతని స్తుతించుట

క. పురుషోత్తమముఖకోమల, సరసిజ మయ్యిందువదన సవ్రీడాహా
సరుచిస్నిగ్ధాపాంగ, స్ఫురదవలోకనము లొలయఁ జూ చి ట్లనియెన్. 245

క. మురహర దివసాగమగళ, దరవిందదళాక్ష తలఁప నది యట్టిద లే
నిరవధికవిమలతేజో, వరమూ ర్తివి భ క్తలోకవత్సల యెందున్. 246

తే. సంచితజ్ఞానసుఖబలై శ్వర్యశక్తి, లాదిగాఁ గలసుగుణంబు లమరు నీకు
నేను దగుదునె సర్వలోకేశ్వరేశ, లీలమై సచ్చిదానందళాలి వనఘ. 247

సీ. రూఢిమైఁ బ్రకృతపూరుషకాలమునకుఁ నీశ్వరుఁడ వై భవదీయచారుదివ్య
లలితకళాకౌశలమున నభిరతుఁ డై కడఁగునీరూప మెక్కడ మహత్త్వ
సత్త్వాదిగుణసముచ్చయయు క్తమూఢాత్మ నయిననే నెక్కడ ననఘచరిత
ఖోరి నీమంగళగుణభూతి దానంబు సేయంగఁ బడు నని చెందుభీతి

తే. నంబునిధిమధ్యభాగమం దమృతఫేన, పటలపాండురనిభమూ ర్తి పన్నగేంద్ర
భోగశయ్యను బవ్వళింపుచును దనరు, నట్టియున్నతలీల దివ్యంబు దలఁప. 248

వ. శబ్దస్పర్శరూపరసగంధంబు లనియెడుగుణంబులచేతఁ బరిగ్రహింపఁబడినమంగళ
సుందరవిగ్రహుండ వై యజ్ఞానాంధకారనివారకం బైనరూపంబుఁ గైకొని భవ
దీయు లైనసేవకులకు ననుభావ్యుండవై తి భవత్పాదారవిందమకరందరసాస్వాద
లోలాత్ము లైనయోగీంద్రులకైనను భవన్మార్గంబు స్ఫుటంబు గా ద ట్లగుటంజేసి
యీమనుజపశువులకు దుర్విభావ్యం బగుటయేమి సెప్ప నిట్టియీశ్వరుండ వై న
నీకు నిచ్ఛ స్వతంత్రంబు గావున నదియును నా కధికంబు గావున నిన్ను నే
ననుసరింతు దేవా నీ వకించనుండ వై తేని బలిభోక్త లయిన బ్రహ్మేంద్రాదు
లెవ్వనికొఱకు బలిసమర్పణంబు సేసిరి నీవు సమస్తపురుషార్థమయుండ వనియును
ఫలస్వరూపి వనియును నీయందలిప్రేమాతిశయంబులంజేసి విజ్ఞానదీపాంకురం
బున నిరస్తసమస్తదోషాంధకారులై యీహాసౌఖ్యంబులు విడిచి సుమతులు
భవదీయదాససంగంబు గోరు చుండుదు రట్లు సేయ నేరక నిజాధికారాంధకార
మగ్నులైనవారు భవత్తత్త్వంబు దెలిసి బలిప్రక్షేపణంబులు సేయం జాలక
మూఢులై సంసారచక్రంబునం బరిభ్రమింతు రదియునుం గాక. 249

ఆ. వరమునీంద్ర యోగివరసురకోటిచే, వర్ణితప్రభావవై భవంబు
గలిగి యఖిలచేతనులకు విజ్ఞానప్రదుండ వగుదు వభవ దురితదూర. 250

వ. దేవా భవదీయకుటిలభ్రూవిక్షేపోదీరితకాలవేగంబుచేత విధ్వస్తమంగళు లగు
కమలభవభవపాకశాసనాదులం దిరస్కరించినట్టిమదీయచిత్తంబున. 251

చ. నిను వరియించినం బెలుచ నీరజలోచన శార్ఙ్గసాయకా
సననినదంబులక సకలశత్రుధరాపతులక జయించి బో
రనఁ బశుకోటిఁ దోలుమృగరాజు నిజాంశము భూరిశక్తిఁ గై

కొనినవిధంబునన్ ననుఁ గటాక్షింతుఁ గారుణ్యదృష్టిఁ జూచి తీవ్రా. 252

ఉ. అట్టినృపాలకీటముల నాజి నెదుర్పఁగ లేనివానియ
ట్లొట్టినభీతిమై నిటు పయోధిశరణ్యుఁడ వైతి వింతయున్
నెట్టన మాయ గాక యివి నిక్కములే భవదీయభక్తు లై
నట్టినరేంద్రమౌళిమణు లంచితరాజబుషుల్ ముదంబునన్. 253

ఆ. విత్తరాజ్యగరిమ విడిచి కాననముల, నాత్తలందు మీపదాబ్జయుగము
వలఁతి గాఁగ నిలిపి వాతాంబుపర్ణాశ, నోగ్రనియతు లగుచు నుందు రభవ.254

మ. విమలజ్ఞాననిరూఢు లైనజనముల్ వీక్షింప మీపాదకం
జమరందస్ఫుటదివ్యసౌరభము నాస్వాదించి నిర్వాణరూ
పము సత్పూరుషవాగుదీరితము శోభాశ్రీనివాసంబు నౌ
మిము సేవింపక మానవాధముని దుర్మేధాత్మ నేనింతురే. 255

వ. మఱియును దేవా భూలోకమునందును నిత్యనివాసంబునందును సకలప్రదేశం
బులందును జగదీశ్వరుండ వయిననిన్ను నభిమతంబు లయినకామరూపంబులు
గైకొని వరియింతు భవదీయచరణారవిందమకరందాస్వాదనచాతుర్యధుర్యభృంగి
యైనకామిని యతిహేయం బైనత్వక్ష్మశ్రురోమనఖకేశంబులచేతఁ గప్పంబడి
యంతర్గతం బయినమాంసాస్థిరక్తక్రిమివిట్కఫిత్తవాతంబు గలజీవచ్ఛవం
బయినయరాధముని మూఢాత్మ నై కామించునే యదియునుం గాక. 256

సీ. నీరదాగమమేఘనిర్ముక్తపయఃపానచాతకం బేగునే చౌటిపడెకుఁ
బరిపక్వమాకందఫలరసంబులు గ్రోలుకీరంబు సనునె దుత్తూరములకు
ఘనరవాకర్ణనోత్కలికమయూరము గోరునే కఠినరిఖిల్లీరవంబుఁ
గరికుంభపిశితసద్గ్రాసమోదితసింహ మరుగునే శునకమాంసాభిలాషఁ

తే. బ్రవిమలాకార భవదీయపాదపద్మ, యుగసమాశ్రయనైపుణోద్యోగచిత్త
మన్యఁ జేరునె తన కుపాస్యంబు గాఁగ, భక్తమందార దుర్లభభవవిదూర.

క. వాసవవందిత భవకమ, లాసనదివ్యప్రభాసభావలి కెపుడున్
నీసమధికచారిత్రక, థాసురుచిరగాన మవితథం బయి చెల్లున్. 258

క. ధరణినాథులు దమతమ, వరవనితామందిరముల వసియించుచు గో
ఖరమార్జాలంబులగతి, స్థిరబద్ధు లగుదురు నిన్నుఁ దెలియనికతనన్. 259

ఆ. జలజనాభ సకలజగదంతరాత్మ వై, నట్టిదేవ నీపదారవింద
యుగళి సానురాగయుక్త మై నామదిఁ, గలుగునట్లుగాఁగఁ దలఁపు మనఘ.

ఆ. పృథురజోగుణప్రవృద్ధ మైనట్టినీ, దృష్టిచేత నన్నుఁ దేరకొనఁగఁ
జూచు చెల్లఁ బద్మలోచన నామీఁది, ఘనదయార్ద్రదృష్టి గాఁ దలంతు. 261

వ. అదియునుంగాక మధుసూదనా నీవాక్యంబులు మిథ్యలు గావు తల్లివచనంబు
గూఁతున కభిమతంబు గాదె యీవనారూఢయుదంబున సైరణి యగుగామిని

పురుషాంతరాసక్త యగుట విచారించి పరిజ్ఞాని యైనవాఁడు విడుచు నవివేకి
యయినపురుషుం డింద్రియలోలుం డై రతిం దగిలి దాని విడువనేరక పరిగ్ర
హించి యుభయలోకచ్యుతుం డగు నట్లు గావున నీయొఱుంగనియర్థంబు గలదే
యని విన్నవించిన రుక్మిణీదేవివచనంబులకుఁ గృష్ణుండు సంతసిల్లి యి ట్లనియె.

కృష్ణుండు రుక్మిణీదేవి నూఱడించుట

చ. అలికులవేణి నవ్వులకు నాడినమాటల కింత నీమదిం
గలఁగఁగ నేల వేఁటలను గయ్యములఁ రథులందు నొవ్వఁగా
బలికినమాట లెగ్గు లని పట్టుకు రే భవదీయచిత్తముం
దెలియఁగఁ గోరి యేఁ బలికితిఁ మదిలో నిటు గుంద నేటికిన్. 263

వ. అదియునుం గాక. 264

ఉ. కింకలు ముద్దుఁబల్కులును గెంపుఁగనుంగవ తియ్యమోవియుఁ
జంకెలు తేటిచూపు లెకసక్కెములుఁ నెలవంకబొమ్మలుం
గొంకక వీడ నాడుటలుఁ గూరిమియుం గలకాంతఁ గూడుటల్
అంకిలిలేక జన్మఫల మబ్బుట గాదె కురంగలోచనా. 265

వ. అని మఱియు ని ట్లనియె. 266

ఉ. నీవు పతివ్రతామణివి నిర్మలధర్మవివేకశీలస
ద్భావవు నీమనోగతులఁ బాయక యెప్పుడు నస్మదీయసం
సేవయ కాని యన్యము భజింపవు పుట్టిననాఁటనుండి నీ
భావ మెఱింగి యుండియును బల్కినతప్పు సహింపు మానినీ. 267

వ. అని వెండియు ని ట్ల నియె నీవాక్యంబులు శ్రవణసుఖంబులు గావించె నీవు వివి
ధంబు లైనకామంబులు గోరితివేని నవి యన్నియు నాయంద యుండుటం
జేసి యేకాంతసేవాచతుర వై ననీకు నవి యన్నియు నిత్యంబు లై యుండు నీ
పాతివ్రత్యంబును నాయందలిస్నేహంబు నతివిశదంబు లయ్యె నావాక్యంబుల
చేత భవదీయచిత్తంబు చంచలంబుగాక నాయందులబుద్ధి దృఢం బగుం గావున
సకలసంపద్విలసితం బైనద్వారకాదినగరదివ్యమందిరంబులందు నీదుభాగ్యం
బునఁ జేసి సంసారికైవడి నీయందు బద్ధానురాగుండ నై వర్తింతుఁ దక్కినవ్రా
ణేంద్రియపరవశత్వంబున వికృతశరీరధారిణ యైనసతి నన్నుం జెందుట దుష్క
రం బదియునుంగాక మోక్షప్రదుండ నైననన్నుఁ గామాతుర లైనయల్పమతు
లు వ్రతతపోమహిమలచేత దాంపత్యయోగంబుకై సేవింతు రదియంతయు నా
మాయావిజృంభితంబు దానంజేసి వారు మందభాగ్య లై నిరయంబు నొందుదు
రట్లు గావున నీసమాన యైనకాంత యేకాంతలంధైనఁ గలదె నీవివాహ
కాలంబున ననేకరాజన్యవరులఁ గైకొనక భవదీయమధురాలాపశ్రవణాత్త
కుండ నయిననాసన్నిధి నాశరీరం బితరయోగ్యంబు గాదు నీకు శేషంబ నయి

యున్నదాన నని యేకాంతంబునఁ బ్రాహ్మణుం బు త్తెంచిన నేనును జనుదెంచి నీపరిణయవిషయంబున భవత్సహోదరుం బట్టి విరూపుం గావించిన నది గ నుంగొనియును నాయందులవిప్రయోగంబున నూర కుండితి వది గావున బహుప్రకారంబు లై వ ర్తించునీసద్గుణంబులకు సంతసింతు నని యివ్విధంబున దేవకీసుతుండు నరలోకవిడంబనంబుగ గృహస్థునిభంగి నిజగృహాకృత్యంబు లాచరించు చుండె నని శుకుండు మఱియు ని ట్లనియె. 268

క. అని యిట్లు కృష్ణుఁ డాడిన, వినయవివేకానులాపవితతామృతసే
చనముదితహృదయ యై య, వ్వనితామణి వికచవదనవనరుహ యగుచున్. 269

క. నగ వామతించుచూపులు, నగధరు మొగమునను నిలిపి నయమునఁ గరముల్
మొగిచి వినుతించెఁ గృష్ణున్, ఖగవాహున్ రుచిరదేహుఁ గలితోత్సాహున్.

చ. అతులవిరాజమానముఖుఁ డై వివిధాంబరచారుభూషణ
ప్రతతులతోడఁ గోరినవరంబులు దద్దయు నిచ్చెఁ గృష్ణుఁ డు
న్నతశుభమూర్తి దేవగణనందితకీర్తి దయానువర్తి యై
యతిమృదువాణికిం గిసలయారుణపాణికి నీలవేణికిన్. 271

వ. ఇట్లు సమ్మానించి కృష్ణుండు రుక్మిణియుం దానును దదనంతరంబ. 272

చ. ఎలమి ఘటింపఁగాఁ గలసి యాడెలనీడల మల్లికాలతా
వలిఁ గరవీరజాతి విరవాదులవీథులఁ గమ్మదెమ్మెరల్
వొలయునవీనవాసములఁ బొన్నలఁ దిన్నెలఁ బచ్చరచ్చులం
గొలఁకుల లేఁగెలంకులను గోరిక లీరిక లొత్తఁ గ్రొత్త లై.

క. ఆరామభూములందు వి,హారాములసౌఖ్యలీల నతిమోదముతో
నారామానుజుఁ డుండెను, నారామామణియుఁ దాను నభిరామముగన్. 274

వ. మఱియు ననేకవిధవిచిత్రమణివితానాభిశోభితప్రాసాదోపరిభాగంబులను లాలిత నీలకంఠ కలకంఠ కలవింక శుకికలాపకలితమకరందపానముదవదిందిందిర ఝుంకార సంకులకమలకహ్లారసుధాసారనీహారపూరిత కాసారతీరంబులను ధాతునిర్ఝర రంజితసానుదేశ గిరికుంజపుంజంబులను కృతకశైలంబులను క్రీడాగృహంబు లనుం జెలంగి నందనందనుండు విదర్భరాజనందనం దగిలి కందర్పకేళీ లోలాత్ముం డయ్యె ననంతరం బాసుందరీలలామంబువలనఁ బ్రద్యుమ్నుండు చారుదేష్ణుండు సుదేష్ణుండు సుచారువు చారుదేహుండు చారుగుప్తుండు భద్రచారువు చారుచంద్రుండు విచారువుచారువు ననియెడుపదుగురుతనయులం బడసె నట్లు సత్యభామాజాంబవతీనాగ్నజితీకాళిందీమాద్రీమిత్రవిందాభద్రలకు వేఱువేఱ పదుగురేసి భద్రమూర్తు లైనకుమారు లుదయించి రివ్విధంబున మఱియును. 275

చ. అనఘు పదాఱువేలసతులందు జనించిరి వేఱువేఱ నం

దనదశకంబు తత్సుతవితానము గాంచి రనేకసూనుల
న్నెనయఁగ నిట్లు పిల్లఁ చెఱి కీనిన కైవడిఁ బుత్రపౌత్రవ
ర్ధనమున నొప్పెఁ గృష్ణుఁడు ముదంబునఁ దామరతంప లై భువిన్. 276

తే. అట్లు యాదవవృష్ణిభోజాంధకాది
నామధేయాంతరముల నెన్నంగ నూట
యొక్క కైచాల వర్ధిల్లు నక్కులంబు
నృపకుమారులఁ జనివించునేర్పు గలుగు. 277

తే. గురుజనంబులు విను మూఁడుకోట్లమీఁద, నెనుబదెనిమిదివేలపై నెసఁగనూర్వ్యా
రన్నఁ దద్బాలకావలి నెన్నఁదరమె, శూలి కైనను దామరచూలి కైన. 278

వ. అందు గోవిందనందనుం డైనప్రద్యుమ్ననకు రుక్మికూఁతువలన ననిరుద్ధుండు
సంభవించె ననిన మునివరునకు భూవరుం డిట్లనియె. 279

క. బవరమునఁ గృష్ణుచే ము, న్నవమానము నొంది రుక్మి యచ్యుతు గెలువం
దివురుచుఁ దనసుత నరిసం,భవునకు నెట్లిచ్చె నెఱుఁగఁ బలుకు మునీంద్రా. 280

సీ. నావుడు శుకయోగి నరనాయకోత్తమ నీవు చెప్పినయట్ల నెమ్మనమునఁ
బద్మాయతాక్షుచేఁ బడినబన్నమునకుఁ గనలుచు నుండియు ననుజతోడి
నెయ్యంబునను భాగినేయున కిచ్చెను గూఁతు నంచితపుష్పకోమలాంగిఁ
దనపూన్కి దప్పినఁ దగ విదర్భేశుఁడు విను మెఱిఁగింతు నవ్విధము దెలియఁ

తే. బరఁగ రుక్మవతీస్వయంవరమున కొగి, నరుగుదెం డని భీష్మభూవరసుతుండు
వరుస రప్పించె రాజన్యవరకుమార,వరుల ననువార్త కలరి యూహారిసుతుండు. 281

చ. వరమణిభూషణప్రభలవర్ధ మనర్గళభంగిఁ బర్వఁ బ్ర
స్ఫురితరథాధిరోహణవిభూతి దలిర్ప మనోహరైకసు
స్థిరశుభలీల నేఁగె యదుసింహకిశోరము రాజకన్యకా
పరిణయవై భవాగతనృపాలకకోటికి రుక్మివీటికిన్. 282

చ. చని పురిఁ జొచ్చి వృష్ణికులసత్తముఁ డచ్చట మూఁగి యున్నయ
మ్మనుజవరేణ్యనందనులు మానము దూలి భయాకులాత్ము లై
చనఁగ ననేకచండతరసాయకసంపదఁ జూపి రుక్మినం
దనఁ గొని వచ్చి వేడ్క నిజధామము సొచ్చె నవార్యశౌర్యుఁ డై. 283

వ. ఇట్లు తెచ్చి ప్రద్యుమ్నుండు హరిణనయనం బరిణయం బయిన యనంతరంబ.

క. ధీరుఁడు కృతవర్మనిసుకు, మారుఁడు వరియించె రుచిరమండనయుత నం
భోరుహాముఖి రుక్మిసుతం, జారుమతీకన్యఁ బ్రకటసజ్జనమాన్యన్. 285

తే. ప్రకటచరితుండు భీష్మభూపాలసుతుఁడు
మనము మోదింపఁ దనకూర్మి మనుమరాలి
రుక్మలోచన నసమానరుక్మకాంతిఁ

జెలిమి ననిరుద్ధునకుఁ బెండ్లి సేయునపుడు.

క. పొలుపుగ రత్నవిభూషో, జ్జ్వలు లై శుభవేళ నవ్వివాహార్థము ని
ర్మలబహువైభవశోభన, కలితవిదర్భావనీశకటకంబునకున్. 287

చ. హరియును రుక్మిణీసతియు నాబలభద్రుఁడు శంబరారియున్
నరిమదభేది సాంబుఁడును నాదిగ రాజకుమారకోటి సిం
థురరథవాజిసద్భటులతోఁ జని యందు సమగ్రవైభవా
చరితవివాహయుక్తదివసంబులు వేడుకఁ బుచ్చి యంతటన్. 288

క. ఒకనాఁడు యదుకుమారకు, లకలంకసమగ్రవైభవాటోపమహో
త్సుకు లై యుండఁగఁ జూపో, పక యొకసక్కెమున నవనిపాలురువరుసన్.

ఉ. ఎచ్చరికం గళింగధరణీశుఁడు రుక్మి మొగంబు సూచి నీ
యొచ్చెము దీర్పకో నిదియ యొప్పగువేళ బలుండు జూద మం
దిచ్చ గలండు గాని పొలు పెక్కిన నేర్పరి గాఁడు గాన నీ
కిచ్చు నవశ్యముఁ జయము నీఁగుము తొల్లిటఁ బడ్డబన్నమున్. 290

క. అని పురికొల్పిన రుక్మియుఁ, దనచేటు దలంప లేక తాలాంకునితో
డను జూదమాడఁ దివిరెను, వనజాసనుకృతము గడచువా రెవ్వ రిలన్. 291

వ. అంత. 292

క. కోరి విదర్భుఁడు కుటిలవి,హారుండై పిలిచె జూద మాడ జితారిన్
హారిన్ సన్నుతసూరిన్, సీరిన్ రైవతసుతార్ధ్రచిత్తవిహారిన్. 293

ఆ. పూని మనము గొంత ప్రొద్దువోకకు రామ, నెత్త మాడ నీవు నేర్తు వనఁగ
విందు మిపుడు గొంతవెల యొడ్డియాడుద, మనిన బలుఁడు లెస్స యని చెలంగి.

క. మదిలోనిచలము డింపక, పది యిరువది నూఱు వేయి పదివే లిడె వ
న్నిద మని యొడ్డుచు నాడిరి, మదమున నిద్దఱును దురభిమానము వేర్మొన్.

ఉ. ఆడినయాట లెల్లను హలాయుధుఁ డోడిన రుక్మి గెల్చుడున్
దోడిన్నృపాలకోటి పరితోషముఁ జెందఁ గళింగభూవిభుం
డోడె బలుం డటంచుఁ బ్రహసోక్తుల నెంతయు రాముఁ జూల్కఁగా
నాడెను దంతపంక్తివెలి యై కనుపట్టుగఁ జాల నవ్వుచున్. 296

తే. బలుఁడు కోపించి యొకలక్షణము సేసి
యాడెఁ బ్రకటంబుగా జూద మపుడు గెల్చి
గెల్చినను రుక్మి యిది లేదు గెల్చియుండ
గెలుపు నీ దని కికురింప నలవి యగునె. 297

క. అనవుడు హలధరుఁ డచ్చటి, జనపాలకసుతులఁ జూచి సత్యము వలుకుం
డని యడిగిన వారలు రు, క్మినిహితు లై పలుక రైరి మొగమోటమునన్. 298

ఉ. అప్పటియట్ల యొడ్డి ముసలాయుధుఁ డోపున నాడి జూదమున్

జొప్పఁడ గెల్చి యీగెలుపు సూడఁగ నాదియె వీనిదో జనుల్
దప్పకచెప్పుఁ డన్న విదితధ్వనితో నశరీరవాణి తా
నిప్పటియాట రాముఁడె జయించె విదర్భుఁడె యోడె నావుడున్. 299

వ. విని సకలజనంబులు నద్భుతానందనిమగ్నమానసు లైరి కుటిలస్వభావు లయిన భూవరులు రుక్మిం గైకొల్పిన నతండు దనతొల్లింటిపరాభవంబు దలంచి యెదిరిఁ దన్ను నెఱుంగక బలాబలవివేకంబు సేయనేరక విధినశానుగతుం డై చలంబున బలునిం గని యిప్పటియాటయు నేన గెల్చి యుండ వృథాజల్పకల్పనుండవయి నీవు గెల్చితి నని పలికెద వట్టివిద్యానైపుణ్యంబు గలభూపకుమారులతోఁ బసులకాపరు లెత్తువత్తురే యని క్రొవ్వున నవ్వుచుం బలికిన నప్పలుకులు సెవులకు ములుకులక్రియం దాఁకినఁ గోపోద్దీపితమానసుండై పెటపెటఁ బండ్లుగొఱుకుచుం గన్నుల నిప్పు లుప్పతిల్లఁ గినుకం దోఁక ద్రొక్కినమహోరగంబునోజ రోఁజుచు దండతాడితం బయినపుండరీకంబులీల హుమ్మని మ్రోయుచుఁ బ్రచండబాహుదండంబులు సాఁచి పరిఘం బందుకొని పరిపంథి యైనరుక్మిని నతని కనుకూలం బయినరాజలోకంబును బడలుపడ నడిచె నయ్యవసరంబున. 300

క. మును దంతపంక్తి వెలి గాఁ, దను నవ్వినయక్కళింగుఁ దల వట్టి రయం
బునఁ బడఁ దిగిచి వదన మే,పునఁ బెడఁచే వ్రేసి దంతములు వెసడులిచెన్.

క. అంతం బోవక రుక్మిని, దంతంబులు మున్ను డులిచి తను వగలింపఁ
అంతకుపురి కేఁగెను వాఁ, డెంతయు భయ మంది రాజు లెల్లం గలఁగన్. 302

వ. అట్లు చేసి యయ్యాదవసింహం బసహ్యవిక్రమంబునం జెలంగె నంత. 303

క. భూవర పద్మాక్షుఁడు దన, బావ హతుం డగుట గనియుఁ బలుకక యుండెఁ
భావమున రుక్మిణీబల, దేవుల కేమనఁగ నెగ్గు దేరునొ యనుచున్. 304

వ. అంత నావిదర్భానగరంబు నిర్గమించి. 305

క. పరమానురాగరససం, భరితాంతఃకరణు లగుచుఁ బాటించి వధూ
వరులను రథము దిడి హల, ధరహరిరుక్మిణులఁ గొల్చి తగ యదువీరుల్. 306

ఉ. మంగళతూర్యఘోషము లమందగతిం జెలఁగంగ మత్తమా
తంగతురంగసద్భటకదంబముతోఁ జని కాంచి రంత నా
రంగలవంగలుంగవిచరన్మదభృంగసురంగనాదస
త్సంగతరంగిణీకలితసంతతనిర్మల నాకుశస్థలిన్. 307

వ. ఇట్లు పురోపవనోపకంఠంబునకుం జని. 303

క. అందు వసించిరి నందిత, చందనమందారకుంద చంద్రలసన్మా
కందములనీడ హృదయా, నందము సంధిల్ల నందనందనముఖ్యుల్. 309

వ. తదనంతరంబ పురప్రవేశంబు సేసి రని చెప్పి శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేం
ద్రున కిట్లనియె. 310

బాణాసురుం డీశ్వరప్రసాదంబు నొందుట

తే. అనఘు బలినందనులు నూర్వ్వ రందులోన
నగ్రజాతుండు బాణుఁ డత్యుగ్రమూ ర్తి
చిరయశోహారి విజితపూజితపురారి
యహితతిమిరోష్ణకరుఁడు సహస్రకరుఁడు. 311

క. బాణుఁడు విక్రమజితగీ, ర్వ్వాణుఁడు సని కాంచె భక్తివశుఁ డై సగణ
స్థాణు నిర్దళితాసమ, బాణుం డాండవధురీణు భక్తత్రాణున్. 312

క. కని యనురాగవికాసము, దనమనమునఁ గడలుకొనఁగ ధరఁ జాఁగిలి వం
దనమాచరించి మోదము, దనరఁగఁ దాండవము సలుపుతఱి నయ్యభవున్.

ఉ. సంచితభూరిబాహుబలసంపద పెంపున నారజంబు వా
యించి యనేకభంగుల నుమేశుఁ డ్రిలోకశరణ్యు నాత్త మె
చ్చించి ప్రమోది యై నిజవశీకృతనిశ్చలితాంతరంగుఁ గా
వించి తదాననాంబురుహవీక్షణుఁ డై తగ మ్రొక్కి యిట్లనున్. 314

ఉ. శంకర భక్తమానసవశంకర దుష్టమదాసురేంద్రసా
శంకర పాండునీలరుచిశంకరవర్ణనిజాంగ భోగిరా
ట్కంకణ పార్వతీహృదయకైరవకైరవమిత్ర యోగిహృ
త్పంకజపంకజాప్త నిజతాండవఖేలన భక్తపాలనా. 315

వ. అని వినుతించి. 316

ఉ. దేవ మదీయవాంఛితము తేటపడ న్నిటు విన్నవించెదఁ
నీవును నద్రినందనయు నెమ్మిని నాపురికోటవాకిటం
గావలి యుండి నన్నుఁ గృపఁ గావుము భక్తఫలప్రదాత యో
భావభవారి నీచరణపద్మము లెప్పుడు నాశ్రయించెదన్. 317

వ. అని యభ్యర్థించినం బ్రసన్నుం డై భక్తవత్సలుం డగుపురాంతకుండు గౌరిసమే
తుం డై తారకాంతకాదిభూతగణంబులతోడ బాణనివాసం బగుశోణపురంబు
వాకిటం గాఁపుండెఁ బదంపడి యొక్కనాఁ డబ్బలినందనుండు. 318

తే. దర్పమునఁ బొంగిరుచిరమార్తాండదీప్త, మండలముతోడ మార్పడుమహితశోణ
మణికిరీటము త్రిపురసంహారునిపాద, వనజములు సోఁక మ్రొక్కి యిట్లని నుతించె.

సీ. దేవ జగన్నాథ దేవేంద్రవందిత విత్తచారిత్ర సంతతపవిత్ర
హాలాహలాహార యహిరాజకేయూర బాలేందుభూష సద్భక్తపోష
సర్వలోకాతీత సద్గుణసంఘాత పార్వతీహృదయేశ భవవినాశ
రజతాచలస్థాన గజచర్మపరిధాన సురవైరివిధ్వస్త శూలహస్త

తే. లోకనాయక సద్భక్తలోకవరద, సురచిరాకార మునిజనస్తుతవిహార
భక్తజనమందిరాంగణపారిజాత, నిన్ను నెవ్వఁడు నుతిసేయ నేర్చు నభవ. 320

321

వ. అని స్తుతియించి.

మ. అనిలో నన్ను నెదిర్చి బాహుబలశౌర్యస్ఫూర్తిఁ బోరాడఁ జా
లినవీరుం డొకఁ డైనఁ బండెమునకుఁ లేఁ డయ్యె భూమండలి
న్నినయంబుఁ భవదగ్రదత్తకరసాహస్రంబుకంఠీరవా
యునుపాయంబును లేద యీభరము నె ట్లోర్తు న్నుమానాయకా. 322

సీ. హుంకారకంకణక్రేంకారశింజినీటంకారనిర్ఘోషసంకులంబు
చండదోర్దండభాస్వన్మండలాగ్రప్రకాండఖండితరాజముండలంబు
శూలాహతక్షతోద్వేలకీలాలకల్లోలకేళీసమాలోకనంబు
శుంభదున్మదకుంభికుంభస్థలధ్వంససంభూతశౌర్యవిజృంభణంబు

తే. గలుగునుద్దామభీమసంగ్రామకేళి, ఘనపరాక్రమవిక్రమక్రమము గాఁగ
జరపలేనట్టికరములు కరము దుగిళ్ళ, కరము లగుఁ గాక సంతోషకరము లగునె. 323

ఉ. కాన మదీయచండభుజగర్వపరాక్రమకేళికిఁ సముం
డీనిఖిలావనిం గలఁడె యిందుకళాధర నీవు దక్కఁగా
నా నిటలాంబకుండు దనుజాధిపుమాటకుఁ జాల రోసి లో
నూనినరోషవాహ్ని గడ లొత్తఁగ ని ట్లని పల్కె భూవరా. 324

క. విను మూఢహృదయ నీకే, తన మెప్పు డకారణంబ థారుణిపైఁ గూ
లును నపుడ నీభుజావలి, ధునియఁగ నాయంతవానితో ననిగల్గున్. 325

వ. అని పలికిన నట్లు సంప్రాప్తమనోరథుం డై నిజభుజవినాశకార్యధురీణుం డగు
బాణుండు సంతుష్టాంతరంగుం డగుచు నిజనివాసంబునకుం జని తనప్రాణవల్ల
భలయుల్లంబులు పల్లవింపం జేయుచు నిజధ్వజనిపాతంబు నిరీక్షించు చుండెఁ 326
దదనంతరంబ.

సీ. ఆదానవేశ్వరుననుఁగుఁగుమారి యుషాకన్య విమలసౌజన్యధన్య
రూపవిభ్రమకళారుచిరకోమలదేహ యతనునాఅవబాణ మనఁగఁ బరఁగు
సుందరీరత్నంబు నిందునిభానన యలినీలవేణి పద్మాయతాక్షి
యొకనాఁడు రుచిరసౌధోపరివేదికాస్థలమున మృదుశయ్య నెలమిఁ గూర్కి

తే. మున్ను దనచౌల నెన్నఁడు విన్న యతఁడుఁ
గన్నులారంగఁ దాఁ బొడగన్న యతఁడుఁ
గానియసమానరూపలేఖావిలాస
కలితు ననిరుద్ధు నర్మిలిఁ గవసినటుల. 327

చ. కల గని యంత మేలుకని కన్నుల బాష్పకణంబు లొల్కఁగాఁ
గలవలెఁ గాక నిశ్చయముగాఁ గమనీయవిలాసవిభ్రమా
కలితతదీయరూపము ముఖంబున ప్రేలినయట్లు తోఁచినం
గళవళ మందుచుఁ బిగియఁ గౌఁగిటిచే బయ లప్పళించుచున్. 328

వ. మఱియును. 329

చ. సరసమృదూక్తులుం గుసుమసాయకకేళియు శాటికాకచా
కరషణముల్ నఖక్రియలుఁ గమ్రకపోలలలాట మేఖలా
కరకుచబాహుమూలములుఁ గైకొనియుండుట లాదిగాఁ దలో
దరిమది గాఢ మై తగిలె దర్పకుఁ డచ్చున నొత్తినట్ల యై. 330

సీ. కలికిచేష్టలు భావగర్భంబు లైనను బ్రియమిూఁదికూరిమి బయలుపఱుపఁ
బిదపిదనై లజ్జ మదిఁ బద నిచ్చినఁ జెలిమేనఁ బులకలు చెక్కు లొత్త
మదనాగ్నిసంతప్తమానస యగుటకు గురుకుచహారవల్లరులు గందఁ
జిత్తంబు నాయకాయత్త మై యుంటకు మఱుమాట లాడంగ మఱపు గదుర

తే. నతివమనమున సిగ్గు మోహంబు భయముఁ
బొడమ ననుమంచు నెత్తమ్మిఁ బొదువుమాడ్కిఁ
బ్రథమచింతాభరంబునఁ బద్మనయన
కోరి తలచీర వాటింప నేర దయ్యె. 331

వ. ఇట్లు విరహవేదనాదూయమానమానసయై యుండె నంత నెచ్చెలులు డాయం
జనుదెంచినం దనమనంబునం బొడముమనోజవికారంబు మఱువెట్టుచు నప్పుడు.

చ. పొరిఁ బొరిఁ బుచ్చునూర్పుగమిఁ బుక్కిట నుంచి కుచాగ్రసీమపై
బెరసినసన్న లేఁజెమటబిందువు లొయ్యన నార్చుఁ గన్నులం
దొరఁగెడుబాష్పపూరములు దొంగలితెప్పల నాని చుక్కలం
దరుణులు రండు చూత మని తా మొగ మెత్తును గూఢరాగ యై. 333

వ. ఇవ్విధంబునం జరియించు చుండె నట్టియెడ. 334

తే. అంత కంతకు సంతాప మతిశయించి
వలుదచన్నులు గన్నీటివఱదఁ దడియఁ
జెలులదెసఁ జూడఁ జాల లజ్జించి మొగము
వాంచి పలుకక యుండె నవ్వనరుహాక్షి. 335

వ. అంత.

తే. బలితనూభవుమంత్రి కుంభాండుతనయ, తనబహిఃప్రాణ మిది యనఁ దనరునట్టి
కామినీమణి ముఖపద్మకాంతివిజిత, శిశిరకరచారురుచిరేఖ చిత్రరేఖ. 337

వ. కదియ వచ్చి యబ్బాల నుపలక్షించి. 338

తే. భామినీమణి సొబగుని బయల వెదకు
విధమునను నాత్మవిభుఁ బాసి విహ్వలించు
వగను జేతికి లోనైనవానిఁ బాసి
భ్రాంతిఁ బొందినభావంబు ప్రకట మయ్యె.

తే. వనిత నాకన్న నెన వైనవారు నీకుఁ, గలుగ నేర్తురె నీకోర్కిఁ దెలియఁ జెప్ప

కున్న మీాయన్నతో డన్నఁ గన్నుఁగవను, నలరుననుసిగ్గుతో నగ వామతింప.
341

వ. ఇవ్విధంబునఁ జిత్రరేఖం గనుంగొని యి ట్లనియె.

చ. చెలి కలలోన నొక్కసరసీరుహనేత్రుఁడు హారరత్నకుం
డలకటకాంగుళీయకరణన్మణినూపురభూషణుండు ని
ర్మలకనకాంబరుండు సుకుమారతనుండు వినీలదేహుఁ డు
జ్జ్వలరుచినూతనప్రసవసాయకుఁ డున్నతవక్షుఁ డెంతయున్.
342

చ. ననుఁ బిగియారఁ గౌఁగిట మనం బలరారఁగఁ జేర్చి మోదమున్
దనుకఁగ నంచితాధరసుధారస మిచ్చి మనోజకేళికిం
బనుపడఁ జేసి మంజుమృదుభాషలఁ దేలిచి యంతలోననే
చనియెను దుగ్ధవార్ధిఁ బెలుచఁ ననుఁ ద్రోచి సరోరుహాననా.
343

వ. అనుచు నమ్మత్తకాశినిచిత్తంబు చిత్తజాయత్తంబయి తత్తఱంబున విరహానలంబు
త్తలపెట్టఁ గన్నీరు మున్నీరుగా వగచుచు విన్న నయినవదనారవిందంబు వాంచి
యూర కున్నఁ జిత్రరేఖ దనమనంబున నయ్యంతిసంతాపంబు చింతించి యి
ట్లనియె.
344

చ. సరసిజనేత్ర యేటికి విచారము నాకుశలత్వ మేర్పడఁ
నరసురయక్షకింపురుషనాగనభశ్చరసిద్ధసాధ్యకి
న్నరవరముఖ్యులం బటమునఁ లిఖియించినఁ జూచి నీమనో
హరుఁ గని వీఁడె పొమ్మనిన నప్పుడె వానిని నీకుఁ దెచ్చెదన్.
345

వ. అని యొడంబఱచి మిలమిలనిమంచుతోడం బురుడించుధళధళమనుమెఱుంగులు
దుఱంగలిగొనుపటంబు నావటంబు సేసి వజ్రంబున మేదించి పంచవన్నియలు
వేఱువేఱ కనకరజతపాత్రంబుల నించి కేలం దూలిక ధరించి యొక్కవిజనస్థలం
బునకుం జని మఱల్లోకంబులం బేరు గలిగి వయోరూపసంపన్నులయినపురుష
ముఖ్యుల నన్వయగోత్రనామధేయంబులతోడ వ్రాసి యాయితం బయినయ
ప్పటంబు దనముందటఁ దెచ్చిపెట్టి యిప్పటంబునం దగులనివారు లేరు వారిం
జెప్పెద సావధానంబుగ నాకర్ణింపు మని యి ట్లనియె
346

సీ. కమనీయసంగీతకలితకోవిదులు కింపురుషగంధర్వకిన్నరులు వీరె
సతతయౌవనయదృచ్ఛావిహారులు సిద్ధసాధ్యచారణనభశ్చరులు వీరె
ప్రవిమలసౌఖ్యసంపద్వైభవులు సుధాశనమరుద్యక్షరాక్షసులు వీరె
నిరుపమరుచికళాన్వితకామరూపులై పొగడొందునట్టిపన్నగులు వీరె
తే. చూడు మని నేర్పు దీపింపఁ జూపుటయును, జిత్తము నిజమనోరథసిద్ధి వడయఁ
జాలకుండిన మధ్యమత్రస్తాతలాధి, పతులఁ జూపుచు వచ్చె నప్పద్మనయన.
347

ఉ. మాళవ కొంకణ ద్రవిడ మత్స్య పులింద కళింగ భోజ నే
పాళ విదేహ పాండ్య కురు బర్బర సింధు యుగంధ రాంధ్ర బం

గాళ కరూశ కేంకణ త్రిగర్త సుదేష్ణ మరాట లాట పాం
చాల నిషాద ఘూర్జరక సాళ్వ మహీశులు వీరె కోమలీ. 348

ఉ. సింధురవైరివిక్రముఁడు సీతమయూఖమరాళికాపయ
స్సింధుపటీరనిర్మలవిశేషయశోవిభవుండు శౌర్యద
ర్పాంధరిపుక్షితీశనికరాంధతమఃపటలార్కుఁ డీజరా
సంధునిఁ జూడు మాగధుని సద్బృహదశ్వసుతుం గృశోదరీ. 349

మ. సకలోర్వీతలనాథసన్నుతుఁడు శశ్వద్భూరిబాహాబలా
ధికుఁ డుగ్రాహవకోవిదుండు త్రిజగద్విఖ్యాతచారిత్రకుం
డకలంకోజ్జ్వలదివ్యభూషుఁడు విదర్భాధీశ్వరుం డైనభీ
ష్మకభూపాలకుమారుఁ జూడు మితనిఁ మత్తద్విరేఫాలకా. 350

ఉ. సంగరరంగనిర్దళితచండవిరోధివరూథినీశమా
తుంగతురంగసద్భటరథప్రకరైకభుజావిజృంభణా
భంగపరాక్రమప్రకటభవ్యయశోమహనీయమూర్తి కా
లింగుఁడు వీఁడె చూడు తరళీకృతచారుకురంగలోచనా. 351

మ. సుగుణాంభోనిధి ఫాలలోచను నుమేశు న్మాత్మ మెప్పించి శ
క్తిగరిష్ఠం బగుశూలముం బడసె నత్యుగ్రప్రతాపోన్నతిఁ
జగతిఁ మిక్కిలి మేటివీరుఁడు రణోత్సాహుండు భూపాత్రుఁ డీ
భగదత్తుం గనుఁగొంఁటె పంకజముఖీ ప్రాగ్జ్యోతిషాధీశ్వరున్. 352

మ. వికచాంభోరుహపత్రనేత్రుఁ డగుగోవిందుండు దాఁ బూనునం
దకచక్రాబ్జగదాదిచిహ్నములచేతఁ వాసుదేవాఖ్య ను
త్సుకుఁ డై యెప్పుడు మచ్చరించు మదిఁ గృష్ణుండన్న నీమేటి పౌం
డ్రకుఁ గాశీశసఖుం గనుంగొనుము వేడ్కం జంద్రబింబాననా. 353

మ. ద్విజశుశ్రూషయు సూనృతవ్రతము సద్వృత్తిఁ భుజాగర్వముఁ
విజయాటోపముఁ జాపనైపుణియు ధీవిస్ఫూర్తియుం గల్గునీ
రజనీనాథకులప్రదీపకులఁ బౌఱుం జూడు పద్మాక్షీ ధ
ర్మజభీమార్జునమాద్రినందనుల సంగ్రామైకపారీణులన్. 354

మ. బలిమిఁ సగ్వన్నృపాలుర న్నదిమి కప్పంబుల్ దగం గొంచు ను
జ్జ్వలతేజోవిభవాతిరేకమున భాస్వత్కీర్తి శోభిల్లఁగాఁ
బొలు పొందం దను రాజరా జన మహాభూరిప్రతాపంబులుం
గలదురోధ్యధనుఁ జూడు సోదరయుతుం గంజాతపత్త్రేక్షణా. 355

వ. అని యిట్లు సకలదేశాధీశ్వరు లగురాజనరుల నెల్లఁ జూపుచు యదువంశసంభవు
లైనశూరసేనవసుదేవోద్ధవాదులం జూపి మఱియును. 356

ఉ. శారదనీరదాభ్రఘనసారసుధాకరకాశచంద్రికా

సారపటీరవర్ణ యదుసత్తము నుత్తమనాయకుం బ్రమ
త్తారిన్యపాలకాననహుతాశనమూర్తిఁ బ్రలంబదైత్యసం
హారునిఁ గామపాలుని హలాయుధుఁ జూడుము దైత్యనందనా. 357

సీ. కమనీయశుభగాత్రుఁ గజాతదళనేత్రు వసుధాకళత్రుఁ బావనచరిత్రు
సత్యసంకల్పు నిశాచరోగ్రవికల్పు నతపన్నగాకల్పునాగతల్పు
గౌస్తుభమణిభూషు గంభీరమృదుభాషు శ్రితజనపోషు నంచితవిశేషు
నీలనీరదకాయు నిర్జితధ్రైతేయు ధృతపీతకౌశేయు నతవిధేయు

తే. నఘుముహాగదవైద్య వేదాంతవేద్య, దివ్యమునిసన్నుతామోదుఁ దీర్థపాదు
జిష్ణు వరసద్గుణాలంకరిష్ణుఁ గృష్ణుఁ, జూడు దైతేయకులబాల సుభగలీల. 358

చ. స్ఫురదళిశింజినీరవవిభూషితపుష్పధనుర్విముక్తభా
స్వరనవచూతకోరకనిశాతశిలీముఖపాతభీతపం
కరుహభవాదిచేతననికాయు మనోజనిజాంశు రుక్మిణీ
వరసుతు రాజకీరపరివారుని మారునిఁ జూడు కోమలీ. 359

360

వ. ఇవ్విధంబునం జూపిన.

మ. వనితారత్నము కృష్ణనందనునిభావప్రౌఢిఁ దాఁ జూచి గ్ర
ద్దనఁ వన్నర్థి వరించి చన్నసుగుణోత్తంసంబ కా నాత్మలో
ననుమానించి యనంతరంబ యనిరుద్ధాఖ్యున్ సరోజాక్షు నూ
తనచేతోభవమూర్తిఁ జూచి ముది సంతాపించుచు న్నిట్లనున్. 361

ఉ. ఇంతి మదీయమానధన మెల్ల హరించినమ్రుచ్చు నిమ్మొయిం
బంత మెలర్ప వ్రాసి పటభాగనిరూపితుఁ జేసినట్టినీ
యంతటిపుణ్యమూర్తిఁ గొనియాడఁగ నేర్తునె నీచరిత్రముల్
వింతలె నాకు నీమహితవీరకులంబు బలంబుఁ జెప్పుమా. 362

చ. అనవుడుఁ జిత్రరేఖ జలజాక్షికి నిట్లను నీకుమారకుం
డనఘుఁడు యాదవాన్వయసుధాంబుధిపూర్ణసుధాకరుండు నాఁ
దనరినకృష్ణపౌత్రకుఁ డుదారచరిత్రుఁడు భూరిసింహసం
హననుఁ డరాతిసైన్యతిమిరార్కుఁడు పే రనిరుద్ధుఁ డంగనా. 363

వ. అని చెప్పి యే నతిత్వరితగతిం జని యక్కుమారరత్నంబుఁ దోడ్కొనివత్తు నం
తకు సంతాపింప కుండు మని యాక్షణంబ వియద్గమనంబునం జని నుండట.

క. సరసిజముఖి గనుఁగొనె శుభ, భరితవిలోకనవిధూతభవవేదనమున్
బరసాధనమును సుకృత, స్ఫురణాపాదనము: గృష్ణపుటభేదనమున్. 365

వ. కని డాయం జని తదీయసుషమావిశేషంబులకుం బరితోషంబు నొందుచుం
గామినీచరణరణితమణినూపుర ఝణంఝణధ్వనితమణిగోపురంబును నతివిభవ
విజితగోపురంబును నగుద్వారకాపురంబు నిశాసమయంబునం బ్రచ్ఛన్నవేషం

బునం జొచ్చి కనకకుంభకలితసౌధాగ్రంబున మణిదీపనిచయంబు ప్రకాశింపఁ జంద్రకాంతశిలాభవనంబున సుధాధామరుచినిచయంబు నపహసించు హంస తూలికాతల్పంబున నిజాంగనారతిశ్రమంబున నిద్రాసక్తుం డై యున్నయని రుద్ధుంజేరి తనయోగవిద్యామహత్త్వంబున నతని నెత్తుకొని మనోవేగంబున శోణపురంబునకుం జని బాణాసురనందన యగునుషాసుందరీతల్పంబునం దునిచి యిట్లనియె.

366

క. వనజాక్షీ చూడు నీవిభు, ననిమిషనగధీరు సూరు నభినవమార్గ
వనధిగభీరు నుదారుని, ననిరుద్ధకుమారు విదళితాహితవీరున్. 367

క. అనిన నుషాసతి దనమన, మున ననురాగిల్లి మేనఁ బులకాంకురముల్
మొనయఁగ నానందాశ్రులు, గనుఁగవ జడి గురియ ముఖవికాస మెలర్పన్.368

వ. ఇట్లు మనంబున నుత్సహించి చిత్రరేఖం గనుంగొని యయ్యింతి యిట్లనియె.

సీ. అతివ నీసాంగత్య మనుభానురుచి నాకుఁ గలుగుటఁ గామాంధకార మడఁగెఁ
దరలాక్షీ నీసఖిత్వం బనునావచేఁ గడిఁదివియోగాబ్ధిఁ గడవఁ గంటి
నబల నీయనుబంధ మనుసుధావృష్టిచే నంగజసంతాప మార్పఁ గంటి
వనిత నీచెలితనం బనురసాంజనముచే నామనోహరనిధానంబుఁ గంటిఁ
తే. గలలఁ దోఁచినరూపు గ్రక్కున లిఖించి
వారు నౌ నన్నఁ దోడ్తెచ్చువారుఁ గలరె
నీటిలో జాడఁ బుట్టించునేర్పు నీక
కాక గల్గునె మూఁడులోకములయందు. 370

వ. అని వినుతించి చిత్రరేఖను నిజమందిరంబునకుఁ బోవం బనిచినం జనియె నంత వింతజనుల కెవ్వరికిం బ్రవేశింప రానియంతఃపురసౌధాంతరంబున ననిరుద్ధుండు మేల్కని యయ్యింతిం గనుంగొని యప్పుడు. 371

క. సురచిరమృదుతల్పంబునఁ, బరిరంభణసరసవచనభావకళాచా
తురి మెఱసి రాకుమారుఁడు, తరుణీమణిఁ బొందె మదనతంత్రజ్ఞుం డై. 372

వ. ఇవ్విధంబున నతిమనోహరవిభవాభిరామంబు లగుదివ్యాంబరాభరణమాల్యానులేపనంబులఁ గర్పూరతాంబూలంబుల వివిధాన్నపానంబుల సురుచిరమణిదీపనీరాజనంబుల సుగంధబంధురాగరుధూపంబుల నాటలఁ బాటల వీణావినోదంబులం బరితుష్టిం బొంది కన్యాకుమారకు లానందసాగరాంతర్నిమగ్నమానసు లై యుదయాస్తమయనిరూపణంబు సేయ నేరక ప్రాణంబు లొక్కటి యైనతలంపులం గలసి యిష్టోపభోగంబుల సుఖియించుచుండి రంత. 373

క. ఆలోనన యతిచిర మగు, కాలము సుఖలీల జరగఁగా వరుస నుషా
బాలాలలామ కొయ్యన, చూలేర్పడి గర్భ మొదవె సురుచిరభంగిన్. 374

క. ఆచిన్నె లంగజాలలు, సూచి భయాకులత నొంది స్రుక్కుచుఁ దమలో

నోచెల్ల యొట్టులో యీ, రాచూలికిఁ జూలు నిలిచెరా యిబ్భంగిన్. 375

క. అని గుజగుజవోవుచు ని,ప్పని దప్పక దనుజలోకపాలునితోడన్
వినిపింప వలయు నని వే, చని బాణునిఁ జేరి మ్రొక్కి సద్వినయమునన్. 376

క. మంతనమున దేవరక, న్యాంతఃపుర మేము గాచి యరయుచు నుండన్
వింతజనములకుఁ జొరఁగ దు,రంతము విను పోతుటీఁగకైన సురారీ. 377

తే. ఇట్టిచోఁ గావలున్న మే మెవ్వరమును, నేమికనుమాయ యోకానియెఱుఁగ మధిప
నీకుమారిక గర్భంబు నివ్వటిల్లి, యున్నదన్నను విని రోషయుక్తుఁ డగుచు.

వ. అట్టియెడ దానవేంద్రుండు రోషభీషణాకారుండై కటము లదర బొమలు ముడి
వడం గసుంగవల నసలకణంబు లుప్పతిల్ల సటలు వెఱికినం జటులగతి నెగయుసిం
గంబువిధంబున లంఘించుచు భీకరకరవాలంబు గేలం దాల్చి సముద్దండగతిం
గన్యాసౌధాంతరంబునకుం జని. 379

బాణాసురుం డనిరుద్ధుని నాగపాశబద్ధునిఁ జేయుట.

సీ. కనియె శుభోపేతుఁ గందర్పసంజాతు మానితదే హునాజానుబాహు
మకరకుండలకర్ణు మహితప్రభాపూర్ణుఁ జిరయశోల్లాసుఁ గౌశేయవాసుఁ
గస్తూరికాలిప్త ఘనకాంతిసుముదాప్త హారశోభితవక్షు నంబుజాక్షు
యదువంశతిలకు మత్తాలిసీలాలకు నవపుష్పచాపుఁ బూర్ణప్రతాపు

తే. నభినవాకారు నటవిద్యావిహారు, మహితగుణవృద్ధు మన్మథకుంత్రసిద్ధుఁ
గలితపరిబుద్ధు నఖలలోకప్రసిద్ధుఁ, జతురు ననిరుద్ధు నంగనాజననిరుద్ధు. 380

చ. కని కన లగ్గలింప సురకంటకుఁ డుద్ధతి సద్భటావళిం
గనుఁగొని యానరాధమునిఁ గట్టుఁడు పట్టుఁడు కొట్టుఁ డన్న వా
రనుపమ హేతిదీధితు లహార్పతితేజము మాయఁ జేయ డా
సిన నృపశేఖరుండు మదిఁ జేవయు లావును నేర్పు దర్పమున్. 381

చ. కలిగి మహోగ్రవృత్తిఁ బరిఘుంబు గరంబున లీలఁ దాల్చి దో
ర్బలఘనవిక్రమప్రళయభైరవుభంగి విజృంభణక్రియా
కలన నెదిర్చి దానవనికాయముతోఁ దలపాటుఁ బోటునుం
జలము బలంబు ధైర్యమును శౌర్యము ప్రేటును వాటుఁ జూపుచున్. 382

చ. పదములు బాహులుం దలలు ప్రక్కలు నెక్కులు జానుయుగ్మముల్
రదములు గర్ణముల్ మెడ లురంబులు మూఁపులు వీఁపు లూరువుల్
చిదురుపలై ధరం దొరఁగఁ జిందఱవందఱ సేయ సైనికుల్
కదనపరాఙ్ముఖక్రమముఁ గైకొని పాఱిరి కాందిశీకులై. 383

వ. ఇవ్విధంబున సైన్యంబు ధైర్యంబు నొంది వెఱచియుం బఱచియు వచ్చియుం
జచ్చియుఁ గలంగియు నలంగియు విఱిగియు సురిఁగియుఁ జెదరియుఁ బెదరియుఁ
జేవ దఱిఁగి నుఱుముమై తనరుఱుఁగు సొచ్చిన బాణుండు శౌర్యధురీణుండును

గోపోద్దీపితమానసుండు నై కదిసి యేసియు వ్రేసియుఁ బొడిచియు నడచియుఁ
బెనంగి. 334

క. క్రుద్ధుం డై యహిపాశని, బద్ధుం గావించె నసురపాలుఁడు రణస
న్నద్ధ్ధ శరవిద్ధ న్ను ని,రుద్ధ్ధ మహితప్రబుద్ధ రూపసమృద్ధున్. 385

వ. ఇట్లు కట్టి త్రోచిన నుషాసతి శోకవ్యాకులితచిత్తయై యుండె నంత. 386

క. నీలపటాంచిత మై సువి,శాలంబై వాయునిహతిఁ జండధ్వని నా
భీల మగునతనికేతన, మాలోన నకారణంబ యవనిం గూలెన్. 357

క. అది చూచి దనుజపాలుఁడు, మదనాంతకుఁ డాడినట్టిమాట నిజముగాఁ
గదనంబు గలుగు ననుచును, ఎదురెదురే చూచు చుండె నెంతయుఁ బ్రీతిన్. 338

వ. అంత నక్కడ. 339

క. ద్వారకలో ననిరుద్ధకు,మారునిపోకకును యదుసమాజము వగలం
గూరుచు నొకవార్తయు విన, నేరక చింతింప నాల్గునెల లరిగె నృపా. 390

వ. అయ్యవసరంబున. 391

నారదునివలన ననిరుద్ధునివృత్తాంతమును విని కృష్ణుఁడు బాణాసురునిపై దండెత్తుట

క. నారదకోమలనీరద, పారదరుచిదేహుఁ డతులభాగ్యోదయుఁ డా
నారదముని యేతెంచె న,పారదయామతి మురారిభజనప్రీతిన్. 392

వ. అట్లు సనుదెంచినయద్దివ్యమునికి నిర్మలమణివినిర్మితసుధర్మాభ్యంతరమున యదు
వృష్ణిభోజాంధకవీరులు గొలువం గొలు వున్నకమలలోచనుండు ప్రత్యుత్థా
నంబు చేసి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి సముచితకనకాసనాసీనుం జేసిన
నత్తాపసోత్తముండు పురుషోత్తము నుదాత్తతేజోనిధిం బొగడి యనిరుద్ధువృ
త్తాంతం బంతయుఁ దేటపడ నెఱిఁగించి యప్పుండరీకాక్షునిచేత నామంత్ర
ణంబు వడసి యంతర్ధానంబు నొందెఁ దదనంతరంబ కృష్ణుండు శుభముహూర్తం
బున దండయాత్రాభిముఖుం డై ప్రయాణభేరి వ్రేయించి బలంబుల వెడలింప
బ్రద్దలవారిం బనిచి తానును గట్టాయితం బయ్యె నంత. 393

సీ. హారకిరీటకేయూరకంకణకటకాంగుళీయకనూపురాదివివిధ
భూషణప్రతతిచేఁ బొలుపారి కరముల ఘనగదాశంఖచక్రములు దనర
సురభిచందనలిప్తసురుచిరోరస్థలిఁ బ్రవిమలకౌస్తుభప్రభలు నిగుడఁ
జెలువారుపీతకౌశేయచేలము కాసె వలను గారింగులు వాఁగ గట్టి

తే. శైబ్యసుగ్రీవమేఘపుష్పకబలాహ
కములఁ బూన్చినతే రాయితముగఁ జేసి
దారుకుఁడు దేర నెక్కి మోదం బెలర్ప
భానుఁ డుదయాచలం బెక్కుపగిది మెఱయ. 394

వ. ఇట్లు రథారోహణంబు సేసి భూసురాశీర్వచనపూతుండును మహితదూర్వాం

కురాలంకృతుండును లలితపుణ్యాంగనాకరకిసలయకలితశుభాక్షతవిన్యాసభాసు
రమస్తకుండును మాగధమంజులగానానుమోదితుండును వందిజనసంకీర్తనానం
దితుండును బాలకపఠనరవవికాసితహృదయుండును నయి వెడలునవసరంబున.

సీ. బలభద్రసాత్యకిప్రద్యుమ్నముఖయదువృష్ణిభోజాంధకవీరవరులు
దుర్వారపరిపంథిగర్వభేదనకళాచతురబాహాబలోత్సాహలీల
వారణస్యందనవాజిసందోహంబు సవరణ సేయించి సంభ్రమమున
సముచితప్రస్థానచటులభేరీభూరిఘోషమంభోనిధి ఘోషమడఁప
తే. ద్వాదశాక్షౌహిణీబలోత్కరము లోలి, నడచెఁ గృష్ణునిరథము వెన్నుడి చెలంగి
పృథులగతి ముక్త భగీరథురథము వెనుక, ననుగమించువియన్నది ననుకరించి. 396

వ. ఇవ్విధంబునం గదలి కతిపయప్రయాణంబుల శోణపురంబు నేరం జని వేలా
లంఘనంబు సేసి యదువీరు లంత. 397

మ. సరిదారామసరోవరోపవనయజ్ఞస్థానముల్ మాపి వే
పరిఖల్ పూడిచి యంత్రముల్ దునిమి వప్రవ్రాతముల్ ద్రొబ్బి గో
పురముల్ గూలఁగఁద్రోచి సౌధభవనంబుల్ నూకి ప్రాకారముల్
ధరణిం గూల్చి కవాటముల్ విఱిచి రుద్దండక్రియాలోలు లై. 398

వ. ఇ ట్లనేకప్రకారంబుల గాసి చేసి పురంబు నిరోధించి వేర్చి యార్చినం జూచి
యాగ్రహసమగ్రోగ్రమూర్తియుంబోలె సమరసన్నాహసంరంభవిజృంభమాణుం
డై బాణుండు సంగరభేరి ప్రేయించిన. 399

సీ. ఆచక్రవాళానలాచక్ర మంతయు బలసి కుమ్మరసారెపగిదిఁ దిరిగె
ఘనఘోణిఖురకోటిఘట్టితోదకములకరణి నంభోనిధుల్ గలఁగి పారలేఁ
గాలరుద్రాభీలకరశూలహతి రాలుపిడుగులగతి నుడుబృంద మెడలేఁ
జటులానిలోద్ధూతశాల్మలీతూలంబుచాడ్పున మేఘముల్ సదలఁ దూలె
తే. గిరులు వడఁకొడె దివి పెల్లగిల్లె సురల, గుండె లవిసె రసాతలక్షోభ మొదవె
దిక్కులురిసెవిమానముల్ దెగలిచెదరెఁ, గలఁగిగ్రహరాజచంద్రులగతులుదప్పె. 400

వ. అట్టిసమరసన్నాహంబునకుఁ గట్టాయితం బై మణిఖచితభర్మవర్మనిర్మలాంశు
జాలంబులును శిరస్త్రాణకిరీటకోటిఘటితవినూత్నరత్నప్రభాపటలంబులును గన
కకుండలగ్రైవేయహారకంకణతులాకోటివివిధభూషణవ్రాత రుచినిచయంబులును
బ్రచండబాహుదండసహస్రంబు వెలుంగుచు శరశరాసనశక్తిప్రాసతోమరగ
దాకుంత ముసల ముద్గర భిందిపాల కరవాలపట్టిసశూలక్షురికాపరశుపరిఘాదిశాత
హేతివ్రాతదీధితులును వియచ్చరకోటినేత్రంబులకు మిఱుమిట్లుగొలుపఁ గనకా
చలశృంగసముత్తుంగం బగురథం బెక్కి యరాతివాహినీసందోహంబునకుం
దుల్యం బై ననిజసేనాసమూహంబు లిరుగడల నడవ బాణుం డతీవప్రతాపంబు
దీపింప ననికి వెడలె నయ్యవసరంబున. 401

బాణాసురునికి సహాయభూతుం డగుశివునకుఁ గృష్ణునకు యుద్ధ మగుట

చ. వరదుఁ డుదారభక్తజనవత్సలుఁ డైనహరుండు బాణునిం
గర మనురక్తి నాత్తజులకంటె దయామతిఁ జూచుఁ గాన తా
దుర మొనరించువేడ్కఁ బ్రమథుల్ గుహుఁడుఁ నిజభూతకోటియుఁ
సరస భజింప నుజ్జ్వలనిశాతభయంకరశూలహస్తుఁ డై. 402

సీ. ఖురపుటాహతి రేఁగుధరణీపరాగంబు పంకేరుహాప్తబింబంబుఁ బొదువ
విపులవాలాటోపవిక్షేపజాతవాతాహతి వారివాహములు విరియఁ
గుఱుచతిన్ననివాఁడికొమ్ములఁ జిమ్మిన బ్రహ్మాండభాండకర్పరము వగుల
నలివోకపలె ఖణిల్లని అంకె వైచిన రోదసీకుహరంబు భేదిలంగ

తే. గళచలద్ఘర్మఘంటికాఘణఘణప్ర,ఘోషమున దిక్తటంబు లాకులత నొంద
లీల నడతెంచుకరథాతశైల మనఁగ, నుక్కు మిగిలినవృషభేంద్రు నెక్కి వెడలె

వ. ఇట్లు వెడలి సమరసన్నాహసముల్లాసంబు మొగంబులకు వికాసంబు నాపా
దింపం బ్రతిపక్షబలంబులతోడం దలపడిన ద్వంద్వయుద్ధం బయ్యె నప్పు డప్పు
రాతనయోధులయాయోధనంబుఁ జూచువేడ్కఁ జనుదెంచినసరసిజసంభవ
ప్రముఖనిఖిలసురమునియక్షరాక్షససిద్ధసాధ్యచారణ గంధర్వ కిన్నర కింపురుష
గరుడోరగాదులు నిజవిమానారూఢు లై వియత్తలంబున నిలిచి రట్టియెడం
గృష్ణుండును హరుండును మారుండును గుమారుండును గూపకర్ణకుంభాం
డులును గామపాలుండును బాణపుత్త్రుం డగుబలుండును సాంబుండును సాత్య
కియును బాణుండును రథికులు రథికులును నాశ్వికులు నాశ్వికులును గజారో
హకులు గజారోహకులును బదాతులు పదాతులుం దలపడి యితరేతర
హేతిసంఘట్టనంబుల మిడుంగుఱులు సెదరం బరస్పరాహ్వానబిరుదాంకితసింహ
నాదహుంకారశింజినీటంకారవారణఘీంకారవాజిహేషారవంబులను బటహ
కాహళభేరీమృదంగశంఖతూర్యఘోషంబులను బ్రహ్మాండకోటరంబు పరిస్ఫో
టితం బయ్యె నయ్యవసరంబున. 404

చ. జలరుహనాభుఁ డార్చి నిజశార్ఙ్గశరాసనముక్తసాయకా
వలి నిగిడించి నొంచెఁ బురవైరిపురోగములఁ రణక్రియా
కలితుల గుహ్యకప్రమథకర్బురభూతపిశాచడాకినీ
బలవదరాతియోధులను బమ్మెరపోయి కలంగి పాఱఁగన్. 405

వ. ఇట్లొసి యార్చినకుంభినీధరభుజాపజృంభణసంరంభంబునకు సహింపక నిటలాం
బకుం డనలకణంబు లుమియుఁ నిశితాంబకంబులం బీతాంబరుని నేసినవాని నన్నిం
టి నడుమన ప్రతిబాణంబు లేసి చూర్ణంబులు సేసినం గనుంగొని మఱియును.

మ. అనలాక్షుండు త్రిలోకపూజ్య మగుబ్రహ్మాస్త్రం బరిం బోసి యా
వనజాతేక్షణుమీఁదఁ గ్రోధముహిమవ్యాకీర్ణుఁ డై యేసె నే

సినఁ దద్దివ్యశరంబుచేతనె మరల్చెం గృష్ణుఁ డత్యుద్ధతిఁ
జనితాశ్చర్యరసాబ్ధిమగ్ను లగుచుఁ శక్రాదు లగ్గింపఁగన్. 407

శా. వాయవ్యాస్త్ర ముపేంద్రుపై నలిగి దుర్వారోద్ధతి న్నేయ వై
తేయధ్వంసియుఁ బార్శ్వతాశుగముచేఁ ద్రెంచెం గ్రతుధ్వంసి యా
గ్నేయాస్త్రం బడరించె నుగ్రగతి లక్ష్మీనాథుపై దాని వే
మాయం జేసెను నైంద్రబాణమునఁ బద్మాక్షుండు లీలాగతిన్. 408

409

వ. అతీయును.

ఉ. పాయనికిన్కతో హరుఁడు పాశుపతాస్త్రము నారిఁ బోసినఁ
దోయరుహాయతాక్షుఁడును దోడన లోకభయంకరోగ్రనా
రాయణబాణరాజము రయంబున నేసి మరల్చె దానిఁ జ
క్రాయుధుఁ డిత్తెఱుంగునఁ బురారిశరావలి రూపుమాపినన్. 410

క. ఊహ కలంగియు విగతో, త్సాహుం డగుహరునిమీఁద జలజాక్షుఁడు స
మ్మోహనశిలీముఖం బ,వ్యాహతజయశాలి యగుచు నడరించె నృపా. 411

412

వ. అ ట్లేసిన.

క. జృంభణశరపాతముచే, శంభుఁడు నిజతనువు పరవశం బయి సోలఁ
జృంభితుఁ డై ఘననిద్రా, రంభమున వృషేంద్రమూఁపురముపై వ్రాలెన్. 413

వ. ఇట్లువ్రాలినం జక్రపాణి పరబలంబుల నిశితబాణపరంపరలం దునిమియు నొక్కయెడం గృపాణంబులం గణికలు సేసియు నొక్కచోట గదాహతులందుత్తు
మురుగా మొత్తియు నివ్విధంబునఁ బీనుంగుఁబెంటలు గావించి నంత. 414

చ. తతమి మురాంతకాత్మజుఁ డుదాత్తబలంబున బాహులేయుపైఁ
గరికరిఁ దాఁకి తీవ్రశితకాండపరంపర లేసి నొంపఁగా
నెఱికులు గాఁడి పైఁ దొరగునెత్తుట జొత్తిలి వైరులార్వఁ దాఁ
బఱచె మయూరవాహనముఁ బైకొని తోలుచు నాజిభీతుఁ డై. 415

ఉ. పంబి రణక్షితిన్ శరవిపాటితశాత్రవవీరుఁ డైనయా
సాంబుఁడు హేమపుంఖశితసాయకజాలము లేర్చి భూరికో
పంబున నేసినఁ బెదరి బాణతనూభవుఁ డోడి పాఱె శౌ
ర్యంబును బీరమున్ దగవు నాఱడి వోవ బలంబు లార్వఁగన్. 416

మ. వరబాహాబలశాలి యాహవి రణావష్టంభసంరంభవి
స్ఫురదుగ్రాశనితుల్య మైనముసలంబుం బూన్చి వ్రేసెఁ బొరిం
బొరిఁ గుంభాండకకూపకర్ణులు శిరంబుల్ వ్రస్సి మేదంబు నె
త్తురుఁ గర్ణంబుల వాతనుం దొరఁగ సంధుల్ వ్రీలి వే చావఁగన్. 417

వ. అట్టియెడ సైన్యంబు వైన్యంబు నొంది యనాథం బయి చెడి విఱిగి పాఱినం గని
బాణుండు సాత్యకిం గేడించి ప్రళయాగ్నియుంబోలె విజృంభించి చెలు వీచి

బలంబుల మరలం బురికొల్పి తానును ముంగలియై నడచె నప్పు డుభయసైన్యం బు లన్యోన్యజయకాంక్షం దలపడుదఱిణో త్తరసముద్రంబులరౌద్రంబున వీఁకం దాఁకినం బోరు ఘోరం బయ్యె నట్టియెడ గదల నడచియుఁ గుఠారంబులఁ బొడిచియు సురియలం గ్రుమ్మియు శూలంబులం జిమ్మియు శక్తుల నొంచియుఁ జక్రంబులం ద్రుంచియు ముసలంబుల మొత్తియు ముద్గరంబుల నొత్తియుఁ గుంతం బుల గ్రుచ్చియుఁ బంతంబు లిచ్చియుఁ బరిఘుంబుల నొంచియుఁ బట్టిసంబులం ద్రుంచియు శరంబుల నేసియుఁ గరవాలంబుల వ్రేసియు సత్రాసు లై పాసియు విత్రాసు లై డాసియుఁ బెనంగినం దునిసినశిరంబులును దునుక లైనకరంబులును దెగినకాళ్లును ద్రెస్సినవ్రేళ్లును దుమురు లైనయెముకలును బ్రోవు లైనప్రేవు లును నఱిసినమేనులును నలిసినజానువులును నొగిలిసవర్మంబులును బగిలిన చర్మంబులును వికలంబు లయినసకలావయవంబులును విశీర్ణంబు లయినకర్మంబు లును విచ్ఛిన్నంబు లైననయనంబులును వెడలురుధిరంబులును బడలుపడుబలంబు లును గొండలవడువునం బడుమాంసఖండంబులఁను వాచఱచుకొఱి ప్రాణంబు లును వ్రాలినతేరులును గూలినకరులును నొఱిలినగుఱ్ఱంబులును దెరలినకాలు బలంబులునుగలిగి పలలఖాదనకుతూహలజనితమదాంధీభూతపిశాచడాకినీభూత వేతాళసమూలోలకోలాహలభయంకరారావబధిరీకృతసకలదిశావకాశం బయి సందరాంగణంబు భీషణం బయ్యె నయ్యవసరంబున. 418

చ. శరకుముదంబు లుల్లసితచామరఫేనము లాతపత్రభా
సురనవపుండరీకములు శోణితతోయము లస్థిశైకతో
త్కరము భుజాభుజంగమనికాయము కేశకలాపశైవల
స్ఫురణ రణాంగణం బమరెఁ బూరితశోణనదంబుపోలికన్. 419

వ. అట్టియెడ బాణుండ్రు గట్టలుకం గృష్ణునిపైఁ దనరథంబుఁ బఱపించి యఖర్వ
బాహాసహస్రదుర్వారగర్వాటోపప్రదీప్తుం డై కదిసి. 420

ఉ. ఒకయేనూఱుకరంబులన్ ధనువు లత్యుగ్రాకృతిం దాల్చిత
క్కక యొక్కొక్కట సాయకద్వయము వీఁకం బూన్చునాలోన నం
దకహస్తుండు తదుగ్రచాపచయవిధ్వంసంబుఁ గావించి కొం
జక తత్సారథిఁ గూల్చి నేసి రథముం జక్కాడి శౌర్యోద్ధతిన్. 421

తే. ప్రళయజీమూతసంఘాతభయదభూరి, భైరవారావముగ నొత్తెఁ బాంచజన్య
మఖిలజనులు భయభ్రాంతు లై చలింపఁ, గడఁగి నిర్భిన్నరాక్షసీగర్భముగను.

వ. అట్టియవక్రవిక్రమపరాక్రమంబునకు వెగడుపడి బాణుండు లేటమొగంబువడి
సేయునది లేక విన్న నయి యున్నయెడ. 423

సీ. అత్తఱిఁ గోటర యనుబాణజనయిత్రి సుతుఁ గాచుమతము సన్మతిఁ దలంచి
వీడి శిరోజముల్ వ్రేలంగ నిర్ముక్తపరిధాన యై మురాసురవిభేది

యెదురు నిల్చినఁ జూడ మది జాల రోసి పరాఙ్ముఖుఁ డై యున్న ననువు వేచి
తల్లడించుచు బాణుఁ డుల్లంబు గలఁగంగఁ దలచీర వీడ యాదవులు నవ్వ

తే. నవ్యకాంచనమణిభూషణములు రాలఁ, బాదవాతి నేలఁ గంపింపఁ బాటి యాత్మ
పురమువడిఁజొ చ్చెనప్పుడు భూతగణము,లాకులతతోడనెక్కడే నరుగుటయును.

క. శిరములు మూఁడును ఘనభీ,కరపదములు మూఁడుఁ గలిగి కనలి మహోగ్ర
జ్వర మురుఘోరాకృతితో, నరుదేరఁగఁ జూచి కృష్ణుఁ డల్లన నగుచున్. 425

చ. పరువడి వైష్ణవజ్వరముఁ బంచిన నయ్యుభయజ్వరంబులున్
వెరవును లావుఁ జేవయును వీరము బీరముఁ గల్గి ఘోరసం
గర మొనరింప నందు గరకంఠకృతజ్వర ముగ్రవైష్ణవ
జ్వరమున కోడి పాతె ననివారణ వైష్ణవి వెంట నంటఁగన్. 426

తే. పాటి యేదిక్కుఁ గానక ప్రాణభీతి
నెనసి యేడ్చుచు యాహృషీకేశుపాద
కంజములఁ బడి ననుఁ గావు కావు మనుచు
నిటలతటఘటితాంజలిపుటయు నగుచు. 428

వ. ఇట్లు వినుతించె.

సీ. అవ్యయు ననఘు ననంతశక్తిని బరులై నట్టిబ్రహ్మరుద్రామరేంద్ర
వరుల కీశ్వరుఁ డైనవాని సర్వాత్మకు జ్ఞానస్వరూపు సమానరహితు
వరదుని జగదుద్భవస్థితిసంహారహేతుభూతుని హృషీకేశు నభవు
బ్రహ్మచిహ్నంబు లై పరఁగుసుజ్ఞానశక్త్యాదుల నొప్పుబ్రహ్మంబు నీశు

ఆ. నజుషడూర్తిరహితు నిజయోగమాయావి, మోహితాఖిలాత్ము ముఖ్యచరితు
మహితతేజు నాదిమధ్యాంతహీనునిఁ, జిన్మయాత్ము నిను భజింతుఁ గృష్ణ. 429

వ. అదియునుంగాక లోకంబున దైవం బనేకప్రకారంబు లై యుండు నది యెట్టి
దనినం గలాకాష్ఠాముహూర్తంబు లనం గలకాలంబును సుకృతదుష్కృతాను
భవరూపంబు లైనజీవకర్మంబులును స్వభావంబులు సత్త్వరజస్తమోగుణా
త్మకం బైనప్రకృతియును సుఖదుఃఖాశ్రయం బైనశరీరంబును జగజ్జంతు
నిర్వాహకం బైనప్రాణంబును సకలపదార్థపరిజ్ఞానకారణం బైనయంతఃకరణం
బును మహదహంకారశబ్దస్పర్శరూపరసగంధతన్మాత్రతత్కార్యభూత గగనపవ
నానలసలిలధరాదిపంచభూతంబు లాదిగాఁ గలప్రకృతివికారంబులును సన్నింటి
సంఘాతంబును బీజాంకురన్యాయంబునం గార్యకారణరూప ప్రవాహంబును
నై జగత్కారణశంకితం బైయుండు నది యంతయు భవదీయమాయావిడం
బనంబు గాని యున్నది కాదు తదీయమాయానివర్తకుండ వైననీవు నానావిధ
దివ్యావతారాదిలీలలం జేసి దేవగణంబులను సత్పురుషులను లోకనిర్మాణచణు
లైనబ్రహ్మాదులను బరిరక్షించుచు లోకహింసాప్రవర్తకు లైనదుష్టమార్గగతు

లం గ్రూరాత్ములఁ హింసించు చుందువు విశ్వవిశ్వంభరాభారనివారణంబు
సేయుటకుఁ గదా భవదీయదివ్యావతారప్రయోజనంబు గావున నిన్ను శర
ణంబు వేఁడెద. 430

సీ. శాంత మై మహితతీక్ష్ణసుదుస్సహం బై యుదారమై వెలుఁగొందుతావకీన
భూరిభాస్వత్తేజమునఁ దాప మొందితిఁ గడుఁ గృశించితి నన్నుఁ గరుణఁ జూడు
మితరదేవోపాస్తికతి మాని నీపాదకమలముల్ సేవించువిబుధుఁడొం
దొందాఁక మది దోఁప దందాకనే కదా ప్రాణులు నిఖలతాపములఁ బడుట
తే. యవిరళానన్యగతికుల నరసి ప్రోచు, బిరుదు గలనీకు ననుఁ గాచు టరుదె దేవ
ప్రవిమలాకార సంసారభయవిదూర, భక్తజనపోషపరితోష పరమపురుష 431

చ. అనినఁ బ్రసన్నుఁ డై హరి యనంతుఁడు దైత్యవిభేది దాని కి
ట్లనియె మదీయసాధన మనన్యనివారణ మాట నీమదిం
గని నను నార్తిఁ జొచ్చితివి గావున మజ్జ్వరతీవ్రదాహవే
దన నిఱుఁ బొంద దింకఁ బరితాపము దక్కుము నీమనంబునన్. 432

వ. అని మఱియు నప్పుండరీకాక్షుం డి ట్లను నెవ్వ రేని నీయుభయజ్వరవివాదం
బును నీవు మత్ప్రపత్తిం జొచ్చుటయుఁ జిత్తంబులం దలంతు రట్టిపుణ్యాత్ములు
శీతోష్ణజ్వరాదితాపంబులం బొరయ రని యాన తిచ్చిన నమ్మ హేశ్వరజ్వరంబు
పరమానందభరితహృదయం బై యుదారథాంగపాణికి సాష్టాంగదండప్రణామం
బాచరించి నిజేచ్ఛం జనియె నంత బాణాసురుండు నక్కడ.

బాణాసురుండు రెండవసారి యుద్ధమునకు పచ్చట

సీ. కమనీయకింకిణీఘంటికాసాహస్రఘణఘణధ్వనిచేత గగన మగల
నన్యజనాలోకనాభీలతరళోగ్రకాంచనధ్వజపతాకలు వెలుంగఁ
బృథునేమిఘట్టనఁ బృథిని కంపింపంగ వల నొప్పఁ బటుజవాశ్వములఁ బూన్చి
నట్టియున్నతరథం బత్యుగ్రగతి నెక్కి కరసహస్రమున భీకరతరాసి
తే. శరశరాసనముఖదివ్యసాధనములు
దనరఁ జలమును బలము నుత్కటము గాఁగ
హర్ష మిగురొత్తఁ గయ్యంపుటాయితమునఁ
బురము వెలువడె బలిపుత్రుఁ డురుజవమున.

క. చని రణభూమిని మధ్యం, దినమార్తాండప్రచండదీప్తాకృతితోఁ
దనరుచుఁ బరిపంథిబలేం, ధనదవశిఖ యైనకృష్ణుఁ దాఁకెం బెలుచన్. 435

ఉ. తాఁకి భుజావిజృంభణము దర్పము నేర్పును నేర్పడంగ నొ
కూఁకున వేయిచేతుల మహోగ్రశరావళి పింజ పింజతోఁ
దాఁకఁగ నేసినఁ మురవిదారుఁడు తోడన తచ్ఛరావళి
న్నాఁక గొనంగఁ ద్రుంచె నిశితార్ధశకాంకశిలీముఖంబులన్. 436

437

వ. అంత.

చ. నుతనవపుండరీకనయనుం డన నొప్పుమురారి రోషఘూ
ర్ణితమహితారుణాబ్జదళనేత్రుఁడు దానటు పంచె దైత్యపై
దితిసుతకాననప్రవరదీపితశుక్రము రక్షితాంచితా
శ్రితజనచక్రముఁ సతతసేవితశక్రము దివ్యచక్రమున్. 438

వ. మఱియును ప్రచండమార్తాండమండల ప్రభావిడంబితంబును భీషణశతసహస్ర
కోటిదంభోళినిబిడనిశితధారాసహస్ర ప్రభూతజ్వలనజ్వాలికాపాస్తసమస్తకుటిల
పరిపంథిదుర్వారబాహాఖర్వ గర్వాంధకారంబును సకలదిక్పాలదేవతాగణజేగీ
యమానంబును సమదదానవజనశోకకారణభయంకరదర్శనంబును సమంచిత
సజ్జనలోకప్రియంకరస్పర్శనంబును నగుసుదర్శనం బసుగాంతకప్రేరితం బై చని
యారామకారుండు కదళికాకాండంబుల నేర్పుచందంబునం బేర్చి సమదవే
దండశుండాదండంబుల విడంబించుచుఁ గనకమణివలయకేయూరకంకణాలం
కృతంబు నగుతదీయబాహాసహస్రంబుఁ గరచతుష్టయావశిష్టంబుగాఁ దనుపు
నవసరంబున. 439

శివుండు బాణుని రక్షింప శ్రీకృష్ణుని స్తుతించుట.

తే. కాలకంఠుఁడు బాణుపైఁ గరుణ గలఁడు
గాన యఖిలాండపతిఁ గృష్ణుఁ గదియ వచ్చి
పురుషసూక్తంబు సదివి సంపుటకరాబ్జుఁ
డగుచుఁ బద్మాయతాక్షు నిట్లని నుతించె. 440

వ. దేవా నీవు బ్రహ్మస్వరూపం బగుజ్యోతిర్మయుండవు నిఖిలవేదవేదాంతనిగూఢుం
డవు నిర్మలుండవు సమానాధికరహితుండవు సర్వవ్యాపకుండ వైననిన్ను నిర్మ
లాంతఃకరణు లైనవార లాకాశంబుపగిది నవలోకింతు రదియునుం గాకపంచో
పనిషన్మయం బయినభవదీయదివ్యమంగళమహావిగ్రహపరిగ్రహంబు సేయు
నెడ నాభియం దాకాశంబును ముఖంబునం గృశానుండును శిరంబున స్వర్గం
బును శ్రోత్రంబుల దిశలును నేత్రంబుల సూర్యుండును మనంబునఁ జంద్రుం
డును బాదంబుల వసుంధరయు నాత్మయం దహంకారంబును జఠరంబున జల
ధులును రేతంబున నంబువులును భుజంబుల నింద్రుండును రోమంబుల మేఘు
మహీరుహౌషధివ్రాతంబులును శిరోజంబుల బ్రహ్మలును జ్ఞానంబున సృష్టియు
నవాంతరప్రజాపతులును హృదయంబున ధర్మంబును గలిగి మహాపురుషుండ వై
లోకకల్పనంబుకొఱకు నీయమితతేజంబు గుప్తంబు సేసి జగదుద్భవంబుకొఱ
కుఁ గైకొన్నభవదీయదివ్యావతారవైభవం బెఱింగి నుతింప నెంతవారము నీవు
సకలచేతనాచేతననిచయంబులకు నాద్యుండవు నద్వితీయుండవు పురాణపురు
షుండవు సకలసృష్టి హేతుభూతుండవు నీశ్వరుండవు దినకరుండు కాదంబినీ

కదంబావృతుండగుచు భిన్నరూపుం డైనబహువిధచ్ఛాయలం దోఁచువిధంబున నీయఘటితఘటనానిర్వాహకం బైనసంకల్పంబునఁ ద్రిగుణాతీతుండ వయ్యును సత్త్వాదిగుణవిధానంబుల ననేకరూపుఁడ వై గుణవంతు లైనసత్పురుషులకుఁ దమోనివారకం బైనదీపంబురూపంబునం బ్రకాశించు చుండుఁవు భవదీయ మాయావిమోహితు లయినజీవులుపుత్రదారగృహక్షేత్రాదిసంసారరూపంబైన పాపపారావారమహావర్తగర్తంబున మునుంగుచుం దేలు చుందురు దేవా భవదీయదివ్యరూపానుభవంబు సేయం జాలక యింద్రియపరతంత్రుం డై భవత్పాద సరసీరుహాంబులఁ జేర నెఱుంగనిమూఢాత్ముం డాత్మవంచకుం డనంబడు విపరీత బుద్ధిం జేసి ప్రియుండ వైననిన్ను నొల్లక యింద్రియార్థానుభవంబు సేయుట యమృతంబు మాని హాలాహలంబు సేవించుట గాదె జగదుదయపాలనలయ లీలాహేతు వై శాంతుండవయి సుహృజ్జనభాగధేయుండవై సమానాధికవస్తు శూన్యుండ వైననిన్ను నేనును బ్రహ్మాయుం బరిణతాంతఃకరణు లైనమునిగణం బులును భజియించు చుందుము మఱియును. 441

తే. అవ్యయుండ వనంతుండ వచ్యుతుండ
వాదిమధ్యాంతశూన్యుండ వఖిలధృతివి
నిఖిలమం దెల్ల వర్తింతు నీవు దగిలి
నిఖిల మెల్లను నీయంద నెగఁడు గృష్ణ. 442

సీ. అని సన్నుతించిన హరి యాత్మ మోదించి మొగమునఁ జిఱునవ్వు మొలక లెత్త
లలితబాలేందుకళామాళి కిట్లను శంకర నీమాట సత్య మరయ
నేది నీకిష్ట మై యెసఁగెడు దానిన వేఁడుము నీ కిత్తు వీఁ డవధ్యుఁ
డది యెట్టి దనినఁ బ్రహ్లాదుండు మద్భక్తుఁ డతనికి వరము నీయన్యాయమున

తే. జనన మందినవారలఁ జంప ననుచుఁ, గడఁక మన్నించితిని యది కారణముగ
విశ్వవిశ్వంభరాభారవిపులభూరి, బలభుజాగర్వ మడఁపంగ వలయుఁ గాన. 443

క. కరములు నాలుగు సిక్కం, బరిమార్చితి వీఁడు నీదుభక్తుల కగ్రే
సరుఁడై పొగ డొంది జరా, మరణాదిభయంబుఁ దక్కమను నిటమీఁదన్.

వ. అని యాన తిచ్చిన నంబికావరుండు సంతుష్టాంతరంగుం డయ్యె నబ్బలినందనుం డట్లు రణరంగవేదిం గృష్ణదేవతాసన్నిధిం బ్రజ్వలితచక్రకృశానుశిఖాజాలంబు లందు నిజబాహుసహస్రశాఖాసమిత్పరిచయంబును దత్తత్తోద్వేలకీలాలగుహి తాజ్యధారాశతంబును బరభయంకరవీరహుంకారమంత్రంబులతోడ వేల్చి పరి శుద్ధిం బొంది విజ్ఞానదీపాంకురంబున భుజాఖర్వగర్వాంధకారంబు నివారించి యనవరతపూజితస్థాణుం డగునబ్జాణుండు భువనవిచ్ఛేదజనితనిరూపితస్థాణుం డయ్యును దదీయవరదానకలితానందహృదయారవిందుం డగుచు గోవింద చరణారవిందంబులకుఁ బ్రణామంబు లాచరించి యనంతరంబ. 445

ఉషానిరుద్ధసహితుఁ డై కృష్ణుండు ద్వారకాపురంబున కరుగుట

క. పురమున కేఁగి యుషాసుం, దరికిని ననిరుద్ధునకు ముదంబున భూషాం
బరదాసదాసికాజన, వరవస్తువితాన మొసఁగి వారనిభక్తిన్. 446

క. కనకరథంబున నిడికొని, ఘనవైభవ మొప్పఁ గన్యకాయుక్తముగా
ననిరుద్ధుని గోవిందుం, డనుమోదింపంగఁ దెచ్చి యర్పించె నృపా. 447

ఉ. అంత మురాంతకుండు త్రిపురాంతకు వీడ్కొని బాణు నిల్పి య
త్యంతవిభూతిమై నిజబలావలితోఁ జనుదేర నాయుషా
కాంతుఁడు మున్నుగాఁ బటహకాహళతూర్యనినాదపూరితా
శాంతరుఁ డై వెసం జనియె నాత్మపురీముఖుఁ డై ముదంబునన్. 448

మ. కనియెఁ గోపకుమారశేఖరుఁడు రంగత్ఫుల్లరాజీవకో
కనదోత్తుంగతరంగసంగతలసత్కాసారక భూరిశో
భననితోన్నతసౌఖ్యభారకను శుంభద్వైభవోదారక
జనసంతాపనివారక సుజనభాస్వత్తారక ద్వారకన్. 449

వ. కని డాయం జని పురలక్ష్మీ కృష్ణసందర్శనకుతూహల యై చేసన్నలం జీరుచందం
బున నందంబు నొందునుద్భూతతరళవిచిత్ర కేతుపతాకాభిశోభితంబును మహా
నీయమరకతతోరణమండితంబును గనకమణివినిర్మితగోపురసౌధప్రాసాదవీథికావిల
సితంబును మాక్తికవితానవిరచితమంగళరంగవల్లీవిరాజితంబును శోభనాకలిత
విన్యస్త కదళికాస్తంభసురభికుసుమమాలికాక్షతాలంకృతంబును గుంకుమ
సలిలసిక్తవిపణిమార్గంబును శంఖదుందుభిభేరీమృదంగ పటహకాహళాది మంగ
ళారావకలితంబును వందిమాగధసంగీతప్రసంగంబును నై యతిమనోహర
విభవాభిరామం బైన యప్పురవరంబు సచివపురోహితసుహృద్బాంధవ
ముఖ్యు లెదురుకొన భూసురాశీర్వాదంబులను బుణ్యాంగనాకరకలితలలితా
క్షతలను గైకొనుచుం గామినీమణులు గర్పూరనీరాజనంబులు నివాళింపం
బ్రవేశించి నిజమందిరంబున కేఁగి యప్పాండవరీకాక్షుండు పరమానందంబున
సుఖం బుండె నంత. 450

క. శ్రీకృష్ణునివిజయం బగు, నీకథఁ బఠియించువార లెప్పుడు జయముం
గైకొని యిహపరసౌఖ్యము, లాకల్పాన్నతి వహింతు రవనీనాథా. 451

క. అని చెప్పిన శుకయోగికి, జననాయకుఁ డనియెఁ కృష్ణచరితము విన నా
మున మెపుడుఁ దనియ దింకను, విన వలతుం గరుణఁ జెప్పవే మునినాథా. 452

వ. అనిన బరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డి ట్లనియె. 453

నృగమహారాజు చరిత్రము

సీ. ధరణీశ యొకనాఁడు హరితనూజులు రతీశ్వరసాంబగదచారుచారుభా
లాదిగా యదుకుమారావలి యుద్యానవనమున కతివైభవమున నేఁగి

వల నొప్ప నిచ్ఛానువర్తు లై సుఖలీలఁ జరియించి ఘనపిపాసలను జెంది
నెఱి దప్పి సలిల మన్వేషించుచును వేగ వచ్చుచో నొకచోట వారిరహిత

తే. కూపమును నందులో నొకఁగొండవోలె,విపుల మగుమేనియూసరవెల్లిఁ గాంచి
చిత్తముల విస్మయం బంది తత్తరమున,దానివెడలించు వేడుక దగులుటయును.

చ. పరు విడి పోయి తెచ్చి ఘనపాళిచయంబుల నంటఁగట్టి య
గ్గురుభుజు లందటుం గదిసి కో యని యార్చుచు దాని నెమ్మెయిం
ఒరలఁగఁ దీయ లేక దగ దట్టముగా మది దుట్టగిల్ల నొం
డొరుఁ గడవంగ వే చని పయోరుహనాభున కంతఁ జెప్పినన్. 455

ఉ. విని సరసీరుహాక్షుఁ డతివిస్మితుఁ డై జలశూన్యకూప మ
ల్లన కిదియంగ నేఁగి కృకలాసము నొక్కతృణంబుఁబోలె గొ
బ్బున వెడలించె వాపుకరపద్మమున న్నది యంతలోనఁ గాం
చనరుచి మేనఁ గల్గుపురుషత్వముతోఁ బొడసూపి నిల్చినన్. 456

వ. చూచి కృష్ణుం డతనివృత్తాంతం బంతయు నెఱింగియు సక్కడిజనంబులుం గుమా
రవర్గంబును దెలియుకొఱకు నతనిచేత తద్వృత్తాంతం బంతయు నెఱిఁ
గించువాఁ డై యిట్లనియెఁ.

చ. కినదురురత్నభూషణనికాయుఁడ వై మహనీయమూర్తి వై
యనుపమకీర్తిశోభితుఁడ వై విలసిల్లుచు ధాత్రిమీఁదఁ బెం
పొనరినసీకు నేమిగతి నూసరవెల్లితనంబు చొప్పడెఁ
బ్రవిన నిది చోద్య మయ్యె సువివేకచరిత్ర యెఱుంగఁ జెప్పుమా. 458

క. అని యడిగిన మురరిపుపద, వనజంబులఁ దనకిరీటవరమణు లొరయఁ
వినయమున మ్రొక్కి యిట్లను, ఘనమోదముతోడ నిటలఘటితాంజలి యై.

తే. విశ్వసంవేద్య మహిత యీవిశ్వమందుఁ
బ్రకటముగ నీ వెఱుంగని దొకటి గలదె
యైన నాచేత విన నిష్ట మయ్యె నేని
నవధరింపుము వినిపింతు నంబుజాక్ష.

శా. ఏనిష్ప్రాకృతనూజుఁడఁ నృగుఁడు నా నేపారుభూపాలుఁడఁ
దీనవ్రాతము నర్థిఁ బ్రోచుచు ధరిత్రీనాయకుల్ గొల్చి స
మ్మానింపం జతురంతభూభరణసామర్థ్యుండ నై సంతత
శ్రీనిండారినవాఁడ నుల్లసితకీర్తిస్ఫూర్తి శోభిల్లఁగన్. 461

చ. పలుకులఁ దన్నుఁ దాఁ బొగడఁ బాతక మందు రటుండెఁ దారకా
వని సితతామ్రజంబు హిమవారికణంబులు లెక్కవెట్టఁగా
నలవడుఁ గాని యేను వసుధామరకోటికి దాన మిచ్చుగో
ఫుల గణుతింప థాతయును నోపఁడు మాధవ యేమి సెప్పుదున్. 462

463

వ. అదియునుం గాక.

చ. పొలుచుసువర్ణశృంగఖురములో దనరం దొలుచూలు లై సువ
త్సలు గలపాఁడియావుల నుదాత్తతపోవ్రతవేదపాఠముల్
గలిగి కుటుంబు లై విహితకర్ములం జిరియించుపేదవి
ప్రులకు సదక్షిణంబుగ విభూతి దలిర్పఁగ నిత్తు నచ్యుతా. 464

వ. మఱియు న్యాయసముపార్జితవిత్తముల గోభూహిరణ్యరత్ననివాసహస్తివాజి
కన్యాసరస్వతీవస్త్రతిలకాంచనరజతశయ్యాదిబహువిధదానంబు లనూనంబులు
గా ననేకంబులు సేసితిఁ బంచమహాయజ్ఞంబు లొనరించితి వాపీకూపతటాకవన
నిర్మాణంబులు సేయించితి నివ్విధంబునం జేయుచో నొక్కనాఁడు. 465

క. అనఘా మునుపడఁ గశ్యపుఁ, డనువిప్రున కే నకల్మషాత్ముఁడ నై యి
చ్చినగోవు దప్పి నామం, దను గలసినఁ దెలియ లేక తగ నాగోవున్. 466

క. ఒండొకభూమిసురకుల, మండనునకుఁ దాన మీయ మసలక యావి
ప్రుం డాగోవుం గొని చను, చుండఁ ద మును థార గొన్నయుర్వీసురుఁడున్.

క. మది రోష మెదవ దోవతి, వదలిన బిగియించికొనుచు వడిఁ గది సిది నా
మొదవు నడివీథి దొంగిలి, వదలక కొనిపోయెఁ దిట్టివారుం గలరే. 468

చ. అనవుడు నాతఁ డి ట్లనియె నాతనితో నిపు డేను దీని నీ
జనపతిచేత థారగొని సాధుగతిం జన నీది యంట యె
ట్లనిన నతండు నేనును ధరాధిపుచే మును థారగొన్నయా
వని వినిపింప నిద్ధఱకు నయ్యె నపారవివాద మచ్చటన్. 469

వ. ఇట్లు విప్రు లిద్ధఱుం దమలో నంతకంతకు మచ్చరంబు పెచ్చుపెరిఁగి కలహించి
నాయున్నయెడకుం జనుదెంచిరి మున్ను నాచేత గోదానంబు గొన్నబ్రా
హ్మణుం డి ట్లనియె. 470

సీ. మనుజేంద్ర ప్రజ లధర్మప్రవర్తనముల నడవ కుండఁగ నాజ్ఞ నడపునీవు
మనమున నేధర్మ మని యాచరించితి మును నాకు నిచ్చిన మొదవు దప్పి
వచ్చి నీముందలోఁ జొచ్చిన నిప్పు డీభూసురునకు థార వోసి యిచ్చి
తగవు మాలితివి దాతవు నపహర్తవు నైన ని న్నే మందు నవనినాథ

తే. యనినమాటలు సెవులు సోకినఁ గలంగి, భూసురోత్తము యజ్ఞానపూర్వకముగ
నిట్టిపాపంబు దొరసె నే నెఱిఁగి సేయఁ, గొనుము నీ కిత్తు నొకలక్షగోధనంబు.

క. అని మఱియును నవ్విప్రుని, సునయోక్తుల ననునయించుచును ని ట్లంటిన్
ననుఁ గావు నరకకూపం, బునఁ బడఁగాఁ జాలఁ బురుషపుంగవ యనుచున్. 472

తే. ఎంత వేఁడిన మచ్చరం బంత పెరిఁగి, మొదల నా కిచ్చినట్టియీమొదవె కాని
యొనయ నీరాజ్య మంతయు నిచ్చి తేని, నొల్ల నని విప్రుఁ డచ్చట నుండకరిగె.

వ. అ ట్లతం డరిగిన నా రెండవబ్రాహ్మణునిం బ్రార్థించిన నతండును జలంబు డిం

పక పదివే లేఁ కోరికపాఁడి మొదవుల నిచ్చిన నైనను దీనిన కాని యొల్ల నని నిలువక చనియె నంతఁ గాలపరిపక్వం బైన నన్ను దండధరకింకరులు గొనిపోయి వైవస్వతుముందటం బెట్టిన నతండు నన్ను నుద్దేశించి యి ట్లనియె. 474

మ. మనుజేంద్రోత్తమ వంశపావన జగన్మానస్ఫ్రియాచార నీ
ఘనదానక్రతుధర్మముల్ త్రిభువనఖ్యాతంబు లై చెల్లెడిక్
మును దుష్కర్మఫలంబు నొంది పిదపం బుణ్యానుబంధంబు లై
చినసౌఖ్యంబులఁ బొందు పద్మజునియాజ్ఞం ద్రోవఁగా వచ్చునే. 475

వ. అని వేగంబున ద్రొబ్బించిన నేను బుడమిం బడునపుడ యానికృష్టం బయిన యూసరవెల్లిరూపంబుఁ గైకొంటి నింతకాలంబు తద్దోషనిమిత్తంబున నిద్దురవస్థం బొందవలసెఁ బ్రాణులకుఁ బుణ్యపాపంబు లనుభావ్యంబులు గాని యూరక పోనేరవు నేఁడు సమస్తదురితనిస్తారకం బయినభవదీయపాదారవిందసందర్శనంబు నంజేసి యాఘోరదుర్దశలం బాసి నిర్మలాత్మకుండ నైతి నని పునఃప్రణామంబు లాచరించి మఱియు ని ట్లనియె. 476

ఆ. కృష్ణ వాసుదేవ కేశవ పరమాత్మ, యప్రమేయ వరద హరి ముకుంద
నిన్నుఁ జూడఁ గంటి నీకృపఁ గనుఁగొంటి, నఖిలసౌఖ్యపదవు లందఁ గంటి. 477

వ. అని యనేకభంగులం గొనియాడి గోవిందునిపాదారవిందంబులు దనకిరీటంబు సోఁకం బ్రణమిల్లి దేవా భవదీయపాదారవిందంబులు నాహృదయారవిందంబునం బాయకుండునట్లుగాఁ బ్రసాదింపవే యని తదనుజ్ఞాతుం డై యచ్చటిజనంబులు సూచి యద్భుతానందంబులం బొంద నతులతేజోవిరాజితదివ్యవిమానారూఢుం డై దివంబున కరిగె నంత నమ్మాధవుండు నచ్చట నున్నపార్థివోత్తములకు ధర్మబోధంబు గా ని ట్లనియె. 478

సీ. నరనాథకులకాననము దహించుటకును నవనీసురులవిత్త మగ్నికీల
జననాయకులనిజైశ్వర్యాబ్ధి నింకింప బ్రాహ్మణక్షేత్రంబు బాడబంబు
పార్థివోత్తములసంపచ్ఛలములఁ గూల్పభూసురధనము దంభోళిధార
జగతీవరులకీర్తిచంద్రికమాప విప్రోత్తముధనము సూర్యోదయంబు
తే. విప్రతతిసొమ్ముకంటెను విషము మేలు, గరళమునకును బ్రతికృతి గలదు గాని
దాని మాన్పంగ భువి నౌషధములులేవు,గాన బ్రహ్మస్వములుగొంట గాదు పతికి.

క. ఎఱుఁగమి నైనను భూసుర, వరులధనం బపహరింప వలవదు పతికిఁ
మఱిపున ననలము ముట్టిన, దరికొని వెసఁ గాల్ప కున్నె తను వెరియంగన్. 480

వ. మఱియును దనధనంబు పరులచేతఁ గోల్పడినవిపుత్రుండు దుస్సహమున రోదనంబు సేయ రాలినయశ్రుకణంబుల నవనిరేణువు లెన్నితడియు నన్ని వేలేండ్లు తదుపే క్షాపరుం డైనపతి దారుణవేదనలు గలకుంభీపాకనరకంబులం బొందు మఱియు నతనితోడఁ గ్రిందటఁ బదితరంబులవారును ముందటఁ బదితరంబులవారును మహా

నరకవేదనలం బొందుదురు స్వదత్తం బైనఁబరదత్తంబై ననర్థలోభంబునఁజేసి దు
శ్శీలుండై బ్రాహ్మణక్షేత్రసంభూతధాన్యధనాదికంబు భుజించు నప్పాపాత్ముం డటు
వదివేలసంవత్సరంబులు మలకూపంబునం గ్రిమిరూపంబున వర్తించు నట్లగుట
యెఱింగి విప్రుం డెంత దప్పునేసిన నెన్ని గొట్టిన నెన్ని దిట్టిన నతని కెదురు
పలుకక వినయంబున వందనం బాచరించుపుణ్యాత్ములు నాదుపాలింటివా
రదియునుంగాక యేనును బ్రతిదినంబును భూసురుల నతివినయంబునఁ బూజింతు
నిట్లు నేయక విపరీతవర్తను లైనతామసుల నేను వెదకి దండింతు నది గా
వున మీరలు బ్రాహ్మణజనంబులవలనం బరమభక్తి గలిగి మెలంగుం డని యాస
తిచ్చి యాదవప్రకరంబులు సేవింప నఖిలలోకశరణ్యుం డైన యప్పాండరీకా
క్షుండు నిజనివాసంబునకుం జనియె నని చెప్పి శుకుం డిట్లనియె. 481

క. ఈకథఁ జదివిన వారలుఁ, గైకొని వినువారు విగతకలుషాత్మకు లై
లౌకికసౌఖ్యము నొందుదు, రాకైవల్యంబుఁ గరతలామలక మగున్. 482

బలరాముండు సుహృద్బంధుజనదర్శనార్థమై వ్రేపల్లెకుఁబోవుట.

సీ. నరనాథ విను మొకనాఁడు తాలాంకుండు చుట్టాల బంధులఁ జూచువేడ్క
సుందరకాంచన స్యందనారూఢుఁ డై భాసిల్లు చున్న వ్రేపల్లె కరిగి
చిరకాలసంగతస్నేహులై గోపగోపాంగనానికర మాలింగనములు
సముచితసత్కృతుల్ సలుపఁ గైకొని మహోత్సుకలీల నందయశోదలకును
తే. వందనం బాచరించిన వారు మోద, మంది బిగియారఁ గౌఁగిళ్ల నొందఁ జేర్చి
సమత దీవించియంకపీఠమునఁ జేర్చి,శిరముమూరొ్కని చుబుకంబుఁగరము పుణికి.

వ. మఱియు నానందబాష్పధారాసిక్తకపోలయుగళంబులతోడం గుశలప్రశ్నంబు
గా నిట్లని రన్నా నీవును నీచిన్నితమ్ముండగువెన్నుండును లెస్స యున్నవారె
ము మ్మెప్పుడు నరసి రక్షింపవలయు మాకు నేడుగడయు మీర కాక యెొరులు
గలరే యని సముచితసంభాషణంబులం బ్రొద్దు వుచ్చు చుండునంత. 484

క. గోపాలవరులు ప్రమదం, బాపోవనిమది నివర్తితాఖిల గేహా
వ్యాపారు లగుచు హలధరు, శ్రీపాదంబులకు నతులు సేసిరి వరుసన్. 485

క. సీరియు వారికిఁ గరుణో, దారుం డై నడపె సముచితక్రియ లంతం
గోరి తనయాడుగోపకు,మారులఁ జేఁ జఱచి బలుఁడు మందస్మితుఁ డై. 486

క. నిజసుందరదేహద్యుతి, రజతాచలరుచులఁ దెగడ రాముఁడు వారల్
భజియింప నేఁగి యొకచో, విజనస్థలమున వసించి విలసిల్లునెడన్. 487

కవిరాజవిరాజితము. చరణములం గనకస్ఫుటనూపురజాలము గ ల్లనుచుం జెలఁగం
గరములఁ గంకణముల్ మెఱయ నలికా నసియాడఁ గుచాగ్రములన్
విరులు నటింపఁ గురుల్ గునియ విలసన్మణికుండలకాంతులు వి
స్ఫురితకపోలములన్ బెరయ వ్రజసుందరు లంద ముమందగతిన్. 488

కవిరాజవిరాజితము. చని బలభద్రుని శౌర్యసముద్రుని సంచితపుణ్య నగణ్యనిఁజం
దనఘునసాకపటీకతుషారసుధారుచికాయు విధేయు సుభా
శనరిపుఖండను సన్మణిమండను సారవివేకు నశోకు మహా
త్మునిఁ గని గోపిక లోపిక లేక యదుప్రభు నిట్లని రుత్కలికన్. 489

చ. హలధర నీ సహోదరుఁ డుదంచితకంజవిలోచనుండు స
ల్లలితపురాంగనాజనవిలాసవిహారసమగ్రసౌఖ్యముల్
గలిగిసుఖించునే మము నొకానొకవేళనయేని బుద్ధిలో
దలచునొ నూతనప్రియలఁ దార్కొని యేమియుఁ బల్క కుండునో. 490

క. జననీజనకుల ననుజులఁ, దనుజుల బంధువుల మిత్రతతుల విడిచె నె
మ్మనమున నొండు దలంపక, తను నమ్మినవారి విడువఁ దగునే హరికిన్. 491

సీ. సలలితయామునశైకతస్థలముల నుండి మమ్మే మని యూఁబడించె
విమలబృందావనవీథి మాచుబుకముల్ పుడుకుచు నే మని బుజ్జగించెఁ
బుష్పవాటికలలోఁ బొలుచుమాకుచయుగ్మ మంటుచు నే మని యాదరించెఁ
గాసారములపాంతఁ గౌఁగిట మముఁ జేర్చి నయ మొప్ప నే మని నమ్మఁ బలికె
తే. నన్ని యుమఱిచెఁగాఁబోలు వెన్నుఁడాత్మఁ, గోరి తాఁ జాయఁగానైన వారివిడుచు
నట్టికృష్ణుఁడు దము ఱట్టువెట్టు ననక, యేల నమ్మిరి పురసతుల్ బేల లగుచు. 492

మ. అని యిబ్భంగి సరోజలోచనుని నర్మాలాపముల్ నవ్వులు
న్ననుబంధుల్ పరిరంభణంబులు రతివ్యాసంగముల్ భావముల్
వినయంబుల్ సరసోక్తులుం దలఁచి యువిళ్లూరుచిత్తంబులన్
జనితానంగశరాగ్నిచేత దురవస్థం బొంది శోకించినన్. 493

వ. అంత బలభద్రుండు వారలమనంబులసంతాపంబులు వాయునుపాయంబు లగు
సరసచతురవచనంబులఁ గృష్ణునిసందేశంబులు సెప్పి విగతఖేదలం జేసి యచ్చట
మాసద్వయంబు నిలిచి వసంతవాసరంబులు గడపుచుఁ గాళిందీతీరంబున. 494

సీ. మాకందజంబీరమందారఖర్జూరఘనసారశోభితవనములందు
నేలాలతాలోలమాలతీమల్లికావల్లీమతల్లికావాటికలను
దరళతరంగశీకరసాధుశీతలసైకతవేదికాస్థలములందు
మకరందరసపానమదవదిందిందిరపుంజకంజితమంజుకుంజములను
తే. విమలరుచి గల్గుసానుదేశములయందు, లలితశశికాంతఘనశిలాతలములందు
లీల నిచ్ఛావిహారవిలోలుఁ డగుచు, సుందరీజనములు గొల్వఁ జూడ నొప్పె.
తే. అట్లు విహరింప వరుణునియాజ్ఞఁ జేసి, వారుణీదేవి మద్యభావంబు నొంది
నిఖిలతరుకోటరములందు నిర్గమించి, మించువాసనచేత వాసించె వనము. 496

వ. అట్టిపొడ. 497

మ. కర మొప్పారునవీనవాసనల నాఘ్రాణించి గోపాలసుం

దరులుం దానును డాయ నేఁగి యతిమోదం బొప్ప సేవించి యా
తరళాక్షుల్ మణిహేమకంకణఝణత్కారానుకారంబు లై
కరతాళంబులు ప్రాయఁ బాడుచును వేడ్కన్నాడుచుఁ బోలుచున్. 498

సీ. తనమీఁదిబిరుదాంకితము లైనగీతముల్ వాడుచు రా బలభద్రుఁ డంత
మహితకాదంబరీమధుపానమదవిహ్వలాక్షుండు లలితనీలాలకుండు
నాలోలనవపుష్పమాలికోరస్థ్సలుఁ డనుపమమణికుండలాంచితుండు
ప్రాలేయసంయుక్తపద్మంబుగతి నొప్పు సలలితాననఘర్మజలకణుండు

తే. నగుచు వనమధ్యమున సలీలావగాహ, శీలుఁ డై జలకేళికిఁ జేరి యమున
నిందు రమ్మని పిలువఁ గాళింది యతని, మత్తుఁ డని సడ్డసేయక మసలుటయును.

చ. ఘనకుపితాత్తుఁ డై యమునఁ గన్గొని రాముఁడు వల్కఁ డాయఁ జే
రినఁ జనుదేక తక్కితి పురే నిను నిందలుఁ జూడ మద్భుజా
సునిశితలాంగలాగ్రమున సొం పఱి నిప్పుడు నూఱుత్రోవలై
చన వెసఁ జించి వైతు నని చండపరాక్రమ మొప్ప నుగ్రుఁ డై. 500

వ. అట్లు కట్టలుక రాముం డుద్దామం బగుబాహుబలంబున హలంబు సాఁచి య
మ్మహావాహినిం దగిల్చి పెకలి రాఁ దిగిచిన నన్నది భయభ్రాంత యై సుందరీ
రూపంబు గైకొని యతిరయంబునం జనుదెంచి యయ్యదువంశతిలకుం డగు
హలధరునిపాదారవిందంబులకు వందనం బాచరించి యి ట్లనియె. 501

మ. బలరామా ఘనబాహ నీయతులశుంభద్విక్రమం బంగనల్
దెలియం జాలెడివారె యీయఖిలధాత్రీభారధౌరేయని
శ్చలసత్త్వం డగుకుండలీశ్వరుఁడునుం జర్చింప నిసత్కళా
కలితాంశప్రభవుండు నీగురుభుజాగర్వంబు సామాన్యమే. 502

చ. అని వినుతించి యేను భవదంఘ్రిసరోజము లాశ్రయించెదఁ
ననుఁ గరుణింపు మన్న యదునందనుఁ డన్నదిఁ బూర్వమార్గ మై
చను మని కామినీనికరసంగతుఁ డై జలకేళి సల్పె నిం
పెనయఁ గరేణుకాయుతమదేభముచాడ్పున నమ్మహానదిన్. 503

తే. అంత జలకేళి సాలించి సంతసంబు, నందు చుండ వినీలవస్త్రాదిరత్న
మండనంబులుఁ గాంచనమాలికయును, దెచ్చి హలి కిచ్చి చనె నానదీలలామ.

క. అవి యెల్లఁ దాల్చి హలధరుఁ, డవిరళగతి నొప్పి వల్లవాంగనలును దా
దివిజేంద్రుఁ బోలి మహితో, త్సవమున వర్తించు చుండె సౌఖ్యోన్నతుఁ డై.

క. అవనీశ ఇట్లు హలమునఁ, దివిచిన కాళిందిప్రయ్య దెలు పై నేఁడున్
భువి నుతి కెక్కెను రాముని, ప్రవిమలతర మైనబాహుబలసూచక మై. 506

వ. అంత బలభద్రుండు ప్రజసుందరీసమేతుం డై నందఘోషంబునం బరితోషంబు
నొందు చుండె నంత నక్కడఁ గరూశాధిపతి యైనపౌండ్రకుండు తనదూతం

బిలిచి యిట్లనియె. 507

శ్రీకృష్ణుండు పౌండ్రకవాసుదేవునిమీఁద దండెత్తిపోయి వానిఁ జంపుట

సీ. మనుజేశ బలగర్వమున మదోన్మత్తుఁ డై యవనిపై వాసుదేవాఖ్యుఁ డనఁగ
నే నొక్కరుఁడఁ గాక యితరుల కీనామ మలవడునే యని యదటు మిగిలి
తెగి హరి దా వాసుదేవుఁడ ననుకొను నట పోయి వల దను మనుచు దూతఁ
బడ్తాయతాక్షునిపాలికిఁ బొ మ్మన్న నరిగి వాఁ డంబుజోదరుఁడు పెద్ద
తే. కొలువుఁగైకొని యుండ సంకోచపడక, వినుము మారాజుమాటగా వనజనాభ
యవని రక్షింప వాసుదేవాఖ్య నొంది, నట్టియే నుండ సిగ్గు వోఁ దట్టి నీవు.
క. నాపేరును నాచిహ్నము, లేపున ధరియించి తిరిగె దిది పంతమె యిం
తే పో మదిఁ బరికించిన, నేపంత మెఱుంగు గొల్లఁ డేమిట నైనన్. 509
ఆ. ఇంతనుండి యైన నెదిరిఁ ద న్నెఱిఁగి నా
చిన్నె లెల్ల విడిచి చేరి కొలిచి
బ్రదుకు మనుము కాక పంతంబు లాడెనా
యెదురు మనుము ఘోరకదనమునకు. 510
క. అనుదుర్భాషలు సభ్యులు, విని యొండొరు మొగము సూచి విస్మితు లగుచుఁ
జనులార యెట్టిక్రొత్తలు, వినఁబడియెడు నిచట లేస్స వింటిరె యనఁగన్. 511
వ. అట్టియెడఁ గృష్ణుండు వాని కిట్లనియె. 512
మ. వినరా మిాన్నృపుఁ డన్నచిహ్నములు నే వే వచ్చి ఘోరాజిలోఁ
దనమీఁదఁ వెస వైవఁ గంకముఖగృధ్రవ్రాతముల్ మూఁగఁగా
ననిలో దర్పము దూలి కూలి వికలం బై సారమేయాలికి
న్నినయంబుఁ శరణంబ వయ్యె దను మే నన్నట్లుగా వానితోన్. 513
క. అని యుద్రేకముగా నా,డినమాటల కులికి వాఁడు డెందము గలఁగం
జని తనయేలిక కంతయు, వినిపించెను నతనిముదికి విరసము గదురన్. 514
వ. అంతఁ గృష్ణుండు దండయాత్రోత్సుకుం డై వివిధాయుధకలితంబును విచిత్ర
కాంచనపతాకాకేతువిలసితంబును నగుసుందరస్యందనంబుఁ బటుజవతురం
గంబులం బూన్చి దారుకుండు దెచ్చిన నెక్కి యతిత్వరితగతిం గాశికానగరంబున
కరిగినం బౌండ్రకుండును రణోత్సాహంబు దీపింప నక్షౌహిణీద్వితయంబుతో
డం బురంబు వెడలె నప్పు డతనిమిత్రుం డై నకాశీపతియును మూఁడక్షౌహి
ణులతోడం దోడుపడువాఁడై వెడలె ని ట్లాప్తయుతుం డై వచ్చువాని. 515
సీ. చక్రగదాశంఖశార్ఙ్గాదిసాధనుఁ గృత్రిమకౌస్తుభశ్రీవిలాసు
మకరకుండలహారమంజీరకంకణమణిముద్రికావనమాలికాంకుఁ
దరళవిచిత్రపతంగపుంగవకేతుఁ జెలు వొందుపీతకౌశేయవాసు

జవనాశ్వకలితకాంచనరథారూఢుని రణకుతూహలు లసన్మణికిరీటు

తే. నాత్తసమవేషు రంగవిహారకలిత
నటసమానునిఁ బౌండ్రభూనాథుఁ గాంచి
హర్ష మిగురొత్త నవ్వోఁ బద్మాయతాక్షుఁ
డంత వాఁడును నుద్వృత్తుఁ డగుచు నడరి. 516

క. పరిఘశరాసనపట్టిస, శరముద్గరముసలకుంతచక్రగదాతో
మరభిందిపాలశక్తి, తూరికాసిప్రాసపరశుశూలమున వెసన్. 517

చ. పరువడి నైచినఁ దనుజభంజనుఁ డంత యుగాంతకాలభీ
కరమహితోగ్రపావకునికైవడి నేచి విరోధిసాధనో
త్కరముల నొక్కటఁ శరనికాయములఁ నిగిడించి త్రుంచి భా
స్వరగతి నొత్తె సంచలితశాత్రవసైన్యము బౌంచజన్యమున్. 518

ఉ. వారనియల్కతోఁ గినిసి వారిజనాభుఁడు వారిసైన్యముల్
మారిమసంగినట్లు నుఱుమాడినఁ బీనుఁగుఁబెంట లై వెసం
దేరులు వ్రాలె నశ్వములు ద్రెళ్లెఁ గజంబులు మ్రొగ్గె సద్భటుల్
ధారుణిఁ గూలి రిట్లు నెఱి దప్పి చనెఁ హతశేషసైన్యముల్. 519

వ. అట్టియెడ రుధిరప్రవాహంబులును మేదోమాంసపంకంబును నై సంగగాంగ
ణంబు ఘోరభంగి యయ్యె నయ్యవసరంబునం గయ్యంబునకుఁ గాలు ద్రవ్వ
నప్పాండ్రకునిం గనుంగొని హరి సంబోధించి యిట్లనియె. 520

మ. మనుజేంద్రాధమ పౌండ్రభూపసుత నీమానంబు బీరంబు నేఁ
డనిలో మాపుదు నెద్దు క్రొవ్వి పెలుచ న్నాఁబోతుపై ఱంకెవై
చినచందంబున దూతచేత ననుఁ నాక్షేపించి వల్దన్న పే
రును జిహ్నంబులు నీపయిఁ విడుతు నర్భుల్ పర్వ నేఁ డాజిలోన్. 521

క. అది గాక నీదుశరణము, పదపడి యేఁజొత్తు నీవు బలవిక్రమసం
పద గలపోటరి వేనిం, గదలక నిలు మనుచు నిశితకాండము లంతన్. 522

మ. చల మొప్పఁ నిగిడించి వానిరథముం జక్కాడి తత్సారథిం
దల వేత్రుంచి హయంబులఁ నటికి యుద్దండప్రతాపక్రియం
బ్రళయార్కప్రతిమానచక్రమున నప్పాండ్రుఁ వెసం ద్రుంప వాఁ
డిలఁ గూలెం గులిశాహతి న్నొరగుశై లేంద్రాకృతిఁ భూవరా- 523

చ. మడవక కాశికావిభునిమస్తక ముద్ధతిఁ ద్రుంచి బంతిసై
వడి నది పింజ పింజ గఱివఁ విశిఖాళి నిగిడ్చి వానియే
లెడిపురిలోన వైచె నవలీల మురాంతకుఁ డిట్లు వైరులం
గడఁగి జయించి చిత్తమునఁ గౌతుకముం జిగురొత్త తత్తఱిన్. 524

క. సురగంధర్వనభశ్చర, గరుడోరగసిద్ధసాధ్యగణము నుతింపఁ

మరలి చనుదెంచి హరి నిజ, పురమున సుఖ ముండె నతివిభూతి దలిర్ప. 525

క. వనజోదరుచిహ్నాంబులు, గొనగొని ధరియించి సౌండ్రకుఁడు మచ్చరి యై
యనవరతము హరి దనతలఁ, పున గలుగుటఁ జేసి ముక్తిఁ బొందె నరేంద్రా.

సీ. అక్కడఁ గాశిలో నారాజు మందిరాంగణమునఁ గుండలకలిత మగుచుఁ
బడి యున్నతలఁ జూచి పౌరజనంబులు దమరాజుతలయ కాఁ దగ నెటేంగి
చెప్పిన నానృపుజీవితేశ్వరులును సుతులు బంధువులును హితులు గూడి
మొనసి హాహాకారమున నేడ్చి రత్తఱిఁ దత్తనూభవుఁడు సుదక్షిణుండు

తే. వెలయఁ దండ్రికిఁ బరలోకవిధు లొనర్చి
జనకు ననిలో వధించినచక్రపాణి
నడరి మర్దింపఁ దగునుపాయంబు దలఁచి
చతురుఁ డగునట్టితనపురోహితునిఁ బిలిచి. 527

క. అతఁడుం దానును జని పశు, పతిపదసరసిజములకును బ్రమదముతో నా
నతుఁ డై యద్దేవుని బహు, గతులం బూజింప నతఁడు కరుణాన్వితుఁ డై. 528

క. మెచ్చితి నేవర మైనను, నిచ్చెద ననువేఁడు మనిన నీశ్వర నిన్నున్
నచ్చిన రక్షింతువు పో, పొచ్చెము సేయక మహేశ పురహర యభవా. 529

క. దేవా మజ్జనకుని వసు, దేవాత్మజుఁ డాజిలో వధించెను నే నా
గోవిందుని ననిలోపల, నేవిధమున గెలుతు నాన తీవె పురారీ. 530

తే. అనిన శంకరుఁ డతనికి ననియె ననఘ, నీవు ఋత్విజులును భూసురావళియును
బ్రీతి నభిచార మొనరింపభూతయుక్తుఁ, డగుచుననలుండుదీర్చు నీయభిమతంబు

తే. అనిన నాచంద్రమౌళివాక్యములభంగి, భూరినియమముతో నభిచారహోమ
మొనరఁ గావింప నగ్నియథోచితముగఁ, జెలఁగి దక్షిణవలమానశిఖల వెలిఁగె.

వ. అందుఁ దామ్రశ్మశ్రుకేశకలాపంబులును నశనిసంకాశంబు లైననిడుదకోఱలును నిప్పులుప్పతిల్లుచూడ్కులును ముడివడినబొమలును జేవుఱించిన మొగంబును గలిగి కృత్య యతిరౌద్రాకారంబునఁ బ్రజ్వరిల్లుచుఁ గుండంబువెలువడి యనుదిన నిహన్యమానప్రాణిరక్తారుణమృత్యుకరవాలంబులీలంజూపట్టునాలుకను సెలవుల నాకికొనుచు నగ్నికీలాభీలం బగుశూలంబు గేలందాల్చి భువనకోలాహలంబుగా నార్చుచు నుత్తాలతాలప్రమాణపాదద్వయహతులం దూలు పెందూళి నింగి మ్రింగ భూతంబులు సేవింప నగ్నవేష యైనిజవిలోచనసంజాతసముద్ధూతనిఖిల భయంకరజ్వాలికాజాలంబున దిశాజాలంబు నోలిం బ్రేల్చుచు నుద్వేగగమ నంబున నగధరునగరంబుల కరుగుదేరఁ బౌరజనంబులు భయాకులమానసు లై దావదహనునిం గని పఱచువనమృగంబులచాడ్పునం బఱచి సుధర్మాభ్యంత రంబున జూదం బాడుదామోదరునిం గని రక్షోరక్షేతిరవంబుల నార్తు లయికృష్ణ కృష్ణ పెనుమంటలం బురంబు గాల్పం బ్రళయాగ్ని సనుదెంచె నన వారిం జూచి

యోడ కోడకుఁ డని భయంబు నివారించి సర్వరక్షకుం డైనపుండరీకాక్షుండు
జగదంతరాత్ముండు గావునఁ దద్వృత్తాంతం బంతయుఁ దనచిత్తంబున
నెఱింగి కాశీరాజపుత్రప్రేరిత యైనయమ్మహాకృత్యను నిగ్రహింపం దలంచి నిజ
పార్శ్వవర్తి యై యున్న యద్దివ్యసాధనంబు గనుంగొని యప్పుడు. 533

సీ. భీమ మై బహుతీవ్రధామ మై హతరిపుస్తోమ మై సుమహితోద్దామ మగుచుఁ
జండ మై విజితమార్తాండ మై పాలితాజాండ మై విజయప్రకాండ మగుచు
దివ్య మై నిఖిలగంతవ్య మై సుజనసంభావ్య మై సభక్తసేవ్య మగుచు
నిత్య మై నిగమసంస్తుత్య మై వినమితాదిత్య మై నిర్జితదైత్య మగుచు

తే. విలయసమయసముద్భూతవిపులభాస్వ
దళికలోచనలోచనానలసహస్ర
స్ఫుటితపటుసటాజ్వాలికాజటిలసర్వ
భయదచక్రంబు కృత్యపైఁ బంపె శౌరి. 534

వ. అదియును బ్రళయవేళాసంభూతజీమూతసంఘాతప్రభూత ఘుమఘుమాటోప
నినదాధరీకృత మహోదస్సహకహకహనిబిడనిస్వననిర్ఘోషపరిపూరిత బ్రహ్మాండకు
హరంబును నభ్రంలిహాకీలాసముత్కటపటుచిటచిట స్ఫుటస్ఫుటద్విస్ఫులింగ
విసరంబును సకలదేవతాగణజయజయశబ్దకలితంబును ననంతతేజోవిరాజితంబు
ను నగుచుం గదిసినం బంటింపక కంటగించుకృత్తిని గెంటి వెంటనంటిన నది తన
తొంటిరౌద్రంబు విడిచి మగిడి కాశీపురంబు సొచ్చి పౌరలోకంబు భయాకుల
తం బొంది వాపోవ రోషభీషణాకారంబుతో నప్పుడు ఋత్విజ్ఞికాయయు
తంబుగా సుదక్షిణుని దహించె వత్తఱిఁ జక్రంబును దన్నగరంబు సౌధప్రాకార
గోపురాట్టాలకాదివివిధవస్తువాహనికరంబుతో భస్మంబు గావించి మరలి
యమరులు వెఱఁగంద గమలలోచనపార్శ్వవర్తియై నిజప్రభాపుంజంబు
వెలుఁగొందఁ గొల్చి యుండె నని చెప్పి మఱియు ని ట్లనియె. 535

క. మురరిపువిజయాంకిత మగు, చరితము సద్భక్తిఁ దగిలి చదివిన వినినన్
దురితములఁ బాసి జనులిహ, పరసౌఖ్యము లతనిచేతఁ బడయుదు రధిపా. 536

వ. అనిన శుకయోగికి రాజయోగి యి ట్లనియె. 537

బలరాముండు ద్వివిదుఁ డనువానరుని సంహరించుట.

క. బలభద్రుఁ డప్రమేయుం, డలఘుఁ డనంతుండు నతనియద్భుతకర్మం
బులు వినియుఁ దనియ దింకను, దెలియఁగ నా కాన తిమ్ము దివ్యమునీంద్రా. 539

వ. అనిన రాజునకు శుకుం డి ట్లనియె.

క. జననాయక విను సుగ్రీ, వునిసచివుఁడు మైందునకు సహోదరుఁ డనఁగా
వినుతికి నెక్కినద్వివిదుం, డనుప్లవగుఁడు నరకసఖ్యుఁ డతిదర్పితుఁ డై. 540

సీ. చెలికానిపగఁ దీర్పఁ దలఁచి కృష్ణుం డేలుపురములు జనపదంబులు దహించి

సరిదుపవనసరోవరములు గోరాడి మందలఁ గొందల మందఁ జేసి
ప్రాసాదములు ద్రొబ్బి పరిఖలు మూయించి చతురంగబలముల సమయఁ జేసి
పురుషుల సతులను భూధరగుహాలలోఁ బెట్టి వాకిలి గట్టి బిట్టు నొంచి
తే. ఫలితతరువులఁ ద్రుంచి సాధుల నలంచి
కోట లగలించి పడుచుల నీట ముంచి
ధరణి నిబ్బంగిఁ బెక్కు-బాధలఁ జలంబు
పరఁగఁ జేయుచు నొకనాఁడు ప్లవగవరుఁడు. 541

క. చతురమృదుగీతరవ ము, న్నతి వీతెంచినఁ జెలంగి నగచరుఁ డారై
వతగిరికందరమున కా,యతగతిఁ జని యందు నెత్తమూడెడువానిన్. 542

చ. లలితవినీలవస్త్రుని విలాసవతీయుతుఁ జంద్రచంద్రికా
కలితమహోన్న తాంగు మణికాంచనదివ్యవిభూషణోన్నతున్
విలసితవారుణీసమదవిహ్వలలోచనుఁ గాంచె సీరని
ర్దళితరిపుక్షితీశనిజధామని రామునిఁ గామపాలునిన్. 543

సీ. కనుఁగొని తత్పురోగమభూమిరుహశాఖ లెక్కి-యూఁచుచుఁ జాల వెక్కిరించుఁ
గికురించుచును బండ్లిగిల్చి చూపుచు వెసఁ గొమ్మకొమ్మకు నుఱుకుచు నదల్చుఁ
దోఁక నూరక మేను సోఁకఁగ నులివెట్టు వెడవెడ నాలుక వెడలఁ బెట్టు
బరుల నఖంబుల గిరగిర గోఁకుచుఁ బొరిఁ బొరి ఫలములు గఱచి వైచు
తే. గోళ్లు తెగఁ గొర్కి-యుమియును గుదము సూపు
బలసి మర్కటజాతి యిప్పగిదిఁ జూపఁ
గోపమున హాలధరుఁ డొకగుండు వైవ
దానిఁ దప్పించుకొని ప్రల్లదమున నతని. 544

క. నగి యాసవకలశముఁ గొని, జగతీరుహశాఖ యెక్కి-చాపలమున న
జ్జగతిపయి వైచెఁ దద్ఘట, మగలఁగ నది చూచి కోప మగ్గల మొదవన్. 545

వ. మఱియును. 546

క. సీరిని దనమనమున నొక, చీరికిఁ గైకొనక కదిసి చీరలు చింపఁ
వారక దా భువిజనములఁ, గారించుట మాన్పఁ దలఁచి ఘనకుపితుం డై. 547

వ. ఇట్లు కోపోద్దీపితమానసుం డై కనుంగొని హలాయుధుం డప్పుడు. 548

చ. ముసలముఁ దీవ్రఘాతహలముఁ ధరియించి సమస్తచేతన
గ్రసనమునాఁడు పొంగులయకాలునిభంగి నదల్చి నిల్వ వాఁ
డసదృశవిక్రమక్రమవిహార మెలర్ప సమీపభూజముఁ
వెసఁ బెకలించి మస్తకము ద్రేసెఁ జలంబు బలంబు చొప్పడన్. 549

వ. ఇట్లు ద్రేయ బలుం డప్పుడు. 550

చ. తిరవడి దండతాడితమహోరగుభంగిఁ గడంగి వీరసా

గరమున నేచి హేమకటకంబుల నొప్పుసునందనామభీ
కరముసలంబునఁ ద్వివిదుకంఠము వ్రేసినఁ బొల్చె వాఁడు జే
గుఱు గలకొండచందమునఁ గోయని యార్చి సురల్ నుతింపఁగన్. 551

మత్తకోకిలము. అంతవాఁ డొకయింత మూర్ఛిలి యంతలోఁ దెలి వొంది దు
ర్దాంతభూరిభుజావిజృంభణుఁ డై మహీజము వూన్చి వై
త్యాంతకాగ్రజు వ్రేసె వ్రేసిన నాగ్రహంబున దాని నిం
తింత లైధర రాలఁ జేసె నహీనవిక్రమశాలి యై. 552

క. మతీయును జల ముడుగక వెసఁ,దరుచరుఁ డొకతరువు వ్రేయఁ దాలాంకుం డా
తరువును దునిమిన వెండియుఁ,దొరఁగించెఁ గుజంబులతఁడు దోడ్తోఁ దనుమన్.

క. ఆచందంబున వనచరుఁ, డేచి మహీరుహచయంబు లెల్లను హాలిపై
వైచి యవి శూన్య మగుటయుఁ, జూచి శిలావృష్టిఁ గురిసె సుర లగ్గింపన్.

క. బలుఁ డపుడు తాలు దుము రై, యిల రాలఁగఁ జేసి యార్వ నే పుడుగక యా
వలీముఖుఁడు తాలసన్నిభ,ము లయిననిజబాహుదండముల నుగ్రుం డై. 555

క. వడిఁ బిడుగుఁబోనిపిడికిటఁ,బొడిచిన వడి నెడక బలుఁడు ముసలము హాలమ్ముఁ
విడిచి ప్లవంగునిమెడఁ గడు, వెడ వెడ బిగియించె గుద్లు వెలి కుబుకంగన్.

క. వదనములఁ జెవుల రుధిరము, మెదడును దొరఁగంగ వాఁడు మేదినిమీఁదం
జదికిలఁ బడి యొకయింతయు, మెదలక మిడుకంగ లేక మృతిఁ బొందె నృపా.

తే. వానిపాటున కప్పుడు వనసమేత
మగుచు నాశైలరాజ మల్లల్ల నాడె
సురగణంబులు రాముపై సురభికుసుమ
వృష్టి గురియించి రతులసంతుష్టి మెఱసి. 558

వ. ఇవ్విధంబున భువనకంటకుం డైనదుష్టశాఖామృగేంద్రుని వసుంధరకుం బలిచేసి
సకలజనంబులుఁ బరమానందకందళితహృదయారవిందు లై తన్ను నందింప
నయ్యదునందనుండు నిజనగరంబున కరుగుదెంచె నని శుకుండు వెండియు
నమ్మనుజపతి కిట్లనియె. 559

బలరాముండు హస్తినాపురమును గంగలోఁ ద్రోయఁబూనుట.

సీ. కోరి సుయోధనుకూఁతురు సర్వలక్షణములు గల్గి లక్షణ యనంగ
మహి నొప్పుకన్యకామణి వివాహంబునఁ జక్రహస్తునితనూజాతుఁ డైన
సాంబుండు బలసాహసమున నెత్తుక పోవఁ గౌరవుల్ వీక్షించి కడఁగి క్రొవ్వి
పడుచువాఁ డొకఁ డడె బాలికఁ గొనిపోవు చున్నాఁడు గైకొన కుక్కమిగిలి

తే. యిట్టిదుర్మదుఁ గయిమట్టి పట్టి తెచ్చి
జనులు వెఱఁ గంద జెఱపట్టి యునిచితేని
యదువులు మనల నేమి సేయంగఁ గలరొ

యనుచుఁ గురువృద్ధజనములయనుమతమున. 560

వ. ఇట్లు గడంగి యుద్ధసన్నద్ధు లై బలశౌర్యోపేతు లగుకర్ణశల్యభూరిశ్రవోయజ్ఞకే
తుసుయోధనాధులు సమున్నతరథారూఢులైకూడ నరిగిన వారలం గనుంగొని
జాంబవతీనందనుండు మందస్మితవదనారవిందుం డగుచు సింగంబుభంగి గర్జిం
చుచు మణిదీప్తం బైనచాపంబుఁ బూని నిల్చిన వారును సాంబు నదల్చి నిలు
నిలు మని. 561

తే. చండకోదండముక్తనిశాతవిశిఖ, జాల మందంద పఱపి యాభీలముగను
నందనందననందనస్యందనంబు, మించి రచలేంద్రమును మించు మించుపగిది.

వ మఱియును. 563

శా. శౌర్యాటోపవిజృంభణంబుల సరోజాతాక్షసూనుఁ సురా
హార్యస్థైర్యని మీఱి నేయ నతఁ డుద్యన్మూర్ఛాబాహాబలా
వార్యుం డై శితసాయకాలి నవి మాయం జేసినఁ దేవతా
తూర్యంబుల్ దివి మ్రోసె నంత నతఁ డస్తోకప్రతాపోన్నతిన్. 564

వ. ఇట్లు గడంగి బాణజాలంబులు పరఁగించి యందఱి కన్ని రూపు లై రథరథ్య
సూతధ్వజపతాకాతపత్రంబులు చూర్ణంబులు గావించి విరథులం జేసి వారల
మెయిమఱివు లఱువుళ్లు గావించి యొక్కొక్కనిఁ బెక్కు బాణంబుల నుచ్చిపో
నేసిన వారలు శోణితదిగ్ధాంగు లై కుసుమితకింశుకంబులుంబోలె నుండి రంత.

ఉ. వార లనేకు లయ్యు బలవంతులు నయ్యు మహోగ్రసంగరో
దారపరాక్రమప్రకటదక్షులు నయ్యుఁ గుమారకుఁ జగ
ద్వీరుని నొక్కనిం జెనకి వ్రేలును వంపఁగలేక సిగ్గునం
గూరినచింత నొండొరులఁ గూడుచు విచ్చుచు వెచ్చ నూర్చుచున్. 566

వ. మగిడి సమరసన్నద్ధు లై సంరంభించి. 567

ఉ అందఱు నొక్కపెట్ట దనుజాంతకనందనుఁ జుట్టు ముట్టి యం
దంగ నిశాతసాయకచయంబుల ముంచి రథంబు నుగ్రలీ
లం దనుమాడి చాపము చలంబునఁ ద్రుంచి హయాలిఁ జంపి సూ
తుం దెగటార్చి యంత విరథుం డగుడుఁ వెసఁ జొచ్చి పట్టినన్. 568

తే. బాలకుఁడు చేయునది లేక పట్టువడియెఁ
గౌరవులు దమమనములఁ గౌతుకంబు
లొలయ సాంబునిఁ గన్యకాయుక్తముగను
బురమునకుఁ దెచ్చి రతులవిభూతి మెఱసి. 569

వ. అంత ద్వారకానగరంబున. 570

ఉ. జాంబవతేయువార్త యదుజాతులు నారద మోగిచే సమ
స్తంబును విన్నవా రగుచు సంగరకౌతుక మొప్పతిల్లఁ జి

త్తంబులఁ గౌరవాన్వయకదంబము నొక్కట నుక్కడంచుకో
పంబున నుగ్రసేనజనపాలుననుజ్ఞ ననూనసైన్యముల్. 571

తే. కూడి నడవంగఁ గని వారితోడ బలుఁడు
ధార్తరాష్ట్రులు మనకు నెంతయును డాసి
నట్టిబాధులు వారిపై నిట్టియలుక
నెత్తి చను చుంట యిది నీతియే తలంప. 572

వ. అని వారల వారించి తత్క్షణంబ బంధుప్రియుం డైనబలరాముం డనలార్కసం
కాశం బగుకాంచనరథం బెక్కి యనురక్తు లైనభూసురులు నుద్ధవాదికుల
వృద్ధులును సేవింపం గరిపురంబునకుం జని తత్పురోపకంఠవనంబున సురభికుసు
మఫలభరితతరుచ్ఛాయావిరచితచంద్రకాంతశిలాతలంబునందు వసియించి మ
హితగ్రహమధ్యగతుండైనపూర్ణచంద్రు ననుకరించి యుండె నంతఁ గార్యబోధ
నంబు సేయుటకై కౌరవులకడకుఁ బ్రబుద్ధుం డైనయుద్ధవుఁ బనిచినం జని
యతం డాంబికేయధనురాచార్యపగాతనూభవసుయోధనులకుం బ్రణమిల్లి
వారిచేత నభినందితుం డై యిట్లనియె. 573

సీ. భూరియశోధనులార తాలాంకుండు సనుదెంచి నగరోపవనమునందు
నున్నవాఁ డనిన వా రుత్సాహమున బలుఁ బొడగనువేడుక బుద్ధిఁ దోఁపఁ
దనరారుకానికల్ గొని చని యర్ఘ్యపాద్యాదిసత్కృతులు నెయ్యమునఁ జేసి
ధేనువు నిచ్చి సమ్మానించి యందఱు నందంద వందనం బాచరించి

తే. యుచితభంగిని నచటఁ గూర్చున్నయెడను
గుశలమే మీకు మాకును గుశల మనుచుఁ
బలికి రాముఁడు కురునరపాలుఁ జూచి
యచటిజనములు వినఁగ నిట్లనియెఁ దెలియ. 574

ఉ. మానరనాథునాజ్ఞ నిజమస్తములన్ ధరియించి కౌరవుల్
మానుగఁ జేయు టొప్పగుఁ గుమారకు నొక్కనిఁ బెక్కుయూథపుల్
పూనినలావుమై నెదిరి పోర జయించుట మీఁదితప్పు త
ప్పైనను గాచె బాంధవహితాత్మకుఁ డై మనుజాధినాథుఁడున్. 575

క. అనుమాటలు విని కౌరవ, జననాయకుఁ డాత్మ నలిగి చాలుఁ బురే యే
మునఁ గలదు కాలగతి చ, క్కనగాలం దొడుగుపాదుకలు దల కెక్కెన్. 576

ఆ. మనము బంధువరుస మన్నించుమన్ననఁ, గాదె రాజ్యభోగగరిమఁ బొదలి
వసుధఁ బేరు గలిగి వాసికి నెక్కుటఁ, దమకు ననుభవింపఁ దగనియట్టి. 577

వ. సితచ్ఛత్రచామరశంఖకిరీటచిత్రశయ్యాసౌధసింహాసనంబులు గైకొంట మన
మందెమేలంబునం గాదె యిట్టిచో సరివారునుం బోలె నూరక గర్వించుయదు
కులులతోడిసంబంధసంఖ్యంబులు సాలుఁ బొమ్మలకుఁ బాలు వోసి పెంచిన

విషంబు దప్పునే మమ్ముం దమపంపు సేయ మనుట సిగ్గులేకుంటఁ గాదె యదియు
నుంగాక దివ్యాస్త్రకోవిదు లైనగంగానందనగురుకురుకుమారకర్ణాది యోధు
లకు లోఁబడ్డవానిని మహేంద్రునకైనను విడిపింప వచ్చునే యహహా వృథా
జల్పంబుల కేమిపని యని దుర్భాష లాడుచు దిగ్గన లేచి నిజమందిరంబునకుం
జనియె నప్పుడు హలాయుధుం డమ్మాటల కదిరిపడి. 578

ఉ. కౌరవుఁ డాడి పోయినయగౌరవభాషల కాత్మఁ గిన్క లై
వాఱఁగ నుల్లసత్ప్రళయభానునికైవడి మండి చండరో
షారుణతాంబకుం డగుచు యాదవవృద్ధులఁ జూచి పల్కెఁ బెం
పారిన రాజ్యవైభవమదాంధులమాటలు మీరు వింటిరే. 579

తే. శ్రీమదాంధులు సామంబుచేతఁ జక్కఁ
బడుదురే యొందు బోయఁడు పసులఁ దోలు
పగిది నుగ్రభుజావిజృంభణసమగ్ర
సుమహితాటోప మనిలోనఁ జూప కున్న. 580

క. కౌరవుల సమయఁజేయ ను,దారత యదువీరవరులు దామోదరుఁడుం
రా రావల దని యచ్చట, వారించితిఁ గాదె బంధువత్సలయుక్తిన్. 581

వ. అదియునుం గాక. 582

సీ. ఏదేవుభృత్యు లై యింద్రాదిదిక్పాలవరులు భజింతురు వరుసతోడ
నేదేవుమందిరం బేపారు దేవతాతరుసభావిభవసుందరతఁ జెంది
యే దేవుపదయుగం బేప్రొద్దు సేవించు నఖిలజగన్మాత యైనలక్ష్మి
యే దేవుచారుసమిద్ధకళాంశసంభవులము పద్మజభవులు నేను
తే. నట్టిదేవుండు దుష్టసంహారకుండు, హరి ముకుందుఁడు పంపుసేయంగ నొప్పు
నుగ్ర సేనునిరాజ్యసమగ్రగరిమ, యంతయును దార యిచ్చినదఁట తలంప.

చ. అదియును గాక యెవ్వనిపదాంబుజచారురజోవితాన మా
త్రిదివవరాదిదిక్పతికిరీటములందు నలంకరించు భూ
విదితపుఁదీర్థముం గడుఁ బవిత్రము సేయును నట్టికృష్ణుచేఁ
బొదలినరాజ్యచిహ్నములఁ బొందఁగ రా దఁట యేమిచోద్యమో. 584

క. తామఁట తలఁపం దల లఁట, యే మఁట పాదుకల మఁట గణింపఁగ రాజ్య
శ్రీమదమున ని ట్లూడిన, యీమనుజాధమునిమాట కే మన వచ్చున్. 585

వ. అని సక్రోధమానసుం డై యప్పుడు. 586

క. థారుణి నిటమీఁదట ని, హ్కారవముగఁ జేయ కున్నఁ గా దని యుగ్రా
కారుం డైబలభద్రుఁడు, సీరము వెసఁ బూన్చి లావుఁ జేవయు నెసఁగన్. 587

వ. ఇట్లు పూన్చి కౌరవరాజథాని యైనకరినగరంబుకడతల హలాగ్రంబును జొ
నిపి యప్పుటభేదనవిస్తారం బగుగడ్డ భుజాగర్వదుర్వారుం డై పెకలించి తిగిచి

గంగాప్రవాహంబునం బడఁద్రోయ గమకించిన నప్పుడు మహాజల మధ్యవిలో
లం బగునావచనంబున నన్నగరంబు వడవడ వడంకుచు గోపురవప్రప్రాకార
సౌధాట్టాలకతోరణధ్వజద్వారకవాటకుడ్యవీథీయుతంబుగా నొడ్డిగెడ వైనఁ
బౌరజనంబులు పుడమి నడుగు లిడంగ రాక తడంబడుచు నార్తు లై కుయ్యిడు
చుండి రట్టియెడ నమ్మహోత్పాతంబులు గనుంగొనితాలాంకుండు గినుక వొడమి
కానించినయుపద్రవంబుగా నెఱింగి దానికిఁ బ్రతీకారంబు లేమిని గళవళంబున
భయాకులమానసుఁ లై పుత్రమిత్రకళత్రబంధుభృత్యపౌరజనసమేతంబుగా భీష్మ
దుర్యోధనాదికౌరవులు వేగంబున నతనిచరణంబుల శరణంబుగాఁ దలంచి
సాంబునిం గన్యకాయుక్తంబుగా ననేకమణిమయభూషణాంబరజాలంబులతోఁ
గొనివచ్చి దండప్రణామంబు లాచరించి కరకమలంబులు మొగిడ్చి యి ట్లనిరి.

క. రామ సమంచితముక్తా, దామ యశఃకామ ఘనసుధాధామ రుచి
స్తోమ జయసీమ జగదభి, రామ గుణోద్ధామ నిఖలరాజలలామా. 589

క. నీమహిమ యెఱిఁగి పొగడఁగ, నేమెంతటివార మఖిలనేతవు త్రిజగ
త్తేమంకరుఁడవు సుమతివి, తామసులము మమ్ముఁ గావఁ దగు హలపాణీ 590

క. భూచక్ర మెల్లఁ దాల్చిన, యాచక్రీశ్వరుఁడు దావకాంశుఁడు బలదే
వాచక్రికి నగ్రజుఁడవు, నీచక్రియ లుడుపఁ జెల్లు నీకు జితారీ. 591

క. రక్షింపుము రక్షింపు ము, పేక్షింపక నమితనిఖిలబృందారక ఘో
రక్షణదాచరవిషనిట, లాక్షి భయాతురుల మమ్ము నరయు మనంతా. 592

వ. మఱియును దేవా యీసచరాచరంబు లయినజగంబుల నీలీలావినోదంబులం
జేసి దుష్టజనమర్దనంబులు శిష్టజనరక్షణంబునుం జేయుచు జగదుత్పత్తిస్థితిలయ
హేతు వైననీకు నమస్కరింతు మని వెండియు ని ట్లనిరి. 593

తే. అవ్యయుండవు సర్వభూతాత్మకుండవు, సర్వశక్తిధరుండవు శాశ్వతుఁడవు
విశ్వకరుఁడవు గురుఁడవు విమలమూర్తి, వైననినిన్ను నుతింప బ్రహ్మకును దరమె

చ. అని వినుతించినం బ్రముదితాత్మకుఁ డై హలపాణి వారలం
గనుఁగొని యోడ కోడకుఁడు కార్యగతిం దగి లిట్లు మీరు సే
సినయవినీతిచేత నిటుసేసితి నింక భయంబు దక్కఁబో
డనిన సుయోధనుండు వినయంబున నల్లునిఁ గూఁతునుం దగన్. 595

క. అనుపుచు నరణము దాసీ, జనముల వేయింటి లక్షసైంధవములఁ దా
నినుమడియేనుంగులఁ గాం, చనరథముల నాఱువేల సమ్మతి నిచ్చెన్. 596

వ. ఇట్లిచ్చి యనిచిన బలభద్రుండు గొడుకునుం గోడలిం దోడ్కొనుచుఁ బరమా
నందంబు నొందుచు నక్కడక్కడిజనంబులు పదివేలవిధంబులం బొగడ నిజపురం
బున కరిగి యచ్చట యాదవులతోడఁ దాఁ గరిపురంబునకుం బోయినవిధంబును
వార లాడినదురాలాపంబులును దా నందులకై యొనర్చినప్రతీకారంబును

నెఱిఁగించి సుఖం బుండె వారణపురంబు నేఁడును దక్షిణం బెగసి యుత్తరభా
గం బొకించుక గంగకై క్రుంగి బలభద్రునిమాహాత్మ్యంబుఁ దెలుపు చున్నదని
యమ్మహాత్మునిభుజవీర్యం బవార్యం బని చెప్పి శుకయోగీంద్రుండు పరీక్షి
ద్రున కి ట్లనియె. 597

షోడశసహస్రస్త్రీసంగతుం డైనశ్రీకృష్ణునిమహిమ నారదుం డరయుట

చ. నరవర యొక్కనాఁడు విను నారదసంయమి మాధవుండు దా
నరకునిఁ ద్రుంచి వానిభవనంబున నున్నపదాఱువేలసుం
దరులను నొక్కమాటు ప్రమదంబున నందఱ కన్నిరూపులై
పరిణయ మయ్యె నా విని శుభస్థితిఁ దద్భవనంబుఁ జూడఁగన్. 598

వ. ఇట్లు దలంచి కృష్ణపరిపాలితం బయినద్వారకానగరంబు డాయం జని ముందట.

సీ. శుకశారికాశిఖికకూజితప్రసవాంచితోద్యానవనౌఘములను
గలహంససారసకైరవకమలకహ్లారశోభితకమలాకరములఁ
గలమాదిసస్యసంకులవరేణుక్షేత్రభూరిలసన్నదీతీరములను
గిరిసానుపతితనిర్ఝరకణసందోహసంతతహేమంతసమయములను

తే. గమలసంభవకాంచనకారరచిత, చిరతరైశ్వర్యనగరలక్ష్మీకరాబ్జ
ఘటితనవరత్నమయహేమకటక మనఁగ, సొబగుమీఱినకోటయుఁజూచెమాని.

వ. మఱియును సముత్తుంగమణిసౌధగవాక్షరంధ్రనిర్గతనీరంధ్రఘనసారచందనాగరు
ధూపధూమపటలవిలోకనసంజనితపయోధరాభిశంకాంగీకృత తాండవకేళీవిలో
లపురకామినీజనోపలాలితనీలకంఠసముదయంబును జంద్రకాంతమణిస్ఫటిక స్తంభ
సంభృతమరకతపద్మరాగఘటితనవరత్నకాంచనప్రాసాదశిఖరాగ్రవిన్యస్త బహు
సూర్యవిభ్రమకృదంచిత శాతకుంభకుంభనిచయంబును సమస్తవస్తువిస్తారసమర్పి
తవైశ్యాగారవీథీవేదికాకలితంబును మహితాతపనివారణతరళవిచిత్ర కేతనాబ
ద్ధమయూరశింజినీనినదపూరితాశాంతరిక్షంబును సరోజనాభపూతనాచేతనాప
హారాది నూతన విజయ సందేశలిఖితస్వర్ణవర్ణావళీ విభాసిత గోపురమణివిటంక
ప్రదేశంబును యాదవేంద్రదర్శనోత్సవాహూయయాన సమాగత నానాదేశా
ధీశభూరివారణ దానజలప్రభూతపంకనిరసనైకతాగతజనసమ్మర్ద కరకంకణకషణ
వికీర్యమాణరజఃపుంజంబును వినూత్నరత్నమయమంగళరంగవల్లీవిరాజిత ప్రతి
గృహప్రాంగణంబును గుంకుమసలిలసిక్తవిపణిమార్గంబును వందిమాగధసంగీత
మంగళారావవిలసితంబును భేరీమృదంగకాహళ శంఖతూర్యరవాధరీకృత సాగర
ఘోషంబును నై యమరావతీపురంబునుంబోలె వసుదేవనంవనివాసం బై
యనలపుటభేదనంబునుంబోలెఁ గృష్ణమార్గసంచారభూతంబై సంయమనీనామ
నగరంబునుంబోలె హరితనూభవాభిరామం బై నైరృతినిలయంబునుం బోలెఁ
బుణ్యజనాకీర్ణం బై వరుణనివాసంబునుంబోలె గోత్రరక్షణభువనప్రశస్తం బై

ప్రభంజనపట్టణంబునుంబోలె మహాబలసమృద్ధంబై యలకాపురంబునుంబోలె
ముకుంద వరశంఖచక్రాంకకలితం బయి రజతాచలంబునుంబోలె నుగ్రసేనాధి
పార్శ్వాలంకృతం బయి నిగమంబునుంబోలె వివిధవర్ణక్రమవిధ్యుక్తసంచారం
బయి గ్రహమండలంబునుం బోలె గురుబుధకవిరాజమిత్రవిరాజితం బయి
సంతతకల్యాణవేదియుంబోలె వైవాహికోపేతం బై బలిదానవకరతలంబునుం
బోలె సంతతదానవారియుక్తం బై యొప్పానప్పారంబు ప్రవేశించి యందు విశ్వ
కర్మనిర్మితం బైనయంతగిపురంబున నుండుబోడశసహస్రహర్మ్యంబులందు. 601

సీ. పటికంపుగంబముల్ పవడంపుఁబట్టైను మరకతరచితముల్ మదిర. లమర
వైడూర్యమణిగణవలభులఁ బద్మరాగంబుల మొగడులకాంతు లొలయ
సజ్జాతివజ్రలసజ్జాలరుచులతో భాసిల్లు నీలసోపానములును
గరుడపచ్చలవిటంకములును ఘనరుచి వెలసినశశికాంతవేదికలును

తే. వజీలు మౌక్తికఘటితకవాటములును, బ్రవిమలస్వర్ణమయసాలభంజికలును
మించుకలరవ మెసఁగఁ గ్రీడించుమిథున, లీల నొప్పుకపోతపాలికలుఁ గలిగి.

తే. చేటికానీకపదతులాకోటిమధుర, నినదభరిత మై రుచిరమాణిక్యదీప
మాలికయుఁ గల్గి చూపట్టఁ గ్రాలు నొక్క, జలజలోచననిజసౌధతలమునందు.

తే. కనకకంకణఝణఝణత్కారకలిత, చంద్రబింబాననాహస్తజలజఘటిత
చామరోద్ధూతమారుతచలితచికుర, పల్లవునిఁ గృష్ణు వల్లవీపల్లవునిని. 604

వ. మఱియు హాటకనిష్కంబు లల్లులందు వెలుంగొందఁ గంచుకంబులు శిరోవేష్ట
నంబులుఁ గనకకుండలంబులు ధరించి సంచరించుకంచుకులును సమానవ
యోరూపగుణవిలాసవిభ్రమకలిత లయిన విలాసినీసహస్రంబులును గొలువం
గొలు వున్న యప్పద్మలోచనుం గాంచన సింహాసనాసీనుం గాంచె నప్పుండరీకా
క్షుండును నారదుం జూచి ప్రత్యుత్థానంబు సేసి యప్పుడు. 605

క. మునివరుపాదాంబుజములు, దనచారుకిరీటమణివితానము సోఁకఁ
వినమితుఁ డై నిజసింహా, సనమునఁ గూర్చుండఁ బెట్టి సద్వినయమునన్. 606

క. తనపాదకమలతీర్థం, బున లోకములం బవిత్రముగఁ జేయుపురా
తనమౌని లోకగురుఁ డ, మ్మునిపదతీర్థంబు మస్తమున ధరియించెన్. 607

వ. ఇట్లు బ్రహ్మణ్యదేవుండును నరసఖుండును నైననారాయణుం డశేషతీర్థోప
మానం బయినమునీంద్రపాదతీర్థంబు ధరియించినవాఁ డయి సుధాసారంబులైన
మితభాషణంబుల నారదున కిట్లనియె. 608

క. ఏపని పంచినఁ జేయుదుఁ, దాపసవర యనుడు నతఁడు దామోదర చి
ద్రూపక భవదవతార, వ్యాపారము దుష్టనిగ్రహార్థము గాదే. 609

తే. అఖిలలోకైకపతివి దయార్ద్రమతివి, విశ్వసంరక్షకుండవు శాశ్వతుఁడవు
వెలయ నేపనియైనఁ గావింతు ననుట, యార్తబంధుండ విది నీకు నద్భుతంబె.

తే. అబ్జసంభవహరదేవతార్చనీయ, భూరిసంసారసాగరోత్తారణంబు
నవ్యయానందమోక్షదాయకము నైన, నీపదధ్యాన మాత్మలో నిలువ నీవె.

వ. అని యభ్యర్థించి యద్దేవునివలనం బ్రసన్నత వడసి తన్మందిరంబు వెడలి మునివరుం డమ్మహాత్మునియోగమాయాప్రభావంబు దెలియం గోరి వేఱొకచంద్రబింబాననాగేహాంబునకుం జని యందు నెత్త మాడు చున్నపురుషోత్తము నుద్ధవయుతుం గని యద్భుతంబు నొందుచు నతనిచేత సత్కృతుం డై యచ్చోటు వాసి చని. 612

క. మునివరుండు కాంచె నొండొక, వనజాయతనేత్రనిజనివాసంబున నం
దనయుతు జిష్ణు సహిష్ణుఁ, వినుతగుణాలంకరిష్ణు విష్ణుం గృష్ణున్. 613

క. నారదుఁ డట చని కనె నొక, వారిజముఖిఁయింట నున్నవాని మురారిఁ
హరిఁ దానవకులసం, హరిఁ గమలారునోవిహరిఁ శౌరిన్. 614

వ. ఇట్లు కనుంగొనుచుం జనుచుండ నొక్క యెడనమ్మునీంద్రునకు ముకుందుండు ప్రత్యక్షానంబుచేసి మునీంద్రా సంపూర్ణకాము లయినమిమ్ము నపూర్ణకాముల మైన మే మేమిటఁ బరితృప్తి నొందఁ జేయం గలవారము భవదీయదర్శనంబున నిఖిలశోభనంబుల నందెద మని ప్రియపూర్వకంబుగాఁ బలికిన నానందనందనుమాటలకు నానందకందళితహృదయారవిందుండును మందస్మితసుందరవదనారవిందుండును నగుచు నారదుండు వెండియు జని చని. 615

క. అనఘాత్ముఁడు గనుఁగొనె నొక, వనితామణికుందిరమున వనకేళీసం
జనితానందుని ననిమిష, వినమితచరణారుణారవిందు ముకుందున్. 616

క. పరమేష్ఠిసుతుఁడు గనె నొక, తరుణీభవనంబునందుఁ దనుఁ దాన మనోం
బురుహామునఁ దలఁచు చుఁడెడి, నరకాసురదమనశూరు నందకుమారున్. 617

వ. మఱియును జని చని. 618

సీ. ఒకచోట నుచితసంధ్యోపాసనాసక్తు నొకచోటఁ బౌరాణికోక్తికలితు
నొకచోటఁ బంచయజ్ఞోచితకర్మని నొకచోట నమృతోపయోగలోలు
నొకచోట మజ్జనోద్యోగానుషక్తుని నొకచోట దివ్యభూషోజ్జ్వలాంగు
నొకచోట ధేనుదానోత్కలితాత్మని నొకచోట నిజసుతప్రకరయుక్తు

తే. నొక్కచోటను సంగీతయుక్తచిత్తు, నొక్కచోటను జలకేళీయుతవిహారు
నొక్కచోటను సన్మంచకోపయుక్తు, నొక్కచోటను బలభద్రయుక్తచరితు. 619

వ. మఱియును. 620

సీ. సకలార్థసంవేది యొకయింటిలోపలఁ జెలితోడ ముచ్చటల్ సెప్పు చుండు
విపులయశోనిధి వేఱొకయింటిలో సరసిజాననఁ గూడి సరస మూఁదుఁ
బుండరీకదళాక్షుఁ డొండొకయింటిలోఁ దరుణికి హారవల్లరులు గ్రుచ్చుఁ
గరుణాపయోనిధి మఱియొకయింటిలోఁ జెలిఁగూడి విడియము సేయుచుండు

ఆ. వికచకమలనయనుఁ డొకయింటిలో నవ్వుఁ
బ్రవిమలాత్ముఁ డొకటఁ బాడుచుండు
యోగిజనవిధేయుఁ డొకయింట సుఖగోష్ఠి
సలుపు ననఘుఁ డొకటఁ జెలఁగుచుండు. 621

వ. ఇట్లు సూచుచుం జని చని. 622

క. చతురాననానందనుఁ డం,చితమతిఁ జని కాంచె నొక్కచెలిగేహమునఁ
గ్రతుకర్తాచరణుని నా,శ్రితభయహరణుఁ సురేంద్ర సేవితచరణున్. 623

క. వృత్రారినుతునిఁ బరమప,విత్రుని నారదుఁడు గాంచె వేఱొకయింటం
బుత్రకపౌత్రకదుహితృక,క్షత్రసమేతుని ననంతు లక్షణనంతున్. 624

క. సుందర మగునొకసుందరి, మందిరమునఁ బద్మభవకుమారుఁడు గాంచెఁ
నందితనందుఁ సుజనా, నందుఁ గోవిందు నతసనందు ముకుందున్. 625

క. జలజభవసుతుఁడు గనె నొక, నలినాక్షనివాసమందు నతభద్రేభుఁ
జలదాభుఁ గతలోభు, న్నలకాళిజితద్విరేఫు నంబుజనాభున్. 626

మ. ఒకయింటం గజవాజిరోహకుఁడు నై యొక్కింట భుంజానుఁ డై
సకలాత్ముండు పరుండు షోడశసహస్రస్త్రీనివాసంబులం
నొకబోటింటను దప్ప కుండ నిజమూయోత్సాహుఁ డై యుండ న
య్యకలంకుఁ వరదుఁ మహాపురుషు బ్రహ్మణ్యుఁ నతాబ్జాసనున్. 627

క. అస్తోకచరితు నమితస, మస్తసుధాహారు వేదమస్తకతలవి
న్యస్తపదాంబుజయుగళు న, పాస్తశ్రితనిఖిలపాపుఁ బరము ననంతున్. 628

ఆ. పరమభాగవతుఁడు పరమేష్ఠితనయుండు, మనుజలీలఁ జెంది మహితసౌఖ్య
చిత్తుఁ డైనయాహృషీకేశుయోగమా,యాప్రభావమునకు నాత్మ నలరి. 629

క. మాయురె హరిహరి వరద య,మేయగుణా యనుచు నాత్మ మెచ్చి మునీంద్రుం
డాయదునాయకు సుజనవి,ధేయుని నిట్లనియె దేవత్రిజగములందున్. 630

క. నీమాయఁ జెలియువారలె, తామరసాసనసురేంద్ర తాపసులైనన్
ధీమంతులు నీభక్తిసు, ధామాధుర్యమునఁ బొదలుధన్యులు దక్కన్. 631

క. అని హర్షించుచు నిఁక నేఁ, బనివినియెద నిఖిలలోకపావనమును స
జ్జనహితము నైననీకిఁ, ర్తన మఖిలజగంబులందుఁ దగ నెటిఁగింతున్. 632

క. అని తద్వచనసుధాసే,చనమున ముదితాత్ముఁ డగుచు సంయమి చిత్తం
బునఁ దన్మూర్తిం దగ నిడు,కొని చనియెను హరినుతైకకోవిదుఁ డగుచున్. 633

క. ఈపగిది లోకహితమతి, నాపరమేశ్వరుఁడు మానవాకృతిఁ ద్రిజగ
ద్దీపితచారిత్రుఁడు బహు, రూపములం బొందె సుందరుల నరనాథా. 634

చ. అని హరి యిట్లు షోడశసహస్రవధూమణులం బ్రియంబునఁ
మనసీజకేళిఁ దేల్చినయమానుషలీల సమగ్రభక్తితో

వినిఁ బఱించనం గలుగు విష్ణుపదాంబుజభక్తియుక్త మహా
ధనపశుపుత్రమిత్రవనితాముఖసౌఖ్యములుక్త నరేశ్వరా. 635

వ. అని చెప్పి యప్పారాశర్యనందనుం డభిమన్యునందనున కిట్లనిరొ నాని శావసానంబునఁ బద్మబాంధవాగమనంబును గమలినీలోకంబునకు మును కలుగ నెఱింగించు చందంబునం గలహంససారసరథాంగముఖజలవిహంగంబులరవం బులు నెలంగ నరుణోదయంబున మంగళపాఠకసంగీతమృదుమధురగాననినదంబును లలితమృదంగవీణావేణునినాదంబును వీనుల మేలుకని తనచిత్తంబు నఁ జిదానందమయుం బరమాత్ము నవ్యయు నవికారు నద్వితీయు నజితు ననంతు నచ్యుతు నమేయు నాద్యు నాద్యంతవిహీనుఁ బరమబ్రహ్మంబు నైనతన్నుం దా నొక్కింత చింతించి యనంతరంబ విరోధిరాజన్యనయనకల్హారంబులు ముకు ళింప భక్తజననయనకమలంబులు వికసింప నిరస్తనిఖిలదోషాంధకారుం డైన గోవిందుండు మొగిచినలోచనసరోజంబులు వికసింపం జేయుచుఁ దల్పంబు డిగ్గి చనుదెంచి యంత. 636

సీ. మలయజకర్పూరసహితవాసితహేమకలశోదకంబుల జలక మాడి
నవ్యలసన్మృదుదివ్యవస్త్రంబులు వల నొప్ప రింగులువాఱఁ గట్టి
మకరకుండలహారమంజీరకేయూరవలయాదిభూషణావలులు దాల్చి
ఘనసారకస్తూరికాహరిచందనమిళితపంకము మేన నలర నలఁది

తే. మహితసౌరభనవకుసుమములు దుఱిమి
పొసఁగ రూపైనశృంగారరస మనంగ
మూర్తిఁ గైకొన్నకరుణాసముద్ర మనఁగ
రమణ నొప్పుచు లలితదర్పణము చూచి. 637

తే. కడఁగి సారథి దెచ్చినకనకరథము, సత్యకసుతప్రియోద్ధవసహితుఁ డగుచు
నెక్కి నిజకాంతి దిక్కులఁ బిక్కటిల్లఁ, బూర్వగిరిఁ దోఁచుభానునిఁబోలివెలిఁగె.

సీ. అభినవనిజమూర్తి యంతఃపురాంగనానయనాబ్జములకు నానంద మొసఁగ
సలలితముఖచంద్రచంద్రికాతతి పౌరజనచకోరముల కుత్సవము సేయ
మహనీయకాంచనమణిమయభూషదీప్తులు దిక్కులఁ దేజరిల్ల
నల్లనల్లన వచ్చి యరదంబు వెస డిగ్గి హలకులిశాంకుశజలజకలశ

తే. లలితరేఖలు ధరణి నలంకరింప, నుద్ధవునికరతల మూని యొయ్య నడచి
మహితగతిదేవతాసభామధ్యమునను, రుచిరసింహాసనమునఁ గూర్చుండె నెలమి.

చ, అతివిభవంబునం దనరి యాత్మతనుద్యుతి తేజరిల్లఁగా
హితులు పురోహితుల్ వసుమతీశులు మిత్రులు బాంధవుల్
సుతులును మాగధుల్ కవులు సూతులు మంత్రులు భృత్యులుక్త శుభ
స్థితిఁ గొలువంగ నొప్పె నుడుసేవితుఁ డైనసుధాంశుఁడో యనన్. 640

క. కరుణార్ద్రదృష్టిఁ బ్రజలం, బరిరక్షించుచు వివేకభావకళాచా
తురి మెఱసి యిష్టగోష్ఠిం, బరమానందమున రాజ్యభారకుఁ డగుచున్. 641

వ. ఇవ్విధంబునం బ్రతిదివసంబును నుండునవసరంబున నొక్కనాఁ డపూర్వదర్శ
నుం డైనభూసురుం డొక్కరుండు సనుదెంచి సభామధ్యంబునం గొలు వున్న
ముకుందునిం బొడగని దండప్రణామం బాచరించి వినయంబునఁ గరంబులు
మొగిచి యి ట్లనియె. 642

క. కంజవిలోచన దానవ, భంజన యోగీంద్రవిమలభావలసద్భా
వాంజన దీప్తినిదర్శన, రంజితశుభమూర్తి కృష్ణ రాజీవాక్షా. 643

తే. అవధరింపు జరాసంధుఁ డతులబలుఁడు, దనకు మ్రొక్కనిధారుణీధవుల నెల్ల
వెదకి తెప్పించి యిరువది బేల నాఁకఁ, బెట్టినాఁడు గిరివ్రజపట్టణమున. 644

తే. వారు పుత్తేరవచ్చినవాఁడ నేను, నరవరోత్తమ నృపులవిన్నపము గాఁగ
విన్నవించెద నామాట వినిన మీఁద, ననఘ నీదయ వారిభాగ్యంబుకొలఁది. 646

వ. అని ధరాధిపులవిన్నపంబుగా ని ట్లనియె.

ఉ. వారిజనాభ భక్తజనవత్సల దుష్టమదాసురేంద్రసం
హార సరోరుహాసనపురారిముఖామరవంద్యపాదపం
కేరుహ సర్వలోకపరికీర్తితదివ్యమహాప్రభావ సం
సారవిదూర నందతనుజాత రమాహృదయేశ మాధవా. 647

ఆ. ఆర్తజనుల మమ్ము నరసి రక్షింపు మ, హాత్మ భక్తజనభయాపహారణ
నిన్ను మది నుతించి నీకు మ్రొక్కెదము నీ,చరణయుగము మాకు శరణ మనఘ. 648

క. బలియుర దండింపఁగ దు,ర్బలులను రక్షింప జగతిపై నిజలీలా
కలితుఁడ వై యుగయుగమున, నలవడ నుదయింతు కాదె యభవ యనంతా. 649

క. నీమదిఁ దోఁపనియర్థం, బీమేదినియందుఁ గలదె యీశ్వర భక్త
స్తోమసురభూజ త్రిజగ, త్క్షేమంకర దీనరక్షసేయు మురారీ. 650

క. నీపంపు సేయ కుండఁగ, నాపద్మభవాదిసురులకైనను వశమే
శ్రీపతిశరణాగతులం, జేపట్టి నిరోధ ముడుగఁ జేయుము కృష్ణా 651

క. అభవుఁడ వయ్యీను జగతిం, బ్రభవించుట లీల గాక భవ మందుటయే
ప్రభువులకుం బ్రభుఁడవు మము, సభయాత్ముల నరసి కావఁ జను నార్తిహరా.

క. కదనమున నీభుజావలి, కెదిరింపఁగ లేక పాఱఁడే విక్రమసం
పద నెడఁగ జరాసంధుఁడు, పదునెనిమిదిమార్లు ధరణిపాలురు నవ్వన్. 653

వ. ఇట్లు తనపడినబన్నములం దలంపక సింహంబు సమదదంతావళంబుల నరికట్టి
కావరించుచందంబున మమ్ముం జెఱపట్టి బాధించు చున్నయప్పాపాత్ముని మర్దించి
కారాగృహబద్ధుల మగుమానిర్బంధంబులు వాపి సుతదారమిత్రవర్గంబులం
గూర్చి యసన్యశరణ్యుల మైనమమ్ము రక్షింపు మని విన్నవించి రని బ్రాహ్మణుండు

విన్నపంబు సేయుసమయంబున. 654

నారదుండు శ్రీకృష్ణునితో ధర్మజురాజసూయము నెఱవేర్పు మని చెప్పుట

సీ. శారదచంద్రికాసారంగరుచితోడ జడముడికెంపు చేఁ జఱచి నవ్య
శరదంబుదావృతసౌదామనీలతాశోభఁ గాంచనకటినూత్ర మురర
లలితపూర్ణేందుమండలకలంకముగతి మృదుమృగాజినరుచి మించుఁ జూపఁ
గల్పశాఖాగ్రసంగతపుష్పగుచ్ఛంబులీలఁ గేలను నక్షమాల యమర

తే. భూరిపుణ్యనదీతోయపూరణమునఁ, దగుకమండలు వొక్కహస్తమునఁ దనర
వెల్లజన్నిద మఱుత శోభిల్ల వచ్చె, నారదుండు వివేకవిశారదుండు. 655

క. చనుదెంచె నట్లు ముని నిజ, తనుకాంతుల నఖలదిగ్వితానము వెలుఁగన్
వనజాప్తుఁ బోలి యయ్యదు, జనములుఁ గృష్ణుండు లేచి సంప్రీతిమెయిన్. 656

క. వినయమున మ్రొక్కి కనకా, సనమునఁ గూర్చుండఁ బెట్టి సముచితవిధా
ర్చనములఁ దనిపి మురాంతకుఁ, డనియెఁ వినయంబు దోఁప నమ్మునితోడన్.

తే ఇప్పు డెందుండి వచ్చితి విందులకును, నఖలలోకైకసంచారి వగుటఁజేసి
నీయెఱుంగనియర్థంబు నిఖలమందు, నరయ లేదంద్రు మి మ్మొకఁ డడుగవలయు.

తే. పాండునందను లిప్పు డేపగిది నెచట
నున్న వారలొ యెఱిఁగింపు మన్న మౌని
కరసరోజాతములు మోడ్చి కడఁకతోడఁ
బలికెఁ గమలాక్షుఁ జూచి సద్భక్తి మెఱసి. 659

వ. దేవా విశ్వనిర్మాణకర్త వై మాయి వై సకలకార్యోత్పాదనాదిశక్తియుక్తుం
డ వై పావకుండు దారువులందు నంతర్హిత ప్రకాశుం డై యున్న చందంబున
వర్తించు చున్ననీదుదురత్యయం బయినమాయాశతంబులఁ. బెక్కుమాఱులు
పొడగంటి నదియు నాకు నద్భుతంబుగా దదియునుం గాక నీ సంకల్పంబున జగం
బుద్భవం బై భవత్పరతంత్రంబు నగు నట్టినీ కిష్టం బైనవస్తువు సాధుతరంబుగాఁ
దెలియ నెవ్వండు సమర్థుం డేపదార్థంబు ప్రమాణమూలంబునం దోఁచునదియు
ను లోకవిచక్షణుండ వై ననీదురూపంబు మతీయును ముక్తిమార్గంబు నెఱుంగక
సంసారపరవశు లై నజీవులమాయాంధకారంబు నివర్తింపఁ జేయ సమర్థం బగు
నీదివ్యలీలావతారంబులం గలుగుకీర్తి యనుప్రదీపంబుఁ బ్రజ్వలింపంజేసి కృపసే
యు దట్టినీకు నమస్కరించెద నదిగావున నీప్రపంచంబున నీ యెఱుంగనియర్థం
బును గలదే యని కృష్ణునకు నారదుం డి ట్లనియె. 660

సీ. అయిన ను వినిపింతు నవధరింపుము దేవ పాండుతనూజుండు పారమేష్ట్య
కామానుమోది యై కావింప నున్నాఁడు రాజసూయమహాధ్వరంబు నిష్ట
శవణింప లోకవిడంబనార్థము గాఁ పరికింపఁ దన కాత్మబాంధవుఁడవు
భక్తవత్సలుఁడవు పరమపూరుషుఁడవు యజ్ఞరక్షకుఁడవు యజ్ఞభోక్త

తే. వగుభవత్సేవ చాలదే సుగతి వడయ, నైన నీమేనబావ ధర్మాత్మజుండు
అతనియజ్ఞంబు రక్షింప నంబుజాక్షు, వలయు విచ్చేయు మచటికి వలను మెఱసి.

క. నీపేరు వినిన నొడివినఁ, బాపంబులు దూలి పోవు పద్మాక్షు జగ
ద్దీపక నీదర్శనమున, నే పారవెభక్తజనుల కిహపరసుఖముల్. 662

మ. భవదీయోజ్జ్వలకీర్తిదిగ్వితతులఁ భాసిల్లు యుష్మత్పదో
ద్భవనైర్మల్యజలంబు లుత్కలికఁ బాతాళంబునం బాఱుభో
గవతీనామమునం దనర్చి ధరణిం గంగానదీరూప మై
దివి మందాకిని యై జగత్త్రయమునం దీపించుఁ గాదే హరీ. 663

క. ఆమఖవేళ సమస్తథ, రామండలి గల్గుమేటిరాజులు మౌని
స్తోమంబును భవదీయము, హామహిమముఁ జూచి సత్కృతార్థతఁ బొందన్. 664

క. కల రని చెప్పిన నమ్ముని, పలుకులకు ముదంబు నొంది పంకజనాభుం
డెలనవ్వు మొగమునకుఁ జెలు, వొలయఁగ బాటించి యుద్ధవున కిట్లనిరొన్.

శ్రీకృష్ణుం డుద్ధవునియాలోచనచొప్పున ధర్మరాజుపాలికిఁ బోవుట.

క. ఉద్ధవ మహితవివేకస, మిద్ధవచోవిభవ కార్య మేగతి నడచున్
వృద్ధవరానుమతంబుగ, బోధ్ధవ్యము గాఁగఁ జెప్పు పురుషనిధానా. 666

తే. అనఘచారిత్ర నీవు మాయత్మీయుగము, వంటివాఁడపు మనకు నవశ్యమగుచుఁ
జేయఁ దగినట్టికార్యంబుఁ జెప్పు నీవు, ఏమి పంచినఁ గావింతు నిద్ధచరిత. 667

వ. అని సర్వజ్ఞుం డైనహరి యజ్ఞుండపోలెఁ దన్ను నడిగినఁ బురుషోత్తమునిభాషణం
బులకు మనంబున సంతసిల్లి యతనిపాదాంబుజంబులు దనమనంబున నిడికొని
వృద్ధానుమతంబుగా నాయెఱిఁగినతెఱంగు విన్నవించెద నవధరింపుము దేవా
దేవముని చెప్పినట్లు భవదీయభక్తుం డైనయుధిష్ఠిరుయాగపాలనంబు సేయం
గైకొనుట కార్యం బదియునుం గాక నిఖలదిగ్విజయమూలం బగురాజసూయ
కృత్యంబునందు జరాసంధమర్దనంబును నతనిచేత బద్ధులైనరాజులం గారా
గృహావిముక్తులం గావించుటయుం జేకూరు నదియునుం గాక నాగాయుతసత్త్వం
డును శతాక్షౌహిణీబలాన్వితుండును నగుమాగధుని వధియింప మనప్రభంజన
నందనుండుగాని యొండొరులు సమర్థులు గా రట్లగుట నతండు భూసురు లేమి
గోరిన నయ్యర్థంబు వృథ సేయక యిచ్చుం గావునఁ గపటవిప్రవేషంబునం జని
యాజరాసంధుని నాహవభిక్ష వేఁడి భవత్సన్నిధానంబున నప్పవమానతన
యుం డతని వధియించునట్టికార్యంబు నేఁత బహులార్థసాధనం బగు నని పలికిన
విని నారదుండును యాదవనజంబులును సభ్యులునుం బొగడి రంత. 663

సీ. తరలవిచిత్రకస్థగితప్రభావలిఁ దనరారుగరుడకేతనము వెలుఁగఁ
గాంచనచక్రసంఘటితఘుంటాఘణఘణనినాదముల దిక్కరులు బెదర
సలలితమేఘపుష్పకవలాహకశైబ్యసుగ్రీవతురగవిస్ఫురణ దనర

బాలసూర్యప్రభాభాసమానద్యుతి దిగ్వితానంబెల్ల దీటుకొనఁగఁ
తే. బ్రకటరుచి నొప్పు తేరు దారుకుఁడు దేర
నెక్కి వెడలెడుసపుడు పెం పెనయఁ జెలఁగె
శంఖకాహళపటహనిస్సాణడిండి
మాదిరవములు భరితదిగంతములుగ. 669

క. మనుజేశ్వరునకుఁ దాలాం, కునకును గురువృద్ధజనులకును జెప్పి ప్రియం
బున ననుపఁ గాంచనస్యం, దనసామజవాజిభటకదంబము గొలువన్. 670

తే. వందిమాగధసూతకై వారరవము, వసుమతీసురకోటిదీవనలమ్రోఁత
లనుగమింపంగ సతులు సౌధాగ్రశిఖర, సీమలందుండి ముత్యాల సేస లొలుక.

క. లీలం జని కృష్ణుఁడు వా, హ్యాళిక నవకుసుమఫలభరానతశాఖా
లోలఘనసారసాలర, సాలవనస్థలములందుఁ జతురత విడిసెన్. 672

వ. అట్టియెడ సరోజనాభశుద్ధాంతంబున. 673

సీ. వికచమురందనవీనసౌరభరసన్మందారకుసుమదామములు దుఱిమి
చారుసుగంధకస్తూరికాఘనసారమిళితచందనపంక మెలమి నలఁది
కనకకుండలరణత్కంకణనూపురముద్రికాభూషణములు ధరించి
యంచితముక్తాఫలాంచలమృదులదివ్యాంబరములు సెలువారఁ గట్టి

తే. యర్ధచంద్రుని నెకసక్కె మాడునట్టి, యలికఫలకలఁ దిలకము లలరఁ దీర్చి
పెంపుదీపింప నుడురాజబింబముఖులు, నవచతుర్విధశృంగార మవధరించి. 674

తే. జలజలోచనుకడకు నుత్కలికతోడఁ దనరుశిబికల నెక్కి నందనులఁ దామఁ
గనఁగ నేతేరఁ బ్రతిహారజనులు వేత్ర, కలితు లై పొరులను నెడగలుగజడియ.

క. అసమాస్త్రుఁడు పులు గడిగిన, కుసుమాస్త్రముల కహసించుకోమలతనువుల్
మిసమిస మెఱివఁగ వేశ్యా, విసరము దాసీజనంబు విభవ మెలర్పన్. 676

ఆ. హారుల వేసడములఁ గరులను నెక్కి తో, నరుగుదేర బహువిధాయుధములు
దాల్చి శుభటకోటి దగిలి రా నంతగపు, రాంగనలు సితాంబుజాతముకడకు. 677

వ. వచ్చి రంత. 678

క. నారదుని మాధవుఁడు స, త్కారంబున వీడుకొలుప సతఁడును హృదయాం
భోరుహమునఁ గృష్ణునకును, వారక మ్రొక్కుచును వెస దివంబున కరిగెన్.

క. నరవరులదూతయును మర, హరుచే నభయప్రదాన మంది ధరిత్రీ
వరులకడ కేఁగి పద్మో, దరువచనము నెప్పి సమ్మదంబునఁ దేల్చెన్. 680

వ. అంతఁ గృష్ణుండు నిజకాంతాతనయబంధుసుహృజ్జనసమేతుం డై కదలి చ
ను నెడ. 681

చ. కటపటరత్నకంబళనికాయకుటీరము లుల్లసిల్ల ను
త్కటపటుచామరధ్వజపతాకకిరీటసితాతపత్రవి

స్ఫుటఘన హేతిదీధితి నభోమణిఁ గప్పఁగఁ దూర్యఘోషముల్
చటులతిమింగిలోర్మిరవసాగరఘోషము నాక్రమింపఁగన్. 682

క. కరిహారిరథసుభటసము, త్కరములు సేవింప మురనిదారుఁడు గడచెన్
సరిదుపవనదుర్గసరో, వరజనపదపురపులిందవనగోష్ఠములన్. 683

వ. ఇట్లు గడచి చనుచు నానర్తకసౌవీరమరుదేశంబులు దాఁటి యిందుమతిని దర్శించి దృషద్వతి నుత్తరించి సరస్వతీనది దాఁటి పాంచాలమత్స్యవిషయంబులు లోనుగాఁ గడచి యింద్రప్రస్థనగరంబు డాయం జని తత్పురోపకంఠవనంబున విడిసిన. 684

పాండవులు శ్రీకృష్ణు నెదుర్కొని తోడ్కొని పోవుట

క. హరిరాక యెఱిఁగి ధర్మజుఁ, డటి లేనిముదంబుతోడ ననుజులు బంధుల్
గురుజనసచివపురోహిత, పరిచారకకరిరథాశ్వభటయుతుఁ డగుచున్. 685

క. చిందములు మొరయ గాయక, బృందంబులనుతులు సెవుల బెరయఁగ భక్తి
డెందము దగులఁగఁ బరమా, నందంబున హరి నెదుర్కొనం జనుదెంచెన్. 686

వ. అట్లు చనుదెంచి ధర్మనందనుండు సమాగతుం డైనసరోజనాభునిం బెద్దతడవు గాఢాలింగనంబు చేసి రోమాంచకంచుకితశరీరుం డై యానందబాష్పధారా సిక్తకపోలుం డై నిర్భరానంద కందళిత హృదయముండై బాహ్యంబు మఱచి యుండె నప్పుడు హరిని వాయునందనవాసవతనూభవులు గౌఁగిటం జేర్చి సమ్మదంబు నొందిరి మాద్రేయులు దండప్రణామంబు లాచరించి రంతఁ బుండరీకాతుండు విప్రవృద్ధజనంబులకు నమస్కారంబులు చేసి వారలు గావించువివిధార్చనలం బరితుష్టుం డై కేకయసృంజయాదిభూవిభుల మన్నించి సూతమాగధాదుల కనేకపదార్థంబు లొసంగి చతురంగబలసమేతుం డై వివిధమణితోరణాదివిచిత్రాలంకృతంబు నతివైభవోపేతంబు నైనపురంబు ప్రవేశించి రాజమార్గంబునం జను చుండఁ బౌరకామిను లట్టిరొడ. 687

సీ. కొఱనెలపైఁ దోఁచునిరులునాఁ జెలువొంది
నొసలిపైఁ గురులు తుంపెసలు గునియ
హాటకమణిమయతాటంకరోచులు
గండభాగంబుల గంతులిడఁగ
స్ఫురితవిద్రుమనిభాధరబింబరుచితోడ
దరహాసచంద్రిక సరసమాడ.
నొండొంటితో రాయునుత్తుంగకుచకుంభ
ములు మొగంబులకును బుటము లెగయ

తే. బడుగునడుములు వడఁకంగ నడుగు లిడఁగ
రవళిమట్టెలు మణినూపురములు మొరయఁ

బొలుచుకచబంధములు భుజంబుల నటింపఁ
బయ్యెదలు వీడి యాడ సంభ్రమముతోడ. 688

వ. ఇట్లు కృష్ణసందర్శనకుతూహలపరస్పరాహూయమాన లై గురుపతి సుతబంధు జనంబులు వారింప సతిక్రమించి సమున్నతభర్మహర్మ్యశిఖరాగ్రంబు లెక్కి కృష్ణుం జూచి తమలో ని ట్లనిరి. 689

సీ. విశ్వగర్భుండునా వెలయువే ల్పిల యశోదానందులకుఁ బ్రియసూనుఁడయ్యె
బ్రహ్మాదిసురులకు భావింపఁగా రానిబ్రహ్మంబు గోపాలబాలుఁ డయ్యె
వేదశాస్త్రంబులు వెదకి కానఁగ లేనిగట్టివ్రేతలతోలఁ గట్టువడియె
దివిజుల కమృతంబు దవిలి యిచ్చినభక్తసులభుండు నవనీతచోరుఁ డయ్యె

తే. నెనయఁ గమలాసతికిఁ జిత్తమానివేల్పు, గొల్లయిల్లాండ్రయుల్లముల్ పల్లవింపఁ
జేసె నని కామినులు సౌధశిఖరములను, గూడి తమలోన ముచ్చటలాడి రధిప. 690

వ. మఱియును. 691

సీ. గోపాలబాలురఁ గూడి యాడెడినాఁడు వ్రేపల్లెలోపల నేపు రేఁగి
చల్ల లమ్మఁగఁ బోవుసతుల కొంగులు వట్టి మెఱుఁగుఁజెక్కిళ్ళను మీటిమీటి
కలికి యై ముద్దాడఁ గౌఁగిటఁ జేర్చినపూఁబోడికుచములు పుణికి పుణికి
పాయనియనురక్తి డాయఁ జీరినయింతియధరసుధారసం బాని యాని

తే. యురుసమాధిపరాష్టాంగయోగయుక్తు, లైనయోగీశ్వరులు గాన నట్టిజెట్టి
వల్లవీజననవకల్పవల్లి యయ్యె, ననుచుఁ బొగడిరి కృష్ణు నయ్యబ్జముఖులు. 692

మ. అని యిబ్భంగి సరోజలోచనలు సౌధాగ్రంబులందుండి య
వ్వనజాతాక్షునిదివ్యమూర్తి దరుభావం బందు గీలించి సం
జనితానందరసాబ్ధిమగ్న లగుచుఁ సంప్రీతిఁ దద్భవ్యకీ
ర్తన లై చల్లిరి నవ్యలాజములు మందారప్రసూనావలుల్. 693

వ. తదనంతరంబ శోభనపదార్థంబులు గొనివచ్చి ధరామరధరావరవణిక్పుంగవులు దామోదరునకు కానిక లిచ్చిరి పుణ్యాంగనాజనంబులు పసిండిపళ్ళెరంబులఁ గర్పూరనీరాజనంబులు నివాళింప నంతగపురంబు సొత్తెంచె నంతం గుంతిభోజనందనయుం గృష్ణునిం గని పర్యంకంబు డిగ్గి కౌఁగిలింప నాయదువల్లభుఁడు మేనత్తకుం బ్రణామం బాచరించెఁ బాంచాలియు ముకుందునకు నభివందనం బొనరించి కుంతిపంపున గోవిందుభామిను లగురుక్మిణి మొదలగువారికి గంధాక్షత కుసుమతాంబూలంబు లిడి లలితదుకూలమణిభూషణంబులం బూజించె యుధిష్ఠిరుండును గమలనయనునివధూజనుల నసుగతబంధుమిత్రపుత్రసచివపురోహితపరిచారకసముదయంబుల నుచితంబు లగుస్థలంబుల విడియింప నియమించి దినదినంబు నభినవంబు లగువివిధోపచారంబులు గావించు చుండె. 694

క. హరియు యుధిష్ఠిరసమ్మత, పరిచర్యల కాత్మ నలరి పార్థుఁడు దానున్

సరసవిహారక్రియలను, సురుచిరగతిఁ గొన్ని నెలలు సుఖ ముండె నృపా. 695
696

వ. అంత.

ధర్మరాజు శ్రీకృష్ణానుమతంబున భీమాదుల దిగ్విజయంబునకుఁ బంపుట

సి. ధరణీశ యొకనాఁడు ధర్మతనూజుండు ప్రవిమలనిజసభాభవనమందు
హితులుమంత్రులుపురోహితులును సుతులును మిత్రులు బంధువుల్ క్షత్రవరులుఁ
బరిచారకులు సూతపాఠకకవిబుధవరులును మునులును వరుసఁ గొలువఁ
జిరలీల నవరత్నసింహాసనస్థుఁ డై కొలు వుండి వినతుఁ డై నలిననాభు

తే. భువనరక్షణదక్షు నద్భుతచరిత్రు, యదుకులేశ్వరు మురదైత్యమదవిభేది
నాప్తు నయవేదిఁ జతురుపాయప్రవీణుఁ, జూచి యి ట్లని పలికె నస్తోకచరిత.

తే. అనఘచారిత్ర రాజసూయాధ్వరంబుఁ నెమ్మిఁ గావించువేడుక నెమ్మనమున
నెనయుచున్నది యది నిగ్వహింపనీవ, కాక నాకాత్మబంధువుల్‌గలరె యొరులు.

ఉ. ఎవ్వారు నీపదాంబుజము లెప్పుడుఁ గొల్తురు భక్తినిష్ఠ లై
యెవ్వారు నిన్నుఁ బ్రేమ నుతియింతురు భూరివివేకశాలు లై
యవ్విమలాత్ము లందుదు రదంచితశోభననిత్యసౌఖ్యముల్
నివ్వటిలంగఁ గృష్ణ నిను నేర్చి భజించిన రిత్త వోవునే. 699

వ. అనినఁ గృష్ణుండు ధర్మనందనునకిట్లనియె. 700

చ. నయగుణశాలి పాండునృపనందన నీతలఁ పొప్పు నీక్రతు
క్రియ మునిదేవతాపితృసుకృత్యము నై నిఖలోగ్రశాత్రవ
క్షయమును బాంధవప్రియము నంచితపుణ్యము నిత్యకీర్తియుఁ
జయము నొసంగు దీనిఁ గురుసత్తమ వేగ యుపక్రమింపవే. 701

క. మనుచరిత నీసహోదరు, లనుపమదివ్యాస్త్రవేదు లాహవభూమిం
జెనకినవైరినృపాలురఁ, దునుమఁగఁ జాలుదురు శౌర్యదుర్దమభంగిన్. 702

క. గెలువుము విమతనృపాలుర, వెలయుము బుధవినుత మైనవిశ్రుతకీర్తిన్
నిలువుము నిఖిలధరామం, డలిని భవచ్ఛాసనము దృఢంబుగఁ జెల్లన్. 703

క. నీపంచుకార్య మొరులం, జూపక యేఁ జేయ నిన్ను జుట్టనవ్రేలం
జూపఁగ వచ్చునె సకలధ, రాపతులకు నీకుఁ జేయరానిది గలదే. 704

వ. కావున. 705

క. విమలమతి నిట్టిమఖరా, జమునకుఁ దెప్పింప వలయు సంభారంబుల్
సమకూర్పుము నీయనుజుల, సమదగతిం బంపు నిఖిలశత్రుల గెల్వన్. 706

క. అనుమాటలు విని కుంతీ, తనయుఁడు మోదమునఁ బొంది తామరసాక్షున్
వినుతించి శౌర్యకలితుల, ననుజులదెసఁ జూచి పలికె హర్షముతోడన్. 707

క. సృంజయభూపాలకులును, గుంజరరథవాజిసుభటకోటులు నినుఁ గొ
ల్వం జను మని సహదేవుని, నంజక పొమ్మనియె దక్షిణాశ జయింపన్. 708

క. ప్రకటచతుర్విధసేనా, ప్రకరంబులు గొలువఁ బంచెఁ బడమటిదిశకున్
నకులున్ విదళితరిపుభూ, పకులున్ శౌర్యంబు మెఱసి పార్థివముఖ్యా. 709

క. దుర్జనభంజను శౌరో, పార్జితవిజయప్రకాండు నాహవనిపుణు
న్నర్జునమహితయశోనిధి, నర్జును నుత్తరపుదిశకు ననిచె నరేంద్రా. 710

ఆ. మహితశౌర్యనిధులు మత్స్యకేకయమద్ర, భూతలేంద్రబలసమేతముగను
దర్పమొప్పఁ బంచెఁ దూర్పుదిక్కు-నకు ను, ద్దామనిహతవైరిధాము భీము. 711

చ. పనిచినవార లేఁగి ఘనబాహుపరాక్రమవిక్రమంబుల
న్నను పమశౌర్యులై నచతురంతమహీశుల నోర్చి కప్పముల్
కనకవినూత్నరత్నతురగప్రముఖాఖిలవస్తుజాతముల్
గొని చనుదెంచి ధర్మజునకుం బ్రణమిల్లి యుదాత్తచిత్తులై. 712

చ. తమతమపోయివచ్చినవిధంబుల భూపతులఁ జయించుటల్
క్రమమునఁ జెప్ప నందుల జరాతనయుం డరివెట్టఁ డయ్యె నం
చమరవరేణ్యనందనుఁ డహంకృతి దక్కఁగ విన్నవించినఁ
యమసుతుఁ డూర కుండె వికలాత్మకుఁ డై విని యంతఁ గృష్ణుఁడున్. 713

తే. ధర్మనందనుఁ జూచి యుత్కలికతోడఁ
బలికె మాగధుఁ బోరఁ జంపఁగ నుపాయ
మొకటి గల దది సెప్పెద నుద్ధవుండు
నాకుఁ జెప్పినచందంబు నయచరిత్ర. 714

చ. వినుమగధేశ్వరుం డెపుడు విప్రజనావళియందు భక్తియున్
వినయముఁ గల్గి యొద్దికయును వేఁడినచో వృథ సేయ కిచ్చుఁ గా
వున విజయుండునుం బవనపుత్రుఁడు నేనును బ్రాహ్మణాకృతిం
జని రణభిక్ష వేఁడిన వశంవదుఁ డై యతఁ డిచ్చుఁ గోరికల్. 715

వ. అట్టియెడ. 716

శ్రీకృష్ణభీమార్జునులు జరాసంధుని వధింపఁ బోవుట

తే. తవిలి యప్పుడు మల్లయుద్ధమున వానిఁ, బిలుకుమార్పింప వచ్చును భీముచేత
ననిన ధర్మజుఁ డిది లెస్స యనిన విప్ర, వేషములు దాల్చి యరిగిరి విశదయశులు.

వ. అట్లు కృష్ణభీమార్జునులు బ్రాహ్మణవేషంబులు దాల్చి త్రేతాగ్నులుంబోలెఁ దమ శరీరతేజోవిశేషంబులు వెలుంగ నతిత్వరితగతిం జని గిరివ్రజంబు సొచ్చి యందు నతిథిపూజలు శ్రద్ధాగరిష్ఠచిత్తుండై కావించు చున్న జరాసంధునిం గనుంగొని యిట్లనిరి. 718

ఉ. ధరణిశ యతిథిపూజా, పరుఁడవు నీ వనుచు దిశలఁ బలుకఁగ విని మే
మరుదెంచితిమి మదీప్సిత, మఱి నేమక యిమ్ము సుప్రతాచారనిధీ. 719

క. అతిథిజనంబుల భక్తిన్, సతతముఁ బూజించి యుచితసత్కారములు

న్నతి నడపుసజ్జనులు శా, శ్వతకీర్తులు ధరణిఁ బడయఁ జాలుదు రనఘా. 720

క. పరికింపఁగ దేహాం బ,స్థిర మని నిజబుద్ధిఁ దలఁచి చిరతరకీర్తి
స్ఫురణం బ్రస్తుతి కెక్కని, పురుషుఁడు జీవన్మృతుండు భూరివివేకా. 721

క. ధారుణిలోన వదాన్యుల, కీ రానిపదార్థ మొక్కటేనిం గలదే
కోరినఁ దనమేయొమ్ములు, ధీరుం డై యిచ్చె నని దధీచిని వినమే. 722

క. అడిగిన వృథ సేయక తన, యొడ లాఁకలిగొన్నయెఱుకు కోగిరముగ నే
ర్పడ నిచ్చి కీర్తిఁ గనె నని, పుడమిఁ మును వినమె యలకపోతము ననఘా. 723

క. ఆయింద్రాగ్నులు శ్యేనక, వాయసరూపములఁ దన్ను వలఁతిగ వేడఁ
ధీయుతుఁ డై మును శిబి తన, కాయము గో సిచ్చె నన జగంబుల వినమే. 724

ఆ. ధీరమతులు రంతిదేవహరిశ్చంద్ర, బలుల నుంఛవృత్తి బ్రాహ్మణునిని
మున్ను సెప్ప వినమె సన్నుతచరితులు, సన్న నైన నేఁడు నున్నవారు. 725

వ. అనిన విని జరాసంధుండు వారలరూపంబులును మేఘగంభీరభాషణంబులును గు
ణకిణాంకంబులును మహాప్రభావంబులును జూచి తనమనంబున వీరలు బ్రాహ్మణ
వేషధారులైన రాజేంద్రులు గా నోపుదు రని తలంచి యిమ్మహాత్ములు గోరిన
పదార్థంబ కాదు ప్రాణంబులేనియు నిత్తు నదియునుం గాక తొల్లి బలీంద్రుండు
విప్రవ్యాజంబున నడిగినవిష్ణుదేవునకు నాత్మపదభ్రష్టత్వం బెఱింగియు విచారింపక
జగత్త్రయంబు నిచ్చి కీర్తిపరుం డయ్యె ఈ త్రబంధుం డనువాఁడు బ్రాహ్మణార్థంబు
నిజప్రాణపరిత్యాగంబు సేసి నిర్మలం బగుయశంబు వడసె నది గావున ననిత్యం
బైనకాయంబు విచారణీయంబు గాదు కీర్తి వడయుట లెస్స యని తలంచి
యుదారుం డై కృష్ణార్జునభీములం గని యిట్లనియె. 726

క. భూరిగుణులార మీమది, కోరిక యెఱిఁగింపుఁ డేమికోరినఁ గాదన
ధీరత నొసఁగుటయే కా, దారయ నాశిరము ద్రుంచి యైనను నిత్తున్.. 727

ఉ. నావుడుఁ గృష్ణుఁ డమ్మగధనాథున కిట్లను భూవరేణ్య నీ
భావము సూనృతవ్రతశుభస్థితిఁ జెందుఁ బొలుంగ వచ్చె మా
కీవలె నాజిభిక్ష యితఁ డింద్రతనూభవుఁ డే నుపేంద్రుఁడం
బావని యీతఁ డిం దొకనిఁ బైకొని యొక్కటి పోరఁగాఁ దగున్. 728

చ. అన విని వాఁడు నవ్వి యహహా విన వింతలు పుట్టె మున్ను న
న్ననిమొన నోర్వఁ జాలక భయంబునఁ బాతితి పెక్కుమార్లు వం
చన మథురాపురిఁ విడిచి సాగరమధ్యమునందు డాఁగవే
వనరుహనాభు నీబిరుదు వాఁడితనంబును నాకు వింతయే. 729

క. ఇ న్నేల సెప్ప మాయలఁ, బన్నినఁ బో విడువ గోపబాలక బలసం
పన్నుని మాగధభూవరు, న న్నెఱుఁగవె తొల్లి నందనందన పోరన్. 730

ఉ కాన రణోర్వి న న్నెదురఁ గట్టకు గాన తలంగు గోత్రభి

తొనుడు భూరిబాహుబలదుర్దముఁ డయ్యును బిన్న యాగురు
తొనుడు మామకప్రకటదోర్బలశక్తికిఁ జూడఁ దుల్యుఁడొ
వీని నెదుర్తు నంచుఁ జెయివీచె జరాసుతుఁ డుగ్రమూర్తి యై. 731

క. కరువలిసుతునకు నొకభీ, కరగద నిప్పించి యొక్కగదఁ దనకేల్
ధరియించి నలువురును గ్ర, చ్చుఱఁ బురివెలి కేఁగి యచట సమతలభూమిన్. 732

శ్రీకృష్ణసహాయుం డగుభీముండు జరాసంధునితో యుద్ధము సేయుట

సీ. పర్వతద్వంద్వంబు పాథోధియుగళంబు మృగపతిద్వితయంబు వృషభయుగము
పావకద్వయము దంతావళయుగళంబు దలపడువీఁక నుద్దండలీలఁ
గదిసి యన్యోన్యభీకరగదాహతుల నుగ్రంబుగ విస్ఫులింగములు సెదరఁ
గెరలుచు సవ్యదక్షిణమండలభ్రమణములను సింహచంక్రమణములను

తే. గదిసి పాయుచుఁ బాసి డగ్గఱచు మింటి
కెగసి క్రుంగుచుఁ గ్రుంగి వే యెగసి భూమి
పగుల నార్చి ఘటచ్ఛటోద్భటమహోగ్ర
ఘనగదాఘట్టనధ్వని గగన మగల. 733

వ. పోరునంత. 734

ము. గద సారించి జరాతనూభవుఁడు హుంకారప్రఘోషంబులం
జద లల్లాడఁగ బొదఘట్టనములఁ సర్వాంసభాగమున్
గదలఁ వాయుజు ప్రేసె ప్రేయ నతఁ డుగ్రక్రోధదీప్తాస్యుఁ డై
యది తప్పించి విరోధిమస్తకము ప్రేయఁ వాఁడు వోఁ దట్టుచున్. 735

చ. మడవక భీరుసేనుఁడును మాగధరాజుఁ గడంగి బెబ్బులుల్
విడివడులీల నొండొరులవీపులుఁ మూఁపులునుం బ్రకోష్ఠముల్
నడితల లూరుజానుజఘనప్రకరంబులు బిట్టు వ్రయ్యఁగాఁ
బిడుగులఁ బోలుపెన్గదల బెట్టుగ వ్రేయుచుఁ బాయుచుఁ వెసన్. 736

లయవిభాతి.

చెడ గడరుపెన్గదలు పొడిపొడిగఁ దాఁకఁ బెను
పిడుగు లవనిం దొరఁగ నుడుగణము రాల
మిడుఁగుఱులు పొరిఁ జదల నడర హరిదంతములు
వడఁక జడధుల్ గలఁగఁ భుడమి చలియింపఁ
వెడచఱువ మొత్తియును దడఁబడఁగ నొత్తియును
నెడమగుడు లాఁచి తిరుగుడు వడఁగ ప్రేయఁ
వడవడవడంకుచును సుడివడక డాసి చల
ముడుగ కపు డొండొరులు వడి చెడక పోరన్. 737

వ. ఇవ్విధంబునం బోరు చుండ నొండొరులగదాదండంబులు దుమురు లైన

చెండు వడక సమదది గ్వోదండశుండాదండమండిత ప్రచండంబు లగుబాహుదం
డంబు లప్పళించి ముష్టియుద్ధంబునకు డగ్గఱి. 738

లయగ్రాహి.

కాల వెస డాఁచియును గీ లెడలఁ ద్రోచియును
దాలుములు దూలఁ బెడకేల వడి ద్రేయఁ
ఫాలములుఁ గటీములుఁ దాలువులు వటీములు
వ్రీల నెముకల్ మెదడు నేలఁ దుమ్మురై వే
రాల విపులకీతవిలోల మగునెత్తురులు
జాలుగొని యోలిఁ బెనుఁగాలువలుగం జే
తాలమదభూతములు ఖేలనలఁ జేతులను
దాళములు తట్టుచు సలీలగతి నాడన్. 739

ఉ. ప్రక్కలుఁ జెక్కులుఁ మెడలుఁ బాణితలంబులచేఁ బగుల్చుచుఁ
ముక్కులు నక్కులుం జెవులు ముష్టిహతిఁ నలియంగ గ్రుద్దుచుఁ
డొక్కలుఁ బిక్కలుఁ ఘనకఠోరపదాహతి నొంచుచుఁ నెఱుల్
దక్కక స్రుక్క కొండొరులఁ దారొకాని పేరొకాని పోరి రుగ్రతన్. 740

ఉ. హుమ్మని మ్రోఁగుచుం బెలుచ హుంకృతు లిచ్చుచుఁ బాసి డాసి కో
కొమ్మనుచు న్నొడ ళ్ళగల గుల్లలతిత్తులుగాఁ బదంబులం
గ్రుమ్మచు ముష్టిఘట్టనల స్రుక్కుచు నూర్పులు సందడింపఁగా
సొమ్మలు వోవుచుం బెలియుచుఁ మదిఁ జేవయు లావుఁ జూపుచున్. 741

వ. ఇవ్విధంబున వజ్రివజ్రసన్నిభంబు లగునితరేతరముష్టిఘట్టనంబుల భిన్నాం
గులై రక్తసిక్తశరీరంబులతోడం బుష్పితాశోకంబులవీఁకను జేగుఱుఁగొండల
చందంబునను జూపట్టి పోరు చుండఁ గృష్ణుండు జరాసంధునిజన్మమరణప్రకారం
బు లాత్మ నెఱుంగుటంజేసి వాయుతనూభవున కలయికలేక లావును జేవయుఁ గ
లుగునట్లుగాఁ దద్గాత్రంబునందుఁ దనదివ్యతేజంబు నిలిపి యరినిరసనోపాయం
బూహించి సమీరనందనుండు సూచు చుండ నొక్కశాఖాగ్రంబు రెండు
గాఁ జీరి వైచి వాని నట్లు చీరి చంపు మని సంజ్ఞగాఁ జూపిన నతండు నాకీలుదెలి
సి యవక్రపరాక్రముం డై మాగధుం బడఁ ద్రోచి వానిపదంబు పదంబునఁ
ద్రొక్కి బాహుయుగళంబున రెండవపడఁబుఁ గదల కుండం బట్టి మస్తకపర్యం
తంబుఁ బెళపెళ యనుచప్పు డ్లుప్పతిల్ల మత్తదంతావళంబు దాళవృక్షంబు సీరు
చందంబునఁ బాదజానుజంఘోరుకటిమధ్యోదరాంసకర్ణనయనంబులు వేఱువే
ఱుభాగంబులుగా ప్రయ్యలు వాపి యార్చినఁ బౌరజనంబులు గనుంగొని భ
యాకులు లై హాహాకారంబులు సేసి రంత. 742

కారాగృహవిముక్తు లగురాజులు శ్రీకృష్ణుని స్తుతించుట

క. అనిలజుని దేవపతినం, దనుఁడును బర్హాత్ముఁడును నుదారత నాలిం
గనములు సేసి పరాక్రమ, మున కద్భుత మంది మోదమునఁ బొగడి రొగిన్.

క. వనజాత్ముఁ డంతఁ గరుణా, వననిధియును భక్తలోకవత్సలుఁడును గా
వునమాగధసుతు సహదే, వునిఁ బట్టము గట్టుఁ దన్న వోన్నతపదవిన్. 744

క. మగధాధినాథునకు మ, న్నగపడి చెఱసాలలను మహాదుఃఖములఁ
నొగులుచుఁ దనపాదాంబుజ, యుగళము చింతించు చున్న యుర్వీశ్వరులన్. 745

వ. అయ్యవసరంబునఁ గృష్ణుండు దనదివ్యచిత్తంబున మఱవ నవధరింపక చెఱలు విడిపించినఁ వారలు పెద్దకాలంబు కారాగృహంబులఁ బెక్కుబాధలం బడి కృశీభూత శరీరు లగుటంజేసి రక్తమాంసశూన్యంబు లై త్వగస్థిమాత్రావశిష్టంబులును ధూళిధూసరంబులు నైన దేహంబులు గలిగి కేశపాశంబులు మాసి జటాబంధంబు లైనశిరంబులతో మలినవస్త్రు లై చనుదెంచి యప్పుడు. 746

సీ. నవపద్మలోచను భవబంధమోచను భరితశుభాకారు దురితదూరుఁ
గంకణకేయూరుఁ గాంచనమంజీరు వివిధశోభితభూషు విగతదోషుఁ
బన్నగాంతకవాహు భక్తమహోత్సాహు నతచంద్రజూటు నున్నతకిరీటు
హరినీలనిభకాయు వరపీతకౌశేయు గటిసూత్రధారు జగద్విహారు

తే. హారవనమాలికామహితోరునతు, శంఖచక్రగదాపద్మశార్ఙ్గహస్తు
లలితశ్రీవత్సశోభితరక్షణాంగు, సుభగచారిత్రు దేవకీసుతునిఁ గాంచి. 747

చ. భరితముదాత్ము లై విగతబంధను లై నిజముక్తముల్ మురా
సురరిపుపాదపద్మములు సోఁకఁగఁ జూఁగిలి మ్రొక్కి నమ్రు లై
కరములు మోడ్చి యోపరమకారుణికో త్తమ సజ్జనార్తిసం
హరణ వివేకశీల మహితాశ్రితపోషణ పాపశోషణా. 748

ఆ. వరద పద్మనాభ హరి కృష్ణ గోవింద, దాసదుఃఖనాశ వాసుదేవ
యవ్యయాప్రమేయ యనిశంబుఁ గావింతు, మిందిరేశ నీకు వందనములు. 749

ఉ. ధీరవిచార మమ్ము భవదీయపదాశ్రయులఁ జరాసుతో
దారనిబంధనోగ్రపరితాపము నీకరుణావలోకనా
సారముచేత నార్చితివి సజ్జనరక్షయు దుష్టశిక్షయు
న్నారయ నీకుఁ గార్యములు యాదవవంశపయోధిచంద్రమా. 750

సీ. అవధరింపుము మాగధాధీశ్వరుఁడు మాకుఁ బరమబంధుఁడుగాని పగయ కాఁడు
ప్రకటితరాజ్యవైభవమదాంధీభూతచేతస్కులము మమ్ముఁ జెప్ప నేల
కమనీయజలతరంగములకైవడి దీపశిఖవోలెఁ జూడ నస్థిరము లైన
గురుసంపదలు నమ్మి పరసాధనక్రియాగమ మేది తద్బాధకంబు లగుచుఁ

తే. బరఁగుననోన్యవైరానుబంధములను

బ్రజలఁ గారించుచును దుష్టభావచిత్తు
లగుచు నాసన్నమృత్యుభయంబు దక్కి
మత్తు లై తిరుగుదురు దుర్మనుజు లంత. 751

చ. కడపటిచేత నైహికసుఖంబులఁ గోల్పడి రిత్తకోర్కివెం
బడిఁ బడి యెండమావులను బాలిశు లై సలిలాశ డాయుచుం
జెడుమనుజుల్ భవాబ్ధిదరిఁ చేరఁగ లేక నశింతు రట్టియా
యిడుములఁ బొందఁ జాలము రమేశ త్రిలోకశరణ్య మాధవా.

ఉ: వేదవధూశిరోమహితవీథులఁ జాల నలంకరించుమీ
పాదసరోజయుగ్మము శుభస్థితి మాహృదయంబులందు ని
ర్మోదితభక్తిమెఁ దగిలి యుండునుపాయ మెఱుంగఁ బల్కఁ దా
మోదర భక్తదుర్భవపయోనిధితారణ సృష్టికారణా. 753

క. అని తను శరణము వేఁడిన, జననాథులవలను సూచి సదమలభక్తా
వనచరితుఁడు పంకజభో, చనుఁ డి ట్లను వారితోడ సదయామతి యై. 754

చ. జనపతులార మీపలుకు సత్యము రాజ్యమదాంధచిత్తు లై
ఘనముగ విప్రులం బ్రజలఁ గాతియఁ బెట్టుటఁజేసి కాదె వే
న నహుష రావణార్జునులు నాశము నొందిరి కాన ధర్మపా
లనమునఁ గాక నిల్చునె కులంబు బలంబుఁ జిరాయురున్నతుల్. 755

వ. అదిగావున మీమనంబుల దేహం బనిత్యంబుగాఁ దెలిసి. 756

ఉ. మీరలు ధర్మముం దగవు మేరయుఁ దప్పక భూజనాళిఁ బెం
పారుచు సౌఖ్యసంపదల నందఁగఁ బ్రోచుచు భూరియజ్ఞముల్
గౌరవవృత్తి మత్పరము గా నొనరించుచు మామకాంఘ్రిపం
కేరుహముల్ భజించుచు నకిల్బిషు లై చరియింపుఁ డిమ్ములన్. 757

వ. అ ట్లయిన మీరలు బ్రహ్మసాయుజ్యప్రాప్తు లయ్యెదరు మదీయపాదారవిందంబు
లందుఁ జలింపనిభక్తియుఁ గలుగు నని యాన తిచ్చి యారాజవరుల మంగళస్నా
నంబులు సేయించి వివిధమణిభూషణమృదులాంబరమాల్యానులేపనంబు లొసం
గి భోజనతాంబూలంబులం బరితృప్తులంజేసి యున్నతరథాశ్వసామజాధిరూఢు
లం గావించి నిజరాజ్యంబులకుఁ బూజ్యులంజేసి యనిచిన. 758

క. నరవరు లీచందంబున, మురసంహారుచేత బంధమోక్షణు లై సు
స్థిరహర్షంబులతో నిజ, పురములకుం జనిరి శుభవిభూతి దలిర్పన్. 759

క. హరిమంగళగుణకీర్తన, నిరతముఁ గావించుచును వినిర్మలమతు లై
గురుబంధుపుత్రజాయా, పరిజన మలరంగఁ గృష్ణుఁ బద్మదళాక్షున్. 760

వ. బహుప్రకారంబులం బొగడుచుఁ దమతమదేశంబులకుం జని. 761

క. నళినదళలోచనుఁడు దముఁ, దెలిపినసద్ధర్మపద్ధతిని దగవరు లై

యిలఁ బరిపాలించుచు సుఖ, ముల నుండిరి మహితనిజవిభుత్వము లలరన్. 762

వ. ఇట్లు కృష్ణుండు జరాసంధవధంబును రాజలోకంబునకు బంధమోక్షణంబును గావించి వాయునందనవాసవతనయులుం దానును జరాసంధతనయుం డగుసహదేవుండు సేయునివిధంబు లగుపూజలు గైకొని యతని నుండ నియమించి యచ్చోటు గదలి కతిపయప్రయాణంబుల నింద్రప్రస్థపురంబునకుం జనుదెంచి తద్ద్వారప్రదేశంబున విజయశంఖంబులు పూరించినఁ బ్రతిపక్షభయదంబును బాంధవప్రమోదంబును నగునమ్మహాఘోషంబు విని పౌరజనంబులు జరాతనయుమరణంబు నిశ్చయించి సంతసిల్లిరి వారిజాక్షుండును భీమసేనపార్థులతోఁ బురంబు ప్రవేశించి ధర్మనందనునకు వందనం బాచరించి తమపోయినతెఱంగును నచ్చట జరాసంధుని వధియించినప్రకారంబును సవిస్తరంబుగా నెఱిఁగించిన నతండు విస్మయవికచలోచనంబుల నానందబాష్పంబులు గురియ నమ్మాధవు మాహాత్మ్యంబునకుం దమయందలిభక్తిస్నేహదయాదిగుణంబులకుం బరితోషంబు నొందుచుఁ గృష్ణునిం జూచి యిట్లనియె. 763

సీ. కమలాక్ష సర్వలోకములకు గురుఁడ వై తేజరిల్లెడుభవదీయమూర్తి
యంశాంశసంభవు లగులోకపాలురు నీయాజ్ఞఁ దలమోచి నిఖిలభువన
పరిపాలనిపుణు లై భాసిల్లుచున్నవా రట్టినీ కొకనృపు నాజ్ఞ సేయు
టరయ నీమాయ గా కది నిక్కమే యేక మై యద్వితీయ మై యవ్యయంబు
తే. నైననీతేజమున కొకహాని గలదె, చిన్మయాకార నీపాదసేవకులకు
నాత్మపరభేదబుద్ధి యొం దైనఁ గలదె, పుండరీకాక్ష గోవింద భువనరక్ష. 764

ధర్మరాజు చేసెమరాజసూయంబునందు శ్రీకృష్ణుండు శిశుపాలుని వధించుట

వ. అని గోవిందునిం బొగడి యద్దేవునసుమతంబునం గుంతీసుతాగ్రజుండు పరతత్త్వవిజ్ఞాను లైనధరణీసురులను ఋత్విజులం గా వరియించి. 765

సీ. సాత్యవతేయకశ్యపభరద్వాజోపహూతివిశ్వామిత్ర వీతిహోత్ర
మైత్రేయపైలసుమంతువభుచ్ఛందగౌతరుసుమతిభార్గవవసిష్ఠ
వామదేవాకృతవ్రణకణ్వజైమినిధౌమ్యపరాశరాథర్వకవషు
లసితవైశంపాయనాసురిభార్గవక్రతువీరసేనగర్గత్రికవ్య
ఆ. ముఖ్య లైనపరమమునులను గృపుని గాం, గేయకుంభజాంబికేయవిదుర
కురుకులకుమారబంధుకులవృద్ధధారుణీ, సురనరేంద్రవైశ్యశూద్రవరుల. 766

క. రప్పింప వారు హర్షము, లుప్పతిలఁగ నేఁగుదెంచి యుచితక్రియలం
దప్పక కనుఁగొను చుండఁగ, నప్పుడు విధ్యుక్తనియతు లై భూమిసురుల్. 767

ఆ. కడఁగి సవనభూమిఁ గనకలాంగలముల, నర్థి దున్ని పాండవాగ్రజునకు
నచట దీక్ష చేసి యంచితస్వర్ణము, యోపకరణముల నలోపముగను. 768

వ. ఇట్లు నియమంబున సముచితక్రియాకలాపంబులు నడపు చుండి రప్పుడు. 769

క. సకలావనీశు లిచ్చిన, యకలంకసువర్ణ రత్న హాయధనవస్త్ర
ప్రకరంబులు మొద లగుకా,నుక లందుకొనఁ సుయోధనుని నియమించెన్.

సి. అర్థిజాతము గోరినట్టివస్తువు లెల్లఁ దగఁ బంచి యిడఁగ రాధాతనూజు
సరసాన్న పానాదిసకలపదార్థముల్ పాకముల్ సేయింపఁ బవనతనయుఁ
బంకజోదరునొద్దఁ బాయక పరిచర్య దవిలి కావింప వాసవతనూజు
సవననిమిత్తంబు సంచితద్రవ్యంబు పెంపుతో వేగ తెప్పింప నకులు
తే. దేవగురువృద్ధధాత్రీసురావలులను
నరసి పూజింప సహదేవు నఖిలజనుల
బొలుచుమృష్టాన్నతతులఁ దృప్తులను జేయ
ద్రౌపదిని నియోగించెను ధర్మసుతుఁడు. 771

వ. అయ్యవసరంబున. 772

చ. హరి శిఖి దండపాణి నికషాత్మజ పాశి సమీర గుహ్యకే
శ్వర శశిమౌళి పంకరుహసంభవ చారణ సిద్ధ సాధ్య కి
న్నర గరు డోర గామరగణంబులు వచ్చి మఖంబుఁ జూచి య
చ్చెరువడి తొల్లి యెవ్వరును జేయుమఖంబులు నింత యొప్పునే. 773

క. అది గాక యిందిరావిభు, పదములు సేవించునట్టిభాగ్యము గలుగం
దుదిఁ బడయరాని బహుసం, పద లెవ్వియుఁ గలవె యనుచుఁ బ్రస్తుతిసేయన్. 775

వ. అప్పుడు.

చ. అమరసమాను లై తనరుయాజకవర్గము లోలి రాజసూ
యమఖవిధానమంత్రముల నగ్నిముఖంబుగఁ జేసి ధర్మజుం
గ్రమమున వేలిపింపఁ గ్రతురాజసమాప్తిదినంబునఁ నృపో
త్తముఁడు గడంగి యాజకసదస్యగురుద్విజకోటిఁ బెంపునన్. 776

వ. పూజించునప్పు డం దగ్రపూజార్హు లెవ్వ రని యడిగిన సదస్యులు దమకుఁ దోఁ
చినవిధంబులం బలుక వారిభాషణంబులు వారించి వివేకశీలుండును జతురవచ
నకోవిదుండును నగుసహదేవుండు భగవంతుండును యదుకులసంభవుండును
నైన శ్రీకృష్ణునిం జూపి యిమ్మహాత్ముని సంతుష్టుం జేసిన భువనంబు లన్నియుం
బరితుష్టిం బొందు నని చెప్పి ధర్మజుం జూచి యి ట్లనియె. 777

ఉ. కాలము దేశముఁ గ్రతువుఁ గర్మముఁ గర్తయు భోక్తయుం జగ
జ్జాలము దైవముఁ గురువు సాంఖ్యము మంత్రము నగ్ని యాహుతుల్
వేళలుఁ విప్రులుం జననవృద్ధిలయంబుల హేతుభూతముల్
లీలలుఁ దాన యై తగ వెలింగెడు నెక్కటితేజ మీశుఁడున్. 778

చ. ఇతఁడె యితండు గన్ను లొకయించుక మోడ్చిన నీచరాచర
స్థితభువనంబు లన్నియు నశించు నితం డవి విచ్చి చూచినఁ

వితతము లై జనించుఁ బ్రభవిష్ణుఁడు విష్ణుఁడు నైనయట్టియీ
క్రతుఫలదుండు గా కొరుఁ డొకం డెటు లర్హ్యుఁడు శిష్టపూజకున్. 779

ఉ. ఈపురుషో త్తముఁ జగదధీశు ననంతుని సర్వశక్తుఁ జి
ద్రూపకు నగ్రపూజఁ బరితోషితుఁ జేయ సమ స్తలోకముల్
వే పరితుష్టిఁ బొందుఁ బృథివీవర కావున నీవు కృష్ణునిఁ
శ్రీపతిఁ బూజసేయు మెడసేయక మాటలు వేయు నేటికిన్. 780

క. అని సహదేవుఁడు వలికిన, విని యచ్చటిజనులు మనుజవిభులును ఋషులున్
మునుకొని మనముల మోదము, దనుకఁగ నిది లెస్స యనిరి ధర్మజుఁ డంతన్.

క. మునిజనమానసమధుకర, వనజాతము లైనయట్టివారిజదళలో
చనుపదయుగళప్రకా,శన మొగిఁ గావించి తజ్జలంబులు భక్తిన్. 782

క. తానును గుంతియు ననుజులు, మానుగ ద్రుపదాత్మజయును మస్తకములఁ బెం
పూనిననియతి ధరించి మ,హానందముఁ బొంది రతిశయప్రీతిమెయిన్. 783

క. చంచత్కాంచనరుచిరో, దంచితవస్త్రముల నూతనార్కప్రభలన్
మించినరత్నములం బూ,జించెఁ ధర్మజుఁడు కృష్ణు జిష్ణు సహిష్ణున్. 784

వ. ఇట్లు పూజించి యానందబాష్పజలబిందుకందళితనయనారవిందంబులం గోవిం
దునిసుందరాకారంబు దర్శింపఁ జాల కుండె నట్లు పూజితుం డై తేజరిల్లుపుం
డరీకాక్షు నిరీక్షించి హస్తంబులు నిజమస్తకంబుల ధరించి వినుతులు సేయుచు
నఖిలజనంబులు జయజయశబ్దంబు లిచ్చిరి దేవతలు వివిధతూర్యఘోషంబుల
తోడం బుష్పవర్షంబులు గురియించి రయ్యవసరంబున. 785

క. దమఘోషసుతుఁడు దద్విభ, వము సూచి సహింప కలుకవట్రిలఁగాఁ బీ
ఠము డిగ్గి నిలిచి నిజహ,స్తము లెత్తి మనోభయంబు దక్కినవాఁ డై. 786

వ. అప్పుండరీకాక్షుండు వినుచుండ సభాసదులం జూచి యిట్లనియె. 787

క. చాలుఁ బురే యహహా యీ, కాలము గడపంగ దురవగాహం బగు నీ
తేలా తప్పెను నేఁ డీ, బాలకువచనములచేతఁ బ్రాజ్ఞులబుద్ధుల్. 788

వ. ఇట్లు దప్పినతెఱం గెట్లనిన పాత్రాపాత్రవివేకంబుసేయ నేర్చినవిజ్ఞాననిపుణులు
నున్నతసత్త్వగరిష్ఠులు బహువిధతపోవ్రతనియమశీలురు ననల్పతేజులు మహై
శ్వర్యశక్తిధరులుఁ బరతత్త్వవేదులు నఖిలలోకపాలపూజితులు విగతపాపులుఁ
బరమయోగీంద్రులు నుండ వీరిం గైకొనక వివేకరహితు లై గోపాలబాలునిం
బూజ సేయుటకు నెట్లు సమ్మతించిరి పురోడాశంబు సృగాలంబున కర్హం బగు
నే యదియునుం గాక. 789

సీ. గురుదేవశూన్యుండు కులగోత్రరహితుండు దలిదండ్రు లెవ్వరో తడవఁ గాన
మప్పులఁ బొరలెడు నాదిమధ్యావసానంబులం దరయ మానంబు లేదు
బహురూపి యై పెక్కుభంగుల వర్తించు వావివర్తనములు వరుస లేవు

పరికింప విగతసంబంధుండు దలపోయ మానిమిత్తంబున మాని సయ్యెఁ

తే. బరఁగ మున్ను యయాతిశాపమునఁజేసి, వాసి కెక్కఁద యీయదువంశమెల్ల
బ్రహ్మతేజంబునెల్లఁ గోల్పడినయితఁడు, బ్రహ్మఋషి సేవ్యుఁడగునె గోపాలకుండు.

క. జారుఁడు జన్మావధియును, జోరుఁడు ముప్పోకలాఁడు సుమహితపూజా
చారక్రియలకు నర్హుఁడె, వారక యితఁ డనుచు నశుభవాక్యస్ఫూర్తిన్. 791

చ. అని తను దూఱి నాడిన మురాంతకుఁ డాశిశుపాలువాక్యముల్
విని మదిఁ జీరికిం గొనఁడు విశ్రుతఫేరవరావ మాత్మఁ గై
కొననిమృగేంద్రరీతి మునికోటియు రాజులుఁ బద్మనాభు నా
డినయవినీతభాషలకు డెందమునం గడు వంత నొందుచున్. 792

ఉ. వీనులు మూసికొంచు విన విస్మయ మంచు ముకుంద మాధవ
శ్రీనిధి వీని నేగతికిఁ జేర్చెదొ యంచు దురాత్మఁ దిట్టుచు
న్నానరనాథులుఁ మునులు నచ్చట నిల్వక పోవఁ బాండుసం
తానము లప్రమేయబలదర్పమహోద్ధతరోషచిత్తు లై. 793

వ. అప్పుడు కేకయసృంజయభూపతులుం దామును వివిధాయుధపాణులై యదల్చి
నిల్చిన వాఁడునుం బిఱుతివక యదల్చి పలుకయు వాలునుం గైకొని భుజాగర్వ
దుర్వారుం డై గోవిందునిఁ దదనువర్తు లైనవారలం గుపితుం డై నిందింప నమ్ము
కుందుం డాగ్రహంబునలేచి తనక ట్టెదుర నెదిర్చి యున్నశిశుపాలుని రూపోపి
ణంబుల నీఱింపుచు నాఱుణంబ తన్మస్తకంబు నిశితధారాకరాళం బైనచక్రం
బున నవక్రపరాక్రముం డై రుధిరంబు దొరఁగం దునుమ నమ్మహాకలకలం బాక
ర్ణించి చైద్యబలంబులు దదీయపక్షచరు లైనభూపతులును గనుకనిం బఱిచి
రయ్యవసరంబున. 794

క. మునివరులును జనపతులును, గనుఁగొని వెఱఁ గందఁ జైద్యగాత్రమునందుం
డనుపమతేజము వెలువడి, వనజోదరుదేహమందు వడిఁ జొచ్చె నృపా. 795

వ. అనిన మునివరునకు భూవరుం డిట్లనియె. 796

క. కమలాక్షుని నిందించిన, దమఘోషతనూభవుండు దారుణమలకూ
పమునం బొందక యేక్రియ, సుమహితమతిఁ గృష్ణునందుఁ జొచ్చె మునీంద్రా.

వ. అనిన శుకయోగి రాజయోగి కిట్లనియె. 798

మ. మధుదైత్యాంతకుమీఁదిమత్సరమునఁ మత్తిల్లి జన్మత్రయా
వధి యేప్రొద్దుఁ దదీయరూపగుణదివ్యధ్యానపారీణధీ
నిధి యగుట శిశుపాలభూవిభుఁడు తా నిర్ధూతసర్వాఘుఁ డై
విధిరుద్రాదుల కందరానిపదవిఁ వే పొందె నుర్వీశ్వరా. 799

వ. అంత ధర్మనందనుండు ఋత్విగ్గణంబులను సదస్యులను బహుదక్షిణలం దనిపి
వివిధార్చనలం బూజించి యవభృథస్నానక్రియాపరితోషంబున. 800

సీ. మురజమృదంగగోముఖశంఖడిండిమపణవాదిరవము లంబరము నిండఁ
గవిసూతమాగధగాయకవందివై తాళికవినుతు లందంద బెరయ
వితతమర్దళవేణువీణారవంబులగతులకు నర్తకీగతులు సెలఁగఁ
దరళవిచిత్రకధ్వజపతాకాంకితస్యందనగజవాజిచయము లెక్కి-

తే. సుతసహోదరహితపురోహితజనంబు, గటకకేయూరహారకంకణకిరీట
వస్త్రమాల్యానులేపనవ్రాతములను, విభవ మొప్పారఁ గైసేసి వెడల నంత.

వ. మఱియు యదు సృంజయ కాంభోజ కురు కేకయ కోసలభూపాలముఖ్యులుచతు
ర్విధసేనాసమేతు లై ధరణి గంపింప వెన్నడి నడతేర ఋత్విజ్ని కాయంబును
సదస్యులను బ్రహ్మఘోషంబు లొలయ మున్నడికొని శోభమానానూనప్రభా
భాసమానసువర్ణమయమాలికాదివ్యమణిహారంబులు గంఠంబునం దేజరిల్ల ను
న్నతజవాశ్వంబులం బూన్చినపుష్పరథంబు గళత్రసమేతుం డై యెక్కి యతి
మనోహరవిభవాభిరాముం డై చనుదెంచు చుండె నప్పుడు వారాంగనాజనం
బులు దమతమవారలం గూడికొని. 802

సీ. కనకాద్రిసానుసంగతకేకినులభాతిఁ గ్రొమ్ములు వీపుల గునిసి యాడఁ
దరళతాటంకముక్తాఫలాంశుద్యుతుల్ చెక్కుటద్దములతోఁ జెలిమిసేయ
బొలసి యదృశ్య మై పోనిక్రొమ్మెఱుఁగుల గతులఁ గటాక్షదీధితులు దనర
మంచుపై నెగయ నూఁకించుజక్కవ లనఁ జన్నులు జిలుఁగుకంచలల నణఁగ

తే. మహితకుచభారకంపితమధ్య లగుచు
నర్థి మొలనూళ్లు మెఱయఁ బయ్యదలు జీరఁ
గరసరోజాతకంకణక్వణనములును
జరణనూపురఘోషముల్ సందడింప. 803

వ. మఱియు నయ్యిందువదన లందంద మందగమనంబునం జెందుఘర్మజలబిందు
సందోహకందళితమందహాసచంద్రికాసుందరవదనారవిందంబుల నిందిందిరరుచిర
చికురబృందంబులు చిందఁబడఁ జెదరి సొదడిగొన నమందానందహృదయ లై
సువర్ణశృంగసంగతంబు లై నసంకుమదమలయజముఖసురభితోయంబులు సము
దాయంబు లై తమతోయంబుల వారిపయిం జల్లుచుఁ జెందొవలఁ గెందలిరుల
రచియించినచిమ్మనఁగ్రోవులం దావులు గలపూఁదేనియలు నించి వావులు దెలిపి
తేవలు మీఱఁ గ్రేవల నుండి యిమ్ములం గని చిమ్ముచు మృగమదకుంకుమపంక
బును గొంకక బింకంబుల జంకె లొలయం బంకజసన్నిభంబు లగు మొగంబుల
నేమఱించి చరుముచు నుల్లంబులు పల్లవింపం బెల్లడరి యంగనలు గల్లుగ
ల్లని మొరయఁ గ్రేళ్లు దాఁటుచుం జారుచంద్రికాసారఘనసారధూళిమిళితరజనీప
రాగంబు రాగంబు రంజిల్లం గరంబులం బుచ్చికొని శిరంబులం జల్లుచుఁ బిత్తం
బుల నమ్మత్తకాశినులవృత్తంబు లగుకుచంబుల కెత్తు పత్తు మని బిత్తరించు

పువ్వుగుత్తులం దత్తఱింబున ప్రేయుచుఁ బరిహసించుచు ననోన్యకరకిసలయకనక
కరండభరితం బగుపన్నీటం జెంగావిజిలుఁగుఁబుట్టంబులు దట్టంబుగాఁ దోఁగి మ
ర్మంబులు బయలు పడిన నగ్గలంబు లగుసిగ్గులకు నొప్పిదంబు లగుతమకను జెప్ప
లడ్డంబుసేయుచుఁ బురుషులుం దాము నారామ లభిరామలీలారసోక్త లెనయ
నంతరంగంబుల సంతసంబునం బంతంబు లిచ్చుచు వసంతంబు లాడి రవ్వేళ
నతులవిమానారూఢు లైనయింద్రపురంధ్రీజనంబులుంబోలె హాటకశిబిక లెక్కి
నిజచేటికాజనంబులు సేవింపం జనుదెంచుభూకాంతకాంతాజనంబులుం దమసర
సంబులకు నర్హంబు లైనధరణీపాలవధూలలామంబు లాదరించుచెలులపైఁ దమ
సఖీజనంబులం బురికొల్పి చల్లించుచు భావగర్భితంబు లగువారిచతురసర
సోక్తుల మందహాసచంద్రికలు ముఖకమలలీలావిలాసలక్ష్మిం బ్రోది సేయం జని
రివ్విధంబున నిజసామ్రాజ్యవిభవంబు పూజ్యంబుగా నజాతశత్రుండు గంగా
ప్రవాహంబున కరిగి యందు నిజవధూయుక్తుం డై శాస్త్రోక్తప్రకారంబున నవ
భృథస్నానం బాచరించె నాసమయంబున. 804

క. అనిమిషదుందుభిఘుననిస్వనములు వీతెంచెఁ బుష్పవర్షము గురిసెన్
మునిదేవపితృమహీసుర, వినుతులరవ మెసఁగె నపుడు విమలచరిత్రా. 805

క. నరు లెట్టిపాపు లైనను, గర మర్థిని నెడ్డి సేసి గతకల్మషు లై
చరియింతు రట్టియవభృథ, మరుదుగఁ గావించి రెలమి నఖిలజనంబుల్. 806

ఆ. అంత ధర్మతనయుఁ డభినవమృదులదు, కూలసురభికుసుమమాలికాను
లేపనములు రత్నదీపితభూషణా, వళులు దాల్చి వైభవమున నొప్పె. 807

వ. అంత నవభృథస్నానానంతరంబున మరలి చనుదెంచి. 808

ఉ. పాండుతనూభవాగ్రజుఁడు పాండుయశోనిధి భాసమానమా
ర్తాండవిభుండు యాజకసదస్యమహీసురమిత్రబంధురా
ణ్మండలిఁ బూజ చేసి బుధమాన్యచరిత్రుఁడు వారి కిచ్చె నొం
డొండ దుకూలరత్నకనకోజ్జ్వలభూషణముఖ్యవస్తువుల్. 809

వ. అట్లు నారాయణపరాయణు లై దేవసమానప్రకాశప్రభావంబుల సకలనరనారీ
లోకంబు లనర్ఘ్యరత్నమయభూషణమాల్యానులేపనంబులు ధరియించి పరమా
నందభరితాత్ము లై యొప్పి యుండి రంత. 810

చ. సునిశితభక్తిఁ దన్ముఖముఁ జూడఁగ వచ్చినయట్టిదేవతా
మునిధరణీసురప్రకరభూవరవిజ్ఞనశూద్రకోటి య
జ్జనపరచంద్రుచే నుచితసత్కృతులం బరితోషచిత్తు లై
వినయముతోడ ధర్మజుని వీడ్కొని పోవుచుఁ బొక్కుభంగులన్. 811

చ. హరిచరణాంబుజాతయుగళార్చకుఁ డై పెనుపొందుపాండుభూ
వరసుతురాజసూయముఖవైభవముఁ బ్రతియించుచుఁ సమా

దరమున నాత్మభూముల కుదారత నేఁగిరి ధర్మసూనుఁడుఁ
సరసిజనేత్రుఁ దా ననుపఁజాలక యుండు మటంచు వేఁడినన్. 812

వ. అట్లు పాండవాగ్రజుప్రార్థనం గైకొని దామోదరుండు సమస్తయాదవులను గుశస్థలికిఁ బోవం బనిచి కతిపయపరిజనంబులుం దానును నతనికిం బ్రియంబుగాఁ దన్నగరంబునఁ బ్రమోదంబున నుండె ననిచెప్పి మఱియు నిట్లనియె. 813

చ. జనవర పాండుభూపతనుజాతుఁడు దుస్తర మౌ మనోరథా
బ్ధిని సరసీరువాఁకుఁ డనుతెప్పకతంబున దాఁటి భూరిశో
భనయుతుఁ డై మనోరుజయుఁ బాసి ముదాత్మకుఁ డై వెలింగె న
వ్వనరుహనాభుదాసజనవర్యులకుం గలవే యసాధ్యముల్. 814

వ. అట్టియెడ. 815

ఆ. రాజసూయసుఖవరప్రభావమునకు
నఖిలజనులు మోదమంది రపుడు
కలుషమానసుండు కులపాంసనుఁడు సుయో
ధనుఁ డొకండు దక్క ధరణినాథ. 816

వ. అనిన విని శుకయోగీంద్రునకుఁ బరిక్షీన్నరేంద్రుం డిట్లనియె. 817

ఆ. అఖిలజనులకెల్ల నానందజనక మై, యెసయుముఖము కురుకులేశ్వరునకుఁ
గర మసహ్య మైనకారణ మెయ్యది, యెఱుఁగఁ బలుకు నాకు నిద్ధచరిత. 818

చ. అనిన మునీంద్రుఁ డిట్లను ధరాధిపుతోఁ గురురాజు పాండునం
దనులదెస న్ననేకదురితంబులు నిచ్చలుఁ జేయు చుండు నై
నను నొకనాఁడు పంకరుహనాభదయాపరిలబ్ధభూరిశో
భనజితదేవదైత్యనరపాలకరాజ్యరమామహత్త్వ మై. 819

చ. వెలయుననూనసంపదల విశ్రుతకీర్తులు మిన్ను ముట్టఁ బెం
పలరినపాండుభూవరసుతాగ్రజుఁ డంతిపురంబులోన ను
జ్జ్వలమణిభూషణాంశురుచిజాలము పర్వఁ బయోజనాభు ను
త్కలిక భజించుచుఁ ఘనసుఖస్థితి భూరిమనోహరాకృతిన్. 820

వ. ఉండం గనుంగొని యదియునుం గాక యొక్కనాఁడు లలితాష్టమీశశాంకబింబం
బుల విడంబించుచు నింద్రనీలరుచినిచయంబు నపహసించుకుటిలకుంతలంబులు
నటనంబు సలుపం దనరునిటలఫలకంబులును బువ్వచాపుచాపంబురూపు నేపు
మాపుభ్రూయుగోపాంతంబు లై సౌదామనీదామరుచిస్తోమంబు లై కర్ణాంతసీ
మంబు లై యంజనంబులతోడ రంజిల్లునేత్రకంజంబులును నవమల్లికాముకుళవి
భాసితదంతమరీచికానిచయోద్దీపితమందహాసచంద్రికాధవళితంబులును ముకు
రోపమితంబులు నై కర్ణకుండలమణిమరీచిజాలంబులు బెరసి బహుప్రకారం
బులఁ బర్వం బొలుచుకపోలపాలికలును విలసితగ్రైవేయకముక్తాఫలహారనిచ

యంబుల కిమ్ముచూపక మిసమిసని పసగల మెఱుంగులు గిఱికొనమీటినం బగులు
నన మొగడం దగి మొగంబులకుం బుటంబులెగయు నత్తుంగపీనకుచభారంబుల
వ్రేగు లాగలేక తూగాడుచుం గరతలపరిమేయంబు లగుమధ్యభాగంబులును
ఘనజఘనమండలావతీర్ణ కాంచనకాంచీకలాపకింకిణీకలకలనినా దోల్లసితంబు
లగుకటిప్రదేశంబులును సల్లలితహల్లకపల్లవకాంతుల మొల్లంబులఁ గొల్లలు
గొని యభిరామంబులై శోభిల్లుపదపాణితలంబులును నలసగతులం బదంబులం
దనరుమణినూపురంబులు గోపురంబులం బ్రతిస్వనంబు లొలయ మెరయ నల
రుచరణారవిందంబులును రత్నవలయకంకణాంగుళీయకాదివివిధ భూషణ ద్యుతి
నిచయంబు లుష్ణమరీచికరనిచయంబుల ధిక్కరింప వెలుంగుకరకంజంబులును
మృగమదఘనసారహరిచందనాగరుకుంకుమపంకంబులభాసురంబు లగువాసనలు
నాసారంధ్రంబులకు వెక్కసంబులై పొలయుసౌభాగ్యంబులు గలిగి చైతన్యంబు
నొందినమాణిక్యపుబొమ్మలవిధంబున గగనమండలంబు నిర్గమించి వసుధా
తలంబున సంచరించుచంద్రరేఖలచెలువున శృంగారరసంబు మూర్తిభవించి
జగంబుల మోహపఱుచు మోహినీదేవతల చందంబున విలసించుమాధవ
వధూసహస్రంబులసంగతిని సౌదామనీలతయునుం బోలె నొప్పు చుండెడు
ద్రుపదరాజనందనవిభవంబును రాజసూయమహాధ్వరోత్సవంబునం జూచి చిత్తం
బుత్తలపడ సుయోధనుండు సంతాపానలంబునం గ్రాగు చుండె నంత నొక్క
నాఁడు ధర్మనందనుండు నిర్మలం బగుసభాభవనంబునకుం జని. 821

సీ. సుతసహోదరపురోహితబాంధవామాత్యపరిచారభటకోటి బలసి కొలువఁ
గలితమాగధమంజుగానంబుఁ బాఠకపఠనరవంబును బ్రమద మొసఁగఁ
గంకణఝణఝణత్కారంబు శోభిల్ల సరసిజాననలు చామరము లిడఁగ
మయవినిర్మితసభామధ్యంబునను భాసమానసింహాసనాసీనుఁ డగుచు

తే. నమరగణములు గొలువఁ బెంపారుననిమి
షేంద్రుకైవడి మెఱసి యుపేంద్రుఁ డలర
వరుసఁ గొలు వున్న యత్తఱి దురభిమాని
క్రోధమాత్సర్యధనుఁడు సుయోధనుండు. 822

ఉ. కాంచనరత్నభూషణనికాయముఁ దాల్చి సముజ్జ్వలప్రభో
దంచితమూర్తి నొప్పి పణిహారులు ముందటఁ గ్రందు వాయ వా
రింప సహోదరుల్ నృపవరేణ్యులు పార్శ్వములఁ భజింప నే
తెంచెను రాజసంబున యుధిష్ఠిరపాలికి వైభవోన్నతిన్. 823

వ. అట్లు సనుదెంచి మయమాయామోహితం బైనసభాస్థలంబునందు. 824

క. సలిలములు లేనిచోటున, వలువలు వెస నెగయఁ దిగిచి వారక తోయం
బులు గలచోటను జేలం, బులు దడియఁగఁ బడియెడు నిజవిభుత్వము దలఁగన్.

క. ఆవిధ మంతయుఁ గనుఁగొని, పావని నవ్వుటయు నచటిపార్థివులును గాం
తావలియును యమతనయుఁడు, వావిరిఁ జేసన్నఁ దమ్ము వారింపంగన్. 826

వ. దామోదరానుమోదితు లయి మహారవంబుగాఁ బరిహాసంబులు సేసిన సు
యోధనుండు లజ్జావనతవదనుం డై కుపితమానసుం డగుచు నయ్యెడ నిలువక
వెలువడి నిజపురంబున కరిగె నయ్యవసరంబున ధీవిశాలు లైనసభాసదు లగు
నచ్చటిజనంబులకోలాహలంబు సంకులం బైన నజాతశత్రుండు చిత్తంబున విన్న
నై యుండె నప్పుండరీకాక్షుండు భూభారనివారణకారణుం డగుటంజేసి
దురోధనునపహాసంబునకుం గా దనం డయ్యె నంత. 827

క. హరి ధర్మసుతుని వీడ్కొని, తరుణీహితబంధుజనకదంబము గొలువం
బరితోషమునఁ గుశస్థల, పురమునకుం జనియెఁ మోదమున నరనాథా. 828

చ. జనవరబంధమోక్షణముఁ జైద్యవధంబును బాండురాజనం
దనమఖరక్షణంబును నుదారతఁ జేసినయట్టిదేవకీ
తనయచరిత్ర భాసురకథాశ్రవణాత్ములు గాంతు రిష్టశో
భనబహుపుత్రకీర్తులును భవ్యవివేకము విష్ణులోకమున్. 829

క. అని శుకయోగీంద్రుం డ, మ్మనుజేంద్రునిఁ జూచి పలికె మతీయును శ్రీకృ
ష్ణునియద్భుతకర్మంబులు, వినిపింతుం జిత్తగింపు విమలచరిత్రా.

సాల్వుండు శివప్రసాదంబున సౌభకవిమానంబు వడసి ద్వారకాపురిపై దండెత్తుట

సీ. వసుధేశ విను మును వైదర్భిపరిణయవేళ దుర్మదశిశుపాలభూమి
వరునకుఁ దోడ్పడ నరుదెంచి సైనికావలితోడఁ దొడరి దోర్బలము దూలి
హరిచేత నిర్జితు లైనరాజులలోనఁ జైద్యునిచెలికాఁడు సాల్వభూమి
పతి జరాసంధాదిపార్థివప్రకారంబు విన మత్సరానలవిపులశిఖల
తే. ధాత్రి నిటమీఁద వీతయాదవము గాఁగఁ
గడఁగి సేయుదు నని దురాగ్రహముతోడఁ
బంతములు వల్కి యటఁ జని భరితనిష్ఠఁ
దపము గావింపఁ బూని సుస్థలమునందు. 831

క. ధృతి వదలక యుగ్రస్థితిఁ, బ్రతిదినమును బిడికెఁ డవనిరజ మశనము గా
నతినియమముతో నాపశు, పతి శంకరు ఫాలనయను భర్గు నుమేశున్. 832

క. చెదరనినిజభక్తిని ద, త్పదపద్మము లాత్మ నిలిపి పాయక యొకయేఁ
డుదితక్రియ భజియించిన, మదనారియు వానిభక్తిసహితుకు వశుఁ డై. 833

క. బోరనఁ బ్రత్యక్షుం బై, కోరినవర మేమి యైనఁ గొసరక యిత్తున్
వారక వేఁడు మ టన్నను, నారాజతపోధనుండు హరునకుఁ బ్రీతిన్. 834

తే. వందనం బాచరించి యానందవికచ, వదనుఁ డై నొస లంజలిఁ గదియఁ జేర్చి
శ్రితదయాకార నన్ను రక్షించెదేని, నెఱుఁగ వినిపింతు వినుము మదీప్సితంబు.

తే. గరుడగంధర్వయక్షరాక్షససురేంద్ర,వరులచే సాధ్యపడక నావలయునెడల
నభ్రపథమునఁ దిరిగెడునట్టిమహిత, వాహనము నాకు దయసేయు వరద యీశ.

వ. అని యభ్యర్థించినం బ్రసన్నుం డై హరుండు వానికోర్కి కనురూపం బైన పురంబు నిర్మింప మయుని నియోగించిన నతండును నట్లు చేసెద ననికామగమనంబును నతివిస్తృతంబును గా లోహంబున నిర్మించి సౌభకం బనునామం బిడి సాల్వున కిచ్చిన వాఁడును బరమానందంబునం బొంది తద్విమానారూఢుం డై యాదవులవలనిపూర్వవైరంబుఁ దలంచి దర్పాంధచేతస్కుం డై ద్వారకానగరంబుపైఁ జని నిజసేనాసమేతంబుగాఁ దత్పురంబు నిరోధించి. 837

సీ. సరిదుపవనసరోవరములు మాయించి బావులు గలఁచి కూపములు సెడిచి
కోటలు వెస వీటతాటముల్ గావించి పరిఖలు పూడ్చి వప్రములు ద్రొబ్బి
యట్టళ్లు ధరఁ గూల్చి యంత్రముల్ దునుమాడి కాంచనధ్వజపతాకములు నఱికి
భాసురగోపుర ప్రాసాదహర్మ్యేందుశాలాంగణములు భస్మములు చేసి

తే. విమలకాంచనరత్నాదివివిధవస్తు
కోటి నెల్లను నందంద కొల్ల వుచ్చి
ప్రజలఁ జెఱిపట్టి దొరలను భంగపెట్టి
దటిని యిబ్భంగిఁ బెక్కుబాధల నలంచి.

చ. మదమున నంతఁ బోవక విమానయుతంబుగ నభ్రవీథికిఁ
గొదకొని యేపుమై నెగసి కొంకక శక్తిశిలామహీరుహ
ప్రదరము లోలిమైఁ గురిసి బంధురభూమిపరాగశర్కరల్
వదలక చల్లుచుఁ వలయవాయువుచే దిశ లావరించుచున్. 839

840

వ. అట్టియెడ.

క. చటులపురత్రయదనుజో,త్కటదుస్తరబాధ్యమానధారుణిగతి న
ప్పుటభేదన మెంతయు వి,స్ఫుటపీడం జెంది వగల సుడివడు చుండన్. 841

చ. కని భగవంతుఁడుఁ రథిశిఖామణియు న్నగురాక్మిణేయుఁ డ
జ్జనముల నోడ కుండుఁ డని సంగరకౌతుక మొప్ప దివ్యసా
ధనములఁ బూని సైనికకదంబము గొల్వ ననూనమానకే
తనరుచి గ్రాల నున్నతరథస్థితుఁ డై వెడలెఁ రణోర్వికిన్. 842

843

వ. ఆయ్యవసరంబున.

చ. సమధికబాహుశౌర్యజితచండవిరోధులు వెల్లి రున్నత
ఋమ గద భానువింద శుక సాత్యకి సారణ చారుదేష్ణ సాం
బ మకరకేతనాత్మజ శ్వఫల్కతనూభవ తత్సహోదర
ప్రముఖయదూత్తముల్ విమతభంజను లై కృతవర్మ మున్నగన్. 844

క. వారణవాజిస్యందన, వీరభటావలులు సనిరి విశ్వము వడఁకన్

ఘోరాకృతి వివిధాయుధ, భూరిద్యుతు లర్క-బింబముం గబళింపన్. 845

వ. అని యాగోవిందనందనస్యందనంబుఁ బలసందోహంబునుం దలకడచి యదు
నైన్యంబులు సాల్వబలంబులతోడం దారొకొని పెరయునప్పుడు దేవదానవసం
కులసమరవిధంబునం దుములం బయ్యె నయ్యెడ. 846

మ. వితతజ్యాచయటంకృతుల్ మదజలావిర్భూతశుండాలఘీం
కృతు లుద్యద్భటహుంకృతుల్ మహిత భేరీభాంకృతుల్ భీషణో
ద్ధతనిస్సాణధణంకృతుల్ ప్రకటయోధవ్రాతసాహంకృతుల్
కుతలంబుఁ దివి నిండ మ్రోసె రిపుసంక్షోభంబుగా భూవరా. 847

మ. హరిరింఖారథనేమిసద్భటపగవ్యాఘట్టనోద్ధూతదు
స్తరధూళీపటలప్రభూతనిబిడధ్వాంతప్రవిధ్వంసకృ
త్కరశాతాసిగదాదిహేతిరుచు లాకాశంబు నిండఁ బయ
చ్చురదృక్కుల్ మిఱుమిట్లు గొల్ప సమరోత్సాహంబు సంధిల్లఁగన్. 848

చ. తలకొని సైనికుల్ గవిసి తారొకొని వేరొకొని పాసి డాసి యం
కిలి గొన కెమ్మ లమ్ములఁ బగిల్చి నొగి ల్చితరేతరుల్ తలల్
నలియఁగ మొత్తియొత్తి నయనంబుల నిప్పులు రాల లీల నో
దలలు లలాటముల్ ఘనగదాహతి నొంచి కలంచి పోరఁగన్. 849

వ. అయ్యవసరంబునఁ బ్రద్యుమ్నుండు గనుంగొని, 850

మ. అనయంబుం గలుషించి సౌభపతి మాయాకోట్లు చంచచ్ఛరా
సననిర్ముక్తనిశాతదివ్యమహితాస్త్రశ్రేణిచేఁ దత్క్షణం
బున లీలాగతి నభ్రగుల్ మనములక్ భూషింప మాయించె న
వ్వనజాతాప్తుఁడు భూరిసంతమసమున్ వారించుచందంబునన్. 851

వ. మఱియును. 852

చ. అతిరథికోత్తముం డన నుదంచితకాంచనపుంఖపంచవిం
శతివిశిఖంబుల న్నతనిసైనికపాలుని నొంచి యుగ్రుఁడై
శతశతకోటికోటినిభసాయకముల్ వరఁగించి సాల్వభూ
పతికటకుదంబు నొంచి లయభైరవుఁడై వెడిఁ బేర్చి వెండియున్. 853

చ. పదిపదియస్త్రులఁ మనుజపాలవరేణ్యుల నొంచి రోషముం
గదురఁగ మూఁడుమూఁడుశితకాండములఁ రథదంతివాజులం
జదియఁగ నేసి యొక్కొకనిశాతకరంబున సైనికావళిఁ
మదము లడంచి యి ట్లతఁ డమానుషలీలఁ బరాక్రమించినన్. 854

క. దుర్మానవహారునద్భుత, కర్మమునకు నుభయసైనికప్రకరంబుల్
నిర్మలమతి నుతియించిరి, భర్మాచలధైర్య విగతభయుఁ బ్రద్యుమ్నున్. 855

వ. అయ్యవసరంబున. 856

ఉ. సాంబుని సాల్వభూవిభుఁడు సాయకజాలము లేసి నొంచినన్
జాంబవతీతనూభవుఁడు చాపము సజ్యము నేసి డాసి సా
ల్వాం బడియేనుతూపుల నవోన్నతవక్షము గాఁడ నేసి శా
తాంబకవింశతి న్నతనిసౌభక మల్లలనాడ నేసినన్. 857

చ. గదుఁడు మహోగ్రవృత్తి నిజకార్ముకనిర్గతవిస్ఫురద్విధుం
తుదవదనాభబాణవితతుల్ వరఁగించి విరోధిమస్తముల్
గుదులుగ గ్రుచ్చి యెత్తుచు నకుంఠితవిక్రమకేళిలోలుఁ డై
చదల సురల్ నుతింప రథిసత్తముఁ డొప్పె నరేంద్రచంద్రమా. 858

ఉ. సాత్యకి చండరోషమున సాల్వమహీవరుభూరిసౌభసాం
గత్యచతుర్విధోగ్రబలగాఢతమగపటలంబు భాసురా
దిత్యమయూఖపుంజరుచితీవ్రశరంబుల చూపి సైనిక
స్తుత్యపరాక్రమప్రకటదోర్బలుఁ డై విలసిల్లె భూవరా. 859

ఉత్సాహము. భానువిందుఁ డుద్ధతి విపక్షపక్షసైన్యదు
ర్మానకాననానలోపమానచండకాండసం
తాన మూన నేసి చూర్ణితంబు చేసెఁ జాపవి
ద్యానిరూఢి దేవతానితాన మిచ్చ మెచ్చఁగాన్. 860

ఉత్సాహము. చారుదేష్ణుఁ డాగ్రహించి శత్రుభీషణోగ్రదో
స్సారదర్ప మేర్పడఁ నిశాతబాణకోటిచే
దారుణప్రతాపసాల్వదండనాథమండలిన్
మారి రేఁగినట్లు పిల్కుమార్చి వేర్చి యార్చినన్. 861

క. శుకుఁ డాయోధనవిజయో, త్సుకమతి బాహాబలంబు సొప్పడ విశిఖ
ప్రకరంబులఁ దను శౌర్యా, ధికుఁ డన విద్వేషిబలతతిం బరిమార్చెన్. 862

ఉ. సారణుఁ డేపుమై గదిసి శాత్రవవీరులు సంచలింప దో
స్సార మెలర్పఁ గుంతశరశక్తిగదాకుఠారికాదిహేతులఁ
వారక వాజిదంతిరథవర్గములం దునుమాడి కాల్వురఁ
వీరముతోడఁ బంపె జమువీటికిఁ గాఁపుర ముగ్రమూర్తి యై. 863

క. అక్రూరుఁడు దదనుజులు న,వక్రపరాక్రమము మెఱసి వైరుల బాహా
విక్రమమున వధియించిరి, చక్రప్రాసాదివివిధసాధనములచేన్. 864

మ. కృతవర్మకీర్తినాయకుండు విశిఖశ్రేణిం బ్రమత్తారివ్యూ
శ్రితవర్మంబులఁ జించి మేనుల శతచ్ఛిద్రంబులం జేయ న
ద్భుతకర్మం బని సైనికుల్ వొగడ శత్రుల్ దూలుచో సంగర
కీర్తిధర్మంబుఁ దలంచి కాచె రథికశ్రేష్ఠుండు భూమీశ్వరా. 865

వ. అయ్యవసరంబున సాల్వుండు గోపోద్దీపితమానసుం డై యుండ మాయావిదం

బకం బైనసౌభకం బప్పుడు. 866

సీ. ఒకమాటునభమునఁ బ్రకటంబుగాఁదోఁచు నొకమాటుధరణిపై నొయ్యనిలుచు
నొకమాటు శైలమస్తకమున వర్తించు నొకపరి చరియించు నుదధినడుము
నొక్కతోయంబున నొక్కటియైయుండు నొక్కెడఁ గనుఁగొనఁ బెక్కు లగును
నొకమాటుసాల్వసంయుక్తమై పొడసూపు నొకతోయమన్నియు నుడిగితోఁచు

ఆ. నొక్కతేప కొఱవి యుడుగక త్రిప్పిన, గతి మహోగ్రవృత్తిఁ గాన వచ్చు
మఱియుఁ బెక్కుగతుల నరివరుల్ గలఁగంగఁ, దిరిగె సౌభకంబు ధీవరేణ్య. 867

వ. ఇవ్విధంబున సౌభకంబు వర్తించుటంజేసి యదుసైన్యంబులచే బ్రద్ధ్యంబు
నొందిననిజసైన్యంబుల మరలం బురికొల్పి సాల్వుం డప్పుడు. 868

క. స్ఫురదనలాభశరంబులు, పొరిఁ బొరిఁ బుంఖానుపుంఖములుగా నేయం
దెరలియు మరలియు మురిసియు,విరిసియుఁ బిఱుతినక పోరె వెస యదుబలముల్. 869

క. అయ్యెడ మానము వదలక, డయ్యక మగపాడితో దృఢంబుగఁ బోరన్
దయ్య మెఱుంగును నెక్కటి, కయ్యం బపు డయ్యెఁ బేరు గలయోధులకున్. 870

క. మును ప్రద్యుమ్నకుమారుని, ఘననిశితాస్త్రములచేతఁ గడు నొచ్చినసా
ల్వునిమంతిరి ద్యుమనాముఁడు, సునిశితగద చే నమర్చి సురుహితశక్తిన్. 871

చ. వెరవును లావుఁ జేవయును వీరముఁ బీరముఁ గల్గి డాసి యా
సరసిజనాభనందనువిశాలభుజాంతరముం బగిల్చినన్
విరవిరవోయి మేను నిడువెండ్రుక వెట్టఁగఁ జేతిసాధనో
త్కరములు దేరిపై వదలి కస్నులు మూయుచు మూర్ఛ నొందినన్. 872

ఆ. సమరధర్మవేది సమధికనయవాది, దారుకునిసుతుండు ధైర్యయుతుఁడు
రథముఁ దోలికొనుచు రణభూమి వెడలి వే, చనియె మూర్ఛ దేఱి శంబరారి

ఉ. సారథిఁ జూచి యిట్లనియె శాత్రవవీరులు నూచి నవ్వఁగా
దేరు రణక్షితిన్ వెడలఁ దెచ్చితి తెచ్చితి దుర్యశంబు పం
కేరుహనాభుఁడున్ హలియు గేలి గొనన్ యదువంశసంభవుల్
బీరము దప్పి యిప్పగిదిఁ బెల్కుటి పోవుదురే రణంబునన్. 874

వ. అనిన నతం డతని కిట్లనియె. 875

క. రథి రిపుచే నొచ్చిన సా,రథియును సారథియు నొవ్వ రథియును గావం
బృథుసమరధర్మ మిఁక న,వ్యథచిత్తుఁడ వగుచుఁ గడఁగు వైరుల గెలువన్. 876

వ. అనిన విని. 877

ఉ. సంచితభూరిబాహుబలశౌర్యుఁడు సారథిమాట కాత్త మో
దించి రవిప్రకాండరుచిదీపితచాపముఁ డాల్చి మార్వి సా
రించి గుణధ్వనిన్ బృహదరిప్రకరంబుల భీతి ముంచి తో
లించె రథంబు మేదిని చలింపఁగ నాద్యుమువీఁద నేర్పునన్. 878

వ. అట్లు డగ్గఱి. 879

చ. అరితను వప్పబాణముల నాగ్రహవృత్తిఁ బగిల్చి నాల్గిటం
దురగములఁ వధించి యొకతూపునసారథిఁ ద్రుంచి రెంట ని
ష్ఠురతరకేతుచాపములు చూర్ణము చేసి యొకమ్మునఁ భయం
కరముగఁ ద్రుంచె నాద్యమునికంఠ మకుంఠితవిక్రమోద్ధతిన్. 880

మ. కని సాంబప్రముఖాధియోధవరు లుత్కంఠాత్ము లై మానకే
తను నగ్గించి సువర్ణపుంఖనిశితాస్త్రశ్రేణి సంధించి సా
ల్వునిసై న్యావలిమస్తముల్ వెరవు లావుఁ మీఱఁగా నొక్కయొ
త్తున వే త్రుంచిరి తాటిపండ్లు ధరఁ దోడ్తోరాల్చుచందంబునన్. 881

వ. ఆట్టియొడ. 882

స్రగ్ధర. కూలున్ గుట్టింబు లేనుంగులు ధరఁ గెడయున్ గుప్పలై నుగ్గునూచై
వ్రాలున్ దేరుల్ హతం బై వడిఁ బడు సుభటవ్రాతముల్ శోణితంబుల్
గ్రోలున్ మాంసంబు నంజాం గొఱకు నెముకలన్ గుంపు లై సోలుచున్ బే
తాళక్రవ్యాదభూతోత్కరములు జత లై తాళముల్ దట్టి యాడున్. 883

వ. మఱియు నొక్కయొడ. 884

సీ. ఖండితశుండాలగండముల్ నక్రముల్ భూరితుండంబులు భుజగసమితి
పదతలంబులు గచ్ఛపంబులు దంతముల్ శుక్తులు గుంభనిర్ముక్తమౌ క్తి
కములు రత్నములు వాలములు జలూకముల్ మెడలు భేకంబులు మెఱపు రొంపి
ప్రేవులు పవడంపుఁదీవెలు నరములునాఁచు మజ్జంబు ఫేనంబు లస్థి
ఆ. సైకతములు రక్తచయము తోయంబులు, నొరగునెడల నొరలుమొఱలు ఘనత
రంగరవముగా మతంగజాయోధన, స్థలము జలధిఁ బోల్పఁ దగె నరేంద్ర. 885

వ. ఇవ్విధంబున యదుసాల్వబలంబులు సలంబునఁ బరస్పరజయకాంక్షలం దలపడి పోరుపూర్వపశ్చిమసముద్రంబులవడువున నిరువదియేడుదినంబు లతిఘోరంబు గాఁ బోరునెడ నింద్రప్రస్థపురంబుననుండి ద్వారకానగరంబునకు నగధరుండు సనుదేర ముందటం గాన వచ్చుదుర్నిమిత్తంబులం గనుంగొని కృష్ణుండు దారు కునిం జూచి యిట్లనియె. 886

శా. కంటే దారుక దుర్నిమిత్తము లనేకంబుల్ మహాభీలముల్
మింటన్ మేదినిఁ దోఁచు చున్నయవి నెమ్మిన్ ఖాండవప్రస్థ మే
నుంటం జై ద్యహితక్షితీశ్వరులు మాయోపాయు లై మత్పురి
న్లైంటింపం జనుదేరఁ బోలుదురు పోనీ తేరు వేగంబునన్. 887

వ. అని యతిత్వరితగతిం జనుదెంచి తత్సూరంబు డగ్గఱి మహాబలపరాక్రమంబులం
బ్రతిపక్షబలంబుతోడం దలపడి పోరుయదుబలంబులను నభోవీథి నభేద్యమా
యావిడంబనంబునఁ బ్రతివీరు లెంతకాలంబునకు నేయుపాయంబునను సాధింప
నలవి గానిసౌభకవిమానంబునం దున్న సాల్వునిం గని తద్విమానంబు డాయం

దనతేరు దోల సారథిని నియమించి కదియం జనుమురాంతకుని వీక్షించి యదు
నైనికప్రకరంబులు పరమానందంబునం బొందిరి మృతప్రాయంబు లై యున్న
నైన్యంబులఁ గనుంగొని సౌభకపతి విక్రమక్రియాకలాపుం డగుచు నురవడించి.

చ. మిడుఁగుఱు లెల్లెడం జెదర మింటను మంటలు వర్వ ఘంటికా
ఘణఘణభూరినిస్వననికాయమునఁ హరిదంతరాళముల్
వణఁక మహోగ్రశక్తిఁ గొని వారక దారుకుమీఁద వైవ దా
రుణగతి నింగినుండి నిజరోచులతోఁ బడుచుక్కఁ వైవడిన్. 889

క. వడిఁ జనుదేరఁగఁ గని య,ప్పుడు నగధరుఁ డలఁతిలీలవోలెఁ దానిం
బొడిపొడి యై ధరఁ దొరఁగఁగ, నడుమన వెసఁ ద్రుంచె నొక్క నారాచమునన్.

చ. గురుభుజుఁ డంతఁ బోవక యకుంఠితశూరత శత్రుసైన్యముల్
దెరలఁగ నుగ్రతం గొఱవిఁ ద్రిప్పినవైవడి మింట దిర్దిరం
దిరుగుచు దుర్నిరీక్ష్య మగుదీపితసౌభము సాల్వుఁ జండభా
స్కరకిరణాభపోడశనిశాతశరంబుల గాఁడ నేసినన్. 891

చ. కడు వడి నల్గి వాఁడు నిజకార్ముకమున్ జలదస్వనంబుకై
వడి మెరయించుచున్ వెడఁదవాతిశరంబులఁ బద్మలోచను
న్నెడమభుజంబు గాఁడ వడి నేసిన దెం పతి చేతికార్ముజ్
విడిచె రథంబుపై గగనవీథి సురల్ భయ మంది చూడఁగన్. 892

క. హాహా యని భూతావలు, లాహాకారములు సేయ నంతట దేఁటి
న్నాహరిఁ గనుఁగొని యతఁ డు, త్సాహంబునఁ బలికె బాహుశౌర్యస్ఫూర్తిన్.

చ. నలినదళాక్షు మత్సఖుఁడు నాఁ దగుచైద్యుఁడు గోరినట్టికో
మలి నవినీతిమైఁ దగవు మాలి వరించితి వంతఁ బోక దో
ర్బలమున ధర్మనందనుసభాస్థలి నేరుతి యున్నవాని న
చ్చలమునఁ జంపి తట్టికలుషంబున నేఁడు రణాంగణంబునన్. 894

క. తల చెడి పాఱక బాహా, బల మొప్పఁగ నాదుదృష్టిపథమున ధృతితో
నిలిచిన నిమ్మురవిశిఖా, వ్రుల ముంచి మదీయసఖుని సూ డిటు దీర్తున్. 895

చ. అనిన మురాంతకుండు దరహాసము మోమునఁ దొంగలింప సా
ల్వునిఁ గని యోరి లావు బలువుం గలపోటరివోలెఁ బ్రేలె దే
మనినను బాటు సన్నిహిత మాట యొఱుంగవు మూఢచిత్త వో
మ్మని గదఁ గేలఁ ద్రిప్పి యభియాతిని శత్రుని వ్రేసె నుద్ధతిన్. 896

వ. అట్లు వ్రేసిన. 897

క. పెనుమూర్ఛ నొంది వెస ము,క్కున వాతను నెత్తు రొల్కఁ గొంతవడికి నొ
య్యన తెలిసి నిలువరింపక, చనె వాఁడు నదృశ్యుఁ డగుచు సౌభముఁ దానున్.

899

వ. అయ్యవసరంబున.

తే. గగనమందుండి యొకఁ డార్తుఁ డగుచు వచ్చి, నందనందనుపాదారవిందములకు
వందనముసేసి యానకదుందుభిని మ,హోగ్రుఁ డై పట్టితెచ్చె సాల్వుండు గడఁగి.

తే. దేవ మీ కెఱిఁగింపఁగాఁ దివిరి యిటకు, దేవకీదేవి నన్నుఁ బుత్తెంచె ననఁగ
విని సరోరుహానాభుండు ఘనవిషాద,మగ్నుఁ డయ్యెను గురుమీఁదిమమతఁజేసి.

క. నరగంధర్వాసురాసుర, వరులకు నిర్జింప రానివాఁడు బలుం డే
మఱి కరయ హీనబలుచేఁ, బరికింపఁగ నెట్లు పట్టువడెనొకో యనుచున్. 902

903

వ. మఱియును.

క. భావంబు గలఁగ నాహా, దైవకృతం బెవ్వరికిని దప్పింపఁగ రా
దేవిధి నైనను నని శో, కావిలమతిఁ బలుకుచున్న నత్తఱి వాఁడున్. 904

వ. తనమాయాబలంబునఁ గ్రమ్మఱిం దోఁచి కృతకవసుదేవునిం గల్పించి యతనిం బంధించి కొనితెచ్చి పుండరీకాక్షు నిరీక్షింపు భవజ్జనకుండు వీఁడె యిప్పుడు నీవు గనుంగొన వీనితలఁ ద్రుంతు నింక నెవ్వనికిం గా మనియెదు కావం గలశక్తిగల దేనిం గావు మని దురాలాపంబు లాడుచు మృత్యుజిహ్వాకరాళం బైనకర వాలంబు గేలంబూని జళిపించుచు నమ్మాయావసుదేవునిశిరంబు దునిమి తన్మస్తకంబు గొని వియద్వర్తి యై చరియించుసౌభకవిమానంబు సొచ్చె నంత గోవిందుండు గొంతదడవు మనంబున ఘనం బగుశోకంబునం గుందుచుండి యాత్మసైనికులు దెలుపం దెలివొంది యది మదీయాతం బైనసాల్వునిమాయోపాయంబని యెఱింగె నంతం దనకు వసుదేవుండు పట్టువడె నని చెప్పినదూతయు నమ్మాయాకళేబరంబును నాకర్ణింప విచిత్రంబుగా మాయం బైపోయె ననంతరంబ. 905

క. మును లపుడు గొంద అచటికిఁ, జనుదెంచి విమోహి యైనజలజదళాక్షుం
గనుఁగొని సమధికభక్తిఁ, వినయంబునఁ బలికి రంత విష్ణుఁ జిష్ణున్. 906

సీ. కమలాక్ష సర్వలోకములందు సర్వమానవులు సంసారనానావిధిక
దుఃఖాబ్ధిమగ్నులై తుదిఁ జేర నేరక వికలత్వమునఁ బొందువేళ నిన్నుఁ
దలఁచి దుఃఖంబులఁ దరియింతు రట్టిసద్గుణనిధి వై దేవకోటి కెల్లఁ
బట్టుఁగొమ్మె పరబ్రహ్మాఖ్యఁ బొగడొంది పరమయోగీశ్వరప్రకరగూఢ

తే. పరచిదానందదివ్యరూపమున వెలుఁగు, దనఘు నీ వేడ నీచజన్మాత్మజనిత
ఘనభయస్నేహమోహాశోకంబు లేడ, ననుచు సంస్తుతి నేసి వా రరిగి రంత.

చ. హరి దనమీఁద ఘోరనిశితాశుగజాలము లేయుసాల్వభూ
వరు వధియింపఁ గోరి బహువారిదనిర్గతభూరివృష్టివి
స్ఫురణ ననూనతీవ్రశరపుంజములన్ గగనంబుఁ గప్పి క్ర
చ్చఱి రిపుమౌళిరత్నమును జాపము వర్మముఁ ద్రుంచి వెండియున్. 908

మ. విततక్రోధముతోడఁ గృష్ణుఁడు జగద్విఖ్యాతశౌర్యక్రియా

ద్ధతశక్తి వడిఁ ద్రిప్పి మింట మెఱుఁగుల్ దట్టంబుగాఁ బర్వ ను
గ్రతఁ జంచద్గద వైచి త్రుంచె వెసఁ జూర్ణం బై ధర్ణ రాల వా
యతభూరిత్రిపురాభముఁ మహితమాయాశోభముఁ సౌభమున్. 909

వ. అట్లు కృష్ణుం డమ్మయనిర్మితమాయావిమానంబు నిజగదాహతి నింతింతలు
తునియ లై సముద్రమధ్యంబునం దొరంగం జేసిన సాల్వుండు గోటిలు వెఱికిన
భుజంగంబుభంగి గం డడంగి విన్న నై విగతమాయాబలుం డయ్యును బొలి
వోవనిబీరంబున వసుధాతలంబునకు డిగ్గి యాగ్రహంబున.

910

క. కరమునఁ బవినిభ మగుభీ,కరగద ధరియించి కదియఁగాఁ జనుదేర
మురహరుఁ డుద్ధతి సాల్వని,కరము గదాయుక్తముగను ఖండించె నృపా. 911

క. అంతం బోవక కినుక న,నంతుఁడు విలయార్కమండలాయతరుచిదు
ర్దాంతం బగుచక్రంబు ని,తాంతంబుగఁ బూన్చి సాల్వధరణిపుమీఁదన్. 912

క. గురుశక్తి వైచి వెస భా,సురకుండలమకుటరత్నశోభిత మగుద
చ్ఛిరము వడిఁ ద్రుంచె నింద్రుఁడు, వరకులిశముచేత వృత్రు వధియించు క్రియన్.

శ్రీకృష్ణుండు దంతవక్రుని సంహరించుట

వ. ఇట్లు మాయావి యైనసాల్వుండును సౌభకంబును గృష్ణుచేతం బొలియుటఁ
గనుంగొని నిజసఖు లగుసాల్వసౌంద్రకశిశుపాలురకుఁ బారలౌకిక క్రియలు
మైత్రిం గావించి దంతవక్రుం డతిభీషణాకారంబుతో నప్పుడు.

914

చ. పెటపెటఁ బండ్లు గీటుచును బెట్టుగ మ్రోయుచుఁ గన్నుఁగ్రేవలం
జిటచిట విస్ఫులింగములు సింద మహోద్ధతపాదఘట్టనన్
నట నిట నై ధరిత్రి వడఁకాడ వడిన్ గద కేలఁ ద్రిప్పుచున్
మిటమిట మండు వేసవిని మించుదివాకరుఁ బోలి యుగ్రతన్.

915

చ. వడిఁ జనుదేరఁ జూచి యదువల్లభుఁ డుల్లము పల్లవింప న
ప్పుడు గదఁ గేలఁ బూని రథముఁ రయ మొప్పఁగ డిగ్గి యుగ్రతం
గడఁగి విరోధికి న్నెదురుగాఁ జన వాఁ డతిసీచవర్తి యై
యడరుచు నట్టహాసముఖుఁ డై వలచే గదఁ ద్రిప్పుచున్ హరిన్.

916

వ. కనుంగొని పరిహాసోక్తులుగా ని ట్లనియె నీవు మదీయభాగ్యంబునంజేసి నేఁడు
నాదృష్టిపథంబునకు గోచరుండ వైతివి మిత్రద్రోహి వైననిన్ను మాతులేయుం
డ వని మున్నింపక దేహంబునందు వర్తించు నుగ్రవ్యాధి నౌషధాదిక్రియల నివ
ర్తింపం జేయుచికిత్సకునిచందంబున బంధురూపశాత్రవుండవు గావున నిన్ను
దంభోళిసంరంభగంభీరం బైనమదీయగదాదండహతిం బరేతనివాసంబున కనిచి
మున్ను నీచేత నిహతు లైననాదుసఖులఋణంబుఁ దీర్తు నని దుర్భాష లాడు
చు డగ్గఱి.

917

చ. పెనుగదఁ బూన్చి కృష్ణుతల బెట్టుగ మొత్తిన నంకుశాహతిన్

గనలెడిగంధసింధురమునైవడి సింధురభంజనుండు పెం
పున పవిభాసమానగదఁ బూని మహోగ్రతఁ ద్రిప్పి దంతవ
క్రునియురమున్ బగిల్చినఁ బగులొగ్గునుచున్ రుధిరంబు గ్రక్కుచున్. 918

వ. తత్క్షణంబ పర్వతాకారం బగుదేహంబుతో నొఱలుచు నేలం గూలి కేశపాశం
బులు సిక్కువడఁ దన్నుకొనుచుఁ బ్రాణంబులు విడిచె నప్పుడు నిఖలభూతం
బులు నాశ్చర్యంబు నొందఁ దద్గాత్రంబుననుండి యొక్కసూత్తతేజంబు వెలు
వడి గోవిందునిదేహంబుఁ బ్రవేశించె నయ్యవసరంబున నగ్రజుమరణంబు గనుం
గొని కుపితుం డై కనుంగవల నిప్పు లుప్పతిల్ల విధూరధుండు గాలానలజ్వాలా
భీలకరాళం బైనకరవాలంబును బలకయుం గేలం దాల్చి దామోదరుదెసకుఁ
గవయుటయుం గనుంగొని. 919

చ. జలరుహలోచనుండు నిజసాధన మై తనరారుచక్రమున్
వలనుగఁ బూన్చి వైవ నది వారక వానిశిరంబు ద్రుంచె న
బ్బలియుఁడు సౌభసాల్వశిశుపాలసహోదరతత్సహోదరా
వలుల వధించి తత్కులమువారి ననేకులఁ ద్రుంచె నీగతిన్. 920

921

వ. అయ్యవసరంబున.

క. నరమునియోగిసురాసుర, గరుడోరగసిద్ధసాధ్యగంధర్వనభ
శ్చరకిన్నరకింపురుషులు, హరిమహిమ నుతించి రద్భుతానందములన్. 922

వ. మఱియు నప్సరోజనంబులు నృత్యంబులు సలుప వేల్పులు కుసుమవర్షంబులు
గురియ దేవతూర్యంబు లవార్యంబులై మొరయ యదువృష్ణిప్రవరులు సేవింపఁ
బరమానందంబునుం బొంది నిజవిజయాంకితంబు లైనగీతంబుల వందిజనంబులు
పంకీర్తనంబులు సేయ నతిమనోహరవిభవాభిరామంబును నూతనాలంకారం
బును నైనద్వారకానగరంబు శుభముహూర్తంబునం బ్రవేశింపం జనునెడ.

క. పురసతులు విరులు లాజలు, గురుసౌధాగ్రములనుండి కురియఁగ వికచాం
బురుహాక్షుం డంతఃపుర, వర మర్థిం జొచ్చి వైభవం బలరారన్. 924

వ. అట్లు యోగీశ్వరేశ్వరుండును షడ్గుణైశ్వర్యసంపన్నుండును నిఖిలజగదీశ్వరుం
డును నైనపురుషోత్తముండు సుఖం బుండె నంత. 925

క. కౌరవపాండవపృథుసమ, రారంభ మెఱింగి తీర్థయాత్ర నెపము గా
సీరాంకుఁ డుభయకులులకు, నారయ సముఁ డగుటఁ జేసి యరిగె నరేంద్రా.

బలరాముండు తీర్థయాత్రకుఁ జనుట

వ. అట్లు సని మొదలం బ్రభాసతీర్థంబున నవగాహంబు సేసి యందు దేవర్షిపిత్ర్య
తర్పణంబులు సంప్రీతిం గావించి విమలతేజోధను లగుభూసురప్రవరులు దనతో
నరుగుదేరం గదలి చలిక్రమంబున సరస్వతియు బిందుసరోవరంబును వజ్ర
తీర్థంబును విశాలానదియు సరయువును యమునయు జాహ్నవీతీర్థంబునుం

గనుంగొనుచు నచట నచట నవగాహన దేవర్షిపితృతర్పణ బ్రాహ్మణసంతర్పణంబులను భూసురయుక్తుం డై నడపుచుం జని సకలలోకస్తుత్యంబును నిఖిలమునిశరణ్యంబు నగునైమిశారణ్యంబు సొచ్చి యందు దీర్ఘసత్రంబు నడపుచున్నమునిజనంబులం గనుంగొనిన వారును బ్రత్యుత్థానంబు నేసి రామునకు వినతు లై యాసనపూజావిధానంబులు గావించిన నతండును బ్రముదితమానసుం డగుచు సపరివారంబుగా: గూర్చున్న రొడ. 927

క. ఆనెఱిఁ దనుఁ గని ప్రతత్యు, త్థాననమస్కారవిధులు దగ నడపకపెం
పూనినపీఠముపై నా, సీనుం డగుసూతు శేముషీనిఖ్యాతున్. 928

వ. కనుంగొని యతనిసమీపంబున నున్నవిప్రవరులం జూచి రాముండు రోషించి వీఁడు నన్నుఁ గని లేవ కుండుటకు హేతు వెయ్యదియొకో యీప్రతిలోమజాతుండు మునిగణసభాస్థలంబునఁ దా నొక్కముఖ్యుండపోలె దురభిమానంబున శక్తిమనుమనివలనం గొన్నికథలు గాథలు గఱచి విద్వద్గణ్యనివిధంబున విట్టివీఁగెడును నీచాత్ముం డభ్యసించువిద్య లెల్లను మనంబున విచారించి చూచిన మదకారణంబులు గాని సత్త్వగుణగరిష్ఠంబులు గావు ధర్మసంరక్షణంబు సేయ నవతరించినమాకు నిట్టిదుష్టమర్దనం బవశ్యకర్తవ్యం బని తలఁచి హస్తంబున ధరించిన కుశాగ్రంబున నాసూతుని వధించిన నక్కడిమునీంద్రు లెల్ల హాహాకారంబులతోడం దాలాంకునిం జూచి యి ట్లనిరి. 929

క. అనఘా యితనికి బ్రహ్మో, సన మే మిచ్చుటను నీవు సనుదే నితఁ డా
సనము దిగఁ డయ్యె నింతయు, మును నీమది నెఱుఁగ సర్థముం గలదె హలీ.

క. ఎఱిఁగెఱిఁగి బ్రహ్మహత్యా, దురితంబున నీమనంబు దూఁకొనెఁ బాపో
త్తరణప్రాయశ్చిత్తము, దొరఁకొని కావింపు మయ్య దుర్జనహరణా. 931

వ. అదియునుం గాక పరమపావనుండ వైననీవు ధర్మంబు దప్పిన నెవ్వరు మాన్పం గలరు కావునఁ బ్రాయశ్చిత్తంబు గైకొని నడప కున్న ధర్మంబు నిలువ దట్లు గావున దీనికిం బ్రతీకారంబు వుట్టింపు మనిన నతండు వారలం గనుంగొని తామసంబున నిట్టిపాపంబు సేయంబడియె దీనికి ముఖ్యపక్షంబునఁ బ్రకృతి యె ఱింగింపుండు వీనికి నాయువును బహుసత్త్వంబును నొసంగిన మీ కిష్టం బగునట్లు నాయోగమాయచేఁ గావింతు నన నమ్మునులు నీయస్త్రమాహాత్మ్యంబునకు మృత్యువునకు మాకు నెవ్విధంబున వైకల్యంబు నొంద కుండు నట్లు గావింపు మనిన నతం డందఱిం జూచి యప్పుడు. 932

క. ధాత్రీవరసమధికచా,రిత్రుఁడు హలపాణి వలికె ధృతి నాత్తా వై
పుత్రకనామాసి యనుప, విత్రశ్రుతివాక్యసరణి విశదం బగుటన్. 933

క. ఈసూతసూనుఁ డిపుడు ము,హాసత్త్వము నాయువును ననామయమును వి
ద్యాసామర్థ్యము గలిగి సు,ధీసత్తములార యాకృతిఁ బ్రవిలసిల్లున్. 934

వ. అని సూతుం బునర్జీవితుంగాఁ జేసి మునులం జూచి యి ట్లనియె. 935

తే. ఏ నెఱుంగక చేసినయీయవజ్ఞ, శాంతి యొంద నేయది యభీష్టంబు మీకు
దానిఁ గావింతు ననిన మోదంబు నొంది, పలికి రత్తాపనులు హాలపాణిఁ జూచి.

చ. హాలధర యిల్వలుం డనుసురారితనూజుఁడు పల్వలుండు నాఁ
గలఁ డొకదానవుండు బలగర్వమునం బ్రతిపర్వమందు న
చ్చలమున వచ్చి మాసవనశాలల మాత్రసురాస్రపూయవి
ట్పలలము లోలిమైఁ గురిసి పాడఱిఁ జేయును యజ్ఞవాటముల్. 937

వ. కావున నాదుష్టదానవుం ద్రుంచుటయు మాకుం గరంబు సంతసం బగు నంత
మీఁద నీవు విమలచిత్తుండ వై భారతవర్షంబునం గలతీర్థంబులు ద్వాదశమా
సంబు లవగాహనంబు సేయు మ ట్లయిన సర్వపాపనిష్కృతి యగు నని పలుకు
నంతం బర్వసమాగమం బైన. 938

సీ. మునులు యజ్ఞక్రియోన్ముఖు లౌటఁ గనుఁగొని
పఱతెంచి యసుర తద్భవనములను
రక్తవిణ్మూత్రసురామాసంజాలంబు
నించి హేయంబు గావించి పెలుచ
బెందూళి తాలును బెల్లలు నురలెడు
చక్రానిలము వీచి చదల నపుడు
గాటుకకొండసంగతిఁ బొల్చు మేను తా
మ్రశ్మశ్రుకేశసమాజములును

తే. నవ్యచర్మాంబరము భూరినాసికయును, గఱకుమిడిగ్రుడ్లు నిప్పులు గ్రక్కుదృష్టి
వ్రేలుపెదవులు దీర్ఘకరాళజిహ్వ, కయ్యును ముడివడ్డబొమలును గలుగువాని.

మహాస్రగ్ధర. కనియెం బాలాంకుఁ డుద్యత్కటచటులనటత్కాలదండాభశూలున్
జనరక్తాసిక్తతాలున్ సమధికసమరోత్సాహలోలుం గఠోరా
శనితుల్యోదగ్రదంష్ట్రాజనితశిఖికణాచ్ఛాదితాశాంతరాళున్
హననవ్యాపారశీలున్ వ్రతిదృఢఘనమస్తాస్థిమాలుం గరాళున్. 940

ఉ. వెండియుఁ గ్రొమ్మెఱుంగు లుడువీధి వెలుంగఁగ నుల్లసద్గదా
దండముఁ గేలఁ ద్రిప్పుచు నుదారత రా బలభద్రుఁ డాసురో
ద్దండవిభూతు లౌముసలదారుణలాంగలముల్ దలంప మా
ర్తాండనిభంబులై యెదురఁ దత్క్షణమాత్రన తోఁచినఁ వెసన్. 941

వ. అట్లు సన్నిహితంబు లైనతనకార్యసాధనంబు లగునిజసాధనంబులు ధరియించి
యప్పుడు. 942

చ. గగనమునం జరించుసురకంటకుకంతము చేతినాఁగటం

దగిలిచి రోఁక లెత్తి బెడిదం బడరఁ నడునెత్తి మొత్తినఁ
బుగబుగ నెత్తు రొల్కఁ నిల బోరగిలం బడె వజ్రధారచేఁ
దెగి ధరఁ గూలుభూరిజగతీధరముం బురుడింప బెట్టుగాన్. 943

వ. అట్లు పల్వాలుండు మడిసిన. 944

క. మునివరులు గామపాలుని, వినుతించిరి వేయువేలవిధముల వృత్రుం
దునిమినయింద్రుని నమరులు, వినుతించినరీతి నపుడు విమలచరిత్రా. 945

తే. అంత నభిషిక్తుఁ జేసి యత్యంతసురభి, మంజులామ్లానకంజాతమాలికయును
నంచితాభరణములు దివ్యాంబరములు, నర్థి నిచ్చినఁ దాల్చి యాహవోద్ధరుండు.

క. దేవేంద్రుఁ బోలి యొప్పెను, ధీవిలసితుఁ డగుచు మునితతిఁ వీడ్కొనితఁ
సేవించుచుఁ గతిపయవి, ప్రావలి సనుదేరఁ గౌశికాఖ్యంబునకున్. 947

వ. చని యమ్మహానదిం గృతస్నానుండై యచ్చోటు వాసి సరయువునందుఁ గ్రుంకు లిడి ప్రయాగ నవగాహనంబు సేసి దేవర్షిపితృతర్పణంబు లాచరించి పులస్త్యాశ్రమంబు సొచ్చి గోమతిం దర్శించి గండకినది నుత్తరించి విదళితభవపాశయగు విపాశయందుఁ దోఁగి శోణనదంబున నాప్లావితుండై గయ నాడి గంగాసాగరసంగమంబు దర్శించి మహేంద్రనగంబున కరిగి. 948

క. రాముఁడు గనుఁగొనె భార్గవ, రామఁ రజనీశకులధరావరనగసు
త్రామఁ సన్నుతసుగుణ, స్తోముం గారుణ్యసీమసుజనలలామున్. 949

ఆ. కని నమస్కరించి కౌతుకం బలరార, నతని వీడుకొని హలాయుధుండు
గొమరు మిగిలి సప్తగోదావరికి నేఁగి, యందుఁ దీర్థమాడి యచటు గదలి. 950

వ. వేణీపంపాసరస్సులం జూచి భీమనది కేఁగి యందుఁ గుమారస్వామిని దర్శించి శ్రీశైలంబునకుం జని వేంకటాచలంబు దర్శించి కామకోటిశక్తిని నిరీక్షించి కాంచీపురంబుఁ గాంచి కావేరికిం జని యమ్మహావాహిని నవగాహనంబు సేసి. 951

స్రగ్ధ. సేవించెఁ రంగధామఁ శ్రితనివహపయస్సింధుసంపూర్ణసోముం
గావేరీమధ్యసీమఁ ఘనకలుషమహాకాలకూటోగ్రభీమఁ
దేవారిశ్రీవిరామఁ దివిజవినుతసందీపితానంతనామఁ
ధీవిజ్ఞానాభిరాముం ద్రిభువనవిలసద్దేవతాసార్వభౌమున్.

వ. అచ్చోటు వాసి వృషభాద్రి నెక్కి హరిక్షేత్రంబు ద్రొక్కి మధురాపురంబున కరిగి సేతుబంధనంబు మెట్టి యచటం బదివేలపాఁడిమొదవుల భూసురుల కిచ్చి రామేశ్వరుం దర్శించి తామ్రపర్ణికిం జని మలయాచలం బెక్కి యగస్త్యునిం గని నమస్కరించి దక్షిణసముద్రంబు దర్శించి కన్యాఖ్యదుర్గాదేవి నుపాసించి పంచాప్సరం బనుతీర్థంబున నాప్లవసం బాచరించి గోకర్ణంబున నిందుమౌళిని దర్శించి ద్వీపవతి యైనకామదేవిని వీక్షించి తాపిం బయోష్ణిని దర్శించి నిర్వింధ్యంబు గడచి దండకావనంబున కరిగి మాహిష్మతీపురంబున వసియించి మను

తీర్థం బాడి క్రమ్మఱిం బ్రభాసతీర్థంబునకు వచ్చి యచ్చటిబ్రాహ్మణజనంబుల
వలనం బాండవధార్తరాష్ట్రులభండనంబునందు సకలరాజలోకంబు పరలోక
గతు లగుటయు వాయునందనసుయోధనులు గదాయుద్ధసన్నద్ధు లై యుండు
టయు నెఱింగి వారల వారించుతలంపున నచ్చటికిం జని. 953

తే. ధర్మనందనుఁ దనకు వందనము సేయు
కృష్ణు నరు మాద్రిసుతుల వీక్షించి యేమి
వలుక కుగ్రగదాదండపాణు లగుచుఁ
గ్రోధమునఁ బోరుభీమదుర్యోధనులను. 954

వ. చూచి వారల డాయం జని యి ట్లనియె. 955

సి. వీరపుంగవులార వినుఁడు మీలోపల భూరిభుజాసత్త్వమున నొకండు
ప్రకటితాభ్యాససంపద్విశేషంబున నొక్కఁడు నధికుఁడై యుంటఁజేసి
సమబలు లటు గాన చర్చింపఁగా నిందు జయ మొక్కనికి లేదు సమరమందుఁ
గాన యూరక పోరఁగా నేల మీకని వారింప ననోన్యవైరములను

తే. నడరి తొల్లింటిదుర్భాష లాత్మలందుఁ
దలఁచి తద్భాషణము లపథ్యములు గాఁగ
మొక్కలంబునఁ బోర నాముష్టికాసు
రారి వీక్షించి వీరిశుభాశుభములు. 956

వ. ఎట్లు గావలయు నట్ల యయ్యెడుం గాక యని యచ్చోట నిలువక యుగ్రసేనాది
బంధుప్రకరంబులు పరితోషంబున నెదురొక్కఁ ద్వారకాపురంబు సొచ్చి
యందుండి మగిడి నైమిశారణ్యంబునకుం జని యందులమునిపుంగవు లనుమ
తింప నచ్చట నొక్కమఖంబు గావించి బహుదక్షిణ లొసంగి యంచితజ్ఞాన
పరిపూర్ణ లగునట్లుగా వరం బిచ్చి రేవతియునుం దానును బంధుజ్ఞాతియుతం
బుగా నవభృథస్నానం బాచరించి యనంతరంబ. 957

చ. విలసితమాల్యచందననవీనవిభూషణరత్నవస్త్రముల్
పొలుపుగఁ దాల్చి యంచితవిభూతిఁ దలిర్చెను బూర్ణచంద్రికా
కలితసుధాంశురేఖ నెసకం బెసఁగఁ నిజబంధులోచనో
త్పలచయ ముల్లసిల్లఁ బరిపాండురచారుయశోవిలాసుఁ డై. 958

క. ఇవ్విధంబున ననంతుండు నప్రమేయుండును మాయామానుషవిగ్రహుండు
నసంఖ్యబలశాలియు నైనబలదేవుం డతివైభవంబున నిజపురంబు ప్రవేశించి
సుఖం బుండె నని చెప్పి యి ట్లనియె. 959

➖ కు చే లో పా ఖ్యా న ము ➖

క. హలధరుఁ డమర్త్యచరితుం, డలఘుభుజాబలుఁ డొనర్చునద్భుతకర్మం
బులు పెక్కు నాల్గుమోములు, గలమేటియు లెక్కఁ బెట్టఁ గలఁడె నరేంద్రా.

చ. అనిన మునీంద్రుఁ గన్గొని ధరాధిపుఁ డిట్లను బద్మపత్త్రలో
చనునియనంతవీర్యగుణసంపద వేమఱు విన్న నైననుం
దనియదు చిత్త మచ్యుతకథావిభవం బొకమాటు వీనులఁ
వినిన మనోజపుష్పశరవిద్ధుఁడు నైన విరామ మొందునే. 961

వ. అదియునుం గాక. 962

చ. హరి భజియించుహస్తములు హస్తము లచ్యుతుఁ గోరిమ్రొక్కుత
చ్ఛిరము శిరంబు చక్రధరుఁ జేరినచిత్తము చిత్త మిందిరా
వరుఁ గనుదృష్టి దృష్టి మురవైరి నుతించినవాణి వాణి య
క్షురుకథ లానుకర్ణములు కర్ణము లై విలసిల్లుఁ బో భువిన్. 963

క. హరిపాదతీర్థసేవా, పరుఁ డై విలసిల్లునట్టిభాగవతునివి
స్ఫురితాంగము లంగము లా, పరమేశ్వరు నెఱుఁగ నాకుఁ బలుకు మునీంద్రా.

సీ. అనుడు వేదవ్యాసతనయుఁ డాయభిమన్యుతనయునిఁ జూచి యిట్లనియెఁ బ్రీతి
జనవర గోవిందసఖుఁడు కుచేలుండు నానొప్పవిప్రుండు మానధనుఁడు
విజ్ఞానరాగాదివిరహితస్వాంతుండు శాంతుండు ధర్మవత్సలుఁడు ఘనుఁడు
విజితేంద్రియుఁడు బ్రహ్మవేత్త దారిద్ర్యంబు బాధింప నొరులఁ గార్పణ్యవృత్తి

తే. నడుగఁ బోవక తనకుఁ దా నబ్బినట్టి, కాసు పదివేలనిష్కముల్ గాఁ దలంచి
యాత్మ మోదించి పుత్రదారాభిరక్షి, యొకవిధంబున నడపుచు నుండు నంత.

సీ. లలితపతివ్రతాతిలకంబు వంశాభి
జాత్య తదాభర్త్య దుస్సహాదరిద్ర
పీడచేఁ గడునొచ్చి పెదవులు చడుపుచు
శిశువు లాఁకటిచిచ్చుచేఁ గృశించి
మలమల మాఁడుచు మానసం బెరియంగఁ
బట్టెఁ డోరెము మాకుఁ బెట్టు మనుచుఁ
బత్రభాజనధృతపాణు లై తనుఁ జేరి
వేఁడిన వీనులు సూఁడినట్లు

తే. యైన నొకనాఁడు వగచి నిజాధినాథుఁ, జేరి యిట్లని పలికె నోజీవితేశ
తట్టుముట్టాడునిట్టివేదఁటిక మిట్లు, నొంప దీని కుపాయ మూహింప వైతి.

వ. అని మఱియు నిట్లనియె. 967

తే. బాలసఖుఁ డై నయప్పద్మపత్త్రనేత్రుఁ, గాన నేఁగి దారిద్ర్యాంధకారమగ్ను
లై నమము నుద్ధరింపును హరికృపాక, టాక్షరవిదీప్తి వడసి మహాత్మ నీవు. 968

వ. మఱియును. 969

చ. వరదుఁడు సాధుభక్తజనవత్సలుఁ డార్తశరణ్యుఁ డింటిరా
వరుఁడు దయాపయోధి భగవంతుఁడు కృష్ణుఁడు దాఁ గుశస్థలీ

పురమున యాదవప్రకరముల్ భజియింపఁగ నున్నవాఁడు నీ
వరిగిన నిన్నుఁ జూచి విభుఁ డప్పుడ యిచ్చు ననూననంపదల్. 970

మ. కలలోనం దను మున్నెఱుంగనిమహాకష్టాత్ముఁ డైనట్టిదు
ర్బలుఁ డాపత్సమయంబునన్ నిజపదాబ్జాతంబు లుల్లంబులోఁ
దలఁప న్నంతన మెచ్చి యార్తిహరుఁ డై తనన్నన నిచ్చున్ సుని
శ్చలభక్తిన్ భజియించువారి కిడఁడే సంపద్విశేషోన్నతుల్. 971

క. అని చెప్పిన నమ్మానిని, సునయోక్తుల కలరి భూమిసురుఁ డాకృష్ణుం
గన నేఁగుట యిహపరసా,ధన మగు నని మదిఁ దలంచి తనసతితోడన్. 972

తే. నీవు సెప్పినయట్ల రాజీవనేత్ర, పాదపద్మంబు లాశ్రయింపంగఁ జనుట
పరమశోభన మాచక్రపాణి కిపుడు, గాని కేమైనఁ గొంపోవఁ గలదె మనకు. 973

తే అనిన నయ్యింతి యూఁగాక యనుచు విభుని
శిథిలవస్త్రంబుకొంగునఁ బృథుకతండు
లముల నొకకొన్ని ముడిచి నెయ్యమున ననుపఁ
జనియెఁ గోవిందదర్శనోత్సాహి యగుచు. 974

వ. అట్లు సనుచుం దనమనంబున. 975

సీ. ద్వారకానగరంబు నేరితిఁ జొత్తును భాసురాంతఃపురవాసి నైన
యప్పుండరీకాక్షు నఖిలేశు నెబ్భంగిఁ దర్శింపఁగలనొ తద్ద్వారపాలు
రెక్కడివిప్రుఁడ విం దేల వచ్చెద వని యడ్డపెట్టిరే నపుడు వారి
కే మైనఁ బరిదాన మిచ్చి చొచ్చెద నన్న నూహింప నర్థశూన్యుండ నేను

తే. ఐన నాభాగ్య మతనిదయార్ద్రదృష్టి
గాక తలపోయఁగా నొండు గలదె యాతఁ
డేల నన్ను నుపేక్షించు నేటిమాట
లనుచు నాద్వారకాపుర మతఁడు సొచ్చి. 976

వ. ఇట్లు ప్రవేశించి రాజమార్గంబునఁ జని చని కక్ష్యాంతరంబులు గడచి చని
ముందట. 977

సీ. విశద మై యొప్పుపోడశసహస్రాంగనాకలితవిలాససంగతిఁ దనర్చి
మహనీయతపనీయమణిమయగోపురప్రాసాదసౌధహర్మ్యములు సూచి
మనము బ్రహ్మానందమునుబొందఁ గడునుబ్బి సంతోషబాష్పముల్ జడిగొనంగఁ
బ్రకట మై విలసిల్లునొకవధూమణిమందిరమున నింతులు చామరములు వీవఁ

తే. దనరుమృదుహంసతూలికాతల్పమందుఁ
దానుఁ బ్రియయును బహువినోదములఁ దనరి
మహితలావణ్యమన్మథమన్మథుండు
ననఁగఁ జూపట్టుపుండరీకాయతాక్షు. 978

సీ. ఇందీవరశ్యాము వందితసుత్రాముఁ గరుణాలవాలు భాసురకపోలుఁ
గౌస్తుభాలంకారుఁ గామితమందారు సురుచిరలావణ్యు సురశరణ్యు
హర్యక్షనిభమధ్యు నఖిలలోకారాధ్యు ఘనచక్రహస్తు జగత్పవిత్రస్తు
ఖగకులాధిపయానుఁ గౌశేయపరిధానుఁ బన్నగశయను నబ్జాతనయను
తే. మకరకుండలసదూభషు మంజుభాషు
నిరుపమాకారు దుగ్ధసాగరవిహారు
భూరిగుణసాంద్రు యదుకులాంభోధిచంద్రు
విష్ణు రోచిష్ణు జిష్ణు సహిష్ణుఁ గృష్ణు. 979

మ. కని డాయం జనునంతఁ గృష్ణుఁడు దళత్కంజాతముఁ డప్పేదవి
ప్రుని నశ్రాంతదరిద్రపీడితుఁ గృశీభూతాంగు జీర్ణాంబరు
ఘనతృష్ణాతురచిత్తు హాస్యనిలయు ఖండోత్తరీయుం గుచే
లుని నల్లంతనె చూచి సంభ్రమవిలోలుం డై దిగెం దల్పమున్. 9.0

క. కరి మర్థి నెదురుగాఁ జని, పరిరంభణ మాచరించి బంధుస్నేహ
స్ఫురణం దోడ్తెచ్చి సమా,దరమునఁ గూర్చుండఁ బెట్టెఁ దనతల్పమునన్. 981

తే. అట్లు గూర్చుండఁ బెట్టి నెయ్యమునఁ గనక,కలశసలిలంబుచేఁ గాళ్లు గడిగి భక్తి
దజ్జలంబుల తనదుమస్తమునఁ చాల్చి, లలితమృగమదఘనసారమిళిత మైన.

తే. మలయజము మేన జొబ్బిల్ల నలఁది యంత
శ్రమము వాయంగఁ దాళవృంతమున విసరి
బంధురామోదకలితధూపంబు లొసఁగి
మించుమణిదీపముల నివాళించి మఱియు. 983

వ. సురభికుసుమమాలికలు సిగముడిం దుఱిమి కర్పూరమిళితతాంబూలంబు నిడి ధేనువు నొసంగి సాదరంబుగా స్వాగతం బడిగిన నప్పు డవ్విప్రుండు మేనం బుల కాంకురంబు లంకురింప నానందబాష్పజలబిందుసందోహం బయ్యె నట్టియెడం బద్మలోచనుండు మన్నించునంగనామణి యగురుక్మిణి కరకంకణరవంబు లొల యం జామరలు వీవఁ దజ్జాతవాతంబున ఘర్మసలిలంబు నివారించు చుండఁ జూచి శుద్ధాంతకాంతానివహంబులు దమమనంబుల నద్భుతం బంది యి ట్లనిరి.

ఉ. ఏమితపంబు సేసె నొకొ యీధరణీదివిజోత్తముండు తొల్
బామున యోగివిస్ఫురదుపాస్యకుఁ డై తనరారునీజగ
త్స్వామి రమాధినాథునిజతల్పమునన్ వసియించి యున్నవాఁ
డీమహనీయమూర్తి కెనయే మునిపుంగవు లెంతవారలున్. 985

వ. అదియునుం గాక. 986

చ. తనమృదుతల్పమందు వనితామణి యైనరమాలలామపొం
దును నెడఁగాఁ దలంపక యదుప్రవరుం డెదు రేఁగి మోదమున్

దనుకఁగఁ గౌఁగిలించి యుచితక్రియలం బరితుష్టుఁ జేయుచుఁ
వినయమునఁ భజించె ధరణీసురుఁ డెంతటిభాగ్యవంతుఁడో. 987

వ. అనునయ్యవసరంబున. 988

క. మురసంహరుఁడు కుచేలుని, కరము గరంబునఁ దెమల్చి కడఁకఁ మన మా
గురుగృహామున వర్తించిన, చరితము లని కొన్ని నుడివి చతురత మతియున్.

సీ. బ్రాహ్మణోత్తమ వేదపాఠనలబ్ధదశిత గలచారువంశంబువలనఁ
బరిణయం బైనట్టిభార్య సుశీలవర్తనములఁ దగ భవత్సదృశ యగునె
తలఁప గృహక్షేత్రధనదారపుత్రాదులందు నీచిత్తంబు సెంద కుంట
తోఁచు చున్నది యేను దుదిలోకసంగ్రహార్థంబు కర్తాచరణంబు సేయు

తే. గతి మనంబుల గామమోహితులు గాక, యర్థిమై యుక్తకర్మంబు లాచరించి
ప్రకృతిసంబంధములు వాసి భవ్యనిష్ఠ,దవిలియుందురు కొంద ఉత్తములు భువిని.

వ. అని మతీయు ని ట్లనియె. 991

క. ఎఱుఁగుదువె మనము గురుమం,దిరమున వసియించి యతఁడు దెలుపఁగ వరుస
ఎఱుఁగఁగ వలసినయర్థము, లెఱిఁగి పరిజ్ఞానమహిమ లెఱుఁగుట లెల్లన్. 992

వ. అని మతీయు గురుప్రశంస సేయం దలంచి యి ట్లనియె. 993

తే. తివిరి యజ్ఞానతిమిరప్రదీప మగుచు
నవ్యయం బైనబ్రహ్మంబు ననుభవించు
భరితసత్త్వుండు సత్కర్మనిరతుఁ డతుల
భూసురశ్రేష్ఠుఁ డనఘుండు బుధనుతుండు. 994

వ. అమ్మహాత్మునివలన సకలవర్ణాశ్రమంబులవారికి నేను విజ్ఞానప్రదుండ నగుగురుండ
నై యుండియు గురుభజనంబు పరమధర్మం బని యాచరించితి నది గావున.

క. భూసురుల కెల్ల ముఖ్యుఁడ, నై సకలకులాశ్రమంబులందును నెపుడుఁ
ధీసుజ్ఞానప్రదుఁ డన, దేశికుఁ డన నొప్పు చుందు ధృతి నెల్లెడలన్. 996

తే. అట్టివర్ణాశ్రమంబులయందు నర్థ
కుశలు లగువారు నిఖిలైకగురుఁడ నైన
నాదువాక్యంబుచే భవార్ణవము పెలుచ
దాఁటుదురు మత్పదాంబుజధ్యానపరులు. 997

వ. అదియునుం గాక సకలభూతాత్మకుండ నైనయేను దపోవ్రతయజ్ఞదానశమద
మాదులచేత సంతసింపను గురుజనంబులఁ బరమభక్తి సేవించువారలం బరిణ
మింతు నని చెప్పి మతీయు మనము గురుమందిరంబున నున్నయెడ నొక్కనాఁడు
గురుపత్నియుక్తుల మై యింధనార్థం బడవికిం జనిన నయ్యవసరంబున. 998

సీ. ఘుమఘుమారావసంకులఘోరజీమూతపటలసంఛన్నాభ్రభాగ మగుచుఁ
జటులఝంఝానిలోత్కటసముద్ధూతనానావిధజంతుసంతాన మగుచుఁ

జండడి గ్వోదండతుండనిభాఖండవారిధారాపూర్ణవసుధ మగుచు
విద్యోతమానోగ్రఖద్యోతకిరణజిద్విద్యుద్విచ్ఛటావిభవ మగుచు
తే. నడరి జడి గురియఁగ నినుఁ డస్తమింప, భూరినీరంధ్రనిబిడాంధకార మేచి
సూచికాభేద్య మై వస్తుగోచరంబు, గానియట్లుండ మనము నవ్వానఁ దడిసి
తే. బయలు గొందియుఁ బెనుమిట్టు పల్లనులును
రహితసహితస్థలంబు లేర్పఱుప రాక
యున్నయత్తటి మనము నొండొరులచేతు
లూఁతగాఁ గొని నడచుచు నుండునంత. 1000
క. బిసబిస నెప్పుడు నుడుగక, విసరెడివలిచేత వడఁకు విడువక మనముం
బస చెడి మార్గముఁ గానక, మసలితి మంతటను నంశుమంతుఁడు బొడిచెన్.
క. తెలతెలవాఱెడివేళం, గలకల మని పలికెఁ బక్షిగణ మెల్లెడలన్
మిలమి లని ప్రొద్దుపొడుపున, ధళధళ మను మెఱుఁగు దిగ్వితానము నిండెన్.
క. అప్పుడు సాందీపని మన, చొ ప్పరయుచు వచ్చి వాననోఁకునను వలిం
దెప్పిఱేలుటఁ గని ఖేదం, బుప్పతిలం బలికె నకట యోవటులారా. 1003
చ. కటకట యిట్లు మాకొఱకుఁగాఁ జనుదెంచి మహాటవిక్ర సము
త్కటపరిపీడ నొందితిరి గావున శిష్యులు మాఋణంబుఁ నీఁ
గుట కిది కారణంబు సమకూరెడిఁ బో యిట మీఁద మీకు వి
స్ఫుటధనబంధుదారబహుపుత్రవిభూతిజయాయురున్నతుల్. 1004
క. అని గారవించి యాయన, మనలం దోడ్కొనుచు నాత్మమందిరమునకుం
జనుదెంచుట లెల్లను నీ, మనమునఁ దలఁతే మటంచు మఱియుం బలికెన్.
వ. అనఘా మన మధ్యయనంబు సేయుచు ననోన్యస్నేహవాత్సల్యంబులం జేయు
కృత్యంబులు మఱవవు గదా యని యవి యొల్లం దలంచి యాదుమాధవపురు
రాలాపంబులు విని యతనిఁ గనుంగొని కుచేలుం డి ట్లనియె. 1006
క. వనజోదర గురుమందిర, మున మనము వసించునాఁడు ముదమునఁ గావిం
పనిపను లెవ్వియుఁ గలవే, విను మవి య ట్లుండ నిమ్ము విమలచరిత్రా. 1007
క. గురుమతిఁ దలఁపఁగఁ ద్రిజగ, ద్గురుఁడ వనం దగిననీకు గురుఁ డనఁగా నొం
డొరుఁ డెవ్వఁ డింతయును నీ, కరయంగ విడంబనంబ యగుఁ గాదె హరీ.
వ. అని సాభిప్రాయంబుగాఁ బలికినపలుకులు విని సమస్తభావాభిజ్ఞుం డైనపుండరీ
కాక్షుండు మందస్మితసుందరవదనారవిందుం డగుచు నతనిం జూచి నీ విచ్చటికి
వచ్చునప్పుడు నాయందులభక్తిం జేసి నాకు నుపాయనంబుగా నేమిపదార్థంబు
దెచ్చితి వప్పదార్థంబు లేశమాత్రం బైనఁ బదివేలుగా నంగీకరింతు నట్లుగాక
నీచవర్తనుం డై మదభక్తిం దగులనిదుష్టాత్ముండు హేమాచలతుల్యం బైన
పదార్థంబు నొసంగిన నది నామనంబునకు సమ్మతంబు గాదు కావున. 1009

క. దళ మైనఁ బువ్వ మైనను, ఫల మైనను సలిల మైనఁ బాయనిభ క్తిం
గొలిచినజను లర్పించిన, నెలమిఁ రుచిరాన్నముగనె యేను భుజింతున్.

క. అని పద్మోదరుఁ డాడిన, వినయోక్తుల కాత్మ నలరి విప్రుఁడు దాఁ దె
చ్చినయడుకులు దగ నర్పిం, పను నేరక మోము వాంచి పలుకక యున్నన్.

వ. అవ్విప్రుండు సనుదెంచినకార్యంబు కృష్ణుండు దనదివ్యచి త్తంబున నెఱింగి యితం
డు పూర్వభవంబున నైశ్వర్యకాముండై నన్ను సేవింపం డైన నిక్కచేలుండు
నిజకాంతాముఖోల్లాసంబుకొఱకు నాయొద్దకుఁ జనుదెంచినవాఁ డితనికి నిం
ద్రాదులకుం బడయ రానిబహువిధంబు లైనసంపద్విశేషంబు లీక్షణంబ యొ
డఁ గూర్చువలయు నని తలంచి యతండు జీర్ణవస్త్రంబుకొంగున ముడిచితెచ్చిన
యడుకులముడియఁ గని యిది యేమి యని యొయ్యన యమ్ముడియఁ దనకర
కమలంబుల విడిచి యయ్యడుకులు కొన్ని పుచ్చుకొని యివియ సకలలోకంబు
లను నన్నును బరితృప్తిం బొందింపఁ జాలు నని యప్పుడు. 1012

క. మురహరుఁడు పిడికెఁడడుకులు, గర మొప్పఁగ నారగించి కౌతూహలి యై
మఱియును బిడికెఁడు గొనఁ ద,త్కర మప్పుడు వట్టిఁ గమల కరకమలములన్.

క. సొం పారఁగ నతనికి బహు,సంపద లందింప నివియ చాలును నీక భ
క్తింపఁగ వలవదు త్రిజగ,త్సంపత్కర దేవదేవ సర్వాత్మ హరీ. 1014

వ. అని యిట్లు వారించె నక్కచేలుండును నారాత్రి గోవిందుమందిరంబునఁ దనకు
హృదయానందకరంబు లగువివిధపదార్థంబు లనుభవించి మృదులశయ్యాతలం
బున నిద్రించి తనమనంబునం దన్ను సమధికస్వర్గభోగానుభవుం గాఁ దలంచుచు
మఱునాఁ డరుణోదయంబున మేల్కని కాలోచితకృత్యంబులు దీర్చి యిందిరా
రమణుండు దన్నుఁ గొంతద వ్వనిపి యామంత్రితుం జేయుఁ జనుచు నందనంద
నసందర్శనానందలోలాత్ముం డై తనమనంబున నిట్లనియె. 1015

క. నాపుణ్య మరయ నెట్టిదొ, యాపుణ్యనిధిం బ్రశాంతు నచ్యుతు నఖిల
వ్యాపకు బ్రహ్మణ్యునిఁ జి, ద్రూపకుఁ బురుషోత్తమునిఁ బరుం గనుఁగొంటిన్.

సీ. పరికింపఁ గృపణస్వభావుండు నైనట్టియే నేడ నిఖిలావనీశ్వరి యగు
నిందిరాదేవికి నెనయంగ నిత్యనివాసుఁ డై యొప్పునవ్వాసుదేవుఁ
డేడ న న్నర్థిమైఁ దోడఁబుట్టినవానికైవడిఁ గౌఁగిటఁ గదియఁ జేర్చి
దైవంబుఁగా నన్ను భావించి నిజతల్పమున నుండి సత్క్రియల్ వూని నడపి

తే. చారునిజవధూకరసరోజాతకలిత, చ్ఛామరావిలమున గతశ్రమునిఁ జేసి
శ్రీకుచాలిప్తచందనాంచితకరాబ్జ, తలములను నద్దు లొత్తె వత్సలత మెఱసి. 1018

వ. కావున.

ఉ. శ్రీనిధి యిట్లు నన్నుఁ బచరించి ఘనంబున విత్తమేమియు
న్నినితెఱంగు గానఁబడె నెన్న దరిద్రుఁడు సంపదంధుఁ డై

కానక తన్నుఁ జేరఁ డని కాక శ్రితార్తిహరుండు సత్కృపాం
భోనిధి సర్వవస్తుపరిపూర్ణునిఁగా ననుఁ జేయ కుండునే. 1019

వ. అని తనమనంబున వితర్కించుచు నిజపురంబునకుం జని చని ముందట. 1020

సీ. భానుచంద్రప్రభాభాసమానస్వర్ణచంద్రకాంతోపలసౌధములును
గలకంఠశుకనీలకంఠసముత్కంఠమానితకూజితోద్యానములును
ఫుల్లసితాంభోజహల్లకకహ్లారకైరవోల్లసితకాసారములును
మణిఖచితకనకకంకణముభాభరణవిభ్రాజితనాసనాజినములుఁ

తే. గలిగి చెలువొందుసదనంబు గాంచి విస్మ
యమును బొందుచు నెట్టిపుణ్యాత్ముఁ డుండు
నిలయ మెఱుఁగ యపూర్వ మై నెగడె మహిత
వైభవోన్నతలక్ష్మీనివాస మగుచు. 1021

వ. అనితలపోయు చున్న యవసరంబున. 1022

తే. దివిజవనితలఁ బోలెడు తెఱఁగు లపుడు, డాయ నేతెంచియిందువిచ్చేయుఁడనుచు
విమలసంగీతనృత్యవాద్యములు సెలఁగ, గరిమఁదోడ్కొనిచనిరంతిపురమునకును.

వ. ఇట్లు సనుదేర నతనిభార్య యైనసతీలలామంబు దనమనంబున నానందరసమగ్న
యగుచు. 1024

సీ. తనవిభురాక ముందటఁ గని మనమున హర్షించి వైభవం బలర మనుజ
కామినీరూపంబు గైకొన్నయిందిరావనితచందంబున దనరు చున్న
కలకంఠి తనవాలుఁగన్నుల క్రేవల నానందబాష్పంబు లంకురింప
నతనిపాదంబుల కాత్మలో మ్రొక్కి భావంబున నాలింగనంబు సేసె

తే. నాథరాదేవుఁ డతులదివ్యాంబరాభ, రణవిభూషిత లై రతిరాజుసాయ
కములగతి నొప్పుపరిచారికలు భజింప, లలితసౌభాగ్య యగునిజలలనఁ జూచి.

క. ఆనారీరత్నంబును, దానును ననురాగరసము దళుకొ త్తఁగ ని
ర్వానందము నొందుచుఁ బెం, పూనినహరిలబ్ధవైభవోన్నతి మెఱయన్.

సీ. కమనీయపద్మరాగస్తంభకంబులుఁ గొమరారుపటికంపుఁగుడ్యములును
మరకతనవరత్నమయకవాటంబులుఁ గీలితహరినీలజాలకములు
దీపితచంద్రకాంతోపలవేదులు నంచితవివిధపదార్థములును
దగుహంసతూలికాతల్పంబులును హేమలాలితశయనస్థలములుఁ దనరు

తే. సమధికోత్తుంగభద్రపీఠములసిరులు, మానితోన్నతచతురంతయానములును
వలయుసద్వస్తుపరిపూర్ణవాటికలును, గలిగి చెలువొందుమందిరం బెలమిఁ జొచ్చి.

వ. సుఖంబున నుండునట్టియెడం దనకు మనోవికారంబులు వొడమ కుండ వర్తించు
చు నిర్మలం బగుతనమనంబున ని ట్లను నింతకాలం బత్యంతదురంతం బగుదారి
ద్ర్యదుఃఖార్ణవంబున మునింగియున్న నాకుం గడపటఁ గలిగినవిధంబున నిప్పుడు.

ఆ. ఎన్నఁగ్రొత్త లైనయిట్టిసంపదలు నా, కబ్బ దెల్ల హరిదయావలోక
నమునఁజేసి కాదె నలినాతుసన్నిధి, నగుచు నేను నరుగుటయును. 1029

క. ననునావృత్తాంతంబును, దనమనమునఁ గనియు నేమి దడవక ననుఁ బొ
మ్మని యాసంపద లెల్లను, నొనరఁగ నొడఁగూర్చి నన్ను నొడయనిఁ జేసెన్.

వ. అట్టిపురుషోత్తముండు భక్తినిష్ఠు లైనసజ్జనులు లేశమాత్రం బగుపదార్థంబైన భక్తిపూర్వకంబుగా సమర్పించిన నది కోటిగుణితంబుగాఁ గైకొని మన్నించుటకు నిదియ దృష్టాంతంబు గాదె మలినదేహుండును జీర్ణాంబరుండు నని చిత్తంబున హేయంబుగాఁ బాటింపక నాచే నున్నయడుకు లాదరంబున నారగించి నన్నుం గృతార్థునిం జేయుట యతనినిశ్చేతుకదయయకాదె యట్టికారుణ్యసాగరుం డైనగోవిందునిచరణారవిందంబులయందులభక్తిప్రతిభవంబును గలుగుంగాక యని యప్పుండరీకాతునియందులతాత్పర్యంబునం దగిలి బత్నిసమేతుండై నిఖలభోగంబులయందు నాసక్తిం బొరయక రాగాదివిరహితుండును నిర్వికారుండును నై యఖలక్రియలందు ననంతునియనంతధ్యానసుధారసంబునం జొక్కుచు విగతబంధసుం డై యపవర్గప్రాప్తి నొందె మఱియును. 1031

ఆ. దేవదేవుఁ డఖిలభావజ్ఞుఁ డాశ్రిత, వరదుఁ డైనహరికి ధరణిసురులు
దైవతములు గాన ధారుణీవివిజుల, కంలె దైవ మొకఁడు గలదె భువిని

క. మురహరుఁ డిట్లు కుచేలునిఁ జరితార్థునిఁ జేసినట్టిచరితము వినుస
త్పురుషుల కిహపరసుఖములు, హరిభక్తియు యశముఁ గలుగు నవనీనాథా.

శ్రీకృష్ణుఁడు సకుటుంబముగా గ్రహణస్నానమునకుఁ బోవుట

వ. అనిన మఱియుఁ బరాశరపౌత్రున కర్జునపౌత్రుం డిట్లనియె. 1034

ఆ. దుష్టశిక్షణంబు దురితసంహరణంబు, శిష్టరక్షణంబుఁ జేయఁ దలఁచి
భువిని మనుజుఁ డగుచుఁ బుట్టినశ్రీకృష్ణు, విమలచరిత మెల్ల విస్తరింపు.

వ. అనిన శుకుం డిట్లనియె. 1036

సీ. ధరణీశ బలుఁడును సరసిజోదరుఁడు నవోన్నతసుఖలీల నుండునంతఁ
జటులోగ్రకల్పాంతసమయమందునుబోలె దృగసహ్యమై సముద్దీప్త మగుచు
రాజిల్లుసూర్యోపరాగంబు సనుదెంచు నెఱిఁగి భూజను లెల్ల వరుసఁ గదలి
మును జమదగ్ని రాముఁడు పూని ముయ్యేడుమాఱులు ఘనబలోదారుఁ డగుచు

తే. నిజభుజాదండమండితనిబిడనిశిత, చటులదంభోళిరుచిరభాస్వత్కుఠార
మహితధారావినిర్భిన్నమనుజపాల, దేహనిర్ముక్తరుధిరప్రవాహములను. 1037

తే. ఏనుమడువులు గావించె నెచటనేని, నట్టిపావనసుక్షేత్ర మగుస్యమంత
పంచకంబున కపుడు సంభ్రమముతోడఁ, జనిరి బలకృష్ణులును సంతసం బెలర్ప.

వ. ఇట్లు నిష్కర్ము లైనరామకృష్ణులు లోకధర్మానపాలనప్రవర్తనులై ద్వారకానగర రక్షణంబు నకుఁ బ్రద్యుమ్నగదసాంబసుచంద్ర శుకసారణానిరుద్ధకృతవర్మాది

యోధవరుల నియమించి తాము నక్రూరవసుదేవోగ్రసేనాదిసకలయాదవులుం గాంతాసమేతు లై స్రక్చందనాభరణవస్త్రాదులు ధరియించి శోభనాకారంబుల తోడం బుష్పకవిమానంబు లనం బొలుచునరదంబులను మేఘంబుల ననుకరించు గజంబులను మనోవేగంబు లైనతురంగంబుల నెక్కి వియచ్చరులం బురుడించు పురుషులు దమ్ము సేవింపం జని యప్పుణ్యతీర్థంబుల నవగాహనంబు సేసి యుప వసించి యనంతరంబ. 1039

క. భూసురవరులకు ననుపమ, వాసోలంకార ధేనువసురత్న ధరి
త్రీసుమహితవస్తువు లు,ల్లాసంబున దాన మిచ్చి లాలితు లగుచున్. 1040

క. పునరవగాహనములు పెం, పొనరం గావించి బంధుయుక్తముగా భో
జనకృత్యంబులు దీర్చి స,దనురాగము లుల్లసిల్ల నచ్చోటఁ దగన్. 1041

క. ఘనశాఖాకీర్ణము లై, యినరశ్ములు దూఱ నీక యెసకం బెసఁగ
ననిచినపొన్న లనీడల, ననిచినవేడుకల నందనందనముఖ్యుల్. 1042

క. తనరినపల్లవరుచిరా, సనముల నాసీను లగుచు సత్సుఖగోష్ఠిం
బెను పొందఁగ నట వసియిం, చినచోఁ దత్పుణ్యతీర్థసేవారతులై. 1043

వ. మున్న చనుదెంచి యున్న మత్స్యశీనరకోసలవిదర్భకురుసృంజయకాంభోజ కేకయమద్రకుంత్యారట్టకేరళాదిభూపతులును మఱియుం దక్కినరాజవరులును హితులును నందగోపాదిగోపాలురును గోపికాజనంబులును ధర్మరాజాను గతులై వచ్చిన భీష్మద్రోణధృతరాష్ట్రగాంధారీకుంతీపాండవతద్ధారనివహసంజయ విదుర కృప కుంతిభోజ విరాట భీష్మక నగ్నజిద్ద్రుపద శైబ్యధృష్టకేతు కాశిరాజ దమఘోషవిశాలాక్షమైథిలయుధామన్యుసుశర్మ్మలును సపుత్రకుం డైనబాహ్లీ కుండును మొదలుగా ననేకులు నుగ్రసేనాదియాదవప్రకరంబులం బూజలం దృప్తులం జేసిన వారసుం బ్రముదితాత్ములై రయ్యెడ. 1044

క. ఆరాజులు గాంచిరి నిజ, నారీయుతు నంగనాపరివార్త
ధీర్త దానవకులసం, హార్త గోపీమనోవిహారు నుదారున్. 1045

వ. కని యమ్మాధవబలదేవులు సేయుసముచితపూజావిధానంబులఁ బరితృప్తులై యమ్ముకుందుసాన్నిధ్యంబు గలిగి తదీయసంపద్విభవాభిరాములై విలసిల్లు చున్న యుగ్రసేనాదియదువృష్ణిపుంగవులం జూచి వారలతోడ నారాజనరులు మా ధవుండు విన ని ట్లనిరి. 1046

మ. మనశాస్త్రంబులు వాక్కులక్ మనములక్ మాంగల్యముం బొంది పా
వన మై యొప్పెడి నేరమావిభునిభాస్వత్పాదపంకేజసే
చనతోయంబుల నేమహత్తునిపదాబ్జాతంబు లెందేని సో
కినచో నెల్లను ముక్తిహేతు వగు నీకృష్ణుండె పో చూడఁగన్. 1047

చ. సనకసనందనాదిమునిసత్తము లంచితయోగదృష్టిచే

బనివడి యాత్మలఁ వెదకి పట్ట నగోచర మైనమూర్తి యి
ట్లనవరతంబు మాంసనయనాంచలగోచరుఁ డయ్యె నట్టి యే
మన నగు వీరిపుణ్యమున కాదట నెట్టితపంబు సేసిరో. 1048

మ. నిరయస్వర్గము లాత్మఁ గైకొనక తా నిర్వాణమార్తినయా
హరిఁ జూడఁ హరితోడఁ బల్క హరిమే నంటఁ హరిం బాడఁగా
హరితో నేఁగ సహాసనాస్తరణశయ్యావాసు లై యుండఁగఁ
హరిబంధుత్వసఖిత్వముల్ గలుగుభాగ్యం బెట్లు సిద్ధించెనో. 1049

తే. అనుచు యాదవవృష్ణిభోజాంధకులును
హరిదయాలబ్ధనిఖిలార్థు లగుచు నున్న
మునికిఁ దమచిత్తములఁ బలుమాఱుఁ బొగడి
పరిణమించిరి యంత నప్పాండుమహిషి. 1050

1051

వ. అప్పుడు.

క. తనసుతులకు గాంధారీ, తనయులు గావించు నపకృతంబుల కాత్మ
ఘనముగ నెరియుచు నచ్చటఁ, గనుఁగొనె వసుదేవు విగతకల్మషభావున్. 1052

1053

వ. అట్లు గనుంగొని యతనితో ని ట్లనియె.

క. ఓయన్న పాండుతనయులు, నీయల్లు రడవులయందు నెఱి మృగములలోఁ
బాయనియిడుములఁ బడ గరు, ణాయత్తుల రగుచు మీర లరయఁగ వలదే.

1055

వ. అని బహుప్రకారంబుల సంతాపించుచు మఱియు ని ట్లనియె. 1056

క. అతిబలవంతపువిధి దాఁ, బ్రతికూలం బైనఁ గలరె బంధువు లనుచుఁ
ధృతి గలఁగ బాష్పజలపూ,రితలోచన యగుసహోదరిం జూచి యనెన్.

సీ. తల్లి నీకేల సంతాపింప మనమునఁ దలఁపక విధి నేల సొలసె దింత
యఖిలనియామకుం డగునీశ్వరుఁడు మాయ యవనికాంతరుఁ డైనయట్టిసూత్ర
ధారునికైవడిఁ దగిలి నటింపఁగ మనుజులు కీలుబొమ్మలు దలంపఁ
గావున విధినేతఁ గడచి వర్తింపంగ దేవతలకు నైనఁ దీఱి దట్టు
తే. క్రోధచిత్తుఁడు కంసుండు బాధ పఱుప, నిలయములు దప్పి నే మడవులఁ జరింప
ఘనకృపానిధి యీహరి గలుగఁబట్టి, కోరి మా కిండ్లు గ్రమ్మఱఁ జేరఁ గలిగె.

1058

వ. అని యూఱడిలం బలుకునవసరంబున.

క. నందయశోదలు గోపక, బృందంబులు గోపికలును బిరిగొని పరమా
నందంబునఁ జనుదెంచిరి, మందరధరుఁ జూచువేడ్క మనములఁ బొడమన్.

1060

వ. ఇట్లు చనుదెంచి.

క. అతిచిరకాలసమాగతు, నతని నిరీక్షించి వృష్ణియాదవభోజ
ప్రతతులు నెదు రేఁగి సము, న్నతితో నాలింగనములు నడపిరి వరుసన్. 1061

క. వసుదేవుఁడు వారికి సం,తసమునఁ గావించె సముచితక్రియ లంతన్

బనివడి యాత్మలక్ వెదకి పట్ట నగోచర మైనమూర్తి యి
ట్లనవరతంబు మాంసనయనాంచలగోచరుఁ డయ్యె నట్టి యే
మన నగు వీరిపుణ్యమున కాదట నెట్టితపంబు సేసిరో. 1048

మ. నిరయస్వర్గము లాత్మఁ గైకొనక తా నిర్వాణమూర్తైనయా
హరిఁ జూడక హరితోడఁ బల్క హరిమే నంటక హరిం బాడఁగా
హరితో నేఁగ సహాసనాస్తరణశయ్యావాసు లై యుండఁగ
హరిబంధుత్వసఖిత్వముల్ గలుగుభాగ్యం బెట్లు సిద్ధించెనో. 1049

తే. అనుచు యాదవవృష్ణిభోజాంధకులును
హరిదయాలబ్ధనిఖిలార్థు లగుచు నున్న
మనికిఁ దమచిత్తములఁ బలుమాఱుఁ బొగడి
పరిణమించిరి యంత నప్పాండుమహిషి. 1050

1051

వ. అప్పుడు.

క. తనసుతులకు గాంధారీ, తనయులు గావించు నపకృతంబుల కాత్మ
ఘనముగ నెరియుచు నచ్చటఁ, గనుఁగొనె వసుదేవు విగతకల్మషభావున్. 1052

వ. అట్లు గనుంగొని యతనితో ని ట్లనియె. 1053

క. ఓయన్న పాండుతనయులు, నీయల్లు రడవులయందు నెఱి మృగములలోఁ
బాయనియిడుములఁ బడ గరు, ణాయత్తుల రగుచు మీర లరయఁగ వలదే.

వ. అని బహుప్రకారంబుల సంతాపించుచు మఱియు ని ట్లనియె. 1055

క. అతిబలవంతపువిధి దాఁ, బ్రతికూలం బైనఁ గలరె బంధువు లనుచున్
ధృతి గలఁగ బాష్పజలపూ,రితలోచన యగుసహోదరిం జూచి యనెన్. 1056

సీ. తల్లి నీకేల సంతాపింప మనమునఁ దలఁపక విధి నేల సొలసె దింత
యఖిలనియామకుం డగునీశ్వరుఁడు మాయ యవనికాంతరుఁ డైనయట్టిసూత్ర
ధారునికైవడిఁ దగిలి నటింపఁగ మనుజులు కీలుబొమ్మలు దలంపఁ
గావున విధినేతఁ గడచి వర్తింపంగ దేవతలకు నైనఁ దీఱి దట్టు
తే. క్రోధచిత్తుఁడు కంసుండు బాధ పఱుప, నిలయములు దప్పి నే మడవులఁ జరింప
ఘనకృపానిధి యీహరి గలుగఁబట్టి, కోరి మా కిండ్లు గ్రమ్మఱఁ జేరఁ గలిగె.

వ. అని యూఱడిలం బలుకునవసరంబున. 1058

క. నందయశోదలు గోపక, బృందంబులు గోపికలును బిరిగొని పరమా
నందంబునఁ జనుదెంచిరి, మందరధరుఁ జూచువేడ్క మనములఁ బొడమన్.

వ. ఇట్లు సనుదెంచి. 1060

క. అతిచిరకాలసమాగతు, నతని నిరీక్షించి వృష్ణియాదవభోజ
ప్రతతులు నెదు రేఁగి సము, న్నతితో నాలింగనములు నడపిరి వరుసన్. 1061

క. వసుదేవుఁడు వారికి సం,తసమునఁ గావించె సముచితక్రియ లంతన్

ముసలియు హరియును మ్రొక్కిరి, వెస నందయశోదలకును వినయం బెసఁగన్.

వ. అట్లు నమస్కృతులు సేసి యాలింగనంబులు గావించి నయనారవిందంబుల నానందబాష్పంబులు దొరఁగ నఱి లేనిస్నేహంబులు చిత్తంబుల నత్తమిల్ల నేమి యుం బలుక కుండి రంత నయ్యశోదాదేవి రామకృష్ణుల నిజాంకపీఠంబుల నునిచి యక్కునం గదియం దిగిచి చెక్కులు ముద్దుగొని శిరంబులు మూర్కొని చిబుకంబులు పుడుకుచుఁ బునఃపునరాలింగనంబులు గావించి పరమానందంబునం బొందుచు నున్నంతఁ బదంపడి. 1063

చ. స్థిరమతితోడ రోహిణియు దేవకియుం దగ నందగోపసుం
దరిఁ గని కౌఁగిలించికొని తత్కృతు లెల్లఁ దలంచి యింతి నీ
వరుఁడును నీవు బంధుజనవత్సలతన్ మును చేయుసత్కృతుల్
మఱివఁగ వచ్చునే తలఁప మా కిఁక నెన్నఁటికిం దలోదరీ. 1064

క. జననం బందుట మొదలుఁగ, ఘనమోహాముతోడఁ బెంచుకతమునఁ దమకున్
జననీజనకులు వీ రని, మనములఁ దలపోయ లేరు మము నీతనయుల్. 1065

క. అంటినప్రేమను వీరిం, గంటికి రెప్పడ్డ మైనగతిఁ బెంపఁగ మా
కంటెన్ నెన రౌటను మా, యింటన్ వసియించి యుండి రిన్నిదినంబుల్. 1066

వ. అని యిట్లు ప్రియాలాపంబులు వలుకు చుండునవసరంబున గోపాలసుందరు లమందానందకందళితహృదయ లయి హృదయేశ్వరుం డైనగోవిందుండు చిర కాలసమాగతుం డగుటంజేసి యతనిం జూచుతలంపు లుల్లంబుల వెల్లిగొనంజేరి.

చ. నళినదళాక్షుఁ జూచి నయనంబులు మోడ్వఁగఁజాల కాత్మలఁ
వలచి తదీయమూర్తివిభవంబు దలంచుచుఁ గౌఁగిలించుచుం
బులకలు మేనజాదుకొనఁ బొల్తులు సొక్కిరి బ్రహ్మముఁ మనం
బులఁ గని చొక్కుయోగిజనముం బురుడింపఁగ మానవేశ్వరా. 1068

చ. పొలఁతులభావ మాత్మఁ గని ఫుల్లసరోరుహలోచనుండు వా
రల నపు డేకతంబునకు రమ్మని తోఁకొని పోయి యందు న
ర్థిలిఁ బరిరంభణంబు లొనరించి లసద్దరహాసచంద్రికా
కలితకపోలుఁ డై పలికెఁ గాంతల భక్తినితాంతచిత్తలన్. 1069

చ. వనజదళాక్షులార బలవద్రిపువర్గములఁ జయింపఁగాఁ
జని తడ వయ్యె దీనికి భృశంబుగ మీమది నల్గ కుండుఁడీ
యనయము దైవ మిట్లు సచరాచరజాలము నొక్కవేళఁ గూ
ర్చును నొకవేళఁ బాపును మరుద్ధతతూలతృణంబులుంబలెన్. 1070

సీ. తరలాక్షులార మద్భక్తి చేతనులకుఁ దనరుమోక్షానందదాయకంబు
జపతపోవ్రతదానసత్కర్మముల ముక్తి కలుగంగ నేరదు కాన తలఁప
విధిశివసనకాదివిమలచిత్తంబులఁ బొడమనిభక్తి మీబుద్ధులందు

జనియించె మీపూర్వసంచితసౌభాగ్య మెట్టిదో యది తుదముట్టె నింక

తే. నటమటము గాదు మీకు నెన్నఁటికినైనఁ, గలుగనేరవు నిరయసంగతములైన
జన్మకర్మము లిటమీఁద మన్మనీష, సుమహితధ్యానలాభ మోహమణులార. 1071

సీ. అఖిలభూతములకు ననయంబు నాదిమధ్యాంతకాంతర్బహిర్వ్యాప్తి నేన
ఘటపటాధికభూతకార్యంబులకు నుపాదానకారణమ్మునై తనరునట్టి
గగనానిలానలక్షోణులను భూతపంచకం బైక్యత వడయుఁ గాదె
లోకంబులందుఁ బంచీకరణవ్యవస్థలచేత నట్టిభూతములరీతి

తే. గగనముఖభూతతత్కార్యకారణములఁ, దగిలి యాధారహేతుభూతంబ నైన
నాకుఁ బర మన్య మొక్కఁ డెన్నంగలేదు,విబులమతులార మాటలు వేయునేల

తే. అనినఁ దెలివొంది వారు దేహాభిమాన,ములు సమస్తంబు విడిచి మోహనలిననాభ
నిఖిలజగదంతరాత్మ మానితచరిత్ర, భక్తజనమందిరాంగణపారిజాత. 1073

తే. ఘోరసంసారసాగరోత్తారణంబు, ధీయుతజ్ఞానయోగిహృద్ధ్యేయవస్తు
వగుచుఁ జెలువొందునీచరణాంబుజాత,యుగళమును మానసంబులఁ దగులనీవె.

క. అని వేఁడినఁ గృష్ణుండు ముని, వినుతుఁడు కరుణించి వల్లవీజనములు గో
రినయట్ల యిచ్చెఁ గరుణా, వననిధి సద్భక్తలోకవత్సలుఁ డంతన్. 1075

ఉ. ధర్మతనూభపుం గని పదంబులకున్ నతుఁడై సపర్యలన్
నిర్మలభక్తిమై నడపి నీవును దమ్ములు బంధుకోటి స
త్కర్మచరిత్రులై తగుసుఖంబుల నొప్పుచు నున్నవారె నా
నర్మిలిఁ బాండవాగ్రజుఁడు నమ్మధుసూదనుతోడ నిట్లనున్. 1076

క. సరసిజనాభ భవత్పద, సరసీరుహ మాశ్రయించుజను లతిసౌఖ్య
స్ఫురణం బొలుపారుచు భువిఁ జరియింపరె భక్తపారిజాత మురారీ. 1077

వ. అదియునుం గాక. 1078

సీ. సుముహితస్వప్నసుషుప్తిజాగరములన్ మూఁడవస్థలఁ బాసి వాఁడి మిగిలి
వెలి నుందు లో నుందు విశ్వమై యుందువు విశ్వంబు నీయందు వెలుఁగుచుండు
భవదీయమహిమచేఁ బాటిల్లుభువనంబు లుదయించు నొకవేళ నుడిగి మఱుఁగు
సంచితాఖండితజ్ఞాని వై యొప్పుచు నవిహతయోగమాయాత్మఁ దనరి

తే. దురితదూరులు నిత్యము క్తులకుఁ జెంద, నలవి యై పెంపు దీపింతు వంబుజాక్ష
ఘనకృపాకర నిఖిలవికారదూర, నీకు మ్రొక్కెద సర్వలోకైకనాథ. 1079

క. అని వినుతించిన నచ్చటి, జనపాలకబంధుమిత్రసకలజనములున్
విని యనురాగిల్లిరి నె,మ్మనముల నానందజలధిమగ్నులు నగుచున్. 1080

తే. అట్టియొప్పగువేళ నెయ్యంబు మెఱసి, యొక్కచోటనుసంతోషయుక్తులగుచు
దానవాంతకసతులును ద్రౌపదియును, గూడి తమలోన ముచ్చట లాడు చుండి.

లక్షణ యను శ్రీకృష్ణునియష్టమభార్య ద్రౌపదీదేవికిఁ దనవివాహవృత్తాంతంబు దెలుపుట

వ. అట్టియెడఁ గృష్ణకథావిశేషంబులు పరితోషంబున నుగ్గడించుచుఁ బ్రసంగవశంబున నారుక్మిణీదేవి మొద లగుశ్రీకృష్ణుభార్యలం గనుంగొని పాంచాలియి ట్లనియె మిమ్ముఁ బుండరీకాక్షుండు వివాహం బయిన తెఱంగులు వినిపింపుండనిన వారును దమపరిణయంబుల తెఱంగులు మున్ను నే నీకుం జెప్పినవిధంబున వినిపించి రందు సవిస్తరంబుగాఁ దెలియం బలుకనిమద్రరాజకన్యకావృత్తాంతం బామానిని పాంచాలికిం జెప్పినవిధంబు వినుమని శుకుండు పరీక్షిన్నరేంద్రున కిట్లనియె. 1082

సీ. పాంచాలితో మద్రపతిసుత యి ట్లను సంగీతవిద్యావిశారదుండు
నారదుచేతివీణాస్వనకలిత మైనట్టిగోవిందకథామృతంబు
దవిలి యేఁ గ్రొలి చిత్తము దన్మయత్వంబు నొంది మోదించుచు నుండునంత
దుహితృవత్సలుఁడు మద్గురుఁడు దా నది విని సదుపాయ మొక్కటి మదిఁదలంచి

తే. చదల నెబ్బంగి నైన గోచరము గాక, వారిమధ్యములో నభివ్యాప్తిఁ దోఁచు
మత్స్యయంత్రంబు కల్పించి మనుజు లెంత, వారి కైనను దివ్య మోవంగరాని.

తే. ధనువుఁ బవిచండనిష్ఠురాస్త్రంబు నచట, నంచితం బైనగంధపుష్పాక్షతలను
బూజ గావించి యునిచి యేపురుషుఁ డేని, నిద్ధబలమున నీచాప మెక్కు వెట్టి.

క. ఈసాయకంబు నారిం, బోసి వెసఁ మత్స్యయంత్రముఁ ధరఁ గూల్చ
వేసినశౌర్యధురీణుఁడు, నాసుత వరియించు నని జనంబులు వినఁగన్. 1085

క. చాటించిన నవ్వార్తకు, బాటించినసంభ్రమముల బాణాసనమా
ర్వాటంకారమహారవ, పాటితశాత్రవులు బాహుబలసంపన్నుల్. 1086

క. సుందరతనులు దదుత్సవ, సందర్శనకుతుకు లమితసైన్యులు భూభృ
న్నందను లేతెంచిరి జన, నందితయశు లగుచు మద్రనగరంబునకున్. 1087

క. చనుదెంచిన వారికి మ, జ్జనకుఁడు వివిధార్చనములు సమ్మతిఁ గావిం
చిన నాబాహుబలాఢ్యులు, ధనువుం జేరంగ నరిగి ధైర్యస్ఫూర్తిన్. 1088

వ. ఇట్లు డగ్గఱి యద్ధనువుం గనుంగొని. 1089

ఉ. కొందఱు పూన లేక చనఁ గొందఱు పూని కదల్పలేక పో
గొంద ఱొకింత యెత్త నొకకొందఱు మో పిడ లేక దక్కఁగాఁ
గొంద ఱొకింత యొక్కిడుచుఁ గోరి నృపాలకు లిట్లు సిగ్గునుం
జెంది తలంగి పోవుచును సీ యిట కేఁగుట నీతిత ప్పనన్. 1090

వ. అట్టియెడ. 1091

క. భీముఁడు రాధేయుఁడు ను, ద్దామగతి న్నెక్కి ద్రోచి తగ నమ్మానం
బేమఱక దిరుగు చుంటయుఁ, దా మేమియు నెఱుఁగ లేక తలఁగినపిదపన్.

క. అమరేంద్రతనయుఁ డమ్మ, త్స్యము నేయ సుపాయ మెఱిఁగి తగ నేసియు మా

లక్ష్మణ యను శ్రీకృష్ణునియష్టమభార్య ద్రౌపదీదేవికిఁ దనవివాహవృత్తాంతంబు దెలుపుట

వ. అట్టియెడఁ గృష్ణకథావిశేషంబులు పరితోషంబున నుగ్గడించుచుఁ బ్రసంగవశంబున నారుక్మిణీదేవి మొద లగుశ్రీకృష్ణభార్యలం గనుంగొని పాంచాలియిట్లనియె మిమ్ముఁ బుండరీకాక్షుండు వివాహం బయిన తెఱంగులు వినిపింపుండనిన వారును దమపరిణయంబుల తెఱంగులు మున్ను నే నీకుం జెప్పినవిధంబున వినిపించి రందు సవిస్తరంబుగాఁ దెలియం బలుకనిమద్ర రాజకన్యకావృత్తాంతం బామానిని పాంచాలికిం జెప్పినవిధంబు వినుమని శుకుండు పరీక్షిన్నరేంద్రున కిట్లనియె. 1082

సీ. పాంచాలితో మద్ర పతిసుత యిట్లను సంగీతవిద్యావిశారదుండు
నారదుచేతివీణాస్వనకలిత మైనట్టిగోవిందకథామృతంబు
దవిలి యేఁ గ్రోలి చిత్తము దన్మయత్వంబు నొంది మోదించుచు నుండునంత
దుహితృవత్సలుఁడు మద్దురుఁడు దా నది విని సదుపాయమొక్కటి మదిఁదలంచి

తే. చదల నెబ్బంగి నైన గోచరము గాక, వారిమధ్యములో నభివ్యాప్తిఁ దోఁచు
మత్స్యయంత్రంబు కల్పించి మనుజు లెంత, వారి కైనను దివ్వ మోవంగరాని.

తే. ధనువుఁ బవిచండనిష్ఠురాస్త్రంబు నచట, నంచితం బైనగంధపుష్పాక్షతలను
బూజ గావించి యునిచి యేపురుషుఁ డేని, నిద్ధబలమున నీచాప మెక్కు వెట్టి.

క. ఈసాయకంబు నారిం, బోసి వెసఁ మత్స్యయంత్రముఁ ధరఁ గూల్చ
వేసినశౌర్యధురీణుఁడు, నాసుత వరియించు నని జనంబులు వినఁగన్. 1085

క. చాటించిన నవ్వార్తకు, బాటించినసంభ్రమముల బాణాసనమా
ర్వీటంకారమహారవ, పాటితశాత్రవులు బాహుబలసంపన్నుల్. 1086

క. సుంచరతనులు దదుత్సవ, సందర్శనకుతుకు లమితసైన్యులు భూభృ
న్నందను లేతెంచిరి జన, నందితయశు లగుచు మద్రనగరంబునకున్. 1087

క. చనుదెంచిన వారికి మ, జ్జనకుఁడు వివిధార్చనములు సమ్మతిఁ గావిం
చిన నాబాహుబలాఢ్యులు, ధనువుం జేరంగ నరిగి ధైర్యస్ఫూర్తిన్. 1088

వ. ఇట్లు డగ్గఱి యద్ధనువుం గనుంగొని. 1089

ఉ. కొందఱు పూన లేక చనఁ గొందఱు పూని కదల్పలేక పో
గొంద ఱొకింత యెత్త నొకకొందఱు మో పిడ లేక దక్కఁగాఁ
గొంద ఱొకింత యెక్కిడుచుఁ గోరి నృపాలకు లిట్లు సిగ్గునుం
జెంది తలంగి పోవుచును సీ యిట కేఁగుట నీతి తప్పనన్. 1090

వ. అట్టియెడ. 1091

క. భీముఁడు రాధేయుఁడు ను, ద్దామగతి న్నెక్కి ద్రోచి తగ నమ్మానం
బేమఱిక దిరుగు చుంటయుఁ, దా మేమియు నెఱుఁగ లేక తలఁగినపిదపన్.

క. అమరేంద్రతనయుఁ డమ్మ, త్స్యము నేయ నుపాయ మెఱిఁగి తగ నేసియు మా

నము ద్రుంప లేక సిగ్గున, విముఖుం డై చనియె నంత వికలుం డగుచున్.

వ. ఇట్లు సకలరాజకుమారులుం దమతమ ప్రయత్నంబులు విఫలంబు లై నముఖార
విందంబులు ముకుళించి దైన్యంబున విన్న నై చూచు చున్నయెడ. 1094

చ. సరసిజపత్రలోచనుఁడు చాపము సజ్యము సేసి యుల్లస
చ్ఛర మరిఁ బోసి కార్తకవిశారదుఁ డై యలవోకవోలె ఖే
చర మగుమానమున్ దునిమె సత్వరతన్ సురసిద్ధసాధ్యఖే
చరజయశబ్ద మొప్పఁ బెలుచం గురిసెం దివిఁ బుష్పవర్షముల్. 1095

వ. అయ్యవసరంబున నేను బరితుష్టాంతరంగ నై పరమానందవికచవదనారవింద
నగుచు నిందిందిరసన్నిభంబు లగుచికురబృందంబులు విలసదలికఫలకంబునం
దళుకు లొలుకుఘర్మజలకణంబులం గరంగుమృగమదతిలకంపుటసలున మసలు
కొనినం గరకిసలయంబున నోసరించుచు మిసమిస మనుమెఱుంగుగములు గిఱి
కొనునెఱిగౌను వడవడ వడంక నప్పుడు మందగమనంబున. 1096

చ. లలితపదాబ్జనూపురకలధ్వనితో దరహాసచంద్రికా
కలితకపోలపాలికలఁ గప్పుసువర్ణవినూత్నరత్నకుం
డలరుచు లొప్పఁ గంకణరుణంకృతు లింపెసలార రంగభూ
తలమున కేఁగుదెంచి ముఖతామరసం బపు డెత్తి చూచుచున్. 1097

చ. నరపతులం గనుంగొని మనంబున వారిఁ దృణీకరించి మ
త్కరజలజాతదివ్యమణికాంచనమాలిక నమ్ముకారికం
ధరమున లీలమై నిడి పదంపడి నవ్యమధూకదామ మా
హరికబరిం దగిల్చితి నయంబునఁ గన్నుల లజ్జ డేరఁగన్. 1098

1099

వ. అప్పుడు.

చ. కొలఁదికి మీఱఁగా డమరుగోముఖడిండిమమర్దలశంఖకా
హళమురళీమృదంగపణవానకదుందుభిష్ఠక్కకాంస్యమ
ర్దళమురజారజాదివివిధధ్వను లేపున భూనభోంతరం
బులఁ జెలఁగెఁ నటీనటనముల్ దనరారె మనోహరాకృతిన్. 1100

1101

వ. అంత.

చ. అమరగణంబుఁ దోలి యురగారి సుధాకలశంబుఁ గొన్న చం
దమున సమస్తశత్రువసుధావరకోటిఁ దృణీకరించి య
క్కమలవిలోచనుండు ననుఁ గౌఁగిట నొప్పుఁగఁ జేర్చి సింహచం
క్రమణ మెలర్పుఁ గొంచుఁ జనెఁ గాంచనచారురథంబుమీఁదికిన్. 1103

వ. అట్లు రథారోహణంబు సేసిన.

చ. తురగచతుష్కముక్త విమతదుర్దమశూరతఁ బూన్చి దారకుం
డరదము తోప్ప శత్రునికరాంధతమఃపటలప్రచండభా

స్కరరుచి నొప్పునట్టినిజకార్ముకయు క్తగుణప్రఘోషసం
భరితదిగంతరుం డగుచుఁ బద్మదళాక్షుఁడు వోవు చుండఁగన్. 1104

వ. అట్టియెడ సకలరాజలోకంబును గృష్ణునివిభవంబునకుఁ జూపోపక యసంఖ్యం
బు లగుమూఁకలు గట్టి యమ్మహాత్మునిమాహాత్మ్యంబు దెలియక దర్పాంధు
లై కడంగి. 1105

ఉ. భావభవప్రసూనశరబాధితమానసు లై సమస్తథా
త్రీవరనందనుల్ బలుపుఁ దెంపును బెంపును సొంపు నేర్పడ
దేవకిరీటరత్నరుచిదీపితపాదసరోజుఁ డైనరా
జీవదళాక్షుఁ దాఁకిరి విశృంఖలవృత్తి నతిప్రయత్ను లై. 1106

వ. అంత. 1107

చ. సరసిజలోచనుండు నిజశార్ఙ్గశరాసనముక్తహేమపుం
ఖరుచిరశాతసాయకనికాయములఁ రిపుకోటి నేసి సిం
ధురరిపువిక్రమప్రకటదోర్బలుఁడై విలసిల్లి యొత్తె దు
స్తరచలితాన్యసైన్యమును సజ్జనమాన్యముఁ బాంచజన్యమున్. 1108

ఉ. ఆతతి భూరిబాహుబలు లైనవిరోధినరేశ్వరుల్ మృగ
వ్రాతము లొక్క పెట్ట మృగరాజకిశోరముపై నెదిర్చిన
ట్లేతరు లై చతుర్విధసమిద్ధబలంబులతోడఁ గూడి ని
ర్ధూతకళంకుఁ డైననవతోయజనేత్రునిఁ జుట్టు ముట్టినన్. 1109

చ. అలిగి మురాంతకుండు గులిశాభశరంబుల నూత్నరత్నకుం
డలములతో శిరంబులు రణన్మణినూపురరాజితోఁ బదం
బులుఁ గటకాంగుళీయకవిభూషణచాపశరాలితోడఁ జే
తులు నిలఁ గూలఁగా విజయదోహలి యై తునుమాడె వెండియున్. 1110

క. హతశేషులు సొక్కాకుల, గతిఁ దూల నిశాతపవనకాండముల సము
ద్ధతి నేసి తోలి విజయో,న్నతుఁ డై నిజనగరి కేఁగె నగధరుఁ డంతన్. 1111

వ. అట్లు మహితమంగళాలంకృతంబును నతిమనోహరవిభవాభిరామంబు నగుద్వా
రకానగరంబున కరుగుదెంచిన మజ్జనకుండును బ్రియంబునఁ దోడన చనుదెంచి.

చ. రణితవినూత్నరత్నరుచిరస్ఫుటనూపురహారకర్ణభూ
షణకటకాంగుళీయకలసత్పరిధానకిరీటతల్పవా
రణరథవాజిహేతినికరంబులనుం బరిచారికాతతిక్
బ్రణుతగుణోత్తరుం డయినపద్మదళాక్షున కిచ్చె నెమ్మితోన్. 1113

వ. ఇట్లు మహనీయతేజోనిధి యైనమాధవుదయాపరిలబ్ధనిఖిలవస్తువిస్తారుం డయ్యా
ను నిజాధికారశుద్ధికొఱకు మరలం గన్యారత్నంబును వినూత్నరత్నవ్రాతంబును
సమర్పించె ననిఁ భూసురవిసరంబులు వినుతింప మాతండ్రి యైనబృహత్సేనుండు

నన్నును సమస్తవస్తువులను గృష్ణునకు సమర్పించి క్రమంబున సకలయాద
వులనుం బూజించి మరలి నిజపురంబునకుం జనియె నని చెప్పినఁ గుంతి గాం
ధారియుఁ గృష్ణయు నఖిలనృపాలకాంతాజనంబును గోపికలుం దమతమమనం
బుల సర్వభూతాంతర్యామియు లీలామానుషవిగ్రహుండును నైనపుండరీకా
క్షచరణారవిందస్మరణానందపరవశ లై కృష్ణుం బ్రశంసించి రంత. 1114

నారదాదిమహర్షులు శ్రీకృష్ణదర్శనంబు సేసికొని వసుదేవునిచేఁ గ్రతువు సేయించుట

చ. బలవదరాతిమర్దనులఁ బొండురనీలనిభప్రభాంగులం
గలితనిజాననాంబుజవికాసజితాంచితపూర్ణచంద్రమం
డలులఁ బరేశులఁ నరవిడంబనులం గరుణాపయోధులఁ
విలసదలంకరిష్ణుల నవీనసహిష్ణుల రామకృష్ణులన్. 1115

వ. సందర్శించుతలంపులఁ దమహృదయారవిందంబులఁ బ్రేమంబు సందడిగొన
నప్పుడు. 1116

ఉ. ధీరమతిఁ ద్వైత త్రితక దేవల సాత్యవతేయ కణ్వులుఁ
నారద గౌతమ చ్యవన నాకుజ గార్గ్య వసిష్ఠ గాల వాం
గీరస కశ్య పాసిత సుకీర్తి మృకండుజ కుంభసంభ వాం
గీరులు యాజ్ఞవల్క్య మృగశృంగముఖాఖిలతాపసోత్తమున్. 1117

వ. చనుదెంచినం గృష్ణుండు వారలకుఁ బ్రత్యుత్థానంబునేసి వందనంబు లాచరించి
విపిథాగ్ఘనలు గావించి యి ట్లనియె. 1118

సీ. సస్తునీశ్వరులార జన్మభాక్కుల మైనమాకు నిచ్చోట సమ్మతిని దేవ
నికరదుష్ప్రాపులు నిరుపమయోగీంద్రు లైనమీదర్శనం బబ్బెఁ గాదె
ధృతి మందభాగ్యు లింద్రియపరతంత్రులు నైనమూఢాత్ముల కనఘులార
భవదీయదర్శనస్పర్శనచింతనపాదార్చనలు దుర్లభంబు లయ్యె

తే. నేఁడు మాకిట సులభ మై నెగడెఁ గాదె, జగతిపైఁ దీర్థభూతులుసాధుమతులు
మిమ్ము దర్శించుటయ చాలు నెమ్మితోడ, వేఱ తీర్థంబు లవనిపై వెదకనేల.

వ. అదియునుం గాక యుదకమయంబు లైనతీర్థంబులును మృచ్ఛిలామయంబు
లైనదేవగణంబులును దీర్థదేవతారూపంబులు గా కుండుట లే దయిన నవి
చిరకాలసేవనార్చనలం గాని పావనంబులు సేయవు సత్పురుషులు దర్శనమా
త్రంబునం బావనంబు సేయుదు రని వెండియు. 1120

సీ. ఆదిత్యచంద్రాగ్ని మేదినీతారాంబుమారుతాకాశవాఙ్మనము లోలిఁ
బరికింపఁ దత్తదుపాసనంబులఁ బవిత్రములు సేయఁగ సదుర్థములు గావు
సకలార్థగోచరజ్ఞానంబు గలమహాత్ములు దారు ముహూర్తమాత్ర సేవఁ
జేసి పావనములు సేయుదు రదియు న ట్లుండె థాతుత్రయయుక్తమైన

తే. కాయమం దాత్మబుద్ధియుఁ గామి నీకు

మారులందు స్వకీయాభిమానములును
దివిరి జలమునఁ దీర్థబుద్ధియును జేయు
నట్టిమూఢుండు పశుమార్గుఁ డనఁగఁ బరఁగు. 1121

వ. అని యివ్విధంబునం గృష్ణుం డాడినసాభిప్రాయంబు లగువాక్యంబులు విని యమ్మునీంద్రులు విభ్రాంతహృదయులై యూర కుండి ముహూర్తమాత్రంబున కమ్మహాత్ము ననుగ్రహంబు వడసి ముందస్తితముఖు లై యప్పుండరీకాక్షున కట్లనిరి దేవా నేమును దత్త్వవిదుత్తము లయిన బ్రహ్మరుద్రాదులును భవదీయమాయావిమోహితుల మై యుందుము నిగూఢం బయిననీయిచ్ఛచేత మమ్ము ననుగ్రహించితివి భవదీయచరిత్రంబు విచిత్రంబు లిమ్మేదినియొక్కటి యయ్యాను బహురూపంబులఁ గానంబడువిధంబున నీవు మొదలఁ గారణరూపంబున నేకం బయ్యాను ననేకరూపంబులు గైకొని జగదుత్పత్తిస్థితిలయంబులకు హేతుభూతంబు నానద్భుతకర్మంబులం దగిలి లీలావతారంబులు గైకొని దుష్టజన నిగ్రహంబును శిష్టజనరక్షణంబును గావించు చుండు వదియునుం గాక వర్ణాశ్రమధర్మంబు లంగీకరించి పురుషరూపంబున వేదమార్గంబు విదితంబు సేసిన బ్రహ్మగోవింద రూపివి తపస్స్వాధ్యాయనియమంబులచేత నీహృదయంబు పరిశుద్ధంబు గావున బ్రహ్మస్వరూపం బైనవేదంబునందు వ్యక్తావ్యక్తస్వరూపంబు లేర్పడఁగా నుందువు కావున బ్రాహ్మణకులంబు నెల్ల బ్రహ్మకులాగ్రణి వై రక్షించినమహిమ భావుండవు మాయాజననికాంతరితుండ వైననిన్ను నీభూపాలవర్గంబును నేము ను దర్శింపం గంటిమి నూజన్మవిద్యాతపోమహిమలు సఫలంబు లయ్యె నీకు నమస్కరించెద మని బహువిధంబులఁ గృష్ణు నభినందించి యమ్మురాంతకుచేత నామంత్రణంబు వడసి తమతమనివాసంబులకుఁ బోవం దలంచునవసరంబున.

సీ. అమ్మునీశ్వరులకు నానకదుందుభి యతిభక్తి వందనం బాచరించి
తాపసోత్తములార ధర్మతత్త్వజ్ఞులు మన్నించి వినుఁడు నావిన్నపంబు
సత్కర్మవితతిచే సంచితకర్మచయంబు వాపెడునుపాయంబు నాకు
ఘనదయామతిఁ జెప్పుఁ డనిన నమ్మునివరుల్ భూవరుల్ విన వసుదేవుఁ జూచి

తే. యెలమిఁ బలికిరి నిఖిలయజ్ఞేశుఁ డైన
కమలలోచనుఁ గూర్చి యాగంబు సేయు
కర్మమునఁ బాయు నెట్టి దుష్కర్మమైన
నిదియొ ధర్మంబు గాఁగ నీమదిఁ దలంపు. 1123

వ. ఆదియునుంగాక. 1124

క. దేవర్షిపితృఋణంబులు, భూవర మఖవేదపాఠపుత్త్రులచేతఁ
వావిరి నీఁగనిపురుషుఁడు, పోవు నధోలోకమునకుఁ బుణ్యచ్యుతుఁ డై. 1125

వ. అ ట్లగుటం జేసి నీవును. 1126

క. వరతనయాధ్యయనంబులఁ, దరియించితి ఋణయుగంబు దడయక ధరణీ
వరదేవ ఋణము సవనా, చరణుఁడ వైయ్యాఁగు టొప్పు సమ్మతితోడన్. 1127

క. అనవుడు నన్వాసుదేవుఁడు, మునివరులకు కనియె వినయమున మీరలు సె
ప్పినయట్లు మఖము నేసెద, దినకరనిభులార మీరు దీర్పఁగ వలయున్. 1128

వ. అని యభ్యర్థించి యమ్మునీంద్రుల యాజకులఁ గా వరించి యప్పుణ్యతీర్థోపాంతం
బున మహేంద్రామితవైభవంబున నష్టాదశభార్యాసమేతుండై దీక్షఁ గైకొని
యమ్మహాధ్వరంబు వేదోపదిష్టవిధిం బరిసమాప్తించి ఋత్విజ్ఞికాయంబుల
బహుదక్షిణలఁ దనిపి భార్యాసమేతుం డై యవభృథస్నానం బాచరించి వివిధ
మణివిభూషణవిచిత్రాంబరసురభికుసుమానులేపనంబులు ధరించి నిఖిలభూదేవ
మునిబంధురాజలోకంబుల నుచితసత్కారంబులఁ బ్రీతులం గావించిన వారును
గృష్ణానుమతి నాత్మనివాసంబులకుం జని రందు. 1129

ఉ. ఆతఁడి నుగ్రసేనవసుధాధిపపంకజనాభముష్టికా
రాతులు దమ్ము నర్థి మధురప్రియభాషల నిల్వ వేఁడినం
గాతుక మాత్మ నివ్వటిలఁగా వసియించిరి గోపగోపికా
వ్రాతముతోడ నచ్చట ధరావర నందయశోద లిమ్ములన్. 1130

క. హరినయముల హరిప్రియముల, హరిమధురాలాపములను హరికథల మనో
హరలీలఁ దగిలి నందుఁడు, నిరుపమగతి నచట మూఁడునెల లుండెన్ నృపా.

చ. జలరుహలోచనాదియదుసత్తము లందఱు నన్నిభంగులం
గలితవిభూషణాంబరనికాయము లిచ్చి బహూకరించి వీ
డ్కొలిపిన నందముఖ్యులు ముకుందపదాబ్జమరందపానస
ల్లలితనిజాత్మ షట్పదములక మరలించుచు నెట్టకేలకున్. 1132

వ. చని చని. 1133

ఆ. మరలి మరలి కృష్ణ మాధవ గోవింద, పద్మనాభ భక్తపారిజాత
దేవదేవ యనుచుఁ దివిరి చూచుచు మధు, రాభిముఖులు నగుచు నరిగి రంత.

క. క్రమమున నచ్చటఁ బ్రావృ,ట్సమయం బగుటయును బంధుజనయాదవవ
ర్గము లోలిఁ గొలువ సురగణ, నమితులు బలకృష్ణు లాత్మనగరంబునకున్. 1135

వ. వచ్చి సుఖం బుండునంత. 1136

శ్రీకృష్ణబలభద్రులు మృతు లైనతమసహోదరులఁ దెచ్చి దేవకీదేవికిఁ గనఁబఱుచుట

సీ. అవనీశ యొక్కనాఁ డానకదుందుభిభార్య పద్మాక్షుఁడు బలుఁడుఁ దొల్లి
శరధిలోఁ జొచ్చినగురుతనూభవునిని మరలంగఁ దెచ్చినమహిమ లెల్ల
జనములు దమలోన సన్నుతుల్ సేయంగ విని తనసుతులు దుర్మృత్యుఁ డైన
కంసుచే నిహతులై కాలునిపురి నున్నవారి నందఱఁ జూడఁ గోరి కృష్ణ

తే. బలులకడ కేఁగి కన్నుల బాష్పకణము

లొలుక నోరామ రామ నితోన్నతాత్మ
పరమపావనమూర్తి యోమురవిభేది
యిందిరానాథ యోగీశ్వరేశ కృష్ణ. 1137

క. మురకంసచైద్యపౌండ్రక, నరకజరాతనయయవననరనాయకులన్
దురితాత్ములఁ బొరిగొని భూ, భర ముడిపినయట్టిమేటిబలులు దలంపన్. 1138

ఆ. జననవృద్ధివిలయసంగతి నిఖలంబుఁ, బొందఁ జేయుపరమపురుషులార
మీకు లీల లౌట మీ రని నమ్మిన,దాన నేను వినుఁ దుదారులార. 1139

వ. అని యనేకవిధంబుల వినుతించుచు నిట్లనియె మీరలు మహానుభావులరు మీరు దొల్లి యనేకకాలంబు సనినఁ బిందట మృత్యుం డై దండధరుమందిరంబున నున్న గురుకుమారుని మీమహాప్రభావంబుల లోకంబులఁ బరిపూర్ణంబులై ప్రకాశింప నక్కాలునిచెంతనుండి మగుడం దెచ్చి గురుదక్షిణగా నొసంగితి రివ్విధంబునం గంసునిచేత హతు లైనమత్పుత్రుల నందఱి మరలం దెచ్చి నామనంబున నున్నదుఃఖంబు నివారింప వలయు ననిదేవకీదేవి ప్రార్థించినం దమతల్లి యాడినమృదుమధురవాక్యంబు లత్యాదరంబున నాదరించి యప్పుడు బలకృష్ణులు దమయోగమాయామహత్త్వంబున సుతలంబునకుం జని రట్టియొడ. 1140

మ. కనియొక్కో దానవుఁ డింద్రసేనుఁడు దళత్కంజాక్షులన్ దక్షులన్
ఘనసారాంబుదవర్ణులన్ నిఖిలలోకైకప్రభావూర్ణులం
దనరారన్ హలచక్రపాణులను భక్తత్రాణులన్ నిత్యశో
భనవర్ధిష్ణుల రామకృష్ణుల జయభ్రాజిష్ణులన్ జిష్ణులన్. 1141

చ. కని హితకోటితో నెదురుగాఁ జనుదెంచి మనోనురాగసం
జనితకుతూహలుం డగుచుఁ జాఁగిలి మ్రొక్కి సమగ్రకాంచనా
సనముల నుంచి తచ్చరణసారససేచనసర్వలోకపా
వనసలిలంబు లౌఁదల ధ్రువంబుగఁ దాల్చి సుభక్తియుక్తుఁ డై. 1142

సీ. సురభికాలాగరుహరిచందనైలాదిధూపంబు లావిశ్వరూపకులకుఁ
గాంచనపాత్రసంగతరత్నకర్పూరదీపంబు లాజగద్దీపకులకుఁ
బాయసాపూపాన్నపక్వఫలాదినై వేద్యంబు లావేదవేద్యులకును
దనరువినూత్నరత్నప్రభాభాసితాభరణంబు లాదైత్యహరణులకును

తే. మిలమిలనిమంచుతోఁ బొలుపలరుబహువి
ధాంబరంబులు నీలపీతాంబరులకు
సలలితకుసుమమాలికామలయజాను
లేపనంబులు భూరినిర్లేపులకును. 1143

వ. సమర్పించి యప్పుండరీకాక్షునిచరణారవిందంబు లొత్తుచు నానందబాష్పపూరంబు దోరంబుగా రోమాంచకంచుకితశరీరుం డగుచుం గరకమలంబులు ఫాల

భాగంబునం గదియించి. 1144

ఉ. ధీయుతుఁ డై నమోభగవతే హరయే పరమాత్మ నే ముకుం
దాయ సమస్తభక్తవరదాయ నసుగి పురుషో త్తమాయ కృ
ష్ణాయ మునీంద్రవంద్యచరణాయ సురారిహరాయ సాంఖ్యయో
గాయ వినీల భాస్వదలకాయ రథాంగధరాయ వేధసే. 1145

వ. అని యభినందించి యి ట్లనియె. 1146

ఉ. రాజసతామసాత్ములకు రాదు గదా నినుఁ గాన నవ్యయం
కేజదళాయతాక్షి మునిగేయపవిత్ర చరిత్ర విస్ఫుర
ద్రాజకళాధరాజసుర రాజముఖామర మౌళిరత్న వి
భ్రాజితపాదపీఠ భవబంధవిమోచన పద్మలోచనా. 1147

మ. మది నూహింపఁగ యోగివర్యులు భవన్మాయాలతాబద్ధు లై
యిద మిత్థ మన లేరు తామసుల మై యేపారుమాబోఁటిదు
ర్మదు లేరీతి నెఱుంగఁ జాలుదురు సమ్యగ్జ్ఞానధీయుక్తి నీ
పదముల్ నేరెడి త్రోవఁ జూపి భవకూపంబుం దరింపింపవే. 1148

ఉ. వైరముచేతఁ జేదినృపవర్గముఁ గామముచేత గోపికల్
మీఱినభక్తి నాశ్రితులు మిమ్ము నహర్నిశమున్ మనంబులం
దారఁగ నీక రూపగుణతత్పరు లై మిముఁ బొందుకైవడిన్
భూరివివేక సత్త్వగుణముల్ గలదేవత లంద నేర్తురే. 1149

క. కాన భవత్పదపద్మ, ధ్యానంబునఁగాని శాస్త్రతత్త్వంబులచేఁ
గానరు శ్రుతిసంవేద్యం, బైనభవత్పదముఁ జిన్మయాకార హరీ. 1150

వ. దేవా యేనరుం డైన నేమి శ్రద్ధాగరిష్ఠచిత్తుం డై నిన్ను సేవించు నట్టిమహా
త్ముండు విధిచోదితం బయినప్రమాణంబువలన విముక్తుం డై వర్తించునట్లు గా
వున యోగీశ్వరేశ్వరుండ వైననీ వీశితవ్యుల మైనమమ్ము నిష్పాపులం జేయుమని
నుతించి మఱియు ని ట్లనియె. 1151

మత్తకోకిలము. కంటిఁ గంటి భవాబ్ధి దాఁటఁగఁ గంటి ముక్తినిధానముం
గంటి నీకరుణావలోకముఁ గంటిఁ బాపము వీడ ము
క్కంటి తామరచూలియుం బొడఁ గాననట్టిమహాత్మ నా
యింటికిం జనుదెంచి తీశ్వరయేఁ కృతార్థతఁ బొందితిన్. 1152

వ. దేవాయేను భవద్దాసుండ నేది వంచినం జేయుదు నిచ్చటికి మీరలు విజయంబు
చేసినకార్యం బాన తీయ వలయు ననిక రంబులు మొగిచి విన్నవించినం బుం
డరికాక్షుం డతనివాక్యంబులకు సంతసిల్లి యి ట్లనియె. 1153

సీ. బలిదైత్య విను మున్ను ప్రథమయుగంబున నాదిరీచికి భార్య యైనవర్ష
యనునింతివలన నందను లార్వ రుద్భవ మైరి వా రొక్కనాఁ డబ్జభవుఁడు

దనపుత్రిపై మోహమునఁగూడి రతికేళి యొనరింప మీఱి నవ్వుటయుఁ గ్రోధ
మంది యాసురయోనియందుఁ బుట్టుం డని ఘనశాప మిచ్చె నవ్వనజజుండు
తే. తన్నిమిత్తమునను వారు దగిలి హేమ, కశిపునకుఁ బుట్టి రంత నాకౌకసులకు
నొదవ వీరలఁ దెచ్చి యయోగ్యమాయ,యడరి దేవకిగర్భంబులందుఁ జొనుప.
క. దొరఁకొని కంసుఁడు దోడ్తోఁ, బొరిగొనెఁ దత్పుత్రశోకమునఁ దనచిత్తం
బెరియఁగ దేవకి వారల. దరిసింపఁగఁ గోరి పనుపఁ దగ నసురేంద్రా. 1155
క. వచ్చితిమి వారిఁ గ్రమ్మఱఁ, దెచ్చెద మని తల్లికోర్కిఁ దీర్పఁగ నిపు డే
మిచ్చటికిని నీకడఁ బొర, పొచ్చెము లే కున్న వారె పో వీరనఘా. 1156
క. వీరలఁ దోకొని యిపుడే, ధారుణికిన్నేఁగి జననితాపము వాప
వీరలు నంతట శాపముఁ దీఱి మదీయప్రసాదధీయుతు లగుచున్. 1157
క. పొలుపుగ సుగతిం బొందఁగఁ, గల రని హరి యాన తిచ్చి కరుణాన్వితుఁ డై
బలిచే ననుమతిఁ గొని వా,రలఁ దోకొని వచ్చె నిర్జరామండలికిన్. 1158
వ. అట్లు వారలం దోడితెచ్చి తల్లి కిట్లనియె 1159
క. కనుఁగొనుము వీరె నీనం, దను లని జనయిత్రికడ ముదంబున వారి
న్ననిచిన నద్దేవకియును, ఘనపుత్రస్నేహమోహకలితాత్మక యై. 1160
క. చన్నులు దిగ్గనఁ జేపఁగ, గన్నుల నానందబాష్పకణములు దొరఁగం
గ్రన్నన కౌఁగిట నిడి ననుఁ, గన్నన్నలు వచ్చి రనుచుఁ గౌతుక మొప్పన్.
వ. అట్లు కౌఁగిటం జేర్చి నిజాంకపీఠంబున నునిచి శిరంబులు మూర్కొని చిబుకంబు
లు పుణుకుచుం బ్రేమాతిశయంబున మేనఁ బులక లొలయం జన్నిచ్చినవారును
వైష్ణవమాయామోహితు లై స్తన్యపానంబు సేయుచు భగవంతుం డయిన
రథాంగపాణియంగసంగంబున విగతకల్మషు లై విధిశాపసాగరంబు హరి
దయాకటాక్షం బనునావచేతం దరించి స్వరూపంబులు ధరించి కృష్ణునకుఁ దల్లి
దండ్రులకు వందనం బాచరించి గగనపథంబున నిజస్థానంబున కరిగి రంత. 1162
క. చచ్చినబాలురఁ గ్రమ్మఱఁ, దెచ్చుట గడుఁ జిత్ర మనుచు దేవకి మదిలో
నచ్చెరువడి యిది యంతయు, నచ్చపుహరిమాయ గాక యని తలఁచె నృపా.
క. పరమాత్ముఁ డఖిలజగదీ, శ్వరుఁ డగుకృష్ణుండు సేయుసత్కృత్యంబుల్
పరికింప నెన్నఁ బెక్కులు, ధరణీవర యనిన రాజు దా మని కనియెన్. 1164

సుభద్రాపరిణయము

సీ. మునినాథ పార్థుండు వనజనాభునిసహోదరి సుభద్రను నేవిధమునఁ బెండ్లి
యయ్యెను నావిధం బంతయు నాకును దెలియంగ నెఱిఁగింపు ధీవిశాల
యనవుడు నావ్యాసతనయుఁ డాతనిఁ జూచి వినవయ్య నృప దేవవిభునిసుతుఁడు
మును తీర్థయాత్రాసముత్సుకుం డై చని రమణఁ బ్రభాసతీర్థమున నుండి
తే. యాతలోదరితోడినెయ్యంబుకలిమిఁ

జూడఁ గోరుచురాముండు సుందరాంగిఁ
గౌరవేంద్రున కీ సమకట్టె ననుచుఁ
దనకుఁ నెఱుఁగ రా నాపురందరసుతుండు.

వ. ఇట్లు సుభద్రాదర్శనోత్సాహంబు దనమనంబున సందడిగొనం ద్రిదండివేషంబు
ధరియించి ద్వారకాపురంబునకుం జనుదెంచి యప్పారజనంబులు భక్తి నొ
హంబుల ననిశంబుఁ బూజింపం దనమనోరథసిద్ధి యగునంతకుం గనిపెట్టుకొని
వానకాలంబు సనునంతకు నప్పట్టణంబున నుండుసమయంబున. 1166

క. రాముఁడు తత్కపటాకృతిఁ, దా మదిఁ దెలియంగ లేక దగ నొకనాఁ డా
భూమీవరతాపసుఁ బో,రామిం గని యాత్మమందిరమునకుఁ దెచ్చెన్. 1167

ఆ. తెచ్చి భిక్షసేయ దేవేంద్రతనయుండు, గుడుచు చుండి యచటఁ గోరి మెలఁగు
నసమబాణమోహనాస్త్రంబుకైవడి, వీరమోహి నన విహారలీల. 1168

1169

వ. అట్లు సుభద్ర విహరించు చున్నసమయంబున.

చ. జలరుహపత్రనేత్రుననుసంభవ చారువధూలలామ స
ల్లలితవిహారవిభ్రమవిలాసము లాత్మకు విందు సేయ న
బ్బలరిపునందనుండు గని భావజసాయకబాధ్యమానవి
హ్వలహృదయాబ్జుఁ డై నిలిపె నత్తరుణీమణియందుఁ జిత్తమున్. 1170

ఉ. ఆతరుణీశిరోమణియు నర్జును నర్జునచారుకీర్తిని
ఖ్యాతుని నింద్రనందను నకల్మషమానసుఁ గామినీమనో
జాతునిఁ జూచి పుష్పశరసాయకజర్జరితాంతరంగ యై
భీతిలి యుండె సిగ్గు మురిపెంబును మోహముఁ దేఱుచూపులన్. 1171

వ. అట్లానృపసత్తమమత్తకాశిను లొండొరులచిత్తంబులు చిత్తజాయత్తంబు లై
కోర్కులు దత్తఱింపం దాల్మలు వీడ సిగ్గునం జిట్టుముట్టాడు చున్నయంత నొ
నాఁడు దేవతామహోత్సవనిమిత్తం బత్తలోదరి పురంబువెలుపలికి నరుగుదెం
చిన నర్జునుండు కృష్ణదేవకీవసుదేవులయనుమతంబు వడసి తానును దోడన
చని యప్పుడు. 1172

సీ సాంద్రశరచ్చంద్రచంద్రికాసూర్ఛితే రాజిల్లుపూర్ణిమారజనివోలెఁ
బూర్ణేందుబింబావతీర్ణమై యిలమీఁద భాసిల్లుహరిణడింభంబుఁబోలె
సులలితమేఘమండలమును నెడఁబాసి వసుధ గ్రుమ్మరుతటిద్వల్లివోలె
మాణిక్యరచితసన్మహితచైతన్యంబు వొందినపుత్తడిబొమ్మవోలె

తే. లలితవిభ్రమరుచికళాలక్షణములఁ, బొసఁగ రూపైనశృంగారరసముఁబోలె
నర్థిఁ జరియించు చున్నపద్మాయతాక్షిఁ, బ్రకటసద్గుణభద్ర సుభద్రఁ జూచి.

వ. అప్పుడు డాయం జని యరగంబుపై నిడికొని పోవు చుండఁ గనుంగొని యదు
బలంబులు మదంబున నంటం దాఁకిన నప్ప డయ్యాఖండలనందనుండు ప్రచండ

గాండీవకోదండసర్మ్మక్తకాండంబులం దూలించి యఖండబాహుదండవిజయ
ప్రకాండుం డై ఖాండవప్రస్థపురంబున కరిగె నట బలభద్రుం డవ్వార్త విని
విలయసమయసమీరసఖునికైవడిం బటురోషభీషణాకారుం డై క్రోధించినం
గని కృష్ణుం డాదిగాఁ గలబంధుజనంబు లతనిచరణంబులకుం బ్రణమిల్లి మృదు
మధురభాషణంబుల ననునయించి యెడంబడునట్లుగా నాడిన నతండును సంతు
ష్టుం డయి మనంబునఁ గలంక దేఱి యప్పుడు.

క. కరులం దేరుల నుత్తము,హారులఁ మణిహేమభూషణాంబరభృత్యో
త్కరదాసికాజనంబుల, నరణంబుగ నిచ్చి పంపె ననుజకుఁ బ్రీతిన్. 1175

వ. ఇట్లు కృష్ణున కభిమతంబుగా నర్జునసుభద్రల కరణం బిచ్చి పంపె నని శుక
యోగీంద్రుండు మఱియు ని ట్లనియె. 1176

శ్రీకృష్ణుండు బుషిసమేతుం డయి మిథిలానగరమునకుఁ బోవుట

సీ. నరనాథ విను భువనప్రసిద్ధంబుగ దీపించునట్టివిదేహదేశ
మందు భూకాంతకు నానదర్వణం బనఁ దనర్చినమిథి లనుపురమునఁ
గలఁడు శ్రీహరిపాదకంజాతభక్తుండు గళితరాగాదివికారుఁ డమల
చరితుఁ డక్రోధుండు శాంతుండు నిగమార్థకోవిదుం డగుశ్రుతిదేవుఁ డనెడి

తే. భూసురోత్తముఁడొకఁ డనిచ్ఛసూగ,తంబు తుష్టమైనహేమశైలంబుగాఁగఁ
దలఁచి పరితోషమందుచుఁ దనగృహస్థధర్మమున నుండె సముచితకర్మఁ డగుచు.

ఉ. ఆపురి నేలువాఁడు బహులాశ్వుఁడు నా నుతి కెక్కినట్టిధా
త్రీపతి యాధరాసురునిరీతిని నిష్కలుషాంతరంగుఁ డై
యేపనులందు ధర్మగతి నేమఱ కర్థిఁ జరించు చుండె ల
క్ష్మీపతి వారిపైఁ గరుణ సేసి ప్రసన్నముఖాంబుజాతుఁ డై. 1178

వ. అట్లు కృష్ణుండు వారలం జూచువేడ్క నిజస్యందనారూఢుం డయి నారద
వామదేవాత్రికృష్ణరామాసితారుణ దివిజగురుకణ్వమైత్రేయచ్యవనులును నేనును
మొద లైనమును లనుగమింపం జనుచుఁ దత్తద్దేశనివాసు లగునానర్తధన్వ
కురుజాంగలవంగ మత్స్యపాంచాలకుంతిమధుకేకయకౌసలాదిభూవరులు వివిధ
వస్తుప్రచయంబులు గానిక లిచ్చి సేవింప గ్రహాధ్వగతుం డై దీపించు
సూర్యునిం బోలి యప్పుండరీకాక్షుండు మందస్మిత సుందర వదనారవిందుం
డగుచు వారలం గరుణార్ద్రదృష్టిం జూచి యోగక్షేమంబు లరసి సాదరభా
ణంబుల నాదరించుచుఁ గతిపయప్రయాణంబులం జని చని విదేహనగరంబు
డాయం జనుటయు నాబహులాశ్వుండు నమ్మాధవు రాక విని మనంబున హర్షిం
చుచు వివిధపదార్థంబులు గానికలుగాఁ గొని తానును శ్రుతదేవుండును నెదు
రుగాఁ జనుదెంచి యప్పుడు. 1179

ఉ. ఆమునినికోటికిఁ బ్రణయ మారఁగ వందన మాచరించి యా

తామరసాభలోచనుఁ డుదారచరిత్రుఁడు పాపగోత్రసు
త్రాముఁడు భక్తలోకశుభదాయకుఁ డైనరమేశు సద్గుణ
స్తోముని పాదపద్మములు సోఁకఁగ మ్రొక్కి వినమ్రులై తగన్. 1180

చ. కరములు మోడ్చి యోపరమకారుణికోత్తము నీవు నీమునీ
శ్వరులును మద్గృహంబునకు వచ్చి మముం గృప సేసి యిచ్చటం
గర మనురక్తిఁ బూజనలు గైకొనుఁ డంచు నుతించి వేఁడ నా
హరి మనమందు వారివినయంబుల కెంతఁ బ్రమోద మందుచున్. 1181

చ. తిరముగ వారియిష్టములు దీర్పఁ దలంచి మురాసురారి యొం
డొరుల కెఱుంగ కుండ మునియూథముఁ దానును నేఁగె వారిమం
దిరముల కేకకాలమున ధీరత నాధరణీవరుండు వా
రిరుహదళాయతాక్షు మునిబృందములం గనకాసనంబులన్. 1182

సి. కూర్చుండ నియమించి కొమరారు కాంచనకలధౌతకలశోదకములచేతఁ
బాదముల్ గడిగి తత్పావనజలములు దానును సతియు బాంధవజనంబుఁ
గర మర్థి నిజమస్తకంబుల ధరియించి వివిధార్చనములు సద్విధి నొనర్చి
మణిభూషణాంబరమాల్యానులేపనరాజితధూపనీరాజనములు

తే. భక్తిఁ గావించి పరిమృష్టబహువిధాన్న, పాయసాపూప పరిపక్వఫలము లోలి
నారగింపఁగఁ జేసి కర్పూరమిళిత, లలితతాంబూలములు నెయ్య మలర నొసఁగె.

వ. ఇట్లు సమర్పించి యనంతరంబ యమ్మిథిలేశ్వరుం డైనజనకుండు పరమానందం
బును బొంది.

చ. హరిపదపద్మయుగ్మము నిజాంకతలంబునఁ జేర్చి యొత్తుచుం
బురుషవరేణ్య యీనిఖిలభూతగణావలియాత్మలందు సు
స్థిరమతిఁ గర్మసాక్షివి సుధీవర నీపదభక్తకోటితో
నరయ సుమాధినాథచతురాస్యులుఁ బోల రటందు వెప్పుడున్. 1185

వ. అట్టిలోకవిదితం బయినభవదాశ్చర్యంబు నిక్కంబుగా భవదీయపాదారవిందంబు
లందు నొకానొకవేళ లేశమాత్రస్థాననంబు గలనాగృహంబున కకించనుం డని
చిత్తంబునం దలంపక భక్తవత్సలుండ వగుటంజేసి విజయంచేసితివి భవ
త్పాదపంకేరుహసేవారతిం దగిలినమహాత్ములు త్వద్ధ్యానంబు వదలం జాలు
దురే నిరంతరంబును శాంతచిత్తు లై నిష్కించను లైనయోగీంద్రులకు నీ
వలనం గోరిక గలవారలకు నిన్నైన నిత్తువు గదా యని వెండియు ని ట్లనియె.

తే. కృష్ణ పరమాత్మ యదుకులక్షీరవార్ధి, పూర్ణచంద్రమ దేవకీపుత్ర సుజన
వినుత నారాయణాచ్యుత వేదవేద్య, భక్తజనపోషపరితోష పరమపురుష.

ఉ. శ్రీపురుషోత్తమాఖ్య యదుసింహకిశోరక భక్తలోకర
క్షాపరతంత్ర నీవు మునిసంఘముఁ గొన్నిదినంబు లుండరే

నీపదపద్మ రేణువులు నెమ్మి మదీయగృహంబు సోకినం
దాపసవంద్య యే నిపుడ ధన్యుఁడ నయ్యెదఁ గాదె మాధవా. 1188

వ. అని యభ్యర్థించినం బ్రసన్నుం డై యప్పుండరీకాక్షుండు నిమికులప్రదీపకుం డైనజనకచక్రవర్తిం గరుణించి యమ్మిథిలానగరంబునఁబౌరజనంబులకు నున్నత శోభనంబులు గావించుచుం గొన్నిదినంబు లుండె నంత. 1189

మ. శ్రుతదేవుండును మోదియై మునిజనస్తోమంబుతో నిందిరా
పతిఁ దోకొంచు నిజాలయంబునకు నొప్ప న్నేఁగి యచ్చోట స
మ్మతి దర్భాస్తరణంబుల న్ననిచి సమ్యగ్జ్ఞానపారీణుఁ డై
సతియుం దానుఁ బదాబ్జముల్ గడిగి చంచద్భక్తిఁ దత్తోయముల్. 1190

చ. శిరములఁ దాల్చి నవ్యతులసీదళదామకుశప్రసూనవి
స్ఫురదరవిందమాలికలఁ బూజ లొనర్చి గృహాంధకూపసం
చరణుఁడ నైననాకడకుఁ జక్రి దనంతనె వచ్చునట్లు సు
స్థిరమతి నేతపంబు మును సేసితినో యని సంతసించుచున్. 1191

తే. మఱియుఁదత్పాదతీర్థంబుమందిరమునఁ,గలయఁజిలికించిసంప్రీతి గడలుకొనఁగఁ
బత్త్రఫలపుష్పతోయముల్ భక్తి నొసఁగి, హరిమురాంతకుమూర్తి నిజాత్మనిలిపి.

తే. మానితంబుగ విశ్వనిదానమూర్తి, యైనకృష్ణుండు దనయింట నారగించెఁ
దనమనోరథసిద్ధియుఁ దనకు నబ్బె, ననుచుఁ బైపుట్ట మల్లార్చి యాడుచుండె.

చ. తరుణియుఁ దానుఁ బుత్త్రులుఁ బదంపడి కృష్ణు భజించు చుండి త
చ్చరణము లంకపీఠమునఁ జూఁచిన మెల్లన యొత్తుచుఁ రమా
వరుఁ గని పల్కె భక్తజనవత్సల మామకభాగ్య మెట్టిదో
హరచతురాస్యులు న్నెఱుఁగనట్టినినుం గనుఁగొంటి నెమ్మితోన్. 1194

క. మునియోగిమానసస్ఫుట, వనజంబుల నెల్లప్రొద్దు వర్తించుభవ
ధ్వనదివ్యమూర్తి నాలో, చనగోచర మయ్యెఁ గాదె సర్వాత్మహరీ. 1195

వ. దేవా నీసచ్చరితంబులు గర్ణరసాయనంబులుగా నాకర్ణించుచు నీకుం బూజ
లొనర్చుచు నీచరణారవిందంబులకు వందనంబులు సేయుచు నీదివ్యనామసంకీర్త
నంబులు సేయుచుం దమశరీరంబులు భవదధీనంబులుగా మెలంగునిర్మలబోధా
త్ములగువారిచిత్తంబు లనుదర్పణంబులం గానంబడుచుందువు కర్మవిక్షిప్తచిత్తు
లైనవారిహృదయంబుల నుండియు దూరగుండ వగుదు వని మఱియు నిట్లనియె.

సీ. నీకు మ్రొక్కెదఁ గృష్ణ నిగమాంతసంవేద్య లోకరక్షక భక్తలోకవరద
నీపాదసేవననిరతుని నన్ను నేపనిఁ బంపె దాన తిమ్మనినఁ గృష్ణుఁ
డెలనవ్వు మోమునఁ జెలు వొంద నావిప్రకర మాత్మకరమునఁ గదియఁ జేర్చి
పాటించి యతనితోఁ బలికెఁ దపశ్శక్తి వఱలినయమ్మునివర్య లెపుడుఁ

తే. దమపదాంబుజ రేణువితానములను, దవిలి లోకంబులను బవిత్రంబు నేయు
వారు ననుఁ గూడి యెప్పుడువలయునెడల,కరుగుదెంతురు నీభాగ్యగరిమ నిటకు.

వ. చనుదెంచిరి పుణ్యస్థలంబులును విప్రులును దేవతలును సంస్పర్శనదర్శనార్చనం
బులం బ్రాణులను సమస్తకిల్బిషంబులం బాయం జేయుదు రదియునుంగాక బ్ర
హ్మణుండు జననమాత్రంబున జీవకోటియందు ఘనుం డై యుండు జపతపో
ధ్యానాధ్యయనాథ్యాత్మలం జతురుం డై మత్కలాశ్రయుం డయ్యెనేని నతం
డుత్తముం డై వెలుంగు నతనిం జెప్ప నేల యని వెండియు నిట్లనియె. 1198

క. నామది విప్రులపైఁ గల, ప్రేమము నాతనువునందుఁ బెట్టనికతనన్
భూమీసురు లర్హులు నీ, వీమునులం బూజ సేయు మిద్ధచరిత్రా. 1199

క. ఇదియే నాకిష్టము ననుఁ, బదివేలవిధంబు నొలయ భజియించుటగా
మది కిం పగు నటు గావున, వదలనిభక్తిఁ భజింపు వసుధామరులన్. 1200

క. అని సర్వలోకవిభుఁ డగు, వనజోదరుఁ డానతిచ్చువాక్యంబులచా
డన భూమీసురుఁ డమ్మునిఁ, జనులకు సద్భక్తిఁ బూజ సలిపెఁ వరుసన్. 1201

చ. ఎనయఁగ గృష్ణుఁ డంత మిథిలేశ్వరభూసురులం గృపావలో
కన మొలయ న్ననూనసుభగస్థితిఁ బొందఁగఁ జేసి వారి వీ
డ్కొ ని రథ మెక్కి దివ్యమునికోటియుఁ దానును వచ్చుఁ గ్రమ్మఱ
జనవర మోక్షదం బగుమహస్థలికిం బ్రమదాంతరంగుఁ డై. 1202

శ్రుతిగీతలు

వ. అని చెప్పిన బాదరాయణికి నభిమన్యునందనుం డిట్లనియె మునీంద్రా ఘట
పటాదివస్తుజాతంబుభంగి నిర్దేశింప నర్హంబు గాక సత్త్వాదిగుణశూన్యం బైన
బ్రహ్మంబునందు సత్త్వాదిగుణగోచరంబు లైనవేదంబు లేక్రమంబున వర్తించు
నట్టిచందంబు నా కెఱింగింపు మనిన భూవరునకు మునివరుం డిట్లనియె
సకలచేతనాచేతనాంతర్యామి యైనసర్వేశ్వరుండు సర్వశబ్దవాచ్యుండు గావున
సకలజంతునివహంబులకు బుద్ధీంద్రియమనఃప్రాణశరీరంబులను సృజియించి
చేతనవర్గంబునకు జ్ఞానప్రదుం డగుం గావున సకలనిగమసమూహంబులును
దత్స్వరూపగుణవైభవప్రతిపాదకంబులు గావున ముఖ్యం బై ప్రవర్తించు
శ్రుతిస్తోత్రం బుపనిషత్తుల్యంబు ననేకపూర్వఋషిపరంపరాయాతంబును నైన
దీనిని శ్రద్ధాయుక్తుం డై యెవ్వం డనుసంధించు నతనికి మోక్షంబు సులభంబు
దీనికి నారాయణాఖ్యాతం బగునొక్కయుపాఖ్యానంబు గలదు వినిపింతు
వినుము భగవత్ప్రియుం డైననారదుం డొక్కనాఁడు నారాయణాశ్రమంబున
కుం జని ఋషిగణసమేతుం డైననారాయణఋషిం గనుంగొని నీవు నన్నడిగి
నట్ల యమ్మహాత్ముని నడిగిన నతండు మున్నీయర్థంబు శ్వేతద్వీపవాసు లైన
సనకసనందనాదిదివ్యయోగీంద్రులు ప్రశ్న సలిపిన వారలకు సనందనుండు నెప్పిన

ప్రకారంబు నీ కెఱిఁగించెద నని చెప్పం దొడంగె శయానుం డైనరాజశ్రేష్ఠునిఁ దత్పరాక్రమదక్షతాదిచిహ్నంబులను నుతియించువందిజనంబులచందంబున జగదవసానసమయంబున ననేకశక్తియుతుం డై యోగనిద్రావశుం డైనసర్వేశ్వరుని వేదంబులు స్తోత్రంబు సేయువిధంబు నారాయణుండు నారదునకుం జెప్పినతెఱంగున వినుమని యిట్లనియె. 1203

సీ. జయజయ హరి దేవ సకలజంతువులకు జ్ఞానప్రదుండవు గాన వారి
వలన దోషంబులు గలిగిన సుగుణసంతానంబుగాఁ గొని జ్ఞానక్రి
యాకారణాత్మకుఁడ వై కడఁగి చరించుచు నున్ననీయందు బయోరుహాక్ష

తే. తివిరి యామ్నాయములు ప్రవర్తించుఁగాన
ప్రకటత్రిగుణాత్మకం బైనప్రకృతితోడి
యోగ మింతయు మాన్పవే యోగిమాన
సాంబుజాతమధువ్రత యని నుతించి. 1204

వ. అదియునుం గాక. 1205

సీ. పరమవిజ్ఞానసంపన్ను లైనట్టియోగీంద్రులు మహితనిస్తంద్రలీలఁ
బరిదృశ్యమాన మై భాసిల్లునిమ్మహీపర్వతముఖరప్రపంచ మెల్లఁ
బరఁగ బ్రహ్మస్వరూపము గాఁగఁ దెలియుదు రెలమి నీవును జగద్విలయవేళ
నవశిష్టుఁడవుగాన యనఘ నీయందు నీవిపులవిశ్వోదయవిలయము లగు

తే. ఘటశరావాదు లగుమృద్వికారములుమ్మ, దాత్మకంబైనయట్లు పద్మాయతాక్ష
తవిలి కారణరూపంబుఁ దాల్చి లీలఁ, గడఁగునీయందు బుద్ధివాక్కర్మములను.

క. అలవడఁ జేయుచు నందఱు, బలకొని యిలఁ బెట్టఁబడినపదవిన్యాసం
బులు పతనకారణముగా, నలవున సేవించుచును గృతార్థులు నగుచున్. 1207

క. లీలం బ్రాకృతపూరుష, కాలాదికనిఖిల మగుజగంబుల కెల్లన్
మాలిన్యనివారక మగు, నీలలితకథాసుధాబ్ధినిం గ్రుంకితగన్. 1208

చ. భరితనిదాఘతప్తుఁ డగుపాంథుఁడు శీతలవారిఁ గ్రుంకి దు
ష్కర మగుతాపముం బొరఁగుకైవడి సంసరణోగ్రతాపముల్
వెరవునఁ బాయు చుండుదురు నిన్ను భజించుమహాత్ములన్ జరా
మరణమనోగుణంబులఁ గ్రమంబునఁ బాయుట సెప్ప నేటికిన్. 1209

వ. అదియునుం గాక. 1210

సీ. అనయంబు దేహి నిత్యానిత్యసద్విలక్షణమునఁ బంచకోశవ్యవస్థ
నభివృద్ధిఁ బొరయుచు నందులోపల నున్నప్రాణాన్నబుద్ధివిజ్ఞానమయము
లనుచతుష్కోశంబు లవ్వల వెలుఁ గొందునానందమయుఁడవు గాన దేవ
సురుచిరస్వప్రకాశుండవు నీపరిగ్రహము గల్గుటఁజేసి కాదె ప్రకృతి

తే. మహదహంకారపంచతన్మాత్రగగన, పవన తేజోంబుభూభూతపంచకాది
కలితతత్త్వముల్ బ్రహ్మాండకార్యకరణ,మందు నెపుడుసమర్థంబు లగుటఁజూడ.

క. కోరి శరీరులు భవదను, సారంబుల నిహపరైకసౌఖ్యంబులఁ బెం
పారఁగ నందుచు నుందురు, ధీరజనోత్తము లనంగ దివిజారిహరా. 1212

ఆ. నిన్ను ననుసరింప నేరనికుజనులు, పవనపూర్ణచర్మభస్త్రిసమితి
యోజఁ జేయు చుందు రుచ్ఛ్వాసనంబులు, బలసి యాత్మదేహభజను లగుచు.

సీ. దేవ కొందఱు సూక్ష్మదృక్కు లైనట్టిమహాత్ము కు లుదరస్థుఁ డైనవహ్ని
గా మదిఁ దలఁతురు కైకొని మఱికొంద ఱారుణు లనుపేర నమరుబుషులు
లీల సుషుమ్ననాళీమార్గతుఁడ వై హృత్పద్మదేశమునఁ జరించు చున్న
రుచిదహరాకాశరూపిఁ గా భావింతు రట్టిహృత్పద్మంబునందు వెడలి

తే. విత తమూర్ధన్యనాడికాగతుల నోలి
బ్రహ్మరంధ్రంబుఁ బ్రాపించి పరమపురుష
సుముహితానందమయపరంజ్యోతిరూపి
వై ననిసుఁ బొంది మఱి పుట్ట రవనియందు. 1214

వ. మఱియు వివిధకాష్ఠాంతర్గతుం డయినవాయుసఖుండు తద్గతదోషంబునం బొర
యక నిత్యశుద్ధుం డై తరతమభావంబున వర్తించుచందంబున స్వసంకల్పకృతంబు
లయినవిచిత్రశరీరంబులందు నంతర్యామి వైప్రవేశించి తత్తద్విచిత్రయోనిగతం
బైనహేయంబులం బొరయక సకలాత్మసమంబై యేకరసం బై బ్రహ్మం బైన
నిన్ను నైహికాముష్మికఫలసంగమంబు లేక విగతరజోగుణంబులు గలిగి కొం
దఱు భజియించు చుందురు రదియునుం గాక దేవా భవదీయసంకల్పాధీనంబు
లయినశరీరంబులం బ్రవేశించి యున్నజీవసమూహంబు నీకు శేషభూతం బని
తెలిసి కొందఱు భవనివారకం బయినశ్రీమత్పాదారవిందంబులు సేవించి
కృతార్థ లగుదురు మఱియును. 1215

సీ. అనఘ దుర్గమ మైనయాత్మతత్త్వంబుఁ బ్రవర్తించుకొఱకు దివ్యంబు లైన
యంచితరామకృష్ణాద్యవతారముల్ భజియించి యున్ననీభవ్యచరిత
మనుసుధాంభోనిధి నవగాహనము నేసి విశ్రాంతచిత్తు లై వెలయుచుండి
మోక్షంబు బుద్ధి నపేక్షింప నొల్లరు మఱియుఁ గొందఱు భవచ్చరణపంక

ఆ. జములఁ దగిలి పుణ్యతము లైనహంసల, వడువు నొంది భాగవతజనముల
నొనరువారు ప్రకటయోగిజనప్రాప్య, మైనముక్తిఁ గోర రాత్మలందు. 1216

ఉ. కొందఱు నీశరీరము లకుంఠితభక్తి భవద్వశంబు లై
చెందఁగ నీపదాబ్జములు సేరి భజించుచుఁ దత్సుఖాత్ము లై
యుందురు కొంద ఱీతనువు లోలి ధరించి భవత్పదాబ్జముల్
పొందుగఁ గొల్వ లేక నిలఁ బుట్టుచుఁ జచ్చుచు నుందు రవ్యయా. 1217

చ. యమునియమాదియోగమహితాత్మకు లైనమునీంద్రులుఁ విరో
ధమునఁ దలంచుచైద్యవసుధావరముఖ్యనృపుల్ ఫణీంద్రభో
గము లన నొప్పుబాహువులు గల్గిననిన్ను భజించుగోపికల్
క్రమమున నేమునుఁ సరియ కామె భవత్కృప కంబుజోదరా. 1218

మ. అరవిందాక్ష భవత్స్వరూప మిలఁ బ్రత్యక్షంబునం గాన నె
వ్వారికిం బోలదు శాస్త్రగోచరుఁడ వై వర్తింతు నీసృష్టిముం
దర సద్రూపుఁడ వైననీవలననే ధాత్రాద్యమర్త్యుల్ జనిం
చిరి ని న్నంతకుము న్నెఱుంగఁ గలమే చింతింప నే మచ్యుతా. 1219

వ. అట్టినిన్నుఁ బరమాణుకారణవాదు లైనకణ్వగౌతమాదులును ప్రకృతికారణ
వాదు లయినసాంఖ్యులును దేహోత్మవాదు లయినబౌద్ధులును వివిధంబు లైన
కుతర్కంబులచేతం బరస్పరవ్యాహతంబు లైనమతంబులు దమతమతర్క
వాదంబుల సమర్థించుచు నిన్నుం దెలియ లేరు మహాభాగ్యవంతు లయినదో
గీంద్రులకు నీవు ప్రత్యక్షం బైన నివి యన్నియు నసత్యంబు లనికానవచ్చు వెం
డియుఁ గొందఱు సచరాచరవస్తుజాతంబులకు నంతర్యామి వై సర్వంబు నీవ
యగుటం దెలియలేక నిత్యం బనియు ననిత్యం బనియు విపరీతబుద్ధిం దెలియు
దురు గాని భవదీయదివ్యతత్త్వంబు నిక్కంబుగఁ దెలియఁ జాలరు కొందఱు
జగచ్ఛరీరుండవు గాన జగద్రూపకుండ వైననిన్నుఁ గటకమకుటకర్ణి కాదివివిధ
భూషణభేదంబులం గనకంబు నిజస్వరూపంబు విడువక వర్తించుచందంబున
జగద్వికారానుగతుండ వయ్యును నిఖిల హేయప్రత్యనీకకల్యాణగుణాత్మకుండ
వైయుందు వని యాత్మవిదు లయినవారు దెలియుదు రదియునుం గాక. 1220

మ. వనజాతాక్ష భవత్పదాబ్జయుగసేవాసక్తు లైనట్టియ
జ్జనముల్ మృత్యుశిరంబుఁ దన్ని ఘనసంసారాంబుధిఁ దాఁటి పా
వను లై లోకములుం బవిత్రములు గా వర్తించుచుఁ నిత్యశో
భన మై యొప్పెడిముక్తిఁ బొందుదురు శుంభద్వైభవోపేతులై. 1221

మ. మిము సద్భక్తి భజింప నొల్ల కిల దుర్హేతం బ్రవర్తించునీ
చమతివ్రాతము నేర్పునం బసులఁ బాశశ్రేణి బంధించుచం
దమునం బెక్కగునామరూపములచేతఁ వారి బంధించి దు
ర్గమసంసారపయోధిఁ ద్రోతువు దళత్కంజాతపత్త్రేక్షణా. 1222

వ. దేవా కర్మమూలంబు లయినపాణిపాదంబులు లేనివాఁడ వయ్యును స్వతంత్రుఁ
డవు గావున బ్రహ్మాదులు భవత్పరతంత్రు లై యుండుదురు స్థిరచరరూపంబులు
గలచేతనకోటికి నీవు సర్వవిధనియంతవు గావున నీకృపావలోకనంబు గలవారికి
మోక్షంబు కరస్థితం బై యుండు భవత్కృపావలోకనంబు లేనికష్టాత్ములు దుర్గ
తిం గూలుదు రట్టిజీవులు దేవతిర్యఙ్మనుష్యస్థావరాదిశరీరంబులు సొచ్చి యణు

రూపు లై యుండు రందును నీ వుండు వంతరాత్మ వగుచు మఱియును. 1223

క. మదిఁ దలపోయఁగ జలబు, ద్బుదములు ధరఁ బుట్టి పాలియుపోలిక గలయీ
త్రిదశాదిదేహములలో, వదలక వర్తించునాత్మవర్గము నోలిన్. 1224

ఆ. ప్రళయవేళ నీవు భరియింతు వంతకుఁ, గారణంబ వగుటఁ గమలనాభ
భక్తపారిజాత భవభూరితిమిరది, నేళ దుష్టదైత్యనాశ కృష్ణ. 1225

చ. అనఘ జితేంద్రియస్ఫురణు లయ్యెను జంచల మైనమానసం
బనుతురగంబు బోధమహితాత్మవివేకపునూలిత్రాట న
ల్లన కుదియంగఁ బట్టను దలంచుచు ముక్తి కుపాయలాభ మే
యనువున లేమికిఁ బగల నండెడు నాత్మలు వో తలంపఁగన్. 1226

చ. గురుపదపంకజాతములు గొల్వనివారలువో మహాబ్ధిని
స్తరణకుఁ గర్ణధారరహితం బగునావను సంగ్రహించుజే
హరిగతి భూరిదుస్తరభవాంబుధిలోన మునుంగు చుండు రం
బురుహదళాక్ష నీవు పరిపూర్ణుఁడ వై తనరారఁగా నొగిన్. 1227

తే. పుత్రదారగృహక్షేత్రభూరివిషయ, ఘనసుఖాసక్తుఁ డగుచు నేమనుజుఁ డేని
నర్థిఁ జరియించు వాఁడు భవాబ్ధిలోనఁ, జెంది యెన్నాళ్లకును దరిఁ జేర లేఁడు

సీ. జగతిపై బహుతీర్థసదనంబు లనఁ గల్గి బుణ్యానువర్తనస్ఫురితు లగుచుఁ
బాటించి నీయందు బద్ధమత్సరములు లేక భక్తామరానోకహాంబ
వగుభవత్పాదాబ్జయుగళంబు సేవించి భవపాశముల నెల్లఁ బాఱఁ దోలి
సమమతు లై యదృచ్ఛాలాభతుష మేరు సమముగాఁ గైకొని సాధు లగుచుఁ

తే. బాదతీర్థంబు గలమహాభాగవతజ
నోత్తమోత్తము లైనట్టియోగివరుల
వార కెప్పుడు సేవించువాఁడు వొందుఁ
బ్రవిమలానందమయమోక్షపదము మఱియు. 1229

వ. సత్తైనప్రకృతివలన నుత్పన్నం బైనయీజగత్తు సత్తు గావలయు నది యొట్లనినం
గనకోత్పన్నంబు లైనభూషణంబులు కనకమయంబు లయి కానంబడుచందం
బున ననిసాంఖ్యుండు పలికిన విని యద్వైతవాది యిట్లను నెయ్యది యుత్ప
న్నంబు గా దది సత్తును గా దనువ్యతిరేకవ్యాప్తినియమంబు నిత్యసత్యం బైన
బ్రహ్మంబునందుఁ దర్కహతం బగుఁ గావునం బ్రపంచంబు మిథ్య యని నిరూ
పించిన నాప్రపంచంబు బ్రహ్మవిశేషణం బై కార్యకారణావస్థలు గలిగి యున్న
యంతమాత్రంబున మిథ్య గా నేర దాప్రపంచంబునకుఁ గార్యకారణావస్థలు
నిత్యంబులు గావున నవస్థాద్వయయుక్తం బయినప్రపంచంబు నిత్యం బనిన
వెండియు నద్వైతి యిట్లను బహుగ్రంథప్రతిపాదితం బయినజగన్మిథ్యా
త్వంబు లేమి యొట్లనిన నదియునుం గర్మవశు లైనజడుల నవిద్యాప్రతిపాదకం

బైన కుతర్కసమేతం బైనభారతి యంధపరంపరావ్యవహారంబునంజేసి భ్రమి
యించుఁ గారణావస్థయందును బ్రహ్మవిశేషణం బైనసూక్ష్మరూపంబునం బ్రపం
చంబు సత్తై యుండు సత్యంబు బాధాయోగ్యంబు గావున నీకు శేషం బయి
యుండుఁ గావున నీవు దేహగతుం డైనదేహియందు నంతర్యామి వయ్యుం
గర్మఫలంబులం బొరయక గర్మఫలభోక్తయైనజీవునకు సాక్షీభూతంబ వైయుండు
వట్టినిన్ను నజ్ఞులైనమానవులు నిజకంఠలగ్నం బయినకంఠికామణి నిత్యసన్ని
హితం బై వెలుంగుచుండినను గానక వర్తించుతెఱంగున హృదయపద్మమధ్యం
బున ననంతతేజోవిరాజమానుండ వై ప్రకాశించునిన్నుం దెలియలేరు సకల
బ్రహ్మాండనాయకుండ వైననీయందు శ్రుతులు ముఖ్యవృత్తిం బ్రవర్తించు
నని శ్రుత్యధిదేవతలు నారాయణు నభినందించినతెఱంగున సనందనుండు
మహర్షుల కెఱింగించినప్రకారం బని నారాయణర్షి నారదునకుం జెప్పిన
నమ్మహాత్ముండు ముజ్జనకుం డైనవేదవ్యాసమునీంద్రునకు నుపన్యసించె నయ్య
ర్థంబు నతండు నాకుం జెప్పినవిధంబున నీకుం జెప్పితి నీయుపాఖ్యానంబు
సకలవేదశాస్త్రపురాణేతిహాససారం బుపనిషత్తుల్యంబు దీనిఁ బఠించువారును
వినువారును విగతకల్మషు లై యిహాపరసౌఖ్యంబుల నొంది వర్తింతు రని చెప్పిన
శుకయోగీంద్రునకు రాజేంద్రుం డిట్లనియె. 1230

పరీక్షిత్తునకు శుకయోగి విష్ణుసేవాప్రాశస్త్యంబు సెప్పుట.

మ. మునినాథోత్తమ దేవమానవులలో ముక్కంటి సేవించువా
రనయంబుఁ బహువస్తుసంపదల సౌఖ్యానందు లై యుండ న
వ్వనజాతాక్షు రమాసనోవిభుని శశ్వద్భక్తి సేవించు స
జ్జనివర్యుల్ గడుఁ బేద లౌటకుఁ గతంబుఁ నా కెఱింగింపవే. 1231

సీ. నావుడు శుకయోగి నరనాథుఁ గనుఁగొని విను మెఱింగింతుఁ దద్విధము దెలియ
ఘనశక్తిసహితుండు కాలకింధరుఁడు దా వినుతగుణత్రయాన్వితుఁడు గాన
రాగాదియుక్తమై రాజిల్లుసంపద లాతనిఁ గొలుచువారందు చుందు
రచ్యుతుఁ బరము ననంతు గుణాతీతుఁ బురుషోత్తముని నాదిపురుషు ననఘు

తే. నర్థి భజించువారు రాగాదిరహితు, లగుచు దీపింతు రెంతయు ననఘచరిత
ధర్మనందనుఁ డశ్వమేధంబు సేసి, పిదప సాత్వికకథనముల్ ప్రీతితోడ. 1232

ఉ. నారదసంయమీంద్రువలన వినుచుండి యనంతరంబ పం
కేరుహనాభుఁ జూచి యడిగెం దగ నిప్పుడు నీవు నన్ను నిం
డారినభక్తి మై నడిగినట్లు యతండును ముందమాసవి
స్ఫారకపోలుఁ డై పలికెఁ బొండుతనూభవుతోడఁ జెచ్చెరన్. 1233

సీ. వసుమతీనాథ యెవ్వనివీఁడ నా కనుగ్రహబుద్ధి వొడము నాఘునునివిత్త
మంతయుఁ గ్రమమున నపహరించిన వాఁడు ధనహీనుఁ డగుచు సంతాప మంద

విడుతురు బంధు లవ్విధమున నొందిలి యై చేయునది లేక యఖిలకార్య
భారంబు లుడిగి మద్భక్తులతో మైత్రి నెఱపుచు విజ్ఞాననిరతుఁ డగుచుఁ
తే. బిదప వాఁ డవ్యయానందపదమయాత్మఁ, బరఁగ శ్రీనిష్ణులోకసం ప్రాప్తి నొందుఁ
గాన మత్సేన మిగులదుష్కరమటంచు, వదలి భజియింతురితర దేవతలనెపుడు.

క. సేవింప వారు దమకుం, గావించినశోభనములు గని నిజములుగా
భావించి వారి మఱతురు, భావములఁ గృతఘ్నవృత్తిపని తమపనిగన్. 1235

క. మెలఁగుచు నుందురు దీనికిఁ, గల దొకయితిహాస మిపుడు గైకొని నీకుం
దెలియఁగఁ జెప్పెద దానన, యలవడు నీ వడుగుప్రశ్న కగు నుత్తరమున్.

శివద్రోహంబు సేయం బూనినవృకాసురుండు విష్ణుమాయచే మడియుట

క. శకుఁ డనుదైత్యనితనయుఁడు, వృకుఁ డనువాఁడొకఁడు దుర్వివేకుఁడు సుజన
ప్రకరముల నలఁపఁ దెరువున, నొకనాఁ డొది గుండి దివ్యయోగిం గడఁకన్.
1238

వ. కనుంగొని.

క. కరములు ముకుళించి మునీశ్వర నారద లలితధీవిహారద నన్నుం
గరుణించి యాన తీ శుభ, కరు లగుహరిహరహిరణ్యగర్భులలోనన్. 1239

ఆ. కడఁగి కొలువ శీఘ్రికాలంబులోనన, యిష్ట మైనవరము లిచ్చునట్టి
దైవ మెవ్వఁ డనిన దానవుఁ గనుఁగొని, మునివరుండు పలికె ముదముతోడ.

వ. వినుము దుర్గుణసుగుణంబులలో నొక్కటి యొచ్చటం గలుగు నచ్చట నాటు
ణంబ కోపప్రసాదఫలంబులు సూపువాఁ డమ్మువ్వురయందు ఫాలలోచనుం డివ్వి
ధంబుఁ దెలిసినవాఁ డై బాణాసురదశకంధరులు సమగ్రభక్తియుక్తు లై సేవించి
యసమానసామ్రాజ్యవైభవంబుల నొంది ప్రసిద్ధు లై రట్లు గాన నీవు నమ్మ
హాత్మునిసేవింపు మతనివలన నభిమతఫలంబులు వేగంబ ప్రాప్తం బయ్యెడి నని
చెప్పిన నతం డాకర్ణింబ.
1241

సీ. దీపించు కేదారతీర్థంబునకు నేఁగి యతిసాహసాత్మకుం డగుచు నియతి
లోకముల్ వెఱఁ గంద నాకాలకంధరు వరదుని నంబికావరునిఁగూర్చి
తనమేనికండ లుద్దండుఁ డై ఖండించి యగ్ని కాహుతులుగా నలర వేల్చి
దర్పకారాతి ప్రత్యక్షుంబు గా కున్న జడియక సప్తవాసరమునందుఁ
తే. బూని తత్తీర్థమునఁ గృతస్నానుఁ డగుచు, వెడలి మృత్యువుకోఱనా వెలయునట్టి
గండ్రగొడ్డంటఁ దనమస్తకంబు దునుము,కొనఁగఁబూనిన నయ్యగ్నికుండమునను.

క. అరుదుగ వెలువడి రుద్రుఁడు, గరుణ దలిర్పంగ వానికర మాత్మకరాం
బురుహమునఁ బట్టి తెగువకుఁ, జొర వలవదు మెచ్చు వచ్చె సుమహితచరితా.

క. నీమదిఁ బొడమినకోరిక, లే మైనను వేఁడు మిపుడ యిచ్చెద ననినం
దా మనమున సంతసపడి, యామనుజాశనుఁడు హరుపదాంబుజములకున్.

తే. వందనం బాచరించి యో యిందుమకుట, ఫాలలోచన వరద మత్పాణితలము

నేను నెవ్వానితలమీఁద నిడినవాఁడు, మస్తకము నూరు వ్రయ్యలై మడియ నీవె.
క. అని వేఁడిన నమ్మాటలు, విని మదనారాతి నవ్వి విబుధాహితుకో
రినవరముఁ దడయ కిచ్చిన, దనుజుఁడు దత్వరపరీక్షఁ దాఁ జేయుటకున్. 1246
వ. ఆక్షణంబ వరదానగర్వంబున నుద్వృత్తుం డై కడంగి. 1247
క. ఆహరుమస్తకమునఁ గడు, సాహసమునఁ జేయి వెట్టి జడియక కదియ
న్నోహో తనమెచ్చులు దన, కాహా యై వచ్చె ననుచు నభవుఁడు భీతిన్.
క. దనుజుఁడు దనవెనువెంటం, జనుదే ముల్లోకములును సంత్రాసముఁ గై
కొని పాఱ సురలు మనములఁ, దనికిరి దానికిని బ్రతివిధానము లేమిన్. 1249
వ. అట్లు చని చని. 1250
సీ. నిరుపమానంద మై నిఖిలలోకములకు నపల యై యవ్యాతపదాఖ్యఁ దనరి
దినకరచంద్రదీధితులకుఁ జొర రాక సలలితసహజతేజమున వెలుఁగు
సమధికం బగుశుద్ధసత్త్వగరిష్ఠ మై కరమొప్ప యోగీంద్రగమ్య మగుచు
హరిపదధ్యానపరాయణు లైనతద్దాసుల కలరునివాస మగుచుఁ
తే. బ్రవిమలానంతతేజోవిరాజమాన, దివ్యమణిహేమకలితసందీప్తభవ్య
సౌధమండపతోరణస్తంభవిపుల, గోపురాదిభాసురము వైకుంఠపురము. 1251
వ. కనుంగొని యమ్మహాస్థానంబు డాయం జనుటయు నప్పుండరీకాక్షుం డఖండవై
భవంబునం గుండలీశ్వరభోగతల్పంబునం బరమానందకందళితహృదయారవిం
దుం డై యిందిరానయనచకోరకంబుల నిజమందహాససాంద్రచంద్రికావితతిం
దేల్పుచు నార్తభక్తజనరక్షణంబుపనిగా మెలంగుచు వివిధవినోదంబులం ద
గిలి యుండియు ఫాలలోచనుం డద్దనుజపాలునకుం దలంపక యిచ్చినవరంబు
దనతలమీఁద వచ్చినం గలంగి చనుదెంచుట తనదివ్యచిత్తంబున నెఱింగి య
క్కాలకంధరునియవస్థ విచారింపఁ దలంచి యయ్యిందిరాదేవితోడివినోదంబు
సాలించి యప్పుడు.
సీ. తాపించరుచితోడఁ ద్రస్తరించెడుమేనుఁ బసిఁడిముంజియుఁ దగుపట్టుగొడుగు
ధవళాంశురుచిజన్నిదంబును దిన్ననిదండంబుఁ జేతఁ గమండలువును
బసుపుగోఁచియుఁ జిన్నిపట్టివర్ధనమును రాజితం బైనమృగాజినంబుఁ
దూలాడుసిగయును వ్రేలు మాఱుటగోఁచి వేలిమిబొట్టును వ్రేళ్ల దర్భ
తే. దనర సందీప్తహవ్యవాహనసమాన, కాంతిఁ జెలువొంది యద్భుతక్రమమెలర్పఁ
జతురగతి నప్డు వటుకవేషంబు దాల్చి, వచ్చి యానీచదానవవరునిఁ జేరి. 1253
వ. కైతవంబున నతనికి నమస్కరించి మృదుమధురభాషణంబుల ననునయించుచు
నయ్యసురవరున కిట్లను నివ్విధంబున మార్గపరిశ్రాంతుండ వై యింతదూరం
బేల చనుదెంచితి సకలసౌఖ్యకారణం బైనయీశరీరంబు నిరర్థకంబు సేసి
వృథాయాసంబున దుర్గఖపఱుపం దగునే యిర్యోడం గొంతదడవు విశ్రమింపు

మీ ప్రయాసంబునకుఁ గతం బెయ్యది కపటహృదయుండవుగాక నీయధ్యవసా
యం బెఱింగింపం దగునేని నెఱింగింపు మని మృదుమధురంబుగాఁ బలికిన
నమ్మహాత్మునిసుధారసతుల్యంబు లయినవాక్యంబులు విని సంతసిల్లి యప్పిశితా
శనుండు దనపూనినకార్యం బతని కెఱింగించిన. 1254

చ. హరి దరహాస మొప్పఁ బిశితాసనుఁ గన్గొని పల్కె దానవే
శ్వర మును దత్తుశాపమునఁ జాలఁ బిశాచిప తౌట సూన్యత
స్మరణము మాలి సంతతము బొంకుచు నుండుపురారిమాట నీ
వరయక వెంట నేఁగఁ దగ దాతనిచేఁతలు మాకు వింతలే. 1255

ఆ. నిజము పలికెనేని నెఱిఁ దనతలమీఁద, నీకరంబు మోప నీక తలఁగి
వచ్చునోటు నితనివలనఁ బ్రత్యయమునఁ, దగుల నేమి గలదు దనుజవర్య.

ఆ. అశుచి యగుచు నతని నంటఁగఁ బని గాదు, కాలుఁజేయిఁ గడిగి కడఁక వార్చి
యతనివెంటవేడ్క నరుగుదువే నీవు, నవల నంటఁ దగును నసురనాథ 1257

మ. అతిదుశ్శంకలు మాని పొ మ్మనిన నై తా న్యారాతి మాయావిమో
హితుఁడై విస్మృతి నొంది తామసముచే నేపారి వాఁ డాత్మపా
ణితలంబుఁ దనన్ తి మోపికొని తా నేలఁ వెసం గూలె వి
శ్రుతదంభోళిహతిఁ వడిం బడుమహాశ్రోణీధరంబో యనన్. 1258

వ. అట్లు దనతల నూఁబ్రయ్యలై నేలం గూలినయసురం గని యప్పుడు 1259

క. సుర లసురాంతకుమీఁదఁ, వరమందారప్రసూనవర్షము లోలిం
గురిసిరి తుములంబై దివి, మొరసెఁ సురదుందుభిప్రముఖతూర్యంబుల్. 1260

క. పాడిరి గంధరోత్తము, లాడిరి దివి నప్సరసలు ననోన్యము లై
కూడిరి గ్రహములు భయముల, వీడిరి మునికోటు లంత విమలచరిత్రా. 1261

క. మురహరుఁ డెలన వ్యాలయఁగఁ, బురహరుఁ దగఁ జూచి పలికెభూతేశ్వరయీ
నరభోజనుండు నీ కి, త్తఱి నె గ్గొనరింపఁ దలఁచి తానే పోలిసెన్. 1262

వ. అది యట్టిద కాదె యిజ్జగంబున నధికుం డయినవానికి నపకారంబు గావించిన
మానవునకు శుభంబు గలుగునే యదియునుం గాక జగద్గురుండ వగునీ కవజ్ఞ
దలంచుకష్టాత్ముండు వొలియుటం జెప్పనేల యిట్టిదుష్టచిత్తుల కిట్టివరంబు లిచ్చుట
గర్జంబు గా దని యప్పురాంతకు వీడ్కొలిపిన నతండు మురాంతకుని ననేకవిధం
బుల నభినందించి నిజమందిరంబునకుం జనియె నని సెప్పి యి ట్లనియె. 1263

క. మానవనాయక యీ యా, ఖ్యానంబుం జదువ వినిన ఘనపుణ్యులు ని
ర్వ్యానందసౌఖ్యములును బెం, పూనుదు రటమీఁద ముక్తి నొందుదు రెలమిన్.

వ. అని చెప్పి శుకమౌనీంద్రుండు పరీక్షిన్నరేంద్రున కి ట్లనియె. 1265

క. జననాయక యింకఁ బురా, తనవృత్తం బొకటి నీకుఁ దగ నెఱిఁగింతున్
వినుము తపోమహిమలఁ జెం, దినమునిజనములు సరస్వతీనదిపొంతన్. 1266

భృగుమహర్షి త్రిమూర్తులప్రాశస్త్యంబు శోధించుటకుఁ బోవుట

క. వితతక్రియ లొప్పఁగ స, త్కృతువుల నొనరించు చచటఁ గైకొని లక్ష్మీ
పతిభవపితామహులలో, నతులితముగ నెవ్వ రధికు లని తమలోనన్. 1267

వ. ఇట్లు దలపోసి తన్మహత్త్వం బంతయుం దెలిసి రమ్మని భృగుమహాముని నమ్ము
వ్వారు వేల్పులకడకుం బంపిన నత్తాపసోత్తముండు సని చని ముందట.

క. జలరుహసంజాతసభా, స్థలమున కొగి నేఁగి యతనిసత్త్వగుణంబుం
దెలియుటకై నుతివందన, ములు సేయక యున్న నజుఁడు ముస ముస యనుచున్. 1270

క. మనమునఁ గలఁగుచు భృగుఁ దన, తనుజాతుం డనుచు బుద్ధిఁ దలఁచినవాఁ డై
ఘనరోషస్ఫురితాగ్ని, న్ననయము శాంతోదకముల నల్లనయార్చెన్. 1270

చ. మహితతపోధనుండు మునిమండనుఁ డయ్యెడఁ బాసి వెండియు
న్నహిపతిభూషుఁ గాన రజతాద్రికి నేఁగిన నగ్గిరీంద్రుపైఁ
దుహినమయూఖశేఖరుఁడు దుర్గయుఁ దానును విశ్రమించుచుఁ
ద్రుహిణతనూభవుండు సనుదెంచుట కాత్మఁ బ్రమోద మందుచున్. 1271

క. కనుఁగొని భార్యాస్నేహం, బునఁ గౌఁగిటఁ జేర్చుననుచు ముక్కంటి రయం
బున నెదురేఁగిన ముని రు, ద్రునియందులసత్త్వగుణ మెటుంగుటకొఱకై. 1272

వ. అతనిం గైకొనక యూర కుండిన. 1273

ఉ. ఆనిటలాంబకుండు గమలాసననందనుఁ జూచి భూరికా
లానలరోషవేగభయదాకృతిఁ దాల్చి పటుస్ఫులింగసం
తానము లొల్క శూలమునఁ దాపసముఖ్యునురంబు వ్రేయఁగాఁ
బూనినఁ బార్వతీరమణి పోరన నడ్డము వచ్చి చెచ్చెరన్. 1274

క. తనవిభుపాదములకు వం, దనముం గావించి సముచితప్రియముల న
య్యనలాక్షునికోపము మా, న్పిన నమ్మునినాథుఁ డచట నిలువక చనియెన్. 1275

సీ. పాలుపొందువైకుంఠపురమున కర్థితోఁ జని యందు సమధికైశ్వర్య మొప్పఁ
గమలాంకపర్యంకగతుఁ డై సుఖించుననౌన్నత్యభూషావశిష్టాలంబుఁ
దనపాదమున బిట్టు దన్నెఁ దన్నిన, బాన్పు డిగి వచ్చి మునిఁ జూచి నగధరుండు
పదముల కెరఁగి యోపరమతపోధన యీగతి నీవచ్చు టెఱుఁగ లేక

తే. నున్న నాతప్పు మన్నించి నన్నుఁ గరుణఁ
జూచి యీదివ్యమణిమయసూర్ధ్వతీదనరు
రుచిరసింహాసనమునఁ గూర్చుండు దివ్య
తాపసోత్తమ యభయప్రదాననిపుణ. 1276

క. అలఘుపవిత్రభవత్పద, జలములు ననునస్తదీయజఠరస్థజగం
బుల లోకపాలురను బొలు, పలరఁగఁ బుణ్యులను జేయు ననఘుచరిత్రా. 1277

వ. మునీంద్రాభవదీయపాదాబ్జహతిఁ మద్భుజాంతరంబునకు భూషణం బయ్యె భవ

దాగమనంబు మాఁబోటివారికి శుభావహం బగుంగాదె యేను ధన్యుండ నైతి
నని మృదుమధురాలాపంబుల ననునయించిన నమ్మునివరుండు లక్ష్మీనాథసంభా
షణంబులకుఁ జిత్తంబునం బరమానందంబు నొంది యమ్ముకుందు ననంతకల్యాణ
గుణనిధి నభినందించి యానందబాష్పధారాసిక్తకపోలుం డగుచుఁ దద్భక్తిపార
వశ్యంబున నొండు వలుక నేరక యతనిచేత నామంత్రణంబు వడసి మరలి సర
స్వతీతీరంబున నున్నమునులసన్నిధికిం జనుదెంచి వారలం గనుంగొని. 1278

సీ. మునినాయకులతోడఁ దనపోయివచ్చిన తెఱఁగును దనమది దృష్ట మైన
మూఁడుమూర్తులవిధంబును నెఱిఁగించిన విని వారు మనముల విస్మయంబు
నంది చిత్తంబున సందేహమును బాసి చిన్మయాకారుఁడు శ్రీపతీశుఁ
డనుపముఁ డనవద్యుఁ డఖిలకల్యాణగుణాకరుఁ డాదిమధ్యాంతరహితుఁ

తే. డై తనర్చినపుండరీకాక్షుఁ డొకఁడ
కాక గణుతింప ద్వైవ మొక్కరుఁడు వేఱి
కలఁడె యనుబుద్ధి విజ్ఞానకలితు లగుచు
హరిపదాబ్జాతయుగళంబు నర్థిఁ గొలిచి. 1279

వ. అట్లు సేవించి యవ్యయానందం బయినవైకుంఠధామంబు నొంది రని చెప్పి
వెండియు ని ట్లనిరి. 1280

శ్రీకృష్ణుండు మృతు లయినవిప్రసుతులఁ దెచ్చుట.

సీ. నరనాథ యొకనాఁడు నలినాయతాక్షుండు వొలుచుకుశస్థలీపురమునందు
సుఖ ముండ నొక్కభూసురవర్యభార్యకుఁ బుత్రుండు జన్మించి పుట్టినపుడ
మృతుఁ డైన ఘనశోకవితతిచేఁ గ్రాఁగుచు నాడింభకునిఁ గొంచు నవనిసురుఁడు
సనుదెంచి పెలుచ రాజద్వారమునఁ బెట్టి కన్నులబాష్పాంబుకణము లొలుక

తే. బాపురే విధి నను దుఃఖపఱుపఁ దగునె
యనుచు దూఱుచుఁ దనుఁ దిట్టికొనుచు వగల
డెంద మందంద యొరియ నాక్రందనంబు
సేయుచును వచ్చి యావిప్రశేఖరుండు. 1281

సీ. అధికశోకంబున నలమటఁ బొందుచు నచ్చటిజనులతో నసియెఁ బెలుచ
బ్రాహ్మణవిద్వేషపరుఁ డయి తగ శాస్త్రపద్ధతి నడపక పాపవర్తి
యై క్షత్రబంధువు నగువానిదురితంబుచేత మత్పుత్రుండు జాత మైన
యప్పుడ మృతుఁ డయ్యె నక్కట హింసకు రోయక యొప్పు డన్యాయకారి

తే. యగుచు విషయానుగతచిత్తుఁ డైనయట్టి
రాజుదేశంబు ప్రజలు నిరాశు లగుచు
దుఃఖములఁ జాల వనటఁ బొందుదు రటంచు
నేడ్చుచును నట నిల్వక యేఁగె నపుడు. 1282

వ. ఇవ్విధంబున మఱియును దనసుతులు మృతు లయిన వారలం గొనివచ్చి యవ్వి
ప్రుండు రాజు మొగసాలంబెట్టిరోదనంబు సేయుచు నెప్పటియట్ల కొన్ని గాథలు
సదివి పోవుచుండె నవ్విధంబున నెనమండ్రసుతులు మృతు లైనపిదపం దొ
మ్మిదవసుతుండును మృతుం డైన వాని నెత్తికొని వచ్చి యెప్పటివిధంబునఁ బల
వరించు చున్న యాబ్రాహ్మణునిం గని యర్జునుం డిట్లనియె. 1283

క. ఈపగిది నీవు వగలఁ, వాపోవఁగఁ జూచి యకట వారింపంగా
నోపినవిలుకాఁ డొక్కఁ, డీపురి లేఁ డయ్యె నయ్య యిది పాప మగున్. 1284

సీ. పుత్త్రులఁ గోల్పోయి భూరిశోకంబున వనటఁ బొందుచు విప్రవరులు సాల
నేరాజురాజ్యమం దేని వసింతురు నారాజుఁ దలపోయ నవనిమీఁద
నటునిఁగా నాత్త నెన్నం దగు నీపుత్త్ర నే బ్రదికించెద నిపుడు వూని
యటు సేయ నైతినే ననలంబు సొచ్చెద నని భూసురుఁడు వెఱఁగందఁ బలుక

తే. నతఁడు విని యీవెడఁగుమాట లాడఁ దగునె
భూరివిక్రమశాలి రాముండు మేటి
బలుఁడు హరియును శౌర్యసంపన్ను లనఁగఁ
దనరు ప్రద్యుమ్నుఁ డతనినందనుఁడు మఱియు. 1285

తే. వినుతబలు లైన యాదవవీరవరులుఁ, గలుగ వారలచేఁ గానికార్య మీవు
సక్కఁజెట్టుట యెట్లు నీచనెడుత్రోవఁ, బొమ్మునావుడు నయ్యింద్ర పుత్త్రుఁడపుడు.

క. మనమున దురహంకారము, ఘనముగఁ బొడముటయు నపుడు కవ్వడి విప్రుం
గనుఁగొని యచ్చటిజనములు, వినఁగా నిట్లనియె రోషవిహ్వలమతి యై. 1287

మ. బలుఁడం గాను మురాసురాంతకుఁడఁగాఁ బ్రద్యుమ్నుఁడం గాను నేఁ
దెలియం దత్తనయుండఁ గా నని విరోధివ్రాతమున్ భీషణో
జ్జ్వలగాండీవధనుర్విముక్తనిశితాస్త్రశ్రేణిచేఁ బిన్గుపెం
టలు గావించుపరాక్రమప్రకటచండస్ఫూర్తినేఁ బార్థుఁడన్. 1288

వ. అదియునుంగాక. 1289

చ. బలిమి పురాంతకుం దొడరి బాహువిజృంభణ మొప్ప నెక్కటిం
దలపడి పోరినట్టి రణధైర్యుని నన్ను నెఱుంగ వక్కటా
పెలుకుఱి మృత్యుదేవతను బింక మడంచి భవత్తనూజుల
న్నలవుఁ జలంబుఁ జూపి కొనియాడఁగ నిప్పుడ తెచ్చి యిచ్చెదన్. 1290

వ. అని నమ్మం బలికినయర్జునుప్రతిజ్ఞకు భూసురుండు మనంబున నూఱడిల్లి యతని
నభినందించుచు నిజమందిరంబునకుం జని కొన్నిదినంబు లుండునంత భార్యకుం
బ్రసూతివేదనాసమయం బయినం జనుదెంచి విచ్చుం గని తద్విధం బెఱిం
గించిన నయ్యింద్రనందనుం డప్పుడు. 1291

చ. లలితవిశిష్టసంచితజలంబుల నాచమనంబు సేసి సు

స్థలమున నిల్చి రుద్రునకు సమ్మతి మ్రొక్కి మహాస్త్రవేది ని
ర్మలశుభమంత్ర దేవతల మానసమందుఁ దలంచి గాండివం
బలవడ నెక్కు ద్రోచి బిగియం గదియించి నిషంగయుగ్మమున్. 1292

సీ. భూసురువెంట నిమ్ముల నేఁగి సూతికాభవనంబుచుట్టును బాణవితతి
నరికట్టి దిక్కులు నాకాశపథము ధరాతలంబెల్ల నీరంధ్రముగను
శరపంజరముఁ గట్టి శౌర్యంబు దీపింపఁ గడు నప్రమత్తుఁ డై కాచియున్న
యెడ నమ్మహీసురునింతికిఁ బుత్రుండు జనియించె నప్పా డచ్చటిజనంబు

తే. పోయెఁ బోయెఁ గదే యని బొబ్బ లిడఁగ
బొంది తోడన యాకాశమునకు మాయఁ
జెందె నప్పుడ దుగిఖంబు నొంది భూమి
సురుఁడు విలపించుచును మురహరునికడకు. 1293

1294

వ. అప్పుడు సని.

క. ముందఱ నిల్చి ముకుంద స, నందనమునివినుత నందనందన పరమా
నంద శరదిందుచందన, కుందయశస్సాంద్ర కృష్ణ గోవింద హరీ. 1295

వ. అవధరింపుము జేవా యర్జునుం డనెడిపౌరుషనిధీనుం డాడినవృథాజల్పంబులు
నమ్మి పుత్త్రుం గోలువడి జేల నైననన్ను నే మందు నిఖలవిశ్వోత్పత్తిస్థితిలయం
బులకుఁ బ్రధాన హేతుభూతుండ వయిననీవు సమర్థుండవయ్యు వారింపం జాలక
చూచు చుండ నొక్కమనుష్యమాత్రుండు దీర్ప్పం జాలెదువాఁడు గలఁడే
యని వెండియు. 1296

క. ఎక్కడిపాండుతనూభవుఁ, డెక్కడివిలుకాఁడు వీని కెక్కడిసత్త్వం
బెక్కడిగాండీవము దన, కెక్కడిదివ్యాస్త్రసమితి యే మనవచ్చున్. 1297

క. అని తను నోడక నిందిం,చిన విని యయ్యర్జునుండు చిడిముడిపడుచుం
దనవిద్యమహిమపెంపునఁ జనియెఁ వెస దండపాణిసదనంబునకున్. 1298

క. చని యందు ధారుణీసుర, తనయులు లే కుంటఁ దెలిసి తడయక నింద్రా
గ్నినిర్ఋతివరుణసమీరణ, ధనదేశానాలయములు దగఁ బరికించెన్. 1299

1300

వ. వెండియు.

చ. వరసుర యక్షకింపురుషనాగనిశాచరసిద్ధసాధ్యఖే
చరవిహగేంద్రగుహ్యకపిశాచనివాసములందు రోసి భూ
సురసుతు లేఁగినట్టిగతి సొప్పడ కుండుటఁ జూచి క్రమ్మఱ
ధరణికి నేఁగుదెంచి బెడిదంబుగ నగ్ని సొరంగఁ బూనినన్. 1301

వ. అవ్విధం బంతయు నెటింగి యమ్మురాంతకుండు విప్రనందనుల నీకుం జూపెదనని
యనలంబు సొర కుండ నివారించి యప్పుడు. 1302

ఉ. సుందరదివ్యరత్నరుచి శోభిత మై తనరారుకాంచన

స్యందన మంబుజాప్తుఁ డుదయాచల మెక్కవిధంబు దోఁపఁ బొ
రందరి దాను నెక్కి తనుకశ్తులు దిగ్వితతిఁ వెలుంగ గో
విందుఁ డువారలీలఁ జనె విప్రతనూజగవేషణార్థి యై. 1303

చ. చని పుగగోష్ఠదుర్గవనజానపదాచలపక్కణప్రభూ
తనదనదీసరోవరయుతక్షితి నంతయు డాఁటి సప్తవా
రినిధుల దీవులం గులగిరిప్రకరంబుల నుత్తరించి మే
రునగము నాక్రమించుచు మరుద్గతితో రథ మేఁగె నత్తఱిన్. 1304

చ. మసలక భూరిసంతమసమండలముం దరియంగఁ జొచ్చి సా
హసమునఁ బోవఁ బోవఁగ భయంకర మై మది గోచరింపమిఁ
వస మతి మోఁకరిల్లి రథవాజులు మార్గము దప్పి నిల్చినఁ
బిసరుహపత్త్రలోచనుఁ డభేద్యతమఃపటలంబు వాపఁగన్.

సీ. బాలభానుప్రభాభాసమానద్యుతిఁ గర మొప్పునిజరథాంగంబుఁ బనుప
నమ్మహాస్త్రం బేఁగి చిమ్మచీఁకటి నెల్ల నతిమతి నందంద నణఁకి వై చి
యగ్రభాగంబున నతులితగతి నేఁగ నామార్గమున నిజస్యందనంబు
గడువడిఁ దోలి యాకడిఁదితమోభూమిఁ గడవ ముందటికడఁ గాన రాక

తే. మిక్కుటంబుగ దృష్టి మిర్మిట్లు గొనఁగఁ
జదల వెలుఁగొందుదివ్యతేజంబు జూచి
మెనసి గాండీవి కన్నులు మూసికొనుచు
నాత్మ భయ మంది కొంతద వ్వారిగి యరిగి. 1306

తే. కడఁగి దుర్వారమారుతోత్కటవిధూత, చటులసర్వంకషోర్మి భీషణగభీర
వారిపూరంబు సొచ్చి తన్నీరమధ్య, భాగమునఁ గోటిసూర్యప్రభలు వెలుంగ.

వ. మఱియుం జారుదివ్యమణిసహస్రస్తంభాభిరామంబును నాలంబితకమనీయ
నూత్నరత్నమాలికాలంకృతంబును భానుశశిమయూఖాగమ్యంబును ననంత
తేజోవిరాజితంబును బునరావృత్తిరహితమార్గంబును నిత్యైశ్వర్యదాయకంబు
ను నవ్యయంబును నత్యున్నతంబును ననూనవిభవంబును బరమయోగీంద్ర
గమ్యంబును బరమభాగవతనివాసంబును నై యొప్పుదివ్యధామంబునందు.

సీ. సాంద్రశరచ్చంద్రచంద్రికాకర్పూరనీహారహారాభదేహ మమర
నిందిందిరేందీవరేంద్రనీలద్యుతిఁ గర మొప్పుమేచకకంఠసమితి
యరుణాంశుబింబభాసురపద్మరాగవిన్యస్తసహస్రోరుమస్తకములు
విసృతాననోద్గతవిషధూమరేఖల లీలఁ జూపట్టినవాలుకలును

తే. గలితసాయంతనజ్వలజ్జ్వలనకుండ, ముల విడంబించు వేఁడిచూపులును గలిగి
భూరికలధౌతగిరినిభాకార మమరఁ, బరఁగుభోగీంద్ర భోగతల్పంబునందు. 1309

వ. సుఖాసీనుం డై యున్నవాని డాయం జని యప్పుడు. 1310

సీ. సజలనీలాంబుదశ్యామాయమానాంగు నాశ్రితావనముదితాంతరంగు
సనకాదియోగిహృద్వనజమదాళీంద్రు ముఖపద్మరుచిజితపూర్ణచంద్రుఁ
గమనీయనిఖిలజగద్ధితచారిత్రుఁ బ్రత్యూషసంఫుల్లపద్మనేత్రు
నిందిరాహృదయారవిందారుణోల్లాసు శ్రీకరపీతకౌశేయవాసు

తే. హారకుండలకటకకేయూరమకుట, కంకణాంగదమణిముద్రికావినూత్న
రత్ననూపురకాంచీవిరాజమానుఁ, భవమహార్ణవశోషు సద్భక్తపోషు. 1311

వ. మఱియు సునందాదిపరిజనసంతతసేవితు నానందకందళితహృదయారవిందు నరవిందవాసినీవసుంధరాసుందరీసమేతు నారదయోగీంద్రసంకీర్తనానందితు నవ్యయు ననఘు ననంతు నప్రమేయు నజితు నవికారు నాదిమధ్యాంతరహితు భవవిలయాతీతుఁ గరుణాసుధాసముద్రు నచ్యుతు మహానుభావుఁ బరమపురుషుఁ బురుషోత్తము నిఖిలజగదుత్పత్తిస్థితిలయకారణుఁ జిదచిదీశ్వరు నష్టభుజుఁ గౌస్తుభశ్రీవత్సవతు శంఖచక్రగదాపద్మశార్ఙ్గాదిదివ్యసాధను సర్వేశ్వరసేవితుఁ బరమేష్ఠిజనకు నారాయణుం గనుంగొని దండప్రణామంబులు సేసి కరకమలంబులు మొగిచి భక్తిపూర్వకంబుగా నభినందించిన నయ్యాదిదేవుండును వారలం గరుణావలోకనంబు నిగుడ నవలోకించి దరహాసపూరంబు దోరంబుగా సాదరంబుగ ని ట్లనియె. 1312

క. ధరణికి భ్రేఁ గగుదైత్యులఁ, బొరిఁబొరి వధియించి ధర్మము నిలుపుటకై
ధర జనియించితి రిరువురు, నరనారాయణు లనంగ నాయంశమునన్. 1313

క. ఆరూఢనియతితోఁ బెం, పారినమిము నిమ్మునీంద్ర లర్థిం జూడం
గోరిన మీవచ్చుట కై, థారుణిసురసుతుల నిటకుఁ దగఁ దే వలసెన్. 1314

క. అని యాడింభకులను దో,ఁకొని పొం డని యిచ్చి వీడుకొలిపిన వారల్
వినతు లయి పెక్కువిధముల, వినుతించుచు నచటు వాసి విప్రనిసుతులన్.

వ. తోడ్కొని సంప్రాప్తపురోరథు లయి యబ్బాలకులఁ దత్తద్వయోరూపంబుల తోడఁ దెచ్చి యాబ్రాహ్మణునకు సమర్పించిన నతండు సంతుష్టాంతరంగుండయ్యె నయ్యవసరంబున. 1316

చ. అనిమిషనాథనందనుఁ డహార్యతితేజుఁడు గృష్ణుతోడఁ దాఁ
జనియచటం గనుంగొనిన సర్వశరణ్యునిఁ బుండరీకనే
త్రుని నిజధామవైభవసమృద్ధికిఁ దన్మహనీయమూర్తికిఁ
మనమున మోద మంది పలుమాఱును సన్నుతిఁ జేసె భూవరా. 1317

తే. వారిజాక్షుని భక్తమందారు ననఘుఁ, గృష్ణు నిఖిలేశుఁ గేశవు జిష్ణుఁ బరము
వినుతిసేయుచుఁదత్పాదవనజములకు, వందనము లాచరించి యానంద మొందె. 1319

వ. అంత.

మ. హరి సర్వేశుఁ డనంతుఁ డాద్యుఁ డభవుం డామ్నాయసంవేది భూ

సురముఖ్యప్రజలఁ సమస్తధనవస్తుశ్రేణి నొప్పారఁగాఁ
బరిరక్షించుచు ధర్మముఁ నిలుపుచుం బాపాత్ములం ద్రుంచుచుం
బరమోత్సాహ మెలర్ప భూరిశుభవిభ్రాజిష్ణుఁ డై ద్వారకన్. 1320

క. జనవినుతముగాఁ బెక్కుసు, వనములు దనుఁదాన కూర్చి వైదికయుక్తిం
బొనరించుచు ననురాగము, మనమునఁ దళుకొత్త దైత్యమర్దనుఁ డెలమిన్.

వ. అట్లు కృష్ణుండు ద్వారకానగరంబునఁ బూజ్యం బగురాజ్యంబు సేయుచుఁ బు
రందరవిభవంబున నిరవొంది కనకమణిమయవిమానమండపగోపుర ప్రాసాదసౌధ
చంద్రశాలాంగణాదివివిధభవనంబులందు రంగ దుత్తుంగ తరంగ డోలావిలోల
కలహంసచక్రవాకకారండవసారసక్రౌంచముఖజలవిహంగ విలసదుచ్చలిత గరు
దనిలదరదమలకమలకుముదకహ్లారసందోహనిష్యందమకరందరసపాన మదవ దిం
దిందిరకులగాయకఝంకారనినదంబులును నిరంతరవసంతసమయసముచితపల్ల
వితకోరకిత బాలరసాలజాలలాలిత కిసలయ విసరభక్షణజాతకుతూహలాయమా
నకషాయకంఠకలకంఠకలరవ మృదంగ ఘోషంబులును నిశితనిజచంచూపుటనిర్ద
ళితసకలజననయనానందసుందరనందిత మాకందపరిపక్వ ఫలరంధ్రవిగళితమధుర
రసాస్వాదనముదితరాజకీరశారికానికర మృదుమధుర వచనరచనావశకృత్యంబు
లును నమరఁ బురపురంధ్రీజనపీనపయోధరమండలవిలిప్తలలితకుంకుమపంకసం
కులసౌగంధ్యానుబంధబంధురగంధానుమోదితతుండును జందనాచలసానుదేశసం
జాతమంజులమాధవీలతానికుంజపుంజమంజులకింజల్కరంజితనివాసవిసర విహర
మాణశబరికాకబరికాపరిపూర్ణ సురభికుసుమమాలికాపరిమళవహుండును గళిం
దకన్యకాకల్లోలసందోహపరిస్పందకందళితమందగమనుండును నగు మందానిల
విధూతకుక్తుండై యందఱి కన్నిరూపులై లలితసౌదామినీలతాసమేత
నీలనీరదంబుల విడంబించుచుఁ గరేణుకాకలితదిగ్గజంబునోజ రాజిల్లుచు సలిల
కేళీవిహారంబులు మొదలుగా ననేకలీలావినోదంబులు సలుపుచు నంతగిపురం
బునఁ గొలువున్నయవసరంబున వివిధవేణువీణాదివాద్యంబులను మంజులగానం
బులను గవిగాయకసూతవందిమాగధజనసంకీర్తనంబులను నటనటీజననాట్యంబు

ను విదూషకపరిహాసోక్తులను సరససల్లాపమృదుమధురభాషణంబులను బ్రొద్దు
పుచ్చుచు నానందరసాబ్ధినోలలాడు చుండె నంత. 1322

మ. అరవిందాక్షపదాంబుజాతయుగళధ్యానానురాగక్రియా
సరసాలాపవిలోకనానుగతచంచత్సౌఖ్యకేళీరతిం
దరుణుల్ నూఱుఁబదాఱువేలు మహితోత్సాహంబునం జొక్కి త
త్పర లై యొఱఁగు దలంప కుండిరి సవిభ్రాంతాత్మలై భూవరా. 1323

వ. అదియునుం గాక. 1324

మ. హరినామాంకిత మైనగీత మొకమా టాలించి మూఢాత్ములు
విరతిం బొందఁగ జాలి యుందు రఁట యావిశ్వాత్మ నీక్షించుచుం
బరిరంభించుచు నంటుచుఁ నగుచు సంభాషించుచు న్నుండుసుం
దరు లానందనిమగ్న లౌట కిలఁ జోద్యం బేమి భూవల్లభా. 1325

వ. అని చెప్పి మఱియు ని ట్లనియె. 1326

ఉ. వారక కృష్ణుఁ డిప్పగిది వైదికయుక్తి గృహస్థధర్మ మే
పారఁగఁ బూని ధర్మమును నర్థముఁ గామము నందుఁ జూపుచుం
గోరిక మీఱు సజ్జనులకుం గతి దాన యనంగ నొప్పి సం
సారగతిఁ మెలంగె నృపసత్తమ లోకవిడంబనార్థ మై. 1327

సీ. హరి యిట్లు గృహమేధి యగుచు శతోత్తరషోడశసాహస్రసుందరులను
మును నీకు నెఱుఁగఁ జెప్పినరీతి నందఱ కన్నిరూపములు దా నర్థిఁ దాల్చి
కైకొని యొక్కొక్కకామినీమణియందు రమణ నమోఘవీర్యమునఁ జేసి
పదురేసి కొడుకులఁ బడసె రుక్మిణ్యాదిపట్టమహిషులకు సంభవములైన

తే. నందనులలోన ధరణి నెన్నంగ బాహు
బలపరాక్రమవిజయసంపద్విశేష
మానితాత్ములు పదునెనమండ్రు వారి
నెఱుఁగ వినిపింతు వినుము రాజేంద్రచంద్ర. 1328

వ. అని మఱియు ని ట్లను వారలు ప్రద్యుమ్నానిరుద్ధదీప్తిమద్భానుసాంబ బృహ
ద్భానుమిత్రవింద వృకారుణ పుష్కరదేవబాహు శ్రుతదేవ సునందన చిత్రబా
హు వరూథ కవిన్యగ్రోధనామంబులం బ్రసిద్ధు లైరి వెండియుఁ ద్రివక్రయందు
సంభవించినయుపశ్లోకుం డనువాఁడు దనజనకుం డైనకృష్ణు పాదారవిందసేవా
రతుం డగుచు నారదయోగీంద్రునకు శిష్యుం డై యఖండితదివ్యజ్ఞానబోధా
త్మకుం డగుచు స్త్రీశూద్రదాసజనసంస్కారకం బై స్మరణమాత్రంబున ముక్తి
సంభవించుసట్టిసాత్వతతంత్రం బనువైష్ణవస్మృతిఁ గల్పించె నిట్లు మధుసూ
దననందనులు బహుప్రజలును నధికాయురున్నతులును ననల్పవీర్యవంతులున
బ్రహ్మణ్యులు నై విఖ్యాతిం బొందిరి వారిని లెక్కవెట్టఁ బదివేలవత్సరంబు

కైనం దీఱిదు మున్ను నీ కెటేంగించినట్లు తత్కుమారులకు విద్యావిశేషంబుల నియమించుగురుజనంబులు మూఁడుకోట్లు నెనుబదెనిమిదివేలనూర్గు రనం గలిగి యుండు నక్కుమారుల లెక్కింప నెవ్వరికి శక్యం బదియునుం గాక యొక్క విశేషంబు నెప్పెద వినుమని యిట్లనియె. 1329

క. నరవర దేవాసురసం, గరమున మును నిహతు లైన క్రవ్యాదసము
త్కరము నరేశ్వరు లై ద్వా, పరమున జనియించి ప్రజల బాధలఁ బఱుపన్.

క. హరి తద్వ్యర్థార్థ మై నిర్జరులను యదుకులమునందు జనియింపింపం
ధర నూటొక్కకులం బై, పరఁగిరి వారిని గణింప బ్రహ్మకు వశమే. 1331

వ. అట్టియన్వయంబునందు మాధవునకు రుక్మిణీదేవియందుఁ బితృసముండును సమగ్రభుజావిజృంభణుండును నైప్రద్యుమ్నుఁడు జనియించె నతనికి రుక్మికూఁతురు శుభాంగివలన ననిరుద్ధుం డుదయించె నతనికి మాసలావశిష్టుం డైనప్రజుఁడు సంభవించె నతనికిఁ బ్రతిబాహుండు పుట్టె వానికి సుబాహుండు జన్మించె నతనికి సుగ్రసేనుఁడు ప్రభవించె నతనికి శ్రుతసేనుఁడు గలిగె నిట్లు యదువృష్ణిభోజాంధకవంశంబులు పరమపవిత్రంబు లై పుండరీకాక్షునిరీక్షణశయ్యాసనానుగతసరసాలాపస్నానాశనక్రీడావినోదంబుల ననిశంబుం జెందుచు సర్వదేవతార్థంబు సమస్తంబైనక్రతువు లొనరించుచుఁ బరమానందకందళితచిత్తు లై యుండిరని చెప్పి వెండియు. 1332

మ. పరమోత్సాహముతోడ మాధవుఁడు శుంభల్లీలఁ బూరించున
మ్మురళీగానము వీనులం జిలికినఁ మోదించి గోపాలసుం
దరు లేతెంతు రరణ్యభూములకుఁ దద్దాస్యంబు గామించి య
క్కరుణావార్ధి భజింప కుందురె బుధుల్ కౌరవ్యవంశాగ్రణీ. 1333

మ. మతి నెవ్వానియమంగళఘ్ను మగునామం బర్థిఁ జింతించి స
న్నుతి గావించిన విన్నమానవులు ధన్యుల్ భూరిసంసారదు
ష్కృతులం ద్రోతురు కాలచక్రమహితాస్త్రం డట్టియాకృష్ణుఁ డీ
క్షితిభారం బుడుగంగఁ జేయు టిది యేచిత్రంబు భూవల్లభా. 1334

వ. ఇవ్విధంబున గోపికాజనమనోజాతుం డైనకృష్ణుండు లీలామానుషవిగ్రహుం డై నిజరాజధాని యైనద్వారకాపురంబున నమానుషవిభవంబు లగుసౌఖ్యంబులం బొందలు చుండె నని చెప్పి మఱియు నిట్లనియె. 1335

మ. మనుజేంద్రోత్తమ యేను నీకుఁ ద్రిజగన్మాంగల్య మై యొప్పుఁ జె
ప్పినయాకృష్ణకథాసుధారసము సంప్రీతాత్ము లై భక్తిఁ గ్రో
లినపుణ్యాత్ములు గాంతు రిందు సుఖముల్ నిర్ధూతసర్వాఘు లై
యనయంబుం దుదిఁ గాంతు రచ్యుతపదం బై నట్టికైవల్యమున్. 1336

క. అని యిట్లు బాదరాయణి, మనమున రాగిల్ల నాభిమన్యునకుం జె

పినవిధమున సూతుఁడు ముని, జనుల కెఱిఁగింప వారు సమ్మతితోడన్. 1337

క. సూతుని బహువిధముల సం, ప్రీతునిఁ గావించి మహిమఁ బెంపారుచు వి
ఖ్యాతికి నెక్కినకృష్ణక, థాతత్పరు లైరి బుద్ధి దఱుఁగనిభక్తిన్. 1338

చ. సరసిజపత్రనేత్ర రఘుసత్తమ దుష్టమదాసురేంద్రసం
హరణ దయాపయోధి జనకాత్మభవాననపద్మమిత్రభా
స్కరకులవార్ధిచంద్ర మిహికావసుధాధరసూతిసన్నుత
స్ఫురితచరిత్ర భక్తజనపోషణభూషణ పాపశోషణా. 1339

క. మారీచభూరిమాయా, నీరంధ్రమహాంధకారనీరేజహితా
స్త్రారమణవినుతపాదాం, భోరుహ మహితావతార పుణ్యవిచారా. 1340

మాలిని. శరధిమదవిరామా సర్వలోకాభిరామా
సురరిపువిషభీమా సుందరీలోకకామా
ధరణివరలలామా తాపసస్తోత్రసీమా
సురుచిరగుణధామా సూర్యవంశాబ్ధిసోమా. 1341

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్రసహజపాం
డిత్య పోతనామాత్య ప్రణీతం బైనశ్రీమహాభాగవతం బనుమహాపురాణంబు
నందుఁ బ్రద్యుమ్నజన్మంబును శంబరోద్యోగంబును సత్రాజిత్తునకు సూర్యుండు
స్యమంతకమణి నిచ్చుటయుఁ దన్నిమిత్తంబునం బ్రసేనుని సింహంబు వధి
యించుటయు దాని జాంబవంతుండు దునిమి మాణిక్యంబు గొనిపోవుటయు
గోవిందుండు ప్రసేనునిఁ దునిమి మణిఁ గొనిపోయె నని సత్రాజిత్తు కృష్ణునందు
నింద నారోపించుటయుఁ గృష్ణుండు దన్నిమిత్తంబున జాంబవంతునిం
దొడరి మణియుక్తంబుగా జాంబవతిం గొనివచ్చి వివాహం బగుటయు సత్రా
జిత్తునకు మణి నిచ్చుటయు సత్యభామాపరిణయంబును బాండవులు లాక్షాగృ
హంబున దగ్ధు లై రని విని వాసుదేవుండు బలభద్రసహితుం డయి హస్తినాపు
రంబున కరుగుటయు నక్రూరకృతవర్మలయనుమతంబున శతధన్వుండు సత్రా
జిత్తుం జంపి మణిఁ గొనిపోవుటయుఁ దదర్థం బాసత్యభామ కరినగరంబున కేఁగి
కృష్ణునకు విన్నవించిన నతండు మరలి చనుదెంచి శతధన్వుం ద్రుంచుటయు
బలభద్రుండు మిథిలానగరంబునకుం జనుటయు నందు దుర్యోధనుండు రాముని
వలన గదావిద్య నభ్యసించుటయుఁ గృష్ణుండు సత్రాజిత్తునకుం బరలోక
క్రియలు నడపుటయు స్యమంతకమణిం దాఁచినవాఁడయి యక్రూరుండు భయం
బున ద్వారకానగరంబు విడిచి పోయిన నతనిలేమి ననావృష్టియైనం గృష్ణుఁ డ
క్రూరుని మరల రప్పించుటయు దామోదరుం డింద్రప్రస్థపురంబున కరుగుటయు
నం దర్జునసమేతుం డయి మృగయావినోదార్థం బరణ్యంబునకుం జని కాళిందిం
గొనివచ్చుటయు ఖాండవదహనంబును నగ్నిపురుషుం డర్జునునకు నక్షయతూణీర

గాండీవకవచరథరథ్యంబుల నిచ్చుటయు మయుండు ధర్మ రాజునకు సభ గావించి యిచ్చుటయు నగధరుండు మరలి నిజనగరంబున కరుగుదెంచి కాళిందిని వివాహం బగుటయు మిత్రవిందానగ్నజితీభద్రామద్రరాజకన్యలం గ్రమంబునఁ గర గ్రహణం బగుటయు నరకాసురయుద్ధంబును దద్గృహంబున నున్న రాజకన్య కలం బదాఱువేలం దెచ్చుటయు స్వర్గగమనంబును నదితికిం గుండలంబు లిచ్చు టయు బారిజాతాపహరణంబును బదాఱువేలరాజకన్యలం బరిణయం బగు టయుఁ రుక్మిణీదేవివిప్రలంభంబును రుక్మిణీస్తోత్రంబును గృష్ణకుమారోత్పత్తి యుఁ దద్దురుజనసంఖ్యయుఁ బ్రద్యుమ్ను వివాహంబును ననిరుద్ధజన్మంబును దద్వి వాహార్థంబు కుండిననగరంబునకుం జనుటయు రుక్మిబలభద్రులజూదంబును రుక్మి వధయు నుషాకన్య యనిరుద్ధుని స్వప్నంబునం గని మోహించుటయుఁ దన్నిమి త్తంబునఁ జిత్రరేఖ సకలదేశరాజులఁ బటంబున లిఖించి చూపి యనిరుద్ధునిఁ దెచ్చుటయు బాణాసురయుద్ధంబును నృగోపాఖ్యానంబును బలభద్రునిఘోష యాత్రయుఁ గాళిందీభేదనంబును గృష్ణుండు పౌండ్రకవాసుదేవకాశీరాజుల వధియించుటయుఁ గాశీరాజపుత్రుం డయిన సుదక్షిణుం డభిచార హోమంబు గావించి కృత్యం బడసి కృష్ణపాలికిం బుత్తెంచిన సుదర్శనంబుచేతఁ గృత్యను సుదక్షిణసహితంబుగాఁ గాశీపురంబును భస్మంబు సేయుటయు బలరాముండు రైవతనగరంబునందు ద్వివిదుం డనువనచరుని వధియించుటయు సాంబుండు దుర్యోధనుకూఁతు రగులక్షణ నెత్తికొనివచ్చినఁ గౌరవు లతనిం గొనిపోయి చెఱఁబెట్టుటయుఁ దద్వృత్తాంతం బంతయు నారదువలన విని బలుండు నాగ నగరంబునకుఁ జనుటయుఁ గౌరవు లాడినయగౌరవవచనంబులకు బలరాముండు కోపించి హస్తినాపురంబును గంగం బడఁ ద్రోయ గమకించుటయుఁ గౌర వులు భయంబున నంగనాయుక్తంబుగా సాంబునిం దెచ్చి యిచ్చుటయుఁ బల భద్రుండు ద్వారకానగరంబునకు వచ్చుటయు నారదుండు హరి పదాఱువేలకన్య కల నొకముహూర్తంబున నందఱి కన్నిరూపులై వివాహం బయ్యె నని విని తత్ప్రభావంబు దెలియం గోరి యరుగుదెంచుటయుఁ దన్మాహాత్మ్యంబు సూచి మరలి చనుటయు జరాసంధునిచేత బద్ధు లైనరాజులు కృష్ణపాలికి దూతం బు త్తెంచుటయు నారదాగమనంబును ధర్మ రాజు రాజసూయారంభంబును దిగ్విజ యంబును జరాసంధవధయును రాజబంధమోక్షణంబును రాజసూయంబు నెఱ వేర్చుటయును శిశుపాలవధయు నవభృథంబును రాజసూయవైభవదర్శనాస హమానమానసుం డయి సుయోధనుండు మయనిర్మితసభామధ్యంబునఁ గట్టిన పుట్టంబులు దడియం ద్రెళ్ళుటయుఁ దన్నిమిత్తపరిభవంబు నొంది రారాజు నిజ పురి కరుగుటయుఁ గృష్ణుండు ధర్మ రాజప్రార్థితుం డయి యాదవుల నిలిపికొన్ని నెలలు ఖాండవప్రస్థంబున వసియించుటయు సాల్వుండు దపంబుసేసి హరుని

మెప్పించి సౌభకాఖ్యం బగువిమానంబు వడసి నిజసైన్యసమేతుం డై ద్వారకా
నగరంబు నిరోధించుటయు యాదవసాల్వయుద్ధంబును గృష్ణుండు మురలి చను
దెంచి సాల్వుం బరిమార్చుటయును దంతవక్త్రవధయును విదూరథమరణంబును
గృష్ణుండు యాదవబలసమేతుండై క్రమ్మఱ నిజపురంబునకుం జనుటయుఁ గౌ
రవపాండవులకు యుద్ధం బగు నని బలదేవుండు తీర్థయాత్ర సనుటయు నందు
జాహ్నవీప్రముఖనదులం గృతస్నానుం డయి నైమిశారణ్యంబునకుం జనుటయు
నచ్చటిమునులు పూజింపం బూజితుం డయి తత్సమీపంబున నున్న తాసనంబున
నుండి సూతుండు దన్నుం గని లేవ కున్న నలిగి రాముండు గుశాగ్రంబున
నతని వధించుటయు బ్రహ్మహత్యాదోషంబు గలిగె నని మునులు వలికిన సూ
తుం బునర్జీవితుం జేయుటయు నమ్మునులకుం బ్రియంబుగాఁ గామపాలుం డిల్వల
సుతుం డగుపల్వలుం బరిమార్చుటయు వారిచేత ననుమతుం డయి హలధ
రుండు దత్సమీపతీర్థంబుల స్నాతుం డయి గంగాసాగరసంగమంబునకుం జను
టయు మహేంద్రనగప్రవేశంబును బరశురామదర్శనంబును సప్తగోదావరిం
గ్రుంకుటయు మతియు మధ్యదేశంబునం గలతీర్థంబు లాడి శ్రీశైలవేంకటాచలం
బులు దర్శించుటయు సముద్రకన్యాదుర్గాదేవుల నుపాసించుటయు నందు
బ్రాహ్మణజనంబువలనం బాండవథార్తరాష్ట్రభండనంబున సకలరాజలోకంబును
మృతి నొంది రని వినుటయు వాయునందనసుయోధనులు గదాయుద్ధసన్నద్ధు
లగుట విని వారిని వారించుట కై రౌహిణేయుఁ డందుల కరుగుటయు నచట
వారిచేఁ బూజితుం డయి వారి నివారింప లేక మగిడి ద్వారక కరుగుటయుఁ
గొన్ని వాసరంబులకు మరల నైమిశారణ్యంబునకుఁ బోయి యచట యజ్ఞంబు
నేసి రేవతియుం దానును నవభృథం బాడి నిజపురంబున కేతెంచుటయుఁ గుచే
లోపాఖ్యానంబును సూర్యోపరాగంబునం గృష్ణుండు రామునితోఁ జేరి పుర
రక్షణంబునకుఁ బ్రద్యుమ్నాదికుమారుల నిలిపి షోడశసహస్రాంగనాపరివృతుం
డయి యక్రూరవసుదేవోగ్రసేనాదియాదవవీరులు దోడ రా స్యమంతపంచక
తీర్థంబున కరిగి కృతస్నానుం డయి వసియించి యుండుటయుఁ బాండవకారవాది
సకలరాజలోకంబును దత్తీర్థంబునకు వచ్చుటయుఁ గుంతీదేవిదుఃఖంబును నంద
యశోదాసహితు లైనగోపగోపికాజనంబులు చనుదెంచుటయుఁ గుశలప్రశ్నా
దిసంభాషణంబులును ద్రౌపదీసంభాషణంబును సకలరాజలోకం
బును స్యమంతపంచకతీర్థంబున స్నాతు లై రామకృష్ణాదియాదవవీరుల నామం
త్రణంబుచేసి నిజనగరంబులకుం బోవుటయుఁ గృష్ణునిదర్శించుటకు మునీంద్ర
లేతెంచుటయు వారియనుమతిని వసుదేవుండు యాగంబు నెఱవేర్చుటయు
నందయశోదాదిగోపికానివహంబుల నిజపురంబున కనిచి యుగ్రసేనాదియా
దవవీరులుం దానును మాధవుండు పురప్రవేశంబు సేయుటయుఁ దొల్లి కంసుని

చేత హతు లై బలిపురంబున నున్న దేవకీదేవిసుతుల రామకృష్ణులు యోగ మాయాబలంబునఁ దెచ్చి యామె కిచ్చుటయు నర్జునుండు సుభద్రను వివా హం బగుటయుఁ గృష్ణుండు మిథిలానగరంబున కరుగుటయు శ్రుతదేవజనకుల చరిత్రంబును వారలతోఁ బ్రాహ్మణప్రశంస సేయుటయుఁ గృష్ణుండు మరలి తనపు రంబున కరుగుదెంచుటయు శ్రుతిగీతలును హరిహరబ్రహ్మలదారతమ్యచరిత్రం బును గుశస్థలి నుండుబ్రాహ్మణునిచరిత్రంబును నతనితనయులు పరలోకంబునకుం బోయినఁ గృష్ణార్జునులు దమయోగబలంబున వారిం దెచ్చి యవ్విప్రున కిచ్చుటయుఁ గృష్ణుం డర్జునుని వీడ్కొ-ని ద్వారక కరుగుటయు నందు మాధ వుం డయ్యె శీప్రదేశంబుల సకలభార్యాపరివృతుం డయి విహరించుటయు యాద వవృష్ణిభోజాంధకవంశచరిత్రంబును ననుకథలు గలదశమస్కంధంబునందు నుత్తరభాగము. 1342

శ్రీ ర స్తు

శ్రీకృష్ణాయనమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

ఏ కా ద శ స్క ం ధ ము

సీతాపతి లంకే
శాసురసంహారచతుర శాశ్వతనుతవా
ణీసత్యధిభూభవవృ
త్రాసురరిపుదేవజాల రామన్నపాలా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునన్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరిసమే తుం డైనసూతుం డిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డైనపరీక్షిన్నరేంద్రుం గని శుకయోగీంద్రుం డయ్యా జన్మకర్మవ్యాధివిమోచనంబునకుఁ గారణం బగుదివ్యౌషధంబు గావున శ్రీమన్నారాయణకథామృతంబు గ్రోలు మని యిట్లనియె. 2

మ. బలవత్తైన్యముతోడఁ గృష్ణుఁడు మహాబాహాబలోపేతుఁ డై
కలనఁ రాక్షసవీరవర్యుల వడిఁ ఖండించి భూభార ము
జ్జ్వల మై యుండఁగ దూతకేళికతనం జావంగఁ గౌరవ్యస
ద్బలముం బొండవసైన్యము న్నడఁచె భూభాగంబు గంపింపఁగన్. 3

4

వ. అంత.

క. మునివరులు సంతసిల్లిరి, యనయము నందాదులకును హర్షం బయ్యెం
దననిజభక్తులు యాదవ, ఘనవీరసమూహా మపుడు గడు నొ ప్పెసఁగన్. 5

మ. విదితుం డై సకలామరుల్ గొలువ నుర్వీభారమున్ మాన్పి దు
ర్మదసంయుక్తవసుంధరాధిపతులఁ మర్దించి కంసాదులం
దుదిమట్టఁ వధియించి కృష్ణుఁ డతిసంతుష్టాత్ముఁ డై యున్నచో
యదుసైన్యంబులు భూమి మోవఁగ నసహ్యం బయ్యె నత్యుగ్ర మై. 6

సీ. ఈరీతి శ్రీకృష్ణుఁ డేపారఁ బూతనా శకట తృణావర్త సాల్వ వత్స
చాణూర ముష్టిక ధేను ప్రలంబక ద్వి త్యాఘశిశుపాల దంతవక్ర

కంసపౌండ్రాదికఖండనం బొనరించి యటమీఁదఁ గురుబలం బణఁచి మఱియు
ధర్మజు నభిషిక్తుఁ దనరఁగాఁ జేసిన నతఁడు భూపాలనం బమరఁ జేసె
తే. భక్తు లగుయాదవేంద్రులఁ బరఁగఁ జూచి
యన్యపరిభవ మెఱుఁగ రీయదువు లనుచు
వీరిఁ బరిమార్ప నేఁ దక్క వే ఱొకండు
లైవ మిఁక లేదు త్రిభువనాంతరమునందు. 7

వ. అని వితర్కించి జగదీశ్వరుం డత్యున్నతవేణుకాననంబు వాయువశంబున నొరసి కొన ననలం బుద్భవం బయి దహించుచందంబున యదుబలంబుల కన్యోన్య వైరానుబంధంబులు గల్పించి హతం బొనర్చెద నని విప్రశాపంబు మూలకారణంబుగాఁ దలంచి యదుబలంబుల నడంచె నని పలికిన మునివరునకు రాజేంద్రుం డిట్లనియె. 8

క. హరిపాదకమలసేవా, పరు లగుయాదవుల కెట్లు బ్రాహ్మణశాప
స్ఫురణంబు సంభవించెనొ, యరయఁగ సంయమివరేణ్య యానతి యీవే. 9

క. అనిన జనపాలునకు ని, ట్లని సంయమికులవరేణ్యుఁ డతిమోదముతో
విను మని చెప్పఁగఁ దొడఁగెను, ఘనతరగంభీరవాక్ప్రకాశస్ఫురణన్. 10

విశ్వామిత్రవసిష్ఠనారదాదిమహర్షులు శ్రీకృష్ణదర్శనంబునకు వచ్చుట

వ. నిరుపమసుందరం బయినశరీరంబు ధరియించి సమస్తకర్మతత్పరుం డై పరమేశ్వరుండు యదువుల నడంగింపఁ దలఁచుసమయంబున జటావల్కలకమండలుధారులును రుద్రాక్షభూతిభూషణముద్రాముద్రితులును కృష్ణాజినాంబరులును నగు విశ్వామిత్రాసితదుర్వాసోభృగ్వంగిరఃకశ్యపవామదేవవాలఖిల్యాత్రివసిష్ఠ నారదాదిమునివరులు స్వేచ్ఛావిహారంబున ద్వారకానగరంబున కరుగుదెంచియందు.

సీ. ఘనుని శ్రీకృష్ణునిఁ గౌస్తుభాభరణునిఁ గర్ణకుండలయుగ్మఘనకపోలుఁ
బుండరీకాక్షు నంభోధరశ్యామునిఁ గలితనానారత్నఘనకిరీటు
నాజానుబాహు నిరర్గళాయుధహస్తు శ్రీకరపీతకౌశేయవాసు
రుక్మిణీనయనసరోజదివాకరు బ్రహ్మాదిసురసేవ్యపాదపద్మ
తే. దుష్టనిగ్రహశిష్టసంతోషకరణుఁ, గోటిమన్మథలావణ్యకోమలాంగు
నార్తజనరక్షణైకవిఖ్యాతచరితుఁ, గనిరి కరుణాసముద్రుని ఘనులు మునులు. 12

క. వచ్చినమునిసంఘములకు, విచ్చలవిడి నర్ఘ్యపాద్యవిధు లొనరింపక
మె చ్చగుకనకాసనముల, నచ్చుగఁ గూర్చుండి వనరుహాక్షునితోడన్. 13

క. జనములు నిను సేవింపని, దినములు వ్యర్థంబు లగుచుఁ దిరుగుచు నుండుం
దనువులు నిలుకడ గా వఁట, వనములలో నున్న నైన వనరుహనాభా. 14

క. తరణంబులు భవజలధికి, హరణంబులు దురితలతల కాగమముల కా
భరణంబు లార్తజనులకు, శరణంబులు నీదుదివ్యచరణంబు లిలన్. 15

మత్తకోకిలము. ఒక్కవేళను సూక్ష్మరూపము నొందు దీ వణుమాత్ర మై
యొక్కవేళను స్థూలరూపము నొందు దంతయు నీవ యై
పెక్కురూపులు ధాల్తు నీ దగుపెంపు మాకు నుతింపఁగా
నక్కజం బగు చున్న దే మన నంబుజాక్ష రమాపతీ. 16

క. శ్రీనాయక నీనామము, నానాభవరోగకర్మనాశమునకు వి
న్నాణం బగునౌషధ మిది, కానరు దుష్టాత్మ లకట కంజదళాక్షా. 17

వ. అని యనేకవిధంబులం బ్రస్తుతించిన మునివరులం గరుణాకటాక్షవీక్షణంబుల నిరీక్షించి పుండరీకాక్షుం డిట్లనియె మదీయధ్యాననామస్మరణంబులు భవరోగహరణంబులును బ్రహ్మరుద్రాదికశరణంబులును మంగళకరణంబులును నగు ననియును నారూపంబు లైనమేనినీసురులపరితాపంబులఁ బరిహరించుపురుషులనైశ్వర్యసమేతులంగాఁ జేయుదు ననియును యోగీశ్వరేశ్వరుం డయినయీశ్వరుం డానతిచ్చి యనంతరంబ మీర లిచ్చటికి వచ్చినప్రయోజనం బేమి యనినవారలు భవదీయపాదారవిందసందర్శనార్థంబుకంటె మిక్కిలివిశేషం బొందెద్దియని వాసుదేవవదనచంద్రామృతంబు నిజనేత్రచకోరంబులం గ్రోలి యథేచ్ఛనిహారు లై ద్వారకానగరంబున కనతిదూరంబున నుండుపిండారకం బను నొక్కపుణ్యతీర్థంబున కరిగి రంత. 18

క. దర్పించి యాదవులు తమ, నేర్పునఁ గొమరారుసాంబు నెలఁతుకరూపం
బేర్పడ శృంగారించియుఁ, గర్పూరసుగంధిపోల్కిఁ గావించి యొగిన్. 19

ఉ. మూఁకలు గూడి యాదవులు ముందటఁ బెట్టుక యార్చి నవ్వుచుం
బోకలఁ బోవుచుఁ మునిసమూహము కొయ్యన సాఁగి మ్రొక్కుచుం
బ్రాకట మైనయీసుదతిభారపుగర్భమునందుఁ బుత్రుఁడో
యేకతమందు బాలికయొ యేర్పడఁ జెప్పుఁ డటన్న నుగ్ర లై. 20

క. యదుడింభకులను గనుఁగొని, మదయుతు లై వచ్చి రనుచు మదిలో రోషం
బొదవఁ గనుఁగొనల నిప్పులు, చెదరఁగ హాస్యంబు సనునె చేయఁగ ననుచున్.

క. వాలాయము యదుకులని, ర్మూలకరం బైనయట్టిముసలంబొక టీ
బాలిక కుదయించును బొం, డాలస్యము లే దటంచు నటఁ బల్కుటయున్.

వ. మదోద్రేకు లైన యాదవబాలకులు మునిశాపభీతు లై వడవడ వడంకుచు సాంబకుక్షినిబద్ధచేలగ్రంథినిమోచనంబు సేయుసమయంబున ముసలం బొక్కటి భూతలపతితం బయిన విస్మయంబు నొంది దానిం గొని చని దేవకీనందను సన్నిధానంబునం బెట్టి యొయ్యంగించిన నతం డాత్మకల్పితమాయారూపం బగుట యొయ్యంగియు నెఱుంగనితెఱంగున వారలం జూచి యిట్లనియె. 23

క. మది సెడి కన్నులు గానక, మదయుతు లై మునులఁ గల్లమాటలఁ జెనయం
గదిసి కులక్షయకారణ, విదితం బగుశాప మొందువెఱ్ఱులుఁ గలరే. 24

క. ధరణీసురశాపమునకు, హరిహరబ్రహ్మాదులైన నడ్డము గలరే
నరు లనఁగ నెంత వారలు, గర మరుదుగఁ బూర్వజన్మకర్మముఁ ద్రోవన్. 25

వ. అది గావున యతినిందాపరత్వంబున యదువంశనాశం బగు సందియంబు లే దని పరమేశ్వరుండు వారలం జూచి సముద్రతీరంబున నొక్కమహాపర్వతం బున్నది యందు నుండునత్యుచ్ఛ్రయవిశాలభీషణం బగుపాషాణంబున మీభుజాబ లంబుచేత నీముసలంబు దివిచి దీనిచూర్ణంబు సింధుకబంధంబులఁ గలపి రండు పొం డని జగద్విభుం డైనకృష్ణుం డానతిచ్చిన వారు నట్ల చేసి తత్కలితం బయినలోహాఖండంబును సరకుగొనక సాగరంబునఁ బడవైచిన నొక్కఝషంబు గ్రసించిన దాని నొక్కలుబ్ధకుండు జాలమార్గంబునఁ బట్టికొని తదుదరగతం బయినలోహాఖండంబు దెచ్చి బాణాగ్రంబున ముల్కగా నొనర్చె నని తత్కథావృత్తాంతంబు సెప్పిన బాదరాయణిఁ గనుంగొని రాజేంద్రుం డి ట్లనియె. 26

క. చిత్తం బేక్రియ నిలుచుం, జిత్తజగురుపాదపద్మసేవ సదాయ
త్యత్తమ మని వసుదేవుఁడు, చిత్తముఁ దగ నిల్పి యొట్లు సెందె మునీంద్రా.

వ. అని యడిగిన రాజునకు శుకుం డి ట్లనియె. 28

వసుదేవునకు నారదుండు పురాతనం బగువిదేహార్షభసంవాదంబుఁ దెలుపుట

క. వినుము నృపాలక నెప్పెద, ఘన మై విలసిల్లుపూర్వకథ గల దదియున్
మును ద్వారక కేతెంచియు, నొనరఁగ నారదుఁడు కృష్ణు నొయ్యనఁగాంచెన్.

వ. అట్లు దేవముని కృష్ణసందర్శనార్థం బరుగుదెంచి తద్గృహాభ్యంతరమున కరిగిన వసుదేవుం డమ్మునీంద్రుని నర్ఘ్యపాద్యాదివిధులం బూజించి కనకాసనాసీనుం గా వించి యుచితకథావినోదంబులం బ్రొద్దు వుచ్చుచు ని ట్లనియె యేనరుండు నా రాయణచరణసరసీరుహభజనపరాయణత్వంబు నిరంతరంబు నొందం డట్టివా నికి మృత్యువు సన్నిహితం బై యుండు నీదర్శనంబునం గృతార్థుండ నైతి న చ్యుతానంత గోవిందాదినామస్మరణైకాగ్రచిత్తు లైనమీవంటిపుణ్యపురుషుల సమాగమంబున లోకులు సుఖాశ్రయు లయి యుండుదురు దేవతాభజనంబు సేయువారిని గీర్వాణులు ననుగ్రహింతు రట్లు సజ్జనులును దీనవత్సలులు నగు వారలు పూజనాదిక్రియలచే నాదేవతలను భక్తి సేయుదురు గావున శ్రీమహా భాగవతకథాసమూహంబులఁ గలధర్మంబు లడిగెద నేయేధర్మంబులు శ్రవణ సుఖంబులుగా వినిన దండధరకింకరతాడనంబులం బడక ముకుందచరణారవింద వందనాభిలాషు లయి పరమపదప్రాప్తు లగుదు రాధర్మంబు లానతిమ్ము తొల్లి గోవిందునిం బుత్రుఁగాఁ గోరి ముక్తిమార్గం బెఱుంగ లేక దేవతామాయంజేసి చిక్కి చిత్తవ్యసనాంధకారం బగుసంసారంబునం దగులువడి యున్నవాఁడ హరికథామృతంబు వెల్లిగొల్పు మట్లయిన సుఖంబు గలుగు ననిన వసుదేవ

కృతప్రశ్నుం డైననారదుండు వాసుదేవకథాప్రసంగసల్లాపహర్షసమేతుం డై
సంతసం బంద ని ట్లనియె. 30

క. నను నీవు సేయుప్రశ్నము, జనసన్నుత వేదశాస్త్రసారాంశం బై
ఘన మగుహరిగుణకథనము, విను మని వినిపింపఁ దొడఁగె వేడ్క దలిర్పన్.

క. అతిపాపకర్ము లైనను, సతతము నారాయణాఖ్యశబ్దము మదిలో
వితతంబుగ వరియించిన, చతురులఁ గొనియాడఁ గమలసంభవువశమే. 32

వ. అట్లు గావునఁ బరమేశ్వరభక్తిజనకం బై కైవల్యపదప్రాప్తికరం బయి యొప్పు
చున్న విదేహర్షభసంవాదంబు నాఁ బరఁగునొక్కపురాతనపుణ్యకథావిశేషం
బెఱిఁగించెద సావధానమనస్కుండ వై యాకర్ణింపు మని యి ట్లనియె. 33

తే. వినుము స్వాయంభువుం డనుమనుపునకును
రమణ నుదయించె నఁట ప్రియవ్రతుఁ డనంగఁ
దనయుఁ డానతి కాగ్నీధ్రుఁ డనఁగ సుతుఁడు
జాతుఁ డయ్యెను భువనవిఖ్యాతుఁ డగుచు. 34

వ. ఆయాగ్నీధ్రునకు నాభి యనుప్రాజ్ఞుం డగుతనూభవుం డుదయించి బలిచక్రవర్తి
తో మైత్రిం జేసి థారుణీభారంబువూని యాజ్ఞాపరిపాలనంబున నహితరాజన్యరా
జ్యంబులు స్వవశంబులు గావించుకొని యుండె నంతట నాభికి సత్పుత్రుం
డయినబుషభుండు పుట్టె నతఁడు హరిదాసుం డై సుతశతకంబుఁ బడసె నం ద
గ్రజుం డయినభరతుం డనున్మహానుభావుండు నారాయణపరాయణుం డై యి
హలోకసుఖంబులం బరిహరించి ఘోరతపం బాచరించి జన్మత్రితయంబున
నిర్వాణసుఖపారవశ్యంబున సకలబంధవిముక్తుం డై వాసుదేవపదంబు నొందె
నాతనిపేర నతం డేలినభూఖండంబు భారతవర్షం బనువ్యవహారంబున నెగడి
జగంబులఁ బ్రసిద్ధం బయ్యె మఱియు నందుఁ దొమ్మండ్రుకుమారులు బలపరాక్రమ
ప్రభావరూపసంపన్నులయి నవఖండంబులకు నధిష్ఠాత లై రి వెండియు వార
లలో నెనుబదియొక్కండ్రుకుమారులు నిత్యకర్మానుష్ఠానపరతంత్రులై విప్రత్వం
బంగీకరించి రందుఁ గొందఱు శేషించినవారలు కవిహర్యంతరిక్షప్రబుద్ధపిప్ప
లాయనావిర్హోత్రద్రమిళచమసకరభాజను లనం బరఁగుతొమ్మం డ్రార్ధ్వకేత
స్సుక లయి బ్రహ్మవిద్యావిశారదు లగుచు జగత్త్రయంబును బరమాత్మస్వరూ
పంబుగాఁ దెలియుచు ముక్తు లై యవ్యాహతగమను లగుచు సురసిద్ధసాధ్య
యక్షగంధర్వకిన్నరకింపురుషనాగలోకంబులందు స్వేచ్ఛావిహారంబు నేయుచు
నొక్కనాఁడు. 35

క. జగదేకనాథగుణములు, మిగులఁగ సంస్మరణతోడ మీఱినభక్తిం
బగలును రాత్రియు సంధ్యలుఁ, దగిలి జితేంద్రియులు నైనతపసులు థాత్రిన్.

క. ఊహింపఁ బుణ్యుఁ డైనవి, దేహనియజ్ఞాంతమందు నేతెంచినచో

గేహము వెడలి యొదురొక్కని, మోహావివర్జితులఁ బుణ్యమునిసంఘములన్. 37

తే. అర్ఘ్యపాద్యాదివిధులను నర్థితోడఁ
బూజ గావించి వారలఁ బొలుపు మిగుల
నుచితపీఠంబులందును నునిచి యెలమి
నవమునిశ్రేష్ఠులను భూమినాయకుండు. 38

క. వారల కిట్లను మీరలు, గారవమున విష్ణుమూర్తిఁ గైకొనినమహా
భూరితపోధనవర్యులు, సారవిహీనంబు లై నసంసారములన్. 39

క. ఏరీతిఁ గడప నేర్తురు, క్రూరులు బహుదుఃఖరోగకుత్సితబుద్ధుల్
నీరసులు నరులు గావున, నారయ సుజ్ఞానబుద్ధి నానతి యీరే. 40

వ. మఱియు సకలజంతుసంతానంబుకంటె మానుషాకారంబు నొందుట దుర్లభం బంతకంటె నారాయణచరణయుగళస్మరణపరాయణు లగుట దుష్కరంబు గావున నాత్యంతికం బగుక్షేమం బడుగ వలసెఁ బరమేశ్వరుండు ప్రపత్తి నిష్ఠులకు సారూప్యం బెట్లొసంగు నత్తెఱం గానతిం డనిన విని విదేహభూపా లునకు హరికథామృతపానాతిపరవశు లైనమునిసమాజంబునందుఁ గవి యను మహానుభావుం డిట్లని చెప్పం దొడంగె నరిషడ్వర్గంబునందు నీషణత్రయంబు చేతం దగులువడి మాత్సర్యయుక్తచిత్తుం డగునట్టివాని కెవ్విధంబున నచ్యుత పాదారవిందభజనంబు సంభవించు విశ్వంబును నాత్మయు వేఱుగా భావించు వానికి భీరుత్వం బెట్లు లే దవిద్యాంధకారమగ్నులకు హరిచింతనం బెట్లు సిద్ధించు నట్టినరుండు దొంటికళేబరంబు విడిచి పరతత్వం బెబ్బంగిం జేరు ముకుళీకృతనేత్రుం డయిననరుండు మార్గభ్రమణంబునఁ దొట్రుపాటు వడి చను చందంబున విజ్ఞానవిమలహృదయభక్తిభావనావశంబు లేకున్నఁ బరమపదంబు వీరి కెవ్విధంబునం గలుగు నని యడిగితివి గావునఁ జెప్పెద సావధానుండ వై యాకర్ణింపుము. 41

క. కరణత్రయంబుచేతను, నరుఁ డేకర్మంబుసేయు నయ్యో వేళ
హరి కర్పణ మని పలుకుట, పరువడి సుజ్ఞానమంద్రు పరమమునీంద్రుల్. 42

వ. జ్ఞానాజ్ఞానంబులందు సంకలితుం డైనస్మృతివిపర్యయంబు నొందు నట్లుగావున గురుదేవతాత్మకుం డయి బుద్ధిమంతుం డైనమర్త్యుండు శ్రీనల్లభు నుత్తమోత్త ముని గాఁ జిత్తంబునఁ జేర్చి సేవింప వలయు స్వప్నమనోరథేచ్ఛాద్యవస్థలయం దు సర్వసంకల్పనాసక్తి బగుటంజేసి వానిఁ గుదియం బట్టి నిరంతరహరిధ్యాన పరుం డైనవానికిఁ గైవల్యంబు సులభంబుగఁ గరతలామలకం బై యుండు. 43

సీ. సంతతంబును గృష్ణసంకీర్తనంబులు వీనుల కింపుగా వినఁగ వలయు
హర్షంబుతోడుత హరినామకథనంబు పాటల నాటలఁ బరఁగ వలయు
నారాయణునిదివ్యనామాక్షరంబులు హృద్వీథి సతతంబు నిలుప వలయుఁ

గంజాతులీలలు కాంతారముల నైన భక్తియుక్తంబుగాఁ బాడ వలయు

తే. వెట్టిమాడ్కినిలీలతోవిశ్వమయుని,నొడువుచును లోకబాహ్యత నొందవలయు
నింతయునువిష్ణుమయ మని యొఱుఁగవలయు, భేద మొనరింపవలవదు మేదినీశ.

వ. అనిన విదేహభూపాలుండు భాగవతధర్మం బెట్టి యేప్రకారంబునం బ్రవర్తించు వారలచిహ్నంబు లెవ్వి యంతయు నెఱింగింప నీవ యర్హుఁడ వనిన నందు హరి యనుమహాత్ముం డిట్లనియె. 45

తే. సర్వభూతమయుం డైనసరసిజాక్షుఁ
డతఁడె తనయాత్మ యం దుండు ననెడువాఁడు
శంఖచక్రధరుం డంచుఁ జనెడువాఁడు
భక్తిభావాభిరతుఁడు వో భాగవతుఁడు. 46

క. వర్ణాశ్రమధర్మంబుల, నిర్ణయకర్మములఁ జెడక నిఖిలజగత్సం
పూర్ణుఁడు హరి యనునాతఁడె, వర్ణింపఁగ భాగవతుఁడు వసుధాధీశా. 47

వ. ఇట్లు సర్వసంగపరిత్యక్తుం డై నిఖిలాంతరాత్ముం డైనపరమేశ్వరుం డరుణగభస్తి కిరణసహస్రంబుల లోకత్రయంబుం బావనంబు సేయుచందంబునం దనచరణార విందరజఃపుంజంబుచేతం బవిత్రంబు సేయుచు సుగాసురజేగీయమానసేవ్యం బైనజనార్దనపాదారవిందంబులకు వందనాభిలాషుఁ డై భక్తియు లవమాత్రంబు నుం జలింప నీక సుధాకరోదయంబున దివాకరజనితతాపనివారణం బయినభంగి నారాయణాంఘ్రినఖమణిచంద్రికానిరస్తహృదయతాపుండై యాత్మీయభక్తిరస నానుబంధబంధురం బైనవాసుదేవచరణసరోరుహధ్యానానందపరవశుం డగు నతండు భాగవతప్రధానుం డని యొఱింగించిన విని విదేహుం డిట్లనియె. 48

క. గజరాజవరదుగుణములు, త్రిజగత్పావనము లగుటఁ దేటపడంగా
సుజనమనోరంజకముగ, విజితేంద్రియ వినఁగ నాకు వేడుక పుట్టెన్. 49

వ. అనిన విని యంతరిక్షుం డనుబుధిశ్రేష్ఠుం డిట్లనియె. 50

క. పరమబ్రహ్మ మనంగాఁ, బరతత్త్వ మనంగఁ బరమపద మనఁగను నీ
శ్వరుఁ డనఁ గృష్ణుఁ డన జగ, ద్భరితుఁడు నారాయణుండు దా వెలుఁగొందున్.

వ. అవ్యక్తనిర్గుణపరబ్రహ్మంబునందుఁ దనకు విపర్యయంబుగా జననం బయినజ్ఞానం బె విష్ణుమాయ యనంబడుఁ బరమేశ్వరుం డట్టిమాయచేత జగంబు నిర్మించి నిశ్చింతుం డై యుండు నింద్రియార్థభ్రమణంబు నేసెడు దుర్మతులకు సుషు ప్త్యాదవస్థలు వరుసన కలుగుటంజేసి పరమేశ్వరునిం బొంద రామి యను నాలుగవయవస్థయుఁ గలుగు స్వప్నంబునందు గ్రాహ్యగ్రాహకగ్రహణంబు లను త్రివిధభేదంబులుం గలిగి యుండు నీచందంబున నవిద్యాంధకారసంవృతం బై మూఁడువిధంబులఁ బర్యవసించుమనోరథంబు స్వప్నావస్థయం దణంగినక్రియఁ ద్రివిధం బగుమాయయు నాత్మయందు లీనంబగుఁ బరమేశ్వరుండు మొదలం

బృథివ్యాదిమహాభూతమయం బయినసృష్టిని గలుగఁజేసి యందుఁ బంచభూతాత్మకం బయినయాత్మ కేకాదశేంద్రియంబులచేత భేదంబు వుట్టించుచు గుణంబులచేత గుణంబు లంగీకరించుచు నాత్మయందుఁ బ్రద్యోతితగుణంబుల వలన గుణానుభవంబుఁ జేయుచు నున్నవాఁ డై సృష్టి నాత్మీయంబు గా భావించు దేహి కర్మమూలంబున నైమిత్తికకర్మంబుల నాచరించుచుఁ దత్ఫలం బంగీకరించి దుర్గతి కవశుం డై వర్తించుఁ బెక్కుదుర్గతులం బడినయాదేహి కర్మఫలప్రాప్తుం డగుచు భూతసంప్లవపర్యంతంబు పరవశుం డై జన్మమరణంబు లం బొరలు చుండు నంత్యకాలం బాసన్నం బయిన ద్రవ్యగుణస్వరూపం బగు జగంబు ననాదినిధనం బగుకాలంబు ప్రకృతిం బొందించు నటమీఁద శతవర్షం బులు వర్షంబు లేమిచేత నత్యుగ్రలోకలోచనుతేజంబున సకలలోకంబులు దహింపఁబడు నంత నధోలోకంబున నుండి సంకర్షణముఖజనితానలం బూర్ధ్వ శిఖాజాలంబుల వాయుసహాయం బై దిక్కులయందెల్ల బ్రవర్తించు నటమీఁద సంవర్తకవలాహకగణంబులు నూఱుహాయనంబులు సలిలధారాపాతంబుగా వర్షంబు గురియు నందు విరాడ్రూపంబు లీనం బగు నంత నీశ్వరుం డింధనాగ్ని చందంబున నవ్యక్తంబుఁ బ్రవేశించుఁ దదనంతరంబ ధరణీమండలంబు వాయు హ్యాతగంధం బై కబంధరూపంబుఁ దాల్చు నాజలంబు హుతరసం బై తేజోరూపంబునొందునాతేజంబు తమోనిరస్తం బై వాయువం దడంగు నాగంధవహుండు స్పర్శవిరహితుం డయి యాకాశంబునందు సంక్రమించు నావిష్ణుపదంబును విగతశబ్దగుణంబు గలది యై యాత్మయం దడంగు నింద్రియంబులును మనం బును బుద్ధియు వికారంబులతోడ నహంకారంబుఁ బ్రవేశించు నాయహంకారం బును స్వగుణయుక్తం బై పరమాత్మునిం జేరు నిట్లు త్రివర్ణాత్మక యై సర్గస్థితి లయకారిణి యగుమాయ యిట్టిది యని తత్స్వరూపమాహాత్మ్యంబులు వివరించిన నరపాలుం డిట్లనియె. 52

ఉ. జ్ఞానవిహీను లైననరసంఘముఁ గానఁగ రానిమాయఁ దా
లోన నడంచి యొట్లు హరిలోకముఁ జెందుదు రంతయుం దగ
భూనుత సత్యవాక్యగుణభూషణ యిక్కథ వేడ్కతోడుతన
బూనికఁ జెప్పు మన్నను బ్రబుద్ధుఁడు నిట్లను గారవంబునన్. 53

వ. సూర్యోదయాస్తమయంబులం బ్రతిదినంబు నాయువు క్షీణంబు నొంద దేహకళత్రమిత్రభ్రాతృమమత్వపాశబద్ధు లై విడివడునుపాయంబు గానక సంసారాంధకారమగ్ను లయి గతాగతకాలంబుల నెఱుంగక దివాంధంబు లగుజంతుజాలంబులభంగి జన్మజరారోగవిపత్తిమరణంబు లందియు శరీరంబ మే లనుచుఁ బ్రమోదమోహామదిరాపానమత్తు లై విషయాసక్తతం జిక్కి తమ్ముఁ దా నెఱుంగక యుండి విరక్తిమార్గంబు దెలియక వర్తించుమూఢు లగుజనంబుల

పొంతలం బోవక కేవలనారాయణభక్తిభావంబు గలసద్గురుం బ్రతిదినంబును
భజియించి సాత్త్వికంబు భూతదయయును హరికథామృతపానంబును బ్రహ్మచ
ర్యవ్రతంబును విషయంబుల మనంబు నేర కుండుటయు సాధుసంగమంబును
సజ్జనమైత్రియు వినయపంపత్తియు శుచిత్వంబును క్షమయు మౌనవ్రతంబును
వేదశాస్త్రాధ్యయనతదర్థానుష్ఠానంబులును నహింసయు సుఖదుఃఖాదిద్వంగ్వస
హిష్ణుతయు నీశ్వరుని సర్వగతునిం గా భావించుటయు ముముక్షుత్వంబును జన
సంగవర్జనంబును వల్కలాదిధారణంబును యదృచ్ఛాలాభసంతుష్టియు వేదాంత
శాస్త్రార్థజిజ్ఞాసయును దేవతాంతరనిందావర్జనంబును గరణత్రయశిక్షణంబును
సత్యవాక్యతయు శమదమాదిగుణవిశిష్టత్వంబును గృహారామక్షేత్రకళత్ర
పుత్రవిత్తాదుల హరి కర్పణంబు సేయుటయు నితరదర్శనవర్జనంబు సేయుట
యును భాగవతోత్తమధర్మంబు లని చెప్పి యిట్లనియె 54

క. హరిదాసులమిత్రత్వము, మురరిపుకథ లెన్నికొనుచు మోదముతోడన్
భరితాశ్రపులకితుం డై, పురుషుఁడు హరిమాయ గెల్చు భూపవరేణ్యా. 55

వ. అనిన రాజేంద్రుండు వారల కిట్లనియె భాగవతులారా సకలలోకనాయకుం
డగునారాయణుం డనం బరఁగినపరమాత్మునిప్రభావంబు విన వలతు నాన తిం
డనినఁ బిప్పలాయనుం డిట్లనియె. 56

సీ. నరవర వినుఁ జగన్నాథునిచారిత్ర మెఱిఁగింతు నీమది కింపు మిగుల
లసదుద్భవస్థితిలయకారణం బైనదే హేంద్రియాదులఁ దిరము గాఁగఁ
జొనుపు నెప్పుడు పరంజ్యోతిస్వరూపంబు జ్వాలల ననలుండుఁ జననిపగిది
నింద్రియంబులు నాత్మ నెనయవు శబ్దంబు చొరయక సుషిరంబుఁ బొందు సత్య
తే. మనఁగ సత్త్వరజస్తమోమయగుణంబు
మహదహంకారరూప మై మహిమ వెలయు
చేతనత్వంబు గలదేని జీవ మందు
రిదియ సదసత్స్వరూప మై యెన్నఁబడును. 57

సీ. దీనికిం బె క్కైనది పరమాత్మ గా నెఱింగి కమలసంభవాదులు నుతియింతు
రిట్టిపరమాత్మ స్థావరజంగమంబుల నధిష్ఠించి వృద్ధిక్షయంబులం బొందక
నిమిత్తమాత్రంబునం దరులతాదులందు జీవంబు లేక తదంతరస్థుం డై వర్తించు
నంత సర్వేంద్రియావృతం బైనయాకారంబు నష్టం బైన మనంబునుం బాసి
శ్రుతివిరహితుం డై తిరుగు చుండు నిర్మలజ్ఞానదృష్టి గలవానికి భానుప్రభాజా
లంబు దోఁచినక్రియను సుజ్ఞానవంతుండు హరిభక్తిచేత గుణకర్మార్థంబు లైన
చిత్తదోషంబులు భంజించి భగవత్పదనంబు సేరు ననిన విని రాజిట్లనియె. 58

క. పురుషుం డేయేకర్మము, పరువడిఁ గావించి పుణ్యపరుఁ డై మనుఁ దా
దురితములఁ దొరఁగి మురరిపు, చరణయుగం బెట్లు సేరు సన్మునివర్యా. 59

వ. అనిన వివి యం దావిర్హోత్రుం డి ట్లనియెఁ గర్మాకర్మవికర్మప్రతిపాదకంబు లగు శ్రుతివాదంబులు లౌకికవర్ణితంబు లట్టియామ్నాయంబులు సర్వేశ్వరస్వరూపం బులు గాన విద్వాంసులు నెఱుంగ లే రవి కర్మాచారంబు లనంబడు మోక్షంబు కొఱకు నారాయణభజనంబు పరమపావనంబు వేదోక్తంబుల నాచరింపక ఫలంబులకు వాంఛ నేయువార లనేకజన్మాంతరంబులం బడయుదురు మోక్షం బు నపేక్షించువాఁడు విధిచోదితమార్గంబున హరిం బూజించ వలయు నట్టిపూ జాప్రకారం బెట్లనినఁ బవిత్రగాత్రుం డయి జనార్దనుసన్నిధిం బూతచిత్తుం డై షో డశోపచారంబులఁ జక్రధరు నారాధించి గంధపుష్పధూపదీపనై వేద్యంబులు సమర్పించి సాష్టాంగదండప్రణామంబు లాచరించి భక్తిభావనావిశేషుం డగు నతండు హరిం జేరు నని చెప్పిన విని విదేహుం డి ట్లనియె నీశ్వరుం డేయే కర్మంబుల నాచరించె నంతయు నెఱిఁగింపు మనిన ద్రవిళుం డి ట్లనియె. 60

క. తారల నెన్నఁగ వచ్చును, భూరేణుల లెక్క వెట్టఁ బోలును ధాత్రిన్
నారాయణగుణకథనము, లారయ వర్ణింపలేరు హరబ్రహ్మాదుల్. 61

వ. అట్లు గావున నాత్మసృష్టం బైనపంచభూతనికరంబును పురం బొనరించి యందు నిజాంశంబునం బ్రవేశించి సగుణనిష్ఠుం డై నారాయణాభిధానంబు గలయీశ్వరుం డగుపరమేశ్వరుండు వెలుఁగొందె నతనిదశేంద్రియంబులచేఁ బాలితంబులైన దేహంబులు ధరించి జగద్రక్షకత్వసంహారకత్వాది గుణంబులు గలుగుటంజేసి గుణనిష్ఠుం డయి రజస్సత్త్వతమోగుణంబుల బ్రహ్మవిష్ణురుద్ర మూర్తు లనంబరఁగి త్రిగుణాత్మకుం డనంబడునారాయణాఖ్యునిచరిత్రం బెఱిం గించెద నాకర్ణింపుము. 62

క. ధర్ముండు దక్షపుత్రిక, నిర్మలమతిఁ బెండ్లియాడి నెఱిఁ బుత్రుని స
త్కర్మునిఁ నారాయణఋషి, నర్మిలిఁ గనె నమలు బదరికాశ్రమమందున్. 63

తే. అట్టినారాయణాహ్వాయుం డైనమూని, బదరికాశ్రమమందు నపారనిష్ఠఁ
దపముఁ గావింప బలభేది దలఁకి మదిని, మానకేతను దివిజకామినులఁ బనిచె.

వ. వారు నారాయణాశ్రమంబునకు నతనితపోవిఘ్నంబు సేయ వచ్చునప్పు డవ్వ నంబు సాలరసాలబిల్వకదళీకర్జూరజంబూజంబీరచందనపున్నాగమందారాది వివిధవృక్షనిబిడంబును పుష్పఫలభరిత శాఖావనమ్రతరులతాబృందంబును మా ధవీకుంజమంజీరపుంజమకరందపానమత్తమధుకరనికర ఝుంకారరవముఖరితహరి దంతరంబును గనకకమలకహ్లారవిలసత్సరోవిహారమాణ చక్రవాకబకక్రౌంచరా ళదంపతీమండలమండితంబును మృణాళభోజనాసక్తసారసచయచంచూపుట విపాటితకమలముకుళకేసరవిసరవితతప్రశస్తసరోవరంబును నై వెలయునవ్వనం బున నిందువదన లందంద మందగమనంబులం జెందుఘర్మజలబిందుబృందం బులు నఖాంతంబుల నోసరించుచు డాయం జనునప్పుడు. 65

చ. మదనునిబాణజాలముల మగ్నతఁ బొందక ధైర్యవంతుఁ డై
ముదితలవాఁడిచూపులకు మోహము నొందక నిశ్చలాత్ముఁ డై
హృదయమునందు నచ్యుతు రమేశు ననంతు జగన్నివాసునిఁ
బదలక భక్తి నిల్పుకొని వారికి నిట్లను మౌని పెంపునన్. 66

క. జంభారిపంపునను మీ, రంభోరుహావదనలార యరుదెంచితి రా
శుంభద్విహారవాంఛా, రంభంబునఁ దిరుగుఁ డనిన లజ్జించి వెసన్. 67

సీ. దేవమునీంద్ర నీదివ్యచారిత్రంబు నెఱిఁగి సన్నుతిసేయ నెవ్వఁ డోపుఁ
బుత్రమిత్రక్షత్రభోగాదులను మాని తపము గావించుసద్ధర్తలకును
విఘ్నములఁ జెందునే విశ్వేశుఁ గొల్చిన యతనికి నంతరాయంబు గలదె
కామంబుఁ గ్రోధంబుఁ గలతపస్వితపంబు పల్వలోదకములభంగిఁ గాదె

తే. నిన్ను వర్ణింప నలవియే నిర్మలాత్మ
రమణ తోఁగొను మాయపరాధ మనుచు
సన్నుతించిన నతఁడు ప్రసన్నుఁ డగుచుఁ
దనదుసామర్థ్య మెఱిఁగింపఁ దలఁచి యపుడు. 68

వ. అమ్మునీశ్వరుండు పరమాశ్చర్యనిధానంబుగా నిజతనూరుహంబులవలనం ద్రికోటి
కన్యకానివహంబుల నుద్భవింపఁ జేసిన గంధర్వవిబుధకామినీసముదయంబులు
పరమాద్భుతభయంబులు మనంబులం బొడమ సన్నుతించి యవ్విలాసినీసమూ
హంబులో నూర్వశి యనుదానిం గొని చని పాకశాసనసభాసదనంబునం బెట్టి
తద్వృత్తాంతం బంతయు విన్నవించిన నాశ్చర్యయుక్తహృదయుం డయి సునా
సీరుం డూరకుండె నట్టినారాయణమునీశ్వరుచరిత్రంబు వినువారలు పరమ
కల్యాణగుణవంతు లగుదు రని చెప్పిన. 69

తే. ఋషభునకు నాత్మయోగ మీరీతిఁ జెప్పి
నచ్యుతుఁడు భూమిభారము నడఁప నంత
సారిది నవతారములు దాల్చి సొంపు మీఱి
రాత్రిచరులను జంపె నీరసముతోడ. 70

వ. అట్టిపరమేశ్వరుని లీలాగృహీతంబు లగుమత్స్యకూర్మ వరాహనారసింహవామన
రామ రఘురామ రామ బుద్ధ కల్క్యాద్యవతారంబు లనేకంబులు గలవు వాని
నెఱిఁగి నుతియింప శేషభాషాపతుల కైన నలవి గాదు మఱియును. 71

సర్వలఘుసీసము.

నవవికచసరసిరుహానయనయుగనిజచరణ గగనచరనదిజనిత నిగమవినుత
జలధిసుతసచకలశలలితమృగమదరుచిరపరిమళితనిజహృదయ ధరణిధరణ
ద్రుహిణముఖసురనికరవిహితనుతకలితగుణకటిఘటితరుచిరతరకనకవసన
భుజగరిపువరగమన రజతగిరిపతివినుత సతతజపరత నియమసరణిచరిత

తే. తిమికమఠకిటినృహరిముదితబలినిహి, తపదపరశుధరదశవదనవిదళన
ముదమనకలికలుషసుముదపహరణ, కరివరదమునినరసురగరుడవినుత. 72

వ. ఇవ్విధంబునం బ్రవర్తిల్లిన శ్రీమన్నారాయణమూర్తి లీలావిలాసంబు లనంతం బులు గలవు మనోవాక్కాయకర్మంబుల హరిపూజనంబు సేయక విపరీతగతులం దిరుగు చుండుజడుల కెవ్విధంబున గతి గలుగు ననిన నప్పు డప్పుడమిఱేఁ డప్ప రమపురుషునిం జూచి యట్టిజడుల ముక్తినొందునుపాయం బెట్టు లంతయు నెఱింగింపుఁ డనినఁ జమసుం డి ట్లనియె. 73

సీ. హరిముఖబాహూరువరపదాబ్జములందు వరుసఁ జతుర్వర్ణ వర్గసమితి
జనియించె నందులో సతులును శూద్రులు హరిఁ దలంతురు కలిహాయనముల
వేదశాస్త్ర పురాణవిఖ్యాతు లై కర్మకర్త లై విప్రులు గర్వ మెసఁగి
హరిభక్తిపరులను హాస్యంబు సేయుచు నిరయంబు నొందుట నిజము గాదె

తే. మృదులపక్వాన్న భోజనములను మాని
జీవహింసకుఁ జనువానిఁ జెందు నఘము
హరి నుతింపక స్త్రీలోలుఁ డైనవాఁడు
నరక వాసుఁడు నగుచుండు ననవరతము. 74

వ. అట్లు గావున గృహక్షేత్రపుత్రకళత్రధనధాన్యాదులందు మోహితుం డయి ముక్తిమార్గంబు ల ప్రత్యక్షంబు లని నిందించువాఁడును హరిభక్తివిరహితుండును దుర్గతిం గూలుదు రని మునివరుం డాన తిచ్చిన విదేహుం డి ట్లనియె. 75

ఆ. ఏయుగంబునందు నేరీతి వర్తించు, నెట్టిరూపువాఁడు నెవ్విధమున
మును నుతింపఁబడెను మునిదేవగణముచే, విష్ణుఁ డవ్యయుండు విశ్వవిభుఁడు.

వ. అనిన విని యందుఁ గరభాజనుం డి ట్లనియె ననేకావతారంబులు నానారూ పంబులును బహువిధవర్ణంబులునుం గలిగి రాక్షసులను సంహరించి దుష్టజన నిగ్రహంబును శిష్టజనపరిపాలనంబునుం జేయుచుఁ గృతయుగంబున శుక్లవర్ణుం డై చతుర్బాహుం డై జటావల్కలకృష్ణాజినోత్తరీయజపమాలికాదండకమండ లుధరుం డయి హరినిర్మలతపోధ్యానానుష్ఠానగరిష్ఠు లైనపురుషశ్రేష్ఠులచేత హంసుండు సువర్ణుండు వైకుంఠుండు ధర్ముం డమలుండు యోగీశ్వరుం డీశ్వ రుండు పురుషుం డవ్యక్తుండు పరమాత్ముం డనుదివ్యనామంబులం బ్రసిద్ధి వహిం చి గణుతింపంబడుఁ ద్రేతాయుగంబున రక్తవర్ణుం డయి బాహుచతుష్క మేఖ లాత్రయవిశిష్టుం డయి హిరణ్యకేశుండును వేదత్రయస్వరూపుండును స్రుక్ స్రువాద్యుపలక్షణశోభితుండు నయి విష్ణుయజ్ఞపృశ్నిగర్భసర్వదేవోరుక్రమ వృషాకపిజయంతోరుగాయాఖ్యల బ్రహ్మవాదులచేత నుతియింపఁబడు ద్వాపరం బున శ్యామలదేహుండును పీతాంబరధరుండును బాహుద్వయోపశోభితుం డును దివ్యాయుధధరుండును శ్రీవత్సకౌస్తుభవనమాలికావిరాజమానుండును

మహారాజోపలక్షణుండును నై జనార్దనవాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధ నారాయణవిశ్వరూప సర్వభూతాత్మకాదినామంబుల వెలసి మూర్ధాభిషిక్తులచేత సన్నుతింపంబడుఁ గలియుగంబునఁ గృష్ణవర్ణుండును గృష్ణనామకుండును నై భక్తసంరక్షణార్థంబు పుండరీకాక్షుండు యజ్ఞ సంకీర్తనంబులచేతం బ్రస్తుతింపంబడు హరిరామనారాయణనృసింహకంసారినలినోదరాది బహువిధనామంబులచే బ్రహ్మవాదు లైనమునీంద్రులు నుతియింపుదురు మఱియును. 77

తే. ద్రవిడదేశంబునందులఁ దామ్రపర్ణి
సహ్యజాకృతమాలాదిసకలనదుల
కెవ్వఁ డేనిని భక్తితో నేఁగి యచట
బొదలి తర్పణ మొగిఁ జేయఁ బుణ్య మొదవు. 78

వ. ఇవ్విధంబునఁ బ్రశంసింపం దగినకావేర్యాదిమహానదీపావనజలస్నానపానదానంబులను విష్ణుధ్యానకథాసుధారసానుభవంబుల నిరూఢు లగుభాగవతోత్తములు గలిగిరేనిం జెడనిపదంబునుం బొందుదు రని ఋషభకుమారులు భగవత్ప్రతిబింబంబు లయినపరమపురుషులుం బోలె విదేహజనపాలునకు నిశ్రేయసపదప్రాప్తికరంబు లైనభగవద్భక్తిధర్మంబు లుపదేశించి యంతర్ధానంబు నొందిరి మిథిలేశ్వరుండును జ్ఞానయోగం బంగీకరించి నిర్వాణపదంబు నొందె నీయుపాఖ్యానంబు వ్రాసినఁ బఠించిన వినిన నాయురారోగ్యైశ్వర్యంబులు గలిగి పుత్రపౌత్రవంతు లై సకలకలికల్మషరహితులై విష్ణులోకనివాసు లగుదు రని నారదుండు వసుదేవునకుం జెప్పి మఱియును.

సీ. కమలాక్షుపదభక్తికథనముల్ వసుదేవ విని యఘుంబులఁ బాసి వెలసి తీవు
భువనప్రసిద్ధిగాఁ బొలుపొందుసత్కీర్తి కైవల్యలక్ష్మియుఁ గలుగు మీఁద
నారాయణుండు నీనందనుం డనుమోహ మెడలించి విష్ణుఁగా నెఱిఁగి కొలువు
మతఁడు నీతనయుఁ డై యవతరించుటఁజేసి సిద్ధించె దేహసంశుద్ధి నీకు

తే. సరససల్లాపసౌహార్దసౌష్ఠవమునఁ, బావనం బైతి శిశుపాలపౌండ్రనరక
మురజరాసంధయవనులు ముదముతోడ, వాసుదేవునిఁ జెందిరి వైరు లయ్యు.

క. దుష్టజననిగ్రహంబును, శిష్టప్రతిపాలనంబు సేయఁ హరి దా
సృష్టి నవతార మొందెను, సృష్ట్యాదిముఖానేకదివిజసంఘము వొగడన్. 81

వ. అట్లు గావున లోకరక్షణార్థంబు గృష్ణుం డవతారంబు నొందె నని హరిభక్తిపరంబు లగునుపాఖ్యానంబులు నారదుం డుపన్యసించిన విని విస్మితచిత్తులై దేవకీవసుదేవులు గృష్ణునిం బరమాత్మునిఁగా విచారించి రని శుకుండు రాజునకుం జెప్పిన నతండు మునీంద్రా యదువుల నేప్రకారంబున హరి హరియించె నపరివారు లగు బ్రహ్మరుద్రేంద్రదిక్పాలకమునీంద్రులు ద్వారకానగరప్రవేశం బెట్లు సేసిరి యేమయ్యె మఱియుం బరమేశ్వరకథామృతంబు వీను లలగం జవిగొనియు

నింకం దనిపి సనదు భ క్తరక్షకుం డగుహరిచారిత్రం బేరీతిం జాగేఁ దర్వాతి
వృత్తాంతం బంతయు నెఱింగింపు మనిన శుకుం డిట్లనియె. 82

బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకు బిలువ వచ్చుట

క. సురగరుడఖచరవిద్యా,ధరహరపరమేష్ఠిముఖసుధాశనులు మునుల్
సరసిజనయనునిఁ గనుఁగొనఁ, నరుదెంచిరి ద్వారవతికి నతిమోదమునన్. 83
క. కని పరమేశుని యాదవ, వనశోభితపారిజాతు వనరుహనేత్రున్
జనకామితఫలదాయకు, వినుతించిరి దివిజు లపుడు వేదో క్తములన్. 84
తే. అఖిలలోకేశ సర్వేశ యభవసీవు, నుదయ మందుట భూభార ముడుపుకొఱకు
బంచవింశో త్తరశతాబ్దపరిమితంబు, నయ్యె విచ్చేయు వైకుంఠహర్మ్యమునకు. 85
వ. అనినఁ గమలభవభవముఖనిఖిలసురగణంబులవచనంబు లియ్యకొని కృష్ణుండు వారలతోడ యాదవుల కన్యోన్యవైరానుబంధంబులు గల్పించి వారల హతంబు గావించి భూభారం బడంచి యిదె వచ్చెదం బొం డనిచెప్పి వీడ్కొలిపినఁ గమలాసనాదిబృందారకులు నిజస్థానంబులకుఁ జని రంత. 86

కృష్ణుండు దుర్నిమిత్తంబులం గని యాదవులనెల్ల ద్వారకనుండి ప్రభాసతీర్థమునకుఁ బంపుట

సీ. కాకఘూకంబులు గనకసౌధములలోఁ బగలు వాపోయెడి బహువిధముల
నశ్వావాలములందు ననల ముద్భవ మయ్యె నన్నంబు మొలిచె మహాద్భుతముగ
శుకశారికలు రాత్రి సొగసె విస్వరముల జంతువు వేఱొక్కజంతువుఁ గనె
నొగిఁ బౌరగృహముల నుత్పల ముదయించె బెరచెఁ గావిరి రవిబింబ మపుడు
తే. గాన యుత్పాతములు సాలఁ గానఁబడియె
నగయ నిం దుండ వలవదు యదువులార
తడయ కిపుడ ప్రభాసతీర్థమున కరుగుఁ
డనుచు శ్రీకృష్ణుఁ డెంతయు నాన తిచ్చె. 87
క. నారాయణువచనముల క,పారం బగుసమ్మదమున బలములతోడన్
దారసుతమిత్రయుతులై, వారణహయసమితితోడ వడి నేఁగి రొగిన్. 88
వ. అంత. 89
క. జ్ఞానమున నుద్ధవుఁడు దన, మానసమున నెఱిఁగి శ్రీరమాధిప హరి యో
దీనజనకల్పభూజ సు, ధీనాయక మాకు నీవె ది క్కని పొగడెన్. 90

కృష్ణుం డుద్ధవునకు బరమార్థోపదేశము సేయుట

వ ఇట్లు నుతియించి దేవా నీవు యదుక్షయంబు గావించి చనిన నే మేవిధంబున నిర్వహింతుము నీసహచరుల మై జరపినమజ్జనభోజనశయనాసనాదికృత్యంబులు మఱవ వచ్చునే యని యుద్ధవుం డాడిన వాసుదేవుఁ డిట్లనియెఁ బ్రహ్మాదిదేవతా ప్రార్థనంబునం జేసి ధాత్రీభారంబు నివారించితి నింక ద్వారకానగరంబు నేటికి సప్తమదివసంబున సముద్రుండు ముంపఁ గలవాఁడు యదుక్షయంబునుం గాఁగల

యది యంతటం గలియుగంబుబ్రాహ్మంబయ్యెడి నందు మానవులు ధర్మవిరహితులు నాచారహీనులు ననాయ్యపరులును నతిరోషులు మందమతులు నల్పతరాయువులు బహురోగపీడితులు నిష్ఫలారంభులు నాస్తికులు నైయొండొరుల మెచ్చక యుందురు గావున నీవు సుహృద్బాంధవస్నేహంబు వర్జించి యింద్రియసౌఖ్యంబులం బొరయక క్షోణితలంబునం గలపుణ్యతీర్థంబుల నవగాహనంబు సేయుచు మానసవాగక్షిశ్రోత్రఘ్రాణేంద్రియగృహ్యమాణం బగువస్తుజాతం బెల్ల నశ్వరంబుగా నెఱుంగుము పురుషుండు నానార్థకామంబుల నంగీకరించి నిజగుణదోషంబుల మోహితుండై యుండుం గావున హస్తిపకుండు గంధనాగంబుల బంధించుచందంబున నింద్రియంబులను మనోవికారంబులను నిగ్రహించి యేషణత్రయంబును వర్జించి మోదఖేదంబుల సముండవు గావర్తించుచు నీజగం బంతయు నాత్మాధిష్ఠితంబుగా నెఱింగి మాయాదులాత్మతత్త్వాధీనంబులుగాఁ దెలియుచు జ్ఞానవిజ్ఞానయుక్తుండ వై యాత్మానుభవసంతుష్టుండ వై విశ్వంబును నన్నుఁగా భావించి వర్తింప వలయు నని వాసుదేవుండానతిచ్చిన నుద్ధవుండు భక్తిభయవినయంబులం గరంబులు మొగిడ్చి మహాత్మా సన్న్యస్తలక్షణంబు దుష్కరంబు పామరు లగువార లాచరింప లేరు నీమాయచేత భ్రాంతు లైనసాంసారికులు భవాబ్ధిం గడచి యెట్లు ముక్తి వడయుదురు భృత్యుండ నైన నామీఁదియనుగ్రహంబునం జేసి యానతిమ్ము బ్రహ్మాదిదేవతాసముదయంబును బాహ్యవస్తువులభ్రాంతు లై పర్యటనంబు సేయుదురు నీభక్తులైనపరమభాగవతు లమ్మాయానిరసనంబు సేయుదురు గృహిణీగృహస్థులకైన యతులకైన నిత్యంబును నీనామస్మరణంబు మోక్షసామ్రాజ్యప్రదంబు గావునఁ బరమేశ్వరా నీదుచరణంబుల శరణంబు నొందెదఁ గృపారసంబు నాపై నిగిడింపు మని ప్రియసేవకుం డైనయుద్ధవుండు వలికిన నతనికిఁ గంసమర్దనుం డిట్లని యొఁ బురుషున కాత్మకు నాత్మయె గురు వని యెఱుంగుము కుపథంబులం జనక సన్మార్గవర్తివై పరమం బైనమన్నివాసంబునకుం జనుము సర్వమూలశక్తిసంపన్నుండ నైననన్ను సాంఖ్యయోగపరులు నిరంతరభావంబులందుఁ బురుషభావంబు గావించి తలంచు చుందురు మఱియు నేకద్విత్రిచతుష్పాదబహుపాదాపాదంబులు నై యుండుజీవజాలంబులలోన ద్విపాదంబులు గలమనుష్యులు మేలు వారలలోన నిరంతరధ్యానగరిష్ఠ లైనయోగీంద్రులుత్తములు వారలలో సందేహపరులచే నగ్రాహ్యం డగుననన్ను సత్త్వగుణగ్రాహ్యునిఁగా నెఱింగి నిజచేతఃపంకజంబునందు జీవాత్మపరమాత్మల నేకంబుగాఁ జేసి శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గకౌమోదకీ కౌస్తుభాభరణయుక్తుం గా నెఱుంగుచు నుండువారలు పరమయోగీంద్రు లనియును బరమజ్ఞాను లనియునుం జెప్పి మఱియు నవధూతయదుసంవాదం బనుపురాతనేతిహాసంబు గలదు నెప్పెద నాకర్ణింపుము. 91

అవధూతయదుసంవాదము

ఉ. పంకజనాభుఁ డుద్ధవునిపైఁ గలకూర్మిని జెప్పెనేం
దంకిలి లేక యన్ని దిశలందుఁ జరించుచు నిత్యతృప్తుఁ డై
శంకరవేషధారి యొకసంయమి యాయదురాజుఁ జేర నే
వంకను నుండి వచ్చి తన వానికి నిట్లనె నర్థి నేర్పడన్. 92

క. అవధూతుం డనె నంతటఁ, బ్రవిమలవిజ్ఞాననిపుణభవ్యులుగురువుల్
దవిలిన నిరువదినలువురు, నవనిఁ విజ్ఞాని నైతి ననిపల్కుటయున్. 93

వ. అంత యదుప్రవరుండు దేహి లోభమోహాదుల వర్జించి జనార్దనుని నేవిధంబు
నం జేర వచ్చు నెఱింగింపు మనిన నతం డిట్లనియె. 94

సీ. పరధనపరదారపరదూషణాదులఁ బరవస్తుచింత దాఁ బరిహరించి
ముదిమిచే రోగము లుదయింప కటమున్న తనువు చంచలతను దగుల కుండ
బుద్ధిసంచలతచేఁ బొదలక యటమున్న శ్లేష్మంబు గళమునఁ జేర కుండ
శక్తియుక్తుల మది సన్నగిల్లకమున్న భక్తిభావనచేతఁ బ్రౌఢుఁ డగుచు

తే. దైత్యభంజనుదివ్యపాదారవింద
భజన నిజభక్తిభావనఁ బ్రాజ్ఞుఁ డగుచు
నవ్యయానందమును బొందు ననుదినంబు
నతఁడు కర్మవిముక్తుఁ డౌ ననఘచరిత. 95

ఉ. దారలయందుఁ బుత్రధనధాన్యములందు ననేకభంగులం
గూరిమి సేయుమర్త్యఁ డతిఘోరవియోగజదుఃఖమగ్నుఁ డై
నేరుపు దక్కి చిక్కువడి నీతివివేకవిహీనుఁడై మనో
భారముతోఁ గపోతపతిభంగి నిజంబుగఁ బోవు నష్ట మై. 96

వ. ఇందుల కొక్కయితిహాసంబు గలదు మహారణ్యంబున నొక్కకపోతంబు దార
సమేతంబుగా నొక్కనికేతనంబు నిర్మించి యనోన్యమోహాతిరేకంబునఁ గొంత
కాలంబునకు సంతానసమృద్ధిగలది యై యపరిమితంబు లయినపిల్లలు దిరుగాడు
చుండఁ గొన్ని మాసంబులు భోగానుభవంబునం బొరలు చుండఁ గాలవశంబున
నొక్కలుబ్ధకుం డురు లొడ్డిన నందు దారాపత్యంబులు దగులువడిన ధైర్యంబు
వదలి మోహాతిరేకంబునం గపోతంబు కళత్రపుత్రస్నేహంబునం దాను నందుఁ
జొచ్చి యధికచింతాభరంబునం గృశీభూతం బయ్యెఁ గావున నతితీవ్రం బయిన
మోహంబు గొఱి గా దట్లుగాన నిరంతరహరిధ్యానపరుండై భూమిపవనగగనజల
కృపీట భవసోమసూర్యకపోతతిలిప్సజలధిశలభ మధుకృద్గజ మధుమక్షికాహారిణ
పాతీనపింగళా కురర డింభక కుమారికా శరకృత్సర్పలూతాసుపేశకృత్సముద
యంబులు మొదలుగాఁ గలవానిగుణంబు లెఱింగికొని యోగీంద్రులు మెలం
గుదు రనిన. 97

క. ఇవి తెలియవలయు నాకును, బ్రవిమలమతి వీనిఁ దెలియఁ బలుకు మనంగాఁ
గ్రమమున విను మని కృష్ణుఁడు, సవినయుఁ డగునుద్ధవునికిఁ జయ్యనఁ జెప్పెన్.

వ. ఇవ్విధంబున భూమివలన సైరణయు గంధవహునివలన బంధురం బగుపరోపకా
రంబును విష్ణుపదంబువలనఁ గాలసృష్టగుణసాంగత్యంబు లేమియు నుదకంబు
వలన నిత్యశుచిత్వంబును నసితపథునివలన నిర్మలత్వంబును నిశాకరప్రభాకరుల
వలన నధికాల్పసమత్వజీవగ్రహణమోక్షణంబులును గపోతంబువలనఁ గళత్రపు
త్రస్నేహంబును నజగరంబువలన స్వేచ్ఛావిహారసమాగతాహారంబును వననిధి
వలన నుత్సాహరోషంబులును శలభంబువలన శక్త్యనుకూలకర్మాచరణంబును
భృంగంబువలన సారమాత్రగ్రహణవిశేషంబును స్తంబేరమంబువలనం గాంతా
వైముఖ్యంబును సరఘువలన సంగ్రహగుణంబును హరిణంబువలనం జింతాప
రత్వంబును జలచరంబువలన జిహ్వాచాపల్యంబును బింగళవలన యథాలాభసం
తుష్టియుఁ గురరంబువలనమోహపరిత్యాగంబును డింభకువలన విచారపరిత్యా
గంబును గుమారికవలన సంగత్యాగంబును శరకారునివలనం దదేకనిష్ఠయు
దందశూకంబువలనం బరగృహవాసంబును నూర్ణనాభివలన సంసారపరిత్యా
గంబును గణుందురువలన లక్ష్యగతజ్ఞానంబు విడువ కుండుటయు ననం గలవీని
గుణంబు లెఱింగి మఱియుఁ గామక్రోధలోభమోహమదమాత్సర్యంబు లను
నరిషడ్వర్గంబుల జయించి జరామరణవిరహితంబుగా వాయువశంబు నేసి గాత్ర
పవిత్రత్వంబుకొఱకు షట్కర్మనిరతుం డయి పురనగరగ్రామంబులు పరిత్యజించి
పర్వతారణ్యంబుల సంచరించుచు శరీరధారణార్థంబు నియతస్వల్పభోజనుండై
ఖేదమోదంబులు సరియకా భావించి లోభమోహంబులు వర్జించి నిర్జితేంద్రి
యుం డయి నన్నెకాని యొం డెఱుంగక యాత్మనిష్ఠచేఁ బవిత్రాంతఃకరణుం
డైన యోగి నాయందుఁ గలయుం గావున. 99

క. మోహితుఁ డైవసుకాంక్షా, వాహినిలోఁ జిక్కి క్రూరవశుఁ డౌమనుజుం
డూహాపోహ లెఱుంగక, దేహము నలఁగంగఁ జేయు దీనత నెపుడున్. 100

వ. ఇందులకుఁ బురాతనవృత్తాంతంబు గలదు సావధానచిత్తుండ వై వినుము మిథి
లానగరంబునఁ బింగళ యనుగణికారత్నంబు గలదు దానివలనం గొంత పరిజ్ఞా
నంబుఁ గంటి న దెట్లనిన నమ్మానిని ధనకాంక్షుం జేసి యాత్మసఖుని మెఱంగి
ధనం బిచ్చువానిం జేకొని నిజనికేతనాభ్యంతరంబునకుం గొని చని రాత్రి నిద్ర
లేకుండుచుఁ బుటభేదనవిపణిమార్గంబులం బర్యటనంబు సలుపుచు నిద్రాలస్యభా
వంబున జడనుపడి యర్థాపేక్షం దగిలి తిరిగి యలసి యాత్మసుఖంబు సేయు
నతండె భర్త యని చింతించి నారాయణు నిట్లు చింతింప నతనికైవల్యంబు సేర
వచ్చునని విచారించి నిజశయనస్థానాదికంబు వర్జించి వేగిరంబ వాసుదేవచరణార
వింద వందనాభిలాషిణి యై దేహంబు విద్యుత్ప్రకారం బని చింతించి పరమ

తత్త్వంబునందుఁ జిత్తంబుఁ గీలుకొలిపి ముక్తురా లయ్యె నని యొజఁగించి. 101

క. దేహము నిత్యము గా దని, మోహముఁ దెగఁ గోసి సిద్ధమునిన ర్తనుఁ డై
గేహము వెలుపడి నరుఁ డు,త్సాహమునం జెందు ముక్తిసంపద ననఘా. 102

వ. మఱియు నొక్కవిశేషం బయినపురాతనపుణ్యకథ వినుము కనకావతీపురంబున నొక్కధరామరునికన్యకారత్నంబు గల దవ్వధూతిలకంబు రత్నసమేతంబు లగుకంకణంబులు ధరియించి బంధుజనంబులకుఁ బరమాహ్లాదంబుగా నన్నంబు గావించుటకొఱకు శాలితండులంబులు దంచునప్పుడు ముసలగ్రహణభారం బునఁ గంకణంబు లతిరావంబుగా మ్రోయుచుండ నప్పరమపతివ్రత యంబులకు నసహ్యపడి యన్నియు డులిచి యొక్కటి నిలిపె నట్లు గావునఁ దత్తఱపడక భగవదాయత్తం బైనయేకచిత్తంబునం బ్రసన్నచిత్తు లై నరులు ముక్తు లగుదురు గావున నవిద్యావిద్యలు నామాయగా విచారించి కేవలపశుమార్గులు గాక షడ్గుణైశ్వర్యసంపన్ను లైనయోగీశ్వరులపగిది సుఖంబు గోరక యుండువారలు ముక్తు లగుదురు సర్వంబును విష్ణుమాయగాఁ దెలియు మని యుద్ధవునికిం జెప్పిన నతండు దేవా నీరూపం బేలాగునం గానవచ్చునని నతండిట్లనియె భక్తిభావనపరాయణుం డై కృపారసతత్పరుం డై మితభాషణుం డై బొంకక కర్మంబులు మదర్పణంబుగాఁ జేసి యతండు భాగవతుం డనం బరఁగు మత్కథలును మజ్జన్మకర్మంబులును వినుచు మత్సేనకు లైనభాగవతులం జూచి తనగృహంబునకుం గొనిపోయి మజ్జనపూజనభోజనశయనాసనాదికంబుల బరితుష్టులం జేసినయతండై నను భాగవతుం డనఁబడు ని ల్లింతకాలంబు జీవించు నంతకాలం బును నడపునతండు మద్రూపంబున వైకుంఠనిలయంబు నొందు నదియునుం గాక గంధపుష్పధూపదీపనై వేద్యలక్ష్మీసమేతుండ నై శంఖచక్రగదాశార్ఙ్గాది యుక్తుఁడ నైననన్ను శుకసనకాదియోగీంద్రులును నంబరీషవిభీషణరుక్మాంగదులు మొదలుగాఁగలభాగవతులును శాస్త్రాచారచోదితులుగాక భక్తిభావనావిశేషం బున నేమఱక నిత్యంబును జింతనాయత్తు లై యొజఁగిరి మథురాపురంబునకు హలాయుధసమేతుండ నై యే నరుగుచో గోపిక లోపికలు లేక భక్తియోగం బునఁ జింతించి ముక్త లై రిది భక్తియోగప్రకారం బని యుద్ధవునికిం జెప్పిన.

క. ధ్యానం బేక్రియ నిలుచును, ధ్యానం బేరీతిఁ దగును దాత్తచరిత్రా
ధ్యానప్రకార మంత య, నూనంబుగఁ జెప్పుమయ్య యుర్వీరమణా. 104

వ. అని యడిగిన నయ్యాదవేంద్రుం డి ట్లని పలుకం దొడంగె దారుమధ్యభాగంబున ననలంబు సూత్రరూపంబున వర్తించుచందంబున నందం బై సకలశరీరులయందు నచ్ఛేద్యుండు నదాహ్యుండు నశోష్యుండు నై నజీవుండు వసించి యుండు ననినహరికి నుద్ధవుం డి ట్లనియె సనకసనందనాదియోగీంద్రులకు యోగమార్గం బే రీతి నానతిచ్చితి వది యేవిధం బానతీయవే యని యభ్యర్థించిన నతం డిట్లనియె

వారలు చతుర్ముఖు నడిగిన నతండు నేనును దెలియనేర ననిన వారలు విస్మయం
బందు చుండ నే నాసమయంబున హంసస్వరూపుండ నై వారల కెఱింగించిన
తెఱంగు వినుము పంచేంద్రియంబులకు దృష్టం బయినపదార్థం బనిత్యంబు నిత్య
దృష్టి బ్రహ్మం బని తెలియవలయు దేహిగర్తాశ్రితదేహం బై సంసారమమతలు
నిరసించి నిశ్చలజ్ఞానయుక్తుం డై మత్పదప్రాప్తుండగు స్వప్నలబ్ధపదార్థంబు నిజంబు
గానిక్రియఁ గర్తానుభవపర్యంతంబు కళేబరంబు వర్తించు నని సాంఖ్యయో
గంబున సనకాదుల కెఱింగించిన విని బ్రహ్మ మొదలైనదేవత లెఱింగిరి వారివలన
భూలోకంబునఁ బ్రసిద్ధం బయ్యె నది గావున నీవు నెఱింగికొని పుణ్యాశ్రమం
బులకుం జను మస్మదీయభక్తియుక్తుండును హరిపరాయణుండు నైనయతనిచరణ
రజఃపుంజంబు దనశరీరంబు సోఁకఁ జేయునతండును ముద్రాధారణపరులకును
హరిదివ్యనామంబులు ధరియించువారలకు ననోన్నదకంబుల నిడునతండును
వాసుదేవభక్తులం గని హర్షించునతండును భాగవతు లని చెప్పి మఱియు
సర్వసంగపరిత్యాగంబు సేసి యెం డెఱుంగక నన్నే తలంచుమానవునకు
భుక్తిముక్తిప్రదాయకుండ నై యుండుదు నని యానతిచ్చిన నుద్ధవుండు ధ్యాన
మార్గం బెరీతి యానతీయవలయు ననిన హరి యిట్లనియె నేకాంతమానసుఁ డై
హస్తాబ్జంబు లూరుద్వయంబున సంధించి నాసాగ్రంబున నీక్షణంబు నిలిపి ప్ర
ణాయామంబున నన్ను హృదయగతుంగాఁ దలంచి యష్టాదశధారణాయోగ
సిద్ధు లెఱింగి యం దణిమాదులు ప్రథానసిద్ధులుగాఁ దెలిసి యింద్రియంబుల
బంధించి మనం బాత్మయందుం జేర్చి యాత్మ నాత్మతోఁ గీలించిన బ్రహ్మపదంబుఁ
బొందుభాగవతశ్రేష్ఠు లితరధర్మంబులు మాని నన్నుం గాంతురు తొల్లి
పాండునందనుఁ డగునర్జునుండు యుద్ధరంగంబున విషాదంబు నొంది యిట్ల య
డిగిన నతనికి నేఁ జెప్పిన తెఱం గెఱింగించెదఁ జరాచరభూతం బయినజగం బంతయు
మదాకారంబుగా భావించి భూతంబులందు నాధారభూతంబును సూక్ష్మంబు
లందు జీవుండును దుర్జయంబులందు మనంబును దేవతలందుఁ బద్మగర్భుండును
వసువులందు హవ్యవాహనుండును నాదిత్యులందు విష్ణువును రుద్రులందు నీల
లోహితుండును బ్రహ్మలందు భృగువును ఋషులందు నారదుండును ధేనువు
లందుఁ గామధేనువును సిద్ధులయందుఁ గపిలుండును దైత్యులయందుఁ బ్రహ్లా
దుండును గ్రహంబులందుఁ గళానిధియును గజంబులయం దైరావతంబును హ
యంబులయం దుచ్చైశ్శ్రవంబును నాగంబులందు వాసుకియును మృగంబు
లందుఁ గేసరియు నాశ్రమంబులందు గృహస్థాశ్రమంబును వర్ణంబులయం
దోంకారంబును పదులందు గంగయు సాగరంబులయందు దుగ్ధసాగరంబును
నాయుధంబులందుఁ గార్ముకంబును గిరులందు మేరువును వృక్షంబులయం దశ్వ
త్థంబును నోషధులయందు యవలును యజ్ఞంబులయందు బ్రహ్మయజ్ఞంబును

V.R. SIDDHARTHA MEMORIAL LIBRARY * VIJAYAWADA (A.P.) Acc. No.

వ్రతంబులం దహింసయు యోగంబులం దాత్మ యోగంబును స్త్రీలయందు శతరూపయు భాషణంబులయందు సత్య భాషణంబును ఋతువులందు వసంతాగమంబును మాసంబులలో మార్గశీర్షంబును నక్షత్రంబులలో నభిజిత్తును యుగంబులందుఁ గృతయుగంబును భగవదాకారంబులందు వాసుదేవుండును యమలలోఁ గుబేరుండును వానరులం దాంజనేయుండును రత్నంబులందుఁ బద్మరాగంబును దానంబులలో నన్నదానంబును దిథులయం దేకాదశియు నరులయందు వైష్ణవుం డై భాగవతప్రవర్తనం బ్రవర్తించువాఁడును నివి యన్నియు మద్విభూతులుగా నెఱుంగు మని కృష్ణుం డుద్ధవునకు నుపన్యసించిన వెండియు నతం డి ట్లనియె. 105

క. వర్ణాశ్రమధర్మంబులు, నిర్ణయముగ నాన తిమ్ము నీరజనాభా
కర్ణరసాయనముగ నవి, వర్ణింపుము వినెద నేఁడు వనరుహనేత్రా. 106

వ. అనినఁ గృష్ణుండు నాలుగువర్ణంబులయుత్పత్తియు నాలుగాశ్రమంబుల కిట్టిట్టి వర్ష్మంబు లనియును నాలుగువేదంబులం జెప్పినధర్మంబులును బ్రవృత్తినివృత్తి హేతువు లగుపురాణేతిహాసశాస్త్రంబులును వైరాగ్యవిజ్ఞానంబులును నివి మొదలుగాఁగల వన్నియు నెఱిఁగించి, "శ్లో. సర్వధర్మా న్పరిత్యజ్యమా మేకం శరణం వ్రజ" యనునుపనిషత్తుల్యం బగుగీతావచనప్రకారంబున నెవ్వఁడేని నాయందు మతి గలిగి వర్తించువాఁడు నే నని పలుకంబడుఁ బెక్కువిధంబుల వాదంబు లేల యని యెందును దగులువడక నామీఁదఁ దలంపు గలిగి వర్తింపు మనిన నుద్ధవుం డి ట్లనియె. 107

క. తెలియనివి కొన్ని సెప్పితి, తెలియంగల వెల్ల నింకఁ దెలుపుము కృష్ణా
వల నెఱిఁగి మెలఁగ వలయును, నలినాసనజనక భక్తనతపదయుగళా. 108

వ. అని యుద్ధవుం డడిగినం బ్రబుద్ధమసస్కుం డయినపుండరీకాక్షుండు నీప్రశ్నంబులు దుర్లభంబు లయినను వినుము నియమశమనమాదులు దపంబును సుఖదుఃఖంబులు స్వర్గనరకంబులు ననం బరఁగినవి యెవ్వి దరిద్రుండెట్టివాఁ డీశ్వరుండెవ్వం డని నీవు నన్నడిగినయర్థంబు లెల్ల వేఱువేఱ వివరించెద మౌనవ్రతబ్రహ్మచర్యతీర్థాజపతపంబులును నతిథిసత్కారంబును బరహితంబును జౌర్యాదిరహితత్వంబును ననునివి మొదలైనవి నియమంబు లనం దగు నింద్రియనిగ్రహంబును శత్రుమిత్రసమత్వంబును శమం బనం బరఁగు మూఢజనులకు జ్ఞానోపదేశంబును గామ్యత్యాగంబును సమదర్శనంబును వైష్ణవసమూహంబులతోడి భక్తియుఁ బ్రాణాయామంబును జిత్తశుద్ధియు ననునివి కలిమి విద్య యనంబడు శమదమాదిగుణరహితుండును మద్భక్తివిరహితుండును నగుట యవిద్య యనం దగుఁ జిత్తశుద్ధిగలిగి నిత్యతృప్తుండౌట దమం బిట్టినియమాదిగుణసహితత్వంబును మద్భక్తియుక్తియు ననునదియె సుఖంబు న న్నెఱుంగ లేక తమోగుణంబునం

బరఁగుటయొ దుఃఖం బనంబడు బంధుగురుజనంబులయొడ భేదబుద్ధి నొంది శరీరంబు నిజగృహంబుగా భావించినవాఁడె దరిద్రుం డింద్రియనిరసనుండును గుణసంగవిరక్తుండు నైనవాఁడె యీశ్వరుండు నాయందుఁ దలంపు నిలిపి కర్మయోగంబునందును భక్తియోగంబునందును వాత్సల్యంబు గలిగి జనకాదులు కైవల్యంబుఁ జెందిరి భక్తియోగంబునంజేసి బలిప్రహ్లాదముచుకుందాదులు పరమపదప్రాప్తులై రది గావున నిది యొతొంగి నిరంతరభక్తియోగం బధికంబుగా నీమనంబున నిలుపుము మృణ్మయంబై నఘటంబున జలంబులు జాలుగొనుతెఱంగున దినదినంబునకు నాయువు క్షీయంబై మృత్యువు సన్నిహితంబై వచ్చుఁగావుననిది యెఱింగి నిరంతరంబును నన్నేమఱక తలంచుచుండునతండు నాకుం బ్రియుండు.

క. గర్భమునఁ బరిజ్ఞానము, నిర్భర మై యుండు జీవునికిఁ దుది నతఁ డా
విర్భూతుఁ డైనఁ జెడు నం,తర్భావం బైనబోధ మంతయు ననఘా. 110

వ. అట్లు గావున జనుండు బాల్యకైశోరకౌమారవయోవిశేషంబులవెనుకనైననుం బెద్ద యైనవెనుకనైనను న న్నెఱింగెనేనిఁ గృతకృత్యుం డగు సంపద్గర్వాంధుండై న నంధకారకూపంబునం బడువానిం దరిద్రునింగాఁ జేసిన జ్ఞానియై యస్మత్పాదారవిందవందనాభిలాషియై ముక్తుం డగు నట్లు గావున దేహాభిమానంబు వర్జించి యైహికాముష్మికసుఖంబులఁ గోరక మనంబు గుదియించి యే ప్రొద్దు నన్నుఁ దలంచువాఁడు వైకుంఠపదప్రాప్తుం డగు నేను నతని విడువంజాలక వెనువెంట నరుగుదు నారదాదిమునులు భక్తిభావంబునంజేసి నారూపంబై రని యుద్ధవునకుం జెప్పిన నతండు మఱియు ని ట్లనియె. 112

క. అయ్యా దేవ జనార్దన, నెయ్యంబున సృష్టికర్త నేర్పరి యై తా
నొయ్యన నడపును నెవ్వఁడు, సయ్యన నెఱిఁగింపవయ్య సర్వజ్ఞనిధీ. 111

వ. అనుటయు హరి యుద్ధవునకుం జెప్పె నట్లు మత్ప్రేరితంబు లై మహదాదిగుణంబులు గూడి యండం బై యుద్భవించె నాయండంబువలన నే నుద్భవించితి నంత నానాభివివరంబున బ్రహ్మ యుదయించె సాగరారణ్యనదీనదసంఘంబులు మొదలుగాఁ గలజగన్నిర్మాణంబు లతనివలనం గల్పించితి నంత శతానందునకు శతాబ్దంబులు పరిపూర్ణం బైన ధాత్రి గంధంబునం దడంగు నాగంధం బుదకంబునం గలయు నాయుదకంబు రసంబున లీనం బగు నారసంబు తేజోరూపం బగు నాతేజంబు రూపంబున సంక్రమించు నారూపంబు వాయువందుం గలయు వాయువు స్పర్శగుణసంగ్రాహ్యం బైన నాస్పర్శగుణం బాకాశంబున లయం బగు నాయాకాశంబు శబ్దతన్మాత్రచే గ్రసియింపఁబడిన నింద్రియంబులు మనోవైకారికగుణంబులం గూడి యీశ్వరునిం బొంది యీశ్వరరూపంబు దాల్చునేను రజస్సత్త్వతమోగుణసమేతుండ నై త్రిమూర్తులు వహించి జగదుత్పత్తిస్థితిలయకారణుండ నై వర్తిల్లుదుఁ గావున నీరహస్యంబు నీకు నుప

దేశించినఁ బరమపావనుండవుఁ బరమభ క్తియుక్తుండవుఁ గమ్మని చెప్పె నంత.

ఆ. రూపు లేనినీకు రూఢిగా యోగులు, రూపు నిల్పి నిన్ను రుచిరభ క్తిఁ
గొల్చి యుండ్రు వారికోర్కుల నిచ్చెద, వేమిలాగు నాకు నెఱుఁగఁ బలుకు.

వ. అని యుద్ధవుం డడిగిన నారాయణుం డి ట్లనియె నేను సర్వవర్ణంబు
లకు సమంబైనపూజాప్రకారం బెఱిఁగించెద నాచారంబునఁ జేసి యొకటిఁ
బాషాణమృణ్మయదారువులం గల్పించి నామరూపంబుగా నిల్పికొని కొందఱు
పూజింతురు కాంస్యత్రపురజతకాంచనప్రతిమావిశేషంబు లుత్తమంబు లిట్లు
నాప్రతిమారూపంబులందు మద్భావం బుంచి కొల్చినవారికి నేఁ బ్రసన్నుండ
నగుదు నీలోకంబున మనుష్యులకు ధ్యానంబు నిలువ నేరదు గావునం బ్రతి
మావిశేషంబు లనేకంబులు గలవు వానియందు సౌందర్యసారంబులు మనో
హరంబులు నైనరూపంబుల మనఁగిప్రసన్నుండ నై నే నుండుదుఁ గావున దుర్గా
ర్ణవశాయిఁ గా భావించి ధౌతాంబరాభరణమాల్యానులేపనంబులను దివ్యాన్న
పానంబులను షోడశోక్తప్రకారంబుల రాజోపచారంబుల బాహ్యపూజా
విధానంబుల నాచరించి మనస్సంకల్పితంబు లైనపదార్థంబులు సమర్పించి
నిత్యంబును నాభ్యంతరపూజావిధానంబులం బరితుష్టునిఁ జేసి దివ్యాంబరా
భరణమాల్యశోభితుండును శంఖచక్రకిరీటాద్యలంకారభూషితుండును దివ్య
మంగళవిగ్రహుండును గాఁ దలంచి ధ్యానపరవశుం డైనయతండు నాయందు
గలయు నుద్ధవా నీ వీ ప్రకారంబు గరిష్ఠనిష్ఠాతిశయంబున యోగనిష్ఠుండ వై
బదరికాశ్రమంబు సేరి మత్కథితం బైనసాంఖ్యయోగం బంతరంగంబున నిల్పు
కొని కలియుగావసానపర్యంతంబు వర్తింపు మని యప్పరమేశ్వరుం డానతిచ్చిన
నుద్ధవుండు నానందభరితాంతరంగుం డై తత్పాదారవిందంబులు హృదయం
బునం జేర్చుకొని పావనం బైనబదరికాశ్రమంబునకు నరిగె ననిశుకుండు పరీ
క్షిన్నరేంద్రునకుం జెప్పుటయు. 115

క. చెప్పిన విని రాజేంద్రుఁడు, సొప్పడ శ్రీకృష్ణుకథలు చోద్యము గాఁగం
జెప్పినఁ దనియదు చిత్తం, బొప్పఁగ మునిచంద్ర నాకు యోగులు మెచ్చన్.

తే. అంతటను గృష్ణుఁ డేమయ్యె నరసిచూడ, యదువు లెట్టులు వర్తించి రేర్పడంగ
ద్వారకాపట్టణం బెవ్విధమున నుండె, మునివరశ్రేష్ఠ యానతీ ముదముతోడ.

శ్రీకృష్ణబలరాములు వైకుంఠమున కరుగుట

వ. అనిన రాజుకు శుకుం డి ట్లనియె నట్లు వాసుదేవుం డన్యాయప్రవర్తకు లగు
దుష్టుల సంహరించి న్యాయప్రవర్తకు లగుశిష్టులఁ బరిపాలనంబు సేసి బలరామ
సమేతంబుగా ద్వారకానగరంబు వెడలినం గని యాదవులు దమలోఁ దాము
మదిరాపానమత్తు లై మత్సరంబున నుత్సాహకలహంబునకుఁ గమకించి కరి
తురగరథపదాతిబలంబులతో ననర్గళంబుగా యుద్ధసన్నద్ధు లై యుద్ధంబునకుం

జొచ్చి మునిశాపకారణంబున నుత్తుంగంబు లయినతురంగసమూహంబుల బడలుపడంగఁ బొడుచుచు వ్రేయుచుం దాఁకునప్పుడు వజ్రాయుధసమానంబు లైనయాయుధంబుల నొండొరులం దాఁకి భండనంబునం బడి ఖండంబులై యొఱలుకబంధంబులును వికలంబు లైనశరీరంబులును విభ్రష్టంబు లైనరథంబులును వికటంబు లైనశకటంబులును వ్రాలెడునశ్వంబులును మ్రొగ్గెడిగజంబులు నై యయ్యాయోధనంబున నందఱుం బొలియుటకు నగి నగధరుండును రాముండునుం జని చని యంత నీలాంబరుం డొక్కత్రోవం బోయి యోగమార్గంబున ననంతునిం గలసె నప్పరమేశ్వరుండు మఱియొకమార్గంబునం జని యొక్కనికుంజపుంజంబుచాటున విశ్రమించుటంజేసి చరణంబు వేఱొకచరణంబు మీఁద సంఘటించి చంచలంబుగా వినోదంబు సలుపుసమయంబున నొక్కలుబ్ధకుండు మృగయార్థంబుగా వచ్చి దిక్కులు నిక్కి నిరీక్షించు చుండ వృక్షంబు చాటున నప్పరమపురుషుని చరణకమలంబు హరికర్ణంబు గాఁబోలు నని దానిం గని శరంబు శరాసనంబునందు సంధానంబుసేసి యేసిన నతం డాహారవం బునం గదలు చుండ నప్పరమేశ్వరుని సన్నిధానంబునకు వచ్చి జగన్నాథుంగాఁ దెలిసి భయంబున మహాపరాధుండను బాపచిత్తుండను గుటిలప్రచారుండ నని యనేకవిధదీనాలాపంబులం బలుకుచు బాష్పజలధారాసిక్తవదనుం డైన సరోజ నేత్రుండు వానిం గరుణించి యిట్లనియె నీ వేల జాలింబడెదు పూర్వజన్మ కర్మంబు లెంతవారి కైన ననుభావ్యంబు లగుం గాని యూరకపోవ నేరవు నీవు నిమిత్తమాత్రుండ వింతియ కాని యని వానికిం దెలిపిన వాఁడును మహాపరాధు లైనవా రూరక పోవరు దేవగురువైష్ణవద్రోహులకు నిలువ నెట్లగు నని పవి త్రాంతఃకరణుండై ప్రాయోపవేశంబునం బ్రాణంబులు వర్జించి వైకుంఠపదప్రా ప్తుం డయ్యె నప్పుడు. 118

క. దారుకుఁడు గనియె నంతటఁ, జారునిరూఢావధాను సర్వజ్ఞు హరిన్
మేరునగధీరు దనుజవి, దారుని నేకాంతపరునిఁ దద్దయు నెమ్మిన్. 119

వ. కని యత్యంతభయభక్తితాత్పర్యంబుల ముకుళితకరకమలుండై యిట్లనియె. 120

తే. నిన్నుఁ జూడనికన్నులు నిష్ఫలములు, నిన్ను నొడువనిజిహ్వా దా నీరసంబు
నిన్నుఁ గాననిదినములు నింద్యములగుఁ, గన్నులను జూచి మమ్మును గారవింపు.

వ. అనుచు నాదారుకుండు నిర్వేదనపరుం డై యిట్లని విన్నవించె యాదవసము ద్రం బడంగె బంధుగురుమిత్రజనంబు లక్కడక్కడం బోయిరి ద్వారకకుం బో యి సుహృజ్జనంబులతోడ నే మందు నని పలుకునవసరంబున దివ్యాయుధంబు లును దివ్యరథరథ్యంబులు నంతర్ధానంబు నొందె నారాయణుండు వానితో నక్రూరవిదురులకు నీవృత్తాంతం బంతయుఁ జెప్పుము సవ్యసాచిం గని స్త్రీబాల గురువృద్ధజనంబులఁ గరిపురంబునకుం గొని చను మనుము పొ మ్మని న వాఁ

డును మరలి చని కృష్ణునివాక్యంబులు సవిస్తరంబుగాఁ జెప్పె నట్లు సేయునా
లోన ద్వారకానగరంబు పరిపూర్ణజలం బై మునింగె నంత నెవ్వరికిం జన రాక
యుండె నప్పరమేశ్వరుండును శతకోటిసూర్యదివ్యతేజోవిభాసితుం డై వెడలి
నారదాదిమునిగణంబులును బ్రహ్మరుద్రాదిదేవతలుమ జయజయశబ్దంబులతో
డం గదలి రా నిజపదంబున కరిగె నన్నారాయణవిగ్రహంబు జలధిప్రాంతం
బున. జగన్నాథస్వరూపం బై యుండె నని శుకుండు పరీక్షిన్నరేంద్రునకుం
జెప్పె నని చెప్పి, 122

క. ఈకథ విన్నను వ్రాసినఁ, బ్రాకటముగ లక్ష్మి యశము భాగ్యము గలుగుం
జేకొని యాయువు ఘనుఁడై, లోకములో నుండు నరుఁడు లోకులు వొగడన్.

చ. నగుమొగమున సుమధ్యమును నల్లని మేనును లచ్చి కాటప
ట్టగునురమున మహాభుజము లంచితకుండలకర్ణముల్ మదే
భగతియు నీలవేణియుఁ గృపారసదృష్టియుఁ గల్గువెన్నుఁ డి
మ్ముగఁ బొడసూపుఁగాతఁ గనుమూసినయప్పుడు విచ్చినప్పుడున్. 124

క. రాజీవసదృశనయనవి, రాజితసుగుణా విదేహరాజవినుత వి
భ్రాజితకీర్తిసుధావృత, రాజీవభవాండభాండ రఘుకులతిలకా. 125

మాలిని. ధరణిదుహితృరంతా ధర్మమార్గానుగంతా
నిరుపమనయవంతా నిర్జరారాతిహంతా
గురుబుధసుఖకర్తా కోసలక్ష్మోణిభర్తా
సురభయపరిహర్తా సూరిచేతోవిహర్తా. 126

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్రకేసనమంత్రిపుత్రసహాజపాం
డిత్యపోతనామాత్యప్రియశిష్యవెలిగందలనారయనామధేయప్రణీతం బైన శ్రీ
మహాభాగవతం బనుమహాపురాణంబునందుఁ గృష్ణుండు భూభారంబు వాపి
యాదవుల కన్యోన్యవైరానుబంధంబు గల్పించి వారల హతంబు గావించుట
యు విదేహర్షభసంవాదంబును నారాయణమునిచారిత్రంబును నాలుగు
యుగంబుల హరి నాలుగువర్ణంబు లై వర్తించుటయు బ్రహ్మాదిదేవతలు ద్వా
రకానగరంబునకుం జని కృష్ణుం బ్రార్థించి నిజపదంబునకు రమ్మనుటయు నవ
ధూతయదుసంవాదంబును సుద్ధవునకుఁ గృష్ణుం డనేకవిధంబు లైనయుపా
ఖ్యానంబు లెఱింగించుటయు నారాయణప్రకారం బంతయు దారుకుం డెఱింగి
వచ్చి ద్వారకానివాసులకుం జెప్పుటయుఁ గృష్ణుండు దనదివ్యతేజంబుతోఁ
బరమాత్మం గూడుటయు ననుకథలు గలయేకాదశస్కంధము. 127

523

శ్రీరస్తు

శ్రీకృష్ణాయనమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

ద్వాదశస్కంధము

మరుదశనపతిశయన

కామితమునిరాజయోగికల్పద్రుమ యు

ద్దామ ఘనజనకరవనృప

జామాతృవరేశ రామచంద్రమహీశా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమే తుం డైనసూతుం డిట్లనియె నట్లు పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుండు వాసుదేవనిర్వాణపర్యంతంబుఁ దజ్జన్మకర్మంబులు సెప్పిన విని సంతసం బంది యన్నరపాలపుంగవుండు మహత్తా నారాయణకథాప్రపంచంబును దద్గుణం బులును నాచారవిధియును జీవాత్మభేదంబును హరిపూజావిధానంబును జ్ఞాన యోగప్రకారంబు ననునివి మొదలైనవి యెఱింగించి విజ్ఞానవంతుంగాఁ జేసి మన్నించితి వింక భావికార్యంబు లన్నియు నెఱింగింపు మనిన శుకుండు రాజున కిట్లనియె. 2

శుకయోగి పరీక్షిత్తునకు భావికాలగతులఁ జెప్పుట

క. నరవర యీప్రశ్నమునకు, సరి సెప్పఁగ రాదు నేను సామర్థ్యముచేఁ
బరికించి నీకుఁ జెప్పెదఁ, గర మొప్పఁగ భావికాలగతులఁ వరుసన్. 3

వ. అందు రాజులప్రకారం బెఱింగించెద బృహద్రథునకుం బురంజయుండు వుట్టు వానికి శునకుం డనెడివాఁడు మంత్రియై పురంజయునిం జంపి తా రాజ్యం బేలు చుండు నంతఁ గొంతకాలంబున కతనికిం గుమారుం డుదయించిన వానికిఁ బ్రద్యోతననామం బిడి పట్టంబు గట్టు నాభూభుజునకు విశాఖరూపుం డుదయింపంగలం డాతనికి నందివర్ధనుండు జన్మించు నీయేవురు నూటముప్పది యెనిమిదిసంవత్సరములు వసుంధరాపరిపాలనంబునం బెంపు వడయుదురు తద నంతరంబ శిశునాగుం డనుపార్థివుం డుదయించు నామూర్ధాభిషిక్తునకుఁ గాక వర్ణుండు జనియించు నారాజన్యునకు క్షేమవర్ముఁ డుదయింపఁగలం డాపృథ్వీ

పతికి క్షేత్రజ్ఞుం డతనికి విధిసారుండును విధిసారున కజాతశత్రుండు నాభూపా
లునకు దర్భకుండును దర్భకునికి నజయుండు నతనికి నందివర్ధనుండు నతనికి
మహానందియు ననంగలశైశునాగులు పదుండ్రు నరపాలకు లుద్భనించి షష్టో
త్తరత్రిశతహాయనంబులు గలికాలంబున ధరాతలం బేలెద రంతట మహానం
దికి శూద్రస్త్రీగర్భంబున నతిబలశాలి యయినమహాపద్మపతి యనునందనుం
డుదయించు నతనితో క్షత్రియవంశం బడంగి పోఁగల దాసయుయంబున నరప
తులు శూద్రప్రాయు లై ధర్మవిహితు లై తిరుగు చుండ మహాపద్మునకు సుమా
ల్యుం డాదిగాఁ గలయెనమండ్రుకుమారు లుదయించెదరు వారు నూరుసంవత్స
రంబులు క్షోణితలం బేలెద రంతటఁ గార్తకుండు మొదలుగా రాజనవకంబు
నందాఖ్యలం జనియించు నానవనందుల నొకభూసురోత్తముం డున్మూలనంబు
సేయు నప్పుడు వారు లేమిని మౌర్య్యులు గొంతకాలం బీజగతీతలంబు నేలుదు
రత్తతి నాభూదేవుండు చంద్రగుప్తుం డనువానిం దనరాజ్యంబందు నభిషి
క్తుంగాఁ జేయంగలం డంత నాచంద్రగుప్తునకు వారిసారుండను వానికి నశోక
వర్ధనుండు నతనికి సుయశస్సును వానికి సంయుతుఁ డమ్మహానీయునకు శాలిశూ
కుం డతనికి సోమశర్మండు వానికి శతధన్వుండు నవ్వీరునకు బృహద్రథుండు ను
దయించెదరు మౌర్య్యులతోఁ జేరినయీపదుగురును సప్తత్రింశదుత్తరశతాబ్దం
బులు నిష్కంటకంబుగా భూపరిపాలనంబు సేసెద రాసమయంబున బృహద్ర
థునిసేనాపతి యగు శుంగుం డతని వధించి రాజ్యంబు గైకొను నతనికి నగ్ని
మిత్రుం డనునరపతి బుట్టఁ గలవాఁ డాతనికి సుజ్యేష్ఠుండు సుజ్యేష్ఠునకు వసు
మిత్రుండు నతనికి భద్రకుండును భద్రకునకుఁ బులిందుండును నాశూరునకు
ఘోషుండును వానికి వజ్రమిత్రుండును నతనికి భాగవతుండును వానికి నేన
భూతియు నుద్భవించెద రీశుంగులు పదుండ్రును ద్వాదశోత్తరశతహాయనంబు
లుర్వీపతు లయ్యెద రంతమీఁదట శుంగకులసంజాతుం డైనదేవభూతిని గణ్వా
మాత్యుం డగువసుదేవుండనువాఁడు వధియించి రాజ్యం బేలు వానికి భూ
మిత్రుండు నమ్మహానుభావునకు నారాయణుండును గలిగెదరు కణ్వవంశజు లైన
వీరలు మున్నూటనలువదేనబ్దంబులు మేదినీతలం బేలుదురు మతియును. 4

క. చతురత నీతీతి నేలియు, మతిమోహము విడువలేక మానవనాథుల్
సతతముఁ దమ కీకాలం, బతిచంచల మగుట నెఱుఁగరయ్యె మహాత్మా. 5

క. నరపతులమహిమ నంతయు, నురగాధిపుఁ డైన నొడువ నోపఁడు ధాత్రిం
జిరకాల మేలి యిందే, పరువడి నడఁగుదురు వారు భ్రాంతులు నగుచున్. 6

క. గజతురగాదిశ్రీలను, నిజ మని నమ్మంగ రాదు నిత్యమును మారిన్.
గజిబిజి లేక తలంచిన, సుజనులకును నతనియందుఁ జొరఁగా వచ్చున్. 7

వ. మతియుఁ గణ్వవంశజుం డగుసుశర్మం డనురా జుదయించిన వాని హింసించి

తద్భృత్యుం డంధ్రజాతీయుం డయినవృషలుం డధర్మమార్గవర్తి యై వసుమతీ
చక్రం బవక్రుం డై యేలు నంత వానియనుజుండు కృష్ణుం డనువాఁడు రా
జై నిలుచు నాముహామూర్తికి శాంతకర్ణుండును వానికిఁ బౌర్ణమాసుండును
వానికి లంబోదరుండును వానికిఁ జిబిలకుండు నతనికి మేఘస్వాతియు వానికి
దండమానుండును వానికి హాలేయుం డగునరిష్టకర్మయు నతనికిఁ దిలకుండు
నతనికిఁ బురీషభీరుండును వానికి సునందనుండును నారాజశేఖరునకు వృకుం
డును వృకునకు జటాపుండును జటాపునకు శివస్వాతియు వానికి నరిందముండు
నాభూమీశునకు గోమతియును వానికిఁ బురీమంతుండు నతనికి దేవశీర్షుండును
వానికి శివస్కందుండును నతనికి యజ్ఞశీలుండు నాభవ్యునకు శ్రుతస్కంధుండు
వానికి యజ్ఞశత్రుండు వానికి విజయుం డవ్విజయునికిఁ జంద్రబీజుం డతనికిసులో
మధియు నిట్లు పెక్కుం ద్రుదయించి ననూనాటయేఁబదియాఱుహాయనంబులు
ధాత్రిం బాలించెద రంత నాభీరు లేడ్వురు గర్దభులు పదుండ్రుఁ గంకవంశజులు
పదాఱుగురు మేకీనీభరంబు దాల్చి యుండెద రటమీఁద యవను లెనమండ్రు
బర్బరులు పదునాల్గురు దేశాధీశులై యేలెదరు మఱియుం బదుమువ్వురుగురుం
డులును బదునొకండ్రు మౌనులును వేయుందొమ్మనూనాటతొమ్మిదిహాయనంబులు
గర్వాంధులయియేలెద రటమీఁద నామౌనవంశజు లగుపదునొకండ్రుత్రిశతయు
తం బైనసత్సరంబులు మత్సరంబున నేలెద రాసమయంబునఁ గైలికిలులను యవ
నులు భూపతులగుదురంతభూతనందుండు నవభంగిరుండు శిశునందుండుఁ దదాభ్ర
త యగుయశోనందుండుఁ బ్రవీరకుండు వీరలు వీరు లై షడుత్తరశతహాయనంబు
లేలెద రంత నారాజులకుఁ బదుమునువ్వురుకుమారు లుదయించి యందు నార్గురు
బాహ్లికదేశాధిపతు లయ్యెదరు కడమ యేడ్వురును గోసలాధిపతు లయ్యెద
రంత వైదూర్యపతులు నిషధాధిపతు లై యుండెదరు పురంజయుండు మగధ
దేశాధిపతియై పుట్టి పులిందయదుమద్రదేశవాసు లగుహీనజాతిజనులు బ్రహ్మ
జ్ఞానహీనులై హరిభక్తివిరహితులై యుండ వారికి ధర్మోపదేశంబు సేసి నారా
యణభక్తి నిత్యంబు నుండునట్లుగాఁ జేసి బలపరాక్రమవంతు లైనక్షత్రియవం
శంబు లడంచి పద్మావతీనగరపరిపాలకుండై యాగంగాప్రయాగపర్యంతం బగు
భూమి నేలఁగలండు శూద్రప్రాయు లగురాజులును ద్రాత్యులును బాషండులు
నగువిప్రులును గలిగి సౌరాష్ట్రావంత్యాభీరార్బుదమాళవదేశాధిపతు లయ్యె
దరు సింధుతీరంబులఁ జంద్రభాగాప్రాంతంబులఁ గాశ్మీరమండలంబునను మేధా
హీను లై మ్లేచ్ఛాకారు లగురాజులు భూభాగం బేలుచు ధర్మసత్యదయాహీను
లై క్రోధమాత్సర్యంబుల స్త్రీబాలగోద్విజాతుల వధియింప రోయక పరధనపర
స్త్రీపరు లై రజస్తమోగుణరతు లై యల్పజీవు లై యల్పబలు లై హరిచరణార
విందమకరందరసాస్వాదులు గాక తమలో ననోన్యవైరానుబంధు లై సంగ్రామ

రంగంబుల హాతు లయ్యెద రాసమయంబునం బ్రజలు తచ్ఛీలవేషభాషాదుల
ననుసరించి యుండెదరు కావున. 8

క. దినదినమును ధర్మంబులు, ననయము ధర నడఁగి పోవునాశ్చర్యముగా
విను వర్ణ చతుష్కములో, నెనయఁగ ధనవంతుఁ డైన నేలు ధరిత్రిన్. 9

క. బలవంతుఁ డైనవాఁడే, కులహీనుం డైన దొడ్డగుణవంతుఁ డగుం
గలిమియు బలిమియుఁ గలిగిన, నిలలోపల రా జతండె యేమన వచ్చున్. 10

వ. అట్లుగాన జనంబులు లోభులై జారత్వచోరతాద్యదులచేత ద్రవ్యహీను లై వన్య
శాకమూలఫలంబుల భుజించుచు వనగిరిదుర్గంబులం గృశీభూతు లై దుర్భిక్ష
శీతవాతాతపక్షుత్తృతాపంబులచేత భయంపడి ధనహీను లై యల్పాయు
ష్కులు నల్పతరశరీరులు నైయుండ రాజులు చోరులై సంచరించుచు నధర్మ
ప్రవర్తను లై వర్ణాశ్రమధర్మంబులు విడనాడి శూద్రప్రాయులై యుండెద రంత
నోషధు లల్పఫలదంబులు మేఘుంబులు జలశూన్యంబులు సస్యంబులు నిస్సా
రంబులు నగు నిట్లు ధర్మమార్గంబు దక్కి యున్నయెడ ముకుందుండు దుష్ట
నిగ్రహశిష్టపరిపాలనంబులకొఱకు శంబల గ్రామంబున విష్ణుయశుండనువిప్రునకుఁ
గల్క్యవతారం డై దేవతాబృందంబులు నిరీక్షింప దేవదత్తహూఁటకారూఢుం
డై దుష్టమ్లేచ్ఛజనంబులం దనమండలాగ్రంబున ఖండీభూతులం జేయు నప్పుడు
ధాత్రీమండలంబు విగతక్రూరజనమండలంబై తేజరిల్లు నంత నరులు విష్ణుధ్యాన
వందనపూజాదివిధానాసక్తు లై నారాయణపరాయణు లయి వర్తిల్లెద రిట్లు
కల్క్యవతారంబున నిఖిలజనులు ధన్యు లయ్యెద రంతటఁ గృతయుగధర్మం
బయి నడచు చుండు జంద్రభాస్కరశుక్రగురువు లేకరాశిగతు లయినం గృత
యుగం బయి తోఁచు రాజేంద్రా గతవర్తమానభావికాలంబులు భవజ్జన్మంబు
మొదలు నందాభిషేకపర్యంతంబుఁ బంచదశాధికశతోత్తరసహస్రహాయనంబు
లయి యుండు నంతట నారాయణుం డఖిలదుష్టరాజధ్వంసంబు గావించి ధర్మంబు
నిలిపి వైకుంఠనిలయుం డగు నని చెప్పిన. 11

క. మునినాథ యేవిధంబున, ఘనతరముగఁ జంద్రసూర్యగ్రహములజాడల్
సనుఁ గాలవర్తనక్రమ, మొనరఁగ నెఱిఁగింపవయ్య ముదము దలిర్పన్. 12

వ. అనిన నట్లకాక యని చెప్పందొడంగె వినుము సప్తర్షిమండలాంతర్గతంబులయిన
పూర్వాఋక్షద్వయసమమధ్యంబునందు నిశాసమయంబున నొక్కనక్షత్రంబు
గానిపించినకాలంబు మనుష్యమానంబున శతవత్సరపరిమితం బయ్యెనే నాస
మయంబున జనార్దనుండు నిజపదంబునం బొదలె నావేళనె ధాత్రీమండలంబు
గలిసమాక్రాంతం బయ్యెఁ గృష్ణుం డెంతకాలంబు భూమియందుఁ బ్రవ
ర్తించె నంతకాలంబును గలి సమాక్రాంతంబు గాదు మఘానక్షత్రంబందు
సప్తర్షులు నేఘస్రంబునఁ జరియింతు రాఘస్రంబునఁ గలి ప్రవేశించి వేయు

నిన్నూఅవర్షంబు లయి యుండు నాఋషిసంఘంబు పూర్వాషాఢ కరిగినం
గలి ప్రవృద్ధంబు నొందు నేదివసంబున హరి పరమపదప్రాప్తుం డయ్యె
నాదివసంబునంద కలి ప్రవేశించి దివ్యాబ్దసహస్రంబులు సనినయనంతరంబ
నాలవపాదంబునఁ గృతయుగధర్మంబు ప్రాప్తం బగు. 13

చ. నరవర తొంటిభూపతుల నామగుణంబులు వృత్తచిహ్నముల్
సిరియును రూపసంపదలుఁ జెన్నగురాజ్యము లాత్మ విత్తముల్
వరుస నడంగెఁ గాని యట వారలకీర్తులు నిర్మలంబు లై
యురవడి భూమిలో నిలిచి యున్నవి నేఁడును రాజశేఖరా. 14

వ. శంతనునియనుజుం డగుదేవాపియు నిక్ష్వాకువంశజుం డగుమరుత్తును యోగయు
క్తు లై కలాపగ్రామనిలయు లై కలియుగాంతంబున వాసుదేవప్రేరితు లై ప్రజ
ల నాశ్రమాచారంబులు దప్పకుండ నడపుచు నారాయణస్మరణంబు నిత్యం
బొనర్చి కైవల్యపదప్రాప్తు లగుదు రిక్కరణి నాలుగుయుగంబుల రాజులును
నే నెఱిఁగించినపూర్వరాజన్యులును వీ రందఱును సమస్తవస్తుసందోహంబుల
యందు మమత నొంది యుత్సాహవంతు లై యుండి పిదప నీభూతలంబువదలి
నిధనంబు నొందిరి కావునఁ గాలంబుజాడ యెవ్వరికిం గానరాదు మర్త్యులు
హరిధ్యానపరవశు లై దయాసత్యశౌచశమదమాదిప్రశస్తగుణంబులం బ్రసిద్ధు
లై నడచి రట్లు గావున. 15

క. ధర్మము సత్యముఁ గీర్తియు, నిర్మలదయ విష్ణుభక్తి నిరుపమఘనస
త్కర్మ మహింసావ్రతమును, నర్మిలి గలవారె పుణ్యు లవనీనాథా. 16

తే. ఈజగం బేలుతొల్లిటిరాజవరులు, గాలవశమున నాయువుల్ గోలుపోయి
నామమాత్రావశిష్టు లైనారు గాన, చెప్ప వలవదు మమత నెచ్చట నృపాల.

వ. గర్వాంధు లయిననరపతులం జూచి భూదేవి హాస్యంబు సేయు శత్రుక్షయంబు
సేసి యెవ్వరికి నీక తాము యేలు చుండెద మనియెడిమోహంబునం బిత్పుత్ర
భ్రాతలకుఁ భ్రాంతి గల్పించి యన్యోన్యవైరానుబంధంబులం గలహంబు సేసి
రణరంగంబులఁ దృణప్రాయంబులుగా దేహాదులు వర్జించి నిర్జరలోకప్రాప్తు లైన
పృథు యయాతి గాధి నహుష భరతార్జునమాంధాతృసగరరామఖట్వాంగధుం
ధుమారరఘుతృణబిందుపురూరవశ్శంతనుగయభగీరథకువలయాశ్వకుత్స ని
షధహిరణ్యకశిపువృత్రరావణనముచిశంబరభౌమహిరణ్యాక్షతారకాదు లైనరాజు
లును దైత్యులును ధరణికి క్షమత్వంబుఁ జేసికదా కాలవశంబున నాశంబునొంది
రది యంతయు మిథ్య గాన సర్వంబునుం బరిత్యజించి జనార్దన వైకుంఠ వాసు
దేవ నృసింహ యని నిరంతరహరికథామృతపానంబు సేసి జరారోగవికృతులం
బాసి హరిపదంబు నొందు మని చెప్పి. 18

తే. ఉత్తమశ్లోకుఁ డన నెవ్వఁ డున్నవాఁడు, సన్నుతుం డగు నెవ్వఁడు సకలదిశల

నట్టిపరమేశ్వరునిఁ జిత్తమందు నిలిపి, తద్గుణంబులు వర్ణింపు ధరణినాథ. 19

యుగధర్మప్రాకృతాదిప్రళయచతుష్టయవివేచనము

వ. అనిన శుకయోగీంద్రునకు రాజేంద్రుం డిట్లనియెఁ గలియుగం బతిపాపసమ్మిళితం బుగాన దురితంబు లేలాగున నరులు రాకుండఁ జేయుదురు కాలం బేక్రమంబున నడచుఁ గాలస్వరూపకుం డైనహరిప్రభావం బేలాగునం గానఁబడు నీజగజ్జాలం బెవ్విధంబున నిలుచు నని యడిగిన రాజేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియెఁ గృతత్రేతాద్వాపరకలియుగంబు లనుయుగచతుష్టయంబును క్రమంబుగాఁ బ్రవర్తించు ధర్మంబునకు సత్యదయాతపోదానంబులు నాలుగుపాదంబు లై నడచు శాంతిదాంత్యాత్మజ్ఞానవర్ణాశ్రమాచారంబులు మొదలగునవి గలిగి ధర్మంబు మొదటియుగంబున నాలుగుపాదంబులం బరిపూర్ణం బై ప్రవర్తిల్లు శాంతి దాంతికర్మాచరణాదిరూపం బగుధర్మంబు మూఁడు పాదంబుల రెండవయుగం బునం బ్రవర్తిల్లు విప్రార్చనాహింసావ్రతజపానుష్ఠానాదిలక్షణంబులుగలిగి ధర్మం బు రెండుపాదంబుల మూఁడవయుగంబునం దేజరిల్లు మఱియు జనులు గలియు గంబున ధర్మరహితులు నన్యాయకారులు క్రోధమాత్సర్యలోభమోహాదిదుర్గుణ విశిష్టులు వర్ణాశ్రమాచారరహితులు దురాచారులు దురన్నభక్షకులు శూద్ర సేవారతులు నిర్దయులు నిష్కారణవైరులు దయాసత్యశౌచాదివిహీనులు ననృత వాదులు మాయోపాయులు ధనవిహీనులు దోషైకదృక్కులు నైపాపచరితు లగురాజుల సేవించి జననీజనకసుతసోదరబంధుదాయాదసుహృజ్జనులం బరిత్య జించి సురతాపేక్షు లై కులంబులం జెఱిచు చుండెదరు మఱియు క్షామడామ రంబులం బ్రజాక్షయం బగు బ్రాహ్మణులు దుష్ప్రతిగ్రహవిహారు లై యజ్ఞాది కర్మంబులు పరార్థపరులై చేయుచు హీనులై నశించెద రట్లుగాన యీకలియుగం బున నొక్కముహూర్తమాత్రంబయిన నారాయణస్మరణపరాయణు లై మనంబున శ్రీనృసింహావాసుదేవసంకర్షణాదినామంబుల నచంచలభక్తిం దలంచువారలకుఁ గ్రతుశతఫలంబు గలుగునట్లు గావున రాజశేఖరా నీమది ననవరతంబు హరిం దలంపుము కలి యనేకదురితాలయంబు గాన యొక్కనిమిషమాత్రంబు ధ్యా నంబు సేసినం బరమపావనత్వంబు నొంది కృతార్థుండ వగుదు వని పలికి మఱి యును. 20

క. మూఁడవయుగమున నెంతయు, వేడుక హరికీర్తనంబు వెలయఁగ ధృతిచేఁ
బాడుచుఁ గృష్ణా యనుచుం, గ్రీడింతురు కలిని దలఁచి కృతమతు లగుచున్.

వ. అనినఁ గల్పప్రళయప్రకారం బెట్లనిన నతం డిట్లనియెఁ జతుర్యుగసహస్రంబులు సనిన నది బ్రహ్మకు నొక్కపగ లగు నాక్రమంబున రాత్రియు వర్ధిల్లు నంత బ్రహ్మకు నొక్కదినం బగుటవలన నది నైమిత్తికప్రళయం బనంబడు నందు విధాత సమస్తలోకంబులం దనయాత్మయందు నిలిపి శయనింపం బ్రకృతివినష్టం

బయిన నది ప్రాకృతప్రళయం బని చెప్పంబడు నాప్రళయప్రకారంబు వినుమిట్లు పవలు నైమిత్తికప్రళయంబును రాత్రి ప్రాకృతప్రళయంబు నగుట గలిగిన నది యజునకు దినప్రమాణం బిట్టిదినప్రమాణంబున మున్నూటయఱువదిదినంబు లయిన నలువకు నొక్కసంవత్సరంబు పరిపూర్ణం బగుఁ దద్వత్సరంబులు శత పరిమితంబు లయిన. 22

సీ. అంత లోకేశున కవసానకాలంబు వచ్చిన నూఱేండ్లు వసుధలోన
వర్షంబు లుడిగిన వడిఁ దప్పి మానవుల్ దప్పి నాఁకటఁ జిక్కి నొప్పి నొంది
యన్యోన్యభక్షు లై యాకాలవశమున నాశ మొందెద రంత నలినసఖుఁడు
సాముద్రదైహికక్ష్మాజాతరసములఁ జాతురిఁ గిరణాళిచేతఁ గాల్ప

తే. నంతఁ గాలాగ్నిసంకర్షణాఖ్య మగుచు, నఖిలదిక్కులు గలయంగ నాక్రమించు
నట్టిరౌడనూఱువర్షంబు లాదుకొనఁగ,వీఁకతోడుత వాయువుల్ వీచు నపుడు.

వ. శతహాయనంబులు ధారాధరంబులు మహాఘోషంబుతోడం గరికరోపమానం బు లయిననీరధారల నిఖిలజగంబును శంబరమయంబు చేసిన బ్రహ్మాండం బెల్ల జలమయం బగుటంజేసి భూమి హృతగంధగుణం బయి కబంధంబున లీనం బగు ననీ్నరంబు జీర్ణరసగుణం బై తేజంబున నడంగు నాతేజంబు వాయువందు నష్ట రూపం బయి కలయు నాపవనుండు గతస్పర్శగుణుం డై నభంబున సంక్రమించు నాయాకాశంబు విగతశబ్దంబయి భూతాదింబ్రవేశించుఁ దైజసం బైనమహద్రూ పం బనహంకారంబై వైకారికగుణసమేతం బై యింద్రియంబుల లయించు నహం కారంబును సత్త్వాదిగుణంబులు గ్రసియించు నవి కాలచోదితం బైనప్రకృతి యం దడంగు నాప్రకృతి యనాదియు నిత్యంబు నవ్యయంబు నవాఙ్మానసగో చరంబు నై సత్త్వరజస్తమోగుణరహితం బయి మహదాదిసన్నివేశంబు లేక స్వ ప్నాద్యవస్థారహితం బయి పృథివ్యాదిహీనం బై యప్రతర్క్యం బగు దానిని మూలభూతం బయినపదం బని చెప్పుచుందురు కాలవిపర్యయం బయి పురుషా వ్యక్తులు విలీనం బగు నది ప్రాకృతప్రళయం బనంబడునని చెప్పి మఱియు నొక విశేషంబు వినుము బుద్ధీంద్రియార్థరూపంబులచే జ్ఞానంబు తదాశ్రయం బయి వెలుంగు దృశ్యత్వావ్యతిరేకంబులచే నది యాద్యంతంబులు గలదై యుండుఁ దేజంబునకు దీపచక్షూరూపంబులు వేఱు గానియట్లు బుద్ధీంద్రియార్థంబులు పరార్థమూర్తికి నన్యంబులు గా నేరవు బుద్ధిసంభవంబు ప్రధానంబు జాగ్ర త్స్వప్నసుషుప్త్యవస్థాభేదం బాత్మమయం బై బుద్ధియుక్తం బైనయోగంబు నం బరిణమించుఁ బ్రాణిజాతం బీశ్వరునందు లయోదయంబులు వొందుచుండు సర్వంబు ననోన్యాశ్రయం బై యాద్యంతవంతం బగుట నవస్తువై వర్తించు నొక్కతేజంబు బహిరంధ్రంబులం గానంబడువడువున నొక్కపరమాత్మ పెక్కు విధంబుల భావింపంబడు ఘటకంబు పెక్కురూపంబులం గలదైన నేకం బయిన

తెఱంగునఁ బరమాత్మ నేకంబుగా భావింప వలయు నేత్రంబులకు మేఘావరణంబు దలంగినప్పుడు భాస్కరమండలంబు గనిపించుకరణిబంధ హేతు వైనయహంకారం బాత్మజ్ఞానంబునం దిరస్కృతం బైనయప్పుడె పరమాత్మ నిర్మలం బయి తోఁచు నాపరమాత్మను నిరంతరంబును దలంచుచు యోగులు తదేకాయత్తచిత్తు లై యుందురు కాలవేగంబున సర్వప్రపంచంబునకు నవస్థాంతరంబులు గల్గుచుండుఁ బరమేశ్వరమూర్తి యైనకాలంబున నభంబునం బగలు తారకంబులు గానరాని కరణిం గానంబడక కల్పావస్థలు చరించు నిత్యనైమిత్తిక ప్రాకృతికాత్యంతికంబు లని ప్రళయంబులు చతుర్విధంబు లై పరఁగు నందులం గలుగునారాయణుని లీలావతారంబులఁ గమలభవభవాదు లయిన వచింప నోపరు నే నెఱింగినంత యుం జెప్పితి సంసారసాగరంబు దాఁట హరికథ యనెడునావయ సహాయంబు గాని వేఱొకటి లే దని చెప్పి 24

ఉ. ఏను మృతుండ నౌదు ననియింత భయంబు మనంబులోపలఁ
మానుము సంభవంబు గలమానసకోట్లకుఁ జావు నిత్యమా
గాన హరిం దలంపు మిఁక గల్గదు జన్మము నీకు ధాత్రిపై
మానవనాథ పొందెదవు మాధవలోకనివాససౌఖ్యముల్. 25

పరీక్షిత్తు తక్షకునిచే దష్టుండై మృతి నొంద నతనిపుత్రుఁడు సర్పయాగము సేయుంట

వ. రాజేంద్రా జరామరణహేతుకం బయినశరీరంబున నుండుజీవుండు ఘటంబులోఁ గనంబడునాకాశంబు ఘటనాశం బయిన మహాకాశంబునం జేరుతెఱంగున శరీర పతనం బగుడు నీశ్వరుం గలయుఁ ద్రైలనాశపర్యంతంబు వర్తితేజంబుతోడవర్తిం చుకరణి దేహకృతం బగుభవంబు రజస్సత్త్వతమోగుణంబులచేతం బ్రవర్తిం చు నాత్మ నభంబుమాడ్కి ధ్రువం బై యనంతంబై వ్యక్తావ్యక్తంబులకుఁ బరం బై యుండు ని ట్లాత్మ నాత్మస్థునిఁగాఁ జేసి హరినిజాకారంబు భావించు చుం డుట విశేషంబు నిన్నుఁ దక్షకుండు గఱవ సమర్థుండు గాఁడు హరిం దలంపు ము ధనగృహదారాపత్యక్షేత్రపశుప్రకరంబుల వర్జించి సమస్తంబును నారాయ ణార్పణంబు సేసి విగతశోకుండ వై నిత్యంబును హరిధ్యానంబు సేయు మని వినిపించిన రాజేంద్రుండును గుశాసనాసీనుం డై జనార్దనుం జింతించుచుండె నంత శుకుండును యథేచ్ఛావిహారుం డయి చనియెఁ నిటఁ గ్రుద్ధుం డైనబ్రాహ్మ ణోత్తమునిచేఁ బ్రేరితుం డైనతక్షకుండు ద్విజరూపంబుఁ దాల్చి పరీక్షిద్వ్యథా ర్థంబుగా నేతెంచు చుండి మార్గమధ్యంబునఁ గాశ్యపుం డనుసర్పవిషహరణ సమర్థుం డగునొక్కవిప్రునిం గని యతని నపరిమితధనప్రదానంబునఁ దృప్తుం గావించి పరీక్షన్నికటంబునకు రాకుండు నట్లొనర్చి యంతటఁ బరీక్షిన్మహారాజు చెంత నున్నవారలచేతి కొక్కఫలం బిచ్చి చనిన వా రాఫలంబు రాజున కిచ్చిన నతం డాఫలంబు నాస్వాదించినం గ్రిమిరూపంబున నందుండి వెడలి మహాభయం

కరరూపంబునం గాకోదరం బై రాజుం గఱచిన నతండు నాకృణంబ విపాగ్నిచే భస్మీభూతుం డయ్యె నట్టియవసరంబున భూమ్యంతరిక్షంబుల నుండునిఖలప్రాణు లాశ్చర్యకరం బగుతన్మరణంబు గని హాహారవంబులు సేసి రంత నీయర్థంబునతని తనయుం డైనజనమేజయుండు విని క్రోధావేశంబున సర్పప్రళయం బగునట్లు యజ్ఞంబు సేయు చుండు సహస్రసంఖ్యలు గలసర్పంబులుహతంబులయ్యె నా సమయంబునఁ దక్షకుండు రాక వాసవాలయంబున నుండుట యెఱింగి "సహేం ద్రతక్షకాయానుబూహి" అనుప్రేషవాక్యంబు నొడువు నంతఁ దక్షకసహితుం డయి విమానముతో నింద్రుండు స్థానభ్రంశంబు నొంది పడు చుండ నత్తఱి నాంగీరసుం డేతెంచి పరీక్షిత్తనయుని బహుభంగులం గీర్తించి. 26

చ. మృతియును జీవనంబు నివి మేదినిలోపల జీవకోటికిఁ
సతతము సంభవించు సహజం బిది చోరహుతాశసర్పసం
హతులను దప్పి నాఁకటను బంచత నొందెడునట్టిజీవుఁ డా
పదలను గుంది పూర్వ మగు పాపఫలంబు భుజించు నెప్పుడున్. 27

వ. అట్లు గావున నసంఖ్యంబు లైనదందశూకంబులు హతంబు లయ్యె శాంతమా నసుండ వై క్రోధంబు వర్జింపు మనిన గురూపదిష్టప్ర కారంబున సర్పయాగంబు మాని యుండె నంత దేవతలు గుసుమవృష్టి గురియించి రారాజన్యుండు మంత్రిసమేతుం డై నగరప్రవేశంబు సేసె బాధ్యబాధకలక్షణంబులు గలవిష్ణు మాయాచోదితగుణవ్యాపారంబుల నాత్మ మోహపడుం గావున నట్టిమాయా వికారంబులం బరిత్యజించి తదాశ్రయాకృతమానసుం డై వర్తించుచు పరనింద సేయక వైరంబు వర్జించి భగవత్పదాంభోజభక్తిసంయుక్తుం డై తిరుగునతండు హరిపదంబుఁ జేరు నని చెప్పి వెండియు సూతుండు పరమహర్ష సమేతుం డై శౌనకున కి ట్లనియె.

శ్రీవేదవ్యాసుండు వేదములను బురాణములను లోకమందుఁ బ్రవర్తింపఁ జేయుట

క. థారుణిఁ బారాశర్యున, కార్యులు పైలుఁడు సుమంతుజైమినిమునులున్
ధీరుఁడు వైశంపాయనుఁ, డారయ నలువురును శిష్యు లై యుండి రొగిన్. 29

వ. వారలు ఋగ్యజుస్సామాథర్వంబు లనియెడునాలుగువేదంబుల వ్యాసోపదిష్ట క్రమంబున లోకంబులం బ్రవర్తింపఁ జేసి రని చెప్పిన నాక్రమం బెట్లని శౌన కుం డడిగిన సూతుండు సెప్పండొడంగె నాదియందుఁ జతుర్ముఖునిహృదయం బున నొకనాదం బుద్భవించె నది వృత్తినిరోధంబువలన మూర్తిభవించి వ్యక్తం బుగాఁ గనుపట్టె నట్టినాదోపాసనవలన యోగిజనంబులు నిష్పాపు లై ముక్తి నొందుదు రందు నోంకారంబు జనియించె నదియె సర్వమంత్రోపనిషన్మూల భూత యగువేదమాత యని చెప్పంబడు నాయోంకారంబు త్రిగుణాత్మకం బై యకారోకారమకారంబు లనెడు త్రివర్ణరూపం బై ప్రకాశించు చుండె నంత

భగవంతుం డగునజుం డాప్రణవంబువలన స్వరస్పర్శాంతస్థోష్మాదిలక్షణలక్షితం బగునక్షరసమామ్నాయంబు గల్పించి తత్సాహాయ్యంబునం దనవదనచతుష్ట యంబువలన వేదచతుష్టయంబు గలుగం జేసె నంత సతనిపుత్రు లగుబ్రహ్మవాదు లావేదంబులం దదుపదిష్టప్రకారంబుగా నభ్యసించి యాక్రమంబున వారలు దమశిష్యపరంపరలకు నుపదేశించి రిట్లు వేదంబులు సమగ్రంబులుగాఁ బ్రతియు గంబున మహర్షులచే నభ్యసింపంబడియె నట్టివేదంబులు సమగ్రంబుగ బఠి యింప నశక్తు లగువారలకు సాహాయ్యంబు సేయుటకై ద్వాపరయుగాదియం దు భగవంతుండు సత్యవతీదేవియందుఁ బరాశరమహర్షికిసుతుం డై యవతరించి యావేదరాశిం గ్రమ్మున ఋగ్యజుస్సామాథర్వంబు లన నాలుగువిధంబులుగ విభజించి పైలవైశంపాయనజైమినిసుమంతు లనియెడుశిష్యవరులకుఁ గ్రమం బుగ నావేదంబుల నుపదేశించె నందుఁ బైలమహర్షి నేకోన్నఋగ్వేదం బనం తంబు లగుఋక్కులతోఁ జేరియుండుటఁ జేసి బహ్వృచశాఖ యని చెప్పంబడు నంత నాపైలుం డింద్రప్రమితికి బాష్కలునకు నుపదేశించె బాష్కలుం డా సంహితం జతుర్విధంబులు గావించి శిష్య లగుబోధ్యుండు యాజ్ఞవల్క్యుండుఁ బరాశరుండు నగ్నిమిత్రుండు ననువారికి నుపదేశించె నింద్రప్రమితిదనసంహిత మాండూకేయున కుపదేశించె మాండూకేయుండు దేవమిత్రుం డనువానికిం జెప్పె నతనికి సౌభర్యాదిశిష్యు లనేకులై ప్రవర్తిల్లి రందుసౌభరిసుతుండు శాక ల్యుండు దానభ్యసించినశాఖ నైదువిధంబులుగ విభజించి వాత్స్యుండుముద్గ ల్యుండు శాలీయుండు గోముఖుండు శిశిరుం డనెడుశిష్యుల కుపదేశించె నంత జాతుకర్ణి యనువానికి వా రుపదేశింప నతండు బలాకుండు పైంగుఁడు వైతాళుఁ డు విరజుం డనువారి కుపదేశించె నదియునుంగాక మున్ను వినిపించినబాష్కలుని కుమారుం డైనబాష్కలి వాలఖిల్యాశ్వ్యసంహితను బాలాయని గార్గ్యుండు శాసారుం డనువారలకుఁ జెప్పె నిత్తెఱంగున బహ్వృచసంహిత లనేకప్రకారం బులం బూర్వోక్తబ్రహ్మర్షులచే ధరియింపంబడె యజుర్వేదధరుం డగువైశంపా యననిశిష్యసంఘంబు నిఖిలక్రతువుల నాధ్వర్యవకృత్యంబుచేఁ దేజరిల్లిరి మఱి యు నతనిశిష్యుఁ డగుయాజ్ఞవల్క్యుండు గుర్వపరాధంబు సేసిన నాగురువు గుపితుం డై యధీతవేదంబుల మరలం దన కిచ్చి పొమ్మనిన నతండు దానుజదివిన యజుర్గణంబును దదుక్తక్రమంబునఁ గ్రక్కవి రుధిరాక్తం బగురూపంబుఁ దా ల్చిన యజుర్గణాధిష్ఠితశాఖాధిదేవతలు తిత్తిరిపక్షు లై వానిని భుజియించిరి దానంజేసి యాశాఖలు తైత్తిరీయంబు లయ్యె నంత నిర్వేది యగునాయాజ్ఞవ ల్క్యుం డపరిమితనిర్వేదంబు నొంది యుగ్రతపంబున సూర్యుని సంతుష్టుం గావింప నతండు సంతసిల్లి హయరూపంబుఁ దాల్చి యజుర్గణంబు నతని కుపదే శించెఁ గావున నది వాజసనేయశాఖ యని వాక్రువ్యం బయ్యె నంత నాయజుర్గణం

బుకాణ్వామాధ్యందినాదులచే నభ్యసింపంబడె నిట్లు యజుర్వేదంబు లోకంబునఁ
బ్రవర్తిల్లె సామవేదాధ్యేత యగుజైమినిమహర్షి దనసుతుం డగసుమంతునికి
నుపదేశించె నతఁడు సుకర్మం డనుతనసుతునకుఁ దెలిపె నతం డావేదమును
సహస్రశాఖలుగా విభజించి కోసలునికుమారుం డైనహిరణ్యనాభునికిని దన
కుమారుం డగుపౌష్పంజి యనువానికి నుపదేశించె నంత వారిరువురు బ్రహ్మ
వేత్త లగునావంత్యులు నుదీచ్య లనునేనూర్గురికి నుపదేశింప వారిని సామ
వేదపారగులంగాఁ జేసి రిట్లు సామవేదంబు లోకంబున వినుతి నొందె. మఱియు
నథర్వవేత్త యగుసుమంతుమహర్షి దానిం దనశిష్యున కుపదేశింప నతండు వేద
దర్శుండు పథ్యుం డనుశిష్యుల కుపదేశించె నందు వేదదర్శుం డనువాఁడు
శౌల్కాయని బ్రహ్మబలి నిర్మోషుండు పిప్పలాయనుం డనువారలకును బథ్యుం
డనువాఁడు కుముదుండు శునకుండు జాబాలి బభ్రువంగిరసుండు సైంధవాయ
నుం డనువారలకు నుపదేశించి ప్రకాశంబు నొందించె నిత్తెఱంగున నథర్వ
వేదంబు వృద్ధి నొందె ని ట్లఖలవేదంబులయుత్పత్తిప్రచారక్రమం బెఱింగించితి
నింకం బురాణక్రమం బెట్టు లనిన వినిపింతు వినుము లోకంబునఁ బురాణప్రవ
ర్తకు లనం బ్రసిద్ధ లగుత్రయ్యారుణి కశ్యపుండు సావర్ణి యకృతవ్రణుండు
వైశంపాయనుండుహారీతుండనునార్గురు వానిని మజ్జనకుండును వ్యాసశిష్యుండు
నగురోమహర్షణునివలన గ్రహించి రట్టిపురాణంబు సర్గాదిలక్షణలక్షితంబుగా
నుండు మఱియుం గొంద ఱాపురాణంబు పంచలక్షణలక్షితం బనియుఁబలుకుదు
రట్టిపురాణనామానుక్రమంబుఁ బురావిదు లగుబుషులు నెఱింగింపు నెఱింగించు
నెఱింగింతు వినుము బ్రాహ్మంబు పాద్మంబు వైష్ణవంబు శైవంబు భాగవతంబు
భవిష్యోత్తరంబు నారదీయంబు మార్కండేయం బాగ్నేయంబు బ్రహ్మకై
వర్తంబు లైంగంబు వారాహంబు స్కాందంబు వామనంబు కౌర్మంబు
మాత్స్యంబు బ్రహ్మాండంబు గారుడంబు నని పదునెనిమిదిమహాపురాణంబులు
మఱియు నుపపురాణంబులుం గలవు వీని లిఖించినం జదివిన వినిన దురితంబు
లడంగు నని సూతుండు శౌనకాదులకుం జెప్పిన వారు నారాయణగుణవర్ణనం
బును దత్కథలను జెప్పితి వింక దోషకారులుఁ బాపమతులు నెవ్వీథంబున
భవాబ్ధిం దరింతు రాక్రమంబు వక్కాణింపవే యని యడిగిన నెఱింగింపం
దలంచి యిటనియె. 30

మార్కండేయోపాఖ్యానము

క. తొల్లిటియుగమునఁ దపములఁ, బల్లిదు లగుబుషులమహిమ భాషింపఁగ రం
జిల్లెడుమార్కండేయుం, డుల్లంబున హరిని నిలిపి యుండుగక బ్రదికెన్. 31

వ. లోకంబులు గల్పాంతసమయంబునం గబంధమయంబు లయి యంధకారబంధు
రంబు లయి యున్నయెడ నేకాకి యయి చరించుచు బాలార్కకోటితేజం

డయిన బాలునిహృదయంబునం బ్రవేశించి యనేకసహస్రవత్సరంబులు దిరిగి వటపత్రశాయి యయినయబ్బాలునిఁ గ్రమ్మఱం గనియెు నని చెప్పిన శౌనకా దులు సూతునిఁ గనుంగొని యామునీంద్రునకు నీప్రభావం బెట్లు గలిగె నని యడిగిన నతం డిట్లనియెు. 32

క. భూవినుత బ్రహ్మచర్యము, దా వదలక నిష్ఠచేతఁ దథ్యము గాఁగఁ
భావించి హరిఁ దలంచుచుఁ, గోవిదనుతుఁ డై మృకండు గుణముల వెలసెన్.

వ. ఇట్లు దపంబు సేయ నతనికి హరిహరులు ప్రత్యక్షం బయి వరం బడుగు మనిన గుణగణాఢ్యుం డయినకుమారు నడిగిన నట్ల కాక యని యతండు గోరినవరం బిచ్చి యంతర్ధానంబు నొంది రనంతరంబ యమ్మునికి మార్కండేయుం డుద యించి నియమనిష్ఠాగరిష్ఠుం డయి యుండ మృత్యువు వానిం బాశబద్ధుం జేసిన నెదిర్చి యమ్మృత్తిని ధిక్కరించి పదివేలహాయనంబులు తపంబుసలుప నింద్రుండు భయంపడి యమ్మునివరునియుగ్రతపంబు భంగపఱచుటకు దేవతాంగనలం బంప వా రేతెంచునెడఁ బుష్పఫలభరితంబును మత్తమధుకరశుకపికాదిశకుం తారవ నిరంతరదిగంతరంబును జాతివైరరహితమృగపక్షికులసంకులంబును సారసచక్రవాక బకక్రౌంచకారండవకోయష్టికాదిజలవిహంగమాకులిత సరో వరసహస్రసందర్శనీయంబును నగునాతపోవనంబున జటావల్కలధారి యై హవ్యవాహనుండునుంబోలెఁ దపంబు సేయుమునీంద్రునిం గని యయ్యంగ నలు వీణావేణువినోదగానంబుల నలవరింప మెచ్చక ధీరోదాత్తుం డగునమ్ము నీంద్రుని గెల్వనోపక యింద్రునికడకుం జని రంత హరి యతనితపంబునకుఁ బ్రసన్నుం డై యావిర్భవించినం గనుంగొని దేవా నీదివ్యనామస్మరణంబునం జేసి యీశరీరంబుతోడన యనేకయుగంబులు బ్రదుకునట్లుగాఁ జేయవే యనినం గరుణించి యిచ్చుటయును. 34

తే. జగము రక్షింప జీవులఁ జంప మనుపఁ, గర్తవై సర్వమయుఁడ వై కానిపింతు
వెచట నీమాయఁ దెలియంగ నెవ్వఁ డోపు, విశ్వసన్నుత విశ్వేశ వేదరూప.

మ. బలభిన్ముఖ్యదిశాధినాథవరులుఁ ఫాలాక్షబ్రహ్మాదులుఁ
జలజాతాక్షపురందరాదిసురులుం జర్చించి నీమాయలం
దెలియఁ లేరఁట నావశంబె తెలియఁ దీనార్తినిర్మూల యు
జ్జ్వలపంకేరుహపత్రలోచన గదాచక్రాంబుజాద్యంకితా. 36

వ. అని వినుతించి దేవా నీమాయం జేసి జగంబు భ్రాంతం బై యున్నయది యిది దెలియ నానతీయ వలయు నని యడిగిన నతండు నెఱింగించి చనియెు మునియును శివపూజ సేయుచు హరిస్మరణంబు సేయ వఱచి శతవర్షంబులు ధారాధరంబులు ధారావర్షంబుచే ధరాతలంబు నింప జలమయం బై యంధకారబంధురం బైన నంత నాతమిరంబునం గను గానక భయంపడి యున్న

యొడ నాజలమధ్యంబునఁ నొకవటపత్త్రంబునం బద్మరాగకిరణపుంజంబుల రం
జిల్లుపాదపద్మంబులు గలబాలునిం గని మ్రొక్కి యతనిశరీరంబు ప్రవేశించి
యనేకకాలం బనంతం బగుజఠరాంతరంబునం దిరిగి యతని చరణారవింద
సంస్మరణంబు సేసి వెలువడి కొఁగిలింపం బోయిన మాయఁ గైకొని యంత
ర్ధానంబు నొంద మునియు నెప్పటియట్ల స్వాశ్రమంబు సేరి తపంబు సేయు
చున్న సమయంబున. 37

చ. నిలిచినశంకరుం గనియు నిత్యసుఖంబుల నిచ్చుగౌరి యి
మ్ముల హార భూతిభూషణసముజ్జ్వలగాత్రునిఁ గంచె యొంతయుఁ .
వలనుగ వానితోడ నొకవాటపుమాటను బల్కఁగాఁ దగుఁ
సలలిత మైనయాతపసిజాడ వినం గడువేడ్క యయ్యెడిన్. 38

వ. అనిన శంకరుండును శాంకరీసమేతుం డయి నభంబున నుండి ధరణీతలంబునకు
నేతెంచి యితరంబుగానక యేకాగ్రచిత్తుం డగునమ్మునింగని తనదివ్యయోగమా
యాప్రభావంబుచే నతనిహృదయంబునం బ్రవేశించి చతుర్బాహుండును విభూ
తిరుద్రాక్షమాలికాధరుండును త్రిశూలడమరుకాదిదివ్యసాధన సమేతుండును
వృషభవాహనారూఢుండును నుమాసమేతుండు నై తనస్వరూపంబు గనఁబఱి
చిన విస్మయంబు నొంది యమ్మునిం యాపరమేశ్వరుని ననేకప్రకారంబుల స్తుతి
యించిన నప్పు డమ్మునితపఃప్రభావంబునకు మెచ్చి మహాత్మా పరమశైవుండ
వని పరమేశ్వరుం డానతిచ్చిన మార్కండేయుండును శంకరు నిరీక్షించి దేవా
హరిమాయాప్రభావంబు దుర్లభం బయ్యది భవత్సందర్శనంబునం గంటి నిం
తియ చాలు నైన నొక్కవరంబు గోరెద నారాయణచరణాంబుజధ్యానంబును
మృత్యుజయంబునుం గలుగునట్లుగాఁ గృప సేయవే యని ప్రార్థించినఁ గృపా
సముద్రుండై యట్ల కాక యని జరారోగవికృతులు లేక కల్పకోటిపర్యంతంబు
నాయువుం బురుషోత్తమునియనుగ్రహంబుఁ గలుగు నని యానతిచ్చి యమ్మ
హాదేవుం డంతర్ధానంబు నొందె నని చెప్పి యీమార్కండేయోపాఖ్యానంబు
వ్రాసిన వినినం జదివినను మృత్యువు దొలంగునని మఱియు నిట్లనియె హరిపరా
యణుం డగుభాగవతుండు దేవతాంతరమంత్రాంతర సాధనాంతరంబులు వర్జించి
దుర్జనులం గూడక నిరంతరంబు నారాయణ గోవిందాదినామస్మరణంబు
సేయుచు నుండెనేని నట్టిపుణ్యపురుషుండు వైకుంఠంబున వసియించు మఱియు
హరివిశ్వరూపంబును జతుర్విధపూజాభేదంబులును జతుర్మూర్తులును లీలావ
తారంబులును జెప్ప నగోచరంబు లనిన శౌనకుం డిట్లనియె. 39

క. హరికథలు హరిచరిత్రము, హరిలీలావర్తనములు నంచితరీతిం
బరువడి నెఱిఁగితి మంతయు, సురనుత యసుమాన మొకటి సొప్పడెడి మదిన్.

చైత్రాదిమాసంబుల సంచరించెడు ద్వాదశాదిత్యుల క్రమంబును దెలుపుట

వ అది యెయ్యది యనిన లోకచక్షువు చైత్రమాసంబు మొదలుగా నేయేమాసం

బున నేయేనామంబునం బ్రవర్తించుం జెప్పవే యని యడిగినఁ జైత్రంబుననుండి చైత్రాదిద్వాదశమాసంబుల సౌరగణసప్తకం బీశ్వరనియుక్తంబై నానాప్రకారంబుల సంచరించు నాక్రమంబు దొల్లి శుకుండు విష్ణురాతునికిఁ దెలిపినచందంబునం జెప్పెద నని సూతుం డిట్లనియె శ్రీమన్నారాయణస్వరూపుం డగు మార్తాండుం డేకస్వరూపుం డైన నతనిం గాలదేశక్రియాదిభేదములంబట్టి బుషు లనేకక్రమంబుల నభివర్ణించి భావించు చున్నవా రాప్రకారం బెట్లనినఁ జైత్రంబున సూర్యుండు ధాతయనునామంబు దాల్చి కృతస్థలి హేతి వాసుకిరథ కృత్తు పులస్త్యుండు తుంబురుండు ననెడుపరిజనులతోఁ జేరికొని సంచరించు వైశాఖంబున నర్యముం డనుపేరు వహించి పులహుం డోజుండు ప్రహేతి పుంజికస్థలి నారదుండు కంజనీరుం డననుచరసహితుం డై కాలంబు గడుపు చుండు జ్యేష్ఠంబున మిత్రాభిధానంబున నత్రి పౌరుషేయుండు తక్షకుండు మేనక హాహా రథస్వనుం డనుపరిజనులతోడం జేరి వర్తించు చుండు నాషాఢంబున వరుణుం డనునాహ్వాయంబు నొంది వసిష్ఠుండు రంభ సహాజన్యుండు హూహూ వు శుక్రుండు చిత్రస్వనుం డనుసహాచరసహితుం డై కాలక్షేపణంబు సేయు చుండు శ్రావణంబున నింద్రుం డనునామంబుచే వ్యవహృతుం డై విశ్వా వసువు శ్రోత యేలాపుత్రుం డంగిరసుఁడు ప్రమ్లోచ చర్యుం డనుసభ్యులతోఁ జేరి కాలంబు గడుపు చుండు భాద్రపదంబున వివస్వంతుం డనునామంబు దాల్చి యుగ్రసేనుండు వ్యాఘ్రుం డాసారణుండు భృగు వనుమ్లోచ శంఖపాలుండు లోనుగాఁ గలపరిజనులచే నావృతుం డై కాలయాపనంబు సేయుచు నుండు.

క. ధరలోఁ ద్వష్ట్రాహ్వాయమును, నిరవుగ ధరియించి ధాత్రి కింపు దలిర్పం
జరియించుచు నభమందుఁ, సరసిజహితుఁ డాశ్వయుజము సయ్యనఁ గడపున్.

వ. ఈమాసంబున బుచీకతనయుండు కంబళాశ్వుండు తిలోత్తమ బ్రహ్మోపేతుండు శతజిత్తు ధృతరాష్ట్రుం డిషంభరు లనుసభ్యులతోడం గూడి కాలంబు గడపు చుండుఁ గార్తికమాసంబున విష్ణు వని వ్యవహరింపఁబడి యశ్వతరుండు రంభ సూర్యవర్చసుఁడు సత్యజిత్తువిశ్వామిత్రుండు మఘూపేతుఁ డనుపరిజనవర్గంబుతో గూడి కాలంబు నడపు చుండు మార్గశిరంబునం దర్యమనామవ్యవహృతుం డై కశ్యపుండు తార్క్ష్యుండు బుతసేనుం డూర్వశి విద్యుచ్ఛత్రువు మహాశంఖుం డనెడుననుచరులం గూడి చరించుచుండుఁ బుష్యమాసంబున భగుం డనునా మంబు దాల్చి స్ఫూర్జుం డరిష్టనేమి యూర్ణుం డాయువు కర్కోటకుండు పూర్వచిత్తి యనెడుసభ్యజనపరివృతుం డై కాలక్షేపంబు సేయుచు నుండు మాఘమాసంబునఁ బూషాహ్వాయంబు వహించి ధనంజయుండు వాతుండు

సుషేణుండు సురుచి ఘృతాచి గౌతముం డనుపరిజనపరివృతుం డై చరియిం
చుచు నుండు. 43

క. క్రతునామంబు ధరించియుఁ, జతురతఁ బాలించు చుండు జాతుర్య కళా
రతుఁడై సహస్రకిరణుఁడు, మతియుతు లౌననఁ దపస్యమాసము లీలన్. 44

వ. అందు వర్చసుండు భరద్వాజుండు పర్జన్యుండు సేనజిత్తు విశ్వుం డై రావ
తుం డనువారలతో నెనసి కాలయాపనంబు సేయు చుండు నిట్లు ద్వాదశ
మాసంబుల నపరిమేయవిభూతులచేఁ దేజరిల్లుచు నుభయసంధ్యల నుపాసించు
జనులపాపసంఘంబుల నుగ్రాలనంబు సేయుచుఁ బ్రతిమాసంబును బూర్వోక్త
పరిజనషట్కంబు వెంట నంట నుభయలోకనివాసు లగుజనంబుఁ గైహికాము
ష్మికఫలంబుల నొసంగుచు ఋగ్యజుస్సామాథర్వణమంత్రంబులఁ బఠియించుచు
ఋషిసంఘంబులు స్తుతియింపఁ బురోభాగంబున నప్సరస లాడ గంధర్వులు
పాడ బ్రహ్మవేత్త లగునఱువదివేవురు వాలఖిల్యమహర్షి లభిముఖు లై
నుతించుచు నరుగ నధికబలవేగవిరాజమానంబు లగునాగరాజంబులు రథో
న్నయనంబు సలుప బాహాబలప్రతిష్ఠాగరిష్ఠు లగునైరృతశ్రేష్ఠులు రథపృష్ఠ
భాగంబు మోచిత్రోయు చుండు ననాదినిధనుం డగునాదిత్యుండు ప్రతికల్పం
బును నిట్లు కాలయాపనంబు సేయుచుఁ దేజరిల్లు చుండు నట్లుగావున నివి
యన్నియు వాసుదేవమయంబులుగాఁ దెలియు మని పౌరాణికోత్తముం డగు
సూతుండు శుకయోగీంద్రుండు ప్రాయోపవిష్టుం డగుపరీక్షిన్నరపాలున కుప
దేశించినతెఱంగున నైమిశారణ్యవాసు లగుశౌనకాదిబుషిశ్రేష్ఠులకుఁ దెలిపె
ఱతీయు నిట్టిపురాణరత్నం బగుభాగవతంబు వినువారును బఠియించువారును
లిఖియించువారును నాయురారోగ్యైశ్వర్యంబులు గలిగి విష్ణుసాయుజ్యంబు
నొందుదు రదియునుం గాక. 45

తే. పుష్కరంబందు ద్వారకాపురమునందు, మధురయందును రవిదినమునందునెవఁడు
పఠన సేయును రమణతో భాగవతము, వాఁడు తరియించు సంసారవార్ధి నపుడ.

క. శ్రీరమణీరమణకథా, పారాయణచిత్తునకును బతికిఁ బరీక్షి
ద్భూరమణున కెఱిఁగించెను, సారమతిఁ శుకుఁడు ద్వాదశస్కంధములన్. 47

వ. మఱియు నష్టాదశపురాణంబు లందలిగ్రంథసంఖ్య లె ట్లనిన బ్రాహ్మపురా
ణంబు దశసహస్రగ్రంథంబు పాద్మం బేఁబదివేలు వైష్ణవపురాణం బిరు
వదిమూఁడుసహస్రంబులు శైవంబు చతుర్వింశతిసహస్రంబులు శ్రీభాగవ
తం బష్టాదశసహస్రంబులు నారదంబు పంచవింశతిసహస్రంబులు మార్కం
డేయంబు నవసహస్రంబు లాగ్నేయంబు పదియేనువేలనన్నూఱు భవిష్యోత్త
రంబు పంచశతాధికచతుర్దశసహస్రంబులు బ్రహ్మవైవర్తం బష్టాదశసహ
స్రంబులు లైంగం బేకాదశసహస్రంబులు వారాహంబు చతుర్వింశతిసహ

స్రంబులు స్కాందంబెనుబదియొక్కవేలనూఱు వామనంబు దశసహస్రంబులు కౌర్మంబు సప్తదశసహస్రంబులు మాత్స్యంబు చతుర్దశసహస్రంబులుగారుడంబు పందొమ్మిదిసహస్రంబులు బ్రహ్మాండంబు ద్వాదశసహస్రంబు లిట్లు చతుర్లక్ష గ్రంథసంఖ్యాప్రమాణంబులు ప్రవర్తిల్లు నీపదునెనిమిదిపురాణంబులమధ్యం బున నదులయందు భాగీరథివిధంబున దేవతలయందుఁ బద్మగర్భనిమాడ్కిఁ దారకలందుఁ గళానిధిగరిమ సాగరంబులందు దుగ్ధార్ణవంబుచందంబున నగం బులను హేమనగంబుభాతి గ్రహంబుల విభావసుకరణి దైత్యులందుఁ బ్రహ్లాదు నిభంగి మునులయందుఁ బద్మరాగంబురేఖ వృక్షంబులందు హరిచందనతరువు రీతి ఋషులందు నారదుమాడ్కి ధేనువులందుఁ గామధేనువుపోల్కి సూక్ష్మం బులందు జీవునితెఱంగున దుర్జయంబులందు మనంబుచొప్పున వసువులందు హవ్యవాహనునిపోఁడిమి నాదిత్యులందు విష్ణువుకరణి రుద్రులయందు నీలలో హితునిరీతిని బ్రహ్మలయందు భృగువుసొబగున సిద్ధులయందుఁ గపిలునిలీల నశ్వంబులందు నుచ్చైశ్రవంబులాగున దర్వీకరంబులందు వాసుకిరూపమున మృగములందుఁ గేసరిచెలువున నాశ్రమంబులందు గృహస్థాశ్రమంబుక్రియ వర్ణంబులలో నోంకారంబునిరవున నాయుధంబులఁ గార్ముకంబుసోయగంబున యజ్ఞంబుల జపయజ్ఞంబుచాడ్పున వ్రతంబులం దహింసకరణి యోగంబులం దాత్మయోగంబురమణ నోషధులయందు యవలసొబగున భాషణంబులందు సత్యంబుతేవ ఋతువులందు వసంతంబుప్రౌఢి మాసంబులందు మార్గశీర్షంబు మహిమ యుగంబులందుఁ గృతయుగంబునోజఁ దేజరిల్లు నిట్టిభాగవతపురా ణంబు శిష్యులకియించి విష్ణుసాయుజ్యంబు జెందుదు రని మతీయు ని ట్లనియె. 48

క. సకలాగమార్థసారగుఁ, డకలంకగుణాభిరాముఁ డంచితబృందా
రకవంద్యపాదయుగుఁ డగు, శుకయోగికి వందనంబు సొరిది నొనర్తున్. 49

సీ. సకలగుణాతీతు సర్వజ్ఞు సర్వేశు నఖిలలోకాధారు నాదిదేవుఁ
బరమదయాపరసోద్భాసితుఁ ద్రిదశాభివందితపాదాబ్జు వనధిశయను
నాశ్రితమందారు నాద్యంతశూన్యుని వేదాంతవేద్యుని విశ్వమయునిఁ
గౌస్తుభశ్రీవత్సకమనీయవక్షుని శంఖచక్రగదాసిశార్ఙ్గధరుని
తే. శోభనాకారుఁ బీతాంబరాభిరాము
రత్నరాజితమకుటవిభ్రాజమానుఁ
బుండరీకాక్షు మహనీయపుణ్యదేహుఁ
దలఁతు నుతియింతు దేవకీతనయు నెపుడు. 50

మ. అని యీరీతి నుతించి భాగవత మాద్యంతంబు సూతుండు సె
ప్పిన సంతుష్టమనస్కులై విని మునుల్ ప్రేమంబునం బద్మనా

భునిఁ జిత్తంబున నిల్పి తద్గుణములఁ భూషించుచుఁ ధన్యులై
చని రాత్మయనికేతనంబులకు నుత్సాహంబు వర్ధిల్లఁగన్. 51

క. జనకసుతాహృచ్చోరా, జనకవచోలబ్ధవిపినశైలవిహారా
జనకామితమందారా, జననాదికనిత్యదుఃఖచయసంహారా. 52

మాలిని.—

జగదవనవిహారీ శత్రులోకప్రహారీ
సుగుణవనవిహారీ సుందరీమానహారీ
విగతకలుషపోషీ వీరవర్యాభిలాషీ
స్వగురుహృదయతోషీ సర్వదాసత్యభాషీ.

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్యపోతనామాత్యప్రియశిష్య వెలిగందల నారాయణనామధేయప్రణీతంబైన శ్రీమహాభాగవతంబనుమహాపురాణంబునందు రాజులయుత్పత్తియు వాసుదేవలీలావతారప్రకారంబును గలియుగధర్మప్రకారంబును బ్రహ్మప్రళయప్రకారంబును బ్రళయవిశేషంబులును దక్షుకునిచే దష్టుండై పరీక్షిన్మహారాజు మృతినొందుటయు సర్వయాగంబును వేదవిభాగక్రమంబును బురాణానుక్రమణికయు మార్కండేయోపాఖ్యానంబును సూర్యుండు ప్రతిమాసంబును వేర్వేఱు నామంబుల వేర్వేఱుపరిజనంబులతోఁ జేరుకొని సంచరించుక్రమంబున దత్తత్పురాణ గ్రంథసంఖ్యలు ననుకథలు గలద్వాదశస్కంధము.

శ్రీమదాంధ్రభాగవతము సమాప్తము

ఓం తత్సత్.

శ్రీ గోపాలకృష్ణార్పణమస్తు

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1948.

పద్యకావ్యములు

	ప్రతి	1-కి	రూ.	అ.
అడవిమల్లెలు			0	8
అథ్యాత్మరామాయణము			2	0
అనంతునిచందము (ఛందోదర్పణం)			2	0
అనిరుద్ధచరిత్రము			1	0
కవిత్వతత్వవిచారవిమర్శనము			1	8
అంబరీషోపాఖ్యానము, సటీక			0	6
ఆముక్తమాల్యద, (విష్ణుచిత్తీయం)			6	0
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము			15	0
ఆదిపర్వము, పద్యకావ్యము			1	8
,, టీక			4	0
ఆంధ్రభారతము, పద్యకావ్యము:—				
ఆది సభాపర్వములుగలసంపుటము			4	0
ఆరణ్యపర్వము			4	0
విరాటోద్యోగపర్వములు			4	0
భీష్మద్రోణపర్వములు			4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు			4	0
శాంతిపర్వము			4	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు			4	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము			11	4
యుద్ధపంచకము, స్త్రీపర్వము			7	8
శాంతిసప్తకము			7	8
ఆంధ్రభారతవిమర్శనము. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది			0	12
ఆనందరంగరాట్ఛందము			2	0
ఆంధ్రనామసంగ్రహము, పద్యకావ్యము మూలము			0	3
,, టీకతో (బ్రౌనుపేపరు)			0	8

	ప్రతి	1-కి	రూ.	అ.
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, కాలికో			2	0
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో			0	6
ఆంధ్రశ్రీమద్రామాయణము, జనమంచి శేషాద్రిశర్మగారిది, 3 సం॥			15	0
,, 7 సంపుటములు			18	0
ఆంధ్రభాషార్ణవము			1	4
ఉత్తరరామాయణము			6	0
కవిరాజమనోరంజనము			1	8
కృష్ణరాయవిజయము			1	0
కాశీఖండము			3	0
గజేంద్రమోక్షము, సటీక			0	8
గయోపాఖ్యానము			0	12
చిత్రభారతము, చరిగొండ ధర్మన			1	8
చెన్నపురీవిలాసము			0	8
చెన్నబసవపురాణము			1	4
దశావతారచరిత్ర			3	0
ధూర్జటోపాఖ్యానము, సటీక			0	10
నలోపాఖ్యానము, సటీక			0	8
నలచరిత్ర, ద్విపద, కాళికోబైండు			2	4
నిర్వచనోత్తరరామాయణము			1	8
నిరంకుశోపాఖ్యానము			0	8
నీలాసుందరీపరిణయము			0	8
పల్నాటివీరచరిత్రము			3	0
ప్రభావతీప్రద్యుమ్నము			1	8
మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారివ్యాఖ్యానముతో చిన్నసైజున ముద్రితము			5	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

మహమ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA103B117
పుస్తకం పేరు	శ్రీమదాంధ్ర భాగవతము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	555
పెద్ద సైజు పేజీలు	NO పా॥ 102 గ, 110 బ
ఖాళీ పేజీలు	
లేవి పేజీలు	NO Bhagavi
తయారు చేసేవరి	
పేజీలు విడదీసేవరి	
స్కాన్ చేసేవరి	
పరీక్ష చేసేవరి	
పేజీలు సరిచూసేవరి	
బైండింగు చేసేవరి	
ప్యాకింగు చేసేవరి	
పరిస్థితి	good